పరివర్తనాకరణము

పరిలక్ష్మణ స్వామి
పీఠాపురము

రాజపోషకులు

శ్రీ చెలికాని అప్పారావుగారు, బొబ్బిలి.
శ్రీ చెలికాని వేంకటరాజగోపాలనరసింహారాయనింగారు, ఆర్యావట్టము
శ్రీ చెలికాని బుచ్చివెంకటాద్రిగారు, ఆర్యావట్టము.
శ్రీ చెలికాని సూర్యనారాయణమూర్తిగారు, ఆర్యావట్టము.
రావు వెంకట్రావుగారు, కరప.
చెలికాని పెదబుచ్చివెంకట్రాయనింగారు, వేళంగి.
గజరావు సీతారామస్వామిగారు, చేబోలు.
దామెర సీతారామస్వామిగారిపుత్రులు శ్రీ సీతారామస్వామిగారు
చెలికాని అప్పారావుగారు, గోరస. [సీతాపురము.
చెలికాని వేంకట పార్థసారథిరావుగారు, భావవరము.
మోతే గంగరాజు జమీందారుగారు, ఏలూరు.
మెల్ల వీరన్నగారు, ప్రొప్రైటర్, వేళంగి.
మెర్ల రామన్నగారు, ,, వేళంగి.
మెర్ల సత్యనారాయణగారు ,, వేళంగి.
మెర్ల వెంకట సుబ్బారావుగారు ,, వేళంగి.
గుడివాడ సుబ్బారావుగారు, ప్రొప్రైటర్, పెద్దాపురము.
ముప్పన సోమరాజుగారు, ,, పెద్దాపురము.
పెసల సుబ్బారాయుడుగారు, మున్సిపల్ కౌన్సిలర్, పెద్దాపురము
పత్సమట్ల సుబ్బరాజుగారు, గ్రామమునసబు, కొత్తలంక.
ములుకుట్ల వేంకట సూర్యప్రకాశారావుగారు, ల్యాండ్‌లార్డు,
పనసపాడు.
శ్రీ సాగి అప్పలనరసింహరాజుగారు, ప్రొప్రైటర్, తంగేడు.
శ్రీ కుంటముక్కుల సింహాముగారు, ల్యాండ్‌లార్డు,
దొంతమూరు.

AOVA103B124

వర్ణనరత్నాకరము

౩-4 భాగములు.

శ్రీమదభినవాంధ్రభోజ పీఠికాపురమహారాజ

సూర్యారాట్ప్రభుపోపి.తుఁడగు

దాసరి లక్ష్మణస్వామిచే

సమకూర్పఁబడి

పండితులచేఁ బరిష్కరింపఁబడినది.

12048

మొదటికూర్పు 1000.

పిఠాపురము.

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల.

894.84
LAK

అంకితము.

శ్రీమదభినవభోజుండు ♦ మామకపి
భుండు పీఠపురీంద్రుండు ♦ పుణ్యాత్ముఁడు

597+25
622

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

వర్ణనరత్నాకరము

3_4 భాగములు



DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N12048

దాసరి లక్ష్మణస్వామి,

పిఠాపురము, (తూర్పు గోదావరిజిల్లా.)

1927.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D. P. R. L.
Acc. No.

ఓమ్ !

అభినందనము.

ఒక నవీనగ్రంథమును దొలుదొలుత ముద్రింపించి ప్రకటింపఁ దలఁచినప్పుడు తన్ముఖమున నెవ్వరిచేనైన నొక కొన్నివిషయములు "పీఠిక" యనియో, "ఉపోద్ఘాత" మనియో, "ముందుమాట"కనియో పేరు పెట్టించి వ్రాయించుచుండుట కొంతకాలమునుండి యొక సాంప్రదాయముగా వచ్చుచుండుటచేఁ దత్సాంప్రదాయమునను సరించి, యీ వర్ణనరత్నాకరమును సంకలనమొనర్చిన దాసరి లక్ష్మణకవి తనకు నాయెడలఁగల భక్తిగౌరవములచే నన్నీగ్రంథమునకుఁ బీఠిక వ్రాయుఁ గోరెను. పీఠికాదుల పరమప్రయోజనము గ్రంథమునందలి విషయ సంగ్రహమును, గ్రంథప్రశస్త్యమును, పాఠకమహాశయులకుఁ బరిచయము చేసి నివేదించుటయే కాదా?

ఈ వర్ణనరత్నాకరము ప్రథమ ద్వితీయభాగములు 1928 వ సంవత్సరమున ముద్రింపఁబడి యొకసంపుటముగాఁ బ్రకటితములై యున్నవి. ఆసంపుటమునందు మొదట నొక పర్యాప్తమైనపీఠికయును బలువురు గొప్పవిద్వాంసులిచ్చిన యభిప్రాయములును విపులముగఁ బ్రకటింపఁబడియే యున్నవి. పండితులు, కవులు, కవితాప్రియులు, భాషాభిమానులు, భాషాపోషకులు మొదలగు పెక్కురు తెలుఁగు నాఁటినా రాసంపుటమును మిక్కిలి యాదరముతోఁ దిలకించినారు. దానియందలి వర్ణనములను జదివి తోఁచినంతాతిశయమునఁ బులకించినారు. దానియందలి గుణాగుణములు నెంతయు నన్వేషించినారు.

దాని గుణవిశేషమును బరమోపయోగమును బహుముఖముల
నుద్ఘోషించినారు. దానిని దా మెల్లరు నాదరించితి మన్నారు; అట్టి
యత్యావశ్యకగ్రంథము తమకు లభించుటచే దరించితి మన్నారు!
ఇంక నేనిప్పుడు క్రొత్తగాఁ జెప్పవలసిన దేమియున్నది? ఆంధ్రదేశ
వివిధభాగస్థులు నపరిచితులు నభిజ్ఞులు నగు మహామతు లెందఱో
నిష్పక్షపాతబుద్ధితో నీగ్రంథమునుగుఱించి చెల్లడించిన యభిప్రాయ
విశేషములకంటెను ఈగ్రంథము గ్రంథాలయములయందుంచఁదగినదని
చెన్నపురాంధ్రిపఠనీయగ్రంథనిర్ణాయకసభవా రనుమతించి యూద
రించుటకంటెను, నన్ను గురువుగా భావించుకొనుచు నాతో విశేష
పరిచయము గలిగియున్న యేతద్గ్రంథకర్త సమకూర్చిన యీగ్రంథ
మునుగుఱించి నేను వ్రాయు పీఠికాదు లధికప్రయోజనకరములు
కావుగదా?

పైని బేర్కొనఁబడిన వర్ణనరత్నాకరము తృతీయచతుర్థ
భాగములే యీసంపుటము. ఇదియును బ్రథమసంపుటమువలెనే
సర్వజనామోదమును బడయుటయు నేతద్గ్రంథకర్త భగవదనుగ్రహా
మునఁ జిరాయురారోగ్యాదులు గలిగియుండి మఱియు నిట్టియుద్గ్రంథ
ములు రచించుచుండుటయు మదీయాభీప్సితములు.

కవితావిలాసము
పిఠాపురము
19–5–1930.

ఓలేటి వేంకటరామశాస్త్రి.
(రామకృష్ణకవులు)

విన్నపము.

ఇతఃపూర్వము నేను "వర్ణనరత్నాకరము" (1, 2 భాగములు కలది) ముద్రింపించి, ఆంధ్రమహాశయులసమ్ముఖమున సమర్పించి కృతార్థతను జెందియుంటిని. మఱియు నిప్పుడీ 3, 4 భాగములుగల గ్రంథమునందు ప్రకీర్ణకాంతర్గతంబుగఁ గొందఱు పోత్సాహమున చమత్కారచాటుపద్యములను, సమస్యాపూరణంబులను, ప్రహ్లాద చరిత్ర, వామనచరిత్ర, గజేంద్రమోక్షము మున్నగుముఖ్యకథలనుండి కొన్ని పద్యరాజములను, రాజనీతి, లోకనీతి, వ్యవహారపద్ధతి, ఆచార పద్ధతి, కవితాప్రశంస మొదలగు రసవత్తరవిషయముల నన్నిటిని సంధానించి, ఆంధ్రలోకమున కర్పింపఁ గలిగినందుల కెంతయు సంత సించుచున్నాను. ఇందును నాయపరిశీలనమున నైవ్వియేని సేకరింపఁ దగినవి మిగిలియుండవని నేఁ జెప్పఁజాలను.

మఱియు నస్మత్పోషకులగు శ్రీశ్రీశ్రీ పీఠికాపురమహారాజా వారి పరిపూర్ణానుగ్రహమువలననే, నే నీగ్రంథమును సాంతముగా వెలువరింపఁగలిగితినని చెప్పుట సత్యేతరము కాఁజాలదు.

ఈగ్రంథసర్వస్వమున, నా కాడిని నాడేశ మెనరించి యభి నందనముఁ బ్రసాదించిన నస్మద్గురువరేణ్యులును, శ్రీపీఠికాపురసంస్థాన విద్వత్కవులును, శతావధానులును అగు శ్రీ ఓలేటి వేంకటరామ శాస్త్రిగారికిని, గ్రంథపరిశోధనమునఁ గడుంగడు సహాయపడి యా మోదమునం గూర్చిన బ్రహ్మశ్రీ పన్నాల మల్లికార్జునశాస్త్రిగారికిని, అమూల్యమగు తమ కాలమును కొంత వినియోగపఱచి, ముద్రణాది

స్ఖలిత్యములు లేకుండఁ బరిశీలించి వలయుచోట్ల సముచితరీతిసవరించి నాయీగ్రంథాభరణమువకు వన్నెవెట్టిన విమర్శకాగ్రేసరులును, శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాశాలాధికారులును అగు శ్రీ నడకుమటి వీరరాజుపంతులుగారికిని, ప్రథమ ద్వితీయ భాగములకుఁ బీఠికవ్రాసి పోత్సాహమొసఁగిన సహృదయులును, శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుకార్యస్థాన పరిధానపండితులును (మేనేజరు) అగు శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారికిని, పత్రికాముఖమునఁ దగుసాహాయ్యమొనరించి నాయుద్యమమున కెంతయుఁ దోడ్పడిన ఆంధ్రపత్రికాధిపతులు శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు, సమదర్శినీపత్రికాధిపతులు పింజల సుబ్రహ్మణ్యశెట్టిగారు, ఆంధ్రపరిచారిణీగ్రంథనిలయాధికారులు వేంకటపార్వతీశ్వరకవులు మున్నగు ప్రముఖులకును, భాషాసేవకుఁడనగు నాయందలి వాత్సల్యమున ధనాభిప్రాయాదులు లోసంగి నాకత్యంతోత్సాహమొనఁగూర్చిన మహామహులందఱకును వినయపూర్వకవినతులొనరించుచు నాయల్పజ్ఞతవలనఁ గలిగిన తప్పుల మన్నించి యొప్పుల గ్రహింప విబుధుల వేఁడుకొనుచున్నాఁడను.

పీఠికాపురము.
ది 28–5–30

ఇట్లు
దాసరి లక్ష్మణస్వామి.

సుభాషితగ్రంథప్రశంస.

ఆంధ్రగీర్వాణములలోఁ బరస్సహస్రాబ్దములనుండి సంధాన (సంకలిత) గ్రంథములు గలవు. పాఁచీనకాలమునుండి యిట్టిగ్రంథములు సంధానింపఁబడుట వానిపాముఖ్యమునకు, వానియెడఁగల రసికాభిలాషమునకు నుజ్జ్వలోదాహరణము. ఇట్టి సుభాషితరత్నభాండారములు రెండువిధములు. 1 "భర్తృహరిసుభాషిత త్రిశతి" మున్నగు గ్రంథములవలె నొకకవియే వివిధవిషయములపైఁజెప్పిన సుభాషిత సుధాత్మకములగు మధుకోశములు. 2 "సుభాషితహారావళి" మొదలగువానివలె వివిధవిషయములపై బహుకవీశ్వరులు చెప్పిన సూక్తులు గలగ్రంథములు. లక్ష్మణస్వామిగారి "వర్ణనరత్నాకర" మీవిధము.

సంధానగ్రంథము నాంగ్లమున 'ఏన్థోలజీ' (Anthology) అని యందురు. ఈపదము పుష్పావచయమను నర్థము నొసఁగు నొక "గ్రీక్" భాషాధాతువునుండి పుట్టినది. ఇట్టి మహాగ్రంథసంధాన మతిమాత్రికాలవ్యయప్రయాససాధ్యమనియుఁ దత్కల మస్తోకమనియుఁ బండితేతరులకు దురవగాహముగా నుండును. 'గ్రీక్', 'లాటిక్' 'ఇంగ్లీషు' మొదలగు నైరోపీయభాషలలో ననేకసుభాషితగ్రంథములు గలవు. "గ్రీక్" భాషలోని సుభాషితగ్రంథమొకటి క్రీ. పూ. పఠమశతాబ్దిలోఁ గూర్పఁబడినది.

సముపలబ్ధగీర్వాణసుభాషితరత్నకోశములలోఁ 'గవీన్ద్రవచన సముచ్చయము' ప్రాచీనతమము. దీనిసంధానకాలము క్రీ. శ. 1200 కుఁ బరముకాఁజాలదని దానింబ్రచురించిన 'థామస్' పండితుఁడు వ్రాసియున్నాఁడు. ఈగ్రంథపీఠికలోఁ బ్రాచీనకవిపుంగవసంకలితములగు నిరువదిమూఁడు సుభాషితగ్రంథములు పేర్కొనఁబడినవి. వటు దాససూనుఁడగు శ్రీధరదాసుఁడు క్రీ. శ. 12 వశతాబ్దిలో "సదుక్తికర్ణామృతము" ను సంకలనము చేసెను. ఇందు కొంతభాగము కల కత్తాలోఁ బ్రకటింపఁ బడెను. మహామహోపాధ్యాయ పండిత రామావతారశర్మపాండేయ (M A.) మహోదయు లీగ్రంథముం బూర్తిగాఁ బ్రచురింపఁ బోవుచు, గీర్వాణవిద్వల్లోకదార్ఢ్యముచేఁ

గీర్తిమూర్తిని ధరించిరి. ఇందు 446 కవుల సూక్తులు గలవు.

శార్ఙ్గధరుని 'శార్ఙ్గధరపద్ధతి' (క్రీ.శ. 14 వశ.) యందు 264 కవులసుభాషితములు గలవు. వల్లభదేవుని 'సుభాషితావళి' (క్రీ. శ. 15 వశ.)లో 350 కవితల్లజులకావ్యభూషణములనుండి శ్లోకరత్నములు సంగ్రహింపఁబడినవి. ఇంకను ముద్రితసంస్కృతసుభాషితగ్రంథముల లోఁ బ్రధానములు, హరిహరసుభాషితము, సుభాషితరత్నసందోహము, సుభాషితరత్నాకరము, సుభాషితరత్నభాండాగారము; అముద్రితములు బరశ్శతము లనవచ్చును.

మహారాష్ట్రీప్రాకృతములోఁ బ్రథమసంధానగ్రంథమగు 'హాల' సంకలిత "గాథాసప్తశతి" క్రీ శ. ప్రథమశతాబ్దిలో సంకలనముచేయఁబడెను. [Vide 'Modern Review' Oct. 1919 Page 407] రెండవది జైనజయవల్లభసంకలితమగు "వజ్జాలగ్గము" బౌద్ధగ్రంథమగు "సుత్తనిపాతము" పాళీభాషలోని సుప్రాచీనసంధానగ్రంథములలో నొకటి.

ద్రావిడభాషలో "పురనానూరు" అనుసుభాషితగ్రంథము రమారమి 18 శతాబ్దములక్రిందటఁ గూర్పఁబడినట్లు తెలియుచున్నది. [Vide 'Triveni' Vol. I. No. 2 for March & April 1928; Page 128; footnote.]

ఆంధ్రమున క్రీ. శ. 15 వశతాబ్దిలో మడికిసింగన "సకలనీతిసమ్మతము"ను సుభాషితగ్రంథముం గూర్చెను.

పూర్వోక్తగ్రంథములకంటె 'వర్ణనరత్నాకరము' లో ననేక విశేషములు గలవు. ఉద్ధృతపద్యముల కాకరములు (Location)—ఆద్యాంత్యపద్యసంఖ్యలు—గలవు. కవికాలక్రమానుసారసంకలనమును సంగీతకవితావిమర్శకులకుఁ గవితాపరిణామవిచారకులకుఁ గరం బుపకారకము. అసన్యనామాన్యమగు లక్ష్మణకవి భగీరథప్రయత్నమత్యంతాభినంద్యము.

ఈయూణ్ణి వేంకట వీర రాఘవాచార్యులు,
(ఆంధ్రగీర్వాణసాహిత్యపరిషదధ్యక్షులు, విజయనగరము.)

వర్ణనరత్నాకరము

పండితాభిప్రాయములు.

M. R Ry.

C. Ramalinga Reddy Garu,

Vice Chancellor, Andhra Uuniversity,

Bezwada.

My Dear Sir,

Many thanks for the copy of your valuable book "Varnana Ratnakara" which you were good enough to present to me. It is an admirable compilation which will give people a fairly good idea of the range and beauty of Telugu poetry.

మ. రా. రా. శ్రీ కట్టమంచి రామలింగారెడ్డిగారు,

వైస్ ఛాన్సిలర్, ఆంధ్రవిశ్వవిద్యాలయము

బెజవాడ.

అయ్యా!

మీరు దయచేసి నాకుఁ బంపిన 'వర్ణనరత్నాకరము'ను మీ యమూల్యగ్రంథ మందినది;

పెక్కు-వందనములు.

ఆంధ్రకవిత్వముయొక్క విస్తీర్ణతయెట్టిదో సౌందర్యమెట్టిదో చాల వఱకు లోకమునకుఁ దెలియఁజేయుఁగలుగునదియు మెచ్చుకొనఁదగినది యు నగు కూర్పు మీ గ్రంథము.

ఆంధ్రపత్రికాధిపతులు మ. రా. శ్రీ దేశోద్ధారక
కాశీనాథుని నాగేశ్వరరావుపంతులుగారు, చెన్నపట్టణము
మహారాజశ్రీ దాసరి లక్ష్మణకవిగా రాంధ్రలోకమునకు చిర
పరిచితులు. వారు రచియించిన నాటకాదిగ్రంథములు వారిరచనా
సామర్థ్యమును తెలుపుచున్నవి. వారు చిరకాలమునుండియును చాల
పరిశ్రమచేసి ఆంధ్రగ్రంథములనుచదివి పరిశీలించి "వర్ణనరత్నాకరము"
అను గ్రంథమును సిద్ధముచేసిరి. ఆగ్రంథమునందు మహాకవులు
రచియించిన కావ్యాదిగ్రంథములనుండి కాలానుక్రమణముగ వివిధ
వర్ణనలను పరిశోధించి ప్రత్యేకశీర్షికలక్రిందను చేర్చిరి. ఈగ్రంథావ
లోకనమువలన నాంధ్రవాఙ్మయమంతయును మనోగోచరమయిసహజా
నందము గలుగఁగలదు. వీరేరితీసిన పద్యములన్నియును రత్నములవలె
ప్రకాశించుచు మనోహరముగ నున్నవి. ఈగ్రంథము బహుగ్రంథముల
సంపుటిగ నున్నది. గ్రంథమును కలిగియున్నవారందఱును మహాకవుల
సాంగత్యలాభమును బొందఁగలరు.

మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులుగారు
చెన్నపట్టణము.

సరస్వతిలోకమున ఎన్నివిధముల విలసించునో కని ఎప్పటికప్పటి
కాశ్చర్యానందము లనుభవింపవలయునేగాని అన్నివిధములును ఊహా
కు ఎవరికిని ముందుగా అందవు. అష్టావిశేషములలో శ్రీ దాసరిలక్ష్మణ
స్వామిగారి మహోహూద్యము మొక్కటి. వీరికిమున్ను వీరివలెనే బహు
గ్రంథగతవిషయములను ఏకత్ర సంకలించి లోకులకొసంగినవారు సర్వ
విషయములను సంపూర్ణముగా పరామర్శించినవారు గారు. వీరు అల్లు
ఏకదేశమాత్రప్రదర్శనముచే తనియక ఈభాషయందు వర్ణనలు ఎన్ని

విధముల నెలకొనియున్నవో అన్నిటికిని సమగ్రముగా సకలగ్రంథముల నుండియు వాఙ్మయమును ఉద్ధరించి ఒక్కధర్మాస్టమున నిలిపినారుం ముద్రితాముద్రితములగు పరశ్శతగ్రంథములనుండియు వర్ణనలనుకూర్చి నారు. ఇన్నిగ్రంథముల యుపలబ్ధికి వీనియందు తాటియాకుప్రాతలలోఁ గూడ నున్నవానినిసయితము ఇంతబాల్యములోనే చదివి రసమెఱిఁగి సమకూర్చుట నాకు ఆశ్చర్యకరముగా నున్నది. ఈయుద్యమముయొక్క ప్రయోజనము కష్టమెఱుఁగనివారికి తెలియదు. ఇట్టిగ్రంథమొకటి నాకు చిరకాలమునకు మున్ను దొరకియుండిన మదీయశైషధవ్యాఖ్యకు ఆముక్తమాల్యదావ్యాఖ్యకును మిక్కిలి సాయమయి యుండును. దీని యందు కవుల కాలక్రమమునుగూడ వాటించినారు. అది కరమపేక్షణీ యము. ఇది గ్రంథకోశములందును పండితులకేమి విద్యార్థులకేమి కవుల కేమి ఎల్లవారికిని భాపాదేవతయొక్క పండిన పెరటికల్పకముగా నుండునని చెప్పనక్కఱలేదు.

ఆంధ్రసాహిత్యపరిషత్కార్యనిర్వాహకులును

శ్రీసూర్యరాయాంధ్రనిఘంటుసంపాదకులును రిజిష్ట్రడిప్యూటి కలెక్టరుగారును నగు మహారాజశ్రీ జయంతి రామయ్యపంతులుగారు,

ముక్తేశ్వరము.

దాసరి లక్ష్మణస్వామిసంకలితమగు "వర్ణనరత్నాకర" మను గ్రంథ మచ్చటచ్చటఁ జూచినాఁడను. ఇందనేకములు రసవంతములగు పద్యములు గలవు. దీనివలన నాంధ్రకవిత్వము కాలక్రమమున నెట్లు మాఱినదో తెలిసికొనుటకవకాశము కలుగునని నాయభిప్రాయము. ఉద్యమము మంచిది.

ము.రా.శ్రీ చిలుకూరి నారాయణరావు, ఎమ్. ఏ. ఎల్. టి.
అనంతపుర దక్షిణమండలకళాశాలయందు సంస్కృతాంధ్ర
కర్ణాటక భాషాధ్యాపకులు.

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు రచించిన "వర్ణన కల్పాకరము" అనేపుస్తకమును చూచినాను. అందులో ఒక్కొక్క విషయమునుగురించిన పద్యములనన్నిటిని ఆయాకవులకాలమునను సరించి ఒక చోటికిచేర్చి ఉంచినారు. ఇట్టిగ్రంథములు ఇంగ్లీషులో ఉన్నవి. తెనుగులోకూడా కొన్ని ఉన్నవికాని, అవి అంత విపులములుగా లేక పోవడముచేత ఉపకారకములు కావు. శ్రీ లక్ష్మణస్వామిగారు ఈ గ్రంథమునకనేకసంవత్సరములనుంచీ, ఎంతో శ్రమపడికూర్చి, ఆంధ్రులకు గొప్ప ఉపకారము చేసినారు. ఈపనిలోఉండేకష్టము సాధారణ జనులకు బోధపడదు. ఇట్టి ఉద్గ్రంథము లింకా ఎన్నో తెనుగులో వెలువడేరవలసిఉన్నవి. ఇట్టి గొప్పపనులకు పూనుకొనేవారికి శ్రీ లక్ష్మణస్వామిగారు మార్గదర్శకులయినారు. వారుపడినశ్రమకు ఆంధ్రులు కృతజ్ఞులుకాగలరని నాఅభిప్రాయము. వారిట్లే ఇంకను కృషిచేసి ఆంధ్రసాహిత్యమునకు వన్నె తెచ్చుటగాక అని కోరుచున్నాను.

ము.రా.శ్రీ ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావుపంతులుగారు,
చెన్నపురి.

మదీయగ్రంథప్రకటనమున నాకిహపరలోకముల శాశ్వతస్థానం ము గలిగించి యభినవభోజుఁడని విఖ్యాతిగడించిన శ్రీ పిఠాపురమహారాజులవారి కాశీతుంమను, నాకుఁ బరమమిత్రుండైన క్రొత్తవల్లి పద్మనాభశాస్త్రులవారిచే సాహిత్యాన్నప్రాశయుఁ గొన్నవాఁడను నైన జాసరి లక్ష్మణస్వామిచే గ్రథితుఁడైనవర్ణనరత్నాకరము కవితాకామినికిఁ

గొప్పయుంకువలు సంపాదింప సాహిత్యమకరాలయంబున దేవ్రలాడు వాడికిని సాహిత్యరసాస్వాదనతత్పరులకు నుపకారంబగుట యీగ్రంథ మత్యంతశ్లాఘ్యము.

ఉదాహృతపద్యముల కాకరములుగ్రాయుట యత్యంతావశ్యక ము. ఈగ్రంథము కేవలాత్యంతప్రయాసకృతమనుటనిస్సంశయము. దీనికై దీర్ఘకాలము శ్రమించి యముద్రితగ్రంథములను సేకరించి పఠించి పద్యరత్నము లేఱిన వీరియోగ్యత, నోపిక, సాహిత్యపటిమయు శ్లాఘ్యము. ఇది బాలకవుల కేగాక పోషకవులకును భానమార్గప్రదర్శ నంబునను సూచనలయందమును మిక్కిలి తోడుపడఁగలదు. వినోదపవన మునకును దగియున్నది గావున నిది సమస్తజనులకు నాదరణీయమగు.

బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారు, శతావధానులు
(తిరుపతివేంకటకవులు) కడియము.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు తాము ప్రయత్నపూర్వ కముగ బహుగ్రంథములనుండి సంగ్రహించి, రచించి, ముద్రింపించు చున్న వర్ణనరత్నాకరగ్రంథము నాకుఁజూపిరి. స్థాలీపులాకన్యాయమునఁ జదివిచూచితిని. ఈపుస్తకము తెలుఁగుబాసలోఁ బాండిత్యము సంపా దించుకోఁగోరు భావికవిద్యార్థులకుఁ, గవులకు, విమర్శకులకు నత్యం తోపకారకంబని ఇవివఱకు సభిప్రాయములొసఁగిన పండితులయభి ప్రాయములయందలి సంగతులతో నేనుగూడ నేకీభవించుచునా న్న.

మహోపాధ్యాయులును, విమర్శకులు నగు
బ్రహ్మశ్రీ కాశిభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారు, కాకినాడ.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారు విరచించిన వర్ణనరత్నా

కర " మను గ్రంథరాజము నక్కడక్కడ వినియున్నాను. ఇది యాంధ్ర సారస్వతమున కమూల్యాలంకారముగ నుండుననుటకు నేవిధమగు సందియము లేదు ఇయ్యది కవులకు, విమర్శకులకు, చరిత్రప్రియులకు, భాషాభిమానులకు మిగుల సాహాయ్యకారిగా నుండుటయేగాక పామర జనులకుఁ గూడ నానందదాయకమ్మును, వివేకప్రదమ్మును నై యల రారుచుండును. ఈయుద్గ్రంథమును విరచించుటకై గ్రంథకర్తగారు తీసికొనినశ్రమ కమురంగడు శ్లాఘనీయము. సారస్వతవిషయములగు సర్వవిశేషములునుగల యిట్టి యుద్గ్రంథములిదివఱ కాంధ్రమున లేవు. నేఁటికాకొఱఁత తీరినదని చెప్పుట కెంతయు సంతసముగనున్నది.

కవిసార్వభౌమ బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు
రాజమండ్రి.

నన్నయరత్నాకరము. ఇది శ్రీ వాసరిలక్ష్మణస్వామిసంకలితము. ఇందు నన్నయ మొదలుకొని వీరేశలింగకవిపర్యంతమునగుకవులు రచియించిన 200 గ్రంథములనుండి సుమారు 1500 వర్ణనాంశములు చేర్పఁబడినవి. అందుఁ జివర బంధగర్భచిత్రాదికవిత్వములోనగు కొన్ని కవితాచమత్కారములును బేరొక్కనంబడినవి. 'ఈగ్రంథ మొక్కఁడు చేనిడికొన్నఁ గవులగ్రంథములన్నియుం జదివిన ఫలంబు గలుగక మానదు. కవులకును గవితాప్రియులకు నిది కల్పవృక్షము. ఇంతకుము న్నిట్టికార్యమునకుం గడంగినవారుకొండఱు గలిగిరిగాని వారువీరివలెఁ గృతకృత్యులు కాఁజాలకపోయిరి. ఈకృషికి 15 సంవత్సరములు పట్టి నట్లు తెలియుచున్నది. అంతపని యీసంకలనముండున్నదని గ్రంథమే చెప్పుచున్నది. సమగ్రవర్ణనాంశములతో నలరారు నీగ్రంథము సర్వ జనాశరణీయంబగునని నాయభిప్రాయము.

చొటుపద్యమణిమంజరీత్యాదిగ్రంథప్రకాశకుఁడు ఉభయభాషాకవులు
నగు మ. రా. శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, చెన్నపురిం
అయ్యా సంస్కృతమునఁ బద్యరత్నభాండాగారమువలె తెలుఁగున
మీరుసంధానించుచున్న వర్ణనరత్నాకరము ప్రచారముఁగాంచఁగలను.
కవులకు, విమర్శకులకు, విద్యార్థులకు నిదికరము సాహాయ్యకరమును
కవికాలము, కావ్యాశ్వాసపద్య చేర్చుట యత్యావశ్యకమే. ఇది
యెంతో పరిశ్రమచేసినఁగాని కానిపని. అసామాన్యమయిన మీ
పరిశ్రమ నభినందించుచున్నాఁడను.

ప్రబంధమణిభూషణాద్యనేకసద్గ్రంథసంపాదకులు
విస్మృతకవిగ్రంథప్రకాశకులు విమర్శకాగ్రేసరులునగు
మ. రా. శ్రీ మానవల్లి రామకృష్ణకవిగారు, M.A. చెన్నపట్టణము.

శ్రీమద్దాసరి లక్ష్మణస్వామిగారిచే రచింపఁబడిన వర్ణనరత్నా
కరము నచ్చటచ్చటఁ జూచినాఁడను. ఇందుదాహరింపఁబడిన పద్యము
లకు మూలగ్రంథముల నామములను విషయసూచికను దిలకింపఁగా
వీరు బహుకాలము బహుగ్రంథములఁ జాలఁబూనికతోఁ బరీక్షించి
మంచిమంచిప్రకరణములలోని యుత్కృష్టపద్యములనే యేఱియున్నా
రని తెలియుచున్నది. నేటికాలపుస్థితిననుసరించి బహుగ్రంథములు
సాంతముగఁజదివి నానాకవుల నానావిషయముల మనోభావముల
వ్యక్తులెఱుంగఁజాలనివారికి నిక్కముగా నిట్టిగ్రంథములు నిధిప్రాయ
ములు. ఇందు దేశకాలస్థితులననుసరించి కవికాలనిర్ణయములును
బద్యములు గ్రహింపఁబడిన ప్రకరణములును జూపఁబడియె. భాష
యంబు గ్రంథకర్తగారికిఁగల యాదరణమును నేతద్భాషాసేవయుఁ
దప్పక యెల్లరు మెచ్చుకొనుదురని నమ్ముచున్నాను.

విజ్ఞానచంద్రికాగ్రంథమండలీప్రతిష్ఠాపకులు

మ. రా. శ్రీ కొమర్రాజు వెంకటలక్ష్మణరావుగారు, చెన్నపట్టణము.

శ్రీయుత దాసరి లక్ష్మణకవిగారు రాంధ్రులయుపయోగార్థము ఆంధ్రవాఙ్మయమునంతను పరిశోధించి కూర్చుచున్న "వర్ణనరత్నాకరము" అనుగ్రంథమును చూచి చాల సంతసించితిని. ఇట్టిపనిచేయుటకు నెంతయు సహృదయతయుఁ బాండిత్యమును ఓపికయుఁ గావలయును. ఇయ్యది కవిత్వముచెప్పఁదలఁచినవారికిఁ గల్పవృక్షమువంటిదనుటకు సందేహములేదు. వాఙ్మయచరిత్రయు, ఆంధ్రకవితాభివృద్ధి యెట్లయినదియుఁ దెలిసికొనఁగోరువారికిని ఈగ్రంథము ఎక్కువగా నుపయోగింపఁగలదనుటకు సందేహములేదు.

రావుసాహెబ్ గిడుగు వేంకటరామమూర్తిపంతులగారు,

బి. ఏ. పర్లాకిమిడి.

మీరు ప్రకటించు "వర్ణనరత్నాకరము" చూచినాను. ఇది సుభాషితరత్నభాండాగారము వలెనే అనేకవిధములుగ ఆంధ్రులకు ఉపయోగం కాగలదని నానమ్మకం. ఇందులో అముద్రితగ్రంథముల నుండికూడా పద్యములెత్తి ప్రకటించినారు. తాళపత్రగ్రంథములు సులభముగాదొరకనివారికి ఈపద్యములు చదవగానే ఆగ్రంథముల గురించి కొంతవరకు తెలుసుకొనుటకు అవకాశము కలుగుతుంది. ఆంధ్రసారస్వతములోఁ గల వర్ణనరత్నము లన్నిటిని సంగ్రహించి ఆంధ్రులకు మీరందజేసిరి. ఈపని ఎంతకష్టమైనదో అనేకగ్రంథములు పరిశీలిస్తూఁ ఉన్నవారికి బోధపడుతుంది. మీపరిశ్రమలవల్ల ఆంధ్రుల కెంతో మేలుకలుగవచ్చునని నానమ్మకం.

ఆంధ్రభారతీతీర్థప్రధానులు మ.రా.శ్రీ బుర్లా వేంకటగిరి రావుగారు, ఎం.ఏ. విజయనగరము.

మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు సమకూర్చిన "వర్ణన రత్నాకరము" అనే తెలుగుగ్రంథములో కొన్ని భాగములు నాకు విని పించి నాయభిప్రాయము కోరినారు. ఆంధ్రకావ్యమహోదధినుండి వెలికొనిన జాతిరత్నము లీవర్ణనలు. ఇవి పలువిధములై ఆంధ్రకవితాచరిత్ర పరిణామమును సూచించును. ఈవర్ణనలు గల యసలుకావ్యములు శృంగారప్రధానములగు ప్రబంధములు. ఈప్రబంధములు పాడినపాటనే పాడుచుండుటచేత నేమో మనుచరిత్ర వసుచరిత్ర కళాపూర్ణోదయ ములవంటివిమూత్రిము ప్రచారములోనుంచి మిగిలినవాటిని ప్రొయ్యి నిడవలయునని కొందఱుమహానీయు లందురుగాని ఆంధ్రదేశమందలి దేవాలయకట్టడములవలె ఈకావ్యములుకూడ ఏకపక్షంగా నున్నప్పటి కిని సమాదరణీయములును, హృదయాకర్షకములును అగు చిత్రికల్ప నలతో భాషాశిల్పనైపుణ్యమునందు ప్రత్యేకతను చూపుచున్నవి. ఈసంగతి ఈకూర్పులో విశదము కాగలదు. పలుపుస్తకపండితులకే చెప్పియున్న ట్లీగ్రంథము కవులకు, విద్యార్థులకు, విమర్శకులకు సాహిత్యపరులకును అత్యంతోపయోగకరము కాగలదు. ఈసంఘటన ప్రయత్నము చాల ప్రశంసనీయము.

జాతీయ సుప్రసిద్ధాంధ్రకవులు

మ. రా. శ్రీ. వేంకటపార్వతీశ్వరకవులు, కాకినాడ:

మనోజ్ఞచిత్రంబులనెల్ల నొక్కయద్దమునఁ బ్రతిబింబింపఁజేసి నట్లు మధురరసంబులనెల్ల నొక్కరసాయనంబున సమ్మేళనంబుగావించు నట్లు బహుముఖంబులఁ బ్రవహించుచున్న యాంధ్రకవితాసరస్వతుల

కేక ముఖంబుగావించిన యీ ,, వర్ణనరత్నాకరము " మహాత్ములగు
నాంధ్రమహాకవులనందఱి నొక్కచోఁ బ్రబర్శించు దివ్యజ్ఞానదీపమువలె
నియ్యాంధ్రలోకమున వెలయఁజాలియున్నదని చెప్పుట యతిశయోక్తి
కాదని భావించుచున్నాము.

అతిప్రయత్నమున నిట్టిసంఘటనముంగావించిన శ్రీ దాసరి
లక్ష్మణస్వామిగా రాంధ్రులకృతజ్ఞత కెంతయుఁ బాత్రులైయున్నారు.
చిన్నతనముండియు నిట్టి భాషావిషయికసత్కార్యములయందే పాటు
పడుచున్న వీరికిఁ బరమేశ్వరుఁ డాయురారోగ్యభాగ్యములొసంగుఁగాక

అనేక నాటకాదిగ్రంథకర్తలు సుప్రసిద్ధవక్తలు నగు
మ.రా.శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు, రాజమండ్రి.
పీఠికాపుర వాసులగు శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారిచేత సమ
కూర్పఁబడిన ,, వర్ణనరత్నాకర" మనుగ్రంథమునఁ గొన్నిపద్యములు
విని దానియేర్పాటునంతయు గ్రంథకర్తగాఁదలన నాకర్ణించి మిక్కిలి
సంతసించితిని. అనేక నూతనాలంకారములతో విరాజిల్లుచున్నయాం
ధ్రసారస్వతమున కిట్టిమహాగ్రంథము లేకపోవుట గొప్పలోపము. అనేక
ముద్రితాముద్రితగ్రంథములను పరిశోధించి చిరకాలము శ్రమపడి
యాంధ్రివాఙ్మయమునంగల యాలోపముఁ దీర్చినందుకు లక్ష్మణస్వామి
గారి కాంధ్రులు కృతజ్ఞులయి యుండవలెను. ఈమహాగ్రంథ మెవ్వని
యొద్దనుండునో యాతఁడు సకలాంధ్రకవులమధ్యమున గూర్చుండి
వారితో ముచ్చటించినట్లే యానందపారావారమున దేలుచుండును.
సకలపుష్పలతాభరితమైనయుద్యానవనమట్లు సర్వరత్నాగ్రథితమైనహార
మట్లు సకలవస్తుసంపూర్ణమైన యంగడియట్లు పాఠకుల కీగ్రంథము
మహామోదప్రదమై యమూల్యమై మనోరంజకమై విరాజిల్లుఁగాక.

మ. తా. శ్రీ శేషాద్రికవులు, శతావధానులు,
నందిగామ, కృష్ణాజిల్లా.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారుకూర్చిన వర్ణనశతాకరము పతనాస్పదమనుటలో సంశయములేదు. మహాకవుల యమూల్యభావములు సుస్వరూపమునొందుసవకాశము వర్ణనావసరములయందె తటస్థించును. కాన ప్రబంధసముద్రములో వర్ణనపద్యములు రత్నములె. అట్టిరత్నముల నుద్ధరించి యాంధ్రభాషాసేవకులకు, బంచి యొసంగ సాహసించి కృతార్థుడైన యీలక్ష్మణస్వామిగారు ఆంధ్రలోకమున శాశ్వతకీర్తి గడించిరి.

ముద్రితాముద్రితగ్రంథములనుండి వర్ణనాంశములయందుగల శసవత్తరములగుపద్యములసేరి కవికాలాదికముల నిరూపించి సంకలితం బొనరించుటలో గ్రంథకర్తగారు మిగుల శ్రమపడి యాంధ్రిమహాజన కృతజ్ఞతాపాత్రులైరి. భగవంతుడీగ్రంథకర్తగారికిని జిరాయుర్భాగ్యములఁ బ్రసాదించి యుత్తమగ్రంథముల రచింప ననుగ్రహించుఁగాక.

శ్రీ విజయనగరంమహారాజావారి ఆగ్లేయపాఠశాలా ప్రధానసంస్కృతోపాధ్యాయులగు మేజేపల్లి వేంకటరమణాచార్యులుగారు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సంకలితమయిన వర్ణనశతాకరమును నే నచ్చటచ్చట జదివియున్నాను. ఇట్టిగ్రంథ మొకటి లేదనుకొరత నీయాంధ్రిలోకమున కీగ్రంథకర్తగారు పూర్తి జేసినందుకు మిగుల సంతసిల్లుచున్నాను. ఈగ్రంథము కవనముజెప్పు వారికి నితరాంధ్రపండితులకు మిక్కిలి యుపయోగకరమని తలంచుచున్నాను. గ్రంథసంకలన మత్యద్భుతముగా నున్నది. ఇది లోకమునకు మహోపకారము జేయును.

శ్రీ పీఠికాపురసంస్థానపండితులు వ్యాఖ్యాతలు నగు
బ్రహ్మశ్రీ పురాణపండ మల్లయ్యశాస్త్రులుగారు.

మ. రా. శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారు తెలుఁగుగ్రంథము
లన్నిటినుండి యేర్చి కూర్చిన ‘వర్ణనరత్నాకరము’ను పొత్తమును
నేనక్కడక్కడఁ జూచితిని. సంస్కృతభాషయందు మున్నిట్టికావ్య
మును బద్యరత్నభాండాగారమనుదానిని జాలంగాలముక్రిందటనే
చూచితిని. అప్పటినుండియు దెనుఁగున నిట్టికావ్యముండునేని మిక్కిలి
యుపకరించునుగదాయని తలఁచుచుంటిని. చిరకాలమునకు నేనట్టికా
వ్యమును జూడగల్గినందులకు మిక్కిలి సంతసించుచున్నాను. ఈగ్రంథ
మును మిక్కిలి జాగ్రత్తగాఁ జూచినచో నించుమించుగా నాంధ్రగ్రంథ
ముల రచియించిన మహాకవులందఱియాశయములు గ్రహింపవచ్చునని
నాయభిప్రాయము. ఇందు శృంగారాదిరసములన్నియు ప్రసాదాదిగు
ణములన్నియు మొదలగు కావ్యలక్షణములెల్ల నుండఁబోలునని
తలంచెదను. ఇన్నిమహాగ్రంథములను సంపాదించి చక్కఁగఁబరిశీలించి
ప్రశస్యములగు వర్ణనములఁగూర్చి విభజించి వ్రాయుట మిక్కిలి
శ్రమాకరమని నిస్సంశయముగాఁ దోఁచును. ఇట్లు మిక్కిలి శ్రమపడి
యిట్టి మధురతరగ్రంథము నాంధ్రలోకమునకుఁ గల్గఁజేసిన వీరు మిక్కిలి
శ్లాఘ్యులని నాయభిప్రాయము.

మహారాజశ్రీ కూచి నరసింహముపంతులుగారు బి. ఏ.
రిటైర్డు హెడ్‌మాస్టరు పిఠాపురంహైస్కూలు.

దాసరిలక్ష్మణస్వామిగారిచే సంకలితమైన ‘‘వర్ణనరత్నాకరము’’
లోని కొన్నిపద్యములు చదివినాను, మిగుల మనోహరముగా నున్నవి.
ఇది విజ్ఞులవిచేచనాగ్రహారాస సాధ్యమైనపని. ఈగ్రంథము సమస్తభోగ

పదార్థము లొక్కచో సమకూర్చి పెట్టినయాపణము పలె విద్యాభిలాషు
లగు పెద్దలకుఁ బిన్నలకుఁగూడ మిక్కిలి యుపయుక్తమై నాతిశ్లిమ
ముగా వాటికిఁ బ్రతివిచిత్రభావభాషానందముల విందిడుననుటకు
సందేహము లేదు. ... ...

ఆంధ్రగీర్వాణభాషావిశారదులు, కవితల్లజులు నగు
మ.రా.శ్రీ శ్రీ విక్రమదేవవర్మగారు, విశాఖపట్టణము.

గీ. ఆంధ్రసాహిత్యముకుర మ్మ్ము ♦ నాంధ్రకవిత
యనెడి పైఁడివన్నెలఁ గనుఁ♦గొనఁ గషమ్ముఁ
గవులకును రసికులకును ♦ గల్పకమ్ముఁ
బ్రబుధితవర్ణనరత్నాక♦రమ్ము సుమ్ము.

మ. రా. శ్రీ రాజా మంత్రిప్రెగడ భుజంగరావు బహద్దరు
జమీందారుగారు, అష్టావధానులు, ఏలూరు.

చ. ఒకనికి నారికేళములు ♦ నొక్కనికిఁ గదీఫలంబు లిం
కొకనికిఁ ద్రాక్ష యిష్టమయియుండుట నందఱికిఁ ఘనంపు టు
త్సుకత ఘటించు వర్ణనల♦తోఁ ఫలతోయముతోఁ సుధార్ణవ
ప్రకటితకీర్తిసంపద వి♦రాజిలు నీకృతిరాజమెంతయున్.

మత్తేభవృత్తమాలిక.

ఘనుఁడౌ నన్నయభట్టసత్కవిల స♦ద్గానంబుతోఁ నెట్టినా
ర్యనితాంతోన్నతవాక్యవీచికలతోఁ ♦ రంజిల్లునామంత్రి తి
క్కనరమ్యాన్వయసద్గభీరరచనా♦కాండంబుతోఁ నల్ల పో
తనవక్త్రోదితపద్యరత్నములతోఁ ♦ నాభాస్కరస్తవ్యపా
వనపాదంబులతోఁడ భూర్జటిగుఁ♦భక్తిధ్వనివ్యాప్తితోఁ

డను శ్రీనాథనవీనశయ్యను జొకాటంబై విరాజిల్లు సో
మునిరాకండగునుబ్బతో వివిలుఁడొ • మూర్తిపరిష్వండు రా
మునియాశ్లేషవిశేషపోషణముతోఁ • బొలార్చెందు తిమ్మన్నదా
రిని బెద్దన్నవచఃపరీవాహములతో • శ్రీకామలింగర్ధా
నినవీనామృతకల్పనేష్టజయడిం • డీరంబుతో వీరభ
ద్రునిసత్త్వపరిభవోడ రుద్రునిమహో • మోక్షప్రయోగంబుతో
డ నృసింహోజ్వలదూరదర్శనపటిష్ఠత్వంబుతో రంగనా
ధన్యపాలామలశబ్దశబ్దములతోఁ • దమ్మయ్యపూర్ణార్థగుం
భసతో సూరనసత్పథప్రచురశో • భాయుక్తసంచారత
వినుతింగాంచుచు లోకజాలమున వ్యా • ప్తింగాంచి యీనవ్యవ
ర్ణనరత్నాకర మెల్లకాలము బుధా • నందంబుఁ జేకూర్చెతన్.

మ. అలరత్నాకర మేమియిచ్చు వలవే • యన్ వల్లెవేయంగ ని
మ్మలరత్నాకర మిచ్చియిచ్చు నమృతం • బుం బద్యరత్నంబులం
బలుభంగంబులకాలయంబది; విపద్భంగంబుఁ గావించు ను
జ్జ్వలరత్నాకరమిద్ది; దీనఁదరియిం • పంజాలు లోకంబొగిన్.

దాట్ల సీతారామరాజుగారు, జొన్నవలస.

ఉ. ఎన్నిక కెక్కు-పద్యము ల • నేకము గూరిచి వర్ణనాబ్ధివి
ద్యన్నికరంబు గన్గొని సె • బాసనునట్లొనరించి తెంతయే
నిన్నిను మెచ్చఁగా వలదె • నీఋణ మీఁగఁగలేరు పాఠకుల్
సన్నుతిఁగాంచు నీయశ మ • జశ్రీము దాసరిలక్ష్మణాహ్వయా.

క. పురుషార్థంబులు నాలుగు
కరతలధాత్రియునుబోలె • ఘటియిల్లును నీ
వరవర్ణనరత్నాకర
మురుతరభక్తిఁ బఠించు • యోగ్యుల కెల్లన్.

మ రా. శ్రీ పప్పు మల్లి కార్జునరావుగారు, బి. ఏ.
డిప్యూటీతహస్సీల్ దార్, పిఠాపురము.

శ్రీయుత దాసరిలక్ష్మణస్వామిగారిచే సమకూర్చబడిన "వర్ణన రత్నాకరము"ను తిలకించినాఁడ. అయ్యది భాషాదోష కోక యు మూల్యభూషణం బగుటకు సందియము లేదు. పూర్వకవు లందఱు సభచేసియుండి యొక్కొక్కవిషయము పోటాపోటిగవర్ణించుచున్నట్లు చమువయల కీగ్రంథరాజము చదువువఱ్ల స్ఫురింపఁజేయును. ఇది కొత్తవారికి నాంధ్రగ్రంథములయెడ నభిరుచి జనింపఁజేయుచుఁ గవు లకును, వ్యాఖ్యాతలకును, బరమ్రప్రయోజనకారిగ నుండుననుట నిర్వివాదాంశము. మఱియు వర్ణనలు కాలక్రమము ననుసరించియే యుద్ఘాటింపఁబడుటచే మన పూర్వు లొక్కొక్కవిషయ మెట్లు పెంపు చేసి క్రమముగా వరించినదియుఁ దెలిసికొనుట కవకాశము గలుగు చున్నది. ఇట్లు వ్రాయుట చాల దుర్ఘటమగువిషయ మనుటలో భిన్నాభిప్రాయ ముండదు. ఎన్నియోరోజులు శ్రమపడి ఎన్నియో గ్రంథములు పరిశీలించి హృద్యమగువర్ణనలయంశ మరసి కలిగి యుండి వాని నొక్కచోఁ బ్రదర్శింపఁగలిగిన యీగ్రంథకర్తగారాంధ్ర పాఠకలోకమునకు మహోపకారముఁ గావించి వారి కృతజ్ఞతకు శాశ్వతముగాఁ బాత్రులై యున్నారు.

పూర్వగ్రంథాభిమానము నడలుచున్నయీకాలములో సార వంతములుకాని స్వతంత్రకల్పనాగ్రంథములకంటెఁ బూటుపడి రచిం చెడి యిట్టిగ్రంథములే భాషకు పెక్కునుడుంగు లుపకారము చేయు నని నాయభిప్రాయము. ఇట్టి వింకను విరచించుటకు దేవుఁ డీగ్రంథ కర్తగారి కాయుర్దారోగ్యైశ్వర్యాభివృద్ధు లొసంగుఁగాత.

మ. రా. శ్రీ సురభి తులసీదాసు నాయుడుగారు, బి.ఎ.బి.ఎల్.
డిస్ట్రిక్టు మునసబ్, ఏలూరు.

మ. రా. శ్రీ దాసరి లక్ష్మణస్వామిగారిచే ప్రకటింపఁబడుచున్న
"వర్ణనరత్నాకరము" ను మహాగ్రంథము ఆంధ్రసారస్వతాభివృద్ధికి
అత్యంతోపయోగముగా నుండును. ఆంధ్రభాషయందిట్టిగ్రంథ మిది
వఱకు ప్రకటింపఁబడియుండలేదు. ఆంగ్లభాషయందును ఆంగ్లకవుల
పాండితీగరిమను దెల్పుగ్రంథములు (anthologies)న్నను వర్ణనరత్నా
కరమునుబోలుగ్రంథములు ప్రకటింపఁబడియుండలేదు. ముద్రితములు
ను అముద్రితములు నైన అనేకప్రబంధములనుండి తొల్లింటికవిపుం గ
వుల పద్యరాజమునను ఆయావర్ణనస్థానములందుఁ బొందుపరుపఁబడి
నవి. ఆంధ్రకవితాకల్పవృక్షమని చెప్పదగు నీవర్ణనరత్నాకరము కవు
లకును, కవిత్వేచ్ఛగలవారికిని భాషాభిరుచిగలవారికిని మహోపయో
గమను టతిశయోక్తి కాజాలదు. గ్రంథకర్తగారు యేండ్లును పూండ్లును
పరిశ్రమగావించియుండివనేగాని యీమహాగ్రంథము నాంధ్రలోకమున
కందఁజేయుటకు సాధ్యమైయుండెడిదికాదు. ఆంధ్రులును ఆంధ్రభాషాభి
మానులును గ్రంథకర్తగారియెడల కృతజ్ఞులై యుండకతీరదు. వర్ణన
రత్నాకరము ఆంధ్రభాషాజ్ఞానజ్యోతియై ఆచంద్రతారకము విరాజిల్లు
గాక! ఈరత్నాకరమును సకలసద్గుణరత్నాకరుండును ఆంధ్రభోజుండు
నుఅగు శ్రీపిఠికాపురాధీశ్వరునకుఁ గృతియిచ్చుచెంతయుసమంజసము.

కవిభూషణ, కవిరాజ, శ్రీరాజా వత్సవాయ వేంకట
నీలాద్రిరాజుగారు, తుని.

ఉ. వ్యాకరణం బలంకరణవైభవమున్ రసభావపోషణ
స్వీకరణంబు వర్ణనవిశేషచమత్కరణం బనంగ నా
నాకవికావ్యలోకమున నాలుగుసారములగ్రంథ నింపు సు
స్వీకృత మయ్యె వర్ణనవిశేషచమత్కరణం బశేషమున్.

శ్రీమదమయ్యాప్పసంస్థానాధిపతులు
శ్రీరాజా వేంకటాద్రిప్పారావుబహద్దరుగారు,
మహారాజశ్రీ దాసరి లక్ష్మణస్వామిగారి 'వర్ణనరత్నాకర' మును జూచితిని. ఈగ్రంథము పండితులకుఁ బామరులకుఁగూడ నుపయోగించునది. ఈకవిగారిగ్రంథము లిదివరకు కొన్ని జూచియుంటిని. ఈగ్రంథమువాత్రము బహుకష్టముతోఁ బరిశోధించినశ్రద్ధయొక్కపర్యవసానము. మహాజను లీపుస్తకముఁ బరిశీలించునప్పుడు అనేకగ్రంథములనుండి సారముతీసి తమముందు దేలతెల్లముగాఁ బెట్టిన యీతద్గ్రంథనిర్మాత పరిశ్రమమును దలంతురుగాక.

బ్రహ్మశ్రీ కేతవరపు వేంకటశాస్త్రిగారు, విశాఖపట్టణము

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు గూర్చిన వర్ణనరత్నాకర మను గ్రంథమును జదివితిని. ఆంధ్రప్రబంధములనెడి మహాగహనంబునఁ బరిభ్రమించి మిక్కిలిగ పరిశ్రమించి మణిఖనిప్రదేశములవంటి యుత్తమవర్ణనములఁ బరిశీలించి యుత్తమజాతిపద్యరత్నంబులను సంపాదించి యొకమాలగా గూర్చి శ్రీయాంధ్రభాషామతల్లి కంఠసీమ నలంకరించి తదీయకాంతిసంతతులచే నాంధ్రభాషామతల్లి కేకాక తత్పుత్రులగు నాంధ్రమహాజనులకుఁగూడ వింతవన్నెగల్గించిన శ్రీలక్ష్మణస్వామిగారి పరిశ్రమకరంబు శ్లాఘనీయంబు. ఆంధ్రభాషాగ్రంథములఁ జదువలేనివారికి మనపూర్వకవుల యుత్తమవర్ణనామృతరససారమును రుచి చూపించినందుల కాంధ్రు లెంతయుఁ గృతజ్ఞత చూపవలయును. పెక్కుగ్రంథములసారమును సులభముగా చవిచూచుట కింతకంటె సులభసాధనము మనయాంధ్రమున నిప్పటికి లేదు. ఈగ్రంథ మాంధ్రులకు నాంధ్రభాషకురు మిగుల నావశ్యకము.

ఎర్నగూడెము, గౌరీపట్టణము వగైరాఎస్టేట్లు జమీందారుగారు మ.రా.శ్రీ కావ్యనిధి చెలికాని లచ్చారావుగారు, చిత్రాడ. దాసరి లక్ష్మణస్వామిచే వ్రాయఁబడిన ‘‘వర్ణనరత్నాకరము’’ నూత్నగ్రంథకర్తలకు శబ్దరత్నాకరముబోలె తనరారుచున్నది.మాజీయు నిందు సుప్రసిద్ధపూర్వకవిప్రణీతంబులగు అమూల్యగ్రంథరాజంబుల నుండి సముత్కృష్టవర్ణనాసమంజసములగు పద్యరత్నంబులు స్వీకరించుటంజేసి యమ్మహామహుల యమృతవచనంబు లొక్కటియెడ విరాజిల్లుచు గంటికద్దముగట్టినట్లు ‘‘ఆంధ్రకవిచరిత్రము’’ బోలె నీపూజనీయుల నెల్లర నొక్క సభామంటపము నలంకరింపఁజేసినట్లు ఎంతయు నెప్పారుచున్నది.

ఇయ్యది పాఠశాలలయందును, గ్రంథాలయంబులయందును ప్రవేశము గావించిన ఆంధ్రలోకమున కెంతయు నుపయోగకరముగా నుండును.

సుప్రసిద్ధవిమర్శకులు సకలజనమనోరంజనాది
మనోహరప్రబంధసంధానచతురులు నగు
మ.రా.శ్రీ నడకుమటి వీరరాజుపంతులుగారు, పిఠాపురము.

శ్రీయుత దాసరి లక్ష్మణకవివర్య సంకలితంబగు ‘వర్ణనరత్నాకర’ గ్రంథమును జాలవఱకుఁ బరీక్షించితిని.ఈయన దీనివిషయమునఁ గైకొనిన పరిశ్రమము మిగుల సంస్తవనీయము, ఆశ్చర్యదాయకము. అపారమైన యభిలాషముతోఁ గడుంగడు శ్రద్ధతో నిట్టిసత్కార్యము నకుఁ బూనిన యిక్కవికి నాంధ్యులందఱును మిక్కిలియు నప్పుపడి యుందురని చెప్పఁదగును. శర్కర, తైలము, పిష్టము—వీనిని వేఱుగ ననుభవించుటకంటె వాని నోపికమెయి నొకఖాద్యముగ నొనరించి యుపయోగించుటవలన నతిశయమైనరుచి యొనఁగూర్చు; యూయూగ్రం

భాగముల నప్పుడప్పుడు చదువుటవలనఁ గలిగెడునామోదముకంటె
నందందలి రసవత్తరవర్ణనములనెల్ల నేర్చికూర్చిన యీగ్రంథరాజము
తన్నఁజదువుభూపాభిలాషికి—భూపాభిలాషి కేయనఁటేల?—విద్యార్థికి
కవికి, పండితునకు—అందఱికిను గల్పతరువుంబోలె నతిశయానంద
ముం గూర్చుననుట యతిశయోక్తి గానేరదు. ఈగ్రంథమునందలి వర్ణ
నములలోని పద్యములన్నియు, నీయీగ్రంథములలోనివర్ణనములలో
మేలైనవియే యగుటంజేసి పాఠకులకు నిసుమంతయు విసువు జనింప
నేరదు. ఏతద్వర్ణనసంగ్రహకార్యమునందు నీతఁడుచేసినవ్యవసాయము
మఱి యేయితరశాస్త్రాభ్యసనమునం దుపయోగించియుండినను గొప్ప
పండితుఁడును పదవిం గైకొనియుండఁడును. కాని యప్పాండిత్యమును
గడియించుటవలనఁ గలుగు నల్పకాలస్థాయియగు యశముకంటె నీ
సంకలితగ్రంథమువలనఁ బొడము సమజ్ఞయే యాచంద్రార్కముగ
నుండుననని నిశ్చయముగఁ జెప్పవచ్చును.

ఈగ్రంథమువలన నాంధ్రలోకమున కింకొకగొప్పమేలుగలదు.
అది యేదియన, ఏకవియైన, దేనింగూర్చియైన, నేదియే నొకపద్ధతిమును
రచియింపవలయునను తలంపుఁగొనుచో, నిందులేని కొత్తభావమునఁ
గై యాకవి యన్వేషించునట్లు చేయుచు, వినూత్నభావములుగలపద్య
ము లాయాకవులచే రచియింపఁబడునట్లు చేయుచు, నాంధ్రభాషా
దేవిని నవనవాలంకారకలితను జేయునట్లీగ్రంథ మెంతయుఁగలదని
హృదయానందపూర్వకముగఁ జెప్పుచున్నాను.

శ్రీ గంధలగూడెము కుమారజమీందారుగారు.
శ్రీరాజా కోటగిరి వేంకటకృష్ణారావుబహద్దరుగారు.

అధికక్రమంజేసి శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారు సమకూ
ర్చుచున్న "వర్ణనరత్నాకరము" యొక్క పాశ్చాత్యము వర్ణనాతీతము.

ఈయుత్కృష్టగ్రంథరాజ మాంధ్రభాషాయోపామణికి నూత్నవిభూష
ణము. విమర్శకుల కీగ్రంథము కడుంగడుఁ దోడ్పడఁగలదు. అంధ్ర
లోకము లక్ష్మణకవి కెంతయుఁ గృతజ్ఞత చూపింపవలసియున్నది.

శ్రీ పిఠాపురం హైస్కూలుపండితులు
బ్రహ్మశ్రీ పెండ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు.

శ్రీయుతులగు దాసరి లక్ష్మణస్వామిగారిచేఁ గూర్పఁబడిన "వర్ణనరత్నాకరము"ను స్థాలీపులాకన్యాయముగఁ జదివితిని. అంధ్ర మహాకవుల యల్లికజిగిబిగువులు, ముద్దుపల్కులు, పదగుంభనములు, నొక్కమెఱఁగూర్చిన వీరిపరిశ్రమమతిశ్లాఘనీయము. వర్ణనరత్నాకరముఁ జదివినచో వర్ణనవిషయమునఁ జదువరుల కన్యగ్రంథపఠనమనవసరమని యు వర్ణనరత్నాకరముఁ జదువనిచో నన్యగ్రంథపఠనపరిశ్రమము వ్యర్థ మనియుఁ దలఁతును.

భవిష్యత్తున నీగ్రంథరాజ మాంధ్రవిశ్వవిద్యాలయపాఠ్యగ్రంథ ములలో నగ్రగణ్యమగుగాత మనియు లక్ష్మణస్వామిగారి కితోధికమగు పరిశోధనాశక్తి యలవఱఁగాకయనియు దేవదేవుని వేఁడుచున్నాను.

కల్పలతాధిపతులు సుప్రసిద్ధులు నగు మహారాజశ్రీ
ఆచంట వేంకటరాయసాంఖ్యాయనశర్మగారు, పార్వతీపురము.

వివిధరత్నములకు వివిధప్రదేశము లుత్పత్తిస్థానములు. అవి యన్నియు లభించుచోటు రత్నాకరము. కావ్యశరీరమునకు వర్ణనము లు రత్నములు. అంధ్రసారస్వతమునఁగల ప్రబంధరాజము లనేకముల నుండి వివిధవర్ణనములను రత్నములను సంగ్రహించి వర్ణనరత్నాకరము న సులభసాధ్యములఁ గావించినగ్రంథకర్త యెంతయుఁ బ్రశంసనీయుఁ డుఁ. సంగ్రహించిన రత్నములన్నియు సమూల్యములగుటచేత నీవర్ణన రత్నాకరమునకు విలువ యింతయనిచెప్పఁ నెవరితరము? కావలెనన్నంత

నే రత్నాలరాసుల నలవడఁజేయు నీవర్ణనరత్నాకరము హస్తగతమగు టవలన నాంధ్రలోకము ధన్యమగుచున్నది. గ్రంథసంపాదకులగు శ్రీ యుతులు లక్ష్మణస్వామిగారిఋణము నాంధ్రు లెన్నటికిని దీర్పఁజాలరు.

బ్రిహ్మశ్రీ వేది వేంకయ్యశాస్త్రులుగారు,
సంస్కృతోపాధ్యాయులు, మల్లాది సత్యలింగంహైస్కూలు, కాకినాడ.

అనేకగ్రన్థసముద్ధృతపద్యపూరితంబగు నీవర్ణనరత్నాకర'మను గ్రన్థము మాధుర్యాదిగుణములుగలిగి యనేక పుష్పసముద్ధృతమకరన్ద పూరితంబగు మధుకోశంబువోలె సర్వజనానన్దకమగుచున్నది.

ఆంధ్రగీర్వాణ విద్యాలయాధ్యక్షులగు మ.రా.శ్రీ తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు, గోదావరీతీరము, కొవ్వూరు.

శ్రీయుత దాసరి లక్ష్మణస్వామిగారిచే సమకూర్పఁబడిన వర్ణన రత్నాకరమను గ్రంథమును అందలిపధకమును గాంచితిని. గ్రంథమును చదువుటయే కష్టము. చదివినవానిలో సమానస్కంధములగు భాగములను స్ఫురించుట మఱియొకకష్టము. వానినేర్చి కూర్చుట యింకను గష్టము. వినినన్నిటిని ఆంధ్రవాఙ్మయమునఁగల పూర్వగ్రంథముల నెన్నిటినో పరిశోధించి అందందుఁగల వర్ణనలను విడదీసి ప్రోవులు ప్రోవులుగా నొక్కచోటఁ గనుబఱిచిన లక్ష్మణస్వామిగారి ప్రయత్న మెంతయు సంస్తవనీయము. మిగిలినవారిమాట యటుండ విసుర్మకో కిమున కీగ్రంథమువలనగలుగులాభ మపారము. వీరి మహోద్యమము నకు ఆంధ్రలోకము కృతజ్ఞులు. ఇంకను ఆంధ్రవాఙ్మయమున కిట్టిమ హోపకారమును చేయు లక్ష్మణస్వామిగారి కాయురారోగ్యములు కలుగుగాక.

శ్రీ పీఠికాపుర సంస్థాన విద్వత్కవులు శతావధానులు
బ్రహ్మశ్రీ ఓలేటి వేంకటరామశాస్త్రులుగారు,
(రామకృష్ణకవులు)

క. నిర్విఘ్నదీక్షతో సం
పూర్ణముఁ గావించి లోక♦మునకిచ్చిన నీ
వర్ణనరత్నాకర మా
కర్ణించితిఁ బరమకౌతు♦కం బుప్పొంగఁగ.

గీ. చెప్పితిమి హేలగా నిట్లు ♦ సేయుమనుచు
నడిగె గురుపదముగ హృద♦యమునన్నిల్పి
శ్రమమునకు నోర్చి వర్ణన♦క్రమములరసి
తుదకుఁ బూర్తిచేసితివి సం♦తోషమయ్యెం.

గీ. ప్రస్తుతిం గన్నయాంధ్రప♦బంధజాల
మెల్ల శోధించి విసువొక ♦ యింతలేక
దానఁ గలవర్ణనమ్ములు ♦ తత్తదుచిత
ఘణితి నేర్చి కూర్చుట పయి♦పయినఁ గలదె?

గీ. ఆంధ్రకావ్యప్రపంచంబు♦నందుఁ గల్గు
వర్ణనములెల్ల నరయంగ♦వలయునన్న
నరయఁగావచ్చు నీమ ర♦త్నాకరమునఁ
గరతల సమర్పితామల♦కంబుపగిది.

గీ. తెలుఁగుబాసను బెంపునొం♦దింపఁ జేయ
వలయు పనులెన్నొయున్నవి ♦ వానిలోన
నొకటి గావించి నీవృద్ధ♦న్యుండవైతి
సూక్ష్మబుద్ధివి ద్రాసరి ♦ లక్ష్మణకవి,

గ్రంథాదిపర్ణాళిక.

గ్రంథములనామములు.	గ్రంథకర్తలనామములు.	శతాబ్ది
అంగశృంగారము	ముడుంబనరసింహాచార్యస్వామి	19
అచ్చతెలుఁగురామాయణము	కూచిమంచి తిమ్మకవి [ర్యులు	17
అచలాత్మజాపరిణయము	తిరుమలబుక్కపట్టణవేంకటాచా	18
అనిరుద్ధచరిత్రము	కనుపర్తి అబ్బయామాత్యుఁడు	18
అధ్యాత్మరామాయణము	కాణాద పెద్దనసోమయాజి	17
అప్పకవీయము	కాకునూరి అప్పకవి	17
అభాగ్యోపాఖ్యానము	కందుకూరి వీరేశలింగకవి	20
అష్టమహిషీకళ్యాణము	తాళ్లపాక తిరువేంగళనాథుఁడు	16
అహల్యాసంక్రందనీయము	సముఖ వేంకటకృష్ణప్పనాయఁ	18
ఆనందసుందరీచాతుర్యవిలాస	బసవరాజు నాగేంద్రకవి [శు	18
ఆముక్తమాల్యద [ము	కృష్ణదేవరాయలు	15
ఇందుమతీపరిణయము	కుమారధూర్జటి	16
ఇందుమతీపరిణయము	మతుకుమల్లి నృసింహాకవి	19
ఉత్తరహరివంశము	నాచన సోమనాథుఁడు	14
ఉత్తరహరిశ్చంద్రోపాఖ్యానము	తక్కెళ్ళపాటి లింగన	18
ఉత్తరరామాయణము	కంకంటి పాపరాజు	18
ఉద్భటారాధ్యచరిత్రము	తెనాలి రామకృష్ణకవి	16
ఉషాకళ్యాణము	సైఫ మాయనకవి	18
ఒడయనంబివిలాసము	అజ్జరపు పేరయకవి	18
ఓఘువతీపరిణయము	అక్కినేపల్లి నృసింహాకవి	18
కకుత్స్థవిజయము	మల్లి అనంతభూపాలుఁడు	16
కళావిలాసము	నన్నెచోడదేవకవి	12
కళాపూర్ణోదయము	పింగళి సూరన్న	16

కవికర్ణరసాయనము	
కవిరాజమనోరంజనము	
కవిజనరంజనము	
కవిచకోరచంద్రోదయము	
కవిజనచకోరచంద్రోదయము	
కార్తికమాహాత్మ్యము	
కార్తికమాసమాహాత్మ్యము	
కాళహస్తిమాహాత్మ్యము	
కాళిందీపరిణయము	
కావ్యాలంకారచూడామణి	
కాశీఖండము	
కిరాతార్జునీయము	
కుచేలోపాఖ్యానము	
కుబ్జాకృష్ణవిలాసము	
కుమారనృసింహాము	
కుమారసంభవము	
కువలయాశ్వచరిత్రము	
కృష్ణకర్ణామృతము	
కృష్ణకళ్యాణము	
కృష్ణభూపాలీయము	
కృష్ణరాయవిజయము	
కృష్ణజన్మఖండము	
కృష్ణార్జునసంపాదము	
కృష్ణార్జునచరిత్రము	
కృష్ణామాహాత్మ్యము	
కృష్ణాభ్యుదయము	
కేయూరబాహుచరిత్రము	

సంకుసాల నృసింహాకవి	16
కనుపర్తి అబ్బయామాత్యుడు	18
అడిదము సూరకవి	18
అల్లమరాజు రామకృష్ణకవి	19
నారపరాజు కాంతకవి	19
కుందుర్తి వేంకటాచలకవి	18
మండపాక కామేశ్వరకవి	19
భూర్జటికవి	16
జొంది భద్రాద్రిరామకవి	19
విన్నకోట పెద్దన్న	14
శ్రీనాథకవి	14
గోపాలునిసింగయ్య	18
గట్టుపల్లిభవు	18
అక్కినపల్లి హరిదాసు	18
కొక్కొండ వేంకటరత్నశర్మ	19
నన్నెచోడ దేవకవి [కుడు	12
సవరము చిననారాయణనాయ	16
వెల్లపూడి వెంగనామాత్యుడు	19
అల్లమరాజు సుభద్రాహ్వాణ్యకవి	19
చంద్రకవి	19
కుమారభూర్జటి	16
గోపీనాథ వేంకటకవి [థాని	19
పేలిచెరుకుల వేంకటరామప్ప	19
మంత్రిప్రెగడసూర్యప్రకాశకవి	19
తాతంభట్టుగురుమూర్తిశాస్త్రి	19
మండపాక పార్వతీశ్వరకవి	19
మంచనకవి	13

కాకోక్తకము	16
కౌసల్యాపరిణయము	19
క్రీడాభిరామము	15
గణోదయము	19
గయోపాఖ్యానము	18
గాధేయోపాఖ్యానము	18
గంగాగౌరీవిలాసము	17
ఘటికాచలమాహాత్మ్యము	16
చంద్రిభానుచరిత్రము	16
చంద్రరేఖావిలాపము	16
చంద్రిదేవోపాఖ్యానము	...
చంద్రాంగదచరిత్రము	17
చంద్రికాపరిణయము	18
చంపూరామాయణము	17
చమత్కారమంజరి	17
చమత్కారరత్నావళి	20
చారుచర్య	13
చారుచంద్రోదయము	16
చిత్రిభారతము	16
చిత్రవతీపరిణయము	16
చిత్రసీమ	...
చెన్నపురీవిలాసము	19
చెన్నబసవపురాణము	19
చౌడేశ్వరీవిలాసము	18
జానకీరాఘవము	11
జాహ్నవీమాహాత్మ్యము	18
జైమినిభారతము	18
ఎట్టనకవి	14

శ్రీపాద వేంకటాచలకవి	16
వల్లభరాయకవి	19
చిలకమర్తి నారాయణకవి	15
రామనామాత్యుడు	19
అనంతనార్యుడు	18
వీరనార్యుడు	18
తెనాలి రామకృష్ణకవి	17
తరిగొప్పుల మల్లనమంత్రి	16
కూచిమంచి జగ్గకవి	16
ధూళిపాళ కృష్ణకవి	16
పైడిమర్తి వేంకటపతి	...
సురభివాధవరాయప్రభువు	17
బుగ్వేదకవి వేంకటాచలకవి	18
సింహాద్రి వేంకటాచార్యుడు	17
సత్యవోలు సోమసుందరకవి	17
మంత్రి యప్పన్న	20
చెన్నమరాజు చెన్నమరాజు	13
చరిగొండ ధర్మన్న	16
కుప్పిలి సీతారామకవి	16
కొంతి భద్రాద్రిరామకవి	...
మతుకుమల్లి నృసింహకవి	19
అత్తనూరి పాపయకవి	19
నన్నయభట్టు	18
జేతపూడి కృష్ణయ్య	11
ఏనుగు లక్ష్మణకవి	18
పిల్లలమర్తి పినవీరభద్రకవి	18
	14

తపతీసంవరణోపాఖ్యానము	అద్దంకి గంగాధరకవి	16
తారకబ్రహ్మరాజము	చింతగుంట రాధామాధవకవి	16
తారాశశాంకవిజయము	శేషము వేంకటపతి	18
తాలాంకనందనీపరిణయము	మరింగంటి సింగరాచార్యులు	17
దశకుమారచరిత్రము	కేతనకవి	13
దశరథరాజనందనచరిత్రము	మరింగంటి సింగరాచార్యులు	17
దశావతారచరిత్రము	ధరణిదేవుల నాగయామాత్యు	18
ద్వాత్రింశత్పుత్తలభంజికాకథలు	కోవలె గోపరాజు [డు	17
దిలీపచరిత్రము	కొటికలపూడి కృష్ణకవి	18
ద్రౌపదీపరిణయము	తిరుమలరాజ సూరపరాజకవి	18
ధనాభిరామము	నూతనకవి సూరన	17
ధరాత్మజాపరిణయము	కొత్తలంక మృత్యుంజయకవి	19
ధర్మఖండము	ఈదురుపల్లి భవానిశంకరుఁడు	18
ధర్మాంగదచరిత్రము	దాసరాజు	...
ధీరజనమనోవిరాజితము	తెనాలి రామలింగకవి	17
నయనోల్లాసము	దేవులపల్లి వేంకటకృష్ణకవి	19
నరసభూపాలీయము	మూర్తికవి	16
నరసభూపాలరాజీయము	సోమశేఖరకవి	19
నలచరిత్రము	సిరిప్రగడధర్మయామాత్యుఁడు	17
నలచరిత్రము (ద్విపద)	చక్రపురి రాఘవాచారి	17
నాగరఖండము	తుర్కారాజకవి, అయ్యంకిబా	16
నాగ్నజితీపరిణయము	వల్లూరి వరసింహాకవి [లసరస్వతి	18
నాచికేతూపాఖ్యానము	మిక్కిలి మల్లికార్జునుఁడు	17
నారసింహపురాణము	హరిభట్టు	17
నాసికేతూపాఖ్యానము	దుగ్గుపల్లి దుగ్గయ్య	15
నారాయణాచలమాహాత్మ్యము	అల్లమరాజు రంగధామకవి	18
నిరంకుశోపాఖ్యానము	కందుకూరి రుద్రకవి	16

నిర్వచనోత్తరరామాయణము	తిక్కన	13
నిర్వచనవిచిత్రరామాయణము	వేల్పూరి వేంకటకవి	19
నీతిసారము	ప్రతాపరుద్రకవి	12
నీతిశాస్త్రముక్తావళి	బద్దెనకవి	11
నీలకుంతలాపరిణయము	తులగాన నీలకంఠకవి	...
నీలకుంతలీవిలాసము	మాఘపూరి పట్టియ్య	...
సీలాసుందరీపరిణయము	కూచిమంచి తిమ్మకవి	17
నృసింహపురాణము	ఎఱ్ఱాప్రెగడ	13
నృసింహవిలాసము	పైడిపాటి వేంకటనృసింహాకవి	17
పంచతంత్రము	బైచరాజు వేంకటనాథుడు	15
పంచతంత్రము	దూబగుంట నారాయణకవి	15
పండితారాధ్యచరిత్రము	పాలకురికి సోమనాథుడు	15
పట్టాభిరామాయణము	ఘట్టు వేంకటరామకృష్ణకవి	18
పద్మపురాణము	మడికి సింగన్న	15
పద్మినీపరిణయము	ఉన్నవ యోగానందసూరి	...
పరమయోగివిలాసము	తిమ్మన్నపాలుడు	16
పర్వతపురాణము	శేషనాథార్యుడు	18
పలునాటివీరచరిత్రము	శ్రీనాథకవి	14
పాండురంగమాహాత్మ్యము	తెనాలి రామకృష్ణకవి	16
పాంచాలీపరిణయము	కాకమాని మూర్తికవి	17
పారిజాతాపహరణము	నంది తిమ్మన్న	15
పార్వతీపరిణయము	కోటి రఘునాథతొండమాన్	18
ప్రద్యుమ్నచరిత్రము [విలాసము	పొన్నాడ పెద్దిరాజు	...
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయ	గణపవరపు వేంకటకవి	17
ప్రబంధరాజశిరోభూషణప్రక్ర	గుడారు వేంకటదాసకవి	18
ష్టబలభీరామచరిత్రము		
ప్రబోధచంద్రోదయము	నండిమల్లయ్య, ఘంటసింగన్న	15

కుభావతీపరిణయము	పింగళి సూరన్న	16
పరిభులింగలీల	పిఠుపర్తి బసవప్ప	...
పరిభులింగలీల (ద్విపద)	పిఠుపర్తి సోమనాథుఁడు	16
బలరామక్షేత్రమాహాత్మ్యము	మండపాక కామేశ్వరశర్మ	19
బసవపురాణము (ద్విపద)	పాలకురికి సోమనాథుఁడు	12
బసవపురాణము	పిఠుపర్తి సోమనాథుఁడు	16
బహులాశ్వచరిత్రము	దామెరల వేంగళభూపాలుఁడు	16
బిల్వేశ్వరీయము	కొక్కొండ వేంకటరత్నశర్మ	19
బిల్వాణీయము	చిత్రకవి సింగరార్యుఁడు	18
బృందావనవిహారము	దామరాజు లక్ష్మీనారాయణ	19
బ్రహ్మోత్తరఖండము	శ్రీధరమల్లె వేంకటరామకవి	19
భద్రాపరిణయము	అల్లసురాజు సుబ్రహ్మణ్యకవి	19
భరతాభ్యుదయము	మాడభూషి వేంకటాచార్యుఁడు	19
భర్తృహరిసుభాషితము	ఎలకూచి బాలసరస్వతి	16
భర్తృహరిసుభాషితము	పుష్పగిరి తిమ్మన్న	18
భర్తృహరిసుభాషితము	ఏనుఁగు లక్ష్మణకవి	18
భర్తృహరిసుభాషితము	పోచిరాజు వీరన్న	18
భర్గుణచరిత్రము	బమ్మెర పోతనామాత్యుఁడు	14
భాగవతము	రెంటూరి రంగరాజు	16
భానుమతీపరిణయము	నన్నయభట్టాదులు	11
భారతము	అధర్వణాచార్యులు	13
భారతము	కాండూరి వేంకటదాసకవి	18
భార్గవపురాణము	శ్రీనాథకవి	14
భీమేశ్వరపురాణము	అనంతామాత్యుఁడు	15
భోజరాజీయము	కోటేశ్వరకవి	18
భోజసుతాపరిణయము	హరిభట్టు	17
మత్స్యపురాణము	చదువుల సోమలింగయ్య	18
మదనసాయకవిలాసము	అల్లసాని పెద్దన	15
మనుచరిత్రము		

మల్లాణచరిత్ర	...
మహాలక్ష్మీపరిణయము	...
ముగ్ధశృంగారము	19
మహేంద్రవిజయము	19
మార్కండేయపురాణము	13
మిత్రవిందాపరిణయము	17
మిత్రవిందాపరిణయము	19
ముకుందవిలాసము	17
మూర్తిత్రయోపాఖ్యానము	18
మైరావణచరిత్రము	19
యతిరాజవిజయము	19
యయాతిచరిత్రము	16
యాజ్ఞవల్క్యచరిత్రము	18
యాదవరాఘవపాండవీయము	18
యామినీపూర్ణతిలకావిలాసము	18
రంగరాయచరిత్రము	18
రంగనాథరామాయణము (ద్వ్య)	13
రంగనాథరామాయణము ,,	13
రంభానలకూబరవిలాసము	19
రఘురామచరిత్రము	19
రసికజనమనోభిరామము	17
రసికజనమనోరంజనము	20
రాఘవపాండవీయము	16
రాఘవపాండవీయము	19
రాజశేఖరచరిత్రము	16
రాజవాహనవిజయము	17
రాజశేఖరవిలాసము	17
రాధామాధవసంవాదము	18

ఎడపాటి ఎల్లనకవి	...
వడ్డిపర్తి కోనంరాజు	...
ముడుంబనరసింహాచార్యస్వామి	19
దేవులపల్లి సుబ్బరాయకవి	19
మారన	13
కుందుర్తి వేంకటాచలకవి	17
రావు జనార్దనరంగారావుగారు	19
కాణాద పెద్దనసోమయాజి	17
దంతులూరి బాపరాజు	18
మాడయకవి	19
దేవులపల్లి సుబ్బరాయకవి	19
పొన్నకంటి తెలగనార్యుడు	16
గట్టుప్రభువు	18
నెల్లూరి వీరరాఘవకవి	18
చెల్లపిల్ల నరసకవి	18
దిబ్బకవి నారాయణకవి	18
రంగనాథుడు	13
కాచభూపతి, విశ్వలరాజు	13
బండి వెంకటస్వామినాయనికవి	19
కృష్ణగిరి కృష్ణకవి	19
కూచిమంచి తిమ్మకవి	17
కందుకూరి విశేషలింగకవి	20
పింగళి సూరన్న	16
అయ్యగారి వీరభద్రకవి	19
మాదయగారి మల్లన	16
కాకమాని మూర్తికవి	17
కూచిమంచి తిమ్మకవి	17
వెలిదండ్ల వేంకటపతి	18

రాధాకృష్ణసంవాదము	మండపాక పార్వతీశ్వరకవి	19
రాధామాధవవిలాసము	సత్యవోలు సోమసుందరకవి	20
రాధికాసాంత్వనము	ముద్దుపళని	18
రామచంద్రోపాఖ్యానము	వారణాసి వేంకటకవి	19
రామచంద్రోపాఖ్యానము	మిక్కిలి మల్లికార్జునుఁడు	19
రామవిలాసము	ఏనుఁగు లక్ష్మణకవి	18
రామరాయవిలాసము	దేవులపల్లి సుబ్బరాయకవి	19
రామాయణము	భాస్కరాదులు	14
రామాయణము	మొల్ల	16
రామాయణము	గోపీనాథ వేంకటకవి	19
రామాభ్యుదయము	అయ్యలరాజు రామభద్రకవి	16
రామేశ్వరమాహాత్మ్యము	ఏనుఁగు లక్ష్మణకవి	18
రావువంశముక్తావళి	దేవులపల్లి వేంకటకృష్ణకవి	19
రుక్మాంగదచరిత్రము	ప్రౌఢకవి మల్లనార్యుఁడు [డు	14
రుక్మిణికళ్యాణము	జన్నాడ వేంకటరంగాచార్యుఁ	19
రుక్మిణీపరిణయము	కూచిమంచి తిమ్మకవి	17
రుక్మిణీపరిణయము	సత్యవోలు భగవత్కవి [రులు	18
రౌట్టమతకౌస్తుభము	అయ్యలరాజు, అయ్యలభాస్క-	18
లంకావిజయము	పిండిపోలు లక్ష్మణకవి	18
లక్ష్మణాపరిణయము	కుప్పిలి సీతారామకవి	...
లక్ష్మీవిలాసము	రాయసము వేంకటపతి	16
లక్ష్మీనారాయణపరిణయము	శివపల్లి సర్వోత్తమకవి	18
వరాహపురాణము	నందిమల్లయ్య, ఘంటసింగన్న	15
వరాహపురాణము	హరిభట్టు	17
వల్లభీపల్లవోల్లాసము	మాడభూపినృసింహాచార్యుఁడు	19
వసుచరిత్రము	రామరాజభూషణుఁడు	16
వాల్మీకిచరిత్రము	రఘునాథభూపాలుఁడు	17
వాసవదత్తాపరిణయము	వక్కలంక వీరభద్రకవి	18

వాసవదత్తాపరిణయము	ఎఱ్ఱమిల్లి లక్ష్మీనారాయణ	19
విక్రమసేనము	చిమ్మపూడి యమశేశ్వరుఁడు	13
విక్రమార్కచరిత్రము	జక్కనకవి	14
విజయసేనము	తిక్కనసోమయాజి (?)	13
విజయవిలాసము	చేమకూర వేంకటకవి	17
విజయనందనవిలాసము	మంగళగిరి ఆనందకవి	18
విజ్ఞానేశ్వరము	కేతన	13
విజ్ఞానప్రదీపిక	చెన్నవీరయ	19
విప్రనారాయణచరిత్రము	చదలువాడమల్లయకవి	16
విశ్వకర్మపురాణము	పీపూరి వేంకటాచార్యుఁడు	...
విశ్వగుణాదర్శము	తిరుమలబుక్కపట్టనచినతాతా [చార్యుడు	19
విష్ణుపురాణము	వెన్నెలకంటిసూరన్న	15
విష్ణుమాయావిలాసము	రోసనూరి వేంకటపతి	17
వీథినాటకము	శ్రీనాథకవి	14
వీరభద్రవిజయము	బమ్మెరపోతనామాత్యుఁడు	14
వేంకటాచలమాహాత్మ్యము	డామెర చినవేంకటరాయకవి	18
వేంకటాచలమాహాత్మ్యము	తరిగొండ వెంకమాంబ	18
వేంకటేశ్వరవిలాసము	చెళ్లపిళ్ల నరసకవి	19
వేదాంతరసాయనము	మంళగిరి ఆనందకవి	18
వైజయంతీవిలాసము	సారంగు తమ్మయ్య	16
వైశ్యపురాణము	శ్రీగుము భాస్కరాచార్యులు	18
శంకరవిజయము	ఆలూరి కుప్పనకవి	19
శంతనువిలాసము	అల్లమరాజు రామకృష్ణకవి.	19
శంతనూపాఖ్యానము	శ్రీభద్రాద్రిరామశాస్త్రి	19
శకుంతలాపరిణయము	పిల్లలమఱ్ఱి పినవీరభద్రకవి	14
శకుంతలాపరిణయము	రేవుణూరి వేంకటాచార్యుఁడు	18
శకుంతలాపరిణయము	కృష్ణకవి	18
శకుంతలాపరిణయము	పెద్దాడ నాగయామాత్యుఁడు	18

శకుంతలాపరిణయము	ఘక్కి వేంకటసరసయ్య	19
శతకంఠరామాయణము	లింగకవి, గంగకవి	17
శశిరేఖాపరిణయము	అప్పప్పకవి	19
శివజ్ఞానదీపిక	పెదపాటి సోమనకవి	...
శివరాత్రిమాహాత్మ్యము	శ్రీనాథకవి	14
శివరాత్రిమాహాత్మ్యము	లోకేరావు సోమనాథార్యుడు	...
శివయోగసారము	అనియాది గణపతిదేవుడు	17
శివలీలావిలాసము	కూచిమంచి తిమ్మకవి	17
శిశుపాలవధ	గోపీనాథ వేంకటకవి	19
శుకసప్తతి	పాలవేకరి కదరీపతినాయకుడు	18
శుద్ధాంధ్రోత్తరరామాయణము	కందకూరి వీరేశలింగకవి	20
శుద్ధాంధ్రభారతసంగ్రహము	కందుకూరి వీరేశలింగకవి	20
శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వ॥ నైష॥	కందుకూరి వీరేశలింగకవి	20
శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశ	మచ్చు వేంకటకవి	19
శృంగారనైషధము [చరిత్రము	శ్రీనాథకవి	14
శృంగారరసమంజరి	గుడిపాటి కోదండకవి	18
శృంగారరసాలవాలము	వెణుతుర్ల వడ్డికవి	18
శేషధర్మము	వెణుతురుపల్లి విశ్వనాథకవి	17
శేషధర్మములు	అల్లమరాజు సుబ్రహ్మణ్యకవి	19
శ్రీరంగమాహాత్మ్యము	భైరవకవి	15
శ్రీరంగమాహాత్మ్యము	కట్టావర దరాజేంద్రకవి	17
శ్రీరంగమాహాత్మ్యము	నల్లాన నృసింహాచార్యుడు	18
శ్రీరామస్తవరాజము	ముమ్మిడి మల్లనామార్యుడు	...
షట్చక్రవర్తిచరిత్రము	మల్లారెడ్డి	16
సంవరణచరిత్రము	తెనాలి రామకృష్ణకవి	16
సకలకథాసారసంగ్రహము	అయ్యలరాజు రామభద్రుడు	16
సత్యభామాపరిణయము	జిఱుమఱ్ఱి నరసింహకవి	19
సత్యభామాసాంత్వనము	కామేశ్వరకవి	17

సమీరకుమారవిజయము	పుష్పగిరితిమ్మన్న	18
సర్పపురమాహాత్మ్యము	కూచిమంచితిమ్మకవి	17
సర్వకామదాపరిణయము	శిష్టుకృష్ణమూర్తి	18
సానందోపాఖ్యానము	బాంధవకోటిశివరామకవి	16
సారంగధరచరిత్రము	చేమకూరవేంకటకవి	17
సారంగధరచరిత్రము (ద్విపద)	కూచిమంచితిమ్మకవి	17
సారంగధరచరిత్రము (ద్విపద)	బాణాలశంభుదాసు	18
సావిత్రీపరిణయము	దంతుర్తివత్సాత్రేయకవి	19
సింహాచలమాహాత్మ్యము	కూచిమంచితిమ్మకవి	17
సీతారామాంజనేయసంవాద	పరశురామపంతులగురుమూర్తి	18
సీమంతినీకళ్యాణము [ము	పెనుమళ్ళసోమకవి	17
సుదక్షిణాపరిణయము	తెనాలి అన్నయకవి	16
సునందాపరిణయము	చింతకుంట కోదండరామకవి	18
సుబ్రహ్మణ్యవిజయము	త్యాగరాజ మొదలి	19
సుభద్రాపరిణయము	కూచిమంచిజగ్గకవి	17
సుమనోమనోభిరంజనము	ఓగిరాల జగన్నాథకవి	19
సురాభాండేశ్వరము	గట్టుపరిభువు	18
సూర్యతనయాపరిణయము	తక్కెళ్ళపాటి లింగన	18
సోమదేవరాజీయము	కూచిమంచిజగ్గకవి	17
సౌగంధికపరిసూనసంగ్రహము	అప్పప్పకవి	19
హంసవింశతి	అయ్యలరాజు నారాయణామా	18
హరవిలాసము	శ్రీనాథకవి (తుయ్యడు	14
హరివంశము	ఎఱ్ఱాప్రెగడ	13
హరిశ్చంద్రోపాఖ్యానము	శంకరకవి	16
హరిశ్చంద్రోపాఖ్యానము (ద్వి)	గారన	15
హరిశ్చంద్రనలోపాఖ్యానము	రామరాజభూషణుడు	16

వర్ణనానుక్రమణిక.

	పుట.
అంగదుఁడు	65
అంగారకలోకము	117
అగస్త్యాశ్రమము	211
అగస్త్యస్తుతి	11
అగస్త్యుఁడు	83
అగ్గిపుల్ల-మంచిపరోపకారి	577
అగ్నిదేవుఁడు	47
అగ్నిస్తుతి	8
అతిథిసత్కారము	382
అదితియొనరించినసూర్యస్తుతి	6
అద్వైతమతము	454
అధ్యాపకవర్ణనము	503
అనాగతమన్వంతరములు	223
అనావృష్టి-అన్నదానము	212, 334
అన్యాపదేశము	548
అపేయంబులు, నభోజ్యంబులు	413
అపరిశిష్టనరకము	121
అప్సరసలు	95
అబ్రిహాము	65
అభయదానమహిమ	341
అమితభోజనము	321
అమృతము	329
అయోధ్య	176
అరిషడ్వర్గములు	294
అర్ఘ్యప్రదానము	358
అర్జునుఁడు	56
అర్ధనారీశ్వరుఁడు	30
అర్భకాసనము	433
అర్థార్థులు	496
అలకాపురము	169
అల్లమప్రభువు	65
అల్లమప్రభువిటవేషము	66
అవధూత	422
అశ్వమేధము	389
అశ్వమేధశ్లోకము	307
అశ్వలక్షణాములు	463
అష్టదళపద్మబంధము	506
అష్టదిక్పతులు, వారిపురములు	45
అష్టమీవ్రతము	372
అష్టవిధవివాహాములు	257
అష్టశక్తులు	45
అష్టాదశపురాణములు	302
అష్టాక్షరీమంత్రము	362
అసత్యము	226

	పుట.
అసిపత్రవననరకము	121
అహల్య	98
అహల్యాదూతికలు	533
అహల్యాసంక్రందనులు	534
అహింసాస్వరూపము	448
అహోబలశైలము	207
అక్షౌహిణీసంఖ్య	215
ఆంగ్లేయులు	599
ఆంజనేయస్వరూపము	70
ఆంధ్రకవిస్తుతి	15
ఆఁకలి	320
ఆకాశగంగ	195
ఆగిరిపల్లి	162
ఆచార్యసేవ	384
ఆచారపద్ధతి	415
ఆత్మబుద్ధి	454
ఆత్మశక్తి	454
ఆదివారవ్రతము	368
ఆదిశేషుఁడు	76
ఆధ్యాత్మికాదులు	447
ఆఁబోతు, ఆవుదూడ	319,318
ఆయుర్వృద్ధిక్షయకారణములు	242
ఆరణ్యపర్వము	306
ఆరామప్రతిష్ఠ	343
ఆర్షవివాహము	258
ఆలింగనములు	281

	పుట.
ఆశ	453
ఆశౌచము, తచ్ఛుద్ధి	417
ఆశ్రమధర్మములు	398
ఆశ్రమవాసపర్వము	307
ఆశ్వయుజశుద్ధనవమి	376
ఆశ్వాసపూర్ణనియతశైలబంధచి త్రికందము	507
ఇంద్రసభ	153
ఇంద్రుఁడు	45
ఇంద్రోత్సవఫలము	379
ఇహపరలోకతారతమ్యము	115
ఈడిగగృహము	315
ఈడిగవాఁడు	315
ఈడిగస్త్రీ	315
ఈశానలోకము	112
ఈశానుఁడు	48
ఈశ్వరవర్ణనము	26
ఈశ్వరసభ	151
ఈశ్వరుఁడి హాలాహలము మ్రింగుట	487
ఉచ్చైశ్శ్రవము	327
ఉచ్ఛిష్టము	412
ఉజ్జయిని	169
ఉజ్జాయికుంభకము	435
ఉత్తరాయణదక్షిణాయన ములు	489

	పుట.
ఉత్తానకూర్మాసనము	431
ఉత్సాహము	410
ఉద్యోగపర్వము	306
ఉద్యోగి	300
ఉపనయనపద్ధతి	398
ఉపవాసములు	382
ఉపహారాదులు	386
ఉభయవిషయము	461
ఉలూఖలబంధనము	475
ఊర్ధ్వపుండ్రధారణము	439
ఊర్వశి	97
ఊర్వశీపురూరవులు	531
ఋణము, ఋణపత్రిక	322
ఋతుమతి	279
ఋషిశుశ్రూష	384
ఋషిశ్రేష్ఠులు	78
ఋష్యమూకము	210
ఎడ్వేరుపట్టాభిషేకము	600
ఎఱుక, ఎఱుకచెప్పుట 455,	497
ఏకాదశీవ్రతము	369
ఏకప్రాససీసములు	512
ఏకాక్షరచందము	507
ఏకాక్షరనామకచందము	507
ఏప్యములకందము	509
ఏలూరు	161
ఏసుక్రీస్తుస్తుతి	509

	పుట.
ఐరావతము	325
ఓంకారేశ్వరమాహాత్మ్యము	183
ఔరసాదిపుత్రభేదాములు	263
కంచి	166
కంసుఁడు	63
కణ్వుఁడు	84
కన్యాదానము	338
కపాలాసనము	432
కపిలగోలక్షణాదులు	366
కబంధుఁడు	77
కర్ణపర్వము	306
కర్మము	445
కర్కోటకుఁడు	75
కలహంసతీర్థాదిమాహాత్మ్యము	183
కలియుగము	216
కలిరాజు	74
కలిరాజభటులు	75
కలిమిలేములు	299
కల్పవృక్షము	324
కళలు	276
కవిత్రయస్తుతి	16
కవితాప్రశంస	498
కాకి, కాకినాడ 319,	158
కాకినాడదీపస్తంభము (లైట్ హౌస్)	318
కామదహనాసనము	433

	పుట.
కామధేనువు	325
కామము	294
కాముఁడు	72
కాయసిద్ధి	444
కార్తవీర్యార్జునుఁడు	51
కార్తికమాసవ్రతము	376
కాలపరిమాణము	213
కాలము	213
కాళహస్తి	167
కాళింది	103
కాళీయమర్దనము	477
కావ్యాభిలాష	1
కావేరి	191
కాశికిదక్షప్రాజాపత్యకుఁగల సామ్యము	185
కాశీతీర్థమహిమ	180
కాశీపురము	171
కాశీవిశ్వేశ్వరస్తుతి	3
కుంభకర్ణుఁడు	61
కుంభఘోణము	168
కుక్కుటేశ్వరస్తుతి	4
కాగితపుబుట్ట-దుర్గార్గగామి	577
కుక్కుటాసనము	432
కుచేలుఁడు	48
కుబ్జ	101
కుబేరసభ	156
కుబేరుఁడు	68
కులాచారధర్మము	405
కుశలవులు	59
కూర్మాసనము	431
కృతత్రేతాద్వాపరయుగములు	221
కృతయుగము	222
కృష్ణబలరాముల బాల్యక్రీడలు	471
కృష్ణలీలలు	471
కృష్ణసభ	153
కృష్ణుఁడు	42
కృష్ణుఁడు—గోపికలు	482
కృష్ణుఁడుచల్దులారగించుట	474
కేదారగౌరీవ్రతము	377
కేదారలింగేశతీర్థము	184
కైకాదశరథులు	533
కైలాసము	113
కోటిలింగేశ్వరస్తుతి	5
కోరుకొండ	208
కోలాటము	320
కౌమోదకి	328
కౌస్తుభమణి	327
క్రోధము	294
క్షోభుఁడు	72
ఖడ్గబంధము	505
ఖాండవదహనము	485
ఖేచరీముద్ర	434

	పుట.
గంగాపరిభావము	197
గజేంద్రమోక్షము	541
గయ	175
గయుఁడు	59
గరగదానము	339
గరుడస్తంభప్రతిష్ఠ	346
గర్భాధానపద్ధతి	283
గర్భోత్పత్తిక్రమము	287
గాంధర్వవివాహము	258
గాయత్రి	359
గాయత్రీస్వరూపము	359
గాలిపడగ—ధనగర్వము గలవాఁడు	577
గిరులు	200
గుడ్డికొంగ—కుకవి	577
గురువారము	381
గుల్లకందము	509
గృహదానము	339
గృహస్థాశ్రమము	399
గేహాదినిర్మాణము	345
గోదానము	336
గోదావరి	191
గోప్రభావము	366
గోపికావస్త్రాపహరణము	480
గోముఖాసనము	432
గోమూత్రికాబంధము	506

	పుట.
గోలోకము	367
గోవర్ధనోద్ధారణము	479
గోశకునలక్షణములు	459
గౌతముఁడు	84
గ్రహచారము	451
గ్రహణము	463
గ్రహములు	458
ఘటికాచలము	206
చందనచర్చాపద్ధతి	253
చంద్రమతి	100
చంద్రలోకము	116
చంద్రుఁడు	308
చక్రము	327
చక్రములు	438
చతుష్షష్టికళలు	277
చమత్కారచాటుపద్యములు	561
చలి	321
చాతుర్వర్ణ్యధర్మములు	403
చాపబంధము	505
చింత	410
చిత్రికూటము	209
చిత్రబంధవిచిత్రికందము	506
చిత్రాంగి	105
చుంబనములు	281
చెంచులక్ష్మీనృసింహమూర్తులు	524

	పుట.
చెప్పులజోడు—స్నేహముగొను	
పరోపకారి	577
చైత్రిమాసవ్రతము	374
చోళదేశవర్ణనము	490
చోరసంగ్రహణీయవస్తువులు	316
ఛత్రిబంధము	505
జగన్నాథము	164
జగన్నాథుఁడు	37
జడభరతుఁడు	59
జనకచక్రవర్తి	52
జపము	442
జమదగ్ని	84
జయంత్రివ్రతముజాంబవతి	378, 103
జార్జిచక్రవర్తి	600
జాతకర్మాదులు	397
జోర్డానది	193
జోలలు	521
జ్యేష్ఠమాసవ్రతము	374
జ్యేష్ఠాదేవి	93
జ్యోతిషవర్ణనము	492
టిట్టిభాసనము	433
టెలిగ్రాంతీగె-దేశవార్తలు	
తెలుపువాఁడు	577
తటాకనిర్మాణము	344
తపము	442
తప్తకుంభనరకము	122
తమోనరకము	121
తలకట్లుకందము	509
తలవరులు	316
తలిదండ్రులు	301
తక్షకస్తుతి	13
తక్షకుఁడు	76
తాటక-తార్కికవర్ణన	106, 502
తారకమంత్రము	363
తారకయోగము	429
తారకాసురుఁడు	62
తిక్కనస్తుతి	17
తిరుమలయాత్ర	186
తిలదానము	339
తిలోత్తమ	98
తీర్థసేవ	185
తీర్థస్నానాదిగర్హణము	189
తురగజాతిపురుషలక్షణము	276
తులసీమాహాత్మ్యము	441
తృప్తి—తృష్ణ	302, 296
తెలుఁగుభాష	498
తోఁకబుట్ట—లంచముగొను	
కూటసాక్షి	577
త్రివిష్టపేశ్వరమాహాత్మ్యము	183
త్రేతాయుగము	222
దండకావనము	212
దంతధావనపద్ధతి	251

పర్ణానుక్రమణిక

	పుట
పంతక్షతములు	280
దత్తాత్రేయస్తుతి	9
దమము	412
దమయంతి	100
దర్భ	442
దశమీవ్రతము	373
దశరథుఁడు	53
దశావస్థలు	406
దహరాకాశము	158
దానపద్ధతి	332
దానపాత్రులు	333
దారిద్ర్యము	239
దాహము	321
దుర్జనపద్ధతి	229
దుర్జనసజ్జనతారతమ్యము	235
దుర్జనసజ్జనమైత్రి	232
దుర్యోధనుఁడు	56
దుర్వ్యసనములు	296
దుష్టస్త్రీ	278
దుష్యంతుఁడు	53
దుశ్శకునములు	247
దూర్వాసుఁడు	82
దూష్యతనిరసనము	298
దేవతాలక్షణములు	310
దేవదానవసము	212
దేవదేవీమధురవాణులు	103
దేవదేవిదాసరిసానివేషము	104
దేవపితృసమారాధనము	385
దేవాలయప్రతిష్ఠ	342
దైవపౌరుషంబులతెఱఁగు	450
దైవవివాహము	257
దొంగసన్యాసి	425
దొంగసాక్షి	323
ద్రోణపర్వము	306
ద్రోణుఁడు	58
ద్రౌపదీవస్త్రాపహరణము	482
ద్వ్యక్షరికాఁదము	508
ద్వారకాపురము	381
ద్వాదశీవ్రతము	371
ద్వాదశీస్నానము	381
ధనసిరసనము	237
ధన్వప్రాముఖ్యము	235
ధనురాసనము	432
ధనుష్కోటి, సేతువు	193
ధన్వంతరి	69
ధర్మము	333
ధర్మరాజు	55
ధారణాయోగము	429
ధూపదీపనైవేద్యాదులు	385
ధృవపదవర్ణనము	119
ధైర్యము	411
ధౌతికర్మము	445

	పుట.
ధ్యానము	444
పర్వతపురాణము, ఆ 2.

సీ అరుణజటాధారి♦యయ్యె భక్తులకును, జ్జ్వలహేమమకుటము♦ల్లలుగఁ జేయు
వాఁకాంబరుండయ్యె♦నాశ్రితశ్రేణికిఁ, బట్టాంబరంబులు ♦ కట్టనిచ్చు
భసితలేపనుఁడయ్యె♦బాదసేవకులకు, ఘనసార సారచం♦దనములొసఁగు
వృషభవాహనుఁ డయ్యె♦ వినమజ్జనులకెల్లఁ, గరితురగాందోళి♦కలు ఘటించు

గీ. గరళధరుఁ డయ్యు ♦ నాత్మైక♦శరణ దీన,జనుల నందఱనవ్యభో♦జనులఁ జేసి
శంకరునికన్న నమితవాం♦ఛాప్రదాత, యైనదేవుండు భువశంబు♦లంగుఁగలఁడె.

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 5.

సీ. బలు కెంజడలతోడఁ ♦ దెలిగన్నెరులవన్నె, గల్కొన్నెలవతంస♦కంబుతోడ
వలుఁదశూలముతోడ ♦ నలినుబ్బ నలమబ్బ, వెలిద్రొబ్బ గరళభృ♦ద్భయముతోడ
గిబ్బతత్తడితోడ ♦ గిరిరాజు హరిరాజుఁ, గరిరాజునగు మేని ♦ కాంతితోడ
బునుకకందముతోడ ♦ ననతూపు లనడేపు, గనవోపు దొరబూది♦మినుకుతోడఁ
గీ. బంచముఖతతితోడఁ జార్వతీప్రమదతోడఁ, గరిముఖాదికుమారవ♦ర్గంబుతోడ
శివుఁడు మంధానగిరితుంగ♦శృంగవీథిఁ, జెలువుమీఱంగ స్వారివేం♦చేయునపుడు.

ఉత్తరరామాయణము, ఆ 1 ప 260.

సీ. నందికేశ్వరునెక్కి ♦ నజనసాంపార్థంగ, వాగభూషణములఁ♦నవ్యముగను
వ్యాఘ్రాజినాంబుక♦వ్యక్తి సాంపారంగఁ, బాణిపద్మంబులఁ ♦ బరగువరము
నభయంబుశూలంబు ♦ నద్భుతడమరును, విలసిల్ల శృంగార ♦ విభవ మెసగఁ
జంద్రికాభాజాతి ♦ సౌందర్య మిప్పార, నమితతేజస్ఫూర్తి ♦ నపహసింప
గీ. దివ్యవిభ్రమకాంతులు ♦ దేజరిల్ల, నిఖిల భూషణ లాంఛన ♦ నియతుఁ డగుచుఁ
బ్రమథపతిగొల్వ నెంతయుఁ♦బ్రమద మెసగఁ,హరుఁడొగిరిజకుఁ ప్రత్యక్ష ♦మయ్యెనంత.

వైశ్యపురాణము, ఆ 4.

సీ. శ్రీపార్వతీపరి♦ష్కృతశరీరముతోడ, నవసుధాధవళవ♦ర్ణంబుతోడఁ
గుండలీకృతమహా♦కుండలీంద్రులతోడ, డమరుతర్కిశూలహ♦స్తములతోడ
మండాకినీవిని♦ర్మలకవర్ధమతోడ, రమ్యమా హ్యాఘ్రచ♦ర్మంబుతోడఁ
జంద్రపాండురవృష♦భేంద్రయానముతోడఁ, గరవిరాజన్మృగాం♦కంబుతోడ
గీ. నారదాదులు సామగా♦నములు చదువఁ,బ్రియమథగణములఁ సేవింప♦భద్రియమునఁ
సకలసురచక్రవర్తి శ్రీసాంబ♦మూర్తి, స్రోమతేయున కపుడు సా♦క్షాత్కరించె.

బ్రహ్మోత్తరఖండము, ఆ 4.

సీ. అనురాగరసమూర్ఛ♦నడఁగ కుప్పించెనా, దలగంగఘుమఘుమధ్వనులు చెరుగ
మకుటస్థనజ్రిసా♦మాన్యంబుదోఁచ నా, దలఁ జంద్రకళితళ♦త్తిళుల నీన
గరుణారఘురీతరం♦గములట్లు హర్షక,టాక్షేక్షు లొండొంటి ♦ ననగి చెనఁగ
హృదయస్థవాత్సల్య♦ మెల్లఁ దెల్పెడులీల, ముసిముసినగవు కే♦మ్మోవి చెనయ

గీ డంబు మీఱంగ నల జగ♦దంబతోడఁ, బాకశాసనముఖ్యు♦పర్వసర్వ
సతులు దేవర్షితతులస♦మ్మతులఁగొనుచుఁ,గంటిఁబడె నాకుగలనుము♦ర్కంటివేల్పు.
రాఘవపాండవయాదవీయము, ఆ 1.

సీ. జడముడిదొలఁకాడు♦ జాహ్నవీనదితోడ, మే సగమునమున్న♦ మెలఁతతోడ
బ్రిక్కలఁ బ్రణుతించు♦ప్రమథవర్గముతోడ, జయవెట్టు దేవతా♦సమితితోడఁ
బొగడెడు బ్రహ్మల♦పునుకపేరులతోడ, నటన మిన్నందిన♦ నందితోడ
గాలిచేవల్లనఁ♦గదలుసొమ్మ్మలతోడఁ, బులితోలుపట్టుడు♦వ్వలువతోడఁ

గీ బొలుపు మిగిలిన వలపుని♦భూతితోడ,మహిమదఱుకొత్తురుద్రాక్ష♦మణులతోడఁ
గ్రమ్మునొదలఁ చందర్శిఖం♦డమ్మతోడ, నమరిసర్వేశ్వరుండుప్ర♦త్యక్ష మయ్యె.
శృంగారవిద్యాణచరిత్ర, ఆ 3.

అర్ధనారీశ్వరుఁడు

సీ. పులితోలురెంకెంబు♦వెలిపట్టుగెంకెంబు, కటిమండలంబున♦ గరిమఁ దనర
భసితాంగరాగంబు♦బహుగంధయోగంబు, బాహుమధ్యంబునఁ♦బఱపింప
శీతాంశునవకాంతి♦ చేకుంతిపూబంతి, యుత్తమాంగంబున♦నొఱపుఁజూప
గండపెండేరంబు♦ కలితమంజీరంబు, పాదపద్మములందుఁ♦ బ్రతిఫుటింప

గీ నర్ధనారీశ్వరస్వామి♦యై తనర్చు, దక్షపురిభీమలింగంబు♦దయ పొసంగ
నర్థిఁగలనాకుఁబ్రీత్యక్షు♦మైనఁజూచి,మోదమిగురొత్తఁబాదాబ్జ♦ములకుమ్రొక్కి.
రుక్మాంగదచరిత్రము, ఆ 1 ప 29.

సీ. విన్నలపైఁబాలు♦వెల్లమత్స్యపుజల్లి; చలువలబచ్చ కెం♦గలువకచ్చ
పుటియలచాకిలి♦ కొలుపైనతడపాలు, పన్నగవిసరము♦బన్నసరము
బలుకులబూది కో్♦వ్వలపులజవ్వాది, వేలిమి మేకము వి♦సాళికము
చాఱలరెంకెంబు♦ పన్నంపుగింజెంబు, భూలుపండులనాలఁ♦పసిఁడినూలు(?)

గీ.జమునిశిరమునుమణినూపు♦రమును మొఱిగి, యుదుటఁబ్రగలిగినతోడుగువా♦చురము నెక్కి
కరుణహయనాంబుజంబులఁ♦ గడలుకొనఁగ, నెదుటఁగనుపట్టెనర్ధనా♦రీశ్వరుండు.
వరాహపురాణము, నం. మ. ఆ 9 ప 88.

సీ. గడితంబుఁబూవన్నె♦పాడలదుప్పటియును, పసనినబంగారు♦ పట్టుచేల
రుచిరాభినవమైన♦ రుద్రాక్షమాలికల్, మురువైన యాగుమంజి♦ముత్యసరులు
భువనాభిరామ♦భూత్యంగరాగంబు, సారకాశ్మీరస♦ట్టీరచర్చ
భూరిశోభాకీర్ణ♦భుజగభూషణములు, మణిమయతపనీయ♦ మండనములు

గీ. పాండురాయణవర్ణ♦నిభాజమూన, గాత్రమునఁ గల్గి శృంగార♦గరిమ వలఁగు
నర్ధనారీశ్వరేశ్వరుం♦డభవుఁడిందు, మౌళిభక్తాభినవకుంభు♦కుసుంభుఁడండు. 149

శివలీలావిలాసము, ఆ 2 ప 150.

సీ. శార్దూలచర్మంబు ♦ మార్దవచేలంబు, భూతియుఁ గస్తూరి ♦ బొలుపుమిగులఁ
భాములహారముల్ ♦ పద్మాక్షిఖండంబు, సీమంతరేఖయుఁ ♦ జెలువుదనర
మిన్నేటినటనయు ♦ మేలిమిభాసయు, ఫణికుండలయుఁ దంత♦పతిక్రియాఁ(?)
నూహ్యమానంబు వి♦జృంభితకుచమును, మహనీయసౌందర్య♦సుహిమ లతర

గీ. నర్ధనారీశ్వరాకృతి♦యమరఁదాల్చి, వరగజాలాంకుశాభయ♦వదహస్త
సరసిజాతుం డగుచుమించి ♦ నదమలమతిఁ,జారుతేజోమయుండైన♦శంకరుండు.

వైశ్యపురాణము, ఆ 2.

శ్రీరంగనాయి

సీ. దక్షిణహస్తోప♦ధానవిధానుఁడై, పలవర్కిగా నొత్త♦నిలివవాని
నాజానుదీర్ఘత్వ♦మఖిలవేద్యంబుగా, నెడమబాహుప్రసాఁగ♦నిడినవాని
వాకుంచితోత్కుంచి♦తాగ్రజానుకములై, యుండనంఘ్రులుసాఁచి♦యున్నవాని
నాకస్మికస్మిత♦వ్యాకోచలోచన, యుగకోణములఁగృప♦యొలుకువాని

గీ. జలధిని శ్వేషభూషణ♦శ్రమహిమాచ,లాగ్రవిశ్రాంతనవకేళి♦మునఁగ శేష
శయ♦శయుఁడైనకోమల♦శ్యామలాంగు,రంగపతిఁగాఁ ♦ భారతీ♦రమణుఁడపుడు.

కఃకర్ణరసాయనము; పీఠిక, ప 40.

సీ. ఒసపరిపసమించు♦పసిఁడిదుప్పటివాని, శుభ్రమైన యురమ♦కాస్తృభమువాని
చెలిదమ్మిరేపులఁ ♦ దెగడుకన్నులవాని, గమ్మ్రకస్తూరితిల్ల♦కంబువాని
దొలుపల్కిగిల్కిఁబా♦వలఁ జిరించెడువాని, జలువతావుల్సెజ్జ♦నలమువాని
నింద్రనీలపుడాలు♦నేలువర్ణమువాని, సిరిమకుల్ గొలుపు మై♦చెలువువాని

గీ. శుకరకుండలదీప్తిడం♦బరమువాని, డంబు నెఱిపెడు మణికిరీ♦టంబువాని
రంగనాయకుఁగాంచిసా♦క్షాద్గతులు, సలిపితన్మూర్తియుంతయుఁగలయుఁజూచి.

తమి యమరంగ నొక్కొకటిఁ♦దక్కఁగ నేలెడు నారమధ్వాలో
కములమణీకిరీటము♦గస్తురిబొమ్ము నభ్రమోము హో
రములును వైజయంతియు♦కస్తూరిశ్మశ్రు శంఖచక్రము
ధ్యములును బొడ్డుఁదామరయు♦గంఠకాంచిపదాంగదాదులున్. 150

కేళాపూర్ణోదయము, ఆ 2 పద్య 142, 143.

సీ. అక్కున వనమాలి◆కాగతభృంగమో, శ్రీవత్సమో విభ◆జింపరాదు
జఘనసీను మవర్ణ◆శాటీద్యుతియొ నాభి, నలినపరాగమో◆తెలియరాదు
పదమున దేవతా◆పగవీచియో నఖ, రేందుమరీచియో◆యొఱుగరాదు
తనువున వర్చనా◆దత్తనూనంబులో, పాఁపమేపొరలాయే◆ర్పఱుపరాదు

గీ. కాంచి తెమనోజకించిదాకుంచితాంఘ్రి, యుగమిలారమలో త్తఁగా◆నొత్తిగిల్లి
కటినొకకరంబుసాఁచియొ◆క్కటితలూడ, నమరఁబవళించియున్నరం◆గప్పనిపుడు.

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 116.

సీ. నికటోక్షశిభాను◆లొకటిసహస్రిమా, కరముల శంఖచ◆క్రిములు మెఱయ
శ్రీకాంతవక్షస్థ్న◆లీకాన్తభంబున, బంగారుపరితిమనాఁ◆బరితిఫలింప
ఫణాక్రియమూణి శే◆షఫణామణిప్రభ, బినవనాథదీప్తులఁ◆బొనుగు పఱుప
వాయుభక్షులు మునీ◆శ్వరులు నుతులు నంఘ్రి, సరసిజన్ముల్రపైని◆శిరను లొగ్గ

గీ నాసవానల యమ దైత్య◆వరుణ వాయు, వైశ్రవణ శర్వగీర్వాణ◆వరులుగొలువఁ
గనుఁగ బ్రత్యక్ష మయ్యె భ◆క్తప్రజాంత, రంగవాఁఛాప్రదాయిశ్రీ◆రంగశాయి.

వైజయంతీవిలాసము, అ 4 ప 116.

సీ. తలగడగా నిడి◆తలమునఁదివలచెంపఁ, గుడిహస్త మెత్తుగా◆నిడినవాని
మేలిచేఁదొడపైలు◆మెఱుఁగుదాపలుమించు, పెఱకేలుకటిఁజాఁచి◆మెఱయువాని
సిరిమేనిసొందునఁ◆జిత్తంబు సొగయింప, నరమోడ్పుఁగన్నుల◆నమరువాని
నాకుంచితోన్నతం◆బగుహామపదమున, బిరుదునూపురము శో◆భిల్లువాని

గీ. మొలకనగవులఁదెలివొందు◆మోమువాని, మెఱపుగలమేఘరుచిఁబొల్చు◆మేనివాని
సిరగళయ్యపై నొడికిలి◆యున్నవాని, సకలశుభదాయి శ్రీరంగ◆శాయిఁగనియె.

శ్రీరంగమహాత్మ్యము, శ్రై. ర. ఆ 1 ప 80.

సీ. పఱపుగాఁ బఱచిన◆ఫణిరాజభోగంబు, నవరత్నసింహాస◆నంబుగాఁగ
నలఘూపధానంబు◆నాజానుదీర్ఘంబు, లగుచేతులరిశం◆ఖయుగముఁ డాల్వ(?)
యఖినవో స్మేషజి◆హ్వాంబైన తొలుచూపు, జాయమానదయార◆సంబుఁ గురియఁ
బవళించిలేచుని◆బ్బరమునఁ బెనగొన్న, హారము నేవాని◆తీరుపరుప

గీ. జారినకిరీట మహిపైరి◆చక్రదిద్ద, దివ్యమంగళపాఠకో◆ద్యత్తి మెఱయఁ
జంద్రపుష్కరిణీసర◆స్సన్నిధభూమిఁ, జంద్రునకు రంగశాయి సా◆క్షాత్కరించె.154

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 4.

సీ. అమృతాంశుమూర్తిపై◆నంకంబు పొంకంబు, బెరగుపన్నగశయ్య◆నొరగువాని
జాచియుఁ జాపని◆చరణపద్మంబులు, కమలలేదొడలపై◆నమరువాని

ముఖచంద్రమండల♦సఖిచంది్రక యనంగ, నెలవుల చిఱునవ్వు♦చిలుకువాని
తలగడచాఁచిన♦దక్షిణహస్తమూ, నభయదానాభిన♦యంబువాని
గీ. పలుదమణులయనర్ఘకుం♦డలకిరీట, తారహారాంగదప్రభా♦తతులవాని
దివ్యమంగళవిగ్రహాం♦భవ్యతేజు, రంగనాయకుఁ గొల్చె లూ♦రంగఁ గనిరయ్యె.

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 9.

వటపత్రశాయి

సీ కొమరొందు మట్టియా♦మనఁ బవ్వళించి చూ, పట్టెడు బాలరూ♦పంబుతోడఁ
బాణియుగ్మంబున♦ బదిలంబుగాఁ బట్టి, మెుగమునదిదు పదాం♦బుజముతోడఁ
జరణాంగుళీపాన♦జాతలాలాభిషి, క్తంబైన చిన్నిహా♦రంబుతోడఁ
బూనిచూడ్కులకు బ్ర♦హ్మానందశైత్యంబు, గులుకునెయ్యపుముద్దుఁ♦జెలువుతోడ
గీ. నతని మనమున నతి రత♦ధ్యానమహిమఁ,దిరముగాఁబాదుకొన్నయా♦జీవరూపు
వెలిఁ బ్రకాశింపఁ జేయుచు♦ విష్ణుదేవు,డధిక కారుణ్యలీలఁ బ్ర♦త్యక్షమయ్యె.

కళాపూర్ణోదయము, ఆ 8 ప 161.

శార్ఙ్గపాణి

సీ. మునుగాడ్పుదూదినిం♦చినయట్టిచల్లని, పానుపుపైలీలఁ♦ జవ్వళించి
పటువువ్రై హొంబట్టు♦బటువుభోయననొప్పు, రమచన్నిదోయిఁచా♦దములుచేర్చి
చెలువుదీపింపంగ♦ శిరముకిందటనొక్క, కేలుదలాడఁగాఁ♦ గీలుకొలిపి
బంగారువలువచే♦ రంగాడుకటిమీఁదఁ, జక్కఁగా నొక్క హ♦స్తంబుఁ జాఁచి
గీ. యావ్యకరయుగ్మమునఁ జాంచ♦జవ్యమున మును,దర్శనంబును దాల్చినా♦దర్శనమున
వచటి జనముల చూడ్కి ధ♦వ్యముగఁజేయు,శార్ఙ్గపాణినిగొల్చెను♦త్సవమెలర్ప.

కళాపూర్ణోదయము, ఆ 2 ఐ 148.

సీ. కటిభాగపర్యంత♦ ఘటితదీర్ఘమునృత్త, శుభ్రభుజముచే♦ వెలయువాని
యుపధానమైదాని♦ కుపమింపసరిలేక, మెఱయు హస్తంబుచే♦ వరలువాని
శంఖచక్రాంకితా♦నంఖ్యతేజోవృత్త, కరపద్మయుగళంబు♦ గలుగువాని
గురువార్ధిజాకుచ♦కుంభప్రసాదిత, పదయుగ్మమునను బెం♦పొందువాని
గీ. దివ్యపీతాంబరముఁ జాల్చి♦దివ్యభూష,ణాయుధరియించి సభ్రక్ష్మందఁ♦నమరులుపూని
నిర్మలముఖారవిందుఁడై♦ నెగడువానిఁ, బుండరీకాక్షుఁడై కీర్తి♦నుండువాని.158

ఏ

గీ. లలితవిస్తారవక్షస్థ♦లంబువాని, బ్రహ్మరుద్రాది సేవ్యుఁడై ♦ పరగువానిఁ
గోటిసూర్యప్రకాశుఁడై ♦ గులుకువాని, శార్ఙ్గపాణిసమాఖ్యనె♦సంగువాని.159
భార్గవపురాణము, ఆ 3.

వేంకటేశ్వరుఁడు

సీ. మృదువదాంబుజములు మెఱుఁగుటందెలుపైఁడి దుప్పటియును మొలముప్పిడియును
మణిమేఖలయు బొడ్డు♦మానికంబును వైజ,యంతియు నురమున♦ నలరు సిరియు
వరదహస్తము కటి♦స్థలం కేలు శం,ఖము చక్రమును చాల్చు♦కరయుగంబు
తాగహారంబులు♦ చారుకంఠంబు ని,ద్దపుఁజెక్కులును నవ్వు♦దళుకు పసలు
గీ. మకరకుండలములు నుదా♦మరలఁదెగడు,కన్నులుమనోజ్ఞ నాసయుఁ♦గలికిబొమలు
ముత్తియపునామమునురత్న♦ముకుటవరము, నెసఁగఁగనుపట్టుశ్రీవేంక♦టేశుఁజూచె.
కళాపూర్ణోదయము, ఆ 2 ప 125.

సీ. పొడ్డుపుగుబ్బలిమోదఁ♦బొడమచు భానునిలీలఁ, గలకిరీటముతఁ♦గలుగువాని
నవచూతఫలనిభానవ్య♦జఘనసెన్నుదుటిపై, ముత్యాలతిరుమణి♦ముసువువాని
మిసలినవ్వుమించుల♦ మిన్నుమిసల్ దీపించు, నొనపరికుండల♦యుగమువాని
సెలపులతుదకెక్కు♦ చిన్నినవ్వుల్ జాల్ జెక్కు, తపుకులేఁజెక్కులఁ♦గులుకువాని
గీ. కలువతామరకొలముల♦వలఁవేఁడియుఁ, చూపులను జలివేఁడియుఁ♦ జూపువాని
విమలలావణ్యజలనిధి♦వేల: బొడమ, పగడ మన నొప్పు నాలెఱు♦సొగసువాని

సీ. తలనిల్లుగట్టుప్ర♦తంబుల నాయని,తోమనిపళ్లెల♦నేమగాని
చేఁదుమిరియాల♦యో రెమల్ దినువాని, కోణంగిసేనల♦నాణెగానిఁ
గానుకలకుఁగడ్డి♦ కానులుగొను టీని, ముక్కోటితీర్థపు♦డెక్కులాని
అడుగడ్డువక్కుకుక్క♦లంజెడిదేవునిఁ, గోఁకటిమాడల♦గుత్తవానిఁ
గీ. శుక్రవారపుసేవల♦సొగసువాని, మూనినులర్ గోరి వలపించు♦ మాయలానిఁ
దిండిమెండయగారిని♦ దిగళగుయనిఁ, గాంచి సేవించి సంతోష♦కలితు లగుచు.
శుటికాచలమాహాత్మ్యము, ఆ 2 ప 40_44.

సీ. ఇలఁ జూపులచేయి♦వెలిదమ్మికనుదోయిఁ, జెలఁగువానిఁబయోధి♦మెలఁగువా
దట్టిఁజేర్చినపంకి♦ గబ్బుమోఁదటి టెంకిఁ, దనరువానిఁబురారి♦నెనరువాని
నెడమచెందొడఁగేలు♦ నెడఁజేరిచినయాలు, నెసఁగువానికుభంబు♦లొసఁగువా
నిండుబంగరపట్టు♦కొండవంచినమెట్టు, వెలయువాని శుకాత్మ♦నొలయువాని

గీ. చికిలిజిగిచుట్టుకత్తి జేఁజేలుజత్తి, నెఱిపువాని సురారులఁబఱిపువాని
వేంకటస్వామిఁగనుఁగొని♦వినయవినమి, తాంగవైఖరి మెఱయపా♦స్రాంగమెఱిఁగి.

చంద్రభానుచరిత్రము, ఆ 5 ప 57.

సీ. సద్భక్తి రెండవ♦చక్రవర్తియొసంగు, డంబైనవరకిరీ♦టము ధరించి
రవివంశజుండైన♦ రాఘవుఁడిచ్చిన, గణుతింపరాని భూ♦షణముఁదాల్చి
తవకు ముత్తాతయా♦ ధర్మజుఁ డిడినట్టి, ఘనమైనయొడ్డాణ♦మును వ్రపరచి
బహుయుగాంతరభూ♦పాలురర్పించిన, యమరేంద్రమణులువ♦క్షమునఁదాల్చి

గీ. రూప గాంభీర్య సద్గుణ♦రూఢమహిమ, నెమ్మకాడైనశ్రీవేంక♦టేశుఁ జూచి
శరణు శరణని మ్రొక్కెపా♦ష్టాంగముపుడు,నిడుచునవ్విష్ణుఖడ్గనుఁ♦డెలమితోడ.

వైశ్యపురాణము, ఆ 6

సీ. వలరాజుగాన్పు చి♦ల్వలరాజు పోన్పగ,ల్వలరాజులొప్పగా♦గలుగువాఁడు(?)
కడజేనికళ్మి యొ♦క్కడలేవిబల్మి వి,ఱ్ఱడజోని చెల్మిసం♦గరమువాఁడు
కరివన్నెచాయవి♦న్కరిఁగన్నమాయతో,ల్కరిఁగమ్మ మాయనె♦చ్చరికెవాఁడు
కరమున్నరూపుస♦త్కరమున్నచూపుమె,క్కరమున్నభాపుచి♦క్కలుఁగువాఁడు

గీ. మేలువాఁడు జగజ్జాల♦మేలువాఁడు, నోమువాఁడు వరం బిచ్చ♦నోమువాఁడు
పన్నెవాఁడు దలంప ము♦వ్వన్నెవాఁడు, యాళ్వగాడగుశ్రీవేంక♦టేశ్వరుండు.

సోరెకవేశ్యవిలాపము, ప 24.

మాధవుఁడు

సీ. శంఖచక్రములు హ♦స్తముల శోభిల్లంగఁ, బీతాంబరచ్ఛాయ♦ భాతిమీఱ
మణికుండలకిరీట♦ మౌక్తికహారముల్, కడునొప్ప మేనుమే♦ఘమును నవ్వ
వనమాలయురమునఁ♦ దనరఁజక్కఁదనరిల్లి, కోటిమద్మథులెట్లు♦ సాటియనఁగ
వామాంకమునలక్ష్మి♦ ప్రేమతోనుండంగఁ, గోటికూర్మప్రభల్♦ కోమరుమిగుల

గీ నిత్యముక్తులు బ్రహ్మాది♦నిర్జరులును, సారదాదులు నప్సర♦స్సారసాక్షు
లలరి సేవింపఁ బ్రత్యక్ష♦మయ్యె మాధవుండభూసేళలుభజింపు♦చుండనపుడు.

భార్గవిపురాణము, ఆ 7

వరదరాజస్వామి

సీ. తనశంఖరుచికి నా♦తనిమనస్సుత్పాద,యంబు ప్రత్యుత్థాన♦ మాచరింపఁ
దనచక్రమువకు నా♦టని దివ్యతేజంబు, గురుభావమున నెదు♦రొక్కలు నేయఁ

దనకృపాలక్ష్మీ కా♦తనిభక్తి నెనరుపెం పెసఁగఁ గౌఁగిటఁజేర్చి♦యెత్తుకొనఁగఁ
దనకొన్తభమున కా♦తనిశుద్ధచిత్స్ఫికా.శము మైత్రిసెఱపు♦ సరస మాడ
గీ. వరదరాజదేవుఁడు భక్త♦వత్సలుండు, మిగులఁ గనుపట్టె నతఁడు న♦జ్జగదధీశుఁ
గని పులకితాంగుఁ డగుచును♦ వినుతిజేసి,పాడుచుభజించెనెంతయు♦భక్తిమీఱ.

కళాపూర్ణోదయము, ఆ 2 ప 132.

రామేశ్వరుఁడు

సీ. ఆది కవాదిరై♦ యాచంటపురిలోన, లలిఁ బరబ్రహ్మమై♦ వెలసినాఁడు
పరశురామాదిశుం♦భద్విజబ్రాహ్మణోత్తముల్, దయఁబూజఁజేయఁగాఁ♦దనరినాఁడు
ప్రేమతోదశరథ♦రాట్సుభద్రుం డంత, నెటిఁ బ్రతిష్ఠ యొనర్ప♦ నిలిచినాఁడు
ఒడయునంచి యొనర్చు♦చున్నపూజకు మెచ్చి, పరమనాచికిచంటఁ♦బలికినాఁడు
గీ. జలజజాతామరాచ్యుత♦స్తవవినోద, సకల నిగమాంతమార్గసం♦చారిభూరి
విశదఘనదివ్యమంగళ♦విగ్రహుండు, శాశ్వతైశ్వర్యధుర్య రా♦మేశ్వరుండు. 167
సీ. ఏదేవదేవుని♦ యిల్లాలుప్రాతేయ, శైలసంభవపార్శ్వ♦తీలతాంగి
ఏమహాదేవుని♦ ధామంబు పారిష, దాధారమగురజ♦తాచలంబు
ఏసదాశివమూను♦ లింబ్రాదివందితుల్, వీరభద్రికుమార♦విఘ్నపతులు
ఏచంద్రమౌళిస♦మిద్ధభవ్యగుణంబు, లఖిల వేదాంతర♦హస్యకృతులు
గీ. అతఁడు బ్రహ్మాండభాండభా♦సిత సమస్త,జంతురక్షాకటాక్ష♦చక్షణుండు
వరము నాచీకుచోద్భవ♦పాళివుండు, శాశ్వతైశ్వర్యధుర్య రా♦మేశ్వరుండు.

ఒడయునంబివిలాసము, ఆ 1.

భైరవుఁడు

గీ. హస్తములు రెంట నందంద♦ యుదిమి యుదిమి,తాటిపండారగించెడు♦చీటకమున
నత్యయంబున బ్రహ్మాండ♦మాస్వదించు, భైరవుం డిచ్చుఁగాతశో♦భనముమనకు.
మ. ప్రళయకాలంబున సింధుసాగర రసా♦స్వాదాతిరేకంబునన్
నమునాబ్జంబులు ఘూర్ణితంబులుగ సం♦ధ్యాకాలరాత్రీకర
ద్వ్యయతాళానుగవిప్రకారమున న♦వ్వారి న్మహోన్మత్తముం
బ్రియ మేపారఁగ నాడు భైరవుఁడు గ♦ల్పించుస్మశైశ్వర్యముల్. 170

కాశిఖండము, ఆ 5 ప 81, 82.

సీ. పగడంపుఁజిగురుజొం♦పము సొంపువిహరింప,కడువొప్పుకొనుచకెం♦జడలచాఁడు
విడియచందురుతోడ ♦ వీడుజోడాడెడు, తమతీయుదంష్ట్రాంకు♦రమఁలవాఁడు
సీధుపానక్రీడఁ ♦ జెంగల్వపూచాయ, దొంగలించెడుకన్ను♦దోయివాఁడు
కొత్తనీలాలరం♦గునకు నించుకమించి, మెఱుఁగారు నల్లని♦మేనివాఁడు

గీ. పృథివి కవతంసమణియైన ♦ బిట్రిగుంటఁ, బానకంబుగ నవతార♦మైనవాఁడు
భైరవస్వామి సకలసం♦పదలనొసఁగి, మనుచుఁ జిల్లరవెన్నయా♦మాత్యవరుని.

శకుంతలాపరిణయము, ఆ 1.

భీమేశ్వరుఁడు

సీ. గజచర్మమెన్నఁడో♦కాని నిచ్చలు గట్టు, పసిఁడికమ్మలపట్టు♦పచ్చడంబుఁ
భసిత మెన్నఁడొ కాని♦పరితిదినంబునలందు, మలయుజంబుకుర్ంగ♦మదముగూర్చి
నిడుదపాములరాజు ♦ తొడవు లెన్నఁడొ కాని,తారహారములుని♦త్యముధరించు
వృకరఁకరుండమా♦లిక లెన్నఁడో కాని, ధరియించుకల్పాగ♦రామ మెపుడు

గీ కాటనడుచక్కఁ- నెన్నఁడో♦కానియుండు, దక్షవాటినుపర్ణసౌ♦నములమీఁద
నెన్నఁడొపిశాచులను గాని♦యిందుముఖుల,నెల్లకాలంబుఁదిరుఁగుభీ♦మేశ్వరుండు.

సీ. ఒకవేళధరియించు ♦ యువవాళ్వఁ డిచ్చిన, కట్టాణిముత్యాల♦కంఠమాల
మాంధాతృఁ డిచ్చిన ♦ మాణిక్యఖచితకే,యూరంబుధరియించు♦నొక్కవేళ
నిక్ష్వాకుఁ డిచ్చిన♦హీరాంకురంబుల, యుంగరంబుధరించు ♦ నొక్కవేళ
శిబిచక్రివర్తియి♦చ్చినపరివాళంబుల, మొడ్డాణము ధరించు ♦ నొక్కవేళ(?)

గీ. కేడ్కఁ-ధరియించు నొక్కొక్కఁ-♦వేళయందు,భరతక్షుప్యంతరఁతినా♦భాగనహుష
నల భగీరథ నృగమహీ♦నాథవత్త, హేమమణిభూషణములు భీ♦మేశ్వరుండు.

భీమేశ్వరపురాణము, ఆ 1 ప 115, 116.

జగన్నాథుఁడు

సీ. సకలదేశాయాత♦సర్వజనవ్రాత, సంకులనిజపరి♦షత్సమువాని
సకలజనైకభా♦జనభోజనాభిలా,ష్యమహాప్రసాదాతి♦శయమువాని
సపరార్యమాంతరి♦క్షపదనితాంతస్ఫు,రద్విమానాగ్రిచ♦క్రింబువాని
శర్కరాక్షీరాజ్య♦సహితనానావిధ, భక్ష్యోపభోగ్యాను♦భవమువాని

గీ. భక్తిపరితబహుస్తోత్ర♦పాఠశబ్ద, భరితవితతాలయాజిరాం♦తరమువాని
నఖిలసంహర్తృణకిర్తియా♦యత్తవగళ్ళు, ణాథునిన్ జగ♦న్నాథుఁగనియె.(?) 474
బలరామస్తోత్రిమాహాత్మ్యము, ఆ 2.

వీరభద్రుఁడు

సీ. ఎవ్వాఁడు డాచేతి ♦ క్రొవ్వాఁడినఖమున, జిదిమె భూపాదేవి ♦ చిగురుమొక్కఁ
గనక మేఖలఁగ్రుచ్చి♦కట్టెనెవ్వఁడులీల, జెఱఁగుపైఁబూపార్క♦మెఱుఁగుపండ్లు
ఘోర కెవ్వఁడు బదాం♦గుష్ఠభాగంబున, మదురాజుపొట్టగు♦జ్జలుక మాఁదెఁ
బతిగె నెవ్వఁడు ఖడ్గ♦ధారాంచలంబున, వగ్గిన్నవాలుక లేదు♦నంటఁబట్టి
గీ. మోదె నెవ్వాఁడు ముప్పది♦మూఁడుకోట్ల, వేలుపులఁబారఁబారవె♦న్వెంటఁదగిలి
యట్టిశ్రీవీరభద్రిఁడీ♦యద్రిమీఁద, భద్రికాళియుఁ దానుండుఁ ♦ బద్మనయన.
కాశీఖండము, ఆ 3 ప 32.

సీ. సంవర్తసమయసం♦జాతసంతమసమూ, ర్తీభావమునసీల♦జేసా మురార
ఖండితయమదండ♦పాండిత్యఖండనో, ద్దండకోదండశ♦తంబు లొప్ప
దళితలోకాలోక♦బలితమున్నముదాయ, భయదదంష్ట్రాంకుర♦ప్రభలు నిగుడఁ
బరశుతీక్ష్ణాలము♦ద్గరభిండివాలచా, పముభోగ్యితరపాధ♦వములు మెఱయ
గీ. సర్వభయదమహోట్టహా♦సమునఁ గల్గు, కహకహారావముల చేతఁ♦గమలభవుని
చెవులు చిల్లులువోవను♦ద్భవముఁ జెందెఁ, బ్రాభవోన్నద్రుఁడైవీర♦భద్రుఁడపుడు.
మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 5.

సీ. ఏవీరుఁ డసిధార♦నేసి కంఠమునఁ ద్రుంచి, ముఖవేద దక్షువి♦ముద మడంచె
నేవీరుఁ డంఘ్రిచేత ♦ నిభదంతములు డుల్చి, కనక మేఖలఁ గ్రుచ్చి♦కట్టుకొనియె
నేవీరుఁ డతిరౌద్ర♦మేపార నజు రాణి, కొనముక్కఁ ద్రొవ్వాఁడి♦గోట మీఁటె
నేవీరుఁ డుగ్రతి ♦ నేఁచి ముప్పదిమూఁడు, వేల్పుకోటులఁ దోలి ♦ వెంటఁ దగిలె
గీ. నట్టి శ్రీవీరభద్రిఁ డజాండభాండ, మెల్లఁ దన వీరసామంత♦మల్లు కొనఁగ
భద్రికాశీసమేతుఁడై♦పాలకడలి, వీఁటి తేలించె జతురంగ♦ధాటి మెఱయ.177
మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 119.

పరశురాముఁడు

సీ. జమదగ్నిసుతుఁ డగ్ని♦సదృశతేజుఁడురాముఁ, డైజనియించి♦శాత్మ్రుఁడాద్యు
డాకార్తవీర్యున♦హార్యధైర్యుని నిసే, కాత్మజబంధస♦హాయు ఘనుని

వాజిలోఁ దొడరియు♦త్తేజితపరశుధా,రాముఖంబున నతి♦తాదర్భిఁగిఁ
దునుమాడి యాతనిఁ♦దొడఁగి పారావార. పరివేష్టి తాఖిల ♦ధరణిఁ గలుగు
గీ. నరపతుల వెల్ల వటుపతో♦నితువదొక్క,మాటు్రమకిం్రంచి నెత్తురు♦నదులు ప్రవహియు
నిలిపి కోపంబు మాని యు♦స్థలితనియతి, నశ్వ మేధయాగంబు ర♦మ్యముగఁజే సె.

హరివంశము, ఆ 4.

సీ. రాజహంపాళిదు♦ర్దర్శకామర్షవ,ర్షాతటిచ్ఛటులువా♦జడలు దనర
ప్రకృతరక్తాబ్రాద♦సంయోచకంబులై, దవావోగ్నిరక్త వే♦త్రములువెలుఁగ
నిబిడవిజోచ్ఛ్వాస♦నిశ్వాసపవనవతీ,ప్రమువహానభరప్ర♦వాళ మదర
శాంతి నిర్గమనావ♦పరముఖాద్విశ్వధార్గభు లనా,దంతసం♦ఘర్ష మొడవ
గీ. పాదఘట్టన మేదినీ♦భాగ మగల, గండ్రిగొడ్డలి భుజముఁ♦గ్రాల నేఁడి
వేఁడిరాముఁడటంచుమ♦విలయరుద్రి,రౌద్రమున వచ్చె భార్గవ♦రాముఁ డపుడు.

సీం. ఖండించె నేవీర♦కార్తవీర్యార్య,ఘనభుజాకదలికా♦కాననంబు
చండించె నేమహో♦ద్దండపరితాపవై,శ్వానరుచేరాజ♦సంస్తోమములను
బండించెనే యాగ♦ఫలముతండ్రికి విశా,ఖ్యతమగు సప్తర్షి♦స్థాన మొసఁగి?)
గీ. యహహా సామాన్యుఁడనెయంచు♦నశ్వ మేధ, పదఁదీక్షాంతకళ్యప♦త్రమ్ము మ్రింగి
దత్తసప్తసముద్రాంత♦ధరణితలుఁడ, భార్గవుఁడ ధావదరివీర♦భార్గవుఁడను.

దశావతారచరిత్ర, ఆ 7 పే 230.

విష్ణుని మూర్తిచతుష్టయము

మ. అరయ స్వప్నము పేరు రూపమును♦తోకత్యంత తేజోమయ
స్ఫురణాసంపదఁ జెంది సర్వగతి స్థం♦భూర్ణత్వముం బొంది వీ
తరజస్సత్వతమోపికారవిమల♦త్వం బొంది యోగీంద్రభా
సుతనిష్ఠాత్మిక యాదిమూర్తిగడుఁ బొ♦ల్చున్ వాసుదేవాఖ్యతో. 181

గీ. శేషరూపంబునొంది యఁ♦శేషభూభృరంబు సహస్రఫణా♦పరిమునఁ దాల్చి
పగ్వసమితి గొలువఁ దమ♦శ్శక్తిఁ బ్రోలుచు, దివ్యసంకర్షణాఖ్యద్వి♦తీయమూర్తి.

క. ధరణీపరిజానుపాలన, వరిణతి సదేవనిరూఢి ♦ బహువిధధర్మ్మ
ధ్వరణరతిన్ సతోన్నతిఁ, బరఁగుఁ దృతీయమగునమూర్తి ♦ ప్రద్యుమ్నాఖ్యన్.

గీ. బహుళజలమధ్యమునఁ బెనుఁబాఁపపాన్పు, పై రజళ్ళక్రి గైకొనిపవ్వళించు
లీల నఖిలలోకములు గల్పించునపుడు, ధుర్యనారాయణాఖ్యచతుర్థమూర్తి. 184

మార్కండేయపురాణము, ఆ 1 ప 158–161.

రాముఁడు

మ ఆకులాంభోజదళాక్షుఁ డచ్యుతఘనశ్యామాంగుఁ డాజానుబా
హ్వుమహాబాహుఁడు సంహతోరుకటినోరస్కుండు సింహోద్ధవి
క్రమణుం బుద్ధిశౌర్యధైర్యకలనాకల్పాంతు కళ్యాణధీ
రమణీయాండు వెలింగ రాముఁడు గుణాగ్రాముండు భూమండలిన్. 185

ఉ. శైశవకేళియంద తనసత్త్వము లోకము పర్యుతింపఁగాఁ
గౌశికుఁ డస్త్రకోటి యొసఁగంగఁ బ్రదీప్తర నొంది రన్మవ
క్లేశకుఁ డుద్ధతాహవవిశిక్షణరాతిచరున్ సపైన్యుఁ గీ
నాశునిఁ జేర్చి పేర్చి జనసంనుతశౌర్యుఁడు రాజుఁ డయ్యెనిన్. 186

హరివంశము, ఆ 4.

సీ. కన్నెకయ్యమునందఘటితశాకభరీక, నాటక, దాటక, గీటణంచెఁ
దాటుకూఁకటివాడఁలీలఁ గౌశికయాగ, భంజనోత్సాహ మంబాహుఁ జంపెఁ
దల యొగగట్టుసత్తి దేవదైత్యుడు, స్తరము భూర్జటిధనుర్ద్వరమువితిచె
నలవోక దొరసి హేలాజితాఖిలన్మృప, స్తోమ భార్గవరామదూలఁ దోలె

గీ. చండకాపనభూర్గసంతతనిరోధు, రచితసుజనాపరాధు ఖరాధు నతికె
దళితసకలామరాని జతుర్దశసహస్ర, దితిజముఖరుని ఖరుని వధించెఁ గడిమి.

శ్రీకంగమాహాత్మ్యము, భైర. ఆ 2 ప 356.

సీ. కూఁకటిముడికిసైఁకుతులు నూఁతనిఁకాఁడె, చెదరక తాటకఁబీఁచ మణఁచె
గాధేయుఁ డొసరింపఁగ్రతుచ్ఛమున రక్షింపఁ, బెక్కండుఁగి దైత్యులనుక్కణంచె
నవనిపై విలసిల్లు నఖిలరాజన్యులఁ, జేర్లఁజూపగలేనివిల్లువితిచె
భూరిజటులలోనఁ గుర్మిమ్మరునవ్యుఁడు, ఖరదూషణాది రాక్షసులఁ జంపెఁ

గీ. బాదరజమున నొకరాయిఁబడఁతిఁజేసి, లీల మాయామృగంబునుఁగూలనేసె
రాజమాతండ్రిఁ జెఱిసి రక్షకుండు, రామభూపాలుఁ డాదిరాయణుండు.

మొల్లరామాయణము, సుంద. ప 64.

సీ. సిగపు పందఁ వెన్కఁజిరలాడుకురులతో, లాగియా మట్టికుళ్లాయిదవరఁ
జిన్నారినొసటికొండెంజెమటతోఁడిగములు, పలె పెంపుచల్వపాఁపడలడుడువ

CC-0. Mumukshu Bhawan Varanasi Collection. Digitized by eGangotri

సునుబెడందయురంబు♦నను జీనిసరిపెణల్, మిస్సిజన్నిదముతో♦మేలగోనఁగ
బెడఁగుచెంగాపిచ♦ల్లడముపై బిగియించి, కట్టిన కొఁగింబట్టు♦చట్టిదనర
గీ. సంజకెంజాయదగు నీల♦జలదమవఁగ, మెఱుఁగుటెలిమట్టిజిగిదొట్టి♦మేనుమెఱయ
జికిలినాసాకరంబునఁ♦ బెలుఁవ్రగులుకఁ, గరడి వెలివడివచ్చురా♦ఘువునిఁగాంచి.

దశావతారచరిత్ర, ఆ 6.

సీ. అన్నదాస్యమెతన♦కెన్న భాగ్యము గాఁగ,నున్న సౌమిత్రితో♦నున్నవాని
క్షీరాబ్ధిఫేనవి♦ శేషాభచామర, వీజ్యమానాంగుఁడై♦ వెలయువానిఁ
బూర్ణేందుసంకాశ♦భూరిసితాతప,త్రచ్ఛాయచేతను♦ దనరువాని
భవపద్మభవళచీ♦ధవముఖ్యజేవతా, సేవ్యమానుం డొచుఁ♦జెలఁగువాని
గీ. నిజశరీరంబు జగముగా♦నెగడువానిఁ, బతుని కన్నము బరు డొచుఁ♦బరగువాని
నక్షర మనంత మవ్యక్త♦మనఁగ నుండు, వాని జగదుదయాదులఁ♦జూనువాని.

భార్గవపురాణము, ఆ 4.

సీ. మంజులగతి రత్న♦మంజీరములఁపాద,కంజంబులను ఘుల్లు♦ఘుల్లు మనఁగఁ
బట్టుదట్టీలాగు♦పైనున్న కటిసూత్రి, కనకకాంతి జిగాల్ జి♦గాలనంగ
మండిత వవరత్న♦ కుండలాలోపేతమా, గండదీప్తి ధగాల్ ధ♦గాలనంగ
మోమునందు బులాకి♦ ముత్తియంపుగరంబు, మేలిడాలు ధళాల్ ధ♦ళాలనంగ
గీ. శిరమునందుఁ గిరీటంబు♦ చెన్ను మిగుల, వేజికుచ్చులఁబిరుదులు♦వెలయుచుండఁ
గాకపక్షీవిలాసంబు♦గ్రందుకొనఁగ, రాముఁడరుదెంచెసవాజాభి♦రాముఁడగుచు.191

పరపభూపాలరాజీయము, ఆ 1 బాల.

బలరాముఁడు

క. కమలాప్తుఁడు దేవకిస,ప్తమగర్భముఁ జేరి ఫిదపఁ♦దనయోగముచే
విమలంబౌ రోహిణిగ,ర్భమునఁ ప్రవేశించిపుట్టె♦ బలరామాఖ్యన్. 192
గీ. గర్భసంకర్షణమునను సం♦కర్షణాఖ్యఁ, గలిగె బలరామునకు నంతఁ♦గంసభీతి
రోహిణీకాంత నందుని♦ గేహమున వసించి పోషింపఁ బెరుగుచు♦సీరపాణి.
మ. హరియుం దానును గొల్లగుబ్బెతల గే♦హంబుల్ ప్రవేశింపుచున్
బెతుగుం బాలును గొల్లలాడుచును గో♦పీపృత్తవక్షోజముల్
కరజాగ్రంబులఁజీరుచున్ గదిసినం♦ గాగిళ్ళఁ జొక్కింపుచున్
గత మర్థిన్ విహరించుహరిసఖసం♦ఘంబుల్ ప్రశంసింపఁగన్. 194

దశావతారచరిత్ర, ఆ 8.

కృష్ణుఁడు

చ. నునుపగుపచ్చపట్టునఁ గనుంగొన నొప్పగ దిండు కట్టి నూ
తనముగు బర్హిబర్హకృతదామము నెట్టెము నుట్టి కమ్రికా
ననతరుపుష్పమాలికనరుచ్చు నురస్థలి నుద్వహించి యిం
పొనరఁగ వేణునాదసగసోత్సుకుఁడై హరి యొప్పె నెల్లెడన్. 195

హరివంశము, ఆ 6.

సీ. మణినీయమణిమయ మంజీరములు పూని, పసిఁడితొంగలిపచ్చపట్టు గట్టి
కమనీయహస్తకంకణముద్రికలు దొడ్డి, లలినొప్పుకుండలములును ధరించి
కాన్తభవనమాలికాకంతభూషణ, కమ్రీహారములు వక్షమునఁ దాల్చి
కొమరొంద నెటికప్ప కొప్పుపై, బర్హిదా,ము చుట్టువేనలిమలఁచి తుటిమి
గీ. మెరయు మలయజపంకంబు మేన వలఁది, తిలక మొప్పారఁ గస్తూరిదీర్చిపెట్టి
మదనశతకోటిలావణ్య మహిమ నొప్పె,నపుడుకృష్ణుఁడుశృంగారమవధరించి.

పద్మపురాణము, ఆ 9 ప 201.

సీ. వసుదేవచిరభాగ్యవాసనాపారంబు, దేవకీకృతపుణ్యజీవనంబు
నందయశోదాజననసంచితఫలంబు, బలదేవసుకృత పుంబంధసీమ
రమ్యబృందావనారామకేళికంబు, కంసాదిఖలతమఃఖరమరీచి
రుక్మిణీముఖవయో రూపసగోహంస, శుకవాక్యమాణిక్య సూత్రసరణి
గీ. యూనగర మేలుమేలున యూనఁగరము,భూజనమునకుబహుసౌఖ్యభాజనముగ
మదనశతమూర్తి వల్లభీభూనవస్తు, చౌర్యవిస్ఫూర్తి యదువంశ చక్రివర్తి.197

ఉ. గొల్లమిటారి గుబ్బెతల కోర్కెలపంట తదీయమానముల్
గొల్లలు బెట్టుదంట మురగూరిమిఁ గాంచినమేటి రాధికా
పల్లవపాణిభాగ్యపరిపాకము నందునిముద్దు నిందిరా
వల్లభుఁడైనశౌరి చెలువంబు లవంబు గణింప శక్యమే. 198

చ. సికికివరుండు భాగ్యమినఁ జెల్వమునన్ మురుఁగన్న మేటి ధీ
సరణివిరించికిన్ గురుడు శౌర్యమునం బురభేది నోటమిం
బరిణయపట్టిజోడు సిరిభానునివేయ్యము నక్కళాప్తిను
స్థిరకృపశౌరి యేమురి నుతింపఁగ శక్యమె తద్గుణావళుల్. 199

సీ. ఎల్లలోకనికాయ మేలువాఁడజుగన్న, మేలువాఁడభవ్రసా మేలువాఁడు
మేనిదువ్వలువగొ మ్మ్రించువాఁడమరుల,మించువాఁడనురబొ మ్మ్రించువాఁడు

నలదమ్మినూడుదో♦డాలువాఁ డహినోంపు, డాలువాఁ డసితంబు♦డాలువాఁడు
నిజభక్తకోటిమ♦న్నింపువాఁ డలపేర్మి, నింపువాఁ డట్టిలో♦నింపువాఁడు(?)

గీ. నామధారిపిదారి గ♦దారిధారి, యదుకులోద్ధారి దారిడ♦యావిహారి
సీరిసహచారి యయ్యేని♦సిరిమురారి, జేరి యీశౌరి నెన్న నె♦వ్వారివశము. 200
ముకుందవిలాసము, ఆ 1 ప 132–213.

సీ. ఒకకాంతయొరఁగిన♦సికమీఁదిరుడిపువ్వు, లెత్తుల దొరయఁ జా♦యొతులఁజుట్టి
పన్నిటిచినుకులఁ♦బదనైన నికరంపుఁ, గస్తూరి వరతిల♦కంబుఁ దీర్చి
గంబూరమించి క♦దంబంబు చేసిన, పలుచని కుఁకుమ♦కలప మలఁది
చెక్కుటద్దములపైఁ♦జికిలిబె న్నెలసోన, లొలికెడు కట్టాణి♦యొంట్లు దాల్చి

గీ. మెఱుఁగుఁజంద్రికగోణము♦చెఱఁగుచాలు, వలిపెవతెవాటుదుప్పటి♦వెలికిఁగ్రమ్మ
మినుకుఁవకెంపుఁజావలఁ♦మెట్టియొక్క, యతివకై దండయొసఁగనో♦య్యారె మొసఁగ.
చంద్రభానుచరిత్రము, ఆ 1 ప 89

సీ. మారుతాసురుఁదుర్మించె♦మద్దులఁజెకలించెఁ, గినిసివత్సకుఁజంపెఁ♦గుని మెబకుని
నఘుదానవునిఁ గూల్చె♦నలరి కాళియునొంచె, దవశిఖ్రిమింగెగో♦తర్మిము ధరించె
శంఖమాడునిఁ దేర్చె♦సాధించె పృషదైత్యుఁ, గేశి నణంచెమ♦గించె వ్యోముఁ
జాణూరుఁదెగటార్చెఁ♦జక్కఁ డెఁగంసునిఁ, దనీయొయ్యనఁగాల♦యవనుఁజిదిమె

గీ. నల జరాసంధముఖ్యులౌ♦ఖిలులఁ దటిమె, ద్వారకయునంగ నొకరాజ♦ధానినిలిచె
బాంధవులకెల్ల నిత్యశు♦భంబు లొసఁగె, నసుజమాత్రుండె దేవకీ♦తనయుఁడరయ.
రుక్మిణీపరిణయము, కూ. తి. ఆ 1 ప 123.

సీ. తొడలు తలాడగా♦నిడి రుక్మిణి భజింపఁ, బదము లొత్తుచు సత్య♦భామకొలువ
సురటిచేకొని భవి♦ష్యశూర్పికఁ గాపిం‌ప, విరిచామరము మిత్ర♦విందయిడఁగఁ
గాళింది వేడ్కతోఁ♦ గాళిందిఁదాల్పజాం, బవతితమ్ములపాకు♦మడిచియొసఁగఁ
గొమగు పావలు కేలఁ♦గొని నాగ్నజితి యుండ, జలములగిండిలక్షణవహింపఁ

గీ. గొమ్మెఱుంగులతోడికా♦ర్మగేలు వోలె, నొప్పు కృష్ణుని చేరువ♦నొప్పహంసి
నిండు నెలరీతిఁ దారక♦న్వితనభంబు, పొలుపుఁ దెల్లపెడి నెత్తమ్మి♦కోలనికెలన.
భర్తృహరినుభాషితము; ఆ 2 ప 15.

సీ. శ్రీకారసమితి యీ♦చెలువుపీనలకులోఁ, బడి ప్రబంధంబులఁ♦ బడియెనొకొ
కరులహస్తంబులీ♦ఘనుని బాహులఁగాంచి, యోడుటచాంచల్య♦మొందెనొకొ
యనఁటులీహరితొడ♦లనుబోలఁజాలక, కఱుకుచర్మమునిండఁ♦గప్పెనొకొ
చిగురాకులీకౌరి♦శిరపాదతులలేక, తలగి నానాఁటిడా♦ల్దరగెనొకొ

గీ. కానిచో వీని కిటుల ని♦ష్కారణముగ, గంథములబద్ధమైయుంట ♦ గనలుచుంట
బలుబొఱలపాలుపడుట కోమలతపడుట, పహాజవృత్తిగ మతియేల ♦ సంభవించు.
కుబ్జాకృష్ణవిలాసము, ఆ 1 పే 13.

సీ. కస్తూరితావులనీను ♦ కస్తూరితిలకంబు, మోముచందురువందు ♦ ముద్దుగుల్కఁ
గోటిసూర్యప్రభన్ ♦ నీటుమీఱెడుతేజు, గల కౌస్తుభంబు వ♦క్షమునఁ బ్రాల
నమృతబిందుస్ఫులీల ♦ నలరుచుండెడుఁగాణి, ముత్తెంబు వాసాగ్ర♦మునఁబ్రవేల
దరమధ్యమునమండి ♦ ధారగాఁబడురీతి, వలుతెములసర♦లఱుత మెఱయుఁ
గీ. గరజలజముల రత్నకం♦కణము లలరఁ, దమపుసెజ్జెడ రక్తవం♦దనము దనర
మురళిఁ బాడుచు వాడెడు ♦ పుణ్యశీలు, భక్తపరిపాలు వేణుగో♦పాలుఁ గంటి.
రాధామాధవవిలాసము, ఆ 1 ప 4.

సీ. శ్రీరుక్మిణీమన♦స్సారసమిత్రుండు, మిత్రుండు మన్మథ♦శాస్త్రవునకు
లసమానసౌందర్య ♦ హపితేక్షుధర్ముండు, ధర్ముండు ఖలకంస♦ధరణిపతికిఁ
జరణకంజాతదా♦ససవత్కుమారుండు, మారుండు దానవ♦వారమునకుఁ
బరిధానభాపరి♦భావితచంద్రుండు, చందుర్రిండు వ్యజినాంబు♦జాతములకు
గీ. నిజపదసరోజభజమా న♦రజతధరణి, ధరశరణపద్మభవపురం♦దరముఖాభి
లామరవ్రాతమానస♦కామితఫల, డాయకుం డొర్వ్వు యదువంశ♦నాయకుండు.
నుమవోమనోభిరంజనము, అ 1 ప 73.

చ. అలరుమెఱుంగు తంగు గల♦హాటకశాటికమాళిపాళిభా
సిలు నపస్పింఛకంబు తుల♦సీదళదామముఁ గల్గినట్టి మే
ళులితమూర్తిమానికపుఁ ♦ గంబముఁబోని భుజద్వయంబుచే
నలమి రమావధూటిఁ జెలు♦వందఁ గలం గనుపించె నింపుగన్. 208

ఉ. నెమ్మది యామునాంతరవ♦నిన్ వసియించుచుఁ గావిమోవిపం
జమ్మగ వంశిఁగీల్కొలిపి♦తన్వివరమ్ముల నంగుళీతతిం
గ్రిమ్మచుఁ జిమ్మచున్ ఋతిను♦ఖమ్మగ గానముఁ దానమానముల్
గుమ్మని మోయిఁ జేయురసి♦కుం గనుఁగొంటిరె కంటి కింపుగన్. 20
కృష్ణకర్ణామృతము, ఆ 2 ప 7, 14.

సీ. తనయళస్ఫురణంబు ♦ తనయళస్ఫురణంబు, నలె హరిదంత్రప్ర♦వర్తిగాఁగఁ
దనచంద్రికాపంబు ♦ తనచంద్రహాసము, ట్లతిపుణ్యజనసంఘ ♦ హారిగాఁగఁ
దనధర్మభరణంబు ♦ తనధర్మభరణంబుఁ, బోలె సన్మార్గణ♦పాలిగాఁగఁ
దనబంధురాగంబు ♦ తనబంధురాగంబు, కరణి గోపావంద ♦ కరముగాఁగఁ

గీ. దనము దానవిచక్షణత్వంబు దెలియ, భూరిబుధమోదకరదానవారియగుమ
నతనిగుణములతోపాటియతనిగుణము,లనఁగఁడగియుండుపనాదేవునాత్మజుఁడు.

సీ. వానిసౌందర్యంబు వర్ణింపఁగా నేల, వాత్మసంభవనాశుకుందియుండ
ముఖపద్మకాంతిని మొనసిచెప్పఁగనేల, విధుఁడనుపేరట వెలయుచుండఁ
జికురబృందిమముసొంపుఁబ్రకటింపఁగా నేల, జనులెల్లఁ గేశవుండనుచుఁ బల్క-
వాని నెన్నఁడుమును వాక్రువ్వఁగా నేల,హరినమాహ్వయమునఁబరఁగియుండఁ
గీ.బుండరీకాక్షుఁడనుటక,తండెయుచితుఁ,డర్వాఁడాతఁడెపురుషోత్తమాహ్వాతమున
కతఁడెతెగియుండుభూమీశ్వరాంకితమున,కిలఁగలఁడెవండువానికిఁగులయొకండు.

కాళిందీపరిణయము, ఆ 1 ప 78, 78.

అష్టదిక్పతులు—వారిపురములు

సీ. అమరావతీపురం బమరవిభుం డేలు, నర్చిస్మతీపురఁబినలుఁడేలు
ప్రాచ్యదేవుం డేలు సంయమినీపురం, బమురనాయకుఁడు పుణ్యవతి నేలు
నమలావతీపురంబంబునాయకుఁ డేలుఁ, వాయు వేలును గంధవతిపురంబు
నలకాపురంబు యక్షాధీశ్వరుం డేలు, నైశాని యేలుఁ జన్నాగ్నిర్గమాళి
గీ. యనిరి దిక్పాలపురములం దవనినురుఁడు, రెండవపురంబు నీక్షించి ప్రీతినుండె
నపుడు వర్ణింపఁదొడఁగిరయ్యగ్నిలోక, మహిమసంపదగోవిందమాన్యహితులు.

కాశీఖండము, ఆ 3 ప 204.

అష్టశక్తులు

గీ. సరసిజాలయ సావిత్రిసర్వభద్రి, విమల పద్మ మహాదేవి విలసదీశి
జాహ్నవి యనంగ నెనమండ్రుశక్తి లెపుడు,జామరంబులువీతురుచకిరొల్లి.

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 25.

ఇంద్రుఁడు

చ. కనియె నతండు దివ్యగణికాజనసేతృచకోరికానురం
జనహసచంద్రికాలపనచంద్రునిఁ జారుపులోమజాఘన
స్తనపరిరంభసంభ్రమవశస్ఖటకుంకుమపంకపారభాం
జనతనుకాంతిరుంద్రుని భుజాబలసాంద్రుని నిర్జరేంద్రునిన్. ?14

విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 84.

సీ. అతిమోహనాకారఁడై వెలింగెడువాని, నభినవశృంగారఁడైనవానిఁ
గడిమిమై మూడులోకముల నేలెడువాని, నొడలెల్లఁ గన్నులై వెలయువాని
బొలుపారఁగేల దంభోళియుఁ బ్పెడువాని, సత్యంతవై భవుఁడైనవానిఁ
గేయూరకంకణాంకితబాహువులవాని, నిమ్మైనమణికిరీటమ్మువాని
ఆ. గరుడ సిద్ధ సాధ్యగంధర్వ కిన్నర,భుజగపతులు గొలువఁ బొలుపు మిగిలి
తేజరిల్లువాని దేవేంద్రుఁబొడఁగాంచి, నిమ్మదమున నంగసంభ్రమందు. 215

వీరభద్రవిజయము, ఆ 2 పే 4.

సీ. మహిమతోముడిచిన మందారసుమసౌర,భమ్మ్రతుమ్మెదల రారమ్మనంగ
దివ్యభూషణరత్నదీప్తులు తోరమ్మై, సకలదిక్కులఁ బ్రీతిచ్ఛాయ లెసఁగఁ
గరపంకజంబునఁగారిలెడిదంభోళి, మెఱుఁగులు కదు మిటుమిట్లు గొనఁగ
గంధర్వకిన్నర గానసాదంబులు, చెవుల కానందంబు సేయుచుండ
గీ. దివ్యదుందుభిరవములు దిక్కు లెల్లఁ, బిక్కటిల్ల దిగీశులు బెరసి కొలువ
నభ్రమాతంగపతి నెక్కి యమరలోక,నాయకుఁడువచ్చెవ్యాకానగరమునకు.

విష్ణుపురాణము, ఆ 8 ప 79.

సీ. శతవాజిమేధసంస్కృతపూతమగు మస్తకంబుపై మణికిరీటంబుదనగ
ప్రతివీరహృతజనాభయదానకరమైన, కరమున శతకోటి కరము మెఱయ
నుమనోహరనఃకాంక్షితమ్మైన దశశత,కరుణాకటాక్షవీక్షణము లసుర
బాలోమికాకుచస్పాలవస్నిగ్ధమా, నురమున రతనంపు సరులు మెఱయ
గీ. మొలకనగుమ్రుగ్గు మొగమునఁ దిలకమమర,బైనవలెవాటుబంగరుపని మెఱుంగు
వలువ చెంగులు జీరాడవన్నెమీఱ, సుందరాకృతినుండు భ్రమరంబరుండు. 217

వేంకటేశ్వరవిలాసము, ఆ 2 ప 17.

సీ. వృత్రిగర్వస్ఫూర్తి పదలించినయమనుండు, పాకసామజమదోత్పాటనహరి
పరమహేభృత్తుల భంజించుచిష్ణుఁడు, తటియైనశరవృష్టి గురియుఘనుఁడు
మఘుశతయాజియౌ మహితమధర్మ్ముండు, భువనైకభారంబుఁ బూనువృషుఁడ
కరమునశతకోటిఁగలస్వస్థజీవనుఁ, డమరభోగినులతో సలరుభోగి
గీ. శచికుచంబులమకరికాసముదయంబు, ద్రావుమీలేకగ్నభుండన నద్యహృద్య
మాఘ్యవిచికిలరుచిరసమాఖ్యఁగాంచు, దేవతాసార్వభౌముండు తేజరిల్లు. 2

అహల్యాస్తంక్రందనీయము, ఆ 1.

అగ్నిదేవుఁడు

క. శిథిలయ్యెడును వెలుఁగఁగ, సుఖతరమగునజము నెక్కి ♦ శోభిల్లుచుఁ బ
న్నఖిలమునులు నుతిసేయఁగ, నఖిలేశ్వరుఁ గొల్వ వచ్చె ♦ నసలుఁడు ప్రీతిన్.
వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

ఉ. దేవముసీళ్వారుల్ పొగడఁ ♦ దేజసు దిక్కులఁ బిక్కటిల్లి
నావిధమూర్తి లోకైఁగ♦నంబడ మేపహయాధిరూఢుఁ డై
కేవలభక్తియుక్తిఁ గడుఁ♦గేరుచు స్వాహనుఁగూడి వేడుకం
బావకుఁ డేఁగుదెంచె విభ♦వంబులపేటికిఁ జక్రవీఁటికిన్. 220
మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 111.

యముఁడు

మ. కనియెం గోమలనీలమేఘవిలస♦త్కాలాంజనాకార ఘో
రనిశాతోత్కటదంష్ట్రి నుజ్జ్వలచల♦ద్రక్తాక్షుఁ బిత్యగ్నికాం
చనవర్ణాంబరు నంత్యకాలదహన♦జ్వాలాప్రిచండున్ జగ
జ్జనసంత్రాసకు నొక్కదివ్యఁ బటుపా♦శప్రౌఢహస్తోద్ధతున్. 221
ఆర. ఆ 7 ప 226.

క. చండప్రచండహస్తులు, మండితగతిఁదన్నఁ గొలువ ♦ మదమహిషారూ
ఢుండై వచ్చెఁ గృతాంతుఁడు, ఖండితకుండాలదనుజ ♦ గణములు గొలువన్.
వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

క. కనుఁగొనియె నప్పరంధ్రి, జనమణికృతజంతువిధ♦క్రియపంయమునున్
వినుతాచారప్రమనున్, ఘనకల్మషదమను మహిషగమనున్ శకునున్. 223
శ్రీరంగమహత్త్వము, ఆ 4 ప 790.

ఉ. చండతరోరుకింకరులు ♦ నందడిఁ గొల్వఁగ దేవసంయముల్
దండల నేఁగుదేర వని♦తాయుతుఁడై నభ మంటి భైరిభో
ద్దండమహాయంబు నెక్కి నిజ♦దండము కేల వెలుంగుచుండఁగా
దండధరుండు వచ్చె ముదు ♦ దండనుపేటికిఁ మోక్షవాటికిన్. 224
మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 111.

నైర్ఋతి

క. మిక్కిలి విభవము మెరయఁగఁ, గ్రక్కునమూనఘుని నెక్కి♦ కడు వేడుకతోఁ
జక్కనినైర్ఋతి వచ్చెను, చుక్కలరాయునిధరించు♦ శుభగునిఁ గొలువన్. 225
వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

వరుణుఁడు

క. వానరము నెక్కి వరుణుఁడు, కానుక లిచ్చేనిఁగొనుచుఁ♦ గాంతలుగొలువన్
దానరుగుదెంచెరాజిత, మానగ్వజహరునిఁగొలువ♦ మించినభక్తిన్. 226
వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

కుబేరుఁడు

ఉ. మంగళదివ్యసంపదలు♦ మూనుగ నన్నియుఁ గొంచుఁ గిన్నరుల్
ముంగలఁ బెళ్మితో నడువ♦ మోదముఁ బొంది తురంగవాహుఁడై
సంగతి సిద్ధులున్నరులు♦ సంయములున్ దను గారవింపఁగా
పంగడికానిఁ గొల్వ నతి♦ సంపద నేఁగెఁ గుబేరుఁ డాథ్యుఁడై. 227
వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

చ కఱకులుదేరుబల్మిసిమి♦ కాంచనరత్నమయాభరుల్ దివా
వలయముఁ బర్వనచ్చరలు♦ వైభవలీల నటింపఁ గిన్నరుల్
బలసి రథంబుచుట్టునస♦ భక్తినిఁ గొల్వ సరోజజాండపుం
డిల కధుడెంచెనో యన ధ♦ నేశుఁడు రాఁగ వియన్నిరీక్షుఁడై. 228
నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 3 పే 100.

ఉ. అచ్చర లాడ మాగధులు♦ హాయని సన్నుతి సేయఁ గిన్నరుల్
చెచ్చెరఁ గొల్వఁగాఁ మునులు♦ సిద్ధులు యక్షులు దోడరా విభుల్
హెచ్చినవేడ్కఁ బుష్పకము♦ నెక్కి విలాసగతీసమేతుఁడై
పచ్చె నిధీశ్వరుండు విభ♦ వంబుల పేటికిఁ జక్రివీటికిన్. 229
మహాలక్ష్మీపరిణయము, ఆ 4. పే 111.

ఈశానుఁడు

క. గణనాథులు కొల్వఁగ గో, గణపతివాహనుఁడు భుజగ♦ కంకణుఁ గొలువన్.
గణుతింపరానివేడుక, ఫణిధరుఁ డీశానుఁ డరిగె♦ భవ్యాత్మకుఁడై.
వీరభద్రవిజయము, ఆ 1 పే 7.

రాజశ్రేష్ఠులు

సీ. ఇక్ష్వాకు మాంధాతృ ♦ ఋతుపర్ణ యువనాశ్వ, సగర శంతను హరి♦శ్చం-ద్రసహిమ
రామలక్ష్మణ భగీ♦రథ శశిబిందు భార్గవ నిమి సంయాతి ♦ కార్తవీర్య
నల నృగ దుష్యంత ♦ నాభాగ ముచికుంద, పురుకుత్స వైదేహ ♦ పూరు భరత
రఘు దిలీప సుహోత్ర ♦ రంతి పురూరవో, జ్యామఘ తృణబిందు ♦ సోమదత్త

ఆ. భీష్మ ధర్మపుత్ర♦భీమ బీభత్సపాం,చాల కేక విరటు ♦ సత్యసేన
ముఖ్యనృపులచరిత♦ములు విన్న బేరొక్కన్న, మహితశుభము లొదవు♦మానవులకు

విష్ణుపురాణము, ఆ 6 ప 409.

షట్చక్రవర్తులు

హరిశ్చంద్రుఁడు

సీ. ఎవ్వని మాహాత్మ్య ♦ మెప్పుడు వేదముల్, చెలఁగి సుస్తోత్రము♦ల్సేయుచుండు
నెవ్వని శాసనం ♦ బేడుదీవులరాజు,లకు శిరోభూషణ ♦ లక్ష్మి నొందు
నెవ్వనిరక్షు ము♦హేంద్రాదిసురలకుఁ, బెట్టనికోటయై ♦ పెంపుఁ దాల్చు
నెవ్వని సతీకీర్తి ♦ యీ యజాండంబెంత, యంతయుఁ దానయై ♦ యతిశయిల్లు

గీ. నట్టి మహితగుణాభర♦ణాభిరామ,మూర్తి ప్రత్యర్థి నృపసమ♦వర్తి పరము
పూజ్యసామ్రాజ్యవైభవ♦స్ఫూర్తి నిత్య, సత్యవర్తి హరిశ్చంద్ర♦చక్రవర్తి. 232

మార్కండేయపురాణము, ఆ 1 ప 188.

సీ. నిత్యసత్యవ్రత♦స్తుత్యచారిత్రుఁడై, గౌరీశునోపాథు ♦ కరుణవడసె
సమదశత్రవలోక ♦ జయరమాకాంతుఁడైక్ష్వా రాజనూయమహాధ్వ♦రం బొనర్చె
ధారాధరత్యాగ ♦ భాసేయుఁడై వసీ,పతులదూరిద్ర్యంబుఁ ♦ బాయఁ జేసె
భుజగనాయకతుల్య ♦ భూరిదోర్దండుఁడై, వసుమతీభరము స♦ర్వముపహించె

గీ. నవనిలోఁ బదునాల్గు మ♦హాయుగములు, పూజ్యసామ్రాజ్యపదవిని ♦ భూతి నెగడె
సకలకకుబంతరాళప్ర♦శస్తకీర్తి,చంద్రమూర్తి హరిశ్చంద్ర ♦ చక్రవర్తి. 233

హరిశ్చంద్రోపాఖ్యానము, శంక. ఆ 1 ప 109.

నలుఁడు

సీ. సౌకర్యగఖ్యిత ♦ సర్వభూవలయుఁ డై, హరికి సమానాధి♦కరణ మగుచు
స్థిరతరవీర్యసం♦నితమహాసేనుఁ డై, యురగకంకణుని వె♦న్నుద్ది యగుచు
భాసురగుయసీతి ♦ పాలనాసక్తుఁ డై, సూత్రామునకు సహ♦శ్రోత యగుచు
జనతానిరద్ధ శా♦శ్వతభూతిశాలి యై, కుసుమాస్త్రునకుఁ బ్రతి♦కోటి యగుచుఁ
గీ. బ్రాగడికకు నెక్కి నిశ్చల ♦ బుద్ధిసహిమఁ, బూని తనదానమెప్పుడు ♦ బుధులపా
చేయుచున్నాఁడు ధరణిఁ జ♦ర్చింప సార్వభౌమమాత్రుండె నలమహీ♦పాలమా

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 4 ప 8.

పుకుత్సుఁడు

సీ. తనదానమునను బ్ర♦త్యర్థుల యర్థుల, ప్రియజీవనము లుద్ధ♦రించినాఁడు
తవయిష్టమునను గో♦త్రజుల గోత్రజులను, ఘనతరాజ్యసమృద్ధిఁ ♦ దనిపినాఁడు
తనపురంబునను బ♦ద్మను బద్మనాభుని, నీడితస్థితి నిర్వ♦హించినాఁడు
తనధర్మమున రసా♦తలమునఁ దద్రసా,తలమునను సమాఖ్య♦నిలిపినాఁడు
గీ. తనభుజాపీఠి సహికూర్మ ♦ దంతిదంష్ట్రి, ధరములకు నూఱుటగధాత్రిఁ♦దాల్చినాఁడు
సత్యవాచాగరిష్ఠుండు ♦ చక్రవర్తి, మాత్రుఁడే యొంచఁ బుకుత్స ♦ మహివిభుండు.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 6 ప 8.

పురూరవుఁడు

గీ. ఎలమి ముత్తాతగతిని వా♦హినుల మెఱసి, తాతకైవడి సన్మార్గ♦నీతి నడచి
తండ్రిచొప్పున గూఢవ♦ర్తనము సేర్చి, మీఱి సౌభాగ్యంబు మెఱయఁబు♦రూరవుండు.
సీ. తతభేరిభూరిభాం♦కృతులు పర్వకమున్న, పటుకేతుకోటిచా♦పడకమున్న
బహురజఃపోషి యం♦భ్రమునఁ గప్పకమున్న, కరిఘటాఘీంకృతుల్ ♦ గాకమున్న
సైంధవహేష లా♦శలు గప్పకయమున్న, రథచక్రఘోషములు ♦ రాకమున్న
చటులభటాట్టహా♦సములు పుట్టకమున్న, శరవృష్టి పరిబలి ముం♦చకయొమున్న
గీ. హితవు గల్గి నవద్వ్యయ♦ద్వీపపతులు, కట్నము లొసంగి పాదయు♦గ్మంబుఁగొలువ
దానగాంభీర్యమహిమలఁ ♦ దనరి సార్వ, భౌముఁ డన మించె నమ్మహీ♦పాలమౌళి.

షట్చక్రవర్తిచరిత్రము, ఆ 6 ప 39. 40.

సగరుఁడు

సీ. తనదానధారాశ♦ధారకు సతీక్తి, జాలంబు లతుల స♦స్యములు గాఁగఁ
దనసముజ్జ్వలితప్ర♦తాపానలార్చికిఁ, బరభూపతులు శల♦భములు గాఁగఁ
దనజగత్పరిభ్రూణ♦ఘనగుణవల్లికి, నతుక్రమములు ప్రసూ♦నములు గాఁగఁ
దనయూపచంక్రమిక♦కునుఁ గామినీలోచ,నములు చకోరసం♦ఘములు గాఁగ

గీ. వినుతిఁ గాంచె నవవ్యయ♦ద్వీపభూప, కనకకోటీరమాణిక్య ♦ కలితదీప్తి
నికరజాలాతపసదావి ♦ నిద్రితాంఘ్రి, పద్మయుగపాళి తన్మహీ♦పాలమౌళి. 238

షట్చక్రవర్తిచరిత్రము, అ 7 ప 3.

కార్తవీర్యార్జునుఁడు

సీ. నిరతంబుఁ గొల్వఁడే ♦ దురితంబు లణగించు, దాసేప్సితత్యాగి ♦ దత్తయోగి
భుజసీమ నిల్వఁడే ♦ నిజధామసంరక్షి, తాబ్ధిచతుష్కాంత ♦ నతనికాంతఁ
డెలిసాలఁ బెట్టఁడె ♦ మెఱి సాలఁ బెట్టంగఁ, బ్రభనజయోత్కాంతుఁ ♦ బంక్తికంఠు
ధృతిత్పృష్ఠుఁజేయఁడే ♦ యతితప్తుఁడై వేఁడు, సకలదాహాపోదు ♦ జాతవేదు

గీ. సకట పామాన్యఁడే యణి♦మాదిసిద్ధి,సిద్ధికీర్తిత భువనప్ర♦సిద్ధకీర్తి
స్నిగ్ధసద్గుణరత్న ప్ర♦సిద్ధమూర్తి, శత్రుసమవర్తి యార్జున ♦ చక్రవర్తి. 239

దశావతారచరిత్ర, అ 5 పే 202.

బలిచక్రవర్తి

ఆ. అతనిసుతుఁడు బలి మ♦హోగ్రికల్వఁడు శుచి, సత్యసంధుఁ డధిక♦సత్త్వధనుఁడు
విష్ణుభక్తుఁ డఖిల♦విదుఁడు సర్వేంద్రియజిత్తు దానరతుఁడు ♦ శిష్టనుతుఁడు. 240

పద్మపురాణము, అ 7 ప 189.

సీ. ఘనగదాదండంబుఁ ♦ గైకొని యిందిరా,కాంతుఁడు వాకిలిఁ ♦ గాఁచియుండఁ
దనకు లోఁగాని యు♦ద్ధతులయుద్ధతిమాన్చ, పనిపట్లఁ జక్రంబు ♦ పంపుసేయ
శేషార్యమునకైన ♦ లోకపాలాదిపు, లనిశంబు దనుబుద్ధి ♦ యడిగికొనఁగ
లలితరూపవిలాస ♦ లావణ్యవతులైన, కన్యకామణులాడి♦గములు సల్ప

వర్ణనరత్నాకరము

గీ. స్వర్గలోకంబుకంటెను ♦ శతసహస్రగుణము లెక్కడుగాఁ గల్గి ♦ ప్రణుతికెక్కు
సుతలమున నేఁడు నున్నవాఁ ♦ డతులకీర్తి, చక్రవర్తి బలిదైత్య ♦ చక్రవర్తి. 241

దశావతారచరిత్ర, ఆ 4.

సీ. త్రైలోక్యవర్ణిత్రో ♦ దార్యశౌర్యాదితో, జ్జ్వలకీర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
ఖిలజనానీకని ♦ గ్రహవిగ్రహాత్యుగ్ర, సమవర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
జగదీశ్వరార్పణే ♦ చ్ఛాప్రకల్పితయజ్ఞ, శతపూర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
యవలోభమాత్రనే ♦ తాసందకరనిరం, జనమూర్తి బలిదైత్య ♦ చక్రవర్తి

గీ. స్వనశచక్రపరిచ్ఛిన్న ♦ సకలక్షేత్రు, చక్రవిస్ఫూర్తి బలిదైత్య ♦ చక్రవర్తి
యుస్మహాత్మునిఁ దొడర నీ ♦ కలవి యగునె, యైనఁ బోవలతేనిఁ బో ♦ మ్మసురనాథ.

ఉత్తరరామాయణము, ఆ 4 ప 14.

ఉ. భాగవతాగ్రణ్యుఁడు కృ ♦ పాపరిపూర్ణుఁడు సత్యభాషణుం
డాగమవేది యజ్ఞపరుఁ ♦ డాహవదోహలుఁ డుజ్జ్వలాత్మఁ డ
భ్యాగతపూజకుండు సక ♦ లార్థిజనాభిమతార్థసంతత
త్యాగపరాయణుండు బలి ♦ దానవుఁ డొప్పు వజేయసత్త్వుఁడై. 243

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 2 ప 3.

జనకచక్రవర్తి

సీ. యమనియమాసనా ♦ ద్యష్టాంగవిధముల, నిరవైన రాజయో ♦ గీశ్వరుండు
వేదవేదాంతాది ♦ నివిధశాస్త్రార్థముల్, కడదాఁక నెటిఁగిన ♦ గరకలాఁడు
పరమధర్మాధర్మ ♦ పథము లేర్పాటుగా, భూమి యేలెడి నృప ♦ పుంగవుండు
మౌనుల కెల్ల: స ♦ మ్యగ్జ్ఞానసద్ధతుల్, దెలిపిన పరమోప ♦ దేశికుండు.

గీ. పాదమొక్కటి మహదుర్ ♦ పావకమున్న, చరణ మొక్కటి కర్పూర ♦ చందనమున
నిలిపి సుఖదుఃఖములు సమం ♦ బులుగ నడుచు, జీవసద్భక్తుండుజనక ధా ♦ త్రీవిభుండు.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2 పే 10.

భోజరాజు

క. భోజుఁడు పరిసన్నవదనాం, భోజుఁడు నిఖిలార్థికల్ప ♦ భూజుఁడు విలస
త్తేజుఁడు సంభృతసుకవిస, మాజుఁడు రూపాదిజితర ♦ మాజుఁడు జగతిన్. 245

సీ. భూచక్రమునఁగల ♦ రాచబిడ్డలకెల్లఁ, దిలకమై పుట్టిన ♦ చెలువుఁ డితఁడె
కర్ణాదిదాతల♦కథ లెల్ల మఱిపించి, పేరుఁ గాంచిన దాన ♦ శూరుఁ డితఁడె
సారంబులగు చతు♦ష్షష్టివిద్యలకును, దానతానకమగు ♦ ధన్యుఁ డితఁడె
తనమోముఁ జూచిన ♦ జనుల కెల్లఁ గవిత్వ, సరణిఁ జేయుఱఁ జేయ♦ చతురుఁడితఁడె
గీ. నిఖిలరాజన్యమకుటము♦శిప్రభావి, భూషితాంఘ్రిపద్మ్ముండగు ♦ భోజుఁడీతఁడె
యనుచుఁ గొనియాడుపౌరుల ♦ హర్ష భాష, లంబునిధిఘోషమునకంటె ♦ నతిశయిల్లె.

భోజరాజీయము, ఆ 2 ప 52, 94.

దుష్యంతుఁడు

సీ. ఏరాజు భేరికా♦ భూరినిర్ఘోషంబు, భూషంబమరఁ జేయుఁ ♦ గుటిలస్నపుల
కేగమ్యగుణశాలి ♦ భూరిప్రతాపంబు, తాపఁబుఁ గుర్చు న♦ధర్మగతుల
కేమేటినిజభుజా ♦ ధృతచంద్రహాసంబు, హాసంబుఁ గాపఁచు ♦ నభనిధార
కేధన్యవితరణ ♦ సాధుసంకల్పంబు, కల్పంబునకు వెలి♦ కాంతి నెఱపు
గీ. సతఁడు కేవలస్నపుఁడై క్రూ♦రాట్టహాస, చకిత చకితాహితాహిత ♦ స్వర్ణపూర్ణ
విశ్వవిశ్వంభరాధురా♦విధురతరభు, జాగ్రజాగ్రద్బలుండు దు♦ష్యంతవిభుఁడు. 247

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 1.

దశరథుఁడు

సీ. గోరథంబుల నెక్కి ♦ కులగురుఁ డాదియా, తాపసోత్తములు స♦వందనడువ
భద్రేభములమీఁద ♦ భరతక్షత్రుఘ్నులు, సరిగాఁగ నుభయపా♦ర్శ్వాముల నడువ
గౌసల్యమొదలైన ♦ గరితలు మచ్చపన్నె గంపు పల్లకీ♦లు మ్రోఁయ నడువ
వెనుక డెబ్బదిరెండు ♦ వినియోగములవాహ్య నాళ్ళును కృష్ణాలు స♦దంద నడువఁ
గీ. జిమటపనివిన్యాసములకస్నఁ ♦ జెంపకురులు, నెదను గస్తూరిపత్ర లేఖలు ♦ నడుటిపులక
మలరఁ బసిపిడి ద్రోరంపుఁ ♦ డొరపుమొగ్గలసోగసనుమొదువారకాంమినులు♦లొప్పారుచుఁగ.

దశావతారచరిత్ర, ఆ 7.

సీ. గురుశాత్రవానేక ♦ తరుకఠోరకుఠారధ్వ, డరిమేఘపటలస్న♦ హానిలుండు
ప్రత్యర్థికరిఘటా ♦ పంచాననోగ్రుండు, పృథ్వీపరాణ్యక్ష♦ పీటభవుండు
ప్రతివీరకేసరి ♦ ప్రతతిగంధర్వ్యుండు, పటువైరివార్ధి ♦ బాడబంబు
సాహసవిమతస♦ రాఘిష్ఠుండికమూర్తి, భీకరాహితగోత్ర ♦ భిదురపాణి

గీ. భూరికరుణాసముద్రుం డు ♦ దారశౌర్య, ధైర్యగాంభీర్యచాతుర్య ♦ కార్యకార
ణానురాగప్రభావై ర ♦ మానధనుఁడు, ధర్మమార్గవిధేయుండు ♦ దశరథుండు. 249

సత్యభామాపరిణయము, అ 2.

పాండవులు

సీ. అబ్ధివేలాపరీ ♦ తాఖిలోర్వీభార, ధారేయభూరిదో ♦ ర్ధూతధారు
లతీక్ష్ణాస్త్రనిస్త్రింశ ♦ శతధారధారాభి, హతశత్రురాజప ♦ ర్వతకలాపు
లకలంకకీర్తి మా ♦ క్తికవరప్రగూఢి, తాశావధూకై ♦ కాభిరాము
లక్షాంతవిక్షాణ ♦ నాసారపుషితవి, శ్వంభరామర్త్యభూ ♦ జపరికాండు

గీ. లసద్భశక్రప్రాజ్యసామ్రాజ్య ♦ వాసితశక్రు, లసమబాణోపమానస ♦ ర్వాంగసౌకు
మార్యతారుణ్యలావణ్య ♦ మాననీయు, లింపెసఁగుచుండ్రు పాండవు ♦ లేవు రెలమి.

క. పంచామరతరులో, హరి, పంచాయుధములూ, గిరీశు ♦ పంచాస్యములో
యంచున్ సకలజనంబులు, నెంచన్ పాండవులు వెలసి ♦ రేవుర ఘనులై. 251

చ. ఒరిమయు భక్తియు న్నెనరు ♦ నోర్పు గనంబడఁ, బెద్దపిన్నయం
తరువు లెఱింగి, మాట జవ ♦ గాఁటక, చెయ్యుల వేఱులేక, యొం
డొరులమనమ్ములోఁ మెలఁగు ♦ చుండిరి పాండుకుమారు, లెంతనే
ర్పరు! లిల నన్నదమ్ములస ♦ కాగము వారలడీసుమీ యనన్. 252

విజయవిలాసము, ఆ 1 ప 90, 91.

పాండవులమాఱువేషములు

సీ. కాషాయదండంబుఁ ♦ గైకొని యమనూతి, కంకుభట్టనునామ ♦ కంబుఁ దాల్చి
నడబాలతనమున ♦ నధమురాడై పావని, వలలుఁడునాఁగ న ♦ వ్యలస నిలిచె
నటవేషమున నింద్ర ♦ నందనుఁ డొకయేఁడు, వేడితనంబున ♦ బెంపుఁ దొఱఁగి
వాయశిక్షుఁడుండయి ♦ యూలగాపరియునై, మాద్రేయు లుండిరి ♦ మహిమఁ దొలఁగి

గీ. కృష్ణ సౌభాగ్యలేఖన ♦ తత్కృష్ణ యయ్యె, నిలిచె సైరంధ్రియనుపేర ♦ నీచవృత్తి
బలపరాక్రమవంతులౌ ♦ పతులఁ గలిగి, బ్రతుకరా వారు మగుడంగఁ ♦ బట్టికాఱు.

పంచతంత్రము, సంధి. ప 301.

ధర్మరాజు

ఉ. ఆపురమేలు, మేలు! బళి! ♦ యంచుఁ బ్రజల్ జయ వెట్టుచుండ, సా
జ్ఞాపరిపాలనవ్రతుఁడు ♦ శాంతిదయాభరణుండు సత్యభా
షాపరతత్త్వకోవిదుఁడు ♦ సాధుజనాదరణుండు దానవి
ద్యాపరతంత్రమానసుఁడు ♦ ధర్మతనూజుఁ డుదగ్రతేజుఁడై. 254

శా. దేవబ్రాహ్మణభక్తిప్రోవు, ప్రియవ♦క్తృత్వంపుఁగాణాచి, వి
ద్యావైదుష్యముదిక్కు, ధర్మమునకుం ♦ దార్కాణ, మర్యాదకున్
శ్రీవౌచిత్యము జీవగట్టి, హితకృ♦ప్సద్రాతసంతోషణ
శ్రీవజ్రాంగి యజాతశత్రుఁడు మహీ♦భృద్భాత్రుఁడే చూడఁగన్. 255

సీ. అవలఁ బోయినవెక్క ♦ నాడు లెన్నఁడులేదు, మొగముముందఱనంటి ♦ మొదలెలేదు
మనవిచెప్పినఁ జేయ♦కునికి యెన్నఁడు లేదు, కొదువగా నడుపుటి ♦ మొదలెలేదు
చనవిచ్చి చొక్కచే♦సినది యెన్నఁడు లేదు, పదరి హెచ్చించుట ♦ మొదలె లేదు
మెచ్చినచోఁ గొంచె ♦ మిచ్చు టెన్నఁడులేదు, మొకమిచ్చకపు మెచ్చు♦ మొదలెలేదు
గీ. మఱియుఁ దొల్లిటిరాజుల♦మహిమ లెన్న,నితఁడెపోసార్వభౌముఁడ♦ప్రతిముఁడనఁగఁ
బ్రజలఁ బాలించె సకలది♦గ్భాసమాన, కీర్తివిసరుండు పాండవా♦గ్రేసరుండు. 256

సీ. ఎంతలెస్సఁగనున్న ♦ నంతవేడుకకాని, ప్రజలకల్మి కనూయ్య ♦ పడుటలేదు
తనుఁ గొల్వవలె నంద♦ఱనుప్రియంబే కాని, మానిసివెగటించు♦కైన లేదు
నిచ్చవేఁడిన నర్థి♦కిచ్చుచిత్తమె కాని, మునుపింతయిచ్చితి♦ననుట లేదు
రేవగల్ ధర్మమా♦ర్జించుదృష్టియె కాని, నాయంబుదప్పిన ♦ నడక లేదు
గీ. కలఁడె యిటువంటి రాజు లో♦కమున నెందు, జలధివలయితవసుమతీ♦చక్రమెల్ల
నేలవలె శాశ్వతముగాఁగ ♦ నీఘనుండె, యేలవలె నన్యులన కాన్న♦పాలుఁ డలరె.

ఉ. కోప మెఱిఁగి లేదు, బుధ♦కోటికిఁ గొంగుపసిండి సత్యమా
రూపము, తారతమ్యము లె♦ఱుంగు, స్వతంత్రుఁడు, నూతనప్రియా
లోపములేనినిశ్చలుఁ డి♦టుల్ కృతలక్షణుఁడైన చెలంగఁగా
ద్వాపరలక్షణుండనఁగ♦వచ్చునొకో యల ధర్మనందనున్. 258

విజయవిలాసము, ఆ 1.

అరుణుఁడు

జ

ఉ. అన్నలసట్లుఁ దమ్ములయెఁడాటమునన్ సముఁడంచు నెన్నఁగా
నెన్నికఁ గన్న వేటి, యెఁదఁరెక్కఁడలేక కృపాలకోటిలో
వన్నెయు వాసియుం గలిగి ♦ వర్తిలు పారుషశాలి, సాత్త్వికుల్
తన్ను నుతింపఁగాఁ దసరు ♦ ధార్మికుఁ డగ్గురుఁ డొప్పు నెంతయున్. 259

చ. అతని నుతింప శక్యమె ? జ ♦ యుంతునితమ్ముఁడు సోయగమ్మునన్
బతగకులాధిసధ్వజుని ♦ ప్రాణసఖుండు కృపారసమ్మునన్
క్షితిధరకన్యకాధిపతి ♦ కిన్ బ్రతిజోదు సమిజ్జకుమ్మునం
దతని కతండె సాటి చతు ♦ రబ్ధిసరీతమహీతలమ్మునన్. 260

గీ. పాఱఁజూచినఁ బరసేన ♦ పాఱఁజూచు, వింటికొరఁగిన రిపురాజి ♦ వింటికొరఁగు,
వేయినేటికి ? నలపాండ ♦ వేయుసాటి, వీరుఁ డిల లేఁడు ప్రతిరథు ♦ వీరుఁడొకఁడె.

విజయవిలాసము, ఆ 1 ప 92 94.

సీ. ఇంద్రాదిజయకాంక్షు ♦ నెసఁగ సత్యానుస్వరుండయి తద్దయు ♦ గండు మిగిలెఁ
గాపథశాసన ♦ జ్ఞత్వంబునకయి సు,దర్శనసాధన ♦ త్వమున మాఱు
గోపాలశ్లాఘ్యుఁడుల్ (?) ♦ గొనుటకై వంశవి,భూషణత్వంబునఁ ♦ బొలుపుఁ గాంచెఁ
గృష్ణావసథను ని ♦ ష్కలిగఁ బేరొందుటుఁ, గృష్ణాహ్వయంబున ♦ నిం పెసంగె

గీ. గానఁ గృష్ణాజి గృష్ణార్జునుల నెంచఁ ♦ గా ధరిత్రి, నీతఁడే, యాతఁడాతడే ♦ యీతఁడంచుఁ
బలుకు ప్రజమాట నిక్కమై ♦ పరగఁ గ్రీడి, వెలయు చుండమునుసరిలేని ♦ వేడ్కతోడ.

సీ. అతనిధర్మగుణంబు ♦ నుతియింపఁ దగునని, భావింపమార్గణ ♦ ప్రతతిసాక్షి
యతనిబలమ్మునఁ ♦ స్తుతియింపఁ దగునని, యూడఁగా వామబ ♦ లాళిసాక్షి
యతనిసూనృతకలా ♦ పాధిక్య మెంచఁగా, నగుననంగఁ బరసఁ ♦ ఖ్యాళిసాక్షి
యతనిస్థిరత్వంబు ♦ నుతియింపఁ దగునని, తలఁచఁగా మహితశ ♦ బ్దంబెసాక్షి

గీ. యనుచుఁ దనుమూఁడులోకముల్ ♦ వినుతిసేయ, వెలఁదిచూపుల తేఁటులకు ♦ విందుసేయు
నలమతూపులు గలయట్టి ♦ యందకోఁడు, సంగనాగొంతికోమరుండు ♦ రంగుమీఱు.

కవిజనచకోరచంద్రోదయము, ఆ 1 ప 94-96.

దురోదనుఁడు

మ. కొలిచినభృత్యకోటి నన ♦ కూలత నొప్పెదు మిత్రులట్లు మి
త్రులఁ మతి బంధువర్గముల ♦ తోఁ సరిగాఁగను బంధుజాలమున్

వెలయఁ గృతాధిపత్యమున ♦ విశ్రుతమై తనుఁబోలె నాదరం
బలరఁగ తస్థయుండగుచు ♦ నారయు లెస్సగ సంతతంబుగన్. 263

గీ. అలయధర్మార్థకామంబు♦లనుత్రివర్గ మతఁడు సమభక్తి విభజించి ♦ యుగయముఁగట్టి
గుణవిశేషత సఖ్యంబుఁ ♦ గోరిచేసి, నట్టు లనోన్యమునుగూడి ♦ యులరు నధిప.

ఉ. సామము దానవర్జనుగ ♦ సల్పుటి లేదల భూరిదానమున్
దామటి సత్క్రియావిరహి♦తంబుగఁ జేయఁడు సద్గుణాంచితం
బామహనీయసత్క్రియయు ♦ నగ్గ మెఱుంగక సేయఁ డెన్నఁడో
సామి సుయోధనుం డతని ♦ జాగ్రతయేమని విన్నవించెదన్. 265

మ. ధనకాంక్షన్మతి నోపకారణమునన్ ♦ దండింపఁ డెవ్వారినిన్
దనరాఁజోచితనీతిమార్గమున శ♦స్త్రజ్ఞుండు బోధించిన
ట్లనయంబున్మతి నూనుఁడేనియుఁ బరుఁ♦డాచేనియుం గుర్ణయం
బున వర్తించినదండనంబు సలుపున్ ♦ భూమీశ నిర్లోభతన్. 266

సీ. పరరాజులమది ♦ భయమందియెంతయుఁ, బరభేదనప్రౌఢిఁ ♦ బఱఁగు గూఢ
చారుల సకలదే♦శములందు నియమించి, పరులకుఁ దాశ్రయ♦పడుటి గాన
రాకుండునట్టిని♦జాకారమున నుండి, పరరాజు లోపలి♦వారి నెల్ల
వశులఁగాఁ జేసి య♦వ్వారిలో హార యొండ్రుఁడూరువుల భేదింప ♦ నొనరఁ జేసి

ఆ. చారు లంపు పనులు ♦ సఫలంబు లొనరించి, వచ్చినపుడె వలయు♦వస్తు విచ్చి
మెచ్చి జనులు తన్ను ♦ మేలుమేలు కృతజ్ఞుఁడనఁబొగడ్తమెలఁగు♦నయ్యెమెపుము.

కిరాతార్జునీయము ఆ 1 ప 36-40.

భీష్ముఁడు

చ. ఇరువదియొక్కమాఱు ధర♦ణీశులఁ గొట్టినయట్టిమేటి స
ద్గురుఁడని జామదగ్న్యనమఁ ♦ గొంక కెదిర్చియు నంబకై కడున్
దురమునఁ బాఱఁదోలి తన♦దోర్బల మాగుపఁ డాత్మలోన న
చ్చెరుపడి యెంచునట్లుగను ♦ జేసినభీష్ముని గెల్వ శక్యమే. 268

మ. అదిగా కాతని కెంచిచూచిన నిజా♦త్మాయత్తపంచత్వమం
చెద లజ్జించుచు శక్తి లేక జముఁడు ♦ న్నెంతే పరాభూతుఁడై

మది భీతిల్లును సట్టిభీష్ముఁ డని భీ ♦ మంబైసవిల్ దిర్పమున్
గదియ న్భీతిఁ దొలంగ కేరు నిలువం ♦ గా నోపువా రీ ధరన్. 269

కిరాతార్జునీయము, ఆ 1 ప 168, 169.

ద్రోణుఁడు

చ. రణమున నుగ్రసాయక పరం ♦ పరలన్ వినుఁగుర్లు గ్రక్కుచున్
గణఁకను జంచలోజ్జ్వలశి ♦ ఖిల్ ఘనజిహ్వలయట్లుగాఁగఁ దాఁ
గణఁగి జగంబుఁ మ్రింగుబలు ♦ కాంక్షను మండు యుగాంతవహ్ని వాఁ
దొణఁగి మహోద్ధతిన్ నడుచు ♦ ద్రోణునిఁ జైచను నోర్వ శక్యమే. 270

మ. పరమాటోపవిసర్ణ ధైర్యకిపుభూ ♦ పాలుండు భూరుండు స
ద్ధనుభావాశ్రితజామదగ్న్యుఁడు లస ♦ త్కోదండుఁ డాద్రోణునిన్
బరఁగంజూచి యసంస్తుతంబగు భయ ♦ వ్యాప్తిన్ వెసం బొందుచున్
బరువెత్తు స్మృతి మృత్యువేని యతనిన్ ♦ మర్దింపఁగా వచ్చునే. 271

కిరాతార్జునీయము, ఆ 1 ప 170, 171.

భరతుఁడు

శా. ఇందీవరచ్ఛాయ ♦ నిందించురుచిమించు, సుందరంబగుమేని ♦ సొబగువాని
శతపత్త్రిసత్పత్ర ♦ శైత్రంబులై మించు, వాలుఁగన్నులమేలు ♦ డాలువాని
నాజానులంబాహి ♦ రాజాధిరాజోరు, బాహావిలాసవై ♦ భవమువాని
సంపూర్ణపూర్ణిమా ♦ చరదిందుసౌందర్యనామహా చిహ్నవక్త్ర ♦ మోహువాని
గీ. డంబుమీఱుజటాళికు ♦ టంబువాని, సతతవేల్లితబీరవ ♦ స్త్రములవాని
రంజితకవాటదోరంత ♦ రంబువాని, భరతు శ్రీరామసద్భక్తి ♦ నిరతుఁ గాంచె 272

నరసభూపాలరాజీయము, ఆ 5.

భరతుఁడు

(దుష్యంతపుత్రుఁడు)

శా. సరసాభ్రటీమేటి ♦ శరభసాహసకోటి, పరభయంకరధాటిఁ ♦ బరిభవించుఁ
గుంచితోరుకపోణి ♦ నొంచిదక్షిణపాణి, బంచాననశ్రేణిఁ ♦ గొంచెపఱుచు

వారణంబులఁ గిట్టి ♦ పేరికొండముఁ బట్టి, భూరుహమ్ములఁ గట్టి ♦ కేరుచుండుఁ
జండవైఖరి మీఱి ♦ కొండలోఁతులఁ దూటి, గండకమ్ముల జేరి ♦ బెండువఱుచు
గీ. రుధిరరక్తసృగాలశా♦ర్దూలకోల, ముఖముఖరదుష్టసత్త్వ♦మూహమూహ
మోహరింపఁగఁ దెగవారి♦సాహసమున, డిందుపఱుచు శకుంతలా♦నందనుండు. 273
శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 3 ప 89.

జడభరతుఁడు

సీ. ఏయాశ్రయంబున ♦ నించిరాధీశ్వరుఁ, డచ్చటివారల ♦ నాదరించి
ప్రత్యక్షముననుండుఁ ♦ బాయక యెప్పుడు, నట్టిరమ్యంబై న♦ యాశ్రమమున
నిలిచి సాలగ్రామ♦ములు గలగండకీ, నది యెందు నెంతయుఁ ♦ గదిసి యుండు
నచ్చోట నేకాకి ♦ యగుచును భరతుండు, బహువిధనవపుష్ప ♦ పల్లవముల
గీ. నతులతులసీదళంబుల ♦ నంబువులను, గందమూలాదిఫలములఁ ♦ గంజములను
ఘనతఁ నర్పించి నిచ్చలుఁ ♦ దనివిలేక, సేవసేయుచు నుండె నా♦శ్రీపు హరిని. 274
భాగవతము, స్కం. 5 ఆ 1 ప 97.

గయుఁడు

సీ. ధర్మమార్గంబున ♦ ధారుణీజనులను, బ్రేమతోఁ బోషణ ♦ బ్రేషణోప
లాలనశాసన ♦ లక్షణాదులచేతఁ, బోషించుచును యజ్ఞ ♦ములను యజ్ఞ
పురుషు నీశ్వరుఁ జిత్త♦మున నిల్పి సేవించి, స్వాంతమందున్నయా♦శ్వరుఁడుఁ గాంచి
యఖిలజీవతతికి ♦ నానంద మొసఁగుచు, నిరభిమానత మెయి ♦ ధరణి నేలె
ఆ. సత్యమందు మిగులు ♦ సత్సేవయందును, ధర్మమందు యజ్ఞ ♦ కర్మమందు
గయుఁడు పసుధలోనఁ ♦ గంజాక్షుఁడేకాని, మానవుండుగాఁడు ♦ మానవేంద్ర. 275
భాగవతము, స్కం. 5 ఆ 2 ప 9.

కుశలవులు

క. సీతకు నుదయించిరి పృథ్వీత్యతనశశినిభులు దోష♦మూరులు సుగుణో
పేతులు కాకుత్థ్సాన్వయ,పూతులు కుశలవులు కవల♦పుత్త్రులు వరుసన్. 276
పద్మపురాణము, ఆ 9 ప 21.

సుందోపసుందులు

చ. మునిజనకోటిఁ బట్టుకొని ♦ మోములు రాయుచు యాగశాలలం
దసలము వెట్టి కాల్చుచు జ♦నాశ్రయధర్మము లెల్ల మాన్చి యా

య్యనిమిషసిద్ధసాధ్యఫణి ♦ యక్షసురాహితరాజసంతతిన్
గనుఁగొని పాఱుఁదోర్మిలుచును ♦ గర్వము దిక్కుల దుస్సహంబుగన్. 271

పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 4.

రావణుఁడు

సీ. కనకాంబరమునటి♦త్కల్పమై విలసిల్ల, మేచకాభ్రముభంగి ♦ మేను మెఱయ
రమణీయతగలిప్త♦రక్తచందనచర్చ, కలితసంధ్యారాగ ♦ కాంతిఁదనర
భ్రుకుటిరేఖాభీల ♦ భూరిఫాలము లొప్ప, దంష్ట్రాకరాళాస్య ♦ దశక మెసఁగఁ
గుండలమణిరుచుల్ ♦ గండభిత్తుల నిండ, మణిముద్రికలు స్రేళ్ళ ♦ ఘ్నుణుల నీన
గీ. నభ్రగజదంతకులిశేవ్ర♦ణాంకములను, దనరు బాహుల రత్నాంగ♦దంబు లమర
వారికడ నిద్రవోవు రా♦వణునిఁ గాంచె, నమరలోకవిదార్వణు ♦ ననిలసుతుఁడు.

భాస్కరరామాయణము, సుం ప 106.

సీ. కైలాసశిఖరంబు ♦ కందుకంబెవ్వని, కండూతినిజభుజా ♦ దండములకుఁ
బ్రత్తాత్మశిరములు ♦ నెత్తమ్మ లెవ్వని, నీలకంఠార్చనా ♦ నియమములకు
శతముఖాంతఃపుర♦స్మితము లుగ్గెవ్వని, యుగ్రాసిపుత్రికా♦భ్యుదయమునకుఁ
గనకగర్భాండంబు ♦ కరఁగెడు నుయిద యై,వ్వనిరోమశిఖిశిఖా♦వైభవమున
గీ. కతఁడు ను ర్వారదిగ్విజ♦యపర్యాణ, సరళమార్గాంతరాంతర ♦ సన్నివేశ
భువనవలయాకృతాఖిల ♦ భువనకుండు, రావణుఁడు వొల్చువిశ్వవి♦ద్రావణుండు.

కవికర్ణరసాయనము, ఆ 2 ప 113.

రావణుని సన్న్యాసివేషము

సీ. కరమున రుద్రాక్ష♦కటకముల్ చెవులను, మండితరుద్రాక్ష♦కుండలములు
శిరమున భద్రాక్ష ♦ వరకిరీటం బెద, భూరిభద్రాక్షాళి ♦ హారమితి
గటిఁగృష్ణమృగచర్మ♦పటమును స్రేళ్లను, దర్భపవిత్రసం♦తతులు హస్త
మునఁ దీర్థకుండిక♦యును గక్షమునఁబూల, సజ్జ సాలగ్రామ ♦ చయము మెఱయఁ
గీ. బేటికయుఁ బంచగడ్డముల్ ♦ బెరిగిచెలఁగి, చేత దండముఁ గొని శివ♦శివ యటంచు
భిక్ష్యగతి వచ్చె నొక మని♦స్వామి యగుచు, రావణుండు సమిజ్జి♦రావణుండు.

నరసభూపాలరాజీయము, ఆ 3

కుంభకర్ణుడు

సీ. శ్వాసమారుతవేగవశమున ముకుళాగ్రోష్ఠ, వెలికి లోనికి జంతు • వితతి వాఱఁ
బొరి గుటు పెట్టుచోఁ • బొగరించురవమున, గహ్వారవివరంబు • గలయఁ జెలఁగ
ఘుటఘుటాయితదంత • కోటిఘుట్టనఁ గల్గు, వదనవిక్రియఁ గాపు • వాయు బెదర
గీర్వాణసంగర • క్రీడలు వాకొనిచ్చు, కలవరింతలభూత • గణము గలఁగ

గీ. భూరిభూతక్షతు లురగేంద్ర • బుద్ధిఁ జేయ,నుగ్రగతి నిదర్శిపోవుచు • నుండఁగాంచి
రద్భుతాకార సమరాట్టు • హాసదళిత, ఘోరదిక్కుంభికర్ణుఁడు • కుంభకర్ణ. 281

భాస్కరరామాయణము, యుద్ధ. ప 855.

సీ. గుర్వాజ్ఞఁ గడతేర్చి • గర్వోద్ధతిని లేచి, వినువీథి సరికట్టు • వింధ్యఁ డొక్కొ
సురదానవులు పున • శ్శరధిని మథనేచ్ఛ, రహిఁ దెచ్చువరమంద • రాగ మొక్కొ
యశ్శాంతవారివా • సాయాసమున లేచి, శాశాంత చరితమై • నాక మొక్కొ
వైరివైరికిఁదోఁడు • వడఁగ నేతెంచిన, సర్వధరాధర • స్వామి యొక్కొ

గీ. గాకయుండిన నీరూప • గరిమ గలదె, యనుచుఁ గపినాథు లెల్లనం • దందబర్వఁ
జారుమణికుండలాకార • శాతకుంభ, కర్ణుఁడైనట్టి యక్కుంభ • కర్ణుఁ డరిగె. 282

నరసభూపాలరాజీయము, ఆ 5.

వాలి

సీ. మహితాహిగుణవేష్ట్య • మానోరుమంథాన, మహిధరోన్మథితోర్మి • మాలివాలి
మాయావిముఖదైత్య • మాయావనప్లోష, కేళిభీషణదావ • కీలి వాలి
పదఘట్టినోద్భగ్న • పాదపాదపశిలో,జ్జ్వలశ్శృంగశతస ప్త • శైలి వాలి
వజ్రిద్వజోత్తాల • వాలవిక్షేపణో, త్పాతితనక్షత్ర • పాలి వాలి

ఆ. యట్టివాలిఁ దొడరి • యమృతంబుఁ ద్రావిన, వారికైవఁ బ్రదుక • వచ్చునోటు
కాదుకూడదతని • కయ్యంబు వలెనన్న, నిపుడె దక్షిణాబ్ధి • కేఁగుమనిన. 283

ఉత్తరరామాయణము, ఆ 3 ప 275.

సీ. భోగిభోగాయత • భూరిభుజోత్క్షిప్త, వరవసుధాభృద్ది • వాలివాలి
విపులవాసుకిగుణా • వేష్టితక్ష్మాధర, వైశాఖరుధిరార్ణ • వాలివాలి
గక్షావటూస్థల • గ ముకుళీకృతపంక్తి, వదనప్రమథిదాన • వాలివాలి
చారువిక్రమకళా • జవనిర్ధళీకృత, తాళగోత్రాసంభ • వాలివాలి

ఆ. యట్టివాలియెదుట ♦ నెట్టివీరవరేణ్యులైన నిల్వఁజాల ♦ రైన నోత్ర
యేమి చెపుదు వాని ♦ భీమపరాక్రమ, ధామచరితములను ♦ రామచంద్ర. 284
నరసభూపాలరాజీయము, ఆ ౩.

సుగ్రీవుఁడు

సీ. హిమధామకరకుంద ♦ సుమదామశరబృంద, సమధామమై జన్ని ♦దము పొసంగ
వినుఁగెంపునగఁజాలు ♦ నునుఁగెంపు తెగడాలు, మొనయింపుకుండలం♦బులు వెలుంగ
శుచిరత్న వరనీల♦రుచినూత్న హరినీల, సుచిరత్న హారగో♦చులు సెలంగఁ
దులకించుతోలుకారు ♦ బలుమించుఁ బలుమాఱు,నలయించుమేనికాం♦తులురహింపఁ
గీ. బసిఁడిముంజియు హొంబట్టుఁ ♦ బంచహేమ, కంకణంబులు నరుణము♦ఖంబుదీర్ఘ
వాలమును గల్గునొక మహా♦వానరుండు, వచ్చి పొడగన్నరఘువంశ♦వర్యుఁ డలరి.
ఉత్తరరామాయణము, ఆ ప 99.

విరాధుఁడు

చ. అటఁజని కాంచె రామవిభుఁ ♦ డడ్రిశరీరసనాథు దేవతా
పటలవిగోధ భూరిరప♦పాటితకర్ణదిశేభనాథు వి
స్ఫుటమునిమార్గరోధు ఘన♦శూలవిలగ్నలులాయకుంజరో
త్కటమృగనాథు నిష్కరుణ ♦ ఖండితసాధు విరాధు నయ్యెడన్. 286
నరసభూపాలరాజీయము, ఆ ౩.

తారకాసురుఁడు

సీ. ఆలంబులో నింద్రు ♦ నాలంబుఁ గావించి, వహ్నికిఁ దనకోప♦వహ్నిఁజూపి
యంతకునకు దాను ♦ నంతకమూర్తియై, యసురకు నసురయై ♦ యలను మెరసి
నీరధీశ్వరుపెంపు ♦ నీరుగా నలయించి, గాలిబలంబెల్ల ♦ గాలిచేసి
నెరయుంగఁ దననాథు ♦ నిర్ధనుగావించి, హరునిబలంబెల్ల ♦ హతముఁ జేసి
గీ. యసురగంధర్వయక్షరా♦క్షసపిశాచ, గరుడపన్నగమానవ ♦ గ్రహమునీంద్ర
చయము లెల్లను బలుమాఱు ♦ చంపి శౌర్య, భాసురుండగు సత్తార♦కాసురుండు.
వీరభద్రవిజయము, ఆ 2 పే 23.

నరకాసురుఁడు

మఁ జలధివాశితమునైనఁ గోలఁగఁ గుల•క్ష్మాభృత్సమూహంబునై
నలుదిక్కులమునుగాఁ గదల్వ భువియై•నన్ లోపడం దొక్కఁగాఁ
బళియోదగ్రకృశానునైనఁ గబళిం•పంజాలు నాభీలతో
ర్బలనిష్ణాతుఁ డభీతుఁ డాతతభయో•త్పాదిప్రభావుం డిలన్. 288

హరివంశము, ఉత్తర. ఆ 4.

క. ధరణీదేవితనూజుఁడు నరకాఖ్యుఁడు భూరిబలుఁడు • నక్తంచరుఁడు
ద్ధురుఁడై పాగ్జ్యోతిషమును, పుర మేలుచు నుండె నిఖిల•భోగాస్పదమై. 289

సీ. అతఁడు మహోగ్రుఁడై • యఖిలరాజన్యులు, నమితులై తనశాస•నమున మెలఁగ
నమితబలంబుతో • నమరేంద్రు సాధించి, సురలోకమంతయుఁ • జూఱవుచ్చి
సాంపేద దేవతా•సుదతులఁ జెఱిపట్టి, యఖిలవస్తువులను • నపహరించి
యమరేంద్రుహయమును • నైరావతంబును, గొనిపోయి తనయింట•నునిచి కల్ప
గీ. తరువులన్నియుఁ దెప్పించి • తనవిహారవనములోపల నాటించి • వజ్రిమాది
యైనసాధనములు దాన•పూని యొందు, నఖిలవిక్రముఁడై పేర్చి • యంతఁబోక. 290

ఆ. అఖిలదేవమాత•యైనయుయ్యదితికుండలములంటఁ బట్టి • బలిమిఁ గొనియెఁ
ధనదు పురము మీఁదఁ • జని శంఖపద్మాది, నిధుల కెల్లఁ దాన • యధిపుఁడయ్యె.

పద్మపురాణము, ఆ 10 ప 76, 78.

కంసుఁడు

సీ. జలరుహాక్షుండు వి•శాలవక్షుం డురు, శ్యామలదేహుఁ డా•జానుబాహుఁ
డమితబలోద్ధతుఁ • డతిబాణకాశేలుఁ, డతికార్యధుర్యశౌ•ర్యాన్వితుండు
హరిహరాదులకేని • నలవిపడనివాఁడు, జనపాలనఖ్యాతిఁ • గొనినవాఁడు
వాసవగుహ్యకే•శ్వరులమించిన భోగ, భాగ్యాతిశయములఁ • బరఁగువాఁడు
గీ. పుణ్యరహితుండుదుష్కృతి•భూషణుండు, గపటవేషుండునుతర•కఠినహృదయుఁ
డమితచతురంగసేనా•సమన్వితుండు, నైన యాకంసుఁ డుగ్రసేనా•త్మజుండు. 292

చిత్రావతీపరిణయము, ఆ 1 పే 10.

హిరణ్యకశ్యపుఁడు

సీ. కులపర్వతంబులు • కుదురులుకదలి సంభ్రములు వాసి తటములు • దునిసిపడఁగ
జలరాసు లేడును•గలగుండుగొని యెడ, గడ్డల దోరంపుఁ•గడలు వొడవ

దికూలములు గూల ♦ దిగ్గజంబులు గట్టు, పట్టులు విడిచి వి♦భ్రాంతిదూల
దర్వీకరాధిపు♦తలల చుట్టలు వీడి, పడగ లొండొంటితోడ ♦ దొడరి క్రమ్మొగ
గీ. నాదికూర్మంబుసకు భీతి ♦ యాగ్గలింప, సప్తపాతాళములు డిగ్గ♦జాటి యడగ
నూగ్ధ్వభువనములుత్కంప♦ మొందసుర్వి, రెండుచెఱగులబట్టియొం♦డొండయూచె.

హరివంశము, ఉత్త. 239. ఆ 9.

సీ. కనలుబింకపుగింకడ ♦ గలుగువేడిమి యెల్ల, నొక్కటిరైమె యొడ♦లొత్తెననగ
గఱుకుబ్రల్లదమున ♦ గల్గుపోడిమి యెల్ల, నచ్చమై తెగబొడ♦వయ్యె ననగ
గటికరైమె తనరారు ♦ గర్వంబునకు గల, చేగ యెల్లను తూపు♦చెండె ననగ
వెగ్గలంబై పేల్చు ♦ వీరంబునకుం గల, పసిగ యెల్లను మేను ♦ వడసె ననగ
ఆ. బ్రిళయకాలదహనుడ ♦ బాటించుదొరయన, జండదండధరుని ♦ సఖుడనంగ
దేజరిల్లె నైజ♦తీవ్రప్రమానమని హి, రణ్యకశిపుడపశ♦రణ్యరిపుడు. 294

నృసింహపురాణము, ఆ 2 ప 3.

హిరణ్యాక్షుడు

సీ. అంగుష్ఠమునదల్చె ♦ నా కిరీటముధాకి, పటపటబ్రిహ్మాండ ♦ భాండ మదరు
నట్టిచేతులుసాచె ♦ నాపూర్వపశ్చిమ, చంద్రదినేంద్రులు ♦ చంకనిఱుకు
పడిగాడగ నాలుగై ♦ దడుగులు నడిచెనా, ధారుణీతలము పా♦తాళమంటు
నొకయింత ఘనముగా ♦ నొడ లుబ్బడజేసెనా, హరిదంతరములెల్ల ♦ నవియడబాఱు
గీ. గడిది నిట్టూర్పుగాడ్పుల ♦ గ్రహగణంబు,లొక్కమూలకుడి క్కున♦త్యుగ్రదృష్టి
నిగుడుచోపెల్ల నిగురులై ♦ యొగయునట్ట్రి,హాసమొసరింపవిధిగుండె♦లవియుచుండు
వానియాధ్యత్య మెన్న నె♦వ్వారితరము. 295

దశావతారచరిత్ర.ఆ 3.

మహిషాసురుడు

సీ. అవలీలనంతకు ♦ సతిదీనుడ గావించి, బలిమిడగోణాధిపు ♦ భంగపెట్టి
పరిగొనివరుణునిడ ♦ బరిభూతి నొందించి, కడిమిమైడ బవనుని ♦ గాసిచేసి
మత్తిల్లి విత్తేశు ♦ మానం బడంగించి, గండున నీశానుడ ♦ గప్పపటిచి
యేచిగంధర్వేశు ♦ హీనదశకుడ దెచ్చి, యలుకమై సాధ్యపుడ ♦ దలడగదొక్కి

గీ. యప్పురంబులు వడిఁ దాన ♦ యాక్రమించి, గపుడసిద్ధవిద్యాధర ♦ ఖచరనాగ
వరులనుద్వత్తిసతతంబుఁ♦బఱపిపనులు, గొనుచునున్నాఁడుమహిషుండు♦క్రొవ్వుమిగిలి.
మార్కండేయపురాణము, ఆ 6 ప 71.

అంగదుఁడు

సీ. కడకాలగొనిమత్త♦గజముల బలిమిచే, వినువీథిఁ బాఁకంగ ♦ విసరి విసరి
వాలాగ్రిమున దైత్య♦జాలంబులనుజుట్టి, వెస మహోపథమువై ♦ వే)సివే)సి
రంగదుత్తుంగతు♦రంగంబులను గని, మ్రుంజేత నిలఁబడ♦మోది మోది
పరపదాతులడాసి ♦ గురుతరబలమున, క్ష్మాతలి డాకాలఁ ♦ జమిరిచమిరి
గీ. వడి రథంబుల రథముల ♦ వైచివైచి, మఱిమహాకాయుశతమాయు ♦ మహితకాయు
భూరిదై తేయులనుబట్టి ♦ గుదియఁ గొట్టి, యలరెఁ జామీకరాంగదుఁ♦డంగదుండు.
వరసభూపాలరాజీయము, ఆ 5.

అబ్రహ్మము

సీ. గంభీరతాధరి♦తాంభోనిధానంబు, సాంద్రకృపామృత ♦ పారపరసి
సదమలజ్ఞానల♦క్ష్మణలతావాలంబు, భూరిసద్గుణరత్న ♦ భూషణంబు
కమనీయతరయశః ♦ కర్పూరపేటిక, నిఖిలార్థినీపప♦నీథనంబు
చిరసత్యనయశేము♦షీసమాశ్రయభూమి, సహార్గహితవృత్తి ♦ జన్మసీమ
తే. యితఁడని యభిజ్ఞులు నుతింప ♦ నిం పెసంగె, బహుదినంబులు సర్వేశ♦భవ్యనామ
మంత్రపఠనానుమోదశుం♦భన్నిజాంత,రంగుఁ డభ్రాముఁ డవనీసు♦రాగ్రగణ్య. 298
వేదాంతరసాయనము, ఆ 2 ప 57.

అల్పమపరిభవము

సీ. పరమపావనమైన ♦ భస్మత్రిపుండ్రంబు, ఫాలభాగంబునఁ ♦ బ్రజ్వరిల్లఁ
గరపాదనఖరశే♦ఖలు రాజమోగసం, భరిత సామ్రాజ్య మే♦ర్పఱుచుచుండ
ఘోరమాయాసతి ♦ కోలాహలోద్రేక, బిరుదువాక్యంబులు ♦ పరిభవింప
యాజానుబాహుల ♦ నలరారునిజదివ్య, దేహంబు, కాలచం♦ద్రికల నీన

గీ. సిద్ధులన్నియుఁగోరి ప్ర♦సిద్ధులయిన, సిద్ధు లనురక్తతోఁదఁతఁ♦ జేరి కొలువ
యంబరంబుననుండి తా♦ నరుగుదెంచె, పల్లకీయెక్కి యల్లనుప్రభుఁడుండు. 299
ప్రభులింగలీల, ఆ 1.

అల్లమప్రభువిటవేషము

సీ. బంగారుమొలనూలి♦పైఁ గ్రాలుగాఁ ద్రేలు, చుంగుల మొలథట్టి ♦ రంగుమీఱి
పసిఁడికమ్మలగానఁ♦బడుదుపారంబు నె,న్నుదుటిపై నొకకొంగు♦ గదియుఁజుట్టి
చలువఁబట్టినయంచు ♦ పలిపెంపుమప్పటి, పలసి యొల్లమి వలె♦ వాటువైచి
పాదసఖప్రభల్ ♦ పర్వినయచ్ఛోటి, మేదినియెట్టిపై ♦ మెఱుఁగులీనఁ
గీ. గాలిపెండెంబు ద్రేలనుం♦గరము లమరఁ, జెవుల ముత్యాలచౌకట్లు♦ చెలఁగియుండఁ
గోరి యేతెంచె విటవేష♦ధారి యగుచు, ప్రజ్ఞమించినయల్లమ♦ప్రభువరుండు. 300
ప్రభులింగలీల, ఆ 1.

ప్రహ్లాదుఁడు

శా. ఆద్వైతేంద్రుఁడు పీనవక్షు నవప♦ద్మాక్షుం బిశంగాంబరా
చ్ఛాదున్ నిర్మలసాధువాదఘనసం♦సారాదివిచ్ఛేదు సం
శ్రీదున్ భక్తలతాతిరోహితహరి ♦ శ్రీపాదు నిఃక్షేమఁ బ్ర
హ్లాదున్ బోధకళావినోదుఁ గనియెన్ ♦ హర్షంబుతో ముందటన్. 301
భాగవతము, స్కం 8 ప 642.

సీ. తనయందు నఖిలభూ♦తములందు నొకభంగి, సుహృత్తత్వంబున ♦ జరగువాఁడు
పెద్దలఁ బొడఁగన్న ♦ భృత్యునికైవడిఁ, జేరి నమస్కృతుల్ ♦ సేయువాఁడు
కన్నదోయికి నన్య♦కాంత లడ్డమైన, మాత్రభావము సేసి ♦ మఱలువాఁడు
తల్లిదండ్రులభంగి ♦ ధర్మవత్సలతను, దీనులఁ గావఁ జిం♦తించువాఁడు
గీ. సఖులయెడ సోదరస్థితిఁ ♦ జరపువాఁడు, దైవతములంచు గురువులఁ♦దలఁచువాఁడు
లీలలందును బొంకులు ♦ లేనివాఁడు, లలితచర్యాఢ్యుఁ డైనప్ర♦హ్లాదుఁ డధిప. 302
భాగవతము, స్కం 7 ప 115.

విష్ణువరనుఁడు

ఈ. ధూర్జటిపాదభక్తుఁ డరి♦సుర్గవిభేదనశౌర్యశాలి నా
యార్జితవైభవుండు విబు♦ధావనకల్పకుఁ డార్యసమ్మతుం

డర్జునవంశవర్ధనుఁ డహర్పతితేజుఁడు విష్ణువర్ధనుం
డూర్జితసర్వసంపదల నొప్పను రాజసుతేంద్రనాథుఁడై. 303

వైశ్యపురాణము, ఆ 6.

సారంగధరుఁడు

సీ. సికపువ్వు పైత్తుఁదా విరి వెంటఁబడు తేఁట్లఝుంకృతి మాగధస్తుతము గాఁగ
గడిఁదిరాయకుమార గండపెండేరంపు, రవళి కంచుకిలోకరవము గాఁగ
తలచుట్టివచ్చుచఫ్గాశథళ్యప్రభ, లిరువంకవేయు చామరలుగాఁగ
నలుదెసల్మిలుమిట్లు గొలుపుజీహచ్ఛాత్రు, తలఁగఁద్రోయుఁగరాని బలముగాఁగ
గీ. రాజసంబునఁ గర్ష్యంతరములు గడచి, యరిగె నపుడు జగన్మోహనాంగవిజిత్
రాజరాజకుమారసారంగధరుఁడు, రాజరాజకుమారసారంగధరుఁడు. 304

సీ. కలనైనఁ బరకాంతఁ దలయెత్తిచూడఁడు, పదుచువారలఁగూడి నడువఁబోఁడు
మిగుల సిబ్బితిగాఁడు మొగమోటగలవాఁడు, పలికిబొంకఁడుసహాభాషికాఁడు
నేర్చినవారిని సేరనివారిని, దనవారిగాఁ జూచు వినయపరుఁడు
కినిసియెవ్వరిని నొచ్చినమాటబలుకఁడు, కపటమెఱుంగఁడు గర్విగాఁడు
గీ. మేరమానిసి సాధుపకారి గోల,నిర్మలుం డట్టివానికి నింద మోఁపిఁ
జేసెఁగా విధి కటకటా దోసకారి, దయ్యమున కేడ సత్యంబు దలఁచి చూడ.

సారంగధర్వచరిత్రము, ఆ 2 ప 35, 263.

విష్ణినారాయణుఁడు

సీ. ప్రతిమాసవపసముండితమైన మస్తంబు, పెడతలఁ గూలాడు పిల్లసిగయుఁ
దులసి నెత్తమ్మిపూసలగొప్పపేరులు, విపులరంధ్రములైన వ్రేలుఁదెవులు
నడుపీథిగలనిల్వునామంబుపట్టెలు, శోభితంబగు తిరుచూర్ణరేఖ
పైమ్నాలితాఁకిటఁ గీలొక్కకాపీనంబు, వితతంపునీరాకవి వేష్టువలును
గీ. గలిగి పద్మాసనస్థుఁడై కన్ను మోడ్చి, భగవదారాధనైకత నొప్పుచున్న
శ్రీమదష్టాక్షరీమంత్రిచింతనాప, రాయణుండైన విష్ణినారాయణుండు. 306

వైజయంతీవిలాసము, ఆ 2 ప 5.

ఆ. మానసమునఁ జక్రిఁ బూని తన్మంత్రము,చేఁ జలింప నధర సీమఁ బుష్ప
లతలకొఱకు మావులజలంబుఁ దోఁచుచు, నిశ్చలాత్మఁ డగుచు నెగడువాని

సీ. నెలరనిభంగి ప♦న్నెండుమూర్తులఁ దాల్చి, ధవళోర్ధ్వపుండ్ర వి♦ధంబుఁ బూనె
నన మేన పుండ్రము♦ల్దనరఁ దపమఘుంబు,లను రవి తనుకాంతు♦లను వసింపఁ
దగఁజేసెనన హరి♦ద్రాచూర్ణరేఖలు, డంబుగానుండఁద♦రంబుఁ దపముఁ
జెన్నుగా నొనరించి ♦ శ్రీతులసీసరో,జాక్షసూలలఁ దాల్చె♦నన గళంబు
గీ. నందు దోమాలికలు పొలు♦పొందఁ ద్రిభువన,నములు నిండిన హరికీర్తి ♦ దనునుభక్తి
ధవళసూత్రత్రయాకృతిఁ ♦ దా వహించె, ననఁగ యజ్ఞోపవీతాంకుఁ♦డైనవాని. 308

భార్గవపురాణము, ఆ 5 పే 121.

కుచేలుఁడు

గీ. తనకుచేలత్వమట యథా♦ర్థంబు గాఁగ, జింపిధోవతికొంగునఁ ♦ జేరెఁడంత
ముడిచి తెచ్చినయటుకులు♦పిడికెఁడంటి,సుమతఁ గృష్ణుండు మెసవెడి♦సమయమునను.

సీ. చినిగి మాసికలు వే♦సినకోక బంగారు, చెఱఁగుల చెంగావి ♦ చీరయయ్యెఁ
జెవులకుఁ జాలని ♦ చిఱుతలక్కాకులు, కట్టాణిముత్యాల♦కమ్మ లయ్యెఁ
బుస్తెమాత్రమెకాని ♦ పోఁడియెఱుఁగని, గళమున హారముల్ ♦ నెలవుకొనియె
నొకటి రెండొగా♦జులుస్నకరంబుల, సవరత్నమయకంక♦ణములు వొడవె
గీ. నల కుచేలునిసతికి దు♦స్సలకుమతియుఁ,జూడఁజూఁడంగ మైగ్రమ్మ♦సొమ్ములకును
ఱొదవ లేదయ్యె ప్రబలుసం♦పదలపలన, రుక్మిణీనాథు దివ్యకా♦రుణ్యమునను. 310

దశావతారచరిత్రము, ఆ 9 పే 318.

బిల్హణకవి
వా

శా. ఆవాచాలత యాకవిత్వసురసం♦బాప్రౌఢి యారూఢి యా
భావం బాపదశబ్దగౌరవము లా ♦ పాండిత్య మాశాస్త్రబో
ధావిర్భావక మాసుధారసరచో♦వ్యాపార మాప్రజ్ఞ యిం
దేవిద్వద్బలభేదికైనఁ గలదే ♦ యెంతేనిఁ జింతింపఁగన్. 311

సీ. ధరణివస్త్రములలో ♦ ధవళాంబరము మేలు; ఋతువులలో సుమా♦న్వితము మేలు
సుమములలో కర♦ఛోళ్ళభిమల్లిక మేలు; విలుకాండ్రిలో రతి♦విభుఁడు మేలు
ఘనసౌరభములలోఁ ♦ గస్తూరి మేలఁగుఁ; గలయస్త్రములఁ గార్ముక♦కంబు మేలు
తనరువాక్కులలోనఁ ♦ దర్కవాక్యము మేలు,సారసముఖులలో ♦ శ్యామ మేలు

తే. పరగుపదవులలోఁ విష్ణు♦పదవి మేలు, దశలయందున యౌవన ♦ దశయ మేలు
మహితగీతులలోఁ బంచ♦మలయ మేలు, కవులలోనెల్ల బిల్హాణ♦కవియ మేలు. 312

చ. మృగములలోన సింహ మవ♦నీంద్రులలో రఘురామమూర్తి ప
న్నగములలోన శేషుఁడు వ♦నమ్మలలోపల నందనమ్మ దే
వగణములోన శంకరుఁడు ♦ వారులలోనఁ బయోధియెట్లనో
మిగులఁ గవీంద్రసంతతిని ♦ మేటియ బిల్హాణుఁ డెట్లు చూచినన్. 313

బిల్హణీయము, ఆ 1 ప 77–79.

సీ. వివిధాంబరములందు ♦ ధవళాంశుకవితాన, మఖిలర్తువుల వసం♦తాగమంబు
నెల్లపుష్పములందు ♦ మల్లికాకుసుమంబు, ధానుష్కచయమందు ♦ దర్పకుండు
సౌరభావళులందు ♦ సారంగనాభంబు, వస్త్రంబులందు శే♦రాసనంబు
సుందరోక్తివిలాస♦మందు దర్కరసంబు, ప్రియ తమంబులపల♦పించుచామ
గీ. మొనయఁ బ్రాయములందుఁ ♦ వ్యక్తము ముక్త, సూర్గములయందు శాంకర♦మతము సుభగ
గీతములయందు పంచమ♦గీతరీతి, కవులయందును బిల్హా♦కవిఘనుండు. 314

సీ. చిత్తగింపుము దేవ♦సింధుజవిద్యావతీపురం బీతని♦కాపురంబు
లక్షణనాటకా♦లంకారకావ్యశా, స్త్రీగమోభయకవి♦తాప్రతిచతుర,
శృంగారవిద్యావి♦శేష శేషాహిబి, ల్హాణచోరభుక్కుండుఁ ♦ డనెడిపేరు
లలరెడివాఁడు మే♦లలరుఁ బ్రాయమువాఁడు, తగుగుణంబులమెచ్చఁ♦దగినవాఁడు
గీ. పరమపావనుఁ డఖిలప్ర♦పంచసార, మరసి తావకప్రగము వి♦ద్యాధ్వి డైన
తావిహరణస్థలంబని ♦ దలఁచి తనకు, టుంబసహితంబుగా నివా♦సంబుఁ జేసె. 315

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 2.

ధన్వంతరి

సీ. తోలుకాఱుమెఱుఁగుచా♦యలమేనిజగివాఁడు, ప్రవిమలాజానుబా♦హువులవాఁడు
కెందామరలకాంతిఁ♦గేరుకన్నులవాఁడు, కలితవిశాలప♦క్షుంబువాఁడు
నవరత్నమయభూష♦ణములు దాల్చినవాఁడు, రమణీయపీతాంబ♦రంబువాఁడు
పద్మనాభాంశసం♦భవమూర్తి యైనవాఁ, డఖిలవైద్యకళాధ్యుఁ ♦ డైనవాఁడు
ఆ యాగభాగభోక్త ♦ యాయుఃప్రమాణజ్ఞుఁ డమృతకుంభకలిత♦హస్తుఁ డగుచు
నమర లోకవైద్యుఁ♦డైన ధన్వంతరి, యనెడు పురుషుఁ డబ్ధి♦యందుఁ బుట్టె. 316

లక్ష్మీనారాయణపరిణయము, అ 4.

సీ. పదియునాఱుతోడుల ♦ పాఱియుంబుఁ గలవాఁడు, కమనీయతర కఁబు♦కంధరుండు
కలితమాణిక్యకుం♦డలకిరీటాంగద,హారకేయూర భూ♦షాన్వితుండు
దివిజేంద్రకరితుండ♦దీర్ఘబాహార్దండుండు, స్వర్ణపీతాంబర ♦ ప్రసగ్మితుండు
శోమలజలధర♦శ్యామలవర్ణుండు, సింహసంహననుండు ♦ శ్రీధరాంశ
ఆ. భవుఁడు యాగభోక్త ♦ దివిజేందవైద్యుండు,నమృతపూర్ణకుంభ♦హస్తుఁ డగుచుఁ
గడలి వెడలి వచ్చె ♦ ఘనుఁడు ధన్వంతరి, సురసురార్చితతులు ♦ చోద్యకుంద. 317

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 54.

ఆంజనేయస్వరూపము

సీ. బాలబాలేందుప్రభా♦పటలఁబుకైవడి, నుగ్రలోచనముల ♦ యొప్పు మిగుల
ఘనతరనీలమే♦ఘంబుచందంబునఁ, జటులవిస్ఫుటతను♦చ్ఛాయ దనర
జండదిగ్వేదండ ♦ తుండంబులట్లుల, నుభయంకరబాహు♦యుగ్మముపర
నిరుపమాయతలస♦ద్వ్యరుణపాశముమాడ్కి, వరుసనుద్దీపిత ♦ వాల మెసఁగ
గీ. మృత్యుదేవతకత్తుల♦రీతి మెఱసి, నిశితఘనదంష్ట్రిపజ్జ్రులు ♦ నీటు కొనఁగ
ధైర్యశర్మాద్రిమారుత ♦ తనయుఁ డపుడు,పెరిఁగె నతులత్రిగణములు ♦ పేర్లుగాఁగ.

మైరావణచరిత్రము, ఆ పద్య 105.

విరాడ్రూపము

సీ. బలిముఖ్యులైనపు♦ణ్యులకు శేషాదిభు,జంగవర్యులకు నా♦శ్రేయము లగుచుఁ
గరమొప్పు కిరీటిలో♦కమునైదురెండును, బ్రివ్యక్తముగఁ బర♦బ్రహ్మమునకుఁ
బాదమూలపదాగ్ర♦పార్ష్ణిగుల్భంబులు, చారుజంఘలును జా♦నూయుగము
సప్తాంబుధివ్యాప♦సంయుతంబైనట్టి, ఘనమహాభాగంబు ♦ కటితలంబు
గీ. సిద్ధచారణగుహ్యకాం♦చితవిమాన, కోభితబిలప్రదేశంబు ♦ నాభితలము
తారకాగ్రహశక్రాది ♦ దైవతప్రజాకలితమైనయట్టి స్వ♦ర్లోక మురము. 319
క. మహదాదిలోకములు త,న్మహితగభీరాననలలాట ♦ మస్తకలీలా
సహితములు బహుదిగీశని,వహము భుజాగ్రళము లయ్యె ♦ వర్ణించినచో. 320
క. శ్రవణంబులు దిక్కులు త,చ్ఛ్రవణేంద్రియ మరసిచూడ ♦ శబ్దము నాసా
వివరంబు లశ్వినీతను,భవు లానవవారిజంబు ♦ పావకుఁ డయ్యెన్. 321

సీ. రవిసుధాకరులు నే♦త్రములు నిమేషంబు, నున్మేషమును రాత్రి♦యుం దివంబు
భారతి రసన సం♦భాషణంబులు శ్రుతుల్, దంష్ట్రాకరంబులు ♦ దండధరుఁడు
దంతముల్ పుత్త్రమి♦త్రస్నేహబంధముల్, చతురనీతివిశే♦షంబు నగవు
లలితాధరయుగంబు ♦ లజ్జయు లోభంబు, సకలనాడీనివ♦హంబు నదులు

గీ. భూరుహంబులు రోమము♦ల్వారివములు, శిరసిజంబులు పాయ ము♦చ్ఛ్వాసమైన
యట్టికాలంబు శేల్యంబు ♦ లదిగమము, జగద పద్దేవునకు సర్వ♦సాగరములు. 322

ఉ. ఏపటిమం ద్రిమూర్తిమయ♦దేవుని యద్భుతమైన యీవిరా
ట్రూపము నెవ్వరేని నెపు♦డున్మదిలోనఁ దలంతు రట్టి ని
ష్టాపరులమ్మహాత్ముని వి♦శాలదయాపరిపూర్ణదృష్టిచే
బ్రాపితసర్వవాంఛితఫ♦లాన్వితులై సుఖియింతు రెప్పుడున్. 323

మూర్త్రయోపాఖ్యానము, అ 2.

సీ. ఇనచంద్రులక్షులు ♦ హృతీనువిశ్వంబు, తగసర్వదేవత♦ల్తనువునందు
సరసిజభవుఁడాత్మ♦కరపద్మములు రత్న, హాటకగిరులు ము♦ఖాంబుజములు
మహనీయములగునా♦మ్నాయసమూహములో, భుజపజ్ర్కనాచతు♦ర్భజుఁడు శౌరి
భూర్భువస్వర్మఖ్య♦భువనపరంపరా, జనుహేతుశక్తి కే♦శములు నిట్లు

గీ. విశ్వకర్మవలననె యీ♦విశ్వమొదవె, విశ్వకర్మయె తద్విరా♦డ్విగ్రహంబు
విశ్వకర్మయె వేదాంత♦వేద్యమూర్తి, విశ్వకర్మసమానుండు ♦ వేల్పుఁగలఁడె. 324

సాగరఖండము, అ 2 ప 35.

పర్వతునియోగివేషము

సీ. గట్టిగా సవరించి ♦ చుట్టికట్టినయట్టి, పులితోలుడాచంక ♦ బొదివిపట్టి
కుదురుగా ముడుపుజే♦గురకావివల్వమె, త్తలమూట వలచంక ♦ దాల్చి జేసి
పోకపొత్తులపొత్తు ♦ బొదలిపుస్తక, బంధారమదినెత్తి ♦ పైని బెట్టి
సభువులేకొక్కనుం♦డలముపాళిపు బ్రహ్మ, నాళంపురుఁగారివై ♦ బాళి బట్టి

గీ. బడుగునడకల నుపచార♦బట్టొకండు, వెంటఁజనుదేర హరిభక్తి♦వివశుఁడగుచు
గట్టుతెగి శాంతిరసమెల్ల ♦ నుట్టిపడఁగ, నేఁగె నందంద బర్వత♦యోగివరుఁడు.

వేంకటేశ్వరవిలాసము, అ 2 ప 34.

కామోద్దీపకుడు

సీ. రతిదేవి నెవ్వీగు ♦ రారాపుఁ జన్నులు, గడకన్నులకు నింపు ♦ గడలుకొలుప
గుడు సైన పూవింటఁ♦గూడి కన్మనితూపు,కట కాముఖపుఁ గేలఁ♦గరము మెఱియఁ
గటిమండలంబుపైఁ ♦ గనకంపుఁ జెఱఁగుల, జిఱుఁగుఁబచ్చని పట్టుఁ♦జేల మమర
వాలీశ పాద వి♦న్యాసంబు శృంగార, వీ రాద్భుతములకు ♦ వింసు సేయఁ

గీ. జిన్ని చిగురాకుఁ జేగోర్కులఁ ♦ జేతఁబట్టి, పేరుఁబాసిన రాచిల్క♦తేసు నడుప
నుక్కడీఁడయియేఁ తెంచె♦నుక్కు మిగిలి,కలికి గారాబుఁజెలికాఁడు♦కలికిమసుఁడు.

ఉ. చీకటితప్పుఁ బరుల♦చేడియలన్ రమియింప చూతికా
లోకము మాట తీపులకు ♦ లోఁబడి భీ త్యభిమాన లజ్జలన్
బోకడఁ బెట్టి పాణి మొక ♦ పోఁకకుఁ గైకొన కుండు సాహసుల్
పైకొని చేరి తన్నభయు♦పార్శ్వములందును భక్తిఁ గొల్చి రాన్. 327

గీ. బుద్ధ దేవ పరిస్పర్ధఁ♦బోలెఁ దాల్చి, లోకజి ద్భావ మెవ్వాఁడు ♦ లోక మెఱుగ
నీశ్వరునిమాఁదఁ దగిలిన ♦ యీర్ష్యఁబోలె,నతనుఁడైయేలె నెవ్వఁడీ♦యఖిలజగము.

శృంగారనైషధము, అ 7 పద్య 41-43.

క్రోధుఁడు

సీ. కట్టెఱ్ఱి సెగల దీ♦ర్ఘవిలోచనంబుల, కడల నగ్ని స్ఫులిం♦గంబు లురుల
జృభించి మిగులంగఁ ♦ జేవురించినమేనఁ, బ్రస్వేద జలముఁ గం♦పంబుఁ బొడమఁ
గుటిల మై చిమ్మచీ♦కటి సంఘటించుచు, నిటల భాగమున భ్రూ♦కుటి నటింప
నత్యంత గాఢ దఁ♦తామ్ర పీడనమునఁ, దొట్ట వాతెఱ నెత్తు♦రుట్టిపడఁగఁ

గీ. గటము లట్రుపంగ మీసాలు♦గత్తరిల్లఁ, గంఠ కుహరంబునందు హుం♦కారమెసఁగ
నింగి నేలయుఁ దాటింప ♦ నంగలించు, పగిది నేతెంచెఁ గ్రోధంబు ♦ గగన వీథి.

శృంగారనైషధము, ఆ 7 పద్య 46-50.

స్రగ్ధర. ఆకో) కాకోక్ష ఘోషం♦బయి వికటకతో♦త్కట్టహా సార్భటంబై
వక్ర భ్రూ)వల్లరీ సం ♦ వలన భయద మై ♦ స్ఫార నిశ్వాస ధారా
చక్రం బై రక్త రూ షే♦క్షణ మయి విగత ♦ క్షాంతి యై నిర్దయం బై
యా)క్రోధం బభ్రీవిథిన్ ♦ హతగతి సమృతా♦హారులన్ ధిక్కరించెన్. 330

గీ. పండునట దానుహృదయమ♦ర్మములదవిలి;కన్నుగవనంధకారంబు♦గప్పు చెట్లు
రాగమొనరించునటతావి♦రక్తియొల్లు,తనప్రభావంబుగోరిభంబు ♦ తానయొయ్యగు.

మ. భ్రుకుటీ కాల భుజంగరాజ తరుణీ♦స్ఫూత్కార శం కావహో
ధిక నిశ్వాస సమీరణ ధ్వనులు సం♦క్షిప్తాన్యి దం తావళీ
శకలీ భూత ని జాధ రోష్ఠ రుధిర♦సా)వ ప్రతి ద్వంద్వి ర
క్తకటాక్షుల్ దన పారిపార్శ్వికులుగా ♦ దర్పపుం బెం పేర్చడున్. 332

శృంగారవైమధము, ఆ 7 పద్య 46.

మోహుండు

మ. తనయం బట్టపు రాణివాస మగు మి♦థ్యాదృష్టిచేం నేతఁ గీ
ల్కొన హత్తించి విరించి ముఖ్య దివిష♦త్కోటి న్విడంబించుచున్
ఘన మార్గంబున నేఁగుదెంచెను మహో♦కాయంబు మోహుఁబు మో
హన వి ద్యాగమ సంప్రదాయ ఘటన♦వ్యాపార మేపారఁగన్. 333

గీ. బాలు రాత్మ కుటుంబ జం♦బాల మగ్నులసధిగత శాస్త్రు లుద్ధతు♦బలస మతులు
దన్ను సేవింప మోహంబు ♦ దప్పుఁద్రోవ, నల్లనల్లన సురలు డా♦యఁగ వచ్చె.334

గీ. జ్ఞాన ప్రదీపికా♦రుంధూ సమీరంబు, కాము లోభ క్రోధ♦కారణంబు
సంసార కపటేంద్ర♦జాల విద్యా పింఛ,మామ్నాయ పద కంటు♦కాంకురంబు
శూన్య వా దారణ్య♦కుంజాల కలభంబు, శ్రుతత సిద్ధాంత వి♦భ్రమ గృహంబు
బహుళ ఘట్టకుటీ ప్ర♦భాత తిగ్మమరీచి, యంధపరంపరా ♦ వ్యాప్త సరణి
గీ. కన్నులకు నిద్ర మదికి బో♦కన్ను ధృతికి, విషమి చెవులకు నెద్ది భా♦వించి చూడ
నమ్మహామోహుఁ డెదురుగా ♦ నరుగుదేర, బ్రమసి చూచిరివాసవా♦ద్యసురవరులు.

శృంగారవైమధము, ఆ 7 పద్య 57-59.

లోభుండు

గీ. హస్తములు విస్తరించుచు ♦ నటుపలుకుచుఁ, గంప గద్గదికావ్యక్త♦కాకు వికృతి
రాలువడఁ బండ్లిగుల్చుచుఁ♦దీలుపాటుఁ,బ్రకట దైన్యంబుఁదోఁప లో♦భంబువచ్చె.

సీ. కడుపు మండించు నాఁ♦కటి చిచ్చు సెగ దాఁకి, గవరనై యున్న క♦న్గవలవారు
భోగించువారలఁ ♦ బుల్కాపులుక్కనఁ జూచి, మెల్లన గ్రుక్కిళ్లు ♦ మ్రింగువారు
కుత్సింభరిత్వంబు♦కొలఁది కగ్గలముగాఁ, గూఁడెంత వెట్టినఁ ♦ గుడుచువారు
ప్రాణగొడ్డము లైన ♦ పరమపాపసములఁ, బరులసొమ్ముల కాస♦పడెడువారు

గీ. పామునకు బలి వెట్టని ♦ ప్రతినవారు, ఈఁగ కెన్నఁడు నే నిలి ♦ యిడనివారు
ధనము గాఁపున్నదయ్యాలఁ♦దఱుముచారు, బలసి లోభంబు నిరువంక గొలుచువారు.

మ. కమియం బాపము లొండు రెండు వరుసన్ ♦ గల్పింపఁగాఁ జాలుకా
ముమూఁ గ్రోధంబును నిచ్చ మెచ్చక యహం♦భావంబుతో నుండుఁ బం
చ మహాపాతక సంగ్రి హైక ఘటనా♦చాతుర్య ధుర్యంబు లో
భము లోభంబు గదా గుణగ్వీరద రా♦ట్పంచాస్య మూహింపఁగన్. 338

సీ. ఇన్నియింద్రియములు ♦ నెవ్వానికిగ్రహంబు, లయి విశేషంబు జి♦హ్వాంచలంబు
సంప్రార్థనా దీన♦చాటూక్తి యెవ్వాని, కాజన్మ సంసిద్ధ♦మైన మతము
పాత్ర హస్తములపైఁ ♦ బడు దాన జలవృష్టి, వారించు నెవ్వాఁ డ♦వగ్రహమయి
అన్య విత్తాపేక్ష ♦ యాత్మ విత్తాపరిత్యాగ మెవ్వని యంత♦రంగగుణము
గీ. జార చోరాది భూర్త్ర వి♦హార భూమి, వైశ్య కార్పణ్య జలరాశి♦ధవళికరుఁడు
కలిమహారాజు వెచ్చేలి♦కాఁడులోభుఁ, డతఁడుసురలకుఁజోహారు♦వనుచు మ్రొక్కెఁ.

శృంగారనైషధము, ఆ 7 పద్య 52–55.

కలిరాజు

ఆ. గగనమండలమునఁ ♦ గాలాయసపుదేర, మూలకాకిపడగ ♦ దూలియాఁడ
ద్వాపరంబు వాసుఁ ♦ దన్మధ్యవర్తియై, వచ్చువాని నీల♦వర్ణవేహు. 340

సీ. కలికురై పెరిఁగిన ♦ కుటిలవెండ్రుకలతోడఁ, బట్టియాఁదలఁ గావి♦పాగ యమర
నిగిడిపూరెట్టి బా♦గుగ గత్తిరించిన, గడ్డంబు కొనతొమ్మ ♦ గమ్మలింప
బండిపండెగతోడఁ ♦ బ్రతిపచ్చనైచాయ, నీలిపచ్చడముతో ♦ మేలవింప
నవరక్తచందన♦ద్రవకల్పితంబైన, నూత్న త్రిపుండ్రంబు ♦ నొసల నొప్పఁ
గీ. గోతిమీసలు మిడిగ్రుడ్లు ♦ కుటిలచపాడవు, డొప్పచెవులును గొగ్గి♦పం♦డులునుగలిగి
యున్న మర్దీవుఁడై వచ్చు♦చున్నవానిఁ, గలిమహారాజుఁ గనిరి ది♦క్పాలవరులు.

చ. పొలుబగు జంబుకాశ్వములఁ ♦ బూన్చిన కాకపతాకనిల్పి వి
ట్టులమగు నెల్గుతోలు పయి ♦ డంబుగఁ గట్టి మహోగ్రశల్యకృ
త్పలలితచక్రముల్ నిలిపి ♦ సారథిపన్నిక బల్ రథంబుపైఁ
గలివిభుఁ డేఁగుదెంచెఁ గనఁ♦గా నొక దుర్జనమంత్రియుక్తుఁడై. 342

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 50.

కలిరాజభటులు

సీ. పాతకంబులు నీలిపట్టుబొందడములు, పగలింటి నిద్రలు పచ్చడములు
పర దూషణంబులు ప్రాలంబహారంబు, లక్ష్యకాంతా సక్తి యంగరాగ
మిథ్యాపరత్వంబు హేలా వతంసంబు, బుధ జన ద్వేషంబు పుష్పదండ
మిథ్యా ప్రలాపంబు మృగనాభితిలకంబు, బహులాశనత్వంబు పరికరంబు
గీ. పరులఁ జూపులు వాకోల్పఁ బ్రసభలీల,రాసభాంగ రుహాగ్రధూప్రప్రకార
బర్బరాకార దేహు లఁబరము నిండి, సరస వచ్చిరి కలిరాజు సైన్యభటులు.
సీ. కుండబొజ్జబ్రక్కిందఁ దిండుగా బిగియించి, గడితంపుముడుఁగులు గట్టినారు
బూజువట్టినదేహముల్పైఁ దళంబుగా, మలయజపంకంబు లలఁదినారు
నునుబట్టతలలపైఁ గనకంపుజెఱఁగులఁ, బట్టుచీరెలు మూయఁ జుట్టినారు
కరముప్రేలుడు లైన కర్ణపాశంబులఁ, దోరంపుఁబోఁగులు దొడిగినారు
గీ. పెలయు మృగనాభినీరొబ్బట్టు వెట్టినాఁగు, పసిఁడిబెత్తాలు నేతులఁ బట్టినారు
చండముద్రాధరులు నభోమండలంబుఁ, బూరటిల్లంగఁ గలిరాజుఁ బొగడినారు.

శృంగారనైషధము, ఆ 7 ప 61-62.

కర్కోటకుఁడు

ఉ. కోటి భుజంగపుంగవులు గొల్వఁగ వందిజనంబు ముందటం
జాటువు లుగ్గడింప ఫణసంభృత రత్న దిశా విభాసియై
వీటిజనంబు లెల్లఁ దనువిస్మయ మొంది కనుంగొనంగఁగ
ర్కోటకుఁ డేఁగుదెంచె మదఘూర్ణిత పాటల నేత్ర పద్ముఁడై. 345

శృంగారనైషధము, ఆ 4 పద్య 126.

వాసుకి

మ. ప్రమథాధీశ భుజాంతర స్థల ఘన ప్రాతంబహారం బద
భ్రమనోజ్ఞాకృతి వచ్చె వాసుకి ఫణాపర్యంత మాణిక్య మం
జు మయూఖాంకుర పుంజ మంజుల నభస్సుం డై భుజం గాంగనా
సముదాయం బిరువంక బాడఁగ యశస్సంగీత గాథాపళుల్. 346

శృంగారనైషధము, ఆ 8 పద్య 127

ఉ. కోటులకొద్ది పన్నగులు ♦ కొల్వ రసాస్థలిసుండి కుండలీ
పాటలగంధు లెల్ల మురి♦పంపుసడంకల నేగుదేరగా
మేటిఫణాసహస్రమణి ♦ మేదురకాంతులు నిండగా నిరా
ఘాటత వచ్చె వాసుకి జ♦గత్ప్రభువీటికి మోకువాటికిన్. 347

మహాలక్ష్మీపరిణయము, ఆ 4 పే 112.

తక్కకుఁడు

సీ. ఆరసాతలమునం ♦ దత్యంత రమ్యంబు, మణిదీపకోటి స♦మన్వితంబు
భర్గమిత్రమహేంద్ర♦భవనసంకాశంబు, ఫణిఫణారత్న వి♦భ్రాజితంబు
వజ్రముక్తాఫల ♦ వైడూర్యరాజిత, పారిసాదసాహస్ర ♦ భాసురంబు
దపనీయతోరణ♦ద్వారకవాటంబు, చంద్రకాంతోపల♦స్థలయుతంబు
గీ. మంజులంబైన నొక దివ్య♦మందిరమున, సంచితంబైన రత్న సిం♦హాసనమున
బన్న గేంద్రీలుగొల్వఁగా♦ర్చన్నఘునిఁ,దక్షకునిఁగాంచెఁజం,ద్రాంగ♦దప్రభుండు

బ్రహ్మోత్తరఖండము, ఆ 3.

ఆదిశేషుఁడు

సీ. తనమహాసవనితం♦తరసమ్యగాసక్తి, కుండలీంద్రత్వంబు ♦ కుదుటుపటుపఁ
దనశ్రీవహన సము♦ద్భాసితోత్సాహంబు, చక్రిభావమున కా♦జ్ఞ్వల్య మొసఁగఁ
దనభోగినీభోగ♦జనితానుభావలీ,ల భుజంగపుంగవో♦ల్లాస మెసఁగఁ
దనమహాబలసము♦ద్యద్విగ్రహ ప్రవృద్ధి యహీనభావంబుఁ ♦ దేఁటఁబటుప
గీ. సోమరుచియు నసంతవి♦స్ఫార్తిభోగి, ముఖ్యతయు భూమిభరణస♦ముత్సుకత్వ
మలరఁ జెలువొందు నెవ్వఁడు♦దారఫణితి,నట్టి శేషాహి వచ్చె న♦య్యవసరమున.

దశావతారచరిత్రము, అ 2.

చ. సలలితకుందచందన ని♦శాకరహారపటీర హీరకా
మలఘనసారవారరుచి♦మండితమై నిజభోగమొప్పఁగా
వెలికి సహస్రజిహ్వికల ♦ వేదశిఖోదువచోవిశేషముల్
పలుకుచుఁ బద్మలోచనుని ♦ పజ్జ ననంతుఁడు పొల్చు వేడుకన్.

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. 77

తృతీయ భాగము

శేషశయ్య

సీ. సాంద్రశరచ్చంద్ర ♦ చంద్రికాకర్పూర, నీహారహారాభ ♦ దివ్య మందర
నిందింది రేండీప ♦ రేంద్ర నీలద్యుతిఁ, గరమొప్పు మేచక ♦ కంఠసమితి
యరుణాంశుబింబభా ♦ సురపద్మరాగ వి,న్యస్త సహస్రోరు ♦ మస్తకంబు
విస్ఫతానవోద్ధత ♦ విషధూమరేఖల, లీలఁజూపట్టిన ♦ నాలుకలును
గీ. గలిత సాయంతనజ్వల ♦ జ్జ్వలనకుండ, ముల విడంబించు వేఁడిచూ ♦ పులును గలిగి
భూరికలధాత గిరినిభా ♦ కార మసురఁ, బరఁగు భోగీంద్రభోగత ♦ ల్పంబునందు. 351

భాగవతము, స్కం 10 ఉత్తర పద్య 1307.

కబంధుఁడు

చ. ఉరమునయందుఁ గన్నులుఁ బృ ♦ థూదరదేశమునందు నోరు ప్ర
స్ఫురితభుజద్వయంబుఁ గుల ♦ భూమి ధరోన్నత భావముం గరం
బరుదుగ నుగ్ర మైనవిక్ర ♦ తాకృతితోఁ జి నశేషసత్త్వఘు
స్మరఁ డగుచున్న వానిఁ బటు ♦ సత్త్వఁ గబంధునిఁ గాంచి రచ్చటన్. 352

భారతము, ఆర. అ 6 పద్య 357.

వృషభేంద్రుఁడు

సీ. ఖురపుటాహతి రేఁగు ♦ ధరణీపరాగంబు, పంకేరుహాప్త బిఁ ♦ బంబుఁ బొదువ
విపులవాలాటోప ♦ విక్షేపజాతవా,తాహతి వారివా ♦ హములు విరియఁ
గుఱుచతిన్నని వాఁడి ♦ కొమ్మలఁ జిమ్మిన, బ్రహ్మాండభాండక ♦ ర్పరము వగుల
నలవోకవలె ఖుణి ♦ ల్లని ఱంకె వైచిన, రోదసీకుహరంబు ♦ భేదిలంగ
గీ. గళచలద్బర్మఘంటికా ♦ ఘణఘణారవ, ఘోషమున దిక్తటంబు లా ♦ కులత నొంద
లీల నడతెంచు కలధౌత ♦ శైలమనఁగ, నుక్కుమిగిలిన వృషభేంద్రు ♦ నెక్కె వెడలె.

భాగవతము, స్కం 10 ఉత్తర పద్య 402.

సీ. కుఱుచలై మెలవంక ♦ గుబ్బికొమ్మలరేఁటి, తుదలయందును వైఁడి ♦ తొడవులసర
ఱంకెవేసిననూగి ♦ యోంకారములు వల్కఁ, గంటలపేరుల ♦ గళము మెఱయఁ
జటురత్నమయమైన ♦ బంగారుపల్లంబు, వైని జెబ్బులితోలు ♦ భాసిలంగఁ
ఫాలలోచనునాజ్ఞఁ బరువడి చనుదేర, నఁదియత్ ఘల్లుఘు ♦ ల్లనుచు మ్రోయ

గీ. నాత్మపురదీప్తులను రాజహారహార, కలశపాథోధిరాణ్మల్లికలను గెలువ
నుబ్బుచునువచ్చి శివుమ్రోలనొసరనిచ్చె, రూఢిమెఱయఁగధర్మస్వరూపుఁడపుడు.
ఒడయసంజీవిలాసము, ఆ 1.

సీ. మొగుడువేల్పులకాకి మూలమై చెన్నొందు, పరశివతత్త్వసామ్రాజ్య మనఁగఁ
ద్రిభువనసంచారదీప్తమై వెలుఁగొందు, చంద్రమండలసుధాసార మనఁగఁ
వటుపత్రశాయియై నటియించు శ్రీవిష్ణు, రమణీయక్షీరవారరాశి యనఁగ
సాంబశివుండు నఁతొనహంబుతో నున్న, గొప్పైన కైలాసకుధర మనఁగ

గీ. భవళకళకళదశవిశ దళితముగను, మంజుముక్తనికుంజముల్ రంజితముగ
ఘనఘనాకాంతమూపురాగ్రంబు గదురఁ, గేరుచును వచ్చె నా నంది కేళ్వరుండు.

సీ. మోముపట్టాంచితముక్త ఝుల్లకులతో, నసియాడశృంగముల్ విసరుచుండు
విసరుకొన్నంతలో వీఁక నొండొంటితోఁ, దాఁకి ఘంటాధ్వానతతులుచెలఁగు
చెలఁగి ఱంకెలువేయఁ గలఁగి సింహంబులు, పర్వతగుహాలకు బొబ్బిఁజూచు
బొబ్బిఁజూచిత్రిలోక భయదంబుగాఁదోఁచుఁ, దోఁచినృత్యముసేయఁ దొణఁగఁజుండుఁ

గీ. దొణగి యాసాంబమూర్తిని దువ్వఁ బిలుచుఁ, బిలిచి రేమోయటంచును బెదరిమఱులు
మఱులి దనయంగములతీట మాన్ప నెమరు, నెమరు వేయుచు బసవన్న నిండుసభను.
బృందావనవిహారము.

ఋషిశ్రేష్ఠులు

సీ. వ్యాసభరద్వాజ వాల్మీకి గౌతమ, కాశ్యప జాబాలి కణ్వ పులహ
యాజ్ఞవల్క్యత్రి శై భార్గవ పరా,శరధూమ్రి గాలవ శంఖలిఖిత
హారితసంవర్తక హయశిర శ్శ్నక, భదృ కక్షీవద్వి భాండకోగ్ర
బక దాల్భ్య కౌశికా పస్తంబ మాండవ్య, మంకణ రోమశ మందపాల

గీ. కథకలాప రోహిత కాము కాయనాది, మునులు చిరతపోనిర్మల మూర్తు లాథ్యుఁ
లరుగుదెంచి కాంచిరి పర మాత్మ నభవు, నాదిదేవు నచ్యుతుఁ గృష్ణునధికభక్తి.
హరివంశము, ఉత్తర ఆ 5.

సీ. మౌద్గల్య మాతంగ మాంజాయన మరీచి, మైత్రేయ మాండవ్య మందపాల
కపిల కశ్యప కౌత్స కామంద కణ్వత్రి, కౌశిక కాండిన్య కలహభోజ

జాత్కాన్యయన వ్యాస ♦ వాల్మీకి పరతంతు, వాలఖిల్య వసిష్ఠ ♦ వాసుదేవ
శరభంగ శుకశక్తి ♦ శార్జ్ఞ శారద్వత, శౌనక శాండిల్య ♦ శాలిహోత్ర
గీ. జడభరత జహ్ను జాబాలి ♦ జామదగ్న్య, పులహ పిప్పల పర్వత ♦ పుండరీక
గార్గ్య గౌతమ గాలవ ♦ గణక ముఖ్యు,లైన యీసంయమీశ్వరు ♦ లర్థి గొలువం.

విక్రమార్క-చరిత్రము, ఆ 2 ప 25.

సీ. శాండిల్య మౌద్గల్య ♦ మాండవ్య కశ్యప, వ్యాసాత్రి కాండిన్య ♦ వాలఖిల్య
హారిత పిప్పల వైభ్య ♦ వరతంతు గాలవ, బక దాల్భ్య గౌతమ ♦ శుక వసిష్ఠ
కాశిక చ్యవన మా♦ర్కండేయ నారద, జమదగ్ని భృగు పరా♦శర శమీక
కణ్వ జాబాలి సాం♦ఖ్యాయన వాల్మీకి, కపిల భరద్వాజ ♦ కలశేజన్మ
గీ. శృంగి తృణబిందు భరత మ♦తంగ శక్తి, గర్గ శీర్షత్న మునివరుల్ ♦ ఘనత మెఱయ
వర సభాసీనులై విను♦చారులకును, విమలవాగ్భంగిఁ గర్ణామృ♦తము లొగాఁగ. 359

రుక్మాంగదచరిత్రము, ఆ 1 పద్య 51.

సప్తఋషులు.

గీ. కశ్య పాత్రి విశ్వామిత్ర ♦ గౌతములును, విను భరద్వాజ జమదగ్ను ♦లునువసిష్ఠుఁ
డును జగంబుల నెల్లఁ బే♦ర్కొనిన ఋషులు, వారి సప్తర్షి గణ మండు♦లాకారవేంద్ర.

భారతము, ఆ 2 పద్య 208.

వేదవ్యాసుఁడు

శా. వేదజ్ఞుండు దిలోకవేది ధృత సం♦విత్సం పరిమోదుండు ని
ర్వేదుం డుపరితిసుపరిభావుఁడు తపో♦విద్యానవద్యాత్మకృ
త్తోద్యోదీర్ణుం డవిదీర్ణధర్ముఁడు సదు♦ద్యుక్తుండు యుక్తుండు శ్రీ
వేదవ్యాసమునీశ్వరుండు గరుణన్ ♦ విచ్చేసె సచ్ఛిష్యకిన్. 361

హరివంశము, ఉత్తర ఆ 9.

సీ. ప్రావృట్పయోధర♦పటలంబు కైవడి, మెఱుఁగారు గల్లని ♦ మేనివాఁడు
చండదీధితికర♦సాదృశ్యమగు చల;జ్జాంబునదాగ్ర్యదం♦డంబువాఁడు
చిగురాకుజొంపంబు♦చెలువునఁ గనుపట్టు పాటలపటుజటా ♦ పటలివాఁడు
కటకీయమానచీ♦కటుల నుల్లంఘింప, సవ్యకృష్ణమృగాజి♦నంబువాఁడు

గీ. భవ్యపదవర్ణసత్క్రియ♦ప్రౌఢి మెఱయ, బుధ్యజుస్సామవేదముల్ ♦రూఢిఁజదువు
శిష్యజనములు దాను వేఁ♦చేసె బాద,రాయణమునీంద్రుఁ డాబ్రహ్మ♦రాతికడకు.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 1.

వా ల్మీ కి

సీ. తపణాబ్జబంధుబిం♦బురతరాంశుల నీను, లలితజటూకుటి♦లము బిగించి
శరదిందుకౌముదీ♦స్ఫురితకృష్ణాజినంబును జరమాంగంబు♦నను ధరించి
యుదయాతపచ్ఛాయ♦నొంది పెంపలరారు, చతురత కటిశాటి ♦ సంఘటించి
నీలాంబుదప్రభా♦జాలమై తళ్కొత్త, సలలితంబగు కమం♦డలముఁ బూని

గీ. కలుషసమదయదందశూ♦కములపెంపు, ఖండన మొనర్చు దండమ♦ఖండలీలఁ
గొని పురారికి సారథ్య♦మున నటించు నలువయనఁ జోలు నమ్మని♦నాయకుండు.

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 2.

వి శ్వా మి త్రు డు

సీ. పంచాక్షరీమంత్ర ♦ పరమోపనిషదర్థ, వాసనాసురభి యై♦వ్యాపించి బుద్ధి
శ్రుతిపాతపూతవా♦క్పతిముఖస్తుతులచే, వఱలె నెవ్వఁడు నవ♦స్వర్గసృష్టి
బాహుజుండయ్యుఁ ద♦పశ్శక్తి నెవ్వాఁడు, బ్రహ్మర్షియైయెక్కు♦ బ్రహ్మరథముఁ
బండెమోడిదివంబు ♦ పంచి యిప్పించె ని,శ్శంక నెవ్వఁడు హరి♦శ్చంద్రునకును

గీ. సమ్మహాత్ముండు సకలలో♦కైకవినుతుఁ, డౌర్వశేయునితోడి మం♦త్రాటకాఁడు
నిష్ఠతోడుత సాశ్చర్య ♦ నియమవృత్తిఁ, దపమునకు నుండె నంబికా♦ధవునిఁగూర్చి.

శకుంతలాపరిణయము, ఆ 2.

సీ. కరుణారసము వెలి ♦ కుటికెనో యన మౌళిఁ, బల్లవస్ఫుటజటా♦పటల మమర
జాహ్నవీపూఁదేనె ♦ జాఱెనో యన మేన, సితవిభూతిప్రభా ♦ వితతి మెఱయ
రహిఁ గంటిలోపహ్ని ♦ రాఁజుచున్నది యన, నొసల మేలిమిబొట్టు♦పసలుమసలఁ
దొలఁకినగాంగబిం♦దుపరంపరో యన, నటుతను స్ఫటికహా♦రాళి మెఱుకఁ

గీ. గలికివన్నియపులితోలు ♦ కటిని గట్టి, యార్ష్యరుఁడువోలె గాధేయుఁ ♦ డేఁగుదేర
నెదురుగా నేఁగి భయభక్తు ♦ లెసఁగ నృపతి, యార్ఘ్య దండప్రణామంబు♦లాచరించె.

పట్టాభిషేకవర్ణిచరిత్ర, ఆ 2 పద్య 21.

సీ. తపము పెంపుసఁ దోఁచు♦ దహనకీలములతో, జటిలంబులగుపల్ల♦ డలవాని
భసితాంగరాగస♦పదల సొంపదలింపఁ, దగువలీవలిత గా♦తి్రంబువాని
మైఁబుట్టుపుట్టకో♦మలఁచీమలెగఁబ్రాఁకి, మార్పనేర్పడనిలో♦నుములవాని
వ్యాఘ్రాజినోత్తరీ♦యము మేనిచాయగా, బలుమొగఁబులఁ దొట్రు♦పఱిచువానిఁ

గీ. గందమూలాదికాశన♦ కాయశోష, ణోద్యదష్టాంగసంతత♦ యోగభాగ
పావనబ్రహ్మఋషిభావ♦భావనాప్తి,తీతదీక్షావిధేయు గా♦ధేయుఁ గాంచె. 366

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 2 ప 109.

సీ. రవిధారుణీస్థలి♦రాఁ గారణంబేమి, యని లోకు లాశ్చర్య♦ముందుచుండ
నసలుండు నరరూప♦మును దాల్చివచ్చిన, భంగి యేమని ద్వార♦పాలు రరయ
ముక్కంటినరరూప♦మును దాల్చివచ్చిన, హేతువేమని పౌర♦లెల్లఁ జూడ
నలువ దా మూఁడుమో♦ములు వీడివచ్చిన, పనియేమియని రాజ♦భటులు జూడ

గీ. దళితరవిదీప్తితో శుచి♦త్వంబుతో జ,టాపటలితోఁ ప్రభావదా♦ర్ఢ్యంబుతోడ
వచ్చె సాకేతపట్టణ♦ వరవరిష్ఠ, రాజవీథిన యల గాధి♦ రాజసుతుఁడు. 367

నరసభూపాలరాజీయము, బాల. ఆ 1.

శా. విశ్వామిత్రుఁ డమిత్రభీకరభుజా♦వీర్యం బవార్యంబుగా
విశ్వం జేలి వసిష్ఠమౌనిపతితో♦ విద్వేషియై యంతటన్
శశ్వద్బ్రహ్మ ఋషిత్వముం గనియె సా♦క్షాద్బ్రహ్మదేవార్షిసం
విశ్వేశాదులు దన్నుతింపఁగ జగ♦ద్విఖ్యాతశీలంబునన్.

సీ. ధరణి యేకాతప♦త్రంబుగాఁ బాలించె, బ్రహ్మఋషీశ్వర♦పదవిఁ గాంచె
మేనకాధరసుధా♦పానంబునకుఁ దొక్కి, రంభను దిట్టి జ♦ట్రాయిగాఁగ
నలుకశక్త్యాదిపు♦త్త్రుల మన్నిఁగొనిపించెఁ, జనువగుద్విజపుత్రు♦ బ్రతుకఁజేసె
గురుశాపహతుఁ ద్రిశం♦కుని దివంబున నిల్పెఁ, బీడించెఁ దత్పుత్రుఁ♦బెక్కుగతుల

గీ. వేదమాతను గాయత్రి♦ వెలయఁజేసె, వివిధశస్త్రాస్త్రము లెఱింగె♦ విశదముగను
విసవిచిత్రము గాధిపు♦త్త్రునిచరిత్ర, మనఘగుణగణ్య దశరథ♦జనవరేణ్య. 369

దశావతారచరిత్ర, ఆ 7.

వసిష్ఠుఁడు

చ. కనియె శ్రుతిస్మృతిప్రకర♦గాఢతరార్థవరిష్ఠదివ్యబో
ధనపదవీమహత్త్వసము♦దగ్రగరిష్ఠుఁ దపోవిశేషసం

జనితనితాంతపుణ్యగణ♦సంచయసుప్రతనిష్ఠ శేముషీ
జనితహితప్రభావమున♦సంఘవరిష్ఠ వసిష్ఠ సద్యోడన. 370

చ. పరమవివేకసాగరుఁడు♦పంకజసంభవసన్నిభుండు ధా
మరహితవహ్ని తుల్యుఁడస♦మాసతపోనిధి విష్ణుభక్తిత
త్పరుఁడఘసంఘమూకుఁడు గృ♦పారసచిత్తుఁడు దివ్యబోధసు
స్థిరుఁడగు నవ్వసిష్ఠుఁడరు♦దెంచె దిలీపనృపాలుపాలికిన్. 371

పద్మపురాణము, ఆ 4, ప 188.

సీ. మానసాబ్జవిరాజ♦మానపన్నగహారుఁ, బల్లవోపమజటా♦పటిలధారు
భూతిత్రిపుండ్రవి♦స్ఫురితకోమలఫాలు, వక్షోసదృక్కురుద్రా♦క్షజాలుఁ
బుండకీకాజిన♦ఖండరమ్యకిరీటు, శతదశభానుభా♦స్వచ్ఛకీరు
లాలితస్ఫటికాక్ష♦మాలికాంచితహస్తు, భాసురన్యస్తప♦ద్మాసనస్థు
గీ. యోగగతినిష్ఠు విపులత♦పోగరిష్ఠుఁ, దాపసశ్రేష్ఠు నిఖిలవి♦ద్యాపటిష్ఠు
సూనృతశ్రేష్ఠు మృదులవ♦చోవరిష్ఠు, నావసిష్ఠుని వీక్షించె♦నవనివిభుఁడు. 372

షట్చక్రవర్తిచరిత్ర, ఆ 2 పద్య 123.

సీ. ఉదయించురవియింపు♦నదలించుజిగినొంపు, జడలతో బలితంపు♦టూడలితోడ
సరసీజములగేరు♦కరసీమఁజెలఁగుదం,డంబును నూర్ధ్వపుం♦డ్రంబుతోడఁ
బంగారు గడితంపు♦రంగారురత్నకుం,డలముతో ఘనకమం♦డలముతోడఁ
దెలిజండెములఁగూడి♦కలజెందునక్షమా,లికలతో దివ్యరు♦ద్రికలతోడ
గీ. భూతితోడను మిగులసం♦ప్రీతితోడ, డంబుమీఱిన కృష్ణాజి♦నంబుతోడ
మౌనిపుంగవు లియవంక♦మసళిగొలువఁ, జెలఁగి నిష్ఠాగరిష్ఠ వ♦సిష్ఠుపచ్చె. 373

కవిచకోరచంద్రోదయము, ఆ 4.

దుర్వాసుఁడు

సీ. అనుభావశక్తిప్ర♦హ్మాదుల నొకపూరి,పుడకకుఁ గైకోని♦పోతరీఁడు
ఘనకోపవాగ్విస్ఫు♦రణఁ దపోభిత్తిజ్వాలలుఁ గూడఁబెట్టెడు♦లాబగాఁడు
తరగథంబునకు మూ♦ఢవసత్యభామల, గుట్టాలఁ జేసిన♦కోడిగీఁడు
యతిసతీకులరత్న♦మనమూయకడుపున, మునుముగఁ బుట్టిన♦ముద్దులాఁడు

గీ. సకలకళ్యాణకరుఁడు సా♦క్షాదనంగ, హరుఁడు నిర్మలతత్త్వవి♦ద్యావిచార
ణావిలాసుఁడు దూర్వాసుఁ♦డావసుంధ,రాధిపతికి వరంబు లీ♦యఁగఁగుడెంచె. 374

వరాహపురాణము, నఁ. మ. ఆ 2 ప 180.

సీ. నిండుకెంజాయ నీ♦రెండ లీనెడు జటా,చకుటబాలార్క బిం♦బంబు వెలుఁగ
భసితలేపనచారు ♦ పాండురాగేందుబిం,బమునఁ గృష్ణాజినాం♦కము ఘటిల్లఁ
బంచాక్షరీమంత్ర ♦ పఠనసంఖ్యావృత్తి, మహితరుద్రాక్షాక్ష♦మాల యమరఁ
గలితపుణ్యోపేత ♦ గంగానదీజలో,జ్జ్వలదివ్యకుణికమఁ♦డలువు మెఱయఁ

గీ. గన్ను లరుణాంబుజంబుల ♦ గరిమఁ జెలఁగ, డంబు గనుపట్టుబూచిగ♦డ్డంబు దనర
శిష్యగణములు వెనువెంట♦ జేరి కొలువ,సపుడుదూర్వాసుఁ డెదురయ్యె♦నమరపతికి.

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3.

క. భూసురుఁ డత్యుగ్రతపో,భాసురుఁ డభవాంశభవుఁడు ♦ పటుకోపిజనా
గ్రేసరుఁ డఖిలజగత్సం,త్రాసుఁడు దూర్వాసుఁ డతి♦శయుఁడు పేర్మిన్ 375

మహాలక్ష్మీపరిణయము, ఆ 2.

అగస్త్యుఁడు

సీ. పంచాక్షరీమంత్ర♦పారాయణమునకు, నెవ్వానిమానసం♦బేడుగడయు
దగ్గోద్ధతు లగువా♦తాపిల్వ్వలులకును, వధశిలాస్థాన మె♦వ్వానికుక్షి
యాదినెవ్వానిది♦వ్యవతారమునకుఁ, బూర్ణాంబుకుంభంబు ♦ పురిటియిల్లు
మెఱసిలోపాముద్ర♦మెఱుఁగుఁబాలిండ్లపైఁ, బవళించునెవ్వాని ♦ భవ్యమూర్తి

గీ. కసరి యెవ్వానికంఠహుం♦కారరవము, కొండచిలువలకులములోఁ♦గూర్చెనహుషు
నట్టి పరమమహాతేజు ♦ నలఘుతేజు, వెదకి రానందవనములో ♦ విబుధమునులు.

కాశీఖండము, ఆ 2 ప 40.

సీ. ఎవ్వాఁడు వింధ్యాద్రి♦నిట్టింకు లింకించె, గంభీరహుంకార♦గర్జనమునఁ
బ్రణవపంచాక్షరీ♦పనిషత్ప్రపంచంబు, లెవ్వాఁడు శివునిచే ♦ నెటిఁగికొనియె
గడసిల్లుశరయుడ్డ♦గెడవైన నెవ్వాఁడు, త్రాసుపైఁ గల్పించం♦దమునవంచె
నంబోధు లేడింట ♦ నాపోశనంబెత్తి, కలిగించె నెవ్వాఁడు ♦ క్రమ్మఱింగ

గీ. భీమనాథేశ్వరుఁడు గౌఁ♦బెండ్లియాడి, దక్షిణాముఖకల్యాణ♦దర్శనమున
వత్సరము వత్సరంబు నె♦వ్వానిఁజూచు, నతఁడు గగనాగ్రమాణిక్య♦మరుగుదెంచె.

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 77,

సీ. సరిగా జగత్త్రిపఁ♦చముతోడ నొకవంకఁ
దూనికవచ్చిన♦ దొడ్డకపిలె
పేరిసు కెట్టింపలో♦పాముద్రమోముదా
,మరతావిఁ గోరిలుచుఁ♦ దిరుగుతేఁటి
వానకాలంబుచే♦ వండువట్టినజలం
బెల్లఁ దేర్వఁగఁజాలు♦ చిల్లగింజ
పరిపూర్ణకుంభగ♦ర్భంబనుశక్తిలో
మొనసినకట్టాణి♦ ముత్తికుంబు
గీ. సింధురామాళుగము రోద♦సీకటాహ
కుహరపాటనపటుకూట♦ కోటికోటి
వింధ్యనగబలిద్వైత్యత్రి♦విక్రమాంఘ్రి
బుషికులాగ్రేసరుఁ డగస్త్యుఁ♦డేఁగుదెంచి. 378

వరాహపురాణము, నం. మ. ఆ 3 ప 89.

జమదగ్ని

క. జమదగ్ని మునియు సకలా
,గమనిగమపురాణశాస్త్ర♦కలనాచణుఁడై
శమదమయమనియమాదిమ
సమధికగుణశాలియగుచు♦ సన్నుతికెక్కెన్. 379

దశావతారచరిత్ర, ఆ 5.

గౌతముఁడు

క. కృతయుగమున గౌతముఁ డను, సతిసాపవమార్తి మునివ♦రాగ్రణి వహ్నిన్
ప్రతిమానతేజుఁ డిలనప్రతిహతరోషుండు వేద♦పారగుఁ డొప్పున్. 380

పద్మపురాణము, ఉత్త. ఆ 6 ప 3.

కణ్వుఁడు

సీ. పరమార్థతత్త్వాను♦భవము వక్కాణించు, సమధికబ్రహ్మవ♦ర్చసమువాని
కైవల్యవాంఛాను♦కలనంబు వివరించు, వ్యాఖ్రూజినోత్తరీ♦యంబువాని

వెలిచూడ్కి లోలక్ష్యములంతిబాహిరముగా, మునుకొన్న కాంభవీముద్రవాని
వేదములో మూర్తిభవించు మేదలపించు, సముచితాధ్యయనసంభావాని
గీ. హుతహుతాశతేజుండై యొప్పువాని, హరిచరణభక్తిపుంభావమైనవాని
నాత్రేయాభిముఖంబుగా నరుగుదెంచు, తాతకాశ్యప్రుబొడగాంచెదలిరుబోడి.
శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 3 ప 73.

సూతుడు

ఉ. ఆతతి నేగుదెంచె సకలాగమశాస్త్రపురాణసత్కథా
నీతుడు తత్త్వవిస్తృతిప నిర్జితకుగ్జయనీనకేతుడు
ద్యోతితతపోబలప్రణుత యోగసమేతుడఘాంధకారఖ
ద్యోతుడరివ్రజాద్రిపురహూతుడు సూతుడు సన్వినీతుండై. 382
నాగరఖండము, ఆ 1 ప 73.

క. సూతున్ వివిధకథారథ,సూతున్ నిజకీర్తిహసిత శుభ్రాంశు సుధా
సూతున్ ధీజితపంకజ, సూతున్ విద్యాసనేతు జూచికడంకన్. 383
వట్టుచక్రవర్తిచరిత్రము, ఆ 1 ప 13.

వైశంపాయనుడు

సీ. గాలవ జాబాలిపైలముఖ్యులకును, నిరుపమాధ్యయనంబు నేర్పువాని
బంచేంద్రియంబులప్పసమును బంధించి, యోగనిద్రావస్థ నుండువాని
మహితనారాయణమంత్రసముచ్చారణానురాగంబుల నలరువాని
మొదలివేల్పుచతుర్థమూర్తి నొక్కనిదక్క, నొండుదైవము నొల్లకుండువాని
ఆ. బాదరాయణునకుం బరికింపఁ బ్రియశిష్యుఁడైనవానిభ్రమల నణఁచువాని
గాంక్షలేనివాని ఘనుని వైశంపాయనాఖ్యుఁ గని బ్రణామమాచరించి. 384
యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 1.

సనత్కుమారుడు

సీ. తరుచ్ఛైనమాలూరు తొరువాటికాంతర, సైకతవేదికాస్థలులయందు
గంగాసదీతశ్రైకాంతరభూముల, జిత్రసింహాసనాసీనుఁడగుచు

సమధిక ప్రజ్ఞవి♦శాలభాషాపుణ్య, గోష్ఠీవినోదంబు♦ గొనలుసాగ
శివపురాణాగమ♦ సింధువీచికలలో, లాలితోత్సవలీల♦ కేళి సలుపు

గీ. సకలమునివర్గ్రశేశికా♦సహితుఁ డగుచుఁ, మహిమ దీపింప వైధాత♦మానివరుఁడు
మృదులభాషలసంతోష♦హృదయుఁ డగుచు, వివిధవేదాంతసూక్తులు♦ విస్తరింప

సీ. మైత్రాయణీయంబు♦ మండూకశుక్లేరు, సౌరమణీయాది♦ శాఖలందు
వార్తాంతవేయంబు♦ వైనేయశౌవకే, శాపాయనీయాది♦శాఖలందు
కాపాలవారాహ♦గార్గ్యాసురాణీయ, జగరకాత్యాయనీ♦ శాఖలందు
వైదేయముద్గల♦వారాసురాణీయ, శాటీయభాష్కల♦ శాఖలందు

గీ. తమపశాఖారిసూక్ష్మప్ర♦వానపఠన, బరగువేదాంతసూక్తులు♦పర్యసింప
ఖండనాఖండనోద్దండ♦గరిసు మెఱసి, వేదభాష్యంబు సెప్పుచు♦విధిసుతుండు.

పర్వతపురాణము, ఆ 1.

వైఖానసబుషి

ఈ. భూతలనాథుఁ డిద్ధపరి♦పూర్ణయశోనిధిఁ గాంచె వృద్ధహా
రీతుని సత్తపోధనప♦రీతుని నూర్ధ్వజలౌఘపూతు వి
ఖ్యాతకులప్రసూతుని న♦గాధకృపాగసికాంతరంగసం
స్థితునిఁ జిత్తభూవిపద♦భీతుని సజ్జనతావినీతునిన్. 387

ఆ. ఊఁతకోలకట్టి♦యొడలితో లెమ్మీల, నంటి నరము లెల్ల♦ నంగకములఁ
గానఁబడఁగ దొంటి♦ గతిఁ దప్పి ముదిసిమై, వదలి పతితుఁడైన♦వాని విప్రు.

పద్మపురాణము, ఉత్త. ఆ 1 ప 119, 120.

శాండిల్యమౌని

సీ. స్వకటాక్షవిశేష♦స్థాపన్నవర్గ్రశేణి, యొడఁబోలె వలభూతి♦ యొడల నొప్పె
హృదయసారసవీథి♦ యొడఁబోలె నలినాక్షు, సంభృతికంధరా♦స్థలి నెసంగె
మహితశిష్యోదితా♦మ్నాయాళియెడఁబోలె, నలఘుజటారేఖ♦ తలఁజెలంగె
నాత్మసంరచితాధ్వ♦రావళియెడఁబోలె, సత్త్రాటకస్ఫూర్తి♦ చక్షురూపె

గీ. నను చు నెమ్మది నద్భుతం ♦ బడర సఖిల, జనములు నుతింప నరుదెంచె ♦ సమ్మదంబు
నూని సుకలానిరస్తోడు ♦ జానిసుగుణ, మణినికరభాని కాండిల్య ♦ మౌని యధ్రుడు.

చంద్రికాపరిణయము, ఆ 1 ప 124.

మనవాళమహాముని

సీ. కనకాంచలోల్లస ♦ త్కౌశేయవస్త్రము, ల్పరిధానసంవ్యాన ♦ సరళినొంద
రత్నకుండలకాంతి ♦ రమ్యకపోలుఁడై, మణికిరీటాంచిత ♦ మస్తకుఁడయి
తారహారములుర ♦ స్థ్సలిఁగ్రాలుచుండఁగా, మణినూత్రసన్నద్ధ ♦ మధ్యుఁడగుచుఁ
బద్మాక్షిమాలికా ♦ సద్మహస్తుండయి, పద్మాక్షకలితహృ ♦ త్పద్ముఁడగుచు

గీ. నామహామనవాళమ ♦ హాముని మణి, కనులఁ గరుణారసంబెల్లఁ ♦ గరమునొల్క
రామరాయమహారాజ ♦ రాజమణికి, స్వప్నమున నంతలోన సా ♦ క్షాత్కరించె. 389

వాసవదత్తాపరిణయము, వ. వీ. యం. ల. పే 19.

మాకండేయములు

సీ. తనయళేంబునకు నా ♦♦ ధారమై విలసిల్లు, భవళయజ్ఞోపవీ ♦ తములతీరు
తనతపోధన్యత్వ ♦ మునకు సార్థక మయ్యె, రవిబింబరుచిశరీ ♦ రప్రభాళి
తనమృత్యుగర్వని ♦ ర్దళనప్రభావంబు, గనిపట్టుచనిన యు ♦ గంబులందుఁ
దనసాంగవేదశా ♦ స్త్రజ్ఞత నెఱిఁగించు, వితతవిద్యార్థివా ♦ గ్విభవములను

గీ. అంగమున భూతిపూర్ణరు ♦ ద్రాక్షదామ.ములు శివధ్యానమాత్మలో ♦ నిలిపి నివుఱ
గప్పుకొని దనరారెడు ♦ నిప్పు లోలె, నంచు వచ్చె మృకండుని ♦ నందనుండు. 390

నిర్వచనవిచిత్రరామాయణము, ఆ 1.

నారదుఁడు

శా. త్రైలోక్యాతిథియై విశృంఖలవిచి ♦ త్రప్రాప్తి నెల్లప్పుడుం
గేళింగ్రుమ్మరు యోగసిద్ధుఁ డఖిల ♦ శ్లేమంకరప్రజ్ఞుఁడున్
మూలన్మూర్తివికాసనిర్జితశర ♦ శ్లేష్మఘుం డమోఘార్థవా
గ్జాలుం డబ్జజనూతియైన మునిచే ♦ డ్కన్ వచ్చె నచ్చోటికిన్. 391

సీ. మందారతరుపుష్ప ♦ మంజరీమండిత, మస్తకయై యొప్పు ♦ మహితవీణ
పచరించి త్రిస్థాన ♦ బంధురశ్రుతిభేద, ములతోడ షడ్జంబు ♦ మొదలుగాఁగ

సప్తస్వరంబులు ♦ సారణావధినభి,వ్యక్తయై మూర్ఛ♦లతిశయిల్ల
వాయించి మధురది♦వ్యధ్వని మెఱియఁ జి,త్రప్రబంధోజ్జ్వల♦తానరచనఁ
గీ. బూర్వభువనరక్షణములా♦భోగములుగ, నద్భుతావతారంబు లిఁ♦పారఁ బొడి 393
యఖిలలోకశరణ్యు డే♦వాదిదేవు, విష్ణు వలరించె సభ్యులు♦ వేడ్కఁ బొగడ.

హరివంశము, ఆ 5.

సీ. మహనీయ కాంచన ♦ మౌంజీసమేతమై, బిగిఁ జెల్వుగుమ్మగా♦జినముతోడఁ
బరిలిప్తపాండుర♦భసితరజోధూళి,తములైన బ్రహ్మమూ♦ర్తములు వెలయఁ
గరనఖచంద్రికా♦కలితమై నిర్మల,స్ఫటికాక్షమాలిక♦ప్రజ్వరిల్లఁ
బుణ్యతీర్థోదక ♦ పూర్ణమై దీప్తిసుం,డలిఁ బొల్చు మణికమం♦డలువు వెలుఁగఁ
ఆ. బల్లజడలసొంపు ♦ బాలార్కరుచిపెంపుఁ, గడవ రామచంద్రు ♦ కడకు వచ్చె
రమ్యకాంతిజితళ♦రన్నీరసుండు వీ,ణావిధారదుండు ♦ నారదుండు. 392

భాస్కరరామాయణము, యుద్ధ. ప 607.

సీ. ప్రబలమైనజటాభ♦రంబుపైఁ జుట్టిన, కాషాయవస్త్రప్ర♦కాశదనర
వక్షస్థలమున క్రే♦వఁదనర్చవనజాక్ష, మాలికాదీప్తిసా♦మగ్రినిగుడఁ
గటిమండలమునసం♦గతమైన కృష్ణాజి,నోత్తరీయకము చె♦న్నలరుచుండ
నంసస్థలమున నా♦రాయణసంకీర్త,నము ప్రొయుమహతిగా♦నము దలిర్వ
గీ. దండము సకలతీర్థక♦మండలువును, లాలితస్ఫూర్తిఁ దగుజప♦మాలికయును
హస్తమున మీఱిఁగాఁగల♦హప్రియుండు, వచ్చె నారదమునిసమ♦వర్తికడకు. 394

రుక్మాంగదచరిత్రము. ఆ 1 ప 156.

సీ అంతరాంతరముల ♦ నాకాశచరకోటి, మోమ్మఁజేతులు మస్త♦ముల ఘటింపఁ
దనుకాంతి చంద్రికా♦ధవళమయ్యును బేర్మి, నాదిత్య దీప్తుల ♦ నతకరింపఁ
జదలేఱు వీచిహ♦స్తముల నిర్మలవారి, సంఘములకర్ష్యపా♦ద్యంబు లొసఁగ
నావహసంవహ♦ద్యనిల ఘట్టనముల, శతతంత్రిమూర్ఛనా♦స్వరము లీన
గీ. గహన సంసార ఘోర సా♦గరముదాఁటి,పరమయోగీశ్వరుండుమో♦క్షపదము వోలె
బహుళతరమైన యా కాశ♦పథము దాఁటి, నాకభువనంబు సొ త్తొంచె ♦ నారదుండు

శృంగారనైషధము, ఆ 3 పద్య 6.

సీ. శారదచంద్రికా ♦ సారంగరుచితోడ, జడముడికెంపుచేఁ ♦ జుఱుచి నవ్వ
శరదంబుదావృత ♦ సౌదామనీలతా, శోభ గాంచనకటి ♦ సూత్ర ములర

లలిత ప్రాగ్దేందుకుం♦డలకలంకము గతి, మృదుప్రగాఢినరుచి ♦ మించుఁ జూపఁ
గల్పశాఖాగ్రిసం♦గతపుష్పగుచ్ఛంబు, లీలఁ గేలను నకు♦మాల యమర
భూతిపుణ్యానదీతోయ ♦ పూతణమునఁ, దగు కమండలు వొక్క హా♦స్తమునఁ దనర
వెల్లజన్నిదముఖిత శో♦భిల్ల వచ్చె, నారదుండు వివేకవి♦చారదుండు. 338

భాగవతము, స్కం. 10 ప 654.

స్వర్గాపవర్గముల్ ♦ సవదరించిన బిరు,దపు వాఁగ మహాతియం♦సమునఁ దనర
నమితతపోనిధా♦నముఁ గాము భుజగహా,యసంకు నా యోగప♦ట్టిక యెసంగఁ
దనుకాంతి వెడఁదహా♦స్తమున వాలిన నిశా,నేతనా స్ఫటికకుం♦డిక చెలంగఁ
గంజవిభాంతిఁ జెం♦గటి డాయుతేంట్లు నా,పలకేల నలినాక్షు♦వలయ మమర
నారదుఁడు గానఁ బెనఁగొన్న ♦ నవ్యచంచ,లాలతలక్రైవడి జటూక♦భాప మెసఁగ
నపుమ దివినుండి యుట్టిప♦డ్డట్లు వచ్చె, దివిజసంయమి హరిసభా ♦ భవనమునకు.

చంద్రభానుచరిత్రము, ఆ 1 ప 114.

వాతపోత్రకసమా♦ధూతపింగళజటా, ఝూటసౌదామనీ♦సముదయంబు
రమణీయతరరహా♦రమణీమణీరమ,ణానుభవాభ్రుప♦యఃకణములు
గతిక్షణద్వల్లకీ♦కాండసంఘటితాభి,రామ కోమలకృష్ణ♦నామగర్జ
భండనాఖండిత ♦ తాండవోచితచామ,రాంకమిళద్భ్రలా♦కాపళియును
మెండుకొని మిటి దుగ్ధాబ్ధి♦దండమండి, నీరదమువోలెఁ జనుదెంచె ♦ నారదుండు
బహుళతనుకాంతినిర్జిత♦పారదుండు, సకలవేదాంతవిద్యావి♦చారదుండు 340

చమత్కారమంజరి, ఆ 3 ప 4.

హంసపీఠిక యందు ♦ ననువొందువల్లకీ, తంత్రులువల్లికా♦తతులుగాఁగ
సుందరముఖపద్మ♦మందస్మితచ్ఛవి, సొంపారు పువ్వుల ♦ గుంపుగాఁగ
రాజిల్లుతులసీప♦యోజాక్షుమాలికల్, ఫలశేలాటులతోడి ♦ గెలలుగాఁగ
హరినామసంకీర్త♦నాలాపనినదంబు, శుకశారికాపిక♦స్ఫూర్తిగాఁగ
భసితలిప్తాంగయచిసిత♦ప్రభలు నిగుడ, గహ్వరీభాగవిహరణ♦గతివిలాస
జంగమాకారకల్పభూ♦జంబుభాతి, నాకముననుండి విచ్చేసె ♦ నారదుండు. 341

అనిరుద్ధచరిత్రము, ఆ 4 ప 7.

సాగసుగాఁ దనరు ప♦న్నగశాయిగీతంబు, నగశాయిగీతంబు ♦ నగదుపఱుపఁ
గరవిపంచీతంత్రి♦కలరవోల్లాసంబు, కలరవోల్లాసంబు ♦ గారవింప

బడుగునె మ్మెయిఁగ్రిమ్మ♦బసుమంపురుచికదం,బసుమంపురుచికదం♦బములఁబేఁగఁ
బదపదంబుసనొప్పు♦మృదుపరాగమ్ములు, మృదుపరాగమ్ముల♦మెలఁగి వెలుఁగ
గీ. ఫాలమున నూర్ధ్వపుండ్రంబు♦పరిఢవిల్లఁ, జిత్తము మురారిచింతనా♦యత్తముగను
నిల్వ గాంధర్వసర్వస్వ♦నిధి కళావి,శారదుం డచ్చటికి వచ్చె♦నారదుండు. 342

అచలాత్మజాపరిణయము, ఆ 1.

సీ. నునువెండిరేకునఁ♦దనరారు తగటునా, నొసలఁ ద్రిపుండ్రంబు♦మిసుము లీనఁ
జంద్రబింబస్థలాం♦ఛనముకైవడి నుర,స్థలిఁ బద్మబీజంబు♦సరులు వెలుఁగ
వజ్రసౌధముమీఁది♦స్వర్ణకుంభ మసంగ, దలఁ గెంపుజడచుట్టు♦చెలువునింప
హారకంఠగతహాలా♦హలకాంతికీతి నం,సంబులఁ గృష్ణాజి♦నంబు మెఱయ
గీ. సరససరిగమపదనిస♦స్వరనికరము, కరముఁ గరమున వీణ ప♦ల్కఁగ వచ్చె
నుగ్రసేనజన్యాలోక♦నోరుమైతి,కొమరుఁగాంచె నారదుఁడను♦నపరమౌని. 343

రాఘవపాండవయాదవీయము, ఆ 2.

చ. అతులనవాంబుదచ్ఛవిమృ♦ జినబద్ధవలగ్నఁడై సము
ద్యతకపిశోరువౌంజియుతుఁ♦డై శశితోఁ దులమూఁగు మేనితో
వితతసువర్ణసూత్రిపరి♦వీతవినీలవిశాలచేలుఁడై
చతురత నొప్పు సీరిక్రియ♦ సంయమి గన్గొన నయ్యె నయ్యెడన్. 344

శిశుపాలవధ, ఆ 1 ప 66.

సీ. కెంపుపెంపు వహించి♦సొంపారు జడలు బం,ధురగైరికాదిధా♦తువులుగాఁగ
మహితాంగుళీధూత♦ మహతీరుతులు మాను, తధ్మాతకీచక♦ధ్వనులు గాఁగ
మందహాసాంకూర♦ మంజులాచ్ఛచ్ఛాయ,లభ్రిగంగాప్రవా♦హములు గాఁగఁ
గటిభాగవేష్టిత♦ ఘనమృగాజినరుచుల్, బహువర్ణవిపినసం♦పదలు గాఁగ
గీ. నవనిఁ జరియింపవచ్చె శీ♦తాద్రి యనఁగ, నిజకళాజితశారద♦ నీరదుండు
సరసవాచావశీకృత♦శారదుండు, నారదుఁడు చనుదెంచె వి♦శారదుండు. 345

నృసింహవిలాసము, ఆ 3.

సరస్వతి

*ఈ. శారద నీరజేందుఘన♦సారపటీరమరాళమల్లికా
హారతుషారధేనరజ♦తాచలకాశఫణీశకుందమం
దారసుధాపయోధిసిత♦ తామరసామరవాహినీశుభా
కారత నొప్పు నిన్ను మదిఁ♦ గానఁగ నెన్నఁడు గల్గు భారతీ. 8

*ఉ. అంబ నవాంబుజోజ్జ్వలక♦రాంబుజశారదచంద్రచంద్రికా
డంబరచారుమూర్తి ప్రక♦టస్ఫుటభూషణరత్నదీపికా
చుంబితదిగ్విభాగశ్రుతి♦సూక్తివిపిక్తనిజప్రభావభా
వాంబరవీథివిశ్రుతవి♦హారిణి నన్ గృపఁజూడుభారతీ. 347

భాగవతము, స్కం. 1 ప 8, 9.

ఆ. సూక్తికాకుసూత్ర♦మాణిక్యవల్లకీ,కలితపాణిఁ బద్మ♦గర్భరాణి
వాక్యరాజకీర♦వరనీలవేణికా, కలితయైన వాణి ♦ గారవించి. 348

శ్రీరంగమహాత్మ్యము, శైశైక. ఆ 5 ప 1250.

సీ. వివిధబుగ్యజుసాని ♦ వేదసూపంబుచే, వలయుమనుండు నే♦యలరుఁబోఁడి
యనవద్యతక్కనే♦ డాంతొడిమూర్తిచేఁ, గనుపట్టు నేదళ♦త్కంజనేత్రి
లాలితనాటకా♦లంకారశబ్దశా,స్త్రాకృతిఁ గాంచు నే♦యబ్జవదన
సంగీతభరతశా♦స్త్రవిశేషరీతిచే, భాసిల్లుమండు నే♦పల్లవోష్ఠి
గీ. యట్టిభారతి మృదులద♦యాపలోక,నయసుధామయవర్ష దా♦నంబుచేత
మామకోదారకావ్యని♦ర్మాణవేళ, సరసచాతుర్యమహిమ యొ♦సంగుఁగాత. 349

సీమంతినీకళ్యాణము, ఆ 1 ప 3.

చ. బలుతెల్లిపుల్గువాసవము ♦ బంగరుఁజాయము మిస్కిటుండెలున్
జిలుకతుటారిబోఁటియును ♦ జిందపువన్నియమేనుబొత్తముం
జెలువపునల్లదమ్మివిరి ♦ సింగపుగ్రైయఁగల్గి యొప్పున
ప్పలుకులచాన జానలయ ♦ పల్కులసంగెడుఁగాత నిచ్చలున్. 350

లక్ష్మీ

మ. హారికిం బట్టఁపుదేవి పుస్నెములక్రో♦వర్గంపుఁబెన్నిక్క చం
దురతోఁబుట్టువు భారతీగిరిసుతల్ ♦ దోనాడుపూఁబోఁడి దా
మరలం దుండెడుపుద్మరాలు జగముల్ ♦ మన్నించునిల్లాలు భా
సురతన్ లేములు వాపుతల్లి సిరి యి♦చ్చున్ నిత్యకళ్యాణములో. 351

భాగవతము, స్కం. 1 ప 11.

---

* ఈచెందుపద్యములు వ్రాతప్రతులందుఁ గానంబడవు. ప్రక్షిప్తములుగాఁ దోఁచెడిని. 2 వ పద్యము భారతమునందలి యారణ్యపర్వములోని చతుర్థాశ్వాసంబుఁ బతివ్రతగీతమసంవాదఘట్టము తుదినున్నది.

సీ. తామరకనుదోయి ♦ సామిపట్టపురాజి, క్రొన్నవిలుకానిఁ ♦ గన్నతల్లి
ముజ్జగమ్ములవారి ♦ మొదలియేలికసాని, నాడెంపుఁజక్కఁద ♦ నాలకుప్ప
మొ)క్కికొల్చినవారి ♦ ముంగొంగురత్నంబు, నెత్తమ్మమేడల ♦ నిలుచుగువ
తొలుతలేములుబాఱిఁ ♦ ద్రోలెడు జవరాలు, కలుములొసంగెడు ♦ సలరుబోఁడి
గీ. గట్టుకొరపట్టితోనాడు ♦ కలువకంటి, పలుకుటింతిపసుల్ గొని ♦ వెలయుగరిత
యిట్టిసిరిముద్దియను ముద్దు♦పట్టిగాఁగఁ, గనుటకంటెను భాగ్యంబు ♦ గలదె చూడ

సీ. సిరి దరిద్రునిఁబట్టి ♦ శ్రీమంతుగాఁజేయు, సిరి రోగివాఁరోగ్య ♦ సిద్ధుఁజేయు
సిరి లోభి నతిదాన♦శీలునిగాఁజేయు, సిరి దుష్టచిత్తు వి♦కిష్టుఁ జేయు
సిరి కురూపుని మనో♦హరమూర్తిగాఁ జేయు, సిరి దుర్బలునిబల ♦ స్థితునిఁజేయు
సిరి మూఢు నతిశేము♦షీసమన్వితుఁ జేయు, సిరి పాతకుని పుణ్య♦పరునిఁజేయు
గీ. సిరి నిరాయుష్యుఁ జిరకాల ♦ జీవిఁ జేయు, సిరి మహాకోపిఁగారుణ్య♦సిద్ధుఁజేయు
సిరి గలుగువారి కిష్టార్థ♦సిద్ధిగాన, సిరి పొలంతుక నాపాలఁ ♦ జెలఁగవలయు. 353

క. సిరి యెపనియింట నుండును, హరియును దాఁ బాయకుండు ♦ నాతనియింటన్
సిరియును హరియును గలిగిన, పురుషుం డిహపరసుఖములఁ ♦ బొందుట యరుదే

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 2.

చ. అలసులవిల్తుతల్లి చర♦ణాశ్రితపోషణకల్పవల్లి ని
ర్మలగుణరత్నరత్నముల♦రాసులుగల్లి నిజార్చనాకుతూ
హలితసురీమతల్లి కడు ♦ నక్కటికఁబుల పాలవెల్లి వే
డ్కలఁదగుతల్లి తల్లి మద♦గారమునందు వసించుఁ గావుతన్. 355

రాఘవపాండవయాదవీయము, ఆ 1 పే 1.

సీ. మకరందచరదళీ ♦ నికరరుంకాగమై, యలరారు నాకమ♦లాకరమున
నాజవంజవసాగ♦రాంతర్నిమగ్నచిం,తాన్వితజనముల ♦ నరసికరుణ
నుద్ధరింపఁదలంచి ♦ శుద్ధజాంబూనద, పద్మగాజమ్మున ♦ ఫాల్గునమున
నుత్తరర్క్షమ్మున ♦ నొప్పెనపౌర్ణమి,శుక్రవారమ్మున ♦ శక్రముఖులు
గీ. వినుతిసేయంగ లోకైక ♦ వినుతయైన, సుందరాంగి మహాలక్ష్మి♦శుభము లొస
కలితతనుకల్పవల్లి లో♦కములతల్లి, యవతరించెను వాల్గుబా♦హువులతోడ. 3

భార్గవపురాణము, ఆ 4 పే 105.

పార్వతి

ఉ. అమ్మలఁగన్న యమ్మ ముగు♦రమ్మలమూలపుటమ్మ చాలఁ బె
ద్దమ్మ సురాపులమ్మకడు♦పాటిడివుచ్చిసయమ్మ దన్ను లో
నమ్మినవేల్పుటమ్మలమ♦మ్ముల నుండెడియమ్మ దుర్గ మా
యమ్మ కృపాబ్ధి యిచ్చెత మ♦హత్వకవిత్వపటుత్వసంపదన్. 357

భాగవతము, సంఖ్య. 1 ప 10.

సీ. మగనికి సగ మిచ్చి ♦ సగముఁ దాఁ గొనియెనాఁ, దుఱుమున జాబిల్లి♦తునక జెలంగ
నంచితభాగ్యారు♦ణాంశపుంజంబునాఁ, గరుణాతసంబు క♦న్నలఁ దొలఁగ
సాంగమై గన్పట్టు ♦ శాంతరసంబునాఁ, బూసిన గందంపుఁ ♦ బూఁతఁ దనర
బుసికిఁ గోర్కి లొసంగ ♦ నిది వేళ యనురీతి, రతనంపుటందియల్ ♦రవళిఁజూపఁ
గీ.దనదు సౌందర్య మిల దృష్టి♦దాఁకకుండ, దండిమై నెత్తు సొన్నంపుఁ♦గుండ లనఁగ
ముత్తెసరిమిన్న చన్గవ♦మురువుఁ జూప, నమ్మహాదేవి జటికిఁ బ్ర♦త్యక్షమయ్యె 358

చంద్రాంగదచరిత్రము, ఆ 3 ప 139.

సీ. రాకేందుబింబవి♦భ్రాజితాస్యముతోడ, ధవళాంబుజాతనే♦త్రములతోడఁ
గటిభాగశోభిత♦కనకాంబరముతోడ, డమరుత్రిశూలఖ♦ట్వములతోడఁ
గళవిలాజన్మణి♦గ్రైవేయములతోడఁ, జంద్రావతంసమ♦స్తకముతోడ
సౌదామినీపుంజ ♦ సన్నిభప్రభతోడ, మహితలావణ్యవి♦గ్రహముతోడ
గీ. హీరమంజీరకటక కే♦యూరముఖ్య, భూరిభూషణరాజివి♦న్యాస్తలోలయ
నిర్భరకృపాప్తితోడ వి♦దర్భపతికి, నంబికాదేవి యవుడు ప్ర♦త్యక్షమయ్యె. 359

బ్రహ్మోత్తరఖండము, ఆ 3 పే 89.

జ్యేష్ఠాదేవి

చ. తరమి సురాసురుల్ కడలిఁ♦ద్రచ్చఁగఁద్రచ్చఁగ రక్తమూలికాం
బరములు దాల్చి నల్లనగు♦మై యొసఁగన్ జనియించి జ్యేష్ఠనా
గరిత నిలింపవల్లభులఁ ♦ గన్గొని నవ్వుచుఁ దా వసించున
య్యురవులు చేయుకృత్యములు ♦ నేర్వడఁ జెప్పుఁ డటంచుఁ బల్కఁగన్. 360

మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 49.

సీ. అటుల నిబ్బరముగ ♦ నడుగు నయ్యెలనాగ, గనుఁగొని విబుధు లి♦ట్లనిరి తెలియఁ
బసుపాఁపృతంబులు ♦ పలుకుచుండెడువాండ్రు, నిచ్చెద మన్నర్థ ♦ మీనివాండ్రు
కాదంబరీపాన ♦ గరిమగల్గినవాండ్రు, వాదులాడి మెలంగు ♦ జూదగాండ్రు
చరణముల్ గడుగక ♦ జపము జేసెడువాండ్రు, సంజలందునునిద్ర ♦ సలుపువాండ్రు
గీ. కామలోభాదిగుణములు ♦ గలుగువాండ్రు, చెలఁగిదోసంబులేప్రొద్దు ♦ సేయువాండ్రు
చెడి కులాచారధర్మము ♦ విడుచువాండ్రు, నీకు నమ్మినబంటులో ♦ సీరజాక్షి. 361
మహాలక్ష్మిపరిణయము, ఆ 2 పే 49.

మోహిని

సీ. పాలిండ్లపైనున్న ♦ పయ్యెద జాటించు, జాటించి మెల్లన ♦ చక్కనొత్తుఁ
దళుక్కుదళుక్కునగండ ♦ ఫలకంబులొలయించు, నొలయించి కెంగేల ♦ నుజ్జగించుఁ
గడు మెఱుంగులువాఱు ♦ కడకన్ను లల్లార్చు, నల్లార్చి యెప్పల ♦ నండగొలుపు
సవరనిదరహాస ♦ చంద్రికఁ జిలికించుఁ, జిలికించి కెమ్మోవిఁ ♦ జిక్కుపఱుచు
గీ. దళితధమ్మిల్లకుసుమగం ♦ ధమ్మి నెఱపుఁ, గంకణాదిరుణంకృతుల్ ♦ గడలుకొలుపు
నొడలికాంతులు పట్టులే ♦ కులుకఁ బాఱు, సన్నవలిదంపుఁబయ్యెద ♦ సొకళింప.
భాగవతము, స్క-o. 8 ప 801.

సీ. నిగిడెడు మెయిచాయ ♦ గగనభాగముడాయఁ, బొగరుతేఁటులుకొప్పు ♦ పూలమ్రోయఁ
గులుకుగుబ్బలజాడ ♦ కులుకుకా నసియాడ, బంగారుపైఁటచె ♦ ఱంగు జాఱి
నొయ్యారి యాటాగ ♦ యువయ్యలలో నూఁగఁ, దమిలేచి బాలేందు ♦ ధరుఁడుచూచి
హాయనప్రాణ మ ♦ ప్పుడు తోసచనుడెంచి, యొడలున గాంచిన ♦ ట్లుత్సహించి
గీ. కంటి నారార మజ్జ యీ ♦ కలునకంటి, పలుకు ముందర నేఁ గంటిఁ ♦ బచ్చవింటి
బోయ కడగండ్లు విడ నుంటి ♦ పూవుపొదల, నొంటిగానేలుకొనని లఁ ♦ గంటిమంటి.
విష్ణుమాయావిలాసము, ఆ 3 ప 60.

సీ. ధారుణీస్థలిఁ దోమ ♦ నూగుమూలముఁ గాంచ, నింత సిగ్గేల మో ♦ మెత్తు మనుచుఁ
బయ్యెదఁ దొలఁగ గు ♦ బ్బలు చూడఁ బల్లంటఁ, గెమ్మోవినొక్కి జం ♦ కించుకొనుచు
భుజమూల మీక్షింపఁ ♦ బొదలుసిగ్గున నీకు, వడ్డించ నని కేలు ♦ పంచికొనుచుఁ
గనుఁగొప్ప లెత్తి గ ♦ న్గొనిమెచ్చితలయూఁచి, యమృతపానముసాలు ♦ నాయటంచుఁ
గీ. దివ్యసదసంపుమాటలఁ ♦ దేనె లొలికి, యమృతరసము కదఁబింప ♦ నమరపతికి
మొదట వడ్డించి వడ్డించుఁ ♦ ద్రిదశతతికి, మోహినీకాంత జగదేక ♦ మోహనముగ.

చ. మఱఁది యటంచు బావ యని♦మామ యటంచును సల్లఁ డంచునం
దఱికొను నన్ని వావు లిడి♦తచ్చనలన్ మటుమాయసుద్దులన్
ముతిపెములన్ విలాసముల♦మోహము లెంచి నిఁకాటచిత్తముల్
గఱఁచె లతాంగి యంగనలు♦గారె మనోధనపశ్యతోహరల్. 365

గీ. సుదతి వడ్డించునపుడు ప♦య్యెదయొకింత,తొలఁగగుబ్బలుసూచున♦బ్బలియఁబల్క-
రింప లేఁడయ్యెఁ దాఁ బల్క-♦రింపఁదెలిసి, యట్టిపయ్యెదఁగప్పనో♦యనుభయమున
దశావతారచరిత్ర, ఆ 2.

సీ. వలుదగుబ్బలు సూపి ♦ వలపించుఁ గొందఱిఁ, జేసన్నఁ గొందఱి♦నాస కొల్పుఁ
జెక్కుల తళుకులఁ ♦ జొక్కించుఁ గొందఱి, కనుగిల్పి కొందఱిఁ♦గాకు సేయు
వాతెఱజిగి చూపి ♦ వాకట్టుఁ గొందఱి, మాటలఁ గొందఱి ♦ మరులు కొల్పు
జింకచూపులచేతఁ ♦ జిక్కించుఁ గొందఱిఁ, జేష్టలఁ గొందఱిఁ ♦ జిక్కఁ బఱచుఁ
గీ. గలికినగవునఁ గొందఱి ♦ వలలఁ బెట్టు, కడుఁకాంతులఁ గొందఱిఁ ♦ గరఁగఁ జేయు
సురల కమృతంబు వడ్డించు♦చోఁ గడంగి, యసురపంక్తుల వంచించు♦నవసరమున.

సీ. తాతరో నీవింత ♦ తత్తరపడకుమా, పడిమాఱెదనువేగ♦కడఁకతోడ
మనుమడరో నిన్నుఁ ♦ దినుమని యిదె పర్సా,పాటు వెట్టెద నుల్కఁ♦పాటుకలదు
బావరో వేగిర♦పడకుమీ లెస్సఁగా, వడ్డింతు నిదిగొ నీ♦తెడ్డుకొలఁది
మఱఁదిరో తాళుమీ ♦ మాననీయంబుగా, గట్టిగా చేకొద్దిఁ♦బెట్టుదాన
గీ. ననుచు వావులు కల్పించి♦యా మురారి, జాణతనములతో భవి♦ష్యత్కృతములు
పలుకుచును రక్కసులనొడఁ♦బఱిచి యమృత,రసము వడ్డించె దేవతా♦వసరములకు
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 4.

అప్సరసలు

సీ. విధివత్సమాపిత♦వివిధయజ్ఞ ఫలంబు, లుంకువయైన యే♦ణాంకముఖులు
పటుసంగరాంగణ♦ప్రాణదానంబులు, రోవెలయైన మె♦ఱుంగుఁబోండ్లు
విపుపమతమతపః ♦ పరమపుణ్యంబులు, కట్టడయైన శృఁ♦గారవతులు
కలోక్తిప్రవైక్రతాచరణముల్, మూల్యంబులైన యం♦బుజవదనలు
గీ. పట్టుఁగొమ్మలు రమణీయభావములకు, జన్మభూములు తారుణ్య♦సంపదలకుఁ
బ్రాప్యదేశంబు లతులాళి♦కూప్యనులకు, వచ్చి రచ్చర లనిమిష♦స్వామికడకు.
కవికర్ణరసాయనము, ఆ 6 ప 45.

సీ. పలుకువాల్మగలయూఁ♦కలిఁ దీర్చు చలుపయే, మగువలఁ గనిపించు♦సుంకసాని
తెలినిండుపండునె♦న్నెలసోన తేచాన, లుదయించుటకు ముందు ♦ యుష్మన్మనీయ
పుత్తడిపొలదిండి♦నెత్తు రేనవలాలఁ, గన్న బాలెంతకుఁ ♦ గాపుబొట్టు
చుట్టుదొరపట్టి ♦ పట్టంపురాణి యే, మానినీమణులకు ♦ మాయిదల్లి

గీ. పేరుగలయట్టి జన్నంపుఁ♦బైరుబాఁప, వెట్టిజవరాండ్ర కిరుగోరు ♦ వెట్టుకాఁపు
లట్టి యచ్చరజాతిలో ♦ మొట్టమొదలి, పేరుఁగలదాన మేనక ♦ పేరుదాన. 370

చంద్రాంగదచరిత్రము, ఆ 3 ప 101.

సీ. రంభ ఘృతాచి యూర్వ♦శి మణిప్రభ చిత్ర, రేఖ మేనక శశి♦రేఖ హరిణి
హేమ స్వయంప్రభ♦పీతమోహ మోహిని, పుంజికస్థల రత్న♦పుంజ సరస
ధాన్యమాలిని తిలో♦త్తమ వరూధిని మంజు, ఘోష సౌగంధిని ♦ కుంద తార
మణిమాలిక సుమంబు♦మంజరి మణిభద్ర, మణిక విద్యున్మాలి ♦ మదమయూర

గీ. దివ్యమూర్తి సువర్ణదే♦దీప్యమాన, రుచిర మకరంద సుమదామ ♦ విచికిలాంగి
యనఁ దనరు నప్సరస్త్రీల♦కన్న మిన్న, చెన్నలరు వారసఖులలో♦చ్చెన్నఁగలఁడు

• హంసవింశతి, ఆ 5 ప 118.

రతీదేవి

సీ. తరితీపుఁజూపు బి♦త్తరిసోగనునుజూఁపు, లలులకు బయలువిం♦దులు ఘటింప
మృదుభుజాయుగళంపు ♦ మిసమిసల్ రాయంచ, తెగలకు రిత్తపం♦డుగ రచింపఁ
గలికితీయనిముద్దు♦పలుకులు చిలుకల, కూరకూరకయ నో♦రూరఁ జేయ
జిగిగుల్కు చికిలిలే♦నగవు తేటచకోర, ములఁ బట్టి పట్టి బం♦తులకుఁ జొనుప

గీ. నధునగదుగుకెంజిగురుటాకు ♦ కడుపుకూటి, బంటుగములకురవళిసం♦బళములొసఁగ
నిరిడు మురుపున నొకతె కై♦వండఁ బూని, పతికడకు వచ్చినిలిచెనా♦రతివధూటి.

చంద్రాంగదచరిత్రము, ఆ 3 ప 58.

రంభ

సీ. మోవిసైఁ గనిపించు♦ములువాఁడిపలునొక్కు, లొగిఁజిన్ని కెంపుల♦సొగసుఁజూపఁ
జెక్కులపైజాఱి♦చెదరు కుంతలములు, మకరికాపత్రసం♦పదవహింప
జిగిగుబ్బచన్నులఁ ♦ జిటులుగంద పుసరుల్, జిలుఁగుఁబయ్యెదలోనఁ ♦ జెంగలింప
నలువొందు ననుమేని ♦ నవనఖాంకురములు, బాలేందురేఖల ♦ పస హసింపఁ

గీ. జాఱుఁగొప్పున ముడిచిన ♦ జాజివిరుల, తావి తనతోడియచ్చర♦తలిరుఁబోఁడ్ల
కైక్యకల్పప్రసూనశా♦ఖంధ్యుడఁపు, రంభ చనుదెంచె దేవతా♦రాజసభకు. 373

నిరంకుశోపాఖ్యానము, ఆ 4 ప 39.

సీ. నునుముత్తియపుతీవ ♦ పనికుట్టుకనపట్టు, పట్టుచన్కట్టు సం♦భ్రమముఁ జూప
నిండుచందురుకావి ♦ నెరికెచే రంగారు, కడవన్నెబంగారు ♦ కాసె రొసఁగ
వలిచుట్టి పూదండ ♦ వెలిచుట్టు గననొప్పు, కప్పుచిప్పిలుసాము♦కొప్పు వసర
ఝళఝళంఝళనాద♦హళహళితంబైన, బిరుదువ్రజప్రజల్లి♦పెండె మసుర
గీ. మాటికిని మ్రోలజయడిండి♦మంబు మెఱయ,రయముభయమునునయమును బ్రియమువసుర
నమరవల్లభుకొలువున♦కరుగుదెంచె, రంభ సన్నుతనాట్యసం♦రంభ యగుచు. 374

వాల్మీకిచరిత్రము, ఆ 3.

సీ. మగరాలఁజిల్లల ♦ నిగనిగఁదగినట్టి, వాలుకీల్జడ మొల♦నూలుఁ జొనిపి
రైకపావడనిగ్గు♦పోకుండఁ గలచుట్టు, కండెకోరావింత♦గానుఁ బాల్చి
నిదిరించుమరులేప♦రొదనేయుగతిఁ గాళ్ళ, గలగలమనఁగ గ♦జ్జెలను గట్టి
చేరాజుపోల్కిఁ గ♦త్రించుసంచపు టేకు, బొట్టును నొసలికిఁ ♦ బొందుపఱచి
గీ. యోరచూపులఁ జిఱునవ్వు♦లొలుగుఁబాట్లు, తప్పు మ్రొక్కులుమైమునఁ♦గప్పువగలు
తెచ్చుకోల్గొంకులును మోర♦త్రిప్పుడమ్మ, లలరఁ గేరిక కరుదెంచె♦నల్లరంభ 375

పార్వతీపరిణయము, ఆ 5.

డొ ర్వ ళి

సీ. పదునాల్గుజాతుల♦త్రిదశాంగనలయందుఁ, బేరుబెంపును గల♦నీరజాక్షి
నీరజనాభుని ♦ యురూపకాండంబున, నుద్భవంబందిన ♦ యుజ్జ్వలాంగి
యంభోనిధానంబు ♦ నాపోశనమునఁ గొన్న, కలశసంభవుఁ గన్న ♦కంబుకంఠి
వసుధయందుఁ బురూపు♦వశ్యకీవర్తికిఁ, బ్రాణవల్లభయైన ♦ పద్మనయన
గీ. కట్టితొడిపూసికై సేసి ♦ కాతుకమునఁ, గొన దిగఁగ నీలిపుట్టంబు♦ముసుఁగు వెట్టి
గాజు లెగ్రద్రోసి చప్పుడు ♦ గాకయుండ, వచ్చె సూర్యశ్రీ యర్జునా♦వాసమునకు. 119.

హరవిలాసము, ఆ 7 ప 119.

సీ. రంభకునాట్యసం♦రంభంబు దిటువని, కానిగర్వంబు శే♦క్యంబుగాదు
మంజుఘోషకులాస్య♦సుహిమపాతముగాని, తాళమానమునకుఁ ♦ దాళ దెపుడు
చిత్రలేఖయది వి♦చిత్రనృత్యముగాని, ప్రౌఢినుద్దండించు ♦ భరతరీతి
మేనకనటనము ♦ మెఱుపుజూపెడుఁగాని, యభినయంబునకు గో♦రంతజంకు
గీ. నర్తనము మించు గర్వమి♦తయును లేదు, తాళమున కోర్చు భరతంబు♦దారివిసువ
భినయంబు ఘనంబెంచఁ♦ద్రిభువనముల, నూర్వశీకాంతకును సాటి♦యువిదగలదె.

షట్చక్రవర్తిచరిత్ర, ఆ 6 పద్య 130.

పీ. చరణసంజీరపుం♦జదవప్రమాణంబు, భద్రేభగతివిలం♦బసము దెలుప
కరరానిసడుమునఁ♦గనిపించుజవజవలో, కుచకుంభభారంబు♦ గుట్టు దెలుప
సవికారవచసపీ♦ష్కాదివిలాసంబు, లుత్తసనాయికా♦ వృత్తిఁ దెలుప
వనజగంధభ్రాంతిఁ♦ దనువు వెక్కగుతేఁటు, లొగిఁ బద్మినీజాతి♦యగుట దెలుపఁ

గీ. బురుషనికరంబు మోఁదను♦ బుష్పశరుఁడు, తెగి ప్రయోగంబు సేయమూ♦ర్తీభవించి
వచ్చు మోహనమంత్రదే♦వత యనంగఁ, జనియెఁ సూర్యశి సురరాజ♦సన్నిధికిని.378
కవిరాజమనోరంజనము, ఆ 4.

మేనక

సీ. కమనీయసురసభా♦గారమధ్యమునకు, దీపించుమాణిక్య♦దీప మనఁగ
రంభాదిదేవతా♦రంభోరువులకెల్లఁ, జారుచూడావతం♦స బనంగ
జగములు గెలువంగ♦ సానఁబట్టించిన, రతిరాజునపఖడ్గ♦ లతిక యనఁగ
యతులమానసములు♦ద్ధతుల నాకర్షించు, వరవశ్యచుంతా)దే♦వత యనంగఁ

గీ. బంతయూడిన హరినైనఁ♦ బద్మభవుని, నైన హరునైన మోహార♦సాబ్ధిఁ ద్రోచి
చూఁదులాడింప నోపెడు♦ నిగుఱుఁబోఁడి, మేనకాసతిఁ జూచిస♦న్మానమొసఁగిం.
శకుంతలాపరిణయము, ఆ 2.

తిలోత్తమ

క. ఆలకులతావికి నలికుల, కలకలములియంగవీణ♦ గదలించుచుఁ దాఁ
గలికికమఁగొనలకొలుకుల, నులుకులు దలకొనఁగ లలిఁ ది♦లోత్తమ యొప్పెన్. 380
పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 16.

అహల్య

గీ. పుష్పలత నెండినాకులు♦ పొదివినట్లు, బెరసి కర్కశవల్కలాం♦బరముఁ గట్టి
క్రొత్తగా గర్లుగట్టినఁ♦ గొమరుమిగులు, సంగభవబాణతుల్య న♦హల్యఁ గనియె.
పద్మపురాణము, ఉ. ఆ 3 ప 11.

సీ. జలమధ్యసంవీ ప్త♦సవిత్రుదీధితిమాడ్కి, సతిమరాధర్షయై♦ యమరుదాని
భూరిహేమావృత♦ పూర్ణచంద్రికవోలె, నక్రోధారామగ్న♦యైనదానిఁ
ప్రథితధూమావృత♦ పావకశిఖభంగి, సుడుపాంశు కలితయై♦ యున్నదాని
ద్యుమేఘచ్ఛన్న♦ చారుతటిల్లత, క్రైవడి జడచేతఁ♦ గ్రాలుదాని

గీ. బ్రహ్మనిర్మితశుభమూర్తిఁ ♦ బరఁగుదాని, విపులశాపభరంబున ♦ వ్రేఁగుదాని
నఖిలలోకభూతాదృశ్య♦యైనదాని, సంతికాత్తమాంగల్య ♦హాల్యఁగనియె. 382
భాస్కరరామాయణము, బాల. ప 515.

విశాలాక్షి

బును నతిథిప్రియత్వమును ♦ భూరిదయార్ద్రితయుం గలట్టివా
రనిమిషలోకగాము లని ♦ యాత్మ నెలుంగును మేనకాత్మజా. 564
భారతము, ఆను ఆ 2, 5, ప 63, 64, 219.

సీ. క్షుణఁ గ్రోధ మక్కతసం ♦ కల్పతఁ గామంబు, చిరనిద్ర సత్త్వసం ♦ నేపనమున
గాష్ఠధైర్యమున రా ♦ గద్వేషములు భయ, ప్రమాదమున మో ♦ హంబు భ్రమము
వినివర్తనాభ్యాస ♦ మున రోగములు నుప, ద్రవములు హితము మి ♦ తంబుఁ గాల
యోజితంబును నగు ♦ భోజనంబున జీవ, సందర్శనమున ని ♦ శ్వాస మఖిల
గీ. విషయములు నంతవిరసతా ♦ వేక్షణమున, నిత్యసంతోషమున లోభ ♦ నిరతి కృపన
ధర్మ ముచితక్రతా వేకు ♦ ధర్మనువులఁ, ద్రోవ నేర్చుట ముక్తికిఁ ♦ ద్రోవ యధిప.
శాంతి. ఆ 5 పద్య 370.

సీ. కావున ముక్తికిఁ ♦ గారణం బగుదాని, నేర్వఁడఁ జెప్పెద ♦ నెఱిఁగికొనుము
దానంబు శమమును ♦ దమమును బ్రహ్మచ, ర్యంబును వ్రతపరి ♦ రక్షణంబు
దయయును బరధన ♦ దారవర్జనమును, నిచమయమేంద్రియ ♦ నిగ్రహములు
జననీజనకగురు ♦ జనపూజలును దేవ, తాలక్షిపిత్ర్యదేవ ♦ తార్చనములు
గీ. సత్యమును శౌచమును శుభ ♦ సంవిధాన, నిరతియును ధైర్యమును ప్రగౌర్య ♦ నిరసనమ్మ
గలిమి పుణ్యవృత్తం బిది ♦ గలుగునరుఁడు, మొనయుదీనినూఁతగఁగొని ♦ మోక్షమునకు
ఆశ్వ. ఆ 1 పద్య 192.

మ. గురుదేవర్షిపితృప్రపూజనము స ♦ ద్భోష్ట్రిప్రియత్వంబు సం
సిద్ధసత్కీర్తి సమస్తభూతదయ మై ♦ త్రీసాధుసాంగత్యముల్
పరలోకాభ్యుదయక్రియారతి శ్రుతి ♦ ప్రామాణ్యసందర్శనం
బరయన్ స్వర్గముఁ బాసిపుట్టినమను ♦ మ్యక్షేణిసంజ్ఞుల్ నృపా. 567
మార్కండేయపురాణము, ఆ 2 ప 121.

సీ. తనశక్తికొలఁది స ♦ త్కర్మముల్ ఫలవాంఛ, మానిక్రష్టార్పణ ♦ మతి సలుపుటి
ప్రతిషిద్ధకర్మంబు ♦ పరిహరించుట విష్ణు, భక్తిపైఁ ప్రేమమునఁ ♦ బొదుకొనుట
తద్భక్తికలపుణ్య ♦ తముల సంసర్గంబు, దుర్జను లున్నట్టి ♦ క్షోవఁ జనమి
విష్ణుసన్నిధి కథా ♦ విఖ్యాతవివిధ ది, వ్యక్షేత్రతీర్థయా ♦ త్రాచరణము
గీ. బ్రహ్మపర్యంబుఁ దపము వై ♦ రాగ్యగుణము, వలయు వైకుంఠమునుగోరు ♦ వారికెల్ల
వీనిలోపలఁ గొన్ని గా ♦ వింపఁ గనిష్ఠ, వృథఁజనపు చేర్చుఁ ప్రేమమున ♦ విష్ణుపదము.
కథాపూర్ణోదయము, ఆ 2 పద్య 107.

సీ. యజ్ఞానిత్యక♦ర్మాచారవిధియును, దానంబు సత్యంబు ♦ దమము శమమ
దేవతాభజనంబు ♦ తీర్థజలస్నాన, మాత్మశుద్ధియు నింద్రి♦యములగెలుచు
టస్పృతంబు విడుచుట ♦ హర్షంబు నొందుట, చేరి సజ్జననింద♦ జేయకుంట
గోవిప్రభక్తిసం♦భావితుండగుచుంట, సర్వసమత్వంబు ♦ జరుపుచుంట
గీ. తఱచుగనువేడ్క-లొదవను♦త్కథలువినుట, క్రోధభయములణంగంగగుదికుదిగుచు
టప్రయాససంప్రాప్తవ్య♦ముందుకొనుట, కణకతోవిను సుజ్ఞాన ♦ కారణములు 568

మత్స్యపురాణము, ఆ 1 ప 152.

సీ. అత్యాహితాక్రాంతుఁ ♦ డభయంబు వేఁడిన, గరుణార్ద్రచిత్తుఁడై ♦ కాచినదియు
నత్యంతదూరప్ర♦యాణఖిన్నుండైన, పథికునాయాసంబు ♦ వాపినదియు
మునుపు జీర్ణత్వము♦దినదేవభూదేవ, నిలయము ల్మగుడంగ ♦ నిలిపినదియు
ఖలిమిచేఁ గలిమికై ♦ బంధీభవతాక్రాంది, శీకునకు విముక్తి ♦ జేసినదియుఁ
గీ. దస్కరాదులచేత వి♦ధ్వస్తమైన, దీనునిధనంబు మగుడ సా♦ధించి తెచ్చి
యిచ్చినదియును మొదలుగా ♦ నెన్నఁదగిన, సుకృతములువిశ్రుతంబులు♦సుందరాంగి
ఉ. సత్యంబగు నప్రియము న, సత్యంబగు ప్రియముఁ బలుకఁ ♦ జనదని విబుధుల్
సత్యంబు ప్రియముఁ బలుకుట, యత్యంతవిశేషధర్మ ♦ మందురు తన్వీ. 570
ఆ. సాధురక్షణంబు ♦ సమదగ్ధనంబును, సర్వభూతజాత♦సదయవృత్తి
వితరణంబు ననఁగ ♦ వివిధపుణ్యంబుల, నుత్తమోత్తమంబు ♦ లుత్పలాక్షి. 571

సీమంతినీకళ్యాణము, ఆ 2.

క. కృతయుగమున జ్ఞానముసం, తతతపములు త్రేతయందు♦ ద్వాపరవేళన్
శ్రుతులు గలిని బురాణ, శ్రుతిపఠనము లిహపరైక♦సుఖము లొసంగున్. 572

శేషధర్మము, ఆ 3.

పాపకార్యములు

గీ. కల్లు ద్రాగినుటు గురుపత్ని ♦ గవయుటయును, విప్రిఁజంపుట బ్రహ్మస్వ♦విషయమైన
ద్రుచ్చిలుటయును నివి గల♦ క్రూరజనులఁ, బ్రీతిఁబొందుటయునుమహా♦పాతకములు
సీ. ఆదిత్యునుదయా స్త♦మయకాలములనిద్రఁ, బొందుటయును బాత్రి♦భూతుఁడింటి
కరుగుడెంచినఁబూజ ♦ యాచరింపమియును, బరదారగమనంబు ♦ గురుల కెదురు
సేఁతయు గ్రామంబు ♦ సెఱచుటయును వేద, విక్రయంబును రస♦విక్రయంబు
భృత్యఁ బ్రోవమియు న♦సత్కార్యపచారంబు, గహనదాహామునస్య♦కర్మకృతియుఁ

గీ. దనదుకర్మంబు విడుచుట♦యును వృథాపశుప్రహరణంబు మేదినీ♦సురులకిమిఁ
గొనుటయును శరణార్థిఁ జే♦కొనమి విప్రవధయుఁబాపంబులందురు♦బుధజనములు.
భారతము, శాంతి. ఆ 1 పద్య 168, 293.

చం. పయసనిపల్కులం బరులఁ♦ బల్కుట మర్మమువాటనాడుటల్
నరులకు నెగ్గుసేఁత కృప♦ణత్వ మశౌచము దేవదూషణం
బొరులధనంబుగొంట కృప♦నొందమి యల్ల కృతఘ్నభావమీ
నిరయముఁ బాసిపోయి ధర♦ణిం బ్రభవించినవారిచిహ్నముల్. 575
మార్కండేయపురాణము, ఆ 2 ప 120.

ఆ. అన్యదేవసేవ♦ యన్యకాంతాసక్తి, పరధనాపహృతియుఁ♦ బ్రాణిహింస
నలి నభక్ష్యభక్ష♦ణమున గమ్యాగమనములు నరుల కివియు♦ నరకగతులు. 576

సీ. అవియు నెల్లెంచేని♦ యఖిలేశు హరిఁబూజ, సేయకయొరుఁబూజ♦సేయుటయును
దనభార్యయుండంగ♦ మనమున నొరకాంతఁ, గోరుటయును లోభ♦గుణము గదిరి
లలిఁ బ్రతిగ్రహములు♦ పలుమాఱుఁ గొనుటయు, నవనిలోఁబగధనా♦హరణమయ్యెఁ
గ్రతుకర్మములఁ గాక♦ కణఁగి యేజీవికి, నెగ్గుసేయుట ప్రాణ♦హింస యయ్యె
ఆ. నుల్లిదెలికపిండి♦ ముల్లంగియును సేతి, బీఱ మునగకాయ♦ బిల్వఫలము
వఱులుతుంబి తెల్ల♦వంకాయ మధుమాంస, ములు నభక్ష్యకములు♦ ముదిత వినుము.
పద్మపురాణము, ఆ 11 ప 34-35.

సీ. బహిఃపడ్డద్విజునక♦ల్పుఁబాచితంబిడి, పసిఁడిక్రై తావాని♦ బంతిఁ గుడిచి
కలసి వణిక్పురో♦ధలతోడఁ బుణ్యాహ, ముల బియ్యములకునై♦ మొత్తులాడి
శశిరవిగ్రహజప♦స్నానాదికములెల్ల, దొరలవాకిండ్లకే♦ దొడ్డయిచ్చి
పచ్చిపాలితోల్బజ్జె♦ చు చ్చాలమెట్లింది, కొనఁ దాన యూరెల్లఁ♦ గుత్తపట్టి
గీ. దర్భపోటులఁ దినలేని♦ తఱులమైత్రి, నంటి పిత్రశేషము భుజించి♦యదియు నెడల
నక్కవాడలనరకూళ్లు♦ మెక్కి మీఁద, వీనిశేఖరమొకతులా♦ర్థ్యమొక్కొని. 578
ఆముక్తమాల్యద, ఆ 7 ప 5.

గీ. విహితధర్మంబుసేయక♦ విడుచుటియును, మానక విహితధర్మంబుఁ♦బూనుటయును
ననఁగ రెండు నధర్మంబు♦ లరసిచూడ, నవియె పాతకకర్మంబు♦ లరసిచూడ.579

గీ. బ్రాహ్మణులహింసయునుసురా♦పానరతియు, స్వర్ణచౌర్యంబుగురుదార♦సంగమంబు
తత్సమాగమమునుబ్రశ♦స్తంబులైన, యైమనునుమహోగ్రదురితంబు♦ లనఁగబరఁగు.

ఉ. ద్యూతము కైతవంబు పర♦దూషణముం గటుభాషణంబు ని
ష్ఠాపరాపకారమును♦ నీర్ష్య యసూయయును సూచకత్వమున్

భూతదయావిహీనతయుఁ ♦ బుణ్యముఁగాదనునాస్తికత్వమున్
బాతకమూలముల్ వికచ♦పంకజపత్రవిశాలలోచనా. 581

క. పరవనితాజనితాశయుఁ, బరకాంచనవంచనంబు ♦ పరికించినచోఁ
బరమోత్తరపాతకములు, పరిపూర్ణశశాంకనిభవి♦భాసురవదనా. 582

సీ. తలిదండ్రు) లధికవా♦ర్ధకవికారముల నొచ్చిన ననాదరమును ♦ జేయుటయును
నాచార్యునొద్ద వి♦ద్యాభ్యాస మొనరించి, మించి యాయన ధిక్క♦రించుటయును
దను నేలినట్టిభూ,ధవుని మంత్రిము విభేదించి వంచనముగాఁ♦వించుటయును
ననిమిత్తముగ నుత్త♦మాచారవతియైన, సతిఁ బరిత్యాగంబు ♦ సలుపుటయును
గీ. దగవులందునఁ బక్షపా♦తంబు కలిమి, కలిమి వేళల నిడలేని ♦ గడుసుఁదనము
కూటసాక్షిత్వమునసైన ♦ క్రూరవృత్తి, తరళలోచన యధికపా♦తకము లండ్రి.
గీ. అతిథి వాఁకటనలసి మ♦ధ్యాహ్నవేళ, యందుఁ దనయింటి కేతేర ♦ నన్న మిడక
యాదరింపక పరుషంబు ♦ లాడినట్టి, కిల్బిష మశేషపాతకా♦గ్రేసరంబు. 584
గీ. విప్రనిందయు గురునింద ♦ వేదనింద, యనఘసాధ్వీవినిందయు ♦ నాదిగాఁగఁ
గలవు కలవాఁడి మనుజలో♦కంబునందు, నెన్నఁగారాని దురితంబు♦లెన్నియైన.585

సీమంతినీకళ్యాణము, ఆ 2.

పుణ్యస్త్రీలు

సీ. ఇట్లు మాతలి యమ♦రేంద్రుని నడిగిన, ధర్మార్థకామముల్ ♦ ధర్మచరిత
వర్తనఁ జెల్లించు♦వారు వామాక్షులు, గోరఁగాఁ బగువారూప ♦ గుణసమృద్ధి
గలిగియు వర్జిత♦ కాము లయ్యెడువారు, విద్యాధనైశ్వర్య ♦ విమదగర్వ
విరహితు లగువారు ♦ విజితేంద్రియులు నిజ,దారతృప్తులుఁ దపో♦ధనము గాఢ
గీ. తత్పరతఁ గూర్చుసునులు స♦త్యవ్రతులును, బరమశౌచులు బహుకార్య♦పరతలేని
గూఢధర్మ్మలు సన్నా♦స్యవిదులును, దనకు నభివంద్య లగుటయ♦తండుసెప్పె.

భారతము, ఆను ఆ 8 పద్య 328.

సీ. సత్త్వమేమియులేని ♦ జగతీసురార్భకుఁ, జేపట్టియుపనీతుఁ ♦ జేసినతఁడు
ధనహీనుఁడైన యు♦త్తమవంశసంభవుఁ, జిరకృపామతిఁ బెండ్లిఁ♦జేసినతఁడు
వృత్తిహీన్యుండైన ♦ విప్రవర్యునకు సత్, క్షేత్రంబు దానంబు ♦ జేసినతఁడు
తీర్థంబులకు నేఁగు ♦ దీనమానవులకు, నేమైన సంబళం ♦ బిచ్చినతఁడు
గీ. చంపఁదెచ్చినప్రాణిఁ బ్ర♦సన్నబుద్ధిఁ, జంపకుండంగ సంతకు ♦ సలిపినతఁడు
చక్రహస్తుని వ్రతములు ♦ సలిపినతఁడు, వనజహితపుత్ర) నీపుర♦మునకు రాఁడు

సీ. సాధ్వసంబున రిపుల్ ♦ శరణంబు వేఁడిన, నభయదానం బిచ్చు ♦ నట్టివాఁడు
ఘర్మకాలమున గో♦గణమున కుదకంబు, చేఁగిపోయించిన ♦ శిష్టజనులు
దేవసద్మములు భూ♦దేవసద్మంబులు, జీర్ణత్వ ముడిపిన ♦ సిద్ధమతులు
తల్లిదండ్రుల నిరం♦తరము జరావేళ, నరసిపోషించిన ♦ యార్యహితులు
గీ. నృపతికడనుండి యార్తుర♦నిగ్రహంబు, శాంతమును నొందఁజేసిన♦సదయహృదయు
లంబురుహమిత్రపుత్రుని ♦ యాశ్యదికుక్షి, స్వప్నమునసైనఁగనుగొంటి♦సందియంబు.
క. గొడుగులును బాదరక్షలు, జడపాత్రలు వేసవులను ♦సద్ద్విజతతికిన్
గడుభక్తి దాన మొసఁగిన, బుడమిజనుల్ శారు నీదు♦పురమున కనఘా.
క. అనలముఖంబునఁ బతితో, జనినవధూమణులు సర్వ ♦ సంగత్యాగం
బొనరించినసంయములును, గన రెన్నఁడు నీపురంబుఁ ♦ గంజాప్తసుతా. 589
సీ. ప్రజవ్రేఁగుతోవఁ జ♦ప్పరము శీతలముగాఁ, గట్టించి యుదకంబు♦ వెట్టినతఁడు
పులికిలోఁబడి చలిం♦పుచునున్న చోట బె,బ్బులిఁదోలి ధేనువుఁ♦బ్రోచునతఁడు
దుర్భిక్షవేళలం♦దునఁ బట్టెఁ డన్నంబు, గృపఁబెట్టి యతిథి ర♦క్షించునతఁడు
కుంఠితంబైనచో ♦ గురుబుద్ధిమైకొని, ధృతివిచారంబు హ♦రించినతఁడు
గీ. నగ్నిభయమైనతటి నాల♦యంబు సొచ్చి,ద్రవ్యములతోడఁ బ్రాణుల♦దహనమునకుఁ
జిక్కకుండఁగఁ దెచ్చిన ♦ చిరయశుండు, చూడఁడెన్నండునీమోము♦సూర్యపుత్త్రి
సీ. పసులకై కుయిపోయి ♦ పరులశస్త్రములచే, ననిలోన సమసిన ♦ యట్టివాఁడు
పరుసదోఁచఁగనడ్డ ♦ పడియరాత్మ్రల బిట్టు, దెలిలించి వారిచేఁ ♦ దెగినవాఁడు
ద్విజులబాధింపఁగ ♦ వెలివకుండనివారి, బందికారులచేతఁ ♦ బడినవాఁడు
చెఱఁబట్టుకొనిపోవ ♦ నటికి భూపఁజఁగాచి, రిపులచేఁ గెడసిన ♦ విపులయశుఁడు
గీ. దళముమీఁదిగినచోటను ♦ భవునిపిఱుఁద, నిలిచి శత్రుల కెదురేఁగి♦నృపతి మెచ్చఁ
బోరి రణవీథిఁ దునిసిన ♦ పుణ్యయుతుఁడు, దినకరాత్మజ నీపురం♦బునకు రాఁడు
శా. ఆచంద్రార్కముగా మహోక్షితులు నె♦య్యంబారఁగానంది యీ
క్ష్మాచక్రంబున నిత్యకీర్తులఁ బ్రశ♦స్తంబొందుదాతల్ కళా
ప్రాచుర్యస్థితి శంకరాచ్యుతకథా♦భంగుల్ పరిబంధంబులన్
వాచాపాఠ్యి నొనర్చు సత్కవులు ని♦స్సర్జింతు రెక్కాలమున్. 592
సీ. కలకాలమును బరాం♦గనలఁ జెల్లెండ్రఁగా, నాత్మలో భావించు♦నాగ్నిహితులు
పరులయర్థములు స్వ♦ప్నంబులోనైనను, సంటగా నొల్లని ♦ యమలమతులు
మఱిచితప్పియును భ♦ర్మంబునందు దొఱఁగి, యన్యతంబు లాడని♦ఘనవివేకు
లఖిలజీవులయంసు ♦ ననుదినంబును గృపా,రసభావ మెడలని ♦ యసమసుక్షతు

గీ. లాశ్రితుల బంధుసర్గంబు♦గతిథిజనుల,నరసి సంరక్షణొనరించు ♦ నఘవిదూరు
లాత్మశుద్ధిఁ దనర్చు మ♦హానుభావు,లర్క-నందన నీపురి ♦ కరుగుదేమ. 593

కవిరాజు పనసలు నిమ్మలు మాదిఫలంబులు ♦ బొంటలముల్ వకుళంబులు గాం
చనములు నారికెళంబులు నీడలు ♦ జంపకముల్ సురపొన్నలు జం
దనములు దూల రసాల తమాల క♦దంబ సురంగము లందముగా
వనములు వెట్టిసధన్యులు నీదుని♦వాసముఁ గన్గొన రర్క-సుతా. 594

సీ. నైవేద్యములులేని ♦ డైవంబులకు నుప,హారముల్ గల్పించు ♦ నతఁ డొకండు
పగవానిరాజ్యంబు♦పై దండుచన్నచో, భూమిఁ గారింపని ♦ పుణ్యుఁ డొకఁడు
వ్యాధిచేఁ బలవించు♦వారి కౌషధ మిచ్చి, యారాట ముడిపిన ♦ యతఁ డొకండు
గోగణంబులలోన ♦ గోవు నొక్కటి నేర్చి, జన్నె చేసినధర్మ♦శాలి యొకఁడు

గీ. గ్రహణసంక్రాంతిముఖముఖ్య♦ కాలములను,పితరులకుఁబూజగావించు♦నతఁడొకండు
కన్నసొమ్మిందమనియిచ్చ ♦ ఘనుఁ డొకండు, కనఁడు నీవేలుపట్టణం♦బినతనూజ.

సీ. చెలమనీరున నదీ♦జలములండైన స్నా,నంబు మాఘమునం దొ♦నర్చినతఁడు
సంతతంబును విశే♦షము పదార్థమునిజా,చార్యసద్మమునకు ♦ జరిపినతఁడు
స్థితిఁ దప్పి యరుగుదెం♦చినభూవిభునిఁదొంటి,స్థితి దృష్టంబుగఁబ్రతి♦ష్ఠించినతఁడు
కాశి గయా ప్రయా♦గల ముఖ్యమగునట్టి, మహిమ సుంకంబులు ♦ మాన్పినతఁడు

గీ. నమరనొకచేయి తగినప్ర♦యత్న మలర, నిజగృహంబున ధారుణీ♦నిర్జరునకు
శయన మర్పించినటుపంటి ♦ సజ్జనుండు, చూడఁ డెన్నండు నీమోము♦సూర్యపుత్త్రి

క. చెఱువులు గట్టినపుణ్యులు, దటుపక ధాన్యమ్ములమ్మ ♦ ధన్యులు పృజలన్
చెఱవిడిపించినసుకృతులు, నెటి నర్క-తనూజ రారు ♦ నీపురమునకున్. 591

మత్త. తాళవృంతములాతపత్రవి♦తానముల్ ధ్వజచామరాం
దోళికల్ రథదర్పణంబులు ♦ తూర్యతల్పచయంబు హే
మాళియల్ బహువస్త్రభూషణ ♦ గంధముల్ హరికర్పణం
బోలిచేసినవారు నిర్ధన ♦ నొల్లకుండుదు రర్క-జా. 598

రుక్మాంగదచరిత్రము, ఆ 2.

క. ధర్మంబు సేయ నేర్చిన, నిర్మలమతు లెల్ల విబుధ♦నికరము పొగడన్
భర్మమయాంబరధరులై, శర్మస్థితిఁ జనుదు రెపుడు ♦ శమనుని పురికిన్. 599

ఉ. అన్నము పెట్టువారలకృ♦తాన్నముదించు జలంబు దప్పికిం
గన్నుసహోపుహుల్మ ఱుఁగఁ ♦ గాచిన యావులపాలు బ్రాపుచన్

వెన్నయుఁ దేనెయున్ ఘృతము♦వెచ్చ మొనర్చు నరు ల్సుధారసం
బున్నతి గ్రోలుచుం జనుదు♦రుగ్రకరాత్మజుఁ డున్నచోటికిన్. 600

సీ. హాయగజమందిర ♦ యానంబు లొసఁగెడి, నరులెల్ల మణివిమా♦నంబు లెక్కి-
జయఫలపుష్పకృ♦ష్ణాజినభూదాన,కర్తలుప్రమదంబు ♦ గడలుకొనఁగ
వస్త్రదాతలు హేమ♦వసనము ల్భరియించి, దీపము ల్దివటీలు ♦ దేజరిల్ల
శాకప్రదులుపాయ♦సంబు భుజించుచు, గోత్యాగనిపుణులు ♦ కోర్కి లలర

ఆ. సర్వభూతకరుణ ♦ సల్పెడువారలు, విద్యనేర్పఁ జాలు♦విమలచరితులు
సకలదివిజపతులు ♦ సన్నుతు ల్సేయంగ, యమునిపురికిఁ జనుదు ♦ రవనినాథ. 601

గీ. అనుదినంబుఁ బురాణము♦ల్వినెడువారు, చనుపువారలు పూర్ణిమా♦చంద్రధవళ
దివ్యయానంబు లెక్కి♦యు ♦ దీప్యమాను,లగుచుఁ గైకొండ్రు వైవస్వ♦తాంకతిలము

క. కలియుగమునను బురాణం,బులు చదివిన విన్న జనులు ♦ పుత్త్రులుపౌత్త్రుల్
వెలయుఁగ నిహసౌఖ్యంబుల, బలసి తుదిం జేరువారు ♦ పరమపదంబున్. 603

క. తనకైన నొరులకొఱకై,నను బుణ్యకథల్ వచించు ♦ నరుఁ డధికసుఖం
బునఁ బొందు దేవలోకము, మునిదివిజస్తుతులు దిశల♦ వ్రేయుచు నుండన్. 604

ఉ. కొందఱు దేవత ల్వ్యాగడఁ ♦ గొందఱు దివ్యవిమానయానులై
కొందఱు వారణోష్ట్రహయ ♦ ఘోటకబృందము నెక్కి♦యాడుచున్
గొందఱు దివ్యవస్త్రసుమ ♦ సోమణిగంధము లొప్పఁ దాల్చి♦యున్
బొందుదురాయుమాలము మ ♦ పూర్వసుఖంబునఁ బుణ్యవర్తనుల్. 605

ఆ. నిత్యదానపరులు ♦ నెమ్మితోఁ బాదోద,కంబుఁ గొనుచు విప్ర♦గణము పూజ
సలుప నమరసిద్ధ♦సాధ్యులు నుతియింప, నాటుకొందు రెపుడు ♦ వాపురమున. 606

క. ఈరీతినిఁ బుణ్యాత్ములు, నేరుదు రంతకపురంబు ♦ సిద్ధం బెపుడున్
ధారుణి ధర్మమె చెలికాఁ, డారయ నిహపరము లొసఁగ ♦ నదియే చాలున్. 607

సీ. స్నానభోజనహోమ ♦ జపదేవపూజాద్య,సరముల మౌనంబు ♦ సలుపువారు
జనసిజనకతీర్థ ♦ పారరక్తుకులగు, శివవిష్ణువుల భ క్తి♦సేయువారు
వేదశాస్త్రంబులు ♦ వివిధపురాణేతి,హాసంబు లర్థంబు ♦ లరయువారు
మనములఁ జెయ్వుల ♦ మాటల నొరులకుఁ, గొంచక హిత మూచ♦రించువారు

గీ. నఖిలజనములయెడ సము♦లైనవారు, పరధనాంగనలకు నాస♦పడనివారు
సత్యవాక్యంబువర్తముగా♦జరపువారు,బ్రహ్మలోకంబుఁగాంతురు♦బ్రాహ్మణేంద్ర.

శేషధర్మము, ఆ తి.

క. విడితేంద్రియులై మనుజులు, నిజముగ వర్ణాశ్రమములు ♦ నిలిపినవారల్
సుజనత్వంబున నెప్పుడు, నబలోకము నాశ్రయించుఁ ♦ రానందమునన్. 609

క. ఇష్టాపూర్తరతుఁనను వి,శిష్టమతిం బంచయజ్ఞ ♦ సేవకులును ను
త్కృష్టదయాత్ములు నతివి,స్పష్టయమాలయముఁ జూడఁ ♦ జన రెన్నఁటికిన్. 610

సీ. విషయనివృత్తులు ♦ వేదవాదులు నగ్ని, పూజారతులు నాక♦మున వసింతు
రరులుదాఁకినశూర♦లై మృతులగువార, లర్కమండలభేదు ♦ లగుదు రెపుడు
భువిననాథాంగనా ♦ భూసురార్థముగాఁగఁ, బ్రాణము విడిచిన ♦ భవ్యమతులు
బంధుల వృద్ధుల ♦ బాలురదారిద్ర్య,యుతుల రక్షించిన ♦ యుత్తములును
గీ. దివ్యలోకంబుఁ గాంతురు ♦ తివిరి గోవుఁ, బంకమునబ్రాహ్మణునిరోగ♦ పంకమునను
మునుఁగకుండంగఁ గాచిన ♦ యనఘు లశ్వ,మేధలోకంబుఁ గాంతు ర♦మేయచరిత.

క. గోవుల నడువక యొక్కక, సేవించుచు నీరుపూరి ♦ చెచ్చెరనిడి సం
భావనచేసినపుణ్యులు, వావిరి గోలోకసన్ని♦వానులు సుమ్మా. 612

ఆ. ప్రాణిసమితి కెల్లఁ ♦ ప్రాణంబు లుదకంబు, లందయుండుఁ గాన ♦ నచటనచటి
నుదక దాన మిడిన ♦ యుత్తములకుఁ బ్రాణ,దానఫలము లొందు ♦ ధర్మచరిత. 613

సీ. ఏపుణ్యుఁ డొనరించు ♦ కూపవాపీతటా,కంబుల నెంతజ♦లంబు నిల్చు
నెన్ని జీవులుద్రావు ♦ నన్ని వేలేఁడులు, నమరలోకప్రాప్తుఁ♦డగు నతండు
జలములులేనిచోఁ ♦ జలిపంది రిడుపుణ్య, లక్షయలోకము♦నందు నెపుడు
నశ్వత్థ బిల్వ నిం♦భామలక కపిత్థ,వటతింత్రిణీ కామ్ర ♦ విటపితతులు
గీ. భువిఁ బ్రతిష్ఠలు చేసిన ♦ పుణ్యుఁ డెపుడు, నరకగోళంబుఁజూడక ♦ నాకమెందు
మూలఫలపుష్పపత్రాది♦లోలి నిచ్చు, తరువు లెల్లపుడును బుణ్య♦తమము లగుట.

క. జితరోషు లమరలోక, స్థితినుండి ధరిత్రిఁ బుట్టి ♦ శ్రీమంతులునై
పితృజనము ప్రీణజన, రతులై యమపురముదిక్కు♦రారెన్నఁటికిన్. 615

ఆ. తండ్రికంటె నధిక♦తములుగా గురువులఁ, బూజసేయునట్టి ♦ పుణ్యమతులు
బ్రహ్మలోకమునను ♦ బ్రహ్మసన్నిధినున్క, సకలవేదశాస్త్ర♦సమ్మతంబు. 616

పద్మపురాణము, ఆ 2 ప 65, 105.

సీ. పరదారపరధనా♦హరణవైముఖ్యంబు, వశవర్తిగావించు ♦ వారు దక్కఁ
బరగుణపరమాణు ♦ పర్వతకరణంబు, వ్రీతముగాఁ బాటించు ♦ వారు దక్కఁ
బరుఁడైనఁ గొడుకైన ♦ మరియాదచెడ సమ,త్వమున శిక్షయొనర్చు ♦ వారుదక్కఁ
బరమసంపదలనా♦పద్వేళ సత్యంబు, వదలక భాషించు ♦ వారు దక్క

గీ. దూరమగుకోర్కిఁ గోరని♦వారు దక్కిఁ, గ్రూరకర్మంబు లుడివోవు♦వారుదక్కిఁ
బూరుషార్థపరతఁ గ్రాలు♦వారు దక్కిఁ, దక్కువారెల్ల భవవహ్నిఁ♦దక్కువారు.
పాండురంగమాహాత్మ్యము, ఆ 4 ప 279.

సీ. బయలసంరంభి లో♦పల నసంరంభివై, కార్యతంత్రింబులు ♦ గడపెనేని
సఫలప్రయత్నంబు ♦ విఫలప్రయత్నంబుఁ, దనకుఁ దుల్యంబుగాఁ ♦ దలఁచెనేని
ననివార్యమై కర్మ♦మునవచ్చు సుఖము వర్జించిన యట్లుభో♦గించెనేని
సౌఖ్యంబు దుఃఖంబు ♦ సంప్రాప్తమైనచో, నుబ్బ క్రుక్కలు లేక♦యుండెనేని
గీ. జీవపరమేశ్వరైక్యస♦చ్చిత్సుఖాను,భూతి నిస్సంశయాత్మఁడై ♦ పొలిచెనేని
నతఁడు ప్రారబ్ధమున వ్యవ♦హారియైన, ముక్తిసామ్రాజ్యపట్టాభి♦షిక్తుఁ డగును. 618
కవిరాజమనోరంజనము, ఆ 1.

పాపాత్ములు

సీ. సత్రంబు సాలయుఁ ♦ జలిపందిరియు రచ్చకొట్టము ప్రవ్చట ♦ గురుజనముల
నిందించు టాగమ♦నింద దదీయవిక్రయవిధి దద్విలే♦ఖనము గొండి
యము సంధిభేదన ♦ మన్యకరోగ్మపజీవన మకృతజ్ఞత ♦ వాసదార
వృత్తిమంత్రసుశాస్త్ర♦విధ్వంసనము మద,లోల నసాధను ♦ బాల వృద్ధఁ
గీ. దాపసిని భీతవంచనఁ ♦ దలరఁ జేయు, టతిథిపుత్రభృత్యులకు నా♦హారకలన
మాచరింపకకుడుచుట ♦ యార్యకోటి, నిరయహేతువులుగఁ జెప్పు ♦ నృపవరేణ్య.
సీ. విషశస్త్రకేశముల్ ♦ వికీయించుట శస్త్రములచేత కన్యాజ♦నులను విప్ర
తతిని గోగణమును ♦ దటిసిపోవుట యుపాధ్యాయు సభక్తికుం♦డైనభృత్య
విడుపుమార్గముఁగ్రంప♦నడిచి కొయ్యలు ప్రోతి, చెఱిచుటనరకంబు ♦ సేయునంద్రు
నేరమి లేకయు ♦ నెప మిడి యర్థంబుఁ,గొనురాజుఁ బ్రజరకు ♦ వినికి గలిగి
గీ. యాచరింపనివిభుఁడును ♦ నప్పనంబు, పలుకుబడి దప్పికొనియెడు ♦ పతియు గోవు
ముక్కుఁ గుట్టెడువాడుఁ ద♦న్మిత్రఘాతి,యగునతండు సధోగతి ♦ కరుగువారు
క. కొలుచపహరించుసన్నరుఁ,డెలుకయుఁ బండియును నైన ♦ యీదుర్జనసం
బులఁ బొందు నంతఁ బాపము, వొలియక యాతనికిఁ గుక్క♦పుట్టువుఁ గల్గున్.
క. పరదారగమనదోషము, వరుసన వృకకంకగృధ్ర♦పలిముఖశవభు
క్తిరతంబు లైనభవములఁ, బొరయించుం గృమియుఁగాఁగఁ ♦ బుట్టించుఁ దుదిన్.
వీ. తనయ నొకర్కని కిచ్చి ♦ మనసు మరలఁ బడి, యన్యున కిచ్చిన ♦ యట్టివాఁడు
కృమి యగు దేవతా♦ద్యము సేసి పుటి పైత్యకంబు సేయుక భోజ♦నంబు సేయు

నతఁడు కాకం బగు♦నన్నఁ నిట్టినఁ గాంచ,మై పుట్టు బ్రహ్మకు♦లాభిజాతఁ
గవసి భూమ్రిఁడు నర♦కపుగుంటపు ర్వగు, నంతకుకింకరు♦లంటుఁ బట్టి
గీ. కట్టి కొనిపోయికోసియుఁ♦గాల్చియునుగృతఘ్ను నుగ్రకంటకసము♦దయముమోఁద
గ్రందనదిమియుసుతీయుసు;♦ఖములఁబెట్టు, తెఱఁగు లెన్ని యన్ని ంటను♦బఱుతురధిప.
క. ధనవాంఛ నిరాయుష్కుఁ జంపిన గాడిద మొదలుగాఁగఁ ♦ బెక్కులు తిర్య
గ్జననంబులఁ బొందును శ,స్త్రనిహతిఁ దోడ్తోడ మరణ♦దశ వాటిల్లున్. 624
ఆ. ఆఁడుదానిఁ జంపి ♦ నతఁ డేకవింశతి, భూమ్యనరకవాస♦ముఁఖ మొందు
నన్నదధిపమోష్ణ♦తాపూపహరణముల్, సుక్షికాదికీట ♦ మయత సేర్చు. 625
ఆ. ఫలము నినుము వెండిఁ ♦ బసిఁడి మ్రుచ్చిలికొన్నఁ, గ్రోఁతివాయసంబు♦గ్రుప్పనీచ
కృమియు నగు సదంబ♦రము హరించిన శశ,జనన మొందు నరుఁడు ♦ మనుజనాథ.
గీ. నమ్మి యిల్లడ వెట్టిన ♦ సొమ్ము గొనిన, మోమ లోనగునీచపు♦మోనులందుఁ
బుట్టు గంధవస్తువులుగొ♦న్నట్టివాఁడు,వినుమునుఁబుట్టువునఁజుంచు♦తనమునొందు.
గీ. వనిత లీ పాపములు నేసి ♦ వాని వాని, పత్నులై జనియింతురు ♦ పాపభీతిఁ
దెరువు దప్పక నడచిన ♦ నరులు సౌఖ్య, మందుదురు రెండులోకంబు♦లందు నధిప.
చ. పరుసనిపల్కు– బొంకు లగు♦పల్కులు నన్యధనాభిలాషముం
బరవనితావిలోలతయు ♦ బాంధవసజ్జనవిప్రియంబు మ
త్సరితులతోడిమైత్రియును ♦ సంతతధర్మరతాభ్యసూయయుల
గరినిభయాన ఘోరనర♦కంబున కేఁగెడివారిచిహ్నముల్. 629
భారతము, ఆను. ఆ 2, 4, 5, ప 61, 62, 261–268, 220.

సీ. పరనిందకుండును ♦ బరుష వాక్యుండును, యమలోకదుఃఖార్త ♦లగుదు రెపుడు
వారు చేసినతపో♦వ్రతతీర్థదానంబు, లన్నియు విఫలంబు♦లై నశించు
ధరఁ గృతఘ్నుఁడు సేయు♦దానధర్మంబులు, నష్టంబులై వాఁడు♦నరకమునకుఁ
బోవుఁ దీర్థములాఁడు ♦ పుణ్యుండు నశేనవ,ర్జనుఁడును నింద్రియ♦సమితి నోర్చు
గీ. నతఁడు చూడంగనొల్లఁ డ♦య్యమునిపురము, తీర్థసేవఁ గావించి వ♦ర్తించునతఁడు
కడఁగి లోభంబునను బ్రతి♦గ్రహముఁ గొనిన,యతని తీర్థంబు నిష్ఫల♦మనిరెమునులు
మార్కండేయపురాణము.

సీ. విప్రాలయములందు ♦ విడినట్టిగానుండు, వానికుంటిలలోన ♦ వై వలేదు
విప్రు నిందించంగ ♦ వినువాని చెవులందు, కటుకునారసములు ♦ బఱపలేదు
విప్రుపై నలిగి యు♦వ్యక్తిఁ ద్రిట్టినవాని, జిహ్వ మంగలకత్తిఁ ♦ జీఱలేదు
విప్రుసొమ్ము భుజించు ♦ పృజిసాత్మ్యనువర్తంబు, కటుకుటింపఁబుఁ♦దము లేదు

గీ. విప్రతతిపూఁద నధికార♦వృత్తిఁ దిరుగు, నధము నసిపత్త్రివసధార♦యుంత్రతప్త
వాలుకాకుంభశిబిరార♦పములఁ ద్రోచి, భీకరంబైన బాధలఁ♦బెట్టలేదు. 631

క. దేవాధికారులను భా,ర్యావర్జితులను సురాల♦యంబున సురతం
బావర్తించినహీనుల, పావకగుండములలేదు ♦ పడఁద్రోయంగన్. 632

చ. అన్నతము లాడినట్టియధ♦మాధమునాలుకఁ గోసివేయలే
దని శరణన్నఁ గావని దు♦రాత్ముల నిప్పులయేటిలోపలన్
మునుఁగఁగఁ ద్రోయలేదు ఋణ♦ముంగొని పెట్టకపాయఁద్రోచుదు
ర్జనుఁ బరివెంట్లుచుట్టి పయ♦మంబునఁ గాల్వఁగలేదు వీథులన్. 633

క. రెట్టికిమిగులఁగ ఋణధన, మిట్టలమునఁ గొన్నపాప♦హృదయునిఁ బ్రేలం
గట్టివడినినుపగుదియలఁ, బెట్టిపివఁగ మోఁదలేదు ♦ పేర్చినకినుకన్. 634

క. కొండినిమేను ప్రాఁగుచు, నుండినతైలంబులోన ♦ నుడికింపఁగలే
దెండఁబడఁ దిగిచికండలు, ఖండింపఁగలేదు దేవ♦కనకాపహరున్. 635

క. గోవిప్రస్త్రీహత్యలు, గావించినఖలులబ్రహ్మ♦కల్పంబులు నా
నావిధనరకశతఁబుల,లోవడిప్రేయంగలే దల♦లుక నిగుడంగన్. 636

క. విందనుచుఁ బిల్చిమానవు,లం దునిమినపాపకర్మ♦లను బరదాగా
నిందితులఁ దప్తవాలుక,లందీడ్వఁగలేదు కన్ను♦లను జల మొలుకన్. 637

సీ. పరిధాన మంది భూ♦పతికార్యతతిఁ గాని, సేయునజ్ఞనిపొట్ట♦చింపలేదు
పతిసొమ్ముఁదిని యన్య♦పతికి లోఁజేయిచ్చు, కలుషచిత్తునివన్నిఁ♦ గడుఁగలేదు
బహుమానపాత్రుఁడై ♦ పతిభూమి యహితభూ,పతికిచ్చుద్రోహంగూ♦ల్వంగలేదు
పతినిల్చినట్టివో ♦ బల్మినుండఁగనొంటి, వచ్చినఖలుఁ ద్రుంచి♦వైవలేదు

గీ. పతికి మాటాడి పతిమాట ♦ భక్తితోడఁ, జేయనొల్లని తులువని♦ర్జింపలేదు
ప్రజలతోఁ గూడి పతిసొమ్ము ♦ పరఁగఁబంచి, కుడుచునధములతలదెగఁ♦గొట్టలేదు.

క. భూవరుదుర్గమునకునై, చావక పగతురకు నిచ్చి ♦ సన్మానముతో
జీవించునధమునురమున, గ్రావం బెత్తంగలేదు ♦ కల్పాంతఁబుల్. 639

క. పతికవసరమగుచోటను, పతిముందఱ నిలువలేక ♦ పాటినభటులన్
చితిఁ గాల్వలేదు భగ్న,వ్రతుఁ దోడుఁగలేదు ముళ్ళ♦రాసులమోదన్. 640

ఉ. చేసినధర్మముల్ హృదయ♦సీమల సిగ్గొకయింతలేక యు
ల్లాసముతోడఁ జెప్పుకొను ♦ లక్షణశూన్యులనోళ్లు గాలఁగా
సీసము వోయలేదు సర♦సీరుహసేత్రులఁ బర్వతాగ్రులం
డాసినహీనులం ఘృతఘ♦టంబుల ద్రోవఁగలేదు నిర్దయన్. 641

క. వెఱవక బ్రాహ్మణాంతలఁ, జెఱవట్టినక్రూరమతులఁ ♦ జిత్తజుకేళిం
జెఱిచినదారుణకర్మ్మలఁ, గొఱతల వేయంగలేము ♦ గురుశౌర్యమునన్. 642

క. ధర్మ్మంబు తప్పఁ జెప్పిన, దుర్మ్మార్గుల నెరయఁ గట్టి ♦ త్రోయఁగాలే
దర్మ్మిలి సేయక శంబర,నిర్మ్మక్తంబై నకూప ♦ నివహములందున్. 643

చ. మగని మొఱంగి యన్యుఁగు ♦ మానవుతో రతిసల్పుచుండు న
మ్మగువశరీరయష్టిఁగల ♦ మాంసము చెండఁగలేదు సోదరుం
బగగొని రాజ్యలోభమునఁ ♦ బట్టి వధించినదుష్టకర్మ్మనిన్
భగభగమండుమంటలకుఁ ♦ బట్టి కమర్పఁగలేదు పద్మజా. 644

క. జనపతిచే దుర్దానముఁ, గొని ధర్మ్మవ్యయముసేయఁ ♦ గొలుపనిలోభా
త్మ్మనిఁ గ్రిమికూపములోపల, నునుపంగాలేదు బాధ ♦ నొరలుచునుండన్. 645

సీ. అసిపత్త్రవనముల ♦ యందుఁ ద్రోయఁగలేదు, విలపింపఁగన్యకా ♦ విక్రయులను
దారుయంత్రముల నం ♦ దందఁ ద్రిప్పఁగలేదు, దామణక్రియగురు ♦ తల్పగులను
కూటశాల్మలులందుఁ ♦ గుదియఁ గట్టఁగలేదు, పాటిదప్పిన ధరా ♦ పాలకులను
కాలసూత్రముల వీఁ ♦ కగుదింపఁగాలేదు, పటుశక్తివిశ్వాస ♦ పాతకులను

గీ. వహ్నికుండంబులను బడ ♦ వైవలేదు, తల్లడం బంద్రఁగా గృహ ♦ దాహకులను
బెబ్బులులచేత వడిఁ గఱ ♦ పింపలేదు, గరళ మన్నంబులోనిడ్డ ♦ కష్టమతుల. 646

గీ. పంక్తిభేదంబొనర్చిన ♦ పాపినోర, నివ్వు లిడలేదు. లేదవ ♦ నీసుపర్వాఁ
దల్లిఁ జెల్లెలి గోవును ♦ దన్నినట్టి, క్రిందుచరణంబు లలుకఖం ♦ డించివైవ. 647

చ. వదలకతీవ్రదాహమున ♦ వారికినై పఱితెంచుచోటన
య్యుదకసమీపభూమి నురు ♦ లొడ్డి మృగంబులఁ బట్టి చంపుదు
ర్మ్మదులను దప్పి నాఁకటిను ♦ మూడఁగ నెండలఁ గాల్చుసేతులున్
గుదియఁగఁ గట్టి త్రోయనొనఁ ♦ గూడ దదేమి త్రిలోకవందితా. 648

క. ఉపకారము నుఱి నిసపా,పపుసగుఁ దలక్రిందుగాఁగ ♦ బహుపాప్తసపా
దపశాఖవ్రేలఁగట్టఁగ, నిపుడేమియు దొరకకున్న ♦ దింద్రాదినుతా. 649

క. హరిపాదభక్తులై యీ,శ్వరనిందయు శంభుచరణ ♦ సంసేవకులై
హరినిందయుఁ గావించిన, దురితాత్మ్మలలేదు దప్పి ♦ తోఁ గృశియింపన్. 650

క. ఫలవృక్షంబులు నటికిన, ఫలులఁదటాకములు వగులఁ ♦ గాఁజేసినదు
ష్టుల గిరిశృంగంబుల నిడి, దొలువంగాలేదు దప్పి ♦ తోఁ గృశియింపన్. 651

క. ప్రభునొద్దనుండి సుజనుల, యభిమానముఁ బూలనాడి ♦ యధిపతియిడు న
య్యభిపతిములు దప్పించిన, త్రిభువనకంటకులలేదు ♦ త్రిస్తోలువంగన్. 652

ఉ. అన్నము వేదమున్ వెలకు ♦ నమ్మినయజ్ఞుల నోరఁ గ్రొత్తరా
సున్నము విష్ణయుం బలిమిఁ ♦ జొస్పఁగ లేవరిగాసు విపుర్తిచేఁ
గొన్నవివేకశూన్యులను ♦ గొఱ్ఱులఁ బెట్టఁగలేదు గోష్ఠముల్
దున్నినదోపి మేను బలు♦మూటులు పుచ్చఁగలేదు ముప్పిరిన్. 658

గీ. ఆవులను బండెగొన దొడ్డి♦నాఁగి నీరు, గసవు నిడనిజనంబుఁగ♦ల్గానుగలను
జదుపఁగాలేదు లేదుకుం♦చమును చూము, బాటిసేయనివానిఁగుం♦పటులఁ గాల్వ.

క. అగ్రజునిపెండ్లిసేయక, వ్యగ్రితఁ దా మున్నఁ బరిణ♦యమ్మునొందినదు
ష్టాగ్నిసయ వీడ్వఁగలే, దాగ్రహ మెుదవంగఁ గర్క♦శావలిమీఁదన్. 655

చ. ఒకనిమిషార్ధదుఃఖమున♦కోర్చి నిజేశునితోడఁ గూడి పా
యక యనలార్చ్చలందెగి మ♦హావిభవంబున స్వర్గభోగమెుం
దక పతిఁ జాసి ప్రాణములు ♦ నమ్మిచరించువితంతుఁ బట్టి పా
వకనిబిడోగ్రకుండముల ♦ వైవఁగలేదు సహస్రివర్ష ముల్. 656

ఉ. దేవరతోటఁ బుష్పములు ♦ దెచ్చి శిరంబునఁ దాల్చుకొన్న పా
పావహుఁ గూటశాల్మలుల♦యందులఁ బాకఁగఁ ద్రోయలేదు చో
రావలి నేలి విత్తము న♦హర్నిశమున్ హరియించుకూరులన్
వావిరి నంధకూపముల♦వైవఁగలేదు మహాగ్రిహంబునన్. 657

సీ. పరభామ నభిలాష♦పడి వీక్షించిన, దుర్మార్గకనుదోయిఁ ♦ దొలువలేదు
పరకళత్రముచేయి♦వట్టినపాపాత్మ,కరముఁ గాకులగాళ్లఁ ♦ గఱపలేదు
పరసతివదనచుం♦బన మెుసర్చినదుష్ట, తాత్మవక్త్రమునఁ గొ♦ఱ్ఱిదమలేదు
పరునియిల్లాలిలోఁ♦బడఁ గొఁగిలించిన, తులువచేహంబు తి♦త్తోలువలేదు

గీ. పరపయోఘహాముఖికుచప్రాంతములను, నఖము డిగిచినఖలునిప్రే♦ల్న ఱుకలేదు
పరవధూమణిఁ బొందిన ♦ భాగ్యహీనుఁ, గోశ మసిధార మెుదలరిటఁ ♦ గోయలేదు

క. ఋతుమతియైయుండినకుల,సతిఁ గవయక వేఱె యొండు ♦ జలజాననతో
రతిసల్పిన భూర్ణిఘ్న,వ్రితుఁ జెఱిఁబడఁ ద్రోయలేదు ♦ ప్రక్కలు వాఱన్. 659

క. ధరణీసురవృత్తులు దమ,పరిధానము కొఱకు నడ్డ♦పాటొనరుచున
ద్దురితాత్మలఁ దోర్ణియఁగలే,దిరువదియొకనరకముల న♦నేకాబ్దంబుల్. 660

చ. జనకునిఁ దల్లి నగ్రిజుఁ బ్ర♦సన్నులఁ జేయక హీనవృత్తిఁ గ
న్నొనినమహాపరాధితల♦గొడ్డట ప్రక్కలుపాపలేదు తే
దనవరతంబు వల్లభుని ♦ నప్రియభాషలఁ దూలనాడుదు
ర్వ్యనితముఖంబుఁ గాల్చి కర♦వాలునమాంసముచెండివేయఁగన్. 661

క. గురునిందాపరులదినా,సురతవరాయణుల శునక♦సూకరరక్షో
పరుల ననిపత్త్రిగహనాం,తరములవడిఁ(దోయలేదు♦ తామరసభవా. 662

ఉత్సాహ. నదులలోఁ దటాకముల వ♦నంబులందు దేవతా
సదనకూపగోష్ఠిలకు♦ శస్థలంబులందు దు
ర్మదమునన్ మలంబునిడిన♦మానుషాధముల భయం
బొదవఁ గదలఁ దలలమెదడు♦ లొలుక నడువలే దొగిన్. 663

క. కాలినయమ్మిలఁ జిల్లల, కోలలవిషయుక్తమైన♦ గురుశరములచే
వాలముఁజేసినక్రూరులఁ, బేర్చింపఁగలేద యిరుప♦పెనములనిండన్. 664

గీ. అశుచియైయుండి గోవిప్ర♦హవ్యవహుల, నంటుకొనుఖలుకరముల♦నట్లు సూర్య
చంద్రతారలఁ గనుగొన్న♦జడునికన్ను,లనలములఁ గాల్వలేదు భా♦షాధినాథ. 665

క. కలకొలఁదిశ్రాద్ధకాలంబులఁ బిల్వజీవతలభక్తిఁ♦బూజింపనిక
ర్మిలఁగాలపాశమందునఁ, బొలియఁగ నునుపంగలేదు♦భువనశరణ్యా. 666

క. అమవసలనేరుపూన్చిన,గుమతులఁ దద్వ్యాసరమునఁ♦క్రూరతఁ దరువుల్
సమయించినయవివేకులఁ, గమలోద్భవ దోర్చియలేదు♦ గరళములందున్. 667

క. తనపెనుకభీతిఁ బొందిన, జనునిన్ రక్షింపలేక♦ శాత్రివునకు న
ప్పనజేసినయపరాధముఁ, గనియులుగాఁ గోయలేదు♦ కరపత్త్రిములన్ 668

ఉ. శ్వానము కోడిఁ బేసి వ్యభి♦చారి నవామకు నూరబంది ము
ష్టైనసతిన్ సురాపుని ని♦ర్వ్యయదూష నశౌచ మూతకున్
బీనుఁగు నెల్క గార్దభముఁ♦ బిల్లిని సూకరి వంటినప్పుడే
స్నానము సేయఁడాఖలు న♦ర్హ్రముఁ దోర్చియఁగలేదు నగ్నులన్. 669

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 7, 45.

క. పట్టుదురు కొఱివులను వడిఁ, బెట్టుదు రసిపత్త్రికలను♦ బెనుమంటులయం
దొట్టుదు రొడళ్లు నలియన్, మట్టుదు రప్పాపచిత్తు♦ మత్తుం బెలుచన్. 670

ఉ. ముంతురు తప్తతోయముల♦ మొత్తుదు రుగ్రగదాసిధారలం
ద్రెంతురు పొట్టక్రేవులు వ♦ధింతురు మోఁద నిభేంద్రపంక్తి లో
ప్పింతురు ఘోరభంగిఁ గలు♦పింతురు పాములచేత బిట్టు ద్రొ
బ్బింతురు మోఁద గుండ్లు దిని♦పింతురు దేహముఁ గోసి కండలన్. 671

సీ. ఎకసక్కెమునకైన♦నిందిరారమణునిఁ, బలుకంగ లేనిదు♦ర్భాషితులను
గలలోన నైన శ్రీ♦కాంతునిసత్పాద, కమలముల్ సూడని♦కర్మరతుల

నవ్వుచు నైనఁ గృష్ణప్రశంసకుఁ జెవిఁ, దార్వనేరని దుష్కథాప్రవణుల
యాత్రోత్సవంబుల • నైన నీశునిగుడి, త్రోవఁ ద్రొక్కఁగలేని • దుష్పదులను
ఆ. బరమభాగవతుల • పాదధూళి సమస్త,తీర్థసార మనుచుఁ • దెలియలేని
వారి వారి వారి • వారిఁ జేరినవారిఁ, దొలుతఁగట్టి తెండు • దూతలార. 672

ఆ. ఎల్లపాపములకు • ని ల్లైన యింటిలో, బద్ధతృష్ణులగుచు • బుద్ధిదలఁగి
పరమహంసకులము • గురిదప్పి వర్తించు, ధూర్తజనులఁదెండు • దూతలార. 673

ఆ. అరయఁ దనదు జిహ్వ • హరిపేరు నుడువదు, చిత్తమతనిపాద • చింతఁ జనదు
తలఁపఁ దమకు ముక్తి • తంగేటిజు న్నొకో, సకలవిష్ణుభక్త • లకును బోలె. 674

భాగవతము, స్కం 3, 6 ప 985, 86, 189, 90.

సీ. అగ్నిముఖంబున • నలమివేల్వనివారు, హరిపూజసేయని • యట్టినారు
నాత్మవిద్యాహీను • లగువారుఁ గుహకులుఁ, బరపీడకులును బా • పవ్యసనులు
బాలవృద్ధార్తవి • ప్రస్త్రీలయందుల, దయలేనివారును • దహనవిధులఁ
గూటసాక్షులుఁ గాల • కూటదాయకులును, గ్రామయాజకులును • గంటకులును
గీ. దల్లిదండ్రులఁ బత్నులఁ • దనయపుత్రిజల, విడిచిపోయెడువారును • వేదవిక్ర
యమున మెలఁగెడువారును • నశేనమొగన,కమ్మ్రికొనియెడువారున • వనిమతీయుఁ.

పద్మపురాణము, ఉత్తర. ఆ 4 ప 28, 78.

ఆ. వినుము పక్షపాత • మునఁ గూటసాక్షులఁ, గూడి బుధుల కియ్య • కోలుగాని
తగవు జెప్పి సూన్య • తము దప్పి వర్తించు,వాఁడు గూలు రౌర • వంబునంఁ. 676

ఆ. కుతికఁ బిసికిఁ చంపి • గురుప్రాణముంగొని, యావు నటికి భ్రూణ • హత్యఁ జేసి
నట్టి నరులు రోధ • మనునరకంబునఁ, బడుదు రవధిలేని • పాపములను 677

గీ. మద్యపానము జేసిన • మానవుండు, పసిఁడి దొంగిలువాఁడును • బ్రహ్మహత్య
చేసినయతండు వీరితోఁ • జెల్మికాఁడు, సూకరంబనునరకంబు • సొత్తురసఘు. 678

క. గురుతల్పగతులు ధరణీ, వరవైశ్యులఁజంపువారు • వసుధేశధనా
హరులును సోదరిఁ బొందిన, నరులునుబో తప్తకుంభ • నరకనివాసుల్. 679

తరల. హితము భక్తియుఁ గల్గు మిత్రుల • కెగ్గు చేసినవారలున్
సతుల నమ్మినవారలుం జెఱు • సాలఁ గాచినవారు దు
ర్వ్రీతపరాయణు లైనవారును • వాజిపణ్యులుఁ జూవ్వె సం
తతము భీకరతప్తలోహము • నం జరింతురు దీనులై. 680

క. వేడుకతోడం గూఁతును, గోడలిఁ గామించువారు • గురుజననులకున్
గీడొనరించినవారును, గూడి మహాజ్వాలయందుఁ • గూలుదురుసుమీ. 681

ఆ. వేదవిక్రయులును ♦ వేదదూషకులు న,గమ్యగాములైన ♦ కష్టకుతులు
పోయి లవణనరక♦మునఁ గూలియుండుదు, రధికపాపకర్ము♦లై ముసీంద్ర. 682

గీ. దేవతారత్న గురుజన♦ద్విజసమాజ, దూషకులును మర్యాదలఁ♦ద్రోచి నడచు
వారు బరధన మాసించు ♦ చోరకులు వి,లోహనరకాంతరమునఁ గూ♦లుదురుసూవే. 683

క. దేవాతిథిబుషిపిత్పూ,జావిరహితులైన దుష్ట♦జనములుక్రిమి భ
క్ష్యావేశమతులుఁ గూలుదు,రావల గతిలేక క్రిమిశ♦మనునరకమునన్. 683

సీ. అపవిత్రిదానంబు ♦ లందినవాఁడు న,ర్హ్యాజ్యయాజకుఁడు పృ♦ష్టాన్న మొరుల
కీడక తా నొంటిమైఁ ♦ గుడిచినవాఁడు న,క్షత్రనూచకుఁడు దు♦ర్జనరతుండు
లవణంబు పాలు బె♦ల్లము నెయ్యి మాంసంబు, తిలలు తైలము చల్ల ♦ తేనెపెరుగు
విక్రయించినయట్టి ♦ విప్రుండు మార్జాల, కుక్కుటచ్ఛాగ♦మలవరాహ

ఆ. సారమేయపక్షి ♦ జాలంబుఁ బెంచి,వాఁడు కరుణలేని♦వాఁడు విప్ర
వరుఁ డధోముఖాఖ్య ♦ నరకంబులోపల,నుండు ఘోరమైన ♦ యుగ్రికితోడ. 684

సీ. కైవర్తకుఁడును,ం♦గముఁ జెప్పువాఁడును, విషము వెట్టినవాఁడు ♦ వెలఁదివలన
బ్రతికెడువాఁడును ♦ బర్వకారియుఁ బాప,నూచకుఁడును గ్రామ♦యాజకుండు
నిల్లు గాల్చినవాఁడు ♦ హితునిఁ జంపినవాఁడు, శకునభ్రష్టుఁడును గ్రతు♦సమయములను
సోమసమ్మినమహీ♦సురుఁడు దారుణకుధి, రాంభంబులోపల ♦ నవధిలేక

గీ. చెందఁ దుఁ తేనె పెరలు రేఁ♦చినయతండు, తొంటిమర్యాదలుడిపిన♦దోషయుతుఁడు
గ్రామమునఁ గీడొనర్చిన ♦ పాపకుండు, వైతరణిఁ గూలుసురుబహు♦వత్సరములు.

క. ఆచార్యనిందకులు వం,శాచారం బుడిగినట్టి ♦ యధమాధములున్
వీచికుహకములు పన్నెడు, నీచులుఁ గూలుదురు కృష్ణ♦నిరయములోనన్. 686

క. వ్రతలోపం బొనరించిన, యతఁడు నిజాశ్రిమము విడుచు♦నతఁడును బాక
చ్యుతిఁజేసి కుడుచునాతఁడు, సతతముఁ గూలుదురు సూవె ♦ సందంశమునన్. 687

ఆ. పగలు నిదఁ పోవు ♦ బ్రిహ్మచారియు దివా,స్థలితమతియు మిత్రి♦ఘాతుకుండు
వాశ్రితఘ్నుఁడైన ♦ యధమాధముండు శ్వ,భోజనమునఁ గూలి♦పోదు రనఘ. 688

విష్ణుపురాణము, ఆ 3 ప 111, 126.

సీ. క్షీరమ్మ లమ్మినో ♦ నీరుగల్పినవారు, దిబిరి సజ్జనుల నిం♦దించువారు
శంకరస్తుతికి న♦సహ్యమొందెడువారు, పరమసాధుల నొవ్వఁ ♦ బలుకువారు
పరకృతధర్మముల్ ♦ పరిహరించెడువారు, పరకామినులఁ బొంది ♦ దిరుగువారు
నిష్ఠాపథంబులు ♦ చెలఁగి యమ్మెడివారు, క్రియలేక సతులఁ గా♦సించువారు

గీ. ధాతి నిందలం బొందియుం♦తటను మోద, జండకరనందనోగ్రవి♦స్ఫారిభూరి
హస్తవిన్యస్తఘోరదం♦డాగ్రనిహత, మూర్ధులై కారవంబున♦మునుఁగఁగలరు. 689

సీ. ఆత్మజాశులయందు ♦ ననయంబు రతిసల్పు, కన్యకాంతలఁగూడు♦నట్టివారు
తనశాఖవారికిఁ ♦ దగునన్నపానాదు,లరయ కన్యుల కిడు♦నట్టివారు
స్వకులంబుమాని పైై♦త్కకకర్మముల భుక్తి, యవనినొఁడ్లపుఁ బెట్టి♦నట్టివారు
శీలవంతులను దు♦శ్శీలవంతుల నొక్కఁటిని మదిఁ దలఁచిన ♦ యట్టివారు

గీ. యెంత పున్నెంబుఁజేసిన ♦ నిహమునందె, చెడుదురా విత్తు లూసర♦క్షేత్రములను
బెట్టుచందాన నెంతయు♦గట్టుగాంతు, రఖిలజనులెల్ల నిందింప ♦ నంబుజాక్ష. 690
ఒడయనంబినిలాసము, ఆ ర్.

గీ. కన్నుఁగవ సూదిగోరుల ♦ గసికగొట్టి, మలము మూత్రంబు దార్చివించి ♦ పూటిపూటి
కగ్నిఁ బడవైచి వేఁతురా ♦ యమునిభటులు, మద్యపానంబుచేసిన ♦ మానవులను.

సీ. ఋతుమతింబొందిన ♦ మతిహీనుఁ డెంతయు, రక్తకూపముల ని♦ర్మగ్నుఁడగును
శ్రోత్రచండాలాది♦ సతులఁ గూడినవాడు, శునకమాంసాశైై♦ సాదలఁ జొచ్చు
విశ్వసించినవాని ♦ వెలఁదిఁ బొందినఁ దుల్యఁ, బృథుశిలాపాతన♦పీడ నొందుఁ
బణ్యభామాసక్తిఁ ♦ బరఁగినపాపుఁడు, బుక్కుహ్రదంబులో ♦ నెపుడుఁనిలుచుఁ

గీ. బరులకాంతల బలిమినిఁ ♦ బట్టుకొన్న, వాడిదుర్గతి లెక్కింప♦వశము గాదు
తన్ను నేలినభూపతి ♦ తరుణిఁ గవయు, నీచుఁ డుండును గడలేని ♦ నిరయమునను.

గీ. ఒక్కయేఁడాది వీరితో ♦ నున్నవాఁడు, నరకమార్గంబు లాయాత♦నల్బజించి
పుల్కసాదికదుర్జాతి ♦ బుట్టిపుట్టి, ఘోరదుఃఖంబుఁ గుడుచును ♦ గురువర్ణ్య.693

గీ. పత్తిభేది పృథక్పాపి♦బ్రహ్మనింద, కుండనాఁజేసి శ్రుతులమ్మ♦కొన్నవాఁడు
నయుతయుగములు కుంభిపా♦కముననుండి, పుడమిసంకరజాతులఁ♦బుట్టుచుండు.

సీ. ఇచ్చెదననిపిల్చి ♦ హీనాత్మలైయర్థి,జనులకు లేదుపో♦మ్మనెడివారు
హితవును ధర్మంబు ♦ నెఱిఁగించువారిఁ బూ,జింపక ద్వేషంబు♦ సేయువాఁత
గోవృషద్విజవధూ♦కులములయాహార,ములకు విఘ్నంబులు ♦ దలఁచువారు
తనువిశ్వసించిన ♦ జనములపట్లను, వంచనలోఁ గీడు ♦ గాంచువారు

గీ. బ్రహ్మహత్యాసమంబైన ♦ పాప మొంది, కఠినతరులైనకాలకిం♦కరులచేత
బ్రహ్మకల్పాంతరంబులా♦పదలఁ బడుచు, ఘోరనరకంబులందుండ్రు♦కురువర్ణ్య.

గీ. బ్రాహ్మణాపేక్షకాములుఁ ♦ బాపచింత, డెలుపువార లసత్యంబు♦బలుకువారు
మర్మభేదు లనూయచే ♦ మలయువారు, బ్రహ్మహంత్రసమానులు♦పార్థివేంద్ర.694

క. ఎంగిలి దాఁకుచు నన్నము, వెంగిలిరొమ్ము యొసఁగునరుని ♦ పెఁటంబడి స
ద్వాంగంబులు యమకింకరు, లంగారంబులను మేతు ♦ రనవరతంబున్. 697

గీ. స్నేహాయుతమైన లోభంబు ♦ చేతనైన, నలసిరొమ్మును బొత్తుల ♦ వారగించు
జనుఁడు శ్లేష్మంపుముద్దలో ♦ శతయుగములు, పొరలికడపటినకమై ♦ పుట్టుచుండు.

గీ. మణులుఁ గోకలుఁ గస్తూరి ♦ మలయుజంబుఁ, గప్పురంబును హరియించు ♦ మొప్పెలెల్ల
నేకవింశతియుగముల ♦ నేకనరక,ముల వసించియుఁ గాకులై ♦ పుట్టుచుండ్రు. 699

గీ. కంచు సీసంబు రాగి య ♦ ణించుకొన్న, యతఁడు వై ద్యానరజ్వాల ♦ యనెడినరక
మును వేఁగుచు యుగముండి ♦ శునకయోని, జన్మశత మెత్తిమేకరై ♦ సంభవించు.

గీ. బ్రాహ్మణావర్తి తచ్ఛాస్త్ర ♦ పాఠకుండు, భూద్రకాంతానురక్తుండు ♦ స్మృతుల నింద
యొనరవచియించువాఁడు న ♦ నిసురులకుఁ.గీడుగావించువాఁడుని ♦ స్మృతులుదనరు.

గీ. అన్నతవాదులకొండీల ♦ యన్యమంది,రాన్న భోక్తల మర్యాద ♦ నడచువారి
విశ్వసించినచోఁ ద్రుంచి ♦ వేయునట్టి, ఖలుల జిహ్వాలు గోతురు ♦ కాలభటులు. 702

గీ. అగ్నిహోరంబు కానుక ♦ నడుగఁ దలఁచు, నతని కబ్బనుబ్రహ్మహ ♦ త్యాయుతంబు
లతిథిపూజలు వర్జించి ♦ యన్నమార,గించువారికిఁ బాపంబు ♦ లెంచ నరిది. 703

గీ. భూసురక్షేత్రము హరించు ♦ బుద్ధి నెవ్వఁ, డడ్డపెట్టును వానిని ♦ యమునిదూత
లిసుపఱోళ్లను బడవై చి ♦ యినుముగాఁగఁ, గుమ్మఁమందుకసతతంబు ♦ గోడుకుడువ.

గీ. ఒరులు వేసినతోఁటలో ♦ నున్నపూలు, దేవపూజావికల్పనఁ ♦ దెచ్చువారి
నగ్నిశిఖలందుఁ బడవై చి ♦ యమునిభటులు, వేఁడురంతయుయుగమెల్ల ♦ వెళ్లుదనుక.

గీ. జన్మసత్కుత్రీములయందు ♦ సంధ్యవేళ, వైధృతినిఁ జతుర్దశిఁ బిత్ర ♦ వాసరమునఁ
గాంతఁ గూడెడు మూర్ఖమొ ♦ గంబు నిండి, పాపములఁ బోలుఁజలగలు ♦ బాధఁబెట్టు.

సీ. శక్తుఁడయ్యును దురా ♦ చారంబు మాన్పని, యతనిశ్రద్ధోపార్థ ♦ మందియుండు
లేనిపాపము లెన్న ♦ మాఁ వాధముజిహ్వ, యమభటుల్ చిమ్ముదు ♦ రనుదినంబు
కన్యతో రమియించు ♦ కలుషాత్మకునిఁ బట్టి, భక్షించు సతతంబుఁ ♦ బక్షివితతి
భూనినవ్రీహియును ♦ బూర్ణంబు సేయని, జను నొంటగసిపత్ర ♦ వనములోనఁ

గీ. దగ్ధు దిద్దుముఁ బక్షిపా ♦ తమునఁ బలు,రు, జడుని సత్యోష్ణసైకత ♦ స్థలములందు
మిసులవేఁడుక పదివేల ♦ యుగము లెల్ల, నంతకంతకుఁ గుంతీసు ♦ తాగ్నిగణ్య.707

సీ. తల్లిని దండ్రిని ♦ దైవంబు నతిథుల, నోగిఁ బూజ సేయుక ♦ నుండువాఁడు
రేపుమాపును ♦ నోపిఁకైవడి, దినముఁ బురాణము ♦ ల్విననివాఁడు
కేవలాభావలు ♦ దిగఁదార్చి యాఁ,యభాషలాస్త్రములల్లోని ♦ చదువువాఁడు
ధర్మార్థంబులు ♦ దప్పెండువారలఁ, దెలిసియు వెంబడిఁ ♦ జనుగువాఁడు

గీ. ఎంగిలికి రోఁతపడక మె♦సంగువారు, గాఁవిద్యలసైఁ జేరిపు♦ గలుగువారు
విష్ణునామత్రయజపఁబు♦ విడుచువారు, నిరయమార్గానువర్తులు♦ నిశ్చయంబు. 708
శేషధర్మము, ఆ 3.

బ్రహ్మసభ

చ. దళితవికోధి యిట్టి దని♦ జాని తెఱుం గెఱుఁగంగ బ్రహ్మకుం
గోఁడియె తా సవాఙ్మనస♦ గోచర మద్భుతరూప మొప్పియ
త్తల మనుకంబ మొక్కటియ♦ తాల్పఁగ సుస్థిర మై నిజప్రభా
వలి వెలిఁగించు చుండు శశి♦ వారిజమిత్రులమండలంబులన్. 709
భారతము, సభా ఆ 1 పద్య 79

సీ. మొగిఁ దమ్మిఁ బడసిన♦ మునులమూర్తులసోఁతి,ధర్మశాస్త్రములు మూ♦ర్తములుదనర
మణిపీఠితులపెంపు♦ మాయించి సాలోక్య, ముక్తులు తనుతేజ♦ములు పెలుంగ
వాణివీణారుచి♦ వారించి సామగా, నంబులుపతులఁ ది♦వ్యాంబుఁ బెంప
మృగమదాదులతావి♦ మగిడించి సుడిసి ని,ర్జానానాంబుజగంధ♦ మతిశయిల్లఁ
గీ. జామరగ్రాహిణీకర♦ చామరత్న, రుచులు వెలుఁగఁజేయక పాశ♦రుచులు వొలయఁ
గనకమయపద్మకర్ణికా♦ గ్రమున విశ్వ, కర్త సుఖలీలఁ జేరోల♦ గమున నుండెఁ.
కుమారసంభవము, ఆ 4 ప 358

సీ. అఖిలవిద్యారహ♦స్యముల శంకలు దీర్ప,సరస నుండెడు మునీ♦శ్వరులు వొగడ
స్వస్తికహస్తులై♦ సమ్ముఖంబునఁ బరా, బరిగాఁగసర్వసు♦ పర్వ లుండఁ
గరతలయుగళివ♦ క్త్రిములు గప్పుగవిన్న, పంబులకొఱకు ది♦ క్పతులు సేరఁ
బూర్వదేవతలు కిం♦ కుర్వాణులై తన, కనుసన్నవలసిన♦ పనులు సేయ
గీ. గరుడగంధర్వభుజగకి♦ న్నరపిశాచ, భటులు చావడిముంగటి♦ బట్టబయలఁ
జటులతరవృత్తిగోటుల♦ సంఖ్య లెసఁగ, నబ్జగర్భుఁడు నొలువున్న♦ యవసరమున
కాళహస్తిమాహాత్మ్యము ఆ 2 ప 4.

సీ. గానం నకార్యమి♦ దానీంసుఖేన వి,శ్రియ్యతాం గంధర్వ♦ సముదయేన
నాట్యప్రసంగాయ♦ నహి సమయోచితం, ప్రాచల్యతామప్స♦ రాంగణేన
పాపత్యతాంసైవ♦ పరమార్థజిజ్ఞాస, యాద్యవేదాంతి స♦ మాజకేన
పరచితానోన్యజ♦ ల్పైరలంస్థీయతాం, మా నేసదేవతా♦ మండలేన
గీ. భారతీరమణాధునా♦ పరమపురుష♦ భావనాపావనసుధాను♦ భవవశేన
చిరమనుక్రీడతే యంమఁ♦ దిరుగుచుందు, రజునిసభయందు వేత్రిహ♦స్తాగ్రసరులు
మూర్తత్రినేత్రసాభ్యసము. ఆ 2

సీ. కపిలమార్కండేయ ♦ కణ్వాదిమునిశిఖా, మణులతో నొకమోము ♦ మాటలాడ
నీక జేయఁదగుసృష్టి ♦ యిది సేయుఁ డనియుపు, బ్రహ్మల కొకమోము ♦ బయలువలుక
భావగర్భము లాడు ♦ భాసావధూటితో, నొకమోము నగుచు న ♦ ర్మోక్తి నుడువ
నప్సరఃకమలాస్య ♦ లాడులాస్యములొక్క, మొగము నూచుట కాభి ♦ ముఖ్య మొంద
తే. సర్వతోముఖచాతుర్య ♦ ధూర్వహత్వ, మొంది డెందంబు చెలువొంద ♦ నున్న తాబ్జ
రాగసింహాసనస్థుఁడై ♦ రాజసమునఁ, బెద్దకొలువున్న జేజేల ♦ పెద్దఁ గనిరి. 713

ఉత్తరరామాయణము. ఆ 5 ప 8

సీ. క్షణకళాఘటికాది ♦ కాలంబు సాకార, మైమె గడియారమం ♦ దందపల్క
గ్రహతారకారాశి ♦ గణము లల్లనఁ జేరి, పంచాంగదినశుద్ధిఁ ♦ బల్కరించ
సకలదిగ్దేవతల్ ♦ సభికుల నెల్లను, జూటు లెఱిఁగి కా ♦ ర్చుండ సనుప
పంచభూతంబులు ♦ ప్రణమిల్లి యేసృష్టి, నేమించనోయని ♦ మోమిఁ జూడ
గీ. వేదములు వందిజనములై ♦ వినుతి సేయ, శాస్త్రములు వేత్రపాణులై ♦ సంచరింపఁ
జెలఁగి కొలువున్న త్రైలోక్య ♦ సృష్టికర్త, నగరివాకిటి నిజవాహ ♦ నంబుడిగ్గి.

అహల్యాసంక్రందనము. ఆ 1

విష్ణుసభ

సీ. అతులితధర్మబో ♦ ధైశ్వర్యవై రాగ్య, ములును దచ్చక్తులు ♦ మొగిని నాల్గు
వేదచతుష్కంబు ♦ నాదిగానాలుగు, పాదంబు లందును ♦ భక్తి నిలువ
సూర్యసోమాగ్నులు ♦ సారదిమధ్యంబుఱఁ, గమఠనాగాధిప ♦ గరుడముఖ్య
లాధారమైక్రాల ♦ నఖిలమంత్రములతో, సావిత్రికర్ణిక ♦ నావహిల్ల
గీ. సతతనతదివ్యమకుటకీ ♦ లితనవీన, రత్నరుచిజాలపరివృత ♦ రమ్య మగుచు
నఖిలయోగీంద్రహృద్ధ్యేయ ♦ మైవెలుంగు, నంబుజోదరుదివ్యసిం ♦ హాసనంబు. 715

సీ. అమ్మహావీథియం ♦ దష్టదళంబుల, విమలాదిశక్తులు ♦ వెలయుచుండు
రమఁజేంద్రుడిశనుండు ♦ విమలయుత్కర్షిణి, ప్రజ్ఞాక్రియాయోగ ♦ ప్రహితసత్య
యీశానయను పేళ్ళ ♦ నెనిమిదిదిక్కుల, ననుణతో వింజామ ♦ రంబు లిడుచు
నద్దేవు సేవింతు ♦ రంతఃపురాంగన, లేవుర విమలపూ ♦ ర్ణేందుముఖులు
గీ. కమలలాంచనహస్తలై ♦ కమలనేత్రుఁ, గొలిచియుండుదు రెప్పుడు ♦ కొమరుమిగిలి
విహగవాయకశేషాహి ♦ విబుధవరులు, నిత్యము క్తులుగొలుతురు ♦ నియమమెసఁగ.
సీ. అంచబోవల ధిక్క ♦ రించుయానము లొప్పు, నలినాయతాక్షులు ♦ నాట్యమాడఁ
గలకంఠమాలపాంక ♦ ఖణఁచుకంఠము లొప్పు, పర్వేందువదనలు ♦ పాటఁ బాడ

మణిబింబముల నెంచు ♦ మధురాధరములొప్పు;పువ్వాకుబోండ్లుతాఁ♦బూలమాయఁ
జమరువాలములబిం♦కెము లొప్పు కురులొప్పు, రమణీమణులు చాపు♦రములువీవఁ
గీ. బసిఁడిబెత్తములు ధరించి ♦ కుసుమగంధు, లంత నంత నవంతప♦ వ్యాసనాది
పాణికోటులు మనవులు♦పన్యసింప, నిండుకొలువుండె ద్వైతేయ♦ఖండసుండు. 717

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

ఈశ్వరసభ

సీ. దశనసౌదామనుల్ ♦ దనర మోమలరించి, నీరజోదరుఁ దన్నుఁ♦ జేరఁ బిలిచె
వచనామృతౌఘుపరి♦వాహాభిషిక్తు గాఁ, జేయుచుఁ బరమేష్ఠి♦ దాయఁ బిలిచెఁ
గరతలారుణదీప్తి ♦ కరరుహద్యుతులలో, సంధిల్ల నింద్రుఁ జే♦సన్న నునిచె
దృఙ్మరీచులు వర్వ♦దిగదీశ్వరుల నోలి, మన్నించి కన్నుల ♦ సన్న నునిచె
గీ. నంత నందిమహాకాళు♦లఖిలసిద్ధ, సాధ్యదేవాసురేంద్రాది♦జనుల నెల్ల
వరుస నునిచిరి శివుఁడు దే♦వతల కెల్లఁ, గరుణఁ గొలువిచ్చి పేరోల♦గముననుండె.

కుమారసంభవము, ఆ 6 ప 990.

సీ. తననిజరూప మిం♦తయునుని డెలియక, వాదంబు సేసెడు ♦ వేదరవముఁ
గరుణావలోకనా ♦ కాంక్షితు లైయున్న, బ్రహ్మాదిసనక సం♦పరిణుతిరవము
సారశివానంద ♦ సల్లాపముల నొప్పు, పరిమథగణాళియా♦ర్భటరవంబు
డమరుమృదంగాది ♦ ఝమఝమధ్వనితోడి, పటుభృంగినాట్యవి♦స్ఫారరవము
గీ. మానుగాఁ జామరలు వీచు♦మాతృకాది, కామినీజనమహితకం♦కణరవంబు
మెండుఁ జెలఁగంగఁ గన్నుల♦పండువయ్యెఁ,గొండరాచూలిపెనిమిటి♦నిండుకొల్వు.

భాగవతము, స్క-ం. 6 పద్య 486.

సీ. కైలాసగిరిమీఁద ♦ గాలకంఠుఁడు దివ్య,హాటకరత్నసిం♦హాసనమున
నద్రిజ నుంచి మ♦హాపరిదోషంబున, సకలదేవర్షులు ♦ సన్నుతింప
వాణీమహాదేవి ♦ వీణమీటుచు నుండఁ, గమలసంభవుఁడు దా♦శములు వైప
దానవాంతకుఁడు మృ♦దంగవాద్యము సల్పఁ, శ్రీలక్ష్మిగానంబు ♦ సేయుచుండ
గీ. వాసవుఁడు వైణవోన్న♦స్వరముఁ గూర్పఁ, గరుడగంధర్వయక్షకి♦న్నరపతంగ
సిద్ధవిద్యాధరాధిపుల్ చేరి కొలువ, హర్ష మిగురొత్తఁ దాండవం♦బాడుచుండు.

బ్రహ్మోత్తరఖండము, ఆ 8.

సీ. అమరకోటులవేత్ర♦హస్తుడానందికే,శ్వరుఁడు ముందర బరా♦బరులుసేయ
కంకణక్వణముణ♦తాక్రముల్ దప్పఁ,భద్రకన్యలు చామరా♦క్రమువీవ

జగకిణనకగిణ♦ఝుంఝుంతరికియని, రవణించి భృంగితాం♦డవమొనర్ప
జయజయభక్తవ♦త్సలశౌర్యయని సనకసనందనాదు ల♦గ్గలికఁబొగడ
గీ. గిరిజవామాంకతలమునఁ♦గరము మెఱయ, మాననీయప్రభాదీప్య♦మానరత్న
చిత్రసింహాసనమున నా♦సీనుఁడగుచు, హరుఁడు పేరోలగంబుండె ♦ నమితమహిమ.
నాగరఖండము, ఆ 1 ప 96.

సీ. తొడవిూఁదఁగూర్చుండి♦తొడరియేనికమోము,కొడుకు సయ్యనముద్దు♦గురియుచుండ
వేమాయ గౌరితా ♦ వెనకయ్య వెనకయ్య,యగు కుమారుని ముద్దు♦లాడుచుండ
గారాము నెఱియంగ ♦ సారెసారెకు వచ్చి, వీరభద్రుఁడు దండఁ♦జేరి యుండ
బిత్తరింపుచుఁ జేరి ♦ భృంగీశ్వరుఁడు ప్రేమ, నందంద నట్టున♦చూడుచుండ
గీ. నారదుఁడు వీణ విూటి గా♦నములు బాడ, బారలుగ నంది కడుబరా♦బరలుసేయఁ
బ్రమథవర్గంబు లొగి విన్న ♦పములు సేయ, తీవిఁగొలువుండెనమ్మహా♦నేవుఁడపుడు.
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 3.

రామసభ

క. కొలువుండెఁ గలశేజలనిధి, వెలిచిలువమెఱుంగుగద్దె ♦ విష్ణుఁడుపోలెన్
ధళధళలుగుల్కు వజ్రిపు, బెళుకుల విలసిల్లుసింహ♦పీఠము నందున్. 723

సీ. శృంగసంగతమైన♦బంగారుగట్టుచం,దమున సౌమిత్రి వే♦త్రము ధరింపఁ
జెంత జాబిల్లికిఁ♦జేయిచ్చెనో యన, భరతుండు ధవళాత♦పత్ర మూన
వామనాకృతిఁజూపు♦వహి నానతాంగుఁడై, లవణారికార్యజా♦లంబుఁ దెలుప
స్వాభీష్టఫలసిద్ధు♦లందుకైవడి వాలి, యనుజుండు కానుక♦లందు కొనఁగ
గీ. నడప మంసంబుపై వ్రేల♦నంగదుండు, మట్టముగఁ జీల్చి తెలనాకు♦మడిచియొసఁగ
ననిలనూనుండు పైఁజాచు ♦ నడుగులొత్త, నుండువిభుకొల్వుకన్నుల♦పండువయ్యె.
సుదక్షిణాపరిణయము ఆ 1 పద్య 89, 90.

సీ. మణిసహస్రముల ద్యో♦మణిసహస్రంబుల, డంబు మెచ్చని కిరీ♦టంబుఁ దాల్చి
మొగముచందుర్ని గెల్వ ♦ మొనయుకీర్తియనంగఁ, దెలివిగాఁగపురంపుఁ♦దిలకమూని
నిజగుణావలిలీల ♦ నిర్మలశ్రీమించు, తళుకుముత్యాలచౌ♦కళి ధరించి
బలిమికేళికిఁ బూను ♦ జలుబిరుదములు నా, గరముల వజ్రాల♦కటకము లిడి
గీ. పొసఁగఁ గుంకుమగంధంపు♦పూఁత రత్న, హారములు గానఁగా ముత్తి♦యంపుటంగి
రహిఁ దొడిగి పెద్దపేతాంబ♦రంబు వెలయఁ, గొలువుసింగారమయ్యెర♦ఘుప్రభుండు.
ఉత్తరరామాయణము, ఆ 5 ప 217.

కృష్ణసభ

సీ. విడియంబు రుక్మిణీ♦విమలాంగి యొసఁగంగఁ, జందనం బురమున ♦ సత్య పూయ
సురటి జాంబవతి వీ♦చుచు నుండఁ బూసరుల్, కాళింది సిగవైని ♦ గడలుకొలుప
నిల్వుటద్దముఁ బూని ♦ నెటి సుదంత వసింప, మిత్రవింద కరంబు ♦ మేనఁ దాల్ప
భద్రపాదాబ్జముల్ ♦ భద్రంబుగా నొత్త, లక్షణ డాసి మే♦లంబు లాడఁ

గీ. దక్కిన పదారువేలకాం♦తలును జుట్టుఁ, గొలువఁగొలువుండెఁ గృష్ణుఁడు♦లలిసకల
మైనశృంగారమును మూర్తిఁ♦బూనినట్లు, నిండుమతితోడఁ గన్నుల ♦ పండువుగను.
వేంకటాచలమాహాత్మ్యము.

సీ. బలభద్రముఖ్యులు ♦ భద్రపంచాననా, సనముల నుభయపా♦ర్శ్వములఁ జెలఁగఁ
గంకణనాదసం♦కలితశయ్యాబ్జులై, రామామణులు చామ♦రములవీవ
నయనహస్తముఖాభి♦నయములు మీఱంగ, నచ్చరల్ రమ్యలా♦స్యముల సలుప
సఘుకంసశకటాది ♦ హరణజయాంకముల్, వినుతింపుచును వంది♦జనము గొలువ

గీ. భువనమోహనకరమూర్తి ♦ భువనజాత, జాతశంకరముఖసుర♦జాతహృదయ
వర్తి యాదవకులచక్ర♦వర్తి భవ్య, తమసుధర్మను బేరోల♦గమునను౦డి. 727
సుమనోమనోభిరంజనము, ఆ 2 ప 4.

ఇంద్రసభ

క. శతమఖసభ శుభదత్నాం,చితకాంచితరచిత మతివి♦చిత్రము లోక
త్రితయాభిలలక్ష్మీసం,శ్రిత మలవియె దానిఁ బొగడ♦శేషున కయినన్. 728

చ. అతులవిభూతితో మణిమ♦యాభరణద్యుతు లొప్పఁగా శత
క్రతుఁడు శచీసమేతుఁ డయి ♦ కాంచనచారువిమానమాలికా
గతదివిజోత్తముల్ గొలువఁ♦గాఁ గొలు వుండు వరాప్సరోంగనా
యతవిలసత్కటాక్షకును♦మార్చితసుందరవక్త్రచంద్రుఁ డై. 729

సీ. వదలక యేలిన♦వానిప్రస్తవమునఁ, బోరిలో నీల్గిన ♦ వీరభటులుఁ
దమకులధర్మముల్ ♦ దప్పక సలిపిన, గృహమేధులును జగ♦న్మహితకీర్తిఁ
బరఁగినధన్యులుఁ ♦ బరహితవ్రతు లైన, పురుషులు దుగ్ధరా♦మరణశోక
భయబుభుక్షార్తిపి♦పాసావ్యపేతు లై, కొలుతురు సురరాజు♦నొలసియర్థి

అ. ధర్మకామములు స♦పక్షిణక్రతువులు, శ్రీవిలాసములు య♦శేషయజ్ఞ
వాహమంత్రతతులు ♦ వచ్చి సేవింతుము, మూర్తిమంతు లగుచు ♦ ముదముతోడ.
భారతము, సభా. ఆ 1 పద్య 61-65.

సీ. నిండుపున్నమనాఁడు ♦ గండకించినచంద్ర, మండలశ్రీలతో ♦ మారుమలయ
భద్రవిఖ్యాత♦పత్రింబు గ్రాలుచు, మిన్నేటితరఁగల ♦ మేలుకొలుపఁ
గలితదివ్యాంగనా♦కరతలచాతుర్య, చామీకరశ్రేణి ♦ జాడపరుపఁ
చింతామణిస్ఫుట ♦ ఖాంతరత్నాసేక, ఘటితసింహాసనా♦గ్రంబునందు
గీ. నూరుపీఠంబుపై శచి♦యుండ నుండి, వరుసదిక్పాలకాదిదే♦వతలుగొలువ
సాటిసెప్పంగరానిరా♦జసముతోడ, నింద్రుఁ డొప్పారె వైభవ♦సాంద్రుఁడగుచు.
భాగవతము, సంక్ర. 6 పద్య 260.

సీ. బహులక్షణానుయా♦పప్రభావంబులఁ, గనుపట్టు సుకవివా♦క్యములచేత
నరిదగకరమహి♦మాధాయకంబులై, తనరెడు గురునిమఁ♦త్రములచేత
శాస్త్రాదికరణచ♦ర్చాభీతవిమతరై, కొఱలునూతనబుధ♦గోష్ఠిచేత
శ్రుతహితకర్ణవి♦స్ఫురణమాధురిఁజాల, సొగయువిద్యాధర♦స్తుతులచేత
గీ. సుబుసుపోవఁ బురందరుఁ♦డూర్వశిశ, శీప్రభాహరిణీష్ణుతా♦చీతిలోత్త
మాప్రభానాప్సరోవధూ♦మణులు గొలువ, నొనరియొడ్డోలగంబయి♦యుండునపుడు.
చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 70.

సీ. ఒకచోటఁ బ్రకటహా♦టకసముద్యద్దీప్తి, పుంజమాతపపరి♦స్ఫూర్తిచూప
నొకచోటఁ బద్మరా♦గోపలప్రభలు సం, ధ్యారాగవిభ్రమం♦బావహింప
నొకచోటవజ్రమా♦క్తికధాళధళ్యఖ, నిర్మలరుచులు వె♦న్నెలలు గాయ
నొకచోట హరినీల ♦ నికరవిస్ఫుటనైల్య, కాంతులు చీకటుల్ ♦ గ్రమ్మఁజేయ
గీ. మిశ్రబహువిధమణిగణా♦మితమరీచి, జాలమొకచోటఁ గిమ్మార♦లీలనింప
వైభవశ్రీసమున్నతి♦వర్ణనీయ, మగు సుధర్మాభిధానస♦భాంతరమున. 738
కవిరాజమనోరంజనము, ఆ 1.

సీ. శచిముద్దుమోమునఁ జూ♦చుచు నాగకన్యాన, వీనగానము విను♦వింతహొయలు
వేల్పులమనవులు ♦ వినుచు నచ్చరమచ్చెకంటులనటనంబుఁ♦గాంచుమురువు
ధనదాదిహితమంత్రి ♦ జనులతోఁ బలుక్కాచు, మునులవాదులకు న♦వ్వినయయుహారుశ్ర
మ్మొప్పువారలకుఁ గేల్ ♦ మోడ్చుచు గురుఁడాన, తిచ్చుయుక్తులెఱుంగు♦హెచ్చుకీర్తి

గీ. దనకుఁ జెల్లు ననంగ సంతస మొసంగ, వైజయంతంబుపైఁ గొలువైజయంత
ముఖులు బ్రహ్మర్షులు చంద్రముఖులుగొల్వ,నిండుకొలువున్న దేవతానేతఁ గనిరి
ఉత్తరరామాయణము, ఆ 4 ప 278.

సీ. కనకాంగియపరంజి కాళాంజధరియింప, సొగసుగా మేనక పురటివిసర
శశిరేఖవలిపెంపు చల్వపావడ వైవ, రంభోర్వసులు చామరములు వీవ
తారాసరోజాక్షి తాలవృంతముఁ బూనఁ, గర్పూరతిలక బొగా లొసంగఁ
జిత్రరేఖపసిండిచే గిండిధరియింపఁ, గీర్తుకులు మణిపాదుకలు వహింప
గీ. దాస్యమాలిని నిల్వుటద్దంబు సూప, మంజుఘోషాలివేణిసాంబ్రాణి వేయఁ
జంద్రకళచేరి పాదాంబుజంబు లొత్తఁ, బెద్దగొలువుండె దైతేయభిదురపాణిం
దశావతారచరిత్ర, ఆ 3.

—• య మ స భ •—

క. ధర్మసభ లోకధర్మా, ధర్మవివేకాస్పదంబు తైజసము లస
ద్ధర్మమణితతుల దానిన్, నిర్మించెను విశ్వకర్మనిపుణత యొప్పన్. 786
భారతము, సభా. ఆ 1 పద్య 67.

సీ. కణ్వ గార్గేయ మార్కండేయు లొకవంక, సముచితస్మృతివిధానములుసలుపఁ
దమరుదెచ్చినప్రాణతతులముందట నుంచి, యొడనెడఁ గింకరుల్ హెచ్చరింప
నెవ్వరెవ్వరినొంతు మెందెందుఁబోదుమం,చాకృతుల్ గనియామయములుపలుకఁ
గవిలెలోనున్న ప్రకారాసఁ బ్రజపాప,పుణ్యముల్ చిత్రగుప్తుండు దెలుప
గీ. ధర్మపీఠంబుసనుగాఁ బండమృత్యు, సహితుఁడై నిండుకొలువుండి సకలలోక
వంద్యుఁడాతండసురవైరి,పచ్చరాఁకఁ, గాంచియెదుకేఁగి ప్రేమొక్కయర్ఘ్యంబొసంగి.
ఉత్తరరామాయణము, ఆ 3 ప 816.

—• వ రు ణ స భ •—

క. వరుణసభ సర్వలోకో, త్తర ముజ్జ్వలమణిమయము సితప్రభ మతిసుం
దర మం దుండును వరుణుఁడు, వరుణాసీసహితుఁ డై ధుర్యవం బగుమహియక్.
సీ. అందు సుఖాసీనుఁడైనయవ్వరుణేంద్రు, నంబుధుల్ నాల్గును నధికభక్తిఁ
గొలిందివర్మద గంగ గోదావరి, విదిశ విపాశ కావేరి కృష్ణ
వేణి సరస్వతి సైన్న యైరావతి, యనఁగఁ బ్రసిద్ధంబులయిననదులు
సరసీవటాకసి గ్గగర్భిణ్యాదులు, దిక్కులు నధికధాత్రీధరములు

ఆ. వసుమతియును దేహ♦వంతంబు లై వచ్చి, మకరకూర్మశింశు♦మార సింహ
శరభసామజాది ♦ జలచరస్థలచర, తతులతోడ సంత♦తంబుఁ గొలుచు. 739

భారతము, సభా. ఆ 1 పద్య 69-71.

—♦ కు బే ర స భ ♦—

క. ధనదుసభ యింద్రసభతో, నెన యగుచు మహావిభూతి ♦ నెంతయు నొప్పుం
దన దివ్యశక్తి నాతం, డొనరంగ నిర్మించె దాని ♦ నుత్తమమణులన్. 740

క. అందుఁ గుబేరుఁడు పరమా,నందంబున నుండు ధర్మ♦నందన విలస
న్మందార పారిజాతక, నందనమందానిలాభి ♦ నందితుఁ డగుచున్. 741

ఉ. వానికి నెయ్యుఁ డై యమర ♦ వంద్యపదాంబుజుఁ డంబికాబృహ
త్పినపయోధరాగ్రపరి♦పీడితవక్షుఁడు భూషణీకృతా
హీనుఁ డశేషలోకగురుఁ ♦ డీశ్వరుఁ డెప్పుడు నంద యుండు నా
నానిశితాయుధాయుతస♦నాథమహాద్భుతభూతకోటితోన్. 742

భారతము, సభా. ఆ 1 పద్య 73-77.

—♦ మ య స భ ♦—

క. సలిలములు లేని తావున, వలువలు వెస నెగయఁ దిగిచి ♦ వాగక తోయం
బులు గలచోటను జేలం,బులు దడియఁగఁ బడియె నిజవి♦భుత్వముదలుఁగన్.743

భాగవతము, స్కం. 10 పద్య 824.

పీ ఠి కా పు ర ము

సీ. ఏపట్టణము మ్రోల ♦ నేలేఱు ప్రవహించుఁ, బృథివికి ముత్యాల ♦ పేరు వోలె
మున్నాటియరువది♦మూర్తిభేదములతో, విహరించు నేవీఁట ♦ వేల్పుపిండు
పీఠాంబచెలియోగ ♦ పీఠహుంకృతిదుర్గ, ననచి కాపుండు నే ♦ వగరికెలనఁ
గుంతీమహాదేవి ♦ కూర్మసేవల్లుఁడు, మాధవుం డేవీఁట ♦ మరగినాఁడు

గీ. పెద్దగవనుల నేపుట♦భేదనమున, నెలమి నిలుచుండు వ్రీడావి♦హీనజఘనుఁ
డట్టి పీఠాపురముఁ జేర ♦ నరుగుదెంచెఁ, బరమశైవుండు శ్రీపరా♦శరసుతుండు.

గీ. నారికేళంపుమట్ట నె♦న్నడిమిచామ, దళములందును బోలె సం♦తతముఁ బాలు
వేణికాసారణులయందు ♦ విస్మయముగ, జగతి నెక్కడివేలేటి♦సాటినదులు. 745

సీ. ఏఁటేఁట వినీటి ♦ నిరుగారునుంబండుఁ, బ్రాసంగువరిచేలఁ ♦ బసిఁడిచాయ
బరిపాకమునవేసు ♦ పనస పండులతావి, యిందిందిరములకు ♦ విందు సేయు

వేఁబోఁకఁబొలుపాయ ♦ వింధ్యాద్రిపవనంబు, పోఁకపుష్పలతావిఁ ♦ బుక్కిలించు
వేశ్యావాటికలందు ♦ విహరించు వలరాజు, సనయంబుఁ జెఱకువిల్లును ధరించు
గీ. నారదంబులవలపు పొన్నలఁ బెనంగి, విచికిలామోదములతోడ ♦ వియ్యముందుఁ
బాటలీపుష్పకేతకీ ♦ పరిమళములు, పొదలవిలసిల్లుఁ బీఠికా♦పురమునందు. 746

భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 52-54.

సీ. పాదగయాక్షేత్ర ♦ పవనపవిత్రంబు, పురుహూతికాంబకుఁ ♦ బుట్టినిల్లు
యేలానదీజలా♦వృతతటాకానీక, మఖిలశక్తులకు వి♦హారభూమి
తోరంపులవణపా♦థోనిధితీరంబు, నిర్మలగౌతమీ♦నికటసీమ
కుంతిమాధవుదేవు ♦ గుణతరస్థానంబు, విలసితభీమసుం♦డలతలంబు
గీ. సేతుకాశిపరియాగాద్య♦శేష దివ్య,తీర్థరాజంబులందుఁ బ్ర♦తిష్ఠ గాంచి
సకలదోషాపనోదక♦శక్తి నలరు, పుణ్యసారంబు పీఠికా♦పురవరంబు. 747

సీ. చక్రవాళాహార్య♦జలధితులోష్ణల, ప్రాకారపరిఖావి♦రాజితంబు
సాంద్రముక్తాసౌధ ♦ చంత్రశాలానేక, భర్మనిర్మితహర్మ్య ♦ శర్మదంబు
కరిసైంధవాంబోళి ♦ కాధేనుధనధాన్య, వనదేవగృహసగో♦పర్ణితంబు
విమలచాతుర్వర్ణ్య ♦ విద్వత్ప్రవిశ్రేష్ఠ, భటనటామాత్యవి♦స్ఫారితంబు
గీ. రాజమాహేంద్రవరదుర్గ ♦ రాజ్యభూరి, భారసంభరణాక్రాంత♦భాసమాన
రావు మాధవన్నృపర♦క్షితంబు, భోగనికరంబు పీఠికా♦పురవరంబు. 748

రుక్మిణీపరిణయము, కూ. తిఁ ప 23-24.

సీ. ఎలమిచే శ్రీకుక్కు♦టేశ్వర శ్రీకుంతి, మాధవస్వామి లే♦సురనిచోటు
హితమూని రాజరా♦జేశ్వరీపురుహూతి,కాశక్తి లభివృద్ధి ♦ గఱపుతావు
గడఁగి యేలామహా♦కల్లోలిని సతంబు, నెసఁగి చుట్టును బ్రవ♦హించుసెలవు
ప్రతినవట్టినరీతిఁ ♦ భాదగయాక్షేత్ర, మోపి పిత్ర్యాణము♦ల్వాపుమనికి
గీ. మతియు నెల్లెడ నాల్గుసీ♦మలకు నడుమఁ, దనిసి ముమ్మాఱు నఱువది♦ద్వైచతములు
గృపను రాజేంద్రునకు జయుం♦బిచ్చు చక్క, విభవశుభవృద్ధికరము శ్రీ♦పీఠపురము.

కా. ఖ్యాతశ్రీఁ ద్రిజగత్ప్రభూతమహిమం♦బౌ కుక్కుటేశాకృతి
జ్యోతిర్లింగము చుట్టుఁ బావనముగ ♦ వ్యూతిక్షుమాభాగమా
పాతాళంబుగనంచు నంచితమతిం ♦ బ్రాజ్ఞుల్ ప్రశంసింతు రా
పూతక్షేత్రిము పీఠికాపురవ♦ప్పున్ యామ్యదిక్కా♦ర్తై. 750

పీ. మర్భికుహర్యక్షు ♦ మర్వారశరభంబు, వైరివారిదవార♦మారుతంబు
నాపదంధతమసా♦హరణప్రభాతంబు, పాపమత్తేభేంద్ర ♦ పాకలంబు

విజ్ఞానచంద్రికా ♦ విలసనేంమోదయం, బైశ్వర్యవనవసం♦తాగమంబు
ఘనపుణ్యసస్యరా♦శ్యనుకూలవర్షంబు, ముక్తికన్యోద్వాహ ♦ ముఖ్యలగ్న
గీ. నుచటి కరుదెంచు జనులక♦యత్నసిద్ధ,ఫలము శ్రీకుంతిమాధవ♦స్వామి దివ్య
మందిరవిమానదేవీప్య♦మానవిపుల, ధామధామసుదర్శన ♦ దర్శనంబు. 751
రామరాయవిలాసము, ఆ 1 ప 64–66.

సర్పపురము

సీ. శ్రీసుదర్శనశంఖ ♦ చిహ్నాంకితముగాక, యెపుడు మిన్నకయున్న ♦ యిల్లు లేదు
బహులోర్ధ్వపుండ్రసం♦పదలేక వృథరైన, ఫాలరేఖలతోటి ♦ ప్రజయు లేదు
వైష్ణవోత్తమభాగ♦వతపాత్వికులగోష్ఠి, వెలిగైనవాటికా ♦ వేదిలేదు
సలిసేయణుఁడు భావ♦నారాయణస్వామిఁ, దప్పించి పరదైవ♦తంబు లేదు
గీ. పరమగీర్వాణయాగవై ♦భవము నెలవు, నిఖిలకల్యాణగుణకేలి ♦ నిలయ మనఘ
దివ్యములు నూటయెనిమిది ♦ తిరుపతులకుఁ, బరమపదమైన శ్రీసర్వ♦పురమునందు.
భీమేశ్వరపురాణము, ఆ 2 పద్య 65, 66.

కాకినాడ

సీ. చంద్రశాలాగ్రివ ♦ సద్వధూచిత్రిక, రచనాముకురభూత♦రాజబింబ
మతిచ్ఛమధురగా ♦ నానుగుణచ్ఛదంగ, రావదద్ధితరంగ♦రవకదంబ
మవనీసుధాజగ్ధి ♦ నివహాసక్కృత్కృత, సవహోమధూమహ్వా♦ష్టదృతశంబ
మురుసుధామయసౌధ ♦ యూథసమాలోక, నరజతాద్రిగవేషి ♦ హారికలంబ
గీ. మాత్రివిచ్ఛవవాస్తవ్య ♦ నేత్రచిత్రి, దీపికాస్తంభజృంభణా♦చిగతభీక
కలశేజాభ్యశేగచ్ఛద♦ఖిలసుపర్వ,గణము శ్రీకాకినాడ ప♦ట్టణము దనరు. 753
సుమనోమనోభిరంజనము, ఆ 1 ప 5.

దక్షారామము

సీ. కామ్యార్థఫలసము♦త్కరకల్పతరువాటి, దళితపాతకకోటి ♦ దక్షువాటి
పరిణుతకల్యాణైక ♦ గుణమణివ్రజపేటి, ధాత్రీకటీశాటి ♦ దక్షువాటి
సన్మనీంద్రారామ ♦ సస్యమేఘుస్ఫోటి, దమితరోగనిశాటి ♦ దక్షువాటి
రథవిమానాతప♦త్రిపతాకగజఘ్నోటి, తాపాద్రిశతకోటి ♦ దక్షువాటి
గీ. దర్వితాశాలతాకోటి ♦ దక్షువాటి, దసరు నిగమావిపురిచేటి ♦ దక్షువాటి
ద్వారసేవితకర్ణాటి ♦ దక్షువాటి, రక్షితేంద్రకిరీటి శ్రీ♦దక్షువాటి. 754
రుక్మాంగదచరిత్రము, ఆ 1 ప 8.

గీ. దక్షవాటికఁ బశ్చిమ♦ద్వారభూమిఁ, బ్రీతివసించును సర్వాంగ♦రమ్య యగుచు
సేవకులపాలి సురశాఖి♦పూవుఁగొమ్మ, కోమలార్ద్రేందుధవళకొమ్మ♦గోగులమ్మ. 755

గీ. దక్షపురమునను త్తర♦ద్వారమందు, నూర్జితంబుగ నుండు మ♦హోజ్జ్వలాంగి
కామితార్థైకసంకల్ప♦కల్పవల్లి, మహితసుగుణమతల్లి శ్రీ♦చండతల్లి. 756

క. సారమతిదక్షవాటిక, ఈరుపుగవనిన్ బ్రసిద్ధి♦తో వసియించున్
హేరాళక్రీడాసం,చారిణి నూకాంబ భక్త♦జనరక్షణకై. 756

క. మట్టయినయట్టి దక్షుని, పట్టణమున దక్షిణంబు♦పార్శ్వపుఁ గవనిన్
నెట్టుకొని వెలసి నిలిచిన, ఘట్టాంబికఁ గొల్వఁ గలుగుఁ♦గామితఫలముల్. 757

గీ. పృథివిఁ బదునెనిమిదియోగ♦పీఠశక్తి, గణములో నెంచ సర్వేశ్వరాం♦గారయగుచు
భీమనాథునిసన్నిధిఁ♦బ్రేమ వెలయు, మాణికాదేవి సకల క♦ళ్యాణమూర్తి. 758

ఉ. ఏదెసఁ జూచినన్ విబుధ♦లేదెసఁ జూచిన మౌనిమండలం
బేదెసఁ జూచినన్ హరిద♦ధీశ్వరవర్గము వాసవాది యం
దేదెసఁ జూచిన న్నవమ♦హేశ్వరమూర్తులు శ్రీనికుంభకుం
భోదరతండు భృంగిరిటి♦హూహూకహాహులు దక్షవాటికన్. 759

సీ. అగ్నిజుండైనను♦నంత్యజుండైనను, బూఁబోఁడియైనను♦బురుషుఁడైనఁ
బరమమూర్ఖుండైనఁ♦బండితుండైనను, చారిత్ర్యగుండైన♦ధనికుఁడైనఁ
బలవంతుఁడైనను♦బలహీనుఁడైనను, బ్రాయంపువాఁడైనఁ♦బంగువైన
నాస్తికుండైనను♦నన్యతవాదియునైనఁ బరఁగగార్దభమైనఁ♦బంది యైనఁ
గీ. గీటకంబైన బకమైనఁ♦గ్రిమియు నైనఁ, బాదపంబైనఁ♦బ్రాణరహిత
మై రహిని దక్షవసచతు♦ర్ద్వారసీమఁ, బొందుఁ గైవల్యకళ్యాణ♦భోగలక్ష్మి. 760

సీ. దక్షవాటీమహా♦స్థానంబులో లేని, యమరులేస్థానంబు♦నందు లేదు
దక్షవాటీమహా♦స్థానంబులో లేని, యర్థమేస్థానంబు♦నందు లేదు
దక్షవాటీమహా♦స్థానంబులో లేని, యమృతమేస్థానంబు♦నందు లేదు
దక్షవాటీమహా♦స్థానంబులో లేని, యజ్ఞమేస్థానంబు♦నందు లేదు
గీ. దక్షవాటిక సకల తీ♦ర్థముల కిరవు, దక్షవాటిక సకలవి♦ద్యలకు గరిడి
దక్షవాటిక విభవంబు♦తానకంబు, దక్షవాటిక శివునియం♦తఃపురంబు. 761

భీమేశ్వరపురాణము, ఆ 1, 6.

రాజమహేంద్రవరము

సీ. కలుషాచలాగ్రమా♦ర్కండేయశివశిర, శ్శశిచంద్రికాధౌత ♦ సౌధవీథి
గోదావరీపుణ్య ♦ కూలంకపాడుల, స్వారితశ్రీపురి ♦ పాదయుగళి
బలవదభ్యున్నత ♦ ప్రాకారపరివేష, గంభూషితాజాండ ♦ మండలంబు
గంధదంతావళ ♦ గ్రైవేయఘంటికా, తంకారముఖరఘం♦టాపథంబు
గీ. రాజబింబాసనానూత్న ♦ రత్నపేటి, వీరరాహుత్తసుభటకం♦తీరవాట్రి
వేమభూపాలరాజ్యాభి♦వృద్ధికరము, సాంద్రవిభవంబు రాజమ♦హేంద్రవరము.762

భీమేశ్వరపురాణము, ఆ 1 ప 42.

సీ. ఉండు నేవీటి మా♦ర్కండేయమునినాథ, సజ్జలింగ మనంగ ♦ శాసనుండు
ప్రవహించు నేవీటి ♦ పశ్చిమప్రాకార, మొరసిగంగమ్మ సా♦గరముకొమ్మ
యావిర్భవించినా ♦ డేవీటికోటలో, బలభేది మదనగో♦పాలమూర్తి
పాలించు నేవీటి ♦ ప్రాగుదక్కోణంబు, నుమబోటి శ్రీముల్ల ♦ గూరిశక్తి
ప్రబలధారాసురత్రాణ ♦ భద్రజాతి, కరిఘటాసైన్యదుస్సాధ ♦ కనకలోహ
గీ. గోపురద్వాఃకవాటప♦రిపీత మతి, సాంద్రవిభవంబు రాజమ♦హేంద్రపురము.

కాశీఖండము, పద్య 58.

ఉ. రాజిలు వేగినాటి కప♦రాజితమైనదిరాజధాని శ్రీ
రాజమహేంద్రిపట్టణము ♦ రాజనరేంద్రునిచేత బాలితం
బై జగతీసతీగళము♦నందును గౌతమితోడ దాలిబో
లై జిగిమించువాగ్ధవ ర♦మాధిప వీర కవీశవంద్యమై. 764

ఉ. బంగరుగిండ్లో యయ్యమృత ♦ భావితకుంభములో యనంగ నో
ప్పం గమలాఘలంబులవి♦పొల్పుగ దత్పరి మాణకాంచనా
ప్తిం గనగట్టివారుకని♦పింప రటం చెలఁగించు నెందు శ్రీ
సంగతి రాణ్మహేంద్రపురి ♦ సంపదుదంచితలీల మించదే. 765

మ. తుసు జాతు ల్పరికింప నేటి కిట ని♦చ్చల్ సర్వవర్ణస్థులున్
సములై మించెద రంచుఁ దెల్పనో యనం♦జానొంద నాబాలవృ
ద్ధముగా నందఱు నాగ్నిహోత్రులుగనే ♦ ద్రైవాచుం ద్రొక్కి
త్రము శ్రీరాజమహేంద్రపత్తనము సం♦స్తవ్యంబు గాదేరికిన్. 766

ఉ. ఏవసతిం గనుంగొనిన ♦ నిప్పరి నొప్పుగ నావకాయనా
మాబిడియూరగాయదగు ♦ మాఁగుచు నూనియలోన డీవలిన్

మోవిడియుం గదాయటులె ♦ మాన్యమిదౌనన మించి రుచ్యమై
సేవిత మెల్లవారికగు ♦ సిద్ధరసాయనమోయనంగడున్. 767

ఉ. రాజమహేంద్రిపూర్వరము ♦ రమ్యముగుం బతకంబుగాఁగవి
భ్రాజితగౌతమీమణిస♦రంబునఁ దత్పురలక్ష్మిపోర్గిడరై
శ్రీజగతుల్ సుభాగ్యయుతుఁ ♦ జెందెడుచంద మెటేంగి కాంచెడున్
దా జలజాక్షిరై యినునిఁ ♦ దామరసాక్షిని నుత్పలాక్షిరై. 768

ఉ. అంగుగమాయలేఁడి మటి ♦ యంగన యయ్యెనొనా మృగాక్షి చి
త్రాంగి సపత్ని పుత్రకునిఁ ♦ దామరసాంబకుఁ గోరి రామి సా
రంగధయుండు దన్ జెటిచె ♦ నంచును దబ్బులిలాడి కేలుగా
ళ్ళం గొఱిగాకయుండఁగ వె♦లాప్పటి దండనుగొండడెల్పెడున్. 769

మ. ధర సారంగధయుం డదోషుఁడని త♦త్పాక్ష్యంబునుం దెల్పి వ
చ్చినొనా నుత్తరదక్షిణంబుల నొగిన్ ♦ శ్రీయున్మ్మకండూద్భవే
శ్వరుఁడున్ శ్రీపతియో జనార్దనుఁడు ని♦చ్చల్ పొల్తు రెద్దానికా
పురమే రాజమహేంద్రనామమున నె♦ప్డుం జూడ నొప్పుం గడున్. 770

ఉ. ఐదువరాలు రూపటిమ♦నైదువరాలగు నంత నట్లుగా
నైదువరా లదెంతవటి♦కైనను నైదువరాలుగానొగిన్
గాఁదగుఁబెంపుగాననిల♦నాకము రాజమహేంద్రిపత్తనం
బేదయివాటు నిత్యశుభ♦వృద్ధి సువిశ్రుతిగౌతమీతటిన్. 771

కుమారసంభవము, ఆ 2.

పలురు

సీ. బహురత్నవిరచిత ♦ ప్రాసాదములచేత, రమణీయమగు గోపు♦రములచేత
యిందిరాకరదివ్య ♦ మందిరంబులచేత, సుకరకపోతపా♦లికలచేత
తపనీయమయదేవ♦తాధామములచేత, పటువజ్రసోపాన ♦ పటలిచేత
భర్మశైలోన్నత ♦ ప్రాకారములచేత, దివిజేంద్రనీలవే♦దికలచేత

గీ. విమలపద్మాకరోద్యాన ♦ సమితిచేత, గంధగజవాజిధేనుసం♦ఘములచేత
ధరణిసురముఖ్యసజ్జనో♦త్తములచేత, భవ్యగతిఁబొల్చు నేలూరి ♦ పట్టణంబు. 772

శివలీలావిలాసము, ఆ 1 ప 63.

నూజవీడు

సీ. ద్విజరాజకేతన ♦ ద్విజరాజధరసిత, ద్విజవాహసన్నిభ ♦ ద్విజగణంబు
కార్తవీర్యార్జున ♦ కార్తికేయార్జున, కీర్తితకుత్రీయ ♦ వర్తనంబు

రాజీవరదనుహా ♦ రాజీవనిధిరాజ, రాజసమ్మితవణి ♦ గ్రాజితంబు
కర్ణణాంచితబాహు ♦ దర్షితవైరి సం,కర్ణణామిత సత్య♦కర్ణ కంబు
గీ. చటులవిక్రమపటురట♦ద్భటచయంబు, నటవిటశ్రేణిరంజిత ♦ నరచయంబు
మత్తవేదండతండంబు ♦ మహితచక్రి, తురగనికరంబు నూజివీ♦ట్వారవరంబు. 773

వల్లవీపల్లవోల్లాసము, ఆ 1 ప 12.

ఆగిరిపల్లి

సీ. మహనీయవిజ్ఞాన ♦ మహిమయుగై ష్ణవ, నిత్యసూరిశ్రేణి ♦ నివ్వటిలగ
దివ్యపదోత్పల ♦ దేవీప్యమానవా,రాహపుష్కరిణీవి♦రజ జెలంగ
వేదశాస్త్రపురాణ ♦ వేదాంతవిద్వన,స్మార్తమా నీశ్వర ♦ సమితి మెలగ
శుకపికారావసం♦శోభితావోకహ,సురుచిరక్రీడాదిగ్ ♦ సొంపు గవగ
గీ. విధిశివాదిసమస్తవి♦బుధవరేణ్య, సేవితాంబుజపదనార ♦ సింహమూర్తి
సంగతావాసమై శ్రీశ♦సదన మనగగ, బరగు మేదిని నాగిరి♦పల్లిపురము. 774

వల్లవీపల్లవోల్లాసము, ఆ 1 ప 36.

సోమరాజుపల్లి

సీ. లవణాబ్ధివేలహే♦లా కాంచియగునంధ్ర, ధరణిమండలికి ము♦ఖ్యాలజల్లి
సంగ్రామపార్థరా♦జన్యరాజ్యశ్రీకి, బెంపుమీఱినజగ♦జంపువెల్లి
దాతలు సముదంచి♦తప్రసూనములుగా, గామితార్థములిచ్చు ♦ కల్పవల్లి
యటువడినాల్గువి♦ద్యలకు నపూర్వఘం,టాపథంబైన ప♦ట్టణమతల్లి
గీ. పంటుసృపకాస్తుభములకుఁ ♦ బాలవెల్లి, కదనజయలక్ష్మితోలుచూలు ♦ గన్నతల్లి
విపులభుజగర్వదర్పిత ♦ విమతరాజ, రాజిహృద్భల్లి ధరసోమ♦రాజుపల్లి. 775

శకుంతలాపరిణయము, ఆ 1.

బొబ్బిలి

సీ. కొర్రివ్వాడివసియార్వ ♦ గుమిదొరగానిడ్డ, బలితంపులగ్గడిం♦పులబెడంగు
మొనలుగామలఁచితీ♦ర్చిననీలిశాసపు, గురిరాతిదంచిన ♦ గుళ్లిసాబగు
నూనెకాకలడేరి ♦ జానైనజిగుటుం,బలి గాచుపెనముల ♦ పదనుతీరు
యుగకాలంతైన ♦ యెత్తిపారనిగురి, నలవోనిగుంపుకో♦పులయొయార

గీ. మారసాతలకలిత×భీరనీర, పరిలుఠన్నక్రికమఠాహి ♦ భయదపరిఘ
యీర బొబ్బిలికోటమా♦హాత్మ్యమరయ, నబ్బురము వింపదే యేరి♦కైన నహహా.

ఉ. బెబ్బులిమీసమైన మెలి♦పెట్టి తెమల్చఁగవచ్చుఁగాని హా
నిబ్బరగండఁడైన ధర♦ణీపతిరావుకులీనుఁడేలునా
బొబ్బిలికోటపైన నడచి ♦ పోరగరాదు కిరీటికైన మా
యబ్బపదంబులాన నిజ♦మాడెద హైదరుజంగుసాహెబూ. 777

రంగారాయచరిత్ర, ఆ 2 ప ఏ 21.

పలివెల

సీ. కుంభసంభవునాజ్ఞ♦కును మీర కిందుండి, కర మర్థి కొప్పలిఁ♦గంబునకును
రంభాదికామినీ ♦ రమ్యవంశేజులైన, కంజనేత్రలఁ దెచ్చి ♦ కాను కిచ్చెఁ
దత్కాంతలీశ్వరా♦స్థలి నింద్రశరికుంభ, గురుకుచకుంభలై ♦ కొప్పలింగ
మున కెంచ నాట్య మి♦మ్మగ సల్పుచుందురు, ప్రతిదినంబున మహా♦ప్రౌఢి మెఱయ

గీ. దక్షవాటీపురంబులోఁ ♦ దనరుచున్న, చంద్రిముఖులట్లు పల్వాల♦స్థానమునను
భాసురేశ్వరమన్మథ♦ప్రబలగోత్ర, చాన లన నిల్చి రమరమా♦నిను లనంగ. 778

చ. మొదలనుపద్మనూతి నవ♦మోహినులాతెఱగంటికొమ్మలన్
ముదమున దారచించి సుమ♦నోహరమూర్తులదక్షవాటికా
సుదతులగానొసర్చి యట ♦ సొంపునఁ బల్వాలవారకాంతలన్
గదలకఁదా సృజించెఁ గర♦కాశల మెప్పుచునుండమానినీ. 779

ఉ. శ్రీమహితప్రభావులు ప్ర♦సిద్ధిగ నిందు వసించుమానవుల్
స్వామి సదాశివుండు గడు ♦ వర్ణనసేయఁగఁ గొప్పలింగమీ
భూమి సమస్తసుస్థ శివుని ♦ పొల్పుపహించిన మోక్షలక్ష్మినే
నేమని చెప్పనేర్తు తర♦శేక్షణ పల్వాలభోగసౌఖ్యముల్. 780

చ. జలజభవాండభాండమున ♦ సన్నుతికెక్కిన ముక్తులందునన్
వలసినమోక్షముల్ గలుగు ♦ వారిజలోచన కాశికానదీ
జలములయందు స్నుంకు లిడి ♦ సంతతమున్ భయభక్తిమీఱఁగాఁ
బలివెలకొప్పలింగమును ♦ పూర్ణనఁజేసినవారి కెంతయున్. 781

ఉ. పంకజపత్రిసేత్ర విను ♦ పల్వాలలోపల వేశ్యవాటిలో
ఱంకని యెవ్వడేఁ బలుకు ♦ రంగుగవానినిఁ బట్టి మీఁద ని
శ్శంకను సోరిమూతలుక♦చంద్రక తారకతోరభూలబా
ణాంకపికాలతోపరమ♦హత్తరహేతులఁ దృప్తు నెఁతయున్. 782

చ. కుసుమసుగంధముల్ సొగసు ♦ గుల్కొడుచూపులు తీయమోవియున్
గసగనిప్రౌఢవాక్యములు ♦ గంధకరీంద్రసమానయానముల్
గొసరివడంకుకానులును ♦ గుత్తపుగుబ్బలు ముద్దుమోములున్
పొసగఁగఁగల్గుకామినులె ♦ పొందుగఁ బల్వేలపట్టణంబునన్. 783

ఒడయనంబివిలాసము, ఆ 6 పే 112.

జగన్నాథము

సీ. తతధూపధూమవి♦స్తారితాంభోధర, పటలోన్నటధ్వజ ♦ పటయుతంబు
హారిసీలచురకత ♦ కుసుమవిందవిద్రుమ, కృతమణిస్తంభసు♦శ్రీపదంబు
తప్తహాటకనిర్మి♦తద్వారబంధబం,ధురవజ్రకీలితా♦ర్గళయుగంబు
నఖిలదిగ్దేశాగ♦తానేకమానవ, మహితసింహద్వార ♦ మంటపంబు
గీ. విశ్వకర్మతపోబలా ♦ విష్కృతంబు, సర్వగీర్వాణసంఘాత ♦ సన్నుతంబు
నగు జగన్నాథదేవు డే♦వాలయంబుఁ,గాంచియారాజుకృతనమ♦స్కరణుఁడగుచు
వాసవదత్తాపరిణయము, ఆ 4 పద్య 71.

సీ. తతసరిద్ఝరచర♦త్సితగరుద్వరగరు,ద్భవమరుత్పదసర♦ద్విజవార
మతిలసద్వదనస♦న్మతిమిషత్పరిహాస,త్పతివసద్రతిహాస♦త్సుతనుజాత
మభిలలద్ధరదల♦త్సుభవలత్సుమగల,న్మధుమిళ్ఝరఫల♦న్మహిజజాల
మసులహృత్పికగహద్రుమబృహత్కసుమభృ,త్కలుషహృద్ధరణిభృ♦త్కలితసిద్ధ
గీ. మన్యయానందగాయక♦శ్రావ్యగాన, భవ్యసౌధాగ్రనిర్మిత ♦ నవ్యకాంతి
దివ్యదింద్రశిలాగార ♦ దివ్యభీకు, సేవ్యమౌజగన్నాథ♦సీమఁ గాంచి. 785

సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. నలినాక్షునాసతి ♦ బలవత్తరంబు త,ద్భక్తావశిష్టాన్న ♦ భోజనమున
వర్ణాశ్రమాచార ♦ నిర్ణయం బిందులే,దాభగవంతుండు ♦ పాభవంబు
తనర నన్నము బ్రహ్మ♦యనుశ్రుతివాద్యార్థ, మగువరమాద్వైత ♦ మాదరాతి
రేకంబునస్ఫుటీక♦రించె నిచ్చట నిది, యావేదమౌనిది ♦ వ్యాజ్ఞకహేమ
గీ. కహహ యిక్ష్వాకు హారినివేది ♦ తాన్నము భువ, నేశ్వరక్షేత్రమందుఁ ద♦త్క్షేత్రవిని
వేదితాన్నము మదిశంక ♦ విడిచి కమన,వచ్చుఁ గుడిచిన సద్గతి♦వచ్చు మతియు.

బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 2.

హస్తినాపురము

(ఢిల్లీ)

సీ. శ్రీరమణాంగుష్ఠ • శిఖరీంద్రిమథితార్ణవ,రణపయోధిజసుధా • రస మనంగ
భువనరక్షక సదా • శివ సిద్ధయోగీంద్ర, సంభృత సిద్ధగ • సం బనంగ
భూరిమేఘాళి వి • స్ఫుటపత్ర పుష్ప-రా,శిందభూరిత మక • రంద మనఁగ
ధరణీవధూమహీ • ధర పయోధరభాగ, లక్షితక్షేమ చే • లంబనంగఁ
గీ. దనరు గంగాతరంగిణీ • తటమునందు వెలయుఁ ద్రిభువనవిఖ్యాత • విభవవిజిత
దేవతాపురభోగవ • తీపుర క్షు,మాపనానాపురము హస్తి • నాపురంబు. 787

దశావతారచరిత్రము.

మ. కల దుర్విన్ బలగర్వితాహితకచ • గ్రాహాగ్రహోద్యద్భుజా
గ్రళ రాజద్ద్విజరాజగోత్రి శిఖర • భ్రాజన్యసౌజన్య పు
ష్కలసద్వస్తు సమస్తహస్తినగరా • ఖ్య ప్రఖ్య రాజన్యతీ
తిలకం బంగకళింగవంగముఖ వి • ద్వేశాధిపాశాస్యమై. 788
మ. స్ఫురదాకాశతరంగిణీ మధురవాః • పూరమ్మ్రలం ద్రిఁగాఁ
గరమభ్రమ్మ్మున కెత్తి హత్తిన మహా • గంధేభరాజంబనన్
హరినీలద్యుతి తీవ్రవప్రవలయం • బై యున్నత ద్వారగో
పురమై హస్తిపురంబు పేరునకుఁ బెం • పుం గూర్చు నభ్రాతతమున్. 789
సీ. చూపట్టు నొకవీథి • సుకుమారతరపద,క్రమణ మాతంగచం • గములగములు
కనుపట్టు నొకవీథి • ఘణఘణ క్వణ రణ,ద్ఘంటికారవశతాం • గములగములు
సనిపించు నొకవీథిఁ • జక్రచంక్రమణాది, గమన దుర్గను తురం • గములగములు
మొనసూపు నొకవీథి • ఘనభుజార్గళనిర్గళ్గళవాహినీపుహో • గములగములు
గీ. తివుచునొకవీథి బధిరిత • దిగిభరాజ, కర్ణకోటరపాటన • కర్మసమగ్ర
పటహ డిండిమ భేరికా • పణవమర్ద,ళ్ర ప్రముఖ హృద్యవాద్య కో • లాహలములు.

శకుంతలాపరిణయము, కృష్ణ. ఆ 1 ప 48.

ప్రేపల్లె

మ. యమునాతీరమునందు బృందవరి బా • గాపల్లె రేపల్లెనాఁ
బరగున్ గొల్లలపల్లె తజ్జనులసౌ • భాగ్యంబు వర్ణింతు మె

ల్లమిగా నంబటు కొల్లలాణుఁరు సా♦లన్నేత తన్నేతయై
యమితానందుఁడు నందుఁ డందు దగు దే♦వాధీశభోగంబులన్. 791

సీ. తీరుగాఁ గైసేయు ♦ దేరులచందానఁ బొదుగులతోటి యా♦కదుపు లమరఁ
గనుగానక మదించు ♦ గజములకైవడి, కొమ్మలపృథుభము♦లొక్కరు మిగులఁ
జివ్వకు నటుగాలుఁ♦ద్రవ్వువీరులకీతి, జలపోరిపెనఁగు కో♦డెలు చెలంగఁ
జెంగువగాఁటు తు♦రంగములవితానఁ, జూడకైనలేగలు ♦ సొంపు మిగుల

గీ. నదియొ చతురంగబలములై ♦ యతిశయిల్లు, మొల్లమైయున్న రేపల్లె ♦ నల్లుకొన్న
ఫలితవనములు కోటలై ♦ పరిఢవిల్ల, నందుఁ జెలువొందు నందుఁ డా♦నంద మొంది.

రాధామాధవసంవాదము.

కంచి

సీ. ముసువంగ నేర్తురు ♦ మూలకాపటికెగాఁ, జికురబంధములీగి ♦ జీరువాఱఁ
బొన్నపువ్వులఁబోలు ♦ పొక్కిళ్లుబయలుగాఁ, గట్ట నేర్తురు చీర ♦ కటిభరమునఁ
దొడువంగ నేర్తురు ♦ నిడుఁబేలుఁ జెవులంమ, నవతంసకంబుగా ♦ నల్లిపువ్వు
పచరింప నేర్తురు ♦ పదియాఱువన్నెల, పసిఁడిపాదంబులఁ ♦ బట్టుచేలఁ

గీ. బయ్యెదయు నిగ్గుఁ బాలిండ్లఁ ♦ బ్రాఁకనీక, తఱిచు పూయుమ రొడల గం♦ధంబుఁ
బసుపు, బందికత్తెలు సురతప్ర♦పంచవేళఁ గంచియఱివత లసమాస్త్ర ♦ ఖడ్గలతలు.

కాశీఖండము, ఆ 8 ప 109.

క. నరుఁ డొక పుణ్యముఁ జేసినఁ, బరువడి నది కోటిగుణిత♦ఫలదం బగుటన్
ధరఁ బుణ్యకోటియనఁగాఁ, బరఁగుం గాంచీపురంబు ♦ ప్రతియేపురముల్. 794

సీ. ఘనతరసౌధాగ్ర ♦ కనకకుంభము లవి, కమలమిత్త్రనిద్రశ్య ♦ కరణిఁ జూపఁ
బ్రాసావళీలిత ♦ బహురత్నదీధితు, లింద్రచాపంబుల ♦ నీనుచుండఁ
బ్రతిసుందిరధ్వజ♦పటుశీతపవనంబు, సిద్ధదంపతులమై ♦ సేదఁ దేర్చ
గంధసింధురతురం♦గములసాహిణములు, శ్రీకాంత కేకాంత ♦ సీమగాఁగ

గీ. నాపణంబులఁ బచరించు♦నట్టి సరకు,లగ్ధపతివైభవంబుల ♦ నపహసింప
రమ్యమైయున్న కాంచీపు♦రంబుతోడ; నితరపురముల నుపమింప ♦ వెట్లువచ్చు.

విక్రమార్కచరిత్రము, ఆ 7 ప 117, 118.

సీ. ఏపట్టణము ముక్తి♦హేతు సప్తపురాంత, రభిగణనాతి వి♦ఖ్యాతశాలి
ఏపట్టణము ఖేల♦దేకామ్రివిభు శిర,స్సింధు మత్సరిసర♦శ్రీవిభాసి
ఏపట్టణము సము♦ద్గీర్ణ కామాక్షీ త,పఃసరిపాక సం♦పద్విధాయి
ఏపట్టణము సరి♦గ్భూప్రవాగ్దేవతా, సంశ్రీయాంచిత సము♦స్తద్విజాళి

తే. బ్రహ్మయజ్ఞపాహోమ ♦ పరిమళసహ,జాత సాక్షాత్పరబ్రహ్మ ♦ సన్నిధాన
భాగ్యసౌభాగ్యయోగ్య మే♦పట్టణంబు,పుణ్యతరమైన యాకాంచి♦పురముగనియె.
కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 180.

సీ. వెలయనేవీడు ని♦ర్మలధర్మమహిమచే, ధాత్రి సత్యవ్రత♦క్షేత్రి మనఁగఁ
బ్రవహించె నెందు వే♦దవతిపేరిఁట బ్రహ్మ;దేవునింతి సరస్వ♦తీసమంతి
కావించె నెచట ని♦ష్కామధీమహితుఁడై, హరిగుఱించి విరించి ♦ యధ్వరంబుఁ
జవిచూచె నెచ్చోట ♦ సవనాగ్నిహుత మహా,హుతి హవిస్సారము♦బ్జోదరుఁడు

గీ. కటకమాత్రంబె యది విశం♦కటజలగ్రి,హగ్రిణ విగ్రిహాయస్త ♦ హస్తివరద
చిరదయావాల మోక్షుల♦క్ష్మీవిశాల, కటితటీనూత్న కళ్యాణ♦కాంచి కాంచి. 797

శా. ఆకాంచీనగరీమణి స్వ్వెలయు నా♦హానారికేళంబు ల
స్తోకానేకరసాలసాలపనసా♦శోకార్జునక్షీరరం
భాకమ్రికముక ప్రియాళుబదరీ ♦ భల్లాతక ప్రస్ఫుర
న్నాకశ్మీరుహవాటిఁ గూటిజగదా♦నందంబుగా నెప్పుడున్. 798
వైజయంతీవిలాసము, ఆ 2 ప 65.

కాళహస్తి

సీ. సంసారపారదో♦చ్చాటనానలకీల, కలుషసంచయతామ్రి♦గంధకంబు
కామలతామూల ♦ కందకుద్దాలంబు, సంకల్పపాషాణ♦టంకముఖము
రాగశాలివనాంకు♦రకడంగరీయంబు, శంకాకళంకభు♦జంగనకుఠి
నవమనోగోరాజ ♦ నాసికారజ్జువు, కోపనేక్షణవిశి♦ఖోపలంబు

గీ. దివ్యదేశికహంసోప♦దిష్టమార్గ, నిర్గుణధ్యానసంధాన♦నిరుపమాన
సౌఖ్యసంపన్న సాధక♦జననివాస, మమృతలింగాకరము కాళ♦హస్తిపురము. 799

మ. జనలోలోన్నత మైన తత్పరము తూ♦చా తప్పకుండంగ వ
ర్ణన సేయన్ వశమౌనఁ గీటమున కై♦నం జక్రికైనన్ మదాం
ధునకైనన్ బహుజీవహంతకయినన్ ♦ దుర్వాసనం బాసి మో
క్షనిధిం గొల్ల గొసంగవచ్చునఁటపై♦జాడన్ విలోకించినన్. 800
కాళహస్తిమాహాత్మ్యము, ఆ 1 ప 17, 20.

వేంకటగిరి

మ. వటితహరిజ్ఞయేందిరకు ♦ నాటకరంగ మనంతవైభవో
త్కటమున కాలవాలము త♦ప్తసువిద్యల కాటపట్టు ను

దృఢభటసింహకోటులకు ♦ భర్మమహీధరగహ్వరంబు వేం
కటగిరిపట్టణం బలరుఁ ♦ గాంతిజితామరరాజధానియై. 801

గీ. గాఢపుణ్యంబులకుఁ గాఁ♦కాపురంబు, కలిత సౌభాగ్యముల కల♦కాపురంబు
కాంతిసంపదలకు ద్వార♦కాపురంబు, కాపురము సేయువారల ♦ కాపురంబు.802

గీ. విప్రులునుయోధవరులుబు♦త్విజులునచట, ననిశమునుశాస్త్రజీవులై ♦యలరుచుండ్రు
వారి ముంగిళ్లు సంతాన ♦ భూరుహములు, నాకపద మప్పురంబునె♦న్నంగఁదరమే.
శిశుపాలవధ, ఆ 1 పే 3.

కుంభఘోణము

గీ. తూరుపున నాలుగామడ♦మేర తామ్రమచట హేమాబ్జ వనిమించు♦నందుఁగుంభ
ఘోణ మెప్పును గీర్వాణ♦కులము పొగడ, నాతటమునలక్ష్మీసర♦మతిశయిల్లు.

క. తనపేరిటి ఘనతపమున, నొనరించిన మడుఁగుగాన♦నున్నది యిపుడున్
వనజనివాసిని యచ్చట, మునుకొని యది క్షేత్రములకు ♦ ముఖ్యము చందాన్. 805

గీ. అచట నొకపూట స్నానంబు ♦ లాచరింప, ధనరు స్వర్గంబునాసర♦త్రియమునిల్చి
నరుఁడు పూనిక నంబుదా♦నంబుసేయఁ, బితరు లెల్లను ముక్తిసఁ♦ప్రీతిఁ గంద్రు.
శేషధర్మము, ఆ 4.

శ్రీవిలుబుత్తూరు

మ. లలితోద్యానపరంపరాపికశుకా♦లాపపరితిధ్వానముల్
వలభీనీలహరిన్మణీపికశుక♦స్వానభరిమంబూన్న మి
న్నులతో రాయునువర్ణసౌధముల నెం♦దుం జూడఁ జెన్నొంది శ్రీ
విలుబుత్తూరు సెలంగుఁ బాండ్యనగరో♦ర్వీరత్న సీమంతమై. 807

ఆముక్తమాల్యద, ఆ 1 ప 51.

మధురాపురము

చ. మధురమణీయకేళిఁ దన ♦ మంజుళవంజుళకుంజమంజరీ
మధురసధారలన్ రమణ ♦ మానితమానితమానినీమణీ
మధురవచోవిలాసముల ♦ మాసతమాసరమైకవాసమై
మధుర యనంగ నొక్క పురి♦మండితమామహిమండనంబునన్. 808

దశావతారచరిత్ర, ఆ 9.

ఉజ్జయిని

జి

సీ. చెలువొందు నేపురి ♦ శృంగారముగఁ గాల, కంఠుఁ డొప్పుఁడు మహా♦కాలసంజ్ఞఁ
గోటిలింగంబులు ♦ కొమరారు నేపీట, సంధ్యాత్రయమహోప♦చారగరిమ
విలయాంబునిధిపూర♦ములయందుడిందక, వెనుపొందు నేపుట♦భేదనంబు
యుగయుగంబునయందు ♦ నొక్కొక్కదివ్యాభి, ధానంబు నేరాజ♦ధానిభూను

గీ. నంబికాదేవి యేపట్ట♦ణంబునందు, శ్రీమహాకాళినా మతి♦శ్రీవహించు
నట్టియుజ్జేని యోగపీ♦ఠాభిరామ, మైహికాముష్మికప్రద♦నాద్యసీమ. 809

శ్రీ. ద్వారవతి యవంతి♦వారాణసి యయోధ్య, మధుర పుణ్యకోటి ♦ మాయ యనఁగ
నలఘుముక్తిదమ్మి♦లగుపట్టణములందు, నగ్రగణ్యయుజ్జ♦యినిపురంబు. 810

వికీమార్క-చరిత్రము, ఆ 2 పద్య 41, 42.

అలకాపురము

చ. అనుదినపద్మసంఖ్యలస♦దక్షయముఖ్యవిధానయుక్తమై
యనుపమనిర్జరీగణస♦మంచితగానవిశిష్టమై త్రిలో
చనమకుటేందుఖండరుచి ♦ సంచయధౌతసుపర్ణహర్మ్యమై
ధనదునిపట్టణం బమరుఁ ♦ దద్దయు వస్తుసమృద్ధి నెప్పుడున్. 811

పద్మపురాణము, ఆ 3 ప 106.

సీ. ఏపట్టణమునకు ♦ నెలఁదోఁటనందనా, రామంబుచెలిచైత్ర♦రథవనంబు
క్రీడావిహారదీ♦ర్ఘిక యేపురమునకు, మధురామృతాంబువు ♦ మానసంబు
మాణిక్యముకురబిం♦బంబు కైలాసమే, నగరివారవధూజ♦నప్రతతికి
నేపీటిపాలిమేర ♦ యింతయం తనరాని, దవ్వునందున్నయు♦త్తరపుదిక్కు

గీ. పృథివితొడవైనయప్పుట♦భేదనంబు, రాజధానిగఁ దారకా ♦ రాజమౌళి
రాజితంబైనకృపవెంపు♦ప్రాపుగాఁగ, రాజరాజుపేరను నేలె ♦ రాజసమున. 812

కాశీఖండము, ఆ 4 ప 162.

ద్వారకాపురము

సీ. త్రిదివంబుకంటె ను♦ద్దీపితంబై విశ్వ, కర్మమానససృష్టి♦కలన నగుటి
యంభోధిపరిఘుయై ♦ యలరారదేవతా, వ్రజులకు నసాధ్యంపు ♦ దుర్గ మగుటి
తను నేలువాఁడు ని♦త్యస్థిరలక్ష్మితోఁ, బ్రాణేశుఁడై జగ♦ద్భర్త యగుటి
హరుకోపశిఖిఁ గాచిఁగి ♦ యడఁగినమదనుండు, తనయందుఁ దనుసిద్ధి ♦ ధన్యుఁడగుటిఁ

ఆ. దనక కాని వేఱు ♦ ధరణీతలంబున, నితరనగరములకు ♦ నెందు లేక
యుల్లసిల్లియు ననుప♦మోదాత్త దీప్తమై, పొలుచు యాదవేంద్ర♦పురము గనిరి.
హరివంశము, ఆ 4 ఉత్త.

ఉ. ద్వారకయన్ పురీవర ము♦దంచిత కాంచనరత్న కీలిత
ద్వారకవాట మంశుకజ♦వాతనిరుద్ధవభశ్చరన్మ ము
ద్వారకనద్ధ్వజ వ్రజమ♦ధఃకృతసౌరపురీసురీతిభృ
ద్వారకలంకబింబ మది ♦ వార్నిధిఁ జొప్పడి యొప్పు నెప్పుడున్. 814
చమత్కారమంజరి, ఆ 1 ప 19.

సీ. ఏవీథిఁ జూచిన ♦ శ్రీవిష్ణుకల్యాణ, కల్యాణవైభనా♦కర్ణనములు
నేసీమఁ జూచిన ♦ ప్రాసాదశృంగార, శృంగారలీలాని♦రీక్షణములు
నేవాడఁ జూచిన ♦ నావాసకల్పాగ, కల్పాగసుమ రసా♦ఘ్రాణనములు
నేజాటఁజూచిన ♦ నానారసారాల, సారాలసానిల♦స్పర్శనములు
గీ. నెందుఁ జూచిన సంతతా♦నందజాత,నందజాతగుణాస్వాద♦నములు గలిగి
యీర సకలేంద్రియప్రీతి ♦ నావహించు, కాఁపురంబున నా ద్వార♦కాపురంబు.815
ముకుందవిలాసము, ఆ 1 ప 102.

ఉ. వారక తత్త్వహృద్వ్యసని♦వారక విప్రగృహాంతరస్థబృ
ందారక సద్విలాసన్నప♦దారక ఘోరభవార్ణవార్తిని
స్తారక సౌధయూథచర♦తారక నూత్నచిరత్న రత్నవ
ద్వారకయై పురాగ్ర్యమగు ♦ ద్వారక పశ్చిమవారిధిం దగున్. 816
బలరామక్షేత్రమాహాత్మ్యము, ఆ 1.

సీ. నునుకొంపనపుగోడ♦లను విన్దఱుముమేడ,లనునందమగువాడ♦లను దనర్చి
తొగరొల్కుపగడాల♦తెగతళుక్కుమొగరాల,వగగుల్కుమొగసాల♦లఁగడుమించి
సిరిగాంచు నల్లిండ్ల♦దరినించు వాకిళ్ళ, నెఱిమించులనగల్లు ♦ నొఱపుసెఱపి
బలుహాటకకవాట♦ములవాటమగుకోట,లనుదోఁటలను పేట♦లను జెలంగి
గీ. తొగలరాచట్టుమేల్ జిగా♦జిగిజిగిలెలఁ,దమ్మికెంపులయోరులఁ ♦ దగుగవనులఁ
గ్రొత్తముత్తెంపుఁజికిలిమ్రు♦గ్గులఁ గలిమికిఁ, గాఁపురంబుగఁదగు ద్వార♦కాపురంబు.
శ్రీకృష్ణకల్యాణము, ఆ 3.

లంకాపురము

సీ. మహి మహిళాశిరో♦మణిరత్నరంజిత, నూపురం బల్ల లం♦కాపురంబు
పద్మాదినవనిధి ♦ సద్మాళివిజితాల, కాపురం బల్ల లం♦కాపురంబు

వీరరావణలోక ♦ విజయలక్ష్మీ శాలి, కాపురం బల్ల ల ం♦ కాపురంబు
దప్తచామీకర♦ సప్తసాలాశ్లిష్ట, గోపురం బల్ల ల ం♦ కాపురంబు
గీ. నిశిచరాధిప భుజబలా♦ నీతభాను, చంద్రదేవేంద్రిపావక ♦ శమనదనుజ
వరుణవాయుకుబేరమా♦ హేశరమకు, గా ర పురం బెన్ని చూడ ల ం♦ కాపురంబు. 818

సీ. ఏవంక ర గన లంక♦ నేణాంకరత్నాంక, మహిసమట్టంకిత ♦ మందిరమ్మ్
లేదండ ర గన ర జండ♦ వేదండ రథకాండ, కోదండరథచమూ♦ కోటికోటు
లేచెంత ర గనవింత ♦ లింకిందిరాక్రాంత, పారిజాతలతాంత ♦ పరిమళమ్మ్
లేసీమగనరామ ♦ హేమాదిసురభూమ, సతాక్రమినీమణి ♦ సంచయములు
గీ. వెలయ డేవేంద్రిపురమును ♦ వెక్కిరించి, దివ్యకౌబేరపురమును ♦ ధిక్కరించి
మెఱయు నవరత్నరత్న చా♦మీకరాంత, కుట్టిమంబు సురద్వేషి ♦ పట్టణంబు. 819

నరసభూపాలరాజీయము, ఆ 5.

కాశీపురము

సీ. దేవేంద్రిభోగంబు ♦ సేవగింపడు గదా, కాశిలోపల ర జావ ♦ గలిగినతడు
ధననాయకత్వంబు ♦ ద్రస్తరింపడు గదా, కాశిలోపల ర జావ ♦ గలిగినతడు
గంధర్వసౌఖ్యంబు ♦ కాకుసేయడు గదా, కాశిలోపల ర జావ ♦ గలిగినతడు
నాకలోకసుఖంబు ♦ నోకిలింపడు గదా, కాశిలోపల ర జావ ♦ గలిగినతడు
గీ. గరుడఖేచరయక్షరా ♦ క్షసభుజంగ, సిద్ధవిద్యాధరోల్లస ♦ చ్ఛ్రీవిభూతి
తొత్తువలెఁజూడఁడొకనాఁడు ♦ మూరమునసె, కాశిలోపలఁజావంగఁ ♦ గలిగినతెఁడు.

ఉ. ఎంగిలిదిన్నపాపము మ♦ హీసురహత్యయు నన్య కామినీ
సంగమదుష్కృతంబు మఖ♦ శాసనదోషము మాతృమస్తకం
బంగనఁ గొట్టివై చినయ♦ ఘూవళిఁ బాయును విశ్వభర్తపై
రంగగు కాశికాపురవ♦ రంబున నిల్చుటఁజేసి భూసురా! 821

ఉ. ప్రాణముతోడనుండి బహు♦ భంగులఁ బుణ్యము లాచరించియుం
బోణిమిగాఁగ మోక్షమును ♦ బొందుట దుర్లభ మగ్రజవ్మ! వా
రాణసియందుఁ జచ్చిసుక ♦ రంబుగఁ గాంచు సమస్తజంతువుల్
రాణ విరించికిం బడయ♦ రానిపృషధ్వజరూపసంపదల్. 822

క. విషమెక్కుఁ దలకుఁ మెసఁగిన, విష మన్నితంబై తనర్చు♦ విషమాస్త్రిఁడు వి
ద్విషుఁడై యణంగుఁ గాశి, విషయమునన్ దెగిన జంతు♦ విసరంబులకున్. 823

చ. కరి కరితోలుఁ గప్పు నుర♦ గంబురగంబు ధరించు శాక్వరం
బిరవుగ శాక్వరంబుగని♦ యెక్కు మృగంబు మృగంబుఁ దాల్చు భూ

సుగవర కాశిలో నధిక♦సు ప్తి వహించిన తత్క్షణంబ యే
ప్రమల కివ్విభూతి పరి♦పూర్ణత నొందుఁ దలంచిచూచినన్. 824

శా. శ్రీవిశ్వేశ్వరుసాటిదైవమును గా♦శీక్షేత్రముం బోలుపు
ణ్యావాసంబును జహ్నుకన్యసరిత్♦వ్యంబైనతీర్థంబు డే
జోవిఖ్యాతివిశాలనేత్రి కెనఁగాఁ♦ జూపన్ మహాశక్తియున్
భావింపన్ సమకూరు నెట్లఖిలభూ♦భాగంబునన్ భూసురా. 825

సీ. కల్పవృక్షము లిందుఁ♦గలగోగణము లెల్లఁ, సిద్ధలింగము లిందు♦ చిడిపిరాలు
కామధేనువు లిందుఁ♦గలగోగణము లెల్లఁ, పటుసుధాంబుధు లిందు♦ పల్వలములు
గంగానుమము లిందుఁ♦గలనిర్ఝరము లెల్ల, నమరు లిందుఁ జరించు♦ సంత్యజనులు
ఖగకులాధిపు లిందుఁ♦గలమశకము లెల్ల, సంజీవిలత లిందు♦ కుంజసమితి

గీ. పసనవేదులునగునిందు♦వరుసగోచ,రంబులగుచున్న గండశై♦లంబు లెల్లఁ
గమలగర్భనకైనసీ♦ కాశిమహిమఁ, బ్రస్తుతింపంగవచ్చునా♦ ప్రాభవమున. 826

క. కాశీసంస్మరణంబును, కాశీదర్శనము గాశీ♦కానివసనమున్
కాశీతరణము గలనరుఁ, డాశంభునిరూపుఁదాల్చు♦ నాశ్చర్యమునన్. 827

రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 55, 62.

సీ. కాశికానగరంబు♦ కడసీమమున నున్న, చండాలుఁ బోలరా♦ ఖండలాదు
లావందవనములో♦ ననశనస్థితి నున్క, భువనసామ్రాజ్య వైభవముఁ బోలు
నవిముక్తక్షేత్రుఁ♦ డయ్యేనఁ బతితుండు, నశ్వమేధాధ్వరా♦హర్తదొరయు
వారణాసీసంభ♦వంబైన మశకంబు, నైరావణముతోడ♦ నవఘళించు

గీ. నాటుకొని శ్రీమహాశ్మశా♦నమున నున్న, యణుకనగ్నాలవట్టుఁడైన♦ నాగ్రహమున
గర్వితోద్ధతినేతెంచు♦ కాళరాత్రి, మృత్యుదేవతమునిపండ్లు♦ మెఱుకఁజాలు.828

గీ. ఎన్నికల్పంబులరిగిన♦ నెడలిపోవ, దెంద రింద్రులు గడచిన♦ నెలమిదప్ప
దెన్ని మన్వంతరంబులు♦ చన్న నెపుడుఁ బసిమిదప్పదు కాశికా♦పట్టణంబు. 829

సీ. భర్గంబు కాశికా♦స్థానమధ్యంబున, నాల్గుపాదంబుల♦ నడచియాడు
నర్థంబుకాశీపు♦రాంగణంబునయందు, నానాప్రకారమై♦ వీనుమిగులుఁ
గానుంబుగాశికా♦కటకఘంటావీథి, గర్వించురాజులో♦ కలబుతేవ
మోక్షసంపదలు గా♦శీక్షేత్రమునయందుఁ, బ్రవ్వితండంబులై♦ నివ్వటిల్లుఁ

గీ. గాశి కల్యాణమునకాది♦కారణంబు, కాశి యణిమాదిసిదుల♦ కట్టుపట్టు
కాశి జనలోకసంకల్ప♦ కల్పవల్లి, కలుషపిశితంబు మెసవు రా♦కాసికాశి. 830

కాశీఖండము, ఆ 2 ప 47-50.

క. చిరనిద్రయొండుచోటుల; నరయంగా దుఃఖహేతు♦వనఁగాఁ బరగుం
బరమానందప్రదమా,చిరనిద్రయకాశి నిట్టి♦ చిత్రము గలదే. 831

చ. చెలువగు కాశికామపిమ♦చిత్రము చెబ్బునిలేడి మ్రింగి యాఁ
కలిచెడ కెద్దుఁ బట్టఁ బులి♦కాటున నెద్దును నెద్దుపోటునన్
బులియు శరీరమున్ దొరఁగ♦ బోరన లేడ్డొక లేడిఁ బట్టుటల్
పులిపులితోలుగప్పుటయుఁ♦ బొల్పగునెద్దొక యెద్దు నెక్కుటల్. 832

సీ. రూపమొక్కటి రెండు♦రూపులై చెలువొందు, మూఁడుమొనలపోటు♦ ముట్టుఁబట్టు
బాహుచతుష్కంబుఁ♦ బంచాస్యములుఁ బూన,షణ్ముఖువైఁభేము♦ సలుపుచుండు
సప్తాశ్వచంద్రులీ♦క్షణములుగానొప్పు, నెనిమిదిమూర్తుల♦ వినుతికెక్కు
నవనిధీశసఖుండ♦నంగఁ గీర్తి వహించుఁ, బదికొంగులైన యఁ♦బరము గట్టుఁ
గీ. బదునొకండుపిథంబులఁ♦ బ్రణుతి కెక్కు, వెలయఁ బండ్రెండుగనుపుల♦విల్లుపట్టు
గర్మషాశలవిత్రవి♦ఖ్యాతి మెఱియుఁ, గాశిలో మేను దొఱఁగిన♦ ఘనయశుండు.833

విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 190-192.

సీ. కైలాసగిరికిని♦ గాశికాపురి సాటి, గగనసర్వంతికి♦ గంగసాటి
విఘ్నేశునకు డుంఠి♦విఘ్నేశ్వరుఁడు సాటి, రహిఁ గుమారునకు భై♦రవుఁడు సాటి
ప్రమథవర్గములకుఁ♦ బాశుపతు ల్సాటి, సురలకు నిచటి భూ♦సురులం సాటి
యదిరాట్ప్రతికి♦ సన్నపూర్ణయె సాటి, హరునకు విశ్వనా♦థకుఁడు సాటి
గీ. యందు వృషభేశ్వరున కిందు♦ నంది సాటి, రుద్రకన్యల కీసుంద♦రులు నె సాటి
చాటుచున్నవి శ్రుతులు ము♦జ్జగములందు, నిందులకు సంశయము వల♦దిందువదన.

సీ. ఇచటి వాక్యము లెల్ల♦ నచలితప్రణవపం,చాక్షరీమంత్రంబు♦ లజ్జగంధి
యిచటి సంచారంబు♦ లెల్ల మహాప్రద,క్షిణము లుత్పల్ల పం♦క్తిహాక్షి
యిచటఁ బరుండుట♦ లెల్లను సాష్టాంగ, దండప్రణామముల్♦ తలిరుబోఁడి
యిచటి నిద్దుర లెల్ల♦ హితనిశ్చలాభ్యాస, యోగసమాధులు♦ నాగయాన
గీ. యిచటి నరు లెల్లఁ బ్రమథులె♦ యిచటి పశువు, లెల్ల నిర్జరధేనువు♦ లిచటి తరువు
లెల్లఁ గల్పమహీజంబు♦ లెంచిచూడ, నివియె భూలోకకైలాస♦ మిందువదన.835

పట్చక్రవర్తిచరిత్ర, ఆ 8 పద్య 100, 101.

ద్విపద. మణిరాశి యింపుల♦మహిమ వర్ణింపఁ, బదినూఱుముఖముల♦ఫణియునుజాలఁ
డిది వేదవిఖ్యాత♦మిది ముక్తిపూర్ణ, మిది స్వర్గసోపాన♦మిది సిద్ధసేవ్య
మిది దోషచయదూర♦మిదితీర్థసార, మిది భుక్తిముక్తిప♦మిది సత్యచరిత
మిది శంకరక్షేత్ర♦మిట్టి చిత్రంబు, కంతునికోటికోసి♦కన్నులు మూసి

చింత లొక్కటిఁ జేసి ♦ శివుఁ దలపోసి, యలసంతతోల్లాస♦మందెడువాసి
గలిగించునీకాశి ♦ ఘనపుణ్యరాశి, వామాక్షి విపుల్ని ♦ వధియించునతఁడు
కామాంధుఁడై తల్లిఁ ♦ గదిసినయతఁడు, నుడుగక సురఁద్రాగు♦మండెడునతఁడు
వనితల శిశువుల ♦ వధియించునతఁడుఁ, గినుకతై ధేనువుఁ ♦ గెడపినయతఁడుఁ
గొండీఁడుగృహదాహ♦కుఁడుగరదుండుఁ, జండాలుఁడఖిలదూ♦షకుఁడునుమతియుఁ
గ్రిమిపశుమృగపక్షి♦కీటాదిజంతు, సముదాయమైన ని♦చ్చట మృతిఁ బొంది
మిన్నేఱుజడలును ♦ మిక్కిలిగన్నుఁ, గ్రొన్నెలపువ్వును ♦ గుత్తుకనలుపుఁ
బులితోలుకాసెయుఁ ♦ బునుకకంచంబు, శలుఁదశూలము నస్థి♦వనమాలికయును
గలయితఁడాతడై ♦ కమనీయరత్న, కలితమై తలఁచిన ♦ కడలనే మెలఁగు. 876

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 2.

సీ. శ్రీకాశికాపురీ♦సింహాసనాసీను, మునివంద్య విశ్వేశ♦ఘని భజించి
యమరీకచభ్రమ♦ద్భ్రమరీహితపదాబ్జ, నన్నపూర్ణను విశా♦లాక్షిఁ గొలిచి
యాఖువాహనునిలో♦కారాధ్య ఘను డుంఠి, విఘ్నేశదేవుని ♦ వినుతిఁ జేసి
శాతమన్యవమణి♦స్తంభగంభీరభా, హుని భైరవస్వామిఁ♦గని నుతించి

గీ. దండపాణిని బొగడి వం♦దన మొనర్చి, తోర్చివలో నున్నలింగమూ♦ర్తులకుమ్రొక్కి
విపులమైనట్టి ముక్తిసుం♦టపముఁ గాంచి, మునిమతంబులఁజూచెన♦జ్జనవిభుండు.887

వాసవదత్తాపరిణయము, ఆ 4 పద్య 57.

సీ. కాశిలోవసియించు♦కతన విశ్వేశుని, కతులితంబైన మా♦హాత్మ్య మబ్బెఁ
గాశివీడనియట్టి♦కతన విశాలాక్షి, కావిశ్వనాథుఁ డ♦ర్ధాంగ మొసఁగె
గాశిలోఁ బ్రవహించు♦కతన జాహ్నవికి వి, శ్వేశాంఘ్రిసంగతి ♦ సిద్ధ మయ్యెఁ
గాశి తన్నంది ప్ర♦కాశింపఁగా ధాత్రి, కఖిలసంవహనబ♦లాప్తి గలిగెఁ

గీ. గాశి నిరవొందుకతమున ♦ వ్యాసునికి స, మస్తవేదపురాణ పా♦శస్త్యరచన
నెఱిపుబుద్ధిప్రవాహంబు ♦ నివ్వటిల్లెఁ, గాశి కెన కాశియే కాక ♦ గలదె జగతి. 883

సీ. శ్వానమై కాశిలో ♦ సంచరింపఁగఁగోరు, శా రిందపదమైనఁ ♦ గోరఁ జనరు
కాశిలోన ఖరత్వ♦మతిఁ గోరుబారజ్జు, భవపదం బబ్బిన ♦ బాళిపడరు
కాశియుందుఁ గ్రిమిత్వ♦ఘటనఁ గోరినవారు, గోరరు వైకుంఠ♦గోపనంబుఁ
గాశిలోఁ గీటవై♦ఖరిఁ గోరువారుకై, లాసరక్షణవృత్తి ♦ కాసఁగొనరు

గీ. కాశినసువులు డించిన ♦ కఠినమతులు, భుజగములు భూషణములు గాఁ ♦ బూన్పలేరొ
ఘోరహాలాహలములుఁ దాఁ♦గ్రోలలేరొ, దహనగోళముల్ కరములఁ♦ దాల్పలేరొ.

సీ. తనుఁజూడవలెనంచుఁ ♦ దలఁచువారలఁబ్రోచు, దురితసంఘములెడఁ♦ద్రోసికాశి
కైవల్యమాటలు♦గా నిచ్చుఁ బాపాత్మ,తిలకులదనుచేరఁ♦దీసికాశి
పొంగి తనందు మె♦లంగువారికొసంగు, మీసరంబగువన్నె♦వాసికాశి
తనువులు తనకొసం♦గినవారిని భజించు, శివునిరూపములు రాఁ♦జేసికాశి
గీ. యెఱుఁగు ద్వీపాంతరంబుల♦నుండియేని, దనుఁదలంచుచునుండెడు ♦ జనులఁదాసి
కలుషములురోసి గళ మెల్ల ♦ నలుపుచేసి, వేడ్కఁజేయును డొలుపై ♦ వేసికాశి.
శంకరవిజయము, ఆ 5.

సీ. ధారుణిఁగల్గుతీ♦ర్థవ్రజంబుఁకంటె, వర్ణింప నొక్కింత ♦ వాసికాశి
దైవోపాయనుండాది ♦ తాపసులకు నంద,రానిదివ్యజ్ఞాన♦రాశికాశి
దీపిఁచుమఁదవయందు ♦ దీర్ఘనిదర్శి వహించు, జీవుల శివులఁగాఁ ♦ జేసికాశి
తనుఁజూచుకుర్త్యసం♦తతి పాపదుర్మాంస,ఖండము ల్మ్రోసఁగు రా♦కాసికాశి
గీ. ప్రోచు నివసించునేజాతి♦పురుషునైన, గరిమవిలసిల్ల ధర్మార్థ♦కామమోక్ష
లక్షణంబులు గలిగించి ♦ లాఘవమునఁ, బ్రస్తుతింపఁ దరంబె యి♦ప్పగిది కాశి. 886

సీ. మణికర్ణికాతోయ ♦ మజ్జనం బొనరించి, మరల జన్మించఁ జే♦మనుజుఁ డైన
భాగీరథీవారిఁ♦దోఁగి సర్వాఘముల్, కడగంటఁజూడఁ జే♦కష్టుఁ డైన
ముక్తిమంటపమధ్య♦మున శంభుజపియించి, దుర్గతికేఁగఁ జే♦దోషి యైనఁ
గాలభైరవుడుంటి ♦ గణనాథు భజియించి, యమునొంతఁజొరఁడే దు♦రాత్ముఁడైన
గీ. నన్నపూర్ణాబిశాలాక్షి ♦ నఖలజననిఁ, గాంచి బాధలఁ బొరయఁ జే♦కర్మియైనఁ
గాశికాతీర్థమహిమలు ♦ గణుతిసేయఁ, దరమె ఫణివల్లభునకైన ♦ ధాతకైన. 887
సురాభాండేశ్వరము, ప 18, 26.

గయ

సీ. పలువురఁ గొడుకులఁ ♦ బడయంగ వలయు నం,దొక్కరుం డయినను♦నోపి గయకు
నరుగునో యనియును ♦ నశ్వమేధం బొప్పఁ, జేయునో యనియు న♦శ్వేత మైన
యాఁబోతు విడుచునో ♦ యనియును గోరుచు, రనపత్య మైనగ్ని♦హోత్రు లట్టి
గయ కేఁగి యుభయప♦క్షములు వసించినఁ, గడుఁబుణ్యు లుభయప♦క్షులవారి
ఆ. నుద్ధరింతు రట్టె♦యొగిఁ బిండ మిడినవా,రనఘ పితృదయను గృ♦తార్థ లగుదు
రందు ఫల్గుతీర్థ♦మూడినవారికిఁ, బరమసిద్ధితో ఋ♦ణంబు పెరుఁగు. 888
భారతము, ఆర. ఆ 2 ప 60.

చ చనిచని పుష్పితోన్నతర♦సాలతటీకతటాకవిస్ఫుటా
జ్జనవమరందబిందువిల♦సన్మరుదంకురసేవితాంగనా

జనకుచకుంభమర్దనహ♦సత్కమనాశ్రితభర్మహగ్మ్యర
మ్యసటుదనేకకేకిగణ♦వా గయ గానఁగ నద్యొ ముందటన్. 889

సర్వకామదాపరిణయము, ఆ 2.

ప్రయాగ

సీ. మహిఁబుత్త్రికాముఁడై ♦ నహుషాఖ్యుఁ డీతీర్థ,మాడి సత్పుత్త్రి యు♦యాతిఁగాంచె
ధనకాంక్షియైయతఁఁడనుపమంబైనయీ,నదిఁ గుఁంకి నపనిదా♦నంబులోలి
మాయాబలంబును ♦ నాయతంబుగ నొందె, నారాయణుఁడు దొల్లి♦నరునిఁగూడి
యశేనంబు గుడువక ♦ యైదువత్సరము లిం,చుండి మహాబల ♦ యుక్తుఁడయ్యెఁ
గీ. గశ్యపుఁడు దొల్లి యిందు శం♦కరునిఁగొల్చి, తపముఁగావించెనాభర♦ద్వాజుఁడిందు
రూఢి వర్తించి త్రేత్రజ్ఞు♦రూప మొందె, నఘ యిన్నదిఁగొనియాడ♦నలవియఁగునె.

పద్మపురాణము, ఉత్త. ఆ 4 ప 162.

ఉ. వేగమ యేఁగి కాంచెఁ బృథి♦వీవరముఖ్యుఁ డశేషయోగిసం
యోగము లోకకల్మషవి♦యోగముఁ జాపతరంగమాలికా
భోగసముద్ధితాంబుకణ♦భూర్ణ సమీరణపాలితాష్టది
గ్భాగము సన్మనీంద్రపరి♦కల్పితయాగము నాప్రయాగమున్. 891

భోజరాజీయము, ఆ 2 ప 17.

అయోధ్య

మ. సరయూతీరమునందు నొక్కపురరా♦జం బుగ్రభాస్వత్ప్రభా
పరయూథపరితిరోధకన్మణిమయ♦ప్రాసాదహర్మ్యాంకమై
పరరాజోత్కరమర్మరీతిపరిఘా♦ప్రాకారనిశ్శంకమై
మెఱయున్ ధాత్రి నయోధ్యనాఁబ్రకటమై ♦ మిత్రాన్వయాధారమై. 892

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 1 ప 87.

సీ. భర్మమయోన్నత ♦ ప్రాకారములతోడ, రజతకాంచనగోపు♦రములతోడ
వసుధామరక్షత్త్రి ♦ వైశ్యశూద్రులతోడ, గండేభరథతురం♦గములతోడ
వితనటగాయక ♦ విద్యాధికులతోడఁ, బణ్యపుణ్యాంగనా♦ప్రతతితోడ
లవణాదివివిధవ♦స్తుసవస్తువులతోడఁ, గలమాదిధాన్యప్ర♦కరముతోడఁ
గీ. బువ్వుతోఁటలతోడ సం♦పూర్ణకుముద, కమలకాసారములతోడ ♦ ఘనత కెక్కి
యే పురీతిలశ్రీయయో♦ధ్యాపురంబుఁ, గాంచియత్యంతసంభ్రమా♦కాంతుఁడగుచు.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 1.

శ్రీరంగము

సీ. ఎయ్యెడ లక్ష్మీస♦మేతుఁడై వసియించు, నాదినారాయణుం♦డవిరతంబు
నెచటితోయస్పర్శ ♦ మింతగల్గినమాత్ర, నరులు పాపశ్రేణిఁ ♦ బరిహరింతు
రెచ్చోట నొకదినం♦బేని నిల్చినవారి, కపునర్నరత్వమ♦హత్త్వ మొదవు
నెందు దపస్థితిఁ ♦ జెందిసిద్ధర్షులు, బహులతాగుల్మరూ♦పములనుందు

గీ. రేసెలవునందు దళమాత్ర♦మైవఁ దునుమ, బ్రహ్మహత్యసమంబగు ♦ పాప మొదవు
నేస్థలంబునఁ గీటాది ♦ హింసఁజేసి, పతన మొందుదు రతిపుణ్య♦భావులైన. 894

క. ఎందు వసించును జేతన, బృందం బౌధ్యాత్మికాది ♦ పీడావళులం
జెందక యాపద నలజడిఁ, బొందక యాఁకటిఁ గృశించి♦పోవక యెలమిన్. 895

మ. వినవేర్చుం జెవిటైన మూఢుఁడయినన్ ♦ విద్వాంసుఁడౌ వెట్టియై
నను విజ్ఞానియగున్ ఖలుండు నతిశాం♦తస్వాంతుఁడౌ వక్రుఁడై
నను సౌమ్యాకృతిఁ దాల్చుఁ భూపరతుఁడై♦నన్ దోషనిర్ముక్తుఁడౌ
ఘనపుణ్యంబగు నేప్రదేశము చొరం♦గాఁగల్గుమాత్రంబునన్. 896

శ్రీరంగమహత్త్వము, ఆ 1 ప 97-101.

సీ. నిలిచె నేరాజధా♦నిఁబయోరుహాసను, నజ్జపూల ననంత♦శయనమూర్తి
చెందె నేకటకంబు♦నందు సంతతసర్వ, పరిపూర్తితోఁ దత్రి♦పాద్విభూతి
పుట్టి రేపట్టణం♦బునఁ దృణద్రుమలతౌ,మూర్తులై తన్నిత్య♦ముక్తవరులు
ప్రవహించె నేపీటఁ ♦ బరిఖావిభూతి న,ద్విరజాస్రవంతి కా♦వేరిపేర

గీ. వేదశ్యేంగంబు నోంకార♦విగ్రహంబు,నైన శ్రీరంగదివ్యవి♦మానరాజ
మెచట నివసించె నిల దాని ♦ వెన్నఁ దరమె, పుణ్యనికరంబు శ్రీరంగ♦పురవరంబు.

సీ. ఆశించునెపుడు న♦త్యాసక్తి నమ్మహా,నటుఁడు నేనగరిఁగో♦ణంగి యగుట
వాంఛించు వాగ్వధూ♦వరుఁ డతిపేమ నే,పట్టణంబున మూఁగఁ♦బారుఁదనము
కాంక్షించు నిందుర్రీడు♦త్కంతతో నేరాజ,ధానిలోపల నుపా♦దానపరత
కామించు దేవర్షి ♦గణము లేపెనుఁబోల,శ్వపచపక్షిమృగాది♦జంతువృత్తి

గీ. విరజకావేరియైపుట్టి ♦ పరిఖగాఁగఁ, బరమపదవల్లభుఁడు రంగ♦భర్తపేర
నాయకుఁడుగాఁగ వైకుంఠ♦నగరితాన,యైన శ్రీరంగపురము శే♦ష్యంబె పొగడ.

వైజయంతీవిలాసము, ఆ 1 ప 41, 42.

ఉ. తోర్రివనె దృష్టి నిల్పి తడి♦చోవతి మూఁపునఁ దాల్చి స్తోత్రపా
ఠావళితాస్యులై శయచ♦యంబులఁ జెంబుల బూని యేఁగునీ

కేవలపుణ్యమూర్తుల సకించనవృత్తుల రంగనాథస
ప్తావరణప్రదక్షిణపరాయణులం గనుఁగొంటె మన్మథా. 899

సీ. అగ్రహారముల మాన్యక్షేత్రములఁ బండు, గరిసెలు కొలు చరకాండ్రు నింప
సతతంబుఁ బైరుపచ్చలుఁదోఁటదొడ్డులుఁ, గావలు లరసి రక్షణ మొసర్పఁ
గీలార్లపెరుఁగునుంబాలు మందలనుండి, వడి మేపుమాపుఁగాఁవడులఁజేరఁ
బైవెచ్చమునకుఁ దప్పక రూకపాతికల్, ప్రియశిష్యతతిసమర్పించి యొసఁగ

గీ. నతిథిసంతర్పణంబె నిత్యవ్రతంబు, గాఁగ వ్యాఖ్యానమునఁ బ్రొద్దుఁగడపి చేవ
దేవతార్చనమఱవక భావశుద్ధిఁ, దనరునచటిగ్రహస్థులఁగను మనంగ! 900

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 104-115.

రగడ. బ్రహ్మధ్యానపరాయణనానాభాగవతానందము శ్రీరంగము
కోరిహరుఁడు దెల్వఁగ వినుగౌరికిఁ గోరిక లీడేరును శ్రీరంగము
కూరిమితనలోఁ జంద్రపుష్కరిణిఁ గుంకిన జయ మిచ్చును శ్రీరంగము
కల్పకచింతామణికరధేనూత్కరములఁ గరమొప్పును శ్రీరంగము
కల్పాదినిమును ధాతకుఁ బూజా గారంబై దనరును శ్రీరంగము
దాసులవేషముఁ బూనిసురలను దలఁగఁద్రోయరానిది శ్రీరంగము
దాసోహంబను వైష్ణవకోటుల తానకమై మించును శ్రీరంగము
చూచినవారికి నపవర్గముమదిఁ జూపఁగఁ జేయిచ్చును శ్రీరంగము
వాచంయములకు నేకాంగములకు వాసంబై తనరును శ్రీరంగము
యేఁటికిఁ బోవఁగఁదపము లాడఁగా నిదిగో సేవింపుము శ్రీరంగము
యేఁటికి నొకనాఁడైన దలఁచినను నిహపరము లొసంగును శ్రీరంగము
కంటిమి కన్నుల కఱువెల్లనుబో కామితము లొసంగెడు శ్రీరంగము
కంటిమి జన్మాంతరసుకృతంబుల కళ్యాణఫలంబగు శ్రీరంగము
అపగతకల్మషమగు శ్రీరంగము అపవర్గాంజనమగు శ్రీరంగము
జపసిద్ధిప్రదమగు శ్రీరంగము జటిలాస్పదమగు శ్రీరంగము
శ్రీరంగము వాచారనివాసము శ్రీరంగము దివ్యమహోల్లాసము
శ్రీరంగము హనుమత్పరిచర్యము శ్రీరంగము నుతసన్మనివర్యము
శ్రీరంగము సజ్జనగుణసేవధి శ్రీరంగము సద్గుణమణినీరధి
శ్రీరంగము శోభనవిభవారిణి శ్రీరంగము సేవకచింతామణి
శ్రీరంగము శ్రీరంగము శ్రీరంగము శ్రీరంగము. 901

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 2.

ఉ. రంగము సర్వవిద్యలకు ♦ రంగము సద్గుణదుర్గశాలికిన్
రంగము సాధురాణికిఁ గు♦రంగము భాగవతేంద్రుశ్రీకి సా
రంగము చక్రిపాణికి సు♦రంగము ముక్తికిఁ బూర్వరంబు శ్రీ
రంగము సహ్యజాంచితము♦రంగము శ్రీముఖమోఁగదా కనన్. 902

కుమారసంభవము, ఆ 3.

సీ. సాగరసంవృత ♦ జగతీతలముభఁగి, కావేరిచుట్టునుఁ ♦ గల్గుదానిఁ
సప్తావరణవృత ♦ జలజజాండమురీతి, నేడుకోటులతోడ ♦ నెనయుదానిఁ
గౌరవహితక్షోభ ♦ గగనమ్ముక్రియుఁ జందఁ, పుష్కరిణినిఁ గీర్తి♦బొందుదాని
దేవర్షియుతసిత♦ద్వీపమ్ముఁబలె వైష్ణవశ్రేణిచేతను ♦ వఱలుదానిఁ
గీ. బ్రణవగోచరుఁడై జగ♦ద్భర్తయైన, రంగధాముఁడు తనయందు ♦ రంగుమీఱఁ
బ్రణవరూపమ్ముఁ దాల్చిన ♦ రంగసంజ్ఞ, ఘనవిమానము గలదానిఁ♦గాంచెనపుడు.

భార్గవపురాణము, ఆ 4.

పుణ్యక్షేత్రములు

గీ. ఉజ్జయిని కాశి మాయ యఁ♦యోధ్యకాంచి, మధురద్వారక యనెడినా♦మములుగలిగి
పట్టణములేడు గీర్తిసం♦పద వహించు, మహితకైవల్యలక్ష్మికి ♦ మందిరములుఁ. 904

కాశీఖండము, ఆ 3 ప 87.

గీ. పుణ్యతీర్థములైన త్రి♦పుష్కరములు, ద్వారవతి వారణాసి యఁ♦వంతి మాయ
మధుర కాంచి యయోధ్యనా♦నధికపాపహరములై వార్త కెక్కినఁ♦పురవరములు.

ఘటికాచలమాహాత్మ్యము, ప 70 ఆ 1.

మ. మధురా ద్వారవతీ చిదంబరమహా♦మాయాకుయక్షేత్రముల్
మిథిలానంతి గయా ప్రయాగములు రా♦మేశాది పుణ్యస్థలుల్
నిధులున్ సూర్యసుతాసరస్వతులు వే♦ణీతుంగభద్రాకళా
నిధిపుత్రీమణికర్ణికాదినదులున్ ♦ నిశ్రేయసంస్థానముల్. 906

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

సీసమాలిక. మత్స్య కూర్మ వరాహ♦మాండవ్యనరసింహ, రామపరశురామ♦రామవామ
న మహేంద్ర చక్రిగో♦నారద శంఖ పాండవ కాత్యాయన్య♦స్యవిజయ జయ
కపిల వసిష్ఠ మా♦ర్కండేయ భృగు జహ్న్వ,వాయుముని బ్రహ్మ♦వరుణ విష్ణు
ధర్మపరాశర♦ దామోదర కపింజల శుక గౌండిన్య గా♦లవ హిరణ్య
వసు కృష్ణ కాంసిల్య♦వజ్ర కౌసిక ధ్రువసంజయ ముక్తి దేవర్షి ♦ సర్వపిప్ప

ల సరస్వతీ ముద్ద♦ల భరత పర్వత, పరమకాశ్యపశేష♦పంచగోప
వైభవ్య భరద్వాజ♦వైభవ్య తుంబురు గౌతమ జటిలభార్గవ♦మాధవ గురు
వాభవ్య పుణ్య గో♦పాల ముకుంద త్రి,విక్రమ సౌర గో♦విందమోక్ష
కుల్యాచ్యుతామృత♦గోమద సురకృప, నారాయణమనుజ♦నార్దసహారి
వైకుంఠ కేశవ♦వాసుదేవ పతంజ,రిజ రథ ధ్వజాంత♦రి కురుభోగ
పావనశ్రీధర♦పావన ప్రద్యుమ్న, పురుషోత్తమ పద్మ♦పురుష సిద్ధ
పాతకనాశన♦పాపహరణోక్ష, వివిధాస్త్ర మధు♦కమల సోమ

ఆ. నామధేయములను♦భూమిలో సార్థక్రతి, కోటితీర్థములను♦మేటి వసంగ
దనరుచట్టి నూట♦యెనిమిది తీర్థాల, స్నానదానవిధులు♦పలిపె నంత. 907

హంసవింశతి, ఆ 4 పద్య 209.

కాశీత్రిరపహిమ

ధి

సీ. వసియింపవలయు యా♦వజ్జీవ మనురక్తి, పరతవారాణసీ♦పట్టణమువఁ
జక్రిపుష్కరిణి ని♦చ్చలుఁ దీర్థ మాడంగ,వలయు సంకల్పపూ♦ర్వకముగాఁగ
వర్చింపవలయు గం♦ధాక్షతంబులఁ బుష్ప, ఫలపత్రిముల విశ్వే♦పతిపహేళు
నిలుపంగవలయును♦ నెఱసు వాటిలకుండ, నాత్మధర్మస్వక♦ర్మాశ్రిమముల

గీ. స్నానమహిమంబు భక్తితా♦త్పర్యగరిమ, వినఁగవలయుఁ బురాణార్థ♦విదులవలనఁ
దన యథాశక్తివలయును♦ దాన మిడఁగఁ, గాశిఁ గైవల్య మన్నింటఁ♦గావిలేదు.

సీ. చక్రవాళపరీత♦ సర్వంసహాచక్రి, భాగంబులోఁ బుణ్య♦పదము గాశి
కాశికాపట్టణ♦ త్రోశపంచకతీర్థ, సమితిలో సారంబు♦ జహ్నుకన్య
జహ్నుకన్యాతీర్థ♦ సముదాయమునయందు, గడుఁ బెద్దమణికర్ణి♦కాహ్విదంబు
మణికర్ణికాతీర్థ♦ మజ్జనఫలముకం,టెను విశ్వనాథు ద♦ర్శన మధికము

గీ. విశ్వపతికంటెఁ గైవల్య♦విభునికంటెఁ, గాలకంఠునికంటె ము♦క్కంటికంటెఁ
దీర్థములు దైవములు లేవు♦ త్రిభువనములఁ,సత్యమింకను సత్యంబు♦సంయమీంద్ర.

కాశీఖండము, ఆ 7 ప 112-124.

మణికర్ణికాప్రభావము

ణి

రగడ. శ్రీమహాశివపుటభేదనల♦శ్రీమశ్రుతి మణికర్ణిక మణికర్ణిక
భూమవతీ వరచూడామణికిని♦ హారకమలదీర్ఘిక మణికర్ణిక
పాదోదకపంచనదాభిమహా♦ పావన తీర్థోత్తము మణికర్ణిక

వేదపురాణాగమవిద్యాపణ ♦ వీథీమూణిక్యము మణికర్ణిక
పంచమహాపాతకతిమిరౌఘవి ♦ పాటనరవిమండలి మణికర్ణిక
కాంచనగర్భహిరణ్యకమండలు ♦ గండూషితజలధర మణికర్ణిక
పంచారించినకైవల్యశుభ ♦ పీచయంబులకును ఖనిమణికర్ణిక
పంచక్రోశిముక్తిక్షేత్రా♦బ్జకుధూళీపూరము మణికర్ణిక
బిందుమాధవుండను నాకేంతయుఁ ♦ బ్రేమకళాపాత్రిము మణికర్ణిక
పుండాకి న్యంభోవేణీభర ♦ మధ్యనాభిచక్రిము మణికర్ణిక
గరుడ ఖచర విద్యాధర కిన్నర ♦ గంధర్వ నిషేవిత మణికర్ణిక
డుంఠివినాయక మదజలమిళన క♦టుపరీవాహపుష్కర మణికర్ణిక
కంతేకాలకిరీటవిటుంక ♦ గ్లౌరుచిచుళుకితజల మణికర్ణిక
మాణికర్ణికం బనుతీర్థంబున ♦ మజ్జనమాడిన మానవోత్తముఁడు
భూర్ణిహత్య మొదలైనయఘౌఘము ♦ పాడవడఁగించును నిమిషమాత్రమునఁ
గాశీతీర్థము లెన్నియున్నియును ♦ గదలివచ్చి మధ్యాహ్నకాలమున
రాశిగూడి శ్రీమణికర్ణికతీ♦ర్థంబు నాశ్రయించుఁ బ్రీతిదినమ్మును
నొకయాగము కోటియాగసమమై ♦ యొసఁగుఫలము నరునకు మణికర్ణిక
మధ్యాహ్నసమాగమమున నేనును ♦ మదనధ్వంసియునుం బరమేష్ఠియు
సాధ్య సిద్ధగంధర్వాదులతో ♦ సంసేవింతుము శ్రీమణికర్ణిక
వత్తురు మధ్యాహ్నస్నానమునకు ♦ వాసుకిశేషాదులు భుజగేశ్వరు
లుత్తరవాహినియగు గంగాది ♦ పుత్తఱభూషణ మగు మణికర్ణిక
నిచ్చలుఁ బ్రాతఃకాలము మణిక♦ర్ణిక మణికర్ణిక మణికర్ణిక యని
యుచ్చరించు మానవుల హస్తముల ♦ కుసిరిక కాయలు మోక్షవైభవము
లొకదానము కోటిదానసమమై ♦ యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక
యొకపూర్తము కోటిపూర్తసమమై ♦ యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక
యొకధర్మము కోటిధర్మసమమై ♦ యొసఁగు ఫలము నరునకు మణికర్ణిక
యుదయవేళ నెవ్వఁడు మణికర్ణిక ♦ యుదకంబునఁ గ్రుంకును మాఘంబునఁ
బ్రిదళులు నమ్మానవునకు సంపా ♦ దింతురు సేవాంజలులు మకుటిముల
మణికర్ణి హరిశ్చంద్రతీర్థమున ♦ మానవుఁ డెవ్వఁడు పిన్నతర్పణములు
ప్రణీదానంబునఁ జేయునాతనికి ♦ భద్రపరంపర నిత్తురు పితరులు
మణికర్ణిక హ్రదతీర్థరాజతట ♦ మధ్యమున హరిశ్చంద్రేశ్వరుఁడను
గణనాథుని భజియించువారలకుఁ ♦ గామధేనవై యభిమతము లొసఁగుఁ

మణికర్ణ్యంతరమున గాయత్రీ ♦ మంత్రం బొకమా ఱుచ్చరించినను
గణనకుఁ బదివేలమార్లగాశ్రి ♦ గాయత్రి జపించిన ఫల మొసఁగును
నొకవంకను గంగాకేళవులను ♦ నొకవంక హరిశ్చంద్రమంటపిని
నకలుషమానస! మణికర్ణికతీ♦ర్థావధిసీమంబులుగా నెఱుఁగుము
యావజ్జీవం బగ్నిహోత్రవిధి ♦ యాచరించినట్టి ఫలము గలుగుఁ
బావకునందుపమణికర్ణిక నొక ♦ భవ్యాహుతివోసినమాత్రంబున
నుపమణికర్ణిక నాజ్యతిలాహుతి ♦ హోమవిధానము మానవవర్యున
కపరిమితంబై నిరతిశయంబై ♦ యత్నుయ్యంబగుఫలము ఘటించును
జక్రిపుష్కరిణి యను నామమునఁ బ్ర♦శస్తివహించినయది మణికర్ణిక
చక్రినేమిచంక్రమమునఁ దిరిగెడు ♦ సంస్కృతికిని విడుగరమణికర్ణిక
శివుఁ గాశీపతి విశ్వనాయకుని ♦ సేవింపఁ దలం పెత్తిన యప్పుడు
ద్రవరూపంబుపరిత్యజించివని♦తారూపముఁ దాల్చును మణికర్ణిక
పరిత్యక్తుంబై పుణ్యపురంధ్రీ♦భావంబు భజించిన సమయంబున
నత్యంతమనోహరిహావభా♦వాభిరామయగు శ్రీమణికర్ణిక
నాలుగుభుజములు వాలికకన్నులు ♦ నయనాన్వితమగు ఫాలభాగమును
బాలేందుకళామధ్యంబున సిత♦భసితంబు ధరించును మణికర్ణిక
కటకహారకేయూరమేఖలా ♦ కంకణాదిభూషణభూషితయై
కుటిలాలకములమీఁదఁ జిన్నిపువ్వు ♦ గుస్తరించునచ్చుగ మణికర్ణిక
బహుకల్పాంతంబులు సరి గడచిన ♦ పంద్రెండేఁడుల చిన్నపాప్తియమున
జహదజహద్వ్యక్తిడంబగుచేత ♦ స్సంపుటము వహించును మణికర్ణిక
రొకచే నింపీవరమాలికయును ♦ నొకచే మాదీఫలముఫలంబును
బ్రకటితమగుదోర్ద్వయమున నంజలి ♦ బంధంబు వహించును మణికర్ణిక
పద్మసనూనంబగునాసనబిం♦బముచే నొప్పెడు నదిమణికర్ణిక
పద్మరాగమాణిక్యంబులనగు ♦ పలువరుసలుగలయది మణికర్ణిక
పడమరముఖమై నాసాక్షరము♦పై నిష్కంపంబగుచూడ్కి లెసఁగ
నుడురాజకళాభరణము నుల్లమున ♦ నుద్వీక్షించును శ్రీమణికర్ణిక
కన్నియ గేవఁగిపూరేకుఁ గబరి ♦ కాభరమునఁ దుఱుమును మణికర్ణిక
చిన్నిపూఁపచన్నులవలివెపుక♦చెల ధరియించును శ్రీమణికర్ణిక
మణికర్ణిక చింతామాణిక్యము ♦ మణికర్ణిక బృందారకధేనువు

మణికర్ణిక కల్పద్రుమవాటిక ♦ మణికర్ణికసిద్ధరసస్యందము
శ్రీమణికర్ణిక యణిమాదిమహా♦సిద్ధికారణము సేవకకోటిక
శ్రీమణికర్ణిక నగ్నిబిందుముని ♦ సేవింపుము పుణ్యాత్ముఁడ వయ్యెదు. 910

కాశీఖండము, ఆ 6 ప 125.

కలహంసతీర్థాదిమాహాత్మ్యము

మ. కలశిసంభవ! యద్భుతం బొకటి యా♦కాశంబునన్ రెండు గా
కులు గాకాకృతిఁ గాకలీకళకళ ♦ క్రూరప్రకారోద్ధతిన్
గలహం బాడి కొలంకులోనఁబడి లో♦కంబెల్ల వీక్షింపఁగాఁ
గలహంసత్వము నొందె నిట్టివి సుమీ♦కాశీప్రభావోన్నతుల్. 911

కాశీఖండము, ఆ 6 ప 188.

త్రివిష్టపేశ్వరమాహాత్మ్యము

గీ. అమ్మహాదేవు పార్శ్వసాద♦మాశ్రయించి,యుండుఁ బారావతంబులు ♦ రెండు కెమ్మి
నాలుమగఁడుగ వ్యాగా♦ర్హస్థ్యగరిమ, సకలకాలంబుఁ గవఁగూడి ♦ సంచరించు.

సీ. పక్షాగ్రిములవీచి ♦ ప్రాసాదవలభికా,పర్యంతములధూళి♦పాఱఁ దుడుచుఁ
జలుపుయాతాయాత♦ములఁ బ్రదక్షిణములు, మాటిమాటికి గర్భ♦మంటపికకు
సోమసూత్రప్రణా♦ళీమార్దనిష్ట్యూత, తీర్థోదకంబులు ♦ దివుటఁ గ్రోలు
భక్షించు జేహాళీ ♦ బల్యర్థవిక్షిప్త, పిండస్థికములు సం♦ప్రీతియొసఁగఁ

గీ. వినుఁ ద్రికాలంబు నర్చనా♦వేళలందు, శంఖకాహళపటహాజ♦ర్జరరవంబు
కాశినగరంబునఁ ద్రివిష్ట♦పేశునగరి, నవ్యాహంగమరత్నంబు ♦ లనుదినంబు. 913

కాశీఖండము, ఆ 6 ప 291, 292.

ఓంకారేశ్వరమాహాత్మ్యము

సీ. ఆనందవిపినంబు ♦ నండాదిమబ్రహ్మ, దపమాచరించె న♦త్యంతనిష్ఠఁ
బర్యాయమున నేఁగఁ ♦ బదినూఱులు యుగంబు,లంతఁ బాతాళలో♦కాంతరమున
నుండి యుత్థితమయ్యె ♦ నొకదివ్యలింగంబు, బహుకోటిరవివిభా♦భాసితంబు
విధిమనోవీథిభా♦వించు నతేజమా, తేజంబు లింగమూ♦ర్తిత్వ మొందె

గీ. భూరిభువనాగ్రిభాగవి♦స్ఫుటనవేళ, సంభవించినచటుచ♦ప్పుబ్ధిధారఁ
గ్రమముతోడ సమాధియో♦గంబువిడిచి,కన్ను లెనిమిదియునువిచ్చె♦గమలభవుఁడు

సీ. ఆదిమతేజంబు ♦ నంధకారముదోఁచెఁ, గైటభారాతియ♦కారరేఖ
నటఁ జూడఁ జూడఁ బ్ర♦త్యక్షమయ్యె నుకార,మంబుజాసనునిరూ♦పంబుఁ దాల్చి
తదనంతరంబచం♦ద్రశిఖావతంసుచం,దంబుఁ గైకొనిమకా♦రంబు మెఱసె
నంతశబ్దబ్రహ్మ♦మైననాదంబున, భువనహేతువు బిం♦దువును దోఁచె(మునుకార

గీ. నఖిలమునుగూడి యోంకార♦నుయ్యెఁ బిదపఁ, గ్రిమముతోఁ గుంభభవ! యకా♦ర
మును మకారంబునగువర్ణ♦ములును నాద,బిందువులు ధాతయగ్రంబు♦నందు నిలిచి.

కాశీఖండము, ఆ 6 ప 248, 249.

కేదారలింగేశతీర్థము

సీ. శిశిరభూధరకన్య ♦ చిఱుబంతిపసుపాడు, నెందుసాయుంకాల ♦ మిం పెలర్పఁ
నరుఁడెందు జలమునం♦ద్ధరణంబు సేవించి, శంభులింగముఁ దాల్చు ♦ జతరపితరి
వినువీథిఁ బోరాడి ♦ వివశంబులై కూలి, హంసంబు లయ్యెవా♦యసము లెందుఁ
బ్రవహించునెందు శి♦భాగీరథికిఁ బోటి, యమృతస్రవాహ్వయ♦మైనతటిని

గీ. యది విముక్తవధూకంఠ♦హారలతిక, దివ్యకేదారలింగేశ♦తీర్థభూమి
నదనదీపాపిపల్వల♦హ్రదసమగ్ర, ద్రాక్షపందిలికాఁకో♦ద్యానమునకు. 916

కాశీఖండము, ఆ 6 ప 304.

హనుమత్కుండము

మ. మనుజుండై వసుధన్ జనించియు హనూ♦మత్కుండతీర్థంబునన్
ఘనభక్తిం బితృకార్యమర్థి సలుపం♦గానొల్లఁ డెవ్వాఁడు తో
పనులైపోదురు వానిఁ జూచి పితరుల్ ♦ పాకారిముఖ్యామరుల్
మునులున్ సిద్ధులు గోప మూనుదురు ద♦న్మాధాత్మ్యమై నెంతయున్. 917

గీ. హనుమతకుండసన్నిధి ♦ ననఘులార!, జపము ఘోమము దానంబు♦సలుపఁజేసి
జనునిజీవిత మప్రయో♦జకము దుఃఖ,భాజనంబగు గడు విష్ట♦పద్వయమున. 918

క. హనుమతకుండసన్నిధి, నేనరుఁడు తిలోదకంబు♦లిడు నియతుండై
వానిపితరు లాజ్యనదీ,పానము సేయుదురు నిజము ♦ పలికితి వత్సా. 919

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 8 ప 85, 87.

కాశికి దక్షారామకుఁగలసామ్యము

సీ. జహ్నుకన్యాతీర ♦ సన్నివేశమునకు, దక్షిణాంభోరాశి ♦ తటము సాటి
కమనీయమణికర్ణి♦కాపరివాహమునకు, సప్తగోదావర♦జలము సాటి
కటుకరక్షకుఁడైన ♦ కాలభైరవునకుఁ, బరికటుపాతాళభై♦రవుఁడు సాటి
విశ్వాధిపతియైన ♦ విశ్వనాయకునకు, భీమనాథేశ్వర♦స్వామి సాటి
గీ. మోక్షవిభవంబునకు సాటి♦మోక్షలక్ష్మి, భోగమహిమంబునకు సాటి♦భోగమహిమ
వారణాశికి శ్రీదక్షా♦వాటమునకుఁ, దారతమ్యంబుఁ జర్చింప ♦ ధర్మ మగునె. 920

భీమేశ్వరపురాణము, ఆ 4 పద్య 40.

తీర్థసేవ

చ. వ్రతములు లేనివారు నుప♦వాసపరాఙ్ముఖు లైనవారు దు
ర్మతులు విహీనశౌచులుఁ గ్ర♦మంబునఁ దీర్థము లాడ నోప రా
తతగుణశాలి నీవఖిల♦ధర్మవిదుండవు గావునన్ శుభ
స్థితిఁ జని తీర్థసేవనము ♦ సేయుము నీకు నభీష్టసిద్ధిగన్. 921

భారతము, ఆర. ఆ 2 పద్య 275.

క. విను తీర్థసేవఁగామం,బును గ్రోధము మదము లోభ♦మును జేరనికై
మ్మనము గలిగి నడవవలయు, ననఘా! ఫలసిద్ధి దాన♦నగుఁ బురుషునికిన్. 922

భారతము, ఆను. ఆ 2 ప 90.

సీ. చెలువ! శ్రీగిరియందుఁ♦శిఖరేశ్వరంబను, శిఖరంబుఁ జూచినఁ ♦ జేరు ముక్తి
కాంత! శ్రీశైలంబు♦కంటె వేగంబునఁ, గేదారమీఁజాలుఁ ♦ గేవలత్వ
మంతకంటెను వేగ♦మరవిందలోచనా!,యమృత మీనోపుఁ బ్ర♦యాగతీర్థ
మాపగాయాగముకంటె ♦ నతివేగమునఁ జేయు, నపవర్గమింతి! మ♦హాశ్మశాన
గీ. మతివ! యానంద కానన♦ప్రాప్తికరము, లఖిలతీర్థంబులును సంది♦యంబులేదు
కాశికాతీర్థమాడక♦కదియరాదు, లక్షతీర్థంబులాడిన ♦ మోక్షలక్ష్మి. 923

సీ. పొడిదగ్గు కంఠంబుఁ ♦ బొరిపుచ్చకయమున్న, తలప్రకంపంబుఁబొం♦దకయమున్న
బొమలు కన్నులమోదఁ ♦ బొడివి వ్రాలకమున్న, పొరసేత్రములకడ్డ♦చొరకమున్న
ఋతిపురంబులశక్తి ♦ సురిఁగిసోవకమున్న, పలు లానసముఁ బ♦ర్వకయమున్న
హృదయంబులో జాగ♦పదను దర్పకమున్న, గాత్రంబు శిథిలంబు ♦ గాకమున్న

గీ. పండ్లు వేర్వాసి కదలుచూ♦పకయమున్న, కాకికడకంటిపైరూపు♦రాకమున్న
కాలుసీరూపుతటియుంద♦కదలవలయుఁ, దీర్థసేవకు దేహ మ♦స్థిరముగాన! 924
కాశిఖండము, ఆ 8 ప 78, 84.

సీ. ఇంద్రేశతీర్థంబు♦ ఋషిసమాకీర్ణంబు, సిద్ధేశ్వరము సర్వ♦సిద్ధికరము
రామేశతీర్థంబు♦ యోగలక్ష్మ్యాగాయి, కాళేశ్వరము భక్త♦కల్పతరువు
శమనేశతీర్థంబు♦ శాంతిదాంతిధాయి, వీరభద్రేశంబు♦ విశ్వనుతము
బ్రహ్మేశతీర్థంబు♦ బ్రహ్మర్షి సేవ్య మ, హైశ్వర్యదము కపా♦లేశ్వరంబు
గీ. కుక్కుటేశంబు కాశికిఁ♦ గొంతపెలితి, సోమనాథేశ్వరము ముక్తి♦సూచకంబు
క్షీమహేశ్వరతీర్థంబు♦ శివునిమెచ్చు, త్రిభువనాభ్యర్చితం బుమా♦తీర్థ మనఘ. 925
భీమేశ్వరపురాణము, ఆ 8 పద్య 74.

తిరుమలయాత్ర

సీ. అనఘవర్ణితముచే♦ సతులకార్న్యంబునఁ గనుపట్టునోరిబీ♦గములవారు
క్రొమ్మకుఁదీర్చుటకునై♦ మూఁకమూఁకలుగూడి,లోఁతెంచుతలమోపు♦టిండ్లవారుఁ
బ్రాణమ్ములొడ్డి పిడికిటిఁ♦ బట్టుక యిట్టట్టు, దెమలని శిరసుకో♦డములవారు
ద్వైహికాయాసంబు♦ దలఁపక దొర్లుచు, నడతేంచు పౌరలుదం♦డములనారు
గీ. నాపటాపటక్రొమ్మకుఁవా♦రడుగునడుగు,దండములవారుమిగులసం♦దడియొనర్చి
నడరి పన్నగసార్వభౌ♦మాచలేంద్రుఁ, గొలువఁ గోటానకోట్లు పె♦న్గొంట మరుగ.
సీ. క్షోమాకుతాళము♦ల్చెలఁగ రొండులఁ జేతులుంచి యందఱి వెక్కి♦రించికొనుచుఁ
బ్రజ్ఞాపమున దీ♦పపుఁగోలరాఁజహ, స్తము సాఁచి జేగంట♦ చఱచికొనుచుఁ
దలపోరగిలఁ గ్రుంకి♦ తప్పెటగతికివా,యించి గంగడ్లనా♦డించికొనుచు
దిరువడిసానుల♦ భేరసిగంటలు మోగియ, బోడచప్పరముల♦ నాడికొనుచుఁ
గీ. ద్రోవఁగూర్చుండిబొంతలు♦మోగిలఁబఱిచి, ముదురుదెండలకోరగా♦ముసుఁగుఁజేర్చి
పట్టెదండలు మెరయించి♦ పాడుకొనుచు, నలరు దాసర్ల వీక్షించి♦యాక్షణమున.
గీ. పంకజేక్షణు మురవైరి♦ భక్తసులభు, వేంకటస్వామి వీక్షించు♦ వేడ్కహృదయ
పద్మమునఁ దొంగిలింప సం♦భ్రమము మెఱసి, యామహీధరమెక్కితి♦నట్టివేళ.
సీ. చెక్కుల మకరికా♦చిత్రాము ల్గరఁగంగఁ, గలయ నూర్చుచు సారె♦నిలిచి నిలిచి
కటులభారమున వె♦న్కకు వీఁగి యందంద, పతుల యంసము లూఁత♦పట్టిపట్టి
తఱలనీడలు చేర♦నరిగి నెచ్చెలి వీచు, సురటితెమ్మెరలకుఁ♦జొక్కి చొక్కి
పాదాబ్జములు తొట్రు♦పడఁగ జానువులూఁది,యొక్కడుదగమెట్టు♦లెక్కి లొక్కి

గీ. వలుదగుబ్బలఁ జెమటిలు ♦ వడియఁబయటఁలుబ్బనొత్తుచుస్సని♦ యూర్చియూర్చి
యలఁతఁ దూలుచు వ్రాలుచు♦నలఘుహర్ష,జలఁధిఁ దేలుచుసోలుచు♦ జలజముఖులు.

ఉ. మందలుగూడి యొక్కెరతి♦మంజులవంజులకుంజమంజరీ
బృందమరందబిందులహ♦రీబహుకీతిసగీతినందదిం
దిందిరవందితుందిలను ♦ తిప్రతికూజదళిందకందరా
మందసరజ్ఝరీఘుమఘు♦మధ్వనిజాలము శేషశైలమున్. 980

చంద్రభానుచరిత్రము, ఆ 5 వ 41, 45-48.

శ్రీశైలయాత్ర

క. మనుజుడు కార్తికమాసం,బున నిశ్చలతత్పరత్వ♦మున శ్రీనగమున్
గనుఁగొనినమాత్రఁ గలుగును, ననఘునకును వాజిపేయ♦యజ్ఞఫలంబుల్. 981

క. వేసరక మార్గశిరమను, మాసంబున శ్రీనగంబు ♦ మనుజుఁడు గనినం
జేసినదురితము లొలఁగును, భాసిల్లును పొండరీక ♦ బహుముఖఫలముల్. 982

గీ. పుష్యమాసంబునందు నే♦పురుషుఁడైన, పర్వతంబున కేఁగిన ♦ పావనాంగుఁ
డగును పాతకనిర్ముక్తుఁ♦డగును పుణ్యు,డతడు వొందును సాహస్రియజ్ఞఫలము.

క. కృతకృత్యుండగునరుఁడీ,క్షితిఫాల్గునమాసమునను ♦ శ్రీగిరికరుగన్
హతకల్మషుఁడగు కలుగును, సతనికి సౌత్రామణీమ♦హాధ్వరఫలముల్. 984

క. మధుమాసంబున శ్రీగిరి, విధియుక్తముగాగఁజూచు ♦ విపులాత్మునకున్
పరిధితశుభంబులు జేకుఱు, నధికంబగు బహుసువర్ణ♦యజ్ఞఫలంబుల్. 985

క. వైశాఖమాసమున నా, శ్రీశైలముఁ జూచునతఁడు ♦ జితమోహతమఃపాశుఁడగు లక్షగోవుల, పేశలమతులకు నొసంగు ♦ పెంపు వహించున్. 986

గీ. శ్రీనగంబున కెవ్వఁడీ♦జ్యేష్ఠమాస,మున ప్రయాణంబుఁ జేయు నా♦పుణ్యునకును
వాంఛితార్థంబు కోటిసు♦వర్ణదాన,ఫలము సిద్ధించు నధికశు♦భంబు లొందు. 987

క. జనులెవ్వరేని నియతం,బునఁ జని యాషాఢమాస♦మున శ్రీనగమున్
గనుఁగొనినఁగోటిగోవుల, ననఘుల కర్పించుఫలము♦లపుడే కలుగున్. 988

క. వెండియు మనుజుడు శ్రావణ, కాండంబుఁ శ్రీనగంబుఁ ♦ గనుగొనునంతన్
బండితులకు యోజనమునఁ, బండినచేనిచ్చు ధన్య♦ఫలమున్ గలుగున్. 989

క. అతిభక్తి భాద్రపదమున, గతికోఱకును నరుఁడు శ్రీన♦గంబున కరుగన్
గుతుకమునఁ గోటిగోవుల, కృతపతులకు నిచ్చుఁతన్ను♦కృతమలు గలుగున్. 990

క. అతిశయనియమవ్రతసం;యుతుఁడై శ్రీనగము యాశ్వి♦యుజమునఁ జూడన్
మతిమంతులకును వేఱుర, నతివల నర్పించుఫలము ♦ లఘుడే గలుగున్. 941

పర్వతపురాణము, ఆ 3.

రామేశ్వరయాత్ర

క. రాముస్థాపితలింగం, బేమానవుఁ డేకవార ♦ మొక్కించు నతం
డోమునులార శశాంకశి, ఖామణిసాయుజ్య మొందు ♦ గతగల్మషుఁడై. 942

చ. శ్రీతిమయు రామనాథుఁ దన♦ చూడ్కుల కింపుగఁ జూడఁడేనరుం
డతఁడు జడుండు మూఢుఁ డత ♦ డంధుఁ డతండు కరాంఘ్రివర్జితుం
డటఁడు దరిద్రుఁ డాతఁడు రు♦జార్తుఁ డతండు ఖలుం డతండు త
త్సుతధనధాన్యమందిరప♦శుపరికరంబు నశించు నెంతయున్. 943

గీ. క్రిమికులంబు శకుంతముల్ ♦ కీటకములు, జనులు బృందారకులు తపో♦ధనులుమునులు
పుణ్యరామేశ్వరక్షేత్ర♦భూమియందు, సములు రామేశ్వరుని సుప్ర♦సాదకలన.

గీ. పుణ్యుఁడ నటంచు గర్వంబుఁ♦బూన వలదు,పాతకినటించుమునమున♦భయముపలదు
సొంపు దీపింప రామేశుఁ ♦ జూచిరేని, యెల్లజనులును సములని♦యెఱిఁగికొనుఁడు.

గీ. రామసేతువునకుఁజని ♦ రామనాథ,శంకరునకుఁ బ్రియంబుగ ♦ సద్విజునకు
గ్రామ మొకటిని నొసఁగిన ♦ భూమిపతికి, నఖిలభూచక్రదానపు♦ణ్యములభించు.

క. దళమును కుసుమము ఫలమును, జలమును శ్రీరామనాథ ♦ శంకరునకు ని
శ్చలభక్తి నొసఁగుజనముల, నలరామేశ్వరుఁడు బోర్చు ♦ ననవరతంబున్. 947

గీ. భక్తితోడ మహాదేవు ♦ భవునిరామ, నాథు శరణంబు వేడిన♦నరులకెల్ల
శాంతమతులార లాభంబు ♦ జయము గల్గు, నరయ నిహపరలోకద్వ♦యంబునందు.

క. రామేశ్వర రామేశ్వర, రామేశ్వర యనుచు జనులు ♦ ప్రత్యూషమునన్
నేమంబుతోఁ బఠించిన, నామేటికిఁ బూర్వదినకృ♦తాఘము వాయున్. 949

సీ. రామనాథుని మంది♦రము దారువులఁ జేయు, సునుజుండుసురలోక♦మునఁద్రికోటి
కులయుతుఁడై నిల్చు ♦ కుదురుగా నిటుకఁగట్టినవాఁడు వైకుంఠ♦మున వసించు
శిలలచేఁ గట్టించు ♦ నలఘుపుణ్యుఁడు బ్రహ్మ,పట్టణంబున నెల్లఁ ♦ బాయకుండు
స్ఫటికాదిబహువిధో♦పలములరామేశు, భవనంబు నిర్మించు ♦ పావనుండు

గీ. భానుమండలతులితవి♦మాన మెక్కి, సురవధూకగచారుచా♦మరమనోజ్ఞ
మారుతాంకూరసంవీజ్య♦మానుఁ డగుచు, హరునిలోకంబునకుఁ జను♦సుగలంపొగడ.

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 1.

తీర్థయాత్రాదిగర్హణము

సీ. గుడిగుండములఁ గొండ♦గుహలఁ గారడవులఁ, గూరవారలనిరా♦హారములను
బండుగుపర్వాలఁ ♦ బాడిని బంటను, సేవ్పసేరంబుల ♦ సోవ్పఁబనుల
నిప్పుల నీళ్లను ♦ చప్పిడుప్పిళ్లను, దీగ్థాఁ దిరునాళ్ళఁ♦ద్రిప్పటిలను
వడుగులఁబెండ్లిండ్ల ♦ వస్నెలవాసుల, వాగ్ఁతలచదువుల ♦ వాదములను
ఆ. విందుల వినుకూళ్ల ♦ వితరణగుణములఁ, బొందు పోరటులను ♦ పోణుములను
మోక్షమబ్బ దయ్యె♦ ముక్తికాంతామణి, నాథుఁజేరకున్న ♦ నరులకధిప. 951

శ్రీరామస్తవరాజము, ఆ 2.

బాహ్యాభ్యంతరతీర్థములు

గీ. తీర్థములు మానసములు ముక్తిపదములు,తరుణి! యివిమేలుబాహ్యతీ♦ర్థములకంటె
మానవుం డివి యేమటి ♦ మధురవాణి, బాహ్యతీర్థంబు లాడ ని♦ష్ఫలము నీవె !

సీ. తీర్థంబు సత్యమిఁ♦ద్రియనిగ్రహము తీర్థ, మహనూయ తీర్థంబు ♦ పనరుహాక్షి !
తీర్థంబు దానంబు ♦ తీర్థంబు సంతోష, మనుకంప తీర్థంబు ♦ కనకగౌరి
బ్రహ్మచర్యంబు తీ♦ర్థంబు తీర్థము ధృతి, యమము తీర్థము విద్యా♦మాధవోక్షి
సమతతీర్థంబు వి♦జ్ఞానంబు తీర్థంబు, పుణ్యంబు తీర్థంబు ♦ పువ్వుఁబోఁడి

గీ. తీర్థములు మానసంబులు ♦ ధీవిశుద్ధి, యతిశయిల్లంగ నివి యాడ♦కాడిఁట్టి
పంచజనులకుఁ గలహంస ♦ పక్షిగమన, బాహ్యతీర్థావలులు తీర్థ♦ఫలము నీవు. 953

చ. బిసరుహపత్త్రిలోచన ! కృ♦పీటములందు మునింగియాడవే
మొసళులు మీలు కర్కటక♦ములో గమఠంబులు వానికబ్బనే
యసదృశమైఁతీర్థఫల ♦ మట్టివిధంబుసుమీ తలంప మా
నసచుగు తీర్థమూడని జ♦నంబులకుం బహుబాహ్యతీర్థముల్. 954

గీ. సుదతి ! యేఁటికి నంతర్వి ♦ శుద్ధిలేని, బాహ్యసంశుద్ధి ? బహుతీర్థ♦పరిచయమున
వేయుఁగడవలజలమున ♦ వెలిఁ గడిగిన, గలుగునే శుద్ధి వారుణీకలశమునకు ! 955

గీ. రాగదోషమలాపహా♦రకుమంబు, మానసంబైన తీర్థంబు ♦ మందగమన
యవనిఁ బంకగర్తోద్యపా♦యకుమంబు, బాహ్యతీర్థంబు నెచ్చెర♦ల్వలదశాక్షి! 956

సీ. దర్శించినపుడ చి♦త్తము నిర్మి బంధనం,బగుఁ బ్రసాదగుణంబు ♦ నందు నేనిఁ
గలుషంబుగాని దు♦ర్గంధంబుఁ బోరయని, సలిలంబు నెరవుగాఁ ♦ గలుగు నేనిఁ

భావనక్షేత్రపు♦ణ్యావనీధరతపో,వనసన్నికర్షంబు ♦ దనరునేనిఁ
సంశితవ్రతులైన ♦ సంయమిశ్రేష్ఠుల, యధికపరిగ్రహం ♦ బబ్బునేనిఁ
గీ. దీర్ఘముది దక్కుఁగలయది ♦ తీర్థ మగునె, ధవళలోచన ! సలిలమా♦త్రమునఁ జేసి
ముదిత ! దేహమునండంగ♦ములకుఁ బోలెఁ, దారతమ్యంబు గలదు తీ♦ర్థములకవని.
కాశీఖండము, ఆ 3 ప 69-76.

వీరమాహేశ్వరాచార్యవరులు

సీ. సిరియాలు గరికాలుఁ ♦ జేరమునుబ్బటు, బాణుఁ గేశవరాజు ♦ బసవరాజు
కన్నప్ప జన్నయ్య ♦ కరయూరిచోడయ్య, కుమ్మరగుండయ్య ♦ నెమ్మినాథు
పండితారాధ్యుని ♦ భల్లాణు నజు నంది, మాహేశు మడివాలు ♦ మాచిరాజు
చేరమరాజయ్య ♦ చిఱుతొండనోహళి, సాంఖ్యతొండనిసుర్య♦చోడదేవు
ఆ. వెలయమటియుఁగల్గు ♦ వీరమాహేశ్వరా,చారవరుల వీర♦సత్యవ్రతుల
వీరసచ్చరితుల ♦ వీరవిక్రములను, పరగఁ దలఁతు మ్రొక్కి♦ భక్తితోడ. 958
వీరభద్రవిజయము, ఆ 1 పే 2.

పుణ్యనదులు

సీ. కలుషపంకజకళి ♦ గౌతమి గౌతమి, సకలసజ్జనమాన్య ♦ జహ్నికన్య
జంతుసంతతమన♦శ్శర్మద నర్మద, శమితతాపత్రయ♦దమన యమున
శ్రితసాధుజనలబ్ధ ♦ జీవిక జేవిక, సత్యసంవిద్యోగ ♦ చంద్రిభాగ
సతతజన్మాచలా♦శనిభవచాశని, దూరీకృతక్షుద్రి ♦ తుంగభద్రి
గీ. బహులసౌభాగ్యదానసం♦పన్న వెన్న, భగ్నమరోగ్మపాశవి♦పాశ యునఁగ
భువిఁ బ్రసిద్ధికి నెక్కిన ♦ పుణ్యనదులు, హరికి లీలావిహారయో♦గ్యములుగావె. 959
శ్రీరంగమహాత్మ్యము, ఆ 1 ప 75.

సీ. శీతాంబుతాహిని ♦ శీతమహాపక్ర, చక్రపద్మావతి ♦ చంద్రమత్త
సితభద్రహంసహాం♦సావతి వనమాల, పంచవర్ణసువర్ణ ♦ బ్రహ్మభాగ
కావేరి సురసఖా♦ఖాపతిహరితోయ, యింద్రనది హిరణ్య ♦ కృష్ణతోయ
యరుణావతి సువక్ర♦యంగారవాహిని,క్షీరోదమణివక్ర ♦ శివసుదంతి
గీ. స్కంధవతి సోమవతి ధను♦ష్మతి వసుమతి, నాశవతి మణితల మహా♦నది పదాద
విమలపుణ్యోదవామోద ♦ విష్ణుపదియు, మొదలుగాఁగొన్ని వెదవెద♦నదులుగలవు.
వరాహపురాణము, నం. మ. ఆ 10 ప 114.

గోదావరి

ప. త్ర్యంబికాచలశిభా♦గ్రమునందు నుదయించి, పొదలి యార్యావర్త♦భూమి దటిసి
మలఁగి దండకవనీ♦మధ్యభాగమున నా, ప్రస్రవణాచల♦ప్రస్థ మెఱిసి
పట్టిసశ్రీవర♦భద్రేశు సేవించి, తీరసోమేశుమం♦దిరము డాసి
యేచి యనంతభో♦గేశ్వరస్థానంబు, రుద్రపాదములపైఁ♦ద్రోవగాఁగఁ
గీ. గోటిపల్లీశుకోమలాం♦ఘ్రులకు మ్రొక్కి, కుండలాముఖతీర్థంబుఁ♦గుస్తరించి
భీమమండలిడాపలఁ♦బెట్టుకొనుచు, గౌతమీగంగలవణాబ్ధిఁ♦గూఁగిలించె. 961

భీమేశ్వరపురాణము, ఆ 3 పద్య 21.

ఉ. తటరూఢఘటవార♦చటులాళి పటలాఖ్య, నటజాలగానము♦త్కటము గాఁగ
కమనీయవిమలాబ్జ♦గమనాధ్వతమహంస, రమణీవిరావము♦త్క్రమము గాఁగ
లహరీచరహితాప్తి♦సహసోద్ధబహుచక్ర, మహిళానినాదమా♦గ్రహము గాఁగ
నిరతోదకరతాగ్ర♦సరరామతరణప్ల, వరవప్రపంచము♦త్తరము గాఁగ
గీ. నళికిచూచుచు నిసుకఁ♦న్నెలఁ జరించు, మౌనిమాణవు లొప్ప వి♦హ్వైనదాని
గౌతమీనదిఁ గాంచితె♦కమలముకుల; సద్భశవక్షోరుహద్వయీ♦సన్నుతాంగి.

సర్వకామదాపరిణయము, ఆ 2.

కావేరి

సీ. ఎయ్యేటినడుఁదిన్నె♦నేప్రొద్దుఁ జలిగొన్న, సికతాతలంబులఁ♦జెలఁగి చెలఁగి
యేతరంగిణి నించు♦కించుక వికసించు, కొత్తమ్మితావులఁ♦గొసరి కొసరి
యేనదీక్రీడల♦నెసఁగురాయంచల, కలకలంబుల కాత్మ♦నలరి యలరి
యేసరిత్తటమున♦నేచినకల్పక, మేదురచ్ఛాయల♦మెచ్చి మెచ్చి
గీ. నేఁడు నొకనాఁడుఁ బాయకు♦న్నాఁడు శౌరి, యతిమనోహారి నిశ్రేయ♦సానుకాశి
వివిధతాపనివారిభూ♦విసుతవారి, కలితకావేరి భవకరి♦కలభవైరి. 963

ఉ. ఉన్నతరంగధామలలి♦తోభయపార్శ్వములం బ్రసన్నయా
నన్నది యుబ్బిపాఱుఁగలి♦తాయతకంకణహాక్తికద్యుతి
చ్ఛన్నమృదుప్రవాహములు♦సాఁచి చిరాగతుఁ బ్రాణనాయకుం
జెన్నుగ నిండుకాఁగిటికిఁ♦జేర్చి చెలంగు మృగాక్షికైవడిన్. 964

శ్రీరంగమహాత్త్వము, ఆ 1 ప 87, 89.

ఉ. ఆవీణాధరుఁ డేఁగి కన్గొనియెఁ బు♦ణ్యఖ్యాతదరోల్లసద్
ద్వైవద్వీపవతీసముత్సరవివా♦దప్రౌఢిమూనర్గళ

వ్యాకల్పక్షరభావభల్లహరికా♦వర్ధాపృతవ్యోమమున్
గావేరీతటినీలలామము సభూ♦సుక్షోళనోద్దామమున్. 9

కళాపూర్ణోదయము, ఆ 2 పద్య 135.

మ. చిరకాలాగతప్రాణనాయకునితాఁ♦ జేదోయి నాలింగనా
దరణన్ మెచ్చుఁగఁ జేయు మానవతిచం♦దం బొప్పఁ గావేరి తా
నిరువాగై కవగూడి యొన్నఁడును రం♦గేశున్ భజించెన్ దయా
పరుఁడై యచ్చోటు వాయకుండెను బర♦బ్రహ్మంబు రంగేశుఁడున్. 966

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 2.

సీ. కవులకు జీవన♦క్రియ మెసంగినయట్టి, యీసరస్వతినుతి♦యింపఁ దరమె
పరరాజహంసాళి ♦ భంగంబు నొందించు, నీవాహినీలీల ♦ లెన్నఁ దరమె
యనిమిషప్రతతికి ♦ నమృతంబు లొనఁగూర్చు, నీసింధుమౌళినూ♦హింపఁ దరమె
కాదంబవితతి నుత్కలికలఁ జేలించు, నీహృదినిమహత్త్వ♦మెన్నఁ దరమె
గీ. సూనసాయకతా మెంత ♦ సుడులఁ బడిన, సాటిసేయంగఁదగునె యా♦సహ్యగోత్ర
జాతలౌ నన్యనదులనీ♦సహ్యగోత్ర,జాతకు ననంతభువనవి♦ఖ్యాతకరయ. 967

చంద్రభానుచరిత్రము, ఆ 2 ప 100.

నర్మద

మ. నలినప్రోద్భవసూతి గన్గొనియె విం♦ధ్యక్ష్మోణిభృత్కంధరా
బలవద్గండశిలాభిఘాతపిలుత♦త్వాధస్తరంగచ్ఛటా
స్ఖలనారంభవిజృంభమాణపటురుం♦కారస్ఫుటాంతర్మదన్
గలనాతత్పరభక్తలోకపరిర♦క్షాశర్మదన్ నర్మదన్. 968

కాశీఖండము, ఆ 1 ప 94.

పినాకిని

ఉ. నందిగిరీంద్రసంభవజ♦నప్రకరౌఘసమూహశైలపా
రందరవజ్రిదారతటి♦భంగ దభంగురభంగసంగతా
మందసరోజబృందగత♦మాధుకరామలగానశోభితా
నందితతీరభూసరిద ♦ నీకినిగాంచెఁ బినాకినీనదిన్. 969

వైశ్యపురాణము, ఆ 6.

భీమరథి

శా. ఆభైమీనది విశ్వమున్ నిజకృపీ♦టార్ద్రింబు గావించుచున్
శ్రీభామావిభుడేతెంచుమండలము డా♦సెన్ డాసిన్ వీచిరే
ఖాభీలం బగుదాని పెంపు గని ము♦న్నందుండు పార్థిణుల్ మహా
తోభోద్విగ్నమనస్కులై పెలుచ నా♦క్రోశించుచున్ బెంపఱున్.

పాండురంగమాహాత్మ్యము, ఆ 5 ప 138.

జోర్ణాది

సీ. అలిమండలీమనో♦హరవేణిభరముతో, శఫరీచలత్కటా♦క్షములతోడ
భవభాంబుజాతవ♦క్త్రవికాసలక్ష్మితో, గంబూజ్జ్వలగ్రీవ♦ గరిమతోడ
మదచక్రవాకస♦మ్యగురోజపటిమతో, దరలోర్మికావళి♦త్రయముతోడ
నతిగూఢతరజీవ♦నావర్తనాభితో, సుగనిరసైకత♦శ్రోణితోడ
గీ. రమ్యకచ్ఛపమృదుపద♦క్రమములతోడ, గలితకలహంసయానవై ♦ఖరులతోడ
సలరుజోర్ద్వభిధేయదీ♦వ్యన్నదీలలామం బొడఁ గాంచె నెదుట ను♦ల్లాస మెసఁగ.

వేదాంతరసాయనము, ఆ 3 ప 8.

ధనుష్కోటి (సేతువు)

సీ. అంధతామిస్రము♦హాకారవాదిదు,ర్గమజాతయాతనా ♦ ఖండనంబు
మహితాశ్వమేధాది ♦ బహుళాధ్వరక్రియా, తతపుణ్యవిభవసం♦ధాయకంబు
భువనాభినుతతులా♦పురుషప్రభృతిమహా,దానఫలోత్కర్ష ♦దాయకంబు
బ్రహ్మహత్యాసురా♦పానహేమస్తేయ, గురుతల్పగమనాఘ♦కోటిహరము
గీ. బ్రహ్మచర్యోపవాసాది ♦ పరమనియమ, గమ్యబహువిధపుణ్యాలో♦కప్రదంబు
కామితార్థికవితరణ♦కల్పతరువు, ధీరులార ధనుష్కోటి♦తీర్థవరము. 972

ఉ. రావణు నాజిఁ ద్రుంచి రఘు♦రాముఁడు లంకకు సవ్విభీషణున్
శ్రీవిలసిల్లఁగా నధిపుఁ♦జేసి సురాసురసిద్ధసాధ్యసం
భావ్యతుఁడై వెసన్ మరలి ♦ యంచితభూతినిరంధమాదన
గ్రామమునఁ జేరె లోకములు ♦ రంజిల సేతుమహాపదంబునన్. 973

పి. అంత రాముని ఁ జూచి ♦ పార్థించలియై సత్యభాషణుండైన వి♦భీషణుండు
పలికె నో దేవ నీ♦భక్తునివిన్నప, మవధరింపుము వీగు♦లై పయస్య

మనుజేశులును సేతు♦మార్గంబుపలనలం,కకువచ్చి పీడింపఁ♦గలుగానఁ
జెలఁగి ధనుస్కోటి ♦ చేసెదఁభేదనం,బొచరింపుము కరు♦ణార్ద్రచిత్త

గీ. యనుచుఁ బ్రార్థింపఁ గాకుత్స్థుఁ♦డట్లు చేసె, నందువలనధనుస్కోటి♦యయ్యెడాని
దగ్ధనంబున జంతుసం♦తతికి ముక్తి, గలుగు నవగాహఫలమేమొ ♦ తెలియరాదు.

గీ. రామకరచాపకోటిని♦ర్దళితసేతు, రేఖకైలాసమునకు వి♦రించిలోక
మునకు వైకుంఠపట్టణ♦ంబునకు స్వర్గ,మునకుఁ దెరువది తాపస♦ముఖ్యులార. 975

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 1.

సీ. కడఁగి సేతువుఁ జేర♦గానె ముక్తి లభించు, భవకేశవులయందు ♦ భక్తి పుట్టుఁ
ద్రివిధకర్మంబు సి♦ద్ధించు నచ్చోటన, నించుకంతయు సంశ♦యించవలదు
మనుజుఁ డెవ్వఁడు జన్మ ♦ మధ్యంబునను సేతు,బంధంబుఁబొడగాంచు♦భక్తితోడ
భవ్యతనతఁడు మా♦తాపిత్పవంశకో,టిద్వయోపేతుఁడైఁ ♦ దీవి మెఱయ

గీ. బ్రహ్మపదమున నొక్క- క♦ల్పమువసించు, ముక్తుఁడగుఁదారలుపరాగ♦ములుగణింప
శక్యముగుసేతుదర్శన ♦ జనితపుణ్య, మహీపతికిసైన లెక్క-ంప♦నలవిగాదు. 976

క. ధర సేతుస్నానముగల, గురుపుణ్యుఁడు సప్తకోటి ♦ కులములతోడన్
హరిభవనఁబునకుం జని, సురచిరగతి ముక్తిఁ బొందు ♦ సువ్రతులారా. 977

గీ. మానవుఁడు సేతువును గంభ♦మాదనంబుఁ,బ్రీతిరామేశుఁదలఁచుచుఁ♦బిత్పకులములు
లక్షకోటులు గూడి క♦ల్పత్రియంబు, శంభుపదముననుండి మో♦క్షంబుఁ గాంచుఁ

గీ. సేతువున నవగాహంబు♦సేయువాఁడు, పంచపాతకముక్తుఁడై ♦ పద్మనాభు
వీటఁబిత్పమాత్పకులశత ♦ కోటితోడ, మూఁడుకల్పంబులు వసించి♦ముక్తిఁగాంచు

సీ. యాగంబు సేయక ♦ నమరలోకాంగనా,సంగమసుఖవాంఛ ♦ సలుపువారు
జ్వలనార్కులనుజేవ♦తల నుపాసింపక, కుశలంబు మదిలోనఁ ♦ గోరువారుఁ
దిలపుహేమతం♦డులధాన్యదానంబు, సేయక స్వర్గేచ్ఛ ♦ సేయువారు
సతతోపవాసని♦ష్ఠలఁదాప మొందక, బలభేదిపురినుండఁ ♦ దలఁచువారు

గీ. సేతుతీర్థాభిషేకంబు ♦ సేయవలయు, సేతుమజ్జనముననగుఁ ♦ జిత్తశుద్ధి
యనఘుచుతులార జపతపో♦యజ్ఞహోమ,దానములు సేతువున మో♦క్షదాయకములుఁ

శ. ఆరోగ్యము రూపంబును, దారిద్ర్యవిమోచనంబు ♦ ధనవృద్ధియునుం
గోరి మది సేతుజలముల, నారూఢిమునుంగువారి♦కవి సిద్ధించున్. 981

గీ. శ్రద్ధచేసైన మనుజుఁ డ♦శ్రద్ధనైన, సేతుసలిలావగాహంబు ♦ సేయువాఁడు
ఘనతడీపింప నుభయలో♦కంబులందుఁ, బాధ లెఱుఁగక సౌఖ్యసం♦పదలు గాంచుఁ

రామేశ్వరమాహాత్మ్యము, ఆ 1.

సీ. తనుఁ గనుంగొనినమా♦త్రింబున బ్రహ్మహా,త్యాఘ మేస్థలముత♦ద్రుకు నడంచుఁ
దనపేరునుడివినం♦తనె సమస్తసదీన,దస్నానఫలములే♦స్థల మొసంగుఁ
దననీటిఁ గ్రుంకినం♦తనె యశ్వమేధాది, సవనపుణ్యంబులే♦స్థలి యొసంగుఁ
దనయందు మెలఁగినం♦తనె ముముక్షువుల క,త్యలఘుకైవల్యమే♦స్థలి కుదుర్చు
గీ. నిసుక లెచ్చట శివరూప ♦ మెసఁగి పరిబలు,నిలుచునీల్లెచ్చటనుతీర్థ♦ములనఁబొల్చు
నట్టి శ్రీరామసేతువు ♦ నరసి మోద, మందె నలశంకరాచార్యుఁ ♦ డాత్మలోన.988
శంకరవిజయము, ఆ 2.

పంపాసరోవరము

సీ. కూల చంపక నారి♦కేల సాల రసాల,తాలహింతాల శ్ర♦కోర్క లతరులు
తీర భూజారూష ♦ హారీత టిట్టిభ, కీర కోకిల కాక ♦ కేకికులము
సారస కలహంస ♦ చక్ర బక క్రౌంచ, కారండ వాలాప ♦ కలకలంబు
కైరవేందీవర ♦ కిల్హార కువలయ, పుండరీకాంభోజ ♦ పుష్పతతులు
గీ. నింగి కుప్పొంగు రంగత్త♦రంగసంచ,యుముల నిందిందిరలసిత♦విమలవారి
మత్స్య కచ్ఛపోరగ శింశు ♦ మారచటుల, జలచరమ్ములకలఁకువల్ ♦ గలుగుదాని.
మ. పరివిలాసాంచితసద్గభీర విమలాం♦భఃప్రూగ సంసేవ్యమా
నవిహంగోత్కర సమ్మదావహమహా♦శక్రశితాభ్యంతరన్
సవిశేషోర్మితరంగసంకుల జన♦శ్లాఘ్యప్రభావన్ సరః
పరివరంబుం గని రాఘవోత్తముఁడు పం♦పన్ బెంపు సొంపారఁగన్. 985
భాస్కరరామాయణము, అర. ఆ 2 ప 421, 422.

సీ. చక్రవాక బకోటి ♦ చక్రతిత్తిరిభేటి, నక్రాదినీరాటి ♦ వందితంబు
శతపత్రికల్హార ♦ శతపత్రిరథవార,సితపత్రిసంచార ♦ చిత్రితంబుఁ
గమలచారుస్నేత ♦ కమలకైరవజాత, విమలవాస్యంఘాత ♦ విస్తృతంబు
సాలాగ్రమల్లీర ♦ సాలాగ్లజంబీర, చేలారుచిస్ఫార ♦ వేల్లితంబు
గీ. పుష్పసారపయఃపూర♦పూరితంబు, రాజహంసాదికవిరాజ♦రాజితంబుఁ
జారుతరభృంగసంగీత ♦ సంగతంబు, భాసురంబు జెలంగె బం♦పాసరంబు. 986
నరసభూపాలరాజీయము, ఆ 3.

ఆకాశగంగ

సీ. అరుణాఁశుమండలం ♦ బంధకారముఁ బోలె, దంభోళివసుమతీ♦ధ్రములఁ బోలె
ఖగసార్వభౌముండు ♦ కాదిపేయులఁ బోలెఁ, గంఠీరవము గంధ♦కరులఁ బోలె

దివ్యౌషధంబు వ్యాధినికాయములఁ బోలె, నుండుపేసవి నింక♦సుధవుఁ బోలె
జంగూసమీరంబు♦జలధరములఁ బోలె, మానదంభంబు ధ♦ర్మంబుఁ బోలె
గీ. భక్తి సేవించువారిపా♦పము లడంచు, దురితతరుషండశతఖండ♦పరశుధార
మదనవైరిజటాటవీ♦మల్లికళిక, యభ్రగోధపయోభంగ♦యామరగంగ. 987

కాశీఖండము, ఆ 5 ప 49.

సీ. బ్రహ్మకనుండలూ♦ద్భవమైనజాలున, భ్రూరమావక్షోజ♦హారలతిక
నంచనంచనపాద♦నాళీకసుధుధార, భోగికంకణాతల♦భ్రూవుదండ
కనకాద్రిశృంగని♦ర్గళితనిష్కకరేఖ, ముస్నీటిరాయని♦ముద్దురాణి
నెలవైనవేల్పురు♦స్నీనికేళాకూళి, సగరులు ముక్తికిఁ♦జనినతోర్పున
గీ. పద్మముఖులార యిదిసుమీ♦భక్తజనుల, కామితార్థంబు లొనఁగూర్చు♦కల్పవల్లి
ప్రస్ఫురితమానశాబక♦పికటిత ప్రకాశసమ్యగపాంగ యా♦కాశగంగ. 988

సీ. తనుఁ దలంచినఁ బాప♦మును వేగ పాపును, దను నుతించిన నాప♦దల నడంచుఁ
దనుఁ జేరవచ్చినం♦తనె కోర్కె లొసఁగూర్చుఁ, దనుఁజూడ నెల్లశో♦భనమొసఁగుఁ
దనువర్ణనముసేయ♦నొనఁగూర్చుసంపదల్ తనునంట సుకృతుల్వ♦ఘనజకుంభుఁ
దనవారికణసేవ♦నణఁగించు పాపముల్, తనుఁజొచ్చినను ప్రజ్ఞ♦తములఁజేయు
గీ. నెట్టికేలకు తనయందు♦నెవ్వరేని, మునిఁగినంతనె సాయుజ్య♦ముక్తి నొసఁగు
నిందుముఖులార యీవేల్పు♦టేటిమహిమ, లలువకైనమునుఁగొనియాడ♦శలవియగునె. 989

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 2.

సీ. వికచపద్మకుడుంగ♦విహరమాణరథాంగ, సహచరచ్ఛత్రాంగ♦చటులభృంగ
గాహమానపతంగ♦కరతప్తమాతంగ, మదగంధిలతరంగ♦మయశుభాంగ
తీరజాతలవంగ♦నారంగ తరుసంగ, కలనినాదవిహంగ♦కలుషభంగ
బహుళశ్రీమోత్సంగ♦పథికహర్ష ణచంగ సురభిశితకురంగ♦వరతురంగ
గీ. సురగశేయనపదాంగజా♦న్యోత్తమాంగ, జీవితోత్తుంగ జనసన్ని♦తి ప్రసంగ (?)
కనకగిరిశృంగ నిర్గళ♦ద్ధనమ్మదంగ, ఘనరవజలానుషంగ నా♦కాశగంగ. 990

దశావతారచరిత్ర, ఆ 7.

పాలాళగంగ

సీ. అనిమిషలోచనా♦యావర్తసతనాభి, పృథురథాంగస్థని♦ధేనహార
శృంగారసైకత♦శ్రీజఘనస్థలీ, వికచపద్మాననా♦విభ్రమోష్ఠి
కంబుకంధరి మధు♦కర నీలకుంతలి, యంభోజపుష్పర♦సాంగరాగ
మహనీయ కిల్లోల♦మాలికాకరయుగ్మ, యచ్ఛిరామ నవకల♦హంసయాన

గీ. తపశ్శిక్షావడి యొప్పు పాఁతకవిభంగ, నగత్రోత్సంగ మరితప♦న్న గవిహంగ
భవశిరస్సంగ సేవిత♦పావనాంగ, తరళరంగత్తురంగ పా♦తాళగంగ. 991

పర్వతపురాణము ఆ 3.

గంగాప్రభావము

గీ. త్రిపథగాసేవనమున సి♦ద్ధించుఁట్టి, గతి జనములకు నితుతక♦ల్పితము లయ్యె
ధ్వరంబున బ్రహ్మచ♦ర్యంబుఁ దపము, సంపరిత్యాగమును జేయఁ♦జాల వనఘ
క. మే నించుక సోఁకిన గం, గానదితోయములు జనుల ♦ కల్మషకోటిం
బోనడిచి పురంధరలో, కానందముఁ బొందఁ జేయు ♦ నాగమవేదీ. 993
క. మును పాపము లెన్ని యొన,ర్చినఁ బిదపను గంగ నాడఁ ♦ బోకటికవి దోఁ
చినవిరియుగతి విరియు న,య్యనఘుఁ డిలాతలము దొఱఁగి ♦ యమరత నొందున్.
గీ. ఎన్ని యేఁడులు మనుజుని ♦ యెమ్మ గంగ, వారియం దుండునన్ని వే♦ల్వత్సరములు
నాకలోకమహాసుఖ♦శ్రీకి నాతఁడుత్తుఁ డై యుండు నిర్మల♦చిత్తవృత్తి. 995
సీ. అనఘ సోమములేని ♦ యధ్వరంబును శశి, లేనిరాత్రియు రవి♦లేనినభము
నాత్మధర్మము లేని ♦ యాశ్రమంబును బువ్వ,సంపద లేనిభూ♦జమునుబోలె
హీనత నొందు గం♦ గానదిలేని దే,శంబు చాంద్రాయణ♦శతము లైన
గంగాపయఃపాన♦కరణంబు గావించు, నిర్మలత్వముఁ జేయ♦నేర వగ్ని
ఆ యందుఁ బడినదూది♦ యు ట్లగు గంగావ,గాహనమునఁ బాత♦కంబు లఖిల
భూతములకు దుఃఖ♦ములు వాపికొనుటకు, నేవిధములు గం గ♦కీడు గావు. 996
క. శరణంబు లేనిజనులకుఁ, బరమశరణ మంద్రు బుధులు ♦ భాగీరథి ని
ర్జరులకు నమృతము లట్టుల, నరులకు గంగాజలంబ♦నఁగ నేవిందున్. 997
క. తలపై జాహ్నవివాలుక, యలికికొనిన ఫాలతటిఁ ద♦దంతర్భాత్సం
కలితముఁ జేసినఁ బాపం,బులు దొలఁగు సుపర్ణుఁ గనిన ♦ భుజగములక్రియన్. 998
క. గంగాతరంగశీకర, సంగత మగుమారుతమున ♦ సద్యస్స్నేర్మం
బంగీకరించు నెవ్వఁడు, భంగపఱిచు నతఁడు ఘోర♦పాపచయంబున్. 999
గీ. ఇవల నేడుతరంబుల♦నవల నేడు,తరములను బిత్ర్యవర్గంబు ♦ నరుఁడు గంగ
నాడి శుచిఁ జేయుఁ జూచిన♦యంతమాత్రఁ,బాచు వాఙ్మనఃకాయజ♦పాపతతుల
గీ. వినిన వేడుక నేసిన ♦ గనినఁ జేత, నంటినను రెండుకులముల♦యందుఁ [redacted]
పితృగణంబుల నెల్ల స♦ద్గతికిఁ బుచ్చుఁగంగ దొట్టు నేయాణ్ణో యవ♦గాహనమున.

క. వినుఁ గంగ గంగ యానుకీ,ర్తనములతో నొండునీటిఁ♦ దగ మునిఁగినయ
జ్జనులు దురితములఁ దొఱిఁగుదు,గని యార్యులు సెప్ప విందు♦నంచితచరితా. 1002

సీ. అనఘు చూడ సమర్థుఁ♦డగువాఁడు జాహ్నవిఁ, జూడక యున్నఁ బ♦శుప్రతిముఁడు
నంధసమానుండు♦నగు నిందుఁ డాదిగా, సురలు గోరెడుగంగ♦నరులు గోర
వలదె చేకుఱు నప♦వర్గ ముత్క్రీమణకా,లంబున గంగఁ ద♦లంచి రేని
రాజభయంబుఁ బో♦రభయంబుఁ బాపభ,యంబును భూతభ♦యంబు లోను

ఆ. గాఁగఁ గలుగు భయని♦కాయంబు గంగాప్ర,శంసనమునఁ బాయు♦శంభుఁ డర్థి
నతులపుణ్యా యైన యద్దేవి దివినుండి, రా ధరింపఁడే శి♦రస్థ్నలమున. 1003

గీ. మూఁడుపథములఁజనిలోక♦ములకుమూఁటి,కుజ్జ్వలాలంకృతియుఁబెంప్ర♦నొసఁగునట్టి
యపులతరమూ ర్తియగుదేవి♦నాశ్రయించు,వాఁడుకృతకృత్యుఁనిదినిక్ష్వ్రమక్రతాత్మ

క. జనులకు నింద్రుఁడు గ్రహముల, కినుఁడును బితరులకు నోమ♦ధీశుఁడు పోలెన్
మనుజో త్తమ కడు నెక్కు♦డు, వినుము నదుల కెల్ల జాహ్న♦వి మహా త్త్వమునన్.

ఆ, సగరనృపతి పుత్త్రీ♦చయము మునీంద్రశా,పమున భస్మ మై య♦పారదురిత
కల్మషంబుఁ బొందఁ♦గా గంగ నిజజలఁ, సేక మొసఁగి యనిచె♦నాకమునకు 1005

గీ. దేవతలఁ జిత్రీతపమునఁ♦దెలచి గంగఁ, బ్రీచురపాయషుఁ డగుభగీ♦రథుఁడు దనదు
పూర్వులైన సగరన్నృప♦పుత్త్రులకు ను,దా త్తగతికయి తెచ్చె ని♦ద్ధరణి కనఘు.1006

ఆ. విష్ణుపదమువలన ♦ విధునివలన నూర్య్య,వలన మేరురూప♦కలితుఁ డైన
విష్ణువలనఁ ద్రిపుర♦విజయమౌళి వలన, నుండి హిమనగమున ♦ నొలసె గంగ. 1007

క. వినుఁ తత్పరభావంబున, మనంబు నిశ్చలత వొంద ♦ మనుజుఁడు శరణం
బని యాశ్రీయింప జాహ్నవి, సనాతనపదోపలబ్ధి ♦ సంపద నొసఁగున్. 1008

క. ఏ నెఱిఁగినంత సెప్పితిఁ, గాని యనంతమహిమంబు ♦ గంగాగుణసం
తానంబు శతానందము,ఖానిమిషపరివరకార్త్య♦మనఘుచరిత్రా. 1009

క. మేరువ్రమణములును వారిధి, వారికణంబులును నెన్న♦వడు వగు గంగా
స్నారగుణంబులు దగుసం,ఖ్యారూఢంబులుగఁ జేఁత♦యతులవివేకా. 1010

ఆ. వేడ్క నీకు నేను ♦ వివరించినట్టి యీ,జాహ్నవీగుణములు ♦ సంతతంబు
మనసు వాక్కుఁ దనువు♦నఁ గలసాధన,ముల భజింపు భక్తి♦పూర్వకముగ.1011

గీ. అట్టు లైన గంగాపరీసా♦ధాతిశయము,వలన సిద్ధుండ వై త్రిభు♦వనములందు
నగ్ర్యనీయసంక్రీడన ♦ మవిహతముగ, సంచరించుమాహాత్మ్యంబు ♦ సంభవించు.

[redacted]ధర్మనిరతుఁ డై తను, భజించు సజ్జనునిచిత్త♦పద్మముఁ గృపఁ దా
భజియించి గంగయతనిం, బ్రజనితచిరసౌఖ్యఁ జేయుఁ ♦ భావనచరితా. 1013

క. అనిచెప్పి శాంతనవుఁ డి,ట్లను గంగాస్తోత్రసహిత♦మై పరగినయి
వ్వినుతేతిహాసముఁ బఠిం,చిన వినినను గుజలు వాయుఁ♦ జెంద వఘుంబుల్. 1014
భారతము, ఆను. ఆ 2 పద్య 102-108.

క. ఒకమాటు గంగ నాడిన, యపటిలమతి బ్రహ్మయంత♦ట్టైనను బుణ్యా
త్మకుఁడై కాలునిపట్టణ, మొకమాటును జూడ కొందు♦ నురుతరముక్తిన్. 1015

సీ. వ్రతదానజపనులు♦ క్రతువులు పావన, ధర్మంబులును బుణ్య♦కర్మములును
గంగాజలాభిషే♦కమునకు సరిగావు, గంగ కేతీర్థము♦ల్గావుసాటి
పావనహరిపద♦ప్రభవమై హరుమౌళిఁ, గర మెప్పుచున్న గం♦గాజలంబు
నందుఁ గృతస్నానుఁ♦ డగుపుణ్యపురుషుండు, పాతకసంఘుంబుఁ♦ బాయు టరుదె

ఆ. నరుఁడు నూఱుయోజ♦నములనుండియు వేడ్క, గంగగంగయనుచుఁ♦గరముభక్తిఁ
దలఁచెనేని దురిత♦తతిఁ బాసి విష్ణులో,కమును బొందు నరక♦గామి గాక. 1016
పద్మపురాణము, ఆ 2, 4 ప 100, 101.

ఉ. మేలుగ మానవుండు తల♦నిండ నొకించుకయైన జాహ్నవీ
వాలుకఁ జల్లుకొన్న ని♦వారితభక్తిని గంగమట్టిచే
ఫాలమునందు బొట్టిడినఁ బాతకముల్ దొలఁగున్ భయంకర
వ్యాళతతు ల్విహంగమకు♦లాధిపుఁ జూచి తొలంగు కైవడిన్. 1017

సీ. గంగాతరంగ శీ♦కరసుసంగతపవ,మానంబు లెవ్వాని♦ మేనిసోఁకు
నతఁడు భంగించు దు♦ర్గతిజాతయాతనా,హేతుభూతములైనఁ♦ పాతకముల
గంగానదీవిలో♦కనమాత్రవాఙ్మనఃకాయసంభవమైన ♦ కలుష మణఁగు
వినినవేడుఁకఁ జేసి♦నను గనుఁగొనినఁ జే,నంటిన మునిఁగిన ♦ ననఘచరిత

గీ. తల్లివంకనుగల యేడు♦తరములందుఁ, దండ్రివంకనుగల యేడు♦తరములందుఁ
గలుగు పితరుల నెల్ల స♦ద్గతికిఁ బుచ్చు, సకలసంయమి జనమాన్య ♦ జహ్నుకన్య

చ. అనఘచరిత్ర చూడఁగ స♦మర్థత గల్గియు జాహ్నవీనదిం
గనుఁగొన కున్నవాఁడు పశు♦కల్వఁడు సందియ మేమి పంకజా
సనుఁడు పురాంతకుండు బల♦శాసనుఁడున్ మొదలైనదేవతల్
గొనకొని జాహ్నవిం గొలువఁ♦గోరుదు రాత్మ♦శుభాభిలాషులై. 1019

సీ. సకలదేవతలలో ♦ సంక్రందనుఁడువోలె, గ్రహములలో దివా,కరుఁడు వోలె
నచలసంఘములలో ♦ నఘటకాద్రియు వోలెఁ, దరువులలోఁ గల్ప♦తరువులగు వోలె
సుడుమండలంబున ♦ నోషధీశుఁడు వోలెఁ, గరులలో నింద్రుని ♦ గజము [illegible]
నాశ్రేయంబులలో హృ♦హస్థాశ్రేయము వోలె, మణులలోఁ గౌస్తుభ♦మణియు వోలె

గీ. వాహములలోన నుచ్చైశ్శ్రవంబు వోలె, నగరములలోనఁ గాశికానగరివోలె
భువనమునఁ గల్గు నదులలో భూరిమహిమ, గంగ యొక్కఁడు వేదోక్తకర్మనిరత.

క. ఒకయెడ గంగాజలకణ, మొకయెడఁ జాంద్రాయణంబు లొగినూఁటిను బొం
దికగాఁ దులనిడి తూచినఁ, బ్రకటితముగ గంగజలము బరువై హెచ్చున్. 1021

ఆ. ఒక్కఁ డోపి చేసె నుగ్రతపంబు వే,ఱొక్కనరుఁడు గంగ నోల లాడె
నాతపస్వి చేరె నమరేంద్రపురము గం,గాభిషేకకర్త యమృత మొందె 1022

సీ. అనవరతాధ్యాపకునికన్న నెక్కుఁడు, జాహ్నవీస్మరణంబు సలుపువాఁడు
భాగీరథీతీర భాగంబున వసించు, దోమఁ బోలదు సురేంద్రునిగజంబు
గంగచెంగట నొక్క గవ్వ విప్రుని కియ్య, నదివేఱుగిరితుల్య మై ఫలించు

గీ. కోటిజన్మార్జితానంత కోటిదురిత, కూటకుధరవిపాటనా కుంఠకులిశ
ధారయగుజాహ్నవీదేవి భూరిమహిమ, నలువకైనను వచియింప నలవియగునె.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 1 ప 23, 53

సీ. తొల్లి కశ్యపుఁ డిందు భూర్జటిఁ గూర్చి త,పంబు చేసి యభీష్ట ఫలముఁ గాంచె
నిందుఁ మార్కండేయుఁ డిందు శేఖరుఁ గూర్చి, కాలమృత్యుభయంబుఁ గడచినిలిచెఁ
బరశురాముఁడు దోష పరతఁ జేసిన రాజ,హననము దోషముఁ బాపు కొనియె
నలుఁ డిందు నొకనెల నిలిచి తేజస్వియై, కలి గెల్చి సామ్రాజ్య కలితుఁడయ్యె

గీ. నృగమహీపతి యియ్యేటి నీట మునిఁగి, విపరిశాపోత్థకేటిత్వ వికృతిఁ బాసె
నిమ్మహానదిమాహాత్మ్య మెన్నఁ దరమె, ధాతకైనను మఱినాని తాతకైన. 1024

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 4 ప 158.

గిరులు

క. వినుము మహేంద్రము మలయ,మ్మును సహ్యము ముక్తిమంత మును బుక్షనగ
మ్మును వింధ్య పారియాత్రం,బును ననఁగా నేఁడు మిగులఁ బొలుచుఁ గులగిరుల్.

మార్కండేయపురాణము, ఆ 4 ప 173.

సీ. మందరశైలంబు మైనాకకుధరంబు, పాండురాచలము శ్రీపర్వతంబు
గోమంలము చకోరకూటంబు సురసంబు, వైద్యుతాహార్యంబు వాతభవము
రైవతకంబు శారదము జయంతంబు, కృష్ణమహేంద్రంబు బుష్యకంబు
తోలాహలము చిత్రకూటము శైక్షతస్థలము మంగపర్వస్థ ధరణిభరము

గీ. నవఁగ నివియుఁ బ్రసిద్ధంబులైనగిరులు, మఱియు నుపపర్వతంబులు దఱుచుగలవు
వీని యవకాశములయందె వెలయు నార్య,జనపదప్లేచ్ఛజనపదసంచయములు.

హిమగిరి

సీ. హేమాద్రివిస్తార♦మెంత సప్తాశ్వుండు, నిచ్చలు నోరెల♦వచ్చు నట్లె
తారాచలమ్రేఁక♦దనమెంత వింశతి, బాహునిచే నెత్తు♦వడియె నట్లె
సెరిఁగిన వింధ్యాద్రి♦పెంపెంత కలశజుం, డెడగాలమెట్టిన♦ నడఁగె నట్లె
నెగడు మంథరగిరి♦ నిలుపెంత కఱభోగి,దీర్చినఁ జిట్టునఁ♦ దిరిగె నట్లె
గీ. యనఁగ విస్తారమునమ్రేఁక♦దనమునందుఁ, బెంపువందును నిలుపున♦బెఱిగమ్ముల
నుఱక తనలోన నవ్వుచు♦నున్నకరణి, వెలుఁగు శీతాద్రి ప్రాలేయ♦ విమలరుచుల.
కుమారసంభవము, ఆశ్వ 248.

సీ. ధారుణీగఱికి ర♦త్నమయూషధంబులు, చేఁపు పుట్టించిన♦ క్రేఁపుఁగుట్టి
కఱికంఠునకుఁ గాళ్లు♦గడిగి గౌరీకన్య,దారవోసిన మహా♦ దానపరుఁడు
మౌనికోటికిసెల్ల♦ మన్నింపఁదగిన మే,వామానినికిఁ బ్రాణ♦ నాయకుండు
తనకూఁతుసవతి మం♦దాకినీనదికి నా,ధారమై నిలిచిన♦ తగవులాఁడు
గీ. సురధరిత్రీధరమునకు♦జోడుకోడె, వనధిసఖమైన మైనాక♦మునకుఁ దండ్రి
కాంత కన్నులపండువు♦గాఁగఁ బూడు,మంచు నమ్మించుగొండ వ♦ర్ణించి మఱియు
క. ఈమహీకాచలపరుఁడు గు,హాముఖసంచారి మారు♦ తారావములన్
దామించు నెపుడు పార్శ్వా,యామంబును జేయుచున్న ♦ హరకోగిపలెన్.1027
వరాహపురాణము, సం॥మ ఆ 10 ప 48, 49.

సీ. నిడుదపెన్నెఱిగుంపు ♦ జడగట్ట సగరు మ్మ,న్మనుమఁడు తపముఁగై♦కొనినచోటు
జరతకచ్ఛపకులే♦శ్వరువెన్ను గాన రా, జగతికి మిన్నేఱు ♦ దిగినచోటు
పుచ్చడీకతనంబు ♦ పోఁ బెట్టి గిరికన్య,పతిగొల్వ నాయాస♦పడినచోటు
వలరాచరాచవాఁ ♦ డలికాఱుకనుపెచ్చఁ, గరఁగిన యల కని♦కరపుఁజోటు
గీ. తపసియిల్లాండ్రచెలువంబుఁదలఁచితలఁచి, మున్ను మును చిచ్చునవిరాళిఁగొన్నచోటు
కనుపపులువేల్పుఁబడవాలుఁగన్నచోటు,హర్ష మునఁజూచిప్రవరాఖ్యుఁడాత్మలోన.

సీ. పసుపునిగ్గులు డేలు ♦ పాపజన్నిద మొప్పఁ, బ్రమథాధిపతియింటి♦పట్టెటంగె
ళచి కీఁత గఱపుచు ♦ జదలేట సురరాజు, జలకేళి సవరించు ♦ చెలు వెటంగె
నదనుతోఁ జేపి చ♦న్నవిసి యోషధుల మన్,మొదవుకొండలకెల్లఁ♦బిడ వెటంగె
వేల్పుటింతులలోన ♦ విఱ్ఱవీఁగుచు మేన, నవరత్నరచనల ♦ రవణ మెటంగె
గీ. బరిపరివిధంపుజన్నంపుఁ ♦ బరికెరంపు, సొంపుసంపదనిఖిల ని♦లింపసభయు
నప్పటప్పటికిని జిహ్వా♦త్రుప్పు డుల్ల, నామెత లెటంగె నీతుషా♦రాద్రికథన.102.
మనుచరిత్రము, ఆ 2 ప 9, 11.

సీ. పడియాలువన్నె గఁ♦బ్బలిరాచకూఁతురు, పట్టంపురాణిగాఁ ♦ బరఁగుజాణ
పతి మగ్ధదేహాంబు ♦ సతియంట నిజముగాఁ, బ్రబలుకన్నియఁ గన్న ♦ భాగ్యశాలి
ముజ్జగమ్ము పవిత్ర♦ముగఁజేయుతీర్థమ్మఁ గొనసాగఁజేసిన ♦ యనఘుమూర్తి
భూమిధరారాతి♦చే మొక్కఁబోవని, యరిదిబిడ్డనిఁ గాంచి♦నట్టిమేటి
గీ. యౌషధుల మొలపించిన♦యుత్తముండు, చల్లవనముల కెల్ల దీ♦ష్ణాగురుండు
సకలమాణిక్యరాశికి ♦ జననసీమ, యీనగస్వామి సద్గుణా♦స్థానభూమి. 1030
విజయవిలాసము, ఆ 1 ప 192.

సీ. రమణీయమగువిచి♦త్రమహత్త్వమొక్కటి, వినుమీనగంబున ♦ నఘచరిత
పల్వలస్థలులెల్లఁ ♦ బరిపక్వములె కాసి, లేఁతలై మొనయుట♦లేదుచూడ
శ్యామలత్వమెకాని ♦ జలజాతవనములు, పాండుత్వమొందు టే♦ర్పడుటలేదు
వివిధభూరుహములు ♦ విస్తీర్ణశాఖాభ్ర,తంబులై యనవర♦తంబుఁ గలయు
గీ. మొనసి నన లెత్తి చిగిరించి♦ఫూఁచికాఁచి,ఘనముగాఁబండియుండుటే♦కానియరయ
బరిణతను జెంది యాపాండు♦భావ మొంది, యాకురాలెడు దినమొక్కఁ♦డైనలేదు
కిరాతార్జునీయము, ఆ 2 ప 47.

సీ. సురసరిత్పరిసర♦స్నిగ్ధదురస్నగపుగ,స్నరదురుత్తరమరు♦త్తరువరంబు
దినదినస్తనితని♦స్వనక సన్మ్రనిమనఃపనితనూతవభునా♦ఘనఘనంబు
కలభలిట్కులచల♦చ్చలదలస్థలదల,ద్దలమిలజ్జ్వలజల♦జ్జ్వలజలంబు
ప్రవణవజ్జవనవ♦త్పవనవన్న వనవ,శ్రీవణవత్స్వాపనవి♦ప్లవపదంబు
గీ. గజగవయగండభేరుండ ♦ ఖడ్గచమర, శరభశార్దూలశంబర♦శల్యఋక్ష వ
రాహ సింహ వలీముఖ♦పృషదుష్ట్ర,సత్త్వముఖరంబుఁ గనియెఁ దు♦షారనగము.
శకుంతలాపరిణయము కృష్ణ. ఆ 2 ప 106.

మేరుగిరి

చ. కనియె నతండు శంకరశి♦ఖాశశిరంజితచంద్రకాంతసం
జనితజలార్ద్రికల్పతరు♦జాలముఁ గిన్నరకన్యకాప్రమో
దనమణిశృంగసంగతల♦తావనజాలము దివ్యవాహినీ
వనజవనీతలమ్రిహిణి ♦ వాహమరాళము మేరుశైలమున్. 1033

సీ. ఈకొండ మణికాంచ♦నాకారరుచిఁ గాంచెఁ, గొండ లెల్లను దనుఁ♦గొండఁ జేయ
నీకొండఁ గాఁపుండి ♦ యిందాదిసురముఖ్య, లెల్లభాగములకు ♦ నెల్లయ్యెరి
యీకొండ దండగా♦నీరేడు జగములు, సుప్రతిష్ఠితములై ♦ సొంపు మిగిలె
నీకొండ కోదండ♦మైకాలకంఠున, కసమానజయలక్ష్మి ♦ నావహించె

గీ. నిర్జరాపగ యీకొండ♦నిష్ఝరంబు, పద్మబాంధవుఁ డీకొండ♦పారికాఁపు
కొండయల్లునికొండ యీ♦కొండశిఖరమని సుమేరు ప్రభావంబు♦లభినుతించి.1084

విక్రమార్కచరిత్రము, ఆ 2 ప 13, 15.

మందరగిరి

సీ. కిన్నరకిన్నరీ♦క్రీడావినోదాభి, రామానుమోదవి♦శ్రామసీమ
హరిణీహరిణపోత♦కానీకనిభువన, వ్యాపారలీలాని♦వాసభూమి
మర్కటీమర్కటో♦న్మాదఖేలనకలా, కర్ణాకంపశా♦ఖాకులంబు
కలభికాకలభీం♦కారప్రతిధ్వని, స్ఫురితగంభీరగ♦హ్వారసమృద్ధి
గీ. సిద్ధగంధర్వఖేచర♦స్త్రీనఖాగ్ర, ముఖరితాతోద్యవాద్యసం♦భూతగాన
పులకితాశేషతరులతా♦విలసితంబు, సానుబిభ్రాజమంధాన♦శైలభూమి. 1085

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 131.

శా. కాంచెన్మందరశైలమున్ మృదుతటీ♦గండోపలశ్రేణికా
చంచన్నిర్ఝరవేణికాఘుమఘుమ♦స్ఫాయద్దిగాగోళమున్
బంచాస్యస్ఫుటకంఠకాళనినద♦ప్రధ్వస్తశుండాలమున్
సంచారాలసకిన్నరీశతలతా♦సంచ్ఛన్నహింతాలమున్. 1086

హరవిలాసము, ఆ 6 ప 42.

వింధ్యగిరి

గీ. పద్మరాగసభోమణి♦ప్రభలు మెఱియఁ, జంద్రకాంతచంద్రద్యుతి♦జాల మెసఁగ
బహులతరవజ్రసుత్ర♦పంక్తి వెలుఁగ, సంబరస్పర్ధియైనవిం♦ధ్యంబుఁ గనిరి.1087

మార్కండేయపురాణము, ఆ ప 141.

చ. సకలధరాధురంధరభు♦జాభుజగేంద్రుఁ డతండు గాంచె హా
టకతటకూటకోటినిక♦టప్రకటభ్రమరాంబుభృద్వితా
నకశకలప్రకాండకుహ♦నాగహనద్విపయూథనిగ్రహో
త్సుకజవనోత్పతద్ధరికి♦శోరవిశాలము వింధ్యశైలమున్. 1088

సీ. కరిణీకరోత్కీర్ణ♦ఝరిణీకసిక్తాభ్ర, చరిణీకుచోపరి♦చ్ఛన్నశాటి
జలజాతరాగాద్య♦పలజాతమయదరీ, స్థలజాతతపరిభా♦సాంద్రమూర్తి
సటనాధిగతశిఖి♦స్ఫుటనాదహృదయసం, ఘటనార్తతాబిలం♦గతభుజంగి
కిరాతరక్షయా♦యికిరాతసాన్నిధ్యసుఖరంభ♦తాబ్జీ♦స్ఫురితసరసి

గీ. కిసలయఫలలసదసమ♦కుసుమవిసర, సరసతరతరువిహారణ♦పరపరస్పృత
నికరమధుకరకలరవ♦శుకకులముఖ, విహగముఖరవముఖరి యు♦వ్వింధ్యశిఖరి. 1039

కవిరాజమనోరంజనము, ఆ 5.

వేంకటాచలము

సీ. హరునిబాణంబున ♦ కాధారమగుకొండ, దెలమితోఁ గోర్కి లీ♦డేర్చుకొండ
యాపదల్మొక్కుల ♦ కాధారపగుకొండ, భక్తులపాపముల్ ♦ వాపుకొండ
పారిఁ జతుర్యుగముల ♦ బూజఁగాంచినకొండ, ప్రేమఁబుణ్యంబుఁగ♦బ్వించుకొండ
చెల్లనికాసు లా♦ర్జించుతక్కరికొండ, సారిది మోక్షపదంబుఁ ♦ జూపుకొండ
గీ. యవనిజనులకు మంచివాఁ♦డైనకొండ, యంబుజాక్షుని కాటప♦ట్టైనకొండ
రమణఁ బాపాత్ములకు వెక్కి♦రానికొండ, మించుతిరుమలకొండవ♦ర్ణించఁదరమె
చ. వరములకొండ భక్తిఁగను♦వారికి మోక్షము మొసంగుకొండ సు
స్థిరవిభవోన్నతుల్ పరిబలఁ ♦ జేయునిజంబుతలంచుకొండ వే
గిరఫల మిచ్చుకొండ సిరి♦కిన్ హరికి న్నెలవైనకొండ యీ
తిరుమలకొండ యెన్నఁదగ♦దే ధరలోపల మించువేఱుకన. 1041

విశ్వకర్మపురాణము, ఆ 1 పే 81.

సీ. సకలకళాపూర్ణ♦చక్రిమ్మనకు ధాత్రి, భువనత్రయాబ్జకుఁ♦బుట్టినిల్లు
భాసురనిగమాళి♦పాళికి దొరసాని, పరమసౌభాగ్యంబు ♦ పట్టుఁగొమ్మ
నిఖిలప్రపంచస♦న్నిధికి నిదానంబు, మానసంపదలకు ♦ మందసంబు
పావనక్షేత్రిక♦ల్పకలతావాలంబు, మహిమాతిశయముల ♦ మనుపుఁదల్లి
గీ. మహితగుణవిశ్వకర్మని♦ర్మాణధర్మ, సూత్రకాశేలమునకుఁ దొ♦ల్చూలనంగ
వరధరణియందుసకల♦వైతవితాన, ఘట్టణము వేంకటాచల♦పట్టణంబు. 1042

వేంకటేశ్వరవిలాసము, ఆ 1 ప 1.

సీ. ఆశైల మొకతటి ♦ కుమ్యతాంఘ్రులకు నెల్ల, శ్రీనివాసాకృతిఁ♦గానఁ బడియె
నందుచే శ్రీనివా♦సాద్రి యనం బగె, వైకుంఠవాసుల♦వ్యసుమతీభ్ర
మానందపర్వత♦మంద్రము విష్ణుక్రీడ, ప్రబలమందౌట శ్రీ♦పర్వతమునగుట
శ్రీనివాసంబను ♦ స్థిరశబ్దయుతమౌటు, శ్రీనివాసాద్రినా♦మంబగు చుండె
గీ. బహుళనామంబు లగ్గిరి♦వడసెఁ గల్పభేదముల విష్ణుకల్యాణ ♦ పృథుగుణంబు
లెన్నిగల వన్ని దానియం♦దున్నకతన, బరమశోభనదంబయి ♦ గిరి వెలింగె. 1043

వేంకటాచలమాహాత్మ్యము, పే 45 ప 71.

బి. కనకమయమ్ములై ♦ గగనంబు ఁఖకంబు, లనుజెంది వనములఁ ♦ దఁరుదాని
సకలబృగస్తోమ ♦ సదఁపై నిర్జిత, మదఁపై కీర్తిఁబెం♦పొదవుచాని
సాష్టోత్తరశతస♦హస్రభాసురతీర్థ, భరితమై నిరతముఁ ♦ బ్రబలుదానిఁ
బంచయోజనములఁ ♦ బరపయి శతయోజ, నాయతంబౌచుఁ జె♦ల్వలుదాని
గీ. భుక్తిముక్తిప్రదంబును ♦ భూరిపాప, హరము ఫణిరాజరూపంబు ♦ నఖిలతీర్థ
పావనస్వామిపుష్కరీ♦జీవిరాజ, మానమై వేంకటాఖ్యను ♦ బూనుదాని. 1044

భార్గవపురాణము, ఆ 2.

సింహాచలము

సీ. ఈవరగిరి హిమ♦గ్రావసంఘాతసం, గతి తుషారాచల♦గణన మేల
ఈరసాధరమౌళి ♦ సారకాంచననగ, తతి యుక్తి మేరువుఁ ♦ దలఁప నేల
ఈభూభృదుత్తంస♦మితచందనాలయ, సంతతి మఁయ మెం♦చంగ నేల
ఈరమ్యశిఖరి వి♦స్ఫారలోకాలోక, చయహారి వలయాద్రి♦సంగ మేల
గీ. ననుచుఁ గొందఱనంగ నిఁ♦తనఁగ నేల, శర్వజీమూతమండల♦సదన మయ్యె
నందు రొకకొంద ఱెంచేని♦యట్టిసింహ, శైల మల్లదె కనుఁగొం టె♦సారసాక్షి.

సర్వకామదాపరిణయము, ఆ 2.

సీ. పరిపంథిదగ్ధభూ♦ధరగరుత్పటలోగ్ర, హరిశేతారంబు సిం♦హాచలంబు
విలతపాషండ దు♦ర్మతపహారణ్య దా, వాగ్నికీలంబు సిం♦హాచలంబు
ఘనజగత్త్రయఘోర♦కలుష నీహారమా, ర్తాండప్రభంబు సిం♦హాచలంబు
కాంచనకశిపుర♦క్షఃక్రూరభుజగవి, హంగేశ్వరంబు సిం♦హాచలంబు
గీ. దాసకల్పంబు నిర్వాణ♦దాయకంబు, నద్రిరాజంబు భవ్య ది♦వ్యస్థలంబు
పరమకళ్యాణధామంబు ♦ పంకజాల, యాదివాసంబు చారుసిం♦హాచలంబు. 1046

మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 10.

వీరభద్రాచలము

సీ. అంతఃప్రవాహమై ♦ యావిర్భవించె నే, ధరణీధరముపొంతఁ ♦ దల్లిబావి
పాఱె నేశైలంబు ♦ పాదమూలంబుగఁ, గల్లోలితో వృద్ధి♦గంగవారి
యుదయించె నేకొండ ♦ యుత్తరాభా రసా, తలపుటి సప్తగో♦దావరంబు
జనియించె నేశిలో♦చ్ఛయము దక్షిణమునఁ, గణ్వవాహినియుప్పుఁ ♦ గడతిగొన్మ

గీ. పద్మగితోడఁబుట్టినే♦పర్వతంబు, బలసియుండు నేయద్రికిఁ♦బంచలింగి
యట్టి వీరభద్రాఖ్యకు♦హాచలమున, కరుగుదెంచెను వింధ్యము♦దాపహారి. 1047

కాశీఖండము, అ 3 ప 28.

ఘటికాచలము

సీ. సంచితాద్యఘసమి♦త్సమితికిఁ గార్చిచ్చు, హరివైభవస్వర్ణ♦మొరయు మచ్చు
సకలసత్యపురాణ♦సారాంశముల హెచ్చు, కైవల్యరమఁబీ)తి ♦ కలువవచ్చు
విష్ణుస్థలమణుల ♦ వెలదీర్చుబలుబచ్చు, శ్రీలతాంగివసించు ♦ మేలుమచ్చు
సాధుసమాగమ♦జ్ఞానవిద్యకునచ్చు, వివిధజన్మార్థముల్ ♦ వెరజుముచ్చు
గీ. సనకజనకాదిసురవర♦శయము మెచ్చు, విపులతరనవవిధభక్తి ♦ వెదుకవచ్చు
పుణ్యసౌధవితానంబు ♦ పూలకుచ్చు, వినుము దానిమహత్త్వ మెం♦తనఁగవచ్చు.

ఘటికాచలమాహాత్మ్యము, ప 77 ఆ 1.

శ్రీశైలము

ఉ. శీలితయోగవైభవుఁడు ♦ సిద్ధుఁడు వేదుకమించఁ గాంచె శ్రీ
శైలము నీలలోహితల ♦ సన్మణిచిత్రిత సానువైభవో
త్తాలము సేవకేష్టఫల♦దానవిధాన నవీనదేవతా
సాలము నిత్యవర్ణగుణ♦జాలము ముక్తిలతాలవాలమున్. 1049

కళాపూర్ణోదయము, ఆ 5 పద్య 177.

మ. పురుషార్థంబులు పాదముల్ శుభము త♦త్పుచ్ఛంబు తచ్ఛృంగముల్
గిరిశృంగంబులు గోపరాజి తపువుల్ ♦ క్రేపుల్ దివ్యక్షౌపరుల్
వరపుణ్యాంబులు దుగ్ధధారలు చతు♦ర్వ్యాఖ్యస్థలింగంబు లు
ద్భుగవత్సోజము లీనఁగంబు నతులో♦మన్ కామధేనుక్రియన్. 1050

సీ. గోకర్ణగోకర్ణ♦గోకర్ణసేవ్యంబు, కాశికకాశిక ♦ కాశికంబు
శ్రీధరశ్రీధర ♦ శ్రీధరావాసంబు, కామదకామద ♦ కామదంబు
నిర్వాణనిర్వాణ ♦ నిర్వాణనివహంబు, భైరవభైరవ ♦ భైరవంబు
గంధర్వగంధర్వ ♦ గంధర్వజయుతాఖ్య, శైలాదిశైలాది ♦ శైలయుతము
గీ. యంజనాద్రీశవాక్యవి♦ద్యావపద్య, సకలసంజీవనీయ ♦ సంస్తంభశుంభ
కాయపరకాయభోగని♦కాయశుద్ధి, ఫలదమహిమోన్నతంబు శ్రీ♦పర్వతంబు. 1051

పర్వతప్రాణము, ఆ 2-4.

అహోబలశైలము

ఉ. ఫుల్లసరోజగంధపరి♦పుష్పరుచిచ్ఛులోల మప్పర
ఫుల్లజగాననాదవివ♦శక్తిమసర్వశరీరిజాలమా
ఫుల్లవహీనమౌనిజన♦పాల ముదగ్రశైలాటుగుచ్చశే
ఖోల్లసదేలమై పెదయ♦హోబలశైలముమించు నెన్నికన్. 1052

నృసింహవిలాసము, ఆ 1.

సీ. గురుతరప్రాకార♦గోపురప్రాసాద,మణిరాగచుంబితా ♦ మర్త్యపదవి
విద్రుకాంతసోపాన♦వీథీలసత్పంక,జవ్రాతసురభికా♦సారపటలి
యక్షీణసౌభాగ్య♦లక్షణాంచన్మత్త,కాశినీపురుషళ్ళం♦గారపేటి
వారాశితులితగం♦భీరపాథస్సాన్నిధ్య, పరిఘాసమావృత♦ప్రాంతభూమి
గీ. హారిపదనాగతురగవి♦హారసీమ, యగుచుం దత్పీఠానాచలా♦హ్వయమై భూని
పరగు వన్యాపలాశేరు♦ట్పీబలచారు, ఫుష్పవల్లి యహోబిల♦పురమతల్లి. 1053

నృసింహవిలాసము, ఆ 1.

రైవతకాచలము

సీ. చమరీనికరవాల♦సమరీతి రతిఖేల, దమరీగళితవాల♦సమితిలీల
మతికాంత మణికూట♦తతికాంతి కృతఖేట, గతికాంతరుచిరుూట♦గగనవాట
మబరీణఘనభవ్య♦శబరీఘటితనవ్య,కబరీభరితదివ్య♦కాల్యభావ్య
మసమానసురగాన♦రసమాన సుసమూన, లసమాన తరుసూన ♦ రసదళీన
గీ. మలఘుతరశీతకరశిలా♦ఫలకఫలిత, కలితపరిసరశశికరా♦వళితలలితె
తతబిసాశేయనానత♦త్తటతటూక,జాలజాలపదాళి యూ♦శైలమౌళి. 1054

ముకుందవిలాసము, ఆ 1 ప 259.

సీ. అభ్రాపగాహాట♦కాబ్జపరాగసం,ఛాదితాఖిలరత్న♦సానుతలము
కిన్నరకన్యకా♦గీతరావామోద,కటకచరద్ది♦కళ్చయంబు
మండితోన్మత్తవే♦దండతుండోద్గీర్ణ,శీకరధారాభి♦షిక్తభూమి
హర్యక్షుమృగయావి♦హారలంపట కిరా,తాహృతఘూరగు♦హాంతరంబు
గీ. ఘనమునీంద్రోత్తమాశ్రిప♦వన రసాల,సాలకిసలయ ఫలరసా♦లోలబాల
శారికాకీరకోకిల♦చక్రవాల, హారినిసదంబు రైవత♦కాచలంబు 1055

రుక్మిణీపరిణయము, కూ తి. ఆ 4 ప 20.

కోరుకొండ

సీ. చిటిపాటికొంపలు ♦ చిన్నవి పెద్దవి, యింట్లుమిద్దెలు దారి♦కిరుగెలఁకుల
నారుహోసినయట్లు ♦ వారక యెన్నేని, పూర్వాచరణముల♦పోల్కిఁ దనర
మటికొన్ని సుగృహా♦గ్న్యములు నూత్నాచార,ములయట్లు వైపయి♦మురువుసూప
జైత్యద్రుమంబులే ♦ సత్రంబులుగ వార,ముకకొక సంతయె ♦ యొనరవిపణి
గీ. గాసధిత్యకన్బృహరిని♦కాయమె ఘన, భూజమందిరముగఁ గడుఁ♦రాజిలంగ
జానపదజనసమాజమే ♦ యైనఁజూర, కోవిదావాసమునగుఁ గో♦రుకొండపురము.

సీ. కోరుకొండ వలఁగొన్నఁ ♦ గోరుకొండ నెక్కిన, ముజ్జగములఁజ్జి♦మోపవచ్చు
భవవాశినీసరో♦వరమున నాడినఁ, గీర్తిఁగాలవాఁకఁ గ♦ల్గింపవచ్చు
సవ్వైష్ణవౌఘంబు♦సాంగత్యముంగల్గ, ధరరథాంగంబులం ♦ దాల్పవచ్చు
భగవత్ప్రసాదంబు ♦ భక్షించినం జాలు, విబుధుల కమృతమ♦ర్పింపవచ్చు
గీ. హరికి నిర్మాల్య మొందిన ♦ నందవచ్చు, వైజయంతినిఁ గాన్పునుఁ♦బడయవచ్చు
గొన్తుభముభక్తినిడిన వ♦క్షమునలక్ష్మిఁ,బూనవచ్చును ద్విజు నెక్కి♦పోవవచ్చు.

కుమారసంభవము, అ 4.

పెనుగొండ

సీ. ఏపురంబుననుండు ♦ నెలమిమూలస్థాన, మల్లికార్జునుఁడు శ్రీ♦మండనుండు
ఏపట్టణంబున ♦ గోపికాపతి దైత్య,మర్దనుండైన జ♦నార్దనుండు
పరివహించుభూస్థలిఁ ♦ బ్రాగ్భాగమునబెట్ట, కడలిరాయనికొమ్మ ♦ గౌతమమ్మ
ఏవీటఁజెలువొందు ♦ నేప్రొద్దుఁ గరుణతో, విశ్వనాథుని దేవి ♦ వింధ్యవాసి
గీ. విప్రబాహుజవిటూచ్ఛద ♦ విమలహర్మ్య,కూటసంస్థాపితస్వర్ణ♦కుంభదీప్త
జాలభాసితబ్రహ్మాండ♦గోళకంబు, ధరణిస్వర్గంబు పెనుగొండ♦పురవరంబు 1058

సీ. పరివహించు నేవీట ♦ బ్రాగ్భాగమున మించి, శ్రీమత్తరంగ వా♦సిష్టగంగ
దర్పించు నేవీట ♦ దక్షిణంబున దుగ్ధ,కాసారపురమేలు ♦ ఘనుఁడు శివుఁడు
పాలించు నేవీటఁ ♦ బశ్చిమంబునను గౌ,రీశ్వరుండైన రా♦మేశ్వరుండు
యోజించు నేవీట ♦ నుత్తరంబుననుండి, యంబుజాతుండు జ♦నార్దనుండు
గీ. అట్టిపురవరమఖిలవి♦ద్యాధురీణ, వైశ్యవంశపరాక్రమ♦పర్ణనీయ
సమున్నతోత్కరసంపూర్ణ♦శాసనాగ్ర్య, కీర్తనీయంబు యమ్మహా♦గిరివరంబు. 1059

వైశ్యపురాణము, ఆ 1.

హేమకూటము

ఉ. లోలతఁ గాంచె నాసుగుణ♦లోలుఁడు చారుశిలాగళజ్ఝరీ
జాలతటీప్రవాళఘన♦సత్తరువాటముఁ బార్శ్వతుంగభ
ద్రాలహరీవినోదవిర♦హజ్జలశీకరనిర్గతశ్రేమో
ద్వేలహరప్రణామమతి♦దీపితకూటము హేమకూటమున్. 1060

విక్రమార్క-చరిత్ర, ఆ 2 ప 218.

చ. అలపతి గాంచెఁ జెంత ఘన♦హైమగుహాగృహవాసికిన్నరీ
కులమణివల్లకీసమను♦కూలమనోహరగీత్యపాంగదు
జ్జ్వలసురసాలజాలసుమ♦వల్లరికావిచరన్మిళిందని
ర్మిలరవభగ్నపాంథజన♦మానకవాటము హేమకూటమున్. 1061

చంద్రికాపరిణయము, ఆ 1 ప 167.

చిత్రకూటము

చ. అటుఁ జని కాంచి రంత ఘసు♦ధాధిపు లారతిలోలకిన్నరీ
ఘటితగుహాకుటీకనక♦కమ్రికవాటము సన్మణిప్రభా
హతదురుశృంగజూటము స♦మావృతమాల్యవతీతరంగిణీ
తటతరువాటమున్ బహుళ♦తాపసకూటముఁ జిత్రకూటమున్. 1062

సీ. మహనీయతరహాస♦మంత్రిస్వరంబులు, గంధర్వమంజుల♦ గానతతులు
విలసితకిన్నరీ♦ వీణారవంబులు, శారికోపన్యాస♦ చతురతలును
రాజకీరాలాప♦ రచనాకలాపముల్, కలహంసనిస్వన♦ కలకలములు
కమనీయకోకిల♦ కలనినాదములు రో,లంబఝంకారకో♦లాహలములు
ఆ. గలుగుదాని వేద♦గంభీరఘోషముల్, గలయఁ జెలఁగుదాని♦ గాని నోలి
మొరయు వేణురంధ్ర♦ములదానిఁ జేరఁగ, నేఁగుదెంచి యన్న♦ నేంద్ర మెక్కి.

రామాయణము, అయో. ప 159, 160.

సీ. కల్లోలడోలాస♦ముల్లోలలీలాస,రాళిమరాళవా♦చాలఝరము
లుంగ లవంగాను♦షంగిశృంగీజాత, సంగీతభంగీత♦ రంగితంబు
వాతపోతోద్భూత♦ వాసనావళిలస,న్మల్లికావల్లికా♦ వేల్లనంబు
కిన్నరీఖేచరీ♦ పన్నగీజనగీత, సుఖదనానాగార♦ ముఖరశిఖర

గీ. మదె కనుంగొంటె రాకాప్ప♦గాంకవదన, మదనవిశిఖాయమానాస♦మానకుసుమ
సముదయాపారసారభో♦చ్ఛ్వసితదశది, శాచలంబగు చిత్రకూ♦టాచలంబు 1064

రామాభ్యుదయము, ఆ 5 ప 62.

చ. అటుఁ జని కాంచె రాముఁడు బ్రి♦యానుజులంగొని చిత్రకూటము
త్కటమణిచిత్రికూటమునిఁ♦గాయకకిన్నరకామినీలస
చ్చటులవిచిత్రికూటము ని♦షాదనిరంతరబద్ధనిర్భృ
త్తటతరచిత్రకూటమును ♦ దర్శనమోచితచిత్రికూటముక్.

1065

నరసభూపాలరాజీయము, అయో. ఆ 2.

ఋశ్యమూకము

ఉ. శాఖామృగుల్ గనుంగొనిరి ♦ రత్నగుహారమమాణదివ్యనా
రీకముఁ బుష్పరేణుకపి♦రిష్కృతకుంజలసన్మృగేశ్వరా
నీకము శ్యేంగసంగళిత ♦ నిర్ఝరలోకము భర్మగండక
స్తోకము సానుజాలపరి♦శోభనదీకము ఋశ్యమూకముక్.

1066

పద్మపురాణము, ఆ 8 ప 184.

నైమిశము

చ. సురుచిరకీర్తినైమిశముఁ ♦ జూచినమాత్రన పాయుఁ బాప ము
చ్చెరువుగ నందు మాసము వ♦సించి యసంతఫలంబు లొందఁ గాం
తురు బహుతీర్థసేవనము♦తోడ సమానము నైమిశంబు నం
దరుదుగ నొక్కనాఁడు శుచి♦యై యుపవాసము సేయఁ గాంచినన్.

1067

భారతము, ఆర. ఆ 2 ప 68.

సీ. ఆదిమనోమయం♦బగునొక్కచక్రంబుఁ, గల్పించె బ్రహ్మాజ♦గద్ధితముగ
కల్పించి యాబండి♦కలు డొల్చె సత్యలో,కంబుననుండి యా♦కమలగర్భుఁ
డది డొల్లి గిరివిష్ట♦పాంతరంబులుదాఁటి, క్రమముతో భూమిచ♦క్రమున వ్రాలె
వాలి రంహానూన్నఘ♦ర్తి ♦ వచ్చివచ్చి ధరిత్రి,నిమ్నోన్నతులశీర్ణ ♦ నేమియయ్యె
గీ. నేమి విరిసివకతన న♦న్నేల నెలవు, నైమిశంబయ్యె నదియ తా♦నైమిశంబు
దన్మహాపుణ్యవనమున ♦ ద్వాదశాబ్జ, సత్త్రియాగంబుఁ గావించె ♦ శౌనకుండు.

కాశీఖండము, ఆ 1 ప 77.

ఈ. అంచలు తీర్థతోయముల♦నాడవు పువ్వులజాడనేఁగ వ
భ్యంచితవృత్తిఁదోఁటులు ఫ♦లాహృతిఁ జేయవు కీరములో, చిగు
ళ్లంచుఁ దలంచ వించుకయు♦నాత్మఁబికంబులు మాను లీశుఁ బూ
జించినయంతఁగాని దృఢ♦శీలత నవ్విపినాంతరంబునన్. 1069

గీ. అందుఁ జెలువొందు గోమతి♦యను స్రవంతి,దాని జలపూరములు గ్రోలి♦మౌనివరులు
నిర్జరతనొందియుండఁ జిం♦తింతు రమరు, లబ్ధిమథనంబు శ్రమమున♦కయ్యె ననుచు.

క. అమృతంబులెపో సరిదుద,కము లిష్టఫలౌఘకల్ప♦కంబులెపో భూ
జములవ్వనమునఁ గలవిభ,వముఁ బొగడఁగ నేర్కికైన♦వాగ్గోచరమే. 1071

గీ. అందుఁ గులపతి శౌనకుం♦డనుమహర్షి, మొదలుగాఁగల తాపస♦ముఖ్య లధిక
తత్పరత్వంబు వెలయుఁగ♦ద్వాదశాబ్ద, సత్రియాగంబు సల్పిరి♦శాస్త్రవిధిని.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 1 ప 1-7.

సీ. కీరముల్ వేదాంత♦సారంబుఁ దెల్పఁగా, దివిరి యాచించు జ♦క్కవలకవలు
భ్రమరముల్ సాంఖ్యయో♦గము పచరింపఁగా, నిదమిత్థ మనును బ♦ర్హివ్రజంబు
శారికల్ తర్కప్ర♦సంగంబు సేయఁగా, భళిభళీయని మెచ్చుఁ♦ బారువములు
కలకంఠములు సామ♦గానం బొనర్పఁగా, వలలూచికోనియాడుఁ♦ జిలుకచాలు

గీ. బకము లుపనిషదర్థముల్ ♦ పలుకుచుండ, నోర లెస్సా యనుచు రాజ♦హంసలనిన
వచటి మౌనులవేదశా♦స్త్రాదినిత్య, పాఠకోలాహలములు చె♦ప్పంగ వశమె. 1078

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 1.

సీ. మాధవీమదనసం♦పత్పరీతంబయి, శ్రీపతి మందిరా♦కృతి వహించె
కాత్యాయనీరుద్ర♦గణసేవితంబయి, శ్రీకంఠపర్వత♦శ్రీనిమించె
నాతూఢనారద♦శారదావాసమై, చతురాననాలయ♦సరణిఁ గాంచె
నలనీలపనసాది♦కలిత మై హితసరిత్పతి సేతుబంధన♦స్థితి భరించె

గీ. ఋకపికాళిమయూరస♦త్సికటితోరు, గానతాండవవేణుని♦స్వానతతుల
సతులమగునాట్యరంగము♦ ననుకరించెఁ, బ్రథితమునిధామ నైమిశా♦రణ్యసీమ.

లక్ష్మణాపరిణయము, ఆ 1 వే 6.

అగస్త్యాశ్రమము

గీ. వృక్షశాఖాంచలంబుపై♦ వ్రేలుచున్న, కోటిసంఖ్యలనీర్క్షవి♦గోపణములు
విఘ్నమృగములఁ బట్టంగ♦వేసిపట్టి, చీరతెరలను సంస్కృతిఁ♦ జిగురుగొల్ప. 1075

సీ. ఎదుర లోచాముద్ర ♦ పదపద్మముల ముద్ర,సికతిలంబగు నేలఁ ♦ జెలువుమిగుల
శ్యామాకముష్టియా♦ఘ్నాగ్రంబు మృగములు, బుషికశ్యకలరాక♦ కెదురుచూడ
దేవార్చనాధూప ♦ దివ్యగంధములచే, హోమధూమములావి ♦ యుద్దివడయ
వటుజనస్వాధ్యాయ ♦ వర్ణసందోహంబు, కారీశుకంబులు ♦ చర్చసేయఁ
గీ. కాశికాపట్టణమునకుఁ ♦ క్రోశమాత్ర,గగన గంగాప్రవాహానై ♦ కటికభూమి
బ్రహ్మలోకమునకు సను♦ప్రాసమైన, కలశేజుని పట్టాల డ♦గ్గతిరి వారు. 1076

కాశీఖండము, ఆ 2 ప 55, 56.

దేవచారువనము

సీ. కర్ణికామాణిక్య♦కనకపద్మనులతోఁ, గల్పవల్లీకుడుం♦గములతోడ
విమలచింతారత్న♦వేదికాస్థలులతో, సిద్ధరసాసగా♦శ్రేణితోడ
దివ్యలోకాప్సరఃస్త్రీకదంబమ తోడఁ,గామదుగ్ధేను సం♦ఘములతోడ
దివ్యౌషధీలతా♦దీపమాలికలతో, సకలర్తు సన్ని వే♦శంబుతోడ
గీ. మదనవైరికి గారాపు♦మామయైన, మంచుగుబ్బలి యైనసీ♦మాంచలమున
దేవతామునిసేవ్యమై ♦ తేజరిల్లు, ధర్మసంజీవనము దేవ♦ చారువనము. 1077

హరవిలాసము, ఆ 5 ప 27.

బదరీవనము

మ. కనకాయ్యెన్ బదరీవనంబు విలస♦త్కల్హార పాథోరుహాం
కనకశ్రీక సరోవనంబు కృతమా♦ర్గప్యూహనీడోద్భవా
దినవోల్లాసక జీవనంబు నుతిభృ♦ద్దేవావళీసేవనం
బనివార్యాపధావనంబు గతతృ♦ష్ణారాశ్యావనం బయ్యెడన్. 1078

సర్వకామదావరిణయము, ఆ 2.

దండకావనము

సీ. మదలకప్రతిమల్ల♦ కుల్లసంగరభిల్ల, భిల్లసన్నఘభల్ల ♦ భల్లతమము
పంకజాతవిశాల♦ ఫాలలలాజాల, జాలలాలితసాల♦ సాలకులము
ధీరయానగభీర♦భీరహితోదార, దారకపరివార♦ వారణంబు
జ్వలితానలపిచండ ♦ చండదారుశిఖిండ,ఖండకుండలికాండ♦ కాండకంబు
గీ. గండలీసమానకుండల♦కంపమాన, మస్తకాండ్రలసుముఖాది♦కుండలాగ్ని
భండనఖరాదిమౌని పరి♦కాండదండ, కావనంబనఁ దగుదండ♦ కావనంబు. 1079

వరావతారచరిత్ర, ఆ 7.

కాలము

క. ఉన్నట్లయుండఁగాదరి, కిన్నరులను నావచేర్చి క్రియ వెసఁ దాఁ బో
కున్నట్లయుండి కాలం,బున్నరులకు వయసుఁ బుచ్చి మోసముఁ దెచ్చున్.

చ. సగరు నలుం బురూరవుఁ ద్రిశంకుసుతున్ బురుకుత్సు గార్తవీ
ర్య గయుఁ బృథుం భగీరథు సుహోతుఁ శిబిం భరతుం దిలీపునిన్
భృగుకులు యౌవనాశ్వ శశి బిందు నవంగుని నంబరీషుఁ బూ
రుఁ గుయని రంతి రాఘవు మరుత్తునిఁ గాలము కోలుపుచ్చదే. 1080

ఆముక్తమాల్యద, ఆ 2 ప 79-80.

కాలప్రమాణము

క. విమము నిమేషంబులు పదు,నెనిమిది యగుఁ గాష్ఠ గాష్ఠ లిరువదియుం దో
డన పదియుం గళ యటువది,యును మున్నాఱుఁగళలై ముహూర్తమునడచున్.

గీ. మూఁడుపగులుముహూర్తముల్ మోహచార,యగునహోరాత్రిపట్టివి యన్ని గూడ
మాస మవిరెండుబుతువను మహితసంజ్ఞఁ, బరఁగుబుతువులాఱైనవత్సరమువత్స.

గీ. అందు మూఁడేసిబుతువుల కయనవామ,కంబు లగు నుత్తరాఖ్య మొకండు దక్షి
ణాభిధానమొక్కటియుగుణాభిరామ, యవియహస్సునురాత్రియుం ననఁగఁబరగు

గీ. అనఘ యుత్తరదక్షిణాయనములమ్మ, హోత్మలగ్ని యుధూమంబు సంద్రుమతీయు
వినుము శుక్లంబుఁ గృష్ణంబు నటుగలుగు, సుగతి కగతికి హేతువు లగుటఁ జేసి.

క. నరులనెలలు నేఁడులుఁ బిత్ర,సురులకు దినము లగు నండు రి సూయలు వరుసం
బరగుకృతత్రేతాద్వా,పరకలియుగవత్సరముల భంగిఁ దెలిపెదన్. 1085

శాంతిపర్వము, ఆ 5 పద్య 37-44.

సీ. భువిఁ దన కార్యాంశమున నంతమున నన్య,వస్తుయోగంబు నేమలేక
ఘటపటాదికజగత్కార్యంబునకు నిజ,సమవాయకారణత్వమునఁ బరగి
జలదసూర్యమరీచి సంగతగగనస్థ,మగుత్రిసరేణుమడంక మరయ
బరమాణువయ్యెఁ దత్వరమాణువందర్క, గతియొంతబడవుధ త్కాల మగును

గీ. సూక్ష్మకాలంబు వినుమది సూర్యకుండ,లంబు ద్వావశగాశ్యాత్మకం బనంగ
లుగుజగమున నొకయేఁడు గడచినన, గాలమెంతగునదిమహత్కాల్పమనఘ

సీ. కైకొనిబహువిధ కాలగత్యుపలక్షి,తములై యహోరాత్రి తతులు జరగ
శతవత్సరంబులు జనులకుఁ బరమాయు, వైకృతిని బుక జాసనునకుఁ

బరమాయువగుశతా♦బ్దంబులందులసగ, మరిగిననదియప♦రార్ధ మంద్రు
గాపపూర్వార్ధంబు ♦ గడచుటఁజేసి ద్వి,తీయపరార్ధంబు ♦ దీని పేరు
గీ. గడఁగి పూర్వపరారార్ధి♦కాలమందు, బ్రహ్మకల్పాఖ్యనెంతయుఁ ♦ బరగునందు
బ్రహ్మముదయించుటంజేసి♦బ్రహ్మకల్ప, మనియుశబ్దాత్మక బ్రహ్మ♦మనియు నెగడె.
భాగవతము, స్క-ం 8 పద్య 345, 359.

సీ. లఘువర్ణపాతకా♦లము నిమేషంబగు, నదియ మాత్రాసంజ్ఞ♦నతిశయిల్లు
బరగ నిమేషము♦ల్పదియు నెన్మిఁదియైనఁ, గాష్ఠముప్పదియవి ♦ కళ యనఁ దగుఁ
గళలు ముప్పదియైనఁ ♦ గలుగు క్షణంబన, నవియా ఱనుఘటికాస♦మాఖ్యఁ గాంచుఁ
దద్యగళము ముహూర్త♦ంబని ముప్పది,యొక యహోరాత్రమై♦యొనరియుండు
గీ. నవిపదేనుగ నొకపక్ష♦మవియ రెండు, మాస మమ్మాసములురెండు♦మలయఁబుతువు
మూఁడుఁబుతువులనయంబు మొనసియుండు,నయములు రెండుసౌరాబ్దమనఁగనుండు.
గీ. అట్టి సౌరాబ్ద మొకటైన ♦ నమరులకొక, దివస మావెంబడినవచ్చు♦దివ్యవత్స
రములు పండ్రెండు వేలైన ♦ రసుణనదియ, దేవతాయుగసంజ్ఞయై♦ తేజరిల్లు. 1089
గీ. అమరయుగములు వేయింట ♦ నజునికొక్క-పగలుచను శర్వరియునట్లు♦పరగుచుండు
నట్టిదినములచేనై♦యబ్దశతము, వనజసూతికిఁ బరమాయు♦వనఁగ నొప్పు. 1090
మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 2.

సీ. లఘువుచ్చరించుకా♦లము నిమేషంబగు, నవి పదునెనిమిది♦యైనఁ గాష్ఠ
కాష్ఠలు ముప్పది♦కళ కళలన్నియ, క్షణమగుఁ బండ్రెండు♦క్షణము లొకము
హూర్తము త్రింశన్ము♦హూర్తంబు లొకయహో,రాత్రకం బయ్యహో♦రాత్రపంచ
దశకంబు పక్షంబు♦ద్వితయంబు మా,సంబు మాసద్విత♦యంబు బుతువు
గీ. అయనమగు మూఁడుబుతువుల♦నవియునుత్త,రాయణంబును మతిదక్షి♦ణాయనంబు
ననఁగ నవి రెండు వత్సరం♦బై తనర్చు,నది యహోరాత్రమై చెల్లు♦నమగులకును..
సీ. పదియేడులక్షలు♦సైనిర్వదియెని,మిదివేలవర్ష ముల్ ♦ మొదలియుగము
కృతులు పండ్రెండుల♦క్షలనూఁదఁ దొంబది,యాఱు సహస్రంబు♦లయ్యెఁ ద్రేత
యష్టలక్షలమీఁదఁ♦ నరువదినాలుగు,వేలేఁడ్లు ద్వాపర♦వేళ చెల్లె
మొగినాల్గులక్షల♦ముప్పదిరెండుఁ వే,లబ్దముల్ కలియుగ♦మై తనర్చు
గీ. నోలి నాలుగుయుగములు ♦ నొక్క-దివ్య,యుగమునాఁజనునమ్మహా♦యుగము సంఖ్య
వెలయు నలువదిమూఁడుల♦క్షలు నిరువది,వేలహాయనములు గల్గి♦విప్రముఖ్య. 1092
తే. ఇట్టియుగములు వేయి వో♦యినపితామహ,హనకు నాలుగుజాముల♦దినము వోవు
నిండు ననూనటముప్పది♦రెండుకోట్ల,హాయనంబుల వర్ష్మల్లు♦నాదినంబు. 109

• అంతియకాలము వాణీ, కాంతుని రాత్రియును దానిఁ ఘ్రసము లామ
న్వంతరములు పదునాలుగు, సంతతమును జెల్లుచుండుఁ సరియై యెందున్. 1094

• ఒకొక్కమనువు డెబ్బది, యొక్కమహాయుగము లింతయును నేలుఁ థా
భుక్కులము మునులు నింద్రులు, నక్కాలమునందు మనువులట్లు మునీంద్రా. 1095

• మనువు మనువు మాని మనుత్వ మచ్చినదాఁక, నంబురాసు లేక మై చెలంగు
నట్టిప్రళయకాలమాడియుగప్రమాణాబ్దకాలమయ్యె నఘచరిత. 1096

• వినుము పితామహుదివసం,బును సృష్టియు రాత్రి ప్రళయమును బాటిల్లున్
మునివర యిదియైమిత్తిక, మనుసంకల్పంబిట్లు చెల్లు నవరతంబున్. 1097

• ఇట్టి దినంబులు ముప్పది, వెట్టనఁ బద్మజున కొక్కనెల యట్టినెలల్
గట్టిగఁ బండ్రెండగుసమ, మట్టిసమలునూఱుబ్రహ్మ లాయుస్సుమీ. 1098

తే. అదిమహాకల్పమై చెల్లు నంబుజాత, భవుని ప్రథమపరార్ధంబు పద్మకల్ప
మగు ద్వితీయపరార్ధంబు దగు వరాహ, కల్ప మప్పాట వర్తిల్లుఁ గాలగతులు

• కల్పాదులఁ బరమేష్ఠియు, నల్పీకృతసత్వయుక్తుఁడై లోకంబుల్
కల్పించును నారాయణ, కల్పంబగుదివ్యమూర్తిఁ గైకొనిగరిమన్. 1099

విష్ణుపురాణము, ఆ 1 ప 63–73.

అక్షౌహిణీ సంఖ్య

సీ. వరరథ మొక్కండు వారణ మొక్కండు, తురగముల్ మూఁడు కాల్బ్యారు నేపు
రనుసంఖ్య గలయది యగుఁ బత్తి యది త్రిగుణం బైనసేనాముఖంబు దీని
త్రిగుణంబు గుల్మంబు దీనిమున్మడుఁ గగు,గణము తద్గణము త్రిగుణిత మైన
వాహినియగుదాని వడిమూఁటిగుణియింపఁ,బృతనానీకంబుఁ దత్పృతనమూఁటి

ఆ. గుణిత మైనఁ జమువ గున్ మఱి దానిమున్మడుఁ గనీకినీస మాఖ్య నొనరు
నదియుఁ బదిమడుంగు లైన నక్షౌహిణి,యా నిరంతరక్రమానుసంఖ్య. 1100

భారతము, ఆది. ఆ 1 పద్య 80.

సంఖ్యానీకము

చ. శతములు వేలు లక్షలును శంఖశతంబులు నర్బ మార్బ మా
యుతములు గోటిశంఖములు నొప్పుసముద్రిమహాసముద్రిసం

హతులును వేయిఖర్వములు ♦ సత్యపరార్ధసహస్రబృందముల్
క్షితివలియున్ మహాక్షితియుఁ ♦ జెప్పనసంఖ్యవనాటసైన్యముల్. 110
భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 587.

నక్షత్రరాసులు

సీ. అంగుళక్రమమున ♦ నశ్విని భరణియుఁ, గృత్తిక రోహిణి ♦ మృగశిరార్ద్రి
పాసఁగఁ బునర్వసు ♦ పుష్య మాశ్లేషయు, మఘ పుబ్బ యుత్తర ♦ మతియుహస్త
సరవిఁ జిత్రయు స్వాతి ♦ పరగ విశాఖను, గాధలు జ్యేష్ఠయు ♦ రమణమూల
పూర్వోత్త రాషాఢ ♦ లుర్వి నిశ్రవణ ధ, నిష్ఠలు శతభిష ♦ పోష్ఠపదలు
గీ. నుత్తరాభాదశ్రి రేవతు ♦ లొనర నెంచి, మేష వృషభ మిథున కర్క ♦ మృగప కన్య
కాధటాళిధనుర్ల గ్న ♦ కలశమీన, రాశిసంఖ్యలు వరుస నే ♦ ర్పడ గుణించి. 110
హంసవింశతి, ఆ 4 పద్య 55.

కలియుగము

సీ. సత్యంబు నరులకు ♦ సంశ్లిష్ట మగు సత్య, మాని నాయువు గడు ♦ సరిగి పోవు
నాయువు తఱిఁగిన ♦ నల్పంబు లగు విద్య, లల్పవిద్యల విమో ♦ హంబు మిగులు
మోహంబుపలనఁ బై ♦ ముసరు లోభంబు లో, భావేశమునఁ గామ ♦ మగ్గలించుఁ
గామంబు పెంపునఁ ♦ గడఁగుఁ గ్రోధంబు క్రో, ధంబున వైరమెం ♦ తయును బెరుఁగు
ఆ. వైరమున నశేష ♦ వర్ణులు ననోన్య, పీడ సేయుచును వి ♦ భిన్నబుద్ధి 110½
నొక్కఁ డొకనిమేర ♦ నుండక వర్ణసం, కరము సేయఁ గలరు ♦ కలియుగమున.
క. జపనియమస్వాధ్యాయ, ప్రపంచములు విడువఁ గలరు ♦ బ్రాహ్మణులు జనా
ధిప శూద్రులు విపులతప, క్షుపితులుగాఁ గలరు వినవె ♦ కలికాలమునన్. 1104
మ. వివిధవ్యాఘ్రమృగోరగాకులము లై ♦ విస్తీర్ణశూన్యాటవీ
నివహాభీలము లై యరాజకము లై ♦ నిర్మూలధర్మంబు లై
ద్రవిడాభీరతురుష్కబర్బరపుళిం ♦ దవ్యాప్తి దుష్టంబు లై
భువిలో నెల్లెడఁ బాడగున్ జనపదం ♦ బుల్ దద్యుగాంతంబునన్.
క. క్షత్త్రియజాతులు శూద్రచరిత్రంబున శౌర్యమును సి ♦ రియుఁ జేజంబుల్
మైత్త్రియును లేక చెదరి ధరిత్రీశ్వర శూన్య లై చ ♦ రించెదరు ధరన్. 110
క. రసగంధద్రవ్యంబులు, పస చెడు సస్యంబు లల్ప ♦ ఫలము లగు మహిం
బసిపాఁడి దటుఁగుఁ దరుఫల, గుసుమఫలంబులును గరము ♦ గొంచెంబు లగున్

ఉ. అసులు మిగులఁ గొని రాజులు, నరులకు సెంకయును భయ మొ♦సర్తు ధరణీ
సురులు గడఁగి వాణిజ్యముఁ, గరిసనమును జేయఁ గలరు♦కలికాలమునన్. 1108

సీ. పాషండదర్శన♦బహుళంబు లై యుండు, వర్ణాశ్రమంబులు♦వసుమతీశ
తవిలి శరీరంబుఁ♦దద్దయుఁ బ్రోతురు, పుణ్యఫలంబులు♦బొంకులనుచుఁ
గాలంబుతోఁ గూడఁ♦గల్లవు వాసలు, జొల్లులై బీజముల్♦పోలిసిపోవుఁ
క్రయవిక్రయంబులఁ♦గపటంబు దఱి చగుఁ, గడఁగియిల్లడసొమ్ము♦లడఁచికొండ్రు

ఆ. సాధుచరితు లైన♦జనులు దుర్గతుల రో, గములఁ దెగుదు రల్ప♦కాలమునన
పాపపరులు లగ్గుఁ♦బరమాయువును నరో, గతయు సిరియుఁ బొందఁ♦గాంతు రెందు

క. ఊఱువగునారుగపంటలు, గొఱియలపాఁడియును దఱి చ♦గుం బురుషులకుం
దెఱువలచుట్టము లయ్యెద, రెఱిచియ భజియింతు రర్థి♦నెల్లజవంబుల్. 1110

క. పిత్రైవతకార్యంబుల, నితరేతరభోక్త లగుదు♦రెల్లయెడలఁ గు
త్సితదేశకాలపాత్రో, ప్రతతియు వర్తించు దైవ♦మైత్రకవిధులన్. 1111

క. హేతుప్రత్యయవాదవి, చేతసు లై వేదనింద♦ సేయుచును మఖ
వ్రాతంబులు వ్రతములుఁ బెడఁ, బాతురు దుర్మార్గకర్మ♦పరు లై విప్రుల్. 1112

మ. వనితాదుర్బలదీనబంధుజనస♦ర్వస్వాపహారుల్ సుహృ
జ్జనమాతాపితృపుత్త్రిహింతలు యథృ♦చ్ఛాకర్మశీలుర్ ధరన్
జనసంపూజితు లై చరింతురు విన♦ష్టశ్రీకు లై విప్రు లా
జనులం జేరి పరిగ్రహించెద రవ♦జ్ఞాపూర్వదుర్వృత్తముల్ 1113

మ. ధరణీరక్షణ మాచరింపక నృపుల్ ♦ దవ్వంబునం బశ్యతో
హరు లై సాధుల దోఁచి చేకుఱుతదీ♦యస్త్రీధనక్షేత్రముల్
హరియింపం గలవారు దారుణతరం♦బై వెల్లు చెల్లుం బర
స్వరవైరంబు ధరాతలేంద్రులకు వి♦శ్వప్రాణినాశంబుగన్. 1114

క. సుతుఁ డవమానించు జనకుఁ, బతి నవమానించు భార్య♦పడఁతులుఁ బతులున్
మతి నొండొరువుల మెచ్చక, సతతముఁ జరియింతు రిష్ట♦సంచారములన్. 1115

క. నడవవు దేవపిత్రృక్రియ, లుడుగును వేదార్థసమ్య♦గుపదేశంబుల్
గడఁగు మహామోహాతమము, పుడమి సమస్తంబుఁ గుజన♦భూయిష్ఠ మగున్.

సీ. పదియాఱువర్షముల్ ♦ పరమాయు వయ్యెడు, ధరణీశ కలియుగాం♦తమున వినవె
యేము నెన్మిదియును ♦ నేండ్లప్రాయంబునఁ, బ్రజ లుద్భవింతురు ♦ భూమినులవ
ద్రవిణవిహీను లై ♦ దాతయొక్కఁడు లేక, యన్యోన్యతస్కరు♦లగుదు రెందు
నెఱిఁగెడువారును ♦ నెంతయుఁ గ్రూరులై, చెనసి పాపంబు వే♦సెదరు నూఁత

గీ. యన్నవిక్రయ మొసరింతు♦రఖిలజనులు, వేదవిక్రయు లగుచుఱ ♦ విప్రవరులు
పణ్యాన్నమోనుల యగుదురు♦పద్మముఖులు, కష్టతరమైన యక్కలి♦కాలవేళ. 1117

తనువోజ. ఊకొక్కనఘాడ్రులత్యగ్రులైకవిసి♦యొండొండపెక్కండ్రనుజిక చంపుటయు
దిక్కెవ్వరును లేక ♦ వీను లై వసుధ, తీసుగల్ నాలుగు♦దెసలఁ బొ మ్మొదరు
ప్రుకక్రొడిచోరులు♦ముట్టి నిశ్శేషముగ ధనావలిఁ గొని ♦ మొగి వధింపంగ
ప్రుక్కి కాకులయట్లు ♦ శూన్య లై చెదరి, సొంపరి యడవులు ♦ సొత్తుకు జనులుఁ

ఉ. శ్రుతిస్మర్మంబులు శూద్రులు, ప్రతిస్థం జెప్పంగ వినుచు ♦ బ్రాహ్మణజాతుల్
ధృతి నెడి తత్సేవకు లై, యతినిందితకర్మకారు ♦ లయ్యోద రధిపా. 1119

మత్తకోకిల. దేవతాయతనంబులున్ జగ♦తీసురావసథంబులుం
బావనాశ్రమభూములుం జెడి ♦ పా డగునన్ శుభవృత్తివ
ల్లీవనంబులు నాశ మొందుఁ గ♦లిప్రచారమునందు దుస్
స్త్రీవిహారము మద్యపానముఁ ♦ జెల్లుఁ బెల్లుగ నెల్లెడన్. 1120

క. గురుఁ గొనియాడఁడు శిష్యుఁడు, గురుఁడును శిష్యునెడ వంచ♦కుం డగు మదినొం
డొరువుల నొల్లకబంధులు, పొరిఁబొరిఁగఱువులగుఁబ్రిజకుఁ♦బొడమును భయముల్

గీ. ఇవ్విధంబున ధర్మంబు♦లెల్ల నపగ, తమునఁ బడ జను లెల్లను ♦ దల్లడిల్ల
బహువిధోత్పాతములు పుట్టుఁ ♦ బార్థివేంద్ర, కడఁగితత్కాలసం♦క్షయమునందు.

క. క్రమమున రాష్ట్రములును నగ, గములును నాశంబు నొంద♦రక్షోచ్యుతు లై
భ్రమియింతురు జను లతి దుర్గనుగిరిసరిదంతికములఁ ♦ గడు నాతురు లై.
భారతము, ఆర. ఆ 4 పద్య 288-308.

తే. ఆయుధీయులై బ్రాహ్మణు♦లాత్మవిధులు, విడిచి శూద్రులఁగొల్తురు♦వినుము శూద్రు
లంచిత బ్రాహ్మణాచార♦లై చరింతు, రిరుదెఱఁగువారు భుజియింతు♦రేక పంక్తి.

క. చోరులు నరపతు లగుదురు, చోరు లగుదు రవనిపతులు ♦ సుజనచరిత మే
వ్వారికి నపూజితము ధన, మేరూపునఁ బడయుటయ య♦భీష్ట మొకండున్. 1125

క. భృతి గానక భృత్యజనులు, పతియొసఁగని సొమ్ములాస♦పడుదురు మనుజుల్
పతితులదెస నొక్కింతయు, మతిరోయరు గలయుటకు స♦మస్తక్రియలన్. 1126

క. కూడమ్మికొండ్రు జనములు, బాడబులాగము లమ్మ♦బ్రితుకుదు రెందుం
జేడియలమ్మ్మకు రచ్చటు, గాడుపడిన కలియుగమునఁ ♦ గౌరవముఖ్యా. 1127

తే. పండ్లతేలుచును నింద్రియ♦ప్రతతిఁ గెలుపుఁ, దలలబోడతనంబుఁ గా♦వులబెడంగు
గల్గుగా ధర్మంబు శూద్రుల♦తలన నిలుచు, శాక్తబౌద్ధాదిమర్మత♦జ్ఞులెసఁగు.

క. క్రూరపుష్పకములు గములగు, గోరాశియడంగిపోవుఁ ♦ గుజనులు పృథ్విం
గూరుదురు సాధుజనులకు, దారుణదుర్దశలుపొందుఁ ♦ డటుమగ సెందున్. 1129

క. కడపటిభూములు నడుమగు, నడుభూములు కడపలగు వి♦నమ్రస్థలినుల్
కడగొండ్రుజనులు సెలుపం, బడుఁజేనులు చిత్రవృష్టిఁ ♦ బండవు మిట్టుల్. 1130

క. అడిగెడువారలు మునుమయి, పుడికెడువాఁ డొకఁడులేక ♦ పురుషాల్పతయై
పడఁతులు తలుచై కులములు, సెడి యన్యులు ప్రబలి జగము♦ శిథిలత నొందున్. 1131

క. ఒడఁబాటులు సత్యములున్, గడునమ్మఁబలుకాటలును ♦ గయికొనక వృథా
విడుతురు జనములు బుణమి, చ్చెడికొనియెడిచోటఁ దగవు♦ సెల్లక పోవున. 1132

క. చదువక పెద్దలగోష్ఠికి, నొదవక ధర్మంబు లెఱుఁగ♦కూరక మిగులన్
జదివినవారై యెలుకలు, పదివేలు నటింతు రర్వఁ ♦ బండితమానుల్. 1133

చ. వినిమయయాజ్యయాజనము ♦ విప్రు లొనర్తురు యజ్ఞమున్ దపం
బు నసఘు జట్టియిత్తురు వి♦మూఢతఁ బాయుదు రగ్నిహోత్రముల్
గొనకొని బ్రహ్మవాదులయి ♦ కొందలు మద్యముఁగ్రోలి మాంసమున్
దిని ధనవాంఛవై జనులఁ ♦ ద్రిప్పుదు రుగ్రపువంచనంబులన్. 1134

తే. కొడుకు తండ్రిన్ శాసించుఁ ♦ గోడ లత్త, నాదరింపక పనిగొను♦ నతివ మొఱిఁగి
మగఁడుఁ బతి డాగురించి భా♦మయుఁ దిరుగుదు, రుఱక గురుని శిష్యుఁడు నిష్ఠు♦
రోక్తి నడుచు.

హరివంశము, ఉత్త ఆ 9.

సీ. ధరణీశకలియుగో♦దయవేళ విపరీత, రీతి నిన్నియుఁ బ్రవ♦ర్తిలుచునుండుఁ
గల్ల నిజంబగుఁ ♦ గష్టుఁడు దుష్టుఁడై, నెగడు ననిత్యంబు ♦ నిత్య మగుచు
హేయ మహేయమై ♦ యెసఁగు ననాచార, మాచారమై చెల్లు♦ నవనిసురులు
పతిచెడి శూద్రుల♦ గతిఁ జరింతురు శూద్రు, లావిప్రధర్మంబు ♦ లాచరింతు

ఆ. రాలు మగని విడుచు ♦ నాచార్యు నిందించు, శిష్యుఁ డఖిలదేవ♦ సేవ్యుఁడైన
హరిభజింప నొల్లఁ♦ కష్యదైవంబుల, నెపుడుఁ గోరి కొల్తు♦ రెల్లవారు. 1136

శ్రీరంగమహాత్మ్యము, భైర ఆ 4 ప 984.

క. అల్పప్రసాదములుఁ గడు, నల్పవివేకములు నాయ♦వల్పము మతియు
ల్పాల్పపరిజ్ఞానంబులు, నల్పములగు వైభవములు♦ నగు రాజులకున్. 1137

క. ఆవులఁ బడఁబోడుచుటయును, స్త్రీవధ లొనరించుటయును ♦ శిశువులహత్యో
గావించుటయును పైజము, పై వెలయును జగమునందు ♦ నిలజనులకున్. 1138

క. అనవుమ నతఁడమ్మునిసుతుఁ, గనుఁగొని యిట్లనియెఁ గలియు♦గంబున ధర్మం
బొనరంగ నేకపాద,మ్మున నడచుటఁ జేసి ధర్మ♦ములు లేకుండున్. 1139

ఆ. అవనియందు వైది♦కాచారములుఁ దపో, యజ్ఞసులును దేవ♦తార్చనాగ్ని 1140
హోత్రములు వివాహ♦యోగ్యదాంపత్యక్రియలుఁ దొలంగిపోవుఁ♦ గలియుగమున.

సీ. కులహీనులకుఁ గన్య♦కల నిత్తు రధికులు, బలవంతుఁ డగువాఁడె♦యిలకుఁ గర్త
ద్విజనామమాత్రులు♦నీతిఁ తు లగుదురు, మనుజు లేపేల్పునై♦నను భజింతు
రా చరించినదె ప్రా♦యశ్చిత్తముగుఁ బల్కి,నవి శా స్త్రములు చెప్పి♦నదియె నీతి
దానంబుఁ గావించి♦ తపములు విడుతురు, ధర్మమేలాగువ♦ర్తనము లైన

గీ. ధనముఁగలవాఁడె రాజుమా♦గ్యముననున్న,వాఁడెహీనుఁడుకల్లాడు♦వాఁడెపోర్లిడ
పాపవర్తనులగువారె♦ భాగ్యవంతు, లెలమిగలవారె పూజ్యులు♦ కలియుగమున.

క. కులసతుల విడిచి పురుషులు, కులహీనులయిండ్లఁబోయి♦ కూటికొఱకుఁ గ
న్నెలఁ బెండ్లియాడియుందురు, నిలువరుసలుఁ జారుషములు♦నెడలి మునీంద్రా.

ఆ. అర్థ మిచ్చెనేని♦ యధమాధమునినైన, నాశ్రయింపఁ జూతుఁ♦ రాజ్యచ్యుతులు
నూనృతంబుబలము♦శూరత్వమునులేదు, కల్లతనము గలదు♦ కలియుగమున. 1143

సీ. కామతత్పరవృత్తిఁ♦గాఁగాని పనిపూని, వర్తింతు రెప్పుడు♦ వావిదప్పి
క్రోధించి నూక్ష్మాప♦రాధంబునకునైనఁ గావింతు రెప్పుడు♦ జీవహింస
లోభులై బహువిత్త♦లాభంబు లాసించి, హగియింతు రెప్పుడు♦పరధనంబు
మోహపాశంబున♦ ముడివడ్డకతమునఁ, దిరుగుదు రెప్పుడు♦ దెలివిమాలి

గీ. నుదముచే ధిక్కరింతురు♦ మాన్యజనుల, మచ్చరమెకాని తలఁపరు♦ మంచితనము
దోసములకెల్లఁ దామె ని♦వాస మగుచు, హెచ్చుదురుధాత్రిఁగలివేళ♦నెల్లజనులు.

క. ఆలము విప్రులు చేయఁగ, హాలికులై రాజు లడఁగ♦ నంత్యజులు బెహా
రాలాడం గట్టపుఁగలి, కాలంబున వర్తనములు♦ గత్తరిఁగలయున్. 1145

చ. ప్రుడమి సమస్తవర్ణులు♦పాల్మసి లీలువుఁ దప్పి లంజెలై
పడిచి కడింతు గర్భములు♦ బ్రాహ్మణభూవరవైశ్యజాతిచే
నుడిగముఁ గొంచు గర్వమున♦ నుంచురు శూద్రులు సత్యశౌచముల్
పొడవఁడగుం గలిం బెరసి♦పోవు మహత్వము జేకకోటికిన. 1146

వరాహపురాణము, సం. సు. ఆ 9 ప 124, 126.

సీ. ఆమ్నాయపదవిహీ♦నాచారములచేతఁ బ్రబలు నన్యోన్యవై♦రములచేత
నన్యాయవర్తను♦లైనరాజులచేత, సమకొన్నదుర్వ్యవ♦హారములచేత

ధర్మపత్నినిరా♦దరకృత్యములచేత, బ్రభవించువేశ్యాళి♦రతులచేత
బరధనపరదార♦హరణబుద్ధులచేత, నలమినఘోరమో♦హములచేత
గీ. జూలికాదులచేత దూ♦మకులచేత, బ్రల్లదులచేత వంశే నా♦పకులచేత
డాంబికులచేత బచ్చిబం♦డగులచేత, గల్లరులచేత దర్పించు♦ గలియుగంబు.

క. సారిది నవాచారంబుల, మువగుచుం బ్రభమపాద♦ముఁ గలిమహిమం
బెరుఁగును పడ్డును గలిపిన, కరణిన్ వర్ణాశ్రమములు♦ కత్తరిగలయున్. 1149

జైమినిభారతము, ఆ 8 పద్య 212, 213.

సీ. పతిభక్తియుడిగి సం♦తతమును దమయిచ్చ,వచ్చినతెరువుల♦వ్యభిచరించి
పెక్కుబిడ్డలఁగాంచి♦ పేదతికముచేత, బడలుచు జీవనో♦పాయములకు
చెరవేమియునులేక♦ విచ్చలవిడి నీచ, కర్మంబులకుఁ జొచ్చి♦ గాసిపడుచుఁ
దల్లిదండ్రుల నన్న♦దమ్ముల సత్తున్నామల బంధుజనులఁ బు♦త్త్రులను విడిచి
గీ. యుండుదురు రెండుచేతుల♦నొక్కపరియ, మస్తకము గోఁకికొందురు♦ మగువలెల్లఁ
గల్లలాడుచుఁ బరుషవా♦క్యములతోడ, నలిగియును భాగ్యహీనలై♦ కలియుగమున.

సీ. తఱుచు వానలు లేవు♦ ధరణిఁ బంటలు పండ, రాజు లన్యాయవ♦ర్తనము లుడుగ
రుర్వీసురులు వేద♦మెల్లరు దుర్భిక్షు,వగు నెల్లకాలంబు♦ తగవువెడలి
వార్తావిహీనులై♦ వైశ్యులు భూములు,యట్లు వర్తింపుచు♦రధమజాతి
నాశ్రయింపుదురు ధ♦నార్థులై యధికులు, కడు నీతి బాధయుఁ♦ గలిగియుండు
గీ. విప్రవరులకు భూమ్రులు♦ వేదశాస్త్రస్మృధర్మములు చెప్పుదురు తల్లి♦పండ్రులందు
భక్తిచెడి యత్తవారల♦ప్రాపుఁ గోరి, మెలఁగుదురు సర్వజనములు♦కలియుగమున.
తే. కాంతకైదునా లేండ్లపుఁగలుగుసుతుఁడు,పదియుపండ్రెండు నేండ్లలోముదిమి జెందు
మనుజుఁ డిరువది యేండ్లలో♦ చరణమొందుఁ,దాపసోత్తమకలియుగాఁ♦తెఱుఁగుసందు.

విష్ణుపురాణము, ఆ 8 ప 296, 307.

కృతత్రేతాద్వాపరయుగములు

శ్రీ. ఆకృతయుగమున♦ నలరుఁ జతుష్పాద,చారియై ధర్మంబు♦ జనవశేష్య
త్రేత సత్యపదంబు♦తెగి పదత్రయగామి, యగు క్రియయులతపం♦బపుడు తఱుచు
తరుతపోమహిమల♦ ధరణీజనులఁ బ్రోతు,రోగరారోగ్యభా♦గ్యములు గలుగు
వనృతముల్ పలుక్రాదు♦రచ్చటచ్చటిజనుల్ ,బుధులుమాత్రిఁబొంకు♦ బొరయరందు

గీ. ద్వాపరంబున సగపాలు ♦ ధర్మ మేఁగు, నందు ద్విజరాజశుభ్రామ ♦ లాచరించి
వైశ్యులు తపం బొనర్తు ర ♦ వాద్యనిష్ఠ, నదివిపర్యాసమైతోఁచ ♦ దయ్యుగమున 11
ఉత్తరరామాయణము, ఆ 7 పద్య 199,

త్రేతాయుగము

సీ. త్రే)తాయుగంబున ♦ ఖ్యాతిగా ధర్మంబు, మూడుపాదంబుల ♦ మోసియుండు
రాజీవనేత్రుండు ♦ రక్తవర్ణాకృతి, వేడుకతోఁ బ్రోచు ♦ విశ్వ మెల్ల
జనులుతపోదాన ♦ సత్యము ల్వదలక, హరిభక్తితో నుందు ♦ ననుదినంబు
ధారుణీశ్వర వినుఁ ♦ ధర్మంబు ద్వాపర,యుగమందు యుగపాద ♦ మొప్పుచుండు
గీ. మాధవుఁడు పీతవర్ణుఁడై ♦ మనుచునుండు, నవనిలోపల వర్ణాశ్ర)మంబు లెపుడు
రక్షణము సేయుచుందురు ♦ రాజు లరయ, జారచోరత్వములు లేవు ♦ జనులయండ
విశ్వగుణాదర్శము, తిరు॥ బు॥

కృతయుగము

శా. ఆరామవ్రజచైత్యసద్మవనదే ♦ వాగారసౌమ్యంబు లై
భూరిబ్రహ్మతపస్విసంకులము లై ♦ పుణ్యాధ్వరారంభసం
భారోదారము లై నితాంతఫలిత ♦ భ్రాజిష్ణుసస్యంబు లై
యీరూపస్థితి నెల్లదేశములు నొ ♦ ప్పారుం బ్రికాశంబుగన్. 115
క. సమయముతోడఁ గురియు వ,ర్ష ములు గరము తేజ మెక్కి ♦ చరియించు నవ
క్రము లై గ్రహంబు లాగో,గ్యము సౌఖ్యము సమధికముగఁ ♦ గలుగు నరులకున్.
భారతము, ఆర. ఆ 4 పద్య 313, 314.

తే. కుటిల మున్నియు సముఁదమ్మఁ ♦ గూడి ప్రజలు, పెద్దసేయఁగనొక రాచ ♦ పేరుఁదాల్చి
బలియు రేలెద రరులఁ మూ ♦ టులుగఁ ద్రుంచి, ధరణిఁ దామయేలికలును ♦ దస్కరులుగ
సీ. తమలోనరాళిబో ♦ ధవులు చూఱిల్లుగొన్నఁ, గలుము లెల్లనుబోయి ♦ నెలవువెడలి
బాంధవుల్లును ధారు ♦ బహుపుట్టింబము ముదు,సల్లి బాలుర నటి ♦ చట్లి మోచి
నీరు కూడుమ గాన ♦ కారటంబున భీతు,లయి పా ఱెదరు కళిం ♦ గాంగవంగ
కాశ్మీరపుష్ట్రాజ్ఞుల్ ♦ గ్లాశకి మను నేఱు, చలికొండయును బెఱి ♦ యులఘుగరులు
గీ. స్వాగతంబేమనంబులు ♦ సంశ్రయింపఁ, గలరు జనులు పాడునుబాడు ♦ గానియాదియుఁ
గాకులూయండ్వియేఁడుర ♦ కుకులుగాని, వారుఁ గాకుఁడురు ధర ♦ వరులునపుడు

• నారలు పట్టు లాకులు జనంబులు తాపసు లట్లు కట్టుగుర్
చీరలు గాఁగ బల్లములు ♦ చిక్కనికొయ్యలఁ దర్పి పిత్తుదుర్
గోరినయారటంబులుగఁ ♦ గొండలకాలువ లడ్డకట్టుదుర్
వీరికిఁ గాఁగ దీయగతి♦నీచత నొంది మనుష్య లెయ్యెడన్. 1159

• మలినములై శరీరముల♦మంగళతం గులగోత్రచిహ్నముల్
దొలఁగఁగఁ గల్పసంతతుల♦తోఁ జరమాయువు ముప్పదేఁడులౌ
కొలఁదికివచ్చి లావులును ♦ గ్రొవ్వులఁ బోవఁగ నింద్రియార్థసం
కలనము గొంచెమై మతియుఁ ♦ గల్గు నసేకరుజాపికారముల్.

హరివంశము, ఉత్తర ఆ 9.

తే. కలియుగము దీతి కృతయుగ♦కాలమైన, ధర్మమార్గంబు నాల్గుపా♦దముల నడచు
ననిమిషులు భూమి కరుదెంచి♦మనుజకోటిఁ, గలిసి వర్తింతు రత్యంత♦గౌరవమున.
. కలియుగదోషములకుఁ గడు, మలికి తపము లాచరించు♦చున్న నరేంద్రుల్
నతినాప్తసోమవంశజు, లెలమిన్ దొల్లింటియట్ల ♦ యేలుదు రవనిన్. 1162

విష్ణుపురాణము, ఆ 6 ప 405, 406.

సి. కృతయుగంబున ధర్మ♦మతులితంబుగ నాల్గు,పాదంబులను గల్గు♦పాంశుతనయ
హరి రుక్మవర్ణుఁడై ♦ కరుణతో జగములు, బ్రోచుచు నుండఁగా ♦ భూమిసురలు
వసుధాధినాథులు ♦ వైశ్యులు శూద్రులు, వర్ణాశ్రమంబులు ♦ వదల రెపుడు
మదమత్సరాదులు♦మాని వర్తింపుచు, పుణ్యులై యుందురీ♦భూమిజనులు
. సుతులు లేకను చింతించు ♦ సతులు లేరు,పతుల నెడఁబాసి వర్తించు ♦ సతులులేరు
మగువలను బాసి చరియించు♦మగలు లేరు, లేమిచేఁ గుందునారలు ♦ లేరు లేరు.

సౌగంధిక ప్రసూనసంగ్రహము, అ 2.

అనాగతమన్వంతరములు

సీ. యుగచతుష్టయమును ♦ నొక్కటియై యేక, సప్తతివారముల్ ♦ సనియే నేని
మన్వంతరంబగు ♦ మన్వంతరంబున, సలిలప్లవంబగు ♦ సలిలసంప్ల
వావసానము సృష్టి♦యంచితచరితయా,సరణిని యుగసహా♦స్రంబు దెగిన
నబ్జాసనునకు ది♦నాత్యయంబొందున,త్తటి సర్వభూతబృం♦దముల నొక్క
గీ. పెట్టయాదిత్యతుష్మలు ♦ పేర్చి పేర్చు,నట్టి బెడిదంబునకు నోర్వ♦కమరవరులు
మునులు నజుఁడు మున్న గమహా♦మూర్తివిష్ణు,నుదరదేశంబు సొత్తుర♦బ్రదుకుఁగోరి

హరివంశము, ఆ 1.

సత్యము

చ. నుతజలపూరితంబు లగు♦నూతులు నూటికంటె నూన్నత
వ్రత యొక భావిమేలు మటి♦బావులునూటికంటె నొక్క స
త్కీర్తి కు వది మేలు తత్కీర్తికుశ♦తంబునకంటె సుతుండు మేలు త
త్సుతశతకంబుకంటె నొక ♦ నూన్నతవాక్యము మేలు నూడఁగన్.

క. వెలయంగ నశ్వమేధం, బులు వేలును నొక్క-సత్య♦మును నిరుగడలం
దుల నిడి తూఁపఁగ సత్యము, పలనన ములునూపు గౌర♦వంబున పేర్మిన్. 1166

క. సర్వతీర్థాభిగమనంబు ♦ సర్వవేద, సమధిగమము సత్యంబుతో♦సరియుఁ గావ
యెఱుఁగు మెల్లధర్మంబుల♦కెందుఁ బెద్ద, యంద్రు సత్యంబు ధర్మజ్ఞు♦లైనమునులు
భారతము, ఆది. ఆ 4 పద్య 93,95.

క. సమతయు దమముఁ దితిక్షయు, నమత్సరమ్రీయు ధృతియు ♦ ననసూయార్య
త్వములు నహింసాదాన,క్షమా త్యజనసూన్నతములు ♦ సత్యముమూర్తుల్.

క. సత్యాకృతు లగుగుణములు, నిత్యానుష్ఠితసమగ్ర♦నిర్మలయోగ
ష్ఠిత్యభిముఖునకు సులభము, లత్యంతసుఖప్రదంబు♦లవికార్యంబుల్.

చ. కుటురు సమస్తధర్మముల♦కున్ వినుసత్యము యోగమోక్షస
త్పదములు సత్యకార్యములు♦పాప మసత్యముకంటె నొండు లే
దు దలఁప నశ్వమేధములు ♦ దొమ్మిదినూఱులు వెండి నూఱు సై
యొదవిన నీడు గావు భర♦తోత్తమ సత్యముతోడ నారయన్. 1170

క. సత్యమ బ్రహ్మము దపమును, సత్యము ప్రజలనుసృజించు ♦ సత్యము లోక
స్థిత్యాధానముఁ జేయును, సత్యం బన్నతంబుచేత ♦ సంపిహిత మగున్.

క. సత్యమ తపమును యజ్ఞము, సత్యమ వేదంబు దాంతి♦శాంతులు నగుటన్
సత్యము దొఱఁగుట నిర్మల, నిత్యానుష్ఠానములును ♦ నిష్ఫలము లగున్. 1172
భారతము, శాంతి. ఆ 3 ప 417-419 ఆ 4 ప 100, 151.

సీ. చిరభక్తిఁ తీర్థముల్ ♦ సేవించుపుణ్యంబు, సత్యవాక్యమునకు ♦ సవతురాదు
ఘనతులాపురుషంబు ♦ గావించుపుణ్యంబు, సత్యవాక్యమునకు ♦ సవతురాదు
కలకాలమును దపం♦బులు సేయుపుణ్యంబు, సత్యవాక్యమునకు ♦ సవతురాదు
ధృతిశతక్రతువు ల♦క్షి నొనగ్చు పుణ్యంబు, సత్యవాక్యమునకు ♦ సవతురాదు
గీ. దేవతాపూజలును భూమి♦దేవపాద, పూజలును సేయు నతిశయ♦పుణ్యఫలము
సత్యవాక్యమునకు నెన్న ♦ సవతురాదు, మనుజుఁడనువాఁడు సత్యము♦మఱవరాదు.

ఉ. సత్యముఁబోలు ధర్మమును ♦ శాంతముఁబోలుఁ దపంబు సాధుసా
గత్యముఁబోలు లాభము స♦గర్వముఁబోలు గుణంబు సన్నుతా
పత్యముఁబోలు మోదముఁ గృ♦పామతిఁబోలఁగఁ దీర్థమున్ బుధ
స్తుత్యముఁబోలు భాగ్యము వ♦సుంధరఁ గల్గునె రాజశేఖరా. 1174

శా. శ్రీలన్ మించు సమస్తరాజ్యసుఖమున్ ♦ జిత్రంబుగా డించి యి
ల్లాలిం బిడ్డని నమ్మి మాలనికి బం♦చై మున్ హరిశ్చంద్రభూ
పాలగ్రామణి యెల్లలోకములకున్ ♦ ప్రఖ్యాతిగా సత్యమున్
బాలింపండె నిలింపవర్గము నుతిం♦పన్ రాజచూడామణీ. 1175

క. పాటకు సత్యము శ్రుతి గడి,కోటకు సత్యంబు సమతఁ♦ గొల్చెడి సైన్యం
బాటకు సత్యము తాళము, మాటకు సత్యంబు నిజము ♦ మనుజాధీశా.

ఆ. శమములేనితపము ♦ సతిలేనిసౌఖ్యంబు, పతిహితంబులేని ♦ భటునిసేవ
పాత్రి మెఱుఁగనీవి♦పగదీర్వఁగాలేని, బలిమి నిజములేని♦పలుకు లేల. 1177

క. కులసతికి వన్నె మానము, కలిమికి వితరణము వన్నె♦కదనంబునకున్
తలఁకమియె వన్నె భటునకుఁ, పలుకునకు నిజంబువన్నె ♦ పార్థివముఖ్యా.

క. అకలంక "నాస్మృతాత్మా,తకంపరం" బనుచు సూన్న♦తం బెప్పుడు ద
ప్పక నిర్వహించుఁగావున్ఁ, బ్రకటింపుము నీవు సత్య♦ఘణితి నరేంద్రా.
రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 97, 103.

క. సత్యమున నున్నదీధర, సత్యమున వెలుంగుఁ దరణి ♦ సత్యమునకై తా
నిత్యమయి స్వర్గ మమరును, సత్యము ధర్మములలోఁ బ్ర♦శస్తం బనఘా. 1180

గీ. వినుము తులనిడియెత్తుచో♦వేయుఁదురగ,మేధములకంటెసత్యంబు♦మిగులఁగూఁగఁ
గాన సత్యయుక్తుండవు♦గమ్మ సామ్మ, దెమ్మ మమ్మ రమ్మనకు నీ♦దెసకునింక.
మార్కండేయపురాణము, ఆ 1 ప 253, 254.

శా. కూపంబుల్ తగుతోఁటలుం జెఱువులుం ♦ గుల్లున్ ధర న్నిల్పఁగా
నేపుణ్యం బొనఁగూడు మర్త్యులకు ధా♦త్రీశాన్వయగ్రామణీ
యాపుణ్యంబు రయంబ ప్రాప్తమగు నీ♦త్యన్యార్థియై సత్యభా
షాపారీణులకున్ వివేకము మదిన్ ♦ సంధిల్ల నూహించినన్. 1182
హరిశ్చంద్రోపాఖ్యానము, ఆ 4 ప 43.

సీ. బొంకెడుపురుషునిఁ♦బొంచ నొల్లదు లక్ష్మి, తొల్లింటి సిరియును ♦ దొలఁగిపోవు
బ్రహ్మహత్యాదిపా♦పము లెన్నియైనను, నిల సత్యంబుతో ♦ నెత్తుఁబావు
మద్యపానము చేయ ♦ మరఁగి నాతనికంటెఁ, గీడుసు మ్మాప్తంబు♦లాడువాఁడు

ఊర్ధ్వలోకముతోర్వ♦యుగిడించి యుధమలో,కప్రాప్తి గావించుఁ♦ గల్లతనము
ఆ. కాన నింతనుండి♦మానవేశ్వర నీవు, నిత్యసత్యనిష్ఠ♦నెలపు మయ్య
సత్యమందె నిలుచు♦ సర్వలోకములు స్వత్యవ్రతంబుకంటెఁ♦ దపము లేదు.
బసవరాజీయము, ఆ 2 ప 216.

సీ. విసులంబులైనఁ♦పములు నూటేటికంటెఁ, బరికింప నొకనడ♦బావి చేలు
హవణిచే నడబావు♦లరయ నూటేటికంటె, గణుతింప నొక్క స♦త్క్రీతువు పే లు
ఘనతమై నట్టియా♦గములునూటేఁటికంటె,సుగుణాఢ్యుఁడగునొక్క♦సుతుఁడుమేలు
సుగుణాఢ్యులగునట్టి♦సుతులు నూర్వురకంటె, ససినొక్క సత్యభా♦షణముమేలు
గీ. ''నాస్మృతాత్మాతకంపర''♦మనుచువినుచు, వేదవాదులవచనంబు♦ వినవొ మున్ను
వినియు మఱచితివో కాక♦ వేడబమున, నేఁచఁ దలఁచితివో ధారు♦ణీశ నన్ను.
శకుంతలోపఖ్యానము, కృష్ణ ఆ 8 ప 137.

అసత్యము

క. విను మిచ్చోద్య మని యీమియుఁ, గొనియెద మని పలికి పిదపఁ♦గొనకునికియు స
త్యస్మృతంబులు సత్యవ్రత,మునకుం దొలఁగంగ మనకు♦ భూవర తగునే.
భారతము, శాంతి. ఆ 4 పద్య 150.

సీ. పశువాంఛబొంకినఁ♦ బంచపశుఘ్నుఁడౌ, గోస్మృతాత్ముఁడు దశ♦గోప్రహర్త
యశ్వాస్మృతుండు శ♦తాశ్వహింసకదోషి, పురుషాస్మృతిసహస్ర♦పురుషహరుఁడు
వసుధకై బొంకిన♦వాఁడు సర్వధ్వంసి, కనకంబుకొఱకు బొం♦కివఖలుండు
సకలజాతౌజాత♦జనులఁ ద్రుంచినవాఁడు, తనపల్కు మిథ్యచే♦సినయతండు
ఆ. దన్ను నాప్తజనులఁ♦దా వధించినపాపి, భువిఁ గృతఘ్నుఁ డఖిల♦భూతఘాతి
యని కృతఘ్నుఁగూర్చి♦ యఖిలలోకేశుండు, పరగఁ బల్కినట్టి♦ పలుకు వినుము.
భాస్కరరామాయణము, కిష్కిం. పద్య 472.

ద్విపద. బొంకిన మొగసిరి♦ వొలియునాయుష్యం, మింకుఁ దేకువదప్పు♦నెడ తెగుఁగీర్తి
నమ్మికమాలు,మా♦నము దూలఫోవు, పమ్మగుఁ బుణ్యంబు♦వచ్చు నాపదలు
ధర ''నాస్మృతద్రుహ్మకృ♦తం పర''మనుచు, నురువడి శ్రోయము♦నుండు వేదములు.
హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 2.

ఉ. బొంకినఁ బాతకం బొలయు♦ బొంకిన నాశ్రేము నొందుఁ బుణ్యముల్
బొంకిన రోగముల్ వొడము♦ బొంకిన నిర్మలకీర్తి హీనమౌ
బొంకిన లక్ష్మి పాసిచను♦ బొంకిన నాయువు వణంగుఁ గావునన్
బొంకుదుకే మహాత్ములు ప్రభుత్వముదప్పి నరేంద్రశేఖరా. 1188

సీ. అంత్యజన్మునితోడ ♦ నన్నతంబు లాడినఁ, జరియింపఁ బదియేండ్లు♦ జమునిపీఁట
శూద్రునితో మిథ్యలు♦ సోఁకనాడిన నల్వ, దేఁడులు నివసించు ♦ నినజుపీఁట
వైశ్యుతోడ నన్నతె♦ వాక్కు లాడిన దండ, భయక్రోల నూఁతేండ్లు♦ దాఁక నిలుము
క్షత్రియాన్వయునితోఁ ♦ గల్ల లాడిన దక్షి, ణేశులోకమున వె♦య్యేఁడు లుండు

గీ. నవని నిర్జరుతో మృష♦లాడెనేని, నరకముల నొందు లక్షజ♦న్మముల నరుఁడు
పుణ్యసతితోడ బొంకులు♦ బొంకి యగణి, తోబ్దములు గౌరవంబుల♦ యుంగుఁబడును

రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 95, 96.

చ. సిరులు దొలంగు శోభనము♦ సేరదు రాదు యశంబు గౌరవ
స్ఫురణ మడంగుఁ బుణ్య ముడి♦వోవు విపద్దశ లొందుఁ బాపముల్
ధరణిధరంబులై పెరుఁగు♦ లాఘవ మబ్బు జనాపవాదముల్
వొరయు రుజాభరం బొదవు♦ భూవర సత్యము లేనిపట్టునన్. 1190

శకుంతలాపరిణయము, ఆ 3 వ 239.

క. భూవరవివరింపఁగ భా, గ్యావిక్రియసాతకంబు ♦ నైనను బాయం
గావచ్చుఁగాని మతి మి, థ్యావాగ్దోషంబుఁ బాయుఁ♦దర మెవ్వరికిన్.

గీ. అన్నతభాషణుకంటె దో♦షాధికుండు, సత్యవాచాన్వితునికంటె ♦ నిత్యసుకృతి
వితకిమాచినఁ బొడమఁడు♦ శ్వేతలేశ, పవనభుజ్ఞానవామర♦ భువనములను.

హరిశ్చంద్రోపాఖ్యానము, శేంక. ఆ ప 52, 53.

సజనపదతి
జ ధి

సీ. చలిచీమ నేనియుఁ ♦ బాఁదొక్క శేంకించుఁ, బలుకఁ డెన్నఁడు మృషా♦ భాషణములు
కలుషవర్తను లున్న ♦ శాలయుపాంతఁ జనండు, కలిమి కుబ్బఁడు లేమి♦ కలఁగఁడాత్మఁ
దలయెత్తి చూడఁ డె♦వ్వలనఁ బరస్త్రీల, స్థైర్యంబు విడఁ డెట్టి♦ పద్దఱుటిల
నౌరులసంపదకునై ♦ యుపతపింపఁడు లోనఁ, నిందింపఁ డెంతటి ♦ నీచుఁనైన

గీ. మిన్నకయచూడఁ డాకలి ♦ కన్నకడుపు, సర్వభూతదయోదయో♦ త్సనమోనర్చు
నిగమఘంటాపథై కాధ్వ♦నీనబుద్ధి, బ్రహ్మవిద్యావిపద్యండు ♦ బ్రాహ్మణుండు.

పాండురంగమాహాత్మ్యము, ఆ 2 పద్య 6.

మ. దమసంపత్తి మహేశభక్తి నిజకాంతాసక్తి విద్యాసుర
క్తి మహత్సంగమవాంఛ దేశికవరాభిజ్ఞత్వ మస్సంగమో
ద్గమనిందామయబుద్ధి యన్యగుణహర్షం బేరియండుండు వా
రమఁగ్ భూమికలంకృతుల్ సుభిమల్లా కీవాచస్పతీ. 1191

శా. ఆపత్తిన్ ధృతి సంపదన్ ఘనుప్రతి♦స్పర్ధాసక్తి సద్గోష్ఠి వా
చాపాండిత్యము పోరవిక్రమము భా♦స్వత్కీర్తిపైనాంఛయున్
రూపింప స్పృహనీయులౌ జనులకెం♦గున్ లక్షణంబుల్ సుమీ
యాపూర్ణప్రతిభానిధీ సురభిమ♦ల్లానీతివాచస్పతీ.

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 51, 52.

చ. వరక్ప భృత్యులందు నిజ♦ధర్మమునం దనుకూలవృత్తి కా
పురుషులయందు శౌర్యము సు♦బుద్ధులయం దనురక్తి ధార్మి స
ద్గురువులయందు గౌరవము ♦ కోవిదులందు నయంబు రాజులన్
వరుసఁ గళాప్రవీణులగు♦వారలయందు వసించు లోకముల్. 1197

ఈ. ఆపదలందు ధైర్యగుణ♦మంచితసంపదలందుఁ ధాల్మియున్
భూపసభాంతరాళమునఁ ♦ బుష్కలవాక్చతురత్వ మాజిభా
హాపటుశక్తియున్ యశము♦నం దనురక్తియు విద్యయందు వాం
ఛాపరివృద్ధియున్ ప్రకృతి♦సిద్ధగుణంబులు సజ్జనాళికిన్.

చ. పరహింసాపరకీయవిత్తహరణా♦భావంబు సత్యవ్రతా
దరముం దానపరత్వ మన్యవనితో♦పఁతోక్తి మూకత్వము
ధరణీభారసహస్రసంభరణ♦ధౌరేయత్వంబునుం ప్రాణభృ
త్కరుణాశాస్త్రసమత్వసద్విధులు భ♦ద్రప్రాప్తికిన్ మార్గముల్. 1199

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి పద్య 19, 53, 55.

చ. పరగుణరీతిఁ బ్రీతి గుర♦పట్ల వినీతి బుధాప్తి వాంఛయున్
దఱుచుగ విద్య నాస్థయు స♦ధర్మిణిపై రతి లోకనిందలన్
వెఱపు శివార్చ భక్తి మతి♦విభ్రమశక్తియు దుష్టసంగమం
దరతియుఁ గూర్చి యొప్పెడు మ♦హాత్ములఁ గూర్చి నమస్కరించెదన్. 1200

భర్తృహరిసుభాషితము, పుష్ప. తి. ప 51.

క. దుర్జనసహవాసంబును, దుర్జనసంభాషణంబు ♦ దుర్జనుతలఁపున్
దుర్జనపరతయు నెప్పుడు, నూర్జితపుణ్యులకు నెల్ల ♦ సుతులనయనా.

సీ. హరునందు శ్రీపతి♦హరునందు నవిభేద, భక్తియోగంబునఁ ♦ బరగువాఁడు
నిగమోదితంబైన ♦ నిత్యకర్మంబుని, శ్వాసపూర్వకముగా ♦ జరుపువాఁడు
కార్యభూదేవతా♦చార్యమాతాపిత్ర, సేవ లశ్రాంతంబుఁ ♦ జేయువాఁడు
నసృతభాషణమున్ ♦ నన్యదూషణమును, వెపుడు వాలుకసోఁక ♦ నీనివాఁడు

గీ. మాయయు ననూయ గర్వంబు ♦ మత్సరంబు, నన్యధనవంచనంబున ♦ నాదిగాఁగ

భవగుణము లాత్మఁ జొరనీని ♦ యట్టివాఁడు, సజ్జనుం డనంబరఁగు ని♦జ్జగతియందు.
గీ. పరునియర్థంబు లోష్టంబు ♦ పగిదిగాఁగఁ, బరకళత్రంబు జనయిత్రి ♦ భాతిగాఁగ
బయనికళ్యాణ మాత్మఁ♦భంబుగాఁగఁ, సమ్మతింపించు సుజనుండు♦ చంచలాక్షి.

ఉ. చిత్తము చాలనిర్మలము ♦ చెప్పులు ధర్మనివాసభాసనా
యత్తము లుత్తమంబు విన♦యంబు నయం బనయంబు మూలపున్
విత్తము నిత్యము న్నిగమ♦విత్తము లెన్నఁగ నిష్టదేవతల్
మత్తఁ[illegible]ద్రయాన విను♦మా భువి సజ్జనుఁడైనవానికిన్. 1204

ఉ. ఉత్తముఁడైనవాఁడు విభ♦వోన్నతి గల్గిన నంత కంత క
ర్తవ్యోత్తమవృత్తిచే వెలయు♦చుండెడుఁగాని యఖర్వగర్వదు
ర్వృత్తికి నేల వచ్చు రజ♦నీశుసమున గళ లేమ్కలైన లో
కోత్తరరీతిచే నమృత♦మూరక వేఱొక వాని గల్గునే. 1205

సీ. కామంబు కామారి ♦ కారుణ్యరూపచిం, తారత్న లాభయ♦త్నంబు నొంద
క్రోధంబు బోధావ♦రోధకదాక్షిణ్యం, తానశిక్షాసము♦ద్యమము నంద
లోభంబు సురలోక ♦ వైభవప్రియకారి, ఘనపుణ్యవిత్తసం♦గ్రహము నంద
మోహంబు యోగిసం♦దోహమోహనశక్తి, కాంతానితాంతసం♦గమము నంద
గీ. ముదము చిదమేయహృదయస♦న్మదము నంద, ప్రకటమాత్సర్యము ప్రపా♦తకము లంద
కాని వేఱొక్కచోటఁ జా♦గంగనీని, యతఁడు సజ్జనుఁడొకఁడు ప♦ద్మాయతాక్షి.

సీమంతినీకళ్యాణము, ఆ 2.

దురన పదతి
జ ధి

మ. కరుణాలేశములే దకారణమె యు♦గ్రంబైనకోపం బిడున్
బరనారీపరవిత్తవాంఛితము లా♦త్మక్ నిత్యముల్ జేయు వే
మఱు విద్వజ్జనబంధుబృందము నలం♦పన్ జూచు నిప్పాటఁ గ
ల్లరియౌవానిగుణంబగున్ సురభిమ♦ల్లా నీతివాచస్పతీ. 1207

మ. బహువిద్యావిదుఁడయ్యు దుష్టజనుఁ డై♦హ్యాటన్ విసర్జ్యుండుగా
ని హితుం జేసికొనం దగండు ఫణమా♦త్రికోద్యజ్జ్వలంబయ్యు న
య్యహి సంత్యాజ్యమె కాని చేకొనఁగ న♦వ్వలంబే విభాస్వద్దయా
లహరీనిర్ఝరిణీశ్వరా సురభిమ♦ల్లా నీతివాచస్పతీ.

కర్పూరహారతిసుభాషితము, ఎ. బా. 41, 42.

తే. విద్యచే భూషితుండయి ♦ వెలయుచున్న ఁ, దొడరి వర్జింపనగు ఁజుమీ ♦ దుర్జనుండు
చారుమా ణిక్యభూషిత ♦ శస్తమస్త్ర కంబుగల పన్న గము భయం ♦ కరముగాడె.

శా. హీరమ్యం జడ్డు ఁగాఁగ సువ్రతుని మా ♦ యింగా శుచిం దంభి ఁగా
శూకన్ నిర్దయు ఁగా మునిన్ విసుతి ఁగా ♦ శ్రోత్రపి యాలాపు ని
స్నానుంగా బలవంతు గర్వితునిగా ♦ సద్వక్త వాచాలు ఁగాఁ
గ్రూయం డెన్ని సుధీగుణంబు దురితా ♦ రూఢంబు ఁ జేయుం గదా. 1210

చ. దినమునినాంగు ఁడైన హిమ ♦ క్షీప్తియు ఁ బాయముదప్ప నాతియున్
వనరుహాశూన్యమా కొలను ♦ వర్ణితరూపు నిరక్షరాస్యమున్
ధనపరు ఁడైనరా జు సత ♦ తంబును లేమిని గుందు సాధువున్
జనపతిచెంతదుర్జనుఁడు ♦ శల్యము లేడివి నామనంబునన్. 1211

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి. పద్య 43, 45.

ఈ. కారణ మింతలేకొకరిఁ ♦ గాంచినఁ గిన్క వహించు టాత్మని
హార్కరణికత్వ మొందు టూరు ♦ కాంతఁ దలంచుట లన్యవిత్తముల్
గోరుట బంధులున్ సుజను ♦ లున్ గనుమేలు సహింపకుండుటల్
గూరిచవిచారులౌ నరుల ♦ కున్ మృషగాదు స్వభావసిద్ధముల్. 1212

చ. లలితకళావిలాసనము ♦ లంకృతు ఁడైనను దుర్జనుండు చెం
తల వసియింప ఁగాఁ దగ ఁడ ♦ నర్హు ఁడువానిఁ ద్యజింపనే తగున్
గలిత నవారుణారుణ ధ ♦ గద్ధగితోరుఫణామణిప్రభల్
గలవని చెంతనున్న భయ ♦ కంప మొకర్పదె సర్వ మేరికిన్. 1213

చ. పగలిటిఁ గాంతిలేనిశశి ♦ పాయము దీటినభామ పద్మినిం
దగులమి రిత్తయూ కొలన ♦ నక్షరరూపవదాన్యమున్ ధనా
ర్గలప్రభుండు లేమి నని ♦ శంబుఁ గృశిరచుబుధుండు భర్తయో
లగమునసుండు నూచమే ♦ లన్ విడఁగూడనిసప్తశల్యముల్. 1214

భర్తృహరిసుభాషితము, పుష్ప. తి. ప 41, 42, 45.

ఉ. కోపమువానిసామ్మ ఘనుఁ ♦ గొంచెము సేయుట వానివిద్య చూ
పోపమి వానివృత్తి పరు ♦ షోక్తియె వానిగుణంబు సాధుసం
తాపము వానిసంతసము ♦ భంభము వానికి గన్నశల్లి యా
పాపపు దుర్జనుం దలఁచు ♦ పాసము వాయ నుపాయ మున్నదే. 1215

గీ. పరధనముకన్న రుచియైన ♦ భక్ష్యమేది సూచకునికన్న శనువైన ♦ చుట్టమేఁడి
రోషజనబాధకన్న న ♦ శ్రేయమేది దుష్టజనసఖ్య మెన్నంగ ♦ దోసమేది.

. వె. పసుని సద్గుణంబుఁ ♦ బరమాణువుగఁ జూచు, దొడ్డ కొండ సేయుఁ ♦ దుర్గుణంబు
నాత్మవినుతియందు ♦ సత్యంతరసికుండు, దుర్జనుండు వికచ ♦ తోయజాక్షి. 1216

సీమంతినీకళ్యాణము, ఆ 2.

మూరపదతి

ఖి ధి

. తెలియనినరుఁ డెలుపఁగనగుఁ, దెలిసినమానవుని వలదు ♦ తెలుపఁగ మదిలోఁ
దెలిసియుఁ దెలియనికటికిఁ, గలితన మెటిఁగింపఁ గమల ♦ గర్భ్ననివశమే. 1217

పంచతంత్రము, వేంక. ఆ 1.

. కాలాహిం దలఁదాల్పవచ్చు విరిపొం ♦ కానందరంగ్రవ్రజో
త్తాలంబైనపయోధిఁ జేతులనెయ్యాఁ ♦ దన్నవచ్చు నక్రోగ్రదం
ష్ట్రాలగ్నంబగుమానికంబు హరియిం ♦ పన్నవచ్చు నెట్లేని మూ
ర్ఖాళిం దెల్పఁగరాదు శ్రీసురభిమ ♦ ల్లా నీతివాచస్పతీ. 1218

. వసుధం గుండెటికొమ్మ తెచ్చుకొనఁగా ♦ వచ్చుం బ్రియత్నంబునన్
వెసఁ దార్చివన్ జల మెండమావులనెయ్యే ♦ నిం గాంచవచ్చున్ నిజం
బిసుక న్నూనియఁ బిండవచ్చుఁ బ్రతిభా ♦ హీనాత్ముఁడో మూర్ఖుఁ డె
ల్ప సచుర్థత్వము లేదిలన్ సురభిమ ♦ ల్లా నీతివాచస్పతీ. 1219

మ. దిరిసెంపున్ విరిచేత వజ్రిమణిభే ♦ దింపందలంచున్ మద
ద్వారదేంద్రింబు మృణాళతంతువున బఁ ♦ ధింపంగ నూహించు మా
ధురి నింపంజనుఁ దేవెచే లవణపాథో ♦ రాశికిన్ మూర్ఖుఁ డె
ల్ప బుజూక్తం బిడువాఁడు శ్రీసురభిమ ♦ ల్లా నీతివాచస్పతీ.

భర్తృహరిసుభాషితము, ఎ. బొ. ప 4-6.

. అజ్ఞుఁడు సజ్జనోక్తు లెటు ♦ లైన వినున్ సులభంబుగా విశే
షజ్ఞుఁడు దెల్పినంత సర ♦ స్థితి నూఁకొను జ్ఞానలేశము
వ్యజ్ఞుల దుర్వినగ్ధుఁడగు ♦ పామరుఁ జేగతిఁ దెల్ప నబ్బోయినన్
భాగ్యుతఁ జెందఁ డజ్ఞుఁడని ♦ బ్రహ్మయు రంజిలఁజేయ నోపుఁ జే. 1221

చ. మకరముకోఱనున్న పెను ♦ మానికమైన హరింపవచ్చు దు
ష్కచలచూర్ణఘూర్ణమగు ♦ సాగరమైనఁ దరింపవచ్చుఁ, దు
ష్ప్రకుపితభోగినైనఁ బువు ♦ దండవలెన్ దగ దాల్పవచ్చుఁ బా
యక ప్రతికూలమూర్ఖహృద ♦ యంబది త్రిప్పఁగ నొక్కపట్టునన్. 1222

చ. ఇసుకఁ బ్రయత్నతన్ బిడిచి ♦ హెచ్చుగఁ దైలముఁ గ్రాపవచ్చుఁ బే
ర్లెసఁగెడు డప్పి స్రుక్కి మృగ♦తృష్ణజలంబులు గ్రోలవచ్చు నల్
దెసలఁ జరించి యొక్కపుడు ♦ జేవొరకున్ శశపున్ విషాణమున్
బొసఁగదు దుర్వివేకియగు♦మూర్ఖునిచిత్తము ద్రిప్ప నేరికిన్.

క. తెలియనిమనుజుని సుఖముగఁ, దెలుపందగు సుఖతరముగఁ ♦ దెలుపఁగవచ్చున్
దెలిసినవానిం దెలిసియు, దెలియనినరుఁ దెల్ప బ్రహ్మ♦దేవునివశమే.

చ. మకరముఖాంతరస్థమగు ♦ మానికముం బెకలింపవచ్చుఁ బా
యకచలదూర్మికానికర♦మైన మహోదధి దాఁటవచ్చు మ
స్తకమునఁ బూలదండవలె ♦ సర్వముమైన ధరింపవచ్చు మ
చ్చిక ఘటియించి మూర్ఖజన♦చిత్తముఁ దెల్ప నసాధ్య మేరికిన్. 122

గీ. తివిరి యిసుమునఁ దైలంబుఁ♦దీయవచ్చుఁ,దవిలిమృగతృష్ణలోనీరుఁ♦ద్రావవచ్చుఁ
దిరిగి కుఁదేటికొమ్మ సా♦ధింపవచ్చుఁ, జేరి మూర్ఖులమనసు రం♦జింపరాదు.

మ. కరిరాజున్ బిసతంతుసంతతులచేఁ ♦ గట్టన్ విజృంభించువాఁ
డురువజ్రింబు శిరీషపుష్పములచే ♦ నూహించు భేదింపఁ దీ
ప రచింపన్ లవణాబ్ధికిన్ మధుకణ♦ప్రాప్తిం బ్రవర్తించు ని
ర్ధరణిన్ మూర్ఖులఁ దెల్పునెవ్వఁడు సుధా♦ధారానుకారోక్తులన్. 1227

గీ. స్వవశము హితంబు మూఢతా♦చ్ఛాదనంబు, గాఁగ నీగతి నిర్మించెఁ♦గమలభవుఁడు
సర్వవిదులగు సుజనుల♦సభలలోన, మానమె విభూషణము మూఢ♦మానవులకు.

చ. జలముల నగ్ని ఛత్రమునఁ ♦ జండమయూఖుని దండతాడనం
బుల వృషగార్భభంబులను ♦ బొల్పగుమత్తకరీంద్రిమున్ సృణిన్
జెలఁగెడు రోగమౌషధము♦చే విషముం దగుమంత్రియుక్తి ని
మ్మిలఁ దగఁ జక్కఁజేయనగు ♦ మూర్ఖునిమూర్ఖత మాన్పవచ్చునే. భర్తృవి.ల.3-11

♦— దుర్జనసజ్జనసంగమము —♦

ఆ. మంటికడవఁబోలె ♦ మటిదుర్జనస్నేహ, మధికశీఘ్రమునఁ♦దెత్తు విరియుఁ
గనకకలశభాతిఁ♦గల సజ్జనస్నేహ, మెదవో బగులఁబడక♦పదిలమగును. 1230

పంచతంత్రము, నారా. సుహృ. ప 57.

గీ. మొదలఁ జూచినఁగడుగొప్ప♦పిదపఁగుఱుచ,యాదిఁగొంచెముతర్వాత♦నధికమగుచు
దినరుదినపూర్వపరభాగ♦జనితమైన,ఛాయపోలికఁగుజన♦జ్ఞులమైత్రి. 1231

భర్తృహరిసుభాషితము, వే. ల. ప 50.

—♦ మూర్ఖసహవాసము ♦—

గీ. ఎఱుకగలవానిపొంచైన♦నెందు నమరు,నతఁడుకపటాత్ముఁడయ్యె నే♦నదియుఁగాదు
మూర్ఖుతోఁగూడి దొలఁగెదు♦మూర్ఖశకుని,సఖ్యమెన్నఁడుకోరఁగాము♦సజ్జనులకు.
పంచతంత్రము, నారా. మిత్ర. ప 516.

సజ్జనసాంగత్యము

గీ. అన్యధనములు దగినప్ర♦యత్నములను, మించుగా మానవులకు ల♦భించుఁగాని
యనఘ సజ్జనసాంగత్య♦మనుమహోధ,నంబు గల్గుటయదిదుర్ల♦భంబుగాదె. 1232

క. మునివరసంసారులకును, ఘనతరభయనాశనములు ♦ కలుషచయవినా
శనములు నిరతము శుభసూ,చనములు గదసాధుజనుల ♦ సందర్శనముల్. 1233
కుబ్జాకృష్ణవిలాసము, ఆ 4.

సీ. అభినవాగణ్యపు♦ణ్యాపాదకంబులు, నఖిలాఘజలధిదా♦వానలములు
అలఘుచేతస్సంశ♦యచ్ఛేదకంబులు, సభ్యకర్ణ పుటీర♦సాయనములు
అత్యంతసంస్తుత్య♦సత్యశ్రేయంబులు, నమితశాస్త్రాశయ♦వ్యంజకములు
సంగీకృతస్వరూ♦పాంతరామ్నాయముల్, నిఖిలధర్మ్మధర్మ♦నిర్ణయములు
గీ. వర్ణ్యవైభవభవదీయ ♦ వదనకమల, గదితపూర్వకథాసుధా ♦ కల్పఫణితు
లనఘ మీవంటి పుణ్యవ♦ర్తనులతోఁ సమాగమముకన్న మిగుల భా♦గ్యంబు గలదె.
నారాయణాచలమాహాత్మ్యము, ఆ 1 ప 121.

చ. కరఁగిన నెల్లలోహములు ♦ క్రక్కునఁ గూడు నిమిత్తమాత్రమై
జరగుటఁజేసి పక్షిమృగ♦సంతతిగూడు భయంబు లోభమున్
బరగుటఁజేసి మూర్ఖు సుల♦భంబుగఁ గూడు గుణాఢ్యులైన స
త్పురుషులు చూచినంతటనె ♦ పొం దొసరింతురుమీ హిరణ్యకా. 1235
పంచతంత్రము, నారా. సుహృ. ప 57.

మ. మతిజాడ్యం బడఁచున్ నిజంబుగఱుపున్ ♦ మానోన్నతి న్నించు దు
ష్కృతముల్ ద్రుంచు మనఃప్రసాదమిడుఁ గీ♦ర్తిస్ఫూర్తి గావించు నీ
ప్తి నార్యుండు తదీయసంగతిమెయిన్ ♦ సిద్ధించుసత్కార్యముల్
ప్రతిభానూత్న ఫణీశ్వరా సురభిమ♦ల్లా నీతివాచస్పతీ.
మ. మునుతక్ గూడిననీళ్లకున్ నిజగుణంబు♦ల్ పాలిడున్ బాలుక్రాఁ
గునెడున్ వాని నటించి యజ్జలము క్రాఁ♦గున్ దానె తెల్పున్ర్మిత్రవా

శేవముక్ గగ్గొని వహ్నిఁగూలఁజనుఁ బొల్ • ఱాంతం బొనర్చున్ జలం
బనయం బిట్టివి సఖ్యముల్ సురభిమ • ల్లా నీతివాచస్పతీ. 1437

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 19, 66.

గీ. సత్యసూక్తి ఘటించు ధీ • జడిమ మాన్చు, గౌరవమెసంగుజనులకుఁ • గలుషముడఁచుఁ
గీర్తిఁ బ్రకటించుఁ జిత్తవి • స్ఫూర్తిఁ జేయు, సాధుసంగంబు సకలార్థ • సాధనంబు.

ఉ. క్షీరము మున్ను నీటి కొసఁ • గెన్ స్వగుణంబును దన్నుఁ జేరుటన్
క్షీరము దప్తమౌట గని • చిచ్చుటికెన్ వెతచే జలంబు దు
ర్వారసుహృద్విపత్తిఁ గని • వహ్నిఁ జొరంజనె దుగ్ధ మంతలో
నీరముఁగూడి శాంతమగు • నిల్చు మహాత్ములమైత్రి యీగతిన్.

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి. ప 20, 67.

చ. వినయము నేర్పుఁ బాతకపు • వృత్తికిఁ జిత్తము హత్తనీదు పా
వనత ఘటించుఁ బ్రుంచుబల • వంతపువంత పురాణధర్మవ
ర్తనము లెఱుం గెఱుంగనివి • ధంబు నడంచి ముదంబు గూర్చుఁ స
జ్జనుని సమాగమంబునకుఁ • జంద్రముఖీ సమమేది మేదినిన్. 1240

సీమంతినీకళ్యాణము, ఆ 2.

గీ. సజ్జనసమాగమంబుతో • సాటిసేయఁ, దగవు జగములలోపల • దానధర్మ
సత్యవచనతపోయాగ • శతములైన, నదియ నిశ్రేయసనిదాన • మగుటఁజేసి.

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 1.

శా. సత్సంగంబునఁ జేయుచుండురు జనుల్ • సత్కర్మముల్ సంతతా
త్యుత్సాహంబునఁ బుణ్యకర్మఫలసం • యోగంబునన్ శాంతులై
సత్సంతానపరంపరానుగతులై • సౌజన్యసంవేద్యులై
సత్సంజ్ఞానవివేకులై నియతులై • సర్వజ్ఞులై ముక్తులై. 1242

సీ. సత్సంగవశమున • చర్చచేసినయట్టి, బుద్ధియుక్తంబైన • బోధచేత
కడఁగి భక్తిజ్ఞాన • కర్మముల్ దెలిసిన, యతనికిఁ దెలియుదే • హంబుకోలఁడి
దేహసంస్థావంబు • దెలిసినయతనికి, ధర్మార్థకామముల్ • దనరుచుండు
ధర్మార్థకామముల్ • దనరినయాతనికి, మోక్షంబుపైబుద్ధి • మొనసియుండు
ఆ. మోక్షబుద్ధిగలము • ముక్తులపులకు సెల్లఁ, దత్త్వభేదమందుఁ • దలఁపు గలదు
తత్త్వభేద మెఱుఁగఁ • దలఁచినయతనికా, నందమయప్రశాంతి • నందఁగలుగు.

విజ్ఞానప్రదీపిక, ఆ 1.

దుర్జనసజ్జనతారతమ్యము

గీ. తనకు మేలొనరించు బాం♦ధవునకైన, దోడనే కీడు చింతించు ♦ దుర్జనుండు
తనకుఁ గీడొనరించు శా♦త్రవున కైన, జాలమేలు విచారించు ♦ సజ్జనుండు.

ఉ. కారణమేమిలేక యప♦కారము సేయు దురాత్మపోలికన్
గారణ మేమిలేక యుప♦కారము సేయు మహాత్మఁ డెంతయున్
గారణ మేమిగల్గెఁ శిఖి♦కానన మంతయు నీరుసేయఁగాఁ
గారణ మేమి గల్గె శశి♦కైరవముల్ వికసింపఁ జేయఁగన్ 1245

గీ. దుర్జనునికల్మిదురితంపుఁ♦ద్రోవ కగును, సజ్జనునికల్మి పుణ్యంపు♦సరణి కగును
పామువలిసినగరళంబు ♦ ప్రబల మగును, గోవు బలిసిన దుగ్ధంబుఁ♦గురియుచుండు.

ఉ. పైకొని దుర్జనుండు కడు♦బాంధవమందు దురాత్మతోడనే
పైకొని సజ్జనుండు చెలి♦కార మొనర్చు మహాత్మతోడనే
ఘూకము లంధకారమునఁ ♦ గూడి చెలంగవో! చకోరాకముల్
లోకవిలోచనంబుఁ దమ♦లో విమలోన్నతిఁ బ్రీతిపూనవో!

చ. ఒరునకు నెద్దియేని వ్రణ♦మున్న విశాలము సేయు హీనుడో
నరుఁ డడిగప్ప సజ్జనుఁడు ♦ న్యాయమునన్ బరికింపనీఁగతో
సరియగువాఁడు వాఁడు బలు♦సత్వము మీఱినయౌషధంబుతోఁ
దరమగువాఁ డితండు వసు♦ధాతలనాథకుమారికామణీ. 1248

గీ. కలుగకుండిననీఁజాలు♦ఘనుఁ డొకండు, కలిగియుండియు నీలేని ♦ ఖలుఁ డొకండు
నుత్తమాధమగణనకు♦ద్యుక్తుఁడైన, యాజునియాయాస మణఁగించు♦నట్టివారు.

సీమంతసోకఖ్యాణము, ఆ 2.

ధనప్రాముఖ్యము

క. ధనమూలము జగ మంతయు, ధనవంతుని కిష్టమగుప♦దార్థము లెల్లన్
దనచేతిలోనివగుటను, ధనమార్జింపంగ నెవ్వి♦ధంబున వలయున్.

క. శ్రీమంతుఁడె కులవంతుఁడు, శ్రీమంతుఁడె సుభగరూప♦జితకంతుఁడుసూ
శ్రీమంతుఁడె గుణవంతుఁడు, శ్రీమంతుఁడె సిద్ధశేము♦షీమంతుండున్. 1251

సీ. సంరక్షసేయని ♦ స్వర్ణంపుప్రోడె చెఱు, వ్పుద్ధిఁబొందింపని ♦ విత్తమెడయు
ననుభవతకురాని ♦ యర్థంబు గల్గియు, లేనిఫలమె గాని♦ లేదు సుఖము
తగనుపార్జించియు ♦ ధనము పాత్ర మెటిఁగి, దఱుత నిడిన సం♦రక్ష యడియు

నిండిచెలువుస♦నెరయవాటముగాఁగ, నలువులీర్ప♦యట్లకాన
గీ. ధనము లార్జించి సంరక్షు♦తగ నొనర్చి, వృద్ధిఁ బొందించి యనువుగా♦వెచ్చపఱిచి
నడవనేర్చినవానిజ♦న్మంబు సఫలమున్న నారలజీవన♦మెన్న నేల. 1252

క. కలవాఁడె చెలులు చుట్టులు, కలవాఁడగు నతఁడు బుద్ధి♦గలవాఁడుసగున్.
లలి నతఁడె లోకపూజ్యుఁడు, బలవంతుఁడు నతఁడె వంశ♦పావనుఁ డెందున్.

క. పరదేశమె నిజదేశము, పరులే బాంధవులు ద్రవ్య♦పరిపాలనకున్
ధరణి ససాహ్యం బెయ్యది, పరమార్థము ధనము సూవె♦ప్రజలకు నెల్లన్. 1254

సీ. ఒకవేళ దాత యా♦చకవృత్తిమైనుండు, యాచకుం డొకవేళ♦నగును దాత
యొకవేళ శత్రవ♦నికరంబు భంజించు, నొకవేళ నిలువక♦యోడిపాఱు
నొకవేళ సంపద♦మప్పొంగుఁ బైపయి, నొకవేళఁ గడులేమి♦నొందియుండు
నొకవేళఁ బుత్త్రమి♦త్రకళత్రయుతుఁడగు, నొకవేళ నొక్కఁడు♦నొదిగియుండు
గీ. వైచ్చగుందులు తలుచుగా♦నెల్లయెడల, నెవ్వరికినైనఁ గలుగునో♦నివ్విధమున
భాగ్యవంతుఁడు కొనసాగి♦బ్రతికియుండు, ధాత్రి యదిగానభాగ్యప్ర♦ధానమరయ.

పంచతంత్రము, నారా. మిత్ర. ప 70. సుహృ. ప 104, 133.

క. అర్థమునఁ బండితుండగు, నర్థమునం బలసమగ్రుఁ♦డగు నర్థమునన్
బార్థివుఁడగుఁ బుణ్యుండగు, నర్థమునను భువనపూజ్యుఁ♦డగు నరుఁ డెందున్.

ఆ. అన్యవాయవృద్ధు♦లాచారవృద్ధులు, శౌర్యవృద్ధ లిద్ధ♦సత్త్వవృద్ధ
లాగమార్థవృద్ధ ♦ లఖిలార్థవృద్ధులు, కోలుతు రర్థవృద్ధుఁ♦ గోరఁ వేఁడి.

చ. కనకముఁగూర్చి యొన్నఁబడుఁ♦గాదె సనుస్తగుణంబు లర్థమె
వ్వనికి వసుంధరంగలదు♦వాఁడె కులీనుఁడు వాఁడె పండితుం
డనఘుఁడువాఁడె వాఁడ సక♦లార్థవిధిజ్ఞుఁడు వాఁడ వక్త వాఁ
డ నయపరుండు వాఁడ ప్రక♦టప్రియభాషణుఁడుం బ్రసిద్ధిగన్. 1258

క. కలవానికిఁ జుట్టములు, గలరు సహాయు ల్గలరు భటులు♦ గల రఖిలంబున్
గలగు మటిలేనివుట్టిది, కలవానికి నీఁడుజోడు♦కలదా జగతిన్.

పంచతంత్రము, మేంక. అ 4.

క. పోవున్ జాతి,యథోగతంబయి కడున్ ♦ బోవున్ సదాచారస
ద్భావం బవ్యయబుద్ధి నిష్ఫలమగున్ ♦ బాహాబలశ్రీ వృథా
భావ ందు ఘనానుభావము తృణ♦ప్రాయంబగున్ నిర్ధనుం
డా వాఁడెన్నిట ముఖ్యుఁడా సురభిరు♦ల్లా నీతిహాచస్పతి.

ము. ధని యెవ్వాఁడగువాఁడె సత్కులుఁడు మే♦ధాశాలి సర్వాగ్రదృ
ష్టుఁడ తత్త్వజ్ఞులమూర్ధ్ని యప్రతిహవా♦గ్జాలుండు సర్వజ్ఞుఁడా
నఁగా శోభిలు నెల్లసద్గుణము ల♦క్లేశాశ్రియంబుల్ సుమీ
యనిశశీజిత వాసవా సురభి మ♦ల్లా నీతివాచస్పతీ. 1261

భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 32, 33ఁ

ఊ. జాతి యొలంగుఁ గాత గుణ♦శక్తి రసాతలసీమకుం జనుం
గాత కులంబు బూడియగుఁ ♦ గాత నగంబున నుండి శీలముం
బాతముఁ జెందుఁగాత బహు♦భంగుల విత్తమె మాకు మేలు వి
ఖ్యాతగుణంబు లెల్లఁ దృణ♦కల్పము లోకున్ ధనంబు లేవడిన్.

క. ఏనరునకు విత్తములఁగల, దానరుఁడు పొలీమఁ డధికుఁ ♦ డార్యుఁ డతండే
ధీనిధి ధన్యుఁడు నేర్పరి, నానాగుణగణము కాంచ♦నంబున నిలుచున్.

భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి. 32, 33.

చ. కులము రసాతలస్థితిని♦ గూలిన మంచిగుణం బధోగతిం
బొలసిన శీల మద్రితట♦భూమిని జాతి విదగ్ధమైన ద్వి
ట్కులహరశౌర్యమందు బిసు♦గుల్ పడిసన్ గడు మేల్ ధనంబెకా
వలె వది లేనిచోఁ దృణల♦వంబులుగా గుణకోటు లిన్నియున్. 1264

ఉ. వాఁడె కులీనుఁ డుత్తముఁడు ♦ వాఁడె రసజ్ఞుఁడు వాఁడె యార్యుఁడున్
వాఁడె బహుశ్రుతుండు మతి♦వాఁడె గుణాఢ్యుఁడు వాఁడె వక్తయున్
వాఁడె సురూపియంచు ధన♦వంతుని నందలు నెంతు నెంతయున్
బోఁడిమిగాన సర్వగుణ♦ముల్ గనకాశ్రియభూతములుగా.

భర్తృహరిసుభాషితము, పుష్ప. తి. ప 31, 32

ధననిరసనము

గీ. జలములందు మత్స్యంబులు ♦ చదలఁ బక్షు, లామిషం బెట్లు భక్షించు♦నట్లు దివిరి
యెల్లనారయుజేరి య♦నేకవిధుల, ననుదినంబును భక్షింతు♦ నర్థవంతు.

క. అర్థము యనర్థమూలం, బర్థము మాయావిమోహ♦నావహము నరుం
డర్థార్జనదుఃఖమున న, పార్థీకృతజన్మ్మఁ డగుట ♦ పరమార్థ మిలన్. 1267

భారతము, ఆరణ్య. ఆ 1 శ్లో 27, 28.

క. ధనము కలిమియుఁ జేమియుఁ♦ గ్రాసున్నందు, నిలిపి యెత్తంగ ములు మూ♦నిర్ధనత్వ
మెక్కఁ జై దానిదిక్కు♦నెట్లు లన్న. విషము గుణదోషములఁగనం ♦ స్థితంబు.

క. ధనము గలవాఁడు మృత్యువు, ధనమున నున్నట్లు భయము ♦ ధనచిత్తమునం
ధనుకఁగ నుల్లల నుమపును, వినుశిఖిచోరాదిముఖ్య ♦ విషయాపనకున్.

క. కోపంబును లోభంబును, నేపారి మనంబు గలఁప ♦ నెప్పుడుఁ జింతా
తాపంబు నొందు సధనుం, డాపదగా కవ్విధము సు♦ఖావహ మగునే. 1270

క. ఎచ్చోటి వైన సధనుఁడు, విచ్చలవిడి నుండు లేదు ♦ వెఱు పించుకయుం
బొచ్చెపుఁ జందం బొల్లఁడు, మెచ్చరె సుర లైనఁ బలుకు♦మృదువై యుండున్.

క. లోకముచందము గనికొని, యీకాననఁగ నగుధనాదు♦ లెల్లను గాల
వ్యాకులతఁ బొందఁ గలయువి♦గా కుండమి యెటఁగి విడుపు♦గడుఁ జదు రెందున్.

క. ధనవత్త్వము దుఃఖకరం, బని కని తత్కాంక్షు విడుచు♦నతని కధనతా
జనితాత్మాధీనత్వం, బనుపమసౌఖ్యంబు సేయు♦నక్షీణముగన్.

భారతము, శాంతి. ఆ 4 పద్య 33–38.

సీ. శాల్యోదనాపూప♦సదోష్ణృతంబులు, మెసఁగ మేనునఁ గండ♦మెండు గలిగి
రక్త మాంస పరిపూ♦ర్ణత నింద్రియంబులు, పరిబల మోహాంబు లో♦ఫంబు నిగుడ
దార సుతుల యందుఁ♦ దనివి చాలకి బహు,ద్రవ్యకుందు నపేక్ష ♦ దారసిల్లు
మున్నె "యర్థాతురా♦ణాన్నగుర్వ్నబంధు" వనెడి వాక్యంబు♦తోడుఁగాగఁ

ఆ. బేదలకు బాంధవులకును ♦ బెట్టులుడిగి, పరము నాస్తికు లై జనుల్ ♦ బ్రదుకు నాస
పడి చెడుదు రంతమున జసు♦బారిఁ ద్రెళ్లి, జీవులకు దొడ్డ సంపదల్ ♦చేటుగావె.

ఆ. ధనముఁ గూర్చి నరుఁడు♦తస్కరుల్ క్షత్రియు,లపహరింతు రొకొక్క♦యనిక్పశింప
స్త్రీల నేలు వాండ్ర♦చిత్తంబు లేరీతి, బాటునో యటుంచుఁ ♦ బరితపించు.

ఆ. పేర్మి నదుమ గుండె ♦ పిక్క చెదరు లేక, యుండవచ్చుఁ బేద ♦యులుకుఁధక్కి
రమణ "గోచిపాఁత♦రాయఁడు దొంగల, మిండఁ" డనెడు మాట♦మేలు దెల్పిసి.

కుచేలోపాఖ్యానము, ఆ 6 పద్య 43, 44, 47.

ఈ. కన్నులఁ జూపు గల్గినను ♦ గాంచఁగ నీ దెదురైన వీనులన్
బన్నుగ వినిక్ష గల్గిన ద♦నన్వినఁ నీ దిఁక నోర్వ పల్కఁగా
నున్నను బల్క నీయ మఁటి♦యున్నను జేతులు మ్రొక్క నీదు సం
పన్నని గర్వ మత్తెవ్వఁడుఁ ♦ బాపెడి లేవడి యేన్ విరక్తుఁ డేన్. 1277

క. కలిమినిఁ గలిగెడు గర్వము, బలు దయ్యము దానిఁ దోల♦వలతి విరాగుం
డలుక నిడు కాప మవ్వు మను, వలగా మెడలెడమను మేల్♦యవుఁ గాదె కనక్.

భల్వ్యోక్తీయము, భీఁబ. ఆ 3. పద్య 15, 16.

• కామరోగాది ము♦ష్క-శత్రు వర్గ ప్ర,తాప ప్రధాన సా♦ధనము ధనము
జన్మ పరంపరా♦సంపాదితా నేక, ఘన కర్మ జాల వ♦ర్ధనము ధనము
వైనత్య సంప్రాప్తి♦కారణ వైరాగ్య, ధర్మమా ర్గావరో♦ధనము ధనము
సక లావ గుణ పుంజ♦సంశ్ర యాశా ధూప,కారణ నిగళ బం♦ధనము ధనము

• గలిగి గర్వంబు దొట్టి దుఃఖంబు మదికిఁ, జెనుచు నజ్ఞాన పావకేం♦ధనము ధనము
స్వప్న లబ్ధ పదార్థంబు♦ చందమునను, దలఁచి చూడంగ పట్టి దం♦ధనము ధనము.

కవిరాజమనోరంజనము ఆ 1.

తే. లజ్జకుఁ బాపు శీలముఁ గు♦లంబు వడి న్విడిపించు సూన్నతం
బుజ్జనసేయుఁ జేయ మొగ♦మోటమిఁ దూలుచుఁ బాతకంబులన్
మజ్జన మార్చునార్చు నభి♦మానము రోఁతల కియ్యకొల్పునీ
ముజ్జగమైనఁ ద్రిప్పుఁ దుది♦ముట్టము దా ధనకాంక్ష యేరికిన్. 1279

కవికర్ణరసాయనము, ఆ 5 ప 121.

తే. నెమ్మేనితిమిరంబు♦ నేత్రగోళంబుల, పర కర్ణపుటముల♦ ప్రత్తి నోరి
వాకట్టుమందు గ♦ర్వలతాలవాలంబు, వినయకృత్యంబుల♦ వేగువిత్తు
కరుణారసంబు తె♦క్కలికాఁడు మది చొక్కఁ, పాతకంబులపాలి♦పట్టుగొమ్మ
మొగమాట కుడుగని♦పగ రాజసంబుల, యిక్కువ గురుసేవ♦కెదురుచూకఁ
గీ. పయమవర్తన కునికి లో♦భంబు మెంకి, బాంధవస్నేహసిందూర♦పాలకంబు
కలశపాథోధిపుత్రికేఁ♦గంటిచూడిఁ, గానిరాజుల నేరమి♦ కాచుసువ్వె.

రాజశేఖరచరిత్రము, ఆ 2 ప 21.

క. ధనమున రిపుషడ్వర్గము, జనియించును గర్వ మెచ్చు♦ సద్బుద్ధి చెడున్
ఘనరాజవోరభయములు, ననిశము ఘటియించుఁ ప్రాణ♦హానియుఁ గల్గున్.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 4 పే 95.

దారిద్ర్యము

క. కులసతి రోయును చుట్టం,బులు వాయుదు రొరులు గష్ట♦పుంబలుకుల ని
మ్మల వాడఁ దొడఁగుచుందురు, కలియుగమున ద్రవ్యహీనుఁ♦గలకాలంబున్.
క. మృతిఁజెందిన జనునైనను, హితులెల్లను డాయుదురు మ♦హిస్థలి లోనన్
మతిఁ దలఁపఁ బేదఁ జేతము, బతిమాలిన నైన సఖులు♦ బంధులు నెపుడున్. 1283
సీ. వఱలు దారిద్ర్యంబు♦వలన సిగ్గు జనించు, సిగ్గున సత్యంబు♦ బిడియ మవును
సత్యహీనుఁడు తిర్య♦స్కారదూషితుఁ డగుచు, బరిభవయు క్తి నన్నేరఁడు బెగడు

బెగడిన వాఁడు నెవ్వగలచే దురటిల్లు, నధిక మోహితు బుద్ధి యుడుగి పోవు
బుద్ధిహీనుండైనఁ బొడవడంగును వేగ, పొడ వడంగినఁ గీర్తి యుడుగు ధాత్రి
గీ. నల్లు గావు నిర్ధనుండైనవాఁడు, బహువిధంబుల నీచెప్పుఁబడినయట్టి
యాపదల కెల్ల మూలమై యార్తిఁ బొందు, నెవ్విధంబునఁనతఁడెన్న నీఁడుగాఁ.

పంచతంత్రము, మూ. వా. ఆ 2 పద్య 104, 116.

క. ధనహీనుఁ డధముఁ డల్పుఁడు, ధనహీనుఁడ మూఢుఁ డప్రధానుఁడు ధర న
ద్ధనహీనుఁడు తలపెట్టిన, ఫని గ్రీష్మసరిజ్జలంబు పగిది నడంగున్. 128

పంచతంత్రము, వేంక. ఆ 3.

సీ. కులమహీరుహమహా కూర్చికుఠారంబు, కోపాగ్ని వృద్ధిక ద్వోరనాడి
సంసారసుఖశైల శతకోటిపతనంబు, దేహవ్యథాలతా దోహదంబు
శశిముఖీదృక్పాత సంగోధిజంబీర, ఫలరసం బతిధైర్య భర్మకపము
ప్రతిభాంబుహృద్దీర్ఘి పవనంబు నిజవధూ,రచితనిందాపార నిచయఘనము
గీ. సంతతాహారిసంపాది సంభ్రమప్రయత్న విఘ్ననమతను ఘోర్తిదాయి
యమితఘృతాశ్రయస్థాన మైన కడంగు, భూరిదారిద్ర్యదోషంబు పొడలెనపుడు

హంసవింశతి, ఆ 2 ప 150.

సీ. రూపింపనిర్మల గోపంబు లెడలించు, రక్తమాంసములభో రము లడంచు
నుద్యోగములకునై యూహఁ జేరఁగనీదు, మగల కింతులకును బగలు సేయు
బహుళంబులైన లోభంబు లుత్పాదించు, సూన్యతవాక్యంబుఁ జూటివుచ్చు
జాల దురాశావిచారంబుఁ గల్పించు, మానంబు చెడ బతిమాలిపించు
గీ. నసద్మశానందవనమున కగ్నికీల, యతిశయాక్రాంతచింతావిహారణభూమి
భూరిదుఃఖములకు నెల్లఁబుట్టినిల్లు, ప్రజలకును లేమికంటెఁ బాపంబు గలదె.

కుచేలోపాఖ్యానము, ఆ 1 పద్య 50.

లక్షణకాంక్షలు

సీ. నిత్యసత్యులు శౌచనిరతులు గురుభక్తు, లప్రమత్తులు దక్షులమలమతులు
సత్కర్మపరులు విజ్ఞానముఁ దపము దానము బ్రహ్మచర్యంబు శమముఁ గల్గు
వారలు శ్రీతినాపసియించునిక్కలు క్రూరు, నాస్తికుఁ గృతఘ్ననిఁ గుబుద్ధి
వర్జింతు నెంగిలిగర్హించి యిలువడ్డి, ఘటశుద్ధి గలిగినకాంతలందు
గీ. నిత్తి వల్లభప్రతికూల నిర్ఘృణాత్మ, సవ్యచుందిరగామిని సక్తవిద్ర
ద్వైషమానినిఁ దొఱఁగుము జ్ఞానితటాకతరుషండపుష్పవాటముల నిలుతు. 12

సీ. పురుషునిపదములఁ♦బొంది యిందిర శుభ,మందిరస్థితి కటి♦మండలమున
నుండి మాణిక్యవ♦స్తోస్నతత్వము గుహ్యమునఁ జెంది భార్యాపది♦మోదలీల
క్రోడాంగమున నెల♦కొని సుతబహుళ్ధి, హృదయంబునొంది య♦భీష్టసిద్ధి
గళమునవసియించి ♦ కంతభూషణలబ్ధి,వదనాబ్జమున నిల్చి ♦ మృదుతరాస్న
గీ. మంజువాక్యకవిత్వస♦మగ్రకాంతి మహిమ గలుగంగఁజేయుఁ దా♦మస్తకమున
కరిగనేని రయంబున ♦ నతని విడిచి, యతిముదంబున నన్యుని ♦ నాశ్రయించు.

మార్కండేయపురాణము, ఆ 2 ప 286, 288.

ఉ. తాలిమిఁగల్గి తాఁ బరుల♦దైన్యము నాపుచు శాంతిఁగల్గి సం
క్షాళితచిత్తుఁడయ్యుఁ దగ ♦ సాహసకార్యము సేయ మైకొనం
జాలి పరోపకారియయి ♦ సంపద కుబ్బనియాతఁ డెప్పుడున్ 1292
శ్రీలలనాకటాక్షసర♦సీరుహధాముఁడు మంత్రిశేఖరా.

చారుచర్య, ప 67.

సీ. కలిమి దాఁపక మైత్ర♦కంబుఁ జేసినవాఁడు, పుణ్యతీర్థము లాడఁ♦బోవువాఁడు
వితరణశీలుండు ♦ వినయంబు గలవాఁడు, పరకాంతలకు నాస♦పడనివాఁడు
శూరత మెఱిసి ప్ర♦స్తుతికి నోర్వనివాఁడు, సత్యశౌచంబులు ♦ సల్పువాఁడు
బాంధవపితృమాత్ర♦భక్తి జెందినవాఁడు, కిల్బిషంబులకు శం♦కించువాఁడు
గీ. సప్తసంతానవిఖ్యాతి♦జరగువాఁడు, నిఖిలభూతదయాసక్తి ♦ నెగడువాఁడు
మేలు మఱువనివాఁడు ల♦క్ష్మికిఁ బ్రియుండు, వానియొద్దనె హరియును♦వదలకుండు

జైమినిభారతము, ఆ 8 పద్య 40.

లక్ష్మీకటాక్షాలు

క. వ్యవసాయరహితు సాహస, వివర్జితుని నుచితయత్న ♦ విముఖుని నలసున్
దివిరి సిరి గవయ నొల్లదు, యువతీరత్నంబు వృద్ధు♦నొల్లనిభంగిన్. చారుచర్య,ప65.

ఉ. జూదరి దుష్ట దుర్వ్యసనుఁ ♦ జోరుని సజ్జనదూషకున్ మృషా
వాదిఁ గృపావిహీను గృహ♦పరివిఘాతకు లోభి సంతత
స్వోదరపూరకున్ బిశున♦నుద్ధతునిం బెడఁబాయు లక్ష్మి వే
దాదిసమస్తవిద్యలు ప♦రాస్న పరాఙ్ముణుఁ బాయుఁకైవడిన్. 1294

క. వ్యతిపాతయోగమున,వైధృతి సంక్రాంతులను బర్వదినములఁ దీర్థ
వ్రతచర్యలఁ బైత్యకము,ల నతివలఁ జూచించువాఁడు ♦ నర్హుఁడు సిరికిన్. 1295

జైమినిభారతము, ఆ 8 పద్య 40, 44.

సీ. కుటిలులు పిశునులు ♦ గురుభక్తిశూన్యులు, కరుణాపరహితులు ♦ పరధనపర
దారాభిలాషులు ♦ ధర్మహీనులు కృతఘ్నులు దరిద్రులు నిత్య♦కలుషమతులు
కలహప్రియులు హరి♦కథలనువినఁట్టి, వారు నిజాన్వయ♦చూరులైన
ఖిలులు కామాంధపం♦గులు బధిరులు నాత్మనుటి జేసుకొనువారు ♦ సతతముపర
గీ. నిందఁ జేయుచు నున్నట్టి ♦ నీతిబాహ్యు, లాత్మజాయావిదూరు లా♦త్మగ్లానకుఁ
బరఫలవిఘాతకులు లోభ♦పరులు నీదు, కంటఁబడనట్టివార లో ♦ కమలపాణి.

భార్గవపురాణము, ఆ 4.

ఆయుర్వృద్ధిక్షయకారణములు

గీ. తుమయుసత్యంబుఁగృపయు శౌచమునుగురుల, వలనభక్తియునాయువుపొలుపునిచ్చు
నలుకబొంకుక్రూరతశుచి♦తాపగమము, గురువిరోధమాయువుఁగడుఁ♦గుందఁజేయు.
గీ. తపమునను బ్రహ్మచర్యవ్ర♦తమున హితమి, తాశనమున రసాయనా♦భ్యాసమునను
బెరుఁగునాయువాక్రియలసైపరుఁడుప్రీతి, గలుగుటయుఁబూర్వభవకృతకర్మఫలము.
క. తనలావున కధికమయినఁ, పనిసేయు టయుక్తమును న♦పథ్యమునగుభో
జనములు హరించు నాయువు, వనిత యవియుఁ బూర్వకర్మ♦వశతన కలుగున్.
ఆ. సుకృతు లమరలోక♦సుచిరవాసులు నిట, దిగి చిరాయువులును ♦ నగుదు రితరు
లతిచిరముగ నరక♦గతు లయి తుది నాయు, వల్ప మగుమనుష్య♦లగుట గలుగు.

భారతము, ఆను. ఆ 5 పద్య 130, 34.

ఆ. ఆవులింత నోర♦నాఁచి ముక్కు–నఁబుచ్చి, వెలయఁ దుమ్మి నట్లి ♦ వీడుకొలిపి
చరమధాతురతకు ♦ సమ్మతి నొసరించు, సజ్జనుండు వర్ష♦శతము బ్రదుకు. 1301

చారుచర్య, ప 63.

అనావృష్టి

సీ. ఏకొండ చూచిన ♦ నెరగలివడిఁ బర్వి, పొగలేనియనలంబు ♦ లెగయుచుండ
నేచెట్టు చూచిన ♦ నెలమిఁ బచ్చనియాకు, వెదుక మందునకైనఁ ♦ జిదుమలేక
యేనది చూచిన ♦ నెల్లెడజలమింక, విసరెడిగాలితో ♦ నిసుముచల్ల
నేదిక్కు చూచిన ♦ నెండమావులపజ్జ, మృగములుఁ జలమంచుఁ♦దగిలి పఱవ
గీ. సలిలతత్వంబు వనరుహా♦సనుఁడు మాన్పఁ, బోలునో కాక యింతలోఁ♦బొడవడంగ
ననఁగ సకలజంతుభయావ♦హంబుగాఁగ, దూషితముగ నవావృష్టి♦దోష మయ్యె.

పంచతంత్రము, నారా. సంధి. ప 78.

సీ. ఒండొంటితోఁ గాలి♦నొసరి గాజక మండి, భూతిగాసులరీతిఁ ♦ బోల్చె వసము
లిట్టింకు లింకి బీ♦రెండచిచ్వేటికల్, గాతంబులై తటా♦కములు బలసె
తాళపరిమాణభే♦దము లైన, బొడిజొడి, యిసుకదిక్కు-ల నదు♦లెల్ల నింకె
కాఁగినయట్టి మం♦గళము కైవడి, సహ్య, విరహితధరణిగా ♦ విరులు గప్పె
గీ. విత్తన మొదలుకూరూరు ♦ వెదకకేనేని, కుడ్యములుకాని మనుజసం♦కులముమాని
దోషమున రా జనావృష్టి♦దోషమేమి,సేయ నేరదు తాఁ బ్రజే♦శించె నేని.

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 4.

క్రౌ మము

క. రోషముతో నిజసహిమో, చ్ఛ్మేషము చూపంగ వలసి ♦ మీనంబునకున్
బూషాత్మజుండు వచ్చిన, దోషంబునఁజేసి కలివు♦కోడనె రాగన్. 1304

లయవిభాతి. విసరెఁ బెనుగాడుపులు ♦ మసలె జలదాగమము
పసిమి చెడె సస్యములు ♦ కసవుఁ దిన లేమిం
బసరములు వట్టి నడు ♦ లిసుకలునుఁ జిప్పలును
మిసమిసమనన్ వికృతి♦రసగరిమ నించెన్
వసుమతి పడన్దివిసెఁ ♦ గుసుమఫలపల్లవముల
పస చటిగె భూరుహము ♦ లుసుపడిగఁ బ్రాణి
పరిసరములు నొండొకటి ♦ మెసఁగఁదొడఁగెన్ గలివు
గసిమసఁగె విశ్వమున ♦ వెస లయవిభాతిన్. 1305

సీ. మిగులభీకరవృత్తి ♦ మిన్నుముట్టి ధూమ, కేతువె బిరుదుఁ దె♦క్కెంబు గాఁగ
నోరంతప్రొద్దును ♦ హోరని విసుమఁ, గరలుకరుపలి న♦కీబు గాఁగ
చెట్టుచేపలు గారు ♦ చిచ్చునఁ గమకిన, నున్నని గిరులె యే♦నుఁగులు గాఁగ
నిప్పులు గ్రిక్కు-చు ♦ నెప్పుడుఁ గాయుని,బ్బరపు టెండలె ప్రతా♦పంబు గాఁగ
గీ. అనశనప్రాప్తి మృతమునఁ♦బ్యక్రతాన, మాంసభక్షణదృప్తగో♦మాయుకాక
ఘూకబహుజంతువులు బంట్లు♦గుంపు గాఁగ, రాజసంబున దుర్భిక్షు♦రాజు మెఱిసె.

వరాహపురాణము, నం. మ. ఆ 10 ప 27_30.

సీ. చనుదెంచె శని మిన్న♦మునకుఁ దద్వర్ష్మన, ధూమ, కేతువు దోఁచె జీ♦మూతడంబ
రం బేచె మధ్యది♦నంబుల కేపాడి, చినికెఁ దుషారంబు♦ దినదినంబు
రాత్రుల మిన్న ని♦ర్మలభావమును బొ♦ల్చిదె, పెల్లయెండఁ గాసె గ♦ర్వ్యలి దోరంగె
వర్ష గర్భము కడ♦కకపోయె విదిక్కులఁ, గుముదాక్షకారణకోమ్మ దటిగ
గీ. కన్య చిన్నిన దయ్యె మ♦ఖాపరిహేళ;కాలమున నేలుసదయ్యె న♦ఖండగర్జ

లెసఁగ జముడెసఁ దొలకరి♦నేమి సెప్ప, నెల్లజనముల మనములు ♦ దల్లడిల్ల.
గీ. గునుకు లూదర్ల బరపటల్ ♦ గోళ్లగుండు, లల్లిబియ్యంబు వెదురుబి♦య్యంబు గొట్టె
చెట్లు నించెట్లు తుంగ ము♦స్తియల నీఁత, గుంజు మొవలుగఁదివదొర♦కొనియెజనము
ఉ. తోలును సెమ్మలు నిమ్మగిని ♦ ద్రోసినఁ దొంబదిచోట్లఁ గూలువా
రాలని బిడ్డల నిడిచి ♦ యాఁకటిచిచ్చున వెచ్చ పోవువా
రేలిక బంటువాసియొక ♦ యించుక లేకఁ గృశించువారు నై
తూలె జనంబు మానశశి♦దోషము దాఁకి నిరస్తసస్యమై. 1309
క. నవయుచు నుండియు నొక్కొక, దివసంబున నశన మబ్బఁ దినిదగమిగులన్
భువి నొరగి లేవ నోపక, శివశివజనకోటి విడుచు ♦ జీవానిలముల్.
క. కఱు వంతఁతకు నొత్తఁగఁ, గరవెరుకతినంగనోపఁ ♦ గలుగకమనుజుల్
సురసుర ప్రుక్కిరి కొందలు, పరదేశంబులకుఁ జనిరి ♦ బ్రితుకులకొఱకున్. 1311
కాళహస్తిమాహాత్మ్యము, ఆ 3 పద్య 149, 151, 153, 154, 155.

శుభశకునములు

తే. సీతకప్పుడు మంగళ♦చిహ్నలొదవె, నెడమదెసఁ జన్నఁగన్నన♦దొడయుభుజము
మొగినదరఁజొచ్చెరాహువి♦ముక్తఁడైన, చందురిగతివెల్లు మనుముఖ♦చంద్రుఁడొప్పె.
రామాయణము, సుంద. ప 261.

సీ. గంధవాహుఁడు మంద♦గతి ననుకూలుఁ డై, వీచె నల్దిక్కులు ♦ విశద మయ్యె
నఖిలలోకంబులు ♦ నానందమునుబొందెఁ, దుములమై దేవదుం♦దుభులు మ్రోసెఁ
గర మొప్ప జలధుల ♦ కలఁక లడంగెను, మించినగతిఁ బ్రభ♦హించె నదులు
గంధర్వకిన్నర♦గానముల్ వీతెంచె, నప్సరోజనములా♦స్యములు సెలఁగె
గీ. సురలు గురియించి రందంద ♦ విరులవాన, మునిజనంబులు సంతోష♦మునఁ జెలంగి
వినుతు లొనరించి రవ్వేళ♦విశ్వ మెల్లఁ, బరమమంగళ మై యొప్పె♦భవ్యచరిత.
భాగవతము, స్క్రం. 4 పద్య 29.

సీ. నగరు వెల్లఁగ నెప్పుఁ♦గువాయసము వీర్చెఁ, గదలి దక్షిణమున ♦ గొళ్ళి పలికెఁ
బూర్ణకుంభయుగంబు♦ పొడకట్టె ముందట, నిద్దలు బ్రాహ్మణు ♦ లెదిరిరెదుట
సకలిగించె నుత్తమా♦శ్వము సమీపంబున, వైనతేయుఁడు కేక♦వైచి యాడెఁ
గుడినుండి యలపాల♦ యెడమకుఁ జన్నుదెంచె, వలయొక్కఁ జూపుచు♦మెలఁగెఁజనుకు
గీ. ప్రజ్వరిల్లుచుఁ గనుపట్టెఁ ♦ బావకుండు, దధి ఫలంబులు సుమములు ♦ దారసిల్లె
ఘనుచునను మవనిపెనుపెంట♦నధిపునకును, హితవుమీఱుంగ నిజరాజపురిలో♦హితుఁడుదెలిపె.
మత్స్యచక్రవర్తి చరిత్రము, ఆ 6 పద్య 83.

ఉ. వేదనాదముతోడ ♦ విపంచియుగ్మము నిచ్చె, మటినిచ్చెఁ బూర్ణకుఁ♦భవ్యాయంబు
పాలకుండలును ద♦ర్పణమును గనుపించెఁ, గన్యకయూభిము♦ఖ్యముగ నిచ్చెఁ
బువ్వుదండలుఫల♦ములు నెదుటఁ జెలంగె, శంఖభేరీఘన♦స్వనము ద్రోసె
వృషభఘంటాకమద♦ద్విరదరావము మించె, దీప్యమానాగ్ని ప♦ర్తుల్లె దిశల

గీ. దివ్యధవళాతపత్రముల్ ♦ దీప్తిఁదోచెఁ, జీరువను దీర్చెఁ బాలతో♦ క్షేసుకారి
యిట్టికళ్యాణశకునంబు♦లెన్నియేని, సుకరముగ నయ్యె శోభ♦సూచకములు. 1315
నాగరఖండము, ఆ 5 పద్య 97 సంపుట 2.

గీ. కాకి కట్టినెఁ దోడనె ♦ గాళి పలికెఁ, బొలిచె నట్టింటఁ గుమ్మరి♦పుర్వ మెలఁగి
యిన్నియునుగల్లగాకుండ♦నేఁగుదెంచె,హృదయనాయకుఁడో మన్న♦యిదియెచాటు.
శుకసప్తతి, ఆ 2.

ఆ. భూసురద్వయంబు ♦ పువ్వముల్ ఫలములు, మాంసఖండమును♦ సుధుఘటంబు
నెదుటఁ బేర్చె వాజి♦హాపారవంబులు,ద్దతిఁ దనర్చెఁ బక్షి♦గతులు దీర్చె.
నృసింహవిలాసము, ఆ 3.

సీ. మును క్షేమకారి యూ♦డినపాలకుడినుండి, యెడమకే తెంచినఁ ♦ గుడిభుజ మద
రిన వాయసంబు దీ♦ర్చిన పైఁడికంటె వే,కలయఁ బలికినబం♦గారుకలశ
మెదురైనఁ గుడిపలు♦ ♦ వెనసినగాడిద, లెలుఁగిడ వేశ్యల ♦ నెలమిఁ గన్న
కలకలదక్షిణ ♦ గాళి పల్కిన మేఁక, జల్లనిగాడ్పువి♦సరినఁ గవగ

గీ. బ్రాహ్మణు లెదిర్చినను ఘంట♦రవళి వినిన, నైదువలుపాటఁబాడిన ♦ నశ్వహేష
వినఁబడినఁ బండ్లుగానవ♦చ్చినవిమొదలు, మేలుశకునంబు లెటేఁగి య♦వ్వేళలందు.
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 761.

సీ. హార్మ్యంబు వెడల వా♦యసము చేరువఁ దీర్చి, వృషభం బెదుర ఱంకె♦వేసి నిలిచె
వాడలో శునకంబు♦వచ్చెను దక్షిణాం,బుద పూర్ణప్రభంబు ♦ లెదుటపడియె
గవనివెల్పటబెరి♦కయుఁ బోతుపల్కగొనె, వలఅక్కసూపెఁ జే♦వలతిఁ జెమరు
పరువు నేలనువచ్చెఁ ♦ బాలపయ్యెదవలిక, కుడినుండి యెడమకు ♦ నడిచె నక్క

గీ. నీవు వేఁటకు విచ్చేయు♦నెడ నృపాల,పంబి పెండ్లికి నగుశకు♦నంబు లయ్యె
నేఁడు గొల్లలమాట మ♦న్నించి నిలిచి, క్షుణ్ణయ కరుగుట మిక్కి♦లిమేలు చేపు.
శకుంతలాపరిణయము, ఆ 1.

గీ. పురుషులకుఁ గుడిపార్శ్వంబుపాలఁతులకును, వామపార్శ్వంబునదఁ♦వారికొలఁది
శుభము చేకూరుననిబు♦ధోక్తి లెలమిఁ, గలవు గావున శుభముగాఁ♦గలదు నీకు.
కుబ్జాకృష్ణవిలాసము, ఆ 3.

సీ. సకలదిక్కు-లను బ్రి♦సన్నతఁ గాన్పించెఁ, జలువనెత్తావిగా♦మ్వులు చరించెఁ
గుసుమవర్ష ంబు లో♦కుల కద్భుతము చేసె, శుభలీల దివ్యదుం♦దుభులు మ్రోసె
సర్వామయలజయ♦శబ్దముల్ విలసిల్లెఁ, బరఁగఁ ద్రేతాగ్నులు ♦ ప్రజ్వరిల్లెఁ
బరమసాధుజనంబు ♦ భావంబు లుప్పొంగెఁ, గలుషచారిత్రుల♦ బలిమి గుంగ
గీ. శౌర్యగాంభీర్యధైర్యసౌ♦జన్యనీతి, సత్యకీర్తిప్రతాపాది ♦ సకలసుగుణ
పుంజరంజిష్ణుభూ♦భువనుఁ డగుచు, నిమ్మహారాజవరుఁ డుద♦యించునపుడు

సీ, గంధవాహములు సు♦గంధంబు వెదజల్లె, గుభులున దేవదుం♦దుభులు మొఱసెఁ
గుసుమవర్ష ంబులు ♦ గురిసె మేఘుంబులు, దిక్కు-లు మిక్కి-లి ♦ తెలివి నొందె
రంభాదిసురవధూ♦రత్నంబు లాడిరి, పాడిరి గంధర్వ ♦ పద్మముఖులు
విమలనిర్ఝరముల ♦ విలసిల్లె నమ లెల్ల, నబ్జమిత్రోదిగ్ర♦హంబులలరె
గీ. సురలు నిర్భరసంతోష♦భరితు లైరి, మౌనిహృదయంబు లానంద♦మయము లయ్యె
సౌఖ్య మొదవెఁ జరాచర♦జంతుతతికి, శైలకన్యావతార వా♦సరమునందు.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 1 ప 94.

సీ. దివిపిక్క-టిలమ్రోయు ♦ దివ్యదుందుభులసం, రావంబు లభ్ర♦ర్జలుగాఁగ
నటియించు నప్సరఃి ♦ గుటికాలకలమేని, మెఱుఁగులు తొ♦లుకరి♦ మెఱుఁగులుగను
దిలకించువైమాని♦కులచిత్రభూషణాం,బరకాంతి యింద్రచా♦పంబుగాఁగ
మలయాచలాయాత ♦ సుందమారుతములు, తతసితవాతపో♦తములుగాఁగ
గీ. జనముదక్రుప్రవాహము♦ల్సందడింప, మునిజనానందకందము♦ల్మ్లేలకత్త
రావణగ్రీష్మతప్తధ♦రాతలంబు, శ్రైష్యమిందంగఁ బుష్పవ♦ర్షములు గురిసె 1823

దశావతారచరిత్ర, ఆ 7.

క. బలిపిండమునఁ బలలమ్ము, ఫలములు తేనెయును నెయ్యి ♦ పాలనుగొనుచున్
వలకొని చనియెడు కాకము, ఫలియించును మనుజతతికి ♦ భయదము లోనన్.

కనకమంత్రివిజయము.

క. పంచమహావాద్యంబులు, మించిన భేరీధ్వనులును ♦ మెఱుపడిశబ్దం
బంచితశుభవాక్యములా,లించిన శుభశకునములగు ♦ శిఖినరసింహా.

క. ఫలములు గాయలుబువ్వులు, వెల్లయి తియుఁ గన్నెపడుచు ♦ విపరీద్వయమున్
దెలుపన్నము పాయసమును, జెలువొప్పగుశుభశకునములగు ♦ శిఖినరసింహా.

క. వీడుగు గట్టియు బీన్నుగ్, మానుగ బసనేర్వరుండ్ ♦ మతిపాల్వెగుగన్
సేనయు గొప్పగు మంటయు,శ్రీనాథా శుభశకునలినియు ♦ శిఖినరసింహా. 1827

క. నిండ్రిక్కడవలు రెండున్, మెండుగ గోజీలుమున్ ♦ మించినకావి

శ్మండనె గాజులసెట్టియు చెండునుమటిదోషములను ♦ శిఖినరసింహా. 1328

శిఖినరసింహశతకము, ప 4-7.

దుశ్శకునములు

వే. వేఁకనిబండివానికిని ♦ విప్రునికిం బతికిన్ వివాడికిన్
వ్రేఁకనిమేపువానికిని ♦ వృద్ధునకుం గడుఁ జిన్నబిడ్డకున్
వ్రేఁకటియాఁడుమానిసికి ♦ వేఁదుఱువానికిఁ దెవ్వగొంటుకుం
దేఁకువతోఁ దొలంగునది ♦ తెల్లముగా నెదురేఁగుదెంచినన్.

విజ్ఞానేశ్వరము, పాఠ్యము. ప 16.

ఉ. ఎచట కేఁగెదవని ♦ యెవ్వరు నడుగక, తంబళిబాపఁడు ♦ తారసిలక
తుమ్మెడుపులినక్క ♦ తోడువచ్చెదనను, పలుకులు వీనులఁ ♦ బడకపిల్లి
యడ్డంబుగాకను ♦ గొడ్డురా లెదుటను, నిలువక జాగిలం ♦ బలుకు డిడక
పాలవెన్నకుఁబోక ♦ పక్కపై రొప్పక, పొనుకుబడినయగ్ని ♦ బొగ్గులు దిస
మొల నరుపరపుమైలచీ♦రలును దూది, కసవు తొండయు గుడ్డిమూ♦కటిచిలువ
విభవ కుండేలు పొగవొంటి ♦ పిచ్చిగుంటు,నూనెతలవానియెదురుగాఁ♦గానఁబడక.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 760.

ఉ. తక్రంబు తృణమును ♦ తైలంబు తేనెయు, నుమ్ముకయు సర్పంబు♦నుప్పు నిప్పు
ప్రత్తియు చర్మమున్ ♦ పంకంబు గుడమును, కట్టెమోపులు రిక్త♦కడవ పిల్లి
పొల్లును యెఱ్ఱని ♦ పువ్వులు తడికోక, యెముకలు రక్తంబు ♦ యెనుముతుమ్మి
జడలవాడును దేహ♦జాడ్యుండు పతితుండు, నతిక్రుద్ధుండును ముందు♦లమ్మివాఁడు
గి. బోడితలవాఁడు శత్రుండు ♦ పేడివాఁడు, విడినతలవాఁడు దిసమొల♦వెట్టివాఁడు
కలహకారుండు యెదుటను ♦ గానఁబడినఁ,బయినముడుగుట యుక్తంబు♦పార్వతీశ.
ఉ. ఒకనాఁడు తుమ్మి కుడుగుట, శకునమ్మున మూడునాళ్లు ♦ సర్పంబునకున్
బ్రికటంబుగ నారునెలలు, సకలము కుడుగంగవలయు ♦ శశకముఁజూడన్. 1332

కసవమంత్రివిజయము.

ఉ. పోవద్దన బోసేయన, నేవచ్చెదనన్న నేడ♦కేగెదవన్నన్
బోవంగని చెరగొడిసిన, జీవములకుహానియుండ్రు ♦ శిఖినరసింహా.
ఉ. వినునూతక మగుసతివెల్లనిజడతెల్ల క్రొత్తకడవ ♦ విధవాసతియున్
బెనుగాలిధూళియెడనెడ, జనులకుబయనంబుతగదు ♦ శిఖినరసింహా. (?)
ఉ. బాపండొక్కడు కట్టెల, మోపును మోయ్యేటియు మెండు ♦ యొనసినపొగసరి.

తాపము జగడముకలిగిన, శ్రీపతి సైనంబు దగదు ♦ శిఖినరసింహా.

క. తలపట్టుబెట్టుతలయును, దలనూనెయు నెఱ్ఱిజడల♦తల విరిదలయున్
నిలగని పయునముబోయినఁ, జెలువము నెడబాసిచనును ♦ శిఖినఁ సింహా. 138

శిఖినరసింహశతకము, ప 8-11.

మహోత్పాతములు

మ. కులశైలంబులు గ్రక్కదం గదలె ది♦క్కుల్ ప్రయ్య లయ్యెన్ మహీ
వలయం బంతయు జిఱ్ఱునం దిరిగె దే♦వవ్రాతముల్ సాధ్వసా
కులతం బొందెఁ బయోధు లన్నియును సం♦క్షోభించె సప్తాశ్వస
ప్తులు బిట్టుల్కి రథంబు నల్ దెసలకుం♦బో వీడ్చె నుద్భ్రాంతివైన్.

భారతము, ఆర. ఆ 5 పద్య 208.

క. ఊర్వీవలయము వడఁకెను, బర్వము గాకయును రా♦హుభానునిఁ బట్టెం
బర్వతము లురలె వఱిశిలు, సర్వదిశల నటిచె నభము♦శర్కర గురిసెన్.

భారతము, శల్య. ఆ 2 ప 240.

సీ. చిలుకలు గూబల♦ యొలుఁగులచందంబు, దోఁపంగ నటిచు రా♦త్రులను దివము
లందును నక్కల♦యట్లు మోఁకలు గూయు, మొదవుపిండునకు గా♦డిదలు వుట్టు
ముంగుల కుదయించు ♦ మూషికంబులు గుక్క, లెల్లను బిల్లుల♦నీను బలుఁడు
హరియును దక్కఁగ ♦ యాదవనివహంబు, బ్రాహ్మణప్రతతికి ♦ బాధసేయు
గీ. గురుల కవమాన మొనరించుఁ ♦ దిరుగు లజ్జ, విడిచియభిలాషములవెంట♦విభులపంప్ర
సేయ కున్మార్గములఁ దమ♦చిత్తములకు, వచ్చినట్లు వర్తింతురు ♦ వనిత లధిప.

క. అనలములు హోమకాలంబున నానాభూతవర్ణ♦ములతోడ శిఖల్
మనుజేశ్వర వామావ, ర్తన మొందఁగ నుగ్రగంధ♦రౌద్రంబు లగున్.

క. విను కూడగూర పాకము, గనుఁగొని ప్రాయి వాపి డింపఁ♦గానప్పుడ సం
జనితము లై ప్రవ్వులు గల, గొన మిటమిట మెదలు నందుఁ ♦ గురుకులముఖ్యా.

భారతము, మౌస. ఆ 1 పద్య 18-21.

సీ. జంతువు లొండొండు ♦ జాతుల నీనుట, పెల్లుగర్జిల్లుచుఁ ♦ బెనుమెయిళ్లు
నెత్తురుగురియుట ♦ నిష్ఠురంబుగ శారి, కలుగొదసేయుట♦గములుగట్టి
నక్కలు నెలవుల ♦ నగరవీథులఁ బట్టి,పగలు వాపోవుట ♦ బలులు గాకు
ల్గంట్టుకొండుట గూబ♦లంతఃపురంబులు, సొచ్చుట సేనలు ♦ సొంపువడుట 1342
గీ. కలిగియున్నది మటియుఁ♦గ్మలి యొకర్తు, శాతదంష్ట్రిలు బభ్రుకే♦శములుఁ గృష్ణ

దేహమును నట్టహాసప్రదీప్తముఖము,నగుచు లంకలోఁ దిరిగెడుఁనట్లుచోఁచు.

భాస్కరరామాయణము, యుద్ధ. పద్య 423.

మ. వసుధామండలి సంచలించెఁ గలయన్వారాశి ఘూర్ణిల్లె నా
కస మెల్లం బొరిఁ గప్పెఁ జీకటులు దిక్చక్రంబు గంపించె న
శ్వాసమూహంబులు మ్రొగ్గె మత్తకరటిప్రాతంబు దూలెన్ రథా
త్తసమస్తాంగము భగ్నమై పడియె నుఁతాత్ప్రవేశంబుగన్. 1844

మ. కురిసె న్నెత్తురువాన వేఁఘుగణముల్ ♦ క్రూరాశనిస్తోమముల్
దొరఁగె న్మజ్జన జంబుకవ్రజములుం ♦ దోడ్తోన వాపోయె ని
ష్ఠురభంగిం బడియెన్మహోల్కలుపరి♦క్షోభంబుగా గాలియుం
బరుషప్రక్రియ వీచె శర్కరిలమై ♦ పర్యంతచేశంబునన్.

భాస్కరరామాయణము, యుద్ధ ప 1484, 1485.

క. మార్జాలంబులుచెలఁగుచు, గర్జించెను గొబలనుండి ♦ కంపించె బహు
స్ఫూర్జితనినదముతోధర, వర్జితపర్వుఁడయి రాహు ♦ వడిఁ బట్టె రవిన్

గీ. విడువకెప్పుడుపైనుగాలి ♦ వీవఁదొడఁగెఁ,దోఁచెదక్షిణదిక్కున ♦ ధూమకేతు
వసురకన్యలుపూజింప ♦ నరుఁగుతోడ, నున్నతంబైనరచ్చమా♦నొఱిగికెడసె

గీ. కృత్తికలయందు వక్రించి♦కీడునూహె, మంగళుండు దివాకర♦మండలంబు
వ్రచ్చికొనెఁ జుక్క వడి దెమ్మెల్ల♦వారిఁగలఁచెఁ, గూరిరనిర్ఘాతపాతంబు♦గుండెదిగులు

గీ. రచ్చమ్రాకులనెల్లను ♦ రక్తధార,లుద్భవించెఁ బ్రిభాకరుం♦డుక్కుమడుపఁ
గడఁగి బాణునిజన్మన♦క్షుత్రమైన, భరణి వీక్షించె నది దన♦పక్షమైన.

గీ. తెలుపుఁగెంపునుపర్వక్కల♦వెలయనలుపు,మెడబెడంగుగఁగొత్తంపు♦మెఱుఁగువోలె
మూఁడువన్నెలతోనొక♦మొండెమెగసి,సాంధ్యసమయంబునందుభా♦స్కరునిఁగప్పెన్.

ఉత్తరహరివంశము, ఆ 5 ప 35-40.

సీ. ఓడకనాముంద♦టొకసారమేయంబు, మెఱుఁగుచు నున్నది ♦ మోర యెత్తి
యాదిత్యుఁ డుదయింప ♦ నభిముఖుం బై నక్క,వాపోవు మంటలు ♦ వాతఁగలుగ
మీక్కిలు చున్నవి ♦ మెఱిసి గృధ్రములు, గర్దభాదులు దీర్చి ♦ కొందుకొనియె
నుత్తమాశ్వంబుల♦కుదయించెఁ గన్నీరు, మత్తగజంబుల ♦ మదము లుడిగెఁ

ఆ. గాలుమూతభంగిఁ ♦ గదిసెఁ గపోతము, మరిడ దగ్ని ♦ హోమ♦మందిరములఁ
జుట్టుఁబొగలు దిశల♦సారిది నాచ్ఛాదించెఁ, దరణి మాపె♦జూడ్కు♦ధర్మణిగడలె.

క. వాతములు విసరి రేణు,వాహితము లాకసముఁ గప్పె ♦ వడి సుడిగొని ని
ర్ఘాతములు వడియె ఘనసం,ఘాతంబులు రక్తవర్ష ♦ కలితము లయ్యెన్. 1385

వర్ణనరత్నాకరము

క. గ్రహములు హోరాడెడి నా, గ్రహముల వినఁబడియె భూత♦కలకలములు దు
స్సహము లగుచు శిఖికీలా, వహములక్రియఁ దోఁచె గగన♦వసుధాంతరములో.

క. దూడలు గుడువవు చన్నులు, దూడలకున్ గోవు లీవు ♦ దుగ్ధము లూడలం
బీడలు మానవు పశువులఁ, గూడవు వృషభములు దఱిపి♦కుట్టిల నెక్కున్.

క. కదలెడు వేల్పులరూపులు, వదలెడుఁ గన్నీరు వాని♦వలనం జెమటల్
వొదలెడిఁ బ్రతిమలు వెలిఁ జని, మెదలెడి నొక్కొక్కగుడిని ♦ మేదినియందున్.

క. కాకఁబులు వాపోయెడి, ఘూకంబులు నగరఁ బగలు ♦ గుంఱలు గొలిపెన్
లోకఁబులు విభ్రష్ట, శ్రీకంబులగతి నశించి ♦ శిథిలము లయ్యెన్. 1356

భాగవతము, స్క-ం 1 పద్య 337-342.

స. కాకఘూకఁబులు ♦ కనకసౌధములలోఁ, బగలు వాపోయెడి ♦ బహువిధముల
నశ్వవాటములందు ♦ నసల ముద్భవ మయ్యె, నన్నంబు మొలిచె మ♦హాద్భుతముగ
శుకశారికలు రాత్రి ♦ సొగసె విస్వరముల, జంతువు వే ఱొక్క♦జంతువుఁ గనె
నొగిఁ జారగృహముల ♦ నుత్పల ములదయించెఁ బెరసెఁగావిరి రవి♦బింబ మపుడు

గీ. గాన నుత్పాతములు చాలఁ♦గానఁ బడియె, నరయ నిందుండ వలవదు♦యదువులార
తడయ కిపుడ పరిభాసతీ♦ర్థముఁకమగుఁ, డనుచు శ్రీకృష్ణుఁ డెంతయు♦నాసతిచ్చె

భాగవతము, స్క-ం. 11 పద్య 86.

ద్విపద. పన్నగేంద్రునిసేయు ♦ పడగలు గ్రుంగె, మిన్ను బిట్టబరె ని♦మ్మేదిని దిరిగె
జలధులు గలఁగె న♦క్షత్రముల్ రాలెఁ, గులగిరు లగలె ది♦క్కులు ప్రక్క లయ్యె
పెల్లుగాఁ గావిరి♦బెరసి యద్దంపు, బిళ్లపోలికి రవి♦బింబంబు దోఁచె
గుండె జల్లనఁ జేతి♦కులిశంబువైచి, పండెఁ బొమ్మనిదేవ♦పతి కొల్వు విచ్చి.

హరిశ్చంద్రోపాఖ్యానము, గౌరన. ఆ 1.

క. సురగాలి యెదురువీఁచెను, వఱి డొక్కటిఁ గూఁక వెట్టెఁ ♦ వసుమతి వణఁకెన్
ఊరగంబులు పాడచూపెను, హరిణసమూహంబు త్రోప ♦ కడ్డము దాఁటెన్.

గీ. ఎడమనుండిపాల♦కుడికి సేతెంచెను, బసిఁడికంటివీఁచె ♦ బయలు రొప్పె
విఱిగిపడియెఁ దరువు ♦ దొరలుచు ధరమీఁద, గుండెలవియమింటఁ♦గొఱిడుదోఁచె

మైరావణచరిత్రము, ఆ 2 పద్య 3-4.

ద్విపద. నేల గాలఁగఁ జొచ్చె ♦ నాగివడ్డట్లు, చాలిమేఘుంబు లా♦సన్నమై బర్వె
పవలు చుక్కలుగానఁ♦బడియె భూగ్రుంబు, గవిసె నెల్లెడవంట♦కంబులుపుచ్చె
భూకంపరావ మ♦ద్భుతమయ్యె రాత్రి, కాకకౌశికజంబు♦కములార్వఁ దొడఁగె
గాలిభూళియుఁ బర్వఁ♦గదు మోర లెత్తి, తూలుచుఁ బశువులు♦దొరలంగఁజొచ్చె

నింద్రచాపములు ఖం♦డేంచుచాపములు, చంద్రార్క-పరవేష♦జాలము ల్వ్యాపించె.
పండితారాధ్యచరిత్ర, మహి. ప్రక.

సీ. ఆవేళ గంకగ్న♦ధ్వాపళిపురివిచ్చి, యూడగాగా దొడగగ శ♦తాస్యమోదగ
గరమునెత్తురువాన♦గురిసె సేనలమోదగ, బిడుగులు వడజొచ్చె♦బుడమివణకె
వఱిడు లంతంతకు ♦ వాపోయె దలలెత్తి, వెసగొన్ని గొడుగులు ♦ విఱిగిపడియె
నెమరుగా నేలెంచె♦ నేపుమైగ బెనుగాలి, మెఱుగేదితుగగములో ♦ మేలులుడిగె

గీ. గడు విలాపించి యొఱలె నా♦కాశవాణి, చెలగి యడ్డంబుగావచ్చె♦జెవులపోతు
మటియు ముందట నొక మహా♦ముననమైన, విభవరాలే డ్చెబోయిన♦విభునిదలచి.
సీతావిజయము, ఆ 3 పద్య 124.

దంతధావనపద్ధతి

క. లేపకడ మేలుకొని యుష్ణసాపకమతి దంతధావ♦నమ్ము విధిజ్ఞుం
డై పుణ్యకాష్ఠమున మా,నోపేతుం డగుచు వలయు♦ నోవరింపంగన్. 1363

ఆ. ఖదిరమును వటమును♦ కానుగు జిల్లేడు, వేము మద్ది జువ్వి♦ వీనియందు
నొగరు చేదు కార♦ మొదరినచెక్కలం, దడిపి తోమ వలయు♦ దంతములకు.

సీ. ఆయురారోగ్యంబు♦లగు మద్దిమామిడి, కణమున శ్రీలక్ష్మి♦ గలుగు మిగులఁ
బీడ లెల్లను బాయు♦ బీజపూరంబున, రణజయం బొదవుఁ గ♦రంజకమున
విత్తలాభము సంభ♦వించు మారేడున, వొదవు ఘనప్రజ♦ యుత్తరేన
నగుచిహారము జాడ్య♦హరము నగును జండ్ర, సిద్ధించు నతులవా♦క్సిద్ధి జువ్వి

గీ. జాజి దాడింబ మున దరి♦శమున గొడిసె, మొదల నంకోలమునఁ గల్గు♦ మోక్షలక్ష్మి
సిందువారంబునను రావు♦ చెడ్డ కలలు, దంతధావన కర్మంబు♦ లింతవట్లు.

క. ప్రియరుచ్యము కఫవైత్య, క్షయకారి మనఃప్రసాద♦కారణము ఖ్యాతి
ద్వయనాడీశుద్ధికరము, నయసహితము దంతధావ♦నము మనుజులకున్.
చారుచర్య, ప 4-7.

క. పాలొండె ముందు లొండెన్, జాలఁ గలిగి తోలుగలుగు♦ సరసపుఁ బుడకన్
శీలోత్కృష్టుఁడు ప్రాతఃకాలమునన్ వలయు దండ♦కాష్ఠము చేయన్.

గీ. పంచపర్వంబులందును♦ బాడ్యములను, జన్మదినములవ్య తిపాత♦ వఘ్నినవమి
శ్రాద్ధకాలంబులను వ్రత♦చర్యలందు, దంతకాష్ఠంబు కొనుకుట♦ తగవుగాదు.
విజ్ఞానేశ్వరము, ఆచా. ప 44, 45.

భూషణధారణపద్ధతి

చ. తెవ్వలులు సెంద నోడునధి♦జేవత లిత్తుర మెచ్చి సంతతో
త్సవములు రత్నభూషణవి♦తానముఁ దాల్వఁగ నట్లు లేనినాఁ
డవయవశుద్ధి హేమరుచి♦రాభరణంబులు దాల్వఁగాఁ దగున్
రవణము పొంటె లక్ష్మియును ♦ రాగియు నిడ్డవిగావు దాల్వఁగన్. 1369
చారుచర్య ప 29.

వస్త్రధారణపద్ధతి

శా. సీతుం గందువఁబట్టుచీరలును మాం♦జిష్ఠంబులున్ దోఁపులున్
వాతశ్లేష్మనివృత్తి హేతువులు దుఃర్వారోష్ణకాలంబునన్
జేతఃప్రీతియుఁ జైత్యహానియుఁ గడుం♦జేకూరుఁ జెంగావులన్
శ్వేతచ్ఛాయపటంబు లభ్రిపటలీ♦వేళన్ ద్రిదోషఘ్నముల్.

ఆ. మలిన మైన యదియు ♦ మగువఁ బట్టినయది, యితరజనులయదియు ♦ నెలుకపొట్లు
ఖండ మైనయదియుఁ ♦ గాలినయదియు వర్జింప వలయుఁ జూమ్మీ ♦ చీరలందు.

ఈ. మాసినచానఁ దీఁటయు న♦మంగళభావమునొందు సంగనా
వాసముఁ గట్ట భాగ్యము న♦వారితశౌర్యముఁ దప్పఁ బుణ్యముల్
చేసినఁ గోలుపోవు నొరు♦చీర ధరించిన నెల్కపోటు సం.
త్రాసముఁ జేయు ఖండపరి♦ధానము జ్యేష్ఠకుఁబట్టు మేదినిన్.

శా. కాలినచీర ధరించిన, మేలు దొలంగుటయె కాదు ♦ మిక్కిలి కీడై
కాలుని వశ్యమగుఁ గాఖున, వాలాయము దానిఁ బాఱ♦వైవఁగ వలయున్. 1373
చారుచర్య, ప 26–28.

పుష్పధారణపద్ధతి

శా. పరిమళము గలుగు పువ్వులు, ధరియింపఁగ దానఁ జుండు ♦ తలఁబట్టదు చె
చ్చెరఁ జెమటుకంపు వోలఁగును, నష్టులకు చుతిదెల్లియునవు ♦ నయనముల కగున్.

ఉ. గేదఁగిపువ్వు బాలిచి సు♦ఖింతురు మేలుజవాది పూని హ్లా
ద్యోదమునాఁగఁ గన్నెతలు ♦ మొల్లలతో వకుళప్రసూనముల్
జాదులు పొటలంబులును ♦ సంపెఁగలున్ శతపత్రకంబులున్
శ్రీదనర్హము భోసులు భ♦వింపఁగ నస్తుఁ గూర్చి వేమకన్.

క. గోరంటపువ్వు మరువమున్, జేరిచి విరజాజివిరులు ♦ చెంగలువలున్ గ
ర్పూరమునన్ గూర్చి ముడుతురు, నారీజనపంచబాణ♦నాగమయజ్ఞా.

ఈ. మొల్లలు జాజి క్రొవ్విరుల♦మొత్తములుం గగపీ[illegible]యున్
వెల్లి దొలంకుపువ్వు పరు♦వేరు త్రిదోషహరం[illegible]న్
చల్లుదనంబు వీన సహ♦జంబగు గొజ్జగినీరు గొంత
జల్లి ధరిత్రి రవ్వి మెయి♦జాణలు వేసవిరాత్రు లెప్పుడున్.

క. గురువిందలు గన్నేరులు, పరువపు సవమాలికలును ♦ బాటలములు ని
ర్ఝరశీతోష్ణంబులుగా, వరయంగ సవి మేలు ముడువ♦నంబుదవేళన్. 1878

క. పొన్నలు చేమంతులు సుర, పొన్నలు సంపెంగలు మొగలి♦పువ్వులు పొగడల్
పన్నగ హిమమున ముడుతుర, యిన్నియు నుష్ణంబు లగుట ♦ యెటింగినభోగుల్

సీ. ఘటికాద్వయముదాక ♦ గంపు జాతులనుండు, విరజాజిమొల్లల ♦ వీనిరెట్టి
పొన్నలయందుండు ♦ బొలుపొజి నొకజాము, మల్లెలనా యిను♦మాటు దడవు
కరవీరములయందు ♦ గురువిందపువ్వుల, బొగడల సంతియ ♦ ప్రొద్దు నిలుచు
నొకపగల్ రేయియు♦నుండు సంపెంగల, వెలయుం జేసంతి త♦ద్విగుణ ముండు

గీ. దాని యోవర్తు చెంగల్వ♦దావి యునికి, నయిదు రాత్రులు గేవంగి♦యందు వలపు
పుడమి గలుగొట్టు సురపొన్న ♦ పువ్వులందు, మాన దెప్పుడు గంధంబు♦నుంత్రిమప్ప.

క. విరవాదులు మొల్లలు క్రొ, విరిజాజులు ముడువ మేలు♦వెండ్రుకలు గడున్
గరగర సై యుండుతటిన్, శిరమున నెపుడైన ముడువఁ ♦ జెంగలువ దగున్.

క. ధర నుష్ణవస్తువులలో, నిరతంబును నుష్ణకరము ♦ నేత్రిములకు దు
స్తరబాధకమగు మతిహిత, కరమును గాదనిరి మల్లి♦కాకుసుమంబున్.

ఆ. మైవపుష్పకంటె ♦ మల్లియ కంటెను, బుడమిలోనఁగీడు ♦ పువ్వుతేదు
మొగలిపువ్వుకంటె ♦ మొగిఁ జెంగలువకంటె, మేలిపువ్వు పుడమి♦నోఁద లేదు.

క. తల మాసినపుడు మల్లెలు, వలయున్ ముడువంగఁ దొంటి♦వారలు కేశం
బుల నూనియ విడువనితఱిఁ, గలుగు హితం బంద్రు కేత♦కంబులు ముడువన్.

చాయచర్య ప 12-22.

చందనచర్చాదతి

ము. అగరుం గుంకుమపువ్వుఁ గూర్చి శిర♦వ్యాసంబు గాలంబునన్
మిగులం గొజ్జగినీరు కప్పురమునన్ ♦ పేదించి సంధించునన్

మృగనాభిన్ ఘుస్పణంబునుం గలిపి యఁ♦మ్మేఘావలీవేళలన్
దగు సుద్వర్తనపూర్వకంబుగ నలం♦దన్ జందనం బిమ్మిలన్. 13

చారుచర్య, ప 23.

ప్రాత్రఃస్నానాదులు

క. తొమ్మిదిచిల్లులబొంబిన్, గ్రమ్మెడు మలములును గీము ♦ కంపులుఁ జెమఁ బు
ణ్యమ్ముగలుగుఁ బ్రాతస్నా,నమ్మెప్పుడుఁజేయు బుధజ♦నంబుల కెల్లన్.

సీ. పోఁతనీళులకంటె ♦ భూమిస్థములు మేలు, వానికంటెను గూప♦వారిమేలు
కొలనిజలంబు త♦జ్జలమునకంటె మే,లేటినీళులు వాని♦కన్న మేలు
పుణ్యతీర్థోదకం♦బులు వానికిని మేలు, గంగాజలము లధి♦కముగ మేలు
తొలివానఁగల్గిన ♦ జలములనద్దులలో, ముట్టునీళులయట్లు ♦ ముట్టఁ జనదు
ఆ. గంగనీ రదెంత ♦ కలఁకను బడసిన, ప్రొఁగునిపడిన కడవఁ ♦ బట్టియున్న
స్నానయోగ్య మ్య♦నదులజలంబుల, కంటెనఁగ్రు ధర్మ్ర♦కర్మ్మవిభులు.

సీ. తెలియఁ బ్రజాపతి♦తీర్థంబు చిటికెన,వ్రేలిమొదలు జుట్టు♦వ్రేలిమొదలు
పితృతీర్థమునఁ జెల్లుఁ ♦ బెనువ్రేలిమొదలితీ,ర్థంబునా బ్రహ్మ్మతీ♦ర్థమునఁ బరగు
నన్నివ్రేళులకును ♦ నగ్రంబు దేవతా,తీర్థం బనంగ ప♦ర్తిలుచునుండు
నయ్యయివారల ♦ కయ్యయితీర్థంబు, లందిచ్చు జలముల♦యందుఁ దృప్తి

గీ. బ్రహ్మతీర్థజలంబులు♦బ్రాహ్మణుండు, వెలయ ముచ్చోటు చఱచుట♦విహితవృత్తి
తొడలు చేతులు మోకాళ్లు♦నడుమనుండ,నొనరఁగూర్చుండివార్చుట♦యుత్తమంబు.

సీ. పూర్వాభిముఖమొండెఁ ♦ బోలనుత్తరమొండె, నొనరఁ గూర్చుండి శు♦ద్ధోదకముల
వరుస బ్రహ్మ్మక్షత్ర♦వైశ్యులు హృత్కంఠ,తాలుదేశంబుల♦నోలి నిలిపి
ముమ్మ్మాటు ప్రోక్షించి ♦ మూతి యడ్డమునిడ్డ,నొకమాటు ముమ్మ్మాటు♦నొనరఁదుడిచి
నాసికాపుటములు ♦ నయనముత్ శ్రోత్రముల్, బొడ్డును వఱుఁబు ♦ భుజములంసు

ఆ. వలప లాదిగాఁగ ♦ జలములఁ దడియఁగ, మట్టి వార్వవలయు ♦ ముదముతోడ
నివ్విధమున వార్చి ♦ యెల్లకృత్యములను, మఱియొనర్చు టుచిత♦మార్గ మంద్రు.

గీ. ప్రీతి మంచమువైనుండి ♦ పీఁటనుండి, చెప్పుపావలు దొడి తల ♦ చీరచుట్టి
నళ్వచును మాటులాడుచు ♦ నడిచినడిచి, వంగి శయనించి నిలుచుండి♦వార్వఁజనదు

గీ. అనుపనీతద్విజుండును♦నాఁడుదియును, శూద్రుఁడును నీళులొకమాట♦సోఁకఁబెడసి
యంటునప్పుడె శుద్ధాత్మ్మ♦లగుటనిక్క,మనిరి ధర్మ్మజ్ఞులై మ♦హాత్మ్మలెల్లఁ. 1591

ఆ. శ్రాద్ధయాగబ్రహ్మ♦సంక్రాంతి మృతజాత,సూతకముల సత్య♦జాతిపుట్టి

నపుడు పుణ్యనదుల♦ యందునుదకక్రియా స్నానమున్నవారిఁ♦జన దొసర్పఁ.
అంటరానివారి ♦ నంటిరేనియును నే, కాసనమునునికి ♦ యట్లుమపుడ
స్నానమాచరింప ♦ సంశుద్ధియగుఁగాన, ముట్టనమునునికి ♦ మూర్ఛితనము.
కుక్కనక్కఁబండిఁ ♦ గోడిగాడిదె వాయ, సంబు వంటెనేని ♦ శౌచముసకు
జలములేనియెడల ♦ మలమూత్రములుసేయు, నేని ద్విజుఁడు వలయు♦నీటి మును.గ.
చాకి బోయవాఁడు ♦ జలగరి నొడగరి, కుక్కసూనగాఁడు ♦ కోడి పంది
బొద్దుక్రిందియంగ♦ములు విప్రుసోఁకెన, సచటు గడుగవలయు♦నంద్రు బుధులు.
సీనుఁగు మాలని మాతకి, మూఁగరి బ్రహ్మంతకారి♦సోఁక సచేల
స్నానము నగ్నిస్పర్శయు, మౌనమునను జేసి స్నుతము ♦ మటీవాఁదగున్.
మాతకిఁ జీనుఁగు మాలను, నాతతముగ నంటునతని ♦ నంటునతఁడు సు
స్నాతుఁడగునేని శుద్ధుం, డాతని నంటుటయు శుద్ధి♦యగు ముమ్మాట్లున్. 1399
స్నానమున భోజనంబున, దానమునఁ బ్రతిగ్రహమున ♦ దైవతపిత్పూ
జానియమంబులయందును, దా నినుమడి వార్వలయుఁ ♦ దగ విప్రుఁ డెటన్.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 49-61.

ప్రాతస్నాయికి లోవెలి, పాతకములుడుగుదివిసుఖ♦పడుమధ్యాహ్న
స్నాతుఁడు స్నానవిహీనుం, డైతినువాఁ డామిషాశి ♦ యనఁబడు నధిపా.
స్నాన మొనర్చి భుక్తిగొను♦సాధులు భక్తులు వాకు గావుసన్
స్నాన మొసర్చి శేపకడ ♦ నాదగునామవిధిం జపించువాఁ
డైన నవశుభవస్తుభరుఁ♦డై పితృతర్పణ మర్మ్యముం దృశ
ధ్యానము సల్పనేని సక♦లామరులు న్నుతియింతు రాతనిన్.

శేషధర్మములు, ఆ. సు. ఆ 2 పే 45.

భోజననియమములు

పెక్కండ్ల భిక్షుఁ గుడుచుటు, చక్కనిధర్మంబు బ్రహ్మ♦చారికి నది దా
నొక్కింటియన్నమైనను, నక్కటపడి కుడువఁజెల్ల♦దని రాచార్యుల్.
అంగనసంగతి గురువుల, యొంగిలి మధుమాంససేవ♦యేరిఁ బలుకులన్
భంగముపఱుచుట తాములము, శృంగారము వడువునకు ని♦షిద్ధములు మహిన్.
నలుమూలయు ముమ్మూలయు, వలయముఁ బ్రోక్షణముచేసి ♦ వర్ణులయినయా
నలువురకుఁ గుడుపువోట్లం, జెలువొందకమున్నె శుద్ధి♦చేయఁగవలయున్.
చరణములు కేలు గడిగి ము♦చ్చట్లు చఱచి, పీఠమునకుండి కాళ్లుదా♦బృథివి మోపి
యర్థి నాపోశేనమును బ్రా♦ణాహుతులును, గొనిగృహస్థుండుమౌనియై♦కుడువవలయు

గీ. మోదియన్నంబులోఁ గొన్ని ♦ మెతుకు లెత్తి,ధర్మరాజాయచిత్రగు♦ప్తాయయనుఁ
భూమిపైనిల్పి పిదప నా♦పోశనంబు,గొనుట ధర్మంబు విప్రుండ♦గుదుచునపుడ

క. ప్రాణాహుతులు గొనిన త్రుటి, మౌనముఁ బాల్వంగవలయు ♦ మానినహింకా
రానయినఁ జెడుఁ గావున, మౌనవ్రతము నడఁదగదు ♦ మతిపుంతులకున్. 140

క. అతిథుల కభ్యాగతులకుఁ, బితరులకును వేల్పులకును ♦ బెట్టినశేషం
బతిశుద్ధ మట్టియన్నము, సతతముఁ గుడుచుట గృహస్థ♦సద్ధర్మ మిలన్.

క. ఇనుమును బొదిగినపీఁటను, మునుగాలినయట్టిపీఁట ♦ మోదుగుపీటన్
జెనఁటిగఁ బగిలినపీఁటను, గొనకొని విప్రుండు గుడువఁ ♦ గూర్చుండఁ డిలన్.

క. ఇనుపతెలె న్మంటితెలెక, బెనుచేతులనాకుపెణకఁ ♦ బీఁటపయిన్ భో
జన మొనరించుట తగదని, మును చెప్పిరి జనుల కాది ♦ మునివరు లెల్లన్.

క. పెక్కండ్రు చూచుచుండఁగ, నొక్కఁడుఁ దాఁగుడువఁగఁజన♦వొకరుఁడుమాడన్
బెక్కండ్రు గుడువఁ జనదవి, తక్కక చెప్పుదురు ధర్మ♦తత్త్వవిధిజ్ఞుల్.

క. నెలనాళ్లు సునియతుండై, పలాశపత్రీములపులియఁ♦బాయక ద్విజుఁ డి
మ్మలభోజనంబు చేసిన, ఫల మిలఁ జాంద్రాయణంబు ♦ ఫలముం గలుగున్.

క. ఒకఁ డుదకంబులు ద్రావఁగ, నొకరునికంచంబులోని ♦ యుచ్ఛిష్టపుఁజిం
గుకణంబొలికినవాపా,త్రికయన్న మభోజ్య మండ్రు ♦ ద్విజవరు లెల్లన్. 141

క. పూనితనపాత్రయన్నము, ప్రాణాహుతి గొనినపిదపఁ ♦ బాత్రిక యుచ్చ
స్థానమున నునిచి కుడుచుటు, తానుత్తుసరణియండ్రు ♦ ధర్మవిధిజ్ఞుల్.

క. మెండియపుత్రేలవెండియయు, మెండీనికిఁ బొరుగుత్రేల ♦ మేలిమిపసిఁడిం
గొండొకత్రేలజలంబును, నుండంగావలయు బ్రాహ్మ♦ణోత్తముచేతన్.

క. వడ్డింపఁగ నెంగిలి దొడిఁ, బడ్డవేసలవంటకంబు♦పాయ నిడఁదగున్
వడ్డించుసతనిసోఁకిన, వడ్డింపక డించి వార్చి ♦ వడ్డింపఁదగున్. 141

క. కూటిముడిమోచునాతఁడు, పాటించకవేసె సేని ♦ ప్రస్థానంబా
కూటిముడియు డించక మ, చ్చాటులు చఱవంగవలయు ♦ సద్ధర్మగతిన్.

క. కుడిచినతుదిగొట్టకు గొని, పుడిసెటిలోసగమునీళ్లు ♦ భూతలముపయిన్
విడిచినఁ బాతాళంబున, నొడఁగూడినవారకులకు ♦ నుత్సవమందున్.

క. కుడిచినయెంగిలిచేతను, దడయక గొట్టంబు గొనుట♦తగు నెంగిలివోఁ
గడిగినతుదిఁ గొనసేనియుఁ, గడుసల్లు సనుస్తదేవ♦గణ పిత్ర్యగణముల్.

క. బడబా గ్న్యన లాగస్త్యాలు, కుడిచినకుడు పటుగఁజేసి ♦ కుశలప్రదుల
య్యెడుమాకుననుచు వలచేఁ, గడుపు నిమిరి చదువఁగట్టి ♦ కండ్లుం గమరున్.

క. ప్రాణాహానవ్యాసో, దానసమానములు తృప్తిఁ ♦ దలకొని మద్భే
హానందం బిడుఁగాకని, జానుగఁ దనకడుపు నిమిరి ♦ చదువఁ వలయున్. 1422

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 64–83.

చ. మనమున నన్ దలంపుచును ♦ మానియు సంస్కృతవాణియయ్యు భో
జన మొసరించువాఁడు దివి♦జత్వము నొందు మదీయనామము
ల్దనరఁబఠింపుచున్నకబ♦ళంబులు ముప్పదిరెండుగాభుజిం
చిననరుఁడుండు నాకమున ♦ సిద్ధులు గిన్నరులు న్నుతింపఁగన్. 1423

క. మితభోజి నిరామయుఁడై, యతిసుకృతము నొందుఁ గువల♦యూరికిఁగాలు
త్రితయమునం దర్ఘ్యస్తుతి, నతు లిడునరుఁ డాతనిభువ♦నంబున నిలుచున్.

క. గృంజనలశునద్వ్యయములు, నంజుడులోనుగభుజించి♦నన్ నిరయమునన్
నెంజలిజెందునుబహువా, క్పుంజము పలుక నఘు మగును ♦ భోజనజేశన్.

శేషధర్మము, అ. సు. ఆ 2 పే 46, ఆ 3 పే 51.

గీ. పతిత నూతక దేవల ♦ యతిగణాన్న, ములు భుజించిన నెగిలి ♦ మూట్లుకొనుచు
నైన బుతుమతివాక్యంబు ♦ లాలకించి, యైన నశేషంబుఁగొన సురా ♦పానసమము.

శేషధర్మము, ఆ 3.

గీ. ద్విజుఁడు భుజియించుతఱి బహు♦దేశభాష, ణములు పలికినలశునద్వ్య♦యమునుగృంజ
నంబు నింద్యము నూతకా♦న్నంబుఁ గొనిన, ఘోరనరకంబుపాలయి♦కుందుచుండు.

గీ. తల్లిదండ్రులు కొడుకులు ♦ తాతమనుమ, లాఁడుబిడ్డయుఁ దోఁబుట్టు♦వత్తమామ
లైనఁ బొత్తున భుజియింప ♦ నధికపాప, మనినసురునకువడుగైన ♦ యఁతఁ బూఁదఁ.1428

ఓడయనంబివిలాసము, ఆ 5.

అష్టవిధవివాహములు

క. కమలదళనయన వినుమా, ర్షము బ్రాహ్మ్యము నాసురము వె♦సన్ ప్రాజాప
త్యము పైశాచ్యము గాంధ, ర్వము దైవము రాక్షసము వి♦వాహాష్టకమా.

శకుంతలోపరిణయము, ఘ. పే. ఆ 8.

—♦ బ్రాహ్మ్యవివాహము. ♦—

క. తగువరుని బిలిచి కన్యకఁ, దగినయలంకార మిచ్చి ♦ ధారాపూర్వం
బుగఁ బెండ్లి సేయుటయు నది, వగవక బ్రాహ్మ్యంబ నెడివి♦వాహం బయ్యెన్.

—♦ దైవవివాహము. ♦—

క. క్రతువునకు బుత్విజుండై, సతతంబును మంత్రలిప్తు ♦ సల్వసతనికిన్

సుతఁ బెండ్లిసేయుటయు సీ,ఘటి ప్రైవవివాహ మనఁగఁ ♦ గీర్తిత మయ్యెన్.

—♦ ఆగ్న వివాహము. ♦—

క. మొవపులు రెండుంకువగా, ముద మాఱఁగ నిచ్చి గుణస♦ముత్సుకుఁడై యిం
పొదవంగఁ బెండ్లి యాడిన, నది యార్ష మనెడు వివాహ♦మయ్యె ధరిత్రిన్. 1432

—♦ ప్రాజాపత్యాసురవివాహములు. ♦—

క. అర్థంబుఁ గొనక వరునకు, ప్రార్థనతో నిచ్చుటయును ♦ ప్రాజాపత్యం
బర్థించి వరునకును సుత, నర్థముఁ గొని యిచ్చుటయును ♦ నాసుర మయ్యెన్.

—♦ గాంధర్వవివాహము. ♦—

క. రమణియు రమణుఁడు నొడఁబడి, తమలోపలఁ గూడి తల్లి♦దండ్రులు వెలిగా
సమయముఁ గైకొనియున్న, ను, గ్రమమున వా పెండ్లిపేరు ♦ గాంధర్వమగున్.

—♦ రాక్షసవివాహము. ♦—

క. సెయ్యమున నడిగిపుచ్చుట, యియ్యకొనక యర్థనీక ♦ యార్ష్యాపరుఁడై
కయ్యమున గెలిచి కన్యక, ఁగ్రయ్యంబడిచేసికొనిన ♦ రాక్షస మయ్యెన్.

—♦ పైశాచవివాహము. ♦—

క. గుణజను లెఱుఁగకయుండను, వెగవిడిదై మినుకుగట్టి ♦ వెల్లిచనువునన్
వరియింపఁదగినపురుషుఁడు, పరిణయ మగునేని యదియ ♦ పైశాచ మగున్.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 95-101.

వివాహపద్ధతులు

క. కులమును శీలము విద్యయుఁ, గలవానిం బిలిచి ప్రీతిఁ♦గన్నియ నీఁగా
వలయు నుదకప్రదానా, కలితంబుగ బ్రాహ్మకర్మ♦గతి యిది యధిపా.

ఆ. క్షోత్ర మంత్రు బుధులు ♦ గన్య పురుషుఁగోర, నతఁడు గన్యమోఁచ ♦ నాసనేయ
వచల మగుపతస్వ♦రానురాగము గని, ప్రమద మెసఁగఁ జేయు ♦ పరిణయంబు.

క. కన్ను మనంబును దనిసిన, గన్నియ యొవ్వానిఁ గోరు♦గాంధర్వం బా
యన్ను నతని కిచ్చుట వెల,వన్నుట యాసురము సూవె ♦ పౌరవముఖ్యా.

క. బలిమి మెయి వరుఁడు గన్నెకుఁ, గలవారిం బొడిచి కరము ♦ క్రౌర్యంబున వ
ల్వలఁతుక దుఃఖింపఁగ వా,రల వొగులఁగఁ దెచ్చికొనుట ♦ రాక్షసము నృపా.

అ. అయిదుదెఱఁగులందు ♦ నారయ మూఁడువి,ధములు ధర్మకృతులు ♦ ధర్మపుత్త్రి
యాసురంబు రాక్ష♦సాహ్వయంబును ధర్మ,దూరసంవిధాన ♦ దూషితములు. 1441

గీ. మాతృపితృహీన యైనను ♦ భ్రాతృగహిత,భావ మొందిన నబ్బాల♦పరిణయార్థ
వరణమున కగ్గా గాదని ♦ కురుకులాగ్ర,గణ్య చెపుదురు పరిణయ♦కల్పవిదులు.

ఆ. ఆత్మజాతియందు ♦ నవులజాతులు రెంటి, గ్రమవివాహ మొప్పు♦బ్రాహ్మణునకు
ననఘ శూద్రవనిత♦యందు వాతని కప,త్యంబు గలిమి పాప♦మనియుఁ గలదు.

గీ. రాజునకు రాజవంశజ♦రమణి యైన, వెనుక వైశ్య వరించుట ♦ విహితవిధము
వైశ్యునకు శూద్రునకుఁ దమ♦వంశములన, పరిణయంబుగాఁ దగు నర♦పాలవర్య.

ఆ. అనఘ విషను మైన ♦ యట్టికార్యంబు వా,టిలినఁ జూచి వెద్ద♦వలచి యైన
లోభమునను శూద్రఁ ♦ దాభార్యఁగాఁ గొను, విప్రుఁ డధిక పాప♦కృత్తిగామి.

క. విను హవ్యకవ్యములు మ,జ్జనభోజనములును విప్ర♦జాతివనిత దాఁ
బని సేయ నడపునది య,ప్పనులకుఁ బెఱుసతులు గామి♦బ్రాహ్మణుఁడు స్పష్ట.

భారతము, ఆను. ఆ 2 పద్య 221_229, 240.

క. కులమున నధికుం డొండెను, గులమున సరిపురుషుఁ డొండె ♦ గుణయుతలగు క
న్యలఁ బెండ్లియాడు టుచితము, కులహీనుఁడు కులజఁ జేసి♦కొనఁ జనఁ డొందున్.

క. కులమొక్కటియై గోత్రము, కలయక శుభలక్షణములు ♦ గలిగి పరిణంబున్
గలకన్నియలను విప్రులు, వలయు సమంత్రకముగా వి♦వాహం బొడన్.

ఉ. శూద్రియ శూద్రభార్యయగు ♦ శూద్రియు వైశ్యయు వైశ్యభార్య లా
శూద్రియు వైశ్యయున్ నృపతి♦సూతియు రాజతనూజభార్య లా
శూద్రియు వైశ్యయుస్ నృపతి♦సూతియు విశ్రుతవిప్రకన్యయుం
భద్రగుణప్రసిద్ధుఁడగు ♦ బ్రాహ్మణభార్య లనుక్రమంబుగన్.

క. మేలగు విప్రుఁడు శూద్రిని, నాలింగాఁజేసికొనుట ♦ యన్యాయ్యంబా
యాలి యుదరమున విప్రుఁడు, పోలంగా, దానెపుట్టి ♦ పుత్త్రిం డగుటన్. 1450

క. జనకుఁడు తాతయు భ్రాతయుఁ, దనకులజుఁడు తల్లియును య♦థాక్రమమున నీ
జనవరులగుదురు కన్యకు, మనమున దోషంబు లేక ♦ మనువారైనన్.

క. కన్నియఁ దగువరునకు నీ, కున్నను నది యెన్నిముట్లు♦లొనరఁగనగుఁ దా
నన్నింటి భ్రూణహత్యలు, పన్నగఁ బ్రాపించునంత♦పాపము వచ్చున్.

క. జనకుఁడు మొదలుగ నేవురుఁ, దగువరునకు నిచ్చువారు ♦ దగలేకున్నం
దనకును దగియెడువరునిం, దనయంతన చేసికొనుట ♦ తగుఁ గన్నియకున్. 1453

క. ఇచ్చినకన్యక మగుడం, బుచ్చుకొనుట చాలతప్పు ♦ పురుషునకును దా
బుచ్చుకొనుసేని నాతఁడు, మచ్చ్రియన్ దండ్యుఁ డండ్రు♦మనిపరు లెల్లన్.

చ. ఒకనికిఁ గూఁతు నిచ్చి తగ♦నుంకువ గైకొని పెండ్లిసేయ ను
తుకమతినున్న చోట గుణ♦శోభితుఁ డొక్కఁడు వచ్చెనేనియుం
బ్రకటితదోషముల్ మొదలి ♦ భర్తపయిం గలపేని తండ్రి క
న్యక గుణవంతుఁడైనపతి ♦ కచ్చుగ నిచ్చుట ధర్మ మెమ్మెయిన్. 1455

సీ. ఒక్కకన్నియకును♦ నుంకువెల్లను బెట్టి, వడిమూఁడుముళ్లును ♦ బడకమున్నె
యంత కాలయమున ♦ కరిగిననాతని, తమ్మునినక్కన్యఁ ♦ దగవుదోఁప
పరియింపనీఁదగు ♦ వానికిఁ భార్యయంటు, చాలదేనియుఁ దగ♦నాలిఁగాఁగఁ
జెలియలి నీఁదగుఁ♦ జెలియలిఁ బెండ్లాడ,నతనికి నిచ్చలే♦దయ్యె నేని
అ. పెద్ద లెఱిఁగి మున్ను♦ పెట్టినయుంకువ, యెనయఁ గ్రమ్మఱింగ ♦ నీఁగిపాడి
యంద్రు సమ్మనీంద్రు♦లరయంగ సయ్యాజ్ఞ,వల్క్యయోగియట్లె♦పలికియుంటు.

క. చెప్పక చూపక కలిగిన, యొప్పనిదోషములు కన్య♦యొడలఁ గలుగఁగాఁ
జెప్పక యిచ్చుట జనకుని, తప్పుత్తమసాహసంబు ♦ దండుఁడగులున్.

క. దోషరహితకన్యకపై, దోషంబులు గట్టి రిత్త ♦ దూషించినయా
దూషకుని నూఱుమడుఁగులు, దోషానుగుణముగ భూప♦తులు గొనవలయున్.

క. పరపూర్వులయినకాంతల, వరియింపఁగఁ దగదు దానఁ ♦ భాషము దగులుం
బరపూర్వ రెండుదెఱఁగులఁ, జరియించుఁ బునర్భ వనఁగ ♦ సైరిణి యనఁగన్.

క. మగఁ డీల్గఁ గన్య పెండిలి, యగునేనియు నది పునర్భ♦వగు సైరిణినాఁ
దగు మగనివిడిచివేఁబో క, మగనిఁ దగిలి లజ్జలేక ♦ మనియెడు నేనిన్.

చ. పెడలఁగనీక గొంది నిడి ♦ వేయువిధంబుల భంగపెట్టుచుం
జెడకలుగట్టనిచ్చి ని♦స్సంపదకుం జొరనీక నిచ్చలుం
గడియెఁడుకూడు పెట్టుచును♦గాసి యొనర్చుచు నేలతెంకిపై
నిడుగడ సేయఁగావలయు ♦ వీలువుమాలినఱింకుటాంధ్రకుఁడా.

క. ఉత్తమసతిశుశ్రూషలఁ, జిత్తప్రసుఖకేలివాంఛ ♦ జేసినఁ బ్రాయ
శ్చిత్తమున శుద్ధిఁబొందును, గత్తరిపురుషునకుఁ బాయ♦గర్భంబైనన్.

మ. సుతసీవిరిచిన వాతివాఁడియయినన్ ♦ సొమ్మెల్లఁ బోవాడినం
బురువు ద్వేషిణియైన గొడ్డయిన నె♦ప్పుం గూఁతులన్న మై
బరపారోగములున్న భూర్తయయినన్ ♦ భార్యంబెడంబాసి య
ప్పుడుసుం డొండొకపెండ్లియాడినను నో♦ప్పుం దప్పు లేదేమియున్. 1460

క. పంచినపని వెరపుఁ గాఁనింపుట సత్పుత్రుఁ గనుట ♦ బరమయిత్రో భా

షించుట గతిగినసతివ,ర్జించి పయిం బెండ్లి యాడఁ ♦ జెల్లదు పతికిన్.

క. పతియున్నను పతిచచ్చిన, నితరులఁ దాఁ బొందకున్న ♦ యాలువ్రుటాలీ
ఖ్యాతిఁ గీర్తియుఁ బిమ్మటఁ బొ,ల్వ్యతితోడ సఖిత్వమును ధ్రు♦వంబుగఁ బడయున్.

క. పతిపంచినంతసేయుట, పతిపతితుండైనఁబాసి ♦ ప్రాయశ్చిత్తం
బతఁ డొనరించినఁ గ్రమ్మఱఁ, బతిఁ గూడుట ధర్మమంద్రు ♦ పత్నులకెల్లన్.

క. చాలం బుత్త్రులు గల్గిన, యాలిపయిం బెండ్లియాడు♦నప్పుడు దాఁ బె
ద్దాలికినిధనముమూడవ, పాలిచ్చుట ధర్మమంద్రు ♦ భర్తల కెల్లన్.

క. మున్ను వివాహము సేయని, కన్నియ యొరుఁ గలిసె నేని ♦ తొలుతయగు పుగపొం
దెన్నఁడులేక విధవయగు, కన్నియ యక్షతసమాఖ్య♦ గలిగి చరించున్. 1468

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 91-109.

చ. వరుసను బ్రాహ్మణోత్తముఁడు ♦ వర్ణచతుష్టయజాతకన్యలన్
బరిణయమాట ధర్మమని ♦ పల్కుఁడు రాదిమునీంద్రముఖ్య ల
వ్వెర వొడఁగూడు నేనిఁ బృథి♦వీవర యీవరపర్ణ నీమణిన్
గరమనురాగలీలఁ బ్రియ♦ కామినిగాఁగఁ బరిగ్రహించెదన్.

విక్రమార్క చరిత్రము, ఆ 1 ప 155.

ఉ. ఈగతిఁ జెప్పితిన్ వసుధ♦తీశ చతుర్థ్యగవర్తనంబగ
న్యాగమనంబునందుఁ బరి♦హారము చెప్పెద నింక బ్రాహ్మణ
స్త్రీగమియింప రాజునకుఁ ♦ జెల్లదు కోమటిరాకుమారిసం
యోగముచేయరాదు కడు♦నొప్పదు శూద్రుఁడు వైశ్యఁ బొందఁగన్.

గీ. బ్రాహ్మణుఁడునాల్గుజాతుల♦ రాజుమూఁడు,జాతులవణిక్కుఁడురెండు♦ జాతులను జ
తుర్థుఁ డొకజాతిఁబెండ్లాడి♦తోయ్యలుల ర,మింపఁదగునట్లుగాక ర♦మింపరాదు.

పీ. వాల్గుజాతులకునీ♦నలువ్రున్నఁగానిత,క్కినహీనజాతికా♦మినులఁ బెండ్లి
యాడి కూడంగ భా♦వ్యము గాదు విప్రున, కజ్ఞానమున నగ♦మ్యాగమనము
ప్రాపించెనేని స♦పత్నీవగాయత్రిఁబా,ణాయామశతము చే♦యంగవలయు
సంకరాస్వయవధూ♦సంగతిఁ బెక్కండ్లు, నడచెనేనియును ద♦న్మంత్రమునన
గీ. వలయు మున్నాఱుమాఱులు ♦ వరుసవాయు, ధారణముచేయు నేవాయు♦ ధారణమున
బ్రహ్మహత్యాదిపాతక♦ప్రకరమైనఁ, దప్పు నుపపాతకంబులు ♦ చెప్పనేల.

వరాహపురాణము, వ్రం. మ. ఆ 9 ప 127-129.

మ. స్తుతిపాత్రంబగు నీకు విప్రకులబం♦ధుత్వంబు దూష్యంబులే
దతిశక్తింబతిగాఁగ శాంత♦గనె శాంతాత్వాస్తువై భండ్రఖిన్

ఇతిగాఁగోరె నృతుధ్వజాత్మజ జగత్ప్రఖ్యాతిగా గౌతమున్
మతి నర్చింపదె గాశిరాజసుతధర్మావాసకున్ గాశికున్.

చ. వలపగుయాపురేఖగల♦వానిగఁ గోరును కన్నె ద్రవ్య స
ల్లలితునిగోరు తల్లి శ్రుతి♦ లక్ష్యరసజ్ఞునిగోరుఁ దండ్రి స
త్కులజునిగోరు బంధుతతి♦కూరిమిశోభనకార్యవేళ లో
కులు సరసాన్నభుక్తి♦మదిఁ గోరుదు రీధరలోన నెల్లెడన్.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 6.

—♦ పీవాహమాడఁదగుకన్యలు. ♦—

తే. అనఘ! తనవయసునఁ దృతీ♦యాంశమైన, ప్రాయమునఁగలకన్నియఁ♦బరమసాధ్వి
సుభయకులములఁ దనయట్లు♦యొప్పుదానిఁ, బెండ్లి యాడంగ వలయుసం♦ప్రీతితోడ.

ఆ. తల్లివంక నైదుతరముల విడిచి, తండ్రివంక నేడు♦తరము లరసి
వారినారి గోత్ర♦వంశసంకరముగా, నియక యతివఁ బెండ్లి♦యయిన మేలు. 1476

విష్ణుపురాణము, ఆ 4 ప 182, 184.

—♦ వినాహమాడఁదగనికన్యలు. ♦—

సీ. నైసర్గికాంగహీ♦నను శోభి నతికేశఁ, గేశహీన నతివఁ♦ గృష్ణవర్ణ
తోమాంగిఁ గులటను♦ రోగి దుష్టాత్మను, దుష్టవాత్సల్య ని♦కృష్టవృత్తి
నధికపింగళ విన♦యాచారహీన మా, తాపితృపరితికూలఁ♦ బాపహృదయ
శ్మశ్రుముఖిని బుర♦షస్వరగూఢోక్తి, ఖర్వరూపకహీన♦ కంఠనాద.

ఆ. హస్తపాదహీన♦ నతిదీర్ఘవామన, క్లిన్నరక్త నతివి♦కీర్ణకేశఁ
గపటహృదయఁ బంగు♦మనఁ బాణిగ్రహ, ణంబు గాఁగఁ దగదు♦నరవరేణ్య.

విష్ణుపురాణము, ఆ 4 ప 184.

మేనటికము

చ. కొమరగు మేనమామకును♦ గూతురు బుట్టినయేని నాటనే
నమరఁగ మేనయల్లుని కు♦లారగనయా సుముహూర్త మప్పుడే
పరిమదమత్తోడఁ జేయఁగ శు♦భంబగు దశ్మకుసంబు దుర్నిమి
త్తములు దలంప కిచ్చుటది♦ భగ్నపు వైశ్యుల కెల్ల కాలమున్. 1478

క. మేనర్కంబును దప్పక, వూని యొనర్చినయతండు♦ పుణ్యుండగు నా
మేనర్కమీవఁ ద్రోచిన, హీనుఁడు కులబాహ్యుఁ డగుచు♦ నిలమీఁద జెడున్.

క. తొలుత వివాహంబైనను, వలనుగ నది తప్పెనను చు♦ వచ్చినయేనిన్

సంలితముగ నీవలయును, యిలనలువదియేండ్లపాఁక ♦ నెన్నికమీరన్. 1480
మ. కులహీనుండు నపుంసకుండు ముసలిన్ ♦ కుబ్జుండు జాత్యంధునున్
బలురోగిన్ సతికంటెచిన్నయయినన్ ♦ భార్యాసమేతుండు వ్రా
వ్యలరన్ వెట్టియు సంగహీనుఁడు విహీ♦నాంశుండు శాస్త్రోక్తమై
యిలలో నర్హులుగారు బాలికలఁ దా♦నీకున్నఁ బుణ్యంబగున్.

సీ. తనిదండ్రిలేకున్నఁ ♦ దగ నొంటిగాఁడైన, నల్పరోగైనఁ గృ♦శాంగుఁడైన
మూగైనఁ జెవుఁడైన ♦ మూర్ఖుఁడైనను పాపరతుఁడైన బాంధవ♦రహితుఁడైన
మతిహీనుఁడైనను ♦ మతిపుట్టివాఁడైనఁ, బీనశైనను గడుఁ ♦ బేదయైనఁ
జూదరిగాఁడైన ♦ జుగుప్సరివాఁడైన, రాజులఁగొల్చిన ♦ రట్టుఁడైన
గీ. ననువు దప్పినవాఁడైన ♦ నపలుఁడైన, దిటము లేకున్న సత్యంత♦కుటిలుఁడైన
మేనవానికి నెటువంటి♦వానికైనఁ, గన్య నీవలెఁ దద్వర♦క్రమ మెటేంగి. 1482

వైశ్యపురాణము, ఆ 8.

పౌరసాదిపుత్రభేదాదులు

గీ. పరమసంస్కృతయగునాత్మ ♦ భార్యయుండు, ధర్మవిధిఁ గలిగించి♦తనయుఁ డనఁగఁ
దాన యౌరసుఁడనునభి♦ధాన మొప్పఁ, బరఁగు నుత్తముఁ డాతఁడు♦పృథుఁడధిప
గీ. తగినవయసునకు నిచ్చిన ♦ తనదుదుహిత, గనిఁపుత్త్రి నయ్యురువుర ♦ వినఁగ నియ్య
కొనఁగ వీఁడునాకొడుకనఁ ♦ గొడుకు వాని, పేరు పుత్త్రికాపుత్త్రుండు♦పౌరవేంద్ర.
గీ. ధర్మపథమునఁ బనిచిన ♦ దనదుపత్ని, యన్యపురుషసంగతిఁ గన్న ♦యాత్మజుండు
క్షేత్రజుం డనఁగా నిజ♦పుత్త్రిభావ, మొందు ధర్మప్రపంచాభి♦నందితాత్మ.
క. జననీజనకు లుదకదా,ననిగూఢము గాఁగ నిచ్చి♦నంబడసిన నం
దనుపేరు దత్రిముం డని, మునిజనములు సెప్పుదురు వి♦మోహవిదూరా.
ఆ. తల్లిఁ దండ్రిఁ బాసి♦తనయంత నెచ్చట, నేనిఁ దిరుఁగునట్టి♦వానిఁ జూచి
యాత్మసదృశుఁ డైన♦యాత్మజుఁ జేసికొ,నంగఁ గృత్రిముం డ♦నంగఁ బరగు.
గీ. ఎవ్వనికిఁ బుట్టె నేనియు ♦ నెఱుఁగకుండ, నొక్కనికిఁ బరభార్యయుం♦దయయైన
సూనుఁ డాభార్యకలనాని♦సుతుఁడు వాని, పేరు గూఢజుఁ డనఁబడుఁ♦గౌరవేంద్ర.
క. విను తల్లిదండ్రు లొల్లక,తనయుని విడిచిన నొరుండు♦దనకుఁ దనయుఁగాఁ
గొని నెమ్మి నడప నపవి,ద్ధకాముఁ డగు వాఁడు విమల♦ధర్మప్రవణా.
ఆ. పెండ్లి గాకమున్న ♦ పిత్పక్షహాంబునఁ గన్యసూనుఁ గనిన వినుము♦దానిఁ జేసి

కొనినయటవి కతఁడు ♦ గొడుకగుఁ గానీన, నామకమునఁ బరగు ♦ నరవరేణ్య.

క. విను గర్భిణి యగు టెఱుఁగక,యును నెఱిఁగియుఁ బెండ్లి యైన ♦ నుదయించిననం
దనుఁ డా వయసకుఁ గొడు కగు, జననాథ సహోథుఁడనఁగఁ ♦ జను నంధ్రు బుధుల్

గీ. విభునిఁ దాను మొఱింగిన ♦ వెలఁది విభుఁడు, విడిచి పట్టి సుమధ్యను ♦ విధవ యట్లు
తాత్వదశ నెవ్వనికిఁ గనుఁ ♦ దనయుఁ డాతఁడతనికొడుకపౌనర్భవుండనఁగఁబరగు.

క. జననీజనకులు లేకు,న్నను వారలు దన్ను విడిచినం దాన తగున్
దనయుఁడుగ నొరుల కిచ్చిన, నసఘూ యాతండు సను స్వ ♦ యందత్తుఁ డసన్.

ఆ. తల్లిదండ్రు లమ్మఁ ♦ దనయుఁ గా నొక్కరుఁ, డాత్మసదృశజన్మఁ ♦ డైనవాని
విలిచికొనినఁ బాండ ♦ వేయుమహత్తర, యక్కుమారుఁ గ్రీతుఁ ♦ డంధ్రు బుధులు.

క. అని భీష్ముఁడు వెండియు ని,ట్లను నాపన్నిరువురను ధ ♦ రాధిప యోగ్య
త్వనిరూఢు లెల్లకర్మం,బున కౌరసుఁ డందులోన ♦ ముఖ్యుం డరయన్.

ఉ. వానిన పోలు నంధ్రు బుధ ♦ వర్యులు గౌరవనాథ! పుత్త్రికా
సూనునిఁ దక్కునీవినిఁ ♦ సూనులు యోగ్యత గాంతు రుత్తమం
బైనకులద్వయంబును స ♦ మాగత మై విధివత్ప్రియోగతా
నూనత గల్గసేని నిగ ♦ మోదితకర్మకలాపయుక్తికిన్. 1496

భారతము, ఆను. ఆ 2 పద్య 242-256.

క. ధరణీసురరాజవణిక్కరణులకును విపుత్రివలనఁ ♦ గల్గినతనయుల్
గురునాథా! ద్విజు లనఁగాఁ, బరఁగుదు రది లేదు శూద్ర ♦ భామసుతులకున్.

సీ. విను జనమేజయ ♦ నునుజేంద్ర యమ్మేది, నీశ్వరుతో భీష్ముఁ ♦ డిట్టు లనియె
బ్రాహ్మణు నర్థంబు ♦ పడిపాళ్లుగాఁ జేయ, వాలుగు బ్రాహ్మణీ ♦ నందనుండు
క్షత్రియాత్మజుఁడుభా ♦ గములుమూఁడునువైశ్య,తనయుండురెండుశూ ♦ ద్రాతనూజుఁ
డొకపాలు గొనుటకు ♦ నొడయలు గుదివాఁడు, వలచి పెట్టుఁగఁ గొను ♦ వాఁడు గాని

ఆ. తండ్రితోడఁ ద్రివిధ ♦ తనయులతోడను, దనదుభాగమునకుఁ ♦ బెనఁగి కొనఁగఁ
దగదు వారలకును ♦ దగదు నిర్ణయతఁ ద,ద్దశమభాగమొక ♦ తార కుడువ.

సీ. క్షత్రియాధనము భా ♦ గము లెనిమిది సేయ, భూపాల వైశ్యుల ♦ పుత్త్రికలకు
శూద్రపుత్త్రికకును ♦ సుతు లైనయట్టివా,రోలి నాలుగు మూఁడు ♦ నొక్కటియును
గొనువారు పాళ్లులు ♦ కురుముఖ్య వైశ్యుని,సొమ్మున వైశ్యకు ♦ మానుఁ డైన
యితఁడు నాలుగునుశూ ♦ ద్రాత్మజుఁ డొకటియుఁ,గాఁగనైదుగనంశ ♦ కములుగొండ్రు

ఆ. పెనఁగి కొనఁగఁ దగమి ♦ విను శూద్రకొడుకున, కెందుఁ గలదు వాని ♦ కీక కుడువఁ
గామియును సమోంబ ♦ యేమిజాతులవారి,కయిన నిట్లు దెలియు ♦ మంశకృతులు.1499

గీ. అలు నిజజాతియందు శూ♦ద్రాలి కెల్ల;సమములుగఁబంచికొండుభా♦గములశూవరి
తనయు లెందఱు గల్గినఁ♦దండ్రిధనము, ధర్మసంగ్రహతత్పర♦ ధర్మతనయ.

క. వినుభక్తియు మెఱుపుఁ గలిగి, యనుజన్మలు పెద్దవాని♦నారాధింపన్
జనవర యతండుఁ దమ్ములఁ, గొనియాడక సిరికిఁ బట్టు♦గుదు రుజ్జ్వలు లై. 1501

క. అనుజుఁ డొకఁడు వెంగిలి ద్రొ;నను దప్పెడుఁ గాని పెద్ద♦నకుఁ గార్యజ్ఞా
నవిరూఢిలేక తక్కిన, ననుజన్మలు సిగ్గువడుదు♦ రవనీనాథా. 1502

చ. జనవర యన్నదమ్ములు ప్ర♦సన్నమతిం గలకల్మి పుచి కు
డ్చిన వినుతించు లోకమును♦ శ్రీయుఁ బొరిం బొరిఁ బెంపు నొందు లో
భనిరతిఁ బెద్ద కాసపడి♦ పాడి దొఱంగినఁ బ్రాణగొడ్డపుం
బను లగు న వ్విధంబుమన♦పడ్డది గాదె జగం బెఱుంగఁగన్.

భారతము, ఆను. ఆ 2 వ 230-288.

క. చూలై యుండఁగ నొకరుం, డాలింగా నేలుకొనిన♦ యాగర్భమునం
దాలలనగన్న పుత్త్రిఁడు, పోలంగ సహోష్ణవామ♦ పుత్త్రిం డయ్యెన్.

క. తల్లియుఁ దండ్రియుఁ బుత్త్రిని, నొల్లక పుత్త్రించుటయును♦ నుచితస్థితియై
నుల్లం బలరఁగఁ జొచ్చినఁ, దెల్లం బపవిద్ధనామ♦ ధేయసుతుఁ డగున్.

క. క్షేత్రిజుఁ డాదిగఁ గలిగిన, పుత్త్రిలు గ్రహములనుబోలెఁ♦ బొనుపడుదురస్వ
క్షేత్రమున నొరసుండును, పుత్త్రిఁడు గ్రహరాజుఁబోలెఁ♦ బొడసూపుటయున్.

క. గోమేధము సేయుటయును, రామాజనములకు దేవ♦రన్యాయంబున్
భామకు రెండవపెండ్లియు, నీమహిలోఁ గలియుగమున♦ నెగ్గని రార్యుల్.

క. ఒకతల్లిగన్నసుతులం, దొకనికి సుతుఁడుదయమైన♦ నోలినిమతి వా
రికినెల్ల వాఁడె సుతుఁడని, యకుటిలుఁడగు నలమునీంద్రుఁ♦డానతి యిచ్చెన్. 1508

క. మనువిప్రునకును క్షత్త్రియ, వనితకు నుదయించినతఁడు♦ వైశ్యుఁడు వైశ్యాం
గనకును విప్రోత్తమునకు, ననుకూలతఁ బుట్టునాతఁ♦ డంబష్ఠుఁ డగున్.

క. భూదేవుఁడు శూద్రస్త్రీ, నాదరమునఁ బెండ్లియాడి♦ యాసతియందు
త్పాదించినపుత్త్రిండు ని, షాదుండనఁ బరగుచుండు♦ సమ్మదలీలన్.

క. రాజన్యవలన వైశ్యస్త్రీజుఁడు మాహిష్యుఁ డనఁగఁ♦ జెల్లును శూద్ర
స్త్రీజాతుఁ డుగ్రుఁ డనఁ జను, ధీజననుతకీర్తిపూర♦ ధీరవిచారా.

క. కోమటికి శూద్రభామిని, కామినియై కన్నసుతుఁడు♦ కరణుండును నీ
నామమునఁ బరఁగుననిమును, ధీమంతులు తేటపడఁగఁ♦ దెలిపిరిజగతిన్.

క. రాజితవిప్రాంగనకును, రాజునకుం బుట్టినతఁడు ♦ రథసూతుఁడు వి
ప్రభోజితవిప్రాంగనకును, వైజాతికిఁ బుట్టినతఁడు ♦ వ్యవహారి యగున్.

క. గొఱకై బ్రాహ్మణకన్యక, దొఱసినశూద్రుండుఁ బ్రీతి♦తో నొక్కటిర్వు
వెఱవక పుట్టించినయా, జఱిభికిఁ బుట్టినయతండు ♦ చండాలుఁ డగున్.

క. కోమటికిని శూద్రునకును, భూమీశ్వరపుత్త్రియందుఁ ♦ బుట్టుదు రోలిం
కామాగధుండునాద్య, గ్రామాధ్యక్షుండనైన ♦ క్షత్తయుననఁగన్.

క. సారపునిజవంశంబునఁ, జేరి వివాహంబు తెనకుఁ ♦ జేసినపతియం
చారఁగఁబుట్టిన పుత్త్రిం, డొరసుఁ డనఁ బరగు నాతఁ ♦ డధికుం డెంచన్.

ఉ. పుత్త్రిలు లేమ నాకు నిది ♦ పుత్త్రిక దీనినలంకరించి నీ
క్షేత్రముగాఁగ నిచ్చెద న♦కిల్బిషమానసనీకు దీనికిం
బుత్త్రిఁడు పుట్టఁగానతఁడు ♦ పుత్త్రిఁడునాకనిపల్క కొన్న యా
పుత్త్రిఁడు నౌరసుండు సరి♦పుత్త్రిల కెల్లను ♦ బెద్ద లిద్దఱున్.

క. తనగోత్రము నతఁ డొండెను, దనవంశము నాతఁ డొండెఁ ♦ దగ నియుతుఁడై
తనపత్నికిఁ బుట్టించిన, తనయుఁడు క్షేత్రజుఁ డనఁగ ♦ ధరణిం బరగున్.

క. ధనముగలదు పుత్త్రిలు లే, రని యాసనుజూపి యొరుని ♦ యాత్మజుఁ బా క్షే
ర్పున వెడ్డు వెట్టి తగఁజే, కొనె నేనియుఁ గృత్రిమంపుఁ ♦ గొడు కాతనికిన్.

క. కానీనుండగుఁ గన్యా, సూనుఁడు మాతామహానకు ♦ సుతుఁడం ద్రుతనిన్
వానిజనని యొరునకు నా, లైపను వాఁడతనిపుత్త్రిఁ♦డగు నిక్కముగన్. 1520

క. మగని దిగవిడిచి యొండెను, మగఁ డీల్గినఁనొండె వేఱు♦మగనికినాలై
తగఁగనిన సుతుఁడు రెండవ, మగనికిఁ బౌనర్భవాఖ్య ♦ మహిఁ బుత్త్రిఁ డగున్.

క. పుత్త్రార్థముగా నడిగిన, బుత్త్రిలుగలయాతఁడాత్మ♦పుత్త్రినిఁ దనకుం
బుత్త్రినిఁగా నిచ్చినయా, పుత్త్రిఁడు ధనకెందు దత్త ♦ పుత్త్రిం డయ్యెన్.

క. జననియు జనకుఁడు తనకును, ధన మొడఁబడి యడిగి కొనిన ♦ తనయుఁడు కొన్నా
తనికిఁ గృతకృత్యుఁడనియెడు, తనయుండగునంద్రు ధర్మ ♦ తత్త్వజ్ఞు లిలన్.

క. నాకొరు లేమను భీరే, నీకొడుకై యుండుమనుచు ♦ నిజముగ నన్నుం
జేకొనుమని చనఁ బోచ్చిన, యాకొడుకాతనికిఁ దా స్వ♦యం దత్తుఁడగున్.

క. తనపుట్టింపమియొజ్జఁగను, జనకునిఁ దెలియుండు గూఢ ♦ సంగతిఁ గులాం
గనకును జన్మించినయా, తనయుఁడు గూఢజుఁడు ధర్మ ♦ తత్త్వం బరయన్.

క. ప్రతిలోమజాతుఁ డుత్తమ, సుతతము ననులోమజుండు ♦ సజ్జనుఁ డని వి

శ్రుతధర్మవిదులు చెప్పిరి, నుతశతవందితగుణాఢ్య♦నూతనదండీ.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 120-141.

గీ. తండ్రిపిమ్మట నన్నయ♦తండ్రి పిన్న, వారలకు నెల్ల నాతని♦వనిత దల్లి
దల్లిగడచన్న; నని చెప్పి♦తాత మతీయు, మనుమునికి నిట్టులను సభి♦పున్యపాత్ర్తి.

క. మానవనాయక యగ్రజుఁ, డైనను ననుజన్మఁ డేని♦న న్యాయంబుం
బూని సహోదరులకుఁ గీ, డైన నతఁడు దండ్య డండు♦రవనీపతికిన్.

క. వినుమప్పఁ దల్లియట్లుగఁ, గొని నడపఁగ వలయుఁ జన్న♦గుడిపి పెనిచె నా
వ్వనిత యడియు నాతనికిని, జననీసమ యండ్రు బుధులు♦సౌజన్యనిధీ.

భారతము, ఆను. ఆ 4 ప 132-138.

వేశ్యాధర్మములు

క. కళలుఁ బ్రిమాణంబులుఁ జూ, పులు జాతులు గతులు బంధ♦ములుఁ బరిరంభం
బులు సత్వంబు లవస్థలుఁ, దెలిసి విటులఁ గలసి కుముదుఁ♦ దెలుపఁగవలదే. 1580

గీ. జిడ్డునాలుక జలము ర♦జీవదళము, నడసుఁగుమ్మరిపురవృద్ధ♦హాంబు గ్రచ్చ
కాయ బూడిదపొరయసి♦కరణి విటుల, గలసియుఁ గలియకుండఁ♦వలయులలన.

చ. జిగురునఁబడ్డ రాచిలుక♦ చేల్వున సంపెఁగపువ్వు తావికిం
దగిలినమిండతు మ్మెదవి♦ధంబునఁ దేనియఁ జిక్కినట్టి యాఁ
గగతి విటుండు కూర్మిఁ దన♦కొగిటిపొందునఁ జిక్కికున్న న
మ్మగువకు నేల యిచ్చు నస♦మానధనంబులు రిత్తమాటలన్.

సీ. మణిమంత్రతంత్రముల్♦ మందులుమాయలు, సరసభ్రాపలు వృథా♦సంభ్రమములుఁ
దెచ్చుకో లేదవ్వలు♦ నిచ్చకంబులు పట్టి,యాసలు చక్కిలు♦ నలసగతులు
సలుకలుఁ దరితీపు♦లాసలుఁ బ్రియములు, నగవులు దెగువులు♦ నయాలు భయాలు
బలిమియుఁ జెలిమియుఁ♦ భాషలు నసూయలుఁ, దిట్టులుఁ గొట్టులు♦ దిట్టతనము.

గీ. జాణవాటులు సన్నలు♦ గాయకములు, మెచ్చులునుదచ్చనలుఁబోర♦పొచ్చెములును
దగవులును వారకాంతావి♦తానములకు, జలజలోచనలార♦ సర్వికములు.

క. ననుప్రవిటునిఁ దక్కుచు నా, తనిచెలికానికిఁ బ్రియంబు♦ గాఁ జేసిన వ
వ్వనితపయి న్వీఱుగదు మన, మనుమానము లేదు ధనము♦ ననువుగఁ జేరున్. 1594

గీ. వేకువలయందు విటునిచే♦ వీడియంబుఁ, బుచ్చుకొనఁ దగ దింట్లకిఁ♦బుచ్చుకొన్న
నూరనూరంగఁ దద్గృవ♦భూమియుఫలయు, వెలఁదులకు మందుఁ బెట్టిదు♦వేర కాను.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 4 పద్య 21-32.

ఈ. ఒక్కని డాయు రమ్మని మఱొక్కనిఁ గన్గొనిఁ ముచ్చటించి వే
ఱొక్కనిఁ బొంది గొక్కము మఱొక్కనిఁ జూచుచు వేడ్క వారికిన్
నెక్కడుఁబేము లుండ వలఁపించుట ధర్మముగాక యయ్యయో
యొక్కనియండె తా వలచి ♦ యుండుట న్యాయమె వారకాంతకున్.

ఒడయనంబివిలాసము, ఆ 4.

క. బొజ్జలు పెరిఁగిన సెట్లను,గొన్నజల్లుసుదడికద్రోపు ♦ లొంటరికాండ్రిన్
లజ్జయొఱుంగనివిటులును, సజ్జకముగ వారసతుల ♦ జన్మఫలంబుల్. 1537

క. చక్కనివారలు జారులు, కక్కసమగువార వన్నె ♦ కాండ్రన్ రసికుల్
చొక్కమగురాకుమారులు, మిక్కిలియుఁ గుఱూపియైన ♦ మెచ్చఁగవలయున్

క. ధొక్కము ధన మీగలిగిన, మిక్కిలియుఁ గురూపియైన ♦ మెచ్చఁగవలయున్
తెక్కలియైన ధనమీయని, యక్కాంతునిసైనఁ గదియ ♦ న్వార్థం బగునే.

క. డెందం బేరికి నీయక, యందఱిఁ దనయాత్మలోన ♦ నడపుచు నయనా
నందంబుగ మెఱియఁగవలె, నందంబున వారకాంత ♦ లబ్ధముభంగిన్. 1540

చ. బలపము లేఁతనవ్వు మనుఁ♦బయ్యెద సన్నపుఁగావి మీర మిం
చులుగొనుజల్లఁజంపునను ♦ జూడ్కియె కన్నపుఁగత్తి మోవితీ
పలపడఁ జొక్కుచున్ దగ వి♦టావలిడెందముఁ గన్న వెట్టి యిం
పుల ధనమెల్లఁ దీసికొని ♦ పోవలెఁ గామిని గండికొంగయై.

క. మగవానిచిత్తకుంతయు, నిగు రొత్తఁగఁజేసి వేఁట ♦ యిట్టియపోలెన్
దగిలింపకఁ దాఁ దగిలిన, మగు వెంతయు సొంపుచెడి య♦మాన్యత నొందున్.

క. వలచుట కష్టము వనితల్, వలచుట పురుషునికిఁ గాక ♦ వారాంగవకున్
వలపు దగ దెన్నిభంగుల, వలచినయేఁ విఱుగనేర్పు♦వలెఁ దరుణులకున్.

సీ. పురుషుని నెటికిఁ ♦ బోవంగ నీయక, వింతచేఁ దలగురి♦నేయువలయు
నవనవసుఖతతా♦నవసౌఖ్యవార్ధిలో, ముంచి యింపులఁ బొడ♦లించవలయుఁ
గలసినయప్పుడు ♦ వలచినయట్లుండి, యెనసి వేడుకఁ జిత్త♦మెఱుఁగవలయు
మందుపుంత్రింబులు ♦ మాయలు ప్రతివన్ని, తెగువమై నవలీల♦ దిరుగవలయుఁ
గలసినప్పుడు చన విచ్చి♦కలయవలయుఁ, బాయుచప్పుడు నిచ్చయి♦నేయవలయు
భయము బ్రియమును దప్పక ♦ నడపవలయు, నమ్మికలుగాఁగఁబగవులు♦నడపవలయు.

శృంగారకల్యాణచరిత్ర, ఆ 2.

వేశ్యామాత్రధర్మములు

, తనయఁ గని గారవంబున, ననుదినమును సావధాన♦మై యొడికమునం
బెనిచి పదంపడి యెలజ,న్వనుగుటయు వేడ్క♦తోడ♦ వారిజముఖికిన్.

ధనవంతుఁడైనవానిం, దనయిచ్చనతిరుగువాని ♦ దానగుణమునం
బనుపడువానిం గైకొని, యనుపంగా వలయుఁ గూఁతు ♦ నాతనికడకున్. 1546

మగలం బలువురఁ దన్నుం, దగులింపఁగ నొఱపుగఱపి ♦ తా నొక్కనిపైఁ
దగులము చేసిన నొకమెయి, మగిడింపుచుఁ గూఁతుఁ బడపు ♦ మరపఁగవలయున్.

ఒడుఁ డొసంగినయూఁగి, పుడమిచూపుచు లోభి,చే నర్థమొయ్యనఁ♦ జేరికొనుచుఁ
బురుడుసూపినసైనఁ ♦ బుడుకనేరనివాని, నంగడిఁ బొచ్చెపో♦నాఁగికొనుచు
నాఁగినసరకుసే♦యనివానిధనము భూ,తలనాథునకుఁ జెప్పి ♦ బలిమిఁ గొనుచు
ధనమెల్ల నిచ్చి పే♦దటిక మొందినవాని, కీగిగా ధనమిచ్చి ♦ యేదికొనుచుఁ

బండువులు శోభనంబులు ♦ బహువిధంబు,లై సనోములు సుకట్టి ♦ జానుమీఁతి
యల్లుతండంబుచే ధన♦మెల్లఁ గొనుచు, మెలఁగుటలు వారసతులత♦ల్లులకుఁ బనులు

దశకుమారచరిత్రము, ఆ 6 పద్య 13–17.

వేశ్యాప్రాముఖ్యము

శ్వేతాదులు కైవల్యం, బాతతమతిఁ గనిరి వేశ్య♦లందునె కాదా
జాతియు నీతియుఁ గలిగిన, యా తెఱువలపొందువలన ♦ హానియుఁ గలదే.

కులసతిసంతానార్థము, నిల దాసీసంగమంబు ♦ హీనము పరకాం
తలు హానియనుచుఁ గాదే, వెలయాండ్ర సృజించె నజుఁడు♦విశ్వముమోహన్.

శృంగారకల్పాణచరిత్రము, ఆ 2.

వేశ్యాగర్హణము

ఆ. మాంసవిక్రయంబు ♦ మనుగడగామన్న, కటికవాఁడు పాప♦కర్ముఁడవని
యంతకంటెఁ బాప♦మాత్మ్రసౌఖ్యం బాసు, కమ్ముకొనిచుండు ♦ నంగనలకు.

ఆ. పువ్వు వూఁత దీఁకుఁ♦బోఁక చీరలు సొమ్ము,లొనరఁ బూసు టెల్ల♦నొకనికొఱకుఁ
గాని యాత్మసుఖము♦మాని భోగింప లే, దరయఁ బడసి కుడుచు♦నంగవలకు. 1552

పద్మపురాణము, ఉ. ఆ 2 ప 222, 236.

ద్విపద. కలసిన సతు లని ♦ తలపోయరాదు, కలి నూనియులయు రెండు ♦ గలసినయట్లు

పట్టిన తమ్మని ♦ భావింపరాదు, పట్టుగా జెలగలు ♦ బట్టినయట్లు
సరసవచో రూపని ♦ చర్చింపరాదు, పొరపొచ్చెముగడ మా♦సరజెల్లులట్లి
మెలఁపున లెఱుఁగుదు♦రిల నాఁగరాదు, జొచ్చికట్టుదు రల్ల ♦ జూదరులట్లు
కడజూపఁ గుంపింప♦గా మున్న లేదు, విడచినఁ బాయదు♦ర్వడి డేగలట్లు
పట్టింప వెంబడి ♦ బసరింపరాదు, వట్టి కట్టాడు దు♦గ్వడిఁ దీగెలట్లు
లేలనర్థంబిచ్చి♦తిమి నాఁగరాదు, వ్రాలుదుర్ తులలట్లు ♦ వరిగింజఁ జూపఁ
గావు నిట్టి వే♦ళ్యావిడంబనము, లావనితలమాట♦లాటలు దుష్ట
భావముల్ మనసుఖు ♦ పరికించిచూడ, నేవము ల్లోక నం♦దెంతసుఖంబు. 155

పండితారాధ్యచరిత్ర, పురా. పల్నీక.

సీ. సర్వగరోచ్ఛిష్టులు ♦ నక్కటుక్కలు వింత,నయగారములు బహు♦నాటకములు
పిబుపిచ్చవిద్యలు ♦ పీకవన్నియలును, బెలుచఁదనంబులు ♦ ప్రేలడములు
పక్రభావంబులు ♦ పలుకారిబొగులు, వలచియొల్లములును ♦ వట్టిపసలు
కేరడంబులు సాళ♦గింపులు కిల్బిష,క్రీడనంబులు నడ♦కించువగలు
గీ. బూసపోసనములు విడం♦బములుభ్రమలు, లేనిమచ్చిక లివియాది♦యైనవివిధ
దుర్గుణంబులప్రోవులు ♦ దోషహేతులు, వారకాంతలఁ దడవిన ♦ వచ్చుఁ గీడు.

పాండురంగమాహాత్మ్యము, ఆ 3 పద్య 43.

క. లంజెయును బీరకాయయు, ముంజెయు బాల్యమునఁ జాల♦మోహముఁ గొలుపున్
మంజులగతివుదిసినవెను, కం జూడరు ముట్టఁబోర♦గద నరు లెందున్.

సీ. పరధనాకర్షణ♦ప్రాంతంబు స్వాతంబు, వ్యర్థమాయావచో♦వ్యసనరసన
శవిషోచ్ఛ్వాతి♦సదనంబు వదనంబు, పలుబొజ్జుగులచొంగ♦బొవిమోవి
పల్లపభయాక్షక్ష్మ♦పాణులు పాణులు, కుటిలాశుచిత్తుల♦కోపుచూపు
కృత్రిమగుణగణ♦గేహంబు దేహంబు, స్నిగ్ధసంశుంబుల ♦ సజ్జబొజ్జ
గీ. పంచపాపకషాయక్ష్మ♦పంచరోగ, యాతనాధూత మాయాప్ర♦యాపవిటప
..... మగుదాని ♦ ....., నఁగొనఁగ వేశ్య హేయభో♦జనముగాదె.

పీ. లఘుచర్ణగురువర్ణ♦లక్షణం బరయక, సరసపదార్థముల్ ♦ సంగ్రహించి
పృథ్వీభృంగమునకు ♦ వెబి పింఛమును లేక, గుణనిర్ణయనిరూఢి ♦ ఘనతఁ గనక
యుపశబ్దములకు గో♦యక సంధి విగ్రహ, ప్రాణహాని విచార ♦ పరతఁడక్క
భావం బెఱుంగకఁ ♦ బండితోత్తములతోఁ, గలయ నొల్లక మహా♦కపటి మూని
గీ. యాతులఁ బోసాడి మూర్ఖసం♦తతి వహించి, తిరుగు వెఱ్ఱి మజీవన♦స్థితి గణింపఁ

గుకవికృతకావ్యరూపానుగుణము పూను, నరసిచూచిన నిష్ప్రకారముగును పిదప.
చంద్రికేభావిలాపము, ఆ 2.

ము. ఒక్కని విన్నదాఁక మఱి యొక్కరుపైఁ దలఁపైన నదాఁక వే
ఱొక్కనిఁ గన్నదాఁకఁ దను నొక్కఁడు పైఁగొని సోఁకుదాఁక నొం
డొక్కనిఁ దక్కుచూపి తగులూడ్చెడునంతటిదాఁక మిండచే
రొక్కము చెల్లుదాఁకఁ దె సకోరుహలోచనలందుఁ గూరుముల్. 1558

• మధురము లూనెడునాలుక, విధురమతిం బులుసుగొనఁగ • వేఁడుకపడున
ట్లధికుఁడగుపిటునిఁ గూడియు, నభమునిమడిఁ గోరకుండ • వంగన యెట్లున్.

తే. కువిటుఁడగిలినపదిచాటు • గొనదుగాని, వెలసతికిఁ గూర్మి రసికుపై • విఱుగుఁ దఱుచు
హేయమగుచుఁడ్డునెక్కి • నిందుఁగాక, యెందుశునకంబునకు నెయ్యి • యిందు కెట్లు.

తే. విటుఁడు రోయించి వేశ్యని • ల్పుటయెకాని, యొరులఁగోరెడుగుణమెట్లు • నుడుపలేఁడు
డొల్లునీరంబు నాకట్టఁ • జెల్లుఁగాక, డొల్లుగుణమది మాన్పంగఁ • జెల్లు నెట్లు.

సీ. ధనమాస వేలొండు • దలఁపదయేనది, జలజలోచనకు నా • పథపుఁగూర్మి
ఘనునొద్దయుండియుఁ • దనకాసపడియెనేఁ, బొలఁతుకకదియె యూ • ర్వీకకూర్మి
తగిలినచోనెల్లఁ • దహతహానొందెనేఁ, బోటికి నదియల • వాటఁగూర్మి
తనకట్ల కెలనికిఁ • దనమేలుచూపునేఁ, జేడియ కదియు వై • శికపుఁ గూర్మి

తే. తనదుపైత్యభ్రమంబున • భరయుఁదిరిగి, నట్లయగుఁగంగి విటునిమో • హమునఁదోఁచు
గాన నిక్కంపుఁగూరిమి • గణికయంటుఁ, బొరయ దిలఁ బొల్చెనేనది • లెరువు వెసర.

కవికర్ణరసాయనము, ఆ 4 ప 114-121.

సీ. అర్థప్రమోషణా • యత్తంబు చిత్తంబు, బహుమృషాభాషణా • భ్యసనరసన
యాజన్మపశ్యతో • హరములు కరములు, ప్రచురహేయాశ • భక్షిరుచి
సంతతాన్యాయప్ర • చార మాచారంబు, మతకంపుమాయల • మనువృత్తనువు
సకలవర్ణోచ్ఛిష్ట • సదనంబు వదనంబు, వితతకు తర్కాభి • వృద్ధిబుద్ధి

గీ. అంగజవ్యాధిఁ గడు ఫుబ్బి • నట్టివిటుల, యాత్మజలపూరములఁ దెట్టు • వల్లపుట్టు
హేయభోజన మెన్నిట • నెన్నిచూడ, వేశ్యజన్మంబు జన్మమే • విప్రవర్య.

తే. కాకులు రావిపండ్లు దిని • క్రక్కఁ శిలామయ దేవమందిరా
నీకములందు రావులు జ • నించును సజ్జనచిత్తవృత్తి య
వ్యాకులలీల ఖాతిగుండి • వంటిది లోకములోన వేశ్యలుఁ
గాకులవంటివార లటు • గానఁ బ్రమాదము చేరనిచ్చినన్. 1564

క. లతకూసల జవ్వనమున, వితతంబుగ వార్ధక ప్ర • వేళంబైనన్

శతకంచుకంబు లూడ్చిన, కృతకఫణుల్ వారసతులు ♦ కేవల మదయస్థి.
వైజయంతీవిలాసము, ఆ 2 ప 75, 98, ఆ 3 ప 124.

సీ. పడపుఁబూఁబోఁడికి ♦ బత్తి యెదురుచుక్క, పణ్యాబ్జపాణికి ♦ బాస దవ్వు
వెలవెలందికి విటు♦వీథిపై దయసున్న, వారవామాక్షికి ♦ వావి తవళి
పెల్లాటకత్తియ♦కెల్ల నంటు హాళిక్కి, గణికామతల్లికిఁ ♦ గానివావి
లంజకుమర్యాద♦లాగు దత్తూరంబు, వేశ్యకు సత్యంబు ♦ వీఁకదుద్దు

గీ. నాగవాసంబునకు వర్త♦నంబు టక్కు, నూళియకుఁ బ్రేమబద్దు భో♦గాలపాలఁటి
కిని కృతజ్ఞత యట్టట్టుఁ♦గనుక వెనుక, వెనకవలదు రూపాజీవ♦విశ్వసనము.
బహులాశ్వచరిత్రము, ఆ 5.

క. ఏరీతివారు చెందిన, నారీతిఁ దదీయరాగ ♦ మండెడి నౌరా
వారాంగనయుది సాక్షా, త్కారపుఁ బటికంపుబొమ్మ♦గాఁబోలుఁ జుమీ.
కావ్యాలంకారసంగ్రహము, ఆ 2 పద్య 22.

మ. సకలోచ్ఛిష్టము మోవి వావియన లే♦శంబైన కారాదు మ
చ్చికచే నెల్లపదార్థముల్ గొనుటయే ♦ చిత్రవ్రతం బెన్న మా
రకథాలాపములే సువిద్య బహుజా♦రశ్రేణితోఁ గూడ వా
రకళాధామము జీవనమ్మ్మలకు వి♦పరీశ్రేష్ఠ యేవేళలన్. 156
భార్గవపురాణము, ఆ 5.

మ. అవిపైనన్ జడుఁడైనఁ బంగయినఁ జీ♦కైనన్ మహారోగియై
న విమూఢాత్మకుఁడైన రోయకమది♦న్మాకల్పలాభస్పృహన్
సువిలాసంబగు మే నొసంగు వెలయిం♦తులోభ్యలే జ్ఞానక
ల్పవనీవల్లికుఠారము ల్సురభిమ♦ల్లా మానినీమన్మథా. 156
మ. అలరు న్గాక మనోహరంబులయి వే♦శ్యావక్త్రిము ల్దుర్విటా
దు లనేకుల్చవిగోరిలిగ్రోలి విడువ♦న్దూష్యంబులైనట్టి యెం
గిలిమూకు ళ్గివియేల ముద్దుగొనఁ ద♦ర్కించు న్గులస్థానముల్
గలచారిత్రఘనుండు శ్రీసురభిమ♦ల్లామానినీమన్మథా. 157
భర్తృహరిసుభాషితము, ఎ. బా. ప 58, 60.

ఉ. విడువక పుట్టుగ్రుడ్డునకు ♦ వృద్ధశరీరికిఁ గుష్ఠరోగికిన్
జడునకు జాతిహీనునకుఁ ♦ జారునిజాంగము లొక్కరూకకై
కడువడి నిచ్చు వారిగుణ ♦ కల్పలతల్ విదళించుకత్తులం
బడుపుబడంతులం దనదు ♦ భావముఁ జేర్చునె యెవ్వఁ డేనియున్. 157

ఁ. జారభట మోరచేటిక, చారనటు ప్రభృతినీ-చ♦ జననిష్ఠివా
ధారకరావము వార, స్త్రీరమ్యాధరము సంస్పృ♦శింతురె కులజుల్. 1572
భర్తృహరిసుభాషితము, ఏ. ల. నీతి. పద్య 57, 60.

ఁ. తొలినెలదొరగాఁ జూతురు, మలికెల చనవునను మగని ♦ మాటుగ నాపై
గలనెల సేవకుక్రియగాఁ, జూలకన సేయుదురు జార ♦ సుదతులు విటులన్.
నీలకుంతలీవిలాసము, ఆ 1.

ఁ. ఉల్లివలెఁ బెక్కుపొరలై, నల్లివలెన్ నిద్రచెఱచి ♦ నమ్మినదాఁకన్
బిల్లివలెఁ గాళ్లఁ బెనఁగుచు, వెల్లివలెక్ గడవఁ జాలు ♦ వేశ్య ధరిత్రిన్. 1574
శృంగారమహ్మాణచరిత్ర, ఆ 2.

సీ. భోగినుల్ కపటాను ♦ రాగసంపాదిత, జీవనల్, ఘోరదు♦శ్శీలఖనులు
వైధవ్య మెన్నఁడు ♦ బాధింపకుండవ, ర్తించువిలాసినుల్ ♦ హ్రీరహితలు
దుష్టచేష్టితములు ♦ దోషంబులేదంద్రు, దుర్నయనిర్ణయ ♦ దుర్ని వార
లతులమాయోపాయ ♦ లభిమానశూన్యలు, కరుణావిహీనదు♦ష్కామతులు
గీ. రాజభయమించుకయులేని ♦ రాజవదన, లట్టివారలఁ గామించి ♦ యాటుపాటు
లనుచు నామోదముంబొంది ♦ స్వార్జితమును, జిల్లిగవ్వగానించి వె♦చ్చింపఁ దగునె.
హేమసుందరోపాఖ్యానము.

క. కొంకొక మెల్లఁ జదివినఁ, జక్కనివాఁడైన రాజ♦చంద్రుండైనన్
మిక్కిలిరొక్కము లియ్యక, చిక్కుదురా వారకాంత ♦ సిద్ధము సుమతీ.
క. పులిపాలుదెచ్చియిచ్చిన, నలవడఁగా గుండెగోసి ♦ యిరచేఁ నిడినం
దలపాడుగుధనముఁబోసిన, వెలయాలికిఁ గూర్మిలేదు ♦ వినరా సుమతీ.
క. వెలయాలివలనఁగూరిమి, గలుగదు మతిగలిగెనేని ♦ కడతేఱుదుగాఁ
బలుపుర నడచెడు తెరువునఁ, బులు మొలవదు మొలిచెనేని ♦ పొదలదు సుమతీ.
సుమతిశతకము, ప 40, 55, 83, 100.

స్త్రీపురుషజాతులలక్షణాదులు

సీ. తనువుమార్దవమును ♦ మనసుచాంచల్యంబు, తనివితీఱమియుఁ జి♦త్తినికి నమరు
ఘన ... ద్వండ్వంబు ♦ కనినాంగకములున్, దృష్టమగు ... హా♦స్తినికి నమరు
ఇతి ... ♦ నిరూపేదకాంతను, గినుకయు సరయాఁ♦ఖినికిఁ దొరయు
సరసంపుఁజేఁతలు ♦ చతురసంభాషణల్, మృదువర్తనములు భ♦ద్మినికి మెఱయు
గీ. మంచువువాసనయును గరి♦ఘదపుకంపు, నింపుగంధంబు పిక చప♦ద్మంపుఁ దావి

వలమువలరసములుబ♦ల్వురుసతోడ, నంద్రు కాపుకళావేదు ♦ లఖిలవంద్య. 1579

సీ. కన్నులు ద్రిప్పుచు ♦ వన్నెలు పచరించు, యూపుఁ జూపుచును భ♦ద్రుండు దిరుగు
నెదిరియుంపెఱుఁగక ♦ యీపిరియొంతేనిచ్చి, తనయిచ్చనెపుడు ద♦త్తకుఁడు దిరుగు
మందుమంత్రంబులు ♦ మాయలు పచరించి, ఖండించి కూచిమా♦రుండు తిరుగు
మనసులు గరఁగించి ♦ మర్మజ్ఞు డై ప్రేమఁ, దేలించు సతులఁ బొం♦చాలుఁడెపుడు

గీ. భద్రకుఁడు సూవెచి త్తిని♦ప్రాణవిభుఁడు,హ స్తినికిద త్తకుఁడుమనో♦హరుఁడుమిగులఁ
గూచిమారుండుశంఖిని♦కూర్చుప్రియుఁడుఁ,జొలఁబద్మినిమెచ్చుఁబొం♦చాలుఁడెపుడు.

క. లోలల భద్రకువిధమున, బాలలఁ బొంచాలురీతిఁ ♦ బ్రౌఢల నెల్లన్
జాలఁగ దత్తకుగతి జవ,రాలిం దగఁ గూచిమార ♦ రమణుఁడుగవయున్. 1581

సీ. పరకాంతఁగూడని♦పతి యనుకూలుండు, తరుణికి మొఱుఁగునేఁ ♦ బొరిశతుండు
దక్షిణుం డాత్మవం♦ధ్యులసరిగాఁ జూచు, నపరాధియయ్యుఁ గీ♦డాడు దృష్టి
విటుఁడు వేశ్యలయిండ్లు ♦ వెదకి క్రుమ్మరుచుండు, మతసేవకుఁడు పీఠ♦మర్దకుండు
నాగరకుఁడు పర♦స్త్రీగమనాపేక్షి, యుల విదూషకుఁ డపహా♦స్యకారి

గీ. అరయ నాయికపతి కెన♦రైనఁబోటి, చతురభామలఁ జతురిక ♦ చాలప్రౌఢ
సతులఁ బతులను గూర్చుసం♦చారనిపుణ, తిరుగునేపనులకొనుదూ♦తికథరిత్రి. 1582

సీ. బాలయయ్యను గళా♦ప్రౌఢిఁ జూపు విదగ్ధ, యొకపాటి యొయ్యకమై♦నుండుమధ్య
యూపనంబునునుండ ♦ యతిమూఢయగు ముగ్ధ, పరుషంబు లాడెడు ♦ పడఁతిపరుష
అంచైన గరఁగెడు ♦ నంగనామణిశ్లిష్ట,ఘనయనుసతి యతి♦కఠినగాత్రి
యలిగి కీడ్వడకుండు ♦ నట్టికోమలి ధీర, పతిభక్తిగలిగిన ♦ సతి స్వకీయ

గీ. జార పరకీయ యనియెడు ♦ చపలనేత్రి, విత్తమంతయు లోఁగొని ♦ వెడలఁద్రోయు
... ... వారకాంతలలామసా♦ధారణాఖ్య.

సీ. ఆచారధీసుగు♦ణాన్వితమునిసత్వ, నలినిద్దురయొకోరు ♦ నాగసత్వ
భూతసత్వయు నెందుఁ ♦ బొందదు సంతుష్టి, జడమతినాంగిపి♦శాచసత్వ
గంధర్వసత్వ చో♦క్రనిది పాడఁగ నేర్చు, దలఁక దేపనులకు ♦ దైత్యసత్వ
శృంగారవతి కోమ♦లాంగి కిన్నరసత్వ, యాధిపుఁ బోషించును ♦ యక్షసత్వ

గీ. జడతతో మండుసతి విఖ్ర♦జాతి దరయు, నధికరాజస నృపజాతి ♦ యగు లతాంగి
విసుగుగను వైశ్యజాతిస్వా♦ధ్వలలామ, చతురయగు సన్నిటను శూద్ర♦జాతిలలన.

సీ. స్వాధీనపతిక ని♦జాధీనపతిశునిగా, మెలుపంగ నేర్చిన ♦ మానసయన
వాసకసజ్జిక ♦ వరుచిరాకకుమేను, నిల్లుశృంగారించు ♦ విందువదన
పరకాంతఁ గలసిన ♦ పతి చిహ్నములు జూచి, పగచుఖండితయను ♦ వనజగంధి

రమణుండను వేశకు ♦ నాకున్నఁ బొగిలెదు, నది విరహోత్కంఠ ♦ వనులతోంగి
గీ. యొరలుఁ బ్రోపితధవ్రుఁ డొడ ♦ యున్నపతికి, వలరుఁ గలహాంతరిత నాథు ♦ వలిగి త్రోచి
వ్రేఁగుఁ బతినిచ్చఁగానక ♦ విప్రలబ్ధ, మఱియ కళికాపారికాఖ్యగ్రం ♦ మ్మరును నిచ్చి.
శృంగారమల్లాణచరిత్ర, ఆ 2.

సీ. పూర్వయామమునందు ♦ పొలుపొందఁ జిత్తిని, మనసిచ్చి యాహాచి ♦ మూరుతోడ
హస్తిని రెండవ ♦ యామంబువను బ్రేమ, దళుకొత్తగాను ద ♦ త్తకునితోడ
మురసివూడవయామ ♦ మున శంఖినీభామ, యలరుచు భద్రనా ♦ యకునితోడ
వాలవయామంబు ♦ నను పద్మినీకాంత, చతురతదనరఁ బాం ♦ చాలుతోడఁ
గీ. గలయువిధమున వాల్గుజా ♦ ములకునాల్గు, జాతులేర్పడదదనుచే ♦ సములభావ
ములను దద్ధర్మములగుణం ♦ బులపహించి, శౌరితోఁ గుబ్జకీడించు ♦ జాణయగుచు.
కుబ్జాకృష్ణవిలాసము, ఆ 2.

సీ. మగపోఁడుములు గల్గు ♦ మానినీరత్నంబు, కెడవునుండిన మద ♦ కీరవాణి
వ్రతమధ్యమందున్న ♦ వనితాశిరోమణి, పగలు తాఁజూడని ♦ పద్మగంధి
నీకన్న నీదుమీ ♦ తినముద్దువగలాఁడి, జవ్వనం బెడలిన ♦ రవ్వలాఁడి
పూపప్రాపులచిన్ని ♦ గూపంబుకన్నియ, కులధర్మ మెడలిన ♦ కోమలాంగి
గీ. వేఁడిచే మాఱుపడియున్న ♦ విద్రుమోష్ఠి, దుఃఖసంతాపమొదవిన ♦ తోయజాస్య
పదిని బగగల్గువగలాఁడి ♦ ... కేళిఁ, గొని వినేపథ్యయగుదానిఁ ♦ గూడరాదు.
యామినీపూర్ణతిలకావిభాసము, ఆ 5.

సీ. కలుద్రావి యరమోక్క ♦ గవిసినకమలాక్షి, చూరంబునడచిన ♦ తోయజాస్య
యొకనాటివేఁకిమై ♦ నొదవినయంగన, నాట్యమా డలసిన ♦ నాగయాన
నాల్గాళ్లు గడచిన ♦ నారీశిరోమణి, గర్భమై యార్నెల్లు ♦ గలుగుకాంత
తోపంబుపగనిపైఁ ♦ గొన్నలతాతన్వి, విరహాంతమునఁగూడు ♦ విద్రుమోష్ఠి
గీ. ఓడ్డగన్నట్టి నెలనాళ్లు ♦ భీరుమధ్య, మొదలపొలిసోకసుండిన ♦ ముద్దరాలిఁ
జేరునప్పటిసౌఖ్యంబుఁ ♦ చెప్పనెట్లు, నించువిల్తుఁడు నింద్రుఁడు ♦ నేఁగఁజాలరు.
లోకోక్తికము, ఆ 1.

సీ. గండోపలంబున ♦ కంటె నొకొక్కవేళ, గాఠిన్యగుణమును ♦ గలిగియుండుఁ
దూలలేనిమేఘకాం ♦ తులకంటె నొకవేళ, నానావిధాకృతుల్ ♦ పూనియుండు
కంపాలతలకంటె ♦ సరవి నొకొక్కవేళ, గడుఁగి ద్వ్యర్థద్వ్యర్థ ♦ గతులనుండు
నవ్యకీరమనూ ♦ ములకంటె నొకవేళ, ఘనమార్దవంబును ♦ గలిగియుండు
గీ. గాని వ్రీడాభరంబుల్ ♦ గలవో లేవో, నలినగంధులచిత్తముల్ ♦ తెలియ వశమె
... ... మహాలక్ష్మీపరిణయము, ఆ 5 పే 149.

తురగజాతిపురుషలక్షణములు

సీ. శిరమునుదెవవియాఁ ♦ జెవులునుముఖమున, గడుపునుబండ్లుడీ♦ర్ఘములుసన్ను
ములు నాభికరకక్షి♦ములు సమభుజములు, బొండ్రైనక చభరం♦బునుగలాఁడు
కోపవక్రిమ లెన్న♦చూపులుపిక్కలు, నిడువాలుఁగవ్వలు ♦ నిడుపుగోళ్లు
గంభీరమధురవా♦క్యములు తిన్ననినడ,లాఁకలిచెద్దని♦ ద్రావలుండు

ఆ. ప్రౌఢసత్యవాది ♦ బహుళ్భోగనిరతుండు, మెఱిపుమేనుతృష్ణ♦ మిగులఁగలదు
చలువగలుగునొడలు ♦ చపలచిత్తుఁడు, ... ♦ హాయనరుండు.

వృషజాతిపురుషలక్షణములు

సీ. అతివిశాలోన్నత ♦ మగుమస్తకము మెడ,వలమువక్రాలకం♦బులుఘనములు
చెవులుచక్కనిడుద♦చేతులుకూర్మోద,రముకరాంగుళులున♦ఖములుకెంపు
లరుణాబ్జనేత్రము ♦ లలసయానమునుమంజు,భావలుత్యాగియా♦పదలకోర్చు
నాఁకలిచెద్దని♦ద్రాసక్తుఁడునుసత్త్వ,శాలిశ్లేష్మకుఁడుల♦జ్జావిహీని

గీ. ప్రౌఢవయసునసుభిరుధి♦రంబుగలుగు, హేనుకారంబువలపగు ♦ మానినులకు
వలువఁదగుజాఁడు ... ..., అతఁడు వృషజాతిపురుషుఁడ♦త్యంతభోగి.

శశిజాతిపురుషలక్షణములు

చ. కనుఁగవకెంపు వట్రువమొ♦గంటి శరీరము సుందరంబు వ
ర్తనమునిరూఢి యల్పసమ♦దంతము లింపగువాక్కు మానమం
దనుఁడుకనోడుజానుచర♦ణంబులు హాసములన్న మించులౌ
ధనపతిస్వల్పభోగి మెయి ♦ తాపరకంపుశశింపుజాతికిన్. 1592

కళలు

సీ. ఆపవసపాద్యమి ♦ యంగుష్ఠమునసుండు, విదియపాదంబుల ♦ వెలసియుండుఁ
దదియగుల్భమునుండుఁ ♦ దగుచవితిఁకొడను, పంచమికటియుండుఁ ♦ బరగియుండు
షష్ఠినాభినిశుండు ♦ సప్తమినురమున, నష్టమిఁ .... ♦ నమరియుండు
నవమిఁగకుమలందు ♦ వయసొప్పుదశమిని, కంఠమూలములందు ♦ గలిగియుండుఁ

ఆ. బదునొకంటిఁజెక్కఁ ♦ బదిరెంటినధగంబు, పదియమూఁటిఁగనులు♦బదియునాల్గు
దినములందు సుతియఁ ♦ దివిరిపున్నమనాఁడు, తలకునెక్కుదిగ్గు♦కళ లటుండ్రు.

కోకోకము, అ 1.

చతుష్షష్టికళలు

ఆ

చ. తెల్లఁపనియోపరిష్వమును ♦ వంతనఖక్షతసంప్రవేశనం
బులును గళస్వనంబులును ♦ బూరుషలీలయుఁ జొంబనంబుగాఁ
గిలియమనుగాఁగ నెన్మిదిటి♦కింగలదొక్కటి కన్నిసేసిద్దై
యలవడుంచిత్తజాతికళ♦లర్వదినాలుగు లెక్కజూచినన్. 1594

షోడశకలాస్థానములు

ధి

సీ. తల యురస్థ్సలి వామ♦దక్షిణకరములు, వలి...లూరు లా♦వర్తనాభి
ఫాల మధర వితం♦బస్థలంబులు వీఁపు, చంకలు ... ♦ జరణతలము
లాదిగాఁగలపది♦యూరుస్థానములను, బ్రతిదినంబునఁ బంచ♦బాణుఁడుండుఁ
గావున శ్రీలయం♦గంబుల శుక్లప,క్షము లెక్క కృష్ణప♦క్షములఁదిగును

గీ. విటులుతలము లు పదియారు ♦ విస్ఫులింగ, భావములుగాఁగఁజూచియ♦ప్పట్లుఁదలఁచి
పొంద నేర్చినమోహంబు ♦ బొడముచుండు, తరుణివలపించుమందులు♦దలఁపనేల.

స్త్రీపురుషకలాస్థానములు

ధి

సీ. అంగుష్ఠముఖమున ♦ నఱికాలియందున, మడిమను మోకాలి ♦ ముడుసునందు
... ... వాభిని ♦ యురమునఁ ....., గక్షభాగంబున ♦ గండమునను
జెక్కున నధరానఁ ♦ జెలువారఁజెప్పను, నుదుట ♦రంబున ♦ మదనుఁ డెలమి
శుక్లపక్షమునందు ♦ సుదతుల కెల్లను, బాడ్యమాతిథులను ♦ బలముకెక్కి-

గీ. వామభాగంబునందుండి ♦ వలపటికిని, బోవు బహుళంబునందుఁ ♦ బురుషులకును
వామభాగంబునకు డిగ్గు♦వసుధనోడ, ...

స్త్రీకలాస్థానములు

ధి

మ. పెనుప్రేలన్ పదగుల్భజానుకటినా♦భీభాగభాగాంతర
....కక్షుంబులఁ గర్ణగండరదనా♦సాపత్న్యపాలోత్తమాం
గనియాపంబుల నెక్కు- డిగ్గుఁ గలయుం♦గా శుక్లకృష్ణంబులన్
దినముల్ మన్మథుఁ డ్డర్పగానాజనములన్ ♦ దేల్చుచునామాదియై. కొల్కో, ఆ 1.

గీ. సఖియయంగుష్ఠపదగుల్భ♦జానుజఘన, నాభ్యురస్సన్ముకక్షుకరసుకపోల
దంతగల్లాక్షిఫాలము♦స్తకశిరోజ,ములు ప్రతిపదాదిగలకళా♦స్థలములంటి.

హంసవింశతి, ఆ 5 ప 147.

విరక్తిస్త్రీలక్షణము

ఈ. చూడదు నాథు నెచ్చెలిని ♦ జూపానరింపదు పిల్చిరేని మా
ట్లాడదు పొ్రియమందు వను ♦ నంటక బాసిన సంతసిల్లుఁ డా
గూడినఁ గంటకించు ననుఁ♦కూలతలేక విరక్తికాంత మో
మోడదు చుంబనంబునకు ♦ నోర్వదు నిద్దుగవోవు పొన్నవన్. 1599

స్త్రీలవలపునెఱిఁగెడిలక్షణములు

చ. పెదవిఁగదల్చుఁ గన్నుఁగవ ♦ పెంపెసలారఁ బిఱుందుఁజూచుఁబ
యొ్యదవిదలించుఁ ... బ♦యల్పడఁగొప్పనసున్న క్రొవ్వియల్
జెదరినఁబల్మఱున్ దుఱుముఁ ♦ జెక్కుఁనఁజెమ్మటనించుఁ జీరక
ఁకట్టవరినఁ జక్కఁగట్టుఁ జపఁలాక్షి మనోహరమూర్తిఁ జూచినన్. 1600

పరవశత్వలక్షణము

కొసరన్ బలుక్రబలుక్రచు, విసువక తహతహనటించు ♦ విహ్వలయగుచున్
రస మెలుకన్ గనుమూయుచు, నసుర్రై పరవశతనొందు ♦ నంగన ....

వయోలక్షణము

క. పదియాఱుబాలకును ము,ప్పదియగు నెలజవ్వనికిని ♦ ప్రాఢకు నైదున్
బదియేడును నటుమీఁదటఁ, దుదియేఁడులు లోలకయ్యఁ ♦ దోడ్తోవరుసన్. 1602

కొకోక్రకము, ఆ 1.

దుష్టస్త్రీ

సీ. అత్తమామల కెపుఁ♦రాదు భుక్తిచ్చరిణి, భావివర్తనలేని ♦ వాడవదినె
కొండెలగరపలుఁ ♦ గూర్చు పాతకురాలు, బలిభిక్షు మిడని ని♦ర్భాగ్యురాలు
మగసితో నెవేళ ♦ జగడించు జగజంత, పసిబిడ్డలను దిట్టు♦పాపజాతి
దీనికై బాసలు ♦ లెగిసేయు నట్రిగొట్రిక్షకమ్మలు దెచ్చు ♦ ముల్లమూరి
తే. కాముఁ బ్రాణంబుగాఁ జూచు ♦ నిష్టురాలు, బరవగూయలుకూయుద♦బ్బరలదాసి
కలని వేలు పసిఁపనివి ♦ గిల్బిషంబు, దీనికై నీవు కనికర♦మూనఁ దగునె.

శ్రీరంగమాహాత్మ్యము, క. వ. ఆ 5.

ఋతుమతి

వ. ఋతుమతియై యకాంత మదిఁ నెమ్మియుఁ గోపము లేక శాంతయై
తుతుకముతోడ నేమియును ♦ గోరక నాథునిమోఁదికూర్మిచే
సతతము భోజనాదులను ♦ సంతసమందుచు నిర్మలాత్మయై
యతిముద మొప్పగాదగు ర♦హస్యనివాసమునందు నెయ్యడన్.

క. బాలిక ఋతుపగుతిథికిని, నాలవదివసమున మజ్జ♦నముగాఁగఁ దగున్
దాలిమిమోఱఁగ నత్తతి, వాలుగ నభ్యంజనాది ♦ వైభవలీలన్. 1605

ఉ. ఆలలితాంగియత్తరి స♦మంచితనవ్యతరాంబరావళుల్
తాలిమితోడఁగట్టుకొని ♦ ధ్యాత మేలివిభూషణావళుల్
చాల ధరించి నాథునిదె ♦ సం దగ నిల్చి మనోనురాగియై
మేలి...ప్రసంగముల ♦ మేలములాడఁగనొప్ప నయ్యడన్. విజ్ఞానప్రదీపిక, అ 2.

సీ. మును దానుకడకుఁ బో♦యినదినం బాదిగా, దెచ్చుకదినమును ♦ దినమ్ములెన్న
మధురముల్ ప్రియమైన ♦ మాని భోజనవేళ, సాఱకు, నావప♦చ్చళ్లు మెసవు
దురమున నొకపువ్వు ♦ దురమునెచ్చెలియొత్త, తెరవపువ్వవతియై ♦తివనభ్రమయు
....
తే. బెరిసి కాకున్న వగచు న♦వ్వనరుహాక్షి, యంతనెలవైన ఋతువైన ♦ యాత్మజయును
తాను మూన్నాళ్లుమూఁడేండ్లు ♦ గానుఁడఁపి, వాలదినంబునందున్నా♦నములుచేసి
దశావతారచరిత్ర, ఆ ర.

స్త్రీవశ్యౌషధములు

సీ. నల్లేరుకణికగం♦దము తేనె వగనూరి, లేపించికూడిన ♦ లేమవలచు
కరకతాడి యుసిరి♦కలుకోష్టుపాలచే, నూరిపట్టించిన ♦ నారిచేరు
వెలిగారమును నెట్టి♦విసెఱ్ఱాలు నిజతనూ,జలనుల నూరిడ్డఁ ♦ జెలియ కలియుఁ
గలికొట్టునీరావు ♦ కాల్మడిచే నూరి. విడెములోఁ దగిలింప ♦ వెలఁదిచిక్కుఁ
సీ. గూర్మిజిల్లేఁడు మూసిని ♦ గోళఫలర,సమునన్ను మెదిఁచి వర్తిగాఁ ♦ జక్కఁజేసి
కుసుమమనూనెను దీపంబు ♦ బొసఁగఁబెట్టిచూప లోనౌదు కెటువంటి♦సుద్దతుర్తైన.
హంసవింశతి, ఆ 6 ప 182.

పురుషవశ్యౌషధములు

సీ. గంబూరమును బూబి♦కాయ లుమ్మెత్తవిత్తులు మర్లుమూర్తింగి ♦ కలువఁగొడ్డ
పచ్చయెన్నులు కోష్ట ♦ పచ్చికమంచినీ, గమదము గుల్లసు♦న్నముమ్ము రుద్ర.

జడవేసు వస ఖురా♦సానివామము ప్రడుఁ,కలపోలుఁగాడుఁమై ♦ గారుచెనుటి
నీరాపు ఁజ్జల♦ చేసినమష్టును, గాల్మడిగాతంటు♦గాను నూరి
గీ. కలయ గురుగింజలంతేసి♦ గుళిక లమరఁ,జేసి నీడ నెయారించి♦ తీసి దాచి
యున్న చుండింత మడుపుతో♦నొసఁగెనతని,కధికతరమోహమూనవా♦హంసయానం
హంసవింశతి, ఆ 5 ప 152.

సీ. ఈజారశీలుని♦ నేజారవనితయొ, వలపుసుండు ఘటించి♦ తలకుఁబ్రౌమి
కుక్కపాలును నత్త♦గుల్ల బూడిద తొండ,మాంసంబు యుట్టిస♦మర్చుత్రాటి
బూడిదజిల్లేడు♦ పువ్వు తామరదుంప, లొనఁగూర్చి బెల్లము♦ లోనఁగూర్చి
కలిపి రంభఫలంబు♦ గడియించి తినిపించి, మఱపించె ముందుండు♦ మంచిగుణము
గీ. గాకయుండిన నిట్టివి♦కల్పగుణము, లంటియుండునె యెట్టిచె♦నంటికైన
నతనిజన్మంబు తలిదండ్రి♦కుతుక మడఁచెఁ, గులమునెడు వృక్షవాటికి♦గొడ్డలయ్యె.
నీలకుంతలీవిలాసము, ఆ 1.

నఖక్షతములు

క. కుకతుండంబులఁ గింశుక, ముకుళంబులఁ గేరువాఁడి♦ మొనలై సనఖ
ప్రకరమునఁ జిమ్మి నచ్చెలి, చికిలద్దముఁబోలుమిసిమి♦ చెక్కులనిండన్.
సురాభాండేశ్వరము, ప 118.

క. చంద్రార్ధరేఖ లిరుగడ, సాంద్రతఁగొని కొనలువరుస♦ సంగతిదేరన్
చంద్రాస్య కలర నిడె కవి, చంద్రుం డివి మండలప్ర♦చారము లనుచున్.
ఆ. వాల్గు మూడు రెండుం♦ నఖరేఖ లంగన, ఘుననితంబజఘన♦కటిమూల
ముల లిఖించి లక్ష్య♦ముల జూడుఁమనెఁ బద్మపత్ర నేత్రికుముద♦పత్రములకు.
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

దంతక్షతములు

చ. పలుమొన లంటనీక నసు♦పారఁగ వాతెఱఁ గ్రోలి మూషకం
బలవడెనంచుఁ గెంబెదవి♦నంటఁగఁ బల్మొన లేర్పరించి సాం
పలరఁగ సత్ప్రవాళమణి♦యంచు రదాంశుకమూలసుందు గుం
పిల నొక గంటిపంటినిడి♦ బిందుక మంచు వచించె నెంతయున్.
క. మానుగ నధరము బల్మొన, లానుచుఁ దగఁ బీల్చిచూడు♦ మబ్జానన య
మ్మానికమిసి యానుచుఁ బలికెను, మానక శిల్పాణుఁడు స్వపకు♦మారికతోడన్. 1615
యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

చుంబనములు

చ. మొగమునముద్దు కెంబెదవిముద్దు కసుంగవముద్దు తేనెతే
నగవునముద్దు మంజులదనంబులముద్దలికాళిముద్దు బల్
జిగిచనుదోయిముద్దు చెలిచేతులముద్దు నఖాళిముద్దలో
మగనికిమూతియొక్కటియె మానినికిన్ గనుఁడొన్నిముద్దులో! 1616

ముగ్ధాశృంగారము, పే 10 ప 31

సీ. తనమోని మునిత సిగ్గునఁ జుంబనము సేయ, దానిపై పెదవిఁ దానానుకొనుచు
సుదతినెమ్మోమున కెదిరించి తొలుతఁ గె,మ్మోవిపానక మాని ముద్దు గొనుచు
కరములఁ గనుదోయి గప్పఁగఁ దనమోవి, దానినాలుక కొనవానినిడుచు
వెనుక నిల్చికరంబులను బుగ్గలంటి నె,మ్మొగమెద్ది చెలియని ముద్దుగొనుచు
గీ. ముదిత నడ్డము నిల్పి కెమ్మోవిఁ గొనుచు, భ్రాంతితీర్యముగలవెంటబపురసాప్తి
చుంబనము నంటి స్ఖలితామితంబులు ఘటి,తంబు భ్రాంతితీర్యకోడితంబులనియె.
గీ. ముదిత కెమ్మోవి యంగుష్ఠములను దిగిచి, పట్టి నాలుక బరసి చుంబనముఁ జేసి
విఘటితాఖ్యకులత్వంబు విద్ధమోష్ఠి, తెలియుమనిపల్కెఁగవిరాజు తేటపడఁగ.
క. పలుమొన లంటిక నాలుక, నలముచుఁ గెమ్మోవియధర నామక మనియెన్
లలి నిటుల నుత్తరోష్ఠము, నలముచుఁ జెలియుత్తరాఖ్య మగుమని పల్కెన్.
క. తనరదపచ్చదనయుగం,బును వనితాధరయుగంబు పుటముగ నిడి చుం
బన మొసరింపుచు సంఘటి,మని లక్ష్యముఁ జూపె బిల్హణాహ్వయుఁ డెలమిన్.
గీ. అటులఁ జుంబించువేళ జిహ్వాంచలంబు, మెఱపెననుపదనంబని దెలియఁ బల్కి
కపటనిద్రయొనర్చి తానపుడు వచ్చి,నటులఁ జుంబించె నిదరిమోదాఖ్యయనుచు.
గీ దర్పణంబులఁ దమిసీడ లేర్పరించి, గదిసి చుంబించె ఛాయిఁబిది యటంచు
దానిపోలికనున్న చిత్తరువుబొమ్మ, నొనరఁ జూబిల్హణ క్రాంతికంబనుచుఁబలికె.
క. కనుదెరవా తెరపుత్తుక, ... చెవుల్లాను, ముక్కు చక్కనిఫాలం
బనువుగఁ జుంబించుచు నివి, వనితామోహాన్వితముఁ వైభగు లనియెన్.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ ర.

ఆలింగనములు

గీ. ఎదురుగను నిల్చి నునుకౌడల్ గదియ నీదు,జానువులఁజుట్టిపట్టిపృథుమునఁబ్రాకు
తీగపోలికకెమ్మోవి తేనెఁబ్రాగి, వెలది భావింపు మిది లతా వేష్టితంబు.
చ. ఉవిదరొ నాపుపాదమున నొక్క పదం బిడి యూరులంచు రెం
డవపద్మముంచి మూఁపున ధరించుబడసీక భుజంబు లావి చ

నైవ గదియించి కొంగి లిడి ♦ కమ్మనివాతెఱఁగోలి చూడు మిం
పవుఁద బొల నిపుడికి ♦ నారయ వృకునిరూఢభావములో.

క. విలిపాన్పునఁ దరుణినిరా, కరణాద్యవయవములఁదాను ♦ గొంగిట నిడి బి
గ్గగముకుచుచు విడచుచుఁ గవి, వరుఁ డనె తిలతండులాఖ్య ♦ వైఖరి దెలియన్.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

బంధననామములు

క. ఆనతము నాభి నతమున, నానతతీరస్థితాహ్వ ♦ యాత్తానితముల్
గా నైదువిధములని స, న్మానసముతోఁ దెల్పె బంధ ♦ మర్మము లెల్లన్.

సీ. ప్రేమాభిరామంబు ♦ గోముఖాంగోద్వేగ, పాదఘట్టనచక్ర ♦ పాదకురళి
మండలప్రభ నాగ ♦ మకరసంపుటపద్మ, కార్ధపద్మక నమి ♦ తాంగకరణ
తుంద్రార్ధచేణుక ♦ సర్వతోభద్ర సిం, హావలోకన ఘన ♦ హస్తలాఘ
వస్కందయుగ సాధు ♦ వాతియంబరుహాభ, రచరణ తుంగచ ♦ కృభ్రిమణము

గీ. లాప్త బంధానురాగముల్ ♦ మెప్పుగాఁగ, యోగములఁ జూపెఁ గృష్ణుఁడ ♦ త్యుత్కటముగ.

సత్యభామాపరిణయము, ఆ 3.

పురుషులబూటకపుశపథాదులు

సీ. ధరణీతలవ్యోమ ♦ దశదిశల్ సాక్షులు, కలనైన నినా యఁ ♦ గంబుకంఠి
తరణిసుధాకర ♦ తారలు సాక్షులు, నీమాట గడువనే ♦ కోమలాంగి
పవమానవహ్నివై ♦ వస్వాతుల్ సాక్షులు, పగనైన నినుదూరఁ ♦ బద్మగంధి
భూర్వాపగాస్థజీ ♦ మూతముల్ సాక్షులు, నిమిషంబు నినువిడ ♦ నీలవేణి

గీ. కాభిసుధోహములు సప్త ♦ సాగరములు, స్వాంతగంగానదీముఖ్య ♦ సకలనదులు
సాక్షిగా దెల్పుచుంటిని ♦ సౌమ్యభావ, మొంది మనసిచ్చి పలుకవే ♦ కుందరదన.

చిత్రవతీపరిణయము, ఆ 1 పే 40.

క. కరముఁ బయిన్ శిరముపయిన్, గురు...యమ్మంబుపయిని ♦ నొబ్బున వేడ్కన్
గరము నిడి పట్టు బెట్టిన, బురుషుల నమ్మంగ వలదు ♦ భువి నెవరైనన్. 1630

సీ. కడుముదంబున వడ ♦ గండ్లు గట్టినమాట, వసుధలోపల మగ ♦ వారిమాట
యింపుమీఱఁగనుండు ♦ నేడమాకులపాట, వసుధలోపల మగ ♦ వారిమాట
యుషపథంబునఁ గడు ♦ నడరుపువ్వులతోఁట, వసుధలోపల మగ ♦ వారిమాట
జిగినిగాలుగంధర్వ ♦ నగరమందట్టికోట, వసుధలోపల మగ ♦ వారిమాట

గీ. నైవల్లినిమధ్యనుండెడి ♦ నైకతమును, జూచివేపోవునీటిలోఁ ♦ జొచ్చినట్లు

గానే బుధుని సమ్మద ♦ కాంతలకును, హాని ఘటియించు వనాటికి ♦ సఖ్యంబె.
చిత్రవతీపరిణయము, అ 1 పే 18, 38.

బహుపత్నికుండు

మ. ఒక కాంతనే గొనువాఁడు యోగ్యుఁడనఁగా ♦ నుర్వీన వెలుంగొందు మే
లొక కాంతన్ గొనువాఁడు మధ్యముఁడునా ♦ నూహింపఁ జెన్నొందు నిం
కొక కాంతన్ గొనువాఁడు చాధముఁడై ♦ న్యాయస్థితిన్ గాంచు నిం
కొకరీతిన్ బహుకాంతలన్ గొనినవాఁ ♦ డున్మత్తుఁడై ద్రిమ్మరుకి. 1632
చిత్రవతీపరిణయము, అ 1 పే 39.

గర్భాధానపద్ధతి

క. ఆవట గర్భాధానం, బాదిగ సంస్కారములు ప ♦ గాటిను వరుసన్
భూదేవవంశజులు స ♦ మ్మోదముతో మంత్రిపూత ♦ ముగఁ జేయుఁ దగుకి.

గీ. చాయతరలీలఁ బై బుతు ♦ స్నాతయైన, పొలఁతి సెంతయు వేడుక ♦ బురుషుఁడొంద
నందు సమతిథి మదయించు ♦ నందసుండు, విమలదివసంబునందును ♦ వెలఁదిపుట్టు.
విజ్ఞానేశ్వరము, ఆ. బా. ప 12.

క. శ్రీతిపై నెలనెల కొక్కొక, బుతువు గడా గర్భ మొదవ ♦ స్త్రీలకు నదియే
మితము బుతువు దప్పించిన, నతఁడు గడా బొందు భ్రూణ ♦ హత్య ధరిత్రిన్.

క. మూనాళ్లలోనుగా నే, మానినితోఁ గూడినట్టి ♦ మనుజుం డెప్పుడున్
దా వరకక్రూపమునఁబడు, నానాళ్లకు నంటఁదగును ♦ నలినదళాక్షిన్.

క. మొదలగుపక్షము నన్మతి, యొదగు స్మృతిమూఁదఁ బ్రేమ ♦ యుఁవిదల కెల్లన్
దుదిపక్షంబున నించుక, యొదగ స్మృతిమూఁడపేక్ష ♦ యుర్వీపతిపై.

క. పడఁతికి నొకపక్షమతో, బొడమును గర్భంబు నటుల ♦ బొడమకయున్నన్
బుడమి వది వింతయనఁగా, బొడమున్ దదనంతపక్ష ♦ మున ధరణీంద్రా.

నా నాళ్లచనిననా ♦ నాతినిఁగవగూడఁ, బుట్టును సుజ్ఞాని ♦ భూమిమీఁద
నైనవనాఁడు పు ♦ త్రోత్పత్తిండు జనియించు, నాఱవనాఁడు పో ♦ పాత్మ్రఁ డగును
ఏడవదినమునం ♦ దింతికి నీశ్వర, వరకుమారుఁడు పుట్టు ♦ వరుసతోడ
నెనిమిదియవనాఁడు ♦ హేమమానసుఁడైన, వాఁడు రోగిగఁబుట్టు ♦ ఘనతయందుఁ
గీ. గొమ్మిదవనాఁడు పొ ♦ రపి ♦ మూఁడొదవ్వఁ, బదిఁటఁబుట్టుశాంతుండు ♦ చంకుహితుఁడు
పదినాకంటను భోగిమై ♦ యుదయ మొందు, మూఢపదిపెంటఁగూడిన ♦ రోగియుగుణు

క. పదుమూడవదివసమున సతి, కుదయించున్ మిగుల నుత్త♦మోత్తముఁ డగుచున్
బదునాలవ దివసంబున, సుదతియుఁ బురుషుండు జార♦చోరులు ధరణిన్. 164 0

ఆ. పదునయిదవనాఁడు ♦ పరమపవిత్రుండు, పుట్టు లోకమంత ♦ బొగడుచుండ
షోడశంబగు దివ♦సోద్భవంబగునాఁడు, జ్ఞానియగును మిగుల ♦ దానియగును.

మ. అది యట్లుండ నృపాల యింకొక రహ♦స్యంబున్ వినన్ దెల్పెదన్
ముదిత ల్నాథు లనేకచిత్తముల నిం♦పుల్గా శుచిర్భూతులై
యదనంగూడినఁ బుట్టు నుత్తముఁడు ధ♦ర్మాత్ముండు సుజ్ఞానియై
ముద మొప్ప స్మలినుండు పుట్టు మలినం♦బుల్ తగన్ జెంపినన్.

క. శరులవి యెఱుఁగక నెఱిఁగియు, వెఱపున ... గూడు♦వేళల మిగలన్
ధర మౌనంబున నుండిన, వరనిష్ఠన్ బుట్టు మూగ♦వాఁడు ధరిత్రిన్.

ఆ. కన్ను లపుడు మూసు♦కొన్న కన్యనుగూడ, నంధకుండు బుట్టు ♦ నవనిలోన
బంధభేదమూను ♦ బలిసి మిక్కిలి క్రుంగి, కూడిరేని పొట్టి♦వాఁడు బుట్టు.

ఆ. మంచివారమునను ♦ మంచిలగ్నంబున, మంచివేళలందు ♦ మంచితిథిని
సతసుఁడైనవాఁడు ♦ తరుణిని గూడినఁ, బుడమి శుచిత నొంది ♦ పుట్టు నరుఁడు.

క. పరచిత్తయైనతరుణిన్, ... గూడఁబుట్టు ♦ మటియొకరివలెన్
పురుషుం డాగతినుండిన, నరవిందాక్షికి జనించు ♦ నాకాంతవలెన్.

క. ఒద్దిక పరచిత్తంబున, నిద్దఱుఁ గూడుండిరేని ♦ నెడబడదొడమన్
పద్దెంచి మూర్ఖబుద్ధుఁడు, ముద్దియుఁగలసినను శుద్ధ♦మూఢుఁడుఁ బుట్టున్.

క. ఆహారనియమములచే, దేహంబులకాంతివలనఁ ♦ దేజోపయుఁడై
రోహిణివిభురూపకియై, మోహాస్పదుఁడైనవాఁడు ♦ ముదితకు బుట్టున్.

విశ్వకర్మపురాణము, ఆ 10 పే 82.

గీ. కులసతిని బుతువేళలఁ ♦ గూడకున్న, నరుఁడు బ్రహ్మఘ్ను సగ్భుఁడై ♦ నరక మొందు
బుతుసమయమేని వ్రతపర్వ♦పితృతిథులమ,బగటిసంధ్యలసతిఁగూడఁ♦దగుసతికి.

గీ. అట్టివేళల వర్జింప♦కతివతోడ, మోహమునఁగూడెనేని వి♦మూఢజనుఁడు
వ్యాధిగతుఁడుఁగృతఘ్నుఁడ♦ల్పాయువమిత, దుర్భగోపేతుఁడైనపు♦త్త్రుండుబుట్టు.

శేషధర్మము, ఆ. సు. ఆ 3 పే 54.

గీ. వానసను మున్ను హరియించి♦నావునీవు, నీయనసువాకు వీకున్న ♦ నీతిగాదు
మనలయిద్దఱిసినడుమ ధ♦ర్మంబు నెఱపఁ, బంచశరుఁడున్నవాఁడుగా♦ పద్మగంధి.

సీమంతినీకళ్యాణము, ఆ 3 పే 55.

• కలికి కప్పురపు బొ♦గా లొసంగినయట్లు, వేడుకతో ముచ్చ♦టా డించేని
మగువ యీ తెలియాకు ♦ మడుపు లిచ్చినయట్లు, దొలమిఁ జెక్కి♦లిగీఱి♦నిచ్చితేని
చెలి పాదములఁగీలుఁ ♦ జిగురు లుంచినయట్లు, చిగురువా లెఱి దయ♦నేసితేని
కొమ్మవీజనము చే♦కొని విసరినయట్లు, కమ్మయూర్పొలయఁ బై♦గ్రమ్మితేని
• వెలఁది తగునేవ నీవుగా♦వించినటుల, గోర్కి మీఱంగ నన్నేలు♦కొంటివేని
నేల యాలస్య మీవేళఁ ♦ దాళ నీయఁ, డించువిల్తుండు కాఁగిలీ♦వే లతాంగి.

ఉత్తరరామాయణము, ఆ 7 ప 474.

• కలికిమిటారి చి♦క్కని చొక్కాటపు..., లెడకు నాటకమున్న ♦ నెడకు నాట
మగువబిసాళిసో♦యగపుతీయనిమోవి, రుచుల నందకమున్న ♦ రుచుల నందఁ
జెలువమేల్ కళలాకు ♦ మొలకనవ్వులమోము, ముద్దుజూపకమున్న ♦ ముద్దుజూప
వెలఁదిబీల్కొ.టొయారి ♦ బెసకువాల్జూపులు, కలియికియ్యకమున్నఁ ♦ కలియికీయఁ
ఁదమిబెనుచ చూచి చెలువుఁడా♦తరుణిఁదిగిచి, కుర్చిచ్చి కాఁగిటఁజేర్చనా♦కొలఁదులెంచఁ
బరవశంబులఁ దముదామె♦యెఱుఁగరైరి, యొరులెటులఁదెల్పనవ్వధూ♦వరులసుఖము

ముకుందవిలాసము, ఆ 6 ప 279.

• కప్పురముగుల్కొ కమ్మబొ♦గాలు మడుపు, లతివచేనిడి తానవి ♦ యందుకొనియెఁ
జిట్టుకంపుఁదనాలకుఁ ♦ జేయిచాఁచి, విడెము పెట్టు ననంగ న♦వ్వేళ విభుఁడు.
• రతిపతిహాహాళిందన, యతిధైర్యధనంబుకొల్ల♦లాడు నటించున్
గతమిచ్చకరణి నిచ్చుక, బతి యొకతెలనాకుమడుపు ♦ ప్రాణేశ్వరికిన్.
• కుంతలంబులవాలారు ♦ గోళ్లు దువ్వి, యాభిముఖ్యంబునకుఁ దెచ్చి♦యానఁగి పెనఁగి
విడెము చవిగొల్వ నపు డహహో♦విమలశేరుఁడువిభువధూధైర్యపరిపాటి♦వీటిఁబుచ్చె.

రామాభ్యుదయము, ఆ 4 ప 161-171.

• పతికప్పురపుతావి ♦ బాగాలు గైకొన్న, మదిరాక్షి సగమాకు♦మడుపు లొసఁగ
పెరుతోఁ గాంతుఁడొ♦య్యనఁ గొఁగిలించినఁ, గొమ్మ .... ♦ గ్రుమ్మిక్రమ్మిఁ
బ్రాణనాథుఁడు మోవి♦పై గంటుచేసిన, నలివేణి పారవ♦శ్యమునఁ జొక్కి
విభుఁడు నిల్కడ కేకి♦విభమున రొదగుల్కొ, లోలాక్షి చెవి యొగ్గి ♦ యాలకించె
• మోహనాంగుఁడు నను....♦ముడి సడల్పఁ, దరుణి జితయయ్యెఁ ....

....

• రమ్మని చానచంద్రుఁ డన♦రాగము మీఱి ధరాకుమారినం
కమ్మని నించ సిగ్గునను ♦ గ్రక్కున డిగ్గిన డిగ్గనీక హా

సుముఖ ముముఖ-

స్తనముల్ఁ బట్టి ముంగురులు ♦ ఱక్కఁగ దువ్వుచుఁ దమ్మకెమ్మ్రొవై
చెమ్మటి గోటిచూటి వలి♦సిబ్బెపు ..సరుల్ దెమలుచున్.

సీ. చవిచూడఁదీయవే ♦ చంద్రబింబాస్య నీ,ఖండచక్కెరమోవి ♦ గఱఁగిపోదు
లీలఁ గెంగేలఁ గీ♦లింపనియ్యవె కొమ్మ, వలి .... ♦ వాడిపోవు
పంచిబిగ్గరకౌఁగి♦లించనియ్యవె బొల, జాటువా నెమ్మేను ♦ సమసిపోవ
గింపుతో మూర్ఛాత ♦ నియ్యవే కామినీ, మణిచెక్కుటద్దము♦ల్మాసిపోవు

గీ. తెఱవ తలయొత్తి చూడవే ♦ దృష్టి కాఁక, దిందుముఖి పల్కవే తేనె♦జిందిపోవ
దువిద నవ్వవె క్రొవ్విరు ♦ లుడిగిపోవ, వంచు వేడుచు రఘుభర్త ♦ మించుతెమిస

సీ. ఉదుటు .... మే♦నొరయదగ్గర నిల్చి, గౌఁగిలించినఁ బోమఁ ♦ గౌఁగిలించు
మోహంబునీర నె♦మ్మొగము సెక్కిలిజేర్చి,ముద్దుగొన్ననువేడ్క♦ ముద్దుగొనును
తావిచెంగానికె♦మ్మోవి మోపనిగూర్చి, గంటిచేసినఁ దమి♦గంటిసేయు

....

గీ. జిలుగుపయ్యదసురటిచే ♦ సేదదీర్చి, వేడ్కమీఱంగ గపురంపు ♦ విడె మొసంగు
రమణుఁ డిటురమ్మనిన .... నొగ్గు, కాంతిహరిపధ్యమధ్యశ్రేఁ♦గారములను.

దశావతారచరిత్రము, ఆ 7, 9.

క. గోతులవ మలుకఁగన్నెను, గాళుతనం బెఱుఁగ నింతే♦కానిఘటీయు నీ
పాలైశ్వర్యానమిక్కిలి ♦ మేలిమిఁగను సిద్ధుకొమ్మ ♦ మేలిది సుమ్మీ. 1661

గీ. వన్నెలాడీరొ నీయుది♦వచ్చిచటుల, వెలయసుఖముగ నినుగార♦వింతుఁ గళలఁ
దీర్చుగొని నమ్మ గెలిచిన ♦ నేర్పుతోడఁ, దాల్మి విడజూతు నేనవ్వు♦తాలకైన.

గీ. కన్నియవుగాని♦యబలవై ♦ఖలుల పలసినట్లు బలికెద విది మన♦యూత్మలందు
గలుగుతమకంబు లెన్నఁగా ♦ దెలిపినట్లు, మెలఁగుమె యంచునగుచున♦ల్మెలివలిర్ప.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

సీ. ఎలనాగతనచెంత ♦ నిలిచినవేళను, బన్నీరు .... ♦ సైనిజల్లు
చల్లనసిగ్గుచే ♦ సఖి యావలికిఁ జన, గొబ్బునఁజని పైఁట ♦ కొంగు బట్టు
పట్టిన విడలించి ♦ పయువున వెడలంగఁ, గ్రిక్కుఁబోన గడియించి ♦ కౌఁగిలించుఁ
గ్రౌఁగిలించిభయంతఁ ♦ గరములఁ బెనఁగంగ, బలిమిచే నదలించి ♦ పట్టితెచ్చి

గీ. సొంపుగాఁ బాన్పుపైనిఁకూ♦ర్చుండఁబెట్టి, బోటి నీవిటు బెనఁగ నా♦తోటి యింత
పంతమా యని చక్కిలి ♦ గింతఁబెట్టి, కొసరి నవ్వించు హరి యొక ♦ కొంతసేపు.

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 4 పే 80.

గీ. ఘనతరాయోగ్యమున మును ♦ కొల్వఁబడనికాసమయంబు స♦మాగమమున

నేకకృతిమాత్రమయ్యె • స్తోకసౌఖ్య, కరధి నిర్మగ్నులగువధూ • వరుల కపుడు.
సుబంధోమనోభిరంజనము, 5 ప ఆ 78.

సీ. చేర్చుకక్రొవ్వారాయిడి • జెదరఁ జీ బొట్టించు, గోటిదిద్దుచును ముం • గురులు దువ్వి
చిలికెసీమకరికల్ • చిత్రిసౌరభముంచు, మూరొక్కించుఁ జెక్కిలి • ముద్దులాడి
హృదయంబుమదనాగ్ని • నెంతగార్చిగునో యంచు, నెదను జెయ్యిడుంచుఁ....నొక్కి
యొదిగె నీకుచ్చిళ్ళ • నొడ్డాణపుంగంటి,లని కొంగుగొనుచు .... పదల్చి

గీ. నాదుకౌస్తుభమణియు నీ • నవ్యరత్న, మూలికానాయకంబు సు • ముంబు లగువో
కావో యనియురమురమునఁ • గడియఁగూర్చి,కలికినెమ్మోమునఁ జెలువుఁడ • గోఁగిలించె
కృష్ణకథ్యాణము, ఆ 8.

సీ. మల్లికారసముల • మాటికి దురుముచోఁ, జక్కనికిల్జడఁ • జమిరి చమిరి
లలితగంధామల • మలయజం బలఁదుచోఁ, ... కరములఁ • బట్టి పట్టి
చెక్కుటద్దంబులఁ • జేరి ముద్దాడుచోఁ, నధరామృతాస్వాద • మాని యాని
సడలినకాంచిక • సవరింపఁబోవుచోఁ, బొక్కిలి ప్రేళ్ళచేఁ • బొదివి పొదివి

గీ. మాటి కచ్చోటి చెంగులు • మాటిపట్టుఁ, జేల మల్లన .... • సిగ్గువట్టు
దెలిసినంతనె నునుసిగ్గు • దొలఁగి పాఱె, నెలవుపరు లాక్రమించిన • నిలువవలెఁ మో.
కాళిందీపరిణయము, ఆ 8 ప 168.

క. జిగిగోరుజిక్కు లౌడులు, దిగునొక్కులు నొచ్చి కసరి • తిట్టెడుదిట్టుల్
సొగసలరఁ గొట్టుగొట్టులు, గొని సయ్యెద్దటికి హాలి • నొనఁగూర్చె రహిన్.
శుద్ధాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్ర, ఆ 8 ప 126.

గర్భోత్పత్తిక్రమము

క. మగవానిశుక్ల మధికం,బుగఁగూడిన గర్భమందు • బురుషుఁడు పుట్టున్
మగువరుధిరంబు హెచ్చిన, మగువపై జనియించు శాస్త్ర • సుతము నృపాలా.

చ. పతిసతినంటువేళ నల • పద్మము రీతిని గర్భకోశ, మా
యతనునికేళిచొ ది తన • కుంత వికాసము గాంచి వీర్యమున్
దతమునసొందుశక్తిఁ బటి • తంబగు బిందువుమాడ్కిఁ గాంతకుం
గుతుకములేకయుండినను • గూడదు గర్భము సిద్ధ మిద్ధగన్. 1670

క. రమణీగర్భమ్మున వీ,ర్యము పద్మములోన గిరగి • రం దిరుగుచుఁబో
దయురుక మూనాళ్లకు నది, బొమరుగఁజేకొన్నయంత్ర • గోచ్ఛ్రచెలంగున్.

క. మూనాళ్ళయిందఁ జేబం,బై నవ్యస్ఫుణమై బ • లాంతరయుక్తం

పై నాటికినాటికి నెన్నైచ్చె నలినములోన బిండ♦మై పిలసిల్లున్.

క. క్రమ్మర నేడవదినమున, గుమ్మరచు న్నెరుగుగూడు ♦ గూరిచినట్లూ
తొమ్మిదవదినమునాడా, పిమ్మట నదియుండుదోస ♦ పిండెవిధమునన్.

క. తోడంటుపెట్టినటులన్, గూడుక నెలలోన శిరము♦గూడు నురమ్మున్
గూడును రెంటనకరములు, గూడున్ మూనెల్లతనువు ♦ గుబ్బెతయందున్.

ఉ. నాలవమాసమందు నయ♦నంబులు శ్రోత్రకరాంగుళంబులున్
ఫాలము రోమము ల్చరణ♦పద్మములున్ రదనచ్ఛదంబులున్
బాలునపం జెలంగు మఱి ♦ బ్రాణముతీర్పడునంతమీఁద నీ
చాలుగ నింద్రియస్ఫురణ♦జాల వహించు మనంబులోపలన్.

ఉ. ఇమ్మగ గర్భమందు శిశు♦వీగతి దేహవికారభావముల్
గుమ్మగ నేరికిం దెలియ♦రానివిధంబున నావళింపుచున్
దుమ్మిచు దగ్గుచుండి సుఖ♦దుఃఖము లందుచునుండి యాత్మలో
హమ్మిన చింతఁబల్క నిటు♦నల్కను బూర్వము నూచి నవ్వుచున్.

విశ్వకర్మపురాణము, ఆ 10 పే 326.

క. నెలనాళ్ళకు శిరమేర్పడు, నలవణరెణ్డుల్లబాహు♦లగు మూణ్డుల్లన్
చెలుపమగు నుదరమేర్పడు, సలలితముగ నాల్గునెలల ♦ జరణము లసురున్.

క. ఎనిమిదవనెలనుజీవుఁడు, తననిజమెఱుఁగంగనేర్చి ♦ తత్త్వజ్ఞుండై
మునుపటిజననమునందలి, యనుభవసుఖదుఃఖములకు ♦ నాపదనొందున్. 1678

విజ్ఞానప్రదీపిక, ఆ 2.

సీ. లలనలగర్భంబు♦లం బ్రవేశించుఁగో, వీర్యంబు తోడసం♦శ్లేష్టితమయి
పురుషజీవాంశంబు ♦ తరుణులశోణితం,బునుగూడి యభివృద్ధి♦బొందుఁ బిదప
నొకనెలమిగిలిన♦నుండుఁ బిండమభంగి, మాసద్వయంబున ♦ నుత్పన్నకీతి
నెగడుమూడవనెల ♦ నిండినం గరచర,ణంబు లేర్పడియుండు ♦ నాలవనెల

గీ. గళసిరంబులు నైనవ♦నెలను సకల,సుగు నవయవంబులు దనర్చ♦నాఱవనెలఁ
బ్రాణధారణమగును స♦ప్తమున నెఱు,లొదవు నష్టమునవృద్ధి♦నొందుచుండు.

శేషధర్మములు, ఆ. సు. ఆ 3 పే 60.

గీ. పొలఁతికిని గర్భ మేర్పడఁ ♦ బుంసవనము, మానుగా నాఱు నెలలసీ♦మంతవిధియుఁ
జేయఁదగుఁ దప్పినేని ద♦చ్చినవుతల్లి, యేనిజేయంగవలయు వి♦హితఫణితని.

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 14.

పరస్త్రీగమనము

గీ. అయు శ్వైశ్వర్యకీర్తుల ♦ నపహరించుఁ, బరసతీసంగమము ధర్మ♦పథమునందుఁ
బరగువారలు పరిహరిం♦పంగఁ గనియుఁ, బినియుఁ దెలియవె యిది దుర్వి♦వేక మగుట.
భారతము, విరాటు. ప 20.

క. దురితముఁ దలఁపరు గానరు, జరగుదు రెట్టైన నిమిష ♦ సౌఖ్యంబునకై
పరవనితాసక్తులకును, బరధనరక్తులకు నిహముఁ ♦ బరముం గలదే. 1682
-భాగవతము, ఆ 9 ప 810.

గీ. తొల్లి చేసిన సుకృతంబు♦లెల్లఁ బోలియు, శ్రీయనాయువునశియించుఁ♦జేటువచ్చు
గానఁ బరదారసుఖవాంఛఁ♦బూన నొల్ల, రాత్మసుఖులైనపుణ్యాత్ము♦లనుదినంబు.
పద్మపురాణము, ఆ 3 ప 44.

మ. నరకద్వారకవాటభేది యవమా♦నప్రాప్తిజాలంబు దుఃఖ
ఖరుజాపథ్యము పుణ్యలోకగమన♦ఘ్నం బస్ఖలత్కీర్తిసా
గరమంథాద్రి జనాపవాదహుతభు♦క్కాష్ఠంబు సత్కారసం
హరణోజ్జృంభము గీడుగాదె పరభా♦మాసంగ మెవ్వానికిన్.
పంచతంత్రము, వేంక. ఆ 4 పే 163.

సీ. మొదల నర్థవ్యయం♦బునకు సుత్తిగఁ బెట్టుఁ, బెట్టి జీవనముసైఁ ♦ బ్రీతి విడుచు
విడిచి యసన్మార్గ♦వృత్తికిఁ జేచాఁచుఁ, జాఁచి యాచారంబుఁ ♦ జొకసేయు
చేసి దుర్జనులగో♦ష్ఠికి మానసముఁ దూర్చుఁ, దూర్చి ప్రాభవలక్ష్మిఁ♦దొలఁగఁదోలు
దోలి నూరస్థితి ♦ మేలుగాఁ దలపోయుఁ, బోసి యన్యాయంబు ♦ పొత్తు గుడుచు
గీ. గుడిచి బంధుల కెడయగుఁ ♦ గులమువాయు, బైసివో కార్చుకొనుఁబాప♦పంకనిహతి
గూలుఁ గాల్జాటి వారక♦కూపమునను, సంతతస్త్రీరతుండు దు♦ష్యంతతనయ.
శకుంతలాపరిణయము, ఆ 4.

క. పరదారాపేక్షకులగు, పురుషుల కాయువు నశించుఁ ♦ బుణ్యము నెడు స
త్పురుషులు దూషింపగఁ దుది, నరకంబునఁ బడుదు రనెడి ♦ న్యాయము విడదే.
మొల్లరామాయణము, సుంద. ప 48.

క. సోదరి గోడలు గూతురు, సోదరసతి తుల్యలందు ♦ సోదరపత్నిం
గాదనక గూడినాఁడవు, మీఁదెఱుఁగక యట్టిపాప ♦ మెఱదునుఁగలదే.
నరసభూపాలరాజీయము, ఆ 3.

క. పరవనితలఁ గూడుట యతి, దురితావహ మన్యసతుల ♦ తోడుసుఖఁగాదే

హయుఁడు వరాంగచ్యుతుఁడై, పరిపరిగతుల నవమాన♦పడె నృపతనయా.

క. వరవర్ణినియైన జలం,ధరుసతి బృంద నెనసి హరి♦ నానాకృతులన్
ధరణీస్థలిఁ గష్టపడియె, నరులను వనచరులఁ గూడి♦ నరనాథసుతా.

క. సరసీరుహసంభూతుఁడు, ధరాధరతనూజఁ గాంచి♦తమిఁ గొనుటఁగదా
శిరమొకటి గోలుపోయెను, సుర లెల్లరు చీయనంగ♦ శ్రోణీశసుతా.

క. సురలోకేశుఁడు గౌతమ, తరుణీమణిఁ గలసి కాదె♦ తనదేహరుచిన్
దరుణులు రోయఁగఁ బాసెం, బరభామినిపొందు పొందె♦ పార్థివతిలకా.

క. శీతమయూఖుఁడు గీష్మతి, నాతిని బైకొనుటఁగాదె♦ నయమగుకళలన్
గేతిని బాసి చరించుట, భూతలపతితనయా సతుల♦ పొందు చెడు పిదుఁక్.

క. భూకాంతసుతా భృగుమని, లోకేశసుతనురుచరిత♦ లోలాత్మకుఁడై
హా కాదనకబలాత్కృతిఁ, బైకొని యిక్ష్వాకుసుతుఁడు♦ భస్ముముగాఁడే.

క. వేదవతునిపుత్త్రికయగు, వేదవతిని రావణుండు♦ వేధించి కటా
సోదరబంధుయుతంబుగ, మేదినిఁగూలుటయు వినవె♦ మితవాగ్భాషా.

క. పతిఁబాసి ఘోరవనమున, సతిచింతను ద్రిమ్మరు దమ♦యంతిన్ జిరచన్
మతిఁగోరి శబరుఁడు చనఁడె, హితవాక్కు లొకింత వినుమ♦ నృపవరతనయా.

క. సైంధవుఁడు కటకటా మో,హాంధుండై కృష్ణనీడ్చి♦ యాపదఁగనఁడే
గంధవహనూనుచేతను, బంధురగుణభూషితాంగ♦ పలుకులువినుమా.

లలితాలతావిలాసము, ప 356-364.

ఆ. భ్రాతృభార్యఁ బుత్త్రి♦ భార్య రజస్వల, భగిని హీనవనితఁ♦బతివిహీనఁ
గల్లుఁ,ద్రావువెలఁదిఁ♦ గలయువాఁడిలగురు, తల్పగతసముండు♦ తపసులార. 1697

శేషధర్మము, ఆ 2.

గీ. జ్యేష్ఠమాతయు భ్రాతృయా♦జినగమజ్ఞ, మాతులశ్వశురాచార్య♦మహిషులు తలి
దండ్రులసహోదరులు వీరు♦ దల్లులనఁద,గుదురు గురు తల్పగులువీరిఁ♦గూడువారు

గీ. మఱియు శూద్రకిరాతాది♦ మానినీగ,మనుఁ డధోభాగనిక్షిప్త♦ మస్తకుఁడయి
భషకపిశితంబు గుడిచి యేఁ♦బదియుగంబు,లనలమునఁ,గ్రాఁగిపుల్కసుఁ♦డైజనించు

క. నమ్మినవానినెలంతను, నెమ్మిని గూడిననరుండు♦ నిరతము పాపా
ణమ్ములహతుఁడై స్వాంగప,లమ్మఁ గుడిచి కీటకాది♦ లఘుజన్మఁ డగున్.

క. వెలవెలఁదులఁ గలసినవాఁ, డలఘుతరక్షుతజకూప♦మందు మునిఁగి దా
నిలుచునొకయుగమ్ము పిదపం, బలుజాగిలమై జనించు♦ బహుకాల మిలన్.

క. ఇలనేలిన నృపుత్తరుణ్ణిం, గలసినవాఁడు గురుతల్ప♦గ సమానుఁ డగున్

బలిమిని దరుణులఁ జెఱఁగొను, ఖలుని నిరయబాధలెన్నఁ♦గాదర మగునే.

శేషధర్మము, ఆ. సు. ఆ 3 పే 60.

క. తావలవఱన్న సౌఖ్యం, బేవలనను లేదు వలచె♦నే దుఃఖంచా
గావున నన్యస్త్రీరతి, యీవసుమతిఁ గూడ దందు♦రెఱిఁగినజాణల్.

సి. పణ్యాంగనారతిఁ♦ బాయకుండుటఁజేసి, మధుపానగోష్ఠికి♦ మనసు వెట్టు
మధుపానసుఖముచే♦ మరఁగి మాంసమున్కై, వేఁటపైఁ జిత్తంబు♦ విడియఁజేయు
వేఁటపైఁ జిత్తంబు♦ విడియ ధూర్తులతోడ, నర్థాళిజూదంబు♦ లాడఁ జొచ్చు
ననిళంబు జూదంబు♦ లాడుచుఁ దనయిచ్చ, దోడ్తోన చేయును♦దుర్వ్యయంబు
గీ. దుర్వ్యయుండయిపరుసంబుఁ♦దొనరఁబలుకు, పలికియంతటఁబరదండ♦లకుఁజొచ్చు
గాన వ్యసనంబునకు నాది♦కారణంబు, తలఁచిచూడఁగ వారకాం♦తారతంబు.

క. సురపతియును జంగురుఁడును, బరకాంతలఁ గోరికాదె♦ పనిచెడి దోషా
కరులై యపకీర్తులఁబడి, వరుసలు చెడి రందురెల్ల♦వారలు నవ్వన్.

చ. అరయఁగ మానహాని ధన♦హాని సమంచితకీర్తిహానియున్
బరమవివేకహానియును♦ బాంధవహాసయుఁ ప్రాణహానియున్
సురచిరపుణ్యహానియును♦ జొప్పడు నెప్పుడుఁ దప్పకుండఁగాఁ
బరసతిఁ గోరువారలకుఁ♦ బల్మఱు నెంతటివారికేనియున్.

క. పరనారీసంగమసుఖ, మరనిముసము పరధనాప♦హారణమున నిన్నో
దరపూర్తి గొన్నిదినములు, నరునకుఁ గలోపభోగ♦సరకము వీనన్. 1707

శృంగారమల్లాణచరిత్ర, ఆ 2.

భార్యాభర్తలధర్మములు

సి. పతి ప్రయత్నంబుతోఁ♦ భార్యభరించుచుఁ, గీడొందకుండ ర♦క్షింపవలయు
నవిరోధవృత్తి ధ♦ర్మార్థకామములు భా,ర్యానుకూలతఁ బతి♦ కతిశయిల్లు
భార్యావిహీనతఁ♦ బతికి వర్జ్రితత,యంబులో నొక్కటి♦యైన లేదు
దేవప్రతిథిపూ♦జావిధు లొనరింప, భార్యయు బతికి న♦పాశ్రయంబు
గీ. మగఁడు వెలిగాఁగ సతికిధ♦ర్మంబుభయము, గామమునుమున్న లభ్యమౌ♦గావుగాన
దంపతులు పరస్పరవశ♦తాప్రమోద, మగ్నమానసులై కూడి♦మనుట యొప్పు.

మార్కండేయ పురాణము, ఆ 2 ప 325.

భార్యావియోగము

సీ. అఖిలవత్సరములు ♦ నంబుజాక్షీవియో,గులకు విలంబులో ♦ గుణసముద్ర
యుభయాయనములు కాం♦తోరుదుర్విధులకు, నుత్తరంబులు విచి♦త్రోజ్జ్వలాంగ
బుతువు లన్నియు సుంద♦కీమారునకు శర,ర్తులు కీరవంశపా♦థోధిచంద్ర
సకలహాసములు యో♦షాకృతజనులకు, జ్యేష్ఠంబు లమలభూ♦యిష్టచరిత

గీ. పక్షములు రెండు బహుళముల్ ♦ ప్రాజ్ఞతిలక, తిథులశేషముదశములు♦ద్రిక్తతేజ
వారములు సర్వమును గురు♦వారములు ప్ర,సూనశరకాయప్రియవధూ♦శూన్యులకును

చమత్కారమంజరి, ఆ 2 ప 66.

గీ. విసులు గంధంబు మిగులను♦వెట్టి యగును, చెలులమాటలు చెవులకుఁ♦జేదులగును
ప్రాణపదమైనయంగనఁ♦బాయుకంటె,సుతీయఁదుఃఖంబుగలదొయి♦మ్మహిఁదలంప

శృంగారమల్లాణచరిత్ర, ఆ 3.

—♦ భార్యలేని బ్రబుకు ♦—

సీ. భార్యలేకయొనర్చు ♦ పండువు దండువు, కులకాంతవెట్టని ♦ కూడు గీడు
పత్నితోఁ బలుకని ♦ పలుకులు చిలుకులు, గృహిణిలేనికబంధ♦కేళి జాలి
జాయవాటింపని ♦ సరసముల్ విరసముల్, బ్రాణేశ్వరికిగాని ♦ పాటుచేటు
దయిత కైనేయని ♦ ప్రియములు భయములు,వల్లభ వెలియైన ♦ యిల్లు బొల్లు

గీ. ముద్దులకాంతసుద్దు లే♦ప్రొద్దు విఁని, చెప్పులు గవులు వృథావేయుఁ ♦ జెప్పనేల
యకట సతిలేని బ్రతుకేల ♦ యర్థమేల, వాహనము లేల కరు లేల ♦ వసుధ యేల.

పంచతంత్రము, ఆ 4 పే 149.

—♦ ముసలిమగఁడు—పడుచు పెండ్లము ♦—

క. నెలకొకసాఁడు గట్టెదుర ♦ నిల్వఁగఁ జూచినవాఁడుగాఁడు వీ
న్నుల కొకసాఁడు మాటవిఁ♦నోఁచినవాఁడును గాడు నవ్వులన్
వలపులఁ జల్లమేల్దవిఁ♦వాఁడును గాఁడతఁ డెంచువాఁడుఁగా
డలఙ్నవరాలితోడి ... ♦ యందనిబ్రూనిఫలంబు సెట్టికిన్.

సీ. మొరడువంగినసెట్టి ♦ ముదుకకు జవగాలి, మోము గానినివాని ♦ ముకుర మయ్యె
వగ్గుభర్తపవాఁతి ♦ వాతెఱి చండాల,వాటివండినపిండి♦వంట లయ్యెఁ
గొయ్యబూడివమేండ్లి♦కొడుకుకుఁ జెలినవ్వు, విపినమండలిఁగాయు♦నన్నె లయ్యె
వయసుపోయినబేరి ♦ వానికి సఖి ... గొండ లందనిబ్రూను ♦ పంగులయ్యె

గీ. బలితునకుఁ గోకిలాలాప ♦ శిలుఁగు టెలుఁగు, బధిరునకునైన సంగీత♦సాక మయ్యె

మెలఁతనీక్షించిగ్రుక్కిట్లు♦మిగింగుఁగాని, సౌఖ్యవే మియునెఱుఁగఁడ♦జ్ఞరతతముఁడు

సీ. పాఱవేయుటెకాని♦భక్ష్యంబు లిచ్చిన, వాతెఱిసనంటి వ♦వ్వాలుఁగంటి
చించివైచుటెకాని♦చీర లిచ్చిన గట్టి,రమునఁ గైసేయుదా♦ఱంపులాఁడి
తోలఁగఁజెట్టుటెకాని♦తొడవు లిచ్చినసొంపు, పసఁదేనఁ బూనఁద♦ప్పులువచెలువ
మగుడ నిచ్చుటె కాని♦మాడ లిచ్చిన ముల్లెఁ, గట్టుదాజఁటాగ♦కలువకంటి

గీ. యింటి ముంజూరుపెండెల♦నిడుఁటె కాని, పుఱ్ఱలిచ్చినముడువద♦ప్పాగరుమగువ
కుడిచి కూర్చుండి యిడియేమి♦గొడవఁ జేసె, వాగ్ధకంబున నాసార్థ♦నాహకుండు
పంచతంత్రము, వేంక. ఆ 2.

సహగమనము

క. చిచ్చుటికివసతి కెదురుగ, వచ్చు విమానములు ప్రాణ♦వల్లభుతోడన్
మచ్చిగ భోగించును దివి, నచ్చరలేములు భజింప♦నజకల్పంబున్.

సీ. బలభేదిసతులాతపత్త్రిముల్ ధరియింపఁ, బావకస్త్రీ లడ♦పములు దాల్పి
శమనభామినులు విం♦జామరంబులు వీవ, దైత్యసుగధరులు సం♦దడుల జడియు
వరుణకామినులు కై♦వారముల్ సేయంగఁ, గాలిలేములుపాడు♦కలు ఘటింప
ధనదకాంతలు రత్న♦దర్పణంబులు చూప, శూలిబాలికలు ని♦వాళు లొసంగ

గీ. గరుడగంధర్వపన్నగాం♦గనలు గొలువ, నగ్ని ముఖముల వెడలిన♦యలఱుంబోణి
మగనితోఁ గూడ దివ్యవి♦మాన మెక్కి, స్వర్గముననుండు నత్యంత♦వైభవమున.

క. కానిమిటితోఁ జితి నుఱికిన, వనజాసన మహిమఁ బొగడ♦వచ్చిన లక్ష్మీ
వనితామణి తొడలపయిన్, జనపున వసియించురాజ♦సము దగు కొత్తన. 1717
రుక్మాంగదచరిత్రము, ఆ 4 ప 94-96.

—♦ పతివ్రతామాహాత్మ్యము ♦—

సీ. ఉదయపర్వత మెక్కి♦కుండ భానునిఁ దొల్లి, వారించినది పతి♦వ్రతయు కాదె
పరిహారాబ్జజుల ము♦ష్వరఁ ధనూజులఁ జేసి, వాలినయది పతి♦వ్రతయ కాదె
ఒమఁ జట్టి మగని ప్రా♦ణము మామకన్నలు, రావించినది పతి♦వ్రతయ కాదె
ప్రజ లెల్ల మొక్కఁ♦గఁ గతిఁ గూడి వినుతింప, వర్తించినది పతి♦వ్రతయ కాదె

ఆ. సత్యశౌచములకు♦ జన్మదేహముపతి,వ్రతయ కాదె స్త్రీ♦మతమునందుఁ
గాన మహిఁ బతివ్ర♦తానుభావము పేర్మి, యభినుతింపఁ గలరె♦యన్యజనులు.
భోజరాజీయము, ఆ 6 ప 196.

—♦ అరిషడ్వర్గములు ♦—

సీ. ప్రకృతిసైకాకృతి ♦ పరిణామదేహంబు, తన్నఁగామూఢుఁడు ♦ దలఁచుఁ గానఁ
దదుపభోగ్యములైన ♦ ధనగృహాదులయందుఁ, దనకుభోగ్యములను ♦ తలఁపు పుట్టి
భోగ్యత్వబుద్ధిచే ♦ భోగింపఁ గామించు, భోగవిఘ్నములపైఁ ♦ బొడమఁ గినుపు
భోగంబు చవిసోఁక ♦ బొడములోభములోభ, మునకొండెఱుంగమి ♦ మోహ మొదవు
గీ. భోగ లోభ గర్వ♦ముల మదం బుదయించు, భోగసిద్ధికొఱకుఁ♦బోక పెనఁగఁ
గలుగు మత్సరంబు♦గాన దేహాత్మాది, జనితమీదురంత♦సంస్కరణము.

కవికర్ణరసాయనము, ఆ 5 ప 119.

—♦ కామము ♦—

ఉ. కామము ధైర్యవారణని♦కామము దుర్దమదుష్కరీయాలతా
దానము సత్కరీయాధృతిని♦గామము క్రోధముఖాదిపంచక
క్షేమము నాస్తికత్వకృతి♦సీమము దుర్వ్యసనాబ్ధిరాట్సుధా
ధామము సర్వదుష్టగుణ♦ధ్వంసము దానిఁ బరిగ్రహింతురే. దశావతారచరిత్ర, ఆరే.

—♦ క్రోధము ♦—

సీ. క్రోధంబు పాపంబు ♦ క్రోధంబునన చేసి, యుగుఁ జువ్వె ధర్మకా♦మార్థహాని
గడుఁ గ్రోధి కర్జంబు ♦ గానండు క్రుద్ధుండు, గురు నైన నిందించుఁ ♦ గ్రుద్ధుఁ డైన
వాఁ డవధ్యుల నైన ♦ వధియించు మటియాత్మఘాతంబుసేయంగఁ♦గడఁగుగ్రుద్ధుఁ
డస్మాదృశులకు ధ♦ర్మానుబంధుల కిట్టి, క్రోధంబు డాల్చుట ♦ గుణమె చెప్పు
ఆ. మెలుక గలుపమహత్త్వఁ ♦ డెటుక యజ్ఞలముల, నార్చుఁ గ్రోధమనుమ♦హానలంబుఁ
గ్రోధవర్జితుండు ♦ గుటుకొని తేజంబు, దాల్చు జేశకాల♦తత్త్వ మెఱిఁగి.

భారతము, ఆర. ఆ 1 పద్య 222.

క. కోపులు గురువధ కోడరు, కోపులు పరనిందసేయఁ ♦ గొంకరు కోపం
బాపదల కెల్ల మూలము, కోపము పాపములపాత్ర ♦ కోపానలమున్. 1722

భాస్కరరామాయణము, సుంద. పద్య 497.

సీ. చిర దయా గాంభీర్య♦పరిఖకు తాఁజేలు, నవ ధైర్య వప్రంబు♦నకు సురంగ
ఖల జాతి గుణ లతా♦వళికిఁ బ్రాఁకుడు చెట్టు, నిష్ఠురత్వం బను♦నిమ్మ కెరువు
కూర్మి వాచా కాల♦కూటుంబునకు వార్ధి, క్షమణ్య వన్య కు♦ద్దాను దవము
పరికటితాత్మజ్ఞాన♦ రవికి దుర్దిన వేళ, మూర్ఖతాస్థితికి సా♦ముఖ్యకరము
గీ. కోప మిటు లేనొ కాదొయో♦ భూపవర్య, నుదియు ప్రుదువచ్చినామా♦ దనావహించి
కటిములదరించె మొగవెల్లి♦ గానొనర్చె. బొసలుముడివెట్టెనుకుపుటం♦బులుగదల్చె.

కువలయాశ్వచరిత్రము, ఆ 2 పద్య 33.

సీ. ధర్మగృహాభీల♦దహనంబునర్జస, స్సాంతక చండక♦రాతపంబు
కామాంబుద నిరాస♦కారిపరిభంజన, మమృతామృతాంశు బిం♦బాస్తమయము
సర్వ సుఖోత్కర♦సారభేయవ్యాఘ్రి, మఖిలపరియోజన♦హాలహలము
స్నేహలతాతతి♦చ్ఛేద నోగ్రి లవిత్రి, మెల్లవారి కకాల♦మృత్యువ యవు
గీ. నీళ్ల నాఱుదు నీడచే♦ విలువ దణఁగఁ, బెప్పుడును గల్గు నలయదు♦మేశు నుఱుదు
మొక్కవోవదు దప్పదు♦ ముప్పాఁదెచ్చు, గ్రోధమదియుగ్రిశత్రువు♦గొనఁగనగునె
బిల్వేశ్వరీయము, బింబ. 5 పద్య 213.

—♦ లోభము ♦—

సీ. వినుము పాపముల కెల్లను, నధిష్ఠానంబు, లోభంబ యది కామ♦ లోలతయును
గ్రోధంబు మత్సర♦ద్రోహంబులును బర, ధనదారవాంఛలు♦ వైన్యపాటు
వ్రీడాతిమాసత్య♦విముఖభావంబును, గలిగించి ధర్మంబు♦ గలఁచి నరునిఁ
బ్రియు మాలి యేమిటి♦కయినమ గర్వించు, వానిఁగా సమకట్టుఁ♦గాన లుబ్ధ
ఆ. జనులఁ దొఱఁగి లోభ♦చనుతిరిం బడనిస, త్యవ్రీతులను బరమ♦ధార్మికులను
బాపభీతమతులఁ♦ బనిగొను లోభంబుఁ, జెందనీకు నీదు♦ చిత్తవృత్తి.
క. విను లోభము సజ్ఞానం, బును సద్భోధఫలప్రదములఁ♦ పుట్టును లోభం
బున సజ్ఞానము గావున, జననాయక లోభ ముడుగ♦♦సౌఖ్యము లొందున్.
భారతము, శాంతి. ఆ 3 పద్య 399, 402.

క. ధనముఁ గూడఁబెట్టి♦ దాయాదులకు నీక, సద్వ్రీయంబు సేయు♦ సరణిలేక
ధనమదాంధవృత్తి♦ దగిలివర్తించెడి, కామకుండు ముక్తిఁ♦ గాంచఁ గలఁడె.
కుబ్జాకృష్ణవిలాసము, ఆ 4 పే 95.

ఉ. ఏకడఁజొచ్చునోసుకృత♦ మెచ్చట డాఁగునొ తృప్తియెప్పుడో
పోకడశాంతికెందణఁగి♦పోవునొ సౌఖ్యము! మానకేమియా
నో! కృపయెట్లు మాయమగు♦నో ? యశమేగహనంబుదూఱునో
లోకమునందెఱుంగ మొక♦లోభమెదిర్చినమాత్రఁజిత్రమై. 172
చ. ఇదుమనుధర్మశాస్త్రకథ♦ లిన్నియు మిథ్యలు కూటిమాత్రమున్
గుమచుట దుర్వ్యయంబు కొడు♦కుం బగవాఁ డడుగంగఁ జూచునే
గడపటిప్రాణమన్న సుఖ♦గౌరవమన్నను దైవమన్న నే
డ్డడయుధనంబ తత్త్వమనఁ♦గా వినుమర్మమపొమ్మ లోభికిన్.
కవికర్ణరసాయనము, ఆ 5 ప 128-129.

—♦ మోహము ♦—

గీ. చంద్రసూర్యాగ్నిరుచులచే ♦ సడలిపోని, యట్టిమోహంపుటిర్ల్లచే ♦ నంధులగుచు
సౌఖ్యమార్గంబు గానక ♦ సకలజనులుఁ, గూలుదురు మాత్సగర్భంధ♦కూపతతుల
క. మునుగలిగియు గూపతినం, గనియును విషయముల మతియుఁ♦ గాంక్షించునిహా
యనుభవముఁబోఁద నెఱుఁగని, మనుజాధముమోహమొరుల♦మాటలవిడునే ?
గీ. మరలకుండుట యెఱిఁగియు ♦ మఱువలేరు, విడకపోరామియెఱిఁగియు♦విడువలేరు
కాని పనియూటయెఱిఁగియు ♦ మానఁజాల, రద్భుతముగాదె మోహాంధు♦లైననరులు
కవికర్ణరసాయనము, ఆ 5 ప 129-132.

—♦ మదము ♦—

ఉ. మేరువుఁబూరిగాఁదలఁచు ♦ మిన్నఱిచేతన మూయఁజాలికొనున్
నీరధిఁ బుక్కిలింతునను ♦ నిర్జరనాథుఁడ నేన పొమ్మనున్
ధారుణిపెల్లగింతుననుఁ ♦ దానొకమానవకీటమైన నె
వ్వారలు మాన్పలేరిది ధ్రు♦వంబు మదంబనుసన్నిపాతమున్.
చ. గురువులకంటెఁ జుల్కనయుఁ ♦ క్రూరతకంటెహితంబు దుర్జనో
త్కరములకంటెఁ జుట్టులు వృ♦థాకలహంబులకంటెఁ గృత్యముల్
దురితమకంటెమేలు పర♦దూషణవృత్తముకంటె వేడ్కయున్
ధరఁదమకంబుకంటె మతి♦ధన్యతగల్గదు మర్త్యకోటికిన్.

—♦ మాత్సర్యము ♦—

క. ఇచ్చెదనను సర్వస్వముఁ, జొచ్చెదనను మర్త్యఁడెదిరి♦సోదరుడైనఁ దుదిన్
జచ్చెదనను వెడపనికై, మచ్చరమునకంటెఁగీడు ♦ మతియుంగలదే ?
కవికర్ణరసాయనము, ఆ 5 ప 133-135.

—♦ తృష్ణ ♦—

క. అది సర్వదోషములకా, స్పదమది మరితక్రియానుబంధంబులకున్
మొదలు నిరంతరదుఃఖప్రద మని మది నెఱిఁగి తృష్ణఁ♦బాతురు సుమతుల్. 1786
భారతము, ఆర. ఆ 1 పద్య 25.

ఉ. వీతఖలీనమై యతుల♦వేగమున వ్రేగినగాలు ద్రొక్కుతో
ష్ణాతురగంబు నెక్కి యల ♦ సన్నిధిఁ జేర్చుడకుండువానికిం

జేతెఁడు నేలమేరుగిరి♦సింధువు వత్సపదంబు దూరత్న
ష్ణాతనుఁడైనవానికిని ♦ జాంకగతార్థముదవ్వు వెద్దయున్. 1787
పంచతంత్రము, వేంక. ఆ 2.

—♦ దుర్వ్యసనములు ♦—

గీ. వెలఁది జూదంబు పానంబు♦వేఁట పలుకు, ప్రల్లదంబును దండంబుఁ♦బరుసఁదనము
సొమ్మ నిష్ప్రయోజనముగ ♦ వమ్మనేఁత, యనెడు సప్తవ్యసనములఁ♦జనదుతగుఁబు.
భారతము, ఉద్యో. ఆ 2 ప 44.

సీ. వేఁటఁబొండుతుమా♦విభుఁడు కోపమునొందె, ధూర్తసంగతినైన♦ధుండునొగిలెఁ
బానంబుసనుయాద♦వానీకమిలఁగూలెఁ, బరుషోక్తిఁ గౌరవ♦ప్రతతిసమసెఁ
గతినదండమునపా♦గధుఁడు మేనుదొఱంగె, భామినీరతిసింహ♦బలుఁడు గెడసెఁ
దగనియీవిఁ ద్రిశంకు♦ధరణిపాలసుతుండు, తలపోయరాని దు♦ర్దశఁజరించెఁ
గీ. గావ్యసనంబులేడును♦గానివగుట, యెట్టిఁగి ఘనమున నందులో♦నించుకైనఁ
దగులొనర్పకనిల్చిన ♦ ధరణిరొల్లు, నేలు నిష్కంటకముగ భూ♦పోత్తమంబు.
రుక్మాంగదచరిత్రము, ఆ 1 ప 4.

శా. ఆలస్యంబును గామిసీజనరతి♦వ్యాసక్తియున్ జన్మభూ
లోలత్వంబును రోగమున్ ఘనభయో♦ల్లోభంబు సంతోషమున్
బోలంగా నివి యాఱు నెప్పుడు జగ♦త్పూజ్యప్రతాపోదయ
శ్రీలంజెందఁగ విఘ్నకారణములై ♦ చెల్లున్ ధరామండలిన్.
చ. నెలఁతయు జూదముం బగటి♦నిద్రయు వేఁటయుఁ బానమున్ సదా
వలవనినిర్ణయంబుఁ బరి♦వాదము వాజ్యము నాటపాటలున్
నిలనగుకామజంబు లివి♦యిందున సక్తుఁడుగాక మైవడిన్
వలయు నొవర్ప నెందుదళ♦వర్ధమునన్ శశివంకభూషణా. శకుంత, ఆ 4.

—♦ వేఁట నిరసనము ♦—

మత్త. వేఁట లాడఁగ దూషితఁబులు♦వేఁట లార్యవిరోధముల్
వేఁట లూర్జితధర్మహీనులు ♦ వేఁట లక్రమమార్గముల్
వేఁట లుగ్రతరాఘశాలలు♦వేఁట లత్యపవాదముల్
మాట లేటికి భూప! వేఁటల్లు♦మాని యుండుము సుస్థిరిన్.
రుక్మాంగదచరిత్ర, ఆ 3 ప 77.

సీ. పోళెంబు పసువులఁ ♦ బొడము ఖేదంబుసఁ, దగవొట్టి వడవాఁకి ♦-తనువు వలఁగు
నవ్వొదకంబులా♦యాయి వేళల లేక, బొమికగోగ మెద్దివో ♦ భుజ్జవించు

వలమాతి యుగ్రసత్వము లాగ్రహంబున, బయిపచ్చెనేని నొప్పమి ఘటిల్లుఁ
దలివేచి పొదలలోఁ ♦ గరులచాటున శతృ,లనుగాఁచిన బ్రాణహాని పుట్టు

గీ. నన్యాయాగతధర్మంబు♦లాచరింపఁ, గాలవేళలుతప్పుటఁ ♦ గలుమసుందు
నంమ సప్తతఁబొందు రా♦జ్యాభివృద్ధి,వలనుగానిది వేఁట భూ♦వరతనూజ.

శకుంతలాపరిణయము, ఆ 4.

—♦ ద్యూత నిరసనము ♦—

సీ. ఆహారవేళ శ♦య్యారతినంతఃపు,రాంగనాశ్లేళి సౌ♦ఖ్యములు దొఱఁగు
గెలుపోటములు రెంటి♦వలన నుత్సాహద్వై,న్యములఁ జిత్తము ప్రీతి♦నంద దెపుడుఁ
దమియుపత్సరము డెం♦దమునసంతంతకుఁ,బొడమికానఁడు ప్రొద్దు♦పొడుపుఁగ్రుంకు
నెకసాయమై పండె♦మెక్కించి యోడెనేఁ, గలధనంబెల్లను ♦ బొలిసిపోవుఁ

గీ. గెలనినోడించువిధముఁదా♦గెలుచువిధముఁ,దలఁచుకొనుచునురాజ్యతం♦త్రంబుచాఁగు
తీతిఁ గోల్పడి యంచిత♦ఖ్యాతిఁ బాయు, నెరప నొప్పదు జూదంబు♦నృపకుమార.

శకుంతలాపరిణయము, ఆ 4.

—♦ సురాపాననిరసనము ♦—

ఆ. మొదలిపెక్కుజన్మ♦ములఁ బుణ్యకర్మముల్, పరగఁ బెక్కు సేసి♦పడయఁ బడిన
యట్టియొయ్యనొక జనుల ♦ కతుణమాత్రిన, చెఱుచు మద్యసేవ♦సేయ నగునె.

క. భూసురు లాదిగఁ గలజను, లీ సుర సేవించిరేని ♦ యిది మొదలుగఁ బా
పాసక్తిఁ బతితు లగుదురు, చేసితి మర్యాద దీనిఁ♦జేకొనుఁడు జనుల్.

భారతము, ఆది. ఆ 8 పద్య 129, 131.

సీ. త్రాసి యూనాఁడు మ♦త్తాగొని పోరలాడు, నెఱుఁగఁ డుల్లములోన♦నెదిరిఁదన్నుఁ
బనిలేక మాపుఁగో♦పపిసాదంబులు, భావింపనేరఁడు ♦ నావివరస
విప్రలాపము లాడు ♦ విడువఁడు మేలంబు, నూటనొక్కటిలేదు ♦ మాటనిజము
గుప్తి సేయఁగ నోపఁ ♦ డాప్తరహస్యంబు,లొఁగాములనుదెలి♦యంగలేఁడు

గీ. లజ్జ వొలియించుఁ దాలిమి♦యుజ్జగించు, నింద కొడిట్టు శీలంబు♦చిందఁ జేయు
బ్రహ్మహత్యకు ములుసూప పాపవితతి, పానగోష్ఠివిధంబు భూ♦పాలపుత్ర.

శకుంతలాపరిణయము, ఆ 4.

— యాచకుఁడు ♦—

క. చరణములు వడఁకు భీతిం, బరవశమో వొడలు రాలు ♦ పడు నెలుఁగాహా
మరణమునఁ నెట్టిచిహ్నము, లరయన్ యాచకుఁడు దాల్చు ♦ నచ్చిహ్నములన్.

పంచతంత్రము, వేంక. ఆ 2.

చ. నతుపవఁగఁ బొత్రుపొ టొదవు ♦ నాలుక యాడదు మాట లాడఁగా
దొడఁగిన నీరెలుంగువడుఁ ♦ దొల్లిటిపొంకము డొంకి దేహముల్
వడఁకు భయంబు గ్రమ్మి డుర♦వస్థలఁ దల్లడమందు వేఁడుచో
జెడుగగు నర్థికిన్ మరణ♦చిహ్నము లన్నియుఁ దోఁచునారయన్.

పంచతంత్రము, నారా. సుహృ. ప 114.

—♦ స్వయంకృతాపరాధి ♦—

ఉ. వేసటతోడిపల్కు తను♦వేపనభావము సోష్ణతీవ్రని
శ్వాసము గద్గదస్వరము ♦ శంకితదృష్టికజోలహస్తవి
న్యాసము వాడుదేఱువద♦నంబు స్వయంకృతఘోరకల్మష
వ్యాసితలక్షణంబు లని♦తత్త్వవిధిజ్ఞులు సెప్పి రేర్పడన్. 1750

—♦ సుఖదుఃఖములు ♦—

క. శకటగతచక్రభంగిన్, సుకరములై తిరుగుచుండు ♦ సుఖదుఃఖము లిం
తకు ఖేద మంద నేటికి, సకటా సంతోషయుక్తుఁ♦డగు టొప్పుఁ గదా.

పంచతంత్రము, వేంక. ఆ 1 2.

—♦ కలిమిలేములు ♦—

క. ఓడల బండ్లును వచ్చును, ఓడలు వాబండ్లమీఁద ♦ నొప్పుగ వచ్చున్
ఓడలు బండ్లును వలెనే, వాడంబడుఁ గలిమిలేమి ♦ వసుధను సుమతీ. సుమతిశ. ప24.

—♦ మనుజపశుప్ర ♦—

క. కసవుఁ దినుఁ గూడుఁ దెమ్మని, కసరదుబరువిడినమోయముఁ ♦ గర్మనమునకున్
విసువదు మాఁతోడ్డాడదు, పసరమునకు సరియె మనుజ♦పశు వెప్పటికిన్.

పంచతంత్రము, వేంక. ఆ 1 పే 16.

—♦ శత్రుతుల్యాలు ♦—

క. శత్రుఁడు చదువనిపుత్త్రుఁడు, శత్రుఁడు బుణకారియైన ♦ జనకుఁడు మిగులన్
శత్రువు రూపసియగుసతి, శత్రువు దుశ్చరితయైన ♦ జనని తలంపన్.

విక్రమార్క-చరిత్రము, ఆ 5 ప 159.

—♦ రాజకన్యకాగుయుఁడు ♦—

చ. సదమలవర్తనుండు, బహు♦శాస్త్రపురాణకథావధానతా
స్పదుఁడు, యశస్వి, సర్వమత♦సమ్మతశీలుఁడు, సత్కులీనుఁడున్
ముదుసలియున్, బ్రశాంతుఁడగు ♦ భూసురముఖ్య వివేకవైభవం
బొదవఁగ రాజకన్యలకు ♦ నోజ్జలుగా నియమించు టొప్పగున్. 1755

సయనోత్సాగము, ఆ 1 ప 105.

ఉద్యోగి

గీ. అమలమందోకములు పల్వలమున బక్కు, లరసి కాసారమున జేరలరుగుకరణి ·
నథిక ధనములు సత్సహోదరులుఁ దివిరి, ధరణి నుద్యోగిఁ బ్రాపించుఁపమతుఁ డామ

నిరుద్యోగి

ఉ. అచ్చుపడ నీతిశాస్త్రంబువచ్చె నేనిఁ, బొరి నిరుద్యోగి ఫలసిద్ధిఁబొందలేఁడు
తెల్లమంఘుండు కరమున దీప ముండెఁ, నేని యచటిపదార్థంబుఁ గాన లేఁడు.
క. ఉద్యోగరహితు నలసుని, నుద్యత్సాహసవిహీను కొల్లదు సిరి సం
పద్యోగుఁ గొల్వఁ జేరదు, చోద్యముగా వృద్ధుఁ దరుణిచూడనిభంగిన్. 1758

నిత్యసంతోషము—త్రిప్తి

గీ. నిత్యసంతోషవంతుఁడై నెగడునాని, కన్నిచోటుల సంపద లానియుంఘుఁ
జెప్పులిడికొన్న కాళ్లకిషితలంబు, తోలు గప్పిన చందమై తోఁచుఁట్లు.
క. ఏఱేళ నెంత దొరకిన, నాఱేళల నంతచాలుఁనని తనమదిలో
భావించి సుఖము నొందుట, భూవర సంతోష మనఁగఁబొగడొందు మహిన్.

పంచతంత్రము, వారా. సుప్ర్యా. ప 121, 131, 142, 150.

—♦ గద్య ♦—

శ్రీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ సుకవితావిలసితచరణజకులసంజనిత, బాసరి కొండయాఖ్యసుజనసుత, పీఠికాపురపరిభుపోషిత, సకల జనవిధేయ, లక్ష్మణ నామధేయ సంకలితంబైన వర్ణనరత్నాకరమునందు తృతీయభాగము సంపూర్ణము.

శ్రీ

పరమేశ్వరాయనమః

వర్ణనరత్నాకరము

చతుర్థభాగము

నవగ్రహస్తుతి

చ. అరుణ శశాంక మంగళ బుధామరమంత్రి నిశాచరేభ్య భా
స్కరసుత రాహుకేతువులు ♦ సౌమ్యత నొంది యవక్రమూర్తులై
గురుకుగ నిల్చి యాపదునొ♦కొండవరాశిఫలం బొసంగి భా
సురశుభవీక్షణస్ఫురణం♦ జూతురు మత్కృత కావ్యకన్యకన్.

మహాలక్ష్మీపరిణయము ఆ 1 పే 8.

మన్మథస్తుతి

క. హరుఁ డాడిగ సకలచరా, చరమయజీవాళి నెల్ల ♦ సతతముఁ థానూ
తురులుగ వలగతిఁ జేసిన, మరుఁ డీవుత మఖిలవశ్య♦మతి మత్కృతికిన్.

కుమారసంభవము నన్నె. ఆ 1 ప 8.

మ. తనదుర్వారతరప్రతాపమునఁ జి♦త్తస్నేహముల్ గట్టిసే
యు నితం జెట్టి విదగ్ధుఁడో తలఁప నో♦హో యంచు లోకంబు గో
సనఘుచ్ఛం గరమొప్ప దర్పకుఁడు రా♦జత్సుందరాకారు నో
ధనసంపన్నుఁ గృతీశ్వరుం బ్రచురసౌ♦భాగ్యాన్వితుం జేయుతన్.

దశకుమారచరిత్రము, ఆ 1.

చ. గొనయము తమ్మినూల్ చెఱకుఁ♦గోల ధనుర్లత భూత్ర లమ్ము లే
టును నొకమాటు తా నతనుఁ♦మన్ మఱు నుగ్రి జయించి జీవకా
శి నొడుచు టేమి చెప్ప నని♦చేయుమతుల్ తగు మోహనప్రవ
ర్తనగలకాముఁ డీవుత ము♦ఖలబున మీ కిలఁ గామసౌఖ్యముల్.

1764

విక్రమసేనము.

అష్టాదశపురాణములు

మ. భువి బ్రహ్మాండము వామనంబు గరుడంబున్ స్కాందముగ్ గూర్మభా
గవ తాగ్నేయక మార్కండేయ మత్స్యలైంగములు మార్కండేయమున్ బాద్మవై
ష్ణవ శైవంబులు నాదియుము భవిష్యబ్రహ్మవైవర్తది
వ్యవరాహంబులునాఁ బురాణములు ముయ్యాఱయ్యె విప్రోత్తమా.

విష్ణుపురాణము, ఆ 4 ప 99.

సీ. బ్రహ్మాండము బ్రహ్మ♦బ్రహ్మవైవర్తముల్, వారాహవాసిష్ఠ ♦ వామనములు
పద్మపురాణంబు ♦ భాగవతము గారుడంబు భవిష్యోత్త♦రంబు మఱియు
స్కాందపురాణ మార్కండేయ మాత్స్యలైంగ్యంబులు నారదీ♦యంబు వైష్ణ
వంబు నాదిత్యకూ♦ర్మంబు లిట్లునఁ బ్ఖ్యుల విశ్వలోకవి♦ఖ్యాతిఁ గాంచి
గీ. వెలయు నష్టాదశపురాణ♦ములును మఱియు, నుపపురాణంబులును జూడ♦నుర్విలోన
రమణ నీవిశ్వకర్మపు♦రాణమునకు, గరిమనంగంబులాయుపాం♦గములుగాఁ.

విశ్వకర్మపురాణము, ఆ 1 పే 6.

పురాణపఠనము

శా. ఆద్యంతంబులఁ జేటి తెల్లముగ వా♦క్యార్థంబు లార్యావళీ
హృద్యంబౌ పటుభావముం దెలుపుచున్ ♦ శ్రీరాగముఖ్యంబులం
జోద్యంబౌ శ్రవణోత్సవంబు నెరయన్ ♦ శ్రోతల్ సభన్ మెచ్చఁగా
నుద్యత్తోషిఁ బురాణముల్ సదువుధ♦న్యుం డొందు భద్రంబులన్.

శేషధర్మములు, అ. సు. ఆ 2 పే 47.

పురాణశ్రవణము

క. దినదినముఁ బురాణములను, వినువారికి నిత్యకృతవి♦విధదోషంబుల్
జను గంగాస్నాన మొనర్చినసుకృత మనారతంబు ♦ సిద్ధించు వృసా. 1768

శేషధర్మములు, అ. సు. ఆ 2 పే 47.

పురాణలక్షణములు

గీ. సరవి సర్గంబు నాఁ బ్రతి♦సర్గ మనఁగ, వంశసంతో వశేవంశా♦ను ♦ చరితములనఁ
గ్రమపరిపాఠ్తి చువ్వంత♦గము లనంగ, లలిఁ బురాణంబునకు నైదు♦లక్షణములు.

కాశీఖండము, అ 1 ప 74.

భారతమాహాత్మ్యము

ధర్మతత్త్వజ్ఞులు ♦ ధర్మశాస్త్రం బని, యధ్యాత్మవిదులు వే♦దాంత మనియు
నీతివిచక్షణుల్ ♦ నీతిశాస్త్రం బని, కవివృషభులు మహా♦కావ్య మనియు
లాక్షణికులు సర్వ♦లక్ష్యసంగ్రహ మని, యైతిహాసకు లితి♦హాస మనియుం
బరమపౌరాణికుల్ ♦ బహుపురాణసముచ్చ,యం బని మహిం గొని♦యాడుచుండ
వివిధవేదతత్త్వ♦వేది వేదవ్యాసుం, డాదిముని పరాశ♦రాత్మజుండు
విష్ణుసన్నిభుండు ♦ విశ్వజనీనమై, పరగుచుండఁ జేసె♦భారతంబు. 1770

ఆయురర్థులకు దీ♦ర్ఘాయురవాప్తియు, సర్థార్థులకు విపు♦లార్థములును
ధర్మార్థులకు నిత్య♦ధర్మసంపాప్తియు, విజయార్థులకు మహా♦విజయవతియుం
బుత్రార్థులకు బహు♦పుత్రసమృద్ధియు, సంపదర్థుల కిష్ట♦సంపదలును
గావించు నెప్పుడు ♦ భావించి వినుచుండు, వారల కిమ్మహా♦భారతంబు

భక్తియుక్తు లైన ♦ భాగవతులకు శ్రీ,వల్లభుండు భక్త♦వత్సలుండు
భవభయంబు లెల్లఁ♦బాపి యిష్టార్థసం,సిద్ధిఁ గరుణతోడఁ ♦ జేయునట్లు.

అమితాఖ్యానకశాఖలం బొలిచి వే♦దార్థామలచ్ఛాయ మై
సుమహాపర్వచతుష్క-పుష్పవితతిన్ ♦ శోభిల్లి కృష్ణార్జునో
త్తమనానాగుణకీర్తనార్థఫల మై ♦ ద్వైపాయనోద్యానజా
తమహాభారతపారిజాత మమరున్ ♦ ధాత్రీసురప్రార్థ్య మై.

సీ. ఇమ్మహాభారతం♦బిమ్మలఁ బాయక, విహితావధాను లై ♦ వినుచు నుండు
వారికి విపులధ♦ర్మారంభసంసిద్ధి,యగుఁ బరమార్థంబ ♦ యాశ్రమమున
వేదములు నాలుగు ♦ నాదిపురాణముల్, పదునెనిమిదియుఁ ద♦త్ప్రమితధర్మ
శాస్త్రంబులును మోక్ష♦శాస్త్రతత్త్వంబులు, నెఱిఁగినఫల మగు ♦ నెల్లప్రొద్దు

ఆ. దానములను బహువి♦ధక్రతుహుతజప, బ్రహ్మచర్యములను ♦ బడయఁ బడిన
పుణ్యఫలముఁ బడయఁ♦బోలు నశేషపా,పక్షయంబు నగు ఈ♦భంబుఁ బెరుఁగు.

భారతము, ఆది. ఆ 1 ప 71.

సీ. కమనీయధర్మార్థ♦కామమోక్షములకు, సత్యంతసాధనం♦బయినదాని
వేడ్కతోఁ దవిలి తక్♦షించు చున్న వారల, కభిమతశుభకరం♦బయినదాని
రాజుల కఖిలభూ♦తాజ్యాభివృద్ధిని, తాద్యభ్యుదయప్రవం♦బయినదాని
వాఙ్మనఃకాయప్ర♦వర్తితా నేకజ, న్మాఘనిబర్హణం♦బయినదాని

ఆ. సత్యవాక్పరిబంధ ♦ శతసహస్రశ్లోక, సంఖ్యమయినదాని ♦ సర్వలోక

భూజ్య మయినదాని ♦ బుధనుతవ్యాసము,హాముని[ప్రణీత ♦ మయినదాని.
ఉ వినుతపరాక్రముల్ ధృతవి♦వేకులు సత్యసమన్వితుల్ యశో
ధనులు కృతజ్ఞు లుత్తములు ♦ ధర్మపరుల్ శరణాగతానుకం
పను లనఁగాఁ బ్రసిద్ధు లగు♦భారతవీరులసద్గుణానుకీ
ర్తనముల నొప్పుదాని విడి♦తం బగుదాని సభాంతరంబులన్.

భారతము, ఆది. ఆ 1 పద్య 31, 33, 65, 71, ఆ 3 ప 9-10.

గీ. మానుగా నింద్రియంబుల♦లోన మనసు, సురటలోవ ముకుందుండు ♦ నరులలోన
బ్రాహ్మణుఁడుఁబోలెనెక్కుఁడై♦భారతంబు,వెలయుసకలదివ్యపురాణ♦వితతిలోన.
క. జలపూరము పాండవకథ, జలరుహనివహాములు విదిత♦సరసాఖ్యానం
బులు మృదుపదములు హంస,మ్ములు వేదిని భారతాఖ్యఁ ♦ బొలుచుకొలనికిన్.

మార్కండేయపురాణము, ఆ 1 ప 51-52.

భారతపఠనము

ఉ. అససూయున్ జితకామరోషుఁ గమనీ♦యాకార సత్యోక్తి
లు నశేషాగమశాస్త్రతత్త్వనిపుణున్ ♦ లోకజ్ఞు వాగ్మిన్ బుజున్
జనతాసమ్మతు భవ్యభక్తినియమ♦శ్రీద్ధాసమేతుం బ్రియం
బున సత్కారము లొప్ప వాచకునిఁగాఁ ♦ బూజించి యుంచం జనున్.
గీ. అతఁడు విమలవస్త్రోపవీ♦తాంగరాగ,మాల్యభూషణశోభియై♦ సహితలిఖిత
హృద్యమగుపుస్తకముఁగొని♦యెఱమియొలయఁ, బ్రాజ్మఖోదఙ్ముఖత్వత♦త్వరితసుండి.
క. నారాయణు నరుని నమ,స్కారంబునఁ దలఁచి వాణిఁ ♦ గల్యాణి నెపం
జేసి వేదవ్యాసుల, నారాధించి మతివలయుఁ ♦ బ్రారంభింపన్
చ. మునుకొని పోవ కెంతయును ♦ ముట్టుక నిల్పఁగ భావమున్ రసం
బును వెలయం దగుల్పడక ♦ పొందుగ వాక్యవిభాగ మొప్పఁగా
నెనిమిదితానకంబులను ♦ నేర్పడి పర్ణము లుల్లసిల్లుసే
ల్పెనయఁగ వాచకుండు కడు♦నింపగురీతిఁ బఠింపఁగాఁ దగున్.

భారతశ్రవణము

క. వినుఁ డమ్మికయును భక్తియు, నెనయఁగ శుచియై శమంబు ♦ ఋజుతయు సత్యం
బును గల్గి విమత్సరమతి, వినవలయును భారతంబు ♦ విధియుక్తముగన్.
క. పరువడి పర్వసమాప్తుల, వరవర పుణ్యాహవాచ♦వపురస్సరభూ
సుర భోజన పూజనవిధు, లిరవుగ నొనరింపవలయు ♦ నెంతయుఁ బ్రీతిన్. 1783

సీ. ఆదిపర్వము విని ♦ యంచితమూలఘ,లాజ్యమగ్రహారు ♦మైనపాయ
సమున బ్రాహ్మణతుష్టి ♦ సలుపుట ధర్మంబు,విను సభాపర్వంబు♦విని హావిష్య
మిమునది యారణ్య♦మింపార విని తని,పండ్లును మేలిచుం♦పలును శీత
జలకుంభములుగల♦ సర్వకామసమృద్ధి, గలిగించునన్న మిం♦పొలయ నొసఁగఁ

గీ. దగు విరాటపర్వము విని♦తద్విధంబు, చేసి మతియు విశేషించి ♦ చిత్రనూత్న
వివిధరమ్యాంబరంబులు ♦ వేడ నిచ్చుట ర్హ మున్ను తాంశువంశమ♦ హోద్ధిచంద్ర.

గ. నవగంధమాల్యపూర్వక, వివిధాన్నమూ లధికకల్పి ♦ వెలయసమర్పిం
పవలయు వినయముతో వి,ప్రవరుల కుద్యోగపర్వ ♦ పర్యాప్తియొడన్.

క. సరసమును సుగంధియునగు, పరమామృతతుల్యబహుళ ♦ పానములన్ భూ
సురులకు నభీష్టభోజన,పరిణతి సేయునది భీష్మ♦పర్వసమాప్తిన.

క. మనుజేంద్ర ద్రోణపర్వం,బున కడపటి ధరణిదేవ♦ముఖ్యులకుం గో
రిన తుము పసుచ్చి బొణా,సనశరకాష్ఠేయకమూ లా♦సంగవలయమున్.

గీ. కర్ణపర్వంబు దా విని ♦ కడను నగ్ని,జన్మలకు సన్న మిమునది ♦ శల్యపర్వ
మున నప్రూపమోదకఘృత♦భూరిహైన, యంచితాహారకల్పన ♦ హర్షా మనఘ.

క. ఘృతముద్దనూపబహుళం, బతులితభోజనము సౌ ప్తి♦కాంతంబున స
న్మతి నొడఁగూర్చి ధరాదే,వతలకుఁ బరితృప్తిచేయ♦వలయుం బ్రీతిన్

క. స్త్రీపర్వంబునరత్నము,లోపి తొలుత నిచ్చి బ్రాహ్మ♦ణోత్తమతతికిన్
భూపాల నేసుమొప్ప మ,హాపూర్తిగఁగుమవఁబెట్టు♦నది కడు భక్తిన్.

గీ. శాంతిపర్వమ్ము నానుశా♦సనికము మఱి, పూర్ణమైనప్పు డాజ్యసం♦పూర్ణసృష్టి
మృదుహావిష్యాన్న మిమునది ♦ మేదినీసు,పర్వులకు భవ్యదక్షిణ♦పూర్వకముగ.

గీ. వరుసనశ్వమేధాశ్రమ ♦ వాసపర్వ, యుగ్మమున భక్ష్యభోజ్యాది ♦ యుక్తవాంఛి
తాన్నమును హావిష్యంబు నిం♦పారఁ గుడుచు,వాకు ధాయశిదేవతా♦వర్యులెలమిం.

క. అనులేపములును మాల్యము,లును వస్త్రయుగ్మలును నిచ్చి ♦ లోకోత్తరభో
జన మిమునది దగ మౌసల,ముపఁ దక్కినరెండుపర్వ♦ముల సవ్యళముగనిన్.

క. వాచకుఁడు సంతసిల్లిన, నాచతురాననునిఁ దొట్టి ♦ యుపకరణములు భ
వ్యాచారతుష్టి నొందుము, రాచంద మొనర్వ నిచ్చు ♦ వభ్యుదయంబున్.

గీ. అనఘు వాచకుఁ డెట్లున్న ♦ యప్పుడఖిల,మునకు నాలేఖనుండుఁ ద్ర♦క్ష్యాతిరోడ
నిష్టశుభదంబు సభ్యుల♦ నెల్ల నీగి,వలన నలరించి ధీపన ♦ వడయవలయు.

క. భారతపంచమవేద, ప్రారంభమునపుడుఁ దత్స♦మాప్తిని వెలయున్
ధీరమతిని బహునిష్ప్రప,యూరాధనయుదిమహార్థి ♦ సాపాదింపన్. హరివంశము, ఉత్త ఆ10.

—♦ పర్వసంగ్రహము ♦—

క. మదిఁ బౌష్యపర్వ మాదిగఁ, బదునెనిమిది పర్వములను ♦ బర్వి మనఃప్రీ
తిప మగుచు నాదిపర్వం, బది వినఁగా నొప్పు భార♦తాఖ్యం బగుచున్.

—♦ సభాపర్వము ♦—

క. పర్వి సభా పర్వితిగ నవ,పర్వములను విస్తరిల్లి ♦ పండితచేతో
నిర్వృతిఁ జేయుచు నొండవ, పర్వమునా రమ్య మగు స♦భాపర్వ మిలన్.

—♦ ఆరణ్యపర్వము ♦—

క. ఆరణ్యపర్వ మనఁగా, నారణ్యప్రముఖసోడ♦శాంతఃపర్వా
ధార మయి సకలనూకిస, భారమ్యం బగుతృతీయ♦పర్వము వెలయున్.

—♦ విరాటపర్వము ♦—

క. పర్వుచు వైరా టాధిక, పర్వచతుష్టయమునను స♦భారంజన మై
సర్వజనోజ్జ్వలము నాలవ,పర్వము సాఁదగి విరాట♦పర్వము వెలయఁగున్. 1800

—♦ ఉద్యోగపర్వము ♦—

క. విదితం బై యుద్యోగము, మొదలుగఁ బదుకొకఁడుపర్వ♦ములఁ జెంతయు నొ
ప్పిద మై యొనవపర్వం,బిది సా నుద్యోగపర్వ♦మి మ్మగు సభలన్.

—♦ భీష్మపర్వము ♦—

క. జంబూషండవినిర్మ్మ,ణం బాదిగ హృదయశోచ♦నము లగు సేన్వ
ర్వంబులకు భీష్మపర్వము, పంబి వినం బొలుచు షష్ఠ♦పర్వం బగుచున్.

—♦ ద్రోణపర్వము ♦—

క. విస్తారసేడశ పర్వము మే,లనఁగా ద్రోణాభిషేక ♦ మాదిగఁ గలయు
య్యెనిమిదిపర్వములను గ,త్యనుపమ మై ద్రోణపర్వ ♦ మమరున్ సభలన్.

—♦ కర్ణపర్వము ♦—

క. అనుపమభటు లగుకర్ణా,ర్జునసేనీయులశౌర్యమహిమ ♦ శోభిల్లంగా
నెనిమిది యగుపర్వం బిది, యనఁ బరగుం గర్ణపర్వ ♦ మతిహృద్యం బై.

—♦ శల్యపర్వము ♦—

ఆ. సభల విస్తరిల్లి ♦ శల్యాదికము లైన, నాల్గుపర్వముల వి♦నంగఁ జాతి
నవమపర్వ మనఁగ ♦ సవ్యార్థభాషిత్వ, మగుచు శల్యపర్వ♦మతిశయిల్లు

చతుర్థభాగము

—♦ సౌప్తికపర్వము ♦—

క. నుతసౌప్తికాదిపర్వ,త్రితయంబునఁ దనరి వనుమతీసురకరస
మ్మతమై సౌప్తికపర్వము, ప్రతిభ వినం బొలుచు దశమపర్వం బగుచున్.

—♦ స్త్రీపర్వము ♦—

క. పర్వుచు స్త్రీపర్వాదిక, పర్వంబుల నెనిటం గృపాయిత మై స్త్రీ
పర్వంబు పదునొకం డగు, పర్వము నా వెలయు సుకవి ♦ పండితసభలన్.

—♦ శాంతిపర్వము ♦—

క. ఒనరుఁ ద్రయోదశపర్వం, బనఁగా ననుశాసనాద్య♦మగు పర్వయుగం
బున మే లై విబుధశే)ణిమతం బై యానుశాస♦నికపర్వ మిలన్.

—♦ అశ్వమేధపర్వము ♦—

గీ. అభిమతం బగునశ్వమే♦ధాదికద్వి,పర్వయుల మై చతుర్దశ♦పర్వ మనఁగ
నాశ్వమేధికపర్వ మ♦త్యంతవివిధ, వస్తువిస్తర మగు బుధ♦వరులసభల.

—♦ ఆశ్రమవాసపర్వము ♦—

క. అమితార్థయుక్తితో నా,శ్రమవాసాదిత్రిపర్వ ♦ సహితం బయి యా
శ్రమవాసపర్వ మత్యు,త్తమకథలను వెలయుఁ బంచ♦దశపర్వం బై.

భారతము, ఆది. ఆ 1 పద్య 49-63.

—♦ రామాయణపఠనము ♦—

ఆ. శ్లోకమైన నొక్క♦శ్లోకార్ధమైనరా,మాయణము పఠించు♦నట్టిపుణ్యుఁ
డఖిలపురితవికతి ♦ నణఁగించి శ్రీవిష్ణు, పదమునొందు సకల♦బాంధవముగ.

పద్మపురాణము ఆ 91.ప 60.

—♦ స్కాందపురాణము ♦—

సీ. పద్మాదికంబులు ♦ పదియు నెనిమిదియు, నాధిపురాణంబు♦లాపురాణ
జాతంబు నాల్గుల♦కులసంఖ్యగలయది, యుపపురాణంబు లం♦దుద్భవించెఁ
బదునొకండవపదిద్దై ♦ బహుసంహితలతోడ, బక్షాంఖుడములతోడ♦బహువిచిత్ర
కథలతో నేకల♦క్షగ్రంథపరిమాణ, కలితమై శ్రీసుధా♦స్కాందమొప్పు

గీ. నమ్మహాస్కాందమునకు సా♦రాంశ మనఁగ, నాల్గుపురుషార్థములయుఁదా♦నకమఁదంగ
బ్రహ్మవిద్యకు నాదికా♦రణ మనంగ, నఖిలఖండంబులందుఁ బ్ర♦ఖ్యాతి వడసె.

గీ. మూడులక్షలఁబదియేడు ♦ మూఁడుపద్ధ, తులను లక్షగ్రం♦థములతోడ

సమధికస్ఫూర్తి నేపురాణయుతి సాటి, గరియకందంబునకుమహాస్కాంచమునకు
కాశీఖండము, ఆ 1 ప 71, 72.

—♦ సూర్యుడు ♦—

సీ. వరదాభయాబ్జవిస్ఫురితచతుర్బాహు, నరుణపద్మాంబరాభాయుతనదేహు
దివ్యపీతాంబర ♦ దివ్యమానకటీరు, విలసితావయవగం♦ధిలపటీరు
చారునాసానన ♦, స్మేరలసద్భాషు, కాస్తుభవనమాలి♦ కావిభూషు
నవరత్నమకుటక♦రకుండలాంతలోల్లస్ఫు, యకరకుండలభాస♦ మాకర్ణు
గీ. దివ్యభూషణవద్ధాతు)♦ దీర్ఘు నేతు), నసఘుసంజ్ఞాన్య సేతు ఛా♦యాసమేతుఁ
బింగళాద్యనుచరయుక్తుఁ ♦ భ్రీతభక్తు, సూర్యనారాయణస్వామి ♦ సుగుణభూమి.
బలరామక్షేత్ర)మాహాత్మ్యము, ఆ 5.

—♦ చంద్రుఁడు ♦—

సీ. కలశేపాథోరాశి ♦ గర్భవీచిమతల్లి, కడుపారనెవ్వానిఁ ♦ గన్నతల్లి
యవలాఘనుఁపటా♦వనవాటి కెవ్వాఁడు, వన్నె చెట్టుచనార్త♦వంపుఁ బువ్వు
సకలదైవతబుధ♦శ్రీసూర్యు కెవ్వాని, పుట్టుకాపయులేని ♦ మెట్టిపంట
కటికిచికటిశిండి ♦ కరములగిలిగింత, నెవ్వాఁడు దొగకన్నె ♦ నవ్వుఁ జెనకు
గీ. శతమఖువొగడ్తాందుచఘకైట♦భారిముఱిది,కళలనెలవగువాఁడుచు♦కక్కలకు మోఁదు
మిసిమిపరసపు వలరాజు ♦ మేనమామ, వేవెలుంగులకొర్కోడు ♦ రేవెలుంగు.
ఆముక్తమాల్యద, పీఠిక. ప 19.

మ. తళుకుంజెక్కుల రత్నకుండలసము♦ద్యత్కాంతిరంజిల్ల ను
జ్జ్వలముక్తాపణి సూచికావళులు వ♦క్షస్స్థీమఁ బొల్పార ని
ర్మలసౌరభ్యపటీరచర్చసుకుమా♦రంబైనసౌమ్యంబుఁ బెం
పలరన్ వచ్చు సుధాంశుఁ జూచి గురుఁ డ♦త్యానందమున్ బొందుచున్. కవిమ. ఆ 2.

—♦ పద్మనాయకకులము ♦—

గీ. అట్టిహరిపాదపంకేరు♦హంబువలన, సంభవించెను గాంభీర్య♦శౌర్యధైర్య
కార్యచాతుర్యసౌందర్య ♦ భవ్యనిలస, దనుపమకులంబు పద్మనా♦యకులంబు.
చ. శుచిర హరివ్యధూజనశి♦కోజ విరాజదురోజమండలీ
విచికిలసుంజకీ ఘసృణ♦విభ్రమ విభ్రమకృక్విభావళీ
సుచిరయశఃపరీతాప పరి♦క్షోభితమై ఘనదానవిక్రమ
పరిచారతఁ బద్మనాయకకు♦లం బలరారు జగత్ప్రసిద్ధిగన్.
వాసవదత్తాపరిణయము, వ. వీ. ఆ 1 ప 34, 35.

—♦ పద్మనాయకులు ♦—

సీ. వేయుశిరంబులు ♦ వేయుకరంబులు, వేయుఁగన్నులుఁగల ♦ వేల్పుమిన్న
చరణాబ్జయుంమన ♦ సంభవ మొందిరి, గంగసైకోఁడు ల♦వంగ డొబ్బ
దేసుగోత్రంబుల♦ భూమతులౌ పద్మ,నాయకుల్ ద్యుతిఁ బద్మ♦నాయకు లన
వారిలో నినగాశి ♦ వరగోత్రిసంభవుల్, దామెర్లవార లు♦దారు లైరి
యం దనేకులు స్వామికా♦ర్యప్రయత్తు,లహితభీషణప్రత్తు ల♦త్యమలచిత్తు
లఖిలవర్ణ్యయశోధాము♦లగుచు ధరణి, వెలసి రాభవ్యుల నుతింప♦విధివశంబె.

వేంకటాచలమాహాత్మ్యమును, ద్వా. చిన.

చ. ఉరుతరపద్మనాయక కు♦లోద్భవులైన కుమారు లందఱున్
వెరవరులై లయాంతక స♦విక్రములై మహనీయులై నిరం
తరమును ముఖ్యవర్ణగణి♦తంబగు పౌరుషనామధేయమే
వరబిరుదంబుగా వెలమ♦వారన విశ్రుతి గాంచి రిమ్మహిన్. 1820

చ. వెలమకొరల్ గరంబడుగు♦వెట్టుఁగ నేర్చినవాఁటనుండియున్
నలువసృజించినట్టి పదు♦నాలుగులోకములాఁక పెట్టియే
నిలమున డాఁగియుండినను ♦ దెక్కొనుమాబలులన్ జయింపుచున్
వెలయు స్వవిక్రమంబుల త్రి♦విక్రముఁడొననఁగాంచి తన్నతిన్.

చ. వరగుణులైన యువ్వెలమ♦వారును భూజనులందు రావులై
దురమున సింహరావులయి ♦ ధూర్జటి మూసరిరావు విన్యస
త్ప్రకవిజయంబు పట్లుగని♦పోటరులై నుతినంది నంబితో
ర్వ్యులయి రావువాసెము ♦ రాజులు రాజిలి రొజిలేలలన్.

రాధాకృష్ణసంవాదము, ఆ 1 ప 135-137.

సీ. ఒకకాంచనము నగల్చి ♦ యుబ్బితబ్బిబ్బైన,పాణ్మాకునిపాక♦మంబు ఘన మె
ఒకయుంచనునిఁ ద్రుంచి ♦ యుగ్రతఁగైకొన్నే, పసుపతివిక్రమ ♦ ప్రౌఢి యురుడె
ఒకవీరగెల్వనో♦పక వీగిపాఁచిన, హరిదశ్వసుగ్రీమి ♦ యబ్బురంబె
ఒకసైంధవోదేక♦ముడిపి వెల్లుపటింప, పార్థనియాజ్ఞోప♦పటిమ యురవె

గీ. యనుమ వభినవవిక్రమా♦రావతార,సాహసోస్సారనిస్సారి ♦ తారివీర
వారదుర్వారగర్వాంధ♦కారగిరులు, వెలమకోర లొప్పుచుండు ర♦వ్వీటియాండు

గీ. ఉగ్రనరసింహమూర్తులై ♦ యొప్పువారి, సాహసమ్మొకకన్యరా♦జన్యసమితి
రహివహింపకయున్నె హి♦రణ్యకశిపులీల లిఁక నేల దచ్ఛాస్త్ర♦శిల మరయ.

గీ. అంబరతుశిపరిభావి♦డంబనంబు, ఘనతకోజ్జృంభితపరిభా♦కరనిరూఢి
వెలుతురు జూపట్టునాగౌతి ♦ వెలసువాసు, పద్మనాయకులౌటు స్వా♦భావికంబు.
రంగారాయచరిత్ర, ఆ 2.

—♦ వైష్ణవలక్షణములు ♦—

ఆ. శత్రుమిత్రులంచు ♦ సమబుద్ధిచేసి నిజా, చారవర్తనముల♦సరిగ మెలఁగి
యల్పమైన సధిక♦మైనఁ బరద్రవ్య, వాంఛలేనివాఁడె ♦ వైష్ణవుండు.
గీ. పనిఁడిచేసినను ద్వేషమైనఁ♦ బలుకసొమ్మ, ఏకతంబునఁ దనకబ్బె♦నేనిఁ గొనక
యధికశుద్ధాత్మఁడైయుండు ♦ నాశలేక, వాఁడె లోకోత్తరుండైన ♦ వైష్ణవుండు.
విష్ణుపురాణము, ఆ 4 ప 114, 115.

—♦ మంత్రిలక్షణములు ♦—

గీ. మెలఁగువాఁడుమునిజనంధ)♦ము ఁపుపూఁపు, సేయఁబగరంభ్రములుగని♦చిక్కు—సమయఁ
జాలునిపుణుండుచై సువి♦శాలబుద్ధి, గావలయు మంత్రిముఖ్యుండు♦గౌరవేంద్ర.
భారతము, శాంతి. ఆ 2 ప 2.

—♦ దేవతాలక్షణములు ♦—

మ. ధరణిం బొందని కోమలాంఘ్రికమల♦వ్యంద్యంబులుక్ ఘుర్మశీ
కరసిక్తంబులు గాని ఫాలమలు వ♦క్షోజాంతరాలం బత్తి)కే
సరముల్ గందనిభూపుపండలు నిమే♦షవ్యాప్తిఁ గైకోనివృ
క్షకపీజంబులు నల్వురంగఁ గనియెం♦ గాంతాలలాముం బొగిన్. 1829
శృంగారనైషధము, ఆ 5 పద్య 182.

—♦ శంకరాచార్యులు ♦—

సీ. రవియుచ్చకుచుచు వై♦భవవితానంబుగా, మహనీయయుగుమేష♦మాసమునను
చెలువుమీఱినమాస♦శివరాత్రి)యుగుకృష్ణ, పక్షచతుర్దశి♦భవ్యదినము
నతిశివపి)యుకరం♦బై మహోన్నతముగా, మీసరంబగుసోము♦వాసరంబు
బలియుతారకలలో♦ ప్రథమగణ్యంబుగా, మీఱినయశ్వినీ♦తారకమున
గీ. గ్రహపతికి మందిరంబుగా ♦ గణుతి కెక్కి, లలితమై ట్టికేసరి♦లగ్నమునను
ఖ్యాతిపం)గ్రహములు లగ్న♦గతి నెసఁగ, శ్రీ లెసంగెడు పటుశుభ♦వేళయందు.
గీ. సాంద్రికుభవంబుగాతగు♦ కేంద్రిముందు, కుజుఁడురవిసుతుడును దేవ♦గురుఁడు చెలఁగ
జనన మొందెను శివగురు♦సతి కృదయకైలాస నిందు)ఁడు♦నిలయించు♦ననువు మెఱయ.

సీ. శబ్దతర్కాదివిద్యసవితానములు చెప్పి పురినయట్టి మూలములు గాఁగ
భాసిల్లుసకలేతిహాససంచయములు, తొంగలించితోలికొమ్మగాఁగ
సరిలేనిబుద్ధిజాస్యామాదినిగమముల్, జతనిమాఱుశాఖికాసమితిగాఁగఁ
బ్రకటకిష్కాధ్యాకరణనిరుక్తాదిమ, డంగముల్ సివురుల డంబుగాఁగ
గీ. సూక్తములుపుష్పమునుగాఁగశుభదమంత్ర, చయములుకేలాటువులుగాఁగజ్ఞానఫలము
గలిగి చెలువొందు శంకరకల్పవృక్షి, మూలశాఖాభూతమై యలసియుండు.

ఉ వరమైనట్టిప్రతిమూలచిహ్నము. శిరోవామస్థలిక్ బాలచం
ద్రరూచిహ్నము దక్షిణస్థలినిమోఱిక్ బొల్చి సాక్షాచ్ఛివం
బరభర్తృత్వవిలాసవైఖరినిఁజూపట్టున్ మహాత్ముండు శం
కరుఁడత్యద్భుతకీర్తి శిష్యకులాకల్యానసంధానుఁడై.

క. సమమై ప్రమాణయుతశిర, మమరఁగ మోంజియును దండయుజినము భ్రూమ
ధ్యమునను వేలిమి చుక్కయు, సముచితముగఁ దనర భైక్షసరణిని దనరెన్.

శంకరవిజయము, ఆ 2.

—• విశ్వకర్మ •—

సీ. భూమియాకసము నభోమణి శితాంశుఁ, డుదధులు బొడమక యున్నయపుడ
గ్రహములు నక్షత్రగణములు వహ్నియు, పవనంబు సంభవింపకయమున్న
బ్రహ్మవిష్ణువు సురపతిప్రవసువైశ్య, సంఘమావిర్భవించకయమున్న
గిరులు వృక్షములు కిన్నరసిద్ధుమును సాధ్యులును గనుపించకయున్నయపుడ
గీ. పొరిఁజరాచరపంక్తితో భువనవితతి, యంతకంతనిశాలంబమైనయప్పు
డాద్యుఁడవ్యక్తుఁడమ్యతుండనఁగఁదాన, వెలయుచుండుఁబరబ్రహ్మవిశ్వకర్మ

సీ. అణుమాత్రమైనవేదాంతముల్ కడముట్టి, వర్ణింపనేర వెవ్వానిమాయ
యాడించుబొమ్మలయట్లు బ్రహ్మాదిదే, వతలనుజేయు నెవ్వానిమాయ
భేదవాదంబుల బెనఁచి షణ్మతముల, వర్తింపఁజేయు నెవ్వానిమాయ
పరగఁ బిపీలికాబ్రహ్మపర్యంతంబు, వ్యాప్తమైయుండు నెవ్వానిమాయ
గీ. వదలఁగానిదహమిక యెవ్వానిమాయ, వాగగోచర మయ్యె నెవ్వానిమాయ
యట్టి శ్రీవిశ్వకర్మను హానుభావు, శరవణోదయు వేలవియెసన్నుతింప.

చ. ఇనుఁడన నెవ్వఁడబ్జుఁడవనెవ్వఁడు విష్ణు వనంగ నెవ్వఁడం
బునిధియనంగ నెవ్వఁడహిపుంగవహారుఁడనంగ నెవ్వఁడ
య్యనిలుఁడనంగ నెవ్వఁడు బలారియు నాసతఁడెవ్వఁడెంచఁగా

ననుపమవిశ్వకర్మకుహి♦తాంశము లంచుఁ గాంచభేదనా.

నాగరఖండము, ఆ 1 ప 116, 118-120.

—♦ విశ్వకర్మచారిత్రము ♦—

గీ. అతిరహస్యములందు ర♦హస్య మగుచు, సూక్ష్ములకెల్లనత్యంత♦సూక్ష్మ మగుచు
గ్రంథసాహస్రయుక్తమై♦గలిగె విశ్వ,కర్మచారిత్ర మఖిలవి♦ఖ్యాత మగుచు

చ. హిత మొనరించు సాధకుల♦ కెల్లను భుక్తియు ముక్తి నిచ్చు శా
శ్వతమగు విశ్వకర్మఘన♦శాస్త్రము నా నమృతంబుమాడ్కి వి
శ్రుతమగు తత్త్వసారముల♦సొంపు వహించి పురాణరాజమై
యతులితలీలతోఁ దగ ని♦రంతరమున్ ఖిలరాజవాహనా.

నాగరఖండము, ఆ 2 ప 3, 4.

—♦ విశ్వకర్మముఖాద్యవయవములవలనఁ గలిగినపురాణములు ♦—

క. తుండమునఁ బద్మమును మా,ర్కండేయము నాభియందు♦ గారుడము తనూ
కాండంబున మౌళిని బ్ర,హ్మాండంబును విశ్వకర్మ♦యం దుదయించెన్.

గీ. శ్రోత్రముల భాగవతమును♦ నేత్రములను, నారదీయంబులై ంగ్యంబు♦నఖరములను
ఘ్రాణమున వైష్ణవం బంత♦రమున వా,మనంబు నుదయించెనౌ బర్హి♦ణఖగతురగ.

సీ. హస్తాగ్రమున శైవ♦మాగ్నేయ మంత్రముల,ప్రమదంబు వలనఁ గా♦ర్మ్యంబు రసన
బ్రాహ్మ్యంబు జంఘుల♦బ్రహ్మవైవర్తంబు, నూరువులను భవి♦ష్యోత్తరంబు
స్థాననసంగతిని మా♦త్స్యంబు వరాహంబు, హృదయదేశంబున♦ నెంచుమిగుల
ఘనతరంబైనట్టి♦ స్కాందంబుననఁగల్గు, ప్రకటితంబైన పు♦రాణసమితి

గీ. మహిని దీపించె వేదస♦మ్మతి దనర్చి, శాశ్వతంబుగ జనియించె♦విశ్వకర్మ
పరమ సర్వాంగములనని♦పలుకఁ దనరెఁ,ననుచు విన్నప మొనరించి♦యమరమౌని.

నాగరఖండము, ఆ 2 ప 25-29.

—♦ విశ్వకర్మవలన పంచభూతాద్యుత్పత్తి ♦—

చ. అరయ సహస్రశీర్ష పుమ♦పాద్యశిఖన్ జ్వలనుండు మోమునన్
హరుఁడు భుజంబులన్, హరి ని♦జాంకములం దజుఁ డంఘ్రిలందు ముఖ్
సురపతి చంద్రుఁ డాత్మనల♦సూర్యుఁడు కన్నులఁ బ్రాణపత్తి ను
త్కరమగువాయువున్న భము♦ గైకొని నాభిని బుట్టె నెంతయున్.
క. శిరసున గగనము ధారుణి, చరణంబులఁ గర్ణముల ది♦శలు నుదయించెన్
ధరమోపకారుఁడు జ,గద్గురుఁ డవఁ దగు విశ్వకర్మ♦కును వేనాసీ. 1815

నాగరఖండము, ఆ 2 ప 47, 48.

—♦ విశ్వకర్మకు త్రిమూర్త్యాత్మకత్వము ♦—

క. కమలాసనగోపం బుదయమునన్ మధ్యాహ్న వేళ ♦ హరరూపము న
స్తమయంబున శ్రీహరిరూ, పమునగు నవ్విశ్వకర్మ ♦ పరమాకృతిరై. 1846

వాగరఖండము, అ 2 ప 62.

—♦ విశ్వబ్రాహ్మణులు ♦—

ఉ. స్వస్తిసమస్తభవ్యగుణ♦సాధకు లీశ్వరపాదయుగ్మవి
న్యస్తమనస్సరోజులు న♦యా ప్రతిపాదులు సాధువుల్ సదా
భ్యస్తసునశ్రుతిస్మృతిన♦యవ్యవహారులు నైన విశ్వక
ర్మస్తవనీయవంశజు ల♦మాన్యచరిత్ర లెఱుంగఁ జెప్పెదన్.

సీ. సర్వలక్షణగుణ ♦ సంపన్ను లసమాన, పరమవ్రతులు జగ♦ద్గురులు దుష్ట
నిగ్రహుల్ సజ్జనా♦నుగ్రహుల్ లోకప్రతీతులు ధార్మికుల్ ♦ ధీరమతులు
క్రియయుతుల్ పంచాక్ష♦రీమంత్రసిద్ధు లస్టాంగయోగనిరూఢు ♦ లింగితజ్ఞు
లుచితసదాచారు ♦ లూర్జితుల్ బ్రహ్మని, ష్ఠాగరిష్ఠులు సత్య♦సంధు లఖిల

గీ. వేదవేదాంగపారగుల్ ♦ విశ్వకర్మ, దైవతధ్యానశీలురు ♦ తత్త్వవేత్త
లమితశాస్త్రపురాణజ్ఞు ♦ లైతిహాసి, కులును సిద్ధాంతవిదులు వా♦రలు దలంప.

సీ. పెండ్లోటపురవర♦మందుఁ గాఁపుర ముండు, విశ్వకర్మావనీ♦విబుధవరులు
శ్రీమాతకొండుధ♦రిత్రీవరాగ్రపీ, గణ్యపీదత్తవి♦ఖ్యాతములగు
నగ్రహారాదిస♦మగ్రిసుస్థాస్థ్యాది, కములు గల్గుటచేత ♦ కలిమిఁ గాంచి
వేదశాస్త్రాదిత♦విద్యలు జదివి ది, వ్యజ్ఞానసంపత్తి ♦ నతిశయిల్లి
సకలయజ్ఞంబుల ♦ సరవితోఁ గావించి, నిరతాగ్నిహోత్రులై ♦ నెగడుచుండి

గీ. సురపితామహునినిశతా♦ధ్వరుని గురుని, ధిక్కరించియు నిరతవి♦తీర్ణమహిమ
ధైర్యమున వారిదాద్రుల ♦ వలఁకునటులఁ, జేసి బ్రహ్మణ్యులైరి యా♦స్థిరమహీశ.

వాగరఖండము, అ 2 ప 82, 88, 50.

—♦ పుత్రుఁడు ♦—

గీ. దేవ పిత్రర్షి ఋణములు ♦ దీర్చియధిక, భక్తిఁబరిచర్యఁజేయుచుఁ♦బరగి తండ్రి
కరుణ బ్రతికియుండెడువాఁడు ♦ గానియనఘు, విను శరీరప్రదుండు ♦ తనయుఁడగునొ.

సీ. తండ్రిచే సంపాది♦తములైన ధనయశం, బులు ప్రతాపముపొలి♦వోవకుండ
దప్పక వర్తించు ♦ తనయుఁడు మధ్యముం, డాత్మీయసత్త్వసా♦మగ్రిఁ జేసి
తండ్రిమహత్త్వంబు ♦ దద్దయుఁ బ్రకాశ్య మొనరించు నందనుం ♦ డుత్తముండు

తండ్రిసద్గుణసము♦దయము దుర్గింగుడువడ, మెలఁగుపుత్త్రుఁడుహీనుఁ♦డలఘుశౌర్య
గీ. తాన వెలయుమనుష్యుఁడు♦త్తముఁడుపిత్పపి, తామహులచేత వెలయునా♦తండుజగతి
మధ్యముఁడు మాతచేతను♦ మాత్పబంధు, గణముచేత వెలయువాఁడు♦గష్టతరుఁడు.

మార్కండేయపురాణము, ఆ 1 ప 123, ఆ 2 ప 340.

సీ. కులము మేదినిమీఁద♦ ఖిలము గాకుండంగ, నభివృద్ధికారణం♦ బాత్మజుండు
సౌఖ్యదంబైన సం♦సారద్రుమఁబున, కాలవాలస్కంధ♦ మర్భకుండు
జంపతులకు హర్ష♦జలరాశియుబ్బింపఁ, బూర్ణేందుబింబంబు♦ పుత్త్రికుండు
గృహమేధిధర్మల♦క్ష్మికి వీపు మోపంగ, పైనుపైనయాధార♦భిత్తి సుతుఁడు
గీ. తనయుఁ డాలోకపథమున♦ కనుపువాఁడు, మందిరాంతరదీపంబు♦ నందనుండు
నూనుఁ డిలువీటిఁ బోకుండ♦ సామ్మ కర్త్యపరవయసునసాలంబ♦ కుష్టికొడుకు.

కేయంతలాపరిణయము, ఆ 4.

గీ. బలకలితమయ్యు ఘనరోగ♦ చలిత మయ్యు, మివులసుఖదుఃఖములుదెచ్చు♦మేనిరీతి
సుతుఁడుగుణియైనన్వయోన్నతియొనర్చు, సతఁడుఖలుఁడైనఁగులముదూషితముసేయు.
క. అది గావునను సుపుత్త్రిం, దుదయించి కులంబు సద్గు♦బోస్నతిచేతన్
విదితముఁ జేసినఁ దండ్రికి, నది పుణ్యవిపాకయోగ♦ మనఘచరిత్రా.

మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 2.

—♦ పుత్త్రగర్హణము ♦—

చ. కొడుకులు గల్గుదాఁక నొక♦ కొన్నిదినంబులు చింత, నందనుల్
వోడమిన వాయువున్ బలము♦ బుద్ధియు విద్యయుఁజాలఁ గల్గఁగా
నుడుగనిచింత గల్గి తను♦నోలి భజింపనిచింత తండ్రి కె
ప్పుడుమఁగముఁ జింత సేయుదురు♦ పుత్త్రులు శత్రులుగాక మిత్రులే.

కవిరాజమనోరంజనము, ఆ 1.

—♦ వీరముష్టివారు ♦—

సీ. నీలమేఘముకాంతి♦ నెనయుగల్లవిమేన్మలండు విభూతిని♦ బొందఁదాల్చి
శిరమున సవరకు♦ సేరులు వరఱుల్లులాగి వైన్కభాగమున్♦ దూగులాడ
తలచుట్టువింగముల్♦ వలగొని మెఱయఁగ, బల్లవీసంబులు♦ వైకినిగుడ
మెలచుట్టుదేవతా♦ముఖరూపముల చేర్లు, కాపాయవస్త్రముల్♦ కాశికోక
గీ. లమర ఘటియించి వీరప♦ల్లకులను దాల్చి, గొడుగుపావలవైవెక్కి♦ కదుముదమున
ధీర వీరమహావీర♦ భద్ర యనుచు, నార్భటించుచు నడిచి ర♦య్యవసరమున.

ఈ. ఘంటలనాదమున్ భటుల♦ కాళ్లను వెల్లెదువంటియల్ వడిన్
మింటినినంటి దిక్కులను ♦ మించిన యార్భటు లబ్బిజాండమం
దంటి మహాభయంకరతఁ ♦ దారొక్కని ప్రాణాయఁగ సాముఁ జేయుచున్
బంటుతనంబు లేర్పడఁగఁ ♦ బల్కుచు నేఁగిరి వీరశేఖరుల్.
నీలకంఠవిలాపము.

—♦ ఈడిగవాఁడు ♦—

సీ. మొద్దుప్రాణాలు చాఁకి ♦ మొనగోళ్లమట్టుకు, మొరసిపోయినకాళ్ల♦ మొద్దుప్రేళ్లుఁ
గావడిమోయఁగా ♦ గటుకెక్కి చెంప్రుకల్ మొలచినలోవంక♦ మందురుపిడయుఁ
బొడవైన ప్రాకులు ♦ పూనుకొనెక్కఁగా, గాయలుకాచిన ♦ కరతలములుఁ
గట్టెండతాఁకునఁ ♦ గనలి యంగము చెడి, కరిడిన నసిచాయ ♦ గలుగుమేనుఁ
గీ. బొలుపు మీఱంగఁ బ్రణరాజ♦భూరుహాముల, యగ్రమునన్నబుంగల♦యాసవంబు
నొడిచికొనితెచ్చుచున్నట్టి ♦ మొఱిపురాఁడు,విక్రమాధ్యుండు వారణీ♦విక్రయుండు.
క. మోక్షమ నిచ్చెనయును దా,టాకులబందఁబు మెత్తి ♦ నగువడతోలున్
జోకగుకత్తులదొనయును దూకంబునఁ బూని నిచ్చెఁ ♦ దొయ్యలియొద్దుటకై. 1859
సురాభాండేశ్వరము, ప 67, ర్త8.

—♦ ఈడిగస్త్రీ ♦—

సీ. కటికుబంధపుటూత్తు ♦ బిరుసుగట్టుడికాలఁ, దొక్కిఁ జేసెరదీని ♦ చక్కనడుగు
మట్టగిసెదుకత్తిఁ ♦ బట్టుజెబ్బలిచేతఁ, బిసుకఁజేసెర దీని ♦ బిగువు ...
ఈఁతకాయలతండి ♦ రోఁతపాపిడిసోర, బీకఁ జేసెర దీని ♦ చిగురుమోవి
నులిబద్దటీకుగోఁ♦తలఁబడుసండిట, నలపుఁ జేసెర దీని ♦ తెరుకుమేను
గీ. కటుకటా పద్మగర్భఁ డె♦క్కఁడిరనజ్జుఁ, డిండ్రిసరకని ♦టువండ్రి ♦ లీఁడ్రిచర్మ
మూరచూపులనరహంత♦ కారిఁదెచ్చి, యాలుఁగాఁగూర్చిపా పాత్రలోఁ♦ డాయుసకాలం
సురాభాండేశ్వరము, ప 67.

—♦ ఈడిగగృహము ♦—

సీ. సారమేయానీక ♦ సంసేవితంబులు, మక్కుటసంఘాత ♦ కుండితములు
ఖరమూత్రవిణ్మాయ ♦ కర్దమస్థలములు, శోకకరణప్రోత♦ పాకరములు
ఘనతరవారుణీ ♦ కలకసంతతములు, మక్షికోరుంకార ♦ లక్షితములు
శాలకోచ్ఛిష్టాన్న ♦ పరిపూరితంబులు, మోహార్తిదగ్ధసమ్మిశ్రితములు
గీ. శ్వపచ చండాల మాతంగ ♦ సంతత్యాలు, నిఖిలనజ్జ లోక ♦ నిర్ణయములు

మాగృహంబులు దుర్గంధ ♦ మందిరములు, నీకుఁ జోర నర్హమే భూమి ♦ నిర్జకేంద్ర.
సురాభాండేశ్వరము, ప 79.

—♦ తలవరులు ♦—

సీ. గండ్రగొడ్డండ్లు గొం♦గల్లను జికినిచ్చ, ల్లాడము లైల చ♦ల్లాడములును
గుమ్మతుచుంగులతల ♦ గుడ్డలు గావిబొ, ట్లినుపకడేలుఁ దా♦ళ్ళినుపడుల్లు
నీలిగాసెలు మెడ ♦ నీలికుచ్చులక్రాళ్లు, బిరుదైన వడిసెలల్ ♦ బిల్లమెట్లు
కారుమేనులు బలు♦కోరమీసములును, బిగివంపుచూపులు ♦ బెట్టుగుర్రిడ్లు
గీ. నొడలఁ గోరోచనపుఁబూఁత ♦ లుట్టిపడఁగ, వచ్చి తలవరులెల్లను ♦ మెచ్చుదొరయ
నిలిచి చేతులు మోడించి ♦ నేర్పుతోడ, దండముడిపొరయ్యైయున్న ♦ ధరణివిభుఁడు.
బిల్హణీయము, ఆ 1 ప 30.

—♦ చోరసంగ్రహణీయవస్తువులు ♦—

సీ. భవనదీపాహిత ♦ భ్రమరపేటికవాలు, కాభస్త్రితలముల్లు ♦ గద్దగోల్లు
ములుదోరణముబట్ట ♦ మొలక్రాటికుటువాఁడి, కైమవుదెసకట్టు ♦ కావిబొట్టు
జిలుసుఁగన్నపుఁకత్తి ♦ బలపంబుమొగమాయ, మందుతాలపుటాకు ♦ మైలగోఁచి
మడుపుటాకులుపోక ♦ పొడికాయమోరచ్చు, చెప్పులు భుజగప్ప ♦ శ్చికచికిత్స
గీ. సుప్తివ్యుద్ధికరౌషధ ♦ తోభమసిత, వసనభంగంబు ... ...
... ...
పంచతంత్రము, వేంక. ఆ 3.

సీ. మంచులకుడి తాట ♦ పులఁచిచేసినగఁ, బొల్పుగానఁగనీని ♦ బొమిడికంబు
పులకుఁ దాను గ ♦ న్పడకుండఫాలభా, గమునఁ బెట్టినయట్టి ♦ కావిబొట్టు
నిడవంకఁ బచ్చరా ♦ పిడివంకిఁ బొంకించి, బారికట్టినసీలి ♦ బాయదట్టి
వలకేలఁ బిడెము డాఁ ♦ పలికేలఁ గేడెంబు, నంగంబునందు వ ♦ జ్రాంగిజోడు
గీ. నూఱు మతీయనుద్దై తేయ ♦ చోరభటుఁడు, కురుచకన్న పుఁగ ♦ త్తిసా ♦ క్కపొడిభరణి
మూటికలో మణుల్ వాకట్టు ♦ మొదలుగాఁగ, జోరసంగ్రహణీయవ ♦ స్తువులుఁగొనుచు
దశావతారచరిత్ర.

—♦ బ్రహ్మఘాతుకులు ♦—

సీ. మూర్ధభేదిలయును భ్రా ♦ హ్మణదూషకుండును, స్వార్థపాకియును ♦ త్యాకనుండు
వేదవిక్రీతయు ♦ పీరేపురును బ్రహ్మ, ఘాతుకు ల్మతి విప్ర ♦ గణములకును
ధనముఖ్యవస్తువుల్ ♦ కగ నిత్తు నని పిల్చి, యంత తేతని పల్కు ♦ నట్టివాఁడు

ధర్మరహస్యంబు ♦ తనకు బోధించిన, గురునితో వైరంబు ♦ గూర్చువాఁడు
చెఱువునకు నీరు దార్చివంగఁ ♦ జేరుపట్టి, గోగణంబుల మరలించు ♦ కృత్నితుండు
బ్రహ్మఘాతుకులనిచెప్పఁ♦బడిన వీర, లనఘ ... ...

—♦ బ్రహ్మహత్యాస్వరూపము ♦—

ఎ. మోకాళ్లు దిగకుండ ♦ ముడిచికట్టినధాతు, శాటంబు గలకటి ♦ స్థలముతోడ
దట్టంబుగాఁగఁ జం♦దనపంక మలఁదిన, యరుణంపువికటదే♦హాంబుతోడఁ
బిల్లికన్నులఁబోలు ♦ పింగళాక్షములందుఁ, గ్రూరంబులగుమిడి ♦ గ్రుడ్లతోడఁ
బొదఁగట్టువడుజపా♦పుష్పంబుచెరివిన, చికిచికిపల్లవెం♦డుకలతోడఁ
గీ. గఱినదంష్ట్రికాభీలవ♦క్త్రంబుతోడ, జిహ్వానటనత్వరోల్లల♦జ్జిహ్వతోడఁ
గత్తితోఁ బట్టితోమహోగ్రత్వమొంద, ఫాలనేత్రుఁడుసృజియించె♦బ్రహ్మహత్య.
కాశీఖండము, ఆ 5 ప 110.

—♦ బ్రహ్మరాక్షసాగ్రహము ♦—

పీ. ఎలనీటిబొండలం♦బులఁబోలె మెదడెల్ల, జుట్టివై చినవోల్లు ♦ పుష్పాగములు
నెఱిచి గీతినబీ♦ లేర్పడఁ దుదముట్టఁ, జీఁకిన నులిపచ్చి♦కీకసములు
దొనదొనయనునీఁగ ♦ తుట్టెల రూపేరు, పడక క్రంపలనుబ్రే♦లెడు గరుసులు
ధూళ్లమక్కిక్కి మం♦గళ్ళతిప్పలు రేఁగు, వడువుగాలినా♦డెడు నెఱికలు
గీ. దునిసిన నరాంగకములబొ♦త్తులనుగమిచి, పోక యొండొంటితోఁ బిఱు♦పీఁకులాడు
శ్వాపదంబులుఁ బదహతి ♦ వ్రస్సినవలుచు, వరుగుదఱిచగుముబ్రోవ♦నరిగె నెదుట.
సీ. ముంగాళ్ళఁ జాఁగివై ♦ మూర్ఛాపులుపర్వ, బొమికలెత్తుచుఁబాటి♦గోవుకునులఁ
బలుతోరణములు ♦ వట్టిబిట్టెగయశా, ఖాధూతినెగయు కం♦కములరోదల
నడ్డఁబుదిరిగి త♦లాహతిఁ బడి రొండి, హస్తంబు లిడియం♦గ లార్చుకపుల
డబ్బాటుమైనొక్కి♦డలు మూపియవిమాయ, నడఁగవేఱొడఁజూపు♦వ్యాప్తులను
గీ. నివ్వఁడోయొక్కఁడున్నవాఁ♦డిందువాఁడు, నరుఁడుగాఁడింధనాధికా♦హరణమునకు
వేళయును గాదు పొలగాలి ♦ వీళ్ళెఁదెరువు, నెడపనుచుజాలిగొనిసంభ♦యించుచోళ.
ఆముక్తమాల్యద, ఆ 6 ప 17, 18.

—♦ పర్ణశాల ♦—

సీ. గొనబైనతట్టువుక్ ♦ నను గోడలుగవై చి, మంచిగంధంపుఁగం♦భములు నిల్పి
తళుకుఁబేనుంగుదఁ♦తమ్మలగూలము లెత్తి, వారాహిదంష్ట్రల ♦ వాసబోసి
తిరుగా పగడంపు ♦ తీగెపెండె లమర్చి, ఘట్టికాకురువేరు ♦ కట్లుగట్టి

బహుచామరంబులపై కప్పు సవరించి, కభుకుపచ్చలగ్ఘాంగణము దీర్చి
గీ. పంచవటిలోన సౌమిత్రియంచితముగ, జాలనేరుపుతోడ బర్ణశాలగట్టి
వాస్తుహోమంబు గావించివాసు చేయి, ప్రేమతోడగూడియుండె శ్రీరామచంద్ర

దశావతారచరిత్ర, ఆ 8.

—♦ కాకినాడదీపస్తంభము (లైట్‌హౌస్) ♦—

సీ. ప్రాగ్దిగ్వధూముఖ్యకూటాగ్రజాగత్ప్రభా, తాంబరమాణిక్యబింబ మనఁగఁ
భరణిమండలవసుధోత్తమాగ్రపు, రశ్మికరస్థనీచాజన మన
హూణాదిరాడ్భయ స్థూణోపరిలసచ్ఛ, రత్న సారసరాగ రత్న మనఁగఁ
చారధురాధరా భరణాక్షమాజ, గద్దర్పవహ్నిమస్తకమణి యనఁగ
గీ. వగరవగదారిదిక్పితానవజవాధి, రాజకల్పితకర్ణధానిరపాయ
జలధిసత్పథసందర్శిసత్పథనిక, షోపలస్తంభసంభాసి దీప మలయ. 1870
మ. వసుధోత్తంవితపట్టణప్రథితదీపస్తంభశృంగాహతిన్
వసుమత్తూర్ణసుధాంశుబింబములు సశ్వేభీర్మయూక్తంబు ల
చ్చెయ్య సమాఘాతసముజ్ఝితాంగులగుధాతీక్ష్ణ దిగ్భాండలం
బు సారంబోలఁ నె మచ్చ చంద్రున కెదం బొల్వొందు నె గానిచోక.

సుమనోమనోభిరంజనము. ఆ 1 ప 10, 11.

—♦ వల్మీకము ♦—

ఉ. శ్రీకరమూర్తి యాన్నృపతి సింహకిశోరము గాంచె నొక్క వ
ల్మీకము సంతతప్రకట లీనవధూకరకంకణప్రభా
నీకము వేష్టితామలక నింబకదంబత మూలవిద్రుమా
శోకము రంధ్రమార్గపరిశోభితగోచరనాగలోకమున్. 1872

విక్రమార్కచరిత్రము, ఆ 6 ప 82.

—♦ ఆవుదూడ ♦—

సీ. పొట్టపొందునఁ దల్లి పొదివినాసి వీథికిఁ, బాటి క్రమ్మఱుఁ బెద్దపరువుతోడ
తలయెత్తి చూచుచుఁ బలుమాఱుఁ దనుఁదల్లి, పిలుపంగ నిటుఁటుఁబొలసియాడు
నిలమీఁద మెఁ మిడి యేమేని మూతిలోఁ, బనుఁబసివెటుకొమ్ముచుఁద తాఁపింతపంపు
పంతంతఁ బసిబిడ్డ లడ్డంబు సుడిసిన, జంకించి మిన్నఁటుఁ కొకలించు
గీ. నిట్లు శైశవక్రీడల నెసఁగుచున్న, కొమరుకుఁ బెనఁ జుచిక్కన్నిరఁ గ్రుక్కకొనుచుఁ

గటుగటూ యిట్టి నెత్తురు♦గందు నిచటు, వైచి పోవంగ వలనేనే♦ నీచగతిని.
భోజరాజీయము, ఆ 6 ప 25.

—♦ ఆంబోతు ♦—

కంటికింపగు శర♦త్కాలఘూసము మేసి, పొగరెక్కి సంపూర్ణ♦ పుష్టిం దాల్చి
శిరముం గొంతటువంచి♦ చిఱిచిఱి లాడుచుం, గాలు దువ్వుచుంబ్రతి♦ గానెదుర్చుం
బరవృషభంబును♦ బొఱిందోలి ఘుణిల్లు, రనుచు ఱంకెలు వైచు♦కొనుచు మీఱి
తటినీతటంబులు♦ దటిసి దూరగ నిల్చి, సెలపికొమ్మలం గ్రుచ్చి♦చిమ్మికొనుమ
ధరణిలోపలం గలయట్టి♦ దర్వ మెల్ల, విగ్రహముదాల్చి యారీతి♦ నెలసినట్టు
లుమతరాట్టోపమునసోప్పు♦చున్న యట్టి,కడిందియాంబోతునొక్కటిం♦ గాంచియులయ.
కిరాతార్జునీయము, ఆ 2 ప 6.

—♦ కాకి ♦—

వసుధ నెవ్వనిసద♦స్యాయకర్త జేజేల, నేనికిం గులముద్ధ♦రించుకొడుకు
పితృకార్యములు సమ♦ర్పింతు రెవ్వానికి, నాదిత్యరుద్రీవ♦స్వగ్రభుక్తిం
బొదలు నెవ్వనిగృహం♦బున మనోహరభార,తీభారవహముఖ♦ద్విజతులంబు
పథిగసంతతి కేరు♦పటుచు నెవ్వనికంఠ, మిశ్రితారావంబు♦ మేలుగీళ్లు
ప్రజ్ఞ నెంపున నెవ్వాని♦బలమునకును, బ్రహ్మకొడుకైన లెక్కఁ జే♦ప్పంగఁజాలఁ
డతఁడు నగరోపకంఠచై♦త్యాగ్నివర్తి, పక్షిమాత్రుండె వాయస♦పరివృఢుండు.
పంచతంత్రము, కాకి. ఆ 2.

—♦ మూషకము ♦—

సీ. పరఘరాధిపభేద♦కరము నీకరము నీ,వివరంబు బహుమార్గ♦విశ్రుతంబు
రాజశేఖరకుమా♦రకమనోహరము నీ,చర్య నీసన్మార్గ♦సంబుదాత్త
మవిరళసుగతిహే♦తువు నీవినీతత్వ,ములరునీగుణము ధ♦ర్మానుకూల
మతివృద్ధిమహిమఁ జె♦న్నారు నీయాకార,మిష్టకార్యముల నీ♦యోగి పెరుఁగు
తే. నీకరుణలక్ష్మి వాటిల్లు♦ నీ రసజ్ఞ, సత్యభారతినిలుచు నీ♦సన్నిధాన
మభిమతార్థంబు లొసఁగు ని♦న్నభినుతింప, శక్యమే నాకు మూషక♦శ్రేష్ఠకళత్ర.
పంచతంత్రము, కాకి. ఆ 2.

—♦ నొబత్తు ♦—

సీ. ప్రళయకాలపయోద♦పటలీపరిస్ఫుర,ద్దర్జాసమార్జితా♦ఖండశక్తి
శైలశిఖాతట♦స్ఖలితగండోపల, జనితనిర్ఘోషభీ♦కరపటిమ

పురభిదుద్యత్కరాం♦భోరుహోచ్చాలిత, కల్పాంతభ్రకాళి ♦ కామకలన
మంధరత్రోణిభృ♦న్మథితమహార్ణవ, ఘుమఘుమారభటికా♦గుంభనంబు
గీ. దెలుపు నిది యేమి కలకలం♦బలుకు నినుచు, ననుడు రాజడ్డగోలుగా♦నగ్గడీని
వెగ్గలంబుగ ప్రమోయించు ♦ వెలమ కేని, యనుపమంబైన నౌశిత్తు♦నినద మనిన.
రంగారాయచరిత్ర, ఆ 2.

—♦ కోలాటము ♦—

శా. కేలం బంగరు గచ్చుకోల లమరన్ ♦ గీర్వాణబాలామణుల్
శ్రీలీలావతి పట్టి కట్టి కలవా♦రింబోలితజ్జైత్రవి
ద్యాలాలిత్యము లుగ్గడించి మృదులా♦లాపంబులం బొడుచుం
గోలాటంబులు వైచి రాయతి తముం ♦ గూర్మింగటాక్షింపఁగన్.
క. మలఁచి వలమూఁపుపైఁ గీ,లొక్కలిపినపాదంబుమోఁదఁ ♦ గొమరగు లికుచం
బలఘూన్నా శాంభోరుహా, తలకర్ణికఁ దెగడనొకఁ తె ♦ తాండవ మాడెన.
గీ. పాంథమృగయాకుఁ జను మరు♦పజ్ఞఁ ద్రిప్ప్రా,భర్మమయాదండబర్హాత♦పత్త్రి మనఁగ
మెఱుఁగుమెయిదీఁగవలగొనఁ♦దుఱుముబొదల, దెఱువయొక్కతెబిఱబిఱఁ♦దిరుగఁగ్రే

గీ. తముఁ గలసి యష్టభూతులిం♦తకునుగొనరు, వేల్పులని తెల్పుగతిబొట♦ద్రేలనెనయ
దగ్గనిఁ జెఱుంగుఁగీలించి ♦ తక్కుద్రేళ్లు, మించి నిక్కంగ దేశిన♦టించె నొకతె.
చంద్రిభానుచరిత్రము, ఆ 2 ప 139, 142.

—♦ ఆఁకలి ♦—

చ. కనుఁగవఁ జీకటుల్ గవియుఁ♦గర్ణపుటంబులఁ దిమ్మిగర్రిమ్మి మిం
చును జఠరాగ్నిదుర్బలత ♦ చొప్పడు నంగములన్ శిరంబు వొ
చ్చు నితరభోగ్యవస్తువులు ♦ నూడ సహింపదు మాటమాత్రమా
డనుమదిపుట్టఁ బాఁకటఁ బ♦డన్ వశమే క్షుణమైన నేరికిన్.
దశావతారచరిత్ర.

ఈ. ఏవిధినీతిపద్ధతికి ♦ నేగు దయాపరతంత్రచిత్తుఁడై
కైవడినోమహాదురితకర్ముఁడు ♦ గా కెటులుండు ధర్మసం
భావితుఁ డెట్లగున్ వినయ ♦ పాటవ మేక్రియ నేర్చు గారవం
బేవలనన్ భజించు సుఖ♦మేగతిఁ గాంచు బుభుక్షితుం డిలన్. 189
క. కుక్షిదరికొన్నపట్టున, వీక్షించుచు దేహి రుచులు♦వేళలు మునిహా
ర్యక్షుము విశ్వామిత్రుఁడు, భక్షింపఁడె సారమేయ ♦ పలలముఁ దొలుతన్.

గీ. కలశజుఁడు చూడ నొకరాజు ♦ కాసలోన,దండియాఁకటఁదనమేను♦ దానెతినఁడె
వఱపులతిఁ బుణ్యధనులు గీ♦ర్వాణమునులు, చేరి పీనుఁగుఁ గఱచి భ♦క్షింపరోటు.
గీ. కఱవునకుఁ గాకమున్నొక్క-♦ కాఁపుకొడుకు, దారపుత్రాదులవధించి♦ తానెతినఁడె
యాపదలచోటె నియమకా♦ర్యముహుళిక్కి;శాస్త్రమతమిదివలదుదు♦స్సంశయంబుఁ

పంచతంత్రము, ఆ 1.

—♦ దాహము ♦—

గీ. పెదవి పేపెత్తు నాలుక ♦ పిడుచగట్టు, గొంతు తడితీయు నెక్కి-టుఁ♦గొంతదడవు
దాహమున కుదకము లేక ♦ తడసె నేని, గలదె మఱి యంతకన్న దుఃఖంబుజగతిఁ

దశావతారచరిత్ర, ఆ. 2.

—♦ అమితభోజనము ♦—

గీ. అన్నపానంబు లొకయింత♦యధికమైన,తటి నజీర్ణంబయైనతో♦దొరయుశ్లేష్మ
పైత్యవాతాదికజ్వర♦బాధలవియు, విషమహేతువులగు పథ్య♦విరహితముగ.

దశావతారచరిత్ర, ఆ 2.

—♦ నిద్ర ♦—

గీ. కలుము నూఁటేండ్లలోనర్థ♦కాల మపహ,రించు నిద్రయె యూనిదర్శి♦ శేపుమాపు
మానియుండిన జాడ్యంబు♦ మేనఁబొడముఁ,గన్నఁగవయందునరుణిమ♦గడలుకొనును

దశావతారచరిత్ర, ఆ. 2.

—♦ నిద్రఁబొందఁజాలనిమనుజులు ♦—

క. బలవంతుఁడు పైపెత్తిన, బలహీనుఁడు ధనముగోలు ♦ పడినయతఁడు భ్రమ
చ్చిల వేచువాఁడుఁ గామా,కులచిత్తుఁడు నిద్రలేక ♦ కుందుదు రధిపా. 1900

భారతము, ఉద్యో. ద్వితీ. ప 9.

—♦ చలి ♦—

మ. వనితాతీక్ష్ణదృగంబకంబులఁగుచ♦ద్వంద్వాగ్నిజ్వాలంబులచే
ఘనసారైణమదేభకుంభయువా♦గ్బంధంబులన్ బాధబం
ధనలన్ భోగెడునీకు లజ్జగలదా ♦ భర్మాత్మ్మలన్ సఖ్యరీ
తినులన్ మమ్మఁ గలంచనేటికి చలీ ♦ వైవంబహో యొప్పనే. 1901

చలితాలతానిలాసము, ప 106.

—♦ మంచు ♦—

సీ. నేలయంతంతయు ♦ నెఱఁజంద్రకాంతపు,టాలఁ గట్టించిన♦టీలమెఱుసి
నింగియంతంతయుఁ ♦ బొంగిదుగ్ధాంభోధి,నిట్టివొట్టినమాడ్కి♦ దట్టమయ్యె
సకలజీవులమోదఁ ♦ బ్రకటమై హరికీర్తి, కలయఁ బర్వినమాడ్కి♦ దెలుపుచూపె
నక్రజంబుగ నెల్ల♦దిక్కులు నొక్కటఁ, దెరచీరలెత్తిన♦ కరణిఁదోఁచె

గీ. నగములెల్లను నీహార♦ నగములయ్యెఁ, దరువులెల్లను ఘనసార♦ తరువులయ్యెఁ
బక్షులెల్లను రాయంచ♦పదువులయ్యె, గురుతరంబగు వెనుపంచు♦ గురియుకతన.

పద్మపురాణము, ఆ 3 ప 76.

—♦ ఋణము ♦—

గీ. అప్పుఁ గొనువేళ నధికసౌ♦ఖ్యమగుఁ దీర్చ్చ, నట్టితఱిఁ బ్రాణసంకట♦మై తనర్చు
ఋణము గలవారు జననమ♦రణములందు, వెనిఁ బూనరు సుఖమించు♦ క్కైన నధిప.

క. అప్పుఁగొని పప్పుగూడును, గొప్పగ భుజియించుకన్న♦గూర దినుట మే
లొప్పగు నుపవాస మయిన, నొప్పగు దినపంచకమున♦కొకపరి దిన్నన్.

గీ. ఋణము కష్టదమగు నది♦యిక్క డక్కడనఁగ వల దెట కేఁగిన♦నచటి కరుగు
డెంచి బాధించుఁగావున♦ దీనినెపుడు, విడిచియుండుము శుభములు♦వడయుదీవు.

క. అప్పిచ్చినవానికి న,య్యప్పు గొనినివానికిని సు♦ఖాయాసంబుల్
జొప్పడు వెచ్చటి కేఁగిన, దప్పవు గాన ఋణముఁగొనఁ♦దగ దార్యులకున్.

ఉ. కొన్నఋణంబుదీర్చ్చ కరు♦గుం ధరపై ఋణదాత కేనరుం
డన్నరుఁ డాత్మజాతుఁడయి♦ యూలయి యెద్దయి దాసికుట్టఁడై
యెన్నఁటికప్పుదీర్చ్చకొను♦ నేఁగును సద్గతిఁ కాక్రుణంబునం
దన్నిభవంబులన్ లఘుత♦రాయువు నొందును బుట్టికిట్టుచున్.

శేషధర్మములు, అ. సు. ఆ 4 పే 80.

—♦ ఋణపత్రిము ♦—

సీ. సంవత్సరంబు మా♦సము బక్షమును దిథి, వారంబు దేశంబు♦ వ్రాసి మఱియు
జనకపూర్వంబుగా♦ ధనికునామము వ్రాసి, పిమ్మట ఋణికుని♦ పేరు వ్రాసి
యాతనిచే నితం♦డిం తర్థ మీవడ్డి, నప్పుగాఁ గొనెనని♦ యరసి వ్రాసి
యీయర్థ మెఱుఁగుదు♦ మిట్టివారల మని, వరుసతో సాక్షుల♦వ్రాయఁ జెప్పి

గీ. కోరి యిబ్బంగి నొడఁబడఁ♦గొంటి వనియు, బ్రీతిఁగొన్నాతనిని వ్రాలుఁ♦జెట్టఁబనిచి
వ్రాసినాతండు తుదిఁ దన♦వ్రాలు పెట్టి, నమ్మఁగలపత్రమిదియంద్రు♦ నాగరకులు

విజ్ఞానేశ్వరము, వ్యవ. ప 109.

—♦ దొంగసాక్షి ♦—

సీ. నెలకొని యొకచోట ♦ నిలువక పెదవులు, కాలుక యందంద ♦ నాకుచుండు
నుదురు చెమర్పంగ ♦ వదనంబు వెల్లనై, పలుకులు తడబడఁ ♦ బలుకుచుండు
వాతెఱ తడిలేక ♦ వఱువట్లువట్టంగఁ, బెదవులు దమపుచు ♦ బెదరిచూచుఁ
బలుకులుఁ జెయ్వాలుఁ ♦ దలఁపులుఁ దగనిజ,ప్రకృతిఁబొందకకడుఁ♦వికృతిఁబొందు
ఆ. సాక్షి చెప్పుచోట♦ సభఁబాడియాడుచో, నెవ్వఁడతఁడు దప్పుఁ ♦ డిరవుగాఁగ
నిట్టి లక్షణముల ♦ నెటిఁగి సభ్యులు పాడి, నిర్ణయించి చెప్ప♦ నేరవలయు.

విజ్ఞానేశ్వరము, వ్యవ. ప 45.

—♦ మిత్రవిరహము ♦—

ఆ. అంబురాశిపార♦మైనను గనవచ్చు, నిశ్చయింపవచ్చు ♦ నింగిపొడవు
బ్రహ్మమిట్టిదనుచుఁ ♦ బలుకంగనగు సుహృద్విరహ మింత యనుచుఁ♦దెలియరాదు
గీ. అదియసువ్యక్త మది నిజ♦ప్రాణతుల్య, మదియ నిర్వాచ్యమట్లుగా♦దయ్యెనేని
జననిపై భార్యపైఁ దనూ♦జన్మలపయిఁ, గలిమిపై మైత్రిపైఁబోలెఁ♦గలదెమహిత.
సీ. కర్మశ్లేష్మితములు ♦ గాలాంతరావర్తితములగు మేలుగీ♦శ్నచురుసైనఁ
గనుఁగొంటి మరిసమా♦గమవియోగములేలఁ, జెనఁటివిధాత సృ♦జించె మొదలఁ
బృథులశోకాగ్ని ♦ భీతిభ్రాంతిప్రమోద, సంపాదిప్రీతివి♦స్రంభభాజ
నము మరి రెండకు♦రములఁ బూర్ణంబైన, మిత్రశబ్దముమేర ♦ మెఱసి విడిసి
ఆ. యెట్లు నిలువఁ గూడు ♦ నెబ్బంగి రుచియించుఁ,గూడు కంటికెట్లు♦గూర్ప్గవచ్చు
ని హిరణ్యకుండు ♦ దనలోన దుఃఖించి, యపుడు పలికె హాయ♦సాధిపతికి.

పంచతంత్రము, వేంక. ఆ 2.

—♦ పాండవుల కార్యసాధకత్వము ♦—

చ. అడఁకువఁ గార్యకాంక్షియగు ♦ నాతఁడు, తేజము డాఁచి దుష్టిస్థితు
ల్దుడుచుచు నీచుఁ గొల్చి తిరు♦గుం దివిషజ్జయులై ధరిత్రిఁ బే
ర్పడిసహజోదరుల్ దనకుఁ ♦ బ్రాపుగ నుండియుఁ బుణ్యగాథలం
గడపఁడె మత్స్యరాజుసము♦ఖంబున ధర్మసుతుండు కాలమున్.

ఉ. పౌరుషము న్మహాబలముఁ ♦ బండితభావముఁ గల్గి భీష్మకృ
ధీరుఁడు కార్యదాహనిర♦తిం బరుఁ గొల్చు మహోనసాగ్నిభూ
మానుషితాకృతుల్ దనిసి♦మైనపటంబు మహావిభూషితా
కారము దివ్యము వెల్గియఁ♦గాన్పడ భీముఁడు మత్స్యుఁ గొల్వఁడే.

ఉ. పౌరుష ముజ్జగించి సగుఁ♦బాటున కోరిచి సాధుగర్హితా
కారతఁగాలకాంక్షుపాసఁ♦గన్ నిజకార్య మొనర్చగాండివ
జ్యారవ దేవదత్తరభ♦సక్షుభితాష్టవారిత్కరిక్షితి
ద్వారుఁడు గ్రీడి మాత్స్యపురి♦యందు బృహన్నలయై సటింపఁజే. 191

చ. ఒకదెసఁ గార్యదాహమున ♦ నుండఁగ నేరికిసైనఁ దీటిదం
తకనిభసత్త్వఁడాదరణ♦ధామకటాక్షుఁ డఖండవిక్రమా
ధికుఁడు విలాసవిశ్రీవణ♦దేశము మాద్రికిఁ బొల్తపుత్రుఁడా
నకులుఁడు మత్స్యరాజభవ♦నంబున సాహిణియై చరింపఁజే.

చ. భుజబలశాలి నీతి పరి♦పూర్ణుఁడు భూపవిలాసవారిజ
ధ్వజుఁడు వరిజ్ఞయాభిముఖ♦దర్పఁ డతిప్రియభాషఁ డార్జిత
ద్విజనిధి కార్యదాహనిర♦తిన్ నిజవేషముఁ గప్పిపుచ్చి గో
వ్రజములఁ గాచువాఁడయి వి♦రాటపురిన్ సహదేవుఁ డుండఁజే.

ఉ. కాలము దాఁటి నెవ్వరిలఁ♦గాల్గలవారలు వారిరాశికీ
లాలపరీతభూతవిపు♦లాన్వయరాజముఖీశిరస్స్థల
స్థాలఘురత్న భానునిక♦పాతిసమున్మిషదంఘ్రిపద్మపాం
చాలతనూజ తొత్తుపని♦సల్పదె దైవగతిన్ సుధేష్ణకున్.

పంచతంత్రము, వేంక. ఆ 8 ప 136.

క. మతిమంతుఁడు శాంతుఁడు వి,శ్రుతగుణసంసిద్ధుఁడుక వి♦శుద్ధుఁడు ధీ
ప్రతిరహితుఁడు బలసహితుఁడు, గతభయుఁడసఘుండుఁ గార్య♦ఘటకులుసుమ్మా.

పంచతంత్రము, వేంక. ఆ 8.

—♦ కల్పవృక్షము ♦—

ఆ. ఎల్లభూతువులందు ♦ నెలకారి పగువ మై, యింద్రువియలతోఁట♦ కేపుడెచ్చి
కోరివచ్చువారి ♦ కోర్కుల నీనెడు, వేల్పుబ్రాసు పాల♦వెల్లిఁ బుట్టె.

భాగవతము, స్కం. 8 పద్య 261.

పీ. ఏవేళఁ జూచిన ♦ నేచికోవిలలకా,మితలై సపల్లవ♦పతతిచేత
నెన్నఁడుఁ జూచిన ♦ నిందిందిరములకు, వింతలై మెఱుఁగుక్రొ♦వ్వీరులచేత
నెన్నఁడుఁ జూచిన ♦ నెలమిఁజిల్కలకోగి,రములైన పక్వఫ♦లములచేత
నేకాలమునఁ గన్న ♦ నెల్లవారలకుఁ గో,రిక లిచ్చు శాఖాల♦తికలచేత
తే. నెల్లభూతువుల నొకరీతి♦ నేపు గలిగి, యొన్నఁ దగినట్టి లెలువైన ♦ వన్నెచేఁ

వనరి యతిరమ్య మగుకల్ప•తరులు పుట్టి, పాలమున్నీటిలోన భూ•పాలచంద్ర.
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 4.

—• సంతానసూనము •—

సీ. అతనుజపావృత్తి • నలరారు చెలికేలు, దొరసిన స్ఫటికాక్ష•సర మనంగఁ
పాణిపంకజమునఁ • బ్రభవించి యొండొండఁ, దిగజాఱు తళుకుము•త్తెపుసరియన
హస్తాభిదానమో•హాతిశయంబున, వ్రాలిన నక్షత్ర•మాలిక యనఁ
గమనీయనవ్యశ్వం•గారకరోర్మికా, పరిపతజ్జలఁబింబ • పాళియనఁగ
గీ. స్ఫురనిష్కాంతకాంతిసం•తాన మనఁగ, మధుకరాకర్షిఘటికాస•మాజ మనఁగ
హస్తగతకంఠభాగ్యవ•ర్ణాళి యనఁగ, నలరు సంతానసూనమా•ల్యంబుఁ గాంచి.
దశావతారచరిత్ర.

—• కామధేనువు •—

క. తెల్లనిమేనును నప్పుతము, జిల్లున జల్లించుపాదుఁగు • సితశ్మశ్రులుం
జెల్లుగ నర్థులకోర్కులు, వెల్లిగొలుపు మొదవు పాల•వెల్లిం బుట్టెన్.
భాగవతము, స్కం 8. పద్య 252.

సీ. ఝుల్లుఝుల్లుసచేఁపి • చాలపాల్గారెడు, బోడచన్నులగొప్ప • పొదుగుతోడ
పెలిజల్లెతునకరఁ • గులుజాఘకొనకుచ్చు, తోకమా నిడువాలు • తోఁకతోడ
కుదురుడెక్కలభాగు • గొరిసెలయందంబు, గలకురువాటంపు • కాళ్ళతోడ
తెలిదామరలదాయ • తెలివొందుకనుకోయి, సొగసుమించినసోగ•మొగముతోడ
గీ. సోయగపువంకకుఱుకొమ్మ•డోయితోడ, వ్రేలుపలుచనినునుగంగ•డోలుతోడ
మెఱుఁగుబటువునుగలతెల్ల•మేనితోడ, కామధేనువుపుట్టె నా•కడలియందు.
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 4.

—• ఐరావతము •—

క. దంతచతుష్టయాతి శ్వే,లాంతంబులు విభేగిపడఁగ • నవదాతకుళ్య
తాఁతం బగుసైరావణ, దంతావళి ముద్భవించె • ధరణీనాథా.
క. తడ లేనిఁడపువడి గల,యొడలును బెనునిడుదకరము • నురుకుంభములున్
బెడఁగై యువతులమురిపపు, నడకలకున్ మూలగురు వ•నన్ గజ మొప్పెన్.
భాగవతము, స్కం. 8. ప 8.

సీ. లలితకుంభస్థలం•బులబాగు జవరాండ్రు, పాలిండ్లజిగి బో•జ•పంక్తిగాఁగ
బ్రికటశుండాదండ • పటిమంబు లలనాజ్ఞనోరుకాండఁబుల • కొనకుగాఁగ

వేనిపాండురరుచుల్ ♦ మానినీదరహాస, తతులకుమూలకం♦దములుగాఁగ
గంభీరయానంబు ♦ కాంతాళినడుపుల, కొయ్యారములు నేర్పు ♦ నొజ్జగాఁగ
గీ. వాల్గుకొమ్మలఁ దనరునం♦దంపురూపు, కలితశ్యేంగచతుష్కంబు ♦ గలుగునట్టి
మేటికైలాసనగముతో ♦ పాటిగాఁగ, వెలయు నైరావతగజంబు ♦ జలధి వోడమె

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 4.

సీ. ఇంద్రనీలప్రభ♦లీనుభూషణరుచుల్, చూడ్కికి మిఱుమిట్లు ♦ సొనుపునదియు
పద్మరాగంబుల ♦ భాసిల్లుపదకంబు, తప్పక నుదుటిపై ♦ నొప్పునదియు
హాటకమణిమయం♦బగునూపురధ్వనుల్, చెవులకానందంబు ♦ సేయునదియు
హిమగిరికిరదిందు ♦ హీరతారద్యుతుల్, నిరసించుకాంతుల ♦ నెగడునదియు
గీ. వాల్గుకొమ్మలవిలసిల్లు♦నాగ మపుడు, దేవవిభునాజ్ఞ దివిజులు♦తెచ్చి నిలుప
నిందు్రఁడభిమన్యునెక్కించి♦హితులుసుతులు, వెంటనడువంగముదముతో వెడలిరపుడు

శశిరేఖాపరిణయము, ఆ 5.

—♦ ఉచ్చైశ్శ్రవము ♦—

క. సచ్చందపాండురంబై, యుచ్చైశ్శ్రవ మనఁగఁ దురగ♦మొగి జనియించెం
బుచ్చికొనియె బలిదైత్యుం, డిచ్చగొనండయ్యె నింద్రుఁ ♦ డీశ్వరశిక్షన్.

క. ఒఱ పగునురమును బిఱుఁదును, నెటిఁదోఁకయు ముఖమునిరియు♦నిర్మలఖురముల్
కుఱుచచెవులుఁ దెలిగన్నులుఁ, దఱి చగుకందంబుఁ జూడఁ♦దగు నాహరికిన్.

భాగవతము, స్కం. పద్య 255, 256.

సీ. గతిమ్రుచ్చిలఁగ వేచు♦గాలిఁ దార్చివఁగఁ బొము, నిడినకైవడిఁ గాలి♦కడియమమర
వలదేవమణికిఁ గా♦వలి యిడ్డ ప్రహరినా,గళమున ఘంటికా♦వళులు మొరయుఁ
బన్న గాళికి నెదు♦ర్వడ వెండిఱెక్కలు, ధరియించె ననఁగఁ బ♦క్కెర సెలంగఁ
బారిజాతాహృతి ♦ ప్రభవరోషమనంగ, గతిరోషజనితపూ♦త్కృతులు నిగుడ
గీ. ఖరముఖక్షుణ్ణకాంచన♦క్షోణిరజము, పర్వి సంధ్యారుణేందుబిం♦బంబుఁ బోల
వాహకోత్తముఁడైనరే♦వంతుఁ డమర, వల్లభునిమోల నుచ్చైశ్శ్రు♦పంబు నిలిపె.

పారిజాతాపహరణము, ఆ 4 ప 76.

సీ. కర్పూరకదళికా ♦ కలికాదళంబుల, నెఱిమించువిదళించు ♦ నిక్కఁడెవులు
నేలినవానికిఁ ♦ ద్రైలోక్యసామ్రాజ్య, లక్ష్మి నియ్యఁగఁజాలు ♦ లక్షణములు
మానసాధికవేగ ♦ మూనఁగా జపియించు, పోలికఁ గదలెడు ♦ ప్రోథపుటము
తామరసాప్తసం♦భవనునివాహమునకు, రోషంబుఁ బుట్టించు♦హేషితంబు

కి. గలిగి శరదిందుకంజళ♦త్కుంద బృంద,కుంద గోవింద తుందార♦విందకంద
చందనామంద రుచినంద♦చంద మగుచు, నొనరునుచ్చైశ్రవంబు నే♦త్రోత్సవముగ.
దశావతారచరిత్ర, ఆ 2.

—♦ కౌస్తుభమణి ♦—

క. నిస్తులమై నిస్తులతే, జస్తలమై దీప్యమాన♦సకలదశదిశా
వాస్తుభమై కలశాంబుధిఁ, గౌస్తుభరత్నంబు తరణి♦కరణి జనించెన్.
దశావతారచరిత్రము, ఆ 2.

—♦ శమంతకమణి ♦—

క. దినదిన మెనిమిదిభార్యల, కనకంబులు గురియుచుండుఁ♦ గావున నీర
త్ననిధాన మొరుసన కీకా,దని పలుకుడు నూరకుండె♦ నంతట మణియున్. 1933
పద్మపురాణము, ఆ 1 ప 52.

—♦ పాంచజన్యము ♦—

గీ. చక్రిపూరింపఁ దనముఖా♦బ్జాతనినద,పవనమున దానవాంబుద♦ప్రతతిఁ దోల
శంఖహరిణాంకరుక్వాంచ♦జన్యమూర్తి, మూర్తిమంతంబుగా విష్ణు♦త్రోల నిలిచె.
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 25.

—♦ చక్రము ♦—

సీ. చండమై కంటితా♦జాండమై భండనో,ద్దండమై హసితమా♦ర్తాండ మగుచు
దివ్యమై నిగమసం♦సేవ్యమై దానసం,భావ్యమై త్రిజగతీ ♦ భవ్యమగుచు
సత్యమై ధాత్రసం♦స్తుత్యమై ఖండిత, దైత్యమై వందితా♦దిత్య మగుచు
భీమమై మునిజన♦స్తోమమై వికమో,ద్దామమై వినుతసు♦త్రామ మగుచుఁ
గీ. బ్రళయఫాలాక్షువీక్షణా♦నలసహస్ర, శంఖకీలాకలాపభా♦స్వత్కఠోర
చటులధారావృతంబైన♦చక్రిమూర్తి, మూర్తిమంతంబుగా విష్ణు♦త్రోల నిలిచె.
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

—♦ శార్ఙ్గము ♦—

గీ. త్రిపురవైరితీక్ష్ణశూలమ♦తిక్రమించు, నిశితశరములు దొనలందు♦ నెగడి నారి
దగిలి వెలువడి దనుజుల♦ తలలు తునియఁ,జేయు శార్ఙ్గంబుసన్నిధిఁ♦ జేరికొలుచు.
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

—♦ కౌమోదకి ♦—

గీ. కనకశైలోపమాత్యంత ♦ కఠిన మగుచు, భండనంబుల దైత్యుల ♦ పిండిసేయు
చండకౌమోదకియు మహో♦ద్దండలీల, మూర్తిమంతంబుగా విష్ణు♦త్రయోల వెలిసె.
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 25.

—♦ నందకము ♦—

గీ. చాయశతకోటిశతకోటి ♦ సద్భశకఠిన, ఘోరధారాగ్రదైత్య♦కుధరపటు
వితతి ఖండించు నందక♦బలిముదమున, మూర్తిసంతేంబుగా విష్ణు♦త్రయోలనిచె
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 25.

—♦ వేత్రము ♦—

ఉ. సారచరాచరప్రచుర♦సర్వజగంబులు పుట్టఁ బెంప సం
హారము సేయఁగాఁ దగు మ♦హత్త్వముఁ దాల్చి వెలుంగుచున్న యీ
సారసనాభు కన్గొనుల♦ సంజ్ఞనె పార్శ్వస్థసైన్యనాయకో
దారకరస్థకల్పక♦కాంచితవేత్రము పొల్చు సన్నిధిన్. 1989
మహాలక్ష్మీపరిణయము, ఆ 1 పే 24.

—♦ పారిజాతము ♦—

క. ఏతరువుసురాభ్యర్చిత, మేతరువు కరంబభీష్ట ♦ మిం(ద్రాణికి వి
ఖ్యాతంజేతరువు నిజవి,భూతిఁ ద్రిభువనంబులం బ్రి♦భూతస్థితులన్.
క. ఏతరువుసమీపమునకు, వేతేరఁగ నాకుణింబ ♦ యెంతయు నరుదై
జాతిస్మరత్వ మగునే, జాతికిసే నట్టిపాటి♦జాతముఁ గనియెన్.
హరివంశము, ఉత్తర. ఆ 4.

మ. హరి కేలం బెకలించితెచ్చి భుజగేం♦(ద్రారాతివైఁ బెట్టి సుం
దరగంధానుగతభ్రమద్భ్రమరనా♦దవ్రాతముం బల్లవాం
కురశాఖాఫలపర్ణపుష్పకలికా♦గుచ్ఛాదికోపేతమున్
గిరిభిత్తా)తముఁ బారిజాతముఁ (ద్రిలో♦కీయాచకాఖ్యాతమున్.
భాగవతము, స్క-ం ప 10, 215.

క. పరిమళము సెడదు వాడదు, పరువము దప్పదు పరాగ♦భరభరితంబై
నిరతము జగదేకమనో,హరమగు నీకుసుమరాజ♦మంబుజవదనా.

మ. అలినీలాలక నీవు నీపతి రహ♦స్యక్రీడ వర్తించువే
ళ లతాతాయుధసంగరంబునకు నుల్లాసంబు గల్పించు నా

జ్వలదీపాంకురమై రతిశ్రమమునూ♦ సంజాతధారాళము
ర్మిలవఁబుల్ దొలఁగింపఁగా సురఁటియై ♦ రంజిల్లు నిచ్ఛాగతిన్.
చ. అడిగినయంతలోన సర♦సాన్నములన్ సమకూర్చి యాఁకటన్
గుడలికఁ జేంబనీయ దశు♦భంబు లడంచు జగత్త్రయంబునం
బడయఁగరాని సర్వగుణ ♦ భవ్యము సుమ్మిది టీనిఁ జాల్చి యి
ప్పుడఁతులలోఁ గనుంగొను ము♦పారమహామహిమానుభావముల్.
చ. కువలయపత్ర నేత్ర నెఱి♦కోప్పున నీపసుమంబుఁ దాల్చుటన్
సవతులు వచ్చి నీచరణ♦సారసయుగ్మము లాశ్రయింపఁగా
భవుఁ డఱులేనికూర్మి జవ♦దాఁటక నీపలుకాదరింపఁగా
సవిరళభోగభాగ్యసుహి♦మాన్వితవై విహరింతుగావుతన్.
క. నెలకొని వేసవిఁ జలువయుఁ, జలివేళల నుష్ణగుణము ♦ సముచితభంగిం
గలిగించు నీలకాంతము, కొలఁదులు చెప్పంగ నిచ్చ♦క్రొత్తలు సుమ్మా 1947

పారిజాతాపహరణము, ఆ 1 పద్య 58–63.

—♦ నవరత్నములు ♦—

క. చరియించిరి గోమేధిక, మరకతవై డూర్యనీల♦మౌక్తికవజ్రాం
కురపుష్యరాగవిద్రుమ, కురువిందపు మేడలందుఁ ♦ గోమలి పతియున్.

రుక్మాంగదచరిత్రము, ఆ 4 ప 84.

—♦ అమృతము ♦—

సీ. ఱిదిసుమీ మిగులదుఃఖదవిపద్గహనంబు, నాహుతిఁ గొనెడి ద♦వానలంబు
యిదిసుమీ సర్వరో♦గ దవాగ్ని చల్లార్ప, నొదవిన ధారాప♦యోధరంబు
యిదిసుమీ తలకొన్న ♦ ముదిమి పెన్మరణంబుఁ, బాఱఁదోలెడి మహా♦మారుతంబు
యిదిసుమీ జీవుల ♦ గదిసిన మృత్యుప్రభంజనంబులఁ గ్రోలు ♦ పన్నగంబు
ఆ. సకలలోకవాస♦జనులార యిదిసుమీ, చేటులేనిమందు ♦ సృష్టియందు

... ...

లక్ష్మీనారాయణపరిణయము, ఆ 4ం

—♦ విమానము ♦—

పీ. శాంతకుంభస్తంభ♦సాహస్రములు గల్గి, వైడూర్యతోరణా♦వళులు గల్గి
నవ్యమౌక్తికవితా♦నవితానములు గల్గి, శశికాంతివేదికా♦చయము గల్గి
సొగసైన మగటాల ♦ సోపానములు గల్గి, కప్పుపోలోవల ♦ యొప్పుగల్గి

కామితార్థములిచ్చు ♦ ఘనవృక్షములు గల్గి, వికచకల్హారదీ♦ర్ఘికలు గల్గి
నీ మానసజవంబు గల్గి రా♦చుగతిగల్గి, కామరూపంబులు వహించు♦గరిమగల్గి
పరిబలుపరమేష్ఠిరజతపు♦వ్రకము గాంచి,యంగుపైనెక్కి-యతఁడుతా♦రాద్రికరిగ

ఉత్తరరామాయణము, ఆ 3 ప 58.

సీ. ఒకనూటు నభమునఁ ♦ బ్రకటంబుగాఁదోఁచు, నొకమాటుధరణిపై♦నొయ్యనిలుచు
నొకమాటుశైలమ♦స్తకమునవర్తించు, నొకపరిఁజరియించు ♦ నుదధినడుమ
నొక్కతోయంబున ♦ నొక్కటిదైయియుండు, నొక్కడఁగనుఁగొనఁ♦బెక్కులగును
నొకమాటుసాల్వసం♦యుక్తమై పొడనూప్ర, నొకతోయమన్నియు ♦ నుడిగితోచు
ఆ. నొక్కతేపకొలిపి ♦ యిడుగక త్రిప్పివ,గతి మహోగ్రవృత్తిఁ ♦ గానవచ్చు
మటియుఁ బెక్కుగతుల ♦ నరివర్తల్లలఁగంగఁ, దిరిగె సౌభకంబు ♦ భీవరేణ్య.

భాగవతము, స్క-ం. 10 ఉత్త. ప 866.

సీ. మానసీయానంత ♦ మణికాంతధామమై, యిది హిమానీవేళ ♦ నింపునింపు
శోణపరివాళమం♦జులతానికాంతమై, యలరించు నిది వసం♦తాగమమువఁ
డరళముక్తాదీప్తి ♦ ధారాధివాసమై, వేసవినిది మహో♦ల్లాసమొసఁగు
బరిబలవజ్రోపల ♦ ప్రాసాదభాసమై, తొలకరినిది శరదూ♦హలము నిలుపు
గీ. జనవరోత్తమయిది సర్వ♦సమయసౌఖ్య, జనక మిందలియాలేఖ్య♦సాధ్యసిద్ధ
కిన్నరాంగనలవిగీత ♦ గీతనృత్యవాద్యములు నూపి నిలుతురు ♦ వలయునెడల.

వసుచరిత్రము, ఆ 3 ప 15.

సీ. అదె ప్రభాకరబింబ ♦ మది పరిభాకరబింబమైన రాతిరి యేలఁ♦గానవచ్చు
నదె చంద్రమండలం ♦ బది చంద్రమండలంబైనఁ గలంకింబు ♦ గానఁ బడదె
యిదె రోహణాచలం♦బది రోహణాచలంబేని వియద్వీథి♦ నేల మెలఁగు
నదె తటిత్సముదయం♦బది తటిత్సముదయంబు, బేని నదృశ్యమై ♦ యేఁగ కున్న
గీ. యనుచు జనులు విస్మ♦యము నొందఁ దనదివ్య, తేజమఖిలదిశలఁ ♦ దీటుకొనఁగ
మహికి నేఁగుదెంచె ♦ మహనీయవైభవస్థానమైన వరవి♦మాన మొకటి.

బసవరాజీయము, ఆ 6 ప 117.

సీ. దినకరుండునుబోలె ♦ దీప్తాంశుకలితంబు, ఖగముపోలె నవంత ♦ గమనశాలి
గోత్రారిపురిబోలెఁ ♦ జిత్రరేఖాలోభి, పఁజ్రికంఠుఁడువోలె ♦ బహుముఖంబు
కలివిలాసమువోలెఁ ♦ దతకామగమనంబు, నమరుంబుపోలె ముక్తా♦మయంబు
వైశ్రవణుఁడువోలె ♦ వసుసముద్గమపూర్తి, కేవాంఘ్రియుఁబోలెఁ♦ గేతుయుక్తము

గీ. వాణియునుబోలె వహంస♦వాహయుక్త, మనలమూర్తియు బోలెఁగీ♦లాన్వితంబు
నైన దనుజువిమానంబు♦ నపుడు చూచి, మనుజపతిఁ బల్కుమంత్రికు♦మారకుండు.

సుదక్షిణాపరిణయము, ఆ 5 ప 15.

—♦ వేదములు ♦—

మ. హరిరూపంబులు వేదజాలములు త♦ద్వ్యాపారముల్ మాటితో
బరఁగించున్ గరిమంబులేక కుమతుల్ ♦ భావించి దుష్పజ్ఞులన్
దలఁచై తద్గతిఁ తాగ్గసుధ్యసరణిం ♦ దర్కించి దుర్మార్గసం
చయులై మోక్షము వొంద లేరు మునతన్ ♦ సంహారనిర్మగ్నులై.

ఉ. ఆను కళతుల్యపౌరుషము ♦ లౌననకుండినఁ దన్నిహంత్యస
శ్మానసవాథకీర్తులు ది♦నంబును వృద్ధినిబొంద పట్లనే
జ్ఞానముచేతఁ గర్మములు ♦ సంక్షయమందెడుఁచోట వేదముల్
జ్ఞానమహత్త్వముం దెలుప ♦ సన్నుతి సేయును గర్మయోగమున్.

మత్స్యపురాణము, ఆ 5 ప 155, 156.

—♦ పాశుపతాస్త్రము ♦—

సీ. ప్రీలినవేలలో♦ వెడలి యాదిమభోగి, బహుఫణామణులదీ♦పముల నొసఁగఁ
జలితార్కబింబని♦ర్గళదంశువీచికల్, వేలుపుప్రానికొ♦వ్వినులు గాఁగ
గగనగభాస్తార♦ కాకోరకంబులు, ప్రస్ఫాసలాజవై ♦భవము గాఁగ
బిగిపాఁతుగదలి బి♦ట్టెరయుభూభృత్తోకటి, యావటించుఫలోప♦హారములుగ

గీ. నయ్య జియ్య నమోనమో♦హరమహేశ,యనుచుబ్రహ్మాదిసురలుక్క♦తాంజలులుగఁ
జండకోదండమౌర్వీప్ర♦చండమునను, జేసెఁ బాశుపతాస్త్రము♦క్షీణభక్తి. 1957

మత్స్యపురాణము, ఆ 5 పద్య 118.

—♦ నాగాస్త్రము ♦—

సీ. ఆప్పుడు కొన్నిమ♦హాహులు శమనపా,శములకైవడి శరీ♦రములఁ జుట్టి
కొనియెఁ భోగులు కొన్ని ♦ యినుపశృంఖల్లముల,కరణి సైన్యంబుల ♦ కాళ్లఁబెనఁగ
విసపుకోటిలుకొన్ని ♦ భిదురంబులవిధాన, సంగము ల్లఱిచి గా♦యములు చేసె
వితతముఖంబుల ♦ వెడలునిశ్వాసముల్, కాయంబు మిక్కిలిఁ ♦ గములఁ జేసె.

గీ. నాలుకలు సాఁచుమఁ బ్రచండ♦లీల ఫణులు, మెడలుబంధించెనూపిర్లి♦వెడలకుండ
సర్వమయమయి పాతాళ♦జగము భంగి, సమరమేగినియెయ్యె నా♦సమయమందు

శుకసప్తతి, ఆ 4 ప 181.

—♦ దానపద్ధతి ♦—

శా. అన్యాయార్జిత మైనవిత్తమునఁ జేఁయం బూనుదానంబు మా
న్యన్యాయం బది దానఁ జేసి ఫలపాఁకం బేమియున్ లేదు యు
క్తన్యాయార్జిత మించుకంత యయినం ♦ గాలంబు దేశంబు స
మ్మత్యం బై తగఁ బాత్రయోగమున సౌ♦మ్యంబై ఫలించుం దుదిన్. 1959

భారతము, ఆర. ఆ 6 ప 109, 112.

చ. అడిగినవెచ్చుకంటెను ♦యాచకుఁగాఁగనెఱింగి యిచ్చు టె
వ్వఁడు ఫల మిచ్చు దానవిధ♦కోవిద వేఁడుట చావువేఁడఁగా
బడుటది యెద్దచావుచగు ♦ పార్థివపూర్ణముసేయునాతఁ డా
యడిగినవానిఁదన్ను ద♦యారతిఁ గావఁగఁజాలువాఁడగున్.

భారతము, ఆను. ఆ 2 ప 26.

సీ. న్యాయార్జితం బైన♦యర్థంబు వేదవి, త్త్వము శాంతి మొదలగు ♦ వరగుణములు
గలవిప్రునకుఁ బుణ్య♦కాలపావనదేశ, కలితంబుగా భక్తి♦మలిగి యీగి
మేలిదానము శక్తి♦మిగులుటి శక్తికిఁ, దగుటి దానికిఁ గడుఁ ♦బరమ మి యుత్త
మము మధ్యమము నధ♦మము నగు దానవి, ధానంబు వినుమిట్లు ♦ డైనికంబుఁ
గై. దైత్యకంబును లోనైన♦పనులఁ బాను, వేడ్కసేయువస్తువుఁగొను ♦ విప్రకోర్కి
కనుగుణం బగునదియును ♦ నర్థి నిచ్చు, టధికతర మైన ఫల మిచ్చు♦నంబుజాక్ష.

భారతము, ఆను. ఆ 5 ప 188.

గీ. చేయు టెంతయు మే లైన ♦ జేసి పిదప, వచ్చినట్టిదానము దనుఁ♦బొగడికొన్న
దానవిధి నిష్ఫలంబులు♦గావ రెండు, నుడుగుదాత మహాఫల ♦ మొందఁగాంచు.

భారతము, ఆశ్వ. ఆ 5 ప 180.

గీ. ఎద్దియొకొ వీరి శుభిలాష♦మెఱుఁగుభంగి, యడుగకయమున్న యీవిభా♦వ్యంబుగాడె
వాంఛ నెఱిఁగియు నర్థార్థి♦వచన వైన్య, మాత్మసహాయింపఁజాలువాఁ♦డధమదాత

చ. కటికితనంబు మాన్చి చటు♦కాకు విడంబముఁ గూర్చి లజ్జ సం
కటపడఁ జేసి యర్థిఁ గడుఁ♦గాటియపెట్టినపాతకంబు న
క్కట తలఁగంగఁ జాలునొకొ ♦ కాలవిలంబము వాచరించి పి
మ్మటఁ దదభీప్సితార్థము ప♦ర్యవసానసేయు ప్రదాతయెమ్మెయిన్.

ఉ దాన కళా కలాప సము♦దంచిత సార వివేక సంపదన్
భూనిధి యాచమాన జన♦మానస వృత్త్యభిభూతి బుద్ధి యొ

వ్వానికి లే కొకింతయును ♦ వాఁ డొకరుండు భరంబు ధాత్రికిం
గాఁలు గావు శైలములు ♦ గావు పయోధులు గావు భారముల్.

శృంగారనైషధము, ఆ ♦ ప 53-గ6.

క. దానమునఁ గల్గుపుణ్యము, దానమునసె కీర్తినిలుచు ♦ దర్పితులెల్లన్
దానమునసె వశులగుదురు, దానమునకు నధిక మైన ♦ ధర్మముగలదే.

మత్స్యపురాణము, ఆ 5 ప 120.

క. మబ్బువిడి నేఁడు రేపని, సబ్బిడు లెడబొంకి బొంకి ♦ సడినొందకబల్
గొబ్బునఁనిచ్చినవాఁడే, యబ్బురమగుదాత దుష్క ♦ రాఘవిధూతా.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

క. ఎన్నేని దానములు కల,వన్నిట దాతకుఫలంబు, ♦ లబ్బును గొనువా
రన్నింట మేలువడయరు, క్రొన్నియ గలనం దుభయముల ♦ కును శుభదంబుల్.

క. బహువిధదానములు ప్రతి,గ్రహమున కగ్నిముఖులుగదవె ♦ కన్యావిద్యా
మహిదానములను నివి మూఁ,డిసపరసాధనములుం డ్రి ♦ యాసమ్మతముల్.

మహేంద్రవిజయము, ఆ 5 ప 37, 39.

—♦ ధర్మము ♦—

చ. తనుభులు గావునిత్యములు ♦ తా నురసాక్షులు నశ్వముల్ కరుల్
ధనములురాజసంబులు వృ ♦ థా సహజన్ములు బంధుమిత్రులుం
దనయులు నేమియౌచురు ము ♦ దంబునఁజేసిన ధర్మమొక్కఁ డే
మనుజవరేణ్య! నమ్మఁదగు ♦ మానవకోటికి నెల్లకాలమున్.

రుక్మాంగదచరిత్రము, ఆ 5 ప 136.

క. ధర్మంబు తన్నుఁ బెనుచున్, ధర్మంబభివృద్ధిఁబొందిఁ ♦ తనుబ్రతికించున్
ధర్మము శర్మకరంబని, ధర్మం బేపుఱుర సంత ♦ తముఁ దత్త్వజ్ఞుల్.

పంచతంత్రము, వేంక. ఆ 3.

గీ. ధర్మంబు చెఱుపఁజెఱుచును, ధర్మము మనుపంగ మనుచు ♦ ధరణీస్థలిలో
ధర్మంబె కర్త యంతయు, ధర్మం బొనరింపు నీవు ♦ ధర్మతనూజా.

శేషధర్మము, ఆ 3.

—♦ దానపాత్రులు ♦—

పీ. అనుటయు ధర్మసం ♦ దనుఁడు దానంబుల, కెవ్వరు పాత్రంబు ♦ లేఁ వరింపు
మనిన సద్ధర్మజ్ఞ ♦ కోత్తమనులు సత్య,రతులు దాంతులును ధీ ♦ రత్వయుతులు

నిజకర్మనిరతులు ♦ విజితేంద్రియులు సర్వభూతహితులు సలు♦బ్ధులును శుచులు
దానపాత్రములు వే♦దంబు సాంగంబుగా, జదివి షట్కర్మని♦ష్ఠలఁ దొడంగి
గీ. తత్త్వవిదు లైన బ్రాహ్మణో♦త్తముల కీగి, విను సహస్రగుణం బగు♦విశ్రుతశ్రు
తంబుఁ బ్రజ్ఞయు శీవృ♦త్తములుఁ గలుగు, వారి కిచ్చుట వంశవి♦స్తారకంబు
ఆ. యోగ్యుఁ డైన విప్రుఁ♦ డొకరుండు సంతృప్తిఁ, బొంద నధికతృప్తిఁ♦బొందు దేవ
వితతి మునిసమూహ ♦ పితృసమాజములు నట్లగుట వెదకితెచ్చు♦నది విశిష్టు.

భారతము, ఆను. ఆ 2 ప 50, 52.

సీ. భోజనార్థులఁ దుష్టిఁ♦ బొందించునతఁడును, దెరువాటువలనఁ ద♦స్కరులచేతఁ
జే టొంది ధనము వాం♦ఛించునతండు వ్రతంబున కుద్యాప♦నంబు సేయఁ
దలఁచి యర్థించున♦తండును గురుఁ దల్లిదండ్రుల సంక్లిష్ట♦దారపుత్త్రి
లను బ్రోవఁబడునతఁ♦డును మహావ్యాధిని, శాసంబు సేయంగ ♦ వాససేయు
గీ. నతఁడు నిష్ఫలుఁ డైన భ♦రామరుండు, నెపుడు భిక్షుయ బ్రితుకగు♦నేని నట్టి
యతఁడు పైవపిత్ర్యములకు ♦ నతిశయంబు, గల్గు పాత్రంబు లగుదుర♦కారవేంది.

భారతము, ఆను.ఆ 2 ప 59.

క. కులమును విద్యయు వృత్తము, నలఘుమతీ యన్న మిడుట♦కై యడుగంగా
వలవదు విప్రుని నాదర, మలరంగా నిడుట లెస్స♦యడిగినమాత్రన్.
క. న్యాయార్జిత మగునన్నము, వేయిటికిఁ బెట్టవలయు ♦ విప్రజనము హా
గ్నాయత్తంబుగ దానం, బాయని పాపములుఁ గలవె ♦ పౌరవముఖ్యా. 1977
గీ. తిరిసియేనియు నన్నంబు♦ దెచ్చి శిథిలు, లైన విప్రులయాఁకలి ♦ యపహరించు
పురుషుఁడూర్ధ్వలోకంబుల♦ పురుషవరుల, కర్చనీయుఁ డై వెలుఁగుచు♦నందయుండు.

భారతము, ఆను. ఆ 4 ప 270_276.

—♦ అన్నదానము ♦—

సీ. పనిలేదు కులశీల♦భావంబు లెఱుఁగంగ, నన్నదానము సేయు ♦ నధికపుణ్యుఁ
డగవుగా వాచార♦ధర్మంబు దలసోయు, నన్నదానము సేయు ♦ నధికపుణ్యు
సత్యశౌచములు వి♦చారింపఁ బాటిగా, దన్నదానము సేయు ♦ నధికపుణ్యు
వర్తనంబడ్డుగంగ ♦ వలువదేర్కియనున్న, నన్నదానముసేయు ♦ నధికపుణ్యు
గీ. బరుసమున పోఁకి లోహాంబు♦బసిఁడియైన, పగిది నిరతాన్నద నసో♦భాగ్యమహిమఁ
బాపములువాసి పుణ్యసం♦పదఁ దనర్చు, నతిక్రూరార్థని మార్గంబు♦లరయఁదగదు.
సీ. అన్నదానముసేయు ♦ వనఘుఁ బ్రాతఃకాల్యమునఁ దలంచిన దోష♦ములు నశించు

నన్న దానము సేయు ♦ నమలచారిత్రుని, గనుఁగొన్న గలుషవ♦ర్గము లణంగు
నన్న దానము సేయు ♦ నతికృతార్థునితోడ, భాషింపఁ దొలఁగుఁ బా♦పవర్జంబు
నన్న దానము సేయు ♦ నధికపుణ్యుని పాద,ధూళిసోఁకినఁ బాయు ♦ మురితచయము
నన్న దానంబు నిరతంబు ♦ వాచరించు, పరమపావనశుభగాత్రు ♦ పంక్తియందు
భోజనము సేయువారికి ♦ భూప్రదక్షి,ణంబొనర్చినయట్టి పు♦ణ్యంబుగలుగు.
వరుణుఁడు పంపెఁ బంపెగిరి♦వైరి కుబేరుఁడువంపెఁ బంపెభా
స్కరుఁ డుదురాజువంపెఁ బుర♦శాసనుడంపె నజుండువంపె మం
దరధరుఁడంపె నందును బ్ర♦ధానవిమానము లన్న దాతకున్
బరువడిఁ జూపి యెక్కుమని ♦ పల్కుదు రంత్యమునందు దేవతల్. 1981

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 74-82.

అ. అన్నంబు జలకరం♦బన్న మాయుర్వృద్ధి, కర మన్న పుత్యంత♦ కాంతికరము
తనుఁ జంపవచ్చిన ♦ ఘనశత్రునడుగైన, నన్నంబు బంగుత్వ♦మావహించు
నన్నంబువలనన ♦ యమరులు ప్రీతులై, నరులకుఁ గోరిన ♦ వరము లిత్తు
రన్న దానముఁబోల ♦ వస్త్రదానంబులు, ధరణిలోపల నెల్ల♦ దానములకు
ఆ. ఫలము సరిగఁ జెప్పఁ♦బడుఁగాని యన్న దా,నంబు నేఁతకీఫ♦లంబనంగ
నబ్జభవుఁడు నోపఁ♦డటుగాన నీవును, నన్న దానపరుఁడ ♦ వగుము భూప.

భోజరాజీయము, ఆ 7 ప 238.

—♦ ఉదక దానము ♦—

క. పానీయదాన ముత్తమ, దానం బని యఖిలధర్మ♦తత్త్వద్భపరి
జ్ఞానానుఁ డగుమను, మానవపతి నెపె్పె నృపస♦మాజవరేణ్యా.
క. కావునఁ జెఱువులు నూతులు, బావులుఁ, గొలకులును నెపుడుఁ ♦ బారవవర్యా
కావింప వలయు నవి గడుఁ, బావనములు పుణ్యలోక♦భాగిత నిచ్చున్.
క. అనఘా యెవ్వనికావిం,చిన సలిలాశయమునందుఁ ♦ జెలఁగుచు గోవుల్
గొను నీ రాతనివంశం,బున కవి గావిం చు నూర్ధ్వ♦భువనప్రాప్తిన్.
గీ. ఆఁక లేక యెవ్వానిజ♦లాశయమున, మండు వేసవియందును ♦ మనుజకోటి
యవభృథస్నానపానంబు ♦ లాచరించు, నతఁడు వొందఁడు విషమదు♦ర్గాభిగతులు

భారతము, ఆ 2 ప 283-286.

గీ. సలిలమున నిల్చుఁ బ్రాణము ♦ సలిలదాత, ప్రాణదాతయనంబడుఁ♦ బ్రాణులెల్ల
దాన సుఖియించుఁ గావున ♦ దానిమహిమ,బొదలునితిహాసమొకటిదెల్పెదనువినుము.

శేషధర్మము, అ ను, ఆ 1 పే 24.

గీ. మాఘమాసంబు మొదలుగా ♦ మంచినీళ్లు, చల్లయైనను పానీయ♦శాల గట్టి
పోయువారల పుణ్యంబు ♦ పోలువార, లుభయలోకంబులందును♦శుభముగ(ద్రు
శేషధర్మము, అ 2.

—♦ గోదానము ♦—

క. గోవులపా లమృతం బని, జేవేందుర్(డు సెప్పెం గాన ♦ ధీరత్వనిధీ
గోవు నొసఁగ నమృతము స,ద్భావంబున నిచ్చినట్టి♦ఫల మొడఁ గూడున్.
భారతము, ఆను. ఆ 2 ప 397-403.

క. అనయముఁ గొంచెపువెలకుం, గొనవచ్చును సారభూత ♦ గోవును దానం
బున ఫల మధికము దానము, గొనినాతఁడు సుఖము దానఁ♦గొనుఁ జేసేతన్.

ఆ. పుణ్యదినమునందు ♦ భూసురానుజ్ఞతో, నుపవసించి గోవు♦లున్నమంద
కరిగి పరమనియతి ♦ నయ్యహోరాత్ర మ,గ్గోష్ఠమున నసించి ♦ నిష్ఠతోడ.

ఆ. సంగవాభిదాన ♦ సత్కాలమునఁ దనఁ, యిచ్చుగోవుఁ బేర♦నెలమిఁ బిలిచి
యజ్ఞుఁడు గరుణఁ జెప్పి♦నట్టి యవ్యాక్యక,ల్మము బరించునది యు♦దాత్తచరిత.

ఆ. తల్లిగోవు వృషము ♦ దండ్రిగర్భపుదేఁ,శంబు దినము ధరణి♦సంప్రతిష్ఠ
యని పఠించి యోగ్యుఁ♦డగువిప్రు నర్చించి, పలుక వలయు నీగి ♦ కలిమి దెలియ.

క. సారము లగు గోవులు మ,ద్ఘోరసకలకల్మషములఁ ♦ దుర్(ంచును సౌమ్య
త్వారూఢంబులు శాశ్వత, సారోదారపద మిచ్చి ♦ సౌఖ్యముఁ జేర్చున్.

క. అని పలికి గోవు నిచ్చిన, ననుచు నుదకధారఁ బీ(తి ♦ నవ్విప్రుకరం
బునఁ బోయ వలయు నర్ప్యం, బని చెప్పుదు రజ్జులంబు ♦ నాదిమునీం(ద్రుల్.

క. మొదవులలో నెల్లఁ గపిల, మొదవు వరిష్ఠంబు రాజ♦ముఖ్య నియతిమై
నది విప్(ని కిచ్చు టరయఁ, దుది దానంబునకు నటుకు ♦ దురితాటవులన్.
భారతము, ఆను. ఆ 3 పద్య 14-19.

క. ధర గోదానముచేసిన, పురుషులు యమధర్మరాజు ♦ పూజింపంగా
సురలోకంబున నుందురు, తరుణీసుతబంధుమిత్ర్(♦ దాయాదులతోన్. 1997

క. పదిగలిగిన నొకటీవలె, పదిపదులు గడించెనేని ♦ పదియియ్యఁదగున్
పది పదులు పదులు దొరకిన, పదిపదు లావుల నొసంగ ♦ ఫలమెంత యగున్.

గీ. ఆవుదానంబుకన్న లే ♦ దధిక మొకటి, యవని న్యాయార్జితంబది ♦ యయ్యె నేని
యుభయకులసంభవులనెల్ల ♦ నుద్ధరించు, నమృతమరయుంగగోక్షీర♦మనియె(బ్రహ్మ.
శేషధర్మము, అ 1.

బిమొదవులున్న నొక్కటీ♦యఁదగుశేతము,గలుగఁబవియియ్య దగుచేయి♦గల్గనూఁబో
సంగఁ దగునిట్లుగావించు ♦ జనులకెల్ల, సమఫలముకలుగుచుండును ♦ జర్చసేయఁ.
గోదానముకన్నను మఱి, లేదధికఫలప్రదంబు ♦ లెక్కింపఁగ నా
యోదంచితమైనను స్వర్గాదిసుఖములిచ్చు నన్న♦యద్వయమునకున్. 2000
ధేనుదుగ్ధము తత్పి♦తృగహీత్పద్విజు,డెంతఁ గోరిలు నమృత ♦ మంతయునగు
ననిపలెక్క బ్రహ్మగా♦వున బ్రహ్మచారి వృద్ధ యతులకిడక కా♦స్త్రజ్ఞులకుఁ గు
టుంబులకును బురా♦ణంబుఁ దెల్పెడివారి, కాహితాగ్నులకు నీ♦యఁదగుఁజూర్ణ్య
కాలపిత్పక్రియా♦గ్రహణాయనవ్యతీపాత సంక్రమణాది ♦ పర్వజన్మ
భములవరధేనువులఁబద♦భావమైన, ననుఁ దలఁచి నిమ్మమాత్రకాం♦చనమొసంగు
నరులు వితతాయురైశ్వర్య♦ధరులునగుచుఁ, దుదినిమద్భవనంబుగాం♦తురనరేంద్ర.
శేషధర్మము, అ. సు. ఆ 1 పే 19.

—♦ భూదానము ♦—

1. దానము లన్నిటికిని భూ,దానం బెక్కుడు సమస్త♦ధాన్యములుఁ బృభూ
తా నేకవస్త్రధనర,త్నానూనత్వమును భూమి ♦ నవుట కతేమూనన్.
2. పూర్వదత్త యైన♦భూమి నెవ్వఁడు వుచ్చి,కొనియెఁ నతఁడు దనదు♦కులమువారి
నిరువదొక్కతరము ♦ నరకవాసులఁ జేయుఁ దాను నడుము గాఁగ♦ధర్మనిరత.
క. మునుఁ దా విప్రున కిచ్చెద, ననిభువి దూకుండుకంటె ♦ నధికపుఁ బాపం
బును నడుగ కిచ్చుటకు మిగి,లిన పుణ్యము నెందు నరయ♦లే వండ్రు బుధుల్.
భారతము, ఆను. ఆ 2 పద్య 350, 365, 366.

తే. విను మకించనుఁడైయున్న ♦ విప్రునకును, ధరణి యంగుష్ఠమాత్రము ♦ దానమిచ్చి
నట్టి పుణ్యుండు భూపాలుఁ♦డై జనించు, నఖిలదేవతలును దృప్తు♦లగుదు రందు.
క. ప్రీతి దాన మిచ్చునతఁడును, సతివేడ్కఁ బరిగ్రహించు ♦ నతఁడును మరిత
చ్యుతులై శతవత్సరములు, శతముఖులోకమునఁ గ్రీడ ♦ సలుపుదు రెలమిన్.
పద్మపురాణము, ఆ 7 ప 174, 175.

గీ. అయిదుతరములపూర్వుల ♦నవులమోఁద, నందఱిను గాచునూర్ధ్వలో♦కాలయములఁ
గవియఁ బండినవివిధస♦స్యములతోడి, యవనిదానంబుచేయు పు♦ణ్యాత్మకుండు.
క. అనుములు గోధూమంబులు, మినుములు సెనగలును బండు♦మేదిని భూదే
వున కిచ్చు వెవ్వఁ డతనికి, ననపాయస్వర్గసౌఖ్య♦మబ్బు మహేంద్రా.
శ్రీమేశ్వరపురాణము, ఆ 5 ప 66.

—♦ సువర్ణదానము ♦—

క. అలఘుతర సకలకామ్యం;బుల నిచ్చినయట్టి మహిత♦ఘుణ్యంబై తా
వెలుఁగుఁ గనక మిచ్చుట యని, పలికెం గర్మజ్ఞుఁ డత్రి♦పరహితచరితా.

గీ. కవక మాయుఃప్రదంబు పా♦వనము భూవ, శుద్ధి నొనరించుఁ జాతకు♦సుప్రతమున
వేడ్కతో దాని నిచ్చుట♦వేఱు పొగడ, నేల యనియెఁ హరిశ్చంద్రుఁ♦డిద్ధతేజ.

భారతము, ఆను ఆ 2 పద 381, 382.

క. భూమికి గోవులకును నై, హేమ మిడుట యస్మదీయ♦హితమును దేవ
స్తోమప్రియముం బావన, తామహనీయంబుఁ జుమ్మ♦ధర్మవిధిజ్ఞా.

క. పావనము సువర్ణము వం, శావలికిం దనకు నిర్మ♦లాత్మత నిచ్చున్
నీ వది యెటోఁగి సకలయ, జ్ఞావసరములను సువర్ణ♦యూడివ యగునొ.

భారతము, ఆను. ఆ 3 ప 134, 135.

—♦ కన్యాదానము ♦—

క. అతివా కన్నియ నిచ్చినఁ, బిత్పపతి ముద మందు సురలుఁ♦ బ్రీతు లగుదు రం
చితగతి గర్తకు దొరకొను, సతితేజశ్శ్రీయశస్క♦మగు సబ్భవమున్.

భారతము, ఆను. ఆ 5 ప 194.

గీ. భూమిధర రాజు సంపూర్ణ♦కాముఁడయ్యె, ముదముతోమేనకా దేవి♦మొగముచూచి
కన్యకాదానవేళలఁ♦గలదు చనవు, క్షితిగృహస్థులకంటె స♦ద్దేహినులకు.

హరవిలాసము, ఆ 4 ప 67.

గీ. కులము గలిగి ధర్మ♦గుణములఁ జూపట్టి, రోగిగాక మంచి♦రూపు దనర
వేదవేదియైన♦పేదకుఁ గన్యక, నొసఁగునతఁడు బ్రహ్మ♦వసతిఁ గాంచు.

క. ధన మిచ్చి పెండ్లిచేసిన, ఘనునకు నేలోకమయినఁ♦ గలుగున్ విషువా
యనసంక్రాంతులు గ్రహణం;బును దీర్థక్షేత్రములును♦ముఖ్యము లొసఁగన్.

క. కన్యాదానము చేసిన, ధన్యుఁడు గంధర్వదేవ♦తాతతి పొగడన్
మాన్యక్రియఁ బితరులతో, వైన్యము లేకుండు నెపుడుఁ♦ దా నా యొద్దన్.

సీ. పెక్కులు గల వన్న♦ పితృమోక్షమయిన, దానంబు లందును♦ త్తమము దెలియు
విను మెటోఁగించెదఁ♦ దనకన్యకను బిల్చి, తగినట్టి వరునకు♦ దారబోతు
రట్లుగూడనినాటి♦ కాత్మధనంబిచ్చి, చేయంతు రదియును♦ జెల్లకున్న
దొరకినమాత్రంబు♦ తోడైనఁ బెండ్లికి, ఘనమైన బ్రహ్మలో♦కంబు గల్గుఁ

గీ. గన్యకాదాన మిదిమున్న♦ కమలభవుఁడు, చేసె నాఁడాదిగా నెల్ల♦శిష్టజనులు

చేతులొనరింపు నీవిని ♦ చేయవేని, తమకుఁ గూపంబునన యున్కి ♦ తథ్యమురయా.
శేషధర్మము, ఆ 1.

సిరిగలవారికి చేడెల, నరయుచు నెవరైన నిత్తు♦రది ఘనమగునే
నిరుపేదకిచ్చిసేసిన, సరసాగ్రిణి కిహము పరము ♦ సౌఖ్యము లబ్బున్.
శశిరేఖాపరిణయము, ఆ 2.

—♦ తిలదానము ♦—

తిలలు పితృభోగ్యములుగా, జలజభవుండు సేసెఁ బిత్తని♦చయ మలరఁ గడుం
దిల లిచ్చిన శుచు లగుదురు, తొలఁగుం బర్వసురతాది♦దోషము లెల్లన్.
దివ్యమునియగు కాశ్యపు♦భవ్యగాత్రి,ముల జనించి భవ్యంబులై ♦ తిలలు వెలయు
నల్లు గావునఁ దత్కృత♦మురుజన మఖిల, వస్తుయజనంబుతోడ సరి♦వచ్చు నంద్రము.
తిలదాన మఖిలదానం,బులకంటె విశిష్ట మెల్ల♦మునులును నియతిం
దిల లర్హ్యము లగుపాత్రం,బుల కిచ్చియ కాదె పెంపు♦వొందిరి వత్సా.
భారతము, ఆను. ఆ 2, ప 390, 392.

—♦ ఘృతదానము ♦—

క. యాగాదికర్మముల కుప,యోగింపంబడుటఁ జేసి♦యుత్తమము ఘృతం
బాగుచువస్తువు నిచ్చుట, యాగములకు నగ్నికిం బ్రి♦యంబై యుండున్.

—♦ విద్యాదానము ♦—

అ. రాజముఖ్య తగుస♦రస్వతి శిష్యున,కొసఁగ భూమిదాన♦మార్జితముగఁ
జేసినట్టిఫలము ♦ సిద్ధించు ధేనువు, నిచ్చుటయును భూమి ♦ నిచ్చినట్లు.
గీ. విద్యయిచ్చుట సత్పాత్ర♦విషయ మైన, నవ్యయానందపదముఁ జే♦యుంగఁజాలుఁ
దగఁగ దక్షిణ యిచ్చి పే♦దలకువిద్య,యీనియోగించుటయుఁదత్స♦మానకృతియ.

—♦ గరగదానము ♦—

గీ. గరగ లొసఁగినవానుఁడు భూ♦సుర లొనర్చు, నాచమనముఖకర్మంబు♦లందు మఘ
భాగఫల మొందు నెగడికిఁ ♦ బాచనమున, కింధనములిచ్చిధనముల♦నెసక మెసఁగు.

—♦ వివిధదానములు ♦—

ఆ. ఛత్రి మిచ్చి కాంచుఁ ♦ బుత్త్రిలఁ బురుషుండు, సకలకామ్యదాన ♦ సమముశకటి
మిచ్చు టనఘ చెప్పు ♦ లిచ్చినఁ గంటకు,లైనరిపులఁ ద్రొక్కు ♦ యతఁడుదిరుగుఁ
చ. తెవుళులు గొన్నవారి కవి♦తీరుట కౌషధ మొగి దుర్గతుల్
దవులఁజనొంతిఁ బ్రోపు సుప♦థంబుగ నైర్ఋకోటి నన్న బాం

భవదపితిత్వవినాశ♦బాపాము దుఃఖితు లైనవారిదే
ర్వ వెరవు నోర్వఁ గల్మియును♦ ప్రస్తుతి కెక్కినమేటిధర్మముల్.
భారతము, ఆను. ఆ 2, ప. 387, 389, 412 ఆ. 5 ప. 195, 214.

ఉ. చేలములున్ సుగంధమును♦ జెంబులు బెల్లము దేనె కూర తాం
బూలము డాళవ్యంతము ల♦పూపములున్ గొడుగుల్ ఫలంబులున్
పాలును బియ్యమున్ జెఱకు♦పాలును జెప్పులు గల్మికొద్ది నే
వేళల తాన మిచ్చుట భు♦విం గడు ధర్మము మర్త్యకోటికిన్. 20

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 2 ప 96.

సీ. వస్త్రదానముచేయు♦వారలు శతవంశ, కలితులై శంభులో♦కంబునందు
కాశేయకంబళ♦కంచుకాదు లొసంగు, ఘనులెల్ల సర్వాలో♦కంబునందు
వజ్రగోమేధిక♦వైడూర్యపుష్యరా, గపరీదు ల్విష్ణులో♦కంబునందు
నెద్దు నిచ్చినధన్యు♦డిందారిదు లభినుతుల్, గావింప సత్యలో♦కంబునందు
గీ. విమలగంధాంబుపూర్ణమౌ♦వెండిముంత, తామ్రపాత్రసమర్పించు♦ భర్మజన్మ
లందముగ సూర్యలోకంబు♦నందునెపుడు, నతులమహిమల విహరింతు♦ రవనినాథ.

శేషధర్మము, అ 2.

సీ. తాంబూలముల నిరం♦తరము నిచ్చినవారు, లక్ష్మీకటాక్షసం♦లబ్ధవిభవు
లగుదురు శూలాప♦యాన్వితులకుఁ జన్న, గుడుచు కుట్టులకుఁ బా♦లిడినవారు
పాలమున్నీటిలో♦ నోలలాడుచుఁ గల్పతరుఫలాసవములఁ♦ ద్రాగివ్రచుంద్రు
దధిఘృతక్షీరాది♦దాత్రలు మృత్యుభ, యంబు నొందరు గ్రీష్మ♦మందు బథికు
గీ. లకు క్షేత్రకుపాలు నారికే♦ళఫలజలము, లొసఁగువారలు ముప్పది♦యుగములుధన
పతి భువనమునుండి య♦జ్జభవలోక, మందు మెలఁగుదు రైదు మ♦హాయుగములు.

శేషధర్మము, అ. సు. ఆ 2 పే 43.

—♦ నక్షత్రదానమహిమాతిశయము ♦—

సీ. కాశ్యపాయస మబ్జ♦గర్భనిహారమా, షములు మాంసమ్మ్ము వం♦జంగఁ గలుగు
వన్నంబు శశితార♦యందు గోవార్ధిన, దితిహారఁ బులగంబు♦వీపుగలయు
నట్టులు గురుతార♦ నధిపసువర్ణ మా, శ్లేషయాప్యము మఖఁ♦ బెల్లు నుప్పు
తిలలు భగుం డుడి♦నేవతయగుతారఁ, బెఱుకుఁదేనియ నుపా♦సిక్త మైన
గీ. భక్త ముత్తర ఫల్గునిఁ♦ బాలతోడ, పాష్టికాన్నంబు రవితార♦సకరిరథము
చిత్తఁ గోరు శ్రీగంధపు♦ జెక్క స్వాతిఁ, బనకుఁ బ్రియమైనయట్టిమేలు♦ వానమునకు

సీ. అనఘు విశాఖ సిద్ధనురాధఁ బైచీర, విను జ్యేష్ఠఁ దగ గతిఁ వేము గూర్చి
ముల్లంగి మూల సచ్ఛాలఫలంబుఁ బూర్వాషాఢఁ బెరువుత్తరాఖ్య లైన
యాషాఢమూక్తీకార్ద్రాన్నంబు హరివసు, జలతారకములఁ గంబళము గుజ్జు
లమరినబండియు • యవలుఁ బూర్వోత్తరాభద్ర పౌష్ణాశ్వినీభరణులంతుఁ
గీ. గ్రొవ్వు గలమేకనంజుడు గొతియయెఱచి, గంచుకుండతో మొదవళ్ళకలితశకటి
మతులతిలధేను లీఁ బాడియభిలతార్థకముల నీగులు సూర్ధ్వలోకములఁ జేయుఁ.

భారతము, ఆమ. ఆ 2 ప 378, 379.

—♦ అభయదానమహిమ ♦—

చ. వెఱచినవాని లోభయము • విప్పినపుణ్యఫలంబు నెన్నఁగాఁ
దరమె విధాతకైన ఘనదక్షిణ లిచ్చి సమస్తయాగముల్
నెఱపినవారు గంగకడ • నిచ్చలు నుండినవారు నీడుగా
రెఱుఁగు మొకింతయే యభయమిచ్చినవారలతో నకేళ్వరా.

క. విమ మున్న శిబి కపోతం, బనుపులుఁ గున కభయమిచ్చి • యఖిలోన్నతమై
తనరెడు వైష్ణవలోకం, బున కరిగెన్ సురలుపొగడ • భూపవరేణ్యా.

శేషధర్మము, ఆ 3.

—♦ శరణాగతరక్షణము ♦—

క. శరణాగతరక్షణమున, దురగక్రతుఫలము దొరకు • దొరకు యశోలం
కరణముభ్భతి గల్గుఁ బొలఁగు, దురితంబులు చేర వొండు • దుఃఖౌఘంబుల్.

క. శరణాగతు రక్షించిన, పరహితచరితున కిహంబుఁ • బరముం దురగా
ధ్వరఫలముం గలదనిదో, యరిమర్దన కావు మిమ్మ • హాచిరజీవిన్.

సీ. తనమేనికండలు • దతిగి డేగకు మేఁపి, ఖగముఁ గావఁడె శిబి • క్ష్మావరుండు
గరుడుని కాహార • కబళమై నాగేంద్ర, వరుఁ బ్రోవఁడే మేఘ • వాహనుఁడు
నిజకళత్రద్రోహి • నిర్దయాత్ముఁ గిరాతు, మనుపఁడే నిర్మిత్ర • మైత్రి పత్రి
శత్రుసోదరు విభీ • షణు సమిద్ధీవ్రణు, రక్షింపఁడే తొల్లి • రాఘవుండు
గీ. సకలదిక్పాలమినీకుచ • స్తబకములకుఁ, దారహారకలాపమై • తద్యశంబు
నేఁడు వాఁడును నున్నది • నిత్యమగుచుఁ, గంటె శరణార్థి మనుచుట • కంటె శుభము.

పంచతంత్రము, వేంక. ఆ 3.

క. శరణాగతరక్షణమే, పరికింపఁగ ధర్మ మెందుఁ • బరమాణువుతో
సరిగావు దానయాగ, స్వర్ణంబులు కోటయైన • బుద్ధిన్ దెలియన్. శేషధర్మము. ఆ2.

—♦ పాత్రాపాత్రనిర్ణయము ♦—

సీ. పాడియు నాడియు ♦ బదుకువారలఁ బరిహాసకు దుర్జను♦నంగహీను
మత్తుని మ్రుచ్చు ను♦న్మత్తు నపుంసకుఁ, జెనఁటి మాటలఁ జేల్చు♦మనుజుఁ గులము
చాలమి వేదంబు ♦ చదువమి నిజవృత్తి,హీని దుర్వృత్తి గ♦లట్టివాని
దానపాత్రంబులు♦గా నిర్ణయించిరు పెద్దలు దీనుఁడును విప♦ద్భాగ్యితుండు

గీ. నీగి కర్ణాలు దయపేర్మి ♦ నిచ్చుచోట,నైన నవగుణ మెక్కుఁడై ♦ కానఁబడిన
నిందితాత్మ్మల కిచ్చుట ♦ నిష్ఫలంబు,పాత్రనిశ్చయ మిట్టిది ♦ పారవేంద్ర.

క. శిల చేవ్రమాను డెప్పగ, జలనిధిఁ గడవ కొరఁకొనిన ♦ చాడ్పగుఁ బాత్రిం
బులు గానియెడల దానం,బులఁ బాపము నిస్తరింప ♦ బుద్ధిఁ దలఁచినన్.

ఆ. పునుకఁ గుక్కతిత్తిఁ ♦ బోసినపాలు నీ,ళ్ళధికనిందఁ బొరయు♦నట్లు దుష్ట
మై యపాత్రవిషయ♦మగు నీగివృథవోవు, నిచ్చుచోటఁ బాత్ర♦మెఱుఁగవలయు

గీ. పండునకు బిడ్డ నిచ్చిన♦చంద మొంము, బూదిలో నేయి వేల్చుటఁ♦బోలు నోటి
కడవ నీళ్లులు వెట్టిన ♦ కరణి యగు న,పాత్రజనులకుఁ బెట్టుట ♦ పారవేంద్ర.

క. దానవిధి యరయ నసమా,చీనం బగునేనిఁ గీడు♦సేయుం గురుధా
త్రీనాథ మతియుఁ బాత్రం,బైనను గొన్నతని కిచ్చు ♦ నతనికి నెట్లున్.

క. కావున వినుపాత్రము మే,లై విహితాచరణసౌమ్య♦మగుదానము ధా
త్రీవర దాత్రీ బాతలఁ, దా వెలయించు భువనద్వి♦తయరంజకతన్.

భారతము, శాంతి. ఆ 1 ప 329_334.

గీ. పుణభూదేవకులమునఁ ♦ బుట్టెనేమి, సకలవిద్యలుఁ దుదిముట్టఁ♦జదివెనేమి
నిత్యకర్మంబు లొనరింప ♦ నేర్చెనేమి, దంభయుక్తుఁ డనర్హుండు ♦ దానమునకు.

సీమంతినీకళ్యాణము, ఆ 5.

—♦ దేవాలయప్రతిష్ఠ ♦—

గీ. కాష్ఠపాషాణమృత్తులఁ ♦ గనము భక్తి, గడఁక దేవాలయంబులు ♦ గట్టునతఁడు
తిపరి పితరులతోఁగూడ ♦ దివ్యయుగము, లమరపదమున సౌఖ్యంబు ♦ లనుభవించు

పద్మపురాణము, ఉత్తర. ఆ 2 ప 83.

క. దారుశిలాదుల దేవా,గారంబులు కరము భక్తిఁ ♦ గట్టినపుణ్యో
దారుఁడు బహుయుగములు బ్ర్రం,దారకలోకమున నుండుఁ ♦ దనపితరులతోడన్.

బాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 45.

క. గట్టిగ దేవాయతనము, గట్టించినయతఁడు దానె ♦ కట్టించుఁడు

స్నేట్టుకొని ఘనవిమానము, మెట్టుచు నాలోకమునను ♦ మెలఁగుచునుండున్.
క. గట్టిగ రాలను మంటను, గట్టిన దేవాలయమును ♦ గలిగినవారల్
సెట్టించి రాలచేతను, గట్టించినయిల్లు నొక్క♦గతిఁ బుణ్యు మగున్.

శేషధర్మము, ఆ 2.

—♦ బ్రహ్మప్రతిష్ఠ ♦—

సీ. వేడ్క బ్రహ్మప్రతిష్ఠఁగా♦వించునరుఁడు, వైభవంబున దేవతా ♦ వర్ణ్యఁ డగుచు
భూతలంబున ధనధాన్య ♦ పూర్తిఁ బొంది, యంతమందుఁ సుఖియించు♦సురపురిని.

మత్స్యపురాణము, ఆ 5 ప 149.

—♦ విష్ణుప్రతిష్ఠ ♦—

క. విష్ణుప్రతిష్ఠచేసిన, వైష్ణవుఁడు ధరిత్రిలోన ♦ వైభవమున వి
ష్ణుండై తుదఁ బొందును, విష్ణునివాసంబు లోక ♦ విఖ్యతుఁ డగుచున్.
క. అగణితధర్మప్రదమగు, సుగతికిఁ జెడఁ ట్టితెరువు ♦ శోకాదులకుం
బగ వాంఛితాగ్రఫలదము, జగతిఁ విష్ణుప్రతిష్ఠ ♦ సామాన్యంబే.
క. అతులితపాషాణ విని,ర్మితమగు సదనముఁ భక్తి ♦ మెలఁగుచు విష్ణు
ప్రతిమాప్రతిష్ఠచేసిన, మతిమంతుం డయగు మోక్షు ♦ మార్గంబునకున్.

మత్స్యపురాణము, ఆ 5 ప 145-147.

—♦ శివవిష్ణుప్రతిష్ఠలు ♦—

చ. హరునిఁ బ్రతిష్ఠ సేసిన మ♦హాత్ములు తద్వ్యగరూపయుక్తులై
హరునిపురంబుఁ జేరి ప్రమ♦థావళిలోనసుఖింతు రిందిరా
వరునిఁ బ్రతిష్ఠసేయుగుణ♦వర్ణితు లెల్లను విష్ణుదివ్యమం
దిరవరసౌధజాలముల ♦ ధీనుతులై విహరింతు రెప్పుడున్.

మత్స్యపురాణము, ఆ 5 ప 148.

—♦ ఆరామప్రతిష్ఠ ♦—

క. ఘనసంపత్ప్రాప్తిక మ,య్యును సంతతి నిగుడుకొఱకు ♦ నొగి స్వర్గంబం
దును నిలయము గలుగుటకును, వనములు దలకోలుప ధాత్రి♦వలయు మునీంద్రా.
క. కలకొలఁది సూత్రసంఖ్యను, ఫలపుష్పసమేతరమ్య♦పాదపములచే
నిలుపంగవలయు వనములు, గలిమియు సంతతియుఁగీర్తి ♦ కలిగెడుకొఱకున్.

మత్స్యపురాణము, ఆ 5 ప 134, 135.

క. ఆరామ మనేకుల కుపకారముగా వేయు:ట్టి ♦ మునులు పితృులున్
దారు సుఖంబున నుందురు, సారసభవు లోకి ము:సు ♦ సౌభాగ్యములన్. 2151
శేషధర్మ్మము, ఆ 2.

—♦ వృక్షారోపణము ♦—

గీ. ఛాయ నతిథివర్గంబుఁ బు♦వ్వుల సురగ,ణంబుఁబండులఁబిత్రునిన♦హంబుఁబ్రపుద
మందఁ జేయు వృక్షంబు ల♦ట్లగుట వృక్ష,రోపణక్రియ మేటిధ♦ర్మ్మవు కుమార.
భారతము, అను, ఆ 3 ప 332.

ఆ. దట్టమైననీడఁ ♦ దనరి మార్గము క్రేవఁ, బొదలుతరువులిచ్చు ♦ పుణ్యమునకు
వశ్యమేధశతము♦లైనను సమముగా,వనిరి ధర్మ్మవేదు♦లైనమునులు.

గీ. చినుము రావియు వటమును ♦ వేము నొక్కొటొకటి బిల్వ కపిత్థంబు♦లొసిరికెలును
మూఁడుమూఁడాప్రదక్షకంబు♦మొనసివనము,లొనరనిల్పిననరకము♦నొందఁడెపుడు.
పద్మపురాణము, ఆ 2 ప 70-73.

గీ. సుబారుకొనునట్టినీడలఁ ♦ గొరలి తెరువు, చెంత నొప్పారు ఫలతరు♦శ్రేణులొసఁగు
సుకృతగరిమంబునకుఁ జూడ ♦ జోడుగావు, సద్గుణాకరహాయమేధ ♦శతములయిన

క. పత్తుల కాశ్రయమగు ఫల,వృక్షంబులు నఱకుపాప♦వృత్తులధర్మ్మ
ధ్వక్షుభటుల్ నరకానల ♦ నిక్షిప్తులఁ జేతు రధిక♦నిర్దయవృత్తిన్.

క. ఒకరావియు నొకవేమును, నొకమట్టియు వెలఁగబిల్వ ♦ ముసిరికయును భా
యకమూఁడుమూఁడుఁ జింతిణి, యొకపదియును మావిప్రాను♦లొకతొమ్మిదియున్

క. నిలిపినవాఁడును నరకం,బులు చూడక దేవలోక♦మున వసియించుం
ముసీతన మఖిలవనం,బులలో నెక్కుఁడగుఁ బరమ♦పురుషార్థకమై.
జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 32-35.

—♦ తటాకనిర్మ్మాణము ♦—

సీ. దేవ తిర్యఙ్న ర♦స్థావరాశ్రయము ద,టాక ంబు వినుమట్లుఁ♦గాక యందు
గోకులంబులు నీరు♦గొని దానికర్తకు,లము నెల్లఁ బుణ్యాలో♦కమున కనుచు
నీలోకమున శ్రీయు ♦ నెక్కుడు కీర్తియు, నతనికిఁ జేయువ♦ర్షాగమమున
సీతున వేసవిఁ ♦ జెఱువులో నీరున్న, నగ్నిహోత్రాదిమ♦యజ్ఞవాజి

ఆ. పేయఫలము లోలి ♦ నాయన కగుఁ గట్టఁ, దగివతరువు లిడిన ♦ సుగతి గలుగు
నిహసుఖంబుఁ బొందు ♦ విహగాదిబహుభూత, వాససౌఖ్య మతఁడు♦సేసెఁగావఁ

క. సలిలాశయములు సేసిన, నలఘుప్రియ మందుఁ బిత్రుచ♦యము లూర్థ్వగతుల్

గలుగును దానం దము కను, తలఁపున నది గోరుచుండు ♦ ధర్మతనూజా.

భారతము, ఆను. ఆ 3 పద్య 830, 831.

గీ. చెఱువు వేయించునాతండు ♦ చేతఁ దాను, వేయు నాఁడును నితరులు♦వినుతిసేయ
నుండు నాపద్ద; త్రోవరి ♦ యొక్కఁడైనఁ, దజ్జలము లోని వారిపా♦తక మణించు.

క. నీరొక్క దివసమైనను, ధారుణి నిలువంగఁ జెఱువు ♦ ద్రవ్వింపుము నీ
వారెల్ల బ్రహ్మలోకం, బారూఢిగఁ జెందియుండు ♦ రవనీనాథా.

ఆ. చెఱువు వేయు మొదలు♦చేసినఁ దదుపాయ, మెఱుఁగఁ జెప్పరేని ♦ యెట్టివారి
కైన బ్రహ్మలోక ♦ మతిసులభంబని, ధర్మవేత్త లండ్రు ♦ ధర్మతనయ.

క. బరుపైనపాటిమృత్తిక, చెఱువులలోఁ దీసి బయలఁ ♦ జేర్చిన పురుషుం
డరమరలులేక వేల్పుల, యిరవున వసియించు నామ♦హిమము గాంచున్.

క. ఊరుఁ దటాకము దేవా, గారముఁ బాలించువారి ♦ ఘనపుణ్యాంబుల్
చేరుమఁ గర్తల కన్నను, నూఱుగుణంబులను మించి ♦ నూలొక్కనుచుండున్.

శేషధర్మము, ఆ 2.

గీ. న్యాయరూపమునను ప్రాప్త♦మైనయట్టి, విత్తమునఁ నపరిమిత్తుఁడై ♦ వేడ్కతోడఁ
దద్వ్యయంబున కాత్మసం♦తాప ముడిగి, వరతటాకములు నిలుప♦వలయునెచటఁ.

మత్స్యపురాణము, ఆ 5 ప 128.

—♦ గేహాదినిర్మాణము ♦—

చ. యతిమత విపరీతుంచిర జ♦వాశ్రయవీన దరిద్ర గేహముల్
చతురతతో రచించినవి♦చతుణుఁ డంచితకాంచనాలయ
స్థితుఁడగు దాని కెక్కుడగు ♦ జీర్ణసముద్ధరణంబు దేవతా
యతిధరణీసుపర్వభన♦హర్త వసించు నపారదుగ్గతిన్. 2067

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 46.

—♦ నిక్షేపమహత్త్వము ♦—

సీ. అంగుగా నరువది ♦ యంగుళంబులభూమి, గర్తంబుగాఁజేసి ♦ క్రమముతోడ
నందు నీవారము♦ఖ్యారణ్యకములైన, పంచధాన్యంబులు ♦ పంచరత్న
ములు హరిద్రయు గవ్య♦మును సప్తధాన్యముల్, వేదమంత్రంబులఁ♦బాదుకొల్పి
సంభ్యవిన్నము సహ♦స్రము శుద్ధహోమంబు, తామ్రపాత్రాంతస్థిన్న♦తంబు జేసి
గీ. యివ్వ లవ్వల పెన్వగు ♦ నెఱుఁగనట్లు, తమము వదలిన యగ్ధరా♦త్రంబునందు
నదియుఁ దద్గర్త మధ్యసు♦మరిదు నిల్పి, పుణ్యుఁ డందును స్వర్గోప♦భోగములనుం

క. నిధి నిలిపిన ఘనపుణ్యం, బధికమహాకలుషరహితుఁ♦డై తుదినిలుచున్
విభునూహ్యులు గలకాలం, బధిగతపరమార్థుఁ డగుచు ♦ నమరపురమునన్.
గీ. ఎంతకాలంబు నిక్షేప ♦ మీధరిత్రిఁ, బరులచే బడకుండును ♦ బదిల మగుచు
నంతకాలంబుఁ దత్కర్త ♦ హర్ష మొదవ, స్వర్గలోకంబునందుండు ♦ సత్యచరిత.
మత్స్యపురాణము, ఆ ర ప 140-142.

—♦ గరుడస్తంభప్రతిష్ఠ ♦—

క. గరుడస్తంభము నిలిపిన, నరులు నరాధీశులై జ♦నన మొందుదు రి
ద్ధర నశ్వమేధపుణ్యా, కరు లగుదు రఖండదీప♦ఘటనాకరులున్.
శేషధర్మము, అ. సు. ఆ 2 శ్లే 44.

—♦ వృషోత్సర్జనమహిమ ♦—

ఉ. దున్ననదున్న నేని మఱి ♦ దున్న మహోక్షము నేని శైవ లిం
గోన్నతచిహ్నితంబుగ మ♦దుజ్జ్వలచక్రవరాంకితంబుగాఁ
జెన్నలరించి పోవిడుచు ♦ సిద్ధమనోరథు లంతకుండు ప్రీ
తిన్నతియింప భోగులయి ♦ దేవపదంబున నుండు రెప్పుడున్.
శేషధర్మము, అ. సు. ఆ 2 శ్లే 42.

—♦ మోక్షసాధనములు ♦—

సీ. దత్తానుతాపసం♦తప్తుఁడై కుందక, దీనార్థులకు నిచ్చు♦దాన మొకటి
విష్ణు మే తెంచుచో ♦ విడువక నూటిగా, నిత్యంబు నడపెడి ♦ సత్య మొకటి
భువనమంతయుఁ జతు♦ర్భుజుని రూపంబని, పొలుపుగాఁదలపోయు♦బుద్ధియొకటి
యాత్మలో నతిభక్తి ♦ నంబుజోదరునామ, ములు సర్వకాలంబుఁ ♦ దలఁచుటొకటి
గీ. మహిని వివరింప సర్వసా♦మాన్యసరణి, లివియె తెఱువులు వైకుంఠ♦భవనమునకుఁ
గలుషసహితుని కైన దు♦ష్కర్మ కైన, జాతిహీనునికైనఁ బ్ర♦ఖ్యాతితోడ.
క. ఇంకొకటైనను దప్పక, కందువతో నడవ నేర్చు ♦ ఘను లెల్లను సం
కీర్తిందననుతులై మోక్షముఁ, బొందుదు రఖిలాఘకర్మ♦పూరితు లైనన్. 2074

సీ. కావించు పుండరీ♦కాక్షప్రతిష్ఠలు, జలజనాభాలయ ♦ స్థాపనములు
భక్తితో విష్ణువై♦భవవర్ధనంబులు, సుహిమఁ దన్మందిర ♦ మార్జనములు
దద్వాసుదేవార్పి♦తప్రణామంబులు, ప్రార్థితహరిపాద ♦ తీర్థసేవ
పరమవైష్ణవదీప్ర♦పాదాంబురుహపూజ, దానంబు సత్యంబు ♦ దమము శమము
గీ. సంతతాచారవిధియును ♦ సాత్వికంబు, ధ్యాన మార్జవ మక్రోధ ♦ మతిముదంబు

నన్గ నివి భాగవతమాశ♦వావళికిని, మోతుసంప్రాప్తికరధర్మ♦ములు తనూజ.
మత్స్యపురాణము, ఆ 2 ప 119, 120, ఆ 8 131.

—♦ భాగవతులు ♦—

సీ. శ్రుత్యంతవిశ్రాంత ♦ మత్యనుక్రమణీయ, భగవత్ప్రిసంగతుల్ ♦ భాగవతులు
సకలసమ్మోఖయోగి♦జనసదానంద్దైక, పరమభాగ్యోదయుల్ ♦ భాగవతులు
కృష్ణపదధ్యాన ♦ కేవలామృతపాన, పరిణామయుతులు శ్రీ♦భాగవతులు
బహుపాతకానీక ♦ పరిభవపరిక్రియా, పరుషోగ్రమూర్తులు ♦ భాగవతులు
గీ. భావతత్త్వార్థవేదులు ♦ భాగవతులు, బ్రిహ్మవాదానువాదులు ♦ భాగవతులు
సిరులు దనరంగ నెన్నడుఁ ♦ జేటులేని, పదవి నొప్పారువారవో♦భాగవతులు.
భాగవతము, స్కం. 6 ప 186.

—♦ విష్ణుభక్తి ♦—

సీ. జలజాక్షుపదపంక♦జములు భూజింపఁగా, వలవదా చేతులు ♦ గలుగుఫలము
శేషశాయికిఁ బ్రిద♦క్షిణ మాచరింపఁగా, వలవదా పదములు ♦ గలుగుఫలము
దితిజాంతకుని దివ్య♦దేహంబు గనుఁగొన, వలవదా కన్నులు ♦ గలుగుఫలము
సలినసాభుని దివ్య♦నామముల్ వినుతింప, వలవదా నాలుక ♦ గలుగుఫలము
గీ. కనకపీతాంబరుని దివ్య♦కథలు వివఁగ, వలవదా కర్ణపుటములు ♦ గలుగుఫలము
భక్తితాత్పర్యముల యదు♦పతికి మ్రొక్కఁ వలవదా యుత్తమాంగంబు♦గలుగుఫలము
రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 54.

సీ. హరిపాదభక్తి ద♦న్నినిశేంబుఁ బాటించు, సురలకు తఁగేటి♦జున్న గాదె
హరిపాదభక్తి త♦న్నాశ్రియించినయట్టి, భక్తులపెరటిక♦ల్పకము గాదె
హరిపాదభక్తి ద♦న్నాసించి వర్తించు, నరులకు పెన్నిధా♦నంబు గాదె
హరిపాదభక్తి త♦న్నాత్మలోఁ గైకొన్న, వారిముంగొంగుబఁ♦గారు గాదె
ఆ. యరసి చూడ నెప్పుడు ♦ హరిపాదభక్తి ద;న్నాదరమునఁజెంది♦నట్టిపుణ్య
వరుల కసవరతము ♦ గరతలస్థితదివ్య,మోక్ష రత్నమయశ♦లాక గాదె.
లక్ష్మీనారాయణపరియాణము, ఆ 2.

క. నారాయణవిద్విషులగు, క్రూరుల కాయువును శ్రీయుఁ ♦ గులము బలంబున్
జేరును జెంపును బొలయును, ఘోరనరకకూపములను ♦ గూలుదురు తుదిన్.
నృసింహపురాణము, ఆ 2 ప 41.

మ. ఉపవాసవ్రతశౌచలీలముఖసం♦ధ్యోపాసనాగ్నిక్రియా
జపగానాధ్యయనాదికర్మ్ముల మో♦క్షప్రాప్తి సేకూర ద
చ్చపుభక్తిన్ హరిఁ బుండరీకనయనున్ ♦ సర్వాతికాయిన్ రమా
ధిపుఁ బాపఘ్నుఁ బరేశు సచ్యుతుని స♦ర్థిం గొల్వలేకుండిరన్.

భాగవతము, స్కం. 2 ప 214.

సీ. అలకుజొంపములతో ♦ నభ్రంకషం.బులై, బ్రదుకవే వనములఁ ♦ బొదపములు
ఖాదనమేహా♦కాంక్షులఁ బశువులు, జీవింపవే గ్రామ♦సీమలందు
వియతిసై నుచ్ఛ్వస♦నిశ్వాస పవనముల్, ప్రాపింపవే చర్మ్మ♦భస్త్రికలను
గ్రామసూకరశున♦క్రశ్రేణు లింటింటఁ, దిరుగవే దుర్వ్యా♦ధివృత్తి
తీ. నుష్ట్రఖరములు మోవవే ♦ యుష్ట్రభరములఁ, బుండరీకాక్షు నెఱుఁగని♦పురుషపశువు
లడవులందు నివాసము♦లందుఁ బ్రాణ, విషయభరయుక్తితో నుంట♦విఫలమధిఘ.

సీ. విష్ణుకీర్తనముల ♦ వినినికర్ణంబులు, కొండలబిలములు ♦ గువలయేశ
చక్రిపద్యంబులఁ ♦ జదువని జిహ్వలు, గప్పలజిహ్వాలు ♦ గాఁవేంద్ర
స్తోత్రమనోహారు నీ♦క్షింపనికన్నులు, గేకిపించాతులు ♦ గీర్తిదయిత
కమలాక్షుభూజకుఁ ♦ గానిహస్తంబులు, శవముహస్తంబులు ♦ సత్యవచన
ఆ. హరిపదతులసీద♦ళామోదరతి లేని, ముక్కు పందిముక్కు ♦ మునిచరిత్ర
గరుడగమనుభజన♦గతి లేనిపదములు, పాదపపలపాద♦పబిల మనఘ.

సీ. నారాయణుని దివ్య♦నామాక్షరములపైఁ, గరఁగనిమనములు ♦ గఠినశిలలు
ముగవైరికథలకు ♦ ముగితాశ్రురోమాంచ, మిళిత మై యుండని♦మేను మొద్దు
చక్రికి ప్రొక్కని ♦ జడునియూఁదలనున్న, కనకకిరీటంబు ♦ గట్టెమోపు
మాధవార్పితముగా ♦ మననిమానవుసిరి, వనదుర్గచందికా ♦ వైభవంబు
ఆ. కైటభారిభజన♦గలిగి యుండనివాఁడు, గాలిలోన నుండి ♦ కదలుశవము
కమలనాభుపదముఁ ♦ గననివానిబ్రతుకు, పసిఁడికాయలోని ♦ పాసిబ్రతుకు.

భాగవతము, స్కం. 2 పద్య 49-51.

శా. అంధేంద్రాదయముల్ మహాబధిరశం♦ఖారావముల్ మూకస
ద్గ్రంథాఖ్యాపనముల్ నపుంసకవధూ♦కాంకుల్ గృతిఘ్నావలీ
బంధుత్వంబులు భస్మహవ్యములు లు♦బ్ధదివ్యముల్ కోడస
ద్గంధంబుల్ హరిభక్తివర్జితులరి♦క్తవ్యర్థసంసారముల్.

భాగవతము, స్కం 7 ప 168.

తీ. హరిదివ్యనామధే♦యామృతం బింపార, జెలఁగి యాస్వాదించు ♦ జిహ్వ

గోవిందకల్యాణ♦గుణవిశేషంబులు, పలుమాఱుఁదలపోయు ♦ తలఁపుపొలఁపు
కనులాఱునిత్యముఁ♦గళమూర్తి విభవంబు, సొంపార వీక్షించు♦చూపుచూపు
ఫణిరాజతల్పు శ్రీ♦పాదపద్మంబులు, చేరి యర్చన సేయు ♦ నేతనేత
వాసుదేవప్రియుండైన ♦ వ్రతమువ్రతము, వైత్యభేది నుపాసించు ♦ తపములపము
లేరి నారాధనముసేయు ♦ జపముజపము, విష్ణుపదభక్తి సమకొల్పు♦వినికివినికి.
పటుతరభవరోగ ♦ పరితాపములఁ బాఁప, నబ్జాప్తుసేవ ది♦వ్యౌషధంబు
అచితజ్ఞానమ♦హావిధానముఁ జూప, నచ్యుతభక్తి ము♦ద్రాంజనంబు
దుర్వారభయములు ♦ దొడరకుండఁగఁ జక్ర,పాణిసంస్తుతి వజ్ర♦పంజరంబు
ఇష్టార్థఫలసిద్ధి ♦ లెసఁగింప హరినామ, పఠన మ♦ఖిలకల్ప ♦ పాదపంబు
విపుల దుర్మోహ తిమిరంబు ♦ విరియఁజేయ, నురగశేయనునిపూజనూ♦ర్ధ్వోదయంబు
అనిమిషానందలీలల ♦ నునిచి మనుపఁ, గనుఁనాభుని పదతీర్థ ♦ మమృతరసము

శ్రీరంగమహాత్మ్యము, ఆ 1 ప 77, 78.

౨. హరిసేవామనుపఁ ♦ జనఁగఁజాలనికాలు, కాలుగాదది మగ♦ఁగాలుగాని
పురుషోత్తమునిదివ్య♦మూర్తిఁజూడనియక్షి, యక్షిగా దల్లగ♦వాక్షిగాని
యమ్యతుచరితంబు ♦ లాలకింపనిచెవి, చెవిగాదు కాట్టుపుఁ♦ జెపయెగాని
సుగసఖుఁ గీర్తింపఁ ♦ జొరలేనినాలుక, వాల్కగా దది కొండ♦నాల్కగాని
దానవారాతి పూజకు ♦ రానికరము, కరము గాదది ఘోరాఘ♦కరముగాని
హరిపదోదకమునఁ దోఁగ ♦ నట్టిరూపు, రూపు గాదది మతీచిత్ర♦రూపుగాని. 2086

ఘటికాచలమాహాత్మ్యము, ఆ 1 ప 81.

—♦ విష్ణుపూజ ♦—

సీ. పరగ నర్చన మంత్ర♦పఠనయాగంబులు, నాత్మయోగమును జ♦క్రాంకితములు
నామకీర్తనసేవ♦నలు విష్ణుభక్తి స,మారాధనంబులు ♦ నఁగ నొప్పు
నీ నవక్రియలును ♦ నేపారివిప్రుండు, వాసుదేవార్చన ♦ కలయుఁ జేయ
త్రిత్రియశ్రేష్ఠుఁ డ♦ర్చనమంత్రపఠనంబు,లును జక్రచిహ్న ము♦లును ముకుంద
గీ. నామసంకీర్తనా సేవ♦నములు విష్ణు,భక్తిపరతయు వంద♦భావములును
నఁగ నీసప్తవిధులను ♦ నలవరించి, వనరుహాక్షునిఁ బూజింప♦వలయుఁ జుమ్మీ.
ఆ. ఇతరదైవసేవ ♦ లెల్లిఁగకవ్యర్థస్థ్యాభవము లెడలినాగ♦మునకుఁ జొరక
ముక్తిగోరుచుండ ♦ మెంగి నెవ్వరైనను, నచ్యుతార్చనమున ♦ కర్హు లబల.
ఈ. శ్రౌతస్మార్తక్రియ లన్యయాత్రలమున విష్ణుపూజ♦ఁజగుఁ జేయఁగలేని వా♦

నేతెఱిఁగు దొఱిఁగి చేసిన, పాతకుఁడు ధరిత్రిలోనఁ ♦ బాషండుఁ డగున్.

గీ. కాన వర్ణానురూపపరి♦కారవిధుల, శక్తినలు సేయవలయుఁ దా♦నచ్యుతునకు
స్వాధికారంబు చింతించి ♦ శాస్త్రభంగి, జాత్యరాహిత్యభక్తిని♦శ్చలతఁ దగిని.

పద్మపురాణము, ఆ 11-15.

సీ. వినుముపశ్లోకశి♦ష్టవిష్ణుపూజావిధం, బతిరహస్యము నీకు ♦ హర్ష మెసఁగఁ
దెలిసెద మిశ్రవై♦దికతాంత్రికము లన, వెలయు తత్పూజ ము♦ఖ్యము నగుచు
హరిఁగూర్చి యజ్ఞాదు ♦ లనిశంబు సేయుట, యదివైదికాచార♦మగు శిలాదు
లగుప్రతిమంబుల ♦ హరిభావనముజేసి, తగఁ బూజసల్పుట ♦ తాంత్రికంబు

గీ. నెలమినుభయాత్మికంబునై♦యలరునదియు, తథ్యముగమిశ్రమునఁగను♦దనరుచుండు.
గాన మనుజుండు తనకగ్ర్యా♦మైనసరణి, చక్రధరపూజ సద్భక్తి ♦ సలుపవలయు

కుబ్జాకృష్ణవిలాసము, ఆ 4 పే 96.

—♦ విష్ణుభక్తపూజ ♦—

ఆ. తరతరంబు విష్ణు♦చరణార్చనముఁ జెంది, హరికి నర్చ సేయు♦నంతకంటె
నతనిదాసజనుల ♦ నతిభక్తి నిచ్చలుఁ, గొలుచుటుత్తమంపు సువ్వె ♦ కుభరతనయ.

మ. హరి నర్చించియు వైష్ణవోత్తములఁ దా♦నర్చింపకున్నేని న
ప్పురుషుం డెందును భక్తిదాంభికుఁడునాఁ ♦ బొల్వొందు నట్లౌట న
ప్పరమేశార్చన సేయుకంటె మది స♦ద్భక్తిం దదీయార్చనా
పరులన్ బూజలఁ దన్వఁగా వలయు వి♦ప్రశ్రేష్ఠుఁ డెల్లప్పుడున్. 209

పద్మపురాణము, ఆ 11 ప 54, 55.

—♦ విష్ణుకథలు ♦—

క. చిత్రంబులు త్రైలోక్యప,విత్రంబులు భవలతాల♦విత్రంబులు స
న్మిత్రంబులు మునిజనవన, చైత్రంబులు విష్ణుదేవు♦చారిత్రంబుల్.

క. భూషణములు సెవులకు బుధ,తోషణము లనేకజన్మ ♦ దురితౌఘునిని
శ్శోషణములు మంగళతర, ఘోషణములు గరుడగమన♦గుణభాషణముల్.

క. తారల నెన్నఁగ వచ్చును, భూరేణువు లెక్క వెట్టఁ♦బోలును ధాత్రిన్
నారాయణగుణకథనము, లారయ వర్ణింప లేమ ♦ హరబ్రహ్మాదుల్. 208

భాగవతము, సంక్ష. 6, 10, 11, ప 6, 1681, 61.

సీ. అజ్ఞానమనెడు గా♦ఢాంధకారసమూహ,మంతయుఁ దుదిముట్ట♦నణఁచుకొఱకు
వివిధాన్యకృతమార్గ♦విసుల దుర్వాక్యముల్, శ్రవణముల్ సోఁకక♦చనెడుకొఱకు

బహుజన్మపుణ్యసం♦ప్రాప్తలక్ష్మీశ్వర,పాదాబ్జసద్భక్తి ♦ ప్రబలుకొఱకు
నిబిడదుష్కృతజాల♦నిలయమై వర్తించు, విదితసంసారేచ్ఛ ♦ వదలుకొఱకు
బ్రిదుకుమిథ్యగమదిలోనఁ ♦ బరఁగుకొఱకుఁ, సజ్జనులతోడి సంసర్గ♦జరుగుకొఱకుఁ
బ్రతిదినంబును సంతోష♦భరితుఁ డగుచు, వినఁగవలయును దగ్రిమా♦విభునికథలు.

మత్స్యపురాణము, ఆ 2 ప 48.

—♦ విష్ణునామసంకీర్తనాదులు ♦—

ఏ. బ్రహ్మహత్యాదేక ♦ పాపాటవుల కగ్ని,కీలలు హరినామ♦కీర్తనములు
గురుతల్పకల్మష ♦ క్రూరసర్పములకుఁ, గేకులు హరినామ♦కీర్తనములు
తపనీయసూర్యసం♦తమసంబునకు సూర్య,కిరణముల్ హరినామ♦కీర్తనములు
మధుపానకిల్బిష♦చుదనాగసమితికిఁ, గేసరుల్ హరినామ♦కీర్తనములు

గీ. మహితయోగోగ్రనిత్యస♦మాధివిధుల, నలరుబ్రహ్మాదిసురలకు ♦ నంద రాని
భూరినిర్వాణసామ్రాజ్య♦భోగభాగ్య, ఖేలనంబులు హరినామ♦కీర్తనములు.

సీ. ముక్తికాంతైకాంత ♦ మోహనకృత్యముల్, గేలిమై హరినామ♦కీర్తనములు
సత్యలోకానంద♦సౌభాగ్యయుక్తముల్, గేలిమై హరినామ♦కీర్తనములు
మహితనిర్వాణసా♦మ్రాజ్యాభిషిక్తముల్, గేలిమై హరినామ♦కీర్తనములు
బహుకాలజనితత♦పఃఫలసాతముల్, గేలిమై హరినామ♦కీర్తనములు

గీ, పుణ్యమూలంబు లనపాయ♦పోషకంబు, లభిమతార్థంబు లజ్ఞాన♦హరణకరము
లాగమాంతోపలబ్ధంబు♦లమృతసేవ, లార్తశుభములు హరినామ♦కీర్తనములు

ఆ. బిడ్డపేరు వెట్టి♦పిలుచుట విశ్రామ, కేలి నైనఁ మిగులఁ ♦ గేలి నైనఁ
బద్యగద్యగీత♦భావార్థముల నైనఁ, గమలనయనుఁ దలఁపఁ♦గలుషహరము.

ఈ. కూలినచోటఁ గొట్టుపడి♦కుందినచోట మహాజ్వరాదులన్
బ్రేలినచోట సర్పముఖ♦నీడల నందినచోట వార్తలై
తూలినచోట విష్ణు భవ♦చ్ఛూరునిఁ బేర్కొని రేని మోదన
క్కాలునియాతనావితతిఁ♦గానరు వూనరు దుఃఖభావముల్. 20101

భాగవతము, స్కం. 6 ప 118-123.

సీ. ఉపవాసములనుండి ♦ నొలయు నెండల నెండి, వాయుభక్షణసేయ♦వలదు సుమ్మీ
పశుమారణకు నోర్చి ♦ బంగారువో కార్చి, వాజిమేధము సేయ♦వలదుసుమ్మీ
తలయొల్లజడకట్టఁ♦దలపైనచలిపెట్టి, వడిఁ దీర్థములు గుర్రింక♦వలదు సుమ్మీ
బలుగుట్టములు వెవ్వ♦గలపాదములు నొవ్వ, వారణాశికిపోవ♦వలదుసుమ్మీ

గీ. సత్కృపావర్తి దేవతా♦చక్రవర్తి, శ్రితజనాధారు నఖిలదు♦ష్కృతవిదూర
నామకీర్తన చాలు పు♦ణ్యములు మేలు, ఘనతరంబైన పాపసం♦ఘముల నణఁపు.

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 5.

చ. అడవులఁ గందమూలఫ♦లాశనుఁడై విజితేంద్రియాత్ముఁడై
విమువక వేదముల్ చదివి♦విశ్రుతమైనతపంబు సేయఁగాఁ
బడసిన తత్ఫలం బొదవుఁ♦ బంకజనాభుని నామసంస్మృతిం
దడయక చేయుచున్న హరి♦దాసులఁ కెందుఁ దలంచిచూడఁగన్.

పద్మపురాణము, ఉ. ఆ 2 ప 125.

సీ. తెల్లవారకతొల్లి ♦ చల్లనినీటిలో, వాయుఁగో నొడలెల్ల ♦ వణఁకువారు
నిరుకావులుఁగట్టి ♦ నీళ్లుదర్భలచేత, సవ్యాపసవ్యము ♦ ల్సల్లువారు
బిగుసుకముక్కులు ♦ బిగియించి గోణుకుచు, మూఁగన్ను వేయుచు ♦ తూఁగువారు
సాముచేసినయట్లు ♦ సాగిలఁబడిపడి, ప్రొద్దుకెదురునిల్వఁ ♦ బోవువారు
గీ. బిరబిరనుచెట్టుమట్టును ♦ దియగువారు, నేయి చిమగులు నగ్నిలో ♦ వేయువారు
వైశ్వదేవాదిపూజల♦వఱలువారు, కీర్తనలుసేయువారల♦క్రెందివారు.

శ్రీరామస్తవరాజము, ఆ 2.

—♦ విష్ణుపాదతీర్థము ♦—

గీ. ఔషధంబున నొక వింత♦యౌషధంబు, భక్తితులసీదళంబు శ్రీ♦భర్తపాద
తీర్థ మనుపానముగఁ జేసి♦దినము నేవ, నేయుదును భవరోగము♦ల్జీర్ణ మంద.

దశావతారచరిత్రము, ఆ 4 వే 140.

క. కలిదోషంబులఁ జెఱిచును, బలురోగచయంబు నణఁచుఁ♦ బాపఘ్నము ని
శ్చలపుణ్యంబుల నొసఁగును, దెలియఁగ శ్రీవిష్ణుపాద♦తీర్థము తనయా.

మత్స్యపురాణము, ఆ 6 ప 143.

—♦ విష్ణుప్రసాదము ♦—

ఆ. భూమిసురుఁడు విష్ణు♦భుక్తశేషాన్నంబు, నర్థిఁ గుడువవలయు♦ననుదినంబు
నతనిపితరు లెల్ల♦నత్యులోకంబు,లనుభవింతు రతఁడు♦నరుగు దివికి. 2106

పద్మపురాణము, ఆ 11 ప 214.

—♦ శివభక్తి ♦—

సీ. వలయాద్రిమధ్యభూ♦వలయసామ్రాజ్యల,క్ష్మినిదానము సదా♦శివునిభక్తి
య్యూజవంజవసాగ♦రాలింగ్యమానవో,ద్ధరణంబు పార్వతీ♦శ్వరునిభక్తి

జన్మచారంపరీ♦చరితోగ్రదురితసంహరణంబు నీలకం♦ధరునిభక్తి
సురవధూపచకుంభ♦పరిరంభమాన నిర్ఝరంబు కైలాస♦నిలయుభక్తి
గీ. ముక్తిరమణీమణీనవా♦మోదవత్క్రీటాపవిన్యాసజన్యాస♦దృఢనిత్య
విభ్రమావభ్రసౌఖ్యని♦ర్వ్యేశఘటన, పటుతరోద్యుక్తి యమ్మహా♦నటునిభక్తి.

సీ. నీలకంఠస్తవ♦ నీలకంఠములచే, సమయువే భవరోగ♦సర్వసమితి
గంగాధరస్తోత్ర♦గంగామృతంబుచేఁ, బాపిపోవే మహా♦పాతకములు
పంచాననస్తుతి♦పంచాననంబుచే, వారిలవే సంతాప♦వారణమ్మ్రి
లుగ్రిసద్గుణకీర్త♦నోగ్రాంశురశ్మిచేఁ, బాయదే యజ్ఞాన♦బహులతమము
గీ. నాగకంకణకథయను♦ నావకతన, మేటిసంసారజలరాశి♦ దాటరాదె
మునికులోత్తమ వేయేల♦ ముదముతోడ, శివపురాణము మన్నించి♦చెప్పవలయుఁ.

శివరాత్రిమాహాత్మ్యము, ఆ 1.

సీ. శంభుపూజించు హా♦స్తములు హస్తంబులు, శితికంఠు కథ విన్న♦శ్రుతులుశ్రుతులు
శివవందనముఁజేయు♦ శీర్షంబు శీర్షంబు, పరిమథేనుఁ గీర్తించు♦రసన రసన
చిత్తజారిభజించు♦ చిత్తంబు చిత్తంబు, దేవదేవు నెలుంగు♦తెలివి తెలివి
భవునకు వలగొన్న♦ పదములు పదములు, త్రిపురాంతకుని జూచు♦దృష్టి దృష్టి
గీ. భూతనాథునిపై గల♦బుద్ధిబుద్ధి, భర్గుమహిమల నుడివిన♦ పలుకు పలుకు
విశ్వనాథుని దెలిపెడు♦విద్యవిద్య, హరునియెడభక్తిగలిగిన♦నరుఁడు నరుఁడు.

బ్రహ్మోత్తరఖండము, ఆ 2.

—♦ శివభక్తుఁడు ♦—

సీ. యజ్ఞకుండంబున♦యందుఁ దీర్థంబాడుఁ, బాయ కెవ్వండు నా♦భక్తుఁ డతఁడు
గ్రుంకు మేపులు సప్త♦గోదావరంబునఁ, బాయ కెవ్వండు నా♦భక్తుఁ డతఁడు
ద్వాదశక్షేత్రయా♦త్రావిధాన మెనర్చుఁ, బాయ కెవ్వండు నా♦భక్తుఁ డతఁడు
దక్షవాటీమహా♦స్థానంబునందుండుఁ, బాయ కెవ్వండు నా♦భక్తుఁ డతఁడు
గీ. తెలుపునడిచెడువారికి♦నిలపుచేసి, ధాన్యములు నెయ్యి నూనె వ♦స్త్రములు లవణ
మాదిగాఁగల యాత్రాపదార్థసమితిఁ, బాయ కెవ్వండు పెట్టు నా♦భక్తుఁడతఁడు.

భీమేశ్వరపురాణము, ఆ 6 ప 52.

గీ. భూతియుద్ధూళిములు మేనఁ♦బూనుటయును, మహితపంచాక్షరీమహా♦మంత్రజపము
హరునివరనామకీర్తన♦ ధ్యానపూజనములు భక్తుల కావశ్య♦కములు సాధ్య.

సీమంతినీకళ్యాణము, ఆ 2.

—♦ శివపూజ ♦—

చ. కలమెయిఁ బాల నేత నుద♦కంబుల నేని వరాభిషేకమం
గళము నొనర్చి భక్తిరతి♦గంధము నూల్యము ధూపదీపసం
కలనములుఁ నివేద్యమును♦గాఁపసమర్పణ మొందఁ జేసి లిం
గలసితమూర్తియందు ననుఁ♦గాంచి భజించిన ముక్తి నేకుఱున్.

భారతము, ఆను. ఆ 5 ప 272, 273.

సీ. పంచామృతంబులఁ ♦ బంచగవ్యంబుల, విమలోదకంబులఁ ♦ గ్రమముతోడ
నభిషేక మొసరించి ♦ యఖిలేశ్వరుని సమం,చితగంధసమితి న♦ర్చితునిఁ జేసి
భూరిసౌరభచారు ♦ పుష్పదామంబులఁ, బూజించి బహువిధ♦స్ఫురితదీప
తతి యిచ్చి కపిలాఘృ♦తప్లుతపత్తికా,రమ్యదీపముల వా♦రతు లమర్చి
ఆ. భక్ష్య భోజ్య లేహ్య♦పానీయబహుళ నై,వేద్యములు ఘటించి ♦ హృద్యలీల
బగలు రేయి నిట్టు ♦ పరిచర్య నడుపంగఁ, గొలిచి రేడు దివస♦ములు క్రమమున.

హరివంశము, ఆ 6.

సీ. అర్క-పుష్పంబుల ♦ సభవునిఁ బూజింపఁ, బరసతీసంగమ♦పాప మణఁగు
తులసీదళంబుల ♦ ధూర్జటిఁ బూజింప, బరనింద చేసైన ♦ పాప మణఁగు
మాచేడుదళముల ♦ మతి శివుఁ బూజింప, బ్రహ్మహత్యాదిక ♦ పంక మణఁగు
సప్తగంధంబుల ♦ సభవునిఁ బూజింపఁ, బరహింసనక్రియా ♦ పాప మణఁగు
గీ. ధూప మర్పింపఁ గలుషని♦ర్ధూమకరము, దీప మర్పింప నజ్ఞాన♦తిమిర మణఁగు
నక్షతలఁ బూజ సేయఁగా♦ నూర్ధ్వమొందవు, భవునిభావింపసాయుజ్య♦ పదముగలుగు

సీ. ధ్యానంబు త్రిజగదా♦ధారచిన్మూర్తికి, నావాహనము శైల♦జాధిపతికి
నవరత్నసింహాస♦నము దేవదేవున, కర్ఘ్యంబు త్రిపురసం♦హారునకును
పాద్యంబు త్రైలోక్య♦పాలనశీలున, కాచమనంబు ఫా♦లాక్షునకును
నభిషేకములు నిర్జ♦రాపగాధరునకు, వస్త్రయుగ్మంబు ది♦గ్వసనునకును
గీ. యజ్ఞసూత్రంబు బహువిధ♦యజ్ఞపతికి, గంధపుష్పాక్షతములు త్రిశ♦కంధునకును
పరిమళోపేత ధూపంబు♦పశుపతికిని, దీపమిడఁదగు బ్రహ్మాండ♦దీపకునకు.

బ్రహ్మోత్తరఖండము, ఆ 2.

గీ. నుతగుణాకర యీశ్వరా♦న్వితములయిన, పత్రిపుష్పాక్షతోదక ♦ ఫలము లెల్ల
నూతిలోపల నిడఁదగు ♦ నూత నిడక, పారఁజల్లియు లంఘింపఁ♦బాప మంద్రు.

జాబాలీమాహాత్మ్యము, ఆ 3 ప 42, 43.

సీ. కడలేనిసంసార ♦ జడధిలో మునిఁగిన, జనులపాలిటినావ ♦ శంభుసేవ
కడుదూరమైయున్న ♦ కైవల్యసీమకుఁ, జక్కనిపెనుదోర్పు ♦ శంభుసేవ
యతిభోగభాగ్యంబు ♦ లనుముత్తియంబుల, సరులఁ గూర్చినకోవ ♦ శంభుసేవ
సకలాగమజ్ఞాన ♦ సారమహీజాత, జాతంబులోచేవ ♦ శంభుసేవ

గీ. నిరవధికఘోరపాతక ♦ సురపగాహ, గహనదవహన సమున్నిద్ర ♦ శంభుదాహ
సఖశిఖామాలికలకేవ ♦ శంభుసేవ, సద్గుణలతాంతములతీవ ♦ శంభుసేవ

రాజశేఖరచరిత్రము, ఆ 1 ప 67.

సీ. తొగలు గందమ్ములు ♦ చుమ్మిపూలబ్బెండ, పువ్వులు పొన్నలు ♦ పొగడవిరులు
సన్నజాజులు సుర ♦ పొన్నలు గలిగొట్లు, మల్లెలు సంపఁగల్ ♦ మొల్లవిరులు
బొండుమల్లె లశోక ♦ ములు పంకెనలు నంది, వర్ధనంబులు విర ♦ వాదివిరులు
గోరంటలును గొండ ♦ గోఁగులు దేవకాంచనకుసుమములు గొ ♦ జ్జంగివిరులు

గీ. మాచిపత్రియుఁ గురువేరు ♦ యరువకంబు, దవనమును గర్గెరయు బిల్వ ♦ దళము లాది
యైన పూజాద్రవ్యవస్తువు ♦ లపుడు దెచ్చి, వంతులకుఁ గొండపోడవుగా ♦ వైచుటయును

ఉత్తరరామాయణము, ఆ 3 ప 201.

క. ఊడిగినతావులపువ్వులు, గడిబోయినపువ్వములును ♦ కందినవిరులున్
తోడిమెలు బాసినపువ్వులు, పడతే పూజింపరాదు ♦ పర్యుషితంబుల్.

క. సకలప్రసూనములలో, ముకుళీకృతపంచకాబ్జ ♦ములు తావి దక్కొన్
వికసితపుష్పము లగ్ర్యము, ముకుళంబులఁ బూజగాదు ♦ ముఖ్యము జగతిన్.

క. పత్రములలోన రవిశత, పత్రోత్పల బృహతికనక ♦ పత్రము లైదున్
ధాత్రి నిషిద్ధము లీకఁగల, పత్రము లన్నియును మేల్లు ♦ భవుఁ బూజింపన్.

పర్వతపురాణము, ఆ 4.

—♦ శివకథాశ్రవణము ♦—

సీ. చిత్తంబు రంజిల్ల ♦ శివకథల్ వినువారిఁ, బ్రాపించు ధుర్యమైన ♦ బ్రహ్మపదము
శ్రవణం బొనర్పక ♦ సంతోష మందిన, నరులైనఁ గాంతురు ♦ పరమపదముఁ
బౌరాణికునకుఁ గం ♦ బళవస్త్రశయ్యాల, నర్పించిన ఘను లుండ్రు ♦ దివమునను
బురభంజనపురాణ ♦ మునకు సూతుఁ మొసంగు, జనులకు గల్గు వి ♦ జ్ఞానసిద్ధి

గీ. బ్రహ్మహత్యాదిదుర్భర ♦ పాతకోప, పాతకము లాచరించిన ♦ పతితుఁడైన
సంతతపురాణసత్కథా ♦ శ్రవణములను, జెందు నిర్మలమోక్షుల ♦ క్ష్మాసురుఖంబు. 2128

క. శివదేవసత్పురాణ, శ్రవణావసరంబులందుఁ ♦ జయ్యనఁ జనినన్

నవభోగమధ్యవేళల, నవిరళసంపద్విశాళమగు హారలకున్. 2123

పీ. ఊష్మిషధారిణియై ♦ యొగిఁ బురాణము విన్న,జనుఁడుఁ జలాకమై ♦ సంభవించుఁ
తాంబూలవరచర్వ♦ణంబొనర్చుచువిన్నఁ, దినుచుండు దుగ్ధతి ♦ శునకమలము
నున్న తాసనమున♦నుండి యాకర్ణింప, వాయసంబై పుట్టు ♦ వసుభయంము
పీరాసనస్థుఁడై♦ విన్నదుర్మానవుం, డర్జునపాదపం♦బై జనించుఁ

ఆ బవ్వళించి తినిన ♦ పాపపు మనుజుండు, కొండచిలువయగుచు ♦ నుండు ధరణి
వక్త్రసమతవెలయ ♦ వచియించిన ఖలుండు, గాంచుగురుకళత్ర ♦ గమనఫలము

క. పౌరాణికు నించించిన, క్రూరాత్ముఁడు రౌరవాది ♦ గురునరకములం
ధారుణి భేదలఁ బొందుచు, ధారుణిపై శ్వాఁయోనిఁ ♦ దగ జనియించుచున్.

చ. ఘనఫుగజిత్కథాశ్రవణ♦ కాలమునందు దురుక్తు లాడు న
ప్మనుజుఁడు గర్దభంబగుఁ గ్ర♦మంబునఁ దాఁగ్నకలాసదోహిత్రై
జననము నొందుఁ గ్రమ్మఱిను ♦ శంకరసంహిత లాలకింప కీ
సునఁ జనినట్టివాఁడు వన ♦ మూకరమై ప్రభవించు ధారుణిన్.

బ్రహ్మోత్తరఖండము, ఆ క్రం

—♦ శివనామసంకీర్తనము ♦—

సీ. జన్మపారంపరీ♦సంపాదితానేక, కలుషకర్మనికాయ ♦ కర్తనంబు
కామాదికాశిక ♦ గ్రామగర్వకరదు,ర్వారరూపతహేని♦వర్తనంబు
సకలపుణ్యవ్రాత ♦ జలజాతవికసన,క్రమపరీభూతవి♦కర్తనంబు
బృందారకాంగనా ♦ బృందవన్మందార,నాటీక్రతాసంద ♦ వర్తనంబు

గీ. పరమయోగీంద్రదుర్లభ♦ భ్రాజమాన, మానసానందసౌఖ్యసం♦ధాననిపుణ
నవ్యముక్తివధూటికా♦నర్తనంబు, కేవలంబౌ శివనామ♦కీర్తనంబు.

సీమంతినీకళ్యాణము, ఆ 3.

—♦ రామనామము ♦—

పీ. ధర నెన్ని పుణ్యతీర్థము లైనఁ గలుగనీ, రామనామము సరి♦రావు దలఁప
నిర్మలస్థితిమించు♦నిధు లెల్లఁ గలుగనీ, రామనామము సరి♦రావు దలఁప
నానావిధములైప ♦ దానముల్గలుగనీ, రామనామము సరి♦రావు దలఁప
నతినేయంబుగ మహా♦వ్రతములు గలుగనీ, రామనామము సరి♦రావు దలఁప

గీ. రామనామంబె సారంబు ♦ రామభద్ర, రామచంద్ర రఘూద్వహా♦రామ యనుము

నన్నయము జపింపఁబలయు దఁక్కినవి యేల, రామనామంబునకు సరిరావు దలఁపఁ.

వాల్మీకిచరిత్రము, ఆ 3.

వ. సకలజగత్పవిత్రము నిశాచరజైత్రము ధాకుణీసుతా
ధికప్రమదప్రదం బఖిలదిక్పరిపాలనపాలనంబు సే
వకజనకల్పకంబు భయవారణవారణకేసరోపమం
బకలుష మద్వితీయ మఖిలార్తినిరామము రామమంత్రమున్.

ఉ. నిత్యము నిస్సమానమును నీతివివేకము నిర్మలంబు నా
దిత్యశుభప్రదాయకము దీనజనార్తికరంబు యోగిసం
స్తుత్యము సజ్జనప్రకరతోషకరంబు కరంబు నంజనా
పత్యవరప్రదంబు రఘువర్యనిమంత్రము నన్నుఁ బ్రోవుతన్.

చ. శ్రవణశుభంకరంబు పటుసంస్కృతితాపనివారకంబు కౌ
రవముఖహేతు దుష్కృతనిరాకరణంబు రిపుప్రహాణముల్
భువిజివిసుపర్వికాశితము మోక్షదమున్ సువివేకకారణం
బవు రఘురామనామకము హామను జప్యమొనర్తు నిత్యమున్.

రామకర్ణామృతము, ఆ 1 ప 54, 88 ఆ 3 ప 46.

క. రా మొదలగుశబ్దము లవి, యే మేనియు విన్నమాత్రనెసకంబెసఁగన్
రామాహ్వయ మనుశేంకను, రామది సంతసముఁ బొందు నగవరతన్నయా.

శ్రీరామస్తవరాజము, ఆ 1.

సీ. బ్రహ్మహత్యాఖ్యపాపతమోర్కబింబంబు, మధుపానదోషాభ్రమాతంబు
తపనీయచౌర్యపాతకశైలభిదురంబు, గురువధూగమనాఘకుంజరహరి
జననీపితృభ్రాతృసనితార్భకాచార్య, గోవధారణోర్యదాశవహ్ని
పరసతీసంగమపరధనహరణాది, ఘోరపంకోరగక్రూరబర్హి
గీ. యన్నుతభామణివల్లిమహాలవిత్ర, మార్యనూమణిపంకేరుహాద్వయేందు
మఖిలకలుపాంబునిధి బడబానలంబు, రామనామంబు హిమశైలరాజతన్నయా.

ఉ. శ్రీపుగ రామనామము నిరంతరమున్ భజియించువారికిం
బాపము లేదటంచుఁ బెనుపామును బట్టఁగవచ్చు నగ్నిసం
దీపితలోహఖండము నతిత్వరితంబుగ మ్రింగవచ్చు బ
లోద్ధతముఁజెంచు సెద్దపులికోఱలుఁ దీయఁగవచ్చు నిర్ఘృణన్.

సుగంధిపృత్తము. రామ రామ రామ రామ రామ రామ యంచు శ్రీ
రామ రామ రామ రామ రామ రామ యంచు శ్రీ

రామ రామ రామ రామ ♦ రామ రామ యంచుఁ ద
న్నామసంకీర్తనంబుఁ జేసి♦నం గలుంగు మోక్షముఁ.
సీతారామాంజనేయసంవాదము, ఆ 1 ప 47, 67.

—♦ సంధ్యావందనము ♦—

సీ. భూసురోత్తములు సం♦ధ్యాసమయంబులై, వైదికప్రణవపూ♦ర్వముగ వేద
మాతయై విలసిల్లు ♦ మంత్రంబుచే భక్తి, నర్ఘ్యంబు లిచ్చుచో ♦ నాజలములు
వజ్రంబులై దైత్య♦వరుల నందఱి వధి,యించి తేజంబు గా♦వించు రవికి
నీచందమున యామి♦నీచరశ్రేణికిఁ, బ్రతిదినంబునుగల్గుఁ ♦ ప్రాణహాని

గీ. యగ్నిహోత్రంబులను బ్రీతి♦మాహుతులవి, కర్తనాప్యాయనంబయి ♦ కడునతనికి
ఘనమయూఖంబులెంతయుఁ♦ గాంతిమెఱిసి,భువనమంతయునభివృద్ధిఁ♦బొందఁజేయు

క. కావున బ్రాహ్మణులకు సం,ధ్యావిధు లొనరింపవలయుఁ ♦ దత్కాలమునన్
భూవినుత యగ్నిహోత్రము, గావింపఁగవలయు రెండు♦ కాలములందున్.

ఆ. కాల మెటేఁగి సంధ్య♦గావింపనేరక, యగ్నిహోత్రవిధియు ♦ నాచరింప
నొల్లఁడేని యెంత ♦ యోగ్యుఁడైయున్న నా,బ్రాహ్మణుండు ద్రోహి♦భాస్కరునకు.

గీ. రేపు చుక్కలఁ జూచుచు♦మాపు తిమిర, మైనఁ జూచుచు సంధ్యావ♦ర్తంగవలయు
నట్టిపేళలు దప్పించి ♦ యాచరించు, నిత్యసంధ్యావిధానముల్ ♦ నిష్ఫలములు
విష్ణుపురాణము, ఆ 3 ప 180-182, ఆ 4 ప 218.

—♦ అర్ఘ్యప్రదానము ♦—

సీ. మోకాళ్లు భూమిపై ♦ మోపి హస్తాంబుజద్వయమునఁ దామ్రపా♦త్రము ధరించి
యగ్ర్యోదకంబుల♦ యందు దుర్వాంకురా,క్షతములు నవరక్త♦చందనంబు
కరవీరముఖ్యర♦క్తపరిసూనంబులు,వైచి యొకొక్కపేరు ♦ వరుసతోన
మొంతంబుగాఁ జతు♦ర్థ్యంతంబుగా బ్రణ,వాదిగాఁ బఠియించు ♦ చర్మవ్యపాత్ర

గీ. మూలిపర్యంత మెత్తుచు ♦ మాటిమాటి,కర్ఘ్యమిచ్చునఁ బ్రీతుఁడై♦యార్కుఁ డొసఁగు
సేవకున కాయు రారోగ్య♦ధీవివేక,భాగ్యసౌభాగ్య వైభవప్రాభవములు. 2140
కాశీఖండము, ఆ 8 ప 185.

—♦ గాయత్రి ♦—

సీ. గాయత్రి విష్ణుండు ♦ గాయత్రి శంభుండు, గాయత్రి పరమేష్ఠి♦కర్మనిష్ఠ
గాయత్రి విధిపిష్ణు ♦ కమలసంభవమూర్తి,యైన పూర్ణాండుండు ♦ మౌనివర్య

గాయత్రి జపియించి ♦ గాయత్రిఁ గొనియాడి, కాంచువిప్రుఁడు క్రి ♦ కలితపుణ్య
గాయతి) సేవించు ♦ కాలంబు గాలంబు, మంత్రతంత్రములు ని ♦ ర్మలవివేక
యనఘ! సావిత్రి యనఁగ గా ♦ యత్రి యనఁగ, విశ్వజనయితి) యనఁజతు ♦ శ్వేదమాత
యనఁ బరాపరబ్రహ్మద్వ ♦ యం బనంగ, వమ్మహాదేవి కసమాహ్వ ♦ యాంతరములు.
మేలైన రెండుతో ♦ మ్మిదులు విద్యలలోన, మహనీయ పగుచు మీ ♦ మాంసమెలయు
మీమాంసకంటెను ♦ మేలు ప్రాభవమునఁ, దర్కశాస్త్రము శుభో ♦ దర్కగరిమ
తర్కశాస్త్రముకంటెఁ ♦ దాసమభ్యధికంబు, వివరించి చూడంగ ♦ వేదరాశి
యామ్నాయములకంటె ♦ నభ్యర్హితంబులు, చర్చింప నుపనిష ♦ త్సముదయములు
నుపనిషత్తులకంటెను ♦ నూర్ధ్వపదవి, మంత్రరాజంబు గాయత్రి ♦ సహితముఁ గాంచు
బ్రణవమనుక్రేపుతోఁగూడి ♦ పాఁడిఁబిదుకు, నవనిసురులకు గాయత్రి ♦ యనెడుసురభి.

కాశీఖండము, ఆ 8 ప 181, 191.

నిన్నుండి సంధ్యాది ♦ నిత్యకృత్యంబుల, బ్రాహ్మ్యకర్మములేలు ♦ పడఁగఁ గలిగె
నిన్నుండి వెక్కులు ♦ నిగమముల్ పభవించి, సకలధర్మంబులు ♦ చాటఁగలిగె
నిన్నుండి బ్రహ్మాది ♦ నిర్జరులకు భర్తఁ, డీశ్వరుఁడని ధాతి) ♦ నెలుక గలిగె
నిన్నుండి దివమున ♦ నీరజమిత్రుండు, మండేహులను మట్టు ♦ మణఁచఁగలిగె
రమణ నోంకారదివ్యాక్షి ♦ రంబునకును, నెరయ నిన్నుండి నిలువంగ ♦ నీడ గలిగె
జనని గాయత్రి నీకును ♦ సతులుసాటి, యనెడు మాటలువిజుగుప్స ♦ కాస్పదములు.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

గాయతీ)మంత్రజపముఁ, బాయక ప్రతివాసరంబు ♦ భక్తిదలిర్పం
జేయుమహాత్ముం డఘములఁ, బాయంగా నడఁచి బ్రహ్మ ♦ పదమున నిలుమన్.
గాయతీ)జపమాచరింప శుభసా ♦ కల్యంబు సిద్ధించు వా
క్కాయాదిపభవోగ)పాపమడఁగుం ♦ గైవల్యమున్ వచ్చు దీ
ర్ఘాయుష్యంబు లభించు రోగములు మం ♦ చై పోవు నేమంత్రముల్
గాయతీ)పరనాయణాంశసముల్ ♦ గాలేవుధీరోత్తమా. 2145

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 8 ప 58, 59.

♦ గాయతీ)స్వరూపము ♦

సీ. ప్రణతనోంకారసం ♦ యోజితదివ్యాక్షి, రానుగుణ్యస్వకీ ♦ యాభిధాన
తారకనీలము ♦ క్తావిద్రుమసువర్ణ, ఘనితరకాంతిప్ర ♦ కాశితాంగ
క్షీరవబాంధవ ♦ ఖండకుండలబద్ధ, మాణిక్యకాంచన ♦ మయకిరీట

పరశుతోమురచక్ర ♦ పటుగదాఖేటక, పాశాంకుశాభయ ♦ పరికటహస్త

ప. యగు పరంజ్యోతి పటుక్రమ్ము♦కైకుతలలు, మూఁడుపాదంబులుమల్గు♦ముద్రలాలు
పుణ్యగాయత్రి శ్రుతులకు ♦ బుట్టినిల్లు, యాజ్ఞవల్క్యకి నెదుటఁబ్ర♦త్యక్షమగ్నియ్య

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

—♦ బ్రహ్మయజ్ఞము ♦—

గీ. బ్రహ్మదేవునిరూపంబు♦బ్రహ్మయజ్ఞ, మెఱుఁగుపరిణపంబుచేసివ్యా♦హృతులునొడిసి
పావపాదంబు గాయత్రి♦ పలికివసుస, ఋతులుపరియింపఁదగునది♦హితము గాక

శేషధర్మము, ఆ 2.

—♦ సూర్యనమస్కారము ♦—

చ. దినకరునిన్ సభక్తిగ ను♦తించి జపించి నమస్కరించినన్
జనువకు దుష్కృతవ్రజము♦ జాఱును వత్సరమాత్ర తజ్జపం
బొనరుప రత్నధాన్యవసు♦ధోజ్జ్వలభూషణమందిరాదులౌ
ఘనతరసంపదల్ గలుగుఁ♦గావున ముఖ్యము (సూర్యసంస్తుతుల్.)

శేషధర్మము, అ. సం. ఆ 2 పే 45.

వసంతతిలకవృత్తములు.

గాఢాంధకారహరణాయ జగద్ధితాయ
జ్యోతిర్మయాయ పరమేశ్వరలోచనాయ
మందేహదైత్యభుజగర్వవిభంజనాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
ఛాయాప్రియాయ మణికుండలమండితాయ
సూరోత్తమాయ సరసీరుహబాంధవాయ
సౌవర్ణరత్నమకుటాయ వికర్తనాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
సంజ్ఞావధూహృదయపంకజషట్పదాయ
గౌరీశపంకజభవాచ్యుతవిగ్రహాయ
లోకేక్షణాయ తపనాయ దివాకరాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
సప్తాశ్వబద్ధశకటాయ గ్రహాధిపాయ
రక్తాంబరాయ శరణాగతవత్సలాయ

జాంబూనదాంబుజకరాయ దివేశ్వరాయ
సూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.
ఆమ్నాయభారభరణాయ జలప్రదాయ
తోయాపహాయ కరుణామృతసాగరాయ
నారాయణాయ వివిధామరవందితాయ
నూర్యాయ తీవ్రకిరణాయ నమో నమస్తే.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ 2.

—♦ మంత్రములు ♦—

సీ. వైష్ణవి కౌమారి ♦ వారాహి చాముండ, బ్రాహ్మి మహేశ్వరి ♦ బగళలలిత
కాత్యాయ నీంద్రాణి ♦ కాళరాత్రి భువనేశ్వరి మహామాయి ♦ చదళదుర్గి
భగవతి మాతంగి ♦ బాల మహాకాళి, కాషేశ్వరియు భద్ర ♦ కాళి శక్తి
మలహరి కృష్ణాతీ ♦ మాధవి శాంభవి, శాకంభరియు లఘు ♦ శ్యామలాంగి
గీ. మోహినీ కామరాజాఖ్య ♦ ముఖ్యదేవి, రాజరాజేశ్వరియు మంత్ర ♦ రాజరాజ
ముఖి భయూపిణి భైరవి ♦ ముఖ్యమాల, మంత్రిణులలోన మోహినీ ♦ మంత్ర మురజి.

హంసవింశతి, ఆ 4 ప 95.

—♦ పంచాక్షరీమంత్రము ♦—

శా. శ్రీమంతంబు శివస్వరూపమును దూ ♦ రీభూతతాపత్రయం
బామోదప్రద మార్యసమ్మతము త ♦ త్త్వార్థప్రదీపంబు శ్రీ
రామాగస్త్యమహర్షి లోకభజనా ♦ ధ్యంబైన పంచాక్షర 2151
శ్రీమంత్రంబు నమశ్శివాయయనుచున్ ♦ జింతింపుఁ డక్రాంతమున్.

సీ. రమణీయతరమంత్ర ♦ రాజంబు లండెల్ల, నధికమై యొప్పు పం ♦ చాక్షరంబు
ఆగామిసంచిత ♦ ప్రారబ్ధపాతక, హరణకారణము పం ♦ చాక్షరంబు
గణుతింప ధర్మార్థ ♦ కామమోక్షము లతి,దక్షత నిచ్చు పం ♦ చాక్షరంబు
కాశికాగస్త్యాది ♦ మునమని దెల్పని?, చక్షణం బరయఁ బం ♦ చాక్షరంబు
గీ. జపపరాయణులకు సాధు ♦ జనుల కెల్ల, నక్షయఫలప్రదంబు పం ♦ చాక్షరంబు
పూర్వజన్మకృతానేక ♦ పుణ్యసాధ్యమాగమోక్తంబు శైవపం ♦ చాక్షరంబు. 2152

బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

సీ. పంచాక్షరీమంత్ర ♦ పంచాననముగాక, తఱుమునే పాపదం ♦ తావళములు
పంచాక్షరీమంత్ర ♦ బడబానలముగాక, హరియించునే పాత ♦ కాంబునిధుల
పంచాక్షరీమంత్ర ♦ పశుపాశవధముగాక, యణఁచునే ఘనదుష్కృ ♦ తాటవులను

పంచాక్షరీమంత్ర ♦ పవనవేగముగాక, కలఁచు సే పృజినోగ్ర ♦ జలధరముల
గీ. పుగువపంచాక్షరీమహా ♦ మంత్రిరాజ, గారుడక్రేంక్రియానాద ♦ గౌరవంబు
గాక చీకాకుసేయునే ♦ లోకభీక, రాతికల్మషభూతవా♦తాశేషములు. 2153
క. ఇమ్మంత్రము పరిణవసహో,యమ్మగ జపియింప నదివ♦డక్షరమగు వి
రెమ్మయి భజియించిన ది, సమ్మతమగు శంకరునకు ♦ సన్మునులారా.
సీమంతినీకళ్యాణము, ఆ 2.

—♦ షడక్షరీమంత్రము ♦—

ము. కలుషధ్వాంతదివాకరం బమృతమా♦గ్గస్వచ్ఛపేపంబు ని
శ్చలతాపత్రయదావపావకము సం♦సారాబ్ధిపోతంబు ని
ర్మలకళ్యాణఫలప్రదంబు విలస♦న్మంత్రాధిరాజంబునై
యిలలోనన్ శైవషడక్షరంబు నిఖిలా♦ర్యస్తుత్యమై నిత్యముఖ్. 2154
ఆ. తారకలయందు శశియును ♦ తరువులందు, కల్పకము శైలములయందు♦ కనకగిరియు
నదియ మంత్రంబులందు ష♦డక్షరంబు, క్షినిధి యనంగఁదగు ముని♦శ్రేష్ఠులార.
బ్రహ్మోత్తరఖండము, ఆ 1.

—♦ అష్టాక్షరీమంత్రము ♦—

క. శ్రీమహితాష్టాక్షరియను, నామంత్రిము నభ్యసింప♦నను విప్రవ ర
మ్లేచ్ఛే మంత్రమష్టవర్ణని,యామకమై ప్రణవపూర్వ♦మై విలసిల్లున్. 2156
సీ. ప్రణవనైసర్గిక ♦ పరమార్థమామంత్ర,మని చెప్పుదురు బుధు♦లన్యమంత్ర
మూలకుఁ దత్ఫలపూర్తి♦బొంది చెప్పఁగ శుభ,దంబును సుస్వభా♦వంబు లేదు
ప్రణవంబు సర్వమం♦త్రములకు నాయక,ంబగు నాదియగు బ్రహ్మ♦మదియు చూపె
యొకటి రెండును నేను ♦ నొనరింప వర్ణము,లష్టాక్షరాఖ్యమై ♦ యతిశయిల్లు
గీ. నదియునారాయణాహ్వయ♦మాత్మప్రణవ,మిడినమస్కృతిలోఁగూడ♦నెసకమెసఁగు
సర్వశుభదంబు సర్వార్థ♦సాధనంబు, సర్వదుఃఖాపహరణంబు ♦ సౌఖ్యకరము.
పద్మపురాణము, ఆ 5 ప 105.

క. పరిణవాదిచేసి నారా,యణనామచతుర్థితుదిగ♦నట మధ్యమునన్
బ్రణతిప్రకాశకంబగు, మణిమయశబ్దంబు జోనుప♦మంత్రముప్రతా!! 2158
క. ఈయష్టాక్షరిమంత్రిము, ధీయుతులై పఠనసేయు ♦ ధృతిమంతులు మ
త్సాయుజ్యముక్తిఁ బొందుదు, రాయాసవిహీను లగుచు ♦ సతిమోదమునన్. 2159
మత్స్యపురాణము, ఆ 1 ప 120, 121.

—♦ తారకమంత్రము ♦—

తారకమంత్రిం బెవ్వఁడు, సారెకు నొకనిముషమైన♦జప మొనరించున్
గోరిక మత్సన్నిధి నింపార మహాయుగసహస్ర♦మతఁడు వసించున్. 2160

దుర్గమపంకాబ్ధి♦ నిర్గమింపఁగ ధాత్రి, తారకనామంబు♦ తరణియెన్న
ఘోరసంసారౌఘ♦ గుల్మనుల్ తెగఁగోయ, నలతారకము నిశి♦తాసియెన్న
దారుణకరదురి♦తగహనంబుల కెల్ల, తారకనామంబు♦ దావవహ్ని
ఘనకిల్బిషాదిసం♦ఘంబుల కవనిలో, తారకం బొగి వజ్ర♦ధారయెన్న
నహహ తారకమంత్రతా♦ఖ్యమెపఁడు,గోరిజపియించువాఁడుస♦తోక్తులెన్న
మత్పదముఁ జెంది విబుధస♦న్మాన్యుఁ డగుచు,దివ్యవర్షాయుతంబుండు♦ భవ్యసరణి.

కవిసతోరచంద్రోదయము, ఆ 4.

—♦ శంఖచక్రాంకితములు ♦—

అగ్నిసన్నిధినుండి♦ యాచార్యుఁ డాజ్యంబు, పోయుచుఁ దన్మంత్ర♦మునను వేయు
నెనిమిది యొండె నూ♦ నెనిమిది యొండెను, వేల్చి తక్కినవెల్ల♦విష్ణుమంత్ర
తతిచేతఁ బుష్పనూ♦క్తముచేతఁ బాయస,ఘృతములఁ గొన్నియా♦హుతులు వేల్చి
యయ్యగ్నిలోపల♦ నాయ్యనఁ జక్రశంఖములు నిక్షేపించి♦ కర్మముతోడ
మతిచుడతురి నిరువది♦ మార్లు వేల్చి, తప్తచక్రంబు మంత్రిపూ♦తముగ శిష్య
కుడిభుజంబునఁ జక్రమ♦య్యెడమవలన,శంఖమునుగాఁగగురుఁడుగూ♦ర్చంగవలయు
ధరణీదేవుఁడు దగ సంస్కరణానలతప్తశంఖ♦ చక్రాంకములం
గరమూలంబుల భక్తిని, ధరియించినయేని హరిప♦దంబునఁ జెందున్ 2163
చక్రమైన శంఖ♦చక్రంబులైనఁ బంచాయుధంబులైన♦ నగ్నితప్త
ముగ భుజంబులందు♦ మొగిఁబూని బ్రాహ్మణుఁ, డాచరింపవలయు♦నవ్విధులు.
చక్రాంకరహితుఁ డగుచుఁ ద్రివికర్ముఁ బూజించునట్టి♦ విప్రుని జపతా
నక్రతుపూజాధ్యయనా,దికియలవి నిష్ఫలములు♦ధీవర తలఁపన్. 2165
ఉపనయనవేళఁ జూప,వ్యపగతహోమాగ్నిఁగాఁచి♦ యాతనిఁ జక్రాం
కపునీతుఁజేసి మిమ్మట,నపరిమితబ్రహ్మకర్మ♦మగుఁ జేయింపన్. 2166
శ్రీకరచక్రాంకితులగు, లోకులు శుద్ధులు మహాత్మ♦లును నగుదురు వా
రీక్రియలు లేకయుండినఁ,బ్రాకృతు లన ధాత్రి నెన్నఁ♦బడుదురు మనుజుల్.
ఏయాశ్రమస్థుఁ డైనను, బాయక విప్రేంద్రు విష్ణు♦పరుఁడై చక్రాం
కాయతనభుజుఁడు గాఁదగు,నీయర్థము శ్రుతులుఁ జెప్పు♦ నిందునిభాస్యా. 2169

పద్మపురాణము, ఆ 5 ప 84, 58–69.

—♦ బ్రాహ్మణప్రభావము. ♦—

సీ. ఆసలంబు కరముల ♦ నిశ్వసీదేవతల్, నయసయుగ్మంబున ♦ నలరుశిఖుఁడు
మూర్ధభాగంబున ♦ మునుకొని నదు లెల్లఁ,బొదంబులందును ♦ బవనుఁ డాత్మఁ
బరమాత్మ హృచ్ఛుక్తి♦పద్మమధ్యమమున, వరుణుం డురంబున ♦ వాసవుండు
కంఠనాళంబునఁ ♦ గంజాప్తుఁడును గుక్షి, నమరవర్యులు భుజా♦గ్రిములయందు

గీ. సాధ్య లాధారజలరుహ♦స్థలమునందు, వసధు లెల్లను మోహనా♦వర్తములను
నుండు తీరీతిఁ దద్భూసు♦రోత్తమాంగ, మండులను దేవసంఘముల్ ♦ సందడిలుచ

సీ. అడిగాక విను భూసు♦రాధిపదర్శనం, బతిసంభవపాప♦శిక్షకంబు
నుర్వీసురేశ్వరా♦శీర్వాదములు వాంఛి,తార్థప్రదంబులై ♦ యలరుచుండుఁ
బెంపైనసుధా ని♦లింపవందనముచేఁ, దనుకల్మషములెల్లఁ ♦ దఱిఁగిపోవు
నిట్టుత్తిష్టజగంబు♦లెల్లఁ బావనములు, గావించుచుండుఁ ♦ ధీవరేణ్య

గీ. కోటిజన్మములకుఁగాని ♦ నూటిపడదు, విప్రజన్మంబు వసుధను ♦ విప్రుఁ డయ్యు
విష్ణుపాదాంబురుహభక్తి ♦ విడిచె నేని,యతనికన్న ను శ్వపచుఁ డ♦త్యధికుఁ డధఁ

మత్స్యపురాణము, ఆ 2 ప 126-131.

క. దైవాధీనము త్రిజగము, దైవము తన్మంత్రవశము ♦ తన్మంత్రము భూ
దేవతలచేతిజగుటను, దైవములకు దైవతములు ♦ ధరణీదివిజుల్. 21

సీ. తాజద్వివేకమ♦హాజనాళిక యెల్లఁ, బుణ్యచరిత్రుండు ♦ భూసురుండు
అతులితాగామిసం♦చిత నటత్ప్రారబ్ధ, భూతసంవేద్యుండు ♦ భూసురుండు
యజనాధ్యయనసుక♦ర్మాచరణాతి వి,లాసవిశ్రాంతుండు ♦ భూసురుండు
వరతపోనైష్ఠికో♦త్కర్షహృతాంచితో,ల్లాసమానధనుఁడు ♦ భూసురుండు

గీ. భూరికరుణాసముద్రుండు ♦ భూసురుండు, భోగశక్రసమానుండు ♦ భూసురుండు
భూమిభృద్వరసేవ్యుండు ♦ భూసురుండు, భాసురాంబురుహాప్తుండు ♦ భూసురుండు

సత్యభామాపరిణయము, ఆ 1.

సీ. ఆకొన్నసురలెల్ల ♦ ననుదినం బెవ్వరి, క్రతుశాలపంచలఁ ♦ గాచియుండ్రు
భజియింతు రెవ్వాని ♦ భవనముల్ ప్రతిమాస,మును పితృదేవతల్ ♦ భుక్తిగోరి
సకలభూతంబులు ♦ సంతృప్తిఁ జెందు నెవ్వరు సేయఁదగు బలి♦హరణసిద్ధి
శర్వావతారంబు ♦ లశ్రాంతమును బూజ,లందు నెవ్వ రొనర్తు ♦ రర్హరీతి

గీ. వేదశాస్త్రంబు లేరిచే ♦ వెలయుచుండు, నెంచ నెవ్వరిదినచర్య ♦ స్మృతిచయం
లక్ష్మిజయ మిచ్చు నెవ్వరి ♦ యర్థ్యతోయ,మట్టి విపుల కెన రెవ్వ♦రఖిలమున

దశావతారచరిత్రము, ఆ 3.

—♦ బ్రాహ్మణపూజాఫలము. ♦—

సీ. బ్రాహ్మణులకుఁ బదా♦ర్థ్యాగముఁ జేసిన బహుళతీర్థస్నా♦ఫలము దొరకు
ధరణిదేవతలకుఁ ♦ దలయంట నూఁతండ్లు, గంగ వాడినయట్టి ♦ ఘనత యబ్బు
నుర్వీసురేశుల♦కుష్ణోదకము వోయు, వంశంబునకు బ్రహ్మ♦వసతిగలు
విప్రుల కామయా♦విసరంబు మాన్చిన, దివిజనాయకుఁగూడి ♦ తిరుగవచ్చు
గీ. పుడమి నేల్వుల కిండ్లిచ్చు ♦ పుణ్యధాత్రి, కశ్వమేధం బొనర్చిన♦యట్టి సుకృత
మొదవుఁబాఁపలకునుబాఁడి♦ మొదవ్రలియ్య, సత్యలోకంబుగలుగునని♦శ్చయముగాఁగ.

శేషధర్మము, ఆ 2.

—♦ బ్రాహ్మణతిరస్కృతదోషము. ♦—

సీ. జన్మాతిశయదుఃఖ♦జలచంద్రయోగంబు, వంశసస్యక్షేత్ర♦వ్రగహంబు
దారిద్ర్యలతికావి♦తానదోహదకేళి, ఘనకష్టజీవన♦కారణంబు
దురితోపచేష♦ద్గురుమంత్రసాతంబు, మిథ్యాపవాద స♦మృద్ధికారి
వైద్యగుణాభీష్ట ♦ దైవసాక్షాత్కార, మజ్ఞానదీపత్తై♦లాభివృద్ధి
గీ. కోపభయతాపహాస్యఘం♦టాపథంబు, తరమకారుణ్యకీర్తి♦భవిపదంబు
ప్రాణహరణంబు బ్రాహ్మణ♦పరిభవం బ, నంగ విఖ్యాపకార మె♦న్నంగ నేల.
గీ. సగర దశరథ పాండు త్రి♦శంకు నహుష, న్నగ విషయ పాత్రి కర్ణాది♦నిపుణమతుల
కథలు చంద్రేంద్రమూర్తుల♦కథలు వినఁడొ, తెలిసి విఖ్యాపకృతి కెట్లు♦తెగువజేసెం.

యామినీపూర్ణతిలకావిలాసము, ఆ 5.

—♦ బ్రాహ్మణవిత్తాపహరణము. ♦—

క. దురితము లనేకములు గల, వరయఁగ లోకమున నాని ♦ యన్నిటికంటెన్
ధరణిసురధనము పాపపు, దెరువునఁ గొను టధిక మంత్రు ♦ ధీరవిచారా. 2177
క. భూసురధనాపహరణము, సేసినఁ గులనాశ పగుట ♦ సిద్ధము దానం
జేసి యగును జండాల, త్వాసంగము నపరభవము♦నందు నశేంద్రా. 2178

భారతము, ఆను. ఆ 4 పద్య 43, 44.

సీ. నరనాథకులకాన♦నము డహించుటకును, నవనీసురులవిత్త ♦ మగ్నికీల
జనవాయకుల నిజై♦శ్వర్యాబ్ధినింకింప, బ్రాహ్మణక్షేత్రంబు ♦ బాడబంబు
పార్థివోత్తముల సం♦పచ్ఛ్రీలములఁ గూల్ప, భూసురధనము దం♦భోళిధాత
జగతీవయులకీర్తి ♦ చంద్రికామాప విఖ్యాత్తము ధనము నూ♦ర్ధ్వోదయంబు
తే. విపత్తతిసామ్మకుంటెను ♦ విషమువేములు, గరళమునకును బ్రతికృతి ♦ గలదుగాని
దాని మాన్పంగ భువి నౌ♦షధములు శ్రేవు, గావు బ్రహ్మస్వమును లేని ♦ గాయులకిని

క. ఎఱుఁగపి నైవను భూసుర, వరులధనం బపహరింప♦వలవసు షతికిన్
మఱిపున నాలము ముట్టిన, దరికొని వెసఁ దాల్పకున్నె ♦ తప వెరియఁగన్. 2180

భాగవతము, ఆ 10 ప 478, 479.

—♦ గోప్రభావము. ♦—

క. అరుణభవళ మేచక ధూ, సరవర్ణాకలితగోవి♦షయదానంబుల్
ఖలకరసురపాగ్ని పవన, వరలోక సుఖముల నిచ్చు ♦ వసుధాధీశా. 2181

క. ధేనుపరిమాణ యగు తిల, ధేనువు నిచ్చినవరుండు ♦ దీప్తం డగుఁ బు
ణ్యానూనలోక సంవా, సానందోన్నతిఁ జరించు ♦ నప్రతిహతుఁ డై. 2182

క. వినుఁ గోవులను బ్రభాతం, బునఁ బలఁచుట తద్గుణములు ♦ వొగడుట భక్తిం
గనుఁగొనుట యధికపుణ్యము, లని యెఱిఁగించు జనములకు ♦ నాగమఫణితుల్.

ఆ. క్రిమ్మిసంబు గోళ♦కృమ్మూత్రిముల కేపు, పడుట సకలమాంస♦భక్షి కైన
ఘోరపాప మంద్రు ♦ గోమాంసభక్షణ, మజ్జసంభవాదు♦లైన సురలు. 2184

క. జనములు దుస్స్వప్నంబులు, గని గోకీర్తనము సేయఁ♦గాఁ దద్దురితం
బునఁ బొరయరు గోమయయుత, వినుతాంబుస్నాన మతిప♦విత్రం బనఘా. 2185

చ. పరమపవిత్రముల్ యజ్ఞ♦భాజనముల్ దీము విన్నఁ జూచినన్
దురితచయంబులం దొలఁగఁ♦ద్రోవఁగఁ జాలుఁ బ్రదానకర్తకు
త్తరగతిలాభవైభవము ♦ తంగెటిజున్ను గఁజేయు గోవు లె
వ్వరు దగ వాని గొల్వు రని♦చారణఁ జొత్తురు వారు నాకముక్. 2186

సీ. ఆననంబునను జి♦హ్వాను శృంగముల బల, వైరి రంభ్రంబుల ♦ మారుతుండు
గకుదంబునందు శ్రీ♦కంతుండు పదముల, యందు మరుద్గణ ♦ మనఘ కుక్షి
వహ్ని చన్నుల సర♦స్వతి వేఁడఁ బంచిత, మునలక్ష్మియుమగీర్తి♦యును గ్రిమమున
రుధిరంబుసందుఁ జం♦ద్రుఁడు హృదయంబున, భగుఁ డనుదేవత ♦ పాల వేధ

గీ. వెంబుర్కిలయం దనుస్థాన♦వితతి దోఁక, ధర్మ్మఁ డక్షుల సూర్య్యుండు♦చర్మమునఁ ద
పంబు సిద్ధి తేజము సంధి♦పట్టు సిద్ధులునికి గల దటె గోవు నే♦మునఁగవచ్చు.

భాగతము, అను. ఆ 3 పద్య 31-60

—♦ కపిలగోలక్షణాదులు. ♦—

గీ. కపిల యిచ్చినవానిఁ♦కామ నిజమ, కొన్నవానిని బ్రాహ్మ్యాత్మ♦కుఁడుగఁ జేయు
నీవుఁ గపిలాసమర్చనా♦నిరతమాన, సుండ వగు మెంతయును మేలు ♦ సుప్రతాత్మ.

గీ. కర్ణశృంగాక్షిఖురనాసి♦కాపుటములు, గపిలములుగుత్తుకయునుసు♦మ్మకములు గపిల
పట్టు బొంము నెం దేనొక♦పట్టు కపిల, మైనఁ గపిలాత్వగుణమున ♦ కపియచాలు.

క. మే కెల్లఁ గపిల మైనను, దానిం జెప్పంగ నేల ♦ తగదు కపిలలన్
హూనితగుణ పివికి గుడువఁ,గా నేపనికైనఁ గాడి♦గట్టున్ వెట్టికప. 2190

ఆ. కాలఁ గేలఁ గోలఁ ♦ గపిల డండించిన, నరకవాసమునకు ♦ నఘగవలయుఁ
బూరి నీరు లెస్స ♦ యూరసి యగ్గోవు, సత్కరింప సుగతి ♦ సంభవించు. 2191

క. అనఘ కపిలాప్రదానం,బునకు ఫలం బిట్టి దనఁగఁ ♦ బోలునె కమలా
సనుఁడు మహానందప్రద,మని వెఱచుచుఁ జెప్పె దానిఁ♦నట యే మందున్. 2192

భారతము, ఆను. ఆ 3 పద్య 103-108

—♦ గోలోకము. ♦—

సీ. ప్రవహించు నెచోట్ఁ ♦ బరిపూర్ణసంపదఁ, బొలుకాడుచు నపార♦దుగ్ధపదులు
సవరిల్లు నెచోట్ఁ ♦ జర డగ్గఱఁగనీక, సంతతయౌవన♦సౌష్ఠవంబు
లలరొందు నెచోట్ఁ ♦ నాద్యనిర్ఝరులతో, బహుసంఖ్యఁ బాయ♦పర్వతములు
బెడఁగొందు నెచోట్ఁ ♦ గడమయెంతయు లేమి, సామగ్రిశుభవస్తు♦సంచయంబు

గీ. నట్టి గోలోకమునయందు ♦ నధివసింతు,రభవుచేఁ బ్రోద్దు ప్రొద్దునె♦య్యంబుఁగనుచు
నలఘుమూర్తులు గోమాత్ర♦కలు గుశీల, యాదిగాఁగల పరమక♦ల్యాణనిధులు.

కాశీఖండము, ఆ 2 ప 28.

—♦ విఘ్నేశ్వరపూజ. ♦—

సీ. ఉండ్రాలునూఁడిండి♦పుండ్రేక్షులుం దేనె,యనఁటిపండ్లుం బూరి♦యలు ఘృతంబు
బెసరుఁబప్పును బాలుఁ♦బెరుఁ గోగిరంబులు, బాయసాన్నంబులుఁ ♦ బూనకములు
నారికేళంపుబొం♦డాలు మీఁగడయును, వవదధిపిండఖం♦డాల్ గుడుములు
లడ్డువంబులు చక్కి♦లాలు మోరుండలు, ఖండంబు చలిమిడి ♦ మండపప్పు

గీ. లాదిగా భక్ష్యచోష్య లే♦హ్యాదులైన, బహుపదార్థంబు లర్పించి ♦ ప్రణతులైరి
(వేలుపులు రాక్షసులును నా♦విఘ్నపతికి, దుర్గపాథోధిమథనో♦ద్యోగవేళ.)

హరవిలాసము, ఆ 6 ప 55.

—♦ శనివారవ్రతము. ♦—

మ. శనివారోత్సవ మాచరించె ముని శి♦ష్యవ్రాతముం దానఁ గ
మ్మని పణ్యారము♦తోడఁ బూరెగమితో ♦ మండెంగతండంబుతో
ననుఁగుంబాసెము♦తోడఁ బాండుకలమా♦హారంబుతో నేతితో
ఘనరంభాఫలఖండశర్క♦రలతోఁ ♦ గామణ్యపాథోధికిన్. 2195

భవిష్యేశ్వరపురాణము, ఆ 2 పద్య 67.

—♦ ఆదివారవ్రితము. ♦—

క. వసుఁడు రవివాసరంబున, నిరుమాటు భుజించెనేని ♦ హ్రుతపుణ్యుండై
నిరయస్థితుఁ డగుచు వ్యథా,పరిగతుఁడగు బ్రహ్మకల్ప ♦ పర్యంతంబున్. 2196

క. దినకరుఁ డుదయింపకమును, జనుఁ డినవాసరమునందు ♦ స్నానముఁ గావిం
చిన వడఁగుఁ దొంటియెనిమిది, దినములఁ జేసిన యఘంబు ♦ ధీరవరేణ్యా. 2197

గీ. భానువారవ్యతీపాత♦పర్వసంక్ర,మణములందేక భుక్త స♦మాచరణము
వెలయుగంగానదీస్నా♦ఫలదమగుచు, నిరయమిరుమాటుఁగూడిచిన♦నరుఁడువొందు.

గీ. రవిదినంబున నాదినా♦కాయణుండు, సర్వగతుఁడై వినిర్మల♦స్వాంతుఁ డగుచు
నుండుఁ గావున నేతద్వ్రి♦తోత్తమమున,నతని నర్చింప శుభఫలో♦న్నతులొసంగు.

శేషధర్మములు, అ. సు. ఆ 6 పే 141.

—♦ సోమవారవ్రితము. ♦—

గీ. అప్పుతకరువాసరము నప♦రాహ్ణవేళ, హరునిఁ బూజించి భోజనం!♦ బాచరించి
మాపు భుజియింపకుండిన ♦ మౌనులార, సద్వ్రితమె యందు ధన్యపు♦ణ్యుంబునందు.

గీ. ఇందువాసరమునను రా♦త్రిదివసంబు,భోజనము మాని హరుపదాం♦భోజపూజ
చేసిమఱునాఁడుపారణ♦ జేసెనేని,నుత్తమోత్తమమంద్రువే♦లోకమతమున.

సీమంతినీకళ్యాణము, ఆ 1.

సీ. సోమవారవ్రిత♦స్ఫుటభానుబింబంబు, పుణ్యవారిజన ము♦ద్బోధకంబు
సోమవారవ్రిత ♦ భీమజీమూతంబు, పాపదావానల ♦ భంజనంబు
సోమవారవ్రిత ♦ సురభూజరాజంబు, కామితఫలదావ ♦ కారణంబు
సోమవారవ్రితా♦శుగ మహావేగంబు, దారిద్ర్యజలదవి ♦ ద్రావకంబు.

గీ. సోమవారమహావ్రిత♦కామవిశిఖ, సముదయంబు నసర్గదు♦ర్గ్దుమదాప
వర్గలక్ష్మీవధూమనో♦వారిరుహ వ,శీకరణకారణంబు రా♦జీవగంధి. 2222

సీ. ఊర్వీసుపర్వ్యా డ♦ఖర్వగీర్వ్యైశ్వర్య, విద్యానవద్యుఁడై ♦ వెలయుచుండు
రాజనందనుఁ డన్య♦రాజపూజితపదాం,భోజవిభ్రాజిత♦స్ఫురణఁ గాంచు
నూతసంభవుఁడు ని♦తోర్వరామేరుసమాన,చారుకారచనరాశి ♦ సంగ్రహించు
శూద్రుండు సద్ద్విజో♦న్నిద్రసేవారూప, భద్రవద్రిప్యవై♦భవముఁ గాంచు
గీ. సతులు పతివల్లభత్వంబు ♦ సంగ్రహింతు,రతివ యతివాంఛితార్థంబు ♦ లందుచుండు
జనములకుఁ జిల్ల సౌఖ్యభా♦జనములగును, దథ్యముగ సోమవారవ్రి♦తంబుచేత. 2223

సీమంతినీకళ్యాణము, ఆ 2.

సీ సోమవారమున వి♦శుద్ధమనస్కుఁడై, దివసం దుపవసించి ♦ శివుని సోమ
ఖండపతంను శం♦కరు మహాదేవుని, గౌరీశు రుద్రసూ♦క్తమున నొండె
వామదేవాదిమ♦హామంత్రములఁ నొండె, నభిషిక్తుఁ జేసి ఘృ♦ష్ణాక్షతముల
నర్చించి గీతన్మృ♦త్యపురాణగోష్ఠులు, సేవింప సంతుష్టిఁ ♦ జెందియతఁడు

గీ. వాంఛితార్థము లొసఁగునీ♦వర్తితమునర్వ, కామదమునోమహారమున♦క్తమునఁగుడుపఁ
నుపకసించిన శంభుసా♦యుజ్య మబ్బు, నవనిపవర్యా పాండవే♦యాగ్రగణ్య.
శేషధర్మములు అ. సు. ఆ 6 పే 140.

—♦ ఏకాదశీవ్రతము. ♦—

సీ. పరుల నిందింపక ♦ పాషండజనగోష్ఠి, సఱుపక యన్యతభా♦షణము లాడ
కాగ్రహింపక భూద్రు♦సంటు కింటు సెయుండి, లలనతోఁ గలయ కు♦న్యాలకు నెగ్గ
సేయక దుర్జన♦శ్రేణిసంగతిఁబోక, క్రయవిక్రయాదుల ♦ కసనిపడ్డ
కోర్కెలు మదిఁబుట్ట♦కుండ నిగ్రహింపక, యనుచితకర్మము♦లాచరింప

గీ. కమలభానసుఁడై యచ్యు♦తావతార, కథలు సద్భక్తి వినుచు భా♦గవతజనుల
సంగడంబునఁ గాలంబు ♦ జరుపవలయు, హరిదినంబున నుపవాసి♦యైనయతఁడు.
శ్రీవైష్ణవమహాత్మ్యము, ఆ 5 ప 130.

సీ. దశమినాఁ డేకభు♦క్తముచేసి దేవగృహమున నధశ్శాయి ♦ యగుచు పేర్కొ
నిద్రించి మఱునాఁడు ♦ నియతుఁడై యేకాదశీదినంబునను రా♦జీవనేత్రుఁ
దలఁచుచు నిమ్మగా ♦ జలకృతస్నానుఁడై, వియలుఁడై సంధ్యావి♦ధులఁ దీర్చి
లీలతో గోమయ♦లిప్తస్థలంబునఁ, బద్మనాభాకృతి♦ప్రతిమ నిలిపి

గీ. యందు భావించి లక్ష్మీశు ♦ నావహించి, పుష్పచందనములచేతఁ ♦ బూజ చేసి
భక్తి నైవేద్య మర్పించి ♦ ప్రస్తుతించి, యతిముదంబునం దా రమ♦స్కృతులొనర్చి

ఆ. విష్ణుకథలచేతి ♦ వితతనర్తనవాద్య, గీతనుతులు సెలఁగఁ ♦ భ్రీతితోడ
జాగరంబుచేసి ♦ చతురతఁ దారాత్రి, గడపవలయునిట్లు ♦ గరిమమెఱయ. 2227

క. హరివాసరమున వన్నము, పరిత్యజ్య భుజించు టెల్లఁ ♦ బాపగృహమునన్
సురతోడుత గ్రోహాంసము, వెలువక భుజియించునట్లు ♦ వీక్షింపంగన్. 2228

ఆ. అనుపనీతులగుచు ♦ నష్టులై తిరిగెదు, పంచతత్వరముల ♦ బాలకులకు
వృద్ధరోగులకును ♦ వీక్షింపఁ జెందదు, విష్ణువాసరాన్న ♦ వృజిన మరయ. 2229

సీ. భూదేవగురువిత్త♦ములు హరించినవైన, నంతరావాచార ♦ సహితుఁడైన
బ్రహ్మహత్యాదిపా♦పములఁ జెందినవైన, గురుభామినీబాల♦గోఘ్నుఁడైనఁ

ఖండాలకామినీ ♦ సంగతుండైనను, దఱిచుగమధుపాన♦నిరతుఁడైనఁ
దల్లిదండ్రిని ♦ వ్యజించువాఁడైనఁ, బాషండమార్గసం♦గరతుఁడైన
గీ. నఖిలదోషాశ్రయుండైన ♦ యట్టినరుఁడు, సుస్థిరంబగుబుద్ధిచే ♦ సొంపు మిగిలి
రెయొక్కహరివాసరంబున ♦ నుపవసింప, ♦గలుగు నతనికి లక్ష్మీశ ♦నిలయ మనఘ.

క. పతియనుమతిగలిగినచో, వ్రతములుసతి సాచరింప♦వచ్చును లక్ష్మీ
పతిసాసరోపవాస,వ్రితమునకుం బతియనుజ్ఞ ♦ వలవదు తలఁపన్. 2231

క. పలమంబగుసద్భక్తిని, బుతుషుం డొకదూతయాత్ర ♦ పోయిననైనన్
హరిపూజయు నుపవాసము, హరిదినమునఁ జేయవలయు ♦ నతివల కెల్లన్. 2232

మత్స్యపురాణము, ఆ 4 ప 156-169, ఆ 5 28-26.

సీ. తల్లివంకను పది♦తరమూలవారును, దండ్రివంకను పది♦తరము లాలి
దెసఁ బదితరము ల♦ర్థిం దనతోడరా,నోలి నేకాదశి ♦ నుపవసించు
పుణ్యశీలుఁడు దేవ♦పూజితుఁడై విష్ణు,ధామంబునకు నేఁగి ♦ తరలకుండు
బాలవయోవృద్ధ♦భావంబులను సెప్పు,డైన నేకాదశి♦యండు నొక్క

గీ. సారి యుపవాస మొనరించు ♦ జనుఁడు పాప,మాచరించియు నిశ్చల♦హరిపదంబుఁ
జేరు నేకాదశేంద్రియా♦ర్జితమహాఘు,తతులుఁ దొలఁగు నేకాదశి♦వ్రతముకతన.

జాహ్నవీమాహాత్మ్యము, ఆ 3 ప 94.

సీ. అమితపాపాఘవం♦శాటవీఘనదాహ,శిఖికీల యేకాద♦శీవ్రతంబు
దర్పితాహితచైత్య♦దళశోగ్రవిష్ణుకా,క్షేయకం బేకాద♦శీవ్రతంబు
కఠినపాతకసము♦త్కరభేకలోకఘ.గ్రీష్మాగం బేకాద♦శీవ్రతంబు
సంసారసంతాప ♦ సంతప్తమానసో,జ్జీవనం బేకాద♦శీవ్రతంబు

గీ. సువ్రతాకల్ప మేకాద♦శీవ్రతంబు, చిరశుభాకార మేకాద♦శీవ్రతంబు
చిన్మయానంద మేకాద♦శీవ్రతంబు, శ్రీసమంచిత మేకాద♦శీవ్రతంబు. 2234

సీ. పతికార్యభారసం♦భ్రమనశంబునైన, నాఁకలి లేకైన ♦ నరుచి,నైన
భాఖినీవిరహసం♦పాప్తి కొందుటనైన, నశన మబ్బకయైన ♦ నలుక నైన
మృగయావినోదని♦మిత్తము లండైన, వ్యసనంబు నండైన ♦ వనట నైన
దారుణజ్వరపీడఁ ♦ దగులుట నైన సంగర మొనర్చుటనైన ♦ గుత్తనందు

గీ. నైన హరివాసరమువాఁ డ♦హర్నిశంబుఁ, జాల నుపోషవాసంబు ♦ సంభవించె
నేని నాపుణ్యనకుఁ గల్గు♦ నెప్డు సితి ధ్వనర్చు శ్రీహరి వైకుంఠ♦నగరసుఖము. 2235

సీ. శ్యామామిషభక్షకునకు, నైనను నిష్కృతులు గలుగు ♦ హరిదివసమునన్
మాంసక భుజించుదోషికి, నేనిష్కృతి గలుగనేర ♦ దినవంశేనిధీ. 2236
సీ. రాజహాయాదిస♦త్కృతుదీక్షలందైన, మగువ యేకాదశి ♦ మానరాదు
కళ్యాణకమవీథు♦ కాలంబులందైన, వనిత యేకాదశి ♦ వదలరాదు
పితృదేవతాసమం♦ జితపూజలందైన, వెలఁది యేకాదశి ♦ విడువరాదు
జాతసూతకమృత♦సూతకంబులనైన, నువిద యేకాదశి ♦ నుడుగరాదు
గీ. బాలురకు వృద్ధులకు గర్భ♦భారవాహ, తరుణులకు రోగులకు నౌప♦ధక్రియాది
నిరతులకునైన వర్జింప♦ నీతిగాదు, సితకరానన యేకాద♦శీవ్రతంబు. 2237

రుక్మాంగదచరిత్రము, ఆ 1, 5.

ఆ. ఎనయు నేరికైన ♦ నేకాదశీతిథి, మిగిలి తల్లివండ్రి ♦ మృతదినంబు
వచ్చెనేని వాఁడు ♦ వలవదాద్వాదశిఁ, జేయు టర్హ మండు ♦ శిష్టజనులు.
ఆ. దశమి కలయకుండఁ ♦ దనరు నేకాదశి, నుపవసింపవలయు ♦ నుదయవేళ
దశమికలిగినేని ♦ ద్వాదశియందైన,నుపవసించుటయును♦నుత్తమంబు. 2238

పద్మపురాణము, ఊ. ఆ 6 ప 143-147.

—♦ ద్వాదశీవ్రతము. ♦—

ఆ. ద్వాదశిని రమేశుఁ ♦ దగుభక్తి నెప్పుడుఁ, బూజసేయుటట్టి ♦ పుణ్యమతుల
సప్తజన్మదోష♦సంచయం బంతయు, నణఁగుఁ దత్క్షణంబ ♦ యంబుజాక్షి.
క. తులశీసమ్మిశ్రితమగు, జలమున మజ్జనము చేసి ♦ సమ్యగ్విధి ని 2239
శ్చలమతితోఁ బితృతర్పణ,ములు సేసియుఁ బిదప హరినిఁ ♦ బూజింపఁ దగున్.

పద్మపురాణము, ఊ. ఆ 6 ప 142, 149.

గీ. భాగవతసంగమునకు న♦పారమైన, వత్సరంబున గంధమా♦ల్యోపచార
విధుల భుజియింపఁజేసి య♦వ్వేనుకనున్న, శేష మిల్లాలు తాను భు♦జింపవలయు

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—♦ శనిత్రయోదశీవ్రతము. ♦—

ఉ. ప్రవిమలకృష్ణపక్షమున ♦ భద్రికరంబు శనిత్రయోదశీ
దివసముగాని నండు సుమ♦తిన్ శివపూజన మాచరించుమా
నవులు మహేశసత్కరుణ ♦ నాగతురంగరథాధిరాజ్యవై
భవములఁ జెందియుండుర న్న♦పాలకులార భజింపుఁ డీశ్వరున్. 2241

శ్రీహాలాస్యోత్తరఖండము, ఆ. 2.

ఉ. కోటిపరోవ్రతంబులును ♦ కోటిశతంబు విశిష్టదానముల్
కోటిసహస్రసయాగములు ♦ కోటిశతాయుతతీర్థసేవలున్
పాటులగండి పంకరుహ ♦ బాంధవహామ నిశాక్షయోదశిక్
షోటిక్ష్మైఅచాపధరు ♦ నర్చన సేయుట తోటిసాటియే. 2248

సీమంతినీకళ్యాణము, ఆ 3.

—♦ సప్తమీవ్రతము. ♦—

ఆ. మజ్జి నుపవసించి ♦ సప్తమీతిథి నోము, తెఱఁగు వినుము బిల్వ♦తరువు మొదట
నొకటమైనయెఱఁగు ♦ నవఱించి లక్ష్మీస, మేతు శౌరినందు♦మోఁడ మనిశి. 2245

క. భూమెఱఁడుజలములు నించిన, హైమంబగుపాత్రియందు ♦ నలరు లునిచి ది
గ్భూబ్జముల నాలుగు కలశేము, లా మేత యమర్చి యంబు ♦ లమరించి తగన్.

క. బడి నుప్పు లిలలు బసుపుం, బొడిధాన్యములుంచి మట్టి♦నూఁతమలందున్
గుడుమును దేనియ పాలున్, బొడిశర్కర యునిచి విప్ర♦పూర్ణాంగనలన్. 2247

క. ఎనిమిది వాయనముల క్రొక, మనమంద్ర నమర్చి పూజ♦లిచ్చి యొసఁగి భో
జన మిడి కలశపతిరుల, నెనయ రమున్ శౌరి నావ♦హింపఁగఁదలయుచున్. 2248

క. పూజించి పెక్కులగు నీ, రాజనములు నారతులుచు ♦ రసుణాలు పాటల్
శిజానిఁ దదాష్టాక్షర, పూజాఁ నలఁ బీతిఁ ♦ బొదలింపఁదగున్. 2249

ఉ. ఉషదతో నాఁటి దినమెల్ల ♦ నుపవసించి,దక్షిణ లొసంగి మంగళ♦వాయకఁబు
సప్తమీవ్రత మీరీతి ♦ జరుపవలయుఁ, జేసి మఱునాఁడు పారణ ♦ సేయవలయు.

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—♦ అష్టమీవ్రతము. ♦—

ఉ. అష్టమీవ్రత మెట్లన్న ♦ నష్టదళము, లలరఁ బద్మంబు తండులం♦బుల నమర్చి
పూజ లొనరించి మెట్టుల♦పాదువు సొంపుఁ,దనర నొక హోమకుండము♦త్తమినమర్చి

క. దుత్తూకుపత్రిసవముగతి, నత్తుగడక్ హేమనాళ♦మలరించి కడున్
జిత్తులు దర్భలు నమరిచి, యత్తఱి బెడిదముగ జ్వాల♦ల్లాడుతఱిన్. 2252

క. జ్వాలామధ్యంబున లక్ష్మీలోలుని యుగ్రవార♦సింహుని గలుగన్
మేలొంచి తలఁపునిలిపి ద,యాళుని బ్రణవోక్తి వహ్ని♦నట నిల్పనగున్. 2253

గీ. అగ్ని నుపతిష్ఠఁజేసి పూ♦ర్వాగ్నిములుగ, దర్భ లమరించి తత్పూ♦ర్వద్రవ్య మెల్ల
యెడమకడనుంచి వేలిచి ♦ యిధ్మసూజ్యాముల హవిస్సునహోమంబు ♦ దనరఁజేసి.

గీ. అలయు వర్జించి కలికితో♦వ్యాలులు వేఁడి బిల్వదళముల రుచులవో♦జెట్టి నుత్త

లేనిఘృతమున తిలలుఁ♦బూని తిప్పి,తీగె నపమృత్యువుకు వ♦ర్తిల్ల వేల్ప్ప. 2255
సంపదలు వేఁడువారును, సంపెఁగపువ్వులను వేల్ప్వఁ♦జమ వైరుల ని
ర్జింపుటకు నెట్టిగన్నెరు, లింపున హోమంబు సేయ♦నెసఁగు మునీంద్రా. 2256
మారణహోమంబునకున్, గారణ మావాలు వేప♦కాయలజిగుపున్
పూరీచ మూష్పు నెముకయు, గారంబులు తవ్వుడు మొదలఁ♦గావేల్వనగున్. 2257
చిత్తభ్రమ మొందఁగ మ, మ్మెత్తుబామశలచేత♦మెలఁతలపలపున్
బత్తియు స్తంభవమోహన, వృత్తాదులకొఱకు నిమ్ముల♦వేలువఁగఁదగున్. 2258
కదళీఫలములు వేల్చిన, యది స్వపవశ్యమగు వేటి♦యూహంబు నిరువేల్
పదివేలు నైదువేలును, గుదురుగఁ జేయఁబలెఁ గోరు♦కోరిక కొలఁదిన్. 2259
ఆకలశోదకములచే, శ్రీకరముగ స్నాన మఘుడు♦చేసి నివాళుల్
నైగొని వ్రతము సమాప్తిగ, నేకడ సంకల్పసిద్ధి♦నెసఁగుచునుండున్. 2260

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—♦ నవమీవ్రతము. ♦—

ఈ. వేయును బాలునుం బెఱుఁగు♦నించినపాత్రిలు వాయసంబుగాఁ
జేయుచు దాన మీవలయుఁ♦జేఁగొని యేవురుపేఁటాండ్రికున్
బాయక వారివల్లభుల♦పంక్తిని భోజన మాచరింపఁగాఁ
జేయుట యెయ్యెడన్ నవమి♦సిద్ధము లిట్టివ్రతప్రకారముల్. 2261

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—♦ దశమీవ్రతము. —♦

చ. దశమిని దండ్రిసోదరియుఁ♦దల్లియు మున్న గువారిలోపలన్
గుశలముఁ గోరి కన్యకల♦కున్ వ్రతముల్ నడిపింప నొప్పుఁ దా
రశనము మాని యానవమి♦యం దుపవాసముఁ జేసి యిందిరా
వశునిఁ దలంచి కుంభము న♦వారిఁ నుంచఁ దగున్ యుగస్నలిన్. 2262
గీ. హృద్యమైనగుడాన్నపై♦వేద్య మిచ్చి, తిలలు మండలముగ నుంచి♦తల సీతాక్ష
దశసరోజంబు వ్రాసి యం♦తకుని గమల, భదర్శికర్ణిక నావహిం♦సంగవలయు.
క. మొదలన్ గలశము పై శ్రీసదనుని బంచాయుధము లె♦సంగించి ముదం
బొదువ నియగడలఁ బూజలు, సదమలమతిఁ జేయువలయుఁ♦జక్రనివిభులన్.
గీ. తనమనోబుద్ధ్యహంకార♦తతులఁ గూర్చి, కాలమూర్తిని లక్ష్మీశుఁ♦గాఁ దలంచి
కలశనిహితాయుధాంచితుఁ♦గాఁగ నాత్మ, భావనముఁ జేసి కాంచన♦ప్రతిమనునిచి

క. పేదను విప్రకులుంబి సమాదరమునఁ బిల్చి యధిక♦మగుదక్షిణతో
శ్రీదంబగు కాంచ్రతి,మాదాన మొసర్చి విప్ర♦మండలి కెల్లన్. 2266

గీ. కామితాన్నంబు లిడి యందు♦ కలశవారి,చేత నభిషిక్తుఁడై యన్న♦ శేష మాప్రద
శాంతభుజఁగడాఁకిపుజియింపఁ♦ బాయుసఖము,నాయువభివృద్ధియగునిరు♦లతిశయిల్లుఁ

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 8.

—♦ చైత్రమాసవ్రతము. ♦—

మ. మహనీయాంబున రేపు శుద్ధమతితో♦ మర్త్యుండు స్నాతుఁడై
మహనీయైకము గల హారపంచకమున♦ న్మాంగల్యలీలన్ యథా
విధిఁ బూజించి గుణాన్న పాయసము నై♦వేద్యంబు గావించి యి
ష్టసిద్ధికఁ జైత్రవ్రతంబు సల్పి మతి యి♦ష్టాన్నంబు విప్రాళికిన్. 2268

పద్మపురాణము, ఆ 11 ప 43.

—♦ వైశాఖమాసవ్రతము. ♦—

తే. నోతి వైశాఖమున నవ♦ వారిజములఁ, విష్ణుఁ బూజించి యుపచార♦విధు లొనర్చి
పానకంబును తథ్యాన్న♦మహోపదార్థ,తతియు నుపహార మిచ్చి వ్ర♦తంబు సలిపి.

పద్మపురాణము, ఆ 11 ప 45.

క. మాసాంతంబున విష్ణూ,పాసన మొనరించి పరమ♦భాగవతుల కు
ల్లాసమున భోజన మ్మిడు, నాసుకృతికిఁ గలుగు మోఁద♦నక్షయఫలముల్.

పద్మపురాణము, ఆ 11 ప 46.

—♦ జ్యేష్ఠమాసవ్రతము. ♦—

వీ. జ్యేష్ఠమాసమున నుత్♦స్నాతుఁడై విప్రుఁడు, పాటలసౌగంధి♦పద్మములను
నీలోత్పలంబుల ♦ నీలవర్ణునిఁ గృష్ణు,నర్చించి యతిభక్తి ♦ ననుదినంబుఁ
బానకసహకార♦ఫలసమేతంబగు, నుపహార మర్పించి ♦ యొగిన యిట్లు
మాసంబుకడపటి ♦ పటిపత్ప్రసమితికి, నిష్టభోజన మర్థి♦నిడెడునతఁడు

గీ. కోటిగోవుల ద్వాజుతకుఁ ♦ గోరియిచ్చు,నట్టిఫలమును బొంది జే♦హాంతరమున
నాజభవాదిమతవరులకు ♦ నందరాని, హరిపదప్రాప్తుఁడై తొప్పు ♦ నగ్రితనయ.

పద్మపురాణము, ఆ 11 వ 47.

—♦ శ్రావణమాసవ్రతము. ♦—

వీ. శ్రావణంబునయందు ♦ శనివాసరంబునఁ, గొమరారు నుభయపూ♦ర్ణిమలయందు
శ్రవణంబులందు సం♦క్రాంతులయందును, హరికిఁ బ్రీతిగ విశే♦షార్చనములు

సీ॥యంగవలయము వి॥శేషించి గురుమ్మృత్తా,హంబున విష్ణుయా॥గంబుఁజేసి
వేదమంత్రమ్ములఁ॥ వెలయంగఁ బుష్పాంజ, లిచ్చి పాయసమున॥ నెసఁగ వేల్చి
ఆ॥ విష్ణుభక్తులైన॥ విప్రుల కిష్టాన్న,భోజనంబు లిడిన॥ పుణ్యానఁబడుఁడు
కులమువారు దాను॥ గోటియుగంబులు, విష్ణులోక మొందు॥ వెలయునగజ.

పద్మపురాణము, ఆ 11, ప 53.

—॥ శ్రావణశుద్ధదశమి. ॥—

సీ॥ శుభమైనశ్రావణ॥శుద్ధదశమి నింతి, వనజాప్తుఁడాకట్టు॥ మునుపు తేచి
జలకంబు లాడి ని॥జనికేతనము గంధ,పుష్పాక్షతాదులఁ॥ బూజజేసి
పలియాజ్ఞఁ గైకొని॥ పంకజాక్షునిముందఁ, జేకూర్చు మీకార్య॥సిద్ధి యనుచుఁ
శ్రాద్ధించి యారాత్రి॥ భద్రదీపము వెట్టి, యొంటిపూఁటఁ భుజించి॥ యమృతమైనఁ
గీ॥ నెలమి నేకాదశీవ్రత॥ మలవరించి, ద్వాదశిని యజఁటూనుండు॥ ద్వాదశాత్మ
రాదిమంత్రంబులను హరి॥ కర్పణంబు, సడపఁ బూనుము మందన॥ మిడఁగమలరాయ.

శేషధర్మము, ఆ 5.

—॥ భాద్రపదశుక్లచతుర్థి. ॥—

ఆ॥ సాగసి భాద్రపదపు॥శుద్ధచతుర్థిఁ జంద్రునిఁ జూచినట్టి॥ దోష మొదవి
హరియు నిందఁ బొందె॥నటు గాన వాఁకేయి, వలదు చంద్రుఁ జూడ॥వనుఁ బోకుమీ

పద్మపురాణము, ఆ 10 ప 72.

—॥ నరకచతుర్దశి. ॥—

సీ॥ తరవి నాశ్వయుజకృ॥ష్ణత్రయోదశి రేయి, నరుణోదయంబున॥ నతిథిబంధు
జనులతోనభ్యంగ॥మొనరించి తత్కాల,విధు లనుష్ఠించి శ్రీ॥విభు ననంతు
నాద్యంతరహితు ని॥ష్టార్థసంధాయకు, నఖిలలోకశరణ్యు॥ నాదిపురుషు
హరిని ధ్యానావాహ॥వార్ఘ్యపాద్యాదులఁ, బూజించి నైవేద్య॥మూట నొసఁగి
గీ॥ స్తోత్రసంకీర్తనముల సం॥తుష్టు జేసె, నేని హయమేధశతఫల॥మూను నెవఁడు
హరిగృహంబునఁ గార్తిక॥మందు దీప,మర్పణము జేయునతఁడొంటు॥ హరికిఁబడఁబు

ఉ॥ శ్రీయదువీరబాణహతి॥చే నరకాసురుఁ డీచతుర్దశిన్
గాయము డుస్సి నేల కొఱఁ॥గంబడి యాత్మవిభు॥ చాత్మ నాదినా
రాయణమూర్తి గా నెఱిఁగి॥ తమ్యతదీయపదారుబుజద్వయుం
బాయనిభక్తి మ్రొక్కి లిడి॥ ప్రస్తుతి సేయుచుఁ బల్కె నీక్రియన్॥ 2271

సీ॥ ద్రిష్ట్యాయాథఘకుండ॥వవ్యయుండవగు నీ,చేత శాశ్వతసుఖ॥స్థితి వడసిన

నాటు పేరిటనిది ♦ నరకచతుర్దశి, యునఁగఁ బ్రసిద్ధమై ♦ తనరవలయు
నశ్వయుజనంబిందు♦నాచరించిన నిన్ను, సంస్మరించినఁ బూర్ణ ♦ సలిపిన నిల
మానవు లఖిల కా♦మ్యఫలసంయుతులు గా,వలయు వాఁడు విని ♦ జలజనయను
నీ డట్లుఁ బోగాక యీదివం♦బందు నన్నుఁ,గొలిచినఁ దలంచిన నభీష్ట♦ములు ఫలించు
నని సుకృతపబ్బ నభ్యర్థ♦మునను భోజ,న మొక విప్రున కిడ సవ♦నఫలమొనఁగు.

శేషధర్మములు, అ. సు. ఆ 6 పే 1జ.

—♦ ఆశ్వయుజశుద్ధనవమి. ♦—

సీ. అరయుంగ ధరణి పు♦ణ్యనవమి యౌనంఁ, బాబగొందు శాశ్వ♦శుద్ధనవమి
యందుఁ బ్రొద్దుగ లేచి ♦ యత్యంతభక్తితో, భారతీదేవిని ♦ బ్రస్తుతించి
ధ్యానంబు జేసి పు♦స్తకనికరంబుఁ బూ,జించి నైవేద్య మ♦ర్పించి వేల్చి
ధనధాన్యవస్తువా♦హనభూషణాంబర,తాఁబూలముఖ్యదా♦నంబు లొసఁగి
నీ. భోజనంబులు వెట్టి వి♦ప్రులను దనుప, నీప్సితార్థంబు లెల్ల నీ♦డేఱుచుండుఁ
గాన నవమీవ్రతమహత్త్వ♦గరిమ నెన్నఁ, బద్మజునకైన సాధ్యమే♦పాతముత్తయ.

శేషధర్మము, అ 5.

—♦ కార్తికమాసవ్రతము. ♦—

సీ. కార్తికమాసమా♦హాస్నానమువఁ బాయు,బహుజన్మజనితపా♦పవ్రజంబు
కార్తికమాసవి♦కాసదీపమునందు, భస్మంబులౌ నఘ♦వ్రతతు లెల్ల
కార్తికమాసభా♦స్కరనమస్కారంబు,లను మహోమరితజా♦లంబు లణఁగు
కార్తికమానగో♦గణపూజఁ దాపత్ర,యానేకదోషంబు ♦ లడఁగఁజేయుఁ
గా. కార్తికమునందు శుక్లప♦క్షమున ద్వాద,శీదినంబున శ్రీమూర్తి ♦ వేదినీసు
వహ్వినకు దానమిచ్చిన♦భవ్యుఁ డొందు, దివ్యకైవల్యపట్టణ ♦ భవ్యసుఖము.

శుక్లాంగదచరిత్రము, ఆ 2 ప 58.

—♦ ఫాల్గునమాసవ్రతము. ♦—

ఆ. వరఁగ ఫాల్గునమున ♦ నరుఁడు సుస్నాతుఁడై, యుదయవేళ విష్ణు♦పదయుగంబుఁ
గొమ్మమిగులఁ గ్రొత్త ♦ పరుబిందపుష్పాలఁ, బూజచేసి భక్తి ♦ పూర్వకముగ.

పద్మపురాణము, ఆ 11 ప 41.

—♦ శివరాత్రివ్రతము. ♦—

కీ. బ్రహ్మవధయును గోవధ ♦ బాలవధయు, ఘనసురాపానచండాల♦గమనములును
భూత్మగతిఁ గోటిజేసిన దురితమయిన,; జేరి శివరాత్రిమహిమవీ♦క్షింపఁదొలఁగు.

పీ. మేధతో జేకుశ్వ♦మేధయాగంబులు, పలుమాఱుఁ జేయ నే♦ఫలము లూనరు
రాజసూయమహాధ్వ♦రంబుల నొక లక్ష, చెలఁగి చేసిన నేవి♦శేష మసురు
గ్రహణవేళను గోటి♦కపిలధేనువుల భూ, సురుల కర్పింప నే♦సుకృత మలరు
సప్తపారావార♦సంయుక్త మగుచున్న, భూదానమునను నే♦పుణ్య మబ్బు
గీ. వినుఁడు షోడశదానముల్ ♦ చేయఁజాల్లు; భక్తిఁ జేసినవారికే♦ఫలము గల్గు,
దత్ఫలప్రాప్తికంటె నెం♦తయు ఘనంబు;వసుధ శివరాత్రి యనెడు సువ్రతఫలంబు

శివరాత్రిమాహాత్మ్యము, ఆ 2.

గీ. మున్ను మార్జాల మామక♦ములు మహేశు,సన్నిధిని బాలు ఫలములు♦మున్నగాఁ బు
జింప శివరాత్రినిద్ర వ♦ర్జించుకతన, దివము నొంది సుఖించెఁ గుం♦తీతనూజ.
క. చోరుఁ డొకఁడు శివసన్నిధిఁ, జేరి ధనం బపహరింప ♦ శివరాత్రిని ని
ద్రారహితుఁ డగుచు నృపభటు, ధారితుఁడై యిందుధరు ప♦దమున వసించెన్.

శేషధర్మములు, ఆ 6.

—♦ కేదారగౌరీవ్రతము. ♦—

పీ. ఆశ్వినమాసంబు♦నందు విజయదశమి మొద లమావాస్య ♦ మితిగ నేక
వింశతిదినములు ♦ వేడ్క-నిష్ఠవహించి, మొదటిజామునఁ జేయుఁ ♦ బూజచేసి
యున్న మంటక ఫలా♦హారంబు సేయుచు, నిరతంబుధరణిపై ♦ నియతిఁబవ్వ
ళింపుచు భోగము♦ల్లీలవర్జింపుచు, సతతంబుఁబూజలు ♦ సల్పుచుండి
గీ. ధాతనస్త్రంబుతో శుచిఁ ♦ దప్పకుండ, నింటవసియింపుచునుమోమి ♦ యోఁటినేఁటి
నిరువదొకయేండ్లు నర్చింప ♦ నిచ్చఁ గోర్కె-లన్ని యూడేరు నత్తెఱిం♦గాలకింపు.
క. ఈరీతిని నేఁటేటను, సారమతిన్నిరువదొక్క-♦ సంవత్సరముల్
వారక నోమినమదిఁ జే,కూరని కోర్కె-లును గలవె ♦ కువలయనేత్రీ. 2890
సీ. ఈవర్షితంబునఁగదా ♦ యిందిర చక్క-ని,మారుఁడన్ ముద్దుకు♦మారుఁ గాంచె
నీవ్రతంబునఁగదా ♦ నిందుచే రోహిణి, సవతులకన్నను ♦ జనవుఁ గాంచె
నీవ్రతంబున గదా ♦ యెంచఁ బౌలోమిసు,గపతికి పట్టంపు ♦ రాణియయ్యె
నీవ్రతంబునగదా ♦ యిల ననసూయ సా,ధుపతివ్రతా శిరో♦రత్నమయ్యె
గీ. నీవ్రతంబునఁగాదె వా♦ణీశవిష్ణు,వణ్ముఖులు సృష్టికర్తృత్వ ♦ సకలభువన
రక్షకత్వనిర్జరగణా♦ధ్యక్షమహిమ, లొందిరి సకలలోకంబు♦లందువెలయ.
గీ. సంపదలుగల్గి నోమిన ♦ సకలకామి,తములు వేదరై యొనరింప ♦ సమిలసంప
దలు వహింతురు వింటె కే♦దారగౌర,వ్రతముకన్నను ముఖ్యమౌ ♦ వ్రతముగలదె.

ఉత్తరహరివంశోపాఖ్యానము, ఆ 4 ప 63–75.

—♦ జయంతీవ్రతము. ♦—

క. ధరమును ధాన్యము రాజ్యము, దనయులు మొదలైన సంపదలు పదిం దలఁపన్
బెనుపొందఁ జయంతీవ్రతి, మొనరించిన నంతకంత ♦ క్రాగ్రిమము లగున్. 2893

ఆ. పుణ్యబుద్ధి×లుగు ♦ పురుషులకు జయంతి, నన్న మాతగించు♦టనుచితంబ
లూరగించఁ జేసేని ♦ యధికపాపంబుల, నిరయములను వెడల♦నేరరెపుడు. 2894

సీ. కాకుత్థ్సవిభుఁడు మా♦గధిఁ గూడి యొనరించి, రాజవల్లభుఁడైన ♦ రఘువుఁ గాంచె
దండకాటవిని సీ♦తాయుక్తుఁడై చేసి, రామచంద్రుఁడు కూళ♦లవులఁ గాంచెఁ
గాలోమియును దాను ♦ బలభేదిగావించి, యధికసౌందర్యజ♦యంతుఁ గాంచె
గిరిజాసమేతుఁడై ♦ హరుఁ డాచరించి ని,ర్జరచమూపతి శర♦జన్మఁ గాంచెఁ

ఆ. గుంతి మాద్రిఁ గూడి ♦ కొమరొప్పఁగా నోమి, పాండురాజు దివ్య♦బలులమిమ్మఁ
గాంచె నాజయంతి ♦ కొంచెమే తగురాజ్య,విభవ మొసఁగు సలుపు ♦ వెలఁదితోడ

శేషధర్మము, ఆ 4.

—♦ శాంతివ్రతము. ♦—

క. క్షితినాయక వినుశాంతి,వ్రత మిఁకఁ గార్తికము మొదలు ♦ షష్ఠావధిగాఁ
బ్రతిశుక్లపక్షపంచమి, నతి నియమముతోడ రాత్రి ♦ హరి నహిశయనున్. 2896

సీ. భక్తి నారాధించి ♦ పదము లనంతాయ, యంచు వాసుకినే య♦టంచుఁ బిఱుఁదు
తఱుకాయ యటంచుఁ ♦ గుఱిభాగంబు వ,క్షస్థ్సలి కరోక్ట♦కాయయంచు
పద్మాయయని గ్రీవ♦బాహుశాఖలు మహా,పద్మాయ యని శంఖ♦పాలకాయ
యని మోము గుళికాయ ♦ యని మస్తకంబును,బూజించ వ్రతకర్త ♦ పులుసుచొరక

గీ. యుండ నక్తంబుచేసి పఁ♦డ్రెండు నెలలు, నిండనోపినపాటి ప♦సిండిచేత
సురగములఁ జేసి విప్రుల♦కొసఁగ మాను, సర్వభయము లఘుంబులు♦శాంతిఁ బొందు

వరాహపురాణము, సం. మ. ఆ 9 ప 67.

—♦ బిల్వపంచమీవ్రతము. ♦—

గీ. దంపతులు బిల్వవృక్షంబు♦వరిని నీడ, త్రొక్కక ప్రదక్షిణముగ మా♦లూరపండు
కాయ పిండెలుఁ గోయ క♦ర్కముల పత్తి,రింత గైకొని శిరసావ♦హింపవలయు.

క. కలశేంబులు సర్వంచిన, ఫలములును ప్రసాదములును ♦ పత్తిరిఁ బూజన్
కలయఁగఁ గైకొని దానం,బులు చేసినఁ జేనుక తమరు ♦ భుజియింపఁదగున్.

గీ. వసుధ నీబిల్వపంచమీ♦వ్రతము తఱుచు, నేయఁ గల్పోక్తముగ లక్ష్మీ♦వాయకుండు
గొడుపగాఁ జేయ రౌరవ♦కూపములకు, నేఁగుదుర దీనసందేహ ♦ మింతవలదు.

శ్రీరంగమాహాత్మ్యము, ఆ 7.

—♦ పాంచరాత్రమతము. ♦—

సీ॥ నారాయణానిన్ను ♦ వాల్గుజాతులవారు, సేరితి భజియింతు ♦ రేయుఁగ నాన
తిమ్మన్నను గృపాస♦మేతుఁడై చేవుండు, ద్విజులకుఁ బురుష♦క్తజపనియతి
భజియింపఁదగుఁ దజ్జ♦పం బలబ్ధంబైనఁ, బంచరాత్రమతప్ర♦పంనమున భ
జింపఁ దగుం జెవిఁ♦జేర్వఁగాఁ గాము శూద్రజనంబునకుఁ జొంచ♦రాత్రమతము

గీ॥ మాట చేయింట నొకఁడు పు♦ణ్యుండు గలిగి, చేని వానికి సిద్ధించు♦ నేమతంబు
వానిహృదయంబులోనుండు ♦ వసధికన్య, చన్నఁ గమలముండుకం టెను♦ సమ్మదమున

వరాహపురాణము, నం. మ. ఆ 9 ప 116.

—♦ ఇంద్రోత్సవఫలము. ♦—

సీ॥ దేవతాధీశచో♦దితములై మేఘముల్, వసుమతీతలమున ♦ వానగురియు
వానగల్గిన మహీ♦వలయంబు సస్యస,మృద్ధమై ధాన్యంబు ♦ మిగులఁగల్గి
ధాన్యంబు గలిగిన ♦ ధరణీప్రజలకెల్ల, సంతతానందంబు ♦ సలుపుచుండుఁ
బ్రజలకానందంబు ♦ పాటిల్లినను జీవ,సంతర్పణంబులు ♦ సాగివచ్చు

గీ॥ నావు లెల్లను బ్రీతుకు ♦రంబువలసి,నటులఁ బిదుకును మొదవులు ♦ పట్టులైన
నెల్లప్రజలకు మనకు న♦ర్చికము తేక, యుండఁ గలుగును మహిమంబు ♦ లుల్లసిల్లు

విష్ణుపురాణము, ఆ 7 ప 228.

—♦ సంతానవ్రతములు. ♦—

పీ॥ సగరుండు పుత్రసం♦జననంబు కొఱకునై, తగుఁజేందుధరుఁ గూర్చి ♦ తపము చేసె
తనర దిలీపుండు ♦ తనయుల కొఱకునై, కామధేనువుసేవ ♦ కడఁకఁ జేసె
దశరథేశ్వరుఁడు సం♦తానంబు కొఱకునై, పుత్రకామేష్టి పొ♦ల్పుగ నొనర్చి
పాండుమహీప జ♦పత్యంబు కొఱకునై, యారాధనము చేసె ♦ నఖిలసురల

గీ॥ మందపాల జరత్కార ♦ మౌని వరులు, సుతులు వెలిగాఁగఁ బుణ్యస♦ద్గతులు వడయఁ
దపము సంచరించి తాదె యీ♦ధరణిలోన, సెన్నిపాటులఁ బడిరి ధా♦త్రీశచంద్ర

రుక్మాంగదచరిత్ర, ఆ 5 ప 147.

పీ॥ పొగిడ్తప్రొద్దు లేచి ♦ పుణ్యప్రదంబుల, హళితో జలకంబు ♦ లాడి యాడి
మొత్తెనువులఁ బ్రియుఁ♦బుఁ బూజగావించి, నవనవఫలవాయ♦నము లొసంగి
తీతిసుగోత్రములకుఁ ♦ బ్రీతిదిఁబు సపూప.మ్యోతపాయసాదులఁ ♦ దృప్తి సలిపి
గృహాదైవతముల మి♦క్కిలి భక్తిఁ బ్రార్థించి, వానావిధాభ్యర్చ♦నము లొసంగి

గీ. వ్రేతములొసరించి శకునసంగతులు దెల్పి, సిద్ధమునిబృందములనువీడ్కొంచి క్రొమ్మి
సతులు గావించు యన్నము ల్నలుపుచుండె, నమ్మగేక్షణ సంతానమాత్మగో
వాసవప్రత్యూషవిధాయము, ఆ 2 ప 48.

ద్వి. సంతానమేలేక చాలకష్టించి, యవనిలోగల సోములన్నియు నోచి
తఱిచుగాఁ జేసితి దానధర్మములు, దక్షిణతాంబూలతతులు సద్భక్తిఁ
గూర్చి చూజవిడిచి కుమ్మరావముల, నాడెముఁగానుగు లవికొల్లపెట్టి
పెండ్లిండ్లు చేసితిఁ బేదవిప్రులకుఁ, బ్రాజ్ఞదేవత భవనంబులందుఁ
బొండించి నైవేద్యపూజలభక్తి, నామడామడమీఁద నన్నసత్రముల
వెలయంగఁ జేసితి విస్తారమైన, వనములలోఁ జలిపందిళ్ల నుంచి
శ్రీగిరి కేఁగెడు శివభక్తతతికి, నిచ్చితి రాచిప్పే నిర్మితంబైన
ఘనకమండలువులు గప్పెరచయము, శ్రీధరసుధాంబకు శ్రీశైలపతికి
రజతకాంచనముల రంజిల్లుఁబట్టి, కూష్మాండఫలములఁ గూర్చి దక్షిణలు
కొనుక లిచ్చితిఁ గదుభక్తితోడ, గౌరీమహేశ్వర పూజనామళికి
నెక్కియు నోమితి నేలేశ్వరంబు, దిగివచ్చి నోఁచితిఁ దిలపర్వతమున
మొగి విష్ణుకాంతనోమును సలిపితిని, వారక యాసంధ్యపర్తి నోమితిని
దప్పక నోమితిఁ దగుజాజ్యోతిఁ, నేగుచు వనితల నింపుగఁ గూర్చి
యేకబాణపునోము నెలమి నోఁచితిని, బదుగురువనితల బాగుగఁ గూర్చి
పద్మచిల్తినినోముఁ బట్టినోమితిని, నందికిఁ బులగంబు నయత నిచ్చితిని
శ్రీశైలసథమునఁ జెలువంబు మీఱు, సశ్వత్థపంచ్తుల నభివృద్ధి జేసి
రమణీయకాంచన రజతతంతువుల, నశ్వత్థతరువుల కలరఁ జుట్టించి
పెంటిపోతులకును పెండ్లిచేసితిని, జీకటింటను సోమ సేసితి భక్తి
నియతిఁ గేదాకేళినిల్వి నోమితిని, గొనకొని కనుఁగొన్న గుంటికి నెల్లఁ
జేయెత్తి మ్రొక్కితి జెప్పనేసిగ్గు, పరమెత్తి మ్రొక్కితి కాక్రేని కేను. 3004

పలువాటిపీరచరిత్ర.

—— మాఘస్నానము. ——

క. మాఘము యోగము కంటెను, మాసము యజ్ఞములకంటె నతిఁ బరికింపన్
మాఘం బశేషధర్మా, మోఘఫలప్రదముగాదె ముల్లోకములన్. 3005

క. మాఘస్నానం బెవ్వఁడు, మోఘంబుగఁ జేయు నొకొ మొనకొని యని పా
పౌఘములు గంపమొంగుమ్, లాసపడుఁ దూలి యుపవ్రులం గలయూ దుచిన్.

క. కనుఁగొనరు వరక మెన్నఁడు, మనుజులు పుణ్యక్రియాగ♦మాఘస్నానం
బనయంబు మూఁడు దివసము, లొనరించినవారు ధాత్రి ♦ ముత్తమపురుషుల్.

సీ. పవమానపానీయ♦పత్రభోజనముల, దేహంబు శోషిల్ల♦గినముదినము
యోగంబు సాధించు♦చున్న వారలు ప్రియా, గస్నాతుఁ డరిగాదు♦ గతికిఁబోవ
రందు మాఘములోన♦ నవగాహ మొఁరించు, నట్టిపావనుల గే♦హాంగణములఁ
గంధపుదామోద♦కలితపట్వపగాన, సౌమ్యంబులై యొప్పు♦ సామజములఁ

తే. దురగముల నెల్లప్రొద్దును♦ గరము మిగుల, నశ్వమేధాదిక్రత్వ్యంబు♦నాచరించి
సర్వదానంబులును జేయు♦సత్ఫలంబు, లపుడె సిద్ధించు నరులకు♦ ననఘుచరిత.

పద్మపురాణము, ఆ 1 ప 66, 178 ఉత్త. ఆ 8 ప 208, 210.

—♦ ఆదివారస్నానము. ♦—

క. ఇనుఁ డుదయింపకముందఱ, నినవారమునందు స్నాన♦మెలమిన్ జేయన్
ముపపటి యొనిమిదినములఁ, గమపట్టిపాప మణఁగుఁ♦ గళ్యాణ మగున్.

శేషధర్మము, ఆ 6.

—♦ ద్వాదశీస్నానము. ♦—

క. ద్వాదశి వభ్యంగనము ప్రి♦మూదికమున సంఘటించె♦ మనుజపతి కమ
ర్థ్యదాప్తి వచ్చుఁ గాదె ప్ర♦మూదం బొకనేళ బుద్ధి♦మంతున కయినన్. 3010

తే. ఆదురితంబుచే నృపతి♦ యాననపీమవికారభావ ము
ల్వాదక మైన వాప్తులను♦ బ్రాహ్మణముఖ్యులతోడఁ దెల్పినన్
ద్వాదశిపుణ్యకాలమునఁ♦ దైలమునన్ దలయంటికొంటి దో
షోదయమయ్యెఁ గానఁ గల♦దొక్కయుపాయను దీనిమాన్పఁగన్. 3011

కవిరాజమనోరంజనము, ఆ 4.

—♦ గురువారము. ♦—

సీ. వారములన్ గుర♦వారమునకుఁ గొ ల, క్ష్మీవారమని చేయ♦ చెల్లు జగతిఁ
గారణమూరయఁ♦ గానంబదుంబర్యాశరగిరి లక్ష్మీయన్♦ సతివలపనె
యయ్యె లక్ష్మీనృసిం♦హావతారము గురు, వారంబునం గాన♦ వారమదియె
లక్ష్మీనృసింహావా♦రమనిర్మై పిమ్మట, నయ్యె లక్ష్మీవార♦మని వ్యవహృతి

గీ. బ్రీక్షతిలక్ష్మీనృసింహావా♦రంబు నేఁడు, గద హరిద్రనృసింహాంక♦కలితముగను
క్షితిఁగుమూరనృసింహాఖ్య♦కృతియిదొ దవె, జయము స్వైజయమెనయవి♦జయముగాదె.

కూర్మనృసింహము, ఆ 4.

—♦ అతిథిసత్కారము. ♦—

సీ. సన్మార్గశీలుఁడు బ్రహ్మ♦చారులు వేదవిద్యార్థులుఁ దీర్థయా♦త్రాభిముఖులుఁ
బరదేశులై భూమి♦దిరిగెడువారును, గతిలేక యాఁకటఁ♦గ్రాఁగువారు
దూరంబు నడచి ప్రా♦ద్దువఁబోకవచ్చిన, తెరువరులును మటి♦దిక్కులేని
వేదవిప్రులు ని♦నోదంబులకుఁదమ్మిఁ బొడఁగనవచ్చిన ♦ భూమిసురులు

ఆ. మొదలుగ నతిథులయి తమ♦సదనములకు, నేఁగుదెంచిన భక్తి♦తో ♦ నెదురువోఁ
తోడుకొనివచ్చి తనయింటు♦దొరకినట్లు, లన్నపానంబులను సుపా♦యంబు సేయఁ
గలుగు గృహమేధి పుణ్యాలో♦కముల కరుగు.

ఆ. ఇంటఁగల పదార్థ♦మేమియుఁ దాఁపక, లేకయున్న బూణిము♦చేక యాతిథి
కధికభక్తితోడ ♦ నన్నపానాదులఁ, దృప్తి సేయవలయు ♦ దిదినంబు.

తే. అతిథి యాఁకలిగొని యింటి♦కరుదెంచి, కడు నుద సీనతను బొంది ♦ వెడలె నేని
తనకుఁగల పాప మాగృహా♦స్థునకు నిచ్చి, వానిపుణ్యంబుఁ గొనిపోవు♦వసుమతీశ.

ఆ. కాన నతిథియందు ♦ గర్వంబు మదమును,బరుసఁదనము వెఱుకుఁ ♦ బ్రీల్లదంబుఁ
బొడమకుండఁ జేసి ♦ భోజనశయనాసనములఁ బ్రీతుఁ జేయు♦టమరు గృహికి.

విష్ణుపురాణము, ఆ 4 ప 154-157.

సీ. ఎదురేఁగి సాష్టాంగ♦మిరఁగి పాద్యం బిచ్చి, వారికేళకటాస♦నముల నునిచి
మనుబోఁకపొత్తిఁ గు♦ట్టిన దొప్పగమితోడ, రంభావిశాలప♦ర్ణములు వఱచి
శాల్యన్నసూపాజ్య♦కుల్యాబహూవ్యంజ,నక్షీరదధు లర్ప♦ణంబుఁ జేసి
వార్చినపిదప సం♦వాహనమంత్రుల, కొనరించి తాంబూల♦మొసఁగి కుశల

గీ. మడిగిపోయెదమన్న ద♦వ్వనిచి సిరికిఁ, దగినసత్కృతిఁజేసి ఖే♦దమునుమగిడి
యర్చఁ గావింతు రెపుడు ని♦ట్లతిథులైన, భాగవతులకు నవ్వారి♦భాగవతులు.

ఆముక్తమాల్యద, ఆ 1 ప 76.

క. జలమొండె తక్రమొ♦డెను, ఫలమొండెను కాకమొండె♦భయభక్తివిడన్
వలెఁ గాని యతిథిపూరకె, నిలయము వెడలింపరాదు ♦ నిర్ధయుఁడగుమ్మా. 8018

క. మాపటి యతిథిఁగడపిన, పాపమునకు మితములేదు ♦ భానుజ! యతనిం
గోపింపక భోజనశయ,నోపేతముగాఁగఁ ♦ బూజ యొనరింపఁగదే. 8019

రుక్మాంగదచరిత్రము, ఆ 2 ప 69-73.

—♦ ఉపవానములు. ♦—

శ. భూసురులకు నృపులకు నుప,వాసము దగుఁ గాని యన్య♦కర్ములకుఁ దదీ
యాసక్తి గలిమి పెద్దయు, దోషం బని విందు ధర్మ♦మూర్యస్వాంతా. 8020

క॥ త్రితయంబు బ్రహ్మ, కుత్తియులకు నుపవసింపఁ, జనుఁ దదధికమున్
గాత్రస్థితిఁ దప్పింపని, మాత్ర సయిన మేలు కుశుస, మూజవ కేణ్యా. 3021
విను వైశ్యులకును శూద్రులకును మాలుగు గుడుపు లఁటుగఁ, గొలఁదికి మిగులం
జన దుపవసింప నుపవా, సనిరూఢత పెంపు కల్గు, సమము వారలకున్. 3022

పౌర్ణమాసిఁ బూర్వ, పక్షోష్ణనీచతు, ర్దశుల నుభయపక్ష, వశత వచ్చి
షష్ఠిఁ బంచమిని సు, నిష్ఠమై నుపవాస, మున్న వివిధశుభము, లొలయునంద్రుఁ
ప్రకృతి యుక్తవర్తి, మెంతయు నిష్ఠ మా, సం బెల్ల నడపిన, సద్ద్విజుండు
సుభగాకృతియు రూప, శోభితాంగనయు సత్పుత్రులును ధనధాన్య, తతులు భోగ
ములు సద్గుణంబులు, భూరియశంబును, మొదలైన బహుశుభం, బులకుఁ బాత్రి
యగు నేఁడుగాల మ, వ్యాకులవ్రతముసల్పి, యఖిలభూలోక సౌ, ఖ్యములుఁ గ్రమివ

గీ॥ మోదమును గంద్రు రెండును, చూఁడు నాల్గు, నాకర్షంబున నోపి న, ట్లొక్కఁ బట్టి
దినము లెడ వెట్టికుడుచుచు, ధృతివోకోఁడు, నడపువారల లెఱుఁగులే, వ్వడఁగవినుము

త॥ ఎక్కఁడుదినముల శుభములు, నెక్కఁ డఖిలవైభవములు, నెక్కఁ డినమునం
దక్కఁక యుండెడు కాలము, నెక్కఁ మహాత్మ్యతయు నెక్కఁ, నిభపురనాథా.

గీ॥ వత్సరం బెల్లఁ బర్యోప, వాసనియతిఁ, గడపి నతనికిఁ బుణ్యలో, కంబు లెల్ల
వాసభూములు మాసోప, వాసవృత్తి, యైన బ్రహ్మలోకంబు సౌ, ఖ్యంబు గలుగుఁ

ఆ॥ ఎంతనిష్ఠ గలిగె, నేనియు మాసంబు, లోనియంద యెక్కఁ, డైనదినము
లధిప యుపవసింప, నగుఁగాని మాసాధి, కోపవాసవృత్తి, పాప మండ్రి. 3027

గీ॥ మాతకును వేదమునకు ధర్మంబులకును, బరము లగుగురుశాస్త్రులా, భములు లేవు
తపము లే దుపవాసవ్ర, తంబుకంటె, నధిక మైనది యుండు, మహాత్మ్య మనఘ
గీ॥ పావనంబులలో నెల్ల, బ్రాహ్మణుండు, పరమపావన మను శ్రుతి, పౌరవేంద్ర
యట్లు గావున భూదేవ, తార్చనంబు, భక్తిసంభృతముగ నడ, పంగ వలయు.

చ॥ అవశేషనిష్ఠఁ జేసి సుర, లాపిమునుల్ మహితానుభావు లై
రనఘ సహస్రవర్ష సమ, నంతరకల్పిత మైనయేకభు
క్తనియమతంత్రిమున్ నడపి, గాధితనూజుఁడు బ్రాహ్మణత్వముం
గనియె మహోపవాసములఁ, గానిఫలంబులు లేవు భూవరా. 3030

క॥ కావున నుపవాసవ్రత, సేవనము శ్రేయమునకుఁ, జిత్తంబునకుం
బావన మైహికమహిమయు, జీవనిలయసుఖము నివ్వి, ధిన్ సమకూరున్.

క॥ పర మగునివ్రితమున కం, గిరసుఁడు దర్భకుఁడు దత్స, మీతవిభమునన్
నప లెవ్వరు దర్భళ్ళ లగు, దుర వారిం బొరయ వేమి, దుఃఖములు నృపా.

క. ఈతండెర్రింబు పటించినఁ, బ్రీతి వినిఁ బాయు బహు చిరితములు దివ్య
జ్ఞాతులభావ. లెటిఁంగెదు, వాతెలి వగు నపరభవము నందు నగులకున్. 8083

భారతము, ఆను. ఆ 4 పద్య 148 159.

క. ఇనుసూఁటి భానునాసర;మున భుజియించిఁ నసుండఁ మునుఁగును నరకం
బున వనిఁజాసనకల్పము, దనుకను నొకపూటయైనఁ దనరుసుఖంబుల్. 8084

గీ. పర్వసంక్రమణవ్యతిపాతభాను, వాసరంబుల రాతిరి వలదు భోజ
నంబుఁ గావింపఁ బిసిన నయఁడు ఘోర,నిరయమూలనుండు మగుడంగ చెప్పఁజేక
శేషధర్మము, ఆ శ్వ.

—వివిధవ్రతములు.—

పీ. ఇనుఁడ్రొద్దు గుఱుచుచు నెడనెడఁ గుఱుపక,యుండు నాతండు సదోపవాసి
ఱుకాలమున నాత్మసతియంద రతి సల్పు,భవ్యశీలుఁడు సదాబ్రహ్మచారి
దేవపిత్రతిథిభూజావిధులం దిడి, మతి నంజుపురుషుఁ డమాంసభోజి
దనయట్లు పంక్తిచారుచు భుజింప భుజించు, నంచితాత్ముఁడు విపుసాశనుండు.

గీ. భృత్యభగ్నంబు గుడిచిన పిదపఁ గుడుచు,నాతఁ డమ్మతాశి దివసంబునందునిదుర
లోనిపుణ్యుఁ డస్వప్నుఁడిపాపాలము లసు మ,హోధికవ్రతములు జేసి భాగ్యములు.

భారతము, శాంతి. ఆ 4 పద్య 866; 867.

—బుషిశుశ్రూష.—

పీ. స్నానంబు గావించి చనుదెంచునంతలో, జపవేదిఁ దగురీతిఁ జక్కఁజేయు
జపనిష్ఠ యొనరించి చాలించునంతలోఁ, జక్కఁగా దేవపూజకు నమర్చు
దేవపూజ యొనర్చి తిలకించునంతలో, నద్రసాపూర్ణభోజనము పెట్టు
భోజనంబై కరంబులు గడ్గునంతలోఁ, బర్ణాజినములచేఁ బాన్పొనర్చుఁ
తే. బాన్పువైఁ జేరునంతలో బడలిరని మ,నంబునఁ దలంచి శాలప్యంతములు విసరి
తొడలపైనంఘ్రులుంచియొత్తుచునేక,సేవ లొనరించుఁ దపసిక చ్చిగుతుఁబోఁడి

ఉత్తరరామాయణము, ఆ 1 ప 81.

—ఆచార్యసేవ.—

పీ నిర్వాణరాజధానికి నేఁగువారికిఁ, జక్కనితోవ యాచార్యసేవ
విరజానదీసముత్తరణంబునకు మనో,జపమైనసావ యాచార్యసేవ
త్రిజగజ్జనులకు సతీపతివ్యాప్తమై, చాగినప్రాప యాచార్యసేవ
అజ్ఞావహతులను విజ్ఞానులనుఁజేయు, సంజీవితీవ యాచార్యసేవ

తే. యగ్రపీయించిపచారల ♦ కర్థినిచ్చు; విష్ణుసాలోక్యసారూప్య ♦ విభవదివ్య
భోగసామ్రాజ్యవైభవా♦భోగమహిమ; శాశ్వతంబైనదేవ యగా♦చార్యసేవ.
తే. అనిశ మాచార్యసేవ గ♦ల్గినజనులకు, జీవభూజీవతీర్థసం♦సేవ లేల
అనిశ మాచార్యసేవగ♦ల్గని జనులకు, జీవభూజీవతీర్థసం♦సేవ లేల. 8038

వైజయంతీవిలాసము, ఆ 2 ప 112. 118.

—♦ దేవపిత్ర్యసమారాధనము. —

క. నృపవర పూర్వాహ్ణంబును, నపరాహ్ణము దేవపిత్ర్యస♦మారాధన వి
ధ్యుపయిష్టకాలములు మ,ధ్యపుసమయము మానుపార్వ♦ణార్హం బయవిన్.
సీ. నరవాథ కాలహీ♦నంబును వశుచి సం,స్పృష్టంబుఁ బతిభుక్త♦శేషమును స
మంత్రికంబును వీత♦తంత్రంబుఁ గీటకే,శపరిమృష్టంబు రా♦క్షసులు గొండు
మానసీయదర్వ్య♦మేనియు సురపిత్ర,కర్మల దురాత్మకు♦లైనవారు
గుడిచిన నట్ల య♦క్కడపులఁ జొనుపక, మత్తుని జడుని సు♦స్మర్తుఁ బతితుఁ
గీ. గ్లీబుఁ గుష్ఠి దేవలకుఁ జి♦కిత్సకునిని, వీతనియము నపస్మారి♦శ్వతి రాజ
యక్ష్మయుతుని నర్తకుని గా♦యకుని సోమ,విక్రయునివేదవిక్రయ♦నిడువవలయు
ఆ. పడ్డి కిచ్చికుడుము♦వాఁడు సనగ్నియుఁ, బ్రాణివిక్రయమున♦ బ్రబుద్ధుఁడు
దైవపిత్ర్యములకుఁ♦ దగరు సంధ్యోపాస,నములు లేనివారు♦ నరవరేణ్య. 8042

భారతము, అను ఆ 2 పద్య 54-57.

—♦ ధూపదీపనైవేద్యాదులు. ♦—

గీ. సల్లకీజాతనిర్యాస♦మెల్లదేవ,తలకు మే లంతకంటె గు♦గ్గిలము లెస్స
యగలు గంధర్వయక్షోర♦గాదులకుఁ బ్రి,యంబు ధూపదానము నెడ♦నధిపవర్య.
గీ. తగినయట్టిధూపము దేవ♦తలకునిచ్చి, పరమపుష్టియు నాయుపుఁ♦ బడయుఁ గర్త
యక్షగంధర్వపన్న గ♦రాక్షసులును, ధూపమున మెచ్చి కోర్కె లి♦త్తురు తుమార.
ఆ. దైవతార్చ లఘుడు♦ తామసభూత ర,క్షోముఖంబు లైన♦ కుత్సితంపు
జాతు లెల్ల దీప♦సన్నిధి నడఁగున,ట్లగుట దీపదాన♦మధిక ఫలము.
గీ. అలసేయి ముఖ్యము మహి♦పాదిమేమ,జనితఘృతములుఁ దైలంబు♦ మనుజనాథ
మధ్యమము లగు మేదోస్థి♦మాంసరసము,లరయ నింద్యములు దీప♦మర్పణమున.
క. దేవతలకు నగ్నిపుసం,భావన నుపహార మిచ్చి♦ పదపడి కుడువం
గా వలయు నట్లు సేయని, ధీవిరహితుఁ డసుర యగుట♦ దెల్లం బధిపా.
క. తనయింటఁ గలుగునన్నము, మును దేవతలకు నివేద్య♦ముగఁ జేసి ప్రణా
మనియమసహితసమర్పణ,మునఁ గృతకృత్యుఁడుగ వలయుఁ♦ బురుషుం డవధా.

క. తిలపిష్టము దధిదుగ్ధ,బులు మతీయమును ధూపములును ♦ బుణ్యపరిమళం
బులుగపదార్థములు విబు,ధులకుం బ్రియ మొసఁగు బలిపి♦ధులఁ గుమముఖ్యా.
భారతము, ఆను. ఆ 4 ప 12.

—♦ ఉపహారాదులు. ♦—

క. ఉపహారసమర్పకుఁ డగు, సుపురోహృద్దైవతములు ♦ శుభములఁ గూర్చున్
నృపవర తత్కర్మరహితుఁ, గృప లేక నితాంతవిఫల♦కృత్యం జేయున్.
ఆ. రక్తమాంససహిత♦భక్తపిండముల నుల్లసితలోహితాక్ష♦లాజములను 3050
సురను బలి యొసర్పఁ ♦ దురగయజ్ఞాసుర, పరిముఖభూతములు కు♦క్షంబు లాసఁగు
క. సౌమ్యాసౌమ్యబలులు విను, సౌమ్యాసౌమ్యపరికార♦జనకృత్యంబుల్ 3051
సౌమ్యస్వపోత్తమ యజ్ఞ్యా, కామ్యముఁ దత్తత్పరిపూజ్య♦కరణిం జేయున్.
భారతము, ఆను. ఆ 4 పద్య 5-7.

—♦ యజ్ఞము. ♦—

ఆ. శ్రద్ధ వలయు మిథ్య♦చనదు వేదంబులఁ, జరిభవింపఁ దగదు ♦ భవ్యయజ్ఞ
కర్త కెపుడు నదియుఁ♦గాక దక్షిణలు మం,త్రార్థపోషకంబు♦లందు రధిప.
క. ఈగతి మొదలింగి చేసిన, యాగము సోమాప్తుఁ జేయు ♦ నప్పురుషునిఁ ద
ద్యోగ మొనర్చ మహాసుఖ,మొగము సోమాధిరాజ్య♦యుక్తము శ్రుతులన్.
భారతము, శాంతి. ఆ 2 ప 345, 346.

చ. పగలును రేయుఁ గుడ్చి జల♦పానము లోనుగఁ గుడ్చునప్డ తు
ప్పిగ నొనరించి మర్త్యుఁ డొక♦టిన్ నడుమన్ మతిరొప్పు నట్టి కే
మిగతిని బాపమున్ బొరయ♦మిగ దలకొల్పుచు హోమకార్యమున్
దగుమెయిఁ జేయుచున్న విను♦ తంగెటిజున్నగు నూర్ధ్వలోకముల్. 3055

సీ. విను మింతి ద్రైవికం♦బును లౌకికంబును, నన రెండుదెఱఁగులు ♦ యజ్ఞవిధులు
వర్ణత్రయాగ్న్యర్జన♦వర్ధనాంచితధన,ధాన్యముల్ గొని జేవ♦తలకుఁ దృప్తి
యగునట్లుగా బుత్విం♦గర్చనఁ జొప్పఁగాఁ, గావించునది వైది♦కంబు దేవ
తలకు మహోత్సవం♦బులు సేయుటయు చేత,వాద్యస్తుత్తము లన♦వద్యములుగ

ఆ. సంఘటించుటయును ♦ సద్గంధమాల్యధూ,పప్రదీపభోజ్య♦భక్ష్యములు స
మాదరంబుతోఁ ని♦వేదించుటయు లౌకి,కంబు రెండు నమర♦గణహితములు.

గీ. ధర్మములు దానములునుస♦ద్వ్రీతచయుంబు, సద్భక్తములు గావు వీనుముయజ్ఞమునకరయ
యజ్ఞకర్త లోకోత్తముం♦డతని కిచ్చుటనిచ్చఁ గొను టధికపుణ్యములు సెలువ.
భారతము, ఆను. ఆ 5 పద్య 198, 199.

క. తీకయాగసుసప భూద్రుని, ధన మడిగి యొనర్చెనేని ♦ తత్క్షణమాతం
ద్రునిఁ జేరు నట్టియాగము, చనఁజేసినయతఁడు చచ్చి ♦ చండాలుఁ డగున్.

క. యాగార్థ మడిగినర్థము, యాగమునఁకుఁ జెట్టువలయు ♦ నడియాటయై తా
భోగార్థముగాఁ దాఁచిన, యాగమబాహ్యుండు కాకి ♦యై జన్మించున్. 3059

విజ్ఞానేశ్వరము, ఆచా. ప 86-87.

సీ. అమృతోపమాన్నంబు ♦ లైనయన్నంబులు, కడిమాడసేయంగఁ ♦ గుడుచువారు
బహుఫలధాన్యసం ♦ పదలసొంపు వహించి, పేదర్మికిని జొమ్మ ♦ పెట్టునారు
నవరత్నభూషణాం ♦ బరసుగర్విత మించి, ప్రీతిఁ బొర్లిడొకవచ్చె ♦ పెట్టువాతు
—♦ దైవపౌరుషంబుల తెఱఁగు. ♦—

క. వినుపురుషుఁడు గావింపని, పనులకు దైవ మది యెట్లు♦ఫల మొసరించున్
జనములు గార్యము నడపఁగ, ననుకూలత నిచ్చుఁ గాక ♦ యయ్యెఫలముల్.

గీ. పౌరుషమ్మ్ము దైవంబుతో♦డ్వాటు లేక, ఫలము బొందంగ నేరదు♦పార్థివేంద్ర
విత్తు సహకారి గా కున్న ♦ రిత్తనేల, వంధ్య మగుఁ గాక తా ఫల♦వంత మగునె.

గీ. మేలు రెండులోకంబుల ♦ మేల తెచ్చుఁ, గీడు సేసినఁ దప్పదు ♦ కీడయగుట
గాన పురుషవర్తనమున ♦ కానుకూల్యశీల మగు దైవ మది ఫల♦సిద్ధిఁ జేయు.

సీ. తాపసవేషంబు♦ధరియించె రాముఁడు, బంధుపాల్పడ్డఁ♦డై ♦ బలి యడంగె
వనవాసగతుఁ డైరి ♦ వగఁ బాండుతనయులు, యాదవు లన్యోన్య♦హతులఁజనిరి
భూరిదుర్భళనొంది ♦ కుందె నైషధనాజు, శరతల్పగతుఁడయ్యె ♦ శాంతనవుఁడు
వామనరూపంబు ♦ వాసుదేవుఁడు దాల్చె, దశకంతుఁ డర్జునో♦ద్ధతికి నోడిగె

గీ. సర్వమును దైవవశమున♦జరుగు జగము, గానరేక తాఁ గర్త♦గాఁ దలంచు
మూఢచిత్తుఁడు సుజ్ఞాన♦మూర్తియైన, పురుషుఁ డిన్నియు నెటిఁగి సు♦స్థిరతనుండు.

పంచతంత్రము, నా. రా. సంధి. ప 254.

చ. గగనమునన్ జరించు పతత్రంబు లగాధసముద్రవాటిలో
దగ విహరించుమీలు వలతండములంబడి చచ్చు నవ్విధిన్
దెగిచన స్థానశక్తి గలదే వల దేర్వడఁ జింత దీనికై
తెగునెడ కెంతదవ్వయినఁదెచ్చుఁగదా విధి జోహధారులన్. 3519

పంచతంత్రము, వేంక. ఆ 2.

గీ. దైవమునకంటె మనుజయత్నంబె మిగుల, నధిక మటువలె గాకున్న నఖిలషించి
దర్వకగురుండు మూడవతారములను, వెలసి మానవుఁడై పుట్టి వేడ్కఁ బడునె.

క. తానె స్వతంత్రుండైనను, మానవుఁ డిల చేలఁజచ్చు మసలక దైవా
ధీనము మృత్యువుపాణము, పోవసాధ్యంబెకాల పూర్ణంబైనన్.

సీ. ఐశ్వర్యములు పెక్కులనుభవింపఁగఁగోరు, బ్రహ్మకల్పంబులుబ్రతుకఁగోరు
సర్వసర్వంసహాస్థలము లేలఁగఁగోరు, చంచలాత్ముల సంతసించఁగోరు
గుణుతుమీఱిధనంబుఁ గూడఁబెట్టఁగఁగోరు, కడు బుత్రపౌత్రులఁగనఁగోరు
కడలేనిగృహములు గట్టింపఁగాఁగోరు, గురుసరస్సాన్నంబు గుడువఁగోరు

ఆ. కట్టఁగోరు మేలుగడితంపుఁగోకలు, నలఁదఁగోరు మంచికలవడములు
తాను దలఁచినట్లు దైవంబు సేయునే, మనుజయత్న మేడమంతు కెక్కు.

క. తానతి విద్యామాన్యుఁడఁ, దానె సమర్థుండఁ బెక్కుధనధాన్యంబుల్
తానెగణించితి ననుకొను, మానవుఁ డఖిలంబునకును మాధవుఁ డుండక.

క. తనపదములు తనకరములు, తనమోహము తనమనంబు తనదైమ్ముండక్
తన కింపగు పను లొనరుప, దనకును శక్యములు గావు దైవకృతంబుల్.

యాజ్ఞవల్క్యచరిత్రము, ఆ ఏ.

—♦ గ్రహచారము. ♦—

గీ. వాతి విను గ్రహచారంబు హేతువులుగ, నశుభములు శుభములు నరుఁడాచరించు
గ్రహము సేయించుచేతాన కాకచేత, కొడయుఁడటుగానఫలములు గుడువవలయు

భారతము, అను. ఆ ర పద్య 128.

—♦ మనోవాక్కాయకర్మలు. ♦—

సీ. మానిని త్రివిధముల్ మానసవాచిక, కాయికంబులఁ బాతకంబు లందుఁ
బరధనాపేక్షణ పాపానుమోదధర్మద్వేషముఖములు మానసంబు
లసృతదారుణభాషణాదులు వాచిక, ములు వధంబును బంధమును నభక్ష్య
భక్షణంబును నన్య భార్యారతము మద్య, పానంబు మొదలై పాపకృతులు

గీ. గాయికంబులు విను మధికం బపేయ,పాన మని దుష్కృతంబుల♦లోన నెల్ల
భానమున నిందతో వచ్చు♦బ్రాణగొడ్డములును జేటులు నరకాబ్ధి♦మునుఁగుటలును

భారతము, ఆను. ఆ 5 పద్య 174.

—♦ పరోపకారము. ♦—

సీ. అనుకేంద్రిసంరక్ష♦ణార్థమై యొసఁగఁడే, యలయక నోలెమ్మో♦వాదధీచి
ప్రాణంబు లీఁడె త♦ప్పక భోగిసుతున్కై, యూహించిజీమూత♦వాహనుండు
సర్పింపఁడే కృతి♦మాండజస్నిగ్ధుఁడై, చిక్కి మాంసం బెల్ల ♦ శిబివిభుండు
తనువ్రఁ ద్రిలోకముల్ ♦ ధారగాఁ జేయండె, బలివామనుండైన ♦ బల్లిదునకు
గీ. నోపి సత్కీర్తికొఱకుఁ బ♦రోపకార,పరుల కొదవింపరానిదు♦మ్కారము గలదె
తనువుపనియెంత ధరయెంత♦తనయుఁ డెంత,ఐపవరుకోర్కి గావింప♦నిపుల తేజ.

సుదక్షిణాపరిణయము, ఆ 2 పద్య 62.

మ. చెవికిం గుండల మొప్పగాము శ్రుతమే ♦ చేదమ్మికిన్ గంకణం
బు విభూషాహ్యముగాదు దానమె మహిన్ ♦బుణ్యాత్మునే మేనికిన్
బ్రివిలేపంబులుగావు సొమ్ము లుపకా♦రప్రాప్తియేనిక్రమా
లవితేంద్రాతిథివైభవాసురభిము♦ల్లా నీతివాచస్పతీ.

మ. జలజాతంబులు వేఁడెనే రవివికా♦సంబొందఁగాఁజేయుఁ గ
ల్వలు ప్రార్థించెనె చందమామయనువే♦లంబొప్పరంజించు లో
కులు లంచంబిడిరే తటిన్ జలము మే♦ఘుండిచ్చుఁ బుణ్యాత్మకుల్
దలఁపన్ విశ్వహితక్రముల్ సురభిము♦ల్లా నీతివాచస్పతీ.

మ. తనయర్థంబు త్యజించికూర్తురు పదా♦ర్థం బుత్తముల్ మధ్యముల్
తనయర్థం బఱికుండఁ గూర్తురు పదా♦ర్థంబుల్ పరార్థంబు స్వా
ర్థమునై ప్రాంతురు మర్త్యరాక్షసులు వ్య♦ర్థంబర్థి యనార్యులుల్
సమయంజేయమనుష్యులే సురభిమ♦ల్లా నీతివాచస్పతీ. 8580

భర్తృహరిసుభాషితము, ఎ॥ కా॥ ప 62-64.

—♦ స్థానబలము. ♦—

క. నెలవులుదప్పినఘిగులవ్, బలుచన నఖదంతకేశ♦మానవులపనుల్
తలపోసి బుద్ధిమంతులు, దొలఁగరు తమతావు లెంత♦దుర్ధశ లైనన్.

. తనయిన్నచోటనుండఁగ, ననుకూలతఁగార్యసిద్ధులగుఁ దగినక్రియన్
వినుమేఁకపాదుగుచన్నుల, జనితంబగుపాలు గళము♦చన్నులఁ గలదే.

పంచతంత్రము, నారా. సుహృ. ప 188, 189.

—♦ ఆశ. ♦—

క. ఆశయు యింద్రియజయము వి,నాశముఁ బొందించుఁ గావు♦నం దొఱఁగెద నే
వాశను సౌఖ్యము నిచ్చు ని,రాశయ యని పలికి యట్టి♦ద్దై నిదించెన్.

భారతము, శాంతి ఆ 4 పద్య 19.

చ. విసికితి దుర్గదుర్విషయ ♦ విభ్రమయుక్తిఁ గులాభిమానమున్
బసచెడ నేవఁ జేసితి వి♦పన్నుఁడనై పరగేహసీమ వా
యసమువలెన్ భుజించితిఁ బ్ర♦యత్నము నిష్ఫలమై నశించె సం
తసపడ వుగ్రకర్మపిశు♦నత్వముఁ జూపెద వాశ యేటికిన్.

చ. నిధియనుశేంక భూతలము ♦ నిచ్చలుఁ ద్రవ్వితి నావచే మహో
దధిఁ దరియించితిన్ శిఖరి♦ధాతువులూఁదితి గాజుఁ గొల్చితిన్
వ్యధఁగొని ఘోరమంత్రజప♦మర్థి నొనర్చితి గవ్యమైన నే
విధమునఁ బొందనైతిఁ గద♦వే ముదమందఁగఁ దే దురాశలో.

చ. పలువలు పల్కఁ-మాట లొక♦భంగి సహించితి బావ్వహారి లో
పలనె హరించి శూన్యమగు♦భావమునన్ వెడనవ్వు నవ్వితిన్
బొలుపటి విత్తజాడ్యహత♦బుద్ధుల కంజలిఁ జేసితిం గటా
తలఁకక యింక నేపనికిఁ♦దార్చెదు నన్ను దురాశ నీవిటుక్.

3536

భర్తృహరిసుభాషితము, వీ॥ ల॥ తృష్ణా పద్య 2-4.

—♦ మాయాప్రభావము. ♦—

సీ. ఉన్నది లేదని ♦ యూహింపఁగా నేర్చు, లేనిది కలదన♦లెస్స నేర్చు
నజడంబు జడమని♦యూగడింపఁగ నేర్చు, జడ మజడంబని♦చాట నేర్చు
సుఖము దుఃఖంబుగాఁ♦జూపి చెప్పఁగ నేర్చు, దుఃఖంబు సుఖ మున♦దొలుత నేర్చు
నిది యది గాదని ♦ యింపుగా నన నేర్చు, నిది యిది గాదని ♦ యనఁగ నేర్చుఁ
తే. బిదపఁ గలదియుఁ గలదులే♦నిదియు లేదు, కడగియజడంబెయజడము♦జడనుజడమ
సుఖమె సుఖముతలంపన♦సుఖమసుఖము, నిదియిది యాదియని♦యూడ నేర్చు

సీతారామాంజనేయసంవాదము, ఆ శే ప 81.

—♦ వేదాంతము. ♦—

సీ. తనువనుకాసలో♦ బావలంబైయుండు, నరయ నహంకార♦మనుగృహంబు
పగర నామ్నగములో♦పల నాల్గు శునకముల్, కరణంబు లన వాని♦గట్టిద్ద?
గొలుసుసుసు బాన♦గురియించి బిగఁబట్టి, వాయునిరోధంబు♦వలకులోను
జేసి జ్ఞానమును సు♦స్థిరదృష్టిఁగీలించి, సరగసోహంభావ♦శరముట్టి
గీ. కలితసద్ధైర్యసుకార్ముకంబు దొడిగి, వేడ్క హృదయవివేకంబు♦వేఁటకాఁడు
నవసనరిగోలవేసి జ్ఞా♦నాగ్నిపండు, భక్తి భక్షింప బోయకు♦పరిభువు నేర్పె.?

ప్రభులింగలీల, పి| బస|, ఆ 4.

—♦ వైరాగ్యము. ♦—

సీ. అనఘుకుహూగుణం♦బునకు బెట్టనికోట, యీషణత్రయమున ♦ కెదురుఁజొక్క
చింతామహోంబురా♦శికిని జొల్లెకట్టు, రాగంబునకుఁ జేర♦రానిచేటు
బలవదంతర్విరో♦ధులకును వేర్వత్తు, శ్రేయోవధూటిక ♦ జీపగట్టి
చిత్తసైర్మల్యసం♦స్థితికిని విడిచుట్టు, ప్రహ్లాదమునకునుఁ ♦ బట్టుగొమ్మ
గీ. మారుగుణరత్నములకు వి♦దూరభూమి, శమదమాదికములకును ♦ సంశ్రేయంబు
ధైర్యరసమున కెడదవ్వు ♦ హైన్యమునకు, నపరిజేశంబు వైరాగ్య♦మరసిచూడ.

విపరినారాయణచరిత్రము, ఆ 1 పద్య 84.

—♦ అద్వైతమతము. ♦—

క. సత్యము సత్యము సత్యము, నిత్యము యద్వైతమతము♦నిరుపమసుఖరా
హిత్యము మోక్షశిక్షా,హిత్యము మీరెల్లసంది♦యింపకుఁ డీకన్.

శంకరవిజయము, ఆ 2.

—♦ ఆత్మబుద్ధి. ♦—

గీ. ఆత్మబుద్ధి సుఖం బిచ్చు♦నంతకన్న, గురువుసెప్పినసద్బుద్ధి♦పరులబుద్ధి
కొదవ దెచ్చును స్త్రీబుద్ధి♦కులముఁజెఱుచుఁ, గాన వాబుద్ధివిని సిరుల్♦గనుమునీవు

దశావతారచరిత్రము, ఆ 4.

—♦ ఆత్మశక్తి. ♦—

క. చెడు నాత్మశక్తి యొఱుఁగక, కడు గర్వముతోడఁ గడిఁది ♦ కార్యము చేయన్
దొడరి యవిచారమూఢుం, డడవిన్ గూపమునఁ బడిసి♦యాంధుఁడువోలెన్.

• వినుశక్యమైనకార్యము, చనుఁజేయుసశక్యమైనఁ ♦ జనునే చేయన్
వసనిధిపై శకటంబును, నొవరంగా మిట్టనేల♦నోడయుఁ జనునే. 3543

పంచతంత్రము, దూ॥ నారా.

—♦ ఎఱుక. ♦—

సీ. రాజేంద్ర వినుమనఁ♦పాణంబు లాత్మగా, దిన్నిటి నెఱిఁగెడి♦యొఱుకయాత్మ
పుత్త్రమిత్రకళత్ర♦భూమ్యాదు లాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి♦యెఱుక యాత్మ
తాపత్రయంబులు ♦ తలఁపులు నాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి♦యెఱుక యాత్మ
యష్టాంగయోగాది♦నిష్ఠలు నాత్మగా,దిన్నిటి నెఱిఁగెడి♦యెఱుక యాత్మ

ఆ. యట్టి యాత్మ నీవు♦యఖిలంబులును నీవు, నీవు నే నటన్న♦భావ మీవు
గాన నేఱు లేదు ♦ కైవల్యమదమార్గ, మేనటంచుఁ దలఁచు ♦ నెఱుక వీవు.

శ్రీరామస్తవరాజము, ఆ 3.

—♦ నియమము. ♦—

సీ. నియమంబు వాఙ్మనో♦నియమంబు శరీర,నియమంబు నింద్రియ♦నియమ మగుచు
నియమంబు గురుభక్తి♦నియమంబు సత్కర్మ,నియమంబు వాచార♦నియమమగుచు
నియమ మాత్మజ్ఞాన♦నియమంబు నధ్యాత్మ,నియమంబు సంతుష్టి♦నియమమగుచు
నియమంబు సద్గోష్ఠి♦నియమంబు దైవిక,నియమంబు వాత్త్రైక♦నియమమగుచు

గీ. నియమమతులితసద్భావ♦నియమమగుచు,నియమమసదృశమోక్షార్థ♦నియమమగుచు
నియమమనుపమచిద్ధ్యాన♦నియమమగుచు,నియమమాత్మానురాగస♦న్నియమమయ్యె.

విజ్ఞానపరికేపిక, ఆ 3.

సాముద్రికము

గీ. తిర్యగూర్ధ్వంబు గొలువంగ♦దేహమష్టి, యెవ్వనికి వేల్చ్లు నూఱును నెనిమిదియగు
మానమున వాఁడు ధరణిసా♦మ్రాజ్యపట్ట,బంధయోగ్యుఁడు భాగ్యవై♦భవముకలిమి

గీ. ముక్కుభుజములులోచనం♦బులునుజాను,హనువులునువైదీర్ఘంబు♦లగుట మేలు
మెడయూరుజంఘాయుగంబున♦ మేహనంబు,హ్రస్వములు గాఁగవలయుభో♦గ్యాన్వితునకు

గీ. నాభిరంధ్రంబు సప్తకం♦తస్వరములు, మూఁడు నత్యంతగంభీర♦ములుగవలయు
నంగుళీదేశజత్రిత్వ♦నంఘ్రిగుల్భ,పంచకము నూక్ష్మమైయుండు♦భాగ్యనిధికి.

గీ. కరములునుగుహ్యమునుగటి♦స్కంధములును,ఫాలమునుమోమునున్నతి♦వడయవలయుఁ
హస్తరేఖాద్భగంత జి♦హ్వోష్ఠతాలునఖిములు గెంపైన♦భవ్యఁడుతఁడు.

గీ. కటియు వక్షస్థలంబును♦నిటలతటము,విస్తృతము లెవ్వనికి వాఁడు♦విభుతఁగాఁ
బదము గోమల మయ్యును♦బాణికఠిన,మయ్యు సైశ్వర్య మొసఁగు మ♦హానుభ

గీ. తాల్చు నెవ్వఁడు భ్రూలతాం♦తరమునందు, వర్తులంబైన దక్షిణా♦వర్త రేఖ
యాతఁ డేకాతపత్రిమా♦నట్లుగాఁగ, ధరణిరాజ్యంబుఁ బాలించు♦ధన్యచరిత.

క. కమలోదరారుణములై, సమగుల్భములై మృదుత్వ♦సంయుక్తు లలై
విమలారుణనఖరములై, చెమరింపనియఁడుగులొసఁగు♦సిరి మనుజులకున్.

సీ. లింగంబు గృశమైన♦లెస్స మూత్రము దక్షి,ణావర్తనిస్స్నతం♦బైనమేలు
మధుగంధమైనను ♦ మత్స్యగంధంబైన, నింద్రియంబు శుభంబు♦నీనఁ జాలు
గంతనిర్హ్లాదంబు ♦ గొంచదుందుభిఘోష,గంభీరమగుట సౌ♦ఖ్యప్రదంబు
చక్షుఃకనీనిక♦సరఘూమధుచ్ఛాయఁ, బింగళంబై యిచ్చు♦మంగళంబు

గీ. హస్తమిరియించిపట్టిన♦యపుడు కదిసి, యంగుళులు రంధ్రహీనంబు♦లయ్యెనేని
నతనిఁ గల్యాణలక్షణా♦న్వితునిఁగాఁగఁ, జెప్పుసాముద్రికజ్ఞాన♦సిద్ధబుద్ధి.

కాశీఖండము, ఆ 4 ప 24-32.

—♦ స్వప్నఫలములు. ♦—

ఆ. స్వప్న మనఁగ సుప్త♦జనమునశ్చేష్ట,యదియుఁ గాంచునొగిన♦నాగతములఁ
గాన కలలు సూచ♦కము లగు భావిశు,భాశుభోదయముల♦కనుచుఁ జెప్పె.

భారతము, ఆను. ఆ 5 పద్య 154.

క. మనమున విషయేంద్రియముల, పనులూహించేసి కర్మ♦ఫలములచేతన్
దనివొందక నానావిధ,జనితములగుచున్నయదియ ♦ స్వప్నం బరయన్.

విజ్ఞానదీపిక, ఆ 2.

క. పాయసముం గలలో భూ,నాయక భోజనముసేయు♦నరులకు నంతే
శ్రేయస్కరమని స్వప్నాధ్యాయంబునఁ జెప్ప విందుఁ♦దద్దులచేతన్.

శకుంతలాపరిణయము, ఆ 1.

సీ. బుుక్షవానరముల♦నెక్కి పాడుచుఁ దాన, కాలునిదెసకేగఁ♦గంటి ననియుఁ
దనమూలమున బొగ్గు♦లును శిరోజంబులు,నుముకయు భక్షించు♦చుంటి ననియు
నగ్నుఁడై జైగ్నస♦న్నాస్యసి నవ్వుచు క్రోల, గంతులు వేయంగఁ♦గంటి ననియుఁ
దైల మాపాదమ♦స్తమునందు వడియంగ, మర్వివై నిద్రించు♦చుంటి ననియు

గీ. నతిభయంకరమూర్తులై♦యస్త్రశస్త్రధరులు, తాలఁగొని రువ్విరనియును ♦ నీలిచీర
కాంతబడిదక్షిణముపోవఁ♦గంటి ననియు, స్వప్నమునఁ గన్న వారికిఁజావుధ్రువము.

జైమినిభారతము, ఆ 8 పద్య 103.

—♦ మరణచిహ్నములు ♦—

సీ. పురుషు హిరణ్మయము♦నరుఁ డెవ్వఁ డుత్తరమునఁ గాంచు దక్షిణ♦ముఖత నుండ
నతనికి వగ్నతర్పి♦యమున మృత్యువు వచ్చు, రవిమండలంబుని♦ష్ప్రభము గాఁగఁ
గనిన రెండేఁడులఁ ♦ గౌముడిఁ దననీడఁ, దూఁటు సూచిన నొక్క♦ఱోఁటు నడి వి
వాళి యై యున్నమ♦ణ్మాసమాత్రంబునఁ, గర్ణముల్ గరములఁ ♦ గదియ వాసి
తే. కొనినయపుడు మోఁతఁ♦విన కున్న నెలనాళ్లఁ, గర్ణములును నాసి♦కయును బట్టి
గదల విక్పతవర్ణ♦కత పండ్లఁ గన్నులఁ, గలుగ నాఁడ మరణ♦మెలమిఁ నఁ్రు.

భారతము, అను. ఆ 3 పద్య 804.

సీ. భూవమండలమున న♦ర్ధంధతిఁ గనుశక్తి, గంటికిఁ గలుగంగఁ ♦ గానకున్న
ముక్కున వలపటఁ ♦ జెక్కవాసివయట్లు, దోఁచినఁ బూర్ణవఁ♦ద్రుండు మునిమఁ
ఱుచై కాన వచ్చిన ♦ నాయువు సంవత్సరంబుశఁ గడచను♦రాజముఖ్య
కాంతి వొల్లిటియట్లు♦గాక యంతకు నెక్కువ,చైనను గడుఁ జెడ్డ♦న్లు ప్రజ్ఞ
తే. క్రొత్త గాఁ జెద్దయైనను♦గొంచెమైన, నాలు నెలల మరణదశ♦యగుట గలుగు
నిందు మండలమున రవి♦యందు వడుమఁ, దెఱపి గాంచినఁ దెగు నేమి♦దివసములకుఁ.

క. విను గుడిలో నున్న సమయ,మున సురభిద్రవ్యములను♦బొల వల్చుట గ
ల్గిన నాఱుదివసములఁ గ,ల్గును మృత్యుసమాగమంబు ♦ గుణరత్ననిధీ.

గీ. ముక్కు వ్రాలుట కర్ణముల్ ♦ మ్రొగ్గఁబడుట, రదనవైవర్ణ్య మట్టివి♦రాగభావ
మంగమతికృష్ణ మగుబుల్ల♦ మడరఁ జెడుట, నూచకములు సద్యోమృత్యు♦గోచరతకు.

గీ. కారణము లేక దాపలి♦కనుద్రవించు, నెత్తి చక్కటిభూమంబు♦ నెగయునపుడ
మరణదశ యావహిల్లెడు♦మానవునకు, జనకనృప యివి బ్రహ్మ నె♦ప్పినవిధములు.

భారతము, శాంతి. ఆ 6 పద్య 126-129.

సీ. పలుకులు దోత్రిలు ♦ నెలుఁగు సన్నంబగు, నలత దేహంబున♦నగ్గలించుఁ
గంపించు సకలాంగ♦కములు నాఁకలిచెమ్ము, దాహంబుపొడమున♦త్వంబుపాలియుఁ
బరవశత్వం బంతఁ♦బాటిల్లుఁ జచ్చిన, వారితో భాషించు♦నోరలాల
దొరుగుఁ వివర్ణంబు♦దోఁచుఁ జేతులు కాళ్లు,మిగుల శైత్యములగు ♦ మీఁదుచూచు
గీ. ముక్కు గర్ణయుగంబును♦ముణిఁగివచ్చు,మర్మముల్ చించు-ట్టియాఁ♦మయము పెరిగి
ఱింపములచందముల విదా♦రింపుచుండు, మరణ మాసన్నమైనను♦మానవునకు. 8563

సీ. ధ్రువవసిష్ఠారుంధ♦తులఁ దనుచ్ఛాయయుఁ, గానని వాఁ డేఁటఁ♦లోనఁ గడచు
గిరణాన్వితాగ్నిని♦స్ఫురణాక్రఁ గను వాఁడు, మఱియుఁ నేకాదశ♦రూపములను

బనిలేనిపనిబక్క♦బలిసినభోసుకచిక్కినవాఁడు దెగు నెల♦కెనిమిదింట
వడుగుచొప్పునఁ బార్శ్ణి♦యైనవ్రేళ్లయినఖండితమైనవాఁ డేడు♦నెలలఁ దప్పఁ
గీ. గాకియైన గ్రిద్దైన ను♦లూక మైన,నెత్తిసోకినవాఁ డాఱు♦నెలలఁ గెడయు
స్నానమర్దనవేళల♦మేనిచర్మ,మదరువాఁ డైదునెలలకు♦నంతరించు.

క. తనసీడ వేఁబె యొకలా,గున నుండినవాఁడు నాల్గు♦నెలలకు నీల్గున్
శుచరహితమైనమెఱుపు జ,మునిదెసఁ గనువాఁడు నాఱు♦నెలలకు నీల్గున్.

క. తనబింబ మద్దమునఁ జూ,చినఁ దల లేకున్నవాఁడు ♦ చెల్లును రెప్పె
ల్లను తనతనువుగమరువల,చినపక్షములోవవాఁడు ♦ జీవముఁ దొఱఁగున్.

గీ. జలకమాడిననవయువ♦ములకు మించి, హృదయమధ్యంబుజివ్వని♦యుండెనేని
నీరుఁ గ్రోలినదాహంబు♦నిలువదేని, వాఁడు వేంచేయు సీరైదు♦వాసరముల.

క. మనుజులలోచనములలోఁ, దనరూపముఁ గావకున్నఁ ♦ దన వీనులలో
నను వేల్లువెట్టిచూచిన, ధ్వని వినఁబడకున్నవాఁడు ♦ తథయక పోతియున్.

జైమినిభారతము, ఆ 8 ప 98-103.

—♦ గ్రహములు. ♦—

సీ. నిద్రించుతటినొండె♦నెరయ మేల్కనియున్న,తటినొండెసురసము♦దయముఁగాంచి
బ్రమసినపలుకులు ♦ వలుకుమానవుఁ బొందు, నదియ దేవగ్రహ♦మని యొఱుంగు
నదిశయానుం డయ్యె♦వాసీసుఁ డయ్యెఁబి,తృశ్రేణిఁగని యున్మ♦దించెనేని
నది పితృగ్రహముభ్రాం♦తాత్మఁడైవరుఁడుగం,ధర్వులఁగనివగాం♦ధర్వునియుఁ
గీ. బరఁగుగ్రిహాముసోఁకదికాల♦పర్యయమునఁ, గదిరిభ్రిమియించెనేనియ♦క్షగ్రహంబు
వాతపైత్యాదివికృతుల♦వలన బుద్ధి,దప్పుటయునొక్క గ్రిహావైక్ల♦తంబ యండ్రు.

క. వినుఁ డొబ్బదియేండ్లగుదాఁ,కను మానవులకు గ్రిహోప♦ఘాతంబులు గ
ల్గు ననంతరంబ గ్రిహముల,పని వలవదు ముదిమి యొల్ల♦పనులకుఁ జాలున్.

క. నియతి గలిగి యింద్రియముల,జయించి శుచు లైనశాంతి ♦ సంపన్నులకున్
భయ మెసరింపఁగ లే వ,వ్యయపుణ్యగ్రహము లేయ♦వస్థలయందున్.

ఆ. ఆదిదేవుఁ డగుమ♦హాదేవుఁ డీఁదనె,వ్వానిమనసు భక్తి♦వైభవమున
నుల్లసిల్లు నతని♦నెల్లకార్యముల డ,గ్గఱివునూవె గ్రహవి♦కారకృతులు. 3572

భారతము, ఆర. ఆ 5 పద్య 253-257.

—♦ పక్షిశకునలక్షణములు. ♦—

సీ. మనుజుండు ఱక్షిక♦ర్చనఁ జేసియున్న చో, నొప్పగా నది చేర్చి♦యో ప్పనేని
కొజశాఖ డిగివచ్చి♦కూర్చున్న యామాని,వలపలదిక్కున♦నిలిచె నేని
మూత్రింబు విడిచిన ♦ ముదముతో శాంతపుదిక్కుననున్న యా♦దిశము విడిచి
యన్యదిక్కున కేగి ♦ యటులుబ్బి యూడిన, క్షితిజంబునకుఁ బ్రీద♦క్షీణము గాఁగ
గీ. వచ్చె నేనియు వర్ష ం బ♦వశ్యముగను, వచ్చు మతియును దలఁచిన♦వాంఛితంబు
లెల్లఁ జేకూయు నిది తథ్య♦మెంచి చూడ, కలితకీర్తిప్రకాశ వేం♦కటమహీశ.
గీ. ప్రశ్న మొనరించుచోటను ♦ బ్రేక్షకంబె, కంటిపై టాతిపై నీరు♦వెంట నిడిన
వానియండంబు లొగి బేసి♦యైనఁ జాల,వాన గలదని చెట్టఁడు♦పూని పలికె.
చ. పనివడి వానికై నరుఁడు ♦ ప్రశ్న మొనర్వఁగఁ బక్షియుండునో
చనునో యటంచు నున్నతరు♦శాఖను నిల్చిన వామభాగమం
దెనయఁగఁ జేష్టఁజేసినమ♦హీజము దాపటి కేఁగినం గనుం
గొనమతిగుడ్లనైన మతి♦కుంభిని చెట్టఁడు వాన లేదనెన్. 3573

చెట్టమతశాస్త్రము, ఆ 1 ప 68–75.

—♦ గోశకునలక్షణములు. ♦—

సీ. భక్తితో నాషాఢ♦బహుళనవమినాఁడు, మొదలింటి జామున♦ మొదవుగములఁ
నర్చించి రెండవ♦యామంబున నరుండు, తనకోర్కె ఫలియించు♦ననఁగ నపుడె
పొడియావైనను బలుమాపురముగల్గు, వృషభమైనను మంద♦ వెడలె నేని
వానలు గురియు న♦వ్వారిగాఁ గడు లెస్సఁ, బండు సస్యంబులు ♦ బహువిధముల
తే. మేదినీస్థలి నగ్గస♦మ్మృద్ధి గలుగు, నఖిలజనులకు నారోగ్య♦మతిశయిల్లు
వాంఛితార్థంబు లీడేరు♦వరుస మతియు,నృపుల కాహవ మనెఁ జాల♦రెట్టఁ డిలను
ఉ. ఆల గమి న్నరుండు తగ♦నర్చనఁ జేసినవేళ నెట్టనై
చాలఁగఁ గుంటిగ్రుడ్డియును ♦ జాపిరిబొందినబక్కయాత్మఖే
దాలసవృత్తి నెద్దయిన ♦ వావయినన్ గమిబాసి వచ్చినన్
గూలుఁ దెవుళ్లచేతఁ బ్రజ♦కుంభిని వానలు లేవు తన్మహీ
పాలుఁడు హానిఁ జెందు నసై ♦ బాగుగ చెట్టఁడు మేదినీస్థలిన్. 3573
గీ. వేడ్క నావుల నర్చించు♦వేళ నలుపు, నెఱుపు గల గొడ్డుటావు దా♦నెసఁగమంద
వెడలె నేనియుఁ గొద్దిగా♦వృష్టి గురియు, రచితసంస్కృతవేంకట♦రాజచంద్ర.

చెట్టమతశాస్త్రము, ఆ 1 ప 65–67.

—♦ వృక్షపుష్పఫలలక్షణములు. ♦—

గీ. అడవితంగెడు రేలయు♦నను కుసుమ,పూచెసేనియు మద మగు భూమిప్రజకు
నలిని బూచినద్విజులయ♦త్వలమపూయ,క్షత్రియులకంద్రుజయమువేం♦కటనరేంద్ర
గీ. జమ్మి చంద్రుఁ గాచినఁ ♦ జాలపంట,గలుగు వేములు లెస్సగాఁ♦గాచెసేని
రోగములు లేవు ప్రజలకు♦భోగ మమరు, మిహిరసంకాశ వేంకట♦మేదినీశ.

సీ. కమగొన మోదుగు ♦ కాయలో గింజలు, గట్టిగా మూడు జూ♦పట్టెసేనిఁ
గ్రమముగా నార్ద్రాది♦ కార్తులు పదునాల్గు, నన్నియు వర్షించు♦నదియె గాక
మొదటిగింజయయున్న♦మొదటికార్తులయందు, నడిమిగింజయయున్న♦ననువుమీఱి
నడిమికార్తులయందుఁ♦ గడగింజ యుండినఁ, గడకార్తులందును♦గలుగు వాన
తే. అందు నేగింజ కడుకొంచె♦మయ్యె నేని, తబకయై యుండె నేని త♦త్కార్తులందు
నల్పవర్షంబు గురియునం♦డార్యజనులు, కాంతినిర్జితచంద్ర వేం♦కటవరేంద్ర.

సీ. మట్టి యొద్దికయు నిప్ప♦ మారేడు నేరేడు, మెంతి గోధుమలును♦ వినుము యవలు
కవివియు నడవిలోఁ♦ గలచెట్లు గాచిన, కట్టఁ డల్ప మనెను♦ బృథివిఁ బంట
కొడిసె బూచిన రుఁ♦బొడము భూజనులకు, కడిమి గాచిన వాఁ♦కడకు యగును
జడి గాచిన భీతి♦ సిద్ధించు నాగకే,సరులు గాచిన వాంతి♦ సంభవించు
బిళ్లు గాచిన నగ్ని♦భీతి సంధిల్లును, వెలగ గాచిన గాలి♦ గలిగియుండు
బుడమలు గాచిన♦ భూమిపాలకులకు, దళవాయులకును ప్ర♦ధానులకును
తే. దళములకుఁ జాల సస్యోత్థ♦ కలహ మెుదవు, నేచి బొద్దుగ దిరిసెన♦ పూచె నేని
పంట లల్పంబు లనియెను♦ బ్రాజ్ఞుఁ డగుచు, నేర్పుమీఱఁగ రెట్టకం♦దర్పఁడిలను.

రెట్టసుతశాస్త్రము. ఆ 1 ప 59–64.

—♦ మేఘవిషయము. ♦—

క. తరులవలె మేఘ మున్నను, విరివిగఁ దళు కెచ్చి తెల్ల♦విధముగ నున్నన్
ధరవర్ష ప్రదమగునని, గురుతరముగఁ బల్కి నయ్య♦ క్రూరవిదారా.

వి. మతియు మేఘము జూడ♦ మంచంబువలె కుంభి, కుంభంబురీతి సిం♦గంబుకరణి
చామరంబులతీరు♦ చంద్రబింబముసారు, గోప్రరంబులువెండి♦కొండలగతి
కొలనులు చెఱువులు♦ గొదుగులు మకరముల్, జేవవిమానముల్♦ పీటుగాను
శృంగారవనములు♦ చెలువమౌ కత్తుల, విభము శంఖచయంబు♦ వృషభములుగఁ
ఆ. గడిమి రాకుసాళి♦గతిఁ గానుపించిన, వర్షమునకు హేతు♦ వగుచునుండు
గానఁ దెలియవచ్చు మిటులఁ♦ గడుఁ బ్రీతిననిపల్కి, సుఖమొసంగు మయ్య♦ నబ్బరాయ.

సీ. అతిఘనమేఘంబునం ♦ దల్పమౌవానయు, మేఘంబు గిరులందు ♦ మేయుచున్న
మెఱుపు గాన్పించిన ♦ ధరను వాయువ్యమం, దీశాన్యమండున ♦ దిటవుగాఁ బ్ర
మెఱుపుతోఁ గూడియు ♦ మతిభానుఁ డుండంగఁ, బూర్వపశ్చిమదిశల్ ♦ పూర్తిమాటి
మెఱుపు గలిగి హోమ ♦ మేఘంబు గానున్నఁ, దటుతక్కుగతిమబ్బ ♦ పరగవానిఁ

ఆ. గాంచ దానిపైనఁ ♦ గాంచనవర్ణమై, మేఘ మున్న వర్ష ♦ శ్లాఘనీయ
మైన హేతువనుచు ♦ వైనంబుగాఁ బల్కె, సుఖ మొసంగు సయ్య ♦ సుబ్బరాయ.

రెట్టమతశాస్త్రము. ఆ 5 ప 39–41.

—♦ ఉఱుముపిషయము ♦—

ఆ. బండి శాప విధము ♦ దండి పందులు రొప్పు, కరణి ఘంటరథము ♦ ఖరములధ్వని
గాను నుటిమెనేని ♦ వాన శూన్యంబని, పలికె గురువరుండు ♦ పవనభక్ష. 3582

రెట్టమతశాస్త్రము. ఆ 5 ప 42.

—♦ మెఱుముపిషయము ♦—

సీ. వన్నెపరిత్యక్తమై ♦ వడిమీఱి మెఱిసిన, వాయువు ప్రబలును ♦ వాన రొసఁగ
నెఱుపుగా మెఱువంగ ♦ వర్షంబు ధనరాశు, కలహాము లొనఁగూడు ♦ గలవుమిగుల
విరువున వారుదరి ♦ వరుసఁగాఁ దోచిన, వర్షంబు మించునీ ♦ వసుధలోన
దిరిసెన ములకపూ ♦ తెఱఁగున రాకేందు, విధము మెల్వఁగ వాన ♦ విస్తరించు

ఆ. పొంగుతవుడు భసిత ♦ పోలిక మెఱిసిన, వెనుకఁ జిక్కి వర్ష ♦ మనువుపడును
యిట్లు దెలియుఁ డనుచు ♦ నిలలోనవినఁబల్కె, జూడు మయ్యకరుణ ♦ సుబ్బరాయ.

—♦ విత్తనములుచల్లుట ♦—

గీ. హస్త మృగశీర్ష మఖలయం ♦ దార్ధనిష్ఠ, రేవతీ తార నుత్తరా ♦ త్రితయమునను
ధరణివిత్తిన ధాన్యముల్ ♦ తగ ఫలించు, నిశ్చయం బిది వేంకట ♦ నృపవరేణ్య.

గీ. రూఢిపుష్య పునర్వసు ♦ రోహిణులను, మహిని విత్తిన ఫలియుఁ జా ♦ మయును నెసఁగు
నరయ మూలార్ద్రమున విత్తి ♦ నట్టిపైరు, లన్ని యుఫలించుననె రెట్టఁ ♦ డధికముగను.

కీ. సరగ పుబ్బము విత్తిన ♦ నసుసిపోవు, నార్ద్ర విత్తినఁ దెవులుచే ♦ నణఁగిపోవు
చిత్త విత్తిన వేవేగఁ ♦ జెరుచు మిడుత, లనియె రెట్టఁడు సకలవి ♦ ద్యావిదుండు.

గీ. హస్తనక్షత్రమున వెస ♦ లార్ద్ర నువ్వులచుర నలమూలతారక ♦ యుండు కంది
యును ననూరాధ నూలు విత్తిన ఫలించు, విన్నము వేంకటాన్వయ్య ♦ ఖినుతశౌర్య.

క. అల యశ్వినంబు సెనగలు, నల పూర్వాషాఢలోన ♦ నలచంపలు దా
దలపొఁగనూడఁగ విత్తిన, ఫలియించును వేంకటాన్వ ♦ యార్థివతిలక. 3588

క. కోడ్రియుత్తరయందున,నూరాధను మూల రోహిణుల రేవతిలోఁ
బైరులు పెట్టుట యుత్తమ,మారసి చూడంగ వేంక♦టాద్రిస్పపాలా.

క. మతియుత్తరయునురోహిణి, వరుస ననూరాధనంత్య ♦ వరబుక్కుమునన్
ధర జొన్నపైరుఁ బెట్టుట, కర ముత్తమ మనెను రెట్ట♦కవివరుఁ డధిపా.

గీ. అశ్విని ధనిష్ఠ శతతార ♦ యార్శ్రవణము, మతి పునర్వసు లెంచంగ ♦ మధ్యమమును
బృద్ధ్విలోపలఁ బైరులు ♦ పెట్టఁగును, నిజము కొండ్రాజువేంక♦టాద్రిస్పపాలా.

గీ. జ్యేష్ఠయు విశాఖ కృత్తిక ♦చిత్త యార్ద్ర,భరణి పూర్వత్రియంబునఁ ♦ బైరు లిడుట
నరసిచూడంగ నిష్ఫలం♦బనఁగఁబరగు,వితతనయసాందర్ కొండ్రాజు♦ వేంక♦టేంద్ర.

సీ, తొలుతగంధాక్షతల్ ♦ ధూపోపహారముల్, గొబ్బిజడ్డిగమున ♦ కొసఁగవలయు
హ్వానంబుతో జొన్న♦లాదిగా ధాన్యముల్, విత్తిన ఫలియించు ♦ వెలితిలేక
విత్తుచుండెడివేళ ♦ వేగపగ్గంబైన, మోకులైనను వెస♦మురిసినేని
యెద్దులు రొప్పగ ♦ నెద్దులు పడినేని, యులపంటరాచకా♦ర్యములచేత

తే. జెడును మునుయెద్దు పడినదో♦షంబుచేత, చోరులకు నైన యనువునఁ ♦ జేరుగాని
తగులునా కాకృతమ్మున ♦ దళముమీఁదఁ, గల్గుహానియనెను రెట్ట♦ఘనుఁడు మహిని.

సీ. విత్తుచుండెడివేళ ♦ వినువైడికంటెదా, పలరొప్పి నిలిచిన ♦ వలపటికిని
గాడిదముంగిస ♦ కాకంబు కోయిన, శునకంబు వామడి♦క్కునకుఁ జనినఁ
జెలఁగి పుణ్యాంగనల్ ♦ సేసలుచల్లిన,ముదమున వేదముల్ ♦ చదువుచున్న
విత్తెడునప్పుడు ♦ వృషభంబు లెడమునా, జాలువాటిన మతి ♦ చాలు దిరిగి
వచ్చుచో నెద్దులు ♦ వలపల దిరిగియు, వచ్చిగీములుజేర♦వచ్చుతతిని
ధ్వాంక్షుంబురొప్ప నవ్వారిగాఁ బై రవ,శ్యంబును ఫలియించు ♦ చక్కగాను

తే. రెట్ట కవివర్యుఁ డీరీతి ♦ మట్టుదెలిసి, గట్టిగాఁ బల్కి నిలలోన ♦ దిట్టఁ డగుచు
సరసు లెల్లను విని చాల ♦ సంతసింప,నర్థికల్పకవరవేంక♦టాద్రివర్య.

—♦ వరిచేనుకోత ♦—

సీ. కోరిపండినపంటఁ ♦ గోయఁ బోయెదువేళ, వలపటఁ గాకంబు♦వచ్చి మతియు
బట్టువట్టున యమ♦భాగంబునందునఁ, జేట్లలు గావింపఁ ♦ జేనికట్లు
మేటియేనుంగులు ♦ మించుటద్దంబులా, ననఁటికంబంబుఁ ♦ నట్లు పూర్ణ
కలశంబులును వన్నె♦గట్టినకోకలు, వీక్షింప ధాన్యసు♦వృద్ధి మతియు

తే. నట్టి ధాన్యంబు లలరుట♦లంతలేక, యిల్లు చేరును గాఁపుల ♦ కింపు మీఱు
రసికమందార కృతిమ్మ ♦ రాకుమార, వేంకటక్ష్మాప సద్వది♦స్వ:తభూప. 8రు:క

సైరఁ గోయ, బోవ ♦ బాటింప విధవ కుం,జేలు నగ్ని కసవ్రు ♦ తెలికజాతి
వారిఁ జూచికేని ♦ వారికి నాపంటి, దక్క దనియెడు రెట్టఁ♦కుక్క మాట.
రెట్టమతశాస్త్రము. ఆ 3 ప 2-28.

—♦ గ్రహణము ♦—

సీ. ఫణిరాజు తల్పంబు సైఁ బద్మనాభుండు, తిన్నగా శయనించు ♦ వన్నెఁ దెగడి
తనరు శ్వేతద్వీప♦మున గాఢతమి నొక్క, డెసఁతుండి పర్వెడు ♦ పస వాసించి
క్రమమునఁ బుష్పగు♦చ్ఛము మోఁద మగతేటి, మొత్తంబు వ్రాలెడు ♦ పత్తుమోతి
హిమశైలతుంగశృం♦గమున నీలాభ్రంబు, పర్యాయమునఁ గప్పు♦భాతి మెఱిసి
గీ. సారకర్పూరడిండీర ♦ హారహీర, తారకోదారధవళాంశు ♦ వారకలిత
నీరజారాతిబింబము♦న్నిదరికాద్రి,గతి గ్రసించెను రాహు వ♦క్కాలమునను.
హంసవింశతి. ఆ 5 పద్య 318.

సీ. ఉత్తరాషాఢయు ♦ నుత్తరాభాద్రియు, హస్తపునర్వసు ♦ నశ్వినియును
చిత్త నుత్తరయును♦ జెలఁగు నీయేడుతా,రల వాయుదిశనుండి ♦ గ్రహణమైన
నరులకుఁ జిన్నవాం♦ద్రకు వ్యాధి గల్గును, ధాన్యంబు దఱుగు యు♦ద్ధంబు లగును
కోపంబు బహుళంబు ♦ కొంచెమా వానయుఁ దర్కించి చూడంగ ♦ ధరణియందు
తే. సరవి నీచెప్పినట్టిదో♦షములలోన, నొక్కటైనను గల్గిన ♦ నుర్వియందు
నత్యుదగ్రతిఁ బ్రకృతి♦యంబులోన, ననియెడు రెట్టఁడు సకలవి♦ద్యావిదుండు.
రెట్టమతశాస్త్రము. ఆ 3 ప 44.

—♦ అశ్వలక్షణాదులు. ♦—

క. రెట్టనమొదవిరదంబులు, బుట్టినయొకయేడు నడిమి♦పల్లను నొనరం
బుట్టినరెండేడులు తుద,బుట్టిన మూడేండ్లు నిట్టి♦పరువడి నడమన్.

గీ. ఈనవవ్యంజనంబు♦యిట్లు నడువ, నెలమి యిరువదియేడేండ్లు♦యింపులోనఁ
దొలుత నైదేండ్లు గూడఁగ తురగమునకు,నరయ ముప్పదిరెండేండ్లు♦యూతమువయ్యె

క. థ్రిలువులు పది యశ్వజాతికి, నవితక్రవయైనతురగ♦మల్పాయు వగున్
సవరించుబతి కరిష్టము, సవరించరు గానబుధులు♦సహాయించరుగా. 3601

క. బాహులను సుళ్లుగలిగిన, బాహావర్తంబులండ్రు ♦ బ్రభులకు నెలుఁతన్
బాహులను దొడుగ తొడవులు, ఆహవమున జయము నొసఁగు♦నరిబలఁ జేదీ.

క. పరగిడమొగమును నాలుగు, చరణంబులు తెలుపు గలుగ ♦ జయ మొసగు నరే
శ్వరునకు నత్తురగం బిల, ఖరకరనిభతేజ పంచ♦కల్యాణి యగుక్.

క. నాలుగుకాళ్లుం గొనచెవి, వాలము వదనమువిశాల♦వక్షము తెలుపై
క్రాలునది యష్టమంగళి, నేలినపతి యేలు ధరణి♦నేలినపతులన్.

క. పట్టిముక్రియ ఫాలంబున, నెట్టణమున నుల్లు మూడు♦నేర్పడియున్నన్
గట్టుము హయమును శాలను, స్పష్టికి బతి యతఁడు సువ్వె♦స్థిగమతిఁ దలఁపన్.

క. కుత్తుకసుడిగలతురగము, చిత్తజనిభుడైననేమి ♦ సిద్ధము దలఁపన్
ఉత్తమపురుషులు విలువరు, నిత్యంబును జూడజముని ♦ నిలయము కేఁగున్.

క. పట్టుగు గోడిగ నేక్రియ, స్పష్టీశ్వర వెనుకపదము ♦ సితమై యున్నన్
నెట్టనమూత్రిము విడినను, బుట్టవుదోషంబులండు♦ బొల్లరిలేమిన్.

క. వెన్నున పుడిగల తురగము, కన్నంతనె విడక యొక్క♦గడగుట యొల్లన్
మున్నుగొని బ్రిహ్మశాఖసుఁ, డున్న మహీజంబునెక్క♦నుబ్బుట తలఁపన్.

క. మునుచెంపలరోమజములు, గనుపట్టుహయంబు నెక్కఁ♦గడఁగుట యనిలోఁ
దనభటులు దాను తథ్యము, నెనుబోతును ప్రియముతోడ♦నెక్కుట కృష్ణా.

సీ. అశ్వంబుకుఁబగ♦మాయుఃప్రమాణము, పదులుముప్పదిరెండు♦వత్సరములు
పరమాయువందులోఁ♦బదియవభాగంబు, తనరారు నొకదశ♦యనఁగఁబరగు
మూడేండ్లు రెన్లేండ్లు♦మూవాన్నల్గుదివసంబు, లొకదశకలదియై♦యొప్పుచుండు
నత్తెఱింగునదశ♦లయిదునురెండునుచెవులుండినన్నియ♦క్షేత్రములను

గీ. పదిలమైదశాక్షేత్రంపుబద్ధతులను లావణంబులునున్నట్టి♦లాగెరింగి
చెప్పఁగాఁదగునత్పలమొప్పుగాగ, రాజదేవేంద్రయాభళరాజచంద్ర. 3610

ఉ. గార్ధభంబు కోతి♦కరణిని మతిగల్గి, కాకిపగిది జంబు♦కంబుజాడ
నూరఁబందిభాతి ♦ నుష్ట్రంబువిధమునఁ, గడఁగి రవము సేయఁ ♦ గాంతిఁ జెఱుచు.

అశ్వశాస్త్రము.

వాస్తు లక్షణాదులు.

సీ. ఊసగభూములనూరికి నడుమను, గోణదేశంబుల ♦ గుంటపట్ల
నీళ్లుపారెడుచోట ♦ నిందితంబగుతావు, పరగంగ గుడినీడ ♦ బాడునేలఁ
బుట్టబెట్టెడుచోటఁ♦బిట్టుబొందెడుచోట, గోగణంబులు మంద♦గూడుచోటఁ
దగ్గైనవకుణార్క♦తనయులదెసలను, బిలసవిూపమునందుఁ ♦ బ్రేతభూమిఁ

ఆ. దేసె నెయ్యి పెరుగు ♦ మీను రక్తంబును, శవము పిట్టకంపు ♦ లవణరసము
తగదు యిండ్లఁగట్టఁ దధ్యంబు నరులకు, వాస్తుశాస్త్రకుతను♦వారిజాక్ష.

—♦ మాసఫలలక్షణములు. ♦—

సీ. చైత్రంబు ధనహాని ♦ జయము వైశాఖంబు, జ్యేష్ఠంబు మృతభీతిఁ♦జేయు నిజము
ఆషాఢమునఁ బశు♦హరణంబు శ్రావణం,బున భృత్యసంతతి♦మొనయఁ జేయు
భాద్రపదంబున ♦ బహురోగములు నొందుఁ, గలహ మాశ్వీజఁజేయుఁ♦గార్తికంబు
కృపదంబగు మార్గ♦శీర్షంబు భయమగు, నల పుష్యమునఁ జెందుఁ♦వహ్ని భయము
గీ. భాగ్యకరమగుమాఘంబు ♦ ఫాల్గునమున, రత్ననాశంబుఁజేయు ప్ర♦యత్నమునను
అధికమాసము క్షయమాస♦సుశుభదంబు, లనుచుఁ జెప్పిరి మునివరు♦లబ్జనాభ.

—♦ శంఖుస్థాపనలక్షణములు. ♦—

గీ. శంఖు సంస్థాపనంబును ♦ జేయుటకును, శుక్లపక్షంబులోనెన్న♦శోభనంబు
నందరిక్తలుదర్శయు ♦ నష్టకారి, సౌమ్యగురుశుక్రివారములు ♦ సౌఖ్యదములు
గీ. శతభిమశ్రవణోత్తరా♦షాఢహస్త, రేవతి స్వాతి రోహిణి ♦ మృగశిరాశ్వ
యుత్తర పునర్వసు ధనిష్ఠ ♦ చిత్త పుష్య, లలయ నిశ్వేధలైశంకు ♦ నిలుపుతరిని.
గీ. శంకుస్థాపనసంభవ♦సంగతులకు, మొదటిముహూర్తమురెంట♦ముదముమూట
నధమమగు కాల్గిటనుసంధ్య♦లందు రాత్రి, లందు నింద్యము వాస్తుసి♦ద్ధాంతమభవం

—♦ మాసక్రమవాస్తుపురుషస్థితి. ♦—

సీ ఊర్వి భాద్రిపదాశ్వ♦యుజ కార్తికంబుల, నల వాస్తుపార్శ్వశి♦తలగ డౌను
మార్గశీర్షముపుష్య♦మాఘమాసంబులు, దక్షిణశిరసుఁడై♦తనరియుండు
వరుసఫాల్గుణచైత్ర♦వైశాఖములయందు, బడమటితలగడై♦పవ్వళించు
సరవిజ్యేష్ఠాషాఢ♦శ్రావణంబులయందు, నుత్తరశిరసుఁడై♦యుండునెపుడు
ఆ. వామపార్శ్వయి యగుచు♦వర్తించు నిరతంబు, సతని దృష్టి పథము♦నందు నిండ్లు
గట్టిచేని మృత్యు♦ఘనరోగములఁజెందు, శిరమునందువెనుక♦సిరులు కృష్ణ.

—♦ పక్షఫలము. ♦—

ఆ. శుక్లపక్షమునను♦శుభములు సేకూరుఁ, గృష్ణపక్షమైనఁ♦గీడుఁ జేయుఁ
బశువులను కెంటిఁ♦బరికించి గృహములు, గట్టిచేని సుఖము♦గలుగుఁ గృష్ణ.

— తిథిఫలనిర్ణయము. ♦—

ఆ. నందతిథులయం ద♦నర్థహా నర్థంబు, భద్రతిథులయందు♦బంధనంబు
దర్శరిక్తలందు♦దప్పదుమృత్యువు, పూర్ణజయములశుభముఁ♦బొందుఁ గృష్ణ. 3619

అ. శుభ్రపాడ్యమైనశోకంబు సంధిల్లు, రిక్తదినములందు రిక్తజీరయు
దర్శయందబతికిదప్పదు మృత్యువు, కడమదినములందు గలుగు శుభము.

—— వారఫలము. ——

గీ. అర్కకుజవాసరంబుల నగ్ని బాధ, సోమవారంబునందొరపుగలుగు
సౌమ్యగురుశుక్రవారముల్ సౌఖ్యదములు, శనిదినమునస్కరభయంబు సరసిజాక్ష.

గీ. భుక్తిసోమునివారముల్ శుభకరములు, బుధబృహస్పతివారముల్ పొసఁగుధనము
సూర్యభౌములవారముల్ శోకకరము, శనిదినము తస్కరభయంబు జలజనాభ.

—— నక్షత్రఫలము. ——

గీ. శతభిష ధనిష్ఠ పుష్యమి స్వాతిహస్త, చిత్తమృగశిరహరియుత్త రాశ్రయంబు
మైత్రరేవతిరోహిణుల్భాతిశుభము, లిండ్లకారంభతారక లివిముకుంద.

సీ. రూపింపనశ్విని రోహిణి మృగశీర్ష, లలపుష్య హస్త చిత్తానురాధ
లాషాఢమైనుత్త రాషాఢ విష్ణువు, ల్సరవి ధనిష్ఠయు శతభిషంబు
లసదగు నీతార లత్యుత్తమంబులు, యుర్వి నాద్ధ్రి పునర్వ సూత్తరములు
పరగజ్యేష్ఠోత్తర భాద్రరేవతులవి, మధ్యమతారలు మతియు భరణి

గీ. వహ్నియాశ్రేషమఖిలుపూర్వత్రయంబు, లెలమి స్వాతివిశాఖమూ లలకుబదియు
సథమతారలు నిత్యంబు లనఁగదగును, వాస్తుసిద్ధాంతమార్గము ల్వారిజాక్ష.

—— లగ్నఫలము. ——

క. స్థిరలగ్నము లుత్తమములు, చరయులు వెస మధ్యసములు చర్చింపంగా
ధరయందు ద్విస్వభావము, లరయ నిషేధంబు లండు నార్యులు కృష్ణా.

—— శల్యపరీక్ష. ——

క. కలహామగుఁ బెంకు లుండిన, వెలిమిడిరోగంబు బుట్టు పేదతికము బొ
గ్గులు మృతిని కష్టబల్మి, ర్జ్వలితము కులనాశనంబు శల్యము లభవా. 3626

సీ. భూశోధనము లేక భూనిగ్రహమ్ములు, గట్టియుండినఁ జెండు నట్టిఫలముఁ
దెలిపెదఁ బశువోలు లిగియుండియు నింటఁ, బాడిలేకుండిన బాలశల్య
ములు దూర్వదెసనుండు నిలపకు లేపాగ్ని, కోపంబుఁ జేసిన గుట్టుమెయుక
లాగ్నేయమ్మునసుండు నహారహ్నిభుజ్వల, తాపములగ్గిన దంతిశల్య
ములు మర్మదక్షిణం బున బుణంబులచేత, నుడిబడియుండిన నుకర్ణశల్య

ములునుండు రాత్రుసు♦వలనుసెప్పుడు నప,మృత్యుదోషమ్ములు ♦ మించెడినీ
వృషభశల్యములుండు♦వెసఁబచ్చిచుంబున, గ్రామంబులోబర్జి♦ల్కలహాముఁది
యూరువెడలుమంచుఁ♦బోరిన గార్దభ, శల్యములార్మరుత♦స్థలినినుండు
నర్ధవాశేనముప్రి♦త్యహాముఁగల్గిన మేష, శల్యము లుండు వై♦శ్రేవణుడెసను
పొరుగులెప్పుడు చాల♦బోరచుండివగాని, ఈశాన్యముపళ్వాన♦మెముల్లలుండు
నింటిలోఁ గలహాంబు♦యేపొర్చిద్దుఁగలిగిన, నట్టింటనుండుమ♦నరునిశిరము

గీ. ఇదివిచారింపవలసిన♦నిట్టిచోట్ల, నాఱు జేనలు వెడలుప్ర♦వంతలోతు
త్రవ్వి యడితీసివేయుఁ గ♦ర్తకు లభించు, నాయురారోగ్యభాగ్యంబు♦లంబుజాక్ష.

—♦ జలగతిలక్షణము. ♦—

సీ. అన్యగేహజలంబు♦లాత్మగేహంబున, గణ్యమైవచ్చినఁ♦గలహా మెుదవ్వుఁ
దనయింటిలోపిల్లు♦దగఁదూర్చువెసనేఁగఁ, బుత్రిలాభంబెప్డు♦పొసఁగఁజేయు
నాగ్నేయమున నర్థ♦హాని సంపాదించు, మెఱసిదక్షిణమున♦మృత్యుభయము
రాత్రుసేకునిదెస♦రాజభయంబగుఁ, బశ్చిమంబునఁగీడు♦పత్ని కొదవ్వుఁ

గీ. బవనునిదెసనష్టి♦పశువుల కెప్పుడు, ధనదునిదెసఁగల్గు♦ధనసమృద్ధి
శివునికోణమండ♦శివరంబగు నింట, నింకఁ జేని పొసఁగ♦దిండుకేశ.

—♦ గ్రాహ్యగ్రాహ్యవృక్షములు. ♦—

ఆ. చండ్రి బట్టిగణము♦చందనం బిసుమద్ది, పఱమ చేప కేకు ♦ వడిశ వెదరు
కాన్గుయుద్రగణము♦కడిమి మొక్కము బిళ్లు, నిట్టి చారుసమితి♦యిండ్లకలరు.

ఉ. తేనెలుచెట్టుమాఁకులును♦దేవరమ్రాఁకులు రచ్చమాఁకులున్
మానులునిల్చుమాఁకు టూర♦మ్రాఁకులు మూలికెలున్న మ్రాఁకులున్
వేనుగుగట్టుమాఁకులును♦నెక్కుడుతీగెలుజుట్టుమాఁకులున్
మానుగవీర్ణమాఁకులును♦మంచివికావు గృహంబుఁగట్టఁగన్. 8680

సీ. తాంద్రగుంపెనచిల్ల♦తపసిబూరుగుచేగ, జీడివావిలిమషి♦వేడితాడి
అగిశ యేరండంబు♦ఆకెపచ్చారెయు, రేలపోలికిపల్వ♦రేనుచిగిశె
మట్టి మోదుగు జువ్వి♦మామిడి జెరు డిప్ప, చెన్నంగి యుసిరికె♦చింత వెలగ
యూడుగ సోమింద♦యుప్పతింగేడు నెమ్మద్ది గావియు వెద్ది♦మానుచేము

ఆ. అన్యఖండితంబు♦లారయ శల్యంబు, లెలమి మూలములను♦గలపవలదు
ఖదిర మెుకటి దక్క♦గటుకక్రుమములు, నిండితములు శస్త్రకృత్యటక్ష్మ.

గీ. మాను కాటు వెట్టి♦ చుంజిష్ట కలరవ, త్తైలగుడపిశంగ♦ నీలక పిల
కాంకులున్న గస్వ♦ గౌళితేలు నరాయి, యుడుము పామునిల్వ♦ దగదుక్ష్లా.

క. భూజములునఱుకుతతివి, భ్రాజితముగ దక్షిణమున♦ బశ్చిమమున బల్
లోజుచుఁ బడినను గీడగు, రాజితముగఁ జూచ్యను త్త♦ రముల శుభంబుల్. 3638

—♦ మాసద్వారనిర్ణయము. ♦—

మ. మును దా శ్రావణికంబునందు భవనం♦బుల్ గట్టినం దూర్వాది
క్ష్మ-యినవ్యాకిలినిల్చి కార్తికమునం♦దింపొందనద్దక్షిణం
బున నమ్మాఘమునందు బశ్చిమదిశన్♦బొందింప యుక్తంబగున్
జను వైశాఖమునందు నుత్తరదిశన్♦శాస్త్రోక్తి సర్వేశ్వరా.

—♦ చోరాదిఖండిక ♦—

ఆ. వైరిచోరరాజ♦వహ్ని భయంబుల, వలన బయలుదేఱ♦ వెలయుఁగండి
కెలమి లక్షణంబు♦వలదు గూఢంబుగా, వలయుచోట నిలుప♦వచ్చుఁగృష్ణ.

—♦ద్వారబంధలక్షణాదులు. ♦—

గీ. సప్తతాలోన్న తంబున♦ చఁగఁదిర్తాళ, మాయతముద్వారబంధంబు♦ లందుఁదగును
నిడుపుతో మ్మిదిపాళ్లున♦ వెడలు పైదు, పాళ్లతోనైన దగు ద్వార♦బంధమభవ.

గీ. దాతువులు రెంట ద్వారబం♦ధంబు తగదు, మంచమునమూఁడుజాతు ల♦సుర్వగాపు
తలుపుసరిపల్క-లయియున్న ♦దగదటండుర్తి,తొడరిదూలమునడుముగా♦నడువరాదు

గీ. బయటివాకిలి కెదురుగాఁ♦బరునియింటి, వాకిలియు గోడమూలయు♦వైర మెుదవు
యింటిలోనైన వాకిలి♦ కెదురుగాను, గోడమూలయు గంబముల్ ♦జూడరాదు.

క. బట్టతలన్ ద్వారంబును, బట్టనతగ్గయినచోట♦నిలయంబు శ్రేసన్
గట్టిన మేలుదొలంగును, కొట్టము పెనుగాడినిడివి♦గూడదు నడవన్. 3639

గీ. మూలతలవాకిలైయున్న ♦మేలు దొలఁగు, కొంచమైయున్న బొడవైన♦గూడదంద్రు
యెదురుగా వాకిటను బరు♦నింటిదీప,కాంతి లోఁగిట వెలుఁగ రో♦గప్రదంబు.

—♦ దూలములు ♦—

పీ. తనరుమూర్ధ్వాది ప్ర♦దక్షిణంబుగ దూల,ములు చౌకములుగూర్చ♦వలయునపుడు
ఆగ్నేయముపను మూ♦లాగ్రిసంమోగంబు, మూలంబు మూలంబు♦మొనయుదైత్య
దిక్కునఁ బవమాన♦దిశ యగ్రమూలసం,ఘటనంబు నీశాను♦కడను బొల్చు
నగ్రమగ్రముకీని♦కభిధానములు తూర్పు, గజమైనబోతు భా♦నుజునికడను

గీ. వృషముపడమటినుత్తరం♦బెనయునజము, గజముపై పోతు పోతుపైఁ♦ గడగుచ్ఛకము
వృషభగజములపైనజం♦బెసఁగు వరుస, లెలిసిదూలములెత్తగా♦వలయుఁగృష్ణా.

—♦ గోడలపరిమాణము. ♦—

మ. పదిజేనల్ పొడవైనగోడ ద్విజభూ♦పాలప్రశస్తంబు తో
మ్మిదిజేనల్ మతి వైశ్యశూద్రులకు నె♦మ్మిన్సంకరశ్రేణి కె
న్మిదిజేఁల్ మఱివీటికెక్కువయిఁక్ ♦ మేలొందు లోభంబు చే
ల్లదు మందంబిడ మూఁడె డాది తగు నీ♦హస్తాంతపర్యంతమున్.

—♦ గోడపెట్టెడులక్షణము. ♦—

క. దిడదిడము గోడ పెట్టుఁగ, నెడయుఁగమృత్తిక గ్రహింప♦నీశాన్యమునన్
దడుపుచు మూఁడెడుఁకీటును, గొనిచి మఱి గోడ పెట్టఁ ♦ నుచితము కృష్ణా.

—♦ గోడవిరిగినందుకు. ♦—

క. వేలిమిగ గోడ పెట్టుఁగ, వ్రీలిన దస్కారభయంబు ♦ వెలినీగినచో
వాలములలో విరిగిన నిల్లాలికి భయమగు నటందు ♦ రార్యులు కృష్ణా.

—♦ కిటికీలు. ♦—

క. నానావిధహర్మ్యములకుఁ, బూనుఁగదగు చిత్రికములు ♦ పొలువుగచుట్టున్
మానుగగృహాస్థులిండ్లకు, భానుజదిశఁబశ్చిమమునఁ ♦ బరగు గవాక్షుల్.

—♦ గృహోన్నతసూత్రము. ♦—

గీ. మూలమునకును భూమికి ♦ నూలు పట్టి, ఎన్నియంగుళములగునవి ♦ యెనిమిదింట
పాలుగొని శేష మాయము♦ల్వరగునందు, జేసులు శుభంబు సములందుఁ♦ బెరయుఁగీడు

గీ. తల్లి దండ్రియు నన్నలు ♦ దక్షిణమునఁ, బశ్చిమంబుననుండిన ♦ భద్ర మగును
ఉత్తరము తూర్పు జరుపంగ ♦ నుత్తమంబు, దక్షిణంబునుపడమఁర♦తగదుజగుపం

—♦ అష్టభాగగృహలక్షణము. ♦—

మ. అరయన్ మజ్జనశాల తూర్పుదెసఁ బా♦కాగారమాగ్నేయమా
యరుతన్ సుప్తగృహంబు యామ్యమున నై♦స్త్రీగారమా నైఋతిన్
గురియూభోజనశాల పశ్చిమమునన్ ♦ గోశాల వాయువ్యము
త్తరమందున్ ధనశాల శంకరుదెసన్ ♦ దేవాలయంబున్ దగున్. 4648

—♦ వివాహవేదిక. ♦—

గీ. వెడవు నిడుపును వాల్గుచే♦తులును నొకటి, పొడవువేదిక యింటికి♦దెడమదిశను
చనకె యొనరించి సోపాన♦సరణిఁగూర్చి విభవము లొసంగు వైవాహ♦వేదియందు.

—♦ వివాహవేదికాస్తంభలక్షణము. ♦—

సీ. మృగపతిత్రయమున ♦ మిహిరుఁడు సెలకొన్న, హరునికోణంబున ♦ నమరవల్లయు
నళికత్రయంబున ♦ హరిదశ్వుఁ డుండిన, ననిలకోణమునంచ♦ననుపవలయుఁ
గలశత్రయంబునఁ ♦ గమలాప్తుఁ డుండిన, దైత్యకోణాదిగాఁ ♦ దలఁపవలయు
వృషభత్రయంబున ♦ నష్టవీథితియున్న, జ్వలనదిశాదిగా♦దెలుపవలయు
గీ. ధరణి పరిణయవేదికా♦స్తంభసమితి, నిలుపుటకు వాస్తుశాస్త్రోక్త♦నిర్ణయంబు
గాక వేరొక్కవిధమున ♦ ఘాత మయిన, సంపదలు లేక హానియా♦దంపతులకు.

—♦ నుయ్యిత్రవ్వుట. ♦—

సీ. ఈశాన్యమున వృద్ధి ♦ యేప్రొద్దు నపమును, పొలుపొందు తూర్పునఁ♦గలిమిఁజెందు
ఆగ్నేయమునఁ బుత్ర♦హరణంబు గావించు, శమనుదిక్కునమున్న♦సతికి నష్టి
నిరుతిదిశేయయిను ♦ పెనయు మృత్యుభయంబు, పశ్చిమంబునఁ బుల్గు♦భాగ్యమెప్పుడు
వాయుత్యమునవచ్చు ♦ వైరులచేబాధ, యత్తరాడ్దిశేయందు ♦ నల్పసుఖము
గీ. మధ్యమంబున ద్రవ్యంబు ♦ మడిసిపోవు, నవని నీరితి దిక్కుల♦నరసి త్రిప్న
వలయు బావుల నిలయందు♦నెళివు దెలసి, సుగుణులైనట్టి మానవుల్♦నిగమవేద్య.

—♦ పొయ్యినివేయులక్షణము. ♦—

గీ. వహ్ని నక్షత్రమునఁ గుజ♦వాసరమున, లగ్నమున వైనసప్తవ♦రాశియున
గుజుఁడు వసియించుతరి హోమ♦గుండములును, ప్రొయిలు పొందింప♦భాగ్యములల్
పొదలుఁ గృష్ణ.

—♦ మంచములకు, పీఁటలకు. ♦—

క. శయ్యాసనయత్నంబులు, చయ్యన రచియింపధ్వజవ్య♦యభసింహములన్
నెయ్యంబగునితరక్రియ, లొయ్యన రచియింపధ్వజమె♦యుత్తమముహరీ. 8653

—♦ కంచములు తొలిచి నీళ్లను చల్లుదిశలకు ఫలము. ♦—

గీ. ఎలమిభుజియించుకంచముల్♦తొలిచి చల్లు,దిశలఫలమెత్తసురపతి♦దిక్కుమొదలు
గాఁగఁగల్మియుమానభం♦గమునుస్మృతియుఁ, దెవులుసిరిపగధనముభూ♦తియునుగృష్ణ

శ్రీకృష్ణవాస్తుశాస్త్రము.

కృష్ణబలరాములబాల్యక్రీడలు.

సీ. జామభాగముల హస్తమ్ములు పీడ్వడ, నిమిచు దిగ్గునఁ బోవఁ బిలిసంత
నవ్వల పయ్యెద లఁది జవ్వాడుదు, రాలక్రీపులతోఁక లలమిపట్టి
విడువ నేరక వాని వెనువెంట జరగుదు, రప్పంకములదుడుకడరఁ జొత్తు
రత్తి చన్నిచ్చుచో నిరుదెసఁ బాలిండ్లు, చేతులఁ బుణుకుచుఁ జేఁపుగలుగ
గీ. దూఁటుదురుగుక్రిక్రుక్రిక్రుకుఁదోరమగుచు, వాడుదురుముద్దుపలుకులవ్యక్తములుగ
గరములంఘ్రిలు నల్లాడ్చి కదలుఁబుదురు, రామకృష్ణులు శైశవగతులఁ దగిలి.

సీ. గోవల్లభుండ నేను గోవులు మీ రని, వడి యంకె వైచుచు వంగియాడు
రాజు నేభటులు మీబలు రండు రం డని, ప్రాభవంబునఁ బెక్కుపనులు వనుచు
నేఁ దస్కరుండ మీరంటివా రని నిద్రవుచ్చి సొమ్ములుగొనిపోయి చాఁగు
నే సూత్రధారి మీరిందఱు బహురూపు,లని చెలంగుచు నాటలాడఁ బెట్టు
గీ. మూలలుఱుకును డాఁగిలిమూఁతలాడు, సుయ్యెలల నూఁగుఁ జేబంతులాసరవైచు
జారచోరులజాడలఁ జాల నిగుడు, శౌరి బాలురతో నాడు సమయమునఁదుఁ.

భాగవతము, స్కం. 10. పూర్వ. పద్య 289-305.

—కృష్ణలీలలు.—

సీ. కడవలపాలు సగము గలయంగ్రావి, నీళ్ళలు దెచ్చి యన్నిటను నినుచుఁ
బెరుగంతయును గ్రోలి పిదప బానలయందు, సరిపూర్ణముగఁ బ్రోచి చల్లలునుదు
చేతులుగొనిపోయి నెఱియ నిప్పులఁబోసి, పెనుమంటిలోండ్రొండఁ దనరఁ జేయుఁ
బెరుపుభోఁ బాలును బెరుపు వెన్నసువెన్న, చల్లను జల్ల యాజ్యమునఁ గలుపఁ
గీ. దలుగు లూడ్చి పెయ్యలనెల్లఁదల్లిచన్న, గుడువవిడుచుఁగొన్నిటిసలుగడలఁదోలు
మఱిక దామెఁకొయ్యలు పెటికి పాఱు, వైచుఁగావళ్లయుట్లను ప్రచ్చ్రతెంచు.

చ. కలయఁగఁ బాలు పిండి పుల కండము వెన్నయుఁ బెట్టి యట్టులే
వలవడ వండితిం బతియు నాత్మజులుం బ్రియపడ్డ నాలఁగే
వలకులదొంతిడించి యవి యన్నియు నుగ్గవి సీతనూఁ డొ
ప్పులు పడ మ్రింగఁ జోద్యమిది భూతము లున్నవిగాక కద్దునన్. 3658

క. మగఁడింక వన్న సైచునె, దిగవిడుచుం జంపుఁగాక లెల్లముమదిప
మ్మిగపుట్టునె యిదిచెప్పిన, మొగమాటనమనుఁ బ్రచుండి మూసితి వబలా.

తే. అనఁగ వేఱొక్క గొల్లత♦యమ్మ వినుము, భావలోపల యవపిండి♦పంచదార
యొడవఁగలపిమూలను డాఁచి♦యుండ వచ్చి;తినియెనంతయుఁగృష్ణుండు♦దేవరాఁగ.
హరివంశము, ఆ 5.

క. బాలురకుఁ బాలు లే వని, బాలెంతలు మొఱలు పెట్టఁ ♦ బకపక నగి యీ
బాలుం డాలము సేయుచు, నాలకుఁ గ్రేపులను విడిచె ♦ నంభోజాక్షీ.

క. పడతీ నీబిడ్డఁడు మాకడవలలో నున్న మంచి♦కాఁగినపా లా
పడుచులకుఁ బోసి చిక్కఁ;డకడవలఁ బో నడిచె నాజ్ఞ♦గలదో లేదో.

క. బూపాపఁడు మాగృహముల, నాపోవఁగఁ బాలు దాగి♦వ నగపడకున్నం
గోపించి పిన్నపడుచులు, వాపోవఁగఁ జిమ్మికొనుచు ♦ వచ్చెం దల్లీ.

మత్తకోకిల. పుట్టి పుట్టఁడు నేఁడు దొంగిలఁ♦బోయి మాయలు సొచ్చి తా
నట్టి యందక తోలుఁ బీఁటలు ♦ నొక్కఁ;బో విడి యెక్కఁ జే
వెట్టఁ జాలక కుండకిం దొక ♦ పెద్దతూఁ టొనరించి మీ
పట్టి మీఁగడ పాలుఁ జేకలఁ♦బట్టి త్రావెఁ దలోదరీ.

క. ఆడం జని వీరలపెరుఁ, గోడక నీసుతుఁడు దాగి♦వి యొకయించుక తాఁ
గోడలిమూఁతిం జరిమిన, గోడలు మ్రుచ్చనుచు వత్త♦గొట్టె లతాంగీ.

క. వారిల్లు సొచ్చి కడవలఁ, దోరం బగునెయ్యి ద్రావి ♦ తుది నాకడవల్
వీరింట నీసుతుం డిడ, వారికి వీరికిని దొడ్డ♦వా దయ్యె సతీ.

క. వేలుపులఁ బె నాకంబెను, వేలుపు మఱి యెవ్వఁ డనుచు ♦ వికవిక నగి మా
వేలుపులగోడపై నో, హేలావతి సీతనూఁ♦డెంగిలిఁ జేసెన్.

క. వెన్నఁ దినఁగఁ బొడగని మా, పిన్నమ్మ యడ్డంబు వచ్చి ♦ పితీఁదికిఁ దివియం
జ నొ్నఁడిసిపట్టి చీరెను, జిన్నికుమారుండె యితఁడు ♦ శీతాంశుముఖీ.

క. ఇమ్మగువ దన్న వాకిటఁ, గుమ్మరుచోఁ జీరి నిలిపి♦కొని పేరడుగం
గామోమ్మవిఁ గఱచి వడిఁ జని, నమ్మా యీముద్దుఁగుఱ్ఱఁ♦డల్వఁడె చెపుమా.

క. చేబంతి దప్పి పడె ననిి, ప్రాబల్యముతోడ వచ్చి ♦ భవనము వెనుకన్
మాబిడ్డ జలక మాడఁగ, నీబిడ్డఁడు వలువ దెచ్చె ♦ నెలఁతుక తగునే.

క. ఇచ్చెలువఁ జూచి మ్రొచ్చిలి, యచ్చుగ నుతికించుకొనుచు ♦ సరిగాదవా తో
వచ్చెదవా యని యవ్వా,డిచ్చినుతుఁడు సుదతి చిత్ర♦మిట్టిది గలదే.

క. కొడుకులు లే రని యొకసతి, గడు వగవఁగఁ దన్ను మగనిఁ♦గాఁ జేకొనినం
గొడుకులు గలిగెద రని సై;బడినాఁడిది వినుము శిశుపు♦పనులేతల్లీ. 6672

క. తలఁగినదానం దలమనఁ, దలఁగక యూచెలికిచ్చి♦తల యొత్తఁగ నీ
తలఁగినచో నెయ్యది యని, తల యూచెఁ నీసుతుండు ♦ దగవె మృగాక్షీ.

క. వ్రాలఁగ వచ్చిననీసతి, చూలాలం దలఁగు మనుడుఁ ♦ జూ లగుటఘ నే
మూలంబు నెప్పు మనె నీ,బాలుఁడు నెప్పుదురె సతులు ♦ పద్మేందుముఖీ. 3674

క. మగువా నీకొమరుఁడు మా,మగవా రటుపోవఁ జూచి ♦ మంత్రిమనకుం
దగఁ జీరి పొంద నడిగెను, జగముల మున్నిట్టిశిశువు ♦ సదువంబడెనే.

ఆ. వమ్మి నిదురవోవ ♦ నాపట్టిమంచు మా, లేఁగతోఁకతోడ ♦ లీల గట్టి
వీఁకులందుఁ దోలె ♦ వెలఁది నీకొమరుండు, రాచబిడ్డఁ డైన ♦ ఱువ్వ మేలె.

క. నాపట్టిపాట్టనిండఁగఁ, బైపడ నీపట్టి పిన్న ♦ బానెం డిఱినాఁ
దూపిరి వెడలదు వానిం, జూపెద నేమైన నీవ♦చుమ్మీ లలాంగీ.

క. తెఱవయొఁ తె నిద్రింపఁగ, నెటిఁ గట్టినవలువ వీడ్చి ♦ నీ టుగుతేలుం
గఱపించి నీకుమారుఁడు, వెఱచుచు నది పఱువ నగిచెం ♦ విహితమె సాధ్వీ.

క. నాకొడుకును నాకోడలు, నేకతమునఁ బెనఁగఁ బోము ♦ నీతఁడు వైవం
గోక లెఱుంగక పాఱినఁ, గూఁక లిడెన్ నీసుతుండు ♦ గుణమె గుణాఢ్యా.

ఆ. తరుణియొకతె పెరుఁగు♦గ్రచ్చుచోఁ దుదివంగి,వెన్న పీయ నోదిఁగి♦వెనుకఁగదిసి
మగువ నీసుతుండు ♦ మగపోడుములు సేయ, సాగినాఁడు తగఁబె♦చక్కఁ జేయ.

సీ. కలకంఠి మావాడ♦గరితల మెల్ల నీ,పట్టిరాఁగలఁడని ♦ పాలు పెరుఁగు
లిండ్లలోపల నిడి ♦ యే మెల్లఁ దనతోఁగవఁ, జూచుచో నెప్పుడు♦సొచ్చినాఁడొ
తలుపులముదఁగులుఁ ♦ దాళంబులును బెట్టి,యిన్న చందంబు♦నున్న వరయ
నొకయింటిలోవాఁడు♦నొకయింటిలోఁ జాడు, నొకయింటిలోనవ్వు♦నొకటుఁదిట్టు

ఆ. నొకటు వెక్కిరింపు ♦ నొక్కొకచో మృగ,పక్షిభూషణములు ♦ పఱఁగఁజేయు
నిట్లు సేసి వెనుక♦నిక్కడఁ బోవునో, కానరాఁడు రిత్త♦కడన లుండు.

క. కడు లచ్చి గలిగె నేనిం, గుడుతురు గట్టుదురు గాక ♦ కొడుకుల వగుచూ
బడుగులవాడలపైఁ బడ, విడుతురె రాకాంత లిందు ♦ విమలేందుముఖీ.

క. ఓయమ్మ నీకుమారుఁడు, మాయిండ్లను బాలుఁ బెరుఁగు ♦ మనఁనీఁ డమ్మా
పోయొంద మెక్కడికైనను, మాయన్నల సుగభులాన ♦ మంజులవాణీ. 3683

భాగవతము, స్క-ం. 10 పూర్వ. పద్య 307-329.

సీ. ఒకచోటనవనీత♦నికరంబు భుజియింపఁ, బ్రోఁచిచేనొకచోటఁ ♦ బాలు దాఁపు
దధిభాండమొకచోటు ♦ దళితంబుఁగావించు, మీఁగడలొకచోటు♦మెక్కఁజుండు

దొంతులలొక్కకచోట ♦ దొర్లించు పరికించు,నొకచోట మెట్లపై ♦ నట్లకిక్కు
నటియించినొకొక్కచోట ♦ మౌగ్ధ్యంబుగావించు,నొకచోట మాయావి ♦ యోజదిరుగు
గీ. నొచుగునొకచోట గికురించునొక్కచోట జిక్కునొకచోట బర్విడునొక్కచోట
బెక్కుమచ్చటలాడు మ♦ఱొక్కచోట, వల్లవార్భకమౌళి వ్రే♦పల్లెయందు
మూర్తిత్రయోపాఖ్యానము, ఆ 4.

—♦ కృష్ణుడు చల్దులారగించుట. ♦—

శా. ఎండన్ మధ్యగతి రాఁగటం బడితి రిం♦కేలా విలంబింపఁగా
రం డోబాలకులార చల్ది గుడువన్ ♦ రమ్యస్థలం బిక్కడి
దండన్ లేఁగలు నీరు ద్రావి యిర వం♦దం బచ్చికల్ మేయుచుం
దండంబై విహరించు చుండఁగ నమం♦దప్రీతి భక్షింతమే.

ము. జలజాతస్నిగ్ధకర్ణికం బిరిగి రా♦సంఘంబు లై యున్న మే
ఘలచందంబునఁ గృష్ణునిం దిరిగి రాఁ ♦ గూర్చుండి వీక్షించుచున్
శిలలున్ బల్లవముల్ తృణాంబులు లతల్ ♦ చిక్కంబులుం బువ్వు లా
కులు కంచింబులు గా భుజించి రచటన్ ♦ గోపార్భకుల్ భూవరా.

సీ. మాటిమాటికి వ్రేలు♦మడిచి యూరించుచు, నూరుగాయలు దిన♦చుండు నొక్కఁ
డొకనికంచములోని♦దొడిసి చయ్యన మ్రింగి,చూడు లేదని నోరు♦నూపునొక్కఁ
డేగు రాచ్చరచల్ది♦లెలమిఁ బన్నిద మాడి, కూర్మి నిచ్చోర్చిని ♦ కుడుచు నొక్కఁ
డొప్పి యిచ్చఁగఁబంచి♦యిడుట నెచ్చెలితన,మనుచు బంతెనగుండు♦లాడునొకఁడు
ఆ. కృష్ణుఁ జూడు మనుచుఁ♦గికురించి వడి వ్రేలు,మేలిభక్ష్యరాశి మెసఁగునొకఁడు
నవ్వునొకఁడుసఖుల♦నవ్వించునొక్కఁడు,ముచ్చటాడునొకఁడు♦మురియునొకఁడు

సీ. కదుపున దిండుగాఁ ♦ గట్టినవలువలో, లాలితపంక్తా♦శంబుఁ జొనిపి
విమలశ్వేంగంబును ♦ వేత్రదండంబును, జాటీ రా నీక డా♦చంక నిటికి
మోఁగడపెరుఁగుతో ♦ మేళవించినచల్ది,ముద్ద డాపలిచేత♦మొనయ నునిచి
చెలఁగి కొసరి తె♦చ్చియుంచుగాయలు, వ్రేళ్లసందులయందు ♦ వెలయనిటికి
ఆ. సంగడీలనడుమ♦ జక్కఁగఁ గూర్చుండి, నర్మభాషణముల ♦ నగవు నెఱిపి
యాగభోక్తకృష్ణ. ♦ డపుడులు వెఱఁగంద, శైశవంబు మెఱసి♦చల్ది గుడిచె.
భాగవతము, స్కం. 10 పూర్వ. పద్య 493-498.

—♦ మృద్భక్షణము—విశ్వరూపప్రదర్శనము. ♦—

శ. నుస్నేటికిభక్షించెదు, మన్నియమము లేల నీవు ♦ మన్నింపవు మీ
యన్నయు సఖులును జెప్పెద,రన్నా ము స్నేల మటి ప♦దార్థము లేదే. 3689

శా. అమ్మా మున్ను దినంగ నేఁ బికువనో ♦ యీఁగొంటివో కెట్టిగో
నమ్మం జూచెకు పీడిమాటలు మదిన్ ♦ నన్నీవు గొట్టంగ వీ
రిమ్మార్గంబు ఘటించి చెప్పెదరు కా♦దేనిన్ మదీయాస్యగం
ధ మ్మాఘ్రాణము సేసి నావచనముల్ ♦ దప్పైన దండింపవే.

క. ఆలలితాంగి గనుంగొనె, బాలనిముఖమందు జలధి♦పర్వతవనభూ
గోళఖితరణిశశి,క్వాలాదికరండ మైన ♦ బ్రహ్మాండంబున్.

ప. కలయో వైష్ణవమాయయో యితరసం♦కల్పాగ్నియో సత్యమో
తలఁపన్ నెరక యున్నదానవో యశో♦దాదేవిఁ గానో పర
స్థలమో బాలకుఁ డెంత యీతనిముఖ♦స్థం బై యజాండంబు పొ
ల్వ లై యుండుట కేమిహేతువో మహో♦శ్చర్యంబు చింతింపఁగన్.

ఆ. బాలమాత్రుఁ డగుప,లీలనిముఖమం, దివ్వ మెల్ల నెల్లు ♦ వెలసి యుండు
బొలుభంగి నితఁడు ♦ భాసిల్లుఁగాని స,ర్వాత్మ్మఁ డాదిపిష్ణుఁ ♦ డగుట నిజము.

ఆ. ఏమహాత్మ్మవలన ♦ నీవిశ్వరూపంబు, గానఁ బడియె బుద్ధి ♦ కంప మయ్యె
నామహాత్మ్మ విష్ణు ♦ సఖిలలోకాధ్యు, నార్తి తెల్లఁ బాయ ♦ నాశ్రయింతు.

క. నామగఁడు నేను గోవులు, నీమంత్రయు గోపజనులు ♦ నిబ్బంబుని నె
మ్మోమున మున్నవిధము గని, యేరుతెరువు గాని యీఁకుఁ ♦ డీతఁడు మాకున్.

క. జడనుపడి యొయ్యిక నెడి యా, పడతుంక సర్వాత్మ్మఁ డనుమఁ♦బలుంకక యుతని
గొడు కని తొడపై నిడుకొని, కడువేడుకతోడ ముద్దు ♦ గావించె వ్రతా.

భాగవతము, స్కం 10 పూర్వ పద్య 838-848.

—♦ ఉలూఖలబంధనము—యమళార్జునభంజనము. ♦—

క. చిక్కఁడు సిరికాఁగిటిలోఁ, జిక్కఁడు సనకాదియోగి ♦ చిత్తాబ్జములం
జిక్కఁడు శ్రుతిలతికావలిఁ, జిక్కె నతఁడు లీలఁ దల్లి♦చేతక తోలన్.

క. తజ్జననిలోఁగిట్టంగల, రజ్జుపరంపరలఁ గ్రిస్మ్మ♦జన్ సుతుఁ గట్టన్
బొజ్జవిరిగి రా దయ్యె జగజ్జాలము లున్నె బొజ్జఁ ♦ గట్టన్ వశమే.

ఆ. ఒడలఁ జెమట లెగయ ♦ నుత్తరీయము జాఱ,ముడి విపన్న కుంతలము ♦ విరులు రాఁ
గట్టరానితన్నుఁ ♦ గట్టెద ననిచింతఁ, గట్టుకొనినతల్లిఁ ♦ గరుణఁ జూచి.

క. బంధవిమోచనుఁ డీకుఁడు, బంధింపఁ బెనంగుజనని ♦ పాట్లోర్చి మహా
ద్బంధుఁడు గావున జననీ,బంధంబున నిట్టివడియెఁ ♦ బాటించి వ్రతా 870

క. బాలుఁడు తో లడ్డము దివ,మూలంబులు వెకలి విటపములు విఱిగి మహా
భీలధ్వనిఁ గూలెమ శా;పాలస్యవివర్జనములు ♦ యమరాగ్రజుమూర్.

క. ఈపాదపములు గూలఁగ, నీపాపఁ డులూఖలమున ♦ నిటు బద్ధుం డై
యేపగిది బ్రిదికెఁ గంటిరె, వాపోవఁడు వెజువఁ డెట్టి♦వాఁడో యితఁడున్.

ఆ. పిడుగు పడదు గాక ♦ పెనుగాలి విసరదు, ఖండితంబు లగుట ♦ గానరాదు
బాలుఁ డితఁడు వట్టి ♦ పడఁద్రోయఁ జాలఁడు, తరువు లేల కూలె ♦ ధరణిమీఁద

క. సందునికొమరుఁడు వినుఁడీ,సందున మును దూటి లోలు ♦ సరి యడ్డముగా
ముందటి కీడ్చినమద్దులు, గ్రిందుకొనం గూలె జనులఁ♦గంటి మిరుపురన్.

భాగవతము, స్క.ం 10 పూర్వ పద్య 379-416.

—♦ వేణుగానము. ♦—

సీ. కర్ణావతంసిత♦కర్ణికారప్రభ, గండభాగద్యుతిఁ ♦ గడలుకొలుప
భువనమోహన మైన ♦ భ్రూవిలాసంబుతో, వామభాగాన ♦ వదన మొప్ప
నపసవ్యకరమ్మున♦లాంగుళీచాతురి, షడ్జధ్వనికి మర్మ♦సరణిఁ జోప
డాకాలిమీఁద వ♦డ్డము సాఁచి నిల్పిన, పదనఖద్యుతిభూమిఁ ♦ బ్రిబ్బికొనఁగ

గీ. మౌళిపించము గంధదా♦మమును మెఱి యు, విలసితగ్రీవముగనొక్క♦ వేణువందు
బ్రహ్మగాంధర్వగీతంబు ♦ పరఁగఁజేసెఁ, జతురనటమూర్తి గోపాల♦చక్రవర్తి.

క. గిరు లెల్ల జలము లయ్యెం, దరు లెల్లను బల్లవించె ♦ ధరణిగగనభూ
చరు లెల్లను జొక్కిరి హరి, ముగళిరవామృతము సోఁక ♦ ముద్దియ కంచే.

భాగవతము, స్క.ం 10 పూర్వ పద్య 767-794.

సీ. ప్రాణేశ్వరునిశయ్య♦పైనుండి యొకయింతి, కృష్ణలీలలను సా♦గించి పాడె
నత్తమామలు మాడ♦నలివేణి యొక్కతె, తతకారములు చేసి ♦ తాళ మొత్తెఁ
దల్లిదండ్రులమోములఁ ♦ దమకించి యొకతేమ, లీలాగతుల సుమా♦ళించి పాడెఁ
జుట్టంబు లెల్లను ♦ జూడ నొక్క వృగాక్షి,మెల్లనఁ దల యూఁచి♦మెచ్చె నతని

ఆ. వనజనయనుమీఁది ♦ వలపున నొకకొమ్మ, యిల్లు వెడలివచ్చి ♦ యెదురుకట్ల
పెద్దవారలున్నఁ ♦ బెద్దయు శంకించి మమతతోడ మేను ♦ మఱచియుండె.

చం. వలపలిపాద మడ్డ మిడి ♦ వామపదంబు ధరిత్రి మోపి మై
మలఁచి త్రిభంగియై నిలిచి ♦ మానుగ వర్ణనిమీలితాక్షుఁడై
యలసతదోఁప నంగుళిము♦లార్చుచు నిం పెసలార వేణువున్
వెలయఁగ నొత్తెఁ గృష్ణుఁ డర♦విందదళాక్షుఁడు సౌమ్యమూర్తియై. 3708

ఉ. మాతులు చాఁచి కన్నుఁగవ♦మోడ్చి చెవుల్ వెస వేల్పవైచి యెం
తో తల నొండొకంటిఁబడ ♦ నొత్తుచుఁ గోపులకూడనిచ్చినా
భ్రాతిది లంగిమైమఱచి ♦ వ్రాసినచిత్రిపురూపులట్టివై
మేఁతలు మాని గోవులు రం♦మించె ముకుందుఁడు వేణు వొత్తఁగన్.

విష్ణుపురాణము, అ ♦ 17.

మ. ఒకచో గాణలు మీటు వీణియలకున్ ♦ యుక్తంబుగా నాడు వే
ఱొకచో వీణెకు వియ్యమై యొనరఁజే♦యుం గింకిణీనాదమొం
డొకచో వీణియతోడఁ బాడు జతగా ♦ నుత్సాహియై యట్టినం
దకుమారాగ్రణి వేణునాద మొనరన్ ♦ వర్తిల్లె నల్లాసియై.

ఉ. శ్రేపులుగోపదంపతులుఁ♦గేవలభక్తి భజింప నప్పరో
రూపముఁగల్గువేత్రలు మ♦ళలొక్కని గ్రీడ యొనర్ప సంభ్రమా
ల్లాపపదభూషలాచెలులు ♦ సౌధములం దిలకించిచూడఁగా
గోపకుమారుఁ డొప్పె రస♦గుంభితవేణునినాదలోలుఁడై.

కృష్ణకర్ణామృతము, ఆ ♦ ష 37, 38.

—♦ కాళీయమర్దనము. ♦—

పీ. మానవేశ్వరయొక్క♦మడుఁగు కాళిందిలోఁ, గల దది యొప్పుడుఁ ♦ గాళియాహి
విషవహ్ని శిఖలచే♦ వేఁచు చుండును మీఁదఁ, బఱతెంచినంతన ♦ పక్షులైన
బడి పర్గ్గు నందుఁ ద♦ద్బంగశీకరయుక్త,పవనంబు సోఁకినఁ ♦ ప్రాణు లెవ్వి
యైన నప్పుడ వచ్చు♦నట్టియామడుఁగులో, నుదకంబు పొంగుచు ♦ నుడుకుచుండఁ

గీ. జూచి వెఱఁగంది కుజనుల ♦ సుక్కఁజేయ, నవతరించినబలువీఁఁ♦డాగ్రహించి
భుజగవిషవహ్ని దోషంబు♦వొలియఁజేసి,సుజలఁ గావించి యానదిఁ♦జూతుననుచు.

మ. కటిచేలంబు బిగించి పించమునఁ జ♦క్కఁ గొప్పు బంధించి దో
స్తటసంస్ఫాలన మూచరించి చరణ♦ద్వంద్వంబుఁ గీలించి త
త్తటిశాఖాగ్రముమీఁద నుండి యుటికెన్ ♦ గోపాలసీమాంబు ది
క్తటముల్ ప్రోయ హ్రిదంబులో గుభగుభ♦ధ్వానం బనూనంబుగన్. 3713

శా. పాలీవాక్కృతిఁ దోయరాశినడుమన్ ♦ భాసిల్లి మున్నాథ్యుఁ డై
కాలిన్యక్రియ నీఁదు సేయ్వ దనకుం ♦ గల్మిన్ భుజంగేంద్రహ్ల

తీవ్రాగ్రంబున రోషవహ్ని లెగయన్ ♦ భీమంబుగా నీడె ను
ల్లుల్లోత్తుంగతరంగ మై మడుగు దుర్లోక్యంబుగా బాహులన్. 371

శా. బాలుం డొక్కఁడు వీడు నామడుగు వి♦భ్రాంతోచ్చలత్కర్ణక
ల్లోలం బై కలఁగం జరించె నిట చే♦లో నుంటఁ జూడండు మ
తీక్ష్ణాభీలవిశాలదుస్సహవిషా♦గ్ని జ్వాలలన్ భస్మ మై
కూలం జేసెద నేఁడు లోకులకు నా♦కోపంబు దీపింపఁగన్.

ఉ. ఘోరవిషానలప్రభలు ♦ గొబ్బునఁ గ్రమ్మఁగ సర్పసైన్యవి
స్ఫారుఁడు గాళియోరగుఁడు ♦ వాఁతి వడిం గఱచెం బయోధరా
కారఁ బయోవిహార భయ♦కంపవిదూర మహాగభీర నా
భీరకుమార వీర నవ♦పీతదుకూలధార ధీరునిన్.

క. కలిచి పిలుతురక మతిక్రమమును, వెలివక నిజవదనజనిత ♦ విషదహనశిఖల్
మొలియఁ దన నిడుదయొడలిని, నెలి హరిఁ బెనఁగొనియె భుజగ♦నివహపతి వడిన్.

సీ. ఘనయమునానదీ♦కల్లోలభూపంబు, సతసమ్మదంఘూ♦పంబుగాఁగ
సాధుబృందావన♦చరచంచరీక గా, నంబు గాయకసు గా♦వంబుగాఁగ
గలహంససారస♦కమనీయ మంజుశ, బ్దంబులు దాళిశ♦బ్దములు గాఁగ
దినుండి వీటీంచు ♦ దివిజగంధర్వాది, జనము సభాసీ♦జనలు గాఁగఁ
గీ. బద్మరాగాదినత్న్ర♦భాసమాన, మహిత కాళియఫణిఫణా♦మండపమున
నళినలోచనవిఖ్యాత♦నర్తకుండు, నిత్యనైపుణ్యమునఁ జేర్చి ♦ నృత్య మాడె.

భాగవతము, స్కం 10 పూర్వ ప 634-645, 668.

సీ. తనఫణావలిగలం♦తయు విచ్చి యొత్తిన, గగనంబు సర్వంబు♦గబళితముగఁ
దనమిక్కుటపుఁగోఱ♦దాడులు దెఱిచిన, విసపుచిచ్చొండొండ♦దెసలు వేఱ్వఁ
దనచూడ్కి లుగ్రింపుఁ ♦ గినుకతోఁ బర్విన, నంబరచరకోటి♦యార్తి నొందఁగఁ
దనమేనుమలఁకలై ♦ తనరారి నిగిడిన, యమున యంతయుఁ దన్మ♦యత్వ మొందఁ
గీ. బొదలు తనఘూత్కృతులనెల్లఁ♦బొగలుగవిసి,యబ్జజాండ మూఁదరవెట్టినట్లుగాఁగఁ
గాలకర్కశకాయుండు ♦ కాళియుండు,గవిసెగోపాలబాలుపై♦ సీసపద్యసంగి. 8719

హరివంశము, ఆ 7.

ఉ ఫణినిభపుచ్ఛమునో మలఁచి♦పట్టి భయంకరకేళితోడఁ ద
త్ఫణములు ద్రొక్కి నిక్కి ఘన♦పాదపతినొ గటిసూత్రఘంటికా

ఘణఘణనాదములొ మొరయఁగా వెస నృత్యము చేసి పల్లవా
గ్రణి మధుసూదనుండు బలరాముఁడు గోపులఁ జూచి యూర్వఁగట్టఁ. 8720

పద్మపురాణము, ఆ 9 ప 171.

క. నీవింక నిందు నుండక, నావచనముఁ బూని యంగనామిత్రసుపు
త్రావళితో జలరాశికి ♦ వేవేగమకదలిపొమ్మ్ ♦ విషధరముఖ్యా.

క. నీపడగపూఁదనుండెడు, నాపదచిహ్నాములు చూచి♦నను గరుణుఁడు ని
న్నేపున భక్షింపఁడు నా, నాపన్నగవరుల నట్లు♦అనుమనతండున్.

క. మదుఁగు వెడలి హరి వచ్చిన, గదుమోదముతోడ గోపి♦కలు గోపులున్
వడిగుర్చిచ్చికొఁగిలించిరి, కొదుపుం దలిదండ్రు లెత్తి♦కొనికి ముదమునన్.

విష్ణుపురాణము, ఆ 7 ప 151-190.

—♦ గోవర్ధనోద్ధారణము ♦—

పీ. కదలి డొల్లెమమహా♦గండశైలములతో, నిలమాఁకులును చెల్ల♦గిలిపడంగ
వడిఁ దూలి చెపరెడు ♦ వారివాహములతో, ఘనమృగవ్రజములుఁ ♦ గలఁగి పాఱి
నుదరి క్లేశ్లుటికెడు ♦ నుగ్రకేసరులతో, బిలగతాహులుఁ గింక ♦ వెలికి నెగయ
వెసఁ బాసిపోయెడు ♦ విద్యాధరులతోడ, నియమస్థ మునిజనా♦శ్రమఁ దొలంగ

గీ. కొత్తువడి కాంచనాదిధా♦తూచ్ఛయములు,రసము జొబ్బిల ఖనిరత్న♦రాసు లొలుక
నడరి సానుసంఘులు ప్రయ్య♦నమ్మహాద్రి, గలయ నాభీల మయ్యెఁ ద♦చ్ఛలనశేష.

హరివంశము, ఆ 7.

క. కిరియై ధర యెత్తినహరి, కరిసరసిజముకుళ మెత్తు♦గతిఁ ద్రిభువనశం
కరకరుఁడై గోవర్ధన,గిరి యెత్తెం జక్కనొక్క♦ కేలన్ లీలన్.

క. దండిని బ్రిహ్మాండంబులు, చెండులక్రియఁ బట్టి యొగురఁ♦జిమ్మెడు హరికిన్
గొండఁ బెకలించి యెత్తుటు, కొండొకపనిగాక యొక్క♦కొండా తలఁపన్.

శా. బాలుం డాడుచు నాతపత్రమని సం♦భావించి భూగుత్తి కెం
గేలం చాల్చినలీల లేనగవుతోఁ♦గ్రుమ్మండు చా నమ్మహా
శైలంబున్ వలకేలఁ దాల్చి విపుల♦చ్ఛత్రంబుగాఁ బట్టె నా
భీలాభ్రచ్యుతదుశ్శిలాచకితగో♦పీగోపగోపంక్తికిన్. 8727

క. వడిగొని బలరిపుపనుపున, నుడుగక జడిగురిసె నే డ♦హోరాత్రముల
య్యెడ గోపజనులు బ్రితికిరి, జడిఁ దడియక కొండగొడుగు♦చాటున వధిపాం.

క. ఉడిగెను వాహయు గాలియు, వడిసెడి నదు లెల్ల బొలిచె ♦ వఱద తిగిశె గొం
డడుగున నుండక వెడలుఁడు, కొడుకులుఁ గోడుండ్రి సతులు ♦ గోవులు మీతుక్.
భాగవతము, స్క-ం. 10 పూర్వ ప 913.

—♦ మందరగిరిధారణము. ♦—

సీ. అంగదాభరణంబు♦లందుఁ గీలించిన, వజ్రాలకీలన ♦ వదలకుండ
వక్షస్థ్సలంబున♦వైచిన నవకంపుఁ, బులసిదండకు వాడు♦దోఁపకుండఁ
గడునొప్పఁ దీర్చిన♦కస్తూరితిలకంబు, చెమటబిందులచేతఁ ♦ జెదరకుండ
నెట్టెంబు సుట్టిన ♦ నెమ్మిపించముదండ, కొనశేక యొక్కింత ♦ గుదియకుండ
గీ. శ్రవణకల్హారముకుళంబు ♦ జాఱకుండ, నిరులకీలొక్కప్పువదలి పై♦కెక్కకుండ
నెత్తె శ్యంగారకంతుకం♦బెత్తినట్లు, కైటభారాతి మందర♦క్ష్మాధరంబు.
హరవిలాసము, ఆ 6 ప 34-45.

—♦ గోపికావస్త్రాపహరణము ♦—

ఉ. తాన్ కదలకుం డని తోడివారలఁ ♦ గన్నసన్నల నిల్పుచుం
బదము లొయ్యన వేలఁ జెట్టుచుఁ ♦ బద్మనేత్రుఁడు మాని పై
పైదలమాటున నల్లనల్లన ♦ పొంచిపొంచి నతాంగుఁ డై
యదను గోరుచు డాసి వేగితల♦యంబరంబులు దొంగిలెన్.

శా. ఉద్యద్గంధగజేంద్రగౌరవముతో ♦ యోషాంబరంబుల్ విభుం
డాద్యుం డర్భకుభంగి నర్భకులతో ♦ హాస్యార్థియై కొంచుఁ డ
స్నద్యంభఃకణశీతవాతజనితా♦నందంబుతో నెక్కుఁ దా
సద్యోముక్తదురంతపాపపజను♦స్సంతాపమున్ నీపమున్.

క. మాపాపలువలు మట్టిక, మామా కొనిపోకుపోకు ♦ మన్నింపు తగన్
మామాన మేల కొనియెదు, మామానసహరణ మేల ♦ మానుము కృష్ణా.

సీ. బహుజీవనముతోడ ♦ భాసిల్లియుండుటో, గోత్రంబు నిల్పుటో ♦ కూర్మితోడ
మహినుద్ధరించుటో ♦ మనుజసింహంబ వై, ప్రజలఁగాచుటొకాక ♦ బలిఁదెరల్చి
పిన్నవై యుండియుఁ ♦ బెంపువహించుటో, రాజుల గెల్చుటో ♦ రణములందు
గురునాజ్ఞ సేయుటో ♦ గుణనిధి వై బల,ప్రఖ్యాతిఁ జూపుచో ♦ భద్రలీల

ఆ. బుధులు మెచ్చ భూవిఁ బ్ర♦బుద్ధత మెఱియుటో, కల్కితనము నేయ ♦ ఘనతగలదె
వాని లేదు వారి♦వాసుదేవ, నెఱుక వలదె వలువ♦లపహరింప కృష్ణా. 3734

సీ. శృంగారవతులార ♦ సిగ్గేల మిముఁ గూడి, పిన్నవాఁటను గోలెఁ ♦ బెరిఁగినాడ
నెఱుఁగనే మిాలోన ♦ నెప్పుడునున్నాఁడ, నేను జూడనిమర్మ♦మెద్ది గలదు
వ్రీకనిష్ఠ లై యుండి ♦ వలువలు గట్టక, నీరు సొత్తురె మీరు ♦ నియతి దప్పి
కాత్యాయనీదేవిఁ ♦ గల్లసేయుట గాక, యీరీతి నోఁచువా ♦ రెందుఁ గలరు

ఆ. వ్రతఫలంబు మీకు ♦ నలచినఁ జక్కఁగ, నింతు లెల్లఁ జేతు♦లెత్తి మ్రొక్కి
చేరి పుచ్చుకొనుఁడు ♦ చీరలు సిగ్గు వో, వాడ లేల యిగ్గు♦లాడ నేల. 3725

మ. వ్రీతములో నేయమున నొక్కమా టయిన నె♦వ్వానిన్ విచారించినన్
వ్రీతభంగంబులు మాను ♦ట్టివరదున్ ♦ వామాక్షు లీక్షించియున్
గతచేలాప్లవనంబు నేఁడు వ్రీతభం♦గం బంచు శంకించి ఫా
లతటున్యస్తకరాబ్జ లై సరసలీ♦లన్ మ్రొక్కి ర ట్లుండిరున్. /

క. బాలలకు హస్తకీలిత,ఫాలలకు నితాంతశీత♦పవనాగమనా
లోలలకు నంబరములు ♦,పాలుఁడు హరి యిచ్చె భక్త♦పాలకుఁ డగుటన్.

ఆ. చీర లపహరించి ♦ సిగ్గులు విడిపించి, పరిహసించి యైనఁ ♦ బరఁగ మనకు
ఘనుఁడు నోముకొఱఁత♦ గాకుండ మ్రొక్కించె, ననుచు హరినుతించి ♦ రబల లెల్ల.

క. ఊల్లములు నొవ్వ నాడినఁ, గల్లలు సేసినను నగినఁ ♦ గలఁచిన న్నైనన్
వల్లభులు సేయుకృత్యము, వల్లభలకు నెగ్గు గాదు ♦ వల్లభ మధిపా.

సీ. లక్షణవతులార ♦ లజ్జించి చెప్పరు, గాని మీ మర్మముల్ ♦ గానఁ బడిరయ్
ననుఁ గొల్వఁ జింతించి♦ నారు నాచేతను, సత్యంబు మీనోము♦ సఫలమగును
గామితార్థంబుల♦ కలిమి జెప్పఁగ నేల, ననుఁ గొల్వ ముక్తికి ♦ నడవవచ్చుఁ
గడను కూడఁగ నంబి♦ కాదేవి నోచంగ, నటమీఁద రాతుర్ల♦యందు మీకు

ఆ. నన్నుఁ బొందఁ గల్గు ♦ నమ్మి పొం డని హరి,వల్క నింతు లెల్ల♦ భ్రాంతిఁ జనిరి
తపము పండె ననుచుఁ ♦ దత్పదాంభోజముల్, మానసించుకొనుచు♦ నందకడకు.

భాగవతము, స్కం 10. పూర్వ పద్య 815-847.

ఈ. కోకలు మ్రుచ్చిలించి తట♦కుంజగృహంబున నిల్వ సిగ్గునన్
భ్రూకుటియున్ దరస్మితని♦రూఢియుఁ బేరిమముఁ దోఁపగట్టుకొన్
రాకయిదేమిరా తగదు♦రాయని ముగ్ధవధూటి నీటిలోఁ
జేకొనఁబూనె నీడయగు ♦ చిన్నికుకుదుని చేతిచేలముల్. 3741

శ్రీకృష్ణకర్ణామృతము, ఆ 2 ప 8.

—♦ ద్రౌపదీవస్త్రాపహరణము. ♦—

ఆ. అవసజానవం గుసుకు♦లూపళెముండు గడంగి గాజసూ
యావబృథంబునందు వసు♦ధామరనుంత్రిపవిత్రివారిధా
రావళిఁ జేసి పావనము♦లైనశిరోజములం దెమల్చి పా
పావహుఁ డీడ్చి తెచ్చి సభ♦కందఱు సంభ్రిమ మంది చూడఁగన్.

సీ. ఇది సేయుఁ గా దని ♦ మది విచారింపక, సద్గర్హితుండు దు♦శ్శాసనుండు
పట్టిన ద్రౌపది ♦ గట్టినపుట్టంబు, సభలోన నొల్చెనా ♦ శేఁక లేక
యుడుగక యొఱుపంగఁ ♦ బడియు మున్నపనీత,మైఁతద్వస్త్రంబు♦గట్టివలువ
లలితాంగి జఘనమం♦డలమునఁ బాయక, యొప్పుచు నున్న ♦ య్యువిదఁ జూచి
ఆ. సభ్యు లెల్ల నుదిత♦సమ్మదు లయిరి దు,శ్శాసనుండు వస్త్ర♦చయము పర్వ
తోపమాన మయిన ♦ నొలువంగ నోపక, యుడిగె లజ్జఁ బొంది ♦ యుక్కుఁబడక్కి

సభాపర్వము, ఆ 2 పద్య 206-281.

—♦ కృష్ణుఁడు—గోపికలు. ♦—

సీ. అమ్మనేఱెల్లలై మా♦యత్తజూచినఁ గొట్టుఁ, బయ్యెద విడుర గో♦పాలరాయ
ఓరి వా.....♦గోర జీరకు పోర, నీపు మ్రొక్కెద యశో♦దాకుమార
అవులేర మంచివాఁ♦డవు గంటి నేతురా, వాతెఱపై నవ♦నీతచోర
చెల్లబోఁడిపీఠి ♦ నెల్లవారును జూడ, ముద్దాడ వత్తురా ♦ ముద్దుకృష్ణ
గీ. యుంచుఁ బక్కునుపళించు ♦ మించుబోఁడ్లు, నిదురమబ్బిన వఱలిట్టు♦చదురుఁజెల్ల,
గలవరించిన యాసంచు♦ తెలియలేరు, పసులఁ గాచిరో కాని త♦త్పాణివిభులు.
చ. కడివెడు వేడినీళ్లజల♦కంబయి కమ్మనిపాలు వంటకం
బిడిన భుజించి నాథుఁడు శ♦యించిన వీడెము వేసుకోక య
ప్పుడె నిదురా యటంచు నొక♦బోటిహసింపుచుఁ దల్వమూసి వె
ల్వడియె ముకుందుఁడున్నెడకు ♦ బంచశీలీముఖచంచలాత్మయై. 8745
సీ. మొగములో లేటులే♦నగవువీడెము కెంపు, పెంపునింప సమర్థ♦ పెండ్లిపూతు
లనువంద నీరస♦ట్టైన మేనితళతళల్, దిలకింపఁ దొలిచూలు ♦ తలిరుబోండ్లు
పసదేరుపసపు♦వ్వులవికాటుకబొట్టు, వింతచెల్వొనఁ బా♦లింతరాండ్లు
గమకపుగుబ్బలం♦గములలో నుడుటు ని,చ్చలు ప్రేమగల నిండు♦జవ్వనులును
గీ. మఱియు ప్రేపల్లెలోనున్న ♦ మందమంద, గామినులు కామినులు కీర♦కాండకాండ
రసనుదోద్భూయమానమా♦నసముతోన, తోనదన్నంపపుత్రుండు ♦ తోన నగుచు.

సీ. అలివేణి నీవెకా♦వా గుబ్బపయిచెయి,వేసిన చెయిదట్టి♦వేసి చనుట
వనజాక్షి నీవెకా♦వా మోవి యానవ,చ్చిన నెమ్మోగం బోర♦జేసుకొనుట
అంగన నీవెకా♦వా వేణిపట్టిన, పెనఁగి వాచెయి విడి♦పించుకొనుట
అబ్జాస్య నీవెకా♦నా వెన్క-జేరి నే,కన్నులు మూసిన♦ గసరుకొనుట

గీ. వలపు లేదేమొ నల్లని♦వాడ నగుట, నట్టులేలఁ బతివ్రత♦లగుము రింతె
యదియె సుంచిది సౌఖ్యంబు♦లందునిందు, కెంమటుకు మంచికార్యంబ♦జేసినాము.

ఊ. చిత్త మెలర్పగా మగల♦సేవ లొనర్పకయిట్టివేళలన్
వత్తురె మెత్తురే వరుస ♦ వంశము వాసికి గాసిఁ దెత్తురే
చొత్తుర జారవిద్యలకు ♦ చూచిన పెద్దలు సాగనిత్తురే
యుత్తమశీలలార నమ♦నూరక మీశరణంబు లొందనక్.

దశావతారచరిత్రము, ఆ 9.

—♦ విష్ణుపట్టాభిషేకము. ♦—

సీ. మందుకేసవినాఁటి ♦ మార్తాండబింబంబు, గోడగిఁచుఁబసిండి ♦ గుబ్బతోడఁ
దిలుకాఱుక్రొమ్మించుం♦గులధాళధళ్యంబు, తవణించు రత్నదం♦డంబుతోడ
నచ్చవెన్నెలచాయ ♦ హెచ్చుకుందాడెదు, వెలిపట్టు జగజంపు ♦ వలువతోడఁ
గడలియం జేసోద♦కముపేళ్ళఁ బుట్టిన, పసడిఁ ఘుఁటీగల ♦ పంజుతోడ

గీ. వేఁవేలోజనంబుల ♦ విరివినోప్పు, లక్కుకోటిశిలాకిరీ♦లంకృతంబు
దారకాస్థూలమౌక్తిక♦స్థాపితంబు, విష్ణుఁకుఁ బట్టె వాకయ్య ♦ పెల్లగొడుగు.

గీ. పార్వతీదేవి కైసేసె ♦ బహువిధముల, బలుకుఁదోయ్యలిగట్నద♦గ్ఘణము చూపె
కచి నిపాళించె మణిదీప♦సంచయమున, శేషశయనుని పట్టాభి♦షేకవేళ. 8750

సీ చాముండి యొసరించు ♦ జంపెతాళమునకు, భృంగీశ్వరుం డాడెఁ♦బేరణంబు
వెనుకదిక్కు-సనుండి ♦ కనకభూషలుగ్రోయ, సూర్యుండు శశియు వీ♦చోపులిడిరి
వెండికట్టులతోడి ♦ వేత్రదండము పూని, సందడినెడఁగల్గ♦జడిసె యముఁడు
గాలోచితంబుగాఁ ♦ గైవార మొసరించె, బలుకుఁదోయ్యలి గద్య♦పద్య సరణి

గీ. నఖిలలోకములకును ప్ర♦హ్మాండములకు, నాధిపత్యంబు పూని సిం♦హాసనమున
మునులచే వేలుపులచేత♦ మ్రొక్కుగొనుచు, నచ్యుతుండొలగంబున్న♦యవసరమున.

కాశీఖండము, ఆ 4 ప 294-296.

—♦ రామపట్టాభిషేకము. ♦—

సీ. శృంగార మేపార ♦ సీతాంగనామణి, మును నిజ వామాంక♦మున వసింప
దనపాదుకలు శిర♦మున మోచి ముందట, హనుమంతుఁ డలిభక్తి♦ననుసరింప

భవశాతపత్ర మా♦తతధనుర్భాణముల్, దాల్చి లక్ష్మణుఁడు కై♦వండ నలర
సనినుగడల విం♦జామరంబులు వూని, భరతశత్రుఘ్నులు ♦ పరిఢవింప
తే. ననుపమోజ్జ్వలరత్న సిం♦హాసనమున, సమరఁ గూర్చుండి కోటిసూ♦ర్యప్రకాశుఁ
డై వసిష్ఠాదిమునిసమూ♦హాములచేతఁ, జెలఁగి రాముండు పట్టాభి♦షిక్తుఁ డయ్యె.

సీతారామాంజనేయసంవాదము, ఆ 1 ప 72.

—♦ రామకృష్ణపట్టాభిషేకము. ♦—

సీ. భానుండు గురుఁడుగాఁ బరగె ♦ నెయ్యమునఁ, బట్టి యాపావని ♦ యగ్రనిశను
శోభనాకృతి లక్ష్మ♦ణాభిఖ్య నొప్పు సు, నీతివిందు సహజ♦నియె వెనుకను
అలసత్యభామహా♦ర్యబ్జాపరావతా, రములే మహితతఁ జే♦రఁ గుడినెడమఁ
దారాదిహారాంకి♦తసువత్ససుగీర్వ, భద్రసద్భక్తి మహి♦మాద్రికలుష
గీ. భావహృద్విభీషణసుదం♦తావలశుభ, కరలసద్బాంగదభల్లు♦కవరజాత
నాథులయ్యనిలాదికో♦ణముల వెలయు, నదుపు సమహితనయత ను♦న్నవిభుఁగొల్తు

లంకావిజయము, ఆ 2.

—♦ లంకాదహనము. ♦—

మ. అసకేందారియుధ సన్నిభంబులయి ఫ♦ల్గాశోకకాలాయసా
భమునై కింశుకలో♦హితపరికరరా♦ట్యస్ఫూర్తి లై హేమవి
భ్రమధూమప్రతిమంబులై వివిధవ♦ర్ణశ్రేణిలై వీతిధూ
మములై యొక్కొక్కయింటిపై నెగసెఁ బె♦న్మంటు ల్మహోగ్రధ్వనిన్.
చ. పదములు చట్టుచుం దొడలు ♦ ప్రాకుచు నేచి కుచంబు లంటుచుం
బెదవులు చీఁకుచుం గరము♦ పేర్చి కచగ్రహణంబు సేయుచున్
సుదతులయందు రాగములు ♦ నూపుచుఁ బావకుఁ డొప్పె నెంతయున్
మదనసుఖోచితక్రియలు ♦ మక్కువసల్వెడు కామి కైపడిన్.

భాస్కరరామాయణము, సుంద. 478, 488.

సీ. పాకాసురాంతక♦ప్రాసాదభిత్తులఁ, బొలుపారుగస్తూరి ♦ పూతయయ్యె
మహిమవాహాస్థాన♦మంటపస్థలియందు, నానీలచేలవి♦తానమయ్యె
వరుణమహాపురీ♦వరహర్మ్యరాజుల, గమనీయ హారినీల♦కాంతియయ్యె
రాజరాజాంతఃపు♦రస్త్రీశిరోజవ్ర, జంబుల వగరుదూ♦పంబులయ్యె
గీ. నక్షుడైతేయముఖు మహా♦రాక్షనేంద్ర, వధవిచక్షణదక్షిణ♦నామధేయ
వాలగతభాసురానల♦కీలదగ్ధ, భూరిలంకాపురీధూమ♦పుంజ మపుడ. 3756

రామచంద్రోపాఖ్యా ము, సుంద. ఆ 5. మిశ్రు.

సీ. కొలువుకూటములకుఁ ♦ గుప్పించి గజవాజి, శాలలమోఁదికిఁ ♦ దొక్కళించి
భండారగృహముల ♦ పైకిని లంఘించి, మెఱుఁగారుమేడలఁ ♦ మోఁది కూటికి
చప్పరంబులమోఁది ♦ కుప్పరంబునదాఁటి, యంతఃపురములకు ♦ నంతు వైచి
చపకలమోఁదను ♦ సాహసంబుసఁజాలి, గరిడికూటంబుల ♦ సొరిది నెక్కి—
గీ. వాడవాడల వీథుల ♦ వస్నె మెఱసి, హరుఁడు త్రిపురంబు వేల్చిన ♦ యట్టిలీల
నొక్కగృహమైన లెక్కకుఁ ♦ దక్కనీక, భానవేశ్వరపురము ద ♦ గ్ధంబు జేసె.

మొల్లరామాయణము, సుంద. ప 221.

—♦ ఖాండవదహనము. ♦—

చ. పెడలి సువర్ణపర్వతము ♦ పెక్కుడెఱింగుల వ్రయ్యునట్టు ల
ప్పుడు వివిధప్రకారముల ♦ భూరిశిఖావలిఖాండవంబున
ల్లడఁ గడుఁ బర్వఁ గాఁ బెఱిగి ♦ కాల్పఁ దొడంగ హుతాశనుండు నే
డ్పడఁగ వనంబులోని మృగ ♦ పక్షిభుజంగము భూతసంఘముల్.

చ. అమితకృశానుదగ్ధ మగు ♦ నయ్యహరేంద్రవనంబులోని యు
త్తుసులీలాశయావళుల ♦ తప్తజలంబులయం దడేతజీ
వము లయి తేలు చుండె వర ♦ వారిచరంబులు వారిపక్షులుం
గమరె నశేషకోకనద ♦ కైరవపంక్తులు శైవలంబులున్.

క. అడుగులవడి ఖాండవమునఁ, గలయాశివిషమహోర ♦ గము తెల్ల విసా
గ్నులు గ్రక్కుచు నత్యుగ్రా, నలబాహులజ్వాల లందు ♦ నాశము వొందెన్.

క. ఊటయుమచు మెటుమూచుఁ బిడుగులు, వటిలగ నలు గడలఁ బడ న ♦ వారితవృష్టుల్
సుటుకొని కురియఁగఁ బంచెను, మటియును న య్యానలుమోఁద ♦ మఘవుం డలుకన్.

క. పాండుసుతుఁ డంతనానా, కాండసహస్రముల నేసి ♦ ఘనముగఁ జేసెన్
ఖాండవగృహము నఖండా, ఖండలధారలకుఁ దూఱి ♦ గాకుండంగన్.

గీ. దాని వెల్వడ నేరక ♦ తదగ్నంబు, జీవు లెల్లను బావక ♦ శ్మిఖలఁ జేసి
దగ్ధు లగు చున్నఁ దక్షక ♦ తనయుఁ డశ్వ, సేనుఁ డనుభుజంగమ మగ్ని ♦ శిఖలకపుడు
ఆ. వెఱచి తల్లిఁ దోఁకఁ ♦ గఱిపించుకొని దివిఁ, బఱచువానిఁ జూచి ♦ పార్థుఁ డలగి
వానితల్లిశిరము ♦ తోన తత్పుచ్ఛంబు, మునిసి యగ్ని శిఖలఁ ♦ దొరఁగ నేసె. 8764 ♦

సీ. కనలేనిమిణుఁగురు ♦ గములు బర్వడి రేగి, చమరమృగంబుల ♦ సొరడంపఁ
బటువైయొగయుధూమ ♦ పటలిగ్రక్కఁగ్రిమ్మి, మృగపక్షికులముల ♦ బెగడుపఱుప
నేఘమండలమును ♦ మించివెల్లెడు శిఖల్, ప్రపృపలావళిఁ ♦ బొలియఁజేయఁ
బెల్లుగా భుగులుభు ♦ గుల్లన బలుసెకల్, పంకజాకరముల ♦ నింకఁజేయఁ

గీ. బటుపటుధ్వనితో వృక్ష♦పటుల దెల్లి, కావుకావనిజంతు సం♦ఘంబు లడల
మిన్ను మన్నును దాఁవై♦యయ్నయట్టి, గాడ్పు వేస్తుండు వన మెల్ల♦గాల్చుతఱి

కాళిందీపరిణయము, ఆ 6 ప 37.

—♦ క్షీరసాగరము. ♦—

సీ. కకునవాలోత్తిప్త♦జలశీకరంబులు, మెఱుఁగుమత్స్యము లేక♦పఱుపరాదు
కలికిరాయంచ మొ♦క్కలమించు తెలిచాయ, తెరలతేటయు గుఱు♦తెఱుఁగరాదు
జలవాలికాపాలి♦కలపొక్కిళులపర్త్త, భావర్తములభేద ♦ మరయరాదు
తఱిచుగా గిటికొన్న♦నురుఁగులకుప్పల, నిసుకతిప్పల నిర్ణ♦యింపరాదు
గీ. కనుఁగొనుఁ డుదత్తదాత్పర్య♦జనితకీర్తి, మించుగొనెనవ సహజమై♦మించుధవళ
కాంతి దిక్కులనెల్లఁ బి♦క్కటిల వెలయు, పాలమున్నీరుకన్నుల ♦ పండువయ్యె.

ఉత్తరరామాయణము, ఆ 5 ప 207.

సీ. ఘనుతేఁగుదెంచిన ♦ తనవారిలోనెంచి, జీవనంబిచ్చి ర♦క్షించుజాత
భువనహితమై ♦ కువలయప్రియముగాఁ, గళలకిమ్మగుపత్త్రిఁ ♦ గనిన యాఘు
క్షితిజనుల్గొనియాడ ♦ పెరికిఁబుట్టినయిల్లు, పుణ్యోత్తమస్థితిఁ ♦ బొసఁగుధన్య
బలవైరిధయమునఁ ♦ బరఁగుభూభృత్తుల, మనుపవాహనుల నే♦లినసుహృత్త్రి
గీ. శోభితానంతరత్నథా♦మాభిరాముఁ, గంకణకలాపలసదూర్మి♦కాపరంప
రావిరాజితచిత్రాంబ♦రపరిదేశు, భూరిసత్త్వనహారగం♦భీరుఁ గనిరి. 3767

రామచంద్రోపాఖ్యానము, వా. వేం. ఆ 1 ప 99.

—♦ క్షీరసాగరమథనము. ♦—

సీ. కపటకచ్ఛపమైన ♦ కైటభాంతకు వీఁపు, కొమరుమీఱినమట్టి♦కుదురుగాఁగ
నారసాతలమూల♦మైనసుందరమహా, ధరణీధరంబు మఁ♦ధానకముగ
దందశూకాన్వయా♦ధ్యక్షుండు వాసుకి, తత్పరిగ్రహణనా♦త్రంబుగాఁగ
వావహాప్రవహాదు♦లగుమారుతంబులు, తగులఁగట్టిన యా♦త్రాళ్లుగాఁగ
తే. బలిపురోగములగు దైత్య♦పరివృఢులును, దివిజనాయకుఁ డాదిగా ♦ దేవతలును
దరిచి రంభోధిఘుమఘుము♦ధ్వానరవము, భువనగోళంబు దిక్కు♦చెవుకు వడఁగ

భీమేశ్వరపురాణము, ఆ 4 ప 59.

సీ. పాలమున్నీటిలో♦పల సద్వత్సరణులతో, మధములు దెప్పించి ♦ చాలవైచి
మందరశైలంబు ♦ మంథానముగఁజేసి, తనరవాసుకిఁ దిరి♦త్రాడు నేసి

నాపసాయతచేత ♦ సలి నందఱును మీరు, తపవ్రుఁడు వేగము ♦ తండ్రులగుచు
ఫలముఁగాఁబడ్యెఁడు ♦ బహుళదుఃఖంబులఁ, బడుదురు దైత్యులు ♦ పాపమతులు
అలసటేమిలేక ♦ అఖిలాగ్ధసులుగల్గు, విషధిలోన నొక్క♦విషము పుట్టుఁ
గలఁగి వెలువవలదు ♦ కామధేనుంబులు, వస్తుచయమునందు ♦ వలదు చేయఁ.

ప. వాసవవర్ధకి ♦ వాఁడిగాఁజఱిచిన, కుద్దాలముఖములఁ ♦ గొంతద్రవ్వి
ముసలాగ్రములసొన్ని ♦ మొఱలిపాఁతగలించి, దీర్ఘఖాతంబులఁ ♦ ద్రిందుసుట్టి
పెకలించిబాహులఁ ♦ బీడించి కడలించి, పెల్లార్చి తమతను ♦ పేమవాడి
పెటికిమోఁదికిసెత్తి ♦ పృథులహస్తంబులఁ, దలల భుజంబుల ♦ దరలకుండ

గీ. వాని మెల్లన కుటుతప్పఁటడుగులిడుచు, భారమధికంబు మఱివక♦పట్టుఁడనుచు
మంథరపగఁబుఁ దెచ్చిర♦మందగతిని, దేవదైత్యులు జలరాశి♦తెరువ్రఁట్టి 8770

క. మందరము మోవనోపమి, నందఱువ్వై బడియె నదియు ♦ నతిచోద్యముగాఁ
గొందఱు నేలం గలిసిరి, కొందఱు నుగ్గయిరిచనిరి ♦ కొందఱుభీతిన్.

క. హరియును దేవానీకము, నురగేంద్రునితలలుపట్టి ♦ నుద్యోగింపన్
హరిమాయాపరవశులై, సురపిమతులు గూడి పలుకఁ♦జొచ్చిరి కడిమిన్.

మత్తకోకిలము. స్వచ్ఛమైన ఫణంబుమీరలు ♦ సక్కఁబట్టి యధింపఁగాఁ
బుచ్ఛమేటికి మాకుఁ బట్టఁగఁ ♦ బూరుషత్వముగల్గి మే
మచ్ఛమైనతపోబలాఢ్యత♦నాన్యయంబుల వారమై
యిచ్ఛయింతుమె తుచ్ఛవృత్తికి♦నిండు మాకు ఫణాగ్రముల్.

క. విస్మయముఁబొంది దానవ,ఘుస్మరుఁ డహిఫణము విడువఁ♦గైకొని యసురుల్
విస్మితముఖులై యార్చి య,విస్మితముగఁ గొనికి నురలు ♦ వీఁకన్ దోఁకన్.

క. విడువిడుఁడని ఫణిపలుకఁగఁ, గడుభరమున మొదలఁ గుదురు♦గలుగమి వెడఁగై
బుడబుడరవమున నఖిలము, వడవడపడఁకఁగ మహాద్రి♦వసధిమునింగెన్.

ఈ. గౌరవమైనభారముసఁ ♦ గవ్వపుఁగొండ ధరింపలేక దో
స్సారవిహీనులై యుభయ♦సైనికులుం గడు సిగ్గుతోనహా
హారతటంబునం బడిరి ♦ హాయసముంజెడి పాండవేయ యొ
వ్వారికి సేరఁబోలు బల♦మంతపుదైవము నాకర్షమింపఁగన్. 8776

భాగవతము, స్కం 8 ప 175, 183, 184, 194-200.

—♦ ఈశ్వరుఁడు హాలాహాలమును భ్రమింగుట. ♦—

క. కటుకమగువిషము విషధర,కటకంబగు కేలఁబూని ♦ కౌతూహలియై
ఘటికాసంసిద్ధుఁడు ర,సఘుటికయునుంబోలె మృడుఁడు ♦ గుటుకున మింగెన్.

గీ. కంఠికానీలరత్నంబు♦కరణి నొప్పె, లలితమ్మునాభిపంకంబు♦చెలువు దాల్చెఁ
గాలకూటవిషంబు తత్కంఠమునకు, నాభగణ మయ్యె బ్రహ్మాదు♦లభినుతింపఁ.
హరవిలాసము, ఆ 6 ప 69, 70.

సీ. కాలాంతకాలోల♦ఫాలానలోజ్జ్వల, జ్వాలనళీకతా♦భీల మొక్కొ
కల్పావసానప్ర♦కల్పోష్ణకరశిఖా, నల్పాశ్రియాంకస♦హస్రి మొక్కొ
యతీక్షణతరుదుర్ని♦రీక్షణక్షయకాల, రూక్షసప్తతురంగ♦లక్షు మొక్కొ
దుర్వారభయదోగ్ర♦సర్వాయు విషయుతా, ఖర్వాగ్ర్వకోటిభ్ర♦కాళ మొక్కొ
గీ. యనుచుఁ జూపరు లతిభయం♦బంది పరువఁ, మొదల నల్లన నల్లనై♦యొదవి యాకు
పచ్చనై యంతఁ బొగరాజి♦పరిబలెసపుడు, ఘోరతరమైన యక్ష్వేల♦కూటవిషము.

సీ. భుగభుగమనిలోనఁ ♦ బొగలుచు ప్రక్కున, రవరవమనిపొగ♦చాజిక్రమ్మి
భగభగమనిచాల♦ప్రజ్వలంబై మండి, చిటచిటమిణుఁగురుల్ ♦ చెదరమించి
ధగధగనెఱిమంట♦లెగయ నల్దడకేఁగి, చిగచిరజలగ్నులు ♦ తిరుగఁబారి
పటుపటుదిగిభకుం♦భస్థలంబులగల్వి, పెటపెటబార్గిణులఁ ♦ బేల్చి యుటకి
గీ. యాడుగునకు జారి పాతాళ♦మాదిగాఁగ, గ్రిందిలోకంబులేడును ♦ నందికాల్వ
యొగసి యామోఁదిలోకంబు♦లేడునటి, దరికొనుచునిండె నెల్లచో♦దద్వినంబు.
లక్ష్మీనారాయణపరిణయము, ఆ 8.

చ. శిరమున వేల్పుటేటిచెలి ♦ చెక్కుచెమర్చదు శైలకన్య తో
దరపడ దర్ధదేహమునఁ ♦ దాల్చినపాపసరుల్ జినాడుచుం
బొరలవు మూలినున్న శశి♦పువ్వు రవంతయుఁ గందకుండు చే
మెలి నెడిజింక తూల్పడదు ♦ మేచెసు పెక్కుదు శంభుమూర్తికిన్.
చ. కలఁగదు నెమ్మనంబు కసుఁ♦గందదు కోర్కిండలపువ్వు కాఁక చి
ట్టిలమదు కోమలాంగము జ♦వాడదు బింకెము వీడ దూహ డీ
ల్పడదు నిజప్రకాశము తే♦లంగ దొకింత జటాభరంబునన్
హాలహాలమాత్మకంఠమున ♦ కాహుతిఁ జేసిన శూలపాణికిన్. 8782
మహాలక్ష్మీపరిణయము, ఆ 2 పే 47.

—♦ భూగోళము. ♦—

సీ. వెలయు భూగోళంబు ♦ వెలగపండువలె నం,చంచుర సిద్ధాంత ♦లసి యద్ది
కొండలపిండుతోఁ ♦ గూడియుండుటచేత, బనసపండువలెఁ ♦చనఁగను జను
బహునదీనదములఁ ♦ బరఁగుచుండుటచేత, గుమ్మడిపండుపో♦ల్కిమ్మనఁ దగుఁ
బలుసంద్రములతోడ ♦ నలరుచుఁడుటచేత, బండిపండని దబ్బ♦పంచన నగుఁ

గీ. దొడఁగి పరికింప హరిపదో♦త్తుంబరమున, నొక్కచినపంకగందోఁచు♦నక్కజముగ
మతియు వారయఁబరమాణు♦మాత్రమనియు, నెన్న గారాదుహరిశక్తి♦నెన్నఁదరమె.
కుమారసంభవము, ఆ 2.

పీ. భూమిసుధ్యంబునఁ ♦ దామరవలెనుండు, మేరువు జగతికి ♦ మేర యగుచు
మీఁదిభాగం బెని♦మిదికోటులగు యోజ, నంబులు తద్విగు♦ణంబు మొదల
తన్మధ్యపుస్థలి ♦ దగుయోజనంబు లి, రువదికోటులు దాని♦మూఢిగాను
దానిశ్రేంగాగ్రంబు ♦ దా నెన్న నిరువది, నాల్గులక్షలయోజ♦నంబు లగుచు

గీ. వరుణమును భ్రిమదమును శి♦తె మనవతె, పుసఁగ నగములు వలుదిక్కు♦లందు అక్కో
యోజనంబులపొడవున ♦ యొప్పుచుండ, మేరునగరీతి నీరీతి♦మించె ధరణి.
నాగఖండము, ఆ 8 ప 76.

—♦ ఉత్తరాయణదక్షిణాయనములు. ♦—

చ. ఇనుఁడనిశేంబు బ్రహ్మసభ♦కెల్లఁ బ్రదక్షిణ మాచరింపఁగా
ననుపమదేవలీలఁ బిత్ర్య♦యానములఁ జరియింప నుత్తరా
యణమును దక్షిణాయనము♦లై కడు నున్న తెనిమ్న వృత్తులవ్
వరుచునుండు నంబరప♦థంబునఁ గాలగతిన్ మునీశ్వరా.

తే. మకరమాసంబు మొదలు యు♦ర్మంబుతుదిగ, నాఱు నెల లుత్తరాయణ♦మద్యోగవికి
నందురాతుర్రిలుపుటు చలై♦యహము లెక్కు, డగుచునడుచునుగాలప♦ర్యాయమునను.
కుమారసంభవము, ఆ 2.

—♦ భూలోకవర్ణనము. ♦—

మ. జవనంబున్ మరణంబు భోగవిధముల్ ♦ సర్వత్ర భావింపఁ బూ
నిన దుఃఖాతురులున్ శుభేతరులునౌ ♦ నిర్భాగ్యు లీభూజనుల్
అనయుల్ క్షుద్రులు దుర్మదాంధ్రులును రం♦ధ్రాన్వేషు లీరాజులీ
జనవాథక్షితినొందు నీక్షితిని నే♦సభ్యుం డపేక్షించెడిన్.

మ. తరుణత్వంబున బాల్యకాలమున వృ♦ద్ధత్వప్రికర్షంబునన్
మరణం బబ్బినఘోరయామ్యభట స♦మ్మర్దార్తులీభూజనుల్
పరిమాణాతిగదుర్భరార్తులగునీ♦పాణుల్ సుఖం బందు టెం
దిరవౌ నెద్దులదుక్కి కిష్ట మిలలో ♦ నేయూరలేదారయన్. 3788

పీ. రావణదర్పవి♦రాముఁడు రాముఁడు, మానవుఁడై ధర ♦ పునుపలేదొ
అసురామరులపోర♦వరసహాయుఁడొ, నతనితండ్రి పునుష్యు♦డగునొకాఁడొ

పృథ్వీకులాగ్రణి ♦ కృష్ణుఁ డెవ్వఁ డతండు, మనుజేంద్రుఁ డనఁగ వీఁవు ♦ వినఁగలేదొ
ధరణీతలంబెల్లఁ దడవుభరించిన, భరతుఁ డెవ్వఁ డతండు ♦ వరుఁడుగాఁడొ

గీ. పటుతరంబైన దివ్యప్ర♦భావకలన, నిపుడు చెప్పినవారిలో♦నెవఁ డతిశయుఁ
డెవఁడు చేవత యనఁగ నిం♦దెవ్వఁ బడియె, దానవుండన యెవ్వఁడు♦ధాత నెసఁగ

సీ. మహిమాతిశయుఁడైన ♦ మాంధాతయనురాజు, కేవలఘనుఁడు భ♦గీరథుండు
సర్వోత్తముండైన ♦ సగరమహారాజు, గుణఖనియైన క♦కుత్థ్సనృపతి
పురుహూతసముఁడనఁ ♦ బరఁగుపురూరవుం,డిందు భానుఁడు శి♦బిందుసృపుఁడు

గీ. సతివదాన్యుఁడుశిబియు రు♦క్మాంగదుండు,జనకనహుషులు హైహయ♦జనవిభుండు
పార్థులులు యయాతినా♦బరఁగునృపతి,యిందుఁ బ్రభవించి పరిబలత♦నెసఁగలేడె.

విశ్వగుణాదర్శము.

—♦ చోళదేశవర్ణనము. ♦—

సీ. వారకాంతాకుచా♦పారమర్దనకళా,శౌరీణతను సదా♦పరిఢవిల్లు
కరములనర్మ్యాది♦కంబులు విడుతురు, తచ్ఛ్వేటికాకసో♦ద్వాసితంబు
లగునోళ్లచేతనే ♦ నిగమార్చనామంత్రముల నుచ్చరింతురా ♦ మూఢమతులు
నిర్భయంబున దేవు♦నికిఁ గల విత్తముల్, ధీరతఁ గొందురా ♦ దేవలకులు

గీ. ఇట్టి దుర్మార్గవర్తులై♦నట్టివారి, పూజలేవేళలనుబొంది♦పాదలుఁట్టి
విగ్రహంబులయందు నే♦విధమున హరి,యెంచిచూడంగ సాక్షాత్క♦రించియుండుఁ

ఆ. హంతచోళవాస♦యుందతి శ్లాఘ్యను, చిరము గల్గి యున్న ♦ చేడియలకు
విగతచోళబంధ♦విదులుగోజంబుల, కనుటయే విరుద్ధ♦మై లభించె.

తే. బుధజనంబులు నిజగృహ♦ముల ననేక, రుచులఁజేసినయన్న మ♦రుచ్యమగును
దిందురుహరిస్థలంబుల♦యందు నెట్టి, యన్నమైనను భవహర♦మనుచుఁ దలఁచి.

తే. ఆహితాగ్నులు నేగృహ♦మందుఁ గనిన,హృద్యశాస్త్రావదోల్లాస♦హృదయులధిక
పుణ్యశాలులు పండితు♦పుండరీకు,లనఘులనుజేతు రీప్రజ ♦ నఖిలవిధుల.

చ. అనఘపతివ్రతాత్వముల♦నద్భుతశీలములన్ విశుద్ధలై
తనరెడి చోళికాతతికిఁ ♦ దద్దయుఁ గంచెలలేమి దూష్యమా,
ప్రణుతతతోపభాగ్యవయ♦వంబు బయల్పడియున్కి దూష్యకుం
చనినను మోవియింతులకు ♦ నావృతిఁగాంచెనె వస్త్రసంతతిన్. 879

విశ్వగుణాదర్శము.

—♦ భరతునిబాల్యక్రీడలు. ♦—

సీ. ముంజేత ఖరకాండ♦ములు చుట్టుకొనివన,ద్విరదరాజంబులఁ ♦ దిగిచితెచ్చి
కొనవెండ్రుకలుపట్టు♦కొని పంచరించిన, పంచాననంబులఁ ♦ బట్టితెచ్చి
వాలాగ్రముల మల్లు♦వైచి లంకెలుగ శార్దూలపోతకములఁ ♦ దోలితెచ్చి
దొడ్డికట్టుగనాఁగి ♦ దొలఁగిపోవఁగనీక, యచ్ఛభల్లములఁ జొ♦ల్లార్చితెచ్చి
గీ. కర్ణమూలంబు లురిమిలేఁ♦గలనుబోలె, నేకలంబుల నొండొఁటి ♦ నీడ్చితెచ్చి
దామెలుగట్టి యాక్రీమ♦స్థలమునందు, శైశవక్రీడ లాడు చు♦న్యంతసూ.
శకుంతలాపరిణయము, ఆ 4.

—♦ రామానుజమతవర్ణనము. ♦—

సీ. శుద్ధరామానుజ♦సిద్ధాంతరసికులౌ, శిష్టాగ్రగణ్యులు♦తక్వృష్టములగు
గుణములఁ బూర్ణులు ♦ గురువేదవేదాంగ, పారీణులగుమహా♦ప్రబలులైన
విమతస్థులేనియా♦విబాధులఁజ్ఞానిని, భుజియింప రెప్పుఁడైనఁ ♦ బూతవృత్తిఁ
దెరలోనువండుక♦తినువేళ నాపరి,శుద్ధాన్న మితరులు ♦ చూచిరేని
గీ. విడుతు రిది యట్టులుండఁగాఁ ♦ గడఁగి సైజ,మతము గలిగినవైష్ణవ♦తతులపజ్ఞ
సైన భుజియింప రొకవేళ♦నైనవాఁడు, చూడ నీల్లైనఁ ద్రావరీ♦భోద్య మేమొ.

చ. అనయత మప్పునీటిపుడు♦గంచని యంబుధిలో మునుంగఁగా
జనములు పంచగవ్యము న♦సహ్యతచేఁ బడుమూత్రవిష్ఠలం
చనిగణియింతురా శివుఁడ♦టాగ్రసరంబనిజాహ్నవీజలం
బును హసియింతు రీభువుల ♦ భూరియఘంబు లగణ్యములుద్దా.

సీ. హరి కర్చనముసేయు ♦ నవసరంబులయందు, నఖిలలోకశ్లాఘ్య♦మైతనర్చు
ఘంటారవంబును ♦ గైకొని సేయరు, జగదేకమాతయై ♦ తగినలక్ష్మి
వివిధవేదాగుల♦వివిధవిధంబుల, విధియయ్యనున్నట్టి ♦ విభవములను
ఖండించివైతురు ♦ గణనసేయక సైజ,సాంకేతికశ్రద్ధ ♦ సరణిఁ దవిలి
గీ. స్వీయగోష్ఠిని నిజపాద♦సేవకముల, జలములను ద్రావుదురు తామె ♦ సాధుభ్రులని
భూరివిశ్వంభరునిదోష♦భోగ్యుఁడనుచుఁ, బల్కుదురు కొందఱీమత♦ప్రతిభవారు

సీ. బ్రాహ్మణాదిసమస్త♦వర్ణసంభవులను, బథములందరికట్టి ♦ పట్టికొట్టి
సంచితధనముల ♦ సర్వంబును హరించి, దుర్మదప్రభృతుల♦తో రమించి
వివిధదుర్వార్తనా♦విధముల వర్తించి, దొంగతనంబుల ♦ దొంగిలించి
వనముల గియలము ♦ వర్తించి కడుగ్రవ్య, వీకనీఁ తలచే ♦ విస్తరించి

గీ. నట్టిఖిలులకుఁ జక్రాంక♦నాదికములు, చేసి తద్దత్తవిత్తమ♦ల్వాసిగొని
వసుధ వంశపరంపరా♦ప్రాప్తముగను, దేహభరణముఁ జేసు రు♦ర్వీశ్వరులు.

ఏ. కడుఁబవిత్రములైన♦కళలనొప్పుటచేతఁ, జేడంగనీయ రు♦చ్ఛిష్టములను
సజ్ఞానసంబంధ♦సంభావితులుగాన, సలుపఁగాబో రస♦త్సంగతులను
బ్రాహ్మణాపదలనైన ♦ బాంధవేతరులతో, వీరలు త్రావరు ♦ నీరమైన
గావ్యకర్మలఁ జేయఁ♦గాఁబోరు హితమైనఁ, బారమార్థికముల ♦ ఒద్ధు లగుట

గీ. గతుల నేవేళ భగవదా♦రాధనంబె, కాని యితరార్చనలసేయఁ♦బూన రెపుడు
శమదమాదులు చాలుటీ♦జనులకిట్టి, వీరవైష్ణవధర్మంబు ♦ వెలయుఁగాత.

తే. బాంధవేతరదర్శనా♦భావమైన, యన్నమును వైష్ణవులు తిందు♦రనెడిమాట
పాతఁజూడమి పాపము ♦ పాపహరము, తెలిసికొమ్మది♦యొటీఁగిఁ ధీరచనుల.
విశ్వగుణాదర్శము.

—♦ జ్యోతిషవర్ణనము. ♦—

ఉ. మానక మోదఖేదములు ♦ మర్త్యుల కెయ్యెడయైనఁ గల్గెనా
దానిని మున్నె తెల్పితని ♦ దథ్యమె కాయని మిథ్య లాడుచున్
దినత గల్గుదింకనని ♦ తేఁకువ మేమఱపాటిసంఖ్యలం
గానివారి మోహితులు♦గా నొనరింతురు దైవవిత్తముల్.

తే. వసుధ సుఖదుఃఖములు కర్మ♦పాకవేళ, నిలిచి కుదుచుట దేహికి♦నియతియగ్ర్యా
వానిమోహార్థికలుముందు♦గానె తెలుపు, దానలభియించుఫలమేమొ♦గాని తెలుపు.

శా. జ్యోతిశ్శాస్త్ర మెటింగినట్టి బుధు లె♦చ్చోనుందురో యాస్థలిన్
ఏతత్ప్రేక్ష్యదేవయజ్ఞనిచయా♦హీనవ్రితాచారసం
ఘాతంబుల్ గ్రహచారవారతిథిన♦మ్రక్రపర్వమేయాదులే
రీతిం జేటుగఁ జేయనౌ నెటు♦ప్రవర్తించున్ సమస్తక్రియల్. 8805

ఉ. భాసనకున్ శశాంకునకు ♦ భావిభుజంగభయంబు తెల్పుటన్
మావవకోట్లకున్ జలని♦మజ్జన మబ్బె నఘార్తి పాసి ను
త్తానశుభేష్టముల్ దెలుప♦ధైర్యముఁ దుష్టియుఁ గల్గుఁ గష్టసం
తానమదంబు మంత్రజప♦ధాటికినై తగ మూలహేతువై.

ఏ. కుముదినీవాథుఁడై ♦ కోమరొప్పువిధునకు, వృద్ధిక్షయంబుల ♦ విధము లమరి
బలియుఁడౌ పుష్పవంతులకు పరాగముల్, సంభవించుచునుండు ♦ సంగతులను
భార్గవాదిగ్రహ♦పటలికి మాటికి, విలయోదయంబులు ♦ గలుగుటయును
ఇత్యాదివైఖరి♦నెల్ల ధైవజ్ఞు, లఖిలోక్తులను దెల్ల♦మైనవికద

గీ. శోక నివియొల్లఁ గుంభిపు♦లాకరూప,మైనవ్యాయాన ధైర్జు♦లైనవారి
యొక్కనిశ్చయవాక్యభా♦వోన్నతులను,నెట్లెఱుంగఁగవలయిను ♦ హృద్యకృతుల
విశ్వగుణాదర్శము

—♦ వైద్యవర్ణనము. ♦—

తే. అమితమిథ్యాకషాయోప♦ఘములచేత, మృదయెయో తైలలేహ్యస♦మృద్ధిచేత
రోగివంచనలను వైద్య♦యోగులిట్లు, కుటీఘటములఁ బూరించు♦కొందు రెపుడు.

ఉ. ధాతుపరీక్షఁగానరు ని♦దాన మెఱుంగరు వైద్యశాస్త్రవి
ఖ్యాతపదార్థతత్త్వవిదు♦లైనను గాఁటు లయ్యె రోగులన్
భీతులఁజేసి మృత్యువుల ♦ వీకను ప్రాణములట్టిపిత్తముల్
తితుపు వీరు వైద్యులని ♦ ధీరతఁ బిల్చిన పామరాళిచోన్.

తే. ఘనకషాయోపవాసాది♦కములఁ బ్రజల, కైన వారోగ్యములు తప♦యూపథములు
నయ్యెనని భేషజులు మృష♦లాడి మిగుల, పిత్తములఁ దీఱు రిది వీఁ♦స్పృత్తమరయ.

సీ. బహువిధవేదనా♦పాటవంబున నత్త,మాంగఁబు గబళిత♦మగుచునుండ
ఘ్నసిద్ధులువెల్లక ♦ తనువైగళములోనె, మిక్కిలి ఒద్ధమై ♦ మెలఁగుచుండ
నాపాదమస్తక♦మైనదేహము మహో.జ్జ్వలవహ్ని శిఖలచే ♦ ఒడలియుండ
విషయేంద్రియంబులు ♦ వివశభావము నొంది, విహితస్వ్పహలునల్గి♦ చేఁగుచుండ

గీ. నెల్లబంధులు దూరాన♦నేడ్చుచుండ, నార్తులగువారి కెల్ల ధై♦ర్యములు దెలిపి
మందులను బోసి రుజలన♦మాన్పనిందు, వైద్యులకు దప్ప దక్కులె♦వ్వారుగలరు.

మత్త. భూరివైద్య మెఱుంగకున్న న♦పూర్వరోగవిపత్తిచో
నేరివైద్యులు గొప్పవారని ♦ యిచ్చకంబున వారినే
పోరి యీవులుచెప్పి తీసుక♦పోదురీ ప్రజలెల్ల నా
తీరువైద్యుల విందచేసినఁ ♦ దీఱునా వెతరోగికిన్. 8812

సీ. సవనకర్మల యధా♦శాస్త్రంబుగాఁ దీర్చి, యడరు ఋత్విక్కులఁ♦బూజియించి
చాటులేక్యముగాని ♦ గాటంపుధాటియా, నదిని జాటినవాఁడు ♦ వావిరులను
విజయంబుఁగైకొన్న♦వెనుకను వాష్ణిని, వెనుకదొరికక్కుకయున్న ♦ వీరభటుని
సిల్లుచేరినమీఁద ♦ వెలమితో విలసిల్లు, వాహనారూఢుఁడు ♦ వాహకులను

గీ. బడవునిర్విష్టవిద్యా♦నుఁడు కితవుఁడు, వృద్ధవారాంగనురోగ♦పీడచనిన
పిదప వైద్యుని వారోగి ♦ వివిధగతుల, నీవికై ద్వేషినిఁగఁజూచు ♦ నిదినిజంబు.

విశ్వగుణాదర్శము

ఉ. ధాతుపరీక్ష, దేహాముల♦తత్త్వము, వస్తుగుణంబు, శాస్త్రని
ర్ణీతసథంబు, సోషధుల సేకము, సర్వరుజానిదానమున్
ఖ్యాతిగ నేర్చి సై వమభ♦వజ్ఞులఁ బెద్దల మాన్యులంచి య
జ్ఞాతరహస్యయోగముల ♦ సార మెటింగినవైద్యుఁ డెవ్వఁడో. 381

హేమసుందరోపాఖ్యానము.

—♦ రోగి. ♦—

సీ. వేదాంతదేశి♦వివిధచోధితమహా,సాధుజనోచిత♦సరణి విడిచి
యన్యపదంబుల ♦ సంధులౌ దేహులు, చపలత నరికట్టి ♦ చనుదెంత
నిష్టవస్తువుల ♦హీనంబుగాఁ దిను,మిష్టాంగనారతి ♦ నెలమిసేయు
మని ప్రియోక్తులు చెప్పు♦నట్టి వైద్యునిఁ గడుఁ, జపలరోగార్తుఁడు♦సన్నుతించుఁ
గీ. గాని పథ్యము సేయింపఁ ♦ గడఁగునట్టి, గట్టివైద్యునినైనను ♦ ఘనుఁ డటంచుఁ
దథ్యముగ సన్నుతింపఁ డ♦పథ్యకాంక్షి, యైనరోగిజనంబు మ♦ర్యాద యిడియె.

విశ్వగుణాదర్శము.

—♦ క్షేత్రరోగము-తచ్చికిత్స. ♦—

సీ. తొలుదొల్త దూరాన ♦ గలదాని నిదియది, యని నిరూపించుదా♦ర్ఢ్యంబు విడుట
తెంవేసినట్టులే♦డ్డెఱి జూడ్కి కటమోద, నావంతకొఱఁతసం♦ప్రాప్త మగుట
మునుకొనియుబ్బ♦ర్రి♦మ్మినమూడ్కిఁ బిదపప♦స్తువుల నొక్కింతయ♦స్ఫుటతఁగనట
వడపడి యతిసమీ♦పములోని దేనియు, విస్పష్టలీలఁ గా♦న్పింప కునికి
గీ. కంటి కడ్డంబుగా నిల్పి♦కలయ♦ దిగ్వ్యవధానంగుళులసంఖ్య దెలియఁగ♦నలవి గామి
యనుసవస్థలఁ బొరయక ♦ యంతలోన,హీనదశఁ గాంచె నొక్కట♦మౌనిదృష్టి.

నయనోల్లాసము, ఆ 2 ప 63.

గీ. కోకపొట్లంబావిఁ గొననూఁది యొత్తుచుఁ, గమనోష్ణకరభభా♦గమునఁ గాఁచి
నెత్తితంగేడాకు♦మెత్తి రేచకినిమ్మ, పంటిపుల్ను నూతి ♦ పట్టువెట్టి
తెల్లదింటెనపువ్వు♦దెచ్చి తద్రస మిడి, కలివెపవ్వులు గోసి ♦ నిలిచి పిడిచి
పేరిననెయి వెట్టి ♦ పెరుగువత్తులు వైచి, చనుఁబాలతో రాచి ♦ సంహ చమిరి
గీ. విన్నమందులు తా నయి♦ కన్నమందు,లడిగితెచ్చినమందులు ♦ నడవిమందు
లెన్ని చేసిన మానక♦యిందుమౌళి, కన్ను తోడిబడి నెత్తురు ♦ గాఁబుటలాయెను.

కాళహస్తిమాహాత్మ్యము, ఆ 8 ప 110.

శ్లేష్మాదిరోగములు.

చ. వినుము తెలియంగ శ్లేష్మంబు, పిత్తదోషం బారఁ బరఁగి ♦ యవయవములు జొ
ద్యనిరూఢంబులుగాఁ జేయును లోపలిబయలు నెల్ల ♦ నొయ్యన కప్పున్.
క. కుత్తుకకు నడ్డపడు నూర్ధ్వజత్రులి పో నీక యూఁగు ♦ నూర్ధ్వశ్వాసం
బెత్తఁగఁ జేయును జీవుఁ, డత్తనువున నుండ నేర్ప♦కంతట వెడలున్.
క. సోత్రోమార్గంబులఁ జూ, పే తను కర్హంబు లైన ♦ విషయంబులఁ బ్ర
స్ఫీతమతిం జాతుర్థ్యం, పేతము లై యింద్రియంబు ♦ లేనును బుట్టున్.
క. సోత్రోమార్గములు గఫము, చేత నిరుద్ధంబు లైనఁ ♦ జెడు నింద్రియజా
తాతతశక్తులు దానను, వీతము లగుఁ జేష్టితములు ♦ విను మనుజులకున్.
గీ. వాయువంగంబులందుదు♦ర్వ్యాప్తిఁగదిరి,నొవ్వుఁదెవులునుబుట్టించుఁ♦గ్రొవ్వుసెఱిమ
సంము వెడలించుఁ గ్రమమునఁ♦జెందుఁ బరఁగి,తనువు భ్రామగఁజేసి జీ♦వునివెలార్చు
క. నాలుక యాడుట కేలుం, గాలు ముడుఁపఁ జాఁప నగుట ♦ కాయంబునయం
దీలీలలు వాయుగతుల్, మే లే నివి గలుగుఁ దక్కు♦మే లమలాత్మ.
క. ఎక్కటి యిట్టివి దోషము, లొక్కొక్కమరి రెండుమూఁడు♦నొదవి పెరయుఁ బా
నక్కీడు సన్నిపాతం, బక్కజముగఁ దనువుఁ బాపు♦నది జీవాత్మన్. 3824

భారతము, ఆశ్వ. ఆ 1 ప 171-177.

—♦ స్త్రీహితోపదేశము. ♦—

చ. ఆలయకమంత్రితంత్రివివి♦ధౌషధభంగులఁ జేసి యెంతయున్
వలతుర నాథు లంట మగు♦వా! కడు బేలతనంబు దాన మున్
గలిగిన ప్రేమయుం బొలియుఁ♦గాని యొకండును సిద్ధిఁ బొంద ద
ప్పాలఁతులతోడిమనిక్క యహి ♦ పొత్తుగఁ జూచు విభుం డెటింగినన్.
చ. మగువ యొనర్చువశ్యవిధి ♦ మందులు మాయలు నోండుచంద మై
మగనికిఁ దెచ్చు రోగములు ♦ మానక మూకజడాదిభావముల్
మొగి నొనరించు సద్గుణిత♦ముల్ దనచేసినచేఁత లై తుదిన్.
జగమున కెక్కి నిందయును ♦ సద్గతిహానియు వచ్చు నింతికిన్. 3826
క. కావునఁ బతులకు నెప్పుడుఁ, గావింపం దగదు కపట♦కర్మంబులు ద
ద్భావ మెఱిఁగి యనువర్తిని, యై వనిత చరింప నదియ ♦ యగ్గు నెల్లవియున్.

భారతము ఆర. ఆ త ప 95-97.

—♦ అర్థార్థులు ♦—

సీ. దిననాథనందను ♦ దిట్టోల్చి విడిచిరి, కరుణలే కెముకలే♦కిరి దధీచిఁ
బాతాళబిలమున ♦ బలిఁ గట్టివైచిరి, జీమూతవాహను ♦ జీవివాపి
రెత్తి పాల్గొనిరి శి♦బీందు్రనంతటివానిఁ, గలగుండు వెట్టిరి ♦ కలశవార్ధిఁ
దిపుటఁ జుక్కలరేనిఁ ♦ దిసఁగోరు మెసఁగిరి, పండ్లు దుల్చిరి కల్ప ♦ పాదపంబు
గీ. నయ్యె లెంతకు నేర ర♦ర్థార్థిజనులు, వీరిమనసులుపట్టి నె♦వ్వారితరము 3:28
కీర్తియటులుండె విడుఁడు దా♦క్షిణ్య మింకఁ, దాయఁగల్గినఁ బదివేలు♦తమకుఁగలవ్ర.

శృంగారవైద్యము. ఆ 7 ప 8.

—♦ విక్రమార్కుడు ♦—

పీ. వెన్నెలఁజరియిడ్డ ♦ వెండితీఁగెలఁ బోలు, యజ్ఞోపవీతంబు ♦ లమిత నమరఁ
గవ్వెన్నచెంగల్వపూ ♦ వన్నెమించిననీరు, కావిదోవతికట్టు ♦ కటిఁ దలిర్వ
వెలిదమ్మివిరిమోఁడి ♦ యొలచేటిగతి గంగ, మట్టిపై వేలిమి ♦ బొట్టు దనర
నీలికందుకమువైఁ ♦ గీలించుమొత్యాల, విధమున సిగఁ గమ్మ ♦ విరులు మెఱయ
గీ. లలితనవయౌవనారంభ♦కలితమైనఁ, మేని మెఱుఁగులు మెఱుఁగుల♦ మెఱుఁగుఁదెగడఁ
జంద్రధరుకృప బ్రహ్మవ♦ర్చసముఁ గన్న, మారుఁ డన నొప్పువిక్రకు♦మారుఁగాంచె

విక్రమార్క-చరిత్రము. ఆ 7 ప 14 3

—♦ వైఖానసులు ♦—

పీ. వైఖానసులు ఖర♦వ్రతు లెట్టు లంటేని, శిలఁ దృణధాన్యముల్ ♦ సిదుక నడిచి
కొందిఱు పండులుఁ♦ గొఱికి కొందఱు గన్న, గుఱుముల గువ్వల ♦ తెఱఁగు దోఁప
వప్పటి కప్పటి ♦ కానఁబున వైచి, కొని కొంద ఱాకు లెం♦డినవి యేఱి
కొని కొంద ఱంబువుల్ ♦ గొని కొంద ఱనిలంబు, గొంద ఱాహారంబు♦గొందు రట్లుఁ
గ. గాక యాహారపరులును ♦ గలరు వార, లింద్రునకుఁ బూజనీయు లై ♦ యెక్కు డైన
పదవిఁజిరకాలబహుసౌఖ్య♦భాగులగుదు, రనిమహేశ్వరుఁడుమకుని♦ట్లనియెమఱియు

భారతము. ఆ సు. ఆ ర.

—♦ శివాలయము ♦—

పీ. రూఢిగాబహువిధ♦ఋదర్శనూక్తంబుల, శివు నభిషేకంబు♦ సేయువారు
గంధపుష్పాక్షతా♦గధూపదీపవై, వేద్యంబు లిచ్చి సే♦వించువారు

శివునిసన్నిధిఁ బ్రబద♦ద్భణపూర్వకంబుగా, మునుకొని పలుమాఱు♦మ్రొక్కువారు
స్కందపురాణాది ♦ శైవాగమములెల్ల, వీనుల కింపుగా ♦ వినెడువారు
గీ. నీలగళుపాట వినుచు మై♦సోలువారు, శంఖమర్దళధ్వానముల్ ♦సలుపువారు
నగుచుఁ గని చోరుఁ డలయల♦కమగుతఱిని, లలిత మైనట్టి యాశివా♦లయమునందుఁ.

శివరాత్రిమాహాత్మ్యము, ఆ 4.

—♦ వేదోత్పత్తిక్రమము. ♦—

సీ. నలువతొలోన్మమున ♦ నవజపాచ్ఛవి రజోన్వితమునై వెడలె బు♦గ్వేద మనఘ
దక్షిణాస్యమున ర♦క్తద్యుతిసత్త్వసముద్రికమై యజు♦ర్వుద్భవించెఁ
జరమముఖంబున ♦ సామంబు లెలుపయి, పుట్టెఁ దమోగుణ♦మూర్ధ్వ మెఱయ
నుత్తరాననమున ♦ నుద్భవించె నథర్వ, మసితమై సత్వత ♦ మోతిశయత
గీ. నమరు నీనాల్గు శ్రుతులకు ♦ నాద్యమైన, యట్టి ప్రణవంబు తేజోమహత్త్వమునను
ర్యజుస్సామతేజంబు ♦ లేకభావ, మొందఁ త్రిగుణమయస్థితి ♦ నుల్లసిల్లు.

—♦ దేవమనుజాద్యుత్పత్తిక్రమము ♦—

చ. వెరవగునీశ్వరాజ్ఞఁ బ్రభ♦వించిరి బ్రహ్మయు విష్ణుదేవుఁడున్
హరుఁడు చరాచరాత్మక చ♦యంబుల కుద్భవరక్షణక్రియా
హరణగరిష్ఠులై తన య♦హంకృతి మించి ♦ విరించి లోకముల్
పతగ సృజింపగా దృఢత♦పంబుమహత్వముజూపునయ్యెడన్.
చ. శిరమునభంబరస్థలము ♦ చిత్తమునన్ విధుఁ డాననంబునన్
సురపతి వహ్నివిభ్రులును ♦ సూర్యుఁడు కన్నుల సర్వదిక్కులున్
బరువడిఁ గర్ణరంధ్రములఁ ♦ బ్రాణములన్ పవనుండు బాహుల
స్థిరయగ రాజరాజియును ♦ వంచితనాభిమహాంతరిక్షమున్
క. ఊరుతలంబున వైశ్యులు, చారణనుతినొప్పు చరణ♦సరసీజములన్
భూరమణీయము సచ్ఛ్రుతులు, గారవమునఁ బుట్టిరట్టి♦ఘనతరమహిమన్. 3884

వైశ్యపురాణము. ఆ 1

—♦ ఎఱుకచెప్పట ♦—

సీ. సరసవతీదేవి ♦ సదువులదొర రేణు కాపరంజ్యోతి, యా♦కాసవాణి
వేఁడివెల్గులసామి ♦ వెన్నెలరాజ ము, క్కన్నలదేవర ♦ కాశినాథ
సిరికొండమల్లేశ ♦ శ్రీకూర్మనాయక, మాపాలిరంగ హ♦న్మంతరాయ
శ్రీరామదేవతా ♦ శ్రీలొంకటేశ్వర, యల్లోకమాత ము♦మ్మూర్తులసతి

గీ. సీతమాదేవి మాపాలి ♦ శిరులతల్లి,వమ్మ కొల్లాపురీదేవి ♦ యాడిలచ్మి
మీరలందలుఁ దోడయి ♦ మించిమంచి, వాకుదయసేయుఁడిపుడుభా♦వమున నుండి
గీ. సకలభాగ్యశాలివె నీవు ♦ సన్నుతాంగి, గరిమ నీపాటి సకలలో♦కములయందు
నూడఁగా లేదు నినుఁ గొల్వఁ ♦ బాడి పంట,సామ్మ సోబనములుగల్గు సుమ్మ తల్లి
వేంకటేశ్వరవిలాసము.

తెలుఁగు భాష

ఆ. తెలుఁగదేల యన్న ♦ దేశంబు దెలుఁగేను, దెలుఁగుపల్లభుండఁ ♦ దెలుఁగొకంత
యెల్లపులుగొలుప ♦ నెలుఁగవే బాసాడి, దేశభాషలందుఁ ♦ దెలుఁగు లెస్స.
ఆముక్తమాల్యద. పీఠిక ప 15.

—♦ కవితాప్రశంస ♦—

చ. కవితయనంగఁ బద్యములు ♦ గద్యములున్ రచియించుటొనె భా
వవిలసనంబు, లోకహిత♦వర్తనముం బచరింపఁజేసి, క
న్నవకును నద్దనెట్లటుల ♦ గ్రంథచమత్కృతి నేర్పువెంపుఁగ్
బ్రివిమలవస్తుతత్వమును ♦ భాసిలఁజేయుటగాక యారయన్.
చాటువు.

శా. సౌరభ్యంబును బంధచాతురితగన్ ♦ శయ్యాచమత్కారశ్రీం
గారంబున్ వివిధార్థముల్ సరససాం♦గత్యంబు నానాకళా
పారీణత్వము మంజువాగ్విభవమున్ ♦ పాంచాలరీతిం దగన్
వారస్త్రీయునుబోలె నొప్ప వలదా ♦ వర్ణింపఁ గావ్యం బిలన్.
క. నానుల్లను శృంగారము, నానావిధవృత్తవర్ణ♦నలు సంపూర్ణం
బై నిల్చిన కృతి సత్కృతిఁ, గా నుతియింతురు గదా సు♦కవు లెయ్యెడలన్.
క. జాజులసొట్లనువిప్పిన, యోజఁ గవిత్వంబు వెలయ♦కుండిన సభలన్
బూజింతురె యాకృతిబుధ,రాజులు రాజులను సుకవి♦రాజులు గరిమన్.
చ. పడియును బాసయున్ గణము ♦ వర్ణన లర్థము శబ్ద మొప్పనే
కడయయులేదు మత్కృతికిఁ ♦ గైకొని చూపుఁడు సత్కవీంద్రు లె
య్యెడ నెది యొక్కపద్యమున ♦ నిందులసత్త్వము పద్మలోచనల్
కడివెడుకూటిలో మెదుకుఁ ♦ గైకొని పాక మెఱుంగుకైవడిన్. 3842
రుక్మాంగదచరిత్రము. ఆ 1 ప 24-27.

సీ. శబ్దార్థరూఢి రఁ♦సస్థితి బహువిధ,వ్యంగ్యభేదములు భా♦వములు గతులు
శయ్యా లలంకార ♦ సరణులరీతులుఁ, బరిపాకములు దశ♦ప్రాణములుఁను
వృత్తులు వస్తువి♦వేకంబు గుణములుఁ, గవిసమయముఁ జమ♦త్కారములును
వర్ణవంబులు గణ♦వర్ణఫలంబులుఁ, దత్కాలంబులు సధి♦దైవత్తములు

గీ. గ్రహములును శత్రుమిత్రియో♦గములు దశలు, నంశవేధయు భూతభీ♦జాతురముల
పాత్రులుఁ దెల్వి శాంతవి♦స్ఫురణఁదనర, సత్కవీంద్రుని కృతి బుధ♦సభలవెలయు

క. లోకోత్తరగుణపుణ్యా, శ్లోకకథాసుధురిసుధుర ♦ శుభవాఙ్మయర
చ్నాకల్పంబగుకావ్యం, బాకల్పంబగుఁ గృతార్థు♦డగుఁ గవివరుఁడుర్వీ.

శ్రీరంగమాహాత్మ్యము. ఆ 1 ప 12-13.

ఉ. తప్పును నొప్పు లేని కృతి ♦ హారకులంబుగ వింటిఁ గొంత తే
పొప్పులు రెండు గల్గు కృతి♦యొప్పనిజాతులతాంగి తప్పు తే
రొప్పులు గల్గు, సత్కృతి గు♦ణోన్నతివంశవిలాసరేఖలం
జెప్పఁగ సాటిలేని సర♦సీరుహలోచనగాదె చూడఁగన్.

వరాహపురాణము, సం. మ. ఆ 1 ప 16.

సీ. ఒకఁ డలంకారంబు♦నకు వేడుక వహించు,నొకఁడు వార్తాసమ్మ♦ర్దికిఁ జెలంగు
నొకఁడు శబ్దసూక్ష్మార్థ♦లకు మాయుఁ దే యను,నొకఁ డర్థస్ఫుష్టికి ♦ నుత్సహించు
నొకఁడు రసాభోగ♦తకు మస్తముఁగదఁచ్చు, నొకఁ డుపమానచ♦ర్చికకు నలరు
నొకఁడు పదపౌర్ణి♦మకు నిచ్ఛలో మెచ్చు,నొకఁడు జాతిశ్లాఘ♦కుబ్బుచుండుఁ

గీ. గామిచందానఁ దలవరి♦కరణి బధిరు,నలె దరిద్రునిగతి వాది♦పగిదిఁ గనక
కారుచాడ్పునఁ బంగు వై♦భరిఁ గుజాతి, జాడ నిండఁ దీ ముదలింపఁ♦జాలు మెట్లుం.

క. ఒప్పులు గల కృతిలో నొక, తప్పున్నను గడమ గాదు♦దానికిఁ గళలం
జొప్పడు శశికిఁగళంకము, గప్పిర్పడి యేమినిందఁ ♦ గావించెనొకో.

చ. ఘనతరఘూర్జరీకుచయు♦గక్రియ గూఢముగాక ద్రావిడీ
స్తనగతిఁ దేటగాక యర♦చాటగు వాంధ్రీవధూటిచొక్కపుం
జనుఁగవఁబోలి గూఢమును♦జాటుదనంబును గాకయుండఁ జె
ప్పిన యదిపో కవిత్వమని♦పించు శశిం చుటుగాకయుండినన్. 3848

చ. ఎడపక తావు దారి లిఖి♦యించి పఠించి కృతుల్ పఠితుల్ జగం
బడిగిన నిచ్చి పెచ్చి సకి♦లావసథంబులఁ దారతమ్యమెఱిఁగి

గడచి ఘటించు కావ్యములు ♦ కావ్యములా హరణాఘశాంత్రికి
విడువక కూలిఁ బెట్టి చది♦వించుకృతుల్ గృతులే వసుంధరన్. 3841

పంచతంత్రము, వేంక. ఆ 1.

క. నిగుడునవరసములొలుకఁగ, ద్విగుణంబగువర్ణములును ♦ దీపింపఁగఁ ద
ద్విగుణాలంకృతులును ద,ద్విగుణములగు నర్థభావ♦విధములు గలుగున్.

క. తెనుఁగైన నేమి కవితా,జనితాలంకారచిత్ర♦సంగతపదవ
గ్గన వచనరచనచతురత, వినయోగ్యంబయిన కృతియ♦వింద్రు మహాత్ములో.

ఉ. దోషసమేతమెంతయును ♦ దొడ్డది యైనను నిందితంబు ని
ర్దోషము గొంచమైన జగ♦దున్నతి వొందుఁ గళంకహీనసం
వేషశశాంకఖండమును ♦ విశ్వవిభుండు కిరీటకోటిపై
భూషణలీలఁ దాల్చె నల ♦ పూర్ణశశాంకు ధరింపఁ గోరునే.

క. భూషణతీలల దేశవి,భాషలదత్తత్ప్రదేశ♦ భాషణములగున్
భూషించునస్తనుట్లు సు,భాషితమై సంస్కృతంబు ♦ బహుదేశములన్

చ. జనని సమస్తభాషలకు ♦ సంస్కృతభాష ధరాతలంబునన్
ఘనలలితార్థగౌరవపి♦ కాసి తెనుం గభిరమ్యమంతకున్
గనుఁగొనఁజూతబీజమున ♦ కంటెను కోమలపత్రిపుష్పఫో
లనమ్రఘపల్లవాభిన♦ జాలరసాలము సొంపు నింపదే.

ఉ. జల్లియుఁనక్రమంబు నప♦శబ్దమువైరిపదంబు జడ్డునుం
బొల్లయు ద్రాబకంటకము ♦ బూరకమున్ విరసంబు లాదిగా
నల్లికలల్లు కబ్బములు ♦ వాదరణీయమె వాక్యచాతురీ
సల్లలితార్థసృష్టిగల♦సత్కృతి సేవ్యము లొండుకైవడిన్.

మ. సరసాలంకరణోపమానకవితా♦సంధిక్రియాచాతురీ
భరితప్రౌఢిరచించుసత్కవిజగ♦త్ప్రఖ్యాతివర్తింపఁగా
గరిమంబేర్చిలుచు దుస్సమానినిపుణుల్ ♦ గర్వింతు రల్పజ్ఞులై
హరియుండన్ హరినామభేకతతులై ♦ యబ్ధింబ్రలాపింపనే. 3856

గీ. కావ్య ముత్పాద్యమైన స♦త్కావ్య మింక, నుక్తకావ్యంబయే పుర♦రుక్తిఁ దెచ్చు
గాఁక కవితాభిముఖుఁడైన♦ కవివరునకు, మిళితకావ్యంబె కావ్యమై♦ మెలుఁగుదెచ్చు

గీ. సరగుణాంకితమయ్యె నే♦సరసకృతియు, దూష్యమగు శుచిధృతగత♦దుగ్ధమట్లు
హరిగుణాంకితమయ్యెనే ♦ నసమకృతియు,హారసూత్రింబుగతి హృద♦యంగమంబు

కవికర్ణరసాయనము, పీఠిక. ప 10, 24, 26.

సరపుష్పాలుగ మాల♦కరి పెక్కు తెఱఁగుల, విరలనెత్తులుగఁ గా♦వించుఁట్లు
కర్పూరకస్తూరి♦కావస్తువితతిచే, శ్రీఖండచర్చావా♦సించుఁట్లు
ఒడికంబుగా గంద♦వొడికి నానానూవ, పరిమళంబులు గూడఁ ♦ బఱచినట్లు
సరఘులు వివిధపు♦ష్పమరందలవములు, గొనివచ్చి తేనియఁ ♦ గూర్చినట్లు

. భారతపోక్తకథ మూల♦కారణముగఁ, గాళిదాసుని నాటక♦క్రియము కొంత
తావఁగోక్తికి నభినవ♦శ్రీవహింపఁ, గూర్మిఁ గృతిసేయఁ నాకు కా♦మంతలంబు.

శకుంతలాపరిణయము, ఆ 1.

సీ. శబ్దాపశబ్దవి♦చారియైనట్టివ్యా,కరణజ్ఞుఁజనకునిఁ♦గాఁ దలంచు
యుక్తివాదములచే ♦ నొప్పారు తార్కికు, భ్రాతగాబుద్ధి నే♦ర్పడఁ దలంచుఁ
జతురుఁడౌ మీమాంస♦శాస్త్రపారీణుని, గదియఁగ మండుని♦గాఁ దలంచు
నొదిగి వైదికనిష్ఠ♦నుఁడు నధ్యాపకుఁ, గనలి చండాలునిఁ♦గాఁ దలంచు
తే. వివిధముగ నిట్టు లధిప క♦విత్వకన్య, కాప్యవాటకలసదలం♦కారభావ
వరసాభిజ్ఞు మది విజ♦వాయకునిఁగఁ,దలఁచి పరియించుఁ దమఁదాసె♦వలపుమించి

బిల్హణీయము, ఆ 1 ప 73.

ఉ. వేదురచాతురీస్ఫుదుల♦మిశ్రవిచిత్రకవిత్వతత్త్వసం
మోదరసజ్ఞతాభిరతి♦మూఢుఁ డెఱుంగునె ప్రాజ్ఞుకైవడిన్
మోఁదటి యాకులన్ మెసఁగు ♦ మేష మెఱుఁగునె యిక్షుఖండికా
స్వాదరసానుభావ మది ♦ సారమదేభ మెఱుంగుకైవడిన్.

ఉ. వారిజగర్భపత్నికర♦వారిజసన్మధుమాధురీభృతీ
సారకవిత్వతత్త్వమును ♦ ప్రాజ్ఞునికైవడిఁ గూళ్ళ మెచ్చునే
సారపయోధిభీతి సర♦సత్వవికస్వరచంద్రచంద్రికా
పారమయూఖకేళులకు♦వైఁబడి యుబ్బునె యల్పకూపముల్.

పర్వతపురాణము, అ 1.

మ. విమలంబై వినయోగ్యమై విశదమై ♦ వింతై విశేషంబుతై
సుధారామధురంబుతై సరసమై ♦ చాతుర్యవంతంబుతై
యమరం జందురిఁదు చిల్కఁ వెన్నెలఁతివ్ ♦ హర్షప్రదంబై సుగం
ధసురుతోత్పలములీలఁ జూ కవిత యి♦ద్ధాత్రిం జరింపందగున్. 3863

విశ్వకర్మపురాణము, అ 1 శ్లో 7.

గీ. మారుమూలలఁ గలుగు క♦ఠోరశబ్ద, కలితపాషాణపాకముల్ ♦ గడలుకొలిపి
కబ్బములు సెప్పి యరసి♦గాగ్రణులకుఁ,గృతులిడుదురవిచాఁభికో♦న్నతులు గాన.

సీ. మత్తేభగామిని ♦ మత్తకోకిలకంఠి, శ్రీకర్ణవళసర♦సిరుహావదన
పృథుపీతతనితంబ ♦ బింబచంపక నాస,లలితపదాలాప♦జలదవేణి
యుత్పలగంధి వి♦ద్యున్మాలికాంగి శ్రీ,ఫలవృత్తవక్షోజ♦పాళి తరళ
నయనమదనదర్ప♦ణకపోలతలశంఖ,గళభుజంగోరవి♦గ్రహయహాళి

గీ. యగుచువిలసిల్లు కావ్యక♦న్యకను సుకవి, లసదలంకారశయ్యార్థ♦లలితహర్ష
కలనఁ దేలుసరసున కీ♦వలయుఁ గాన, గృతిపతిని జేతు నీసుహో♦న్నతసుకృతిని

క. కృత మెఱుఁగని కుటిలునకున్, గృతి యిచ్చుటకంటేఁ గలదె♦కిల్బిష మవనిన్
గృత మెఱిఁగి సంతసిల్లెము, మతిమంతుఁడధీశుఁడైన ♦ మహిఁ గృతి వెలయున్.

క. ధరణిన్ రసహీనుఁ గృతీ,శ్వరుఁ జేసిన నదియు రూప♦వతియగుకవ్యన్
బరికింపక పండున కిమ, తెరువౌ కవిపాత్రగరిమఁ ♦ దెలియఁగవలయున్.

ఓఘవతీపరిణయము, ఆ 1 ప 29, 71, 73.

—♦ తార్కికవర్ణనము. ♦—

సీ. భోగాపవర్గవి♦భూతిప్రదములైన, సాధుకర్మబ్రహ్మ♦సద్విచార
సరణులన్నెల్లను ♦ గరిమవిసర్జించి, కంతశోషఫలంబు♦గలినట్టి
వ్యర్థభాషణమున ♦ పాఱంబుగాఁజేతు; రీతార్కికజనంబు♦లేదివేళఁ
బాపసంఘంబులఁ ♦ బాపఁగాఁజాలవు, ప్రత్యక్షములు పవి♦త్రములఁజేయ

గీ. లేదుపీలుచ్చటల్ వ్యాప్తి ♦ లేశమైన, నేలఁగాఁజాలదనుమితి ♦ యేఁకొనదు
రక్షణముసేయఁగాలేదు ♦ పక్షితయును, పద్ధ తిట్టిది తార్కిక ♦ వైభవంబు.

సీ. అలవిశిష్టజ్ఞాన ♦ మాహేతువేకాని, యలఘువౌనని మితి ♦ యందుఁదలఁపు
గాజ్ఞానయుగ్మమే ♦ కలుగదందురుగాని, తాత్వచముగాదని ♦ తగననిశము
బుధజనులెల్లను ♦ మోహవాదంబుల, ముఖరులైరేసియు ♦ ముఖ్యఫలము
లిలనుమే పాండంబు♦లీప్రమాణములని, కాకదంతంబులీ ♦ బోకవేని

గీ. సంతతంబునునీచర్చ ♦ సలుపువారి, పద్ధతులుకావె యీతర్క ♦ పండితజన
వైఖరి లటంచుఁ బల్కి యూ♦వలను ఖుష్కి, తార్కికులరీతు లెల్లను ♦ దలచిచూడ.

మ. విసరాహ్నాయములందదంగములనే♦వేళన్ స్వ్పకింపంగ రా
రసహూహోవ్యతిశ్నన్పతులం బురాణములనీ♦హం గన్నులం జూడఁగాఁ
జనతేవేళను ఖుష్కితర్కపరసా♦సక్తిన్ సుధీకోట్లవం
చనలన్ సల్వఁ బతంబెఱుంగక ధనే♦శ్వరుం ప్రోతు రాయువ్యయున్. 3870

నిచులముచేయుబుద్ధిమతి♦జేగము మోహమునడ్డగించు న
శ్రేమముగ సంస్కృతోక్తులవి♦శంకటలీలవచింపఁజేయు ను
త్తమముగ వ్యాకరణాస్త్రముల ♦ ధాటిగ నభ్యసనంబుఁజేయు ను
ద్యమమునొసంగుదర్కజము♦హోక్రమె ట్లుపకారికానిదో. 3871

—♦ మీమాంసకవర్ణనము ♦—

ఉ. పటుమీమాంసకు లిందుఁ గొందఱుశ్రుతి ♦ పౌనూణ్యసంస్థాపనా
పటిమన్ భాసితులైన నీయుపనిష♦త్సాభ్యాదులేవేళ ను
ద్భటఘూషంబులనేమహాత్మ్మఁ బరమున్ ♦ వర్ణించు నాబ్రహ్మ నే
పటిమన్ మెచ్చుర దాన వీర వినుతిం♦పం గారు పాత్రులో కడున్.

తే. శుద్ధమీమాంసలోకపరి♦సిద్ధులు కడు, సర్వబుషిసత్తమ సహింపఁ♦జాల రమవ
చేతనాద్యవ్యపహ్నవ♦స్థితినివీమ, విశ్వమును నీశ్వరంబుగ ♦ వెసఁదలతుము.

సీ. ఆదినిధర్మము♦చతులప్రమాణము, నావలవిశదము ♦ నాపిదపము
భేదంబును విశేష♦విధిని నాతరువాత, వీఁకబ్రియుక్తి వి♦వేక విధిని
నవలఁ బూర్వాపర♦త్వాధికారంబుల న,వలను బహువిధం♦బైనయాతి
దేశము నావల♦వాసినంగంబును, బాదతంత్రంబును ♦ బటుపరిసంగ

గీ. సంగతియు నీతి యనుశేత్ర♦శతముచేత, మిగుల నాలోచనలుసేయఁ♦దగియుసంగు
నట్టిమీమాంసకులు దప్ప♦నన్య లెవరు, సాపరంబుగ వేదర♦క్షణ మొనర్ప.

—♦ వ్యాకరణవర్ణనము. ♦—

ఉ. పాణినిచేఁ గృతంబులన ♦ భాసిలు సూత్రములన్ బహూక్తులన్
మానక నిర్ణయించి పర♦మాత్మ్మ నుతింపఁగలేక కష్టస
న్మానితులైరి శాబ్దికు ల♦నంతరసంబులఁ బిండివంతులన్
మానితమైనయన్నరుచి♦మందరుచిన్ మది మెచ్చఁ జేయుఁ జే.

క. దురితహరమైనయీవ్యా,కరణముఁ జదివినసుకృతులు ♦ కడు బుధగణనా
సరణులఁ గనిష్ఠికాంగుళి, వరమొన్నతి నొందఁజేసి♦భాసిలుదురిలన్.

—♦ అధ్యాపకవర్ణనము. ♦—

తే. మాసమాసంబులను జీత♦మాసలఁ గొని, శిష్టులైయర్థచాపలా♦విష్ట లగుచు
వీరు చదివెడువారికి ♦ వేదములను, హర్షమునఁ జెప్పుచుందురు♦హార్శ్యంబు. 3877

తే. తగ నుపాధ్యాయుజనులు వేదములుశిష్య,జనములకుఁ గష్టపడిచెప్ప మొనయు
బోధ్వి నిర్వేదవాదము నిర్విశాన, మప్పుడేకాద తలపోయనక్షుతముగ.

విశ్వగుణాదర్శనము.

బంధకవిత్వము

—♦ శంఖబంధము ♦—

క. మతకతమునిమతమహిమత, కరమలరుతనుకళికలిమి కలికిసతమ్మా
మురమున భుజగవరధరా, ధరమును నమరు హరి మదవదమవ నుత పదా.

—♦ రథబంధము ♦—

క. శ్రీ విభా వెంటి న్నుడుక, రా మకరిని చె క్కడంచి రమ్యగజేశ
గ్రీవుణి గావక్ లేదా, నీమూర్తీలీల మావె నీలనగపతీ.

—♦ చక్రబంధము ♦—

కా. సత్యాకల్పక ప్రస్ఫుటాశరభిదా చారావిశంక క్రమా
మత్యావిష్కృతబంధురాదరణభూ మా జంతుకూటా శ్రితా
విత్యావేంధసధర్మసారరతమూ ర్తీ ముక్కారాదిక్షుమా?
మాత్యుల్లాసపదామహావిదితధా మా సాధుతారక్షుమా.

—♦ నాగబంధము ♦—

చం. కరివరదానశూరసుర గౌరవసజ్జితపాదసారసా
థరధరధారిసూరిసర తారకనిత్యసశోకదాసభా
స్వరమదకాశలారహిత పారకుభృద్వరధీరమూనిభా
సురశుకగీతమారనిభ శోభనరమ్యశరీరసంభృతా

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 853-862.

—♦ కంకణబంధము ♦—

ఉ. వారదసుందరాంగ ఖగ నాథయుధర్మహరాహరార్చితా
వారకలోకదూరవర నంద ప్రవత్తసుతాసురస్తుతా
తారప్రియాప్రియూకనక ధామపరిష్కృత్తపరాపదపరిదా
దారుణకోణపావళివ భవ్రీత వ్రజ్యనభూవివర్ధనా.

—♦ చాపబంధము ♦—

ఉ. సారవిమత్తపుణ్యజన♦సార్థపరిష్టకరాతిసాహసా
సారసలోచనాలసిత ♦ సాగరకన్యరతీపరీలాలసా
సారససూర్యనేత్ర బుధ♦సంఘనుతాకరుణాగ్ధిమానసా
సారవిమత్తపుణ్యజన♦సార్థపరిష్టకరాతిసాహసా. 3884

కవిజనచకోరచంద్రోదయము. 1 శ ప 167-158.

—♦ ఖడ్గబంధము ♦—

సుగం. భీమనామపోషదైత్య ♦ భేదనాధరోధరతో
యామనత్యధీశకల్పి♦తాభిరామశేఖరా
రామపూజ్యపాదభక్త ♦ రక్షణాదికప్రియా
యామరేంద్రివాళిఘుష్టి♦తాంఘ్రిపద్మశంకరా !

సీమంతినీకథాణము, ఆ 5.

—♦ పద్మబంధము ♦—

చ. కనుఁగొన లేకు లెన్మిదియుఁ ♦ గర్ణిక మట్టిడి సగ్ధరాంక్షులన్
మునుపటియేడుపర్ణములు♦నుం గడయేడుఁ బ్రవేశనిర్గతు
ల్వనుపడ నాల్గుసిద్ధళము♦లన్ లిఖియించి విదిగ్ధళంబులం
దెనయుఁగఁ బాదమధ్యగము♦లేడును నార్యయఁగఁ బద్మబంధమౌ.

నరసభూపాలీయము: ఆ 4 ప 85.

—♦ ఛత్రబంధము ♦—

క. సారసభూనుతవనలమ, సారసభవభయభ కాభ♦సరమాధామా
మారామారహరాధా, ధారాహారసామలనవ♦తనుభూసరసా.

—♦ మర్దలబంధము ♦—

చిత్రపదవృత్తము. భూరిదయావలదక్షా, సూరిభవాపహదక్షా
వారిదకోమలగాత్రా, వైరిభయావహగాధా. 3883

సుమనోహనోభిరంజనము. ఆ 2 199, ప 197.

వర్ణనరత్నాకరము

—♦ గోమూత్రికాబంధము —♦

క. హరిపదసరసిజషట్కర, ముకభిదసితమూర్తిరామ ♦ భోగసురామా
కరిరదసురకుజవిఘ్నకర, శరదుదసితకీర్తిధామ ♦ చాగయరామా.

శ్రీరంగమహాత్మ్యము. ఆ 5 ప 1292.

—♦ శుద్ధాంధ్రగోమూత్రికాబంధము ♦—

క. పునితోలుం బలుమేలుం, దలపై విన్నేటిజాలు♦దగునలవేల్పా
తెలిడాలుం నలుగేలుం, దలమా విల్మేటివాలు♦దగునెలదాల్పా.

శేషధర్మము. ఆ సు ఆ ర్.

—♦ అష్టదళపద్మబంధము ♦—

చ. జలనిధికన్యకాంతకల♦సారసనేత హిమాంశులోచనా
సలలితవ్యాసపూరినుత♦సామజవైరిశిరఃప్రలుంతనా
సలిలజపత్రనాభసర♦సాఘనమాధవశౌరిగోచికా
జలజనిభాస్యపోమరభ♦సా రిపుదూమవిరించివందితా.

కవిజనచకోరచంద్రోదయము. ఆ 2 ప 158.

—♦ చిత్రబంధవిచిత్రకందము ♦

క. ద్వారవతనువభజయజయ, సారశమసమగ్రమహిమ ♦ శరహాసరసా
సారసహారసుకరభా, భాకరసురసాయజయజ ♦ భవనుతవరదా.

ముకుందవిలాసము. ఆ 2 ప 259.

—♦ పుష్పమాలికాబంధము ♦—

చ. శమదమధామమానసల♦సద్వ్యసనావృతనూతనాతసీ
సుమసమకోమలాంగ శుచి♦శుభ్రిశుభాకరధీరసారకీ
ర్తిమహిమసాపుగేమకృత♦కృత్యకృపానిధిరాధికాధిపా
సమదమహామరారిచ♦చక్రచరాచరవారణారణా. 3893

కవిరాజమనోరంజనము, ఆ 4.

—♦ పుష్పగుచ్ఛబంధము. ♦—

స్నిగ్ధ. ష్మాసారీనాథనాళీ♦కనయనకపదా♦కారధీరస్ఫురద్ధ్వ
ధ్యావధీనాత్మనారా♦యణగుణగణపూ♦ర్ణావధూవిజ్ఞవిష్వ

క్ష్మీనాతీనావనాసు♦స్థిరతరవరదా ♦ శ్రీపతీపక్షిపత్రా
నానాతీనాసునాశా♦నరసురవరవ♦ర్ణ్యానవానల్పవర్ణా.

లంకావిజయము, ఆ 2.

—♦ పుష్పబంధము. ♦—

చ. సరిసిరిజేరిరంగసంగు ♦ సన్న సరుల్లగనీక లోఁగజం
కరిగురిగేసేలగని ♦ గట్టిగఁ దిట్టినఁ దోన నాఁ జె
చ్చెర నెరసీర తియ్యా జిగి♦జిల్కఁ జిరాకువ లోనలోవఁ దా
గరుగురు మూరునీలగడి♦గల్లఁగఁ గూడెదు నీదు తోడుగాఁ.

క్షుద్రాంధ్రనిరోష్ఠ్యనిర్వచనకుశచరిత్రము, ఆ 1 ప 115.

—♦ ఆశ్వాసపూర్ణనియతశైలబంధచిత్రకందము. ♦—

క. శ్రీకా గతుడాంచద్వా,హాశివసఖ లలితశీలి♦యాద్భుత కేళీ
దాశరథి కనకరశనద,యాశరధి శ్రీతాంబుజభవ♦యంచితవిభవా.

"ఈపద్యమునందు శ్రీగద్వాలయకేశవ అని యున్నది."

ముకుందవిలాసము, ఆ 1 ప 282.

—♦ ఏకాక్షరనామకందము. ♦—

క. లోలాళిలావిలీలా,శీలాలీలాలలేల♦లీలలలలులే
లోలోలైలాలలల,ల్లీలైలలలాలలోల♦లేలోలేలా.

పర్వబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 223.

—♦ ఏకాక్షరకందము. ♦—

నానానసునినసూనస, నేనునినువనున్న నెన్న♦నీనీనసిను
న్నానౌనసోన్నినానౌ, నేనేనసునన్యవాన♦నేనసునన్న.

వరాహపురాణము, నం. మ. ఆ 10. ప 90.

నానానసేనసిన్నే
నేనెన్నినవెన్నసున్న ♦ నేనాసైనా
నానోనానసనేనసు
నాననసీనాననినిన♦నానున్నేనీ. 3899

వాసవదత్తాపరిణయము, ఆ 4 ప 78.

నానానూనునినినిన, న్నేనననవినున్ననన్ను • నేననననినన్
నేనను నేనవ్నా నా, నేనమునవ్నెన్ని నవ్న • నిను నేననా. 3900

సీతారామాంజనేయసంవాదము, ఆ 2 ప 88.

—• ద్వ్యక్షరికందము. •—

నాసెమ్మనమునుమానీ, మానినిమానమునమునను • మన్ననవన్నో
మానిని నీమనమునను, మానము మానమునుమాని • మునమునుసెమ్మిన్. 3901

కళాపూర్ణోదయము, ఆ 7 పద్య 219.

కాకలికాకలకలకల, కోకిలకులలీలకలుల • కులుకులకలుకే
కైకోకకేలికోలంకుల, కోకాలీకేలికులికి • కొంకకుకలికీ.

వరాహపురాణము, వం. మ. ఆ 11 ప 69.

నినుసెమ్మనమునసమ్మిన, నసమానమునమానమూ • నినేమమునన్
మనసీనామమునూసె, న్నమునుమానినవినిన్ను మాన • నానేమేనా.

పరిబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 222.

వేదవదావదవావవి
వేవేదేశాదిదేవ • విద్వద్వేదీ
వాదీదేవీడేవవి
వేదేవేదుద్దుదిద్ద • వేవేదావే.

వాసవదత్తాపరిణయము, ఆ 4 ప 79.

మేనుమునమమూనమునును, నేననుమానవమ్మామాని • నేమమ్మినన
న్నే నేననినమ్మినసీ, మానమనూవానుమాన • మైనునుసెమ్మిన్.

సీతారామాంజనేయసంవాదము, ఆ 2 ప 89.

కోకిలకలకలలీలల, కేకుతకేకలకులాళి • కిలకిలలకళా
కాకలికేళాకూళుల, లోకాళులుకేళికళికె • లోలాకులలై.

ముకుందవిలాసము. ఆ 1 ప 241.

మిమేమ్మమేమాచేమా, మమెమ్మముపతేమిమర్మ • మామమమ్మారా
ముహమ్మరహరారామా, రమ్మశమశమేరమిరి • కామమురారీ. 3907

మనమునసీశామమ్మ న, ననుమానముమాని నేమ♦మానినినెన్నె
మ్మినమ్మినననోన్నెముము, మనుమనునీమనన మేను ♦ మాననుమే నా. 3908

శేషధర్మము. అ సు ఆ ర ప్ర 99.

—♦ సర్వతోభద్రశ్లోకము ♦—

రమావాసనవామార
మావతారరతావమా
వాతాదసాసావతానా
సరసాసనసారస.

ఈశ్లోకమునకు అర్థరూపముగా మత్తేభవృత్తము.

మ. సిరికావాసమునుధారణీసహితుఁడౌ ♦ శీఘ్రంబసర్వావతా
రతతా ప్రోపుననున్ మరుద్గ)సనద♦గ్వఘ్నాయనల్పత్వగ
వ్యగసిన్ వేదగగీరవాచ్యసరసా♦స్యాంభోజయంచున్గమా
వరమిమ్మొంచితి శ్లోకరూపముగతే♦వన్ సర్వతోభద్రలోక.

ముకుందవిలాసము. ఆ 3 ప 289-303.

—♦ తలకట్లకందము ♦—

హారభవహారధరధరశేర
వరపర్వతసదనపంచ♦నదనఘనమరు
ద్వారదదరముడుగదయదగ
సరసతమమునుపవయ్య ♦ సతతము కడఁకన్.

—♦ గుళ్లకందము ♦—

గిరిగిరిఁ దిరిగితి విసికితి
విరిగితివిడిచితివిరికితి ♦ విధికిరికిరినిమి
మిరివివినినిగిడినిలిచితి
పిరియిడినిల్పితివివిల్పి ♦ క్షితిమితినిమ్మా. 3912

—♦ ఏత్వములకందము ♦—

కేవచేడలేఁడే
సేవరేయెమ్మెహెచ్చె ♦ స్లేడేమేలే

మేమేమేమేమేమే

మేమేమేమేదిమేమే ♦ మేమేమేమే.

షట్చక్రవర్తిచరిత్రము. ఆ 3 ప 105-114

—♦ సర్వాలఘుసీసము ♦—

నవవికచసరసిరుహ ♦ నయనయుగనిజచరణ, గగనచరనదిజనిత ♦ నిగమవినుత
జలధిసుతకుచకలశ ♦ లలితమృగమదరుచిర, పరిమళితనిజహృదయ ♦ ధరణిధరణ
ద్రుహిణముఖసురనికర ♦ విహితనుతికలితగుణ, కటిఘటితసుచిరతర ♦ కనకవసన
భుజగరిపువరగమన ♦ రజతగిరిపతివినుత, సతతజపరతనియమ ♦ సరణిచరిత
తే. తిమికమతకిటిగ్రహారిము ♦ దితబలినిహ, తపదపరశుధరదశవ ♦ దనవిదళన
ముదమనకలికలాపము ♦ ముదపహారణ, కరివరదమునిసురసుర ♦ గరుడవినుత.

భాగవతము. స్క-011ప 72.

—♦ సర్వాలఘుసీసనమసీసము ♦—

నిఖిలసురదనుజ ♦ నికరమథితజల, నిధిభవఘుమఘుము ♦ నినద మనఁగ
నభినవఘనవసకు ♦ యసముదయదశని, లసదమిత వెళ్ళె పె ♦ ళ్ళరవ మనగఁ
వహింపగమనటు ♦ దభవకరభృతపు, రథమరుష్మమథమ ♦ రణిత మనఁగ
ఖలకనకకపిపు ♦ దళనవిహారణ్ణ, హరిభయదకహాక ♦ హారుత మనఁగఁ
గీ. దతతుహినమహినమహిధరతట ♦ పతవతులిత, గగనసరిదుదితబహుళ ♦ ఘుళఘుళమహి
మయనఁగ దివిభువి నెనయు ♦ రయము మెఱయ, రహి వెనుకొనినిజపటహ ♦ రభటి నిగుడ

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 75.

—♦ ముక్తపదగ్రస్తము. ♦—

పీ. శ్రీమత్కటాక్షుర ♦ క్షితవనద్వీపరాజ, రాజవిభూషణ ♦ ప్రణుతసార
సారంగరూపరా ♦ క్షసదానచణబాణ, బాణరాత్రించర ♦ పూర్ణహరణ
రణభోజనాత్రిమూ ♦ ర్క్యండేయమతిబృంద, బృందావనాంతర ♦ ప్రియవిహార
హారకోటీరకే ♦ యూరముఖ్యాకల్ప, కల్పాగసుమధరా ♦ కల్పసుహిమ
గీ. హిమమయూఖాబ్జబాంధవ ♦ కమలసేతృ, నేత్రవల్కలధారణ ♦ నృపతిధామ
ధామవిదళితరాహణ ♦ దస్యుసార, సారఘనవామవేంకట ♦ శైలధామ. 3916

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము, పద్య 387.

దయసంకాశేయశోవిభాసురసుర♦త్రాణైకదీక్షాపరా
పరమోవగ్రతమోహరాహరధను♦ర్బంగకీర్యాసంగసం
గరరంగాహితలోకసైనికపరా♦గస్తోమధారాధరా
ధరణీజామలమానసాంబుయహమి♦త్రామిత్రోవర్గాదరా.

నయనోలాసము, ఆ 2 ప 149.

మ. ధరణీపల్లవపల్లవాధరధరా♦ద్యవ్యూహపావ్యూహపా
మరవేదావహదావహప్రభపరిభాం♦భస్నూర్యగామూర్యగా
దరకృన్మాథవమూథవాహ్వయవయ♦స్తార్క్ష్యపిరియాయపిరియా
శరభిత్సాయకసాయకాయితయితా♦జశ్రీధరాశ్రీధరా.

యాదవరాఘవపాండవీయము, ఆ 4.

—♦ పాదాంతోదసపాదాద్యంతయమకసింహావలోకన ముక్తపదగ్రస్తము. ♦—

క. రామాజనవరకామా, కామాదివిరోధివర్గ♦గర్వవిరామా
రామాభిధానసీమా, సీమాంతాగమవిహార♦స్థిత్యభిరామా.

యాదవరాఘవపాండవీయము, ఆ 4.

—♦ ముక్తపదగ్రస్తవిశేషాక్కిలివడిసీసము. ♦—

సీ. ఘనకీర్తి జితశర♦ద్వనసార ఘనసార, సారకుమారకా♦సారసార
సారభట్యుద్ధతా♦శరవారశరవార, వారణారిప్రీతి♦కారకార
కారారిదళితశే♦ఖరధీరఖరధీర, ధీరభక్తశుభదో♦దారదార
దారదాతికూర్మ♦దవచారదవచార, చారచరాపము♦ద్ధారధార

గీ. ధారణీధారధారరా♦ద్ధైర్యహార, హారనుతిపారపారమ్య♦దారితార
తారకాకారకారణా♦త్మకవిహార, హారమతదూరమారశ్చం♦గాదగార.

పరిబంధరాజపేం♦టేశ్వరవిజయవిలాసము, పద్య 314.

—♦ సింహావలోకనముక్తపదగ్రస్తము. ♦—

క. మన వేటికి నూతనమా, తన మాయెడఁ బ్రేముఁ దనకుఁ ♦ దక్కితి ననుమా
ననుమానక దయ దనగం, దవరంతులు మాని నరస♦ధవు రమ్మనవే. 3921

నరసభూపాలీయము, ఆ 6 ప 84.

—♦ పాదాంతపాదాదిముక్తపదగ్రస్తము. ♦—

క. సుదతీనూతనమదనా, మదనాగతురంగపూర్ణ♦మణికుయసదనా
సదనామయగజరదనా, రదనాగేంద్రనిభకీర్తి♦రసనరసింహా. 3922

నరసభూపాలీయము, ఆ 4 ప 88.

—♦ యతిభేదకందము ♦—

క. వలసినమేవులుగొని కా, ళ్లులావులునునిక్కు-లించి♦డుక్కు-గరిపయిన్
బులుగులుచట్టుప లార్చుచు, గొలకొలమనికూఁతలిడుచు♦గూడులు సేరెన్.

పరిబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 6.1

—♦ ఏకపాదిసమాసములు ♦—

సీ. డెందంబునింద్రియ♦బృందంబు నొకటిని, మ్మందంబుఁ గావించి♦కీందుపతిచి
యందంబుగ మనోర♦విందంబునకు మూల, కందంబునౌ చిదా♦నందజలధి
సందంబు చిందువ♦సుందంబుగానొందు, చందంబునం బొంద♦ముందు లెల్ల
నిందించినను సభి♦నందించినను మేలుఁ, జెందించినను గీడుఁ♦ జెందునవ్వు

తే. డెందుఁ దగులుక విందుగా♦ సందుకొనుచు, సందియంబులసందడి♦ నిందఁజేసి
కందుపేనిమనీషిస♦నందనాది, వందనీయుండవైనసా♦యందుఁ గలదు. 3924

సీతారామాంజనేయసంవాదము. ఆ 2 ప 150.

సీ. చౌరగంధపుమెట్టు♦ డారిఁదారెడుపాఁప, కోరనోఁకినసెక♦ యూరుటకును
తీర్చినపాండ్యరా♦ణ్ణారీకుచోదార, హారావళీయుక్త♦ చారుగంధ
సారపంకవిహార♦హారియై నిబిడశ్యం, గారవనంబులఁ♦ జేరిమూతి
సారససారస♦ సారసారభములు, చూరలుగొనుచుఁ గ♦ర్వారముల రు

గీ. మారమములు దోటి హిమవారి♦పూర మాని, పేరెములు చాటి మిగుల గం♦భీరముగను
సారె పురవీథి గడిదేటి♦ స్వారి దిరుగు, మేర నందంద మందస♦మీరణంబుఁ.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 17.

సీ. వనజాక్షి యాడఁబో♦యినతీర్థ మెదురయ్యె, ననురీతి నిటఁ గనుఁ గొనఁగ నయ్యె
వనజాతమిత్రుని♦ తనయ యిక్కన్నియ, ని మ్ము భర్తగాఁ గోరి♦ తనదు తండ్రి
యనుమతిఁ గొని సఖీ♦జనములతో నిన్ను, దినశక్తికృతగేహ♦మున వసించి
నినుగురించిసపర్య♦లెనలేని భక్తిచే, నొనరించు చుండెను♦ దినదినంబు

కనికరంబున ననుఁ బారిఁ ♦ గనికరంబు, మనుచునో వేఱు సేయునో♦యనుఁచుగాను
మనెడు కడలేనికడలిని♦మునుగుచు దరిఁ, గనక కనకాభగాత్రి యుం♦డెను రజోశ
కాళిందీపరిణయము. ఆ 2 ప 122.

—♦ ద్విపాసము ♦—

క. వనము నిఖిలజనసంజీ,వనము సకృద్దర్శనాభి ♦ వర్ధితపుణ్యా
వనము నిరంతరమునిసే, వనము పగతజీవనము సు♦వనపావనమై. 3927
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. ప 41

క. మోమోటము లే కింద్రుం, డామాటం బలుక నలుక ♦ నసిమవైర్యుల్
దామేటికిఁ దగ మని జే, జేమేటిం గారణంబుఁ ♦ జెప్ప మటన్నన్.
నయనోల్లాసము. ఆ 3 ప 10

క. ఆపురమవనిరమణిమణి, నూపురమై ఖేచరీవి♦నోదకరమహా
గోపురమై నృపకోటికిఁ, గాఁపురమై తనరు యజ్ఞ ♦ కమలాకరమై.
వల్లవీపల్లవోల్లాసము. ఆ 1 ప 18.

—♦ త్రిపాసము ♦—

క. చిందమ్ముల చందమ్ముల, కెందమ్ముల జిగి దెగడు న♦కియమెడ కేల్ మా
రందమ్ముల చెందమ్ముల, యందమ్ములగు మహిళాధ♦రాస్యేక్షణముల్.
ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 309.

క. హితులార యశ్వినీపిత్రు, సుతులార యకారణంబ ♦ చొప్పడుఁ గడునీ
గతిమీర నిచ్చటికి న, స్మ్మతిమీఱఁగ వచ్చు టెన్న ♦ మాభాగ్యమెకా.
నయనోల్లాసము. ఆ 3 ప 62.

—♦ లాటానుపాసము ♦—

చ. ఘనతన్నసింహుఁజూడఁ గల♦కన్నులు కన్నులు వాని కొఁగిటం
జనుపున నేపు చూపఁగల ♦ చన్నులు చన్నులు వానిమోవికిం
జొనిపినపాటలాధరము ♦ జున్నులు జున్నులు వానిమేనఁ జే
ర్చినసరసాంగవల్లికల ♦ చెన్నులు చెన్నులు వో తలోదరీ. 3932
నరసభూపాలీయము. ఆ 4 ప 78,

—♦ నృత్యానుప్రాసము ♦—

చ. సమదవిపక్షశిక్షణవి♦చక్షణదక్షిణదోరనూక్షణ
భ్రమదసిదుర్నిరీక్షసము♦రక్షితకీర్తిపక్షతక్షర

త్సనుధికశోణితక్షురక్ష•కక్షుణరక్షితపక్షిలోకనిక్
గమలదశాక్షుఁ డేలు బల•గౌరవసింహ్యసింహభూవరా.

నరసభూపాలీయము. ఆ 4 ప 77.

—• కకారాద్యక్షరకందము •—

క. కలకంఠము కరపులుగును, కలవింకముకంకణంబు • కహ్వాము కరుడున్
కలరవము కనకభుక్కును, కళుకును కంకమునుగాకి•కక్కర్కైదున్

ప్రపంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 230

—• ద్విరుక్తికందము •—

క. నకనకనినదమునకొక్కలు, చకచకలపెలార్చుతొడలు • జక్కనితోగలన్
వికవికనగుతెలిగన్నులు, వికచకమలవదనకొనకె • వేడుకమీఱన్.

ప్రబంధరాజవేంకటేశ్వరవిజయవిలాసము. పద్య 469

—• పాదభ్రమకందము •—

క. దానవజలేజవనదా, భానుతవిభాకరైక • భావితనూభా
మానాథవివిధనామా, యానసరసహారహీర • హాసరసనయా.

కవిరాజమనోరంజనము. ఆ 4.

—• పాదయమకము •—

క. ఔరా యౌబన్నపాలకు, మారా మనుమదనసమర•మాధుర్యుఁడవై
ధీరా న్నసింహకూడితి, మారామనుమదనసమత • మాధుర్యుఁడవై.

నరసభూపాలీయము. ఆ 4581.

—• ఉభయభాషాకందము •—

క. రాముము దేవర కావవ, యామాజేజేయనయుమ • యామున్నలజే
జేమడినినారదేసుయి, తేముద్దామోదరయది • తేలందానిన్.

లంకానిజయము. ఆ 2.

—• ఆంధ్రగీర్వాణభాషాశ్లేషము •—

క. దేవరమే లారసికా, యేవరసన్మానకమది • నే ననయము నీ
తావవుసన్నాకదసం, బావాలాయసునుమాట • దస్వినకయా. 3939

కవిరాజమనోరంజనము. ఆ 4.

—♦ ఉభయభాషార్థానులోమవిలోమకందము ♦—

క. మానుగరవదేనమవర, గానుననీలేరిలనవ ♦ గానివిడినుగా
రానుడివినిగావసలరి, తేసీనసుగారవమున ♦ దేవరగనుమా.

భద్రాపరిణయము. ఆ 4 ప 20.

—♦ ఓష్ఠ్యము. ♦—

క. పౌలోమీవిభవవపా,లోలుపగురుకోపవామ♦లూరూద్భవవా
జ్ఞాకోపళోభివైభవ,లోలోర్మిపయోబ్ధివార్వి♦లోప్యమభావా.

చంద్రాంగదచరిత్రము, ఆ 1.

క. భూమిసుతనోమరగ్రుమ,వామాప్రద్యుమ్నభాను♦వంశోద్భవపా
లోమీవిభుభవైభవ,భీమోపమభీమభీమ♦ప్రభుకోర్విభవా.

వరసభూపాలీయము, ఆ ప 175.

—♦ నిరోష్ఠ్యము. ♦—

జయ దశరథరాజ ♦ జగరసాగరచంద్ర,జయ తాటకాహరం♦జకకరీంద్ర
జయ ధరాదికజగ♦జ్జాలరక్షాదక్ష, జయ దయారసనిధం♦జనకలక్ష
జయ!ఘనాహల్యాఘ♦లయదాంఘ్రిసరసీజ, జయ సహస్రాదిత్య♦సద్భశతేజ
జయ చంద్రధరశేరా♦సవ ధరాధరశ్రేక్ర,జయ నిరీక్షాసక్త♦జటిలచక్ర
తే. జయ ఖరాదినిశాట శి♦క్షానిధాన, జయకిశాతికృతార్చ♦సన్నిధాన.
జయ నిశాతశరాహత♦జలనిధాన, జయ జనకకన్యకాధీన♦జయ నిధాన

ఉత్తరరామాయణము, ఆ 5 ప 236.

జయ జయ నగజానాయక
జయ జయ ఘనశేమహార ♦ జగదాధారా
జయ జయ శైలశరాసన
జయ జయ కాశీనికాంత♦శాంతస్వాంతా. 3944

హాసవదత్తాపరిణయము, ఆ 4 ప 77.

కలితజటాచ్ఛటా♦ఘటితకలానిధి, కలికాకలచ్ఛన్న♦గహనదేశ
కరకంకణీకృత♦స్థిరహరీనశిరక,నద్రత్నకిరణస♦నాధదిక్క
దిరుగన్ జేరదు శాదు జిహ్వ వినుమా♦ధీవర్య వేయేటికిన్.

మత్త. ఎన్నడుం బతు వేఁడఁ బోఁడఁటు ♦ యేకలుం డఁటు కన్నవా
రన్నదమ్ములు సైన లేరఁట♦ యున్నివిద్యలమూలగో
ష్ఠిన్నెతింగిన ప్రౌడగుజ్జఁటు♦ చేతు లొగ్గి వపింపనీ
చిన్నిశాపనిఁ ద్రోసి పుచ్చుఁగఁ ♦ జిత్త మెొల్లదు సత్తమా.

ఆ. బ్రఁడుకవచ్చుఁ గాక ♦ బహుబంధనములైన, వచ్చుఁగాక లేమి♦వచ్చుఁ గాక
జీవధనములైనఁ ♦ జెడుఁ గాక పడుఁ గాక, మాటుఁ దిరుగలేరు♦మానధనులు.

క. సుకలోకసముద్ధరణము, నిరతశ్రీకరణమఖిల ♦ నిగమాంతాలం
కరణము భవ పరిహారణము, హరిచరణము నీటుఁ గడిగె ♦ నసురోత్తముఁడున్

కా. విప్రాయ ప్రకటివ్రతాయ భవతే♦విష్ణుస్వరూపాయ వే
దప్రామాణ్యవిదే త్రిపాదధరణిం♦దాస్యామి యంచుం గ్రియా
ప్రౌఢుండై దనుజేశ్వరుండు వడుగుం♦జేసాఁచి పూజించి బ్ర
హ్మప్రీతున్మని దారవోసె భువనం♦బాశ్చర్యముం బొందఁగన్.

ఆ. కమలనాభు నెటేఁగి ♦ కాలంబు దేశంబు, నెటేఁగి శుక్రుమాటు♦నెటేఁగి నాశ
మెటేఁగిపాత్రమనుచు♦నిచ్చెదానమువలి, మహివదాన్యుఁడొకఁడు♦మటియుఁగలఁడె

క. బలి చేసిన దానమునకు, నలినాక్షుఁడు నిఖిలభూత♦నాయకుఁ డగుటం
గలకల మని దశదిక్కులు, బళిబళి యని పొగడె భూత♦పంచక మనఘా.

కా. ఇంతింతై వటుఁ డింత యై మటియుఁ దా ♦ నింతై నభోవీథిపై
నం తైఁ దోయదమండలాగ్రమున నం♦తంతై ప్రభారాశిపై
నం తైఁ జందమ్రిని కంత యై ధ్రువునిపై ♦ నం తై మహార్ణవంబుపై
నం తై సత్యపదోన్నతుం డగుచు బ్ర♦హ్మాండాంతసంవర్ధియై. 4172

పీ. దానవ త్రిపదభూ♦తల మిత్తు నంటివి, ధరణిఁ జంద్రార్కులెం♦దాక నుందు
రంతభూమియు నొక్క♦యడుగయ్యె బాకును, స్వర్లోకమునునొక్క♦చరణమయ్యె
నీసామ్మ సకలంబు ♦ నేడు రెండడుగులు, గడకుపాదమునకుఁ♦గలదె భూమి
యిచ్చెదనన్నార్థ♦మీవిదుకాత్మంబు, నిరయంబుఁ బొందుట♦నిజము గాదె

తే. కావ డర్థికిని గొంతెంకాల మరుగు, కాక యిచ్చెదవేని వే॰గంబ నాకు
నిప్పుడు మూడవపదమున॰కిమ్మ॰జూపు, బ్రాహ్మణాధీనములు దోర్ప॰బ్రియ్యశక్యమె
ఆ. శూన్యతంబుగాని ॰ సుడియదు నాజిహ్వ, బొంకఁ జాల నాకు॰బొంకు లేదు
నీత్పతీయపదము నిజము నాశిరమున, వెలువు వేసి చెట్టు॰నిర్మ లాత్మ.
ఆ. నిరయమునకుఁ బ్రాప్తి॰నిగ్రహంబునకును, బదవిహీనతకును॰బంధనమున
కర్గభంగమునకు ॰ నఖిలదుఃఖమునకు, మెలివ దేవ బొంక॰వెలిచిట్లు.
మ. వెలియో మృత్యువు చుట్టమే యముఁడు సం॰సేవార్థులే కింకరుల్
శిలలం దేసెసి బ్రహ్మ దన్ను సృష్టమే ॰ జీవంబుతో చెల్లకే
చలితం బౌ టొయింగ కీ కపటసం॰పారంబు నిక్కంబుగాఁ
దలఁచుఁ మూఢుఁడు సత్యభాషకరుణా॰థర్మాదినిర్ముక్తుఁడై.
పీ. చుట్టాలు దొంగలు॰సుతులు బుణస్థులు, కాంతలు పంసార॰కారణములు
ధనము లన్నిరములు ॰ దనువతిచలనంబు, గార్యార్థ లన్యులు ॰ గడచుఁ గాల
మాయుష్య మైశ్వర్య॰మతిశీఘ్రి మనికాడె, యఘుండు తమతండ్రి॰వధకరించి
మూఢాత్మసాధుస॰మ్మతుఁడు పర్హ్లాదుండు, నీపాదకమలంబు॰నియతిఁ జేరె
తే. భద్రుఁడతనికి మృతిలేని॰బ్రదుకు గలిగె, వైరులైకాని తొల్లిమ॰వాయగాన
ర్థివై వచ్చి నీవు నం॰న్నిడుగు చెల్లఁ, బద్మలోచన వాపుణ్య॰ఫలము గాదె.
మ. తతమత్తద్విపయాయివై కుచనిరుం॰ధచోత్పతసంవ్యాప్తయై
ధృతబాష్పాంబువితానయై కరయుగా॰ధీనాలికస్థానయై
పతిభిక్షాం మమ దేహి కోమలమతే ॰ పద్మాపతే యుంచుఁ ద
త్పతి వింధ్యాటవి సేర వచ్చెఁ బ్రజగ॰ద్రక్షామనున్ వామనున్.
క. కా దనఁడు బొమ్మ లేదిరా దనఁడు జగత్రయైక ॰ రాజ్యము నిచ్చెన్
వాదయితుఁ గట్టి సేటికి, శ్రీదయితాచిత్తచోర॰శ్రితమందారా.
పీ. సేమంబు నీకింద్ర॰సేనమహారాజ, వెలువకు మేలు సీ॰విభరణంబు
వేలుపులందుండ॰వేడుక పడుదుగు, దుఃఖంబు లిడుములు ॰ దుర్మరణము
లాతురతలు నొప్వు॰లం దుందువారికి, నొందవు సుతలమం॰దుండు నీవు
నీపంపు సేయని ॰ నిర్జరారాతుల, నాచక్ర మేతెంచి ॰ వటికుచుండు
ఆ. లోకపాలకులకు॰లోనుగా వక్కడ, నన్య లెంతవార॰లచటి నిన్న
నెల్లప్రొద్దు వచ్చి ॰ యేమ రక్షించెదఁ, గరుణతోడ నీకుఁ ॰ వాన కత్తు. 4180

భాగవతము॰ అష్టమస్కంధము.

—♦ భ్రమరగీతలు. ♦—

మ. ఒకపువ్వందలితేనె ద్రావి మధుపా♦యంతాన్సహింపై నీచు వే
లొకటిం బొందెడు భంగి మమ్మధరపీ♦యూషంబునం దేల్చి మా
యకలంకోజ్వలయౌవనంబు గొని య♦న్యాసక్తుఁడయ్యెన్ విభుం
డకటా యాతని కెట్లు దక్కు సిరిమి♦థ్యాకీర్తి నమ్మెంజుమీ. 4181

శా. భృంగా కృష్ణుఁడు మంచివాఁడనుచు సం♦ప్రీతిం బ్రశంసించెదీ
సంగీతంబున నేము సొక్కుదుమె త♦చ్చారిత్రముల్ వింతతే
యంగీకారము గావు మాకుఁ బురకాం♦తాగర్వపర్వేశంబులవ్
సంగీతం బొనరింపువా రిదుదురో♦జ న్నీకు నిష్టార్థముల్

సీ. కాంచనరత్న సం♦ఘటితసౌధంబులే, మా కుటీరంబులు ♦ మాధవునకు
వివిధనవేంద్ర సే♦వితరాజధానియే, మాపల్లె యదువంశ♦మండనునకు
సురభిపాదపలతా♦శోభితరామమే, మాయరణ్యము సింహా♦మధ్యమునకు
గమనీయలక్షణ♦గజతురంగంబులే, మాధేనువులు కంస♦మర్దనునకు

గీ. రూపవిభ్రమనైపుణ♦రూఢులైన, మగువలమె మేము మన్మథ♦మన్మథునకు
నేలచింతించుమముఁగృష్ణుఁ♦డేల తలఁచుఁ,బృథ్వి నధిపులు నూతన♦ప్రియులు గారె.
భాగవతము, దశమస్కంధము.

—♦ అన్యాపదేశము ♦—

ఈ. మాయురె భృంగమా వికచ♦మల్లికల న్విడనాడి తమ్మిలో
నీయెడఁ బూవుఁదేనియల ♦ నింపుజనింపఁగఁ గోరి సొక్కియుం
బోయెద నన్న భ్రాంతి నిను♦బొందదు రా జుడయించె నిప్పు డీ
తోయజపత్రముల్ వరుస♦తో ముకుళించెఁ జలింప కుండుమా.

చం. ఆళికులవర్య పద్మముకు♦శాంతరమందున నిమ్మ, చాలకే
చలనము నండె డేల నవ♦సారసమిత్రుఁడు రాక యుండునా
తొలఁగక యుండె యుండు మిఁకఁ ♦ దోయజవైరి తిరంబె రాత్రి యీ
కలవర మేల తమ్మితుదఁ ♦ గానక శూన్యిక యూర కుండుమా.

మ. ఆళి నీతత్తర మేల నీడ నిదె నీ♦యా త్మేశుఁ డాభృంగుఁ డీ
జలజాతస్థమరందపానవశతన్ ♦ సానందుఁ డై యున్నవాఁ
డలికింతేనియు లేక నీ వరుగుమీ ♦ యొప్పారఁగా వేడ్క నీ
వెలువుండుం బుణ్యమె యేకువను రా జీవంబు ప్రస్ఫుటిస్తన్.

మ. సతమా రాతిరి తెల్లనాఁజగను వ♦చ్చెం జందర్వి యాకేళికా
యతనంబందు రతిశ్రీరు న్విభుఁడు ని♦ద్రాసక్తుఁ డైనాఁడు నీ
శతపత్రేక్షణ మోము వాంచినది నీ♦చాతుర్యముం జూప నీ
వతివేగంబున నేఁగుమా తొలఁగి మా♦యాత్మల్ సుఖం బందెడిన్.
చమత్కారకథాకల్లోలిని.

—♦ నారాయణకవచము ♦—

క. వరనారాయణకవచము, నరిభీకరపత్రికవచ♦మాశ్రితసంప
త్పరిణామకర్మ్మకవచము, పురుహూతుని కెల్లు మౌని♦బోధించెఁ దగన్.

చ. గరుడునిమూఁపుపైఁ బదయు♦గంబు ఘటిల్లఁగ శంఖచక్రవ
ర్మ్మరుచిరశార్ఙ్గఖడ్గశర♦రాజితపాశగదాదిపాణినో
రారనికరంబు లాత్మకర ♦ కంజములన్ ధరియించి భూతిసం
భరితమహోష్ణబాహుఁడు కృ♦పామతితో నను గాచుఁ గావుతన్.

ఆ. పరికటుమకరవరుణ♦పాశంబులందుల, బలములందు నెందుఁ ♦ బొలియకుండఁ
గాచుఁ గాక సన్ను♦ఘనుఁ డొక్కఁడైనట్టి, మత్స్యమూర్తి విద్య ♦ మాన్యకీర్తి.

క. పటుఁడు సమాశ్రితమాయా, నటుఁడు బలిప్రబలశోభ ♦ నపరిత్రుటినో
ద్భటుఁడు త్రివిక్రమదేవుఁడు, చటులస్థలమందు నన్ను ♦ సంరక్షించున్.

చ. అడవుల సంకటస్థలుల ♦ రాజిముఖంబుల నగ్ని కీలలం
దెడరుల నెల్ల వాకు మతి♦కెక్కఁగ దిక్కఁగుగాక శీర్ణసిం
హుఁడు సురశత్రుయూథపవ♦ధోగ్రుఁడు విస్ఫురితాట్టహాసవ
క్త్రుఁడు ఘనదంష్ట్రిపావకవి♦భూతదిగంతరుఁ డప్రమేయుఁ డైన్.

చ. అరయఁగ నెల్లలోకముల ♦ నంకిలి నొంద మహార్ణవంబులో
నొరగి నిమగ్నమైనధర ♦ నుద్ధతిఁగొమ్మున నెత్తినట్టి యా
కిరిపతి యగ్నికల్పుఁ డురు♦ఖేలుఁడు నూర్జితమేదినీమనో
హరుఁడు గృపావిధేయుఁడు సు♦దాధ్వముల న్ననుఁ గాచుఁగావుతన్.

క. రాముఁడు రాజకులైకవి, రాముఁడు భృగుసత్కులాబ్ధి♦రాముఁడు సుగుణ
స్తోముఁడు నను రక్షించును, శ్రీరుహిణోన్నతుఁడు నిత్య♦శిఖరములందున్. 4194

సీ. తాటక మర్దించి ♦ తపసిజన్నముఁగాచి, హరువిల్లువిఱిచి ధై♦ర్యమున మెఱసి
పరిబలుఁడైనట్టి వి♦రాధ కబంధోగ్ర, ఖరదూషణాదిరా♦క్షసులఁ గనిమి
వానరభిభు నేలి ♦ వాలిఁ గూలఁగ నేసి, జలరాశిగర్వంబుఁ ♦ జక్కఁజేసి
సేతువు బంధించి ♦ చేరి రావణసంభ్రకర్ణాదిపీరులఁ ♦ గడిమిఁద్రుంచి

గీ॥ యల విభీషణు లంకకు ♦ నధిపుఁజేసి, భూమిసుతఁగూడి సాకేత ♦ పురమునందు
రాజ్యసుఖములు గైకొని ♦ రామభద్రుఁడు, వరుస ననుబ్రోచుచుండుఁ బ్రి ♦ వాసగతుల
భాగవతము. షష్ఠస్కంధము.

— ♦శివకవచము ♦—

శ్లో. శివదాహ్వాయుఁడైనసదా, శివునకు వంగన మొసర్చి ♦ సేవము సెలయఁగ
శివభక్తుఁడవగునీకును, శివకవచ ముపన్యసింతుఁ ♦ జిత్తం బలరక్
ఉ. భూస్వరూపమునఁ జే ♦ పురుషుండు సకలప్రపంచము దాన ♦రింప సెప్పుడు
జలరూపుఁడగుచు జే ♦ సర్వజ్ఞుఁ డిలఁగల్గి, వరులకు సంతోక ♦నం బొనర్చుఁ
గాలాగ్నిరూపుఁడై ♦ కల్పాంతమునఁ ద్రిలో, కము లెల్లఁ దనలో ♦ దగ్ధములు చేయు
వాయురూపమున స ♦ర్వవ్యాపియైయుండు, గగనాకృతిని జూర్ణిం ♦ డగుచు వెలయు
గీ॥ నట్టి లోకైకనాయకుఁ ♦ డష్టమూర్తి, సచ్చిదానందమయుఁడు వ్య ♦ పధ్వజుండు
సలిలవాతాగ్ని బాధలఁ బొలియకుండఁ, జిరకృపాదృష్టి నన్ను ర ♦ క్షించుఁ గాత.
క. మూలాయుధుఁడు గిరీశుఁడు, కాలాంతకుఁడైనీల ♦కంఠుఁడు పగలుక్
రేలును నను రక్షించును, లాలితకరుణాకటాక్ష ♦ లక్షితముఖుఁడై.
క. చింతితఫలదుఁడు గౌరీ, కాంతుఁడు పరమేశ్వరుం డ ♦ణ్యుఁడు బాహ్య
భ్యంతరజేశంబులనన్నంతట రక్షించుఁగాత ♦ నవరతంబునకు.
గీ॥ వినుచు కూర్చుండి శయనించి ♦నిద్ర జెంది, మేల్కనినవేళలను గాల ♦మృత్యుహరణుఁ
డంబికారమణుండు ద్రి ♦యంబకుండు, ఖండపరశుండు నను వేడ్క ♦గాచుఁ గాత
ఉ. అపనీశనుతవిన ♦మతిరహస్యంబైన, కవచంబు వాచేతఁ ♦ గధిత మయ్యె
నదియును దాపత్ర ♦యాధ్వాంతమిహారంబు, ధారుణాపద్వినా ♦శారణంబు
సకలసౌభాగ్యైక ♦ సామ్రాజ్యసదనంబు, పశుపతికారుణ్య ♦ భాజనంబు
నిశ్శైవకవచంబు ♦ నేకాగ్రచిత్తులై, హితమతిఁ బఠియింతు ♦ రెవ్వరేని
గీ॥ వారు శీర్ణసాంబశివునిక్ష ♦ భారసమున, నతిశయవ్యాధిమృత్యుభ ♦యంబులుడిగి
చిరతరాయుష్కులగుచుఁల ♦క్ష్మీకటాక్షు, పాత్రులై బహుసౌఖ్యముల్ ♦ బడయుఁగలరు
బ్రహ్మోత్తరఖండము. ఆ 4.

రాజనీతి

శ్లో. రాజుపతుఁ బ్రిజశరీరము, రాజు ప్రజకు నాత్మ గాన ♦ రాజుం బ్రియయుఁన్
రాజోత్తము యానోర్వ్యుని, రాజితు లై యుండవల్లయు ♦ రక్షార్థులకున్. 4202
కాంతి. ఆ 2 పద్య 274.

ము. పరనాకీగమవాడితోషములు భూ•పాలుండు సేయుంగఁ ద
ద్ధరకుక్ వర్షము లేక యుండుఁ బ్రజకున్ • ద్రైఃన్యంబు వాటిల్లుఁబె
క్కురుజల్ పైకొను నెండునుం గలయు న•క్కుం జేజముం దక్కు ను
ద్ధురపైఃన్యంబుల శత్రు లొత్తుదురు బం•ధుశ్రేణికిం జే టుగున్.

క. మృదుమధురవాక్యముల నిం;పొదవెడుచిఱుఃవ్యతోడ • నుర్వీశుఁడు స
మ్మదము సచివులకుఁ బ్రీజలకు,నొదవింపఁగ వలయునది ను•హో్నతిఁజేయుక్

గీ. ఈగియును ప్రియవచనసం•యోగమునన,కాని జనులకు సంతోష • కారికాదు
పుచ్చికొనునట్లు పలుక్కల•పొంయుకలిమి,యేదిరిమిగిఁ గంద నీడింప•యొఱుఁగునధిపుం

క. తనయుల నైనను నమ్మిన, జనపతి సిరి గోలుపోవుఁ • జతురతఁజెప్పె వ
మ్మినవాఁడపోలె నమ్మక, యనికి సకలజనులయొడలఁ • గూర వై యుండుఁగా.

ఉ. ఒక్కటి యేమి జెప్పెద మ•హోగ్రపుఁగేసరి కైనఁ దోడుగా
నుక్కును లావునుం గలుగు • నుజ్జ్వలసత్త్వచయంబుఁ గొన్నఁగా
కెక్కుడుకృత్యముల్ నడప•నెట్లగు నిట్టివి పాలు నంచుఁ దాఁ
గుక్కలఁ గూర్చి చేయఁ దన•కుం దలఁపుల్ దలకూడ నేర్చునే.

క. వికచముఖుఁడగుచు శాత్రవు, లకు హితు లగునట్టివాఁ•లం గని భూపా
లకుఁ డెడ్డ కత్తెరయు నా;లుక బెల్లము నై మనంబు•లుం గన వలయున్.

క: పానము జూదము వేఁటయు, మానినియును భూపతులకు • మధురవినోద
స్థానము లగు నైనను దగ, నైనవిధము దక్కఁ దగుల • మాపద దెచ్చున్.

క. విని వినని వాఁడఁపోలెం, గని కానని వాఁడపోలెఁ • గావలయు విభుం
డొనరింపఁ దలంచినపని, కనువగునంతకు నభేద్యుఁ•డై జనులయెడన్.

క. ఒల్లని కార్యంబొనసల, నల్లన కాలగతి, గడుపు•నది కాలముచేఁ
బె ల్లొదవు విఘ్నములు భూ,వల్లభునకు నెపముపెట్టు•వచ్చుం బిదపన్.

క. తెగఁ దీర్పక తగ నార్పక, తెగటార్పక కడమ కొంత • ద్రిక్కఁగ నున్నన్
జగతీశ యప్పు వన్నియుఁ, బగయును గడుఁ బెరుఁగుఁ గీడు•వాటిల్లుఁ దుదిన్.

ఉ. క్రూరుఁడు లోభియున్ శఠుఁడుఁ • గొండియుఁడున్ జడుఁడుం గృతఘ్నుఁడున్
నేరనివాఁడు బొంకరియు • నింపగు నోర్చినతండుఁ బండయున్
ధీరత లేమి దుర్నయ మతివ్యసనత్వము గల్గువారలుం
జేరుట నిక్క భూపతికిఁ • జెట్ట యొనర్చు నరేశ్వరోత్తమా. 4213

భారతము కాంతి.

వర్ణనరత్నాకరము

ఉ. కొందఱి మేలమాడుటలుఁ ♦ గొందఱి వావులు దీర్చి పిల్చుటల్
కొందఱి ముద్దుచేయుటయుఁ గొందఱి నెయ్యపుఁజూపు చూచుటల్
కొందఱి నాత్మభావమునఁ ♦ గొందఱ మన్ననభృత్యులందు ని
ట్లిందఱ నన్నిభంగుల స్వపాగ్రిణి వశ్యులఁ జేయఁగాఁ దగున్.

నీతిసారము. ఆ 8.

క. వివిధాన్నము లొసఁ లంపిన, నవనినియొరుఁగుదువఁబెట్టి ♦ యతనికిజీర్ణం
బవు టెఱిఁగి భుక్తిఁ గొనఁదగుఁ, బ్రవిమలమతిభక్ష్యభోజ్య ♦ పానీయాదుల్.

క. జనపతి యన్యస్వపాలుఁడు, పనిచినభూషణసుగంధ ♦ పరిధానంబుల్
మునుమున్ను పూనఁగాఁ దగ, దెనయఁగ విషయంత్రభంగు♦లెఱిఁగినదాఁకన్. 4215

క. పతియు నమాత్యుఁడు దుర్గము, క్షితియును మిత్రుండు ధనము ♦ సేనయు ననఁగా
నతికెకొక్కాను సప్తాంగము, లతులితగతి రక్షు సేయ♦నగు నరపతికిన్.

క. అక్కఱ కలదని ప్రజపతి, యొక్కవగా ధనముఁ గొనుట ♦ యిలపై జెఱువుల్
ప్రక్కలుగఁ ద్రివ్వి మ్రోలను, గ్రిక్కునఁ బట్టుకొని తింట♦గణుతింపంగన్.

క. తనభూమిప్రజల నిరతము, జననాయకుఁ డరయకుండి ♦ సచివుని నిలుపన్
ధనహానియె కాదామో, దను రాజ్యము చెడు ప్రథాని♦డా స్వామి యగున్.

క. కానివ్రయ మెన్నఁడును నొక, కానియుఁ జేయంగఁ దగదు ♦ కార్యము గలచో
మానకధనము ఋణంబుగ, మానవపతి నేయ నగు స♦మగ్రవిభూతిన్.

క. కృతు లిచ్చిన సుకవుల నా, శ్రితుల ధరాప్రజలభటులఁ ♦ బ్రియబంధుల భూ
పతి యవసరమున సమసిన, హితులకుటుంబములఁ బోవ♦నిలపతివలయిన్. 4222

రుక్మాంగదచరిత్రము. ఆ 3 ప 60-66.

సీ. పార్థివోత్తములకుఁ ♦ బ్రజల రక్షించుట, పరమధర్మంబగు♦నరవరేణ్య
ధరణీశులకుఁ బ్రజా♦పరిపాలనంబునఁ, బూని లోకులు సేయు♦పుణ్యమందు
షష్ఠాంశ మర్థిని ♦ సంపార్జ్యమగునట్లు, ప్రజలఁ బోవనిరాజు ♦ ప్రజలచేత
నపహృతసత్పుణ్యుఁ♦డై వారు గావించు, ఘనపాపఫలముఁ దా♦ననుభవించు

గీ. గాన నీవును విప్రవ♦రానుమతము, సాంప్రదాయకవిధమునై ♦ జరగుధర్మ
మహిమఁ జేపట్టి యర్థకా♦మములయందు, నపత నమూఢియందు వా♦సక్తి లేక.

భాగవతము, స్క. 4 పద్య 541.

సీ. శక్తిత్రయంబునఁ ♦ జతురుఁడై చతురుపా, యంబులకును సమ♦యం బెఱింగి
పంచేంద్రియములు ని♦ర్జించి స్వాయత్తుఁ డై, షడ్గుణోన్నతిమఁ బ్ర♦శక్తిఁ గాంచి

వ్యాసవంబు లేడును ♦ వర్జించి రాజదో,షములు పద్నాల్గుఁ జి♦త్తమునఁ దెలిసి
సాక్షిమాత్రంబుగా ♦ సచివుఁ బ్రతిష్ఠించి, యాత్మయత్నము శే♦మంతయైన
గీ. నింగితాకారచేష్టల♦నెఱుఁగనీక, పరుల నెవ్వరి విశ్వసిం♦పక మనమున
సంతతంబు శరీరర♦క్షాక్రమంబు, లేమటిక యుండవలయు మ♦హీవిభుండు. 4224

సీ. తతితోడ జీతంబు♦కొఱఁత గాకుండ రొ,క్కంబు భండారుష♦ఁంబ యిచ్చి
బంటుఁ దొలంగించి ♦ ప్రతియు వెట్టికయుండఁ,గమి లెక్కతక్కువ♦గాకయుండఁ
గడఁగి వేశ్యాగామి♦గాకుండఁ బరికించి, ప్రతిభానువారంబు♦భటులతోడు
చూచుచుఁ దనవన్నె♦జోకయై యుండిన, వాని మన్నించుచు ♦ లేనివాని
గీ. రాజ్ఞ సేయుచు జీవిక♦నప్పు వడక,యుండఁబరికించికొనుచు నా♦యోధనమున
నైపుపదిసేయ కుత్సాహి♦యైనయాప్త,బలము నేలఁగ వలయు భూ♦పాలకుండు.

శకుంతలాపరిణయము, ఆ 4.

క. నీతియు హితమును ధర్మముఁ, జాతుర్యముఁ గలుగుఁబట్టి ♦ సచివుఁడుచెప్పన్
బ్రీతి విన నొల్లకుండిన, భూతలనాయకుఁడు తాను ♦ వోలియుం బిదపన్. 4226

ఆ. కాలకూటవిషము♦కడువాఁడిశరమును,గొనినయతఁడు చచ్చు ♦ నెఱినుదాఁకి?
దుష్టమంత్రిమంత్రి♦దోషంబుదాఁకిన, బుడమిజనము బతియుఁ ♦ బోలిసిపోవు.

పద్మపురాణము, ఆ శి ప 56, 57.

ఆ. ఆరులవద్దనుండి♦యగుడెంచి కొఁచిన, భటుఁడుఁ బొమ్ము నొక్క♦భంగి గాన
మోసపుచ్చి చెఱుచు♦నాసన్నుఁడోవాని, నమ్మినట్లయుండి ♦ నమ్మఁ దగదు.

పంచతంత్రము, నారా. మిత్ర. ప 309.

క. సకలవ్యసనికిఁ జుట్టము,నకు మంత్రికి నిష్టభృత్య♦నకు సజ్జన నో
జ్ఞకు బోటుకాని కర్థా,ధిక మిచ్చుట చనదు నయగ♦తిన్ బద్ధిన్నపా.
చ. వెరవరి గానివానికడ♦వేసరుచుండెడువాని మాటలన్
సరసుఁడు గానివాని మతి♦చాలవానిని లంచ మిచ్చినన్
బొరసినవానిఁ బోవునెడఁ ♦ బొర్లిద్దులు పుచ్చువాని భీతునిన్
బరుసనివాని రాజు పని♦పంపుట కీడు వివేకభూషణా.

క. నాయకవిరహితమును బహు,వాయకమాఖ్యమును బొల♦నాయకమును స్త్రీ
నాయకమై చెడు పిరి వర,నాయకులకు నండు్ర కీర్తి♦నారాయణుఁడా.

భద్రినీతులు, ఆ 2.

క. తనువు భరంబని వీడొ్కని, తనలోఁ దలపోయుమూఢ♦తరుచందమునన్
జనపతిచోదకోర్వక, గని రాజ్యము మంత్రికియ్య♦సముఁ గాంచుచున్. 4232

క. పరిజనగౌరవము ధరా,వరునకు నత్యంతగౌర♦వము వెండియు న
ప్పరిజనలాభవము ధరా,వరునకు నత్యంత లాభ♦వము సు మ్మెందుక్.

పంచతంత్రము.

క. నుదువులన బయలుపండిలి, యుడి హస్తము బలుసుముంటి♦కెరలై వినముల్
గడుపుచుఁ బొమ్మకువయ్యా, గడపున్నపుంబాయుఁ జేప♦గలసైన్యంబుల్.

చ. అదనునజీవితంబిడమి ♦ యూరజ మాడుట లేని సేరము
ల్వాదకుటి నిచ్చలుక్ బరిభ♦వించుటి కింకరసంకులంబు సి
మ్మాదికి నసహ్యమౌట దయ♦మానుట పిమ్మట నాడికో ల్మహీ
పదవికిఁ బాసి యొంటిపడి♦పాటులఁ బొందు నృపాలు చిహ్నముల్.

క. హితుఁ డని యొకనికిఁ జెప్పిన, నతఁడును దన కూర్చుసఖుని♦కటి దెలుపు నర
మీతమై నృపమంత్రింబీ,గతిఁ బలువురు వినుటచే వి♦ఘాతత నొందున్.

పంచతంత్రము, వేంక. ఆ 1, 2, శ్లో

సీ. సౌఖశాయనికభి♦మకూర్వ్యకము కాల్య, వేళఁ గార్తాంతిక♦ద్విజులగోష్ఠి
భూమువోవ నమాత్య♦సామంతపూర్వకం,బర్థిజస్థకా♦యస్థగోష్ఠి
దివమధ్యమున మ♦ర్దన మల్లపూర్వకం,బగుసూనసూపకృ♦న్మైగయుగోష్ఠి
యపరాహ్ణమున జేవ♦తార్చనాపూర్వకం, భార్యధర్మాధికృ♦ద్వ్యతులగోష్ఠి

తే. భుక్తిమోఁదవిదూషక♦పూర్వకము పు,రాణకవిగోష్ఠి చారపూ♦ర్వకము సంజ
జాము గాయకగోష్ఠిని♦శేన సుషుప్తి,పూర్వకము శ్రేయసీగోష్ఠి♦పాసఁగు బతికి.

ఆముక్తమాల్యద, ప 282.

క. మన సిచ్చినఁ దన కోడరు,చన విచ్చినఁ బ్రజలు వెక్క♦సము పేయుదురా
టప్పపతిమనసీయక గడుఁ, జను వీకయమెలఁపవలయు ♦ సమ్మోఖనకులన్.

ఆ. ఎంతబలియురయుఁ దనంతగా సామంత,గణముఁ బెనుప కేల♦కలుగు జయము
శేషనంతవాఁడు ♦ శరములు వెయి పూని,కాక మహీ వహింపఁ♦గలిగెనెట్లు.

క. పతికి నమకూలసేవా,పతు లనఁగా నెంద ఱిన్ని♦పటుతరభుజముల్
పతికిఁ బ్రతికూలసేవా,పతులనఁగా నెంద ఱిన్ని♦పటుతరభుజముల్. 4241

కవికర్ణరసాయనము, ఆ 2.

సీ. సరిగాఁగఁ బదవు లొం♦డొరులకు నడవఁగా, సమవివక్షునియందు ♦ సామవిధియు
మూలబలంబు పెం♦పునదుర్గయుండయి, పేర్చుశత్రువునందు♦ భేదవిధియు
నెందును సంధిని ♦ హితులబలంగంబు,చేకొప్పు రిపునందు ♦ దానవిధియు
సాధునిశ్చితపరా♦జయుఁడై విహీనబ,లుండైన యరియందు ♦ దండవిధియు

తే. సలుషవలయ ధరాతలే♦శ్వేతవర్ణ్య, బుద్ధియందు తుయస్థాన♦స్థులను ది
వర్గము నెటింగి పంచాంగ♦వర్తనములఁ, దెలిసి శక్తిత్రయంబుఁ♦వెలయువలయు.

సీ. మంత్రిగోపనమునే♦మటుటియు దీర్ఘచింతయునికర్మకపుఁజి♦తయుఁ బ్రసావ
విరహితత్వము బుధా♦నిజ్ఞాము శుభాప్తియోగంబు విషయాన♦రాగభరము
నప్పతంబు నాలస్య♦మును నాస్తికత్వంబు, నర్థంబులందు ని♦నర్థమతియు
దీర్ఘసూత్రత్వంబు ♦ దీర్ఘరోషంబు ని,ర్ణీతకార్యములాచ♦రింపమియిమి.

ఆ. భూమిపతికి దోష♦ములు నివి పరునాల్గు, వీనిఁ దెలిసి నెఱియ♦విమువవలయుఁ
గామరోషజంబు♦లైనయీనట్టిసప్తవ్యసనములందుఁ ♦ దగుల వలదు.

క. కొలిచినవారలజీతం,బులు వేళలు దప్పకుండఁ ♦ బూర్ణముగా నీ
వలయును వారలపేరిమి, బలము నృపాలునకు నెల్ల♦పట్టును మిగులన్.

క. దండార్హుల దండింపమి, దండానర్హులగువారి ♦ దండించుటయీ
రెండు నకీర్తిదములుభూ,మండలనాయకులనిరయ♦మగ్నులఁజేయున్.

కళాపూర్ణోదయము, ఆ 7 పద్య 261-265.

క. బలజాసనలిఖితముబలె, ఫలకాలమునందకాని ♦ బడఁజేయఁ దగున్
దలఁచినతలఁ పంతకుమును, వెలివడకుండంగ మనుజ♦విభుఁ డో వత్సా

క. కొండీని మాట నిజమని, దండింపఁగఁ దగదు రాజు♦భరణీజనులక్
నిండుమదిఁ గల్ల నిజములు, రెండును సమబుద్ధి నేర్చ♦రింపక మొదలన్.

క. ధన మిచ్చిన నీవీ కడు, చన వీనమచిత్తము క్రూర♦చరితుల కవనీ
జనులు తదాచరణంబున, మనసెడపిన భద్రదంబె ♦ మనుజేంద్రవకున్.

సుదతీణా, ఆ 2 ప 158-166.

క. తనుఁ గొలిచి పోయి పగరను, గనికొలిచిన భటుఁడు మళ్లఁ♦గా వచ్చిన వా
నిని నేఁ దగదు నరపతి, యను వెఱుఁగక యేలె నేని ♦ హోవిం బొందున్.

గీ. పైరి చుట్టంబు గొలువంగ♦వచ్చెనేని, వాని నేలంగఁ దగదు భూ♦వల్లభుండు
శరణుఁ జొచ్చినయోటువంటి♦శత్రునైన, గాచుటుచితంబుశేదినీ♦కాంతునకును.

పట్టాభిషేకవిధి. ఆ 6 పద్య 59-70.

క. చారులు కన్నులు నిజపరి, వారము ప్రాణంబు మంత్రి ♦ వరతతిహృదయం
బారయ భూమిసతీమణి, పైరంజిల మనెడు నృపతి♦కగు విభవంబుల్.

మిత్రవిందాపరిణయము. కుంటివెం, ఆ 1 ప 41.

క. దగ్గఱఁ గొండెము సెప్పెడు, వెగ్గడ పలుకులకు రాజు ♦ ప్రియుఁడై మఱి తా
నగ్గ ప్రజలాచరించుట, బొగ్గులపై కల్పతరువు♦ బోడిచుట సుమతీ. 4252

క. మే లెంచని మాలిన్యని, మాలను నగసాలవాని ♦ సుంకరి హితుగా,
వేలినవరపతి రాజ్యము, నేలఁ గలసిపోవుఁ గాని ♦ నెగడదు సుమతీ.

సుమతిశతకము. ప 58-104.

క. విశ్వాసపరుల నతిఁగి న, శ్వేశ్వరుఁ డధికార మిచ్చు ♦ టెంతయు నుచితం
బైశ్వర్యయుతులుగాఁగ న, విశ్వాసులఁ జేయఁ దగదు ♦ విమలవిచారా.

తే. కరుణ తన కెంత గలిగినఁ ♦ గనకవస్తు,వాహనాదులు చాల నీ♦వలయుఁ గాని
భూతలేశ్వరుఁ డెంత యా♦ప్తులకు నైన, నాజ్ఞ ద్రోవంగ నిచ్చుట♦యమచిఱింబు.

క. తా నెంత యధికుఁ డైనం, గానీ మనుజేశ్వరుండు కార్యాకార్య
జ్ఞానము నిజపరిధానులతో నాలోచించి యుక్తి ♦తో నెఱుఁగఁ దగున్.

కవిరాజమనోరంజనము, ఆ 1.

గీ. సత్య మస్మృతంబు పరుషోక్తి ♦సరసభావ,ప్రాణిహింసయు దయయు లో♦భంబునీగి
కనకసంగ్రహావ్యయములు ♦ గలుగువార, రమణికైవడి బహుకీర్తి ♦ రాజనీతి.

భర్తృహరిసుభాషితము. వీలు ప 89

గీ. తులము నారంబు తన కనా♦కూ యైన, తన ప్రయోజనములయందు ♦ మనసునిలిపి
తనువు నిచ్చెద రట్టౌట ♦ ధరణివిభుఁడు, భ్రాజితము దా స్వజాతినిఁ ♦ బ్రోవవలయు

దిలీపచరిత్రము ఆ 4 పద్య 278.

సీ. అన్యరాజ్యరా♦జ్యస్థితుం డగువేళ, సరిదొరల్ సంధింప♦దొరయువేళఁ
బౌరులు కన భయ♦ల్పచరింపఁ జనువేళ, నారామములఁ గేళి ♦ నలరువేళ
సగసున దుర్గముల్ ♦ సాధింపఁ జనువేళ, వైరిభూభుజు లెత్తి♦వచ్చువేళ
గుబులెఱుంగని జనుల్ ♦ గొల్వవచ్చినవేళ, మృగయావినోదాప్తి ♦ మెలఁగువేళ

గీ. నుండలేశ్వరుఁ డుద్దండ ♦ దండనాథ, చండభటవీరసామంత ♦ మండలంబు
లండ మండఁక వెసఁ గొంటి♦నుండెనేని,గొదవ యగు నంద్రు నీతిలో♦విదులు తలఁప.

శుకసప్తతి. ఆ 1.

క. తరతరము నాటిహితుల, స్మరపతి విడనాడి యురక♦నమ్మి యితరులం
బరివారముగా నేలిన, విరవిరగా కేల గాంచు ♦ విజయశ్రీలన్.

వారసింహపురాణము. ఆ రే ప 8.

సీ. ఏపొర్దునాహ్యాళి కేతెంచునే యేఁగి, ప్రజ తెల్పికొనువిన్న♦పముల వినుచు
విని లెప్పగా విమ♦ర్శన మొనరించునే, యొనరించి పూడిఁ ద♦ప్పనివిధంబు
గా గర్జనులవీర్వఁ♦గావించునే స్వారి, కరుఁగనినాఁడు కొ♦ల్వినఁ దీర్చి
మనవు లాపంమ పోఁ♦జనము లాలించునే, భార ముద్యోగుల♦పైని జేర్చి

గీ. యూరకుండక యూలస్య ♦ ముజ్జగించి, చారదృష్టులఁ బ్రచ్ఛన్న ♦ సరణిఁ దెలిసి
కొనుచుఁదప్పన్నఁదొలఁగించి ♦ గుణులనందు, నిలుపుచుండునె మీ ధారు ♦ ణీశ్వరుండు

కామకాయవిలాసము. ఆ 3 పద్య 54.

క. కాఁపుల నొప్పింపక తా, నేపట్టున రవ్వపడక ♦ యెల్లరు మెచ్చం 4262
గాఁపులవలనను బన్నుల, నోపికతోఁ గొనఁగవలయు ♦ నొడయం డెపుడున్.

శుద్ధాంధ్రీభారతసంగ్రహము. ఆ 8 ప 42

—♦ రాజసేవకులు ♦—

పీ. అవికలంబైనసం ♦ ధ్యావిధివీరికి, లేశమాత్రంబైన ♦ లేదు మిగుల
నచ్యుతసంగంబు ♦ నైన లేదు కణంబు, స్వస్వకాలమునందు ♦ సవసనియమ
ములనొనర్చుటలేదు ♦ తలఁప నొకప్పుడు, వేదాధ్యయనచింత ♦ లేదు చూడ
నన్నపానాదులు ♦ నాఁకటిసమయాన, నవకాశమేచాల ♦ దాహరింప
గీ. నిలిచి సుఖనిద్రఁ గావింప ♦ నిమిషమైన, సమయమే కల్గకుండు దే ♦ సమయమునను
ఇష్టులనుజూచి బాషించు ♦ టేఱుపడదు, మహిపతులసేవఁగావించు ♦ మానవులకు.
చ. అలఘుతరాళుదో ♦ ర్నికలి ♦ యందునునైజపుధర్మపద్ధతిన్
నిలిచి ప్రమత్తతన్ వదలి ♦ నిశ్చలబుద్ధిఁ బరోపకారులై
చెలిమిబహుప్రజావనము ♦ సేయుటయందునె బద్ధదీక్షులై
కొలుతురు వీరు రాజుల న ♦ కుంఠితసౌఖ్యనిరాసభావులై.

విశ్వగుణాదర్శము.

—♦ రాజసేవాధర్మములు. ♦—

క. వరనాథుఁ గొలిచి యలవడఁ, దిరిగితి వా కేమి యనుచుఁ ♦ దోఁపువ లేమిన్
మరియాద దప్ప మెలఁగినఁ, బురుషార్థంబునకు హాని ♦ వుట్టకయున్నే.
ఆ. రాజగృహంబుకంటె నభి ♦ రామముగా నిలు గట్టుఁ గూడ దే
యోజ నృపాలుఁ డాకృతికి ♦ నొప్పగువేషము లాచరించు నే
యోజ విహారముల్ సలుప ♦ నుల్లమునం గడు వెడ్క సేయు నే
యోజ విదగ్ధుఁ డై పలుకు ♦ నొడ్డులకుం దగ దట్లు సేయఁగన్.
ఆ. రాజునొద్దఁ బలువు ♦ రకు సంకటము గాఁగఁ, దిరుగుపనుల కెంత ♦ తేజ మఱిన
వాని బుద్ధిలుగు ♦ వా రొల్ల రది మీఁదఁ, జేటు దెచ్చు కెట్లు ♦ సిద్ధ మగుటి.
క. శూరక యుండక పలుఁ వ్యర్థతో రవ మెసఁగఁ బలుకఁ ♦ దొడరుపక వదిం
పేరువ గలనాగరకులఁ, జాలుఁ గలసి పలుక వలయు ♦ ఛరణీశుకడఁగ్. 4268

చ. ధరణిపు చక్కఁ గట్టెము ♦ దక్కఁ బిఱుఁదుమీఁద గాఁగ కుట్టుగా
నిరుగెలవం దగం గొలిచి ♦ యే మనునో యెట్టు నూచునొక్కొ యొ
వ్వరిదెస నెప్పు జేతలఁ బ్రసన్నచ్ఛనొ యీతని కంచుఁ జూడ్కి సు
స్థిరముగఁ దన్ముఖంబునఁ ♦ జేర్చుచు నుండుట నీతి గొల్వఁగన్.

క. నగళులలోపలిమూటులు, దగుపే వెలి వ్యగ్గడింపఁ ♦ దన కేర్పడ నొం
డుగడం బట్టివఁ బలి విన, నగుపని నెప్పెడిది గాక ♦ యాతనితోడన్.

క. అంతిపురము చుట్టుటీకం, బెంతయుఁ గీ డంతకంటె ♦ నెగ్గు తదీయో
పాంతచరకుబ్జవామన, కాంతాదులతోడిపొందు ♦ కలిమిభటుఁడవున్.

ఆ. ఉత్తమోపనములు ♦ నుత్కృష్టవాహనంబులును గరుణఁ దమకు ♦ భూమిపాలుఁ
డీఁక తారి యొక్క ♦ రెంతటిమన్ననఁ, గలుగువారి క్రైనఁ ♦ గార్య మగునె.

క. మున్నవ కుబ్జక యవమతి, ద న్నొందిన స్రుక్కఁబడక ♦ భరణీశుకడన్
ము మ్మనఁ గ్నయట్ల పేలఁగ, యన్నరునకు శుభము లొదవు ♦ వాపద లడఁగున్.

క. జనపతి యెయ్యది నైనను, మనుపఁ జెఱుపఁ బూని యునికి ♦ మదిఁ దెలియ నెఱిం
గినయేనిఁ దాను వెలివు, చ్చునె మునుము న్నెట్టిపాల ♦ సుండును దానిన్.

ఈ. ఎండకు వాన కోర్చి తఁ ♦ యిల్లు పరివాసపుఁజోటు వాక యా
కొండు వలంగుదుఁ నిదుర ♦ కుం దటి దన్నెడు డప్పి వుట్టె నొ
క్కిండన యెట్లొకో యనక ♦ కార్యము ముట్టినచోట నేలినా
తం డొకచాయ చూతినను ♦ దత్పనతం బని సేయు టొప్పుగన్.

క. తా నెంతయుఁ ప్రభుఁ డైనను, హీనాసాయకుసామ్మ పాము ♦ నెమ్మిలుగా లో
నూనినభయమునఁ బొగడుక, మానినఁగా కేల కలుగు ♦ మోసము బ్రదుకున్.

ఆ. ఆవులింత తుమ్ము ♦ హాసంబు క్ష్వేవనంబు గుప్తకర్త ♦ నములు గాఁగఁ
జలుపవలయు నృపతి ♦ గొలువున్నయెడల కాహిరము లైనఁ గాలని ♦ కెగ్గులగుటుం.

ఆ. వసుమతీశుపాల ♦ వర్తించు నేమంగు, తోడనైన దోవ ♦ తోడనైన
వైర మగుఁ దెఱఁగు ♦ వలవదు తా రెంత, భూజ్యు లైనజనుల ♦ పొందు లెస్స.

క. కలిమికి భోగముల కదా, ఫల మని తను మెఱసి బయలు ♦ పడఁ బెల్లుగ వి
చ్చలవిడి భోగింపక మే, డ్కలు నలుపఁగ వలయు ఘటుఁ డ ♦ డంకువతోడన్.

భారతము. విరా. ఆ 1. పద్య 121-140.

సీ. ఆఁకొని భుజియింప ♦ నగుగుపేళ నొకింత, నొడలికి నుపఘాత ♦ మొదవిఁ బుదు
భూరిసాంగ్రిభరం ♦ బున సోలఁ జెడఁ గుల, స్త్రీలతో నలరి వి ♦ చ్చేసినటి 4260

రతికి నవ్విళ్లూఁతి శరత్తుఁడైన, యవసరంబువ వేఁటలాడి యలసి
ధరణీరుహచ్ఛాయ లరయుచోటఁ బిపాస, సలిలమ స్వేషించు సమయమునను
గీ. మజ్జనం బాడుపట్టునఁ మౌనియతి, నర్థమీలితలోచనుం డై పురాణ
పురుష ధ్యానించు నకాకులమునన్నపాలుఁ, జీర రాదంద్రు తద్జ్ఞులు సేవకులమం
పంచతంత్రము, బై. కిం. ఆ 1 ప 178.

సీ. చారుణాటపి రుదిలతంబుఁ జేసినట్లుచేఁ, రి శవంబుఁ గ్రైలచేసినట్లు
నిర్గలంబైనచో నీరజం బిడినట్లు, వట్టిచోటను ఇత్తుకట్టినట్లు
సారమేయముతోఁ జక్కఁగట్టినయట్లు, చెవిటి కేకాంతంబుచెప్పినట్లు
తనరఁ జీకునకునద్దంబుఁజూపినయట్లు, వెలిమిడిలోసెయ్యిపేల్చినట్లు
గీ. చాల నవివేకియైనట్టి జనవరేణ్యుఁ, దగిలి కొలుచుటు నిష్ఫలత్వంబుసేయు
సేవకుల కెల్లభంగి విశేషబుద్ధి, నిల వివేకంబు గలరాజుఁగొలువవలయు.
ఉ. ఏపని చేయుమంచుఁ దనయేలిక సేవకుఁ బంచెఁ బొందుగా
నాపని దీర్చి వచ్చుటయ యాతనికిం దగు ధర్మ మిట్టిచో
ఖాపము పుణ్యమున్ విభునిపాలగు భృత్యుని కేమికారణం
బేపున మేఘవర్ణనకు నీసమయం బెఱిఁగింపఁ బొందగున్. 4288
పంచతంత్రము, నారా. మిత్ర. ప 8వి5. సంధి. ప 284.

—♦ రాజపరదేశగమనము ♦—

క. స్థానంబు సకలఫలసం, ధానం బొనరించుఁ బతికిఁదగ నిజ కళత
స్థానస్థన మిడునె యథా, స్థానస్థనభంగి మధుర తరదుగ్ధంబుల్.
క. చేవఁగలభూమిపకులటు, గానుఁ గోరరు విదేశగమనము జేవా
నీవెఱుఁగనికార్యములుం, ద్రోవలు మతి యొవ్వరెఱుఁగుసుర లోకమునన్.
పంచతంత్రము. వేంక. ఆ శ.

సీ. ధీరుండును వివేకదీపితుండును నైన, ప్రభునకుఁ బరదేశభయము లేదు
నిజభుజవిక్రమోన్నిద్రభద్రశీల, నాత్మీయులును దాను ననుభవించు
సెట్లన్న విను సింహమేఘ్రాద్రు వసియించు, నడవిఁగాకొండొక చుండవిసైన
నల్పజంతువులంచు నాత్మీయపౌరుషోద్యుక్తికి సమకొని యుక్తి మెఱసి
గీ. కులిశసన్నిభనఖముఖాంకుశవిభిన్న, మదభరాభీలకుంభికుంభప్రకీర్ణ 4289
మాంసరక్తానుభవమోద మానసమున, బొదలుచుండును సెంతో యొప్పిదముగాఁగ.
పంచతంత్రము. నారా. సుహృ. ప 141.

—♦ రాజధర్మనార్థులు ♦—

సీ. మెడపట్టివెడలనూఁ♦కెడి ద్వారపాలుర, కేమైవ లంచంబు♦లిచ్చి యిచ్చి
మాపని కొకమంచి♦మాటాడుమని తదా,శ్రితులకుఁ బ్రియములు♦చెప్పిచెప్పి
విభునితో మారాక♦వినుపింపుఁడని సేవ,కులకు నిచ్చకములు♦వలికిపలికి
పఱవకుండచట మా♦మాటని మంతు)లఁ,జేరి విన్నపములు♦చేసిచేసి
గీ. యయ్య కొకమాట యేకాంత♦మైనఁ దెలుపు,మనుచు నేలినవానికి♦మనవిఁ జెప్ప
వలసి తగునూడిగంపుతో♦య్యాలుల కెల్ల,నింపుమీఱినకట్టుఁబు♦లంపి యంపి. 4288

సీ. ఏలిక యీవేళ♦నేకాంతమున నున్న,వాఁడటుండుఁడును నే♦వకులపలుకు
రాజుతోఁ బట్టపు♦రాణి చెప్పిన దొప్పి,నాఁ డుండుఁడని యింతు♦లాడుపలుకు
పృథుసమీపమున మీ♦పలుకులు సెప్పినా,మేమనియెడువురో♦హితులపలుకు
ఆయ్య మావటికిఁ గొ♦ల్వైన మీరును బొడ♦గన్నుడను మంత్రి♦ఖరులపలుకు
గీ. తమకు శుభనూచకంబులై ♦ తనరుచుండ, వా బలీంద్రుని మొగసాల♦నమరులెల్లఁ
గలయఁగాఁ గాచియుండిరి♦యలుగువాఁ,డొంగలనఁ జేరకొని గుంప♦గుఁ బ్రులగుచు.

లక్ష్మీనారాయణపరిణయము. ఆ 3.

—♦ మంత్రిధర్మము. ♦—

ఆ. నేతిగూన పూని ♦ నిచ్చెన యెక్కెడు, వరునియట్లు రాజ్య♦భరము పూని
పతికి దుర్వ్యశంబుఁ బొపంబు రాకుండఁ, బదిలపఱిచి మంత్రి♦మెదలవలయు.

పద్మపురాణము, ఆ 3. ప 58.

—♦ సేనాపతిధర్మములు. ♦—

క. మొనదీర్చు వెరవు యంత్రము, లనేకము లొనర్చునేర్పు ♦ నాయుధములఁ వి
న్ననువును బోటులకర్జం,బును సేనాపతికి నైజ♦ములు గావలయున్.

భారతము, శాంతి. ద్వితీ. ప 87.

—♦ సూతధర్మము. ♦—

చ. వెలిచినయట్టివేళ మఱి♦వింతగఁ గైదువు చక్కఁ బూనఁగా
మఱిచినయట్టివేళఁ బలు♦మాఱు నరాతికి వెన్నుఁజూపుచుం
బఱిచినయట్టివేళ నగుఁ♦బాటు ఘుంటింపఁగఁ జేరి పూరిఁ దాఁ
గఱచినవేళలందు నెడ♦గ్గక రథంబు మఱల్చి టొప్పగున్. 4291

సీతావిజయము, ఆ 4 ప 96.

చమత్కారచాటుపద్యావళులు

చ. సరసులుగానివారియెడఁ ♦ జాలఁ గవిత్వరసప్రసంగముల్
కఱచుట కంతశోషణమె ♦ కాక రసజ్ఞతకల్గనేర్చునే
స్మరశరజాలవేదనకుఁ ♦ జాలక భ్రాంతిని బాతిబొమ్మతో
మరఁగిరమింపఁగాఁదివిరి ♦ మానవుఁ డేమిసుఖింపఁగల్గెడిన్.

మ. రసవాదంబులు పెక్కు నేర్చిన మహా♦రాజేందులం గెల్చినన్
బసగా మేరువుచుట్టునుం దిరిగినన్ ♦ బంగారుకొండెక్కినన్
యసహాయంబగు శూరతం గనినఁదా ♦ నంభోధిలంఘించిన
వ్నొసటన్ ప్రాసినప్రాలకన్నఁ గలదా ♦ నూఱేండ్లు చింతించినన్.

చ. నిరుపహతిస్థలంబు రమ♦ణీప్రియదూతిక లెచ్చియిచ్చుక
ప్పురవిడె మాత్మ కింపయిన ♦ భోజన ముయ్యెలమంచ మొప్పు త
ప్పరయురసజ్ఞు లూహ లెలి♦యం గల లేఖకపారకోత్తముల్
దొరకినఁగాక యూరక కృ♦తుల్ రచియింపుమనంగ శక్యమే.

ఆ. అల్లసాని పెదన ♦ యల్లిక జిగిబిగి, ముక్కుతిమ్మనార్య ♦ ముద్దుపలుకు
పాండురంగవిభుని ♦ పదగుంభనంబును, కాకమానిరాయ ♦ నీకె తగురఁ.

క. వాకిటికావలితిమ్మా, పాకిటముగసుకవివరుల ♦ పాలిటిసామ్మా
నీకిదె పద్యముఁగొమ్మా, నాకీపచ్చడమె చాలు ♦ నయముగనిమ్మా.

క. పాకృతసంస్కృతఘుగ్ఘుర,మాకీకృతకుకవితుంగ ♦ ముస్తాతికిన్
వాకిటికావలితిమ్మని, వాకిటికవికోటిమాధ ♦ వాకిటికోఁటే.

మ. కులుకుంగుబ్బలు సోగకన్నగవత♦ళ్కుంజెక్కులున్ మోవిసాం
పులుఁజూపింపక వేగ మవ్వలికిమో♦మున్ ద్రిప్ప నేమాయె ని
వ్వల లేవే నెఱిగుంపులుం బిఱుఁదులున్ ♦ వామాక్షి చాల్ మాకు రా
ట్టెలకున్ రేవునుసున్నకున్ మొదలుగం♦టే వింటివే ? యొచ్చటన్.

మ. వరబింబాధరమున్ బయోధరములున్ ♦ వకాిలకంబుల్ మనో
హరలోలాళులు జూప కవ్వలి మొగం♦బైనంత నేమాయె నీ
గురుభాస్వజ్జఘనంబు గొమ్మ్మడియు మా♦కుం జాలవే గంగక
ద్దరిమే నిద్దరికీడునుం గలదె ! యు♦ద్యద్భాజబింబాననా.

ఉ. కాసరకూసరై బెడద ♦ గందరగోళముసై వెసన్ రసా
భాసపు మూలసై వికట♦పద్ధతిరై సిగపట్లగోత్రమై
దాసరిపాటిరై వికట ♦ ధార్మికజిహ్వనిరాచకార్యమా
కాశమునుట్టి తోకతెగి ♦ గాడిదవాలక మయ్యె భూవరా.

క. పరసింహకృష్ణరాయల, కరమరుదగుకీర్తి వెలసె ♦ కరిభిద్గికిభి
త్కరికరిభిద్గిరిభి,త్కరిభిద్గిరిభిత్తురంగ ♦ కమనీయంబై.

క. కలనాటిధనము లక్కఱ, గలనాటికిదూఁచఁగమల♦గర్భవిశేమా
కెలసడిమినాటివెన్నెల, లలవడునా గాడెవోయ♦ ♦ నమవసనిశికిక్.

క. ఉమితక్కయదిని కెపితో, పమితబ్బుచేతఁ జెపితో ♦ పరికింపఁగ నీ
వెమిదిని కెపితో కపితము, నమవసనిశి యనుచుఁ బలుక ♦ నలసనిపెదనా.

చ. స్తుతమతియైనయాంధ్రకవి ♦ ధూర్జటిపల్కుల కేల గర్గెనో
యతులితమాధురీమహిమ♦హా తెలిసెన్ భువనైకమోహనో
ద్ధతసుకుమారవారవని♦ తాజసతాఘనతాపహారిసం
తతమధురాధరోదితసు♦ధారసధారలఁ గోరిలుటం జుమీ.

క. దంతపుపనిమంచమునైఁ, గాంతా కూర్చున్నవాఁడు♦కంతుఁడు గాఁడా
కంతుఁ డనంగుఁడు;-నీ తెలి,వింతేనావిజయరాఘు♦వేందుఁడె చెలియా.

ఉ. రాజనిభోనవా సరసు♦రాలవె జబ్బుగ నల్లిబారఁటే
వాజడ ? యింతకన్నవలె♦నా ? లలనా !; చిగియించి యల్లవే
రోజవరాల ? వేఱె పని♦యున్నది; దోసమె దోసమే మహా
రాజగునట్టి యావిజయ♦రాఘువు మేన్ చిగురాకె మానినీ.

క. చిన్నయ్య ద్విపద కెరఁగును, పన్నగఁబెదతిరుమలయ్య♦పదముల కెరఁగున్
మిన్నంది మొరసె నరసిం,గన్న కవిత్వంబు పద్య♦గద్యశ్రేణిన్.

ఉ రాజు కళంకమూర్తి రతి♦రాజు శరీరవిహీనుఁ డంబికా
రాజు దిగంబరుండు చ్యుగ♦రాజు గుహాంతరసీమవర్తి వి
భ్రాజితపూసపాడ్యిజయ♦రామన్నపాలుఁడు రాజుగాక యీ
రాజులు రాజులా వెను తఁ♦రాజులుగాక ధరాతలంబునన్.

. తాజాగా పిరు లుండి యొర్ల కిడకం ♦ దా మెక్కలేనట్టియా
ఫాజీలోభులఁ బట్టి లోపలికి నీ♦పాదోదకం బిచ్చితే
తాజామిచ్చునుగర్ణుఁడైన యహా మేల్ ♦ దాత్యత్వ మొప్పించితే
రాజా ! తిమ్మజగత్పతీ నరపతీ ♦ రక్షించు నీవే గతీ.

ప. ఇకఁడా రంగధరంగసంగరచమూ♦హేతిచ్ఛటాపావకో
ద్ధతకీలాశలభాయమానరిపురా♦ష్ట్రావాగ్రుధారానదీ
నతరంగిణ్యబలాసమాగమపవా♦నందత్వయోదస్తుతా
యతశౌర్యోజ్జ్వలుఁడైనవత్సవయరా♦యష్మ్మాతిలాధీశ్వరా.

చ. విలసితకావ్యకల్పనల ♦ విశ్వఖతీ నినుఁ బోలు సత్కవుల్
గలరె వసుంధరాస్థలి ♦ఖండితతాండవకేళికాఘళం
గళరవచంద్రశేఖరి ♦ భాలసదభ్రితరంగిణీవిభ్రం
ఖలరవనిస్వనశ్రుతిసు♦ఖంబులు నీయుఖుతోక్తిగుంభనల్.

క. మీఁగాళ్లబంటిసీళ్లకు, వీఁగుదు రమ్మక్కయనుచు ♦ వెరపున వనితల్
రేఁగి పయోధులు దాఁటెను, తాఁగా నీ కీర్తికాంత♦రాయనిబాచా.

చ. వెలసుకులంబునండనిలు♦వెళ్లసు కాంత లటంచు విందు మ
ప్పలుకు లబద్ధమయ్యె గుణ♦భవ్యుఁడు ధన్యుఁడు వప్పరాయరా
ట్కులభమకీర్తికాంత కృతి♦కాంత మహీజయకాంత మువ్వురున్
గలసి జగంబులవ్ దివుఁగ♦గాఁగనుఁగొంటిమి చిత్రి మెన్నఁగన్.

ఆ. దేవునాన లొల్లి♦దేశాగొకకవి, యిప్పు డూరనూర ♦ నింటి నింటి
నేవు ర్యా రేడ్వ ♦ రెనమండుగి లొమ్మంద్రుపదుగురేసికవులు♦పద్మనాభం.

క. ఆలిని హయమును గజమును, బాలుని బాలార్కమునను♦బనిగొన కున్నన్
బాలుఁడు బడుగైపోవును, ఆలివిసదు గజము చంపు ♦ నశ్వము గఱచున్.

చ. పరమవివేకి రామమహి♦పాలకచంద్రతటాకమందునన్
విరివిగనున్న భేకముల ♦ వేయని నిత్యము క్రోయుచుండె మ
త్కరరరమత్రిబత్కరర♦గత్రిబగత్రిబగత్రిగత్రగత్
నారనెరనీట్లునీట్లునెర♦నీట్లని మాటి కనేకభంగులన్.

క. అల్లుఁడు బహుమానస్థుఁడు, అల్లునికొకపనియుఁ జెప్ప♦నయినంగానీ
చెల్లునుమూఁడుపనులకై, యిల్లలుకను పేడజేసి ♦ యొండ్లెత్తన్.

ఉ. ఆయుతవత్సరాయుసుకు♦లాంబుధిపూర్ణనిశాపతీజగ
ద్ధేయ శుభాకృతీ విజిత♦కీర్తిసతీకమనీయయౌవన
ప్రాయసలాకృతీ సతత♦వైభవ నిర్జితపూర్వదిక్కృతీ
ధీయుతవాక్కృతీ జపతీ స్పృహతీ సుకృతీ మహోన్నతీ. 4319

ఉ. తేజము పెంపులేనికడు ♦ దీనునిహీనునివేఁడఁబోయితే
రాజకినిట్లనున్నారుని ♦ యాలికివిట్లనుసర్థికిట్లనున్

దాజితకీర్తిశాలియగు ♦ నాయనిభాచనివేఁడఁబోయితే
వాజికినిట్లనుకొన్నాఁడు ♦ యాలికినిట్లనుఁగర్థిఁజెల్లఁగున్. 4320

ఉ. మాకలిసిండిబాపయకు♦మూరుఁడురంగయ, తండ్రిపోలికే
నాక గుణాఢ్యుఁడేలయగు ♦ గాడిదకుందురగంబుపుట్టునే
కోకొనకొంకఁకక్కుకును ♦ సింగముపుట్టునెనత్తకొట్టుకుం
గోకిలపుట్టునేచిఱుత ♦ కుక్కయుమత్తగజంబుపుట్టునే.

ఉ. గండరగండఁడిమ్మహిని ♦ కల్లిడిరంగఁడు, జాణుఁడేంతయుఁ
దండగఁబెట్టనేర్చుఁ దుది ♦ దారుణకర్మలుసేయనేర్చుఁబె
ద్దొండలనుండుముండఅను ♦ గోరికతో...యింపనేర్చు గో
దండముఁ జేతఁ బూని రణ♦ధర్మముఁజూపనిదోస మొక్కఁటే.

క. కల్లిడిండిరంగరాజా, కులవృద్ధులు నిన్నుఁజూచి ♦ గద్దరువఁగరా
వెలమలకుఁబుట్టినావా, పలుబీజముకానరావు ♦ పట్టోటికిరా.

శా. వెండాపాలు లుసాంప్రదాయకుఁకుఁకున్ ♦ లెక్కింపఁగానొక్కటే
గండాగొండిశిఖండిబండనికిలె♦క్కల్ లేనినాల్కల్లదా
చండారాతికులాటవీదహనతే♦జస్సాగ్నిఘాటీలస
త్కాండాధాయనిమంత్రిభాస్కరునికోఁ♦డాదండనాథార్యజీ.

ఉ. ఆరవివీరభద్రచర♦ణాహతి దంతము లూడి బోసిదై
నేరఁడు రాయలింగకవి ♦ నేరిచెఁబో మన ముక్కుతిచ్మన
మూరిరపదాహతిం దెగిన ♦ కొక్కొతపంటికి దుప్పికొమ్మఁబ
ల్లారచియించనేర్చె రవి♦గానినిఁజోఁగవిగాంచునెయ్యెడన్.

ఉ. బూడిదబుంగవైయొడలు ♦ పోఁడిమిదప్పిమొగంబువెల్లనై
వాడలవాడలందిరిగి ♦ వారునువీగునుచీయనంగనా
గోడలగొందులఁబెనచి ♦ కోయనియార్చెదుకొండపీటిలో
గాడిద, నీవునుంగవివి ♦ కావుగదా యనుమానమయ్యెడిన్.

క. వలరాచపనికిఁగాదా, వెలవెలఁదుకపొన్నపెక్క ♦ విటుఁడుసంహించున్
జల మేల కార్యవాదికి, విలసద్గుణపొగ్గుపాటి ♦ వేంకటపంతీ్రి.

క. జిలిబిలిపలుకులవెలఁదీ, పలుగాకి నకారగుళ్లి ♦ పాలయితిగదే
యిలలోవైదికవిద్వ·త్తిలకంబులకేదిదిక్కు ♦ దెసపఁగదమ్మా.

క. అన్నాతిఁగూడహరుఁడవె, యన్నాతినిఁగూడనప్పు ♦ డసురగురుఁడవే
యన్నాతిరుపలరాఁగా, కన్నెక్కటిమిఁలెగాక ♦ కావపతిమే. 4329

క. పదివేలమాడలిచ్చిన యిదెగొమ్మనియగ్రహార ♦ మిచ్చినగానీ
తుదఁబ్రియముఁజెప్పకుండిన, ముదుగుసుమీగుంటపల్లి ♦ ముత్తమమంతీ.

గీ. ఏమిసేయుదుఁ బెండ్లాము ♦ యేభ్యరాశి, పెట్టితలఁబుండతల్లి వి♦వేకి కాదు
అందుపై నిది నాకాలు ♦ నవిటికాలు, రామకవిగానిబ్రదుకు శీ♦రామరామ.

శా. భూపాలత్వము పట్టిరాడ్ధ్వజమునన్ ♦ భోగీంద్రతల్పంబునున్
గోపాలావళి నెల్లఁ గామకొఱకై♦గోవర్ధనం బెత్తు టీ
వ్యాపారంబులు లేవు గాని యిలమా ♦ కూఁకొల్లగంగయ్యకున్ ?
గోపాలత్వము వస్త్రితస్కరణమున్ ♦ గోపాంగనాకేళియున్
దాపైయున్నవి యెంచిచూడ నితఁడున్ ♦ దైత్యారియంశం బకో.

మ. అల కైలాసము నందివాహనము కా♦మారిత్వసంపత్తి మి
క్కిలి కన్నం దలయందుచందురుఁడు కెం♦గేలం ద్రిశూలంబు భో
గులహారంబులు లేవు గాని యిలమా ♦ కూఁకొల్లగంగయ్యకున్
దఁయేరుం గజచర్మమున్ గలిగ నీ♦తండీశ్వరాంశంబకో.

ఉ. పోడిమిమీఱఁ బిన్నపుడు ♦ బొల్వగ మాతలిదండ్రు లిద్దఱున్
వేడుకమీఱి రామకవి ♦ వేవవరుండని పేరు పెట్టఁగా
వాడుకపేరుపోవిడిచి ♦ వాడలవాడలవారు సవ్వఁగా
గాడిదెగుడ్డురాయఁడని ♦ గద్దరిపేరు వహించితీస్థలిన్.

గీ. ఒకటికల్గినవానికిం♦కొకటి లేదు, రెండుగల్గినవానికి ♦ దిండిలేదు
యివియుఁగల్గెనుబో నట ♦ యీవి లేదు, కవులకును గాయకులకేటి♦గౌరవంబు.

ఉ. భూపతిఁ జంపితిన్ మగఁడు ♦ భూరిభుజంగముచేతఁ బచ్చెఁ దా
నాపద నొఁది నొంది యుద♦యూర్కనిపట్టముఁజేరి వేశ్యనై
పాపముఁగట్టుకొంటిఁ దనఁ♦పట్టివిటుండని చెట్టునట్టి సం
తాపము నొంది యగ్నిఁబడి ♦ దగ్ధము గాకిటు గొల్లభామనై
యీపని కొప్పుకొంటి నృప♦తీ వగ పేటికిఁ జల్లచింపనన్.

ఉ. ఇంచుక నూదిపోటు సహి♦యించినమాత్రిన నంగనాకుచో
దంచితసౌఖ్యకేళి సత♦తంబును గంచుళిగాంచె నాజి ని
ర్వంచితతీవ్రబాణనిక♦రక్షతదేహుల కబ్బవే మరు
చ్చంచలలోచనాచకిత♦చారుకుచద్వయసంగసౌఖ్యముల్

క. శీతజలప్లానంబును, భూతలశయనంబు నొంట♦పూటకశనంబున్
నాతిగల బ్రహ్మచర్యము, నాతరమా పూటి గడప ♦ నాశయభూపా. 4348

మ. ధర సింహాసనమై నభంబు గొడుగై ♦ తద్దేవతల్ భృత్యులై
పరమామ్నాయము లెల్ల వందిగణమై ♦ బ్రహ్మాండ మాకారమై
సిరి భార్యామణియై విరించి కొడుకై ♦ శ్రీగంగ సత్పుత్రియై
వరుసన్నీ ఘనరాజసంబు నిజమై ♦ వర్ధిల్లు వారాయణా.

క. బాచీబూచులలోపల, బాచయ్యె పెద్దబూచి♦పండ్లుం దానుం
బూచంటె రాతిరెఱుతురు, బాచయ్యను జూచి పట్టు♦పగలే వెరతుర్.

క. పిండెతో నిస్పృహంతే, మండలపతియెంతో వాని♦కుంతీయు నంతే
గుండెంతో ఘనికంతే, మిండనియీ వెంతో వేశ్య♦మెఱపునునంతే

గీ. వేణికాభారమందుండు ♦ వెదురుటాకు, కలికికోడల యొబ్బంగి ♦ గలిగె జెపుమ
పలికి పలికించుకొనుటయే ♦ పాగిభవంబొ, అత్త నీవీపు వెలిమిడి♦యంటు లేమి ?

క. ఆఫుల వెన్నయు ధరణీ, దేఫుల పాదములు యతుల♦వ్యక్కులు గవివా
చాస్పృత్తి వహ్ని వాజియు, స్త్రీచదనంబులు గదుమ్ ఋ♦చిత్వపదంబుల్.

క. తమలము సేయనినోరును, రమణులచనుమొనలవిావ ♦ రాయని మేనున్
గమలములు లేనికొలనును, హితుధాముండు లేనిరాతి ♦ హీనము సుమతీ.

ఉ. అంగవలేనియిల్లు చతు♦రంగబలంబులు లేనిరాజు ని
స్సంగుండు గానిమోని జన♦సమ్మతిలేని ప్రధాని కామినీ
సంగము లేనియూవనము ♦ కాంతము లేనితపంబు స్త్రీలకున్
మంగళలేనిభూషణము ♦ మోదమఱే మదహంసగామినీ.

ఆ. పసపుచాకు చెడును ♦ బానిసచేతను, విడెము చెడును ధరణి♦విప్రచేత
వినయభోగ మిల్ల ♦ వెలసులచేఁ జెడు, జదువు చెడును వైశ్య♦జాతిచేత.

క. గూఢార్థము ఘనుఁ డెఱుఁగును, మూఢుండే మెఱుఁగు రతికి♦మొనసివచేతన్
గాఢాలింగనసౌఖ్యము, పోఁడిఁ బోఁడిమ యెఱుఁగుఁగాని ♦ బా లే మెఱుఁగున్.

క. మూఢుండెఱుఁగునె సత్కవి, గూఢోక్తులసార మెల్లఁ ♦ గోవిదునివలెన్
గాఢాలింగనసౌఖ్యము, పోఁడిఁ బోఁడిమయెఱుఁగుఁగాక ♦ బాలే మెఱుఁగున్.

ఉ. కోతియుఁబోలె నంబోసుఁగి ♦ గుండములోఁబడి నిప్పుద్రొక్కి త
గ్వాతను పచ్చిఁదిదిని ♦ వారుణిద్రాగి యుమాదపెట్టి పెన్
భూతముసోఁకి కాసుసము♦బుట్టి చిటుక్కునఁదేలుకుట్టితే
యేఁటెఱు గౌనొ యట్లు గుణ♦హీనునికీనుఁడు వేఁడఁబోయిన్.

చ. కలియనివన్నితప్పులని ♦ దిట్టతనాఁ సభాస్థలంబునన్ 4849
బలురఁగ రాకునోరి పలు♦మాటులఁ గాచపుపాడుగట్టనీ

పలికినసోటదుమ్మొపడ ♦ భావ్యమెఱుంగక పెద్దలైనవా
రల నిరసింతురా విమము♦ రా సరసా విరసా తుసా భుసా. 4350

ఉ. వాఁకు గుణంబు లేకను మ♦నంబున దైవముఁ గొల్వలేకనే
లోకులవారిచింతలకు ♦ లోలుఁడనై యిలకాంతమానియున్
జేకొనివారకామినుల ♦ చెంతనుఁజేరి ఫకీయనైతినే
డేకలిసానిపొందు లిఁక ♦ నెన్నటి కొందఁగనీయు దైవమా.

క. జగములు వణంకు నొకతెకు, నగణితముగ నిద్దఱైన ♦ నంబుధులింకున్
ముగు రాడువాండ్రు గూడిన, సుగుణాకర పట్టపగలు ♦ చుక్కలు పొడుచున్.

ఉ. నోమటి కొక్కటిచ్చి ఫది♦గొన్నమ దోసము లేద యింటికిన్
నేమమెఱింగి చిచ్చిడినఁ ♦ జెందదపాపము వాని నెప్పుడే
నేమఱుపాటునన్ మతియు ♦ నేమి యొనర్చిన నెగ్గు లే దిలన్
వేములవాడభీమకవి ♦ వేదవయండనుమాట నమ్మఁడీ.

చ. గొనకొనిమర్త్యలోకమున, గోమటిపుట్టుగఁదోడఁబుట్టెనొం
కును గపటంబు లాలనయుఁ ♦ గుత్సితబుద్ధియు రిక్తభక్తియున్
జనిమిరిమాటలున్ బరధ♦నంబునుగ్రక్కునమెక్కఁజూచుటల్
గొనుటయు నమ్మఁటల్ మిగులఁ ♦ గొంటుతనంబును మూర్ఖవాదముల్.

క. రతిలేకయె చెడు నంగన, రతిఁగల్గినఁ జెడును వాజి♦రత్నము ధరలో
నతిరథులఁ జెడును పురుషుఁడు, గతియుఁగతియు లేక చెడును ♦ గజము ధరిత్రిన్.

క. కవితాకన్యరసజ్ఞత, కవికన్న రసజ్ఞుఁ డెఱుఁగుఁ ♦ గవి యే మెఱుఁగున్
వివలాసురతోత్సవపస, ధవుఁ డెఱుఁగును గాక కన్న ♦ తండే మెఱుఁగున్.

గీ. వ్యాసనారదు లొకొక్కఁ ♦ వాసియందు,పాండుపుత్త్రులొకొక్కఁ ♦ పట్టియందు
చంద్రదేవేంద్రు లొకొక్కఁ ♦ చర్యలందు,వాలిసుగ్రీవు లొకొక్కఁ ♦ వావియందు
దిగువతిరుపతికొనేరు♦తీరమునను, కాఁపురంబుండువైష్ణవా♦గ్రణులుమణులు.

చ. సరసుఁడు గాడొ? జాణ! రతి♦సంపద లేదొ? సమృద్ధి! రూపమో
మునువిజయించు మోహ ? మస♦మానమె ! యిన్నియుఁ గల్గ శూరనై
తిరిగెద వేల బాల? యతి♦ధీరవు పౌరుషవు నీవెఱుంగవే
నెరగృహమేధియన్ పలుకు♦నీచము దోఁచెఁ గొఱంతదే సుమీ.

ఉ. కోపము సాపయిం గలిగెఁ ♦ గోమలి నేనిఁక నేమి సేయుదున్
బ్రాపగుఁగాక నీకదియుఁ ♦ బల్మఱు నేనిడినట్టినుడ్డుదున్

గోపము లేనివేళ నొనఁ♦గూర్చిననాదుకవుంగిలింతలున్
నాపయిఁ బాఱవేయు మిఁక ♦ నాకును నీకును జెల్లె నేటితోన్. 4359

చం. చతురులలోన నీవు గడు♦జాణ వటంచును నేను గొంగిలిం
చితి నిటు మాఱుమో మిడఁగఁ ♦ జెల్లునె యో రసికాగ్రగణ్య య
ద్భుతమగునట్టిబంగరపు ♦ బొంగరపుం గవఁ బోలు నీ కుచ
ద్వితయము బ్రొమ్మనాటి యల♦వీఁపున దూసె నటంచుఁ జూచితిన్.

ఉ. సానికిఁ దల్లియున్నఁ గల♦శంబునకుం బెనుచిల్లియున్న మం
చానకుశల్లియున్నఁ గడు♦జాయశరీరికిఁ బొల్లియుండినన్
సూనశరాసనవ్యధలఁ♦జొక్కెడువానికిఁ దాగిరువానికిన్
బూనిపరుండు వానికిఁగ♦నుంగొనువానికి సౌఖ్యమున్న దే.

ఉ. నల్లనిదేంది ? బేరి ! ' మృగ♦నాభిర గొల్లడ !' ' దాన్ని దిందురా ?'
' అల్లటుగాదు, స్త్రీలు చను♦లందునఁ బూతురు !' ' పూసినంతనే
జల్లునఁ జేపువచ్చి దెగజాఱునఁ ! కాదు సుగంధమబ్బు' ' మా
పిల్లకు కాస్త పెట్టు' మన ♦ బేరియుఁ గస్తురి మూసెఁ గిక్కునన్.

గీ. కాలకంధర విశ్వేశ♦గరళకంఠ, గరళమును దిన్న నీవోరు ♦ కనరుదీర
వేములూరిచకోరాక్షి ♦ వెలమయువతి, పనసతొనవంటిమోవిఁజుం♦బనము జేయుఁ

చ. గొరిజల మేఁకపోతులను ♦ గొట్టిపాటేళ్లనుగోడిపుంజులన్
బరిపరివీథులం దిరిగి ♦ భక్షణ జేసెద వింతెగాని నీ
చరణములంటరానియల♦చాకలదాని···రోమముల్
బెరుకఁగలేవు నీవునొక♦భీకరమూర్తివె కాళికేశ్వరీ.

ఉ. భూతలమందు బ్రహ్మకు న♦పూజ్యత గల్గెను రెంటమూఁట భా
గోతులబుచ్చిగానికి ...♦ .....సేయఁగనేరనందుకున్
భీతకురంగనేత్రియగు ♦ పెండ్లెలనాగి.....సం
భూతముజేసినందుకును ♦ గంగిని నల్వొనరించినందుకున్.

గీ. విజయరామమహారాజ♦వీయఁ డేలు,పట్టము లిఖించె రాజుభూ♦పాలరాజు
కవమమాట లిఁకేమి యా♦కాలమునను, పుట్టె నవ్వేను పులిగుద్ద♦గొట్టెకటచె

మ. సమరక్షోణిని కృష్ణరాయలభుజా♦శాతాసిచేఁబడ్డదు
ర్దమదోర్దండపులిందకోటియవన♦వ్రాతంబు సప్తాశ్వమా
ర్గమునన్ గాంచి శబాసహో హరిహరం♦గాఖాబుఘూడాకితే
తుమికీబాయిలబాయిగేసులికియం♦మర్ మింటికిం బోవుచున్. 4367

క. సర్వజ్ఞసామధేయము, శర్వునకే రావుసింగ♦జనపాలకకే
యివిద్వం జెట్లును దక్కొకటు, సర్వజ్ఞుండనుట తక్కె♦సాకుజ మనుజేశా.

క. ఆనాఁటియగ్నిహోరము, మానాఁటికిగండ్రి కాయె♦ మోపనితీరన్
మానాఁడు మాన్యమాదాయెను, నానాటికిమీసికట్లు♦ నాగంబోట్లా.

క. తింగాలగుర్వి సెట్టికి, గంగాభవ జేమి వ్యాప్తి♦ గల్పింపెవతా
బంగారువంటికోమటి, సంగీతము చేత బేర♦సాదము లుండిరన్.

క. అంగీలుపచ్చడంబులు, చంగావిమెఱుంగుసేలు♦ సరిగొంచులతేల్
తంగులదుప్పట్లున్నియు, గొంగడిసరిఁ బోలవచ్చె♦ గున్వజచెనాఁ.

క. వెలయాలు సుతుఁడు శల్యుఁడు, నిలపతియును జూచెరుంతు♦ నేఱుభ భళాలోఁ
గతిమియు జేమితయు నెఱుఁగరు, కులపాశనభూతిచేఁ♦ గున్వంచెనాఁ.

చ. గోపవులతాఁకు దాసిభృతి♦ గుట్టి భుఁదాఁజిభక్షవాఁవెల్లుపత్
పాయగువనప్పు బాధ చెఱి♦పోటును దొమ్మరులాట తింటిలో
వతసతిగర్భవేదన వి♦ఖాపోము విభ్రమ యుల్మనల్కయునన్
గఱివు తరివరి మాబ్దికము♦ గర్జి శోకప్పడు కృష్ణభూమతా.

క. దేవాసుతు లబ్ధివరుత, నావిరూఢమయి హాల♦హాల మపుడు మహా
దేవునకున్ భీతిలి కాశ్రీవులపలి నూతులందు♦ డాఁగెను జూడీ.

క. వగ మాన్పి యర్థి కీయని, మగమొఱకరు మీసవేళ♦ నుతి మూతిపుయిన్
తెగ గొఱుగఁజాలెయు మంగలి, రగ డొంకగఁగీత్తు కాంత♦ రాయనిజాచాఁ.

వ. ఊలిమిరిచెక్కడయిన మిగుల♦సుక్కలముఁ జిన్ననిరొప్పొకుక్కచయిన్
మతినపుగుడ్డెయు న్నులక♦మంచప్రఁగుక్కలయోఁ జీకటింటిలోఁ
డలఁచినరోతవచ్చు నొక♦నాఁటిసుఖంబొక యేఁటిమోహమా
పతివెలవారకామినుల♦ వంచలకుం బుడిపేలిదండమున్.

ఉ. మొల్లసుగంధికూఁతురది♦ ముంగిటఁ గంటిని దానిమాన; నీ
వెల్లవిభంబులన్ రతుల♦ నేలెదుదానవ్ర నిన్నమాన; ను
త్పుల్లసరోజనేత్రివర♦ పుత్రిపుత్రికదానిమాన నే
నల్లుఁడ్నైనయ్యెదన్ మగఁడ♦నయ్యెద నీమనుమండ్రయ్యెదన్.

ఈ. మొల్లసుగంధికూఁతురది♦ ముంగిటఁ గంటిని దానిమాన; నీ
వెల్లవిభంబులన్ రతుల♦ నేలెదుదానవ్ర నిన్నమాన; ను
త్పుల్లసరోజనేత్రివర♦ పుత్రిపుత్రికదానిమాన నే
నల్లుఁడ్నైనయ్యెదన్ మగఁడ♦నయ్యెద నీమనుమండ్రయ్యెదన్.

క. పదివేలసుంది కిచ్చియు, దుది నొక్కని కీయకున్న ♦ దొరకవు కీర్తుల్
పదివేలునోమునోచిన, వదలడె యొకరంకువంక ♦ వన్నియసుంకా.

క. పెక్కావు లిచ్చుచో నొక, బక్కావీకుండె నేని ♦ పాఁడికిఁగఱివా
పెక్కుదొర లిచ్చుచో నొక, కుక్కలకొడుకీయకున్నఁ ♦ గూటికిఁగఱివా.

మ. కొలిచేవిన్ వగలేకనే యడిగితే ♦ కోపించుటీలేకనే
చెలులున్ మెచ్చుటకోకనే విభవముల్ ♦ చేకూరుటల్ రూకనే
బలవంతుండగుమూకనే సతి చెడున్ ♦ బ్రాణేశుఁ డైనోకనే
జలవర్ష్యములేంఖచక్రిధరక్ష్మా ♦ ష్టా యాపదుద్ధారకా.

ఉ. అన్నటు లీయఁడేని సభ ♦ నాతఁడెపో పెనులోభిదున్న యీ
దున్నకు రెండుకొమ్ములును ♦ దోఁకయు లేమిని మొత్తడిదున్న యీ
దున్నతొ యున్న రెన్వరును ♦ దున్నదుగామతి గఁగఅమ్మకో
దున్నెడువారియిండ్లఁ జెడ ♦ దున్నెడు దున్నర యొంచిచూడఁగన్.

ఉ. కూరకు నల్లిగడ్డలకు ♦ గుమ్మడిపిందెకుఁ జల్లనీళ్లకున్
నారకుఁ గట్టెపుల్లల క ♦ నాథలకుం గృతులీయ రోసి యీ
భారతి పోయిలక్ష్మికి ను ♦ పాయము జెప్పెను కైతకూటికిన్
జేరకుమమ్మ నేఁ బడిన ♦ చిక్కులు పెక్కులు నిక్కమిక్కతల్.

ఆ. కవులు పొగడువేళఁ ♦ గాంతలురతివేళ, నీతులు మొద్దువేళ ♦ శూరవరులు
రణమునేయువేళ ♦ రాకొట్టిపిలుతురు, పాడి యదియొ మిగుల ♦ భజన కెక్కు.

క. ఏవిధాననఁదా బేలన, నామఁగిటికేలరాడు ♦ నరహరిపిన్నే
రామునిముమ్మారంపితిఁ, బ్రేమంబునబుద్ధిఁజెప్పి ♦ పిలువవెకలికిఁ.

క. నొక్కలుబొక్కలువెతకును, నక్కఱితోనూరఁబంది ♦ యుగడితవెతకున్
గుక్కలుచెప్పులువెతకును, తక్కడినాలంజెకొడుకు ♦ తప్పేవెతకున్.

సీ. తలిరాకుడాలుకం ♦ డర్పరాప్రైస్యముల్, దాలుచుఁబాలుజెం ♦ డాలుగాఁగ
తేఁటిరుంకారముల్ ♦ తోఁటవేలుపుబోండ్లు, వాయొంచువీణార ♦ వములుగాఁగ
వనదీగబారులఁ ♦ తనుకేళిఁదేలువే,ల్పులతాంగులూగును ♦ య్యెలలుగాఁగ
చలితపర్యూషముల్ ♦ ఛత్రకాంతలువీచు, మేలైనపూసుర ♦ టీలుగాఁగ

గీ. వెలఁగుచేఁబోర్లుతాణాక ♦ చేరిలోని, పూలతోఁటలఁగని వీనిఁ ♦ బోలుతరులు
నందనమునందువేయఁబు ♦ రందరుండు, కల్పనముసేయనవికల్ప ♦ కంబులయ్యె.

ఈ. పెండెలనాగిచెక్కిటను ♦ బెద్దకటిస్థలిగంగిగుబ్బచ
న్నొండలనుండు రామకవి ♦ కుంజరహస్తముఁగ్రిందుసేసెగా

పండక బంటుమిల్లి యది ♦ బాగుగఁబండినరావుధారుణీ
మండలనాథువంటికసు♦మాలపుదాతేలవేడనిచ్చునే.

ఉ. రొక్కములేకఁగాదు మది♦గోసియుఁగాదు మఱొక్కకాంతకుం
దక్కియుఁగాదుచెప్పెద య♦థార్థపుసంగతిఁజిత్తకార్తిలోఁ
గుక్కలరీతి నొక్కవెల♦కోమలికైపనియుండిచేరినన్
జిక్కులనేకముల్ గలిగి ♦ సీయనిపింప విరక్తిఁ జెందితిన్.

క. శివుఁడద్రిని శేయనించుట, భవిచంద్రులు మింట నుంట ♦ రాజీవాక్షుం
డవిరళముగ శేషునిపైఁ బవళించుట నల్లిబాధ♦పడలేక సుమీ.

క. ముదకుం డాయుష్కర్మను, బరబరమని గీకుననుచు ♦ బ్రాహ్మలుతమలో
గొడిగికొనితీర్థమాడుట, మఱిచిరి మంగలులనోట ♦ మట్టినిగొట్టన్.

క. తనయాలిచక్కఁదనమును, తనతప్పును ధరునియొప్పు ♦ తనయునిదుడుకున్
దననాటికవితగుణమును, గనఁజాలినవాని భువినిఁ ♦ గనఁజాలుదుమే.

క. వంకాయవంటికూరయు, లంకాధిపువైరివంటి ♦ రాజుం గలఁడే
శంకరునివంటిదైవమా, పంకజముఖి సీతవంటి♦పతులు గలరే.

సీ. భావింపదేవకీ♦దేవి మాయత్తమ్మ, మామామ వసుదేవ♦మాన్యుఁడమ్మ
బలభద్రమూర్తి మా♦బావగావలెనమ్మ, కొమ్మరేవతి వోడి♦కోడలమ్మ
సకియరుక్మిణి మాకు♦సవతి యేర్పడెనమ్మ, తగఁ బంచశరుఁడె మా♦తనయుఁడమ్మ
మగువరోసాత్యకి ♦ మఱఁదిగావలెనమ్మ, యలసుభద్రయు మాకు ♦ నాఁడుఁబడ్డ

గీ. ఇందఱున్నారు నున్నందుఁ♦కేమిఫలము, కలిమిబలఁగము సకలభో♦గ్యములు గలవు
ఎన్నియున్నను నింతుల ♦ కెందుకమ్మ, పాణినాథుండు తన్నెడఁ♦బాయుచోన్న

క. చీఁపరపాఁపరతీగలఁ, జేఁపలబుట్టల్లినట్లు ♦ చెప్పెడునీయా
కాఁపుకవిత్వపుమూటలు, బాఁపనకవిపతినిచెవికి ♦ బ్రీమదం బిడునే.

క. తువ్వాఁట బాబాతలపై, పువ్వాఁట జాబిల్లివల్వ ♦ బూదఁట చేదే
బువ్వాఁట చూడఁగను హళ్ళి,క్కవ్వాఁట యరయంగనట్టి ♦ హారునకు జేజే.

ఆ. చాఁకివానితోడ ♦ జగడాలు పడలేక, సిరిగలాఁడు పట్టు ♦ చీరగట్టె
శివుఁడు తోలు గప్పె ♦ సీ యని మదిఁదోసి, భైరవుండు చీర ♦ పాఱవైచె. 4397

సీ. కెమ్మోవిపానకం♦బిమ్మగావలెఁగాని, తాఁబూలమునఁ జేమి ♦ తనివిదీరు
మిడి.....♦ముడిసడల్చినఁగాని,యుత్తరాల్ విడదీయు ♦ నుడుగునెఱమి
మేనినెత్తావిగ్రి♦మ్మినహాయియగుఁగాని, పెనులవండరుఁబూయఁ ♦ బ్రీతియగునె
వలరాచకేళిలో ♦ పలిమాటలేగాని, ముద్దుమాటలు మోహ ♦ ముడఁపఁగలవె.

గీ. తాయాబొక్కానురక్తి నఫాయిగనువెఁ వాంఛయుండిన మనసు దాపంగ వగునె
యింకొకులు కాని..... వేలించువేగ, సూనశరకార్ముకద్భగంత సుగుణకాంత.

ఉ. లింగనిషిద్ధుఁ గల్వలఁజి లింగనిమోచకకంధరుంద్రిశూ
లింగని,భృంగతాళిత లింగని,కర్ణకుదూషితస్మరా
లింగని,కృష్ణచేలుని,హా లింగని,నీలకచవ్రిథాత్మ నా
లింగనిశే,వామలింగకలిశేలింగని కీర్తి హసించు దిక్కులన్ 4398

క. పుండాకోరుబవిత్తము, దండుగలకుఁదస్కరులకుఁ బద్దయువేశ్యా
రండలకుగాకచూడఁగఁ, బలిడితులకుసత్కవులకుఁ బాప్తియ్యెకృష్ణా.

ఉ. బంగరుబొంగరాలు కుచభారము లెన్నఁగ భీతచిత్తపా
రంగమువంటినేత్రములు శాకసుధాంశునిఁ బోలుమోముతో
నంగజుకేళికిన్నిజకులాంగన లుండఁగ జారచోరహా
రాంగవలందు బుద్ధి కమలాసనుఁడిచ్చుట కేమి హేతువో.

ఉ. బబ్బరుబొంగరాలు కుచభారము లెన్నఁగ భీతచిత్తపా
రంగమువంటిచేత్రములు రాకసుధాంశునిబోలుమోముతో
నంగజుకేళికిన్నిజకులాంగన నాథునిఁగూడుచోటు సి
గ్గొంగదుభీతియుం గలుగఁ గోరికదీరదు వారకాంతయు
ప్పొంగుచు మర్మ మిచ్చి గతిభోగము సల్పుము దావఁజేసి యు
య్యంగనపొందుగోరివిటులైచనుచందురుప్రూరుషుల్ ధరన్.

—♦ విచిత్రవివాహము. ♦—

పీ. పెండ్లిపేరంటాండ్రు♦ వెనుకాతుకలకేడ్వఁ,బొజాభజంత్రీలు♦పస్పకేడ్వ
రాజబంధువులంత♦రంకుముండలకేడ్వఁబాజాదువెలఁదులు ♦ పసుపుపుకేడ్వ
వచ్చిపోయెడువారు ♦ వక్కలాకులకేడ్వఁ,గుగ్గిళ్ళకై పెండ్లి♦గట్టిమేడ్వఁ
బల్లకిబోయలు ♦ భత్యాలకైయేడ్వఁ, బలువురోహితుఁడు నే♦బులకునేడ్వ
హారతిరూకల♦కాడుబిడ్డలునేడ్వఁ, గట్టివాండ్రిందుఱుఁ ♦ గూటికేడ్వ
అల్లుఁడనాథయం♦చత్తమామలునేడ్వఁగట్టుంబుక్కై గ్రామ♦కరణమేడ్వ
పెద్దమగండని ♦ పెండ్లికూఁతురునేడ్వ, పిల్లచిన్నడటాచముఁ ♦ బెనిమిటేడ్వ

పీ. చాల్పగానిన్నియేడ్పుల♦సాగెఁబెండ్లి, సరసతాభూరిలోపల♦విరసముగను
గట్టిపేగయ్యచేసెయీ♦నాటికహహ,కమ్మకులమునజన్మించి ♦ ఘనులువవ్వ. 4103

—♦ వైదికులు. ♦—

ఉ. నిళ్లకు నిట్టితోళ్లకును ♦ వేతికరుళ్లకు దొడ్డయుత్తరేన్
మ్రోళ్లకు దర్భముళ్లకును ♦ వేదపురోళ్లకు సన్నకుట్టువి
సళ్లకు రావిపేళ్ల కనిశంబును మళ్లకు పుష్పగూరప
చ్చిళ్లకు రాగిబిళ్లకును ♦ సంతస మందుదు రాంధ్రవైదికుల్.

ఉ. లేవకు లెండు తెండనిన ♦ లేచినవారయినం దటాలునన్
బోవరు పోవుమన్ నిలిచి ♦ పోకుము పోదువు త్రోయకుండట్టిం
చీరసంగ్రహాన్తఃపుర♦యింతుర బెండిలితో శుదస్యసం
భావనవాఁడుచూడవలె ♦ బాపనసాముల సాము లన్నియున్.

—♦ నియోగులు. ♦—

సీ. మెలిపెట్టివిడిచిన ♦ మీసాలవై గొప్ప నిమ్మకాయలు రెండు♦నీలపుచ్చ
చేటగాఁదెల్లఁగా♦దెగగాలుంకారుజొగచుట్టుజుంజురు♦బోల్నవచ్చు
నడవీథిరెడ్డిగా♦లిడి రచ్చదీర్చుచో, సివిలుజడ్జీలని ♦ చెప్పవచ్చు
నసమగాఁ బొసఁగించి ♦ నోటఁబెట్టిఁబొట్టు,లొక్కసూ ఱుప్పని ♦ యూదవచ్చు
గీ. వడినడిగఁజిన్నవాడైన ♦ వదుఱునాఁడు, తడబడుచుఁజెప్పకొన్నట్టి♦తప్పసంగ్ర
ముక్కనాలుగునిముపాల♦ముగియవచ్చు, ఖిలరాయనవచ్చు లోకిఁ♦బాహ్మణులను.

—♦ పొగాకు ♦—

క. ఖగపతి యమృతము తేగా, భుగభుగమని పొంగి పొరలి ♦ భూస్థలిబడితాఁ
బొగచెట్టైజన్మించెను, పొగఁదాగినవాఁడు దున్న♦పోతై పుట్టున్.

క. మీరున్ బొగడ్రాగురుగా, వారిజభవవాకుదేవ ♦ వైకుంఠపతీ
యోరీ నారద విసరా, యీరేడుజగంబులకును ♦ నిది ముఖ్యముగా.

క. పొగడ్రాగి తొల్లిభీముఁడు, పొగ రణచెన్ గురుబలంబు ♦ భుజశక్తి మెయిన్
బొగదాగిక దుర్యోధనుఁ, డిగిలించెను రణమునందు ♦ నీపీ యన్యాయ్.

క. రావణయుద్ధములోపల, బావమఁడై లక్ష్మణుండు ♦ పడి మూర్ఛిల్లన్
ఈవలఁ బొగచెట్టుండఁగ, నావల సంజీవి కేల ♦ సరిగరి చెపుమా ?

చ. ధరణితలంబునందుఁబొగఁడ్రాగరువైష్ణవు లెల్లఁడ్రాగిరో
తిరువణిపెట్టెలోపలను ♦ దేవునిసన్నిధినుండుట్టిలూ.
కురుచపొగాకుదీసికొని ♦ మ్రుక్కెడుగుర్రిక్కెడుమెల్లమెల్లనే
మరుగునమండిచారిగదగు ♦ నూన్యులుగాసనీతిపేళ్లఁబన్.

క. పొగడదగినయగుబ్రిదుకును, పొగడంగానీవితేని ♦ భూపతిబ్రిదుకున్
వగలేనివేశ్యబ్రిదుకును, తగులాటముదానిబ్రిదుకు ♦ దండుగసుమ్మా.
క. పొగచుట్టకునతివోవికి, నగణితముగనీళ్లబావి♦కమృతంబునకుం
దగ్రహచ్ఛిష్టములేదని, ఖగవాహనుతోడఁగాల♦కంతుఁడుంవలికెన్.
క. పీకపొగ యమృతసారము, చేకొని పొక్కిష్టిపిష్టిమ♦చెప్పం దరమా
వాకొచ్చరాదు గుడుగుడి,యాపనఁ బొగబ్రాగువాఁడు ♦ యజుఁడో హరుఁడో.
క. రావాపనఁ బొగ బ్రాగినఁ, గేవలవైకుంఠ మనుచుఁ♦కృష్ణుఁడు వలికెన్
ఆవేళ బ్రిహ్మ యౌనసె, వేవేగము శంకరుండు ♦ విహ్వలము జేసెన్.
చ. పదపడి ధూమ్రపానమునఁ♦బ్రాప్తము లౌబదుమూఁడుచేటులున్
మొదలి భయంబు మోవుట న♦పుంసకుఁ డౌట విదాహ మాటయున్
వెడకొనుజాతిహీనములను♦వేడుట తిక్కటచొక్కుటల్ రుచుల్
వదలుట కంపుజేయుటను క♦ళేల్ దొలఁగించుట రిమ్మపట్టుటల్
పెదవులు నల్లనై చెడుట ♦ పెద్దను లోఁగుట బట్టకాల్చుటల్.

—♦ నస్యము. ♦—

చ. బలువగుశీర్ష్ణవాతమును ♦ బాపఁగఁజాలెడుదొడ్డమండు భూ
తలమునసెట్టివాతలును ♦ దద్దయుయాచనసేయుటిద్దియా
పలుకఁగసర్వలోకజ: ♦ వశ్యము పండితమానినీయ మై
చెల్లఁగ్గొనుధూచూర్ణపత్రములఁ♦జేసెడిచూర్ణముపర్ణనార్హమౌ.
ఉ. నస్యము శీతమత్తగజ♦నాశనహేతువిచారధీదపా
కాస్యము సుప్తరోగనిధి♦డాంభికతామసకుటజార్కబింబమా
దర్శశ్యము వేదశాస్త్రపతి♦తోత్తమపండితవాగ్విలాసమా
రస్యము సర్వలోకజన♦రంజనకాస్యము రాజవశ్యమున్.

సీ. ఎదుటైనచోఁదన♦పుదకరీంద్రము డిగ్గి, కేలూత యొసఁగియె♦క్రింకుకొనియె
మనుచరిత్రంబంతదు♦కొనువేళఁ బురమేఁగఁ, బల్లకి తనకేలఁ ♦ బట్టి యెత్తె
బిమ్మడైనకవిగండ♦పెండేరమున కీవె, తగుదని తానె పా♦దమునఁ దొడిగె
గోకటబ్రామాద్య♦నేకాగ్రిహారము, అడిగినసీమల♦నందు నిచ్చె
గీ. ఆంధ్రకవితాపితామహ ♦ యల్లసాని, పెద్దనకవీంద్రయని నన్నఁ♦బిలుచునట్టి
కృష్ణరాయలతో డివి♦కేఁగలేక, బ్రదికియున్నాఁడ జీవచ్ఛ♦వంబ నగుచు.
సీ. కాశికావిశ్వేశుఁ♦గలిసె వీరాశెడ్డి, రత్నాంబరంబులే♦రాయఁ డిచ్చుఁ
గైలాసగిరిబండె ♦ మైలారుభుఁ డేగి,దినవెచ్చ మేథాజు ♦ దీర్వఁ గలఁడు

తంభఁగూడెఁ దెనుంగు♦రాయుఁరాహుత్తుండు, కస్తురికేరాజుఁ ♦ బ్రుద్గస్తుంతింతు
స్వర్గస్థుఁడయ్యెనిఁ♦స్నానముంతిరి మతిపోకము,పాత్రాస్న మెవ్వానిఁ♦పుణ్యాఁగలదు
గీ. భాస్కరుఁడు మున్నె దేవుని♦పాలి కరిగెఁ,గలియుగంబున నిఁకనుండఁ♦గష్టమనుచు
దివిజకవివరగుండియల్ ♦ దిగ్గురనఁగ, నమగుచున్నాఁడు శ్రీనాథుఁ♦డమరపురికిన్.

సీ. గడియలోపలఁదాడి♦కడఁగిమత్తునియగాఁ, దిట్టినమేథావి ♦ భట్టుకంటె
రెండుగడెలబ్రహ్మ♦దండిముండ్లన్నియు,దుల్లఁదిట్టినకవి♦మల్లుకంటె
మూఁడుగడెలకుఁదా♦మొనసిదెత్తినగండి, ఱగులఁదిట్టినకవి♦భానుకంటె
అజిజాములోపలఁ ♦ జెబుఱ్ఱునీరింకఁగ,దిట్టినబడబాగ్ని♦భట్టుకంటె
ఆ. నుగ్రగోపివేను ♦ నోపురుశపింపఁ, గ్రమ్మరింపశక్తి♦గలదునాకు
వట్టిబ్రూనఁడిగుమిఁ ♦ బుట్టింపగిట్టింప,బిరుదవేసులాడ♦భీష్మకవిని.
క. దూరానశక్తిఁడుండిన, వేఁవేవిమమాకురంబు ♦ వెదుకఁగనేలా
యాచింటను తాపెట్టిన,పేరణగునా వానియింటఁ ♦ బీనుఁగువెళ్లున్.
క. ఆకచటతపయశవర్గులు, ప్రకటితముగాఁబుటుతులగిరుల♦పదకొండింటన్
వికటించకకవిచెప్పిన, నకటాపడిచావకుండ ♦ నజుఁడో హరుఁడో.
చ. హయమణిసీత పోతవసు♦ధాధిపుఁ డారయ రావణుండు ని
శ్చయముగ నేమ రాఘవుఁడ ♦ జాహ్నవి వారధి మాఱుఁ డంజనా
ప్రియతనయుండు సింగన వి♦భీషణుఁ డాగుడిమెట్టులంక నా
జయమును పోతరక్కసుని♦చావును నేఁడపనాఁడు చూడుఁడీ.
క. కాటికిగట్టులుజేరెను, లేటావలనక్కలెల్ల ! నేకుఱఁదొడఁగెన్
కూటికికాకులుజేరెను, లేటివరపుపోతరాజు ♦ లేడా ! లేడా ? 4426
క. నాఁటిరఘురామునమ్మఁడు, పాటిగసంజీవిచేత ♦ బ్రదికెనరీతిన్
గాటికిఁబోనీకేటికి, లేటివరపుపోతరాజ ♦ లెమ్మా రమ్మా.
క. సాధువపెదతిమ్మమహీ,పాలుండివి వచ్చె నిటకుఁ ♦ బద్యముచార్యున్
గేలను లే దా కొక్కటి,తాలమ మిత్తునియకొచ్చు ♦ ధరణీ బ్రహ్మూహా.
ఆ. కూరపాటివేంక ♦ కుక్కలుదినుకంక, లేనిపోనిశంక♦మానుమింక
ముఖముఁజూడఁగుంక ♦ ముండవనెడుశంక, నాకుఁదోచెఁజంక♦నాకుమింక.
సీ. ఊరుబేరులేని ♦ యుత్తరంబుల నుత్త,ములపేరబ్రాహ్మణుడు♦ఖలగుణుండు
కనికరంబునసదా ♦ తనమేలె కోరుస,జ్జనుల దూషించుము♦జ్జనవరుండు
అన్నవస్త్రము లిడి ♦ తన్నుఁబెంచినవారి, కపకృతిఁ జింతించు ♦ నధమమతముఁడు
అనువుకాండ్రసుమాపు♦నాలోచనంబున, నిరతంబు జరియించు ♦ దురితశీలుఁ

గీ. డొక్కపెట్లెండ్రగొట్టెము♦ మొక్కలీడు,తమ్మలకుఁ గీడొనర్పంగఁ♦దలఁచువాఁడు
తిన్నయింటను వాసాల♦నెన్న ఘనుఁడు, కలఁడు మాహట్టణంబున♦ఖలుడొకండు.

గీ. న్యాయముడిసున్న గౌరవం♦బసలె సున్న, వితరణముసున్న సద్విద్య♦సెద్దసున్న
సుకృతైగరణ్యములు భుతీయయిన♦సున్న వీని,కాయు పెంతలుసున్న గా♦కధిక మగునె.

క. పొట్టుపో నొక కడి యన్నము, గట్టఁగ నొక బట్టయైన♦ గవఁజాలకఁ దా
సెట్టిక్షుఁధ్వంసకుఁ డిల,గిట్టును కొన్నాళ్లలోనఁ♦ గ్రిమిభక్షకుఁడై.

క. ఆరింటిలోన "తా" యిడి, వారక పద్యంబుఁజెప్పి♦ పాపాత్ముని యీ
క్రూరుని గాఁటికిఁ బంపెద, ధారుణిఁ బ్రజ లెల్లఁ గడు ముదంబునుఁజెందన్.

చ. ఒకనికవిత్వ ముం దెనయు♦ నొప్పులు తప్పులు నొకవిత్వముం
దొకనికిఁ దప్పుపట్టఁ జని♦యుండడు కాదని తప్పు పట్టినన్
మొక మటు కింతుగాఁ దివిచి♦ ముక్కలు వోవ నినుంపకత్తితో
సిక మెదలంటఁ గోయుదును♦ జెప్పునఁ గొట్టుదు మోము దన్నుచున్.

సీ. కాఁగిటఁగదియుచోఁ♦ గాయపరిభాజిత, శిఖపగాదిది ముల్లోక♦కంపగాని
కావివక్కతమోవి♦ గబుసుపేళల లత, కూనగాజిది యేపి♦కూనగాని
స్తనసఖ్యతములు♦ సల్లుపేళల, గల్వ,కంటిగాదిది యొల్లు♦బంటిగాని
ఘనసమాగాసుఖక్రీఁ♦ గలయు వేళల పెల,యాలుగాదిది యొజ్జ♦తేలుగాని

గీ. దినితోడమ.....గూడు...రోత,కుంచుగానిమహారసి♦కుండు గాఁడ
టంచు విఖ్యాతిఁగాంచె నీ♦యతికమిశుల, రసికజనులార సద్గుణా♦రాధ్యులార.

సీ. రాజనందనరాజ♦ రాజాత్మజులుసాటి, తలఁపనన్న యవేమ♦ధరణిపతికి 4438
రాజనందనరాజ♦ రాజాత్మజులుసాటి, తలఁపనన్న యవేమ♦ధరణిపతికి
రాజనందనరాజ♦ రాజాత్మజులుసాటి, తలఁపనన్న యవేమ♦ధరణిపతికి
రాజనందనరాజ♦ రాజాత్మజులుసాటి, తలఁపనన్న యవేమ♦ధరణిపతికి

గీ. భావభవభోగసత్కళా♦భావములను,భావభవభోగసత్కళా♦భావములను
భావభవభోగసత్కళా♦భావములను,భావభవభోగసత్కళా♦భావములను.

పీ. మేకతోకతోక♦తోకమేకతోకమేక,మేకతోకతోక♦తోకమేకతోకమేక
మేకతోకతోక♦తోకమేకతోకమేక,మేకతోకతోక♦తోకమేకతోకమేక
మేకతోకతోక♦తోకమేకతోకమేక,మేకతోకతోక♦తోకమేకతోకమేక
మేకతోకతోక♦తోకమేకతోకమేక,మేకతోకతోక♦తోకమేకతోకమేక
మేకతోకతోక♦తోకమేకతోకమేక,మేకతోకతోక♦తోకమేకతోకమేక

—♦ మాణిక్యము—గుణవంతుఁడు ♦—

గీ. ఘనచుణీ నీకు సద్గుణ♦గౌరవముల, నంఘుఁడగువాఁడు నిరసింప♦నంతమాత్రఁ
బ్రాజ్ఞులగువారిచే మెప్పు♦బడయకుండె, ఫారుణీంద్రులు శిరములఁ♦దాల్పకుండె?

—♦ గుడ్డికొంగ—కుకవి ♦—

గీ. రమ్యతరమూర్తులగుసర్వ♦రత్నములను, డంబు మీఱెడు రత్నాక♦రంబులోన
నత్తగుల్లల నేరునీ♦చిత్తమునను, గోరె జేయుండు నిను గుడ్డి♦కొక్కరాయ.

—♦ కాగితపుబుట్ట—దుర్మార్గగామి ♦—

గీ. సత్పథము నొంది తిన్నగాఁ ♦ జనెడు నీకు, వక్రగతియును జంచల♦త్వంబు నిపుడు
గలుఁగఁజేయుట కేతట్టు♦గాలి వచ్చె, ధ్రితుల కపకీర్తి వుట్ట కా♦గితపుబుట్ట.

—♦ తోఁకబుట్ట—లంచముగొను కూటసాక్షి ♦—

గీ. పచ్చవగునుంచిమామిడి♦పండ్లుదెచ్చి, కడుపునిండింతురనియెంతు ♦ గౌరవముఁగఁ
బిదప నీనోట గడ్డిని ♦ బెట్టుచుందు?, నీకు సిగ్గింత లేదయే ♦ తోఁకబుట్ట.

—♦ గాలిపడగ—ధనగర్వముగలవాఁడు ♦—

గీ. ఘనమహోన్నతపదవిని ♦గంటి నమచు, నెగిరిపడుచుంటి వయ్యయో ♦ బిగువుఁజూపి
కలితసద్గుణభంగంబు♦గలుగునపుడ, కాంచెద వధోగతి వడిగ ♦ గాలిపడగ.

—♦ చెప్పులజోడు—స్నేహముగొను పరోపకారి ♦—

ఉ. భీతిగ ముండ్లతో వెలయు ♦ బాటలఁ బాదము లంటి దంట్నవై
రాతిరియిన్ బవల్ జనుల ♦ రక్షణఁ జేసెదు మేరమీఱి బల్
పాతకవృత్తి వైకొనెదు♦వారల గర్వ మణంతు మేల్ బళీ
భూతలమందు స్నేహమును♦బొంది చరింతువు పాదరక్షకా.

—♦ అగ్గిపుల్ల—మంచిపరోపకారి ♦—

చ. అలపరదేశముల్ దిరుగు♦నండలు నిన్ దరిఁజేర్చు కొందుఁ చు
ట్టలు గొని కాల్చువారలు చ♦టాలున నిన్ గ్రహియించికొందుఁ పి
ల్లలుగల తల్లి లెల్ల నిను ♦ లక్ష్య మొనర్తు పరోపకారివై ♦
విలయము నీవు జెందుచునె ♦ వెల్గొనరించెద వగ్ని కాండమా.

—♦ చెలిగాంతీగె—చేసవార్తలు తెలుపువాఁడు ♦—

చ. మతిసుతివై విదేశగుల♦మాటలు వీరికి వీరివార్త లం
(చితగతి వారికిన్ మితిగ ♦ శీఘ్రముగాఁ జెవినించి డెందమా

యతహేత మొందఁజేసె దహ♦హా మహిమోన్నతి గాంచు నీదు సం
గతి శ్రుతిసమ్మతంబగు జ♦గంబున లోహలతామతల్లికా.

—♦ పలుక్కా—నిరతానందకారి ♦—

మ. జల మనలంబునుం బొగయుఁ ♦ జాల సువాసనలీను గాలియుం
గలిగి ధ్వనిం జెలఁగి కడు♦గర్జిలుటన్ ఘనసామ్య మొందియుం
గలితవిచిత్రలీలఁ గల♦కాలము మోదరసం బొసంగెడా
వలనుగ నీదు సేవ గొను♦వారికి వారక ధూమవాటికా.

గీ. పక్షివర్యుండు పరగుఁ బం♦చాక్షరముల, వాని తల దీయ ద్రుద్ర జే♦వత జనించు
దానితలదీయఁ డక్కొడ♦జానుమీఱు, దానితలదీసిచూడఁగా ♦ దనరు నృపతి.

(క, పో, త, రాజు.)

గీ. చనినవెనుకను రాకుండు♦జంట లేవియొ, వచ్చిననుపోవకుండు వ్య♦వస్థ లేవియొ
మరల వచ్చుఁ బోవునా♦మహిమ లేవియొ, తెలియఁ జెప్పుము తేటగ♦ దెలియభువిని.

(కీర్తి, అపకీర్తి, పుణ్యము, పాపము, కలిమి, లేమి.)

గీ. ఇంట నుండును నెప్పుడు♦నెవ్వి యేవియొ, వెంట నుండును నెవ్వియో♦వేఱుగాక
తప్పకను జెప్పవలయును ♦ తత్క్షణంబ, వినులమతులార విజ్ఞా♦విబుధులార.

(కలిమి, లేమి, పుణ్యము, పాపము.)

క. భావయు మఱఁదింగని యీ♦యావులలో నొకటితెమ్మి ♦ యనఁగా నపుడే
యావని యడిగినవాక్యము, గావలయున్ భా♦షతైదు♦గా నొకపదమున్.

ఏ	రమ్మి	మహారాష్ట్రభాషలో
ఆవు	రమ్మి	సురకభాషలో
రా	రమ్మి	తెనుఁగుభాషలో
బా	రమ్మి	కన్నడభాషలో
వా	రమ్మి	అరవభాషలో

(ఏఆవురాబావా.)

అ. మామిడేల పూచు♦నుండు వేసంగిని, బాలుఁ డేలఁ బోయెఁ ♦ బసులవెంట
వకనికేంద నొకరు ♦ వంగినపనియేమి, మూటి కొకక్రమాట ♦ ముద్దుకృష్ణ.

(కాయచే)

క. వృక్షము మూఁ డక్షరములు, తక్షణమున మధ్య గురువు ♦ తగ్గించినచో
నక్షయము వర్తమానము, నీక్షించును దీనిఁజేరు ♦ నెద్దియొ చెపుమా. (నేరేడు)

ఆ. మూఁడుతలలముసలి, మూతిపండ్లును లేవు, లేవఁ బట్టుకొనిన • లేవ లేదు
కాలవళముచేత • గజ్జలు భక్షించు, దీని భావ మేమి • తిరుమలేశ.

(ప్రాయ్య)

క. ఉడికియు నుడకని దొక్కటి, వడి నుడికిన దొకటి యచ్చ • పచ్చిదొకటియున్
గడు నమల నంద మౌనది, వడి దీనిని జెప్పవలయు • వరసరసు లిలన్.

క. శిల వృక్షులతలఁ బుట్టిన, మెలియలు మువ్వురను గూడి • చిడిముడిపడుచున్
తలవాకిట రమియింతురు, సలలితముగ దీని నెఱుఁగు • సరసులు గలరే.

(తాంబూలము)

మ. కదళిం దోఁచె సనాళపద్మ మట రా • కాచంద్రుఁడుం బండె నం
దొదవెం గోకపదంబు దావఁ బొడమెన్ • భోగ్యత్వళించాత్మజా
నది యవ్యాహిని మేను వెక్కి ఱవాం • తర్వారియై పాఱఁగా
నది యేఁ జూడ మహాత్మ యౌ పిఱియవయ • స్యా ! జాతి గూరె న్మదిన్.

మ. పారుగూరన్ విభుఁ డుండి వేడ్క లలరం • బుత్తెంచు నాభూషణో
త్కరముల్ నెచ్చెలి తెచ్చియిచ్చుటయుఁ గాం • తారత్న మీక్షించి యు
బ్బర మందెన్ గొనియాడెఁ దిట్టె వగచెన్ • భోఁ(బోఁ)చె దీవించె నా
భరణంబుల్ వివరింపుఁడీ సుకవు లీ • భావోదయస్థానముల్.

మ. రమణుం డున్న యెడాటకున్ సఖియ చే • రంజిల్లు పుష్పాళి స
ద్విమలంబైన పసిండి పెట్టె నిడి వి • స్తీర్ణంబుగా దానిపైఁ
గ్రమ మొప్పన్ ఫణి చండికాధవు జగ • త్ప్రాణోద్భవున్, సంపఁగిన్,
సుమబాణాంగి లిఖించి పంపె మదిలోఁ • జోద్యంబు పుట్టింపఁగాన్.

ఉ. నూతనకేళిబాలిక మ • నోరథలీలలఁ గేళి సల్పఁగా
నాతల మోముఁ జేర్చి విభుఁ • డన్యవిచారముఁ జేయుచుండఁగా
నీతరభాక్షి నవ్వి సగ • మైనిన సింహపుఁబిల్ల నేమఁగున్
నాతిలిఖించి చూపె నిజ • నాయకుఁ డాచెలి మెచ్చె నంతటన్.

ఉ. శూతిజలంబులోనఁ బది • నూఱుశిరంబులు రొద్దు మేయఁగా
నాతిపయోధరంబుతుద • న్నల్లన వెన్నెల గాయుచుండఁగాఁ
గోతికి పిల్లికూనకును • ఘోరపుయుద్ధము గూడుచుండఁగా
నేతపుకొమ్మమోద నొక • యేనుఁగు సింహము వేఁట లాడఁగన్. 4672

చ. సచురతిసేయువేళ బతి ♦ సంభ్రమ మంతయుఁ జూచి సిగ్గుచం
గుముప మనంబులోని తనఁకోర్కి బయల్పడఁ దెల్ప లేకఁ దా
గమలదళంబులో నిడినఁకస్తురిచే లిఖియించి చూవి నా
రమణి కుచంబుమీఁద నొక ♦ ఱింపము, కత్తిని, రాజహంసికన్.

—♦ హిందుస్తానీ సంస్కృతం తెనుఁగుపద్యశ్లోకములు ♦—

తుమారాజవానుల్ హమారేగ్రహారే, కదాపీహదంగాసజాసేయకుండన్
హుకుండీయతానోహ కాంచాపిదద్యా, ల్భోదాతేముడేస్తాత్నదాజంగలీకా.
పలం లేదు బిల్కా ల్కలంబండ్ హాల్ సాల్, అలామోదుగాకుల్ క్వచిత్తేకుమాకుల్
అవుర్ కోయకొంపల్ మరీమాలకొంపల్, హయేముళ్లకంపల్ హమారేగ్రిహారే.

శా. అంతా తిర్మలయాత్రకంచు జనడం ♦ యాళ్వారుకోనేటిలో
నెంతో వేడుక మంగలిన్ బిలువడం ♦ నెత్తంత దిగ్గొగడ్డం
అంతం బోడగవేగనచ్చటికిజి♦య్యంగారు వేంచేయడం
పంతంబొప్ప భుజాలు గాల్చి చనడం ♦ బాగాయె సన్మంగళం.

శా. అప్పంభొట్లుదయానమేలుకొనడం ♦ యందర్ని తాఁబిల్వడం
పప్పన్నానికి బోదమంచు జనడం ♦ పల్లోసులూరుండడం
తిప్పల్ సందున దొంగలడ్డపడడం ♦ దిట్టంగ జోడించడం
చెప్పుల్ గుడ్డలు చెంబు వో కెలివడం ♦ చీవాట్లు సన్మంగళం.

సమస్యలు

సమస్య:—ఎలుకలు తమ కలుగులోని కేనుఁగు నీడ్చెన్.

క. ఇలలో నిద్దఱురాజులు, మలయుచుఁ జతురంగమాడి ♦ మాపటివేళం
బలమెత్తచుఱచిపోయిన, నెలుకలు తమకలుగులోని ♦ కేనుఁగు నీడ్చెన్.

సమస్య:—కుంజరయూథంబు దోమ కుత్తుక జొచ్చెన్.

క. గంజాయి తాగ్రిగి తురకల, సంజాతులఁగూడి కల్లు♦ చవిగొన్నా వా
లంజలకొడకా! యొక్కఁడి, కుంజరయూథంబుదోమ♦ కుత్తుకజొచ్చెన్.

క. రంజనచెడి పాండవు లరి,భంజనులై విరటుఁగొల్వఁ ♦ బాల్పడిరకటా
సంజయ! విధి నేమందును,-కుంజరయూథంబుదోమ♦ కుత్తుకజొచ్చెన్.

సమస్య:—కాకికి శునకంబు కెల్ల కాటుకఁ దీర్చెన్.

క. షాకటవికారయగునొక, కోకస్తనితిలకమిడియెఁ ♦ గుంకుమతోడన్
భీకరతరముఖమున నొక,కాకికిశునకంబు కెల్ల♦ కాటుకఁదీర్చెన్.

సమస్యః—కప్పకు సంపెంగనూనె కావలె వేగన్.

క. ఇప్పుగమేలెడుపార్థివు, డిప్పుడు నీతావు కనిచెనిదిగో వర్ష్యా
తెప్పునసంగడితలుపులు, కప్పకు సంపెంగనూనె కావలె వేగన్.

సమస్యా:—వైదికునిచేతి విడె మాయె వనిత బ్రదుకు.

గీ. పడుచుఁదనమునఁ బెనిమిటిపరులఁ గూడి, వారకాంతలతోఁ గూడిచేరకున్న
ముచ్చటులచేతలలితాంగి ♦ మూర్ఛఁజెందె, వైదికునిచేతివిడె మాయెవనిత బ్రదుకు.

సమస్యా:—సరసము లాడుచుండునది చక్కని వీరపతివ్రతేకదా.

చ. పురుషుని నిద్రపుచ్చి సరిప్రొద్దులేచి గృహంబువెల్వడం
బరుగునఁబోయి పాడుగుడిసంచలలో విటకానితోడుతన్
స్థిరమతిలేకఁగూడి యతిశిష్యుని యింటికివచ్చి భర్తతో
సరసములాడుచుండునది ♦ చక్కనివీరపతివ్రతేకదా.

సమస్యా:—ఇంకన్ గస్తురిబొట్టు పెట్టకుము తన్వీ ఫాలభాగంబునన్.

శా. పంకేజానన నేటిరేయివినుమా ♦ ప్రాచీనభాగంబునం
శంకాతంకములేక షోడశకళా♦సంపూర్ణుఁడో చందురిం
బొంకంబొర్చెదనంచు రాహువెలమిన్ ♦ బొంచుండియున్నాఁడు నీ
వింకన్ గస్తురిబొట్టుపెట్టకుముతన్వీ! ఫాలభాగంబునన్.

సమస్యా:—గాడిద యేడిచేఁగదన్న ఘనసంపన్నా.

క. ఆడినమాటకుఁదప్పిన, గాడిదకొడుకంచుఁ దిట్టఁగా విని యయ్యో
వీఁడా నాకొకకొడుకని, గాడిద యేడిచేఁగదన్న ♦ ఘనసంపన్నా.

సమస్యా:—చెలువుగ రామలక్ష్మణులు సీతకుఁదమ్ములు శంభుఁడన్నయున్.

చ. అలర గణింపఁ బంక్తిరథుఁనాత్మజు లెవ్వరు? మైథిలుండు నే
లలనకుఁ దండ్రి మన్మథుని♦లావు శరంబులు నేవి, యంబికా
చెలువుని నామ మెద్ది మఱి♦సీరికి శౌరియు నేమి కావలెన్
జెలువుగ రామలక్ష్మణులు ♦ సీతకు దమ్ములు శంభుఁడన్నయున్.

సమస్యా:—కుందేటిని కోడిపిల్ల గుటుకున మింగెన్.

క. చందనగంధులు మువ్వురు, మందారపుఁదోఁటలోన ♦ మాపటియపుడం
దందంద పూలు గోయా, కుందేటిని కోడిపిల్ల ♦ గుటుకున మింగెన్.

సమస్యా:—నిప్పున నొక చేరడంత నెత్తురు గారెన్.

క. కుప్పించి వెలుఁగుచూఁకిన, గొప్పగు ములు నాటె వాకు ♦ కోమలి వేగన్
ఉప్పొంగొనిరావె కాతము, నిప్పున నొక చేరడంత ♦ నెత్తురు గారెన్.

సమస్య:—ఉత్తరమున భానుబింబ ముదయం బయ్యెన్.

క. అత్తుగఁ దూపుపు పడకురఁ, జిత్తపువు లిఖించి నిదురఁ♦జెంపితి నాథా
చిత్తరువు వ్రాయఁ బోవలె, నుత్తగమున భానుబింబ ♦ ముదయం బయ్యెన్.

సమస్య:—గుండ్రాతికి కాళ్లు వచ్చి గునగున నడచెన్.

క. ఉండ్రాని యడవిలోపల, గుండ్రాయై యున్న యట్టి ♦ కోమలివైఁ గో
దండ్రాము పదము సోఁకిన, గుండ్రాతికి కాళ్లు వచ్చి ♦ గునగున నడచెన్.

సమస్య:—కమ్మలు మోకాళ్లు దాకి ఘలుఘల్లు మనెన్.

క. కొమ్మను మదనుం డపుడు జ,వమ్మున నీలోత్పలముల ♦ వడి నేయంగా
సొమ్మసిలి మోము వంచిన, కమ్మలు మోకాళ్లు దాఁకి ♦ ఘలుఘల్లు మనెన్.

సమస్య:—చట్రాతిని నార దీయ చయ్యన వచ్చున్.

క. ఛత్రారయుక్తి చెప్పెద, పట్రా యిది తాటిమట్ట ♦ పదిలముతోడన్
గొట్రా నీభుజశక్తిని, చట్రాతిని నార దీయు ♦ చయ్యన వచ్చున్.

సమస్య:—భల్లూకముకడుపులోన భామఁడు గ్రుంకెన్.

క. అల్లంతపాఱ్దిద్రుకాడను, విల్లంబుక వేటకాడు ♦ వేయఁ దొడంగన్
జిల్లంపకోలచిక్కను, భల్లూకముకడుపులోన ♦ భానుఁడు గ్రుంకెన్.

సమస్య:—చుక్కలలో నొక్క నక్క సుడివడఁ దిరిగెన్.

క. చక్కఁగ గోవర్ధనగిరి, చక్కజముగఁ గృష్ణుఁ డెత్త ♦ నాఁపులకొఱకుం
గ్రిక్కున గిరి మిన్నందినఁ, జుక్కలలో నొక్క నక్క ♦ సుడివడఁ దిరిగెన్.

సమస్య:—చందురులో నిట్టి నేలచంగలి మేసెన్.

క. కందర్పహరుఁడు నరుఁడును, బందికినై పోరిపోరి ♦ పరిపరిగతులన్
గ్రిందైన హరునిజూటపు, జందురులో నిట్టి నేల♦చంగలి మేసెన్.

సమస్య:—కప్పను జూడంగఁ బాము గడగడ వణఁకెన్.

క. కుప్పకు గావలి గాయఁగఁ, జెప్పులు గట్టియును బూని ♦ శిక్షాయుతోడన్
జప్పునఁజేయుచుఁ జను వెం,కప్పరు జూడంగఁ బాము ♦ గడగడ వణఁకెన్.

సమస్య:—విపరీతపు పులుసుకూర విస్తరి క్రిందెన్.

క. అపహాపపులేతాకుల, విపరీతపుబ్రాహ్మణుండు ♦ విస్తరి గుట్టెం
జపలాక్షి వండిపెట్టెను, విపరీతపు పులుసుకూర ♦ విస్తరిక్రిందెన్.

సమస్య:—చూతుమె లవుడా యటంచు సుందరి పలికెన్.

క. ఖ్యాతిగల రామచంద్రుఁడు, చేతోమోదంబుతోడఁ ♦ జెలఁగుచు నెంతేఁ
ప్రీతిగ నిటుఁ జనుదెంచిన, జూతుమె లవుడా యటంచు ♦ సుందరిపలికెన్.

NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No. 533

సమస్య:—నిను నిను నిన్ను నిన్ను మటి నిన్ను ను నిన్ను ను నిన్ను నిన్ను ను

చ. అనిలజ! జాంబవంత! కమలాప్తతనూభవ! వాయుపుత్ర! యో
పవన! సుషేణ! నీల! నల భానుకులుండగు రాఘవేంద్రుఁ డ
ద్దనుజపురంబు వే గెలువ ♦ దైత్యులఁ జంపఁగ వేఁగ రమ్మనెన్
నిను నిను నిన్ను నిన్ను మటి♦నిన్ను ను నిన్ను ను నిన్ను నిన్ను ను.

చ. అవఘసురాపగాతనయ ♦ యర్కతనూజ! విచిత్రవీర్యవం
దన! గురుపుత్ర! ద్రోణ! కృప♦నాగపురీశ్వర! దుస్సనేన! ర
మ్మనుమని రాజనూయము య♦మాత్మజుఁ డిప్పుడు చేయఁ బూని తా
నిను నిను నిన్ను నిన్ను మటి♦నిన్ను ను నిన్ను ను నిన్ను నిన్ను ను. 46600

చ. అనఘసురేశ! వాయుసఖ ♦ యర్యమనందన! రాకుసేంద్ర! యో
వనిధినాథ! గంధవహ ♦ వైశ్రవణా! నిటలాక్ష! తాను ర
మ్మనుమని చెప్పె మాధవుఁడు ♦ మాయని పెండ్లికి మిమ్ము నందఱిన్
నిను నిను నిన్ను నిన్ను మటి ♦ నిన్ను ను నిన్ను ను నిన్ను నిన్ను ను.

సమస్య:—విధవాగమనంబు మిగుల వేడుక సేసెన్.

క. అధికారిదర్శనేచ్ఛా, గ్రథితుఁడనై సుశకునంబుఁ ♦ గాంక్షించఁగ నా
కధికఫలప్రద యగుచును, విధవాగమనంబు మిగుల♦ వేడుక సేసెన్.

సమస్య:—కన్నకుమారుండు మగఁడు గాఁగ వరించెన్.

క. అన్నన్న రాధ సొగసున, కెన్నికయగు మగఁడులేమి ♦ హేలాగతిచే
నన్నయగు నందగోపుఁడు, కన్నకుమారుండు మగఁడు♦ గాఁగ వరించెన్.

సమస్య:—రతిరాజగృహంబుమోఁద రవి యుదయించెన్.

క. అతివల మొగ మెఱుఁగక యీ, గతి నతి రతి వాంఛ దగిలి ♦ గష్టసుఖములన్
మతిఁ దలఁపవు లే లెమ్మిక, రతిరాజ గృహంబుమోఁద ♦రవి యుదయించెన్.

సమస్య:—భీమాకుచమండలంబుభస్మంబాయెన్.

క. కామాతురుఁడై జంగము, పేమంబున భూతి వలఁది ♦ ప్రియ మలరంగా
గామించి కౌఁగిలించిన, భీమాకుచమండలంబు ♦ భస్మం బాయెన్.

సమస్య:—ఆణిముత్యంబు మీసమం దమరియుండె.

గీ. చంద్రశేఖరుఁ డొకనాఁడు ♦ శైలపుత్రి, యధరబింబముఁ జుంబించు♦నవసరమున
గిరిజ నాసాగ్రమందున♦ మెఱయుచున్న, యాణిముత్యంబు మీసమం♦దమరియుండె.

సమస్య:—కన్నులలోఁ జన్ను లమరెఁ గాంతామణికిన్.

క. చిన్నివి ఝుషకంబులొని, చెన్నలరఁగ బేస్తవారి♦చిన్నది రాఁగాఁ
బన్నగటోమ్మునఁగల వల,కన్నులలోఁ జన్ను లమరెఁ ♦ గాంతామణికిన్.

సమస్య:—కన్నెటీకము చెడక మున్నె గర్భం బాయెన్.

క. చిన్నది పన్నెం డేండ్లసి, యెన్నఁడు రతికేళిసుఖము ♦ నెఱుఁగక మునుఁ జే
వెన్నున తామర పుట్టెను, కన్నెటీకము చెడక మున్నె ♦ గర్భం బాయెన్.

సమస్య:—కామినికుచమధ్యమందు గరుడుం డాడెన్.

క. చేమంతిచెట్టుక్రిందను, భామామణి నిదుర బోవఁ ♦ బయ్యెదజాఱిన్
రోమావళి పామో యని, కామినికుచమధ్యమందు ♦ గరుడుం డాడెన్.

సమస్య:—గుట్టానికి రెండు కాళ్లు కోడికివలెనే.

క. మట్టాకుఁ బాన్పుగాఁ గొని, బొట్టిను బ్రహ్మాండపంక్తిఁ♦బూనిన ముద్దుం
గుట్టిఁడ విను వన్నెల గుహు, గుట్టానికి రెండుకాళ్లు ♦ కోడికివలెనే.

సమస్య:—భార్య లిద్దఱు శ్రీరామభద్రునకును.

గీ. రావణుని సంహరించియు ♦ రాజ్యమునకు, నంగనను గూడి యభిషిక్తుఁ♦డైవెలుంగ
హార తిచ్చిరి ప్రేమతో ♦ హరునిముద్దు,భార్య లిద్దఱు శ్రీరామ♦భద్రునకును.

సమస్య:—గుత్తపుతాపుతారవికకుట్టు పటుక్కున వీడె నింతికిన్.

ఉ. అత్తటిఁ జిత్తజుండు విర♦హాంగనలం గనలింప నిట్టువి
ల్లెత్తి ధనుర్గుణంబు మెఱి♦యించి నిశాతవినూతనప్రసూ
నోత్తమబాణపంక్తిఁ గుచ♦యుగ్మ మదాఁటునదాఁక నేసినన్
గుత్తపుతాపుతారవిక♦కుట్టు పటుక్కున వీడెనింతికిన్.

సమస్య:—మార్తాండుం డపరాద్రిఁ గ్రుంకె నదిగో మధ్యాహ్న కాలంబునన్.

శా. కీర్తింపందగు రామసాయక మహా♦గ్ని జ్వాల శుంభ న్నిశా
వర్తినారిణుఁ గాంచి నారదుఁడు దే♦వాధ్యక్షుతోఁ బల్కెఁ♦దన
ట్లార్తిం జెందమిముం జయించెఁగద ము♦న్నత్యగ్రుఁడై దైత్యరా
జార్మార్తాండుం? డపరాద్రిఁగ్రుంకె నదిగో ♦ మధ్యాహ్న కాలంబునన్. 4612

సమస్య:—అక్కా రమ్మనుచు మగఁడు నాలిం బిలిచెన్.

క. రక్కసివలె నేప్రొద్దును, మెక్కుచుఁ దిరిగెదవు కాలి♦మెట్టున నిన్నుం
గుక్కక మానను దసినీ, యక్కా రమ్మనుచు మగఁడు ♦ నాలిం బిలిచెన్. 4613

పూరణ:—రారా తమ్మిడ రార యన్నయనె నా రాజాస్య పారిజేశ్వరున్

ఉ. గారాబల్లుఁడు సర్జుఁడు శ్వశురా♦గారంబునందుండఁగా
నీరేజాస్య సుభద్రి వచ్చి యతనిఁ♦స్వీకించి పెన్నిగ్గడన్
బోరిఁజొచ్చెను సత్యవట్టుకొనియిం♦పారంగ నయ్యర్జునున్
రారా తమ్మిడ రార యన్న యనె నా♦రాజాస్య పారిజేశ్వరున్. 4614

సమస్య:—తోఁచు నడంగు వెండియును దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్

ఉ. తోఁచక పట్టితెమ్మనుచుఁ ♦ దొయ్యలి వేఁడిన వెంటి నంటి చేఁ
జూచుచు మెల్లమెల్లఁగను ♦ జూడల జూడల నాశ లాశలన్
వీఁచుక వచ్చు రామగఘు♦నాయకు ముంబఱి మాయలేడి తాఁ
దోఁచు నడంగు వెండియును ♦ దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్.

ఉ. పీఁచమడంచి రాఘవ క♦పిపరివారాదులు వాల్మగంటిమ
న్నేఁచఁగఁ మిన్న మన్న దిశ♦లెచ్చటి వచ్చటఁ గాలఁగా రవిన్
గాఁచు శరాగ్నికీలల జ♦గంబులు ఘూర్ణిల నిందరిజిత్తుతాఁ
దోఁచు నడంగు వెండియును ♦ దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్.

ఉ. పూఁచినమాటపట్లఁ దల♦పోయఁగలేక మనోభవుండు త్రే
తేఁచ గణాలు వాలుఁగన♦రెప్పలనార్పక చూడఁగామనం
బాఁచఁగలేనియట్టితిరిపు♦రారిపురఃస్థలి శౌరి నారిదై
తోఁచు నడంగు వెండియును♦దోఁచు నడంగు మెఱుంగుచాడ్పునన్.

పూరణ:—కుటిలాలక యెడమకన్ను కుడికన్నాయెన్

క. నిటలమున నీవు దాల్చిన, పటుతరకస్తూరిరేఖ ♦ బహుగతి రతిచే
నటునిటు జూచిన చెమటకుఁ, గుటిలాలక! యెడమకన్ను♦కుడికన్నాయెన్.

పూరణ:—ప్రాఁతరలో నూర్యుఁ డుదయ పర్వత మెక్కెన్

క. ఈతతిఁ గాపులఁ బిలువుఁడి, రాతిరిప్రొద్దెల్ల జాత♦రాయెను ధాన్యం
బాతురముగఁ బోయింతము, ప్రాతరలో నూర్యుఁ డుదయ♦పర్వత మెక్కెన్.

పూరణ:—బడబానలపంక్తి మ్రోఁదఁ బచ్చిక మొలిచెన్

క. పడఁతిరొ నవమేఘుంబులు, విడిఁబడి జడిముసురుఁబట్టి ♦ విలయపువానల్
గడుఁగొట్టి కురియఁ గోడలు, బడబానలపంక్తి మ్రోఁదఁ♦బచ్చిక మొలిచెన్. 4620

సమస్య:—వర్షాకాలము వచ్చె గ్రీష్మ్రమువలెన్ వైశాఖమాసంబునన్.

శా. హర్షం బెట్లగు? కృష్ణదేవుఁ డిటుక్రై యబ్జాక్షి! రాఁడాయె సా
మర్షాహంక్రతిఁ జంద్రుఁ డేచుతఱి భీ♦మద్వేషసామోగ్రదు
ర్ధర్షక్రూరనిశాతఘాతనవభూ♦తవ్రాతబాణావళీ
వర్షాకాలము వచ్చె గ్రీష్మ్రమువలెన్ ♦ వైశాఖమాసంబునన్.

సమస్య:—వక్త్రింబుల్ పది కన్ను లైదు కరముల్ వర్ణింపఁగా వే యగున్.

శా. ఈక్తాత్రైప్రాసము కష్టమౌనను చు మీ♦రింతేసివా రాడఁగా
వాక్తాత్రైసంబది సత్కవీశ్వరులత్రో♦వల్ గావు నేఁ జెప్పెదన్
దిక్తాత్రైరాతికిఁ బాగ్వతీశ్వరులకుం ♦ దిగ్మప్రభారాశికిన్
వక్త్రింబుల్ పది కన్ను లైదు కరముల్ ♦ వర్ణింపఁగా వే యగున్.

సమస్య:—రండాగమనగ్రంథుఁ జేయ రమ్యంబ యగున్.

క. కుండినపురమున రుక్మిణి, చండికకుం బూజ సలుపఁ♦సమయంబున కా
యండజవాహను దోడ్కొని, రం డాగమనంబుఁ జేయ ♦ రమ్యంబ యగున్.

సమస్య:—సుగ్రీవుని యెడమకాలు శునకము గఱచెన్:—

క. అగ్గారపునడివీథిని, నిగ్రహముగ బొమ్మలాట ♦ నేర్పుగ నాడెన్
విగ్రహము లెత్త మఱిచెను, సుగ్రీవుని యెడమకాలు ♦ శునకము గఱచెన్.

సమస్య:—సతిలేనినరుండు మిగుల మన్నన నొందున్:—

క. హిత మాచరించువారికి, హిత మొనరించుచును సుజన♦హితుఁ డగుచును దు
ష్కృత మెప్పుడుఁ జేయనుస,న్మతిలేనినరుండు మిగుల♦మన్నన నొందున్.

సమస్య:—అస్ఖలితబ్రహ్మచారి కార్ముక పుత్రిక్.

క. ఈస్ఖాత్రైప్రాసము చుమ్మ్రత, మస్ఖలనతనీయఁ దగునె ♦ మది సుకవులకున్
నస్ఖలితలై గుహుంగని, రస్ఖలితబ్రహ్మచారి ♦ కార్ముక పుత్రిక్.

సమస్య:—భూమిభాగ నరులకాళ్లు భోజన మయ్యెన్.

క. చీమలకాళ్లేలావున, సామజములకాళ్లుచాల ♦ సన్నం బయ్యెన్
భూమలకాళ్లేమల్కున, భూమిభాగ నరులకాళ్లు ♦ భోజన మయ్యెన్.

సమస్య:—మాసానకు మూఁడుకాళ్లు మానవనాథా.

క. ఏసీమ వెదకి చూచిన, నేసానకు నైన గాళ్లు ♦ యెక్కువ గలవా
మాసాన కెన్ని కాళ్లో, మాసానకు మూఁడు కాళ్లు ♦ మానవనాథా.

సమస్య:—పట్టాకున విడెము సేయ మఁసాయెఁగదే.

క. కొఱ్ఱిన్నము ఘృతసూపము, బఱ్ఱెపెరుగు నూరఁగాయ♦పచ్చడితోనే
జిఱ్ఱున భుజియింపంగా, మట్రాకున విడెము సేయ♦మన సాయెఁగదే.

సమస్య:—కామిగాఁడు మోక్షకామి గాఁడు.

సీ. నిపుణత్వమునరాజ♦నీతియెఱుంగక, నేలనేలెడువాఁడు♦ బేలగాని
సంగీతసాహిత్య♦సాసల నెఱుఁగక, కృతిఁజెప్పువాఁడు దు♦మ్మచ్చుఁడుగాని
కుశలుఁడైయింతులఁ♦గోరికల్ దీర్పని, విషయాతురుఁడు దు♦ర్భటుఁడుగాని
మాధవశ్రీపాద♦మగ్నతఁజెందక, ముక్తిగోరెడువాఁడు♦ భక్తిగాని

ఆ. అతివయాభిమక్తి♦యతులితమగుయుక్తి, యంగనానురక్తి♦ యాచలభక్తి
పరతఁగాంచకున్నఁ♦ బతికాఁడు, కవిగాఁడు, కామిగాఁడు మోక్షి♦కామిగాఁడు

సమస్య:—అందఁటి కంద మే నుటీయు నందటి కిందఁ యంద ఱందఁకే.

ఈ. గొందఱు పార్థుఁటెక్కెఁములు♦ గొందఱు కాలునివాహనంబులుం
గొందఱుభైరవేశ్వరుని♦గజ్జెము లీశ్వరవాహనంబులన్
గొందఱుకృష్ణజన్మమున♦ గూసిసధన్యులు గాన నిందఱిలో
నందఱి కంద మేనుటీయు♦ నందఱి కిందఁ యంద ఱందఁకే.

సమస్య:—కుక్కవో! నక్కవో !ఫణివో! క్రోతివో! పిల్లివో! భూతపిల్లివో?

ఈ. తక్కకరావుసింగవసు♦ధాధిపుఁ డర్థిత కిచ్చుచున్నచో
దిక్కులజేసికర్ణుని ద♦ధీచిని ఖేచర జేయుచూచిను పెం
పెక్కినకామధేనువు శి♦బింద్రుల నెన్నెద వేమి యాచకా
కుక్కవో! నక్కవో! ఫణివో♦ క్రోతివో! పిల్లివో! భూతపిల్లివో.

సమస్య:—గోలకొండ, మూలముండ, పూలదండ, కొత్తకుండ.

గీ. ఓయిభృతరాష్ట్ర నీకొడు♦కుత్తగోల, కొండవిధ మూలముండఁ గృ♦ష్ణుండుగాఁచి
పాండుసూనుల గెల్వించు♦నండ యగుచు, మదరమునఁ బూలదండఁ జే♦కొత్తకుండ.

సమస్య:—గుమ్మ, బుస్స, టెంగు, బొణాఁగు. (మొల్ల)

సీ. అనిలాభిహతి దక్షి♦ణావర్తశంఖంబు, గుంభితంబై కేల♦గుమ్మిరనఁగ
గొడుగయితఱిచుగాఁ♦ బడగలొక్కఁడఁదట్టి,భుజగాధిపతి మీఁద♦బుస్సురనఁగ
చఱిచి నిబ్బరముగాఁ♦బఱి తెంచుఖగరాజు, నెక్కగాడ్పులు మింట♦టెంగురనఁగ
దొంతిబ్రహ్మాండపం♦క్తులుబొజ్జలోనుండి,బెణఁకియొక్కమాఱు♦బొణాఁగురనఁగ

గీ. కూకకనుచూపుమేరకుఁ♦ గోకవిసరి, వెఱుకు వెఱిపకు వెఱివహ♦ వెఱివ కనుచు
నద్దవడి వచ్చి గజరాజు♦నొద్ద వ్రాలె, నార్తరక్షాచణుండు నా♦రాయణుండు.

వ్యవహారపద్ధతి.

క. ఇరువదియేఁడులు దనపొల, మొరుఁడు గుడుచుచునికిఁ దొలిచేయుఁ స్నేనియుఁ దా
దొరలక యుస్నేనియుఁ ద, త్పరిభోగము కుడిచినతని♦పాపైపోవున్. 4655

క. పడియేఁడులు తనధన మొరుఁ, డెదురం గుడువంగఁ జూచి ♦ యొస్నంజైసన్
ఇది నాధన మనఁడేనియుఁ, బదఁపడి తాఁ దొడమనేని ♦ పలహానియగున్.

ఆ. తండ్రితోడఁ బొడఁకు ♦ భగజీశుతోబంటు, పురుషుతోడ భార్య ♦ గురునితోడ
శిష్యుఁ డోటలేక ♦ చెనసి సైఁబడి సభఁ, బాడియూడఁ జనుట♦పాడిగాదు

సీ. తనదండమునప్రేయుఁ ♦ దగదని యొతిఁగియు, న్యాయమున గురుఁ♦డడిచెనేని
తనతాతతప్పులు ♦ తనతండ్రియాయ్యము, నాక్రమింపంగఁ ♦ బూనెనేని
యాలియాభరణంబు♦లన్యాయమునఁ గొని, తులువయ్యె నుగఁ డీక♦తోర్చెనేని
తన్నుఁ గొల్చినదాను♦దాస్యం బెఱుంగక, యొడయుండు కారించు♦చుండెనేని

ఆ. పాడి కరిగి గురుని♦తోడ శిష్యుఁడు తండ్రి.తోడఁ గొడుకు మగని♦తోడ నాలు
స్వామితోడ బంటు ♦ సభఁ జెప్పఁ జనవైన, నందు నిహపరముల♦నిందవచ్చు.

ఆ. నిచ్చనిచ్చవడ్డి ♦ నెలనెలవడ్డియొడఁ, బాటువడ్డి వడ్డి♦వైనివడ్డి
యనఁగ నాల్గుదెఱఁగు♦లయ్యె వానివడ్డిదా, దగవుతోడ నెక్కు♦దరతరంబు.

క. పది పదునొకంటి వడ్డి, న్వాదలక యూనడిమివడ్డి ♦ వలయు నిజమునఁ
గుదిగొన బేహారులకును, బదిపండ్లొం దుచిత మధిక♦పథకాములకున్.

క. తనచేనర్థము వడ్డికిఁ, గొని నతఁడీవచ్చునపుడు ♦ గొన వొల్లక త్రో
చిన మధ్యస్థులచేతను, నునిచిన నటమోద వడ్డి ♦ యుడుగు ధరిత్రిన్.

క. పాన స్త్రీమద్యాతాదుల, నైఁబుణము తల్లిదండ్ర♦లరువరు సుతుడుం
దా నరువఁడు వారిబుణము, మానుగ నా లరువడెందు♦మగనిబుణంబున్.

క. గొల్లఁడు వ్యాధుఁడు రజకుఁడు, కల్లమ్మెడువాఁడు లోను♦గా గొందలు దా
ర్ల్లా లప్పురువందగు, నిల్లునడపుచఁవు దాని♦కిచ్చినకతనన్.

క. సతి తనకొన్నబుణంబును, బతి యిమ్మని నిశ్చితముగఁ ♦ బనిచినబుణమున్
బతి యియ్యకొలుపుబుణమును, వితతఱుగ వచ్చుగాని ♦ వెఱియరువ దిలన్.

క. జనకుఁడు పరజేశమునకుఁ, జనినను జచ్చినను గోగ♦జడుఁడై యున్నన్
దనయులు బుణ మరువందగుఁ, దనయులు లేరేని నరువఁ♦దగు మనుమలకున్.

క. ఎనిమిదియేఁడులశిశువటు, యెనిమిదియేఁడ్లకును బా♦లుఁడెడ యెఱుఁగఁడు గా
బున బాలుఁ డెన్నిశంగుల, జనకునబుణమరువఁజనుదు ♦ చెను నష్టమిఁడున్.

క. జనకుఁడుగొన్నబుణము ఁ,త్తనయుఁడు వడ్డియును మొదలుఁ♦దా నరువఁదగున్
మనుమఁడు మొద లకువం దగు, మనుమలపుత్త్రులకు నరువ♦నుహా లే దెందున్

అ. అన్నదమ్ములైన ♦ నాలుగుగండ్లైనఁ, గొడుకు తండ్రి యైనఁ ♦ గూడియుండి
పొత్తుధనమునందుఁ ♦ బూఁటవాటును నప్పుసొత్స్యమున వహింపఁ♦జనదుజగతి.

క. అనువంగఁ బూఁటపడినతఁ, డరువక తాఁ జచ్చెనేని ♦ నాతనిపుత్త్రిం
డరువఁదగు మొదట తత్సుతుఁ, డరువం బనిలేదు ధర్మ♦మాదసిచూడన్.

గీ. తనపడసినసొమ్మయినను, దనవలసినయట్లు ఫుంచు♦దగుఁ బుత్త్రులకున్
దనతండ్రిపడపుసుతులకు, జనకుఁడు పంచంగవలయు ♦ సరిపాళులుగన్.

గీ. జనకునితోఁ బెండ్లైనను, జననికి బుతుసంభవంబ♦నుసినఁబుత్త్రిల్
మునుకొని తపతమపాళ్లను, జనకునితోఁ బంచుకొంట ♦ సద్ధర్మ మగున్.

క. పలుపురుషయువతులుఁ బుత్త్రులు, పలుపురుఁ గలయతఁడు వేఱు♦వాయుఁ దలఁచినన్
లలనలుఁ బుత్త్రులుఁ దానును, తలగొని మెయిపాలుగొనుట ♦ ధర్మ్యం బెందున్.

క. నాయంతబ్రితుకనేర్తుం, బోయెదనను సుతునిరిత్తఁ♦బుచ్చ కతనికిక్
వేయింటికిఁ బరిపోయెను, దాయముగానిచ్చి పుచ్చఁ♦దగు జనకునకున్

క. ఉత్తనుమగుద్రవ్యంబును, విత్తంబును నర్జునునికి ♦ వింశాంశెంబున్
బొత్తున నిచ్చి సహోదరు, లత్తి సమాంశెంబు గొనుట♦యా ర్హం బెందున్.

క. పెండ్లిచేసిన నిలుచెడిపేదలైన, కూతులకుఁ దల్లిధనమైనఁ♦గొనుట యుచిత
మందఱునునొక్కభంగివా♦రగుదురేనిఁ,దారుమెయిపాలుగొనుటయు♦ధర్మ మెందు

క. జనకునిధనమును బొరయక, కనినధనముఁ జెలిమి వేరె♦కనినధనంబుం
దనయత్తవారుపెట్టిన, ధనముం దనధనమయ్యెడుర్వి♦తత్త్వవిదజ్ఞుల్.

క. జనకుఁడు తనుఁ జదివింపక, జనకునిధనమైనఁ గుడిచి ♦ చదువక తనయం
తనకుడిచి చదివి పడసిన, ధనముం బాలదుగలేదు ♦ దాయాదులకున్.

క. పితృధన మితరులచే నప,హృతమై చెడియుండిపిదప ♦ నెవ్వనిచే సు
స్థితనుగు నది సాధించిన, యతనిధనము సోదరులకు ♦ నతఁడీఁ గలుగున్.

క. నాలుగువర్ణములందును, నోలిని బ్రిపుసకుఁబుట్టి♦యున్నతనూజుల్
నాలుగు మూఁడును రెండును, బోలఁగ నొక్కటియు నగు♦మలుగొనవలయున్.

పీ. పొత్తున జనకుండు ♦ పుత్రుండు నున్నచో,డేర్పడఁ దమలోన ♦ నెవ్వఁడేని
గట్టినచీరలుఁ♦బెట్టినతొడవులు, నెక్కడివాహంబు♦లింటిలోనఁ
బాయనికొలుచును ♦ బానిసలోనుగా, నవరుద్ధమై యున్న♦నంగనలును
మంచంబు పీఠంబు ♦ కంచంబు చాపలు, చెప్పులు గొడుగులు ♦ చేట తెడ్డు

గీ. పాయ కెప్పుడుఁ జెల్లుసం♦పదలవరుసఁ, దొల్లి చెల్లినభంగిని ♦ జెల్లనిచ్చి
పెఱిధనంబులు తమలోన ♦ వేఱు వేఱు, కొక్కభంగినఁ బాల్పొన♦ట్టుత్తమంబు.

క. జనకునిసమ్మ్రతంబులు వాహనములు శత్రుయులును దొడవులతో డిల్లిన నా
తనిశ్రాద్ధంబునఁ గుడిచిన, తనికిం దగుఁ బుచ్చుకొనఁగఁ ♦ వరము సుతులకున్

క. మనుమలు తాతధనము పాల్గొన యోగ్యత గల్గిపంచు♦కొనుచోఁ దమకుం
జనకులు పెక్కండ్రైనను, జనకులయంశములు గొనుట ♦ సద్ధర్మ మిలన్.

క. కొడుకులు వేఱైనఁ దుదిం, గొడుకుదయంబైనఁ దండ్రి ♦ కొనినంశం బా
కొడుకుధనము మును పోసిన, కొడుకులకుం దండ్రిధనము ♦ గొనలే డెందున్.

క. వనిత పతిచేతఁ బడసిన, ధనము తగినవారి కియ్యఁ♦దగు క్షేత్రిము దా
ననుభవము కొనక యొరులకుఁ, దనచనవున నీగి యనుచి♦తం బండ్రు బుధుల్.

క. స్త్రీధనంబు పేరఁ ♦ జెల్లినధన మెల్లఁ,గూఁతుఁ జేరుఁ గూఁతుఁ♦కూఁతుఁ జేరుఁ
గూఁతుఁ గూఁతుకున్నఁ ♦ గొడుకుపాలగుఁ గాని, వేరుపాలివారు ♦ వెదకలేరు.

క. కొడుకులుగలభూదుర్రిలకుం, బొడమినదాసీసుతుండు ♦ పుత్త్రులలోఁ దా
నొడఁబడియాపాల్గొనఁదగుఁ, గొడుకులులేకున్నఁదానె ♦ కొను ధన మెల్లన్.

క. ముందర వేఱై పెదపం, బొందిన సోదరుఁ డొకండ ♦ పుత్రుండైపో
వం దడవవానియర్థముఁ, బొందినవారలకపోవు♦బో దితరులకున్.

ఆ. జను లెఱుంగఁ బాడి ♦ సవతులకొడుకులు, కలసిరేని యొకఁడు ♦ పాలిసెనేని
వానిపాలిధనము ♦ వానిసోదరుఁడును, వానిఁగలసినతఁడు♦ వరుసఁ గొండుర్రి.

క. ఆదటమునవాసిభిన్నోదరులును సోదరులును ♦ కొక్కటియైనన్
పోదరులకు వచ్చును భిన్నోదరులకు రాదు పుత్త్రి ♦ నొడమిభరిత్రిన్.

ఈ. ఆలును దండ్రియిన్ సుతసు♦తాత్మియు సోదరులుం గృహస్థులుం
బోలఁగ సద్గుణుండు తనుఁ ♦ బొందినశిష్యుఁడు పుత్రహీనసా
మ్రాలిని నైకొనంజను మ♦ఱొక్కనికీఁబనిలేదు భూవిభుం
డేలినవాఁడుగానఁ గొమ♦నెవ్వఁడు లేనిధనంబు లిమ్మగన్.

క. గాలిని దెవులున నాప,తొక్కలంబున మేటిరాజ♦కార్యంబున ని
ల్లాలిధనము పతిగొనఁదగుఁ, బోలదు పెఱపట్లయందుఁ ♦ బుచ్చుకొనంగన్.

క. చీకుం బిచ్చుకకుంటును, మూకు శిఖండియును నిక్క♦ముగఁ దమపాళ్లం
జేకొనఁ జాలవు వారిం, జేకొనఁగా వలయు ధనముఁ♦జేకొన్న జనుల్.

క. లనయవిహీనుఁడు చచ్చిన, ధనమొసఁగొనని బుణము నరువఁ♦దగు దాయాదుల్
ధనపుత్రహీనుపిమ్మటఁ, బనిలేదు బుణంబు దీర్పఁ ♦ బత్నీసుతులకున్.

ఆ. ఒకనిపాలములోఁ♦నొకఁడు ధర్మార్థంబు, కొలను బావి నుయ్యి♦గొచ్చుచోట
నడిగి చేయవలయు ♦ నొడయఁడు చెనికి, హాని కల్గునేని ♦ వాఁగఁ దగును.

క. దునియ్యకొన్న కృషికుఁడు, దునకయయ్యున్నె యొకని♦దున్నింపఁ దగున్
దునక దునీకయాఁగిన, గొనఁగుఁ జేనియరిదాని♦గోరునతనిచేన్. 4675

విజ్ఞానేశ్వరము, వ్యవ. ప 46-15.

లోకనీతులు

ఉ. మాటులచేత దేవతలు♦ మన్నన జేసి వరంబు లిచ్చెదర్
మాటులచేత భూపతులు♦ మన్నన జేసి పురంబు లిచ్చెదర్
మాటులచేత గామినులు♦ మన్నన జేసి మనంబు లిచ్చెదర్
మాటలు నేరకున్న నవ♦ మానము న్యూనము మానభంగమున్.

చ. పసువులతోడ నగ్నిహము ♦ బాంధవవర్గముతోడివైరమున్
గులసతితోడ జోరకడు ♦ గూర్మినితోడ సఖిత్వమున్ మహా
బలయుతుతోడ రాపు పగ♦ భామినితోడ రహస్యభాషణల్
తలపగ బ్రాణహానియిది ♦ తథ్యము సుమ్ము వివేకభూషణా.

ఉ. ఇచ్చెదు దాత యొక్కడె య♦ నేకులు నిమ్మనువారు గాన డ
బ్బిచ్చుట కష్ట మేరికిని ♦ నిమ్మనిగోరుట కేమి సూక్ష్మమే
యచ్చుగ నిత్తుఖండమున♦ కంతయు దీపి యటంచు మిక్కిలిన్
హెచ్చుగ బీకుచుం దినగ ♦ నేమనవచ్చును బాధకం బగున్.

చ. దొరతన కెంతయిచ్చినను ♦ దుఃఖము దీరక చాలదంచు దా
బిరబిరవచ్చి చెప్పుకొని ♦ జేలవ మంతయు వెల్లడింపగా
సరసము దప్పి యంత విర♦ సం బుదయింపక మాన డేసుమన్
జెఱుకు నదేపనిన్ నమల♦ిందునె పానక మంతకంతకున్.

ఉ. పద్దెములోభికేలమతి♦ పండికిజాఫుగంధమేల దు
క్కిద్దుకు పంచదారటుకు♦ లేల నపుంసకుఁడైనవానికిన్
ముద్దులగుమ్మయేలనెతి♦ముక్కరయేలవితంతురాలికిన్
గద్దకుస్నానమేమిటికిఁ ♦ గావలె బెమ్మయసింగధీనుఁడీ.

ఉ. పండితులైనవారలు స♦భాస్థలి నుండఁగ నల్వఁ డొక్కఁ డు
ద్దండతఁబీత మెక్కిన బు♦ధప్రకరంబుల కేమిలోటగున్
గొండొకకోఁతి చెట్టుకొన♦ కొమ్మకునెక్కినఁ గ్రిందమత్తవే
దండసహోగ్రసింహములు ♦ దాలిమి నందవె రాజచంద్రమా.

క. పామర్థ్య మున్నవేళల, నేమనుజునకేని నింద♦యెట్లొదవుఁ గుసుం
బామేల్మిచీరఁదాల్చిన, భామ చెఱఁగుమాయుఁగాక ♦ బయలంబడునే.

క. చేతనగువాఁడుకార్యము, కైతగ్గినవంగుఁగాక ♦ యల్వుండఁగునా
యేతముపడిఁదావంగును, బాతాళమునీరుదెచ్చి ♦ బయలన్ జల్లున్. 4663

ఉ. ఇల్లు భుజంగమైనఁ దనయిష్టుఁడు వైరికి మర్మ మిచ్చునన్
గల్లనిజంబు నేర్పఱుపఁగానక భూపతి చంపవచ్చినన్
దల్లి విషంబుఁ బెట్టినను తండ్రి ధనాఢ్యుల కమ్మఁ జూపినన్
వల్లభుఁ డొల్లకున్న నిఁక హారల కేగతి తిమ్మభూపతీ.

క. బకుఁడేకచక్రిపురమునఁ, బ్రకటితముగ నింటినొకని భక్షింపంగా
నోకఁడైనవిడువఁజాలఁడు, సుకరంబుగజన్మభూమి సుఖమెట్టిదియో.

ఉ. ఆయువునూఱుసంవత్సరము లందుసగంబు నశించె నిద్రచే
నాయురలోసగంబుగత మయ్యెనుబాల్యజరాప్రసక్తిచేఁ
బాయకతక్కినట్టిసగపాలుగతించుఁ బ్రయాసవృత్తిచే
నాయువుచంచలంబగుటఁ బ్రాణుల కెట్లుసుఖంబుచేకుఱున్

మ. మడతల్ వల్కృ పృపాలుతోఁ బలుమఱు వ్మారాడు పెండ్లామతోఁ
బెనుజాడ న్వివాహించునాత్మజునితోఁ జేడ్వాటు గోర్లెంకతోఁ
బొడవం దన్నఁగవమ్చి కార్మ్మవతోఁ బోరాడు చుట్టంబుతోఁ
గడతేరం దరమా! గృహస్థునకు భర్గా! పార్వతీవల్లభా.

చ. చెఱుకురసంబుకన్న మనుఁ జేడెలకన్న మదేనెకన్న భా
సురసుధకన్న దివ్యనగు చూతఫలంబునకన్నఁ బాండుళ
ర్క్కరయఁకన్న ధాత్రి మధురంబయి తోఁచు వివేకియామహా
సరసునితోడిముచ్చటలు సారకు సల్పుచునున్న భైరవా.

మ. అధికారంబునమండువేళలమహాహంకారులై కూరిమిలై
బుధులేమాటలు చెప్పినం జెవులకుం బోనీక యున్మత్తులై
బధిరం బెక్కృవ చూపుతక్కృవ మహాభాషల్ పరిసంగంతు ర
య్యధికారాంతమునందుఁ జూడవలెఁగా నాయయ్యసౌభాగ్యముల్.

చ. పిలువనికూటికి న్వెతలఁ బెట్టుమహీధవుఁడుండుఁవీటికిం
జలములులేనియేటికిని సారసజన్ముఁడులేని నూటికిం
బలువురులేనిచోటికిన్న పాలురసాటికిఁబోవరాదయా
బలవదరీదరీకుహర భాస్వదరీయదరీదరీహరీ.

చ. కరి నెఱుకేసెఁ బామతనిఁ గర్వఁగ వింటను మోదె నప్పుడా
కరి నర పన్నగంబుల స్న గాలము జూచి కరొక్కమాసము
స్నరుఁడు దివాష్టకంబు నహి నాల్గుదినంబులు చాలు నేటికీ
నరములఁదిందునంచు నది నాశముఁ జెందెడు లుబ్ధకైవడిన్.

మ: "తపపుత్రో స్వతకేతరమ్మూలగు విద్యల్ సేర్చిపోషింతు" రం
చుమతభర్తృస్థలఁజేయుపండితులు నీ•చుల్ గారె? వీరింకదర్శి
వ్యాముక్తి కూఁతులళోకెలండులుగఁజే•యున్ లేరె? యెవ్వారిదూ
ఱి నుతేమూఁ గలికాలపుణ్మహిమవా•ర్యంబౌనె! కామేశ్వరీ. 4972

మ. మునుపుద్యోగులులేరొ? వారలుధన•మ్మొంగూర్వరో? పూర్వవ
ర్తనలన్ మానిరె? పూనిరే మలినమో•ఛర్మమ్మువారిట్లు? లే
మవపమ్మచిక్ బ్రకృతప్రపంచగతి వ•ర్ణాచారముల్ మాఱె నె
వ్వని నెవ్వండని నిశ్చయింపఁదగు? నో•వామాక్షి! కామేశ్వరీ.

మ. సకలమ్మొంగొటిగించుకొందురకటా! •సన్న్యాసులా? కాయ బో
ట్లొకయింతేనియు ఫాలమందిడరదే•మో! ముండలా? కారు వి
ప్రకులోత్తంసులకిట్టిపాటుకలిగెన్ • బైవారిమాటేల? యెం
దుకులోకంబిటుమాఱె? నీకెఱుఁగరా•దో? దేవి! కామేశ్వరీ.

మ. ధనమార్జింపడె? వేశ్యయంతకును నిం•ద్యంబౌనసత్యప్రవ
ర్తనయున్ సేవయు విప్రజాతులకుమే•రా "నిశ్వస్తాక్యకదా
చన" యంచున్ మను వాడఁడా? "యిదియుమూ•ఢ్యంబిట్టికాలమ్మునం"
దనవర్ణాశ్రమపద్ధతుల్ విడుటయు•న్న్యాయంబె కామేశ్వరీ.

సీ. పుచ్చిపోకైన • వెచ్చింపఁ బనిలేదు, వాకిలి దాఁటెడు • పనియు లేదు
కదలకకూర్చుండు • కష్టంబునున్ లేదు, శ్వాసంబు బిగబట్టు • చావు లేదు
బుడికోళ్లవలె నీట•మునుఁగుకార్యము లేదు, నోరెండవల్లించు • తీరు లేదు
పొగదాకి కన్నులు•పోయెడుపనిలేదు, కడుపుగాల్చి శ్రమంబు • పడఁగలేదు

గీ. పరులసొమ్ముఁ గోరుచు • వారివెక్కిఁ, బరువుపాఱుంగఁబనిలేదు•భ్రాతలార
నాల్క మీసాత్తు రెండువ•ర్ణములు పలుక, ముక్తికన్యక మీసాత్తు•పూజ్యులారా.

ఆ. నీకు బనికిరాని•యే కార్యమునుగూర్చి,యైనఁ బోకు మెదవు•నధికబాధ
ఱాయి గుద్ది చేల•చేయి జొవ్వఁగ నేల,' యనెడుపల్క బెద్ద•లనఁగ వినవె.

గీ. చెడుగుపనిఁ జేయ మొదలిడి•నడుమ వగవ,ఫలిత మే మాదినే మాన•వలయుఁగాని
యడుసుఁదొక్కనేటికిఁగాలు•గడుగనేటి,'కనెడులోకోక్తి నెపుడైన•వినుటలేదె.

గీ. ఎవరితోడమ గలసింప•కెల్లవారి,తోడ స్నేహంబు నే చేయఁ•జూడు లాభ
మొందనోఁబోరు;పట్టంబు•పొందులాభ,'మనెడిలోకోక్తి బుధులాడు•కొనఁగవినమె.

గీ. పరుల నీవెంతగౌరవ•భావమునను, జూచెదవొ వారు నిన్నట్లు•సూచుచుందు
రవని నిందమ్మ యనిన నం•దమ్మ' యనుచుఁ, జెప్పసామెత వినలేదె•యెప్పుడైన.

వర్ణనరత్నాకరము

చ. అనినిపుఁ డాపరించిభటత్వము వైద్య వైద్యముక్
గవి కవితామహత్త్వమును ♦ గాయకు గానము బోటిసేయు న
య్యనినిపుఁ డాదరింపని భటత్వము వైద్యవైద్యముక్
గవి కవితామహత్త్వమును ♦ గాయకుగానము గవ్వ సేయు నే. 4981

ఉ. తల్లికి భారమా శిశువు ♦ తామరతూఁటికి పువ్వు భారమా
విల్లొకభారమూ కడిఁది♦వీయని కొంటెకు గూను భారమా
వల్లికి భారమా ఫలము ♦ బజ్జెకుఁ గొమ్మలు భారమా నుతుల్
చెల్లును లింగధారులకు ♦ లింగపుఁగాయలు భారమా మహిన్.

సీ. దానంబు సేయుఁగ ♦ ధనములు లేవని, వెతనొందఁబోకుఁడీ ♦ వెఱ్ఱులార
మనసు నిల్వదు యోగ♦మును సాధనము సేయ, మని దుఃఖపడకుఁడీ♦ యజ్ఞులార
దేహ మస్వస్థంబు ♦ తీర్థయాత్రలకని, మదిఁ గుందఁబోకుఁడీ ♦ మందులార
అధ్యయనము సేయ ♦ నధికారిఁగానని, యంగ లార్పకుఁడు మూ♦ఢాత్మలార
గీ. జపము లేఁటికి నో యథా♦జాతులార, చేయ నేటికిఁదపము వై♦ధేయులార
రామకృష్ణ యటంచుఁ గీ♦ర్తనము సేయ, నన్నిసేసినఫల మబ్బు ♦ నన్నలార.

—♦ కాయిదావర్తకము. ♦—

సీ. కాయిదాకొట్టుకై♦గదు సుందరంబైన, మేడగైకొను వంద♦బాడు గిచ్చి
యొన్నిక కలిగిన♦యినుపపెట్టె యొకండు, తెప్పించి కొట్టులో♦గొప్పజేసి
నిలువుటద్దంబులు ♦ బలువైనలెస్సకు, గడియారములు డాబు♦గలుగఁ బెట్టి
రతనకంబడి దిండ్లు ♦ రహిమూదిపరుపులు, కోటీశ్వరులతీవి ♦ కూడఁజొన్ని
గీ. డబ్బు లేకున్న బేరంపు♦డంబ మలర, నెవనికొంపయొ గూల్ప వా♦డేడ్చుచుండ
నెలకు మూఁడు దివాలాలు♦సలుపుటట్టి, వారిభాగ్యంబు కాయిదా♦వర్తకంబు.

—♦ అత్తకోడండ్రిజగడము ♦—

సీ. పాచివెంటను దోర్చి ♦ బాగుచేసిన నేల, పాడుచేసితి వేమి ♦ పాప మమ్మ
నాపాడుకాదు పో♦నీపాడె యిది నీదు, తాతసొమ్మేయేమి ♦ ధర్మ మమ్మ
ఆకొంపయేమి నీ♦యబ్బ కట్టించెనా, నాసొమ్ము కాదటే ♦ నంగనాచి
నాకొంపయో లేక ♦ నీకొంపయో రేపు, కల్గు నీపాట్లుకు♦క్కల కటంచు
నొకటఁ దప్పులె యుండిన ♦ నుండకున్న, గోకి పోరాదు నత్తయు ♦ గోడ లున్న
కాఁపురం బెట్లు కుదురుగా♦గలదు గాన, నాఁడువాండ్రికు బద్దెయ♦త్యవసరంబు.

సీ. తాఁజేయు పనులను ♦ తాఁజేయకమటి,యొకనిపైనుంచితా ♦ కొసలువాఁడు
గ్రామాంతరంబేఁగు ♦ కాలమందు ధనంబు, తనయొద్దనుంచక ♦ చనెమువాఁడు
ఆలిని పుట్టింటి ♦ కంపించి చిరకాల,ముంచి తీసుకురాక ♦ యుండువాఁడు
ఆఁడుదానికి దాన ♦ యత్యంతముగ లొంగి, చెప్పినపనులెల్లఁ ♦ జేయువాఁడు

గీ. గుడ్డిగవ్వకు మారఁడు ♦ గొప్పవారు, గణన సేయరు గావున ♦ ఘనము లేము
సద్గుణస్తోమ భూషిత ♦ సాధ్వభామ, రాజశేఖరజగదీశ ♦ రమ్యచరిత.

చ. ఫలితతరుల్ ద్విజాతులకు ♦ భక్తి నోసంగుటయుం గతోదక
స్థలములఁ బాన్థలోకము సి ♦ తంబునకై సరసీతటాకముల్
నిలుపుటయున్ మహాత్ములకు ♦ నెంజిన దీర్ఘటయుం దలంప నీ
యలఘుసుకర్మపంక్తులు త ♦ నవ్యయమార్గసుఖైకహేతువుల్.

సీ. భూసుర దర్శ్యంబు ♦ భూమీసురుల పాలు, రాజధనమునుండి ♦ రములపాలు
వైశ్యులధనము వి ♦ వాహోత్సవముపాలు, కాపులధన మధి ♦ కారిపాలు
మద్యపాయులసొమ్ము ♦ మహి నీడిగెలపాలు, జారులధనము త ♦ లారిపాలు
గువులద్రవ్యంబు ♦ కూలిజనులపాలు, సంసారిసొమ్ము వె ♦ చ్చములపాలు

గీ. వ్యాధిజనుసొమ్ము పొరుగూరి ♦ వైశ్యపాలు, లుబ్ధునిధనంబు బలిమిదం ♦ డుగులపాలు
మాధవము గొడమెకకా ♦ చుట్టిపాలు, కొమగపురిపాలశ్రీవేణు ♦ గోపబాలు.

సీ. కప్పురంబునుబోలు ♦ కమ్మనినేతలో, గొడ్డుకొవ్వును దెచ్చి ♦ కూర్చుటయును
తిలతైలమున వేపు ♦ దినుసుయూనెను గల్పి, పంచించి యది విక్ర ♦ యించుటయును
వైరుదినుసులను ♦ బాగుసేయక కొన్ని, చిలుచెట్లగూడను ♦ జేర్చుటయును
దొంగతూనికెకది ♦ తోడుగా బూడిదె, నాముదమ్మునఁ గల్పి ♦ యమ్మటయును

గీ. చింతపండున జలములఁ ♦ జిల్కరించి, వల్లమందున గూటిపై ♦ నంబు గూర్చి
యమ్మచుండుట లెన్నధ ♦ నమ్మ కొఱకె, పరికటధనమది లేకున్న ♦ సుకము సున్న

సీ. గైరికంబును దెచ్చి ♦ కలబందతో నూరి, మకరధ్వజంబని ♦ మాయఁజేపి
యినుపచట్రిము దెచ్చి ♦ యెఱ్ఱికాలుపుగాల్చి, కాంతం బటించు నే ♦ కాంత మోది
రంగు గల్పించి పు ♦ రాపేష్టికోచూర్ణ,మునుజూపి యభ్రక ♦ మనుచు లొంకి
పాఁడిజిల్లపెంకులే ♦ పసరుతోడను నూరి, ఖడ్గలోహఁబని ♦ కన్నుగప్పి

గీ. అందమగునట్టి సీసాల ♦ మందు బెట్టి, మందు లమ్మచు జీవింత్రు ♦ కొంద తీరు
నెట్టులైనను ధనముగ ♦ డించుచుంద్రు,పరికటధనమదిలేకున్న ♦ సుకముసున్న. 499

సీ. తండ్రిసంపాదించి ♦ దాచియుంచినడబ్బు, తనచేతి కబ్బిన ♦ దత్తణంబు
జూదంబు పందెంబు ♦ చుట్టలు సిగరెట్లు, పైసరట్లు వడలు ♦ కాఫీలు టీలు

తిండికిన్ ముండకున్ ♦ మిండగాండకు వెల్ల, నండలకు ల్ల ♦ పండుగలకు
రొట్టెలకును నీటి ♦ తొట్టెలకును తోలు, పెట్టెలకును రంగు ♦ బట్టలకును
గి సెలవు గావించి క్రాపింగు ♦ శిరముతోడ, నెసి యాంగ్లేయభాషావి♦హీనుడైన
దిక్కువకుం గల్గునే భుక్తి ♦ ముక్తి లకటి,పరికటధన మది లేకున్న ♦ సుకము సున్న
సీ. ఏనాము నెరుగనిఁ♦ యీనాటి కిటుగల్గె, క్లీడర్లవావములక్ ♦ పెక్కులగుచు
నేనాము నెరుగనిఁ♦నీనాటికిటుగల్గె, కోరుటుతీరుపుల్ ♦కొల్లలగుచు
నేనాము నెరుగనిఁ♦నీనాటికిటుగల్గె, కూటసాక్ష్యంబులు♦కొల్లలగుచు
నేనాము నెరుగనిఁ♦నీనాటికిటుగల్గె, పద్దుకిస్టరుల్ ♦పరికటమగుచు
గీ. చట్టములు కోర్టు మతియు శి♦క్షోస్మృతులును,పోస్టు కార్డులు బంగీలు♦పుస్తకములు
మందుసేపర్లు దను ధన♦మొందుటకునై, ప్రకటధన మది లేకున్న♦సుకము సున్న.
సీ. వెలయాలిఁగూడంగఁ♦బలదోషమనుగాని,విడనాడుపురుషుఁడో♦క్కఁడునులేఁడు
విభవముండలసెగ్డి♦వెలయింటినుగాని,పుత్రికి జేసి పో♦త్వొందఁ డెవఁడు
ధర్మంబు సేయ ని♦తులకు బోధించుఁ,గాని చేసెడివాఁ డొ♦కండు లేఁడు
పరకాంతలను గూడఁ♦బాతకం బను గాని, యది మానువాఁడొక్కఁ♦డైన లేఁడు
గీ. ఇట్లుపైపైకి నుద్యోగు♦లెల్ల మెచ్చు,వట్లు వల్కుచుగమియుగాని♦యరసిచూడఁ
బట్టుపలతోడఁ♦బనిసేయువాఁడు లేఁడు,నూటికొకఁడైన నిక్కంబు♦భోటివిన్న
ఉ. జారసఖిన్ ధనాంగనను ♦ జారుని ఘోరుని దారిగుబోతు నె
వ్వారును కీర్తి కాసపడుఁ♦వారలు కొంపకు జేర్వరాదు త
ద్వారము గార్యముండినను ♦ దామునుద్రొక్కరాదు నిక్కమీ
తీరు పెరుంగకున్న కొని♦తేపలెనే యపకీర్తి యేరికిన్.
సీ. చీపులో సాక్షికి♦చెప్పిచెప్పనియట్లు, తనకేసు రుజువంత♦దనరవలయు
కాగ్రిసులో సాక్షిని♦గడు హీనుగాఁ జేసి,యెదిరివాదము నేల♦బదరవలయు
తనలోట్లు రీయందు♦వఱగూడవీయుచు, నధికారిదయఁజాల♦నందనలయు
కేసు గెల్చినమెడఁ♦గేకలు వేయుచు, బహుమానములనేలఁ♦బడయవలయు
సీ. నోడిపోయిన జడ్జికి ♦ యూహలేద,టంచు నప్పీలునకు వేగ♦నంప వలయు
జడ్జి దూషింప భూషించె♦జయము నునదె,యనుచు పార్టీలనమ్మించి♦యనుపవలయు.
ఫీ ప్రియముతో నిజమాత్మ♦పితృభక్తి యొనరించు, ధర్మాత్ములకు వేఱె♦దైవ మేల
మతమై సర్వభూ♦తములందు దయగల్గు, ధన్యులకును వేఱె♦తపము లేల
సరససత్కవికావ్య♦సరణి వినోదించు, సతిపుణ్యులకు వేఱె♦సుమ్మతమేల
ఘతతంబు సత్యభా♦షాస్పదులని, కృతకృత్యులకు వేఱె♦క్రతువులేల

. స్థాణుపదమైన లలితాంగి♦బాయకుండు, పురుషులకు వేఱె దేవేంద్ర♦పుర మునీల
రాయచౌహత్తకుల ధ♦రావరాహ! గుండభూపాలునరసింహ♦మండలేంద్ర. 499

సీ. రాఘవా యేఁటేఁట ♦ రాఘలీల లొనర్తు, మావీట పేకాట ♦ మాన్పలేవె
శ్రీరంగనాథనిన్ ♦ సేవింతు నేపొద్దు, మాపురిన్యభిచార ♦ మాపలేవె
సోమశేఖర నిన్ను ♦ నాయనంబుఱఁగొల్తు, మధుపాన మిచ్చోట ♦ మాన్పలేవె
వేంకటరమణుఁడ ♦ వేఁడెద నెపుడు దుర్వ్యసనంబు లీయూర ♦ నాపలేవె
గీ. యనుచు నెందఱో దైవాల ♦ నాశ్రయించి, వేడికొని ఫలముగనక ♦ విసుఁగు నలిగె
గానబుధులార లోకవిజ్ఞానులార, పారదోలరె యీదురా♦చారములను.

సీ. బాల్యవివాహముల్ ♦ పనికిరావని తెల్పి, పెండ్లాడు మూఁడేండ్లు♦పిల్ల నొకఁడు
పానిమేళంబుల ♦ సభలలో దూషించి, కన్నెతిక మొనర్చి ♦ ఘనుఁడొకండు
విధవలపెండ్లిండ్ల ♦ వేచోట్లబోధించి, తనయింటిమాటను ♦ దలఁపఁడొకఁడు
వృద్ధవివాహముల్ ♦ వృద్ధి కావనిపోరి, యరువదేండ్లపుడు పెం♦డ్లాడు నొకఁడు
గీ. కటకటా వీరు సంఘసం♦స్కర్త లైనఁ, దేశ మేరీతి నింక దు♦ర్దినతి బాయుఁ
గాన బుధులార లోకవిజ్ఞానులార, పారదోలరె యీదురా♦చారములను.

సీ. తార్కిగి నీతులవెంట♦క్రోగి యూగుచుఁ బోవ, పరులు నవ్వుదురంచు♦నెఱుఁగరయ్య
ర్లిలుస్త్రీనుల రి♦వ్రప్ మెంట్సునినమా, విలువ తగ్గు ననుచు ♦ దలఁపరయ్య
పేకాటులకు నగల్ ♦ తాకట్టు పెట్టిన, నిల్లాలు దిట్టునం♦చెఱుఁగరయ్య
పరకాంతలకుమోగు ♦ పరువులెత్తి నస్వాంత, కాంతమాటేమికా ♦ నెఱుఁరయ్య
గీ. పిన్నలకు బుద్ధి జెప్పక♦ పెద్ద పెద్ద, పదవులందున్న నీరలే ♦ పరువు విడిచి
నడచుచుండిన దేశంబు ♦చెడదటయ్య, ఆఁపగచరయ్య వేగచ♦ర్య్యసనములను.

సీ. స్వర్గమా మోక్షమా ♦ సంకటంబులెకాని, సానిపాపలపొత్తు ♦ మానరయ్య
శుచితరంబా లేక ♦ శుభకరంబాగొడ్డు, మాంసభక్షణమింక ♦ మానరయ్య
ఆరోగ్య మిచ్చునా ♦ యప్పు హెచ్చునుగాని, వైను బ్రాందీలను ♦ వదలరయ్య
జనతీవ్రమూ మాన♦భవనష్టమె♦ గాని, పేకాట లిఁక గట్టి♦పెట్టరయ్య
గీ. జ్ఞానవంతులె కానిపో♦కడలఁ బోవఁ, బరుల నిందింపఁగా నేమి ♦ పలము గలదు
కాన బుధులార లోకవిజ్ఞానులార, పారదోలరె యీదురా♦చారములను. 5000

☞ నీతిపద్యములలోఁ బ్రస్తుతలోకమున కుపకరించు నాధునికకవుల పద్యములుగూడ కొన్ని చేర్పఁబడినవి.

ఫలశ్రుతి

సీ. పుత్రహీనులకును ♦ పుత్రభాగ్యములుగల్గు, ధనహీనులకు నెల్ల ♦ ధనములుగల్గు
నుద్వాహగహీనుల♦కుద్వాహములుగల్గు, స్థితిహీనులకు నెల్ల ♦ స్థితులుగల్గు
మోక్షార్థులకు నెల్ల ♦ మోక్షమార్గము లుల్గు, యాత్రాపరుల కెల్ల ♦ యాత్రల్గుఁ
విద్యార్థులకు బ్రహ్మ♦విద్యలన్నియుఁగల్గు, జయకాంక్షులకుమహా ♦ జయములుగల్గు
గీ. కీర్తికాముల కెల్లను♦కీర్తిగల్గు, నీతిహీనుల కెల్లను♦నీతిగల్గు
నిమ్మహాగ్రంథరాజమ్ము ♦ నెమ్మిమీఱి, వినిన, బఠియించినను భృథ్వి ♦ జనుల కెల్ల

భరతవాక్యము

సీ. ప్రజలెల్ల శుభములు ♦ బడయుచుండుచు ధర్మనిరతి నేలుదురల ♦ నృపతు లెల్ల
గోబ్రాహ్మణుల కగు ♦ గుశలతరమ్మేసుంబు, జనులెల్ల సౌఖ్యము♦ల్లొనుచు నుండు
కాలానుగుణముగా ♦ శుభములు వర్షించు, సర్వసస్యాఢ్యయై ♦ యుర్వరదగు
సంతోషభరభీత మై♦జగ మెప్పుడు రహించుఁ,గడుఁబుత్రపౌత్రుల♦గాంత్రుజనులు
గీ. సంపదలసొంపువిత్తంబు♦బెంపుమీఱి, నాయురారోగ్యములుమోద ♦ మధికసుఖము
సత్యశౌచదయాక్షాంతి ♦ శాంతిదాంతి, వెలయు శతవత్సరములు జీ♦వింత్రు ప్రజలుఁ

మంగళము

సీ. మంగళం బఖిలభూ ♦మండలాధిపునకు, మంగళం బీ మధ్ర ♦ మహిపసుతకు
మంగళం బఖిలస♦ద్ధ్యానిసన్నుతునకు, మంగళం బంగనా♦మణికి నిప్రుడు
మంగళం బఖిలాభి♦మానభీమునకును, మంగళం బతిమూన ♦ మానవతికి
మంగళంబు భుజంగ ♦ మండనప్రియునకు, మంగళంబీగుణో♦త్తుంగమణికి
గీ. మంగళం బసదృశేముక్తి ♦ మందిరునకు,మంగళం బిందుబింబాస♦మానముఖికి
మంగళం బభ్రనిభవిభా♦మహిమునకుమ, మంగళం బీ రతిప్రీతి♦మానినికిని. 508

—♦ గద్య ♦—

శ్రీ పరమేశ్వర కరుణాకటాక్షలబ్ధ సుకవితావిలసితచరణజకులసంజనిత
దాసరి కొండయాఖ్యసుజనసుత, పీఠికాపురప్రభుపోషిత, సకల
జనవిధేయ, లక్ష్మణ నామధేయ సంకలితంబైన
వర్ణనరత్నాకరమునందు చతుర్థభాగము
సంపూర్ణము.

599

NARLA MEMORIAL
V.R.NARLA
D. P. R. I.
Acc. No.

అనుబంధము

ఆంగ్లేయులు

ఉ. న్యాయముదప్పి యన్యులప♦సంబులఁ గైకొన రర్థకాంక్ష చే
న్యాయపుమాటలాడరు మ♦హోద్భతవస్తువులన్ రచింతు రా
న్యాయపుదండనంబుల మ♦హాగసిసైనను జేయరేమియున్
న్యాయముగా గ్రహింపుమిగు♦ణాఢ్యతనే కడు హూణకోట్లచోన్.

పసుక్రిస్తుస్తుతి

సీ. వందారుబృందజీ♦వనరాశివూర్ణాబ్జ, శంకాకళంకభు♦జంగనకుల
భూరిసంసారకాం♦తారతాతకుతార, కామమోహావికార♦ఘనసమీర
దారిద్ర్యదుఃఖాంధ♦కార బాలపతంగ, నరపాపతూలగ♦ణాస్ఫులింగ
సురుచిరకల్యాణసుగుణరత్నకదంబ, మరియాజరక్షుక్తి♦మాక్తికంబ

తే. యగణితజ్ఞాఁకరుణాస♦యాపరిభావ, భవ్యసుమమాలతావాల ♦ పరమపురుష
(యనుచు నిష్టాగరిష్ఠత♦నభినుతించి, తల్లిసురియాంబ నీక్షించి♦యుల్లసిలుచు)

ఉ. ఈతఁడు దివ్యగాత్రుఁడు స♦మిద్ధబలుండు సులక్షణాఢ్యుమా
నీతికళాదయానయుఁ డ♦నింద్యచరిత్రుఁడు భక్తపూజ్యుఁ డు
ర్వీతలమర్త్యపాపము భ♦రింపఁ ద్వదీయపిచండశుక్తిము
క్తాతిలకంబునాఁ బొడమె♦గా సుతుఁడై జగదేకమాత్యకా.

మాలఁడు

ఉ. మాలఁడు పీడటించు నవ♦మానము జేతురుమూఢమానవుల్
మాలనిదేది? నూలయల♦మాంసమొ రక్తమొ శైల్యజాలమో
మేలుగ వానిలోమెలఁగు♦మేటిపదార్థమొ యీవితర్కమున్
మేలుగఁజేయరీధరణి♦మించిన వెట్టుని జానకీవరా.

చ. వలవనికాంతపైఁగవయా♦వాఁడొకమాల ధనంబు గల్గియున్
వలసినసౌఖ్యమున్ గొనని♦వాఁడొకమాల సభాంతరంబునన్
వలువనితప్పులన్ వెదకు♦వాఁడొకమాలఁడుగాక యూరికిన్
వెలుపలనిల్లుగట్టుకొని♦వేడ్క నటించినవాఁడు మాలఁడో.

కా. "మాలద్దవ్వున నుండఁగావలెనె? యా♦న్యాయమ్ములంఘింపరా
జే? లండన్ జన నేమగున్? మడికి ని♦ష్ఠ్రీటనిందయ్యెనే?" యం
చాలోచింతురు పూర్వమెవ్వరును లే♦రా? యింతవారక్కటా!
పాలంబోలుకొలమ్మివారలకు సీ♦పాల్లేలే? కామేశ్వరీ.

600

ఎడిగిరిపట్టాభిషేకము.

ఎడుగులు

సీ. ఎవనివిభుత్వము ♦ దెల్లదేశంబుల, సరయ సౌఖ్యంబుగా ♦ నరుగవచ్చు
సేవ్యానియోధికృత ♦ నెచటివార్తలనైన, సులభంబుగా వేగ ♦ దెలియవచ్చు
సేవానియేల్కడ ♦ నెందుఁజూచినఁగాని, కడు నబ్రమగుపనుల్ ♦ గనఁగవచ్చు
నేనిపాలనమునం ♦ దెట్టియౌషధమేని, ఒలుబీదలకు నైనఁ బడయవచ్చు

గీ. నట్టి నీదైనదొరతనం ♦ బవనిలోన, ననుపమానపరిసిద్ధిచే ♦ నలరుఁ గానఁ
బూర్వరాజన్యులను నినుఁ♦బోలఁ గలరె, సద్గుణస్ఫూర్తి యెడ్వర్డు ♦ చక్రవర్తి

సీ. సౌజన్యనిధియైన ♦ శాక్సికోబర్గు స,త్పీఠభూమణి యెవనికి♦తామహుండు
మానితపారిభవుఁ♦డైనకెంటుప్రభు,గ్రామణి యెవనిమా♦తామహుండు
ప్రాంచదృష్టుండైన ♦ యాల్బర్టువామక, ప్రభుకులమౌళి యెం♦వ్యానితండ్రి
విమలగుణశ్రేణి ♦ విక్టోరియారాణి, దీనకల్పకవల్లి ♦ యేనితల్లి

గీ. యట్టి నీకిట్టి భువనవి♦ఖ్యాతమైన, ప్రాజ్యతరపూజ్యసామ్రాజ్య ♦ వైభవంబు
గలుగు టెంతయు నుచితంబు♦ గాదె తలఁప, సద్గుణస్ఫూర్తి యెడ్వర్డు ♦ చక్రవర్తి

సీ. అర్ధాంగలక్ష్మియై ♦ యసుగతి మెలఁగునీ, పట్టంపుదేవి పా♦ర్శ్వమున నిలువ
నాత్మస్వరూపుఁడై ♦ యలరునీకోమరుండు, తనరాణితోడఁ జే♦తను వసింపఁ
గొనువసుంధరితోడఁ ♦ గుడిభుజంబగుముఖ్యమంత్రి కట్టెదుట ♦ ప్రతవహింప
నాజ్ఞాకరుల్ బహి ♦ ప్రాణంబులగుసైన్య, నాయకుల్ వలగొని ♦ పాయకుండ

గీ. మూర్తి లూనినమీగుణం♦బులనఁ బెక్కు, దీవులందలిస్పృహలు సే♦వాపరము
గోరనోలగ ముస్న మీ♦సాయఁ జూడఁ, సంతస మెసంగు నెడ్వర్డు ♦ చక్రవర్తి.

జార్జిచక్రవర్తి

సీ. మీకాలమునఁగాక ♦ యేకాలముననెక్కఁ, గలిగినారము రెయిల్ ♦ గాడిమీఁద
మీతరంబునఁగాక ♦ యేతరంబునఁగాంచఁ, గల్గినారము పాటొ♦ప్రాపుసొంపు
మీరాజ్యమునఁగాక ♦ యేరాజ్యమునఁజూడఁ, గల్గినారము టెలి ♦ గ్రాపుతీవె
మీహాయామునఁగాక ♦ యేహాయామునఁబాడఁ, గల్గినారము పానొ♦ప్రాపుమీఁదఁ

గీ. గాన స్వర్గోకసుఖముల ♦ కన్నజనుల, కధికసౌఖ్యమ్ములనొసంగు ♦ నట్టిమీఁదు
ప్రాజ్యరాజ్యమ్ముసతతమ♦పారమగను, వృద్ధినొందెడుఁగాత జా♦ర్జిక్రీతీ. ద్ర. 5013

పోషకులు

శ్రీ డాక్టర్ వెంకట్రామానాయనింగారు, కొత్తపల్లి.
శ్రీ డాక్టర్ వెంకటప్పారావుగారు, కొత్తపల్లి.
శ్రీ డాక్టర్ జగ్గారాయనింగారు, కొత్తపల్లి.
శ్రీ రావు చినగోపాలరాయనింగారు, కొత్తపల్లి.
శ్రీ రావు రామయ్యగారు, కొత్తపల్లి.
శ్రీ దంతులూరి వేంకటరాయపురాజుగారు, మొఖాసాదారు, [illegible]
శ్రీ గోలి రామకృష్ణమ్మగారు, భీమవరము.
శ్రీ బోళ్ల పద్దయ్యగారు, భీమవరము.
శ్రీ విప్పర్ల సత్తిరాజుగారు, భీమవరము.
శ్రీ చందలాడ పద్మరాజుగారు, భీమవరము.
శ్రీ మద్దంపూడి అచ్చయ్యగారు, భీమవరము.
శ్రీ ఉప్పు సత్యముగారు, చేర్మన్, భీమవరము.
శ్రీ యార్లగడ్డ నారాయణప్పారావుగారు, భీమవరము.
శ్రీ మన్యం మంగయ్యగ్మగారు, భీమవరము.
శ్రీ మాడభూషి అనంత నరసింహాచార్యులుగారు, చేబ్రోలు.
శ్రీ పొన్నాడ నారాయణమూర్తిపంతులుగారు, హోమియోపతిడాక్టరు, తుని
శ్రీ డాక్టర్ సత్యనారాయణరావుగారు, చేబ్రోలు.
శ్రీ రావు వేంకటసూర్యారావుగారు, చేబ్రోలు.

సహాయులు

శ్రీ వాడ్రేవు వేంకటరత్నముపంతులుగారు, పిఠాపురం.
,, అద్దేపల్లి లక్ష్మణస్వామినాయుడుగారు, రాజమండ్రి.
,, బిక్కిన వేంకటరత్నముగారు, తాలూకాబోర్డ్ర్పెసిడెంటు, రామచంద్రిపురము.

A0VA103B124

12458

ముద్రణ ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనావర్గీక

పుస్తకం సంఖ్య	AOUA103B124
పుస్తకం పేరు	వర్ణవరణ్మాకరము 03 04
తారీఖు	31 December 2025
ముందు అట్ట	6 4 PS 6 5 1
వెనుక అట్ట	6 0 5
మొత్తం పేజీలు	NO
పెద్ద సైజు పేజీలు	LIBCI
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	Bhargavi
తయారు చేసినది	Lipikiya
పేజీలు విడదీసినది	Chandrasekhar
స్కాన్ చేసినది	SARANYA
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good